# కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత

## వేదార్థదీపికాసహితము

**ద్వితీయ కాండము**

**ద్వితీయ సంపుటము**

వ్యాఖ్యాన కర్త:
శిరోమణి, భాషాప్రవీణ,
తర్కవ్యాకరణ పూర్వోత్తర మీమాంసావిశారద
**శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి**

ప్రచురణ:
సిహెచ్. వేంకటపతిరాజు, ఐ.ఏ.ఎస్.,
**కార్యనిర్వహణాధికారి,**
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

1989

# కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత

## వేదార్థదీపికాసహితము

ద్వితీయ కాండము

ద్వితీయ సంపుటము

వ్యాఖ్యాన కర్తలు:

కళాప్రపూర్ణ

డా॥ శ్రీ దివాకర్ల వేంకటావధాని, M.A., Ph.D..

శిరోమణి, భాషాప్రవీణ,

తర్కవ్యాకరణ పూర్వోత్తర మీమాంసావిశారద

శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

ప్రచురణ:

శ్రీ పిహెచ్. వేంకటపతిరాజు I. A. S.,

కార్యనిర్వహణాధికారి,

తి. తి. దేవస్థానములు,

తిరుపతి.

1989

Krṣṇa Yajurvediya Taittiriya Samhita
With Telugu Commentary Vedarthadipika

Edited, Translated and Commented by
Kalaprapurna Dr. Divakarla Venkatavadhani, M.A., Ph.D.

Siromani Ramavarapu Krishnamurthy Sastry

T.T.D. Religious Publications Series No. 323

First Edition: 1989

Copies:

Price: Rs.

Published by:

Sri Ch. VENKATAPATHI RAJU, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Printed at:

Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

# ముందుమాట

ధర్మార్థకామమోక్షాలు నాలుగూ భారతీయులకు పురుషార్థాలే. వాటిలో అర్థకామమోక్షాలప్రాప్తికి ధర్మమే మూలాధారం. ధర్మహాని ఆత్మహానికరం. ధర్మరక్షణం ఆత్మరక్షణకరమూ, లోకక్షేమకరమూ కూడ. అలాంటి సర్వక్షేమంకరమైన ధర్మాన్ని పరిరక్షించుకోవడం భారతీయులందరికీ కర్తవ్యం. ఆ ధర్మాన్ని అవగతం చేసుకోవడానికి వేదార్థజ్ఞానం అవసరం. వేదాలు ప్రాచీన సంస్కృత భాషలో వెలువడి మహర్షుల ద్వారా మనకు లభించాయి. ''బ్రహ్మచర్యేణ ఋషిభ్యః'' అన్నారు శాస్త్రకారులు. బ్రహ్మచర్యం అంటే వేదాధ్యయనమూ వేదాధ్యాపనమూ. ఆ అధ్యయ నాధ్యాపనాలు రెండూ అర్థజ్ఞానమూలంగా జరిగితే ఇతోధిక ప్రయోజనం కలుగుతుంది.

భారతదేశం బహుమతాలకు ఆలవాలమైంది. ఆ బహుమతాలలో సనాతనమతం హిందూమతం. అదే వేదమతం. ఆ వేదమతం అవగతం కావాలంటే వేదార్థజ్ఞానం అవసరం. వేదాలు అపౌరుషేయాలు. వాటిని ఏ ఒక్కరూ రచించలేదు. పరమకారుణికుడైన భగవంతుడు కల్పాంతరీయాలైన ఆ వేదాలను స్మరించి మొదట బ్రహ్మకు ఉపదేశించాడు. బ్రహ్మవల్ల మహర్షులు తెలుసుకొని మనకందజేశారు. మన ప్రాచీన వేదవిద్వాంసులు పఠన పాఠనాలద్వారా అవి కాలగర్భంలో కలసిపోకుండా కాపాడారు. క్రమంగా వేదాలమీద ఆదరణ సన్నగిల్లుతున్న ఈ తరుణంలో వాటి సంరక్షణం మనకు అవశ్యకర్తవ్యం. అపౌరుషేయాలైన వేదాలలో నిక్షిప్తమై ఉన్నందున వేదమతం పరమ పవిత్రమైనది.

భారతీయులకు ఆచరణీయాలైన నాలుగు పురుషార్థాలలో ఉత్తమమైన పురుషార్థం మోక్షం. ఆ మోక్షాన్ని గురించి ఉపనిషత్తులు బహుముఖంగా ఆఖ్యాయికల మూలంగానూ, ఇతర విధంగానూ కూడ చర్చించి మనకు సుబోధం చేశాయి. భగవద్గీతా, బ్రహ్మసూత్రాలూ ఆదిగా గల వేదాంత గ్రంథాలలోని వేదాంతమంతా ఆ ఉపనిషత్తులలోని సారమే. ఒకప్పుడు ఖండాంతరవాసులు కూడా భారతదేశానికి వచ్చి ప్రాచీనాలైన నలందా, తక్షశిలా విశ్వవిద్యాలయాలలో గురుకుల వాసం చేసి వేదసారమైన భారతీయ వేదాంతాన్ని అధ్యయనం చేశారని చరిత్ర నిరూపిస్తున్నది.

వేదార్థజ్ఞానం ఆవశ్యకం అనే భావంతోనే హిందీ భాషాప్రాంతంవారూ తమిళ దేశీయులూ తమ తమ ప్రాంతీయ భాషల్లోకి అనువాదం చేయించుకొన్నారు. విదేశీయులే మన వేదాలను తమ భాషలలోకి భావానువాదం చేసుకొన్నారంటే, వేదార్థజ్ఞానం ఆవశ్యకత విదిత మౌతుంది. భారతదేశంలోని నేటి దేవస్థానాలన్నీ వేదమతాన్ని అనుసరించే ధర్మ ప్రచారం సాగిస్తున్నాయి.

తిరుమల తిరుపతి దేవస్థానంవారు నాలుగు వేదాలూ తెలుగులో వెలుగులోకి రావాలనే సంకల్పంతో కి. శే. నేమాని వేంకటనరసింహశాస్త్రిగారు పద్యరూపంలో తెలిగించిన 'ఋగ్వేదాన్ని' మూల సహితంగా ప్రచురించి ఆంధ్రులకు అందజేస్తున్నారు. అలాగే వేద విభాగంలో ద్వితీయ స్థానంలో ఉన్న 'యజుర్వేదాన్ని' కళాప్రపూర్ణ, డాక్టరు దివాకర్ల వేంకటావధాని, ఎం.ఏ., పిహెచ్.డి. గారు, ఆర్ష సంప్రదాయాభిజ్ఞులైన శిరోమణి శ్రీరామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు సమష్టి బాధ్యతతో తెలుగులో ప్రతిపదార్థ తాత్పర్య మంత్రవినియోగ విశేషాంశాలతో విపులంగా వ్రాస్తున్న వేదార్థదీపికా వ్యాఖ్యానంతో కూడా స్వరసహితంగా వెలువరిస్తున్నారు. ఈ ప్రయత్నంలో ఇది ద్వితీయ కాండాత్మకమైన రెండవ సంపుటం మాత్రమే. మరో 5, 6 సంపుటాలు అనతికాలంలోనే ఆంధ్రపాఠక మహాశయులకు అందజేయడానికి అవిరళకృషి జరుగుతున్నది.

అగాధ క్షీరసాగరమైన ఈ వేదవాఙ్మయంనుంచి నిర్విరామమథనంతో, అనర్ఘరత్నాలను వెలికిదీసి అందించవలసిన బాధ్యత అందరిమీద ఉన్నది. ఈ విషయంలో ప్రతిఒక్కరి సహకారం లభించగలదని మా ప్రగాఢ విశ్వాసం.

పిహెచ్. వేంకటపతిరాజు
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

తిరుపతి
28-7-89

# అంకితము

**ఓమ్**



విధర్తారగ్ం హవామహే వసోః కువిద్వాతి వః

సవితారం నృచక్షసమ్। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

వేదార్థజ్ఞాన సులభో యోగిమానస గోచరః।

వేదార్థదీపికామేతాం స్వీకరోతు శ్రియఃపతిః॥

శ్రీ దయితుండు శ్రితసులభుండు
వేదమయుండు వేదవేత్త వేంకటపతి కి
వేదార్థ దీపికా కృతి
మోదమ్మున నొసంగి శ్రేయమును గడియింతున్.

# ఆముఖము

## వేదమహిమ

ప్రపంచములోని గ్రంథములలో కెల్ల వేదమే ప్రాచీనతమ మని భారతీయులే కాక పాశ్చాత్యులు కూడ ఏకగ్రీవముగా నంగీకరించియున్నారు. వేదముల మహిమ వేదములలోనే పలు తావులందు చెప్పబడినది. "యావతీ ర్వై దేవతా స్తా స్సర్వా వేదవిది బ్రాహ్మణే వసన్తి" వేదవిదునియందు సమస్త దేవతలు నివసింతురని శ్రుతి చెప్పుచున్నది. ఇది యెట్లో పరిశీలించుదము :-

స్వరమాత్రా వర్ణాది లోపములు లేకుండ వేదమంత్ర ముచ్చరింపబడుచో తన్మంత్ర ప్రతిపాదిత దైవతము ఆ యుచ్చారణ బలముచేతనే ఆవిర్భవించును. అగ్ని దేవతాకమైన మంత్రము నుచ్చరించుచో, ఆ స్వరవర్ణ మాత్రాది శక్తి చేత అక్కడ అగ్ని దేవునకు రూపవత్త్వము సిద్ధించును. అంతే కాదు. సమస్త వేదాక్షరములకును ఇట్టి యపూర్వ శక్తిని పుట్టించు శక్తి కలదు. ఆధునిక కాలములో 'లెడ్‌బీటర్' అను నాంగ్లేయుడు గాయత్రీ మంత్రమును గూర్చియు, 'తామస్' అను ఫ్రెంచి దేశీయుడు అగ్నిదేవతాక మంత్రమును గూర్చియు పరిశోధనలను గావించి ఆ మంత్రముల యద్భుత శక్తిని లోకమునకు చాటినారు. మన పూర్వమీమాంసా శాస్త్రములో దేవతలు మంత్రమే స్వరూపముగా గలవారని చెప్పబడిన భాగమును గ్రహింతుమేని వేదవిదునిలో ఎన్నిమంత్రము లున్నవో అంతమంది దేవత లాతనిలో నివసించుచున్నా రనుట అతిశయోక్తి కానేరదు.

భవ తరణమునకు గల సాధనము లన్నింటిలోను వేదపఠనము ముఖ్యమైనదిగా తైత్తిరీయోపనిషత్తు చెప్పుచున్నది. ఋతము, సత్యము, తపస్సు, దమము, శమము మున్నగునవి ఆధ్యాత్మికోన్నతి కెంత ముఖ్యము లైనను, వాని కంటె ముఖ్యమైనదిగా వేదపఠనము చెప్పబడినది. "ఋతం చ స్వాధ్యాయ ప్రవచనే చ। సత్యం చ స్వాధ్యాయ ప్రవచనే చ। తపశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। దమ శ్చ స్వాధ్యాయ ప్రవచనే చ। శమ శ్చ స్వాధ్యాయ ప్రవచనే చ।" (ఆరణ్యకం. ప్ర. 7. అను. 8.) ఇత్యాది స్థలములలో ముక్తికామునకు ఋత, సత్య, తపో, దమ శ్శమాది భిన్న భిన్న సాధనములు చెప్పబడినను, ఆ యన్నింటితో పాటు వేర్వేరుగా స్వాధ్యాయ ప్రవచనములు కూడ చెప్పబడి యుండుట విశేషము. స్వాధ్యాయ మనగా (స్వవేదాధ్యయనం స్వాధ్యాయః.) తమ వేదము నధ్యయనము సేయుట. తా నే శాఖలోని వాడో ఆ వేదము యొక్క అధ్యయన మని భావము. ప్రవచన మనగా అధ్యాపనము. ఏదేని ఒక విషయమును వివక్షించు నతఁడు ఆ విషయమును యథాస్థితిగ మనస్సుచే బాగుగ నాలోచించి స్మరించును. ఆ మానసికమైన యథావస్తు చింతనమే ఋతము. వాక్కుచే యథార్థమును భాషించుట సత్యము. ఆహార పరిత్యాగ రూపమైన కృచ్ఛ్ర చాంద్రాయణాది వ్రతము తపము. "తపో నానశనాత్పరమ్" అను శ్రుతి ఈ యర్థమునే చెప్పుచున్నది. నిషిద్ధ విషయములనుండి బాహ్యేంద్రియములైన చక్షురాదులను నివర్తింపజేయుట దమము. నిషిద్ధ విషయానుచింతనమునుండి అంతరింద్రియమైన మనస్సును నివర్తింపజేయుట శమము. ముక్తికాముడు మోక్ష సాధనముగా ఉపాసనమునే గాక ఋత, సత్య, తపో దమ శమాది కర్మలను, వానితో పాటు స్వాధ్యాయ ప్రవచనములను గూడ చేయవలయునని యీ శ్రుతి చెప్పుచున్నది.

ఉపాసనము కంటెను, ఋత, సత్య, తపో, దమాదుల కంటెను స్వాధ్యాయ ప్రవచనములు ముఖ్యము లని యీ శ్రుతి వాక్యములలోని సముచ్చయార్థక చకార బాహుళ్యమువలన తెలియుచున్నది. ముక్తికాముడు చిత్త సమాధి స్థితికి వచ్చినపుడు అతనికి శమదమాద్యనుష్ఠానము వైకల్పికమైనను స్వాధ్యాయ ప్రవచనములు మాత్రము అవశ్య మనుష్ఠేయము లనెడి అర్థమును సూచించుటకే శ్రుతిలో ప్రతి వాక్యమునందును చకార ముపాత్తమైనదని భాష్యకారులు నిర్ణయించినారు. దీనిచేతనే వేదాధ్యయనాధ్యాపనముల సర్వ ప్రాముఖ్యము వెల్లడి యగుచున్నను, దీనిని మరింత స్పష్టపరచుచు శ్రుతి చివరకు స్వాధ్యాయ ప్రవచనము మాత్రముచేతనే మానవు డమృతత్వము చెందునని చెప్పుచున్నది. "స్వాధ్యాయ ప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః." (ఆరణ్యకం ప్ర. 7 అను 8.)

ముద్గలుడను మునియొక్క కుమారుడు మౌద్గల్యుడు. అతడు సర్వదా స్వాధ్యాయ ప్రవచనములచే తుష్టు డగుచు దుఃఖ రహితుండై యుండెను. కనుకనే అతనికి 'నాక' అను నామధేయము సార్థక మైనది. కమ్ అనగా సుఖము. తద్భిన్నము అకము. అనగా దుఃఖము. అకము లేనివాండు నాకుడు. సత్యవచుండను నతడు సత్యము ఉత్తము మైన దనియు, తపోనిత్యుండు తపస్సు ఉత్తమమైన దనియు చెప్పగా ముద్గలుని కుమారుండైన 'నాకుడు' స్వాధ్యాయ ప్రవచన ములే ఉత్తమ కర్మలని వక్కాణించినాడు. "తపసా దేవా దేవతా మగ్ర ఆయన్। తపసర్షయః సువ రన్వవిన్దన్" ఇత్యాది శ్రుతులవలన తపస్సే ఉత్తమమైనదిగా స్పష్ట మగుచున్న దనినచో, స్వాధ్యాయ ప్రవచనానుష్ఠాన రూపమైన తపస్సే ముఖ్య తపస్సు కనుక మౌద్గల్యుని సిద్ధాంతమునకు హాని లేదు. ఈ సిద్ధాంతమునే "తద్ధి తప స్తద్ధి తపః" (అరణ్య ప్ర. 7. అను 8) ఆ స్వాధ్యాయ ప్రవచనానుష్ఠాన రూపమైన తపస్సే ప్రశస్తమైన తపస్సని ఈ శ్రుతి "తద్ధి తద్ధి" అను ద్విరుక్తిచే ధ్రువపరచినది.

స్వాధ్యాయ ప్రవచన రూప తపస్సు కనుకనే "బ్రహ్మయజ్ఞ స్స్వాధ్యాయో ఽధ్యేతవ్యః। య ఏవం విద్వాన్మేఘే వర్షతి విద్యోతమానే స్తనయత్యవ స్ఫూర్జతి పవమానే వాయా వమావాస్యాయాగ్ం స్వాధ్యాయ మధీతే తప ఏవ తత్తప్యతే తపో హి స్వాధ్యాయః।" మేఘము వర్షించుచున్నను, ఉరుము ధ్వనించుచున్నను పెనుగాలి వీచుచున్నను అమావాస్య నాడు కూడ వేదాధ్యయనము చేయుచున్నచో తపస్సునే నాచరించుచున్నవా డగును. స్వాధ్యాయమే తపస్సు కదా అని వేద పఠనమే ఉత్తమ తపమని శ్రుతి బహుముఖములుగ చాటుచున్నది. అనశన రూపమును, ధనదాన రూపమును అయిన తపస్సుకంటె అధిక ఫలహేతు వగుటచే స్వాధ్యాయ ప్రవచన రూప తపమే ఉత్తమ తపముగా శ్రుతి వాక్యములవలన స్పష్ట మగుచున్నది. ఈ విధముగ వేద మహిమ వేదములలోనే బహు స్థలములలో వెల్లడింపబడినది.

భారతదేశములో వెలువడిన సాంప్రదాయిక విజ్ఞాన మంతయు వేదములనుండియే వచ్చిన దనుటలో అతిశయోక్తి లేదు. మన్వాది ధర్మశాస్త్రములు స్వతంత్ర గ్రంథములు కావు. అవి వేదములలోని ధర్మములను తెలుపుటకే బయలుదేరినవి. కావుననే యవి వేదమూలకముగానే తమకు ప్రామాణ్యమని చెప్పుకొన్నవి. అంతియ కాదు. వేదములలో నున్నదానిని స్మరించుటయే తమ పని యని అవి చెప్పుకొన్నవి. ధర్మశాస్త్రమునకు "స్మృతి" అను నామము కలుగుట కిదియే కారణము. "శ్రుతిం పశ్యన్తి మునయః స్మరన్తి చ తథా స్మృతిమ్."

"ఇతిహాస పురాణాభ్యాం వేదం సముప బృంహయేత్"

ఇతిహాస పురాణములకు ప్రామాణ్యము కలుగుటకు కారణము కూడ ఇవి వేదము ననుసరించి యుండుటయే. వేదార్థ మును విపులముగా తెలుపుటకే యవి బయలుదేరినవి. రామాయణము పూజ్యమై యుండుటకు కారణ మది వేదోక్తములైన "సత్యం వద, ధర్మం చర, — మాతృదేవో భవ, పితృదేవో భవ" మున్నగు ధర్మములను నూటికి నూరుపాళ్లు స్వీయా చరణములో చూపిన దివ్యపురుషుని వర్ణించుటయే యని చెప్పవలయును. కావ్యనాటకాలంకారాది సాహిత్యము కూడ వేదార్థ మును మనోహరమును సులభమునగు రీతిలో జనుల కందించుటకు పుట్టినది. "యద్వేదా త్ప్రభుసమ్మితా దధిగతం శబ్ద ప్రధానా చ్చిరమ్" ఇత్యాద్యాలంకారిక వచనము లీ యంశమునే ధ్రువపఱచుచున్నవి.

భారతీయ సాంప్రదాయిక విజ్ఞానమే కాక యే నాటికైనను మానవు డధిగమింప గల యున్నత జ్ఞాన మంతయు వేదములలో నిహితమై యున్నది. ఏ దేశమువారి కైనను హృదయ విశ్రాంతిని కలిగింప గలుగు భావములు వేదములోనే కాని మరియెందును కానరావు. వేదములలో ప్రతిపాదింపబడిన బ్రహ్మతత్త్వమునకు నేటి జిజ్ఞాసువులు సాధకులు అక్కజ మందుచున్నారు. మానవ బుద్ధికి పరమావధి యని చెప్పందగిన శ్రీ శంకరుల వాద మంతయు వేదముల మీదనే ఆధారపడి యున్నది. తత్త్వ ప్రతిపాదకములైన శ్రుతి వాక్యములను తరచుగ శ్రవణ మననాదులచే జీర్ణించుకొనువానికి బ్రహ్మత్వ సిద్ధి కల్గును. ఈ రీతిగా నొక గ్రంథములోని భావమును జీర్ణించుకొన్నవానికే దివ్యస్థితి వచ్చుట యనునది జగత్తులో ఎక్క డను లేదు. ఇది వేదవాక్కులకు గల యద్భుతమైన శక్తి.

వేదమంత్రోచ్చారణము స్వరసహితముగ ఉండవలెను. అనగా 'ఉదాత్తానుదాత్త స్వరితములు' అను స్వరములు ఆ యా పదములను బట్టియు సమాసములను బట్టియు మారుచుండును. ఈ ఉదాత్తాది స్వరములే ఋగ్వేదములోని ఋగు చ్చారణమున ఒక విధముగను, యజుర్వేదములోని యజుస్సులను (మంత్రములను) ఉచ్చరించునపుడు ఇంకొక విధముగను, సామవేదములోని సామోచ్చారణమున మఱియొక విధముగను మార్పు చెందుచుండును. శబ్ద సాధుత్వమును నిర్ణయించు

టకు వ్యాకరణమున్న విధముగనే స్వర నిర్ణయమునకు ప్రాతిశాఖ్య మనెడి స్వర లక్షణ గ్రంథ మున్నది. పాణినీయ వ్యాకరణమున కూడ స్వర ప్రకరణ మనునది ప్రత్యేకముగ కలదు. ఆ యా ప్రత్యయములను బట్టియు సమాస భేదములను బట్టియు స్వరములు మారుచుండును. మొత్తముమీద వేదోచ్చారణ మంతయు స్వరముమీద ఆధారపడియున్న దన వచ్చును. కనుకనే పాణినీయ వ్యాకరణమునకు మహాభాష్యమును రచించిన పతంజలిమహర్షి తమ వ్యాకరణ మహాభాష్యమున-

"మంత్రో హీనః స్వరతో వర్ణతో వా
మిథ్యా ప్రయుక్తో న తదర్థ మాహ
స వాగ్వజ్రో యజమానం హినస్తి
యథేన్ద్రశత్రుః స్వరతో உపరాధాత్" అని వ్రాసిచ్చినారు.

అనగా వేద మంత్రమునకు స్వర లోపము కాని వర్ణ లోపము కాని కలిగినప్పుడు ఆ మంత్రము సరియైన అర్థము నీయజాలదు. అంతేకాదు. ఆ మంత్రము మిథ్యాప్రయుక్త మైనను సరియైన అర్థము నీయదు. స్వర హీనముగాను, వర్ణ హీనముగాను, ఉచ్చరింపబడిన మంత్ర రూపమైన ఆ వాక్కు వజ్రాయుధమై యజ్ఞకర్మమందు ఆ మంత్రము నుచ్చరించిన యజమానుని సంహరించును. ఇంద్రశత్రువైన త్వష్ట తన కుమారుడగు విశ్వరూపుని సంహరించిన ఇంద్రుని చంపుటకై ఆభిచారిక హోమము చెయుసమయమున "ఇన్ద్రశత్రుర్వర్ధస్వ" అను మంత్రభాగమును స్వర దోషముగ పలుకుటవలన అతనికి హాని కలిగెను. "ఇన్ద్రశత్రుః" స్వర భేదము ననుసరించి తత్పురుష సమాసము గాను, బహువ్రీహి సమాసము గాను చెప్పవచ్చును. అంత్యోదాత్త స్వరముగ పలికినచో తత్పురుష సమాస మగును. ఆద్యుదాత్త స్వరముగ పలికినచో బహువ్రీహి సమాస మగును. ఇంద్రునియొక్క శత్రువు (వర్ధస్వ=వృద్ధినొందుగాక.) అని తత్పురుష సమాసము. ఇంద్రుని యొక్క శత్రువు తానే కనుక తన యభీష్టము సిద్ధించును. బహువ్రీహి సమాస మైనచో 'శమింపజేయు నింద్రుండు కలవాడు' అని అర్థ మేర్పడును. ఇది త్వష్టకు హానికరము. కాని త్వష్ట మంత్రోచ్చారణమునందు బహువ్రీహి సూచకమైన ఆద్యుదాత్తస్వరముతో పలుకుటచే త్వష్టకు హాని కలిగినది. ఈ విషయము విపులముగ ద్వితీయ కాండ గత చతుర్థ ప్రపాఠకములోని ద్వాదశానువాకమునందు (వేదార్థదీపిక. పుట. 253.) విపులముగ వివరించబడినది. వేదమంత్రములను యథా విధిగ స్వర సహితముగ పఠించినపుడు కలుగు సత్ఫలితమును, వ్యతిరేకముగ ఉచ్చరించినపుడు కలుగు దుష్ఫలితమును తెలియజేయుటకే ఈ విషయ మింత వివరించవలసివచ్చినది. కనుకనే వేదాభ్యాసము పుస్తకమును చూచి కాక గురుముఖతః చేయవలెనని సంప్రదాయ మేర్పడినది.

"ఛన్దాగ్ంసి దేవేభ్యో உపాక్రామన్న వో భాగాని హవ్యం వక్ష్యామ ఇతి తేభ్య ఏతచ్చతురవత్త మధారయన్........ తాన్యస్య ప్రీతాని దేవేభ్యో వహన్తి"=గాయత్ర్యాది ఛందోభిమాని దేవతలు తాము ఆజ్యభాగ రహితులై ఇంద్రాది దేవతలకు హవిస్సులను జెప్పమని వైముఖ్యము నొంది దేవతలనుండి తొలఁగిపోయిరి. హవిర్భోక్తులైన దేవతలు ఛందోదేవతలకు ఆజ్యాది హవిస్సులందు భాగము నొసఁగిరి. అప్పుడా ఛందో దేవతలు సంతోషించి అగ్నీంద్రాది దేవతలకు హవిస్సును చెప్పినవి. ఈ శ్రుతిని బట్టి వేదవాక్కు స్వరములే కాక ఛందస్సులు కూడ శక్తిమంతములని స్పష్ట మగుచున్నది.

కృష్ణయజుర్వేదము ప్రధానముగ కర్మ ప్రబోధకము. ఇందలి పదునొకండు కాండములలోను సంహితలోని యేడు కాండములు, బ్రాహ్మణములోని మూఁడు కాండములు, ఆరణ్యక భాగములోని మొదటి ఆరు ప్రపాఠకములును యాగము లను గూర్చి వివరించినవియే. తైత్తిరీయోపనిషత్తులు మాత్రము జ్ఞాన ప్రబోధకములు. సంహితా భాగమునందలి ద్వితీయ కాండమునందు శతాధికముగ కామ్య యాగములు విధింపబడినవి. యాగమునందు ఉపయోగించబడు హోమద్రవ్యము కూడ దేవతా స్వరూపముగ వర్ణింపబడినది. "అఙ్గిరసో వా ఇత ఉత్తమా స్సువర్గం లోక మాయ న్తదృషయో యజ్ఞవాస్త్వభ్యవాయన్తే అపశ్య న్పురోడాశం కూర్మం భూతగ్ం సర్పన్తం తమబ్రువ న్నిన్ద్రాయ ధ్రియస్వ బృహస్పతయే ధ్రియస్వ విశ్వేభ్యో దేవేభ్యో ధ్రియస్వేతి స నాధ్రియత తమబ్రువ న్నగ్నయే ధ్రియస్వేతి సో உగ్నయే உధ్రియత"। (కా. 2. ప్ర. 6. అ. 3.)

అంగిరసులను ఋషులు ఈ లోకమునుండి శీఘ్రముగ స్వర్గమునకు పోయినవారై యజ్ఞభూమి కభిముఖముగ వచ్చి అచట పురోడాశాభిమాని దేవత తన శరీరము నంతర్ధానము చేసికొని కూర్మ శరీరమును దాల్చి వేగముగ పరుగిడుచుండుటను గాంచిరి. అప్పుడా మహర్షులు ఆ పురోడాశాభిమాని దేవతతో "ఓ పురోడాశాభిమాని దేవతా! నిమ్ము ఇంద్రాది దేవతలలో

ఒకరికి ఇత్తుము. నీవు ఉండుము'' అని పలికిరి. ఆ పురోడాశాభిమాని దేవత ఆగలేదు. నిన్ను అగ్నికొఱ కిత్తుమని చెప్పగానే ఆ పురోడాశాభిమాని దేవత ఆగినది. హోమము నిమిత్తము నీటితో తడిపి ముద్దగా చేయుబడిన బియ్యపు పిండి యజ్ఞమునందు హోమ ద్రవ్యము కాగానే దానికి దేవతాత్వము సిద్ధించుట యజ్ఞ మహిమయే కదా! ఇది కేవల మర్థవాదమని త్రోసిపుచ్చరాదు. పూర్వము 1336 సంవత్సర ప్రాంతమున విజయనగర సామ్రాజ్య స్థాపనమునకై స్థలాన్వేషణము చేయు చుండగా విరూపాక్షస్వామి దేవాలయ సమీపారణ్యమునందు కుందే లొకటి సింహముతో పోరాడి దానిని పారదోలినదను విషయము మనకు విజయనగర సామ్రాజ్యచరిత్ర వలన తెలిసినదే కదా! అచట విరూపాక్షుని మహిమ కారణ మైన విధముగా ఇచట యజ్ఞమహిమ యని చెప్పక తప్పదు. యజుర్వేదమునందలి పూర్వభాగ మంతయు ఇట్టి యజ్ఞములను ప్రబోధించు నదియే. ఉత్తర భాగమైన ఉపనిషత్ప్రకరణము జ్ఞానప్రబోధకము.

జంబూ ద్వీపములో భారతదేశమే కర్మభూమి. మిగిలినవి భోగభూములు. ఈ కర్మభూమియందు చేయబడిన సుకృతము కాని, దుష్కృతము కాని, ఒక ముహూర్తమాత్ర కాలమందు చేయబడినదైనను అది యుగములు గడచినను ఫల మీయకుండ నశించదు, అని చెప్పబడిన కర్మభూమి యీ భారత దేశమే. ఇట్టి భారత దేశమును అదినుండియు ఆశ్ర యించి యున్నవారు భారతీయులు. ఆ భారతీయు లాచరించవలసినది కర్మమార్గము. ఆ కర్మమార్గమునకు ప్రబోధకము ప్రధానముగ యజుర్వేదము. అట్టి యజుర్వేదము అందఱికి సులభ గ్రాహ్య మగుటకొఱకే ఇప్పుడు తెలుగున వ్యాఖ్యానింప బడుచున్నది.

శ్రియఃపతి యగు శ్రీనివాసుని యనుగ్రహముచే యజుర్వేద ప్రాజెక్టును నెలకొల్పి అనితరసాధ్యమైన ఈ యజు ర్వేద ముద్రణాది బాధ్యతను శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము నిర్వహించుటకు ఆమోదింపజేసిన, ఆస్తిక శిరోమణులు, ఆర్ష వాఙ్మయమునందు అత్యంతాదరాభిమానులు, అప్పటి టి. టి. డి. కార్య నిర్వహణాధికారులును అయిన శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్. గారికిని, ఈ ప్రణాళికను నిరాటంకముగ కొనసాగించుచు అనతికాలములోనే ఈ యజుర్వేదార్థ ద్వితీయ సంపుటము నావిర్భవింప జేసిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు శ్రీ యస్. లక్ష్మినారాయణ, ఐ. ఏ. ఎస్. గారికిని నా నమోవాక శతంబులు. నన్ను దేవస్థానమువారికి పరిచితుని చేసి తాము కూడ ఈ వేదార్థ రచనా వ్యాసంగమున భాగస్వామ్యమును వహించి ఈ కార్యక్రమము అవిచ్ఛిన్నముగ కొనసాగుటకు కారణభూతులైన, కళాప్రపూర్ణ, డాక్టర్. శ్రీ దివాకర్ల వేంకటావధాని, యం. ఏ., పిహెచ్. డి. గారికి కృతజ్ఞతాపూర్వక వందన శతంబులు. ఈ కార్యక్రమము ఆచరణ సాధ్య మగుటలో అనవరతము నిర్విరామముగ కృషి చేసి అనేక విధముల ప్రోత్సాహము నిచ్చి శ్రీ సాయనాచార్య విరచిత విద్యారణ్య భాష్యమునకు మాధవాచార్యులవలె ఈ వేదార్థము వెలుగులోనికి వచ్చుటకు కారణభూతులయిన డాక్టర్. శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, యమ్. ఏ., బి.ఇడి., డి. లిట్., గారికిని, ఈ వేదార్థ ముద్రణాదికమును పటుతరముగ పర్యవేక్షించుచు, నాకు అనేకవిధముల సహకారము నందజేసిన సప్తగిరి సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు, ఎం. ఏ. గారికిని కృతజ్ఞతా పూర్వక నమస్సులు. ముద్రణములోని లోపములను సరిచేయుటలోను, ఇతరములయిన ముద్రణపు కార్యముల లోను నాకు బహుముఖముగ సలహాల నొసంగుచు, నా కార్యభారమును కూడ తాము కొంత వహించుచు సహాయపడిన శ్రీ ములుకుట్ల రామకృష్ణశాస్త్రి, యమ్. ఏ. గారికిని, విద్వాన్ శ్రీమాన్ ముదివర్తి కొండమాచార్యులు గారికిని నా హార్దములైన యభివందనములు.

ఈ యజుర్వేదార్థ ముద్రణమునకు ఒక ప్రత్యేకతను సంతరింపజేసి త్వరితగతిని సర్వాంగ సుందరముగ ఈ యజుర్వేదార్థ ప్రథమ సంపుటమువలె ఈ ద్వితీయ సంపుటమును కూడ రూపొందించిన శ్రీ యమ్. విజయకుమార్‌రెడ్డి టి. టి. డి. ప్రెస్ మేనేజరు గారికి కృతజ్ఞతా పూర్వక సాధువాదములు. వారి సిబ్బందికి ఆశీః పూర్వకములైన నా శుభాకాంక్షలు.

శిరోమణి, భాషాప్రవీణ,

తర్కవ్యాకరణ పూర్వోత్తర మీమాంసా విశారద

**రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి**

# పారిభాషిక పదార్థ సంగ్రహము

**అరత్ని** : మోఁచేతినుండి చిటికెన వ్రేలి కొనవఱకు చాచిన భాగమునకు అరత్ని యని పేరు. రెండు సామిధేని ఋక్కుల అర్ధ భాగములను వ్యవధానము లేకుండ పఠించుట సామిధేనుల అరత్ని యనఁబడును.

**అసురులు** : (i) సుర (అమృతము) లేనివారు. న విద్యతే సురా యేషాం తే అసురాః. (ii) దేవతలు కాని వారు అసురులు. సురేభ్యః అన్యే అసురాః. (iii) యజ్ఞభాగమునుండి త్రోయఁబడినవారు. యజ్ఞ భాగాత్ నిరస్యన్తే ఇతి వా అసురాః. ("అసు=క్షేపణే" ఇతి ధాతుః.) (iv) ప్రాణములను తీయు వారు అసురులు. అసూన్=ప్రాణాన్, రాన్తీతి=గృహ్ణన్తీతి వా అసురాః. ("రా=ఆదానే" ఇతి ధాతుః.) రాక్షసులలో ఒక తెగకు చెందిన వారు. రక్షన్తి ఏభ్యః రక్షాంసి=రక్షస్సులు. వీరినుండి జంతువులు కాపాడఁబడును. వీరు విభీషణాదులు. ("రక్ష=పాలనే" ఇతి ధాతుః.)

**అనుషూకము** : వ్రీహి స్తంబములు కోసిన తరువాత మిగిలిన మూలములనుండి తిరిగి పుట్టి ద్వితీయ ఫల రూపములైన ధాన్య విశేషములు అనుషూకము లనఁబడును. ఆ అనుషూకములనుండి నిష్పన్నమైన హవిర్విశేషము అనుషూకము.

**ఇడ** : హవిర్విశేషము. పశ్వభిమానియైన దేవత యనియు అర్థము కలదు.

**ఉక్షవశము** : వ్యర్థ వీర్యమైన వృషభము.

**ఉపధ్వస్తము** : సంకీర్ణ వర్ణము కల పశువు.

**ఉపవీతము** : యజ్ఞోపవీతము కుడిచేయి తొడుగఁబడుచుండఁగా ఎడమ భుజము మీఁద నుండుట. మనుష్యులకు యజ్ఞోపవీతము దేవతలయొక్క వ్రతములు మున్నగు కార్యములందు ఉపవీతముగా నుండుట ప్రశస్తము.

**ఉపవేషము** : మోదుగు కొమ్మ మొదటిని ప్రాదేశ మాత్ర పరిమితముగ పట్టుకారు మాదిరి ఛేదించిన భాగము.

**గర్ముత్** : పశువులు తిని పడవేసిన గడ్డి, విసర్జించిన గోమయాదికము పడిన ప్రదేశమున పుట్టిన ధాన్య విశేషము.

**గోమృగము** : వృషభమువలన మృగియందు పుట్టిన మృగవిశేషము.

**జరదష్టి** : బాల్య యౌవనములందు మరణ రహితుఁడై ఆయుః పరిపూర్తి పర్యంతము ముదిమిని కలిగినవాఁడు.

**జ్యోగామయావి** : దీర్ఘ రోగము కలవాఁడు.

**తార్ప్యము** : నేతితో తడిపిన వస్త్రము.

**తూపరము** : కొమ్ములు లేని పశువు.

**వశ** : గొడ్డుటావు.

**దురిష్టి** : ఏ యిష్టియందు హోమాధారమైన అగ్ని యందు అపరాధము చేయఁబడునో ఆ యిష్టి దురిష్టి యనఁబడును.

**నివీతము** : యజ్ఞోపవీతము పూసల దండవలె కంఠమునుండి క్రిందికి వ్రేలాడుట. లౌకిక కార్యములందు యజ్ఞోపవీతము నివీతముగా నుండుట ప్రశస్తము.

**పరిధానము** : సమాప్తి చేయుట.

**పరిగ్రాహము** : సరిహద్దులను సరిజూచుట.

**పునరుత్సృష్టము** : గాలిత వృషణమైన ఎద్దు ఉత్సృష్ట మనఁబడును. అదియే బండి నాగలి లాగుట మున్నగువానినుండి విడువఁబడినచో పునరుత్సృష్ట మనఁబడును.

పృశ్ని : మచ్చలు గల ఆవు.

ప్రాచీనావీతము : యజ్ఞోపవీతము ఎడమ చేయి తొడుగఁబడుచుండఁగా కుడిభుజము మీఁద నుండుట. పితృకార్యములు చేయునపుడు యజ్ఞోపవీతమును ప్రాచీనావీతముగా నుంచుదురు.

ప్రాశిత్రము : 'బ్రహ్మ' యను ఋత్విజుఁడు గ్రహించఁదగినదియు, హవిర్ద్రవ్య మైనదియునగు పురోడాశము యొక్క అంశము ప్రాశిత్ర మనఁబడును.

బ్రహ్మవర్చసము : వేద శాస్త్రాధ్యయన దీప్తి. మంచి యనుష్ఠానముయొక్కయు, వేద పాఠముయొక్కయు సమృద్ధి యని అమరకోశము.

శతకృష్ణల : కృష్ణల యనఁగా గురివెందగింజ. ఆ కృష్ణలతో సమానములైన నూఱు బంగారు నాణెములు కలది శతకృష్ణల యనఁబడును. ఇష్టి విశేషము.

# ద్వితీయ కాండము

## విషయసూచిక

### ప్రథమ ప్రపాఠకము


| విషయము | | పుట |
|---|---|---|
| 1. భాష్యకారుని ఉపోద్ఘాతము | | .... 1 |
| 2. ఐశ్వర్యాదికాములకు తత్తత్పశువిధి | | .... 3 |
| 3. వరుణగృహీతాది పశువిధానము | | .... 11 |
| 4. జయాది హేతు పశువిధి | (i) | .... 19 |
| 5. బ్రహ్మవర్చసకామాదులకు పశువిధి | | .... 25 |
| 6. పశుకామాదులకు పశువిధి | | .... 33 |
| 7. గ్రామకామాదులకు పశువిధి | | .... 39 |
| 8. బ్రహ్మవర్చస కామాదులకు పశువిధి | (ii) | .... 47 |
| 9. నైమిత్తిక పశువిధి | | .... 63 |
| 10. కామ్యేష్టి యాజ్యాపురోనువాక్యలు | | .... 67 |


### ద్వితీయ ప్రపాఠకము


1. ప్రజాకామాదులకు ఐన్ద్రాగ్న్యాది కామ్యేష్టివిధి .... 70
2. దర్శాతిక్రమ నిమిత్తక పథికృతాదీష్టివిధి .... 81
3. అన్నకామాదులకు ఇష్టివిధి .... 89
4. అభిశస్తాది కర్తవ్యేష్టివిధి .... 97
5. ఆదిత్యచర్వాది ఇష్టివిధి .... 103
6. ఐన్ద్రచర్వాది ఇష్టివిధి .... 109
7. గ్రామకామాదులకు అన్నృజ్వాది ఇష్టివిధి .... 113
8. అభిచారకర్త్రాదులకు ఇష్టివిధి .... 119
9. బ్రహ్మవర్చసకామాదులకు సోమారౌద్రచర్వాది ఇష్టివిధి (iii) .... 125
10. గ్రామకామాదులకు ఐన్ద్రాది ఇష్టివిధి .... 128
11. కామ్య యాజ్యాపురోనువాక్యలు .... 135


### తృతీయ ప్రపాఠకము


1. భూతికామాదులకు ఆదిత్యచర్వాది ఇష్టివిధి .... 145
2. మృత్యుభీతాదులకు శతకృష్ణలాది ఇష్టివిధి .... 151
3. యజ్ఞవిభ్రష్టాదులకు ఇష్టివిధి .... 161
4. స్వర్గకామాదులకు ఇష్టివిధి .... 165
5. రాజయక్ష్మగృహీతునకు ఇష్టివిధి .... 169
6. అన్నాదనశక్తికామునకు ఇష్టివిధి .... 173
7. ఇంద్రియ సామర్థ్య శరీరసామర్థ్య కామునకు ఇష్టివిధి .... 177
8. చక్షుష్కామునకు త్రిహవిష్కేష్టివిధి .... 181
9. సాంగ్రహణీష్టివిధి .... 183
10. ఆయుష్కామేష్టి మంత్రములు .... 187
11. ఆయుష్కామేష్టివిధి .... 193
12. అశ్వదాతకు ఇష్టివిధి .... 197
13. పాపగృహీతునకు ఇష్టివిధి .... 201
14. కామ్య యాజ్యాపురోనువాక్యలు .... 205


### చతుర్థ ప్రపాఠకము


1. భ్రాతృవ్యవంతునకు విజితిసంజ్ఞకేష్టివిధి .... 213
2. సంవర్గేష్టివిధి .... 221
3. గార్ముత చరు విధి .... 223
4. చిత్రాయాగోపహోమ మంత్రములు .... 227
5. చిత్రయాగ విధి .... 229
6. కారీరీష్టివిధి .... 231
7. కారీరీష్టి మంత్రములు .... 235
8. కారీరీష్టి మంత్ర వ్యాఖ్యానము .... 237
9. త్రైధాతవీయేష్టివిధి .... 245
10. ఇంద్రావిష్ణుదేవతాకత్వ సహస్ర దక్షిణావిధి .... 251
11. ఐన్ద్రబార్హస్పత్య చరు విధి .... 259
12. యాజ్యాపురోనువాక్యలు .... 261


### పంచమ ప్రపాఠకము


1. అగ్నీషోమీయ హవిర్విధ్యుపోద్ఘాతము .... 267
2. సాంనాయ్య యాగ విధి .... 279
3. ఆగ్నావైష్ణవ యాగ విధి .... 287
4. అభ్యుదయేష్ట్యాది ఇష్టిత్రయ విధి .... 291
5. దర్శపూర్ణమాస పౌర్వాపర్య విధి .... 298
6. సామిధేనీ వ్యాఖ్యానము .... 305
7. ప్రవరాది మంత్ర వ్యాఖ్యానము .... 319
8. కామ్యాది సామిధేన్యభిధానము .... 327
9. సామిధేనీగత హోతృనియమ విశేషాద్యభిధానము .... 233
10. కామ్య యాజ్యాపురోనువాక్యలు .... 343

# షష్ఠ ప్రపాఠకము


| | విషయము | పుట |
|---|---|---|
| 1. | ప్రయాజ విధి | .... 349 |
| 2. | ఆజ్యభాగ విధి | .... 357 |
| 3. | ఆగ్నేయ పురోడాశాభిధానము | .... 365 |
| 4. | వేది విధి | .... 371 |
| 5. | బర్హిర్విషయ ప్రయోగాభిధానము | .... 375 |
| 6. | ఉపాంశుయాజ స్విష్టకృదభిధానము | .... 383 |
| 7. | ఇడోపాహ్వానవిధి తన్మంత్రవ్యాఖ్యాన ప్రస్తావము | .... 389 |
| 8. | ఇడా ప్రాశిత్ర భక్షణాభిధానము | .... 395 |
| 9. | అనూయాజ సూక్తవాకములు | .... 403 |
| 10. | సూక్తవాక మంత్ర వ్యాఖ్యా పత్నీసంయాజలు | .... 411 |
| 11. | సంవర్గేష్టి హౌత్ర మంత్రములు | .... 415 |
| 12. | పితృయజ్ఞ హవిర్హౌత్ర మంత్రములు | .... 421 |
| 13. | ద్వితీయకాండ విషయ సమీక్ష | .... 428 |

# ద్వితీయ కాండము

## భాష్యకారుని ఉపోద్ఘాతము

ఎవని నిశ్వసితములు వేదము
లెవఁడు వేదమ్ముల సృజించెను
త్రిజగములనేఁ గొల్తు విద్యా
తీర్థ నతని మహేశ్వరున్.

మూలప్రకృతిని బోధించు ప్రథమకాండము వ్యాఖ్యానింపఁబడినది. వికృతిని బోధించు ద్వితీయకాండము నింక వ్యాఖ్యానింతును. అతిదేశముచే అంగప్రాప్తి యెచ్చట కల్గునో అది వికృతి అనఁబడును. ధర్మబ్రహ్మములను వేదముల చేతనే తెలిసికొనవలయును. మంత్రబ్రాహ్మణరూపమైన వేదము స్వతఃప్రమాణము, అపౌరుషేయము. యాజ్ఞికుల వ్యవహారముచే మంత్రత్వము నిశ్చయింపఁబడును. పాదయుక్తములైన మంత్రములు ఋక్కులు. యజుస్సులు ప్రశ్లిష్ట పాదకములు (గద్యాత్మకములు); గీతిరూపములైన మంత్రములు సామము. అవి అనుష్ఠానమున స్వార్థబోధకములై యుండును. ఉచ్చారణమాత్ర ప్రయోజనకములు కావు. లోకమున ఏ పద పదార్థములు కలవో అవే వేదమునందును గోచరించును. ఎచ్చటనైన నించుక భేదము కనఁబడవచ్చును. ఆ యా అర్థాదుల నెఱుంగుటకు లోకమునవలెనే వేదమునందును వ్యాకరణమే ప్రమాణము. అనధ్యాయ దివసములందును కర్మాచరణ సందర్భమున మంత్రోచ్చారణము కలుగవచ్చును. బ్రాహ్మణస్థములైన మంత్రములకు త్రైస్వర్యముండదు. మంత్రోచ్చారణానంతరమే కర్మములను చేయవలయును. అర్థైకత్వముచే వాక్యైకత్వ మేర్పడును. అనఁగా ఒక అర్థము ముగియగనే ఒక వాక్యము ముగిసినదని భావింపవలయును. దాని వలననే యజుర్మంత్రావసాన బుద్ధి యేర్పడును. సమీపమునందలి క్రియాది పదములను అర్థావబోధమునకై స్వీకరించుట కనుషంగమనియు, అసన్నిహితములైన వానిని స్వీకరించుట కధ్యాహారమనియు పేర్లు.

బ్రాహ్మణము మంత్రముకంటె భిన్నమైనది. అది విధి, అర్థవాదము అను రెండు రూపముల నుండును. పదాంతర సహోచ్చరితమైన విధి ధర్మవిషయమున శక్తి కలదియు బోధకమును అగును. ఉపవీతాదుల విషయమునవలెనే లోకమందు అపూర్వార్థము విధింపఁబడును. అపూర్వార్థ మనఁగా ప్రమాణాంతర సిద్ధము కాని విషయము. "ఉపరి హి దేవేభ్యో ధారయతి" మున్నగు వాక్యములందు హిశబ్దాది త్యాగమువలన ఉపరిధారణమే విధి యగును. మంత్రగతములైన "యాభిర్యజతే" ఇత్యాదులందు విధ్యర్థ ముండదు. ధర్మవిషయమున విధియే ప్రమాణ మగుటచే 'వాయుర్వా' ఇత్యాదికము అర్థవాదమే యగును. "ఊర్జోవరుద్ధ్యై' (రసాది బలముయొక్క ప్రాప్తి కొఱకు) అనునది స్తుతియే యగును. కాని ఫలవిషయమున విధి కాదు. 'తేన హ్యన్నం క్రియతే' ఇత్యాది వాక్యములందు స్తుతియే కాని హేతువు లేదు. ఈ వాక్యము హేతువును విధించుట లేదు. సర్వసాధారణములైన అర్థములు పూర్వ (కర్మ) కాండమున వివరింపబడినవి. ఇష్టి సోమ పశువుల విషయమునవలెనే కొన్ని వికృతుల విషయమున కూడ ఆ యా వాక్యముల నుదాహరించి అనేకములైన అర్థములు విశదీకరింపఁబడినవి. ప్రథమ కాండమును పఠించి వ్యుత్పన్నుఁడైన పురుషుఁడు వేదము నంతను అనాయాసముగా నవగాహనము చేసికొనుటకు సమర్థుఁడగును.

ఇచ్చట వేదముయొక్క పూర్వ (కర్మ) కాండమున ప్రతిపాదింపఁదగిన కర్మము ప్రకృతి, వికృతి యని రెండు విధములు. ఎచ్చట విశేషము మాత్రము చెప్పఁబడుటయు మిగిలినది ప్రకృతినుండి అతిదేశింపఁబడుటయు జరుగునో అది వికృతి. శాబ్దికులెట్లు వేదశబ్దమునందే సర్వ ప్రక్రియను ఉపదేశించి ఘట పటాది శబ్దములందు దానిని (ఆ ప్రక్రియను) అతిదేశించి సర్వాది శబ్దములందు విశేషమును మాత్రముగ్గడింతురో, అట్లే వికృతి కర్మ విషయమున కూడ విశేషము మాత్రము

చెప్పబడును. ప్రకృతి మూలప్రకృతి, అవాంతర ప్రకృతి అని రెండు విధములు. అగ్నిహోత్రము, ఇష్టి, సోమము, అని మూలప్రకృతులు మూఁడు. ఏలయన వానియందు ఏ అంగమునకును అన్యస్థలమునుండి అతిదేశ ముండదు. అగ్న్యాధానము, ఇష్టకోపధానము అను వానియందు కూడ అన్య ప్రదేశములనుండి అతిదేశముండదు కదా! అందురేని, అట్టివన్నియు అగ్నిహోత్రాదులచే ఉపలక్షణీయము లగును. లేక వహ్నిసంస్కార మాత్రత్వముచే కర్మత్వమునందలి అనాదరమువలన అవి మూల ప్రకృతులయందు చెప్పఁబడియుండ లేదు.

అగ్నిహోత్ర మనఁగా ప్రతిదినమును సాయం ప్రాతః కాలములందు పాలు, నేయ మున్నగు ద్రవ్యములచే హోమము చేయవలసిన కర్మము. కౌండపాయినామయనగతమైన మాసాగ్నిహోత్రము ప్రసిద్ధమైన అగ్నిహోత్రముయొక్క వికృతి రూపమే. ఇష్టి యనఁగా ప్రతి పక్షమునందును పురోడాశాది ద్రవ్యముచే చేయఁదగిన దర్శపూర్ణమాసాఖ్యమైన కర్మ. ప్రజాకామాదులు చేయఁదగిన ఐంద్రాగ్నమైన, ఏకాదశకపాలము మున్నగు కామ్యేష్టులు దర్శపూర్ణమాసేష్టికి వికృతి రూపములు. సోమ మనఁగా ప్రతి వసంతమునందును సోమలతారూప ద్రవ్యముచే అనుష్ఠింపఁదగిన అగ్నిష్టోమాఖ్యమగు కర్మ. ఏకాహఃపరంపరచే చేయఁదగిన విశ్వజిదాదులును, సహస్ర సంవత్సర పర్యంతము చేయఁదగిన కర్మసంఘమును సోమమునకు సాక్షాద్వికృతి రూపములు. అగ్నీషోమీయ పశుకర్మాదులు పూర్వోక్తములైన ఇష్ట్యగ్నిహోత్రసోమములకంటె విలక్షణములైనను అవి మూలప్రకృతులు కావు. ఈ పశుకర్మమునం దిష్టిధర్మములైన ప్రయాజాదుల అతిదేశముచే అది ఇష్టివికృతియే. దానికి వికృతి రూపత్వ మున్నను ఉపాకరణము (దేవతార్థము నిర్దేశము) నియోజనము (పశువును యూపమున బంధించుట) మున్నగు దానికి సంబంధించిన ధర్మములకు సవనీయాది పశుకర్మము లందతిదేశ ముండుటచే అందు ప్రకృతిత్వము కూడ కలదు. అందుచే ద్వ్యాత్మకత్వమువలన (రెండు ధర్మములు కలిగి యుండుటవలన) ఇది అవాంతర ప్రకృతి అని చెప్పఁబడుచున్నది. సహస్ర సంవత్సర సత్రగతములైన ధర్మముల కన్య స్థలములం దతిదేశము లేకుంటుటచే ఆ సత్రమున రెండు విధములైన ప్రకృతి లక్షణముల అభావము కలుగుటచే ఆ సత్రము కేవల వికృతికర్మయే. గృహమేధీయేష్టి, ఉపసద్ధోమము మున్నగునవి ప్రకృతులు కాని వికృతులు కాని కాకపోవుటచే అపూర్వ కర్మము లనఁబడును. ఏలయన వానియం దన్యకర్మ సంబంధి కాని అన్యకర్మములందు తత్సంబంధి కాని అతిదేశము లేదు. ఈ విధముగా ప్రకృతి, వికృతి, ఉభయాత్మకము, అనుభయాత్మకము అని కర్మ చతుర్విధ మగుచున్నది. ఈ నాలుగు విధములైన కర్మలందును సంహితయందలి ప్రథమ కాండములోని మొదటి నాలుగు ప్రపాఠకములలో మూలప్రకృతి రూపములైన ఇష్టి సోమములు వర్ణింపఁబడినవి. సోమమునకు అంగభూత మగుటచే అవాంతర ప్రకృతిరూపమైన అగ్నీషోమీయము కూడ అందు వర్ణితమైనది. ప్రకృతిని ప్రధానముగా ప్రతిపాదించి వికృతి వ్యుత్పత్తి (=పరిజ్ఞానము) కొఱకు పునరాధేయము, వాజపేయము మొదలైన కొన్ని వికృతులు కూడ వివరింపబడినవి. ఇంక ఈ రెండవ కాండమున ప్రధానముగా వికృతులే వర్ణింపఁబడుచున్నవి. ఇందలి పంచమ షష్ఠ ప్రపాఠకములందు దర్శపూర్ణమాస బ్రాహ్మణము చెప్పఁబడినను మిగిలిన నాల్గు ప్రపాఠకములందును వికృతి కర్మలకే ప్రాధాన్య మీయఁబడుటచే ఈ కాండము వికృతి ప్రధానమే అనుటలో విప్రతిపత్తి లేదు. ఆ వికృతి కర్మములందు కూడ పూర్వోక్త ప్రకారమున మూలప్రకృతులకు సన్నిహితము లగుటచే కామ్యేష్టులనే మొదట వర్ణింపవలసి యున్నను వానిని సవిస్తరముగా చెప్పవలసియుండుటచే సూచీకటాహన్యాయమున వాని నుపేక్షించి అవాంతర ప్రకృతియైన అగ్నీషోమీయ పశుకర్మమునకు వికృతులైన వాయవ్యాది కామ్య పశుకర్మములు అల్పముగా చెప్పవలసిన వగుటచే ప్రథమ ప్రపాఠకమున వర్ణింపఁబడుచున్నవి. ఇవి ప్రత్యేకము స్వతంత్రము లగుటచేతను దర్శపూర్ణ మాసాంగ సమూహమువలె ఏక కర్తృకత్వము లేకపోవుటచేతను క్రమ నియమ మేమియు లేదు. అందుచే అనువాకార్థముల అనుష్ఠానమున కెట్టి ఆనుపూర్వీక నియమమును లేకుండుటచే అధ్యయన సంప్రదాయముచేతనే తన్నియమ మని యిచ్చట అనువాకార్థము వేఱుగా చెప్పఁబడుట లేదు.

ఇది భాష్యకారుని ఉపోద్ఘాతము.

# అథ ద్వితీయకాణ్డమ్।

## తత్ర ప్రథమప్రపాఠకే ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]వాయవ్యగ్ం శ్వేతమా లభేత భూతికామో వాయుర్వై క్షేపిష్ఠా దేవతా వాయుమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం భూతిం గమయతి భవత్యేవాతిక్షిప్రా దేవతేత్యాహుః సైన మిశ్వరా ప్రదహ ఇత్యేతమేవ సన్తం వాయవే నియుత్వత ఆ లభేత నియుద్వా అస్య ధృతి ర్ధృత ఏవ భూతి ముపైత్యప్రదాహాయ భవత్యేవ (౧)[3]వాయవే నియుత్వత ఆ లభేత గ్రామకామో వాయుర్వా ఇమాః ప్రజానస్యోతా నేనీయతే వాయు మేవ నియుత్వన్తగ్ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై ప్రజా నస్యోతా ని యచ్ఛతి గ్రామ్యేవ భవతి [4]నియుత్వతే భవతి ధ్రువా ఏవాస్మా అనపగాః కరోతి [5]వాయవే నియుత్వత ఆ లభేత ప్రజా కామః ప్రాణో వై వాయు రపానో నియు త్ప్రాణాపానౌ ఖలు వా ఏతస్య ప్రజాయాః (౨)అప క్రామతో యోఽలం ప్రజాయై సన్ప్రజా స విన్దతే వాయుమేవ నియుత్వన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై ప్రాణాపానాభ్యాం ప్రజాం ప్ర ప్ర జనయతి విన్దతే ప్రజాం [6]వాయవే నియుత్వత ఆ లభేత జ్యోగామయావీ ప్రాణో వై వాయు రపానో నియు త్ప్రాణాపానౌ ఖలు వా ఏతస్మా దపక్రామతో యస్య జ్యోగామయతి వాయుమేవ నియు త్వన్తగ్ం స్వేన భాగధేయేనోప (౩)ధావతి స ఏవాస్మి న్ప్రాణాపానౌ దధాత్యుత యదీతాసు

ర్భవతి జీవత్యేవ [7]ప్రజాపతిర్వా ఇద మేక ఆసీత్సో ఽకామయత ప్రజాః పశూ న్త్సృజేయేతి
స ఆత్మనో వపా ముదక్షిద త్తా మగ్నౌ ప్రాగృహ్ణా త్తతో ఽజస్తూపరః సమభవ త్తగ్ం స్వాయై
దేవతాయా ఆ లభత తతో వై స ప్రజాః పశూ నసృజత [8]యః ప్రజాకామః (౪)పశుకామః
స్యాత్స ఏతం ప్రాజాపత్య మజం తూపరమా లభేత ప్రజాపతి మేవ స్వేన భాగధేయేనోప
ధావతి స ఏవాస్మై ప్రజాం పశూ న్ప్ర జనయతి [9]యచ్ఛ్మశ్రుణ స్తత్పురుషాణాగ్ం రూపం
యత్తూపర స్తదశ్వానాం యదన్యతోద స్తద్గవాం యదవ్యా ఇవ శఫా స్తదవీనాం యదజ స్తద
జానా మేతావన్తో వై గ్రామ్యాః పశవ స్తాన్ (౫)రూపేణై వావ రున్ధే [10]సోమాపౌష్ణం త్రైతమా
లభేత పశుకామో ద్వౌ వా అజాయై స్తనౌ నానైవ ద్వావభి జాయేతే ఊర్జం పుష్టిం తృతీయః
సోమాపూషణావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై పశూన్ప్ర జనయతః సోమో వై
రేతోధాః పూషా పశూనాం ప్ర జనయితా సోమ ఏవాస్మై రేతో దధాతి పూషా పశూన్ప్ర
జనయత్యౌ[11]దుమ్బరో యూపో భవత్యూర్గ్వా ఉదుమ్బర ఊర్క్పశవ ఊర్జైవాస్మా ఊర్జం పశూ
నవ రున్ధే ॥ ౬ ॥ (అప్రదాహాయ భవత్యేవ ప్రజాయా ఆమయతి వాయుమేవ నియుత్వ న్తగ్ం
స్వేన భాగధేయేనోప ప్రజాకామ స్తూన్యాప త్రయోదశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

## వేదార్థదీపిక

**అవతారిక:** ఇచ్చట ప్రథమానువాకము మొదట ఐశ్వర్యకామికి పశువును విధించుచున్నది.

1. **అర్థము:** భూతికామః=ఐశ్వర్యమును కోరువాఁడు, వాయవ్యమ్=వాయువు దేవతగా కలదియు, శ్వేతమ్=తెల్లనిదియు అగు, పశుమ్=పశువును, ఆ లభేత=సంస్పృశింపవలెను. యాగార్థమై దర్భ జువ్వి కొమ్మలతో నిర్దేశింప వలయును. ఇచ్చట యజింపవలెను అని లేకపోయినను ద్రవ్యదేవతాత్మకమైన యాగరూపము శ్రూయమాణ మగుచుండుటచేతను, ఇంకొకవిధముగా దాని కుపపత్తి లేకపోవుటచేతను వాయవ్యమైన పశువుచే యజింప వలయునని యాగము నూహింపవలయును. వాయుః వై=వాయువన్నచో, క్షేపిష్ఠా=మిక్కిలి వేగము గల; దేవతా=దేవత. వాయుమ్ ఏవ=వాయువునే, స్వేన=స్వకీయమైన; భాగధేయేన=భాగముచే, (స్వార్థమున ధేయప్రత్యయము) వర్ణవ్యత్యయముచే భాగదేయేన అని చెప్పవచ్చును. ఈయఁదగిన భాగముచే నని అర్థము. ఉప ధావతి=యజమానుఁడు సేవింపవలెను. సః ఏవ=ఆ వాయువే, ఏనమ్=ఈ యజమానుని, భూతిమ్=ఐశ్వర్యమును, గమయతి=పొందించును. భవతి ఏవ=అతఁడైశ్వర్యవంతుఁడయియే తీరును.

**తాత్పర్యము:** ఐశ్వర్యమును కోరు పురుషుఁడు వాయువు దేవతగా గల తెల్లని పశువును యాగార్థమై దర్భ జువ్వి కొమ్మలతో స్పృశింపవలెను. వేలకొలఁది దేవత లుండఁగా వాయువునే యేల అపేక్షింపవలయునన, వాయు వతివేగముగా పోవు దేవత. దానికి తెల్లని పశువు లతిప్రియములు. ఇతర దేవతలకు శ్వేత పశువులం దత్యంత ప్రీతి లేదు. (లేక యజమానునికి అనాదరము లేదని చెప్పుటకై సేవించుననియే చెప్పవలయును.) దానిచే తుష్టుఁడై ఆ వాయువే యజమాను నైశ్వర్యము పొందించును. అతని అనుగ్రహముచే నతఁ డైశ్వర్యమును తప్పక పొందును.

2. **అర్థము:** (అభిజ్ఞులు వాయువు) అతిక్షిప్రా దేవతా ఇతి=మిక్కిలి క్షిప్రకారిణి అగు దేవత అని, ఆహుః=చెప్పు చున్నారు. (గుణదోషజ్ఞులు,) సా=ఆ దేవత, ఏనమ్=ఈ యజమానుని, ప్రదహః=దహించుటకు, ఈశ్వరా=సమర్థమైనది, ఇతి=అని, ఆహుః=చెప్పుచున్నారు. ఏతమ్ ఏవ సన్తమ్=ఇట్లున్న శ్వేతపశువునే, నియుత్వతే=రథమునకు గట్టిగా పూన్పఁబడిన అశ్వములు నియుత్తులు. అట్టి అశ్వములు కలవాఁడు నియుత్వంతుఁడు. అట్టి, వాయవే=వాయువుకొఱకు, ఆ లభేత=యజింపవలయును, నియుత్ వై=నియుత్సంజ్ఞ కల అశ్వ జాతియే, అస్య=ఈ వాయువునకు, ధృతిః=ధారయిత్రి (=ధరించునది). వాహనములు మెల్లఁగా పోవు చుండ ఆ వాహనములచే లాగఁబడుచున్న రథమునందలి వాయువు వేగముగా పోవుటకు శక్తుఁడు కాఁడు. అందుచే, నియుత్వంతుఁడైన వాయువునకు హవిష్ప్రదాన మొనరించుటవలన యజమానుఁడు, ధృతః ఏవ=అవినష్టుఁడేయై, భూతిమ్=ఐశ్వర్యమును, ఉపైతి=పొందును. (ఆ ఐశ్వర్యము) అప్రదాహాయ=దహింప కుండుటకు, భవతి ఏవ=తప్పక అగును. యజమానుని దహింపదు.

**తాత్పర్యము:** అభిజ్ఞులు వాయుదేవత వేగముగా చేయునది అని చెప్పుదురు. గుణదోషజ్ఞులు క్షిప్రగామియైన వాయువు ఉగ్రమైనది. అది యజమానుని దహించుటకు సమర్థమైనదని చెప్పుదురు. ఏలయన వాయువు వేగ ముగా వీచుచుండ జాజ్వల్యమానమైన అగ్ని లోకమున గృహాదులను దహించుచుండుట చూచుచున్నాము. అందుచే అగ్నిద్వారా వాయువునకు దాహకత్వము కలుగుచున్నది. తత్పరిహారమునకై నియుత్వంతుఁడైన వాయువుకొఱకు యజమానుఁడు పశువు నాలంభనము చేయవలెనని చెప్పఁబడినది. రథమునకు గట్టిగా కట్టఁబడిన గుఱ్ఱములు నియుత్తులు. అట్టి గుఱ్ఱములు కల వాయువు నియుత్వంతుఁడు. నియుత్సంజ్ఞ గల అశ్వ జాతియే వాయువును ధరించునది. రథమునకు కట్టఁబడిన అశ్వములు మెల్లగా పోవుచుండ అందున్న వాయువు వేగముగా పోఁజాలదు. నియుత్వంతుఁడైన వాయువునకు హవిష్ప్రదాన మొనరించు యజ మానుని అది దహింపదు. అందుచే యజమానుఁడు నష్టము లేనివాఁడై యైశ్వర్యమును తప్పక పొందును.

ఆ యైశ్వర్య ముప్రదాహమున కగును. అనఁగా నియుత్వంతుఁడైన వాయువు అనుగ్రహముచే ధైర్యవంతుఁడైన యజమానునకు స్వకీయులైన పురుషులను నియమించుటకును, స్వకీయమైన ద్రవ్యము నాశము కాకుండ రక్షించుటకును సామర్థ్యము కలుగును. అందుచే మనస్సంతాప రూపమైన ప్రదాహ మతనికి కలుగనే కలుగదు.

3. అర్థము: గ్రామకామః=గ్రామమును కోరు పురుషుఁడు. నియుత్వతే=నియుత్వంతుఁడైన, వాయవే=వాయువుకొఱకు, (శ్వేతపశువును) ఆ లభేత=ఆలంభనము చేయవలయును. వాయుః వై=వాయువే; ఇమాః ప్రజాః=గ్రామము నందలి ప్రజలను, నస్యోతాః=ముక్కురంధ్రములలో త్రాళ్ళను చొప్పించి బంధించు వృషభాదులను యజమానులు సుఖముగా తమ యిచ్చ వచ్చినచోటికి కొనిపోవునట్లు, నేనీయతే=ఆ యా తావులకుఁ గొనిపోవు చున్నాఁడు. నియుత్వన్తం వాయుమ్ ఏవ=నియుత్వ దశ్వుఁడైన వాయువునే, స్వేన=స్వకీయమైన, భాగధేయేన=భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ వాయువే, అస్మై=ఈ యజమానునికొఱకు, నస్యోతాః=ముక్కుకుట్టిన వృషభాదులనువలె, ప్రజాః=ప్రజలను, నియచ్ఛతి=పశువుచే తుష్టుఁడై యజమానాధీనుల నొనరించును, గ్రామీ=(యజమానుఁడు) గ్రామాధికారి, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: గ్రామమును కోరు పురుషుఁడు నియుత్వంతుఁడైన వాయువును యజించవలెను. వాయువు ముక్కుకుట్టిన వృషభాదులను వలె ప్రజలను యజమానుని కధీనుల నొనరించును. యజమానుఁడు నియుత్వంతుఁడైన వాయువునే స్వకీయమైన భాగముచే సేవించును. ఆ వాయువే అతనికొఱకు ప్రజలను ముక్కుకుట్టిన వృషభాదులనువలె అధీనుల నొనరించును. అతఁడు గ్రామాధికారి తప్పక అగును.

4. అర్థము: నియుత్వతే=నియుత్వంతుఁడైన వాయువుకొఱకు, (పశువు.) భవతి=అగును, (అదియే;) అస్మై=ఈ యజమానునికొఱకు, సర్వాః ప్రజాః=గ్రామస్థులైన ప్రజలందఱిని, ధ్రువాః=అనురక్తులనుగాను, అనపగాః=అపరక్తులు కానివారినిగాను, కరోతి ఏవ=తప్పక చేయును.

తాత్పర్యము: నియుత్వంతుఁడైన వాయువుకొఱకు పశువు నాలంభనము చేయుట యేది కలదో అది యజమానునికొఱకు ప్రజల నందఱిని అనురక్తులుగా చేయును. వా రెప్పుడును అపరక్తులు కారు.

5. అర్థము: ప్రజాకామః=సంతానముకోరువాఁడు, నియుత్వతే వాయవే=నియుత్వంతుఁడైన వాయువుకొఱకు, ఆ లభేత=యజింపవలెను, ప్రాణః వై=ముఖబిలమునుండి ప్రకర్షముగా పైకి చరించునది ప్రాణవాయువు. వాయుః=వాయువు కూడ నట్టిదే. అపానః=అపకర్షముచే ముఖమునుండి క్రింది కుదరాంతరమునకు చరించునది అపాన వాయువు. నియుత్‌శబ్దము కూడ 'నితరాం యాతి=మిశ్రీభవతి' అను వ్యుత్పత్తిచే అట్టి అర్థమునే తెల్పుచున్నది. (అందుచే,) నియుత్=నియుత్తు, అపానః=అపానము, యః=ఏ పురుషుఁడు, ప్రజాయై=సంతానముకొఱకు, అలం సన్=సమర్థుఁడయ్యును, ప్రజామ్=సంతానమును, న విన్దతే=పొందఁడో, ఏతస్య=ఇట్టి పురుషునియొక్క ప్రజాయాః=సంతానమునుండి, ప్రాణాపానౌ=ప్రాణాపాన వాయువులు, అప క్రామతః ఖలు=తొలఁగిపోవును కదా! (సః=అతఁడు) నియుత్వన్తం వాయుమ్ ఏవ=నియుత్వంతుఁడైన వాయువునే, స్వేన భాగధేయేన=స్వకీయమైన భాగముచే, ఉప ధావతి=సేవించవలెను. సః ఏవ=ఆ వాయువే, అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రాణాపానాభ్యామ్=ప్రాణాపానవాయువులచే, ప్రజామ్=సంతానమును, ప్రజనయతి=పుట్టించును. (యజమానః=యజమానుఁడు,) ప్రజామ్=సంతానమును, విన్దతే=పొందును.

తాత్పర్యము: సంతానము కోరువాఁడు నియుత్వంతుఁడైన వాయువుకొఱకు యజింపవలెను. ముఖబిలమునుండి ప్రకర్షముగా పైకి వెడలునది ప్రాణము. వాయువు కూడ నిట్టిదే. అపకర్షముగా ముఖమునుండి క్రిందనున్న ఉదరాంతరమునకు చరించునది అపానము. నియుత్‌శబ్దము వ్యుత్పత్తిచే నట్టి యర్థమునే తెల్పును. ఏ పురుషుఁ డనుకూల స్త్రీయుక్తుఁడును, యువకుఁడును అయి యుండియు సంతానము పొందుట కసమర్థుఁ డగునో, అట్టి పురుషుని సంతానము సకాశమునుండి ప్రాణాపాన వాయువులు తొలఁగిపోవును. అపత్యలాభాభావముచే భార్య గర్భాశయమున పురుషుని రేతస్సు నిషిక్త మయ్యును నియుత్వంతుఁడైన వాయువు

అనుగ్రహము లేకపోవుటచే ప్రాణాపానయుక్తమైన జీవాంతరము ప్రవేశింపదు. ఐతరేయోపనిషత్తు కూడ నీ విషయమునే తెల్పుచున్నది. ఆ రేతస్సు ప్రజారూపమును పొందక క్రుళ్ళిపోవును. నియుత్వంతుఁడైన వాయువు స్వకీయ భాగముచే తుష్టుఁడై యజమానుని కొఱకు అతని రేతస్సునందు ప్రాణాపానయుక్తమైన జీవమును ప్రవేశింపఁజేసి సంతానము కలిగించును. అప్పుడు యజమానుఁడు సంతానమును పొందును.

6. అర్థము: జ్యోగామయావీ=దీర్ఘరోగియైనవాఁడు, నియుత్వతే=నియుత్వంతుఁడైన, వాయవే=వాయువుకొఱకు, ఆ లభేత=రుఱింపవలెను. వాయుః=వాయువు. ప్రాణః వై=ప్రాణమే. నియుత్=నియుత్తు, అపానః=అపానము. యస్య=ఏ పురుషుని(కి), జ్యోక్=దీర్ఘకాలము, ఆమయతి=రోగము బాధించునో, ఏతస్మాత్=ఇట్టి పురుషుని నుండి, ప్రాణాపానౌ=ప్రాణాపానవాయువులు, అపక్రామతః=తొలఁగిపోవును. (అతఁడు;) నియుత్వన్తమ్=నియుత్వన్తమైన, వాయుమ్ ఏవ=వాయువునే, స్వేన భాగధేయేన=స్వకీయమైన భాగముచే; ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ వాయువే, అస్మిన్=ఈ యజమానునియందు, ప్రాణాపానౌ=ప్రాణాపానములను, దధాతి=(చిరకాలము) స్థాపించును. ఉత=మఱియు, యది ఇతాసుః భవతి=(ముహూర్తమాత్రము కాని యామమాత్రము కాని) గతాసువు (=ప్రాణములు పోయినవాఁడు) అయినను, జీవతి ఏవ=తప్పక జీవించును.

తాత్పర్యము: దీర్ఘరోగము కలవాఁడు నియుత్వంతుఁడైన వాయువుకొఱకు యజింపవలెను. వాయువు ప్రాణము. నియుత్తు అపానము. ఎవనిని దీర్ఘకాలము రోగము బాధించునో అట్టివానినుండి ప్రాణాపానములు తొలఁగిపోవును. పశ్వాలంభము చేసిన అతఁడు నియుత్వంతుఁడైన వాయువునే స్వకీయమైన భాగముచే సేవింపవలెను. ఆ వాయువే ఆ యజమానుని యందు ప్రాణాపానములను చిరకాలము స్థాపించును. మఱియు భూశయనుఁడును రోగగ్రస్తుఁడునై ముహూర్తకాలము కాని యామమాత్రకాలము కాని గతాసు వయినను వాయువు యొక్క అనుగ్రహముచే తప్పక జీవించును.

7. అర్థము: ఇదమ్=ప్రజాపశురూపమై కనఁబడుచున్న యే జగత్తు కలదో; అది సృష్టికి పూర్వము, ప్రజాపతిః వా ఏకః=ఒక్క ప్రజాపతి మాత్రమే, ఆసీత్=అయి యుండెను. సః=ఆ ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, పశూన్=పశువులను, సృజేయ=సృజింతును, ఇతి=అని, అకామయత=కోరెను. సః=ఆ ప్రజాపతి, ఆత్మనః=తనయొక్క, వపామ్=ఉదరమధ్య మందుండు వస్త్ర సదృశమైన పొరను, ఉదక్షిదత్=ఖండించి పైకి తీసెను. తామ్=ఆ వపను, అగ్నౌ=అగ్నియందు; ప్రాగృహ్ణాత్=వడవేసెను. తతః=ఆ దగ్ధమైన వపనుండి, తూపరః=కొమ్ములు లేని, అజః=మేఁక, సమభవత్=పుట్టెను. తమ్=ఆ అజమును, స్వాయై=స్వాత్మరూపమైన, దేవతాయై=దేవత కొఱకు, ఆ లభత=ఆలంభనము చేసెను, సః=అతఁడు; తతః వై=ఆ కర్మసామర్థ్యమువలననే, ప్రజాః=ప్రజలను, పశూన్=పశువులను, అసృజత=సృజించెను.

8. అర్థము: యః=ఎవఁడు; ప్రజాకామః=ప్రజలను కోరువాఁడు, పశుకామః=పశువులను కోరువాఁడు, స్యాత్=అగునో; సః=అతఁడు; ఏతమ్=ఈ; ప్రాజాపత్యమ్=ప్రజాపతిదేవతాకమైన! తూపరమ్=కొమ్ములు లేని, అజమ్=మేఁకను, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (సః=ఆ యజమానుఁడు) ప్రజాపతిమ్ ఏవ=ప్రజాపతినే; స్వేన=స్వకీయమైన; భాగధేయేన=భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ ప్రజాపతియే; అస్మై=ఈ యజమానుని కొఱకు, ప్రజామ్=ప్రజను, పశూన్=పశువులను, జనయతి=కలిగించును.

తాత్పర్యము: ప్రజాపశురూపమున నిప్పుడు కనఁబడుచున్న జగత్తున సృష్టికి పూర్వ మొక్క ప్రజాపతియే యుండెను. మఱేదియు లేకుండెను. అంత నతఁడు ప్రజలను పశువులను సృజింపవలెనని కాంక్షించెను. ఆ సృష్టికి సాధనముగా తన శరీరమునుండి ఉదరమధ్యమున నున్న పటసదృశమైన వపను పెల్లగించి పైకి తీసెను. ఆ వప నతఁ డగ్నియందు వేసెను. దగ్ధమైన ఆ వపనుండి కొమ్ములు లేని మేఁక ఉద్భవించెను. ఆ అజము నతఁడు స్వాత్మరూపమైన దేవత నుద్దేశించి ఆలంభన మొనరించెను. ఆ కర్మసామర్థ్యముచే నతఁడు ప్రజలను

సృజించెను. ప్రజాపతి తన శరీరమునందలి ఉదరమందున్న వపను పైకి తీసి దానినుండి మేఁక నుత్పాదించి దాని స్వార్థమై ఆలంభన మొనరించి సర్వజనమును సృజించె ననుట గొప్ప యింద్రజాలమువలె కనిపించును. ఔనది యింద్రజాలమే. ప్రకృతి మాయ యనియు మహేశ్వరుఁడు మాయియనియు నన్యత్ర చెప్పఁబడినది. ఇంద్రజాలవిషయమున నీకు విస్మయము కలుగదు. లౌకికమైన యింద్రజాలమున ననుపపత్తి లేనప్పుడు మహామహిముఁడును సర్వవేదసిద్ధుఁడునైన పరమేశ్వరుని విషయమున ననుపపత్తి యేముండును? వీర్యమెక్కడ? పురుషుఁ డెక్కడ? బీజ మెక్కడ? వృక్ష మెక్కడ? ఇట్టి విషయములందు హేతువాది ననుకొనువాఁడు ఎట్లు యుక్తులచే సమర్థింపఁజాలును? సంకల్ప సిద్ధుఁడైన పరమేశ్వరుని విషయమందు ఆశ్చర్యపడవలసిన పని యేమున్నది? అనుచో ప్రకృతమునఁ గూడ ఆశ్చర్య మనావశ్యకము. సంకల్ప సిద్ధుఁడైన పరమేశ్వరునికి ప్రయాస మంతయు నేల? యందువేని, నానావిధ భోగములచే తృప్తులైన రాజాదులకు ద్యూత మృగయాది ప్రయాసమువలెనే యిది యంతయు లీల యని భావింపవలెను.

తాత్పర్యము: ప్రజాకాముఁడును పశుకాముఁడును అగువాఁడు ప్రజాపతి దేవతాకమైన శృంగరహితమైన యీ మేఁక నాలంభనము చేయవలయును. అతఁడు ప్రజాపతినే స్వోచితమైన భాగముచే సేవించును. అంత నాతఁడే యజమానుని కొఱకు ప్రజను పశువులను కలిగించును.

9. అర్థము: యత్=ఏది; శ్మశ్రుణః=మీసములు కలిగి యుండుటయో, తత్=అది, పురుషాణామ్=పురుషులయొక్క, రూపమ్=రూపము. యత్=ఏది, తూపరః=కొమ్ములు లేకపోవుటో, తత్=అది, అశ్వానామ్=గుఱ్ఱములయొక్క, రూపమ్=రూపము: యత్=ఏది, అన్యతః దన్=క్రిందివరుసలో మాత్రము దంతము లుండుటో, (=అన్యతోదత్వము) తత్=అది, గవామ్=గోవులయొక్క, రూపమ్=రూపము. యత్=ఏది, అవ్యాః ఇవ శఫాః=గొఱ్ఱెకు సంబంధించిన వానివలె గొరిసె లుండుటో, తత్=అది, అవీనామ్=గొఱ్ఱెలయొక్క, రూపమ్=రూపము. యత్=ఏది, అజః=అజత్వమో, (అది) అజానామ్=మేఁకలయొక్క, రూపమ్=రూపము. అజత్వము సహజ జాతిలక్షణమే. ఏతావన్తః వై=ఇవి యైదును, (పురుషాశ్వగవావ్యజములు) గ్రామ్యాః=గ్రామభవములైన, పశవః=పశువులు. తాన్=వానిని, రూపేణ ఏవ=యాగీయ పశువున కారూపము లుండుట చేతనే, అవరున్ధే=(యజమానుఁడు) పొందును.

తాత్పర్యము: మీసము లుండుట అనునది పురుషుల రూపము. పురుష పశువైన అజమునకు మీసము లుండును. కొమ్ములు లేకపోవుట గుఱ్ఱముల రూపము; అన్ని మేఁకలయందును శృంగరాహిత్యము లేకున్నను ప్రకృత పశువునం దుండును. క్రిందివరుసలో మాత్రము దంతము లుండుట (అన్యతోదత్వము) గోవుల రూపము. యాజ్య పశువునందు గొఱ్ఱెకుండు గొరిసెలవంటి గొరిసె లుండును. అది గొఱ్ఱెల రూపము. అది సహజముగా అజ జాతికి చెందినదే. అందుచే దానియందు పురుషాదిరూపత్వ ముండును. ఇవి మాత్రము గ్రామ్యములైన పశువులు. గ్రామ్యములైన పశువులందు గర్దభోష్ట్రములు కూడ సప్తసంఖ్యాసిద్ధి కొఱ కచ్చటచ్చట గ్రహింపఁబడుచుండును. అయినను విప్ర రాజాదులచే నత్యంత మాదరింపఁబడుటచే పురుషాది పంచపశువులే ప్రశస్తములు. అందుచే పంచలక్షణములు కల పశువుచే (సర్వసదృశ రూపము గల పశువుచే) యజమానుఁ డా పురుషాది పశువుల నన్నిటిని అధీనముల నొనరించుకొనును.

10. అర్థము: పశుకామః=పశువులను కోరువాఁడు, సోమాపౌష్ణమ్=సోమ పూష యుగళదేవతాకమును, త్రైతమ్=ఒకేసారి పుట్టిన మూఁడింటిలో ఒకటి అగు పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అజాయై=ఆఁడుమేఁకకు, ద్వౌ వై=రెండే, స్తనౌ=స్తనములు. తౌ=వానిని, నానా ఏవ=వేఱువేఱుగా, పాతుమ్=త్రాగుటకు, ద్వౌ=రెండు పిల్లలు, అభిజాయేతే=పుట్టును. ఊర్జమ్=మాతృరూపయైన మేఁక సారమును, పుష్టిమ్=శరీర బలమును, (సూచించుటకు,) తృతీయః=మూఁడవపిల్ల (పుట్టును.) యజమానః=యజమానుఁడు, సోమా పూషణౌ=సోముఁడు పూష అనుదేవతలను, స్వేన=స్వోచితమైన, భాగధేయేన ఏవ=భాగముచేతనే, ఉప ధావతి=సేవింపవలెను. తౌ ఏవ=ఆ దేవత లిరువురే, అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, ప్ర జనయతః=కలిగింతురు. సోమః వై=సోముఁడను దేవత, రేతోధాః=రేతస్సు స్రవింపకుండునట్లు నిల్పును. పూషా=పూష,

పశూనామ్—పశువుల(ను), జనయితా—(భూమిరూపత్వముచే స్వకీయమైన ఓషధిరసముచే పోషించి,) పుట్టించును. సోమః ఏవ—సోముఁడే, అస్మై—ఈ యజమానునికొఱకు, రేతః—రేతస్సును, దధాతి—నిల్పును. పూషా—పూష, పశూన్—పశువులను, ప్ర జనయతి—పుట్టించును.

తాత్పర్యము: ఒకేసారి పుట్టిన మూఁడు పిల్లల సముదాయము త్రితము. అందులో ఒకటి త్రైతము. పశుకాముఁడు సోమ పూషదేవతాత్మకమైన త్రైతము నాలంభనము చేయవలెను. ఆఁడు మేఁకకు రెండే స్తనము లుండును. వానిని వేఱు వేఱుగా త్రాగుటకు రెండు పిల్లలే పుట్టును. ఎప్పుడైనను మూఁడవది పుట్టుట కూడ కలదు. అది తల్లి మేఁక సారమును దేహపుష్టిని సూచించును. ఏ మేఁకకు మూఁడు పిల్లలు పుట్టునో ఆ మేఁక శరీరమున వీర్యాధిక్యమును పుష్టి పాటవమును కలదని భావింపవలయును. త్రైతమైన పశువు ప్రశస్తమని తాత్పర్యము. సోమ పూష దేవతలనే యజమానుఁడు స్వోచితమైన భాగముచే సేవింపవలెను. సోముఁడే యజమానునికొఱకు రేతస్సును నిల్పును. పూష పశువులను కలిగించును. సోముఁడు రేతస్సును స్రవింపకుండ నిల్పును. పూష భూమిరూపత్వముచే స్వకీయమైన ఓషధిరసముచే పోషించి పుట్టించును.

11. అర్థము: యూపః—యూప స్తంభము, ఔదుమ్బరః—మేడిసంబంధమైనది, (ఖాదిరము కాదు) భవతి—కావలెను; ఉదుమ్బరః—మేడిచెట్టు, (ఫలబాహుళ్యముచే) ఊర్క్ వై—రసరూపమైనదియే. అట్లే, పశవః—పశువులు, ఊర్క్—క్షీరరస ద్వారమున రసరూపములు. అస్మై—ఈ యజమానునికొఱకు, ఊర్జా ఏవ—ఉదుంబరరూప రసముచేతనే, ఊర్జమ్—రసమును (రసరూపమైన,) పశూన్—పశువులను, అవరున్ద్ధే—సంపాదించును.

తాత్పర్యము: యూపము ఖాదిరము కాక మేడి సంబంధమైనది కావలయును. ఫలబాహుళ్యముచే మేడిచెట్టున కెట్లు రసరూపత్వ ముండునో క్షీరద్వారమున పశువునకు కూడ నట్లుండును. అందుచే యూపము ఉదుంబరరూపమైన రసముచేతనే యజమానార్థమై రసరూపమైన పశువులను సంపాదించును.

ప్రథమానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]ప్రజాపతిః ప్రజా అసృజత తా అస్మా త్సృష్టాః పరాచీరాయన్తా వరుణ మగచ్ఛన్తా అన్వైత్తాః పున రయాచత తా అస్మై న పున రదదాత్సో ఽబ్రవీద్వరం వృణీష్వాథ మే పున ర్దేహీతి తాసాం వరమా ఽలభత స కృష్ణ ఏకశితిపా దభవ[2]ద్యో వరుణగృహీతః స్యాత్స ఏతం వారుణం కృష్ణ మేకశితిపాదమా లభేత వరుణమ్ (౧)ఏవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం వరుణ పాశా న్ముఞ్చతి [3]కృష్ణ ఏకశితిపా ద్భవతి వారుణో హ్యేష దేవతయా సమృద్ధ్యై [4]సువ ర్భాను రాసురః సూర్యం తమసా ఽవిధ్య త్తస్మై దేవాః ప్రాయశ్చిత్తి మైచ్ఛ న్తస్య యత్ప్రథమం తమో ఽపాఘ్నన్త్సా కృష్ణా ఽవి రభవ ద్యద్ద్వితీయగ్ం సా ఫల్గునీ యత్తృతీయగ్ం సా వలక్షీ యదధ్యస్థా దపాకృన్తన్త్సా ఽవి ర్వశా (౨)సమభవత్తే దేవా అబ్రువ న్దేవపశుర్వా అయగ్ం సమభూత్కస్మా ఇమమా లప్స్యామహ ఇత్యథ వై తర్హ్యల్పా పృథివ్యాసీ దజాతా ఓషధయ స్తామవిం వశా మాదిత్యేభ్యః కామాయా ఽలభన్త తతో వా అప్రథత పృథివ్యజాయన్తౌ షధయో [5]యః కామయేత ప్రథేయ పశుభిః ప్ర ప్రజయా జాయేయేతి స ఏతా మవిం వశా మాదిత్యేభ్యః కామాయ (3)ఆ లభేతా ఽఽదిత్యానేవ కామగ్ం స్వేన భాగధేయేనోప ధావతి త ఏవైనం ప్రథయన్తి పశుభిః ప్ర ప్రజయా జనయన్త్య [6]సా వాదిత్యో న వ్యరోచత తస్మై దేవాః ప్రాయశ్చిత్తి మైచ్ఛ న్తస్మా ఏతా మల్హా ఆఽలభన్తా ఽఽగ్నేయీం కృష్ణగ్రీవీగ్ం సగ్ంహితా మైన్ద్రీగ్ం శ్వేతాం బార్హస్పత్యాం తాభి రేవాస్మి న్రుచ మదధు [7]ర్యో బ్రహ్మ

వర్చసకామః స్యాత్తస్మా ఏతా మల్హా ఆ లభేత (౪)ఆగ్నేయీం కృష్ణగ్రీవీగ్ం సగ్ంహితా మైన్ద్రీగ్ం శ్వేతాం బార్హస్పత్యా మేతా ఏవ దేవతాః స్వేన భాగధేయేనోప ధావతి తా ఏవాస్మి న్బ్రహ్మవర్చసం దధతి బ్రహ్మవర్చస్యేవ భవతి [8]వసన్తా ప్రాత రాగ్నేయీం కృష్ణగ్రీవా మా లభేత గ్రీష్మే మధ్యందినే సగ్ంహితా మైన్ద్రీగ్ం శరద్యపరాహ్ణే శ్వేతాం బార్హస్పత్యాం త్రీణి వా ఆదిత్యస్య తేజాగ్ంసి వసన్తా ప్రాత ర్గ్రీష్మే మధ్యందినే శరద్యపరాహ్ణే యావ న్త్యేవ తేజాగ్ంసి తాన్యేవ (౫) అవ రున్ధే [9]సంవత్సరం పర్యాలభ్య న్తే సంవత్సరో వై బ్రహ్మవర్చసస్య ప్రదాతా సంవత్సర ఏవాస్మై బ్రహ్మవర్చసం ప్ర యచ్ఛతి బ్రహ్మవర్చస్యేవ భవతి [10]గర్భిణయో భవ న్తీన్ద్రియం వై గర్భ ఇన్ద్రియ మేవాస్మి న్దధతి [11]సారస్వతీం మేషీ మా లభేత య ఈశ్వరో వాచో వదితోః సన్వాచం న వదే ద్వాగ్వై సరస్వతీ సరస్వతీమేవ స్వేన భాగధేయేనోప ధావతి సైవాస్మిన్ (౬)వాచం దధాతి ప్రవదితా వాచో భవత్య[12]పన్నదతీ భవతి తస్మాన్మనుష్యాః సర్వాం వాచం వద[13]న్త్యాగ్నేయం కృష్ణగ్రీవ మా లభేత సౌమ్యం బభ్రుం జ్యోగామయావ్యగ్నిం వా ఏతస్య శరీరం గచ్ఛతి సోమగ్ం రసో యస్య జ్యోగామయత్యగ్నే రేవాస్య శరీరం నిష్క్రీణాతి సోమా ద్రస ముత యదీతాసు ర్భవతి జీవత్యేవ [14]సౌమ్యం బభ్రు మా లభేతా ఽఽగ్నేయం కృష్ణగ్రీవం ప్రజాకామః సోమః (౭)వై రేతోధా అగ్నిః ప్రజానాం ప్రజనయితా సోమ ఏవాస్మై రేతో దధాత్యగ్నిః ప్రజాం ప్ర జనయతి విన్దతే ప్రజా [15]మాగ్నేయం కృష్ణ గ్రీవ మా లభేత సౌమ్యం బభ్రుం యో బ్రాహ్మణో విద్యా మనూచ్య న విరోచేత యదాగ్నేయో

భవతి తేజ ఏవాస్మి న్తేన దధాతి యత్సౌమ్యో బ్రహ్మవర్చసం తేన కృష్ణగ్రీవ ఆగ్నేయో
భవతి తమ ఏవాస్మా దప హన్తి శ్వేతో భవతి (ఠ)రుచ మేవాస్మి న్దధాతి బభ్రుః సౌమ్యో
భవతి బ్రహ్మవర్చస మేవాస్మి న్త్విషిం దధా॰ త్యాగ్నేయం కృష్ణగ్రీవ మా లభేత సౌమ్యం
బభ్రు మాగ్నేయం కృష్ణగ్రీవ మా పురోధాయాగ్ం స్పర్ధమాన ఆగ్నేయో వై బ్రాహ్మణః
సౌమ్యో రాజన్యో ఽభితః సౌమ్య మాగ్నేయౌ భవత స్తేజస్సైవ బ్రహ్మణోభయతో రాష్ట్రం
పరి గృహ్ణాత్యేకధా సమావృఙ్క్తే పుర ఏనం దధతే ॥ ౯ ॥

(లభేత వరుణం వశైతా మవిం వశా మాదిత్యేభ్యః కామాయ మల్హా ఆ లభేత తాన్యేవ సైవాస్మి
న్త్సోమః శ్వేతో భవతి త్రిచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

## వేదార్థదీపిక

భూతికాముఁడు, గ్రామకాముఁడు, ప్రజార్థి
దీర్ఘరోగముచేత బాధితుఁడు, ప్రజల,
పశుల నర్థించువా రట్టి వారికొఱకు
శ్వేతప్రముఖముల్ పశువులు చెప్పఁబడియె.

అవతారిక: పశువులను ప్రథమానువాకమందు విధించి రెండవదానియందు వరుణగృహీతాదులకు పశువులను చెప్పుచున్నది. ఇప్పుడు వరుణగృహీతునకు పశువును విధించుచున్నది.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. సృష్టాః తాః=సృజింపఁబడిన ఆ ప్రజలు, పరాచీః=పరాఙ్ముఖులై, అస్మాత్=ఈ ప్రజాపతినుండి, ఆయన్=వెడలిపోయిరి. తాః=ఆ ప్రజలు, వరుణమ్=వరుణుని గూర్చి, అగచ్ఛన్=వెళ్లిరి. (ప్రజాపతి); తాః=ఆ ప్రజలను, అన్వైత్=అనుసరించి వెళ్ళెను. తాః=ఆ ప్రజలను (తనకిమ్మని వరుణుని) అయాచత=ప్రార్థించెను. (వరుణుఁడు) తాః=ఆ ప్రజలను, అస్మై=ఈ ప్రజాపతి కొఱకు, పునః=తిరిగి, న అదదాత్=ఈయలేదు; సః=ఆ ప్రజాపతి, వరమ్=ఈ ప్రజలలో శ్రేష్ఠమైన వానిని, వృణీష్వ=గ్రహింపుము. (మిగిలిన వానిని) మే=నాకు, దేహి=ఇమ్ము, ఇతి=అని; (వరుణుని గూర్చి) అబ్రవీత్=పలికెను. (వరుణుఁడు) తాసామ్=ఆ ప్రజలలో; వరమ్=శ్రేష్ఠమైన పశువును; ఆ లభత=ఇది నాది అని చేతితో స్పృశించెను. సః=అది; కృష్ణః=నల్లనిదియు; ఏకశితిపాదః=ఒక తెల్లని పాదము కలదియు, అభవత్=అయ్యెను.

తాత్పర్యము: ప్రజాపతి ప్రజలను సృజించెను. సృజింపఁబడిన ఆ ప్రజ లపరక్తులై ప్రజాపతినుండి వెడలిపోయి వరుణుని చేరిరి. అంత నా ప్రజాపతి వాని ననుగమించి నా ప్రజలను నా కిమ్మని వరుణుని యాచించెను. వరుణుఁ డీయఁడయ్యెను. అపుడు ప్రజాపతి ఈ ప్రజలలో శ్రేష్ఠమైన దానిని నీవు గ్రహించి మిగిలిన వానిని నా కిమ్మని వరుణు నడిగెను. అంత వరుణుఁడు వానిలో శ్రేష్ఠమైన దానిని 'ఇది నాది' అని చేతితో స్పృశించెను. పరీక్షింపఁగా నది నల్లని రంగు కలదియు ఒక తెల్లని పాదము కలదియు నయ్యెను.

2. అర్థము: యః=ఎవఁడు, వరుణ గృహీతః స్యాత్=జలజన్యమైన జలోదర వ్యాధిచే గ్రహింపబడినవాఁ డగునో, సః=అతఁడు, ఏతమ్=ఈ, వారుణమ్=వరుణదేవతాకమైన, కృష్ణమ్=నల్లని వర్ణము గల, ఏకశితి పాదమ్=ఒక తెల్లని పాదము గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అతఁడు; వరుణమ్=వరుణుని, స్వేన=స్వోచితమైన, భాగధేయేన ఏవ=భాగముచేతనే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ వరుణుఁడే, వరుణ పాశాత్=వరుణపాశమునుండి, ముఞ్చతి=విడుచును.

తాత్పర్యము: ఎవఁడు జలజన్యమైన జలోదర వ్యాధిచే గ్రహింపఁబడునో అతఁడు వరుణదేవతాకమును, నల్లనిదియు, ఒక తెల్లని పాదము కలదియు నగు పశువు నాలంభనము చేయవలెను. అతఁడు వరుణునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ వరుణుఁడే యజమానుని వరుణ పాశమునుండి విడిపించును.

3. అర్థము: సః=ఆ పశువు; కృష్ణః=నల్లనిదియు: ఏక శితి పాత్=ఒక తెల్లని పాదము కలదియు౹ భవతి=అగును. హి=ఏలయన, ఏషః=ఈ పశువు, దేవతయా=దేవతచే, వారుణః=వరుణునికి సంబంధించినది. సమృద్ధ్యై=అది యజమానుని ఆరోగ్య సమృద్ధికొఱ కగును.

తాత్పర్యము: ఆ పశువు నల్లనిదియు, ఒక పాదము తెల్లగా నున్నదియు అగును. ఇట్టి పశువు వరుణునిచే ప్రత్యాహరింపఁబడియుండుటచే దేవతచే వరుణునికి సంబంధించినది. ఇది యజమానునికి ఆరోగ్య సమృద్ధి కలిగించును.

4. అర్థము: సువర్భానుః=సువర్భాను వను పేరు గల (స్వర్గలోకగతమైన ప్రభను పోఁగొట్టువాఁడు) అసురః=రాక్షసుఁడు, సూర్యమ్=సూర్యుని, తమసా=చీఁకటిచే, అవిధ్యత్=బాధించెను. స్వకీయమైన చీఁకటిచే సూర్యు నాచ్ఛాదించి జగము నంధకారమయము కావించెను. దేవాః=దేవతలు, తస్మై=సూర్యప్రభాచ్ఛాదకమైన చీఁకటికి, ప్రాయశ్చిత్తిమ్=పరిహారమును, ఐచ్ఛన్=కోరిరి. తస్య=ఆ సూర్యునికి, యత్=ఏ, ప్రథమమ్=మొదటిదైన, (మొదటి పర్యాయము) తమః=చీఁకటిని, అపాఘ్నన్=పోఁగొట్టిరో, సా=అది, కృష్ణా=నల్లనిదైన, అవిః=గొఱ్ఱె, అభవత్=అయ్యెను. యత్=ఏది; ద్వితీయమ్=రెండవ పర్యాయ మపసరింపఁబడెనో; సా=అది, ఫల్గునీ=లోహిత వర్ణము గల గొఱ్ఱె అయ్యెను. యత్=ఏది, తృతీయమ్=మూఁడవ పర్యాయ మపసరింపఁబడెనో, సా=అది, వలక్షీ=తెల్లని గొఱ్ఱె అయ్యెను. యత్=ఏ తమస్సును, అధ్యస్థాత్=ఎముకపై నున్న ప్రకాశ మధ్యస్థము; ఒకానొక మృతదేహము యొక్క ఎముకను గ్రహించి దాని కాంతివలన నాల్గవ పర్యాయము, అపాకృన్తన్=ఖండించిరో; సా=అది; వశా=వంధ్యయైన; అవిః=గొఱ్ఱె, సమభవత్=అయ్యెను. తే దేవాః=ఆ దేవతలు, అయం వై=ఇదియే, దేవపశుః=దైవ్యమైన అస్థినుండి ఉత్పన్న మగుటచే ఉత్తమమైన పశువు; సమభూత్=అయ్యెను. ఇమమ్=దీనిని, కస్మై=ఏ ఉత్తమ ప్రయోజనముకొఱకు, ఆలప్స్యామహే=ఆలంభనము చేయుదుము, ఇతి=అని, అబ్రువన్=ఆలోచించి ఒండొరులతో అనుకొనిరి. అథ వై తర్హి=ఆలోచించిన తరువాత అప్పుడు, పృథివీ=భూమి; అల్పా=అల్పము, (అల్ప విస్తారము కలది) ఆసీత్=అయ్యెను. ఓషధయః=ఓషధులు, అజాతాః=మొలవకున్నవి; తామ్, అవిం వశామ్=వంధ్యయైన ఆ గొఱ్ఱెను, కామాయ=భూమియొక్క అల్పత్వము ఓషధుల అనుత్పత్తి అను రెండు దోషములకును పరిహారరూపమైన కోరికకొఱకు; ఆదిత్యేభ్యః=తత్సమర్థులైన ఆదిత్యులకొఱకు, ఆలభన్త=ఆలంభన మొనరించిరి. తతః, వై=అనంతరమే, పృథివీ=భూమి, అప్రథత=విస్తరిల్లెను. ఓషధయః=ఓషధులు, అజాయన్త=పుట్టెను.

**తాత్పర్యము:** సువర్భాను వను పేరు గల రాక్షసుఁ డొకఁడు పృథివీరూపమును ధరించి కృష్ణవర్ణుఁడై (తమఃపుంజ రూపుఁడై) సూర్యుని తమస్సుచే బాధించెను. లోకమున పృథివియొక్క కృష్ణరూపత్వము కనఁబడుచునే యున్నది: ఛందోగులు (సామవేదాధ్యాయులు) అన్నకారణమైన పృథివికి కృష్ణరూపత్వము చెప్పు చున్నారు. ఆ రాక్షసుఁడు తన తమస్సుచే సూర్యు నాచ్ఛాదించి జగము నంధకారమయము కావించెను. సూర్యుని కాంతిని కప్పివేయు చీఁకటికి దేవతలు పరిహారము నాలోచించి ప్రకాశరూపములైన నానావిధ మణ్యాది ద్రవ్యములచే దానిని నాలుగు పర్యాయములు పోఁగొట్టిరి. ఏ తమస్సును ప్రథమ పర్యాయము పోఁగొట్టిరో అది నల్లని రంగు గల గొఱ్ఱె అయ్యెను. రెండవ పర్యాయము పోఁగొట్టిన తమస్సు లోహిత వర్ణమైన గొఱ్ఱె అయ్యెను. మూఁడవ పర్యాయము పోఁగొట్టిన తమస్సు తెల్లని రంగు గల గొఱ్ఱె అయ్యెను. ఎముకపైనుండు ప్రకాశము అధ్యస్థము. దేవత లొకానొక మృతదేహముయొక్క ప్రకాశమానమగు నెముకను తెచ్చి దాని ప్రకాశముచే నాల్గవ పర్యాయ మా తమస్సును పోఁగొట్టిరి. అది వంధ్యయైన ఒక గొఱ్ఱె అయ్యెను. అప్పుడు దేవతలు ఆలోచించి "దివ్యమైన ఎముకవలన పుట్టిన యీ గొఱ్ఱె ఉత్తమపశువు. అందుచే దీని నే ఉత్తమమైన ప్రయోజనముకొఱకు కాలంభనము చేయుదుము" అని ఒండొరులతో అనుకొనిరి. ఆలోచించిన తరువాత పృథివి అల్ప విస్తృతిక మైనది. ఓషధులు మొలవకుండెను. దేవతలా పృథివి అల్పత్వము ఓషధులయొక్క అనుత్పత్తి అను రెండు దోషములను చూచి తత్పరిహార రూపమైన కామమునకై సమర్థులైన ఆదిత్యులకొఱకా పశువు నాలంభన మొనరించిరి. అంత పృథివీ విస్తారమును ఓషధుల ఉత్పత్తియు కలిగెను. ఆ విధముగా వారు ఆ రెంటిని సంపాదించిరి.

5. **అర్థము:** యః=ఎవఁడు, పశుభిః=పశువులతో, ప్రథేయ=పశు బాహుళ్య రూపమైన విస్తారమును పొందుదును, ప్రజయా=పుత్ర పౌత్రాది రూపమైన ప్రజతో, ప్రజాయేయ=ప్రకృష్టుఁడ నగుదును, ఇతి=అని, కామయేత=కోరునో, సః=అతఁడు, ఏతామ్=ఈ, వశామ్=వంధ్యయైన, అవిమ్=గొఱ్ఱెను; కామాయ=కోరిక నెఱవేరుటకు, (కోరిక నెఱవేర్చువారైన) ఆదిత్యేభ్యః=ఆదిత్యులకొఱకు, ఆలభేత=ఆలంభనము చేయవలెను. ఆదిత్యాన్ ఏవ=ఆదిత్యులనే, కామమ్=కామము నుద్దేశించి, స్వేన=స్వోచితమైన, భాగధేయేన=భాగముచే, ఉపధావతి=(యజమానుఁడు) సేవించును. తే ఏవ=ఆ ఆదిత్యులే, ఏనమ్=ఈ యజమానుని, పశుభిః=పశువులతో, ప్రథయన్తి=పెంపొందింతురు. ప్రజయా=పుత్ర పౌత్రాదికమైన ప్రజతో, ప్రజనయన్తి=ప్రకృష్టునిగా నొనరింతురు.

**తాత్పర్యము:** ఎవఁడు పశు బాహుళ్య లక్షణమైన విస్తారమును పొందవలెను, పుత్ర పౌత్రాది రూపమైన ప్రజచే పెంపొందవలెను, అని కోరునో అతఁడీ వంధ్యయైన గొఱ్ఱెను కోరిక నెఱవేరుటకొఱకు తత్సమర్థులైన ఆదిత్యులకొఱకాలంభనము చేయవలెను. అతఁ డాదిత్యులనే తన కోరిక నుద్దేశించి స్వోచితమైన భాగముచే సేవించును. ఆ ఆదిత్యులే అతనిని పశుబాహుళ్యముచేతను, పుత్ర పౌత్రాభివృద్ధిచేతను పెంపొందింతురు.

6. **అర్థము:** అసౌ ఆదిత్యః=ఈ ఆదిత్యుఁడు, న వ్యరోచత=పూర్వమువలె, తమోవేధ లేకపోయినను, ఒకానొకప్పుడు ప్రకాశ మాంద్యమువలన ప్రకాశింపలేదు. దేవాః=దేవతలు, తస్మై=అతని దీప్తిరాహిత్యమునకు, ప్రాయశ్చిత్తిమ్=పరిహారమును, ఐచ్ఛన్=కోరిరి. తస్మై=అతనికొఱకు, ఏతాః మల్హాః=చెప్పఁబోవు గళస్తనములు గల మూఁడు శ్వేత పశువులను, ఆగ్నేయీమ్=అగ్నిదేవతాకమైన, కృష్ణగ్రీవీమ్=నల్లని మెడ గల దానిని, ఐన్ద్రీమ్=ఇంద్రదేవతాకమైన, సహితామ్=శరీరమం దంతటను వేఱు వేఱు (భేదస్థితములైన)లోహిత శుక్ల కృష్ణ వర్ణములు కల దానిని, బార్హస్పత్యామ్=బృహస్పతి దేవతాకమైన, శ్వేతామ్=తెల్లని పశువును, ఆలభన్త=ఆలంభనము చేసిరి. తాభిః ఏవ=వానిచేతనే, అస్మిన్=ఈ సూర్యునియందు, రుచమ్=కాంతిని, అదధుః=కలిగించిరి.

**తాత్పర్యము:** ఈ ఆదిత్యుఁడు పూర్వమువలె తమోవేధ రహితుఁడయ్యును ఒకానొకప్పుడు దీప్తిమాంద్య విశేషముచే ప్రకాశింపలేదు. దేవత లాదీప్తి రాహిత్యమునకు పరిహార మొనరింప కోరిరి. అతనికొఱకు అగ్ని దేవతాకమైన నల్లని మెడ గల (మెడ తప్ప మిగిలిన ప్రదేశములందు మఱొక రంగు గల) పశువును, ఇంద్ర దేవతాకమైన శరీరమందంతటను వేఱు వేఱు శుక్ల కృష్ణ లోహిత వర్ణములు గల పశువును, బృహస్పతి దేవతాకమైన తెల్లని పశువును, గళమందు ప్రేలాడు స్తనములు గల పై మూఁడు తెల్లని మేఁకలను ఆలంభనము చేసిరి. వారు వానిచేతనే ఆదిత్యునందు కాంతిని కలిగించిరి.

7. అర్థము: యః=ఎవఁడు, బ్రహ్మవర్చసకామః=శ్రుతాధ్యయన రూపమైన తేజస్సును కోరువాఁడు, స్యాత్=అగునో, తస్మై=ఆ బ్రహ్మవర్చస్సు కొఱకు, ఏతాః=ఈ, మల్హాః=గళస్తనములు కల, ఆగ్నేయీం కృష్ణగ్రీవీమ్=అగ్నిదేవతాకమైన నల్లని మెడ గల మేఁకను, ఐన్ద్రీం సంహితామ్=ఇంద్రదేవతాకమై ప్రత్యేకముగా నలుపు తెలుపు ఎఱుపు రంగులు కల మేఁకను, బార్హస్పత్యామ్=బృహస్పతిదేవతాకమైన, శ్వేతామ్=తెల్లని మేఁకను, ఈ మూఁడు మేఁకలను, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. తాః ఏవ దేవతాః=అగ్ని, ఇంద్రుఁడు, బృహస్పతి అను దేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉపధావతి=సేవించును. తాః ఏవ=ఆ దేవతలే, అస్మిన్=యజమానునందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, దధతి=కలిగింతురు. బ్రహ్మవర్చసీ=(యజమానుఁడు) బ్రహ్మవర్చస్సు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు శ్రుతాధ్యయన రూపమైన బ్రహ్మవర్చస్సును కోరునో, అతఁడు దానికొఱకు అగ్ని దేవతాకమును నల్లని మెడ గలదియు అగు మేఁకను, ఇంద్ర దేవతాకమును శరీరమం దంతటను ప్రత్యేకముగ శుక్ల కృష్ణ లోహితవర్ణములు గల మేఁకను, బృహస్పతి దేవతాకమైన తెల్లని మేఁకను, గళస్తనములు గల యీ మూఁడు పశువులను ఆలంభనము చేయవలెను. అతఁ డీ ముగ్గురు దేవతలను స్వోచితమైన భాగముచే సేవింపవలెను. వా రతనియందు బ్రహ్మవర్చస్సును తప్పక కలిగింతురు.

8. అర్థము: (పైని చెప్పఁబడిన పశుత్రయము యొక్క ప్రయోగమునకై పశువిశేష కాలవిశేషములు విధింపఁబడుచున్నవి.) వసన్తా=వసంత ఋతువునందు, ప్రాతః=ప్రాతఃకాలమందు, ఆగ్నేయీమ్=అగ్ని దేవతాకమైన, కృష్ణగ్రీవీమ్=నల్లని మెడ గల మేఁకను, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. గ్రీష్మే=గ్రీష్మఋతువునందు, మధ్యందినే=మధ్యాహ్నకాలమున, ఐన్ద్రీమ్=ఇంద్ర దేవతాకమైన, సంహితామ్=ప్రత్యేకముగా నలుపు తెలుపు ఎఱుపు రంగులు కల మేఁకను, ఆ లభేత. శరది=శరదృతువునందు, అపరాహ్ణే=రెండు జాములు దాఁటిన తరువాతి కాలమందు, బార్హస్పత్యామ్=బృహస్పతి దేవతాకమైన, శ్వేతామ్=తెల్లని పశువును, ఆ లభేత. ఆదిత్యస్య=సూర్యునియొక్క, త్రీణి వై తేజాంసి=మూఁడు తేజస్సులు, (ప్రశస్తాని=ప్రశస్తములు.) వసన్తా=వసంత ఋతువునందు, ప్రాతః=ప్రాతఃకాలమునను, గ్రీష్మే=గ్రీష్మ ఋతువునందు, మధ్యాహ్నే=మధ్యాహ్నకాలమునను, శరది=శరదృతువునందు, అపరాహ్ణే=పగలు రెండు జాములు దాఁటిన తరువాతి కాలమందును, యావన్తి ఏవ=ఎన్ని యెట్టి తేజస్సులు కలవో, తాని ఏవ=వానినే, అవరున్ధే=యజమానుఁడు పొందును.

తాత్పర్యము: వసంత ఋతువునందు ప్రాతఃకాలమున అగ్ని దేవతాకమైన నల్లని మెడ గల మేఁకను, గ్రీష్మ ఋతువునందు మధ్యాహ్న కాలమున ఇంద్రదేవతాకమైన లోహిత శుక్ల కృష్ణ వర్ణమైన మేఁకను, శరదృతువునం దపరాహ్ణ కాలమున బృహస్పతి దేవతాకమైన తెల్లని మేఁకను ఆలంభనము చేయవలెను. వసంత ఋతువునందు ప్రాతః కాలమున వర్షాకాలమందువలె తీవ్ర మేఘావరణ ముండదు. శర ద్ధేమంత శిశిరములందువలె హిమపాత ముండదు. అందుచే ఆదిత్యుని తేజము స్పష్టముగా ప్రకాశించును. గ్రీష్మ ఋతువున మధ్యాహ్నకాలమున సూర్యుని ప్రకాశ మధికముగా నుండును. శరదృతువునం దపరాహ్ణమున సూర్యుని తేజము సేవ్యమై యుండును. అప్పుడు ప్రాత ర్మధ్యాహ్న కాలములందు క్రమముగా బాలాతపమును తీవ్రాతపమును జరాది హేతువు లగుటచే సేవ్యములు కావు. పైని చెప్పఁబడిన ఆదిత్యుని మూఁడుతేజస్సులును ప్రశస్తములు. అందుచే వసంతమున ప్రాతఃకాల మందును, గ్రీష్మమున మధ్యాహ్నమందును, శరత్తున అపరాహ్ణమందును సూర్యుని కెట్టి యెన్ని తేజస్సు లుండునో యజమానుఁడు తత్తత్కాలానుష్ఠానమున ఆ ప్రశస్తమైన తేజముల సంపదను పొందును.

9. అర్థము: సంవత్సరమ్=ఏక సంవత్సరకాలము, పరి=నిరంతరమును, నియమము పరిగ్రహించి, అట్టి పురుషునిచే ఆ పశువులు స్వ స్వ కాలములందు, ఆ లభ్యన్తే=ఆలంభనము చేయఁబడును, సంవత్సరః వై=సంవత్సరము, బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చసమును, ప్రదాతా=ఇచ్చునది. సంవత్సరః ఏవ=సంవత్సరమే, అస్మై=ఈ యజమానునికొఱకు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, ప్ర యచ్ఛ[illegible]చ్చును, బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

**తాత్పర్యము:** ఒక వీడాది కాలము నిరంతరము నియమము గ్రహించిన యజమానునిచే ఆ పశువులు తమ తమ కాలములం దాలంభనము చేయఁబడును. సంవత్సరము బ్రహ్మవర్చసము నొసఁగునది. ఉపనీతుఁడైన మాణవకునకు సంవత్సరకాలమున సంధ్యావందనాది శిక్ష లెన్నగా సంఘటిల్లును. అందుచే సంవత్సరము బ్రహ్మవర్చస ప్రదాతయని చెప్పఁబడినది. సంవత్సరమే యజమానునికి బ్రహ్మవర్చసము నొసంగును. అతఁడు బ్రహ్మ వర్చసి తప్పక అగును.

10. **అర్థము:** గర్భిణయః=పూర్వోక్తపశువులు మూఁడును గర్భిణులు, భవన్తి=కావలయును, ఇన్ద్రియం వై=ఇంద్రియమే, గర్భః=గర్భము. అస్మిన్=ఈ యజమానునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియమును, దధతి ఏవ=తప్పక కలుగఁజేయును.

**తాత్పర్యము:** పూర్వోక్తములైన పశువులు మూఁడును గర్భవతులు కావలయును. ఇంద్రియమే గర్భము. అవి యజ మానునియం దింద్రియమును తప్పక కలుగఁజేయును.

11. **అర్థము:** యః=ఎవఁడు, వాచః=వాక్కులను, వదితోః=పల్కుటకు, ఈశ్వరః సన్=సమర్థుఁ డయ్యును, న వదేత్= పలుకఁజాలఁడో, సః=అతఁడు, సారస్వతీమ్=సరస్వతీ దేవతాకమైన, మేషీమ్=ఆఁడుమేఁకను, ఆ లభేత=ఆలం భనము చేయవలెను. వాక్ వై=వాక్కే, సరస్వతీ=సరస్వతి, సరస్వతీమ్ ఏవ=సరస్వతినే (యజమానుఁడు,) స్వేన=స్వోచితమైన, భాగధేయేన=భాగముచే, ఉప ధావతి=సేవించును. సా ఏవ=ఆమెయే, అస్మిన్=ఇతని యందు, వాచమ్=వాక్కులను, దధాతి=కలిగించును. (అతఁడు) వాచః=వాక్కులను, ప్రవదితా=పల్కువాఁడు, భవతి=అగును.

**తాత్పర్యము:** ఎవఁడు వేద శాస్త్రాదివ్యాఖ్యాన పాటవముచే వాక్కును పల్కుటకు సమర్థుఁ డయ్యును పలుకఁజాలఁడో అతఁడు సరస్వతీ దేవతాకమైన ఆఁడు మేఁక నాలంభనము చేయవలెను. వాక్కే సరస్వతి. అతఁడు సరస్వతినే స్వోచిత మైన భాగముచే సేవింపవలెను. ఆమెయే అతనియందు వాక్కును కలిగించును. అతఁడు వాక్కును పలుకువాఁ డగును.

12. **అర్థము:** అపన్నదతీ=పైని పేర్కొనఁబడిన పశువు దంతపాత రహితమైనది, భవతి=కావలెను. తస్మాత్=అందువలన, మనుష్యాః=యజమానులు, సర్వాం వాచమ్=సమస్తమైన వాక్కును, వదన్తి=పల్కుదురు.

**తాత్పర్యము:** పైని పేర్కొనఁబడిన పశువు ఊడని దంతములు కలది కావలయును. అందువలన యజమానులు సమస్త వాక్కును పల్కుదురు. లోకమున కూడ సదంతులైన పురుషులు వర్ణలోపము లేకుండ సంపూర్ణమైన వాక్కును పల్కుదురు.

13. **అర్థము:** జ్యోగామయావీ=దీర్ఘరోగము కలవాఁడు, ఆగ్నేయమ్=అగ్నిదేవతాకమైన, కృష్ణగ్రీవమ్=నల్లని మెడ గల పశువును, సౌమ్యమ్=సోమదేవతాకమైన, బభ్రుమ్=పింగళవర్ణము గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. యస్య=ఎవనిని, జ్యోక్ఆమయతి=దీర్ఘకాలము రోగముబాధించునో, ఏతస్య=ఈ యజమానుని యొక్క, శరీరమ్=దేహము, అగ్నింవై=అగ్నినే, గచ్ఛతి=పొందును; రసః=రసము, సోమమ్=సోముని, గచ్ఛతి=పొందును. అస్య శరీరమ్=ఇతనియొక్క దేహమును, అగ్నేః ఏవ=అగ్నినుండియే, నిష్క్రీణాతి= కొనుచున్నాఁడు; సోమాత్=సోమునినుండి, రసమ్=అన్నరసమును, నిష్క్రీణాతి=కొనుచున్నాఁడు. ఉత= మఱియు, ఇతాసుః భవతి యది=పోయిన ప్రాణము కలవాఁ డయినను, జీవతి ఏవ=తప్పక జీవించును.

**తాత్పర్యము:** దీర్ఘరోగము కలవాఁడు అగ్ని దేవతాకమైన నల్లని మెడ గల పశువును, సోమ దేవతాకమైన పచ్చని పశువును ఆలంభనము చేయవలెను. అతని శరీరము నగ్ని పొందును. అన్నరసము సోముని పొందును. శరీరము నందు ప్రాణమును బంధించు సూక్ష్మమైన అన్నరసము సోముని పొందును. భోజనరుచి వ్యాధిచే అభి భూతమైనవ[illegible]క్తమైన అన్నరసము శరీరమందు ప్రవేశింపదు. సోమాధిష్ఠితమైన ఓషధికార్యమే అన్నమునం[illegible]ను. సోముఁడు రసమును పొందుట యనఁగా నిదియే. అందువలన అగ్ని శరీరమును

-శుష్కింపఁజేయును. శరీరము నగ్ని పొందుట యనఁగా నిదియే. ఎవని రోగము దీర్ఘకాలము బాధించునో, ఆగ్నేయ పశ్వాలంభనముచే నతఁ డగ్నినుండియే శరీరమును తిరిగి పొందును. సౌమ పశ్వాలంభనముచే సోమునినుండి రసమును పొందును. మఱియు నతఁడు గతాసువైనను తప్పక జీవించును.

14. అర్థము: ప్రజాకామః=సంతానము కోరువాఁడు, సౌమ్యమ్=సోమదేవతాకమైన, బభ్రుమ్=పింగళవర్ణము గల పశువును, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, కృష్ణగ్రీవమ్=నల్లని మెడ గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును; సోమః వై=సోముఁడే, రేతోధాః=రేతస్సును నిల్పువాఁడు. అగ్నిః=అగ్ని, ప్రజానామ్=ప్రజలను, ప్రజనయితా=పుట్టించువాఁడు. సోమః ఏవ=సోముఁడే; అస్మై=ఇతనికొఱకు, రేతః=రేతస్సును, దధాతి=నిల్పును. అగ్నిః=అగ్ని, ప్రజామ్=సంతానమును, జనయతి=పుట్టించును. ప్రజాం విన్దతే=యజమానుఁడు సంతానమును పొందును.

తాత్పర్యము: సంతానకాముఁడు సోమదేవతాకమైన పచ్చని పశువును, అగ్ని దేవతాకమైన నల్లని మెడ గల పశువును ఆలంభనము చేయవలెను. సోముఁడు రేతస్సును నిల్పువాఁడు; అగ్ని సంతానమును పుట్టించువాఁడు. సోముఁడే యజమానునికొఱకు రేతస్సును నిల్పును. అగ్ని సంతానమును పుట్టించును. అతఁడు సంతానమును పొందును.

15. అర్థము: (పూర్వము సభయందు మాటాడలేనివానికి కర్మము (పశుయాగము) చెప్పఁబడినది. ఇప్పుడు మాటాడఁజాలినను పరుష వచనముచేతను అప్రస్తుత ప్రసంగముచేతను సభాసదులను రంజింపఁజాలక అట్టి రంజనమును కోరువానికి కర్మము చెప్పఁబడుచున్నది.) యః బ్రాహ్మణః=ఏ బ్రాహ్మణుఁడు, విద్యామ్=విద్యను, అనూచ్య=పఠించి, న విరోచేత=ప్రకాశింపఁడో, (=సభారంజనము చేయఁజాలఁడో,) సః=అతఁడు, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, కృష్ణగ్రీవమ్=నల్లని మెడ గల పశువును, సౌమ్యం బభ్రుమ్=సోమదేవతాకమై పింగళవర్ణము గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను; యత్=ఏ కారణమువలన, ఆగ్నేయః=అగ్ని దేవతాకమైనది, భవతి=అగుచున్నదో, తేన=ఆ ఆగ్నేయత్వముచే, అస్మిన్=ఈ యజమానునియందు, తేజః=ప్రతివాదు లెదిరింపలేకపోవుట యను తేజమును, దధాతి ఏవ=తప్పక పొందించును. యత్=ఏ కారణమువలన, సౌమ్యః=సోమదేవతాక మగుచున్నదో, తేన=ఆ సౌమ్యత్వముచే; బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దధాతి=పొందించును. కృష్ణగ్రీవః=నల్లని మెడ కలదియు, ఆగ్నేయః=అగ్నిదేవతాకమును, భవతి=అగుచున్నది. (అందుచే,) అస్మాన్=ఈ యజమానుని నుండి, తమః=బుద్ధిమాంద్య రూపమైన తమమును, అపహన్తి=పోఁగొట్టును. శ్వేతః భవతి=మెడ తప్ప మిగిలిన శరీరమునందు గల తెల్లఁదనము కలది అగును; (అందుచే,) అస్మిన్=ఈ యజమానునియందు, రుచమ్, ఏవ=సభానురంజన రూపమగు ప్రభనే, దధాతి=చేకూర్చును; సౌమ్యః=సోమదేవతాకమును, బభ్రుః=పింగళవర్ణము కలదియు, భవతి=అగును; బభ్రుత్వము కలుగఁగా సౌమ్యత్వముచే: బ్రహ్మవర్చసః=పూర్వోక్తమైన బ్రహ్మవర్చసమును, త్విషిమ్=దీప్తిని, (జనానురాగాతిశయమును,) దధాతి ఏవ=తప్పక సమకూర్చును.

తాత్పర్యము: ఏ బ్రాహ్మణుఁడు విద్యను పఠించియు సభను రంజింపలేఁడో, అతఁడు అగ్ని దేవతాకమును నల్లని మెడ కలదియు అగు పశువును, సోమదేవతాకమును పింగళవర్ణము కలదియు నగు పశువును, ఆలంభనము చేయవలెను. ఆ పశువు అగ్నిదేవతాక మగుటచే, అగ్ని తేజోరూప మగుటవలన యజమానుని యందు, ప్రతివాదు లెదిరింపఁజాలని తేజమును స్థాపించును. సోమదేవతాక మగుటచే ప్రసంగోచిత వేదశాస్త్రవచన స్ఫూర్తి రూపమైన బ్రహ్మవర్చసము నొసంగును. నల్లని మెడ కల్గుట యను గుణము కల పశువుయొక్క ఆగ్నేయత్వముచే బుద్ధిమాంద్య రూపమైన తమమును పోఁగొట్టును. మెడ తప్ప మిగిలిన శరీరావయవములందు తెల్లని దగుటచే ఆ శ్వేతత్వమువలన సభానురంజన రూపమైన ప్రభ నొసంగును. పింగళత్వము కలుగఁగా, సోమదేవతాకత్వముచే పూర్వోక్తమైన బ్రహ్మవర్చసమును పొందిన యజమానునికి జనానురాగాతిశయ రూపమైవ దీప్తి సంఘటిల్లును.

16. అర్థము: పురోధాయామ్=పౌరోహిత్యమునందు, స్పర్ధమానః=పోటీచేయువాఁడు, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమును, కృష్ణగ్రీవమ్=నల్లని మెడ కలదియునగు పశువును, సౌమ్యమ్=సోమదేవతాకమును, బభ్రుమ్=పింగళ వర్ణము కలదియు నగు పశువును, మరల అగ్ని దేవతాకమును నల్లని మెడ కలదియు నగు పశువును (రెండుమార్లు చెప్పుటచే నిట్టి పశువులు రెండింటిని) ఆ లభేత=ఆలంభనము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, ఆగ్నేయః వై=(అగ్నితో కూడ బ్రహ్మ ముఖమునుండి పుట్టుట అను సామ్యముచే) అగ్ని సంబంధియే. రాజన్యః=క్షత్త్రియుఁడు, సౌమ్యః=(సోమరాజన్ ఇత్యాది మంత్రముచే సోమునికి రాజత్వ వ్యవహార ముండుటచే) సోమసంబంధి. సౌమ్యమ్ అభితః=సోమ దేవతాకమైన పశువునకు వెనుకను ముందును, ఆగ్నేయౌ=అగ్ని దేవతాకములైన పశువులు, భవతః=ఉండవలెను. ఉభయతః=రెండు వైపులనుండి, రాష్ట్రమ్=రాష్ట్రమును, బ్రహ్మణా తేజసా=బ్రాహ్మణోచితమైన తేజస్సుచే, పరిగృహ్ణాతి=వశీకరించుకొనును. అప్పుడు, ఏకధా=క్షణ మాత్రముచే, సమావృఙ్క్తే=ప్రతిస్పర్ధిని జయించును. ఏనమ్=ఇతనిని, రాజామాత్యాదయః=రాజామాత్యాదులు; పురః దధతే=పౌరోహిత్యమునందు స్థాపింతురు.

తాత్పర్యము: పౌరోహిత్యమునందు పోటీ చేయువాఁడు అగ్ని దేవతాకము లైనట్టియు, నల్లని మెడలు కల్గినట్టియు రెండు పశువులను, ముందు వెనుకలను (ఇరువంకలను) మధ్యమున సోమదేవతాకమైన పింగళవర్ణము గల పశువును ఆలంభనము చేయవలెను. బ్రాహ్మణుఁ డగ్నిసంబంధి. రాజన్యుఁడు సోమసంబంధి. సోమ దేవతాకమైన పశువున కిరువైపుల నగ్ని దేవతాకములైన పశువు లుండవలెను. అట్లుండుటచే యజమానుఁడు వేదశాస్త్ర ప్రయుక్తమును పౌరోహిత్య లక్షణమునైన బ్రాహ్మణోచితమైన తేజస్సుచే రాష్ట్రమునంతను వశీకరించుకొనును. అప్పుడు క్షణమాత్రముననే ప్రతిస్పర్థిని జయించును. అంత రాజామాత్యాదు లితనిని పౌరోహిత్య పదము నందు స్థాపింతురు.

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే తృతీయోఽనువాకః ।

మూలము: [1]దేవాసురా ఏషు లోకేష్వస్పర్ధన్త స ఏతం విష్ణు ర్వామన మపశ్య త్తగ్ం స్వాయై దేవతాయా ఆఽలభత తతో వై స ఇమాంల్లోకానభ్యజయ [2]ద్వైష్ణవం వామన మా లభేత స్పర్ధమానో విష్ణు రేవ భూత్వేమాం ల్లోకా నభి జయతి [3]విషమ ఆ లభేత విషమా ఇవ హిమే లోకా స్సమృద్ధ్యై [4]ఇన్ద్రాయ మన్యుమతే మనస్వతే లలామం ప్రాశృఙ్గమా లభేత సఙ్గ్రామే (౧)సంయత్త ఇన్ద్రియేణ వై మన్యునా మనసా సఙ్గ్రామం జయతీన్ద్రమేవ మన్యుమన్తం మనస్వన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్నిన్ద్రియం మన్యుం మనో దధాతి జయతి తగ్ం సఙ్గ్రామ [5]మిన్ద్రాయ మరుత్వతే పృశ్నిసక్థ మా లభేత గ్రామకామ ఇన్ద్ర మేవ మరుత్వన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై సజాతా న్ప్ర యచ్ఛతి గ్రామ్యేవ భవతి [6]యదృషభ స్తేన (౨)ఐన్ద్రో యత్పృశ్ని స్తేన మారుత స్సమృద్ధ్యై [7]పశ్చా త్పృశ్నిసక్థో భవతి పశ్చా దన్వవసాయినీ మేవాస్మై విశం కరోతి [8]సౌమ్యం బభ్రుమా లభేతాన్నకామః సౌమ్యం వా అన్నగ్ం సోమమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా అన్నం ప్ర యచ్ఛత్యన్నాద ఏవ భవతి [9]బభ్రు ర్భవత్యేతద్వా అన్నస్య రూపగ్ం సమృద్ధ్యై [10]సౌమ్యం బభ్రుమా లభేత యమలమ్ (౩) రాజ్యాయ సన్తగ్ం రాజ్యం నోపనమే త్సౌమ్యం వై రాజ్యగ్ం సోమమేవ స్వేన భాగధేయే నోప ధావతి స ఏవాస్మై రాజ్యం ప్రయచ్ఛత్యుపైనగ్ం రాజ్యం నమతి బభ్రు ర్భవత్యేతద్వై సోమస్య రూపగ్ం సమృద్ధ్యై [11]ఇన్ద్రాయ వృత్రతురే లలామం ప్రాశృఙ్గమా లభేత గతశ్రీః

ప్రతిష్ఠాకామః పాప్మాన మేవ వృత్రం తీర్త్వా ప్రతిష్ఠాం గచ్ఛతి[12]న్ద్రా యాభిమాతిఘ్నే లలామం

ప్రాశృఙ్గమా (౪)లభేత యః పాప్మనా గృహీతః స్యాత్పాప్మా వా అభిమాతి రిన్ద్ర మేవాభి

మాతిహనగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా త్పాప్మాన మభిమాతిం ప్ర ణుదత

[13]ఇన్ద్రాయ వజ్రిణే లలామం ప్రాశృఙ్గమా లభేత యమలగ్ం రాజ్యాయ స న్తగ్ం రాజ్యం

నోపనమే దిన్ద్ర మేవ వజ్రిణగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై వజ్రం ప్ర యచ్ఛతి

స ఏనం వజ్రో భూత్వా ఇన్ధ ఉపైనగ్ం రాజ్యం నమతి లలామః ప్రాశృఙ్గో భవత్యేతద్వై

వజ్రస్య రూపగ్ం సమృద్ధ్యై ॥౩॥

(సంగ్రామే తేనాల మభిమాతిఘ్నే లలామం ప్రాశృఙ్గమైనం పఞ్చదశ చ) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే తృతీయోఽనువాకః ।

## వేదార్థదీపిక

ఎవ్వఁడు జలోదర గృహీతు, డెవ్వరు పశు
ప్రథను గోరుదు, రెవ్వఁడు బ్రహ్మవర్చ
సార్థి, యెవ్వఁడు విద్వాంసుఁడయ్యు పలుకఁ
జాల, ఁడెవ్వఁడు దీర్ఘరోగాలసుండు,
ప్రజల వాంఛించు నెవ్వఁ, డెవ్వఁడు పురోహి
తత్వమున స్పర్ధమానుఁడై తనరు, నెవఁడు
సభల జనులను రంజింపఁ జాలకుండు,
పశువు లట్టి వారలకుఁ జెప్పంగఁ బడియె.

అవతారిక: ద్వితీయానువాకమున నట్టి పశువులను విధించి, తృతీయానువాకమునందు జయాది హేతువులైన పశువులను విధింపఁ గోరుచు, మొదటలోకత్రయ జయకారణమైన పశువును విధించుటకై ప్రస్తుతించుచున్నది.

1\. అర్థము: దేవాసురాః=దేవతలును రాక్షసులును, ఏషు లోకేషు=ఈ లోకముల విషయమై, అస్పర్ధన్త=పోటీపడిరి. సః విష్ణుః=ఆ విష్ణువు, ఏతం వామనమ్=ఈ పొట్టిది అగు పశువును, అపశ్యత్=చూచెను; (జయసాధనత్వముగా, వేదమునుండి గ్రహించెను.) తమ్=ఆ వామనపశువును; స్వాయై,=స్వకీయమైన (విష్ణురూపమైన); దేవతాయై=దేవతకొఱకు, ఆ లభత=ఆలంభనము చేసెను. తతః వై=అప్పుడే, సః=ఆ విష్ణువు, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, అభ్యజయత్=జయించెను.

తాత్పర్యము: దేవదానవులు ఈ లోకముల విషయమై వివాదపడిరి. ఆ విష్ణు వీ పొట్టిదైన పశువును చూచెను. ఆ పశువును విష్ణురూపమైన దేవతకొఱ కాలంభనము చేసెను. అప్పుడు అతఁ డీ లోకములను జయించెను.

2\. అర్థము: స్పర్ధమానః=గృహక్షేత్రాది విషయమున వివాదము కలవాఁడు, వైష్ణవమ్=విష్ణుదేవతాకమైన, వామనమ్=హ్రస్వమైన పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. విష్ణుః ఏవ=(అతఁడు) విష్ణువే, భూత్వా=అయి, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, అభి జయతి=జయించును.

తాత్పర్యము: గృహక్షేత్రాది విషయమున వివాదము కలవాఁడు హ్రస్వమైన పశువు నాలంభనము చేయవలెను. అతఁడు విష్ణుప్రియమైన హవిస్సును దానము చేయుటచే విష్ణువేయై ఈ లోకములను జయించును.

3\. అర్థము: (అతిదేశ పరంపరా ప్రాప్తమైన సముదేశమున కపవాదము చెప్పఁబడుచున్నది.) ఇమే లోకాః=ఈ లోకములు, విషమాః ఇవ హి=హెచ్చు తగ్గులు కలవివలె నుండును గదా! సమృద్ధ్యై=విషమ దేశము సమృద్ధి కొఱకు అగును.

తాత్పర్యము: పృథివ్యాదిలోకము ఉత్తరోత్తర విస్తృతము లగుటవలన కాని, భోగాధిక్యమువలన కాని విషమములుగా నుండును. ఈ విషమ ప్రదేశము సమృద్ధికొఱకు సమర్థ మగును.

4\. అర్థము: (సంగ్రామార్థికి పశువు విధింపఁబడుచున్నది.)
సంగ్రామే=యుద్ధము; సంయత్తే (సతి)=ప్రాప్తము కాఁగా, మన్యుమతే=శత్రువిషయమైన కోపము గలట్టియు, మనస్వతే=ధైర్యము గలట్టియు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, లలామమ్=శ్వేతపుండ్రమువంటి రోమములతో కూడిన లలాటము గల, ప్రాశృఙ్గమ్=ముఖమువంకకు తిరిగిన కొమ్ములు గల వృషభమును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును; (లోకమున జనుఁడు) ఇన్ద్రియేణ వై=శారీర బలముచేతను; మన్యునా=కోపముచేతను, మనసా=ధైర్యముచేతను, సంగ్రామమ్=యుద్ధమును, జయతి=జయించును కదా! (యజమానుఁడు) మన్యుమన్తం మనస్వన్తమ్ ఇన్ద్రమ్ ఏవ=కోపమును, ధైర్యమును గల ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ యింద్రుడే, అస్మిన్=ఈ యజమానునియందు, ఇన్ద్రియమ్=శరీరబలమును, మన్యుమ్=కోపమును, మనః=ధైర్యమును, దధాతి=కల్పించును. (యజమానుఁడు) తం సంగ్రామమ్=ఆ యుద్ధమును, జయతి=జయించును.

తాత్పర్యము: యుద్ధము ప్రాప్తము కాఁగా యజమానుఁడు కోపము గలట్టియు, ధైర్యము గలట్టియు ఇంద్రునికొఱకు లలాటమున శ్వేత పుండ్రమువంటి రోమములు కలదియు, ముఖమువంకకు తిరిగిన కొమ్ములు కలదియునగు వృషభము నాలంభనము చేయవలెను. "ప్రాశృంగో గౌరితి" భరద్వాజ వచన మున్నది. లోకమున జనుఁడు శారీర బలముచేతను కోపముచేతను ధైర్యముచేతను యుద్ధమును జయించును కదా! యజమానుఁడు కోపమును ధైర్యమును గల ఇంద్రుని స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే అతనికి శరీర బలమును, కోపమును, ధైర్యమును కలిగించును. అతఁ డా యుద్ధమును జయించును.

5\. అర్థము: గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, మరుత్వతే=మరుత్తులతో కూడిన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, పృశ్నిసక్థమ్=తెల్లని తొడ గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను, (అతఁడు) మరుత్వన్తమ్=మరుత్తులతో కూడిన, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మై=ఈ యజమానునికి, సజాతాన్=సహోత్పన్నులైన సోదరాదులను, సహవాసులను, ప్ర యచ్ఛతి=ఇచ్చును. (అతఁడు); గ్రామీ=గ్రామాధిపతి, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడు మరుత్సహితుఁడైన ఇంద్రునికొఱకు తెల్లని తొడ గల ఎద్దు నాలంభనము చేయవలెను. అతఁడు మరుత్సహితుఁడైన ఇంద్రునే స్వోచితమైన భాగముతో సేవించును. ఆ యింద్రుఁడే అతనికి తోఁబుట్టువులను సహవాసులను సమకూర్చును. అతఁడు గ్రామస్వామి తప్పక అగును.

6. అర్థము: సః=ఆ పశువు, ఋషభః ఇతి యత్=వృషభ మగుట యేది కలదో, (సేచన శీలత్వ సామాన్యముచే) తేన=దానిచే, ఐన్ద్రః=ఇంద్రునికి సంబంధించినది. ప్రశ్నిః ఇతి యత్=తెల్లని తొడ గల్గియుండుట యేది కలదో, తేన=దానిచే, మారుతః=వాయుసంబంధి. సమృద్ధ్యై=ఆ రెండును సమృద్ధి కగును.

తాత్పర్యము: పశువు పుంగవ మగుటచే సేచన శీలత్వ సామ్యముచే ఇంద్ర సంబంధి అగును. తెల్లఁదనము గల్గి యుండుటచే "వాయవ్యం శ్వేత మా లభేత" అని చెప్పఁబడుటచే వాయుసంబంధి యగును. ఈ యుభయమును యజమానుని సమృద్ధికొఱ కగును.

7. అర్థము: (ముందున్న తొడల తెల్లఁదనమును వారించుటకు విధింపఁబడుచున్నది.) పశుః=పశువు, పశ్చాత్=వెనుక భాగమందే, పృశ్నిసక్థః=తెల్లని తొడలు గలది, భవతి=కావలెను. (అది) విశమ్=ప్రజను, పశ్చాత్ అన్వవసాయినీమ్ ఏవ=యజమానానుసరణముచేతనే కార్యమును చేయుదానిని, కరోతి=ఒనరించును.

తాత్పర్యము: పశువు వెనుకనున్న తొడలందే తెల్లఁదనము కలిగియుండవలెను. యజమానుఁడు మొదట ఏ పని నెట్లు చేయ మొదలిడునో గ్రామవాసియైన ప్రజ కూడ అతని వెనుక అతని ననుసరించుచునే ఆ కార్యము నొనరించును. ప్రాతికూల్యమును ఆలోచింపదు.

8. అర్థము: (అన్నము కోరువానికి పశువు విధింపఁబడుచున్నది.)
అన్నకామః=అన్నమును కోరువాఁడు, సౌమ్యమ్=సోమదేవతాకమైన, బభ్రుమ్=పింగళవర్ణము గల పశువును, ఆ లభేత=ఆలంభన మొనరింపవలయును. అన్నమ్=అన్నము, సౌమ్యం వై=సోమదేవతాకమైనది కదా! (యజమానుఁడు) సోమమేవ=సోముునే, స్వేన=స్వోచితమైన, భాగధేయేన=భాగముచే, ఉపధావతి=సేవించును. సః ఏవ=సోముఁడే, అస్మై=ఈ యజమానునికి, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛతి=ఇచ్చును. అతఁడు, అన్నాదః=అన్నము తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: అన్నము కోరువాఁడు సోమ దేవతాకమైన పింగళవర్ణము గల పశువు నాలంభనము చేయవలెను. సోముఁ డోషధులకు రాజని చెప్పఁబడుటచే అన్నమునకు సోమ దేవతాకత్వము. యజమానుఁడు సోమునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడు యజమానునికి అన్న మొసంగును. అతఁ డన్నము తినువాఁడు తప్పక అగును.

9. అర్థము: బభ్రుః=పింగళవర్ణము కలది, భవతి=కావలెను, ఏతత్ వై=ఇది, అన్నస్య=అన్నముయొక్క, రూపమ్=రూపము. సమృద్ధ్యై=యజమానుని సమృద్ధి కగును.

తాత్పర్యము: పశువు పింగళవర్ణము కలది కావలెను. పొట్టు తీసిన సెనగలు కొఱ్ఱలు (ప్రియంగువులు) మున్నగువాని రంగు పింగళము. అందుచే పశువు పింగళవర్ణమని చెప్పఁబడినది, అది యజమానుని సమృద్ధికొఱ కగును.

10. అర్థము: (రాజ్యప్రాప్తి కోరువానికి పశువు విధింపఁబడుచున్నది.)
రాజ్యాయ=రాజ్యముకొఱకు, అలం సన్తమ్=సమర్థుఁడైన, యమ్=ఎవనిని, రాజ్యమ్=రాజ్యము, న ఉపనమేత్=పొందదో, (ఆ రాజకుమారుఁడు.) సౌమ్యమ్=సోమదేవతాకమైన, బభ్రుమ్=వచ్చని రంగు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. రాజ్యమ్=రాజ్యము, సౌమ్యం వై=సోమదేవతాకము కదా! (యజమానుఁడు) సోమ మేవ=సోమునే, స్వేన భాగధేయేన=స్వోచిత భాగముచే, ఉపధావతి=సేవించును. సః ఏవ=ఆ సోముఁడే, అస్మై=ఈ యజమానుని కొఱకు, రాజ్యమ్=రాజ్యమును, ప్ర యచ్ఛతి=ఇచ్చును. ఏనమ్=ఇతనిని, రాజ్యమ్=రాజ్యము, ఉపనమతి=పొందును. బభ్రుః=పశువు పింగళవర్ణము కలది అగును. ఏతత్ వై=ఇదే, సోమస్య=సోముని యొక్క, రూపమ్=రూపము. సమృద్ధ్యై=(అది యజమానుని) ఫల సమృద్ధికొఱ కగును.

తాత్పర్యము: రాజునకు జ్యేష్ఠపుత్రుఁడును, శౌర్యాదిగుణసంపన్నుఁడును అగుటచే రాజ్యమునకు మిక్కిలి సమర్థుఁడైన యే రాజపుత్రుని రాజ్యము పొందదో, అతఁడు సోమదేవతాకమైన పింగళవర్ణము కల పశువు నాలంభనము చేయవలెను. సోముఁడు బ్రాహ్మణులమైన మాకు రాజని వినఁబడుచుండుటచే రాజ్యము సోమదేవతాకము. యజమానుఁ డందుచే సోమునే స్వోచితమైన భాగముచే సేవించును. సోముఁడే అతనికి రాజ్యము నిచ్చును. అతనిని రాజ్యము పొందును. పశువు పింగళవర్ణము కావలెను. ఏలయన చంద్రమండలము బంగారురంగు కలదగుటచే సోముని రూపము పింగళము. అట్టి పశువు యజమానుని ఫలసమృద్ధికొఱ కగును.

11\. అర్థము: (శత్రుబాధచే సంపద కోల్పోయినవాని ప్రతిష్ఠకై పశువు విధింపఁబడుచున్నది.) గతశ్రీః=పోయిన సంపద కలవాఁడై, ప్రతిష్ఠాకామః=మరల ప్రతిష్ఠ (రాజ్యమునందు స్థిరత్వము) కోరువాఁడు, వృత్రతురే=శత్రుహింసకుఁడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, లలామమ్=లలాటమందు తెల్లని రోమములు గల, ప్రాశృంగమ్=ముఖముపైపు వంగిన కొమ్ములు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. పాప్మానమ్ ఏవ=నరకప్రదమైన పాపమువలె బాధించువాఁడే యైన, వృత్రమ్=శత్రువును, తీర్త్వా=తరించి, (ఓడించి); ప్రతిష్ఠామ్=తిరిగి రాజ్యమునందు స్థిరత్వమును, గచ్ఛతి=పొందును.

తాత్పర్యము: శత్రువులచే రాజ్యశ్రీ కోల్పోయి మరల రాజ్యప్రతిష్ఠను కోరువాఁడు శత్రుహింసకుఁడైన యింద్రునికొఱకు లలాటమున తెల్లని రోమములు కల్గినట్టియు, ముఖమువంకకు వంగినట్టి కొమ్ములు కల్గినట్టియు పశువు నాలంభనము చేయవలెను. అతఁడు నరకప్రదపాపమువలె బాధకుఁడైన శత్రువు నోర్చి తిరిగి రాజ్యమునందు ప్రతిష్ఠితుఁ డగును.

12\. అర్థము: (పాపక్షయము కోరువానికి పశువు విధింపఁబడుచున్నది.)
యః=ఎవఁడు, పాప్మనా=పాపముచే, గృహీతః=గ్రహింపఁబడినవాఁడు, స్యాత్=అగునో, పాప్మా వై=పాపమే, అభిమాతిః=హానిచేయు శత్రువు, (యజమానుఁడు) అభిమాతిహనమ్=హానిచేయు శత్రువులను చంపునట్టి, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వీయమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, అభిమాతిమ్=హానిచేయునట్టి, పాప్మానమ్=పాపరూప శత్రువును, ప్రణుదతే=పోఁగొట్టును.

తాత్పర్యము: ఎవఁడు గోవధాద్యుపపాతకాదులచే గ్రహింపఁబడినవాఁ డగునో అతఁడు హానిచేయు శత్రువును సంహరించు నింద్రునే సేవించును. పాపమే శత్రువు. ఇంద్రుఁడే పాపరూప శత్రువును పోఁగొట్టును.

13\. అర్థము: రాజ్యాయ=రాజ్యముకొఱకు, అలం సన్తమ్=సమర్థుఁడైన, యమ్=ఎవనిని, రాజ్యమ్=రాజ్యము, నోపనమేత్=పొందదో, (సః=అతఁడు) వజ్రిణే=వజ్రము గల, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, లలామం ప్రాశృఙ్గమ్=లలాటమున తెల్లని రోమములు కల్గినట్టియు, ముఖమువంకకు తిరిగిన కొమ్ములు కలిగినట్టియు పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (సః=అతఁడు) వజ్రిణమ్=వజ్రము గల, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, వజ్రమ్=వజ్రమువలె ప్రహరణ సమర్థమైన ఆయుధమును, ప్ర యచ్ఛతి=ఇచ్చును. సః=ఆ ఆయుధము, వజ్రః భూత్వా=వజ్రమై, ఏనమ్=ఈ యజమానుని, ఇన్ద్ధే=వైరిసంతాపమునకై శక్తి కలవాని నొనర్చును. ఏనం రాజ్య ముపనమతి=ఇతనిని రాజ్యము పొందును. (పశుః=పశువు,) లలామః ప్రాశృఙ్గః=లలాటమందు తెల్లని రోమరూపమైన మచ్చ కలదియు, ముందుకు వంగిన కొమ్ములు కలదియు, భవతి=కావలెను. ఏతత్ వై=ఇదే, వజ్రస్య=వజ్రముయొక్క, రూపమ్=రూపము. సమృద్ధ్యై=(అది) ఫలసమృద్ధికొఱ కగును.

తాత్పర్యము: రాజ్యమునకు సమర్థుఁడైన యెవనిని రాజ్యము పొందదో అతఁడు వజ్రము కల యింద్రునికొఱకు లలాటమున పుండ్రమువంటి శ్వేతరోమరూపమైన మచ్చ కల్గినట్టియు, ముఖమువంకకు వంగిన కొమ్ములు కలిగినట్టియు పశువు నాలంభనము చేయవలెను. ఇంద్రుఁడే అతనికి వజ్రమువలె శత్రు ప్రహరణ సమర్థమైన ఆయుధము నొసంగును. ఆ అయుధము వజ్రమై యజమానుని వైరి సంతాపకరణ ప్రదీప్తు నొనరించును. అతనిని రాజ్యము పొందును. పశువు లలాటమున తెల్లని రోమములతో నేర్పడిన మచ్చ కలదియు, ముఖము వంకకు వంగిన కొమ్ములు కలదియు నగును. అదే వజ్రముయొక్క రూపము. వంగిన కొమ్ములు వాఁడిమొన కలవిగా నుండును. కావున అవి తీక్ష్ణమైన వాదర గల వజ్రముయొక్క రూపము కలవిగా చెప్పఁబడినవి.

తృతీయానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]అసావాదిత్యో న వ్యరోచత తస్మై దేవాః ప్రాయశ్చిత్తి మైచ్ఛన్తస్మా ఏతాం దశర్షభా మాఽ
లభన్త తయైవాస్మి న్రుచ మదధు [2]ర్యోబ్రహ్మవర్చసకామ స్స్యాత్తస్మా ఏతాం దశర్షభామా
లభేతాము మేవాఽఽదిత్యగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్బ్రహ్మవర్చసం దధాతి
బ్రహ్మవర్చస్యేవ భవతి [3]వసన్తా ప్రాత స్త్రీన్లలామానా లభేత గ్రీష్మే మధ్యన్దినే (౧)త్రిశితి
పృష్ఠా ఞ్ఛరద్యపరాహ్ణే త్రీఞ్ఛితివారా [4]న్త్రీణి వా ఆదిత్యస్య తేజాగ్ంసి వసన్తా ప్రాత
గ్రీష్మే మధ్యన్దినే శరద్యపరాహ్ణే యావన్త్యేవ తేజాగ్ంసి తాన్యేవావ రున్ధే [5]త్రయ స్త్రయ
ఆ లభ్యన్తే ఽభిపూర్వమేవాస్మి న్తేజో దధాతి [6]సంవత్సరం పర్యాలభ్యన్తే సంవత్సరో వై
బ్రహ్మవర్చసస్య ప్రదాతా సంవత్సర ఏవాస్మై బ్రహ్మవర్చసం ప్ర యచ్ఛతి బ్రహ్మవర్చస్యేవ
భవతి [7]సంవత్సరస్య పరస్తాత్ప్రాజాపత్యం కద్రుమ్ (౨)ఆ లభేత ప్రజాపతి స్సర్వా దేవతా
దేవతాస్వేవ ప్రతి తిష్ఠతి [8]యది బిభీయా ద్దుశ్చర్మా భవిష్యామీతి సోమాపౌష్ణగ్ం శ్యామమా
లభేత సౌమ్యో వై దేవతయా పురుషః పౌష్ణాః పశవ స్స్వయైవాస్మై దేవతయా పశుభి
స్త్వచం కరోతి న దుశ్చర్మా భవతి [9]దేవాశ్చ వై యమ శ్చాస్మిన్లోకే ఽస్పర్ధన్త స యమో
దేవానా మిన్ద్రియం వీర్యమయువత తద్యమస్య (౩)యమత్వం తే దేవా అమన్యన్త యమో
వా ఇద మభూద్యద్వయగ్ం స్మ ఇతి తే ప్రజాపతి ముపాధావన్త్స ఏతా ప్రజాపతి రాత్మన
ఉక్షవశౌ నిరమిమీత తే దేవా వైష్ణావరుణీం వశా మాఽలభన్తైన్ద్ర ముక్షాణం తం వరుణేనైవ

గ్రాహయిత్వా విష్ణునా యజ్ఞేన ప్రాణుదన్తైన్ద్రైవాస్యేన్ద్రియ మవృఞ్జత [10]యో భ్రాతృవ్యవా
న్స్యాత్స స్పర్ధమానో వైష్ణావరుణీమ్ (౪)వశా మా ఽలభేతైన్ద్ర ముక్షాణం వరుణేనైవ భ్రాతృవ్యం
గ్రాహయిత్వా విష్ణునా యజ్ఞేన ప్ర ణుదత ఐన్ద్రైవాస్యేన్ద్రియం వృఙ్క్తే భవత్యాత్మనా
పరాఽస్య భ్రాతృవ్యో భవతి[11]న్ద్రో వృత్రమహన్తం వృత్రో హత ష్షోడశభి ర్భోగై రసినా త్తస్య
వృత్రస్య శీర్షతో గావ ఉదాయన్తా వైదేహ్యో ఽభవన్తాసా మృషభో జఘనేఽనూదై త్తమిన్ద్రః (౫)
అచాయత్సో ఽమన్యత యో వా ఇమమా లభేత ముచ్యేతాస్మా త్పాప్మన ఇతి స ఆగ్నేయం
కృష్ణగ్రీవ మాఽలభతైన్ద్ర మృషభం తస్యాగ్ని రేవ స్వేన భాగధేయేనోపసృత ష్షోడశధా
వృత్రస్య భోగానప్యదహ దైన్ద్రేణేన్ద్రియ మాత్మన్నధత్త [12]యః పాప్మనా గృహీత స్స్యాత్స
ఆగ్నేయం కృష్ణగ్రీవ మా లభేతైన్ద్ర మృషభ మగ్ని రేవాస్య స్వేన భాగధేయేనోపసృతః (౬)
పాప్మానమపి దహత్యైన్ద్రేణేన్ద్రియ మాత్మన్ధత్తే ముచ్యతే పాప్మనో భవత్యేవ [13]ద్యావాపృథి
వ్యాం ధేనుమా లభేత జ్యోగపరుద్ధో ఽనయోర్హి వా ఏషో ఽప్రతిష్ఠితో ఽథైష జ్యోగపరుద్ధో
ద్యావాపృథివీ ఏవ స్వేన భాగధేయేనోప ధావతి తే ఏవైనం ప్రతిష్ఠాం గమయతః ప్రత్యేవ
తిష్ఠతి [14]పర్యారిణీ భవతి పర్యారీవ హ్యేతస్య రాష్ట్రం యో జ్యోగపరుద్ధ స్సమృద్ధ్యై
[15]వాయవ్యమ్ (౭)వత్సమా లభేత వాయుర్వా అనయో ర్వత్స ఇమే వా ఏతస్మై లోకా
అపశుష్కా విడపశుష్కాఽథైష జ్యోగపరుద్ధో వాయుమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా
ఇమాల్లోకా న్విశం ప్ర దాపయతి ప్రాస్మా ఇమే లోకాః స్నువన్తి భుఞ్జత్యేనం విడుప తిష్ఠతే ॥౮॥

(మధ్యందినే క్రుద్ధం యమస్య స్పర్ధమానో వైష్ణావరుణీం తమిన్ద్రోఽస్య స్వేన భాగధేయే నోపసృతో వాయవ్యం ద్విచత్వారిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే చతుర్థోఽనువాకః।

## వేదార్థదీపిక

స్పర్ధ కోరువాఁడు, సంగ్రామ కాముండు
గ్రామకాముఁ; డన్న కామవంతుఁ
డెవఁడు రాజ్యకాముఁ; డెవఁడు ప్రతిష్ఠార్థి
అనువిముక్తి నెవ్వఁ డభిలషించు
అతనిరాజ్య మెవ్వఁ డర్థించునో యట్టి
వారికొఱకు పశువు లీరితములు.

అవతారిక: తృతీయానువాకమున జయకామాదులకు పశువులను విధించి చతుర్థానువాకమున బ్రహ్మవర్చస కామాదులకు పశువులను విధింపఁగోరుచు మొదట బ్రహ్మవర్చసకామునికి పశువును విధించుటకు ప్రస్తుతించుచున్నది.

1. అర్థము: అసౌ ఆదిత్యః=ఈ సూర్యుఁడు, న వ్యరోచత=ప్రకాశింపలేదు. దేవాః=దేవతలు, తస్మై=అతనికొఱకు, ప్రాయశ్చిత్తిమ్=పరిహారమును, ఐచ్ఛన్=కోరిరి. తస్మై=అతనికొఱకు, ఏతామ్=ఈ, దశర్షభామ్=పది వృషభముల సముదాయమును, ఆ అలభన్త=ఆలంభనము చేసిరి. తయా ఏవ=ఆ దశర్షభ చేతనే, అస్మిన్=ఈ సూర్యునందు, రుచమ్=కాంతిని, అదధుః=కలిగించిరి.

తాత్పర్యము: ఆదిత్యుని దీప్త్యభావము (కాంతినిఁగోల్పోవుట) పూర్వమే చెప్పఁబడినను, ఇప్పుడది కాలవిశేషముచే జరిగినది. ఇచ్చట కూడ ప్రతీకారాంతరమును సూచించుటకు చెప్పఁబడుచున్నది. పది వృషభముల సమాహారము దశర్షభ. దేవత లతనికొఱకు దశర్షభ నాలంభనము చేసిరి. దానిచేతనే సూర్యునందు కాంతిని కలిగించిరి. దశర్షభ కర్మనామధేయమని కొంద ఱందురు కాని, అప్పుడు ఆలంభన మనన్వితమగును. కావున అది యుక్తియుక్తము కాదు. పశువు నాలంభనము చేయుదురు. కాని కర్మను కాదు కదా!

2. అర్థము: యః=ఎవఁడు, బ్రహ్మవర్చసకామః=బ్రహ్మవర్చస్సును కోరువాఁడు, స్యాత్=అగునో, (అతఁడు,) తస్మై=ఆ సూర్యునికొఱకు, దశర్షభామ్=పది వృషభముల సమాహారమును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. (అతఁడు,) అముమ్ ఆదిత్యమ్ ఏవ=ఈ సూర్యునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, అస్మిన్=ఈ యజమానునియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, దధాతి=కలిగించును, (అతఁడు) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సు కలవాఁడు భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు బ్రహ్మవర్చస్సును కోరువాఁడగునో అతఁడు సూర్యుని కొఱకు దశవృషభ సముదాయము నాలంభనము చేయవలయును. "అము మేవాదిత్యమ్"=అని అర్థవాదమున వినఁబడుచుండుటచే ఈ కర్మమందాదిత్యుఁడే దేవత. యజమానుఁ డీ సూర్యునే స్వోచితమైన భాగముచే సేవించును. సూర్యుఁడే అతని యందు బ్రహ్మవర్చస్సును కలిగించును. అతఁడు బ్రహ్మవర్చస్సు కలవాఁడు తప్పక అగును.

3. అర్థము: (ఇచ్చటనే కాలవిశేష సహితమైన పశుగుణ విశేషము విధింపఁబడుచున్నది.) వసన్తా=వసంత ర్తువునందు, ప్రాతః=ఉదయకాలమున, త్రీన్ లలామాన్=లలాటమునందు పుండ్రమువంటి తెల్లని రోమములు గల మూఁడు పశువులను, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. గ్రీష్మే=గ్రీష్మ ర్తువునందు, మధ్యం దినే=మధ్యాహ్నకాలమున, త్రీన్ శితిపృష్ఠాన్ ఆలభేత=మూఁడు తెల్లని పృష్ఠభాగములు గల పశువుల నాలంభనము చేయవలెను. శరది=శరదృతువునందు, అపరాహ్ణే=రెండు జాములు దాటిన తరువాత, త్రీన్ శితివారాన్=మూఁడు తెల్లని వాలములు గల పశువులను, ఆ లభేత=ఆలంభనము చేయవలెను.

తాత్పర్యము: వసంత ర్తువునందు ప్రాతఃకాలమున లలాటమున పుండ్రమువంటి రోమముల మచ్చలు గల మూఁడు పశువులను, గ్రీష్మ ర్తువునందు మధ్యాహ్నకాలమున తెల్లని పృష్ఠభాగములు గల మూఁడు పశువులను, శరదృతువునందు అపరాహ్ణకాలమున తెల్లని వాలములు గల మూఁడు పశువులను ఆలంభనము చేయవలెను.

4. అర్థము: ఆదిత్యస్య=సూర్యునికి, త్రీణి వై=మూఁడు, తేజాంసి=తేజస్సులు కలవు; వసంతమందు ప్రాతఃకాలమునను, గ్రీష్మమందు మధ్యాహ్నకాలమందును, శరత్తునందు అపరాహ్ణ కాలమునను, యావన్తి=ఎన్ని యెట్టి, తేజాంసి ఏవ=తేజస్సులే కలవో, తావన్తి ఏవ=అట్టి అన్ని తేజస్సులనే, యజమానుఁడు, అవ రున్ధే=పొందును.

తాత్పర్యము: ఋతువులందును ఆ యా కాలములలో మూఁడు విధములైన తేజస్సు లుండును. వసంతమున ప్రాతఃకాలమందును గ్రీష్మమున మధ్యాహ్నకాలమందును శరదృతువున అపరాహ్ణ కాలమందును ఎట్టి ఎన్ని తేజస్సులుండునో అట్టి అన్ని తేజస్సులనే యజమానుఁడు పొందును.

5. అర్థము: (విహితములైన మూఁడు సంఖ్య గల పశుసంఘములు ప్రశంసింపఁబడుచున్నవి.) త్రయః త్రయః=మూఁడు మూఁడు పశువులు, ఆ లభ్యన్తే=ఆలంభనము చేయఁబడుచున్నవి; అభిపూర్వమ్ ఏవ=పూర్వ పూర్వ సాదృశ్యముచేతనే ఉత్తరోత్తర కాలమందు కూడ, అస్మిన్=ఈ యజమానునందు, తేజః=తేజస్సును, దధాతి=కలిగించును.

తాత్పర్యము: పూర్వము వసంతమం దే ప్రకారముగా మూఁడు సంఖ్య గల పశువులవలెనే గ్రీష్మ శరదృతువులందును మూఁడు సంఖ్యగల పశువులే చెప్పఁబడుటచే పూర్వ సాదృశ్యము కలుగుచున్నది. అట్లే యీ యజమానుని యందు కూడ పూర్వ పూర్వ సాదృశ్యముచేతనే ఉత్తరోత్తరకాలమునందు కూడ తేజస్సు కలిగించును. ఎప్పుడును తేజస్సు క్షీణింపదని భావము.

6. అర్థము: (అగ్ని దేవతాకములైన నల్లని మెడలు గల పశుయాగములందువలెనే బ్రహ్మచర్యాది నియమ కాలము విధింపఁబడుచున్నది.) సంవత్సరమ్=సంవత్సరకాలము, పర్యాలభ్యన్తే=పశువు లాలంభనము చేయఁబడుచున్నవి. (వాని నాలంభనము చేయవలెను.) సంవత్సరః వై=సంవత్సరాభిమాని దేవతయే, బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చస్సును, ప్రదాతా=ఇచ్చునది. సంవత్సరః ఏవ=సంవత్సర దేవతయే, అస్మై=ఈ యజమానునికి, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, ప్ర యచ్ఛతి=ఇచ్చును. (అతఁడు,) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సు కలవాడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: సంవత్సరకాలము నియమముతో పశువులు ఆలంభనము చేయఁబడును; సంవత్సర దేవతయే బ్రహ్మవర్చస్సు నిచ్చునది. ఆ దేవతయే యజమానునికి బ్రహ్మవర్చస్సు నొసంగును. అతఁడు బ్రహ్మవర్చస్సు కలవాఁడు తప్పక అగును.

7. అర్థము: (పదవ వృషభముయొక్క దేవతా కాల వర్ణ విశేషములు విధింపఁబడుచున్నవి.)
సంవత్సరస్య పరస్తాత్=సంవత్సరము తరువాత, కద్రుమ్=పింగళవర్ణము గల, ప్రాజాపత్యమ్=ప్రజాపతి దేవతాకమైన, పశువును, ఆలభేత=ఆలంభనము చేయవలెను. ప్రజాపతిః=ప్రజాపతి అన్నిటిని ఉత్పాదించువాఁడు కావున, సర్వాః దేవతాః=అందఱు దేవతలును. దేవతాసు=అందఱు దేవతలందును, ప్రతితిష్ఠతి ఏవ=తప్పక ప్రతిష్ఠను పొందును. (యజమానుఁడు)

తాత్పర్యము: సంవత్సర దేవతాకమైన పశువు నాలభించిన తరువాత ప్రజాపతి దేవతాకమైన పింగళవర్ణము గల పశువు నాలంభనము చేయవలెను. అన్నిటిని ఉత్పాదించువాఁడు కావున ప్రజాపతియే అందఱు దేవతలును. (యజమానుఁడు) అందఱు దేవతల యందును తప్పక ప్రతిష్ఠ పొందును.

8. అర్థము: (చర్మరోగ నివారణమునకు పశువు విధింపఁబడుచున్నది.
దుశ్చర్మా=దురద మొదలగు విశేష లక్షణములచే చర్మరోగము కలవాఁడను, భవిష్యామి ఇతి=కాఁగలను అని, యది బిభీయాత్=భయపడుచో, సోమాపౌష్ణమ్=సోమపూష దేవతాకమైన, శ్యామమ్=నీలవర్ణము గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను; దేవతయా=దేవతచే, పురుషః సౌమ్యః వై=సోమదేవతాకుఁడు కదా; పశవః=పశువులు, పౌష్ణాః=పూషదేవతాకములైనవి. సోముఁడు, స్వయా దేవతయా ఏవ=స్వకీయమైన దేవతచేతనే (తనదేవతాత్వముచేతనే,) పశుభిః=పశువులచేతను, అస్మై=యజమానునికొఱకు, త్వచమ్=మంచి చర్మమును, (అధ్వర్యుఁడు,) కరోతి=చేయును. (అతఁడు) దుశ్చర్మా=చర్మరోగము కలవాఁడు, న భవతి=కాఁడు,

తాత్పర్యము: దురద మొదలగు విశేష లక్షణములచే కుష్ఠరోగము ననుమానించి తాను చర్మరోగము కలవాఁడగునని ఎవఁడైన భయమందుచో, నతఁడు సోమ పూష దేవతాకమును నీలవర్ణము కలదియు నగు పశువు నాలంభనము చేయవలెను. పురుషుఁడు దేవతచే సోమ సంబంధి. పశువులు పూషదేవతాకములైనవి. పురుషునకు సోమదేవతాకత్వమును, పశువులకు పూషదేవతాకత్వమును సోమా పూష విషయ యాజ్యా వ్యాఖ్యాన సందర్భమున చూపఁబడినవి. స్వకీయమైన దేవతచేతను పశువులచేతను మంచి చర్మమును యజమానునికి కలిగించును. అతఁడు చర్మరోగము కలవాఁడు కాఁడు.

9. అర్థము: (శత్రువులు కలవానికి ద్విపశుకమైన కర్మ విధించుటకు ప్రస్తుతించుచున్నది.)
దేవాః చ=దేవతలను, యమః చ=యముఁడును, అస్మిన్ లోకే=ఈ లోకము విషయమున, అస్పర్ధన్త=వివాదపడిరి, సః యమః=ఆ యముఁడు, దేవానామ్=దేవతలయొక్క, ఇన్ద్రియమ్=బలమును, వీర్యమ్=వీర్యమును, అయువత=పృథక్కరించెను. (వేఱుచేసెను.) తత్=అందువలననే, యమస్య=యమునికి, యమత్వమ్=యమత్వము, (కలిగెను.) యువతే ఇతి యవః=యవనామకుఁడైన అతఁడు వర్ణవ్యత్యయముచే యమః (యముఁడు) అయ్యెను; తే దేవాః=ఆ దేవతలు, "యత్=ఏది, వయమ్=మనము, స్మః=అగుదుమో, ఇదమ్=ఇది, (=లోకాధిపతిత్వము,) యమః వై=యముఁడే, అభూత్=అయ్యెను", ఇతి=అని, అమన్యన్త=తలఁచిరి. తే=ఆ దేవతలు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావన్=సమీపించి (సేవించిరి) సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, ఆత్మనః=తననుండి, ఏతౌ ఉక్షవశౌ=(వశాశబ్దము స్త్రీలింగమైనను పుంలింగముగా వాడఁబడినది. లింగవ్యత్యయము. సేచనసమర్థము.) (వత్సోత్పాదకమైన) వృషభమును, వంధ్యయైన పశువును ఈ రెండింటిని, నిరమమీత=నిర్మించెను. (సృజించెను.) తే దేవాః=ఆ దేవతలు, వైష్ణావరుణీమ్=విష్ణు వరుణ దేవతాకమైన, వశామ్=వంధ్యయైన పశువును, ఐన్ద్రీమ్=ఇంద్రదేవతాకమైన, ఉక్షాణమ్=వృషభమును, ఆ లభన్త=ఆలంభనము చేసిరి. తమ్=ఆ యముని, వరుణేన ఏవ=వరుణ పాశముచేతనే, గ్రాహయిత్వా=గ్రహించు (బంధించు) నట్లు చేసి, యజ్ఞేన విష్ణునా=యజ్ఞరూపుఁడైన విష్ణువుచే, ప్రాణుదన్త=వెడలఁ గొట్టించిరి. ఐన్ద్రేణ ఏవ=ఇంద్రుని ప్రసాదముచేతనే, అస్య=ఈ యమునియొక్క, వీర్యమ్=వీర్యమును, అవృఞ్జత=నశింపఁజేసిరి.

**తాత్పర్యము:** దేవతలును యముఁడును ఈ లోకము నాధిపత్యము విషయమున వివాదపడిరి. ఆ యముఁడు దేవతల యొక్క ఇంద్రియగతమైన వీర్యమును పృథక్కరించెను. (లేకుండ చేసెను.) అందుచేతనే యమునికి యమత్వము కలిగినది. ఇంద్రియగతమైన వీర్యము పోఁగానే ఆ దేవతలు "పూర్వ మే లోకాధిపత్యమును పొంది మన ముంటిమో, దానిని పొంది యముఁ డిప్పుడు లోకాధిపతి యయ్యె" నని ఒండొరులతో నాలోచించి ప్రజాపతిని సమీపించిరి. ఆ ప్రజాపతి సేచన సమర్థమైన వృషభము, వంధ్యయైన పశువు, (గోవు) అను నీ రెంటిని తననుండి సృజించెను. ఆ దేవతలు విష్ణు వరుణ దేవతాకమైన వశను, ఇంద్ర దేవతాకమైన వృషభమును ఆలంభన మొనరించిరి. ఆ యముని వరుణ పాశముచేతనే బంధించునట్లు చేసి యజ్ఞరూపుఁడైన విష్ణువుచేత వెడలఁగొట్టించిరి. ఇంద్రుని అనుగ్రహముచేతనే యమునియొక్క వీర్యమును నశింపఁజేసిరి.

10. **అర్థము:** యః=ఎవఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువు కలవాఁడు, స్యాత్=అగునో, సః స్పర్ధమానః=ఆ వివాదపడువాఁడు, వైష్ణావరుణీమ్=విష్ణు వరుణ దేవతాకమైన, వశామ్=వంధ్యయైన పశువును, ఐన్ద్రీమ్=ఇంద్రదేవతాకమైన, ఉక్షాణమ్=వృషభమును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. భ్రాతృవ్యమ్=శత్రువును, వరుణేన ఏవ=వరుణ పాశముచేతనే, గ్రాహయిత్వా=బంధింపఁజేసి, యజ్ఞేన విష్ణునా=యజ్ఞరూపుఁడైన విష్ణువుచే, ప్రణుదతే=వెడలఁగొట్టించును. ఐన్ద్రేణ ఏవ=ఇంద్ర సంబంధమైన అనుగ్రహముచేతనే, అస్య=ఈ శత్రువు యొక్క, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, వృఙ్క్తే=నశింపఁజేయును. (యజమానుఁడు) ఆత్మనా=తనరూపముచే, (స్వేనరూపేణ) భవతి=విజయవంతుఁ డగును. అస్య భ్రాతృవ్యః=ఇతని శత్రువు, పరాభవతి=పరాభవము పొందును.

**తాత్పర్యము:** ఎవఁడు శత్రువు కలవాఁ డగునో ఆ వివాద పడువాఁడు విష్ణు వరుణ దేవతాకమైన వంధ్య పశువును ఇంద్ర దేవతాకమైన వృషభమును ఆలంభనము చేయవలయును. అతఁడు వరుణ పాశము చేతనే శత్రువును బంధింపఁజేసి యజ్ఞరూపుఁడైన విష్ణువుచే వెడలఁగొట్టించును. ఇంద్ర సంబంధమైన ప్రసాదముచే అతఁడే అతని ఇంద్రియ బలమును నశింపఁజేయును. యజమానుఁడు తన రూపముతో జయవంతుఁ డగును. అతని శత్రువు పరాభవము పొందును.

11. **అర్థము:** (పాపవిముక్తి కామునికి ద్విపశుకమైన కర్మ విధించుటకు ప్రస్తుతించుచున్నది.)
ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, అహన్=చంపెను. హతః=చంపఁబడిన, వృత్రః=వృత్రుఁడు; తమ్=ఆ ఇంద్రుని, షోడశభిః=పదునారు, భోగైః=శరీరములతో, అసినాత్=బంధించెను. తస్య వృత్రస్య=ఆ వృత్రునియొక్క, శీర్షతః=తలనుండి, గావః=గోవులు, ఉదాయన్=ఉత్పన్నము లయ్యెను, తాః=ఆ గోవులు, వైదేహ్యః=విశిష్ట దేహసంబంధినులు, అభవన్=అయ్యెను. తాసామ్=ఆ గోవులయొక్క, జఘనే=పృష్ఠభాగమందు, వృషభః=ఒకానొక ఎద్దు, అనూదైత్=అనుసరించి పైకి వచ్చెను. తమ్=ఆ వృషభము నుద్దేశించి, ఇన్ద్రః=ఇంద్రుడు, అచాయత్=తన ఆత్మను, తన్ను పూజించెను. (నా కార్యము నెఱవేఱెనని అతఁ డాశ్చర్యము పొంది.) "యః వై=ఎవఁడు, ఇమమ్=ఈ వృషభమును, ఆ లభేత=దేవతల నుద్దేశించి ఆలంభనము చేయునో, సః=అతఁడు, అస్మాత్, పాప్మనః=ఈదృశ బంధనాది రూపమైన పాపమునుండి, ముచ్యేత=విడువఁబడును" ఇతి=అని, అమన్యత=తలంచెను. (అట్లు తలంచి అతఁడు ద్విపశుకమైన కర్మము నాచరించెను.) ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, కృష్ణగ్రీవమ్=నల్లని మెడ గల పశువును, ఐన్ద్రమ్=ఇంద్రదేవతాకమైన, వృషభమ్=ఎద్దును, ఆ లభత=ఆలంభనము చేసెను. తస్య=ఆ ఇంద్రసంబంధియైన, స్వేన=స్వోచితమైన, భాగధేయేన ఏవ=భాగముచేతనే, ఉపసృతః=సంతుష్టుఁడై, అగ్నిః=అగ్ని, వృత్రస్య=వృత్రునియొక్క, షోడశధా=పదునారు విధములైన, భోగాన్=సర్పాకారములైన శరీరములను, (వృత్రమ్) అపి=వృత్రుని కూడ, అదహత్=దహించెను. (అంత); ఐన్ద్రేణ=ఇంద్ర సంబంధి యాగముచే, ఇంద్రుఁడు, ఇన్ద్రియమ్=సామర్థ్యమును, ఆత్మన్=తనయందు, అధత్త=ధరించెను.

**తాత్పర్యము:** ఇంద్రుఁడు వృత్రుని సంహరించెను. చంపఁబడిన వృత్రుఁ డింద్రుని పదునాఱు శరీరములతో బంధించెను. (హతుఁడైన వృత్రునినుండి ఉత్పన్నములైన కోపముతో కూడిన పదునాఱు శరీరము లింద్రు నంతటను చుట్టియుండెను. ఆ వృత్రుఁడు సర్పాకారములైన దేహములతో నింద్రుని- త్రాళ్ళతోవలె బంధించెనని భావము.) అంత నా వృత్రుని శిరస్సునుండి కొన్ని గోవు లుత్పన్నము లయ్యెను. ఆ గోవులు విశిష్ట దేహ సంబంధినులుగా నుండెను. ఆ గోవుల పృష్ఠభాగమున నొక వృషభము అనుసరించి పైకెక్కెను. ఇంద్రుఁ డా వృషభము నుద్దేశించి తన ఆత్మను (స్వాత్మానమ్) పూజించెను. అహో! నా కార్యము నెఱవేఱెనని అప్పు డింద్రుఁడు ఎవ్వఁ డీ వృషభమును దేవతోద్దేశముతో హింసించునో అతఁ డీదృశబంధనాది రూపమైన పాపమునుండి విడువఁబడు '' నని మనస్సునందు తలంచెను. ఇట్లు తలపోసి అతఁడు ద్వివపుక మైన కర్మము నాచరించెను. అనఁగా అతఁ డగ్ని దేవతాకమైన నల్లని మెడ గల పశువును ఇంద్ర దేవతాక మైన వృషభమును ఆలంభన మొనరించెను. ఇంద్ర సంబంధియైన స్వోచితభాగముచేతనే తృప్తుఁడై అగ్ని సర్పాకారములైన వృత్రుని పదునాఱు విధములైన దేహములను వృత్రుని కూడ కాల్చి వైచెను. అంత నింద్రుఁ డైంద్రయాగముచే తనయందు సామర్థ్యమును ధరించెను.

**12. అర్థము:** యః=ఎవఁడు, పాప్మనా=పాపముచే, గృహీతః స్యాత్=గ్రహింపఁబడిన వాఁ డగునో, సః=అతఁడు, ఆగ్నేయం కృష్ణగ్రీవమ్ ఐన్ద్రం వృషభమ్ ఆ లభేత=అగ్ని దేవతాకమును నల్లని మెడ గలదియు అగు పశువును, ఇంద్ర దేవతాకమైన వృషభమును ఆలంభనము చేయవలెను. అగ్నిః ఏవ=అగ్నియే, స్వేన భాగధేయేన=స్వోచిత మైన భాగముచే, ఉపసృతః=తృప్తుఁడై, అస్య=ఈ యజమానునియొక్క, పాప్మానమ్, అపి=పాపమును కూడ, దహతి=దహించును. ఐన్ద్రేణ=ఇంద్రసంబంధి యాగముచేత, ఆత్మన్=తనయందు, ఇన్ద్రియమ్=సామ ర్థ్యమును, ధత్తే=ధరించును. పాప్మనః=పాపమునుండి, ముచ్యతే=విడువఁబడును. భవతి ఏవ=పాపవిము క్తుఁడు తప్పక అగును.

**తాత్పర్యము:** ఎవఁడు పాపముచే గ్రహింపఁబడినవాఁ డగునో అతఁడు అగ్ని దేవతాకమును, నల్లని మెడ గలదియు నగు పశువును ఇంద్ర దేవతాకమైన వృషభమును ఆలంభనము చేయవలయును. అగ్నియే స్వోచితమైన భాగముచే తృప్తుఁడై యజమానుని యొక్క పాపమును కూడ కాల్చివేయును. ఇంద్రసంబంధి యాగముచే యజమానుఁడు తనయందు సామర్థ్యమును ధరించును. పాపరహితుఁడు తప్పక అగును.

**13. అర్థము:** జ్యోగపరుద్ధః=చిరకాలము రాజ్యభ్రష్టుఁడైనవాఁడు, ద్యావాపృథివ్యామ్=ద్యావాపృథివీ దేవతాకమైన, ధేనుమ్=గోవును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. హి=ఏ కారణమువలన, అనయోః వై=ఈ లోకమునందును స్వర్గమునందును, న ప్రతి తిష్ఠతి=స్థిరత్వమును పొందఁడో, అథ=అప్పుడు, ఏషః=ఇతఁడు, జ్యోగ పరుద్ధః=చిరరాజ్య భ్రష్టుఁడు, (అనఁబడును. అతఁడు); ద్యావాపృథివీ ఏవ=స్వర్గ భూములనే, స్వేన=స్వోచితమైన, భాగధేయేన=భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=ఆ ద్యావాపృథివులే, ఏనమ్=ఇతనిని, ప్రతిష్ఠామ్=స్థిరత్వమును, గమయతః=పొందించును. (అతఁడు;) ప్రతి తిష్ఠతి ఏవ= తప్పక రాజ్యప్రతిష్ఠితుఁ డగును.

**తాత్పర్యము:** ఎవఁడు చిరకాలము రాజ్యభ్రష్టుఁడో అతఁడు ద్యావాపృథివీ దేవతాకమైన ధేనువు నాలంభనము చేయవలెను. ఎవఁడు ప్రజాపాలనము లేకుండుటచే నీ లోకమందును వైదిక కర్మానుష్ఠానము లేకపోవుటచే స్వర్గమందును స్థిరత్వమును పొందఁడో అతఁడప్పుడు జ్యోగపరుద్ధుఁ డనఁబడును. అతఁడు ద్యావాపృథివులనే స్వోచితమైన భాగముచే సేవించును. అవియే అతనిని స్థిరత్వము పొందించును. అనఁగా ద్యావాపృథివుల సంతోష ముచే నతని కుభయ లోకములందును స్థిరత్వము కలుగును. అతఁడు తప్పక రాజ్యప్రతిష్ఠితుఁడగును.

**14. అర్థము:** (ధేనువుయొక్క గుణము విధింపఁబడుచున్నది.)
పర్యారిణీ=గర్భిణియయ్యు నే గోవు ప్రసవకాలము ప్రాప్తించినను ప్రసవింపక గర్భమును ధరించి తరువాత ప్రసవించునో ఆ గోవు పర్యారిణి. యః=ఎవఁడు, జ్యోగపరుద్ధః=చిరకాలము రాజ్యభ్రష్టుఁ డగునో, తస్య రాష్ట్రమ్=అతని రాష్ట్రము, పర్యారీ ఇవ=భోగకాల మతిక్రమించిన తరువాత చిరకాలమునకు పొందఁబడుటచే పర్యారివలె, భవతి=అగును. సమృద్ధ్యై=సదృశయోగముచే ఫల సమృద్ధికొఱకగును.

తాత్పర్యము: గర్భవతియయ్యు నే గోవు ప్రసవకాలము ప్రాప్తించినను ఈనక గర్భము నట్లే ధరించి తరువాత ప్రసవించునో ఆ గోవు పర్యారిణి అనఁబడును. ఎవఁడు చిరకాలము రాజ్యభ్రష్టుఁ డగునో, అతని రాష్ట్రము పర్యారివలె అగును. భోగకాలము గడచి పోయిన తరువాత చిరకాలమున కది పొందఁబడుటయే అందుకు కారణము. ద్యావాపృథివ్యుపధావనమైన పిమ్మట పర్యారిణి ఈనిన తరువాత నెట్లు సమృద్ధికొఱ కగునో, యజమానుని రాష్ట్రము కూడ సదృశయోగముచే తరువాత సమృద్ధికొఱ కగును.

15. అర్థము: (చిరకాల రాజ్యభ్రష్టునకు ధేను ప్రయోగానంతరము వత్స ప్రయోగము విధింపఁబడుచున్నది.) వాయవ్యమ్=వాయుదేవతాకమైన, వత్సమ్=దూడను, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. వాయుః వై=వాయువే, అనయోః=ఈ ద్యావాపృథివులయొక్క, వత్సః=దూడ. ఏతస్మై=ఈ యజమానునికి, ఇమే వై లోకాః=ఈ గ్రామణ్యాది ముఖ్య పురుషులు, అపశుష్కాః=అవరక్తు లగుదురో, విట్=ప్రజ, (ఇతర జనులు,) అపశుష్కా=అవరక్త అగునో, అథ=అప్పుడు, ఏషః=యజమానుఁడు, జ్యోగపరుద్ధః=చిరకాల రాజ్యభ్రష్టుఁడగును. (అతఁడు) వాయుమ్ ఏవ=వాయువునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ వాయువే, అస్మై=ఇతనికొఱకు. ఇమాన్ లోకాన్=గ్రామణి మొదలైన ముఖ్య పురుషులను, విశమ్=ఇతర ప్రజను, ప్ర దాపయతి=అనురక్తుల నొనరించును. ఇమే లోకాః=ఈ ముఖ్య పురుషులు, అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రస్నువన్తి=మణిముక్తాది ధనము నధికముగా నొసంగుదురు. ఏనమ్=ఇతనిని, విట్=ఇతర ప్రజయును, భుఞ్జతీ=పాలించుచు, ఉప తిష్ఠతే=సేవించును.

తాత్పర్యము: దూడ ధేనువు సమీపమునందే వర్తించునట్లు వాయువు కూడ ద్యావాపృథివుల సమీపమున వర్తించును కావున దానికి వత్సత్వము చెప్పఁబడినది. అందుచేతనే ద్యావాపృథివీ దేవతాకమైన ధేనువు ప్రయోగము సమీపముననే దాని వత్సము ప్రయోగ ముచితమై యున్నది. యజమానుఁడు (రాజ్యభ్రష్టుఁడు) వాయు దేవతాకమైన దూడ నాలంభనము చేయవలెను. వాయువు ద్యావాపృథ్వ్యుల దూడ. ఈ రాజు నెడ ముఖ్య పురుషులును ఇతర ప్రజలును ఎప్పు డవరక్తు లగుదురో అప్పు డతఁడు జ్యోగపరుద్ధుఁ డగును. ఇచ్చట లోకశబ్దముచే నచ్చటచ్చట నధికార మందున్న గ్రామాధిపతి మున్నగు ముఖ్యపురుషులును, 'విట్' శబ్దముచే మిగిలిన సాధారణ ప్రజలును చెప్పఁబడుచున్నారు. యజమానుఁడు వాయువునే స్వోచితమైన భాగముచే సేవించును. వత్సముచే తుష్టమైన వాయువే ఈ లోకులను ప్రజలను అతనియెడ అనురక్తుల నొనరించును. ఈ లోకులును అతనికి మణిముక్తాది ధనమును విరివిగా నొసంగుదురు. ప్రజయును అతని ననుసరించుచు సేవించును.

చతుర్థానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]ఇన్ద్రో వలస్య బిల మపౌర్ణోత్స య ఉత్తమః పశు రాసీ త్తంపృష్ఠం ప్రతి సంగృహ్యో
దక్ఖిద త్తగ్ం సహస్రం పశవో ఽనూదాయ న్త్స ఉన్నతో ఽభవ [2]ద్యః పశుకామ స్స్యాత్స ఏత
మైన్ద్ర మున్నతమా లభేతేన్ద్రమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై పశూన్ప్ర యచ్ఛతి
పశుమానేవ భవ[3]త్యున్నతః (౧)భవతి సాహస్రీ వా ఏషా లక్ష్మీ యదున్నతో లక్ష్మ్యైవ పశూనవ
రున్ధే[4]యదా సహస్రం పశూ న్ప్రాప్నుయాదథ వైష్ణవం వామనమా లభేతై తస్మిన్వై తత్సహస్ర
మధ్యతిష్ఠ త్తస్మాదేష వామన స్సమీషితః పశుభ్య ఏవ ప్రజాతేభ్యః ప్రతిష్ఠాం దధాతి [5]కోఽర్హతి
సహస్రం పశూన్ప్రాప్తు మిత్యాహు రహోరాత్రాణ్యేవ సహస్రగ్ం సంపాద్యాఽఽలభేత పశవః
(౨)వా అహోరాత్రాణి పశూనేవ ప్రజాతా న్ప్రతిష్ఠాం గమయ[6]త్యోషధీభ్యో వేహతమా లభేత
ప్రజాకామ ఓషధయో వా ఏతం ప్రజాయై పరి బాధన్తే యోఽలం ప్రజాయై సన్ప్రజాం న
విన్దత ఓషధయః ఖలు వా ఏతస్యై సూతుమపి ఘ్నన్తి యా వేహద్భవత్యోషధీరేవ స్వేన
భాగధేయేనోప ధావతి తా ఏవాస్మై స్వాద్యోనేః ప్రజాం ప్ర జనయన్తి విన్దతే (౩)ప్రజా
మాపో వా ఓషధయో ఽసత్పురుష ఆప ఏవాస్మా అసత స్సద్దదతి తస్మాదాహు ర్యశ్చైవం వేద
యశ్చ నాఽఽపస్త్వావాసత స్సద్దదతీ[7]త్యైన్ద్రీగ్ం సూతవశా మా లభేత భూతికామో ఽజాతో
వా ఏష యోఽలం భూత్యై సన్భూతిం న ప్రాప్నోతీన్ద్రం ఖలు వా ఏషా సూత్వా వశా
ఽభవత్ (౪)ఇన్ద్రమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం భూతిం గమయతి భవత్యేవ

⁸యగ్ం సూత్వా వశా స్యాత్త మైన్ద్రి మేవాఽఽలభేతైతద్వావ తదిన్ద్రియగ్ం సాక్షాదేవేన్ద్రియ మవ రున్ధ ⁹ఐన్ద్రాగ్నం పునరుత్సృష్టమా లభేత య ఆ తృతీయాత్పురుషాత్సోమం న పిబేద్విచ్ఛిన్నో వా ఏతస్య సోమపీథో యో బ్రాహ్మణ స్సన్నా (౫)తృతీయా త్పురుషా త్సోమం న పిబతీన్ద్రాగ్నీ ఏవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై సోమపీథం ప్ర యచ్ఛత ఉపైనగ్ం సోమపీథో నమతి ¹⁰యదైన్ద్రో భవతీన్ద్రియం వై సోమపీథ ఇన్ద్రియ మేవ సోమపీథమవ రున్ధే యదాగ్నేయో భవత్యాగ్నేయో వై బ్రాహ్మణ స్స్వమేవ దేవతా మను సం తనోతి ¹¹పునరుత్సృష్టో భవతి పునరుత్సృష్ట ఇవ హ్యేతస్య (౬)సోమపీథ స్సమృద్ధ్యై ¹²బ్రాహ్మణస్పత్యం తూపరమా లభేతాభిచర న్బ్రహ్మణస్పతి మేవ స్వేన భాగధేయేనోప ధావతి తస్మా ఏవైనమా వృశ్చతి తాజగార్తి మార్ఛతి ¹³తూపరో భవతి క్షురపవి ర్వా ఏషా లక్ష్మీ యత్తూపర స్సమృద్ధ్యై ¹⁴స్ఫ్యో యూపో భవతి వజ్రో వై స్ఫ్యో వజ్ర మేవాస్మై ప్ర హరతి ¹⁵శరమయం బర్హి శ్శృణాత్యేవైనం¹⁶వైభీదక ఇధ్మో భినత్త్యేవైనమ్ ॥ ౩ ॥

(భవత్యున్నతః పశవో జనయన్తి విన్దతే ఽభవత్సన్నైతస్యైధ్మస్త్రీణి చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

## వేదార్థ దీపిక

బ్రహ్మవర్చసమును వాంఛించు నెవ్వాఁడు,
దుఃఖమందు చర్మ దోషభీతి
నెవఁడు, శత్రువంతుఁడెవఁడు, పావత్రస్తుఁ
డెవఁడు భ్రష్టరాజ్యుఁడవుచు నెవఁడు
కుందు నట్టివారికొఱకు చతుర్థాను
వాకమందు చెప్పఁబడియె పశులు.

అవతారిక: ఇంక పంచమానువాకమున పశుకామాదులకొఱకు పశువులను చెప్పవలసియున్నది. వాని నిట్లు విధించుటకు ప్రస్తుతించుచున్నది.

1. అర్థము: (బలుఁడను పేరు గల రాక్షసుఁ డొకఁడు చోరుఁడై యేదో ఒక చోటనుండి పెక్కు పశువుల నపహరించి ఒకానొక భూరంధ్రమున నుంచెను. ఆ వృత్తాంత మెఱింగి)
ఇన్ద్రః=ఇంద్రుఁడు, బలస్య=బలాసురునియొక్క, బిలమ్=భూరంధ్రమును, అపోర్ణోత్=ద్వారమును మూయుటకు పెట్టిన రాతిని తొలఁగించి తెఱచెను. సః=ఆ ఇంద్రుఁడు, యః=ఏది, ఉత్తమః పశుః=శ్రేష్ఠమైన పశువు, ఆసీత్=అయెనో, తమ్=దానిని, పృష్ఠం ప్రతి=పృష్ఠమూలము నవలంబించి, ఉదక్షిదత్=పైకెత్తెను. (అది యూథపతి అగుటచే,) తమ్ అను=దాని ననుసరించి, సహస్రం పశవః=వేయి పశువులు, ఉదాయన్=ఉద్గతము లయ్యెను. సః=ఆ ముఖ్య పశువు, ఉన్నతః అభవత్=(యూథపతిత్వముచే పూర్వమే ఉన్నత మయ్యు ఇంద్రుఁడు పైకెత్తుటచే మఱింత) ఉన్నత మయ్యెను.

తాత్పర్యము: బలుఁడను అసురుఁ డొకఁ డెచ్చటనో ఒకచోటనుండి పెక్కు పశువుల నపహరించి ఒకానొక భూబిలమునం దుంచెను. ఇంద్రుఁ డా వృత్తాంతము నెఱింగి బలుఁడు పశువుల నుంచిన ఆ భూబిలమును మూయుటకు పెట్టిన పాషాణమును తొలఁగించెను. అతఁ డందలి శ్రేష్ఠమైన పశువు పృష్ఠమూలము నవలంబించి పైకెత్తెను. ఆ పశువు యూథపతి యగుటచే దాని ననుసరించి వేయి పశువులు పైకి వచ్చెను. ఆ ముఖ్యమైన పశువు యూథపతి యగుటచే పూర్వమే ఉన్నతమైనను తరువాత ఇంద్రోత్క్షేపణముచే అత్యంత మున్నతమైన దయ్యెను.

2. అర్థము: యః=ఎవఁడు, పశుకామః స్యాత్=పశువులను కోరువాఁ డగునో, సః=అతఁడు. ఐన్ద్రమ్=ఇంద్రదేవతాకమైన, ఏతమ్=ఈ, ఉన్నతమ్=ఎత్తైన పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (అతఁడు,) ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి. సః ఏవ=ఆ ఇంద్రుఁడే; అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, ప్ర యచ్ఛతి=ఇచ్చును. (అయమ్=ఈ యజమానుఁడు,) పశుమాన్=పశువులు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు పశువులను కోరునో అతఁ డింద్రదేవతాకమైన ఉన్నత పశువు నాలంభనము చేయవలెను. అతఁ డింద్రునే స్వోచితమైన భాగముతో సేవించును. ఆ ఇంద్రుఁడే ఆ యజమానునకు పశువుల నిచ్చును. అతఁడు తప్పక పశువులు కలవాఁ డగును.

3. అర్థము: ఉన్నతః భవతి=ఉన్నతమైన పశువు ఆలంభన యోగ్యమైన దగును.
ఉన్నతః ఇతి యత్=పశు వున్నత మగుట యేది కలదో, ఏషా=ఇది, సాహస్రీ వై=సహస్ర పశువులకు నిమిత్తభూతమైన, లక్ష్మీః=సంపద్రూపము. యత్=ఏ కారణముచే, (పశువు) ఉన్నతః=ఉన్నతమైనదో, (ఆ కారణముచే యజమానుఁడు) లక్ష్మియా ఏవ=(ఉన్నతమైన పశువు నాలంభనము చెయుటచే) పశు సమృద్ధి రూపమైన లక్ష్మితో కూడుకొన్న వాఁడై, పశూన్=ఆ పశువులను, అవ రున్ద్ధే=పొందును.

తాత్పర్యము: ఉన్నతమైన పశువు ఆలంభన యోగ్యమైన దగును. పశు వున్నతమైన దగుట యేది కలదో ఈ లక్ష్మి సహస్రపశువులకు నిమిత్తమైన సంపద్రూప మైనది. ఉన్నతమైన పశువు నాలంభనము చేయుటచే యజమానుఁడు పశుసమృద్ధి రూపమైన లక్ష్మితో కూడుకొన్న వాఁడై ఆ పశువులను పొందును.

4. అర్థము: (ఇంతకు ముందు ధేనువు నాలంభనము చేసిన వానికి తరువాత వత్సాలంభనము విధింపఁబడినట్లే యిచ్చట ఉన్నతమైన పశువు లంభించినవానికి వామన పశ్వాలంభనము విధింపఁబడుచున్నది.)
యదా=ఎప్పుడు, సహస్ర పశూన్=వేయి పశువులను, ప్రాప్నుయాత్=పొందునో, అథ=తరువాత (=అప్పుడు) వైష్ణవమ్=విష్ణుదేవతాకమైన, వామనమ్=పొట్టి పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. తస్మిన్ వై=ఆ పొట్టి పశువుమీద, తత్ సహస్రమ్=ఆ వేయి (పశువులు,) అధ్యతిష్ఠత్=లీలార్థమై ఆరోహించును. తస్మాత్=

ఆ కారణముచే, (అనఁగా సహస్ర పశువులకు ప్రియ మగుటచే) ఏషః వామనః=ఈ పొట్టి పశువు, సమీషితః=విష్ణువునకు మిక్కిలి అపేక్షిత మైనది; (దీని నాలంభించుటచే,) ప్రజాతేభ్యః=పూర్వ ముత్పన్నములైన పశువులకొఱకు, (వశ్యర్థమై) ప్రతిష్ఠామ్=గడ్డి నీరు మున్నగువానితో నిండిన నివాసస్థానమును, దధాతి=చేసినవాఁ డగును.

తాత్పర్యము: పశుకాముఁ డున్నతమైన పశువు నాలంభన మొనర్చి దానికి ఫలితముగా పశుసంపదను పొందుచు వేయి పశువులను పొందిన తరువాత విష్ణుదేవతాకమైన పొట్టి పశువు నాలంభనము చేయవలెను. ఈ పొట్టి పశువుపై ఆ ఉన్నత పశుసహస్రము (లీలకై) ఆరోహించును. కావున అది ఆ సహస్ర పశువులకు ప్రియ మగును. అట్లు వానికి ప్రియ మగుటచేతనే పొట్టి పశువు విష్ణువునకు మిక్కిలి అపేక్షిత మగును. దీని నాలంభించుటచే యజమానుఁడు పూర్వ ముత్పన్నములైన వేయి పశువులకొఱకు తృణోదక సంపూర్ణమైన నివాసస్థానమును కల్పించినవాఁ డగును.

5. అర్థము: (ఈ వామన పశువునకు సహస్ర పశుప్రాప్తి కాలముకంటె అన్యమైన కాలము విధింపఁబడుచున్నది.)
సహస్రం పశూన్=వేయి పశువులను, ప్రాప్తుమ్=పొందుటకు, కః అర్హతి?=ఎవ్వఁడర్హుఁ డగును, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుదురు. అహోరాత్రాణి ఏవ=వేయి అహోరాత్రములు, సహస్రమ్=పశువుల వేయింటిని, సంపాద్య=సంపాదించి, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. పశవః వై=పశువులే, అహోరాత్రాణి=అహోరాత్రములు. (దివారాత్రములు. సహస్ర దినముల తరువాత వామన పశువు నాలంభించుటచేతనే యజమానుఁడు,) ప్రజాతాన్=పూర్వ ముత్పన్నములైన, పశూన్ ఏవ=పశువులనే, ప్రతిష్ఠామ్=నీరు గడ్డి మున్నగునవి కలుగుటచే స్థిరత్వమును, గమయతి=పొందించును.

తాత్పర్యము: సహస్ర పశువులను పొందుట కెవ రర్హు లగుదురని అభిజ్ఞులు చెప్పుదురు. సహస్ర పశువులను పొందుట సాధారణముగా దుర్లభము. చోరవ్యాఘ్రాదు లొనర్చు విఘ్నములే అందుకు కారణము. అందుచే వేయి అహోరాత్రములు వేయి పశువులను సంపాదించి (అనఁగా వేయి అహోరాత్రములను గడపి) వామన పశువు నాలంభనము చేయవలయును. పశువులే అహోరాత్రములు. పశువులు క్షీరాది భోగార్థమై సంపాదింపఁబడును. ఒక్కొక్క దినమున ఒక్కొక్క పశువు భోగము సమకూర్చుటవలన ఆ క్రమమును లెక్కించినచో వేయి అహోరాత్రములందే వేయి పశువులు సంపాదింపఁబడును. అట్లు వేయి దినములు వానిని సంపాదించి పిమ్మట వామన పశువు నాలంభనము చేయవలయును. అట్లు చేయుటచే ఎన్ని పశువు లుండువో, అన్ని పశువులకు (పూర్తిగా వేయి యున్నను లేకపోయినను,) తృణ జల సంపూర్ణ నివాసప్రాప్తిచే స్థిరత్వము సంపాదింపఁబడును. యజమానుఁడు వానికి ప్రతిష్ఠను పొందించును.

6. అర్థము: (ప్రజాకామునికి పశువు విధింపఁబడుచున్నది.)
ప్రజాకామః=సంతానమును కోరువాఁడు, ఓషధీభ్యః=ఓషధులకొఱకు; వేహతమ్=గర్భవినాశినియైన గోవును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. యః=ఎవఁడు, ప్రజాయై=సంతానముకొఱకు, సంతానోత్పాదనమునకు, అలం సన్=సమర్థుఁడయ్యును, ప్రజామ్=సంతానమును, న విన్దతే=పొందఁడో, ఏతమ్=ఇట్టివానిని, ఓషధయః వై=ఓషధి దేవతలే, ప్రజాయై=సంతానార్థమై, పరిబాధన్తే=మిక్కిలి బాధించును. ఓషధయః వై=ఓషధులే, యా=ఏ గోవు, వేహతే=గర్భనాశిని, భవతి=అగునో, ఏతస్యై=ఈ గర్భనాశినియైన గోవు యొక్క, సూతుమ్ అపి=గర్భమును కూడ, ఘ్నన్తి ఖలు=సంహరించును గదా! (యజమానుఁడు,) ఓషధీః ఏవ=ఓషధులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తాః ఏవ=ఆ ఓషధులే, అస్మై=ఈ యజమానునికొఱకు, స్వాత్ యోనేః=యజమానునికి సంబంధించిన వీర్యమువలన, (స్వరేతసైవ=తనరేతస్సుచేతనే) ప్రజామ్=సంతానమును, ప్ర జనయన్తి=పుట్టించును. ప్రజాం విన్దతే=(అతఁడు) సంతానమును పొందును. (ఇంక లోక ప్రసిద్ధములైన ఆ ఓషధులు స్తుతింపఁబడుచున్నవి.) ఆపః వై=జలములే, ఓషధయః=ఓషధులు; (జలములే ఓషధులకు కారణము లగుటచే ఇట్లు చెప్పఁబడినది.) పురుషః=యజమానునికి పుట్టు పుత్రుఁడు, అసత్=ఉత్పత్తికి పూర్వము 'అసత్ అని చెప్పఁబడును.

ఆపః ఏవ=జలములే, అస్మై=ఈ యజమానునికై, అసతః=అసత్తునుండి, సత్=అభివ్యక్త శరీరమును, దదతి=ఇచ్చును. తస్మాత్=ఆ కారణమువలన, చ=మఱియు, యః=ఎవఁడు; ఏవమ్=ఈ విధముగా, వేద=ఎఱుఁగునో, యః, చ=ఎవఁడు, న వేద=ఎఱుఁగఁడో, ఆపః తు=జలములు, అసతః=అసత్తునుండి, సత్=సత్తును, దదతి ఇతి=ఇచ్చును అని, ఆహుః=చెప్పుచున్నారు.

**తాత్పర్యము:** ప్రజాకాముఁడు ఓషధులకొఱకు గర్భవినాశినియైన గోవును ఆలంభనము చేయవలెను. ఎవఁడు ప్రజోత్పాదన సమర్థుఁడయ్యు సంతానమును పొందఁడో అతనిని ప్రజార్థమై ఓషధులు మిక్కిలి బాధించును. అందుచే ఆ ఓషధులకొఱకు ఆలంభనము యుక్తము. ఏ గోవు గర్భనాశిని అగునో అట్టి గోవు గర్భమును ఓషధులు సంహరించును. అందుచే వానికి ప్రియమైన వేహతమును (గర్భ వినాశినియైన గోవును) ఆలంభనము చేయుటచే తుష్టములై యజమానార్థమై యజమానునికి సంబంధించిన వీర్యమునుండి తమ రేతస్సుచేతనే సంతానమును పుట్టించును. అంతే కాని క్షేత్రజ (స్త్రీయందు పుట్టిన) పుత్త్రికా సుతాదికమును కాదు. అప్పుడు యజమానుఁడు ఔరసమైన సంతానమును పొందును.

జలములే ఓషధులు. అవే ఓషధులకు కారణము లగుటచే ఇట్లు చెప్పఁబడినది. యజమానునికి పుట్టు పుత్రుఁడు పురుషుఁడు. అతఁ డుత్పత్తికి పూర్వము అసత్తని చెప్పఁబడును. తనకు కారణమైన రేతస్స్వరూపమున నుండు అవస్థయం దతఁ డభివ్యక్తుఁడు కాకుండుటయే అందుకు కారణము. అట్లుండఁగా జలరూపమున నున్న ఓషధులే యజమానుని కొఱకు అనభివ్యక్త శరీరాకారమున నున్న రేతస్సునుండియే సత్తును అనఁగా అభివ్యక్త శరీరము నిచ్చును. ఈ కారణముచే ఈ దృశ వృత్తాంతము నెఱింగిన అభిజ్ఞులును ఎఱుంగని అనభిజ్ఞులునైన లౌకికులు జలములే యజమానునికి అసత్తునుండి సత్తు నొసంగునని చెప్పుదురు. అభిజ్ఞు లోషధిదేవత లొనరించిన పుత్త్రప్రదానము నెఱింగి యిట్లు చెప్పుదురు. అనభిజ్ఞులు క్షేత్రమునందు జలసంపదచే సస్య నిష్పత్తిని చూచి జలములే సస్యరహిత క్షేత్రమునుండి భాసమానమగు సస్యము నొసంగునని చెప్పుదురు. అభిజ్ఞులు ఓషధులే పుత్త్ర నిచ్చునని చెప్పినను అనభిజ్ఞులు జలములే సస్యము నొసంగునని చెప్పినను సర్వవిధముల ఓషధి విషయమైన కర్మ ప్రశస్తమే.

7\. **అర్థము:** (భూతికామునికి పశువు విధింపఁబడుచున్నది.)

భూతికామః=ఐశ్వర్యమును కోరువాఁడు, ఐన్ద్రీమ్=ఇంద్రదేవతాకమైన, సూతవశామ్=ఒకమాఱీని తరువాత వంధ్యయైన గోవును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. యః=ఎవఁడు, భూత్యై=ఐశ్వర్యమునకు, అలం సన్=సమర్థుఁడయ్యును, భూతిమ్=ఐశ్వర్యమును, న ప్రాప్నోతి=పొందఁడో, ఏషః=ఇట్టివాఁడు, అజాతః వై=(పుట్టినను) పుట్టనివానితో సమానుఁడు. ఏషా=ఈ సూతవశయైన గోవు, ఇన్ద్రం ఖలు వై=మొదట ఇంద్ర సమానమైన వత్సమును, సూత్వా=కని, వశా=వంధ్య, అభవత్=అయ్యెను. ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, (యజమానుఁడు,) స్వేన భాగధేయేన=తనకుచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, ఏనమ్=ఈ యజమానుని, భూతిమ్=ఐశ్వర్యమును, గమయతి=పొందించును. భవతి ఏవ=అతఁ డైశ్వర్యవంతుఁడు తప్పక అగును.

**తాత్పర్యము:** ఐశ్వర్యకాముఁ డింద్రదేవతాకమును సకృత్తుగానీని తరువాత వంధ్యయైనట్టియు గోవును ఆలంభనము చేయవలెను. ఎవఁ డైశ్వర్యమునకు సమర్థుఁడయ్యు ఐశ్వర్యమును పొందఁడో, అట్టివాఁ డుత్పన్నుఁ డయ్యును అనుత్పన్నునితో సమానుఁడు. అందుచే నతఁడట్టి గోవు నాలంభనము చేయవలెను. ఆ గోవు ప్రథమమున నింద్రసమాన వత్సమును కని తరువాత వంధ్య అయ్యెను. యజమానుఁ డింద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ ఇంద్రుఁడే అతని నైశ్వర్యమును పొందించును. అతఁ డైశ్వర్యవంతుఁడు తప్పక అగును.

8\. **అర్థము:** గౌః=గోవు, యమ్=ఏ వత్సమును, సూత్వా=కని, వశా=(తరువాత) వంధ్య, స్యాత్=అగునో, ఐన్ద్రమ్ ఏవ తమ్=ఇంద్రదేవతాకమైన (ఇంద్రదేవతాప్రియమైన) ఆ వత్సమునే, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. ఏతత్ వావ=ఇదే, తత్ ఇన్ద్రియమ్=ముఖ్యమైన వీర్యము. (యజమానుఁడు,) సాక్షాత్ ఏవ=ముఖ్యమైన, ఇన్ద్రియమ్=వీర్యమును, అవరున్ధే పొందును.

తాత్పర్యము: సూతవశయైన గోవు ఏ వత్సమును కని తరువాత వంధ్య యగునో ఇంద్రప్రియమైన ఆ వత్సమునే యజమానుఁ డాలంభనము చేయవలెను. ఆ వత్స మింద్ర సమానము. ఇంద్రుని తల్లికి సూతవశారూపమైన నిష్పత్తి యిట్లు చెప్పఁబడుచున్నది. ''నా తరువాత ఎవఁడు పుట్టునో వాఁడిది యంతయు కాఁగలఁడని తలంచి అతఁడు (ఇంద్రుఁడు) ఆమె యోనిని ఛేదించెను. ఆమె సూతవశ యయ్యెను. అది సూతవశ యొక్క జన్మము''. ఇదే ముఖ్యమైన వీర్యము. యజమానుఁడు వత్సముయొక్క ఇంద్రియ కార్యత్వముచే (ఐంద్రత్వముచే) ముఖ్యమైన ఇంద్రియమును (వీర్యమును) పొందును.

9. అర్థము: (విచ్ఛిన్నమైన సోమపానము కలవానికి పశువు విధింపఁబడుచున్నది. వట్టలు కొట్టిన (గాలిత వృషణమైన) ఎద్దు ఉత్సృష్ట మనఁబడును. అదే జీర్ణమై నాగలి లాగుట మున్నగువానినుండి విడువఁబడి పునరుత్సృష్ట మగును.)
యః=ఎవఁడు, ఆ తృతీయాత్ పురుషాత్=మూఁడవ పురుషుని వఱకు (తననుండి వెనుకకు మూఁడవ పురుషుఁడు పితామహుఁడు- తాత. రెండవ పురుషుఁడు తండ్రి. తాను మొదటివాఁడు.) సోమః=సోమరసమును, న పిబేత్=త్రాగఁడో, ఏతస్య=ఇతనియొక్క, సోమపీథః=సోమపానము, విచ్ఛిన్నః వై=విచ్ఛిన్నము (తెగిపోయినది, విఘ్నితమైనది,) అగును. (సః=అతఁడు,) ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్ని దేవతాకమైన, పునరుత్సృష్టమ్=పైని చెప్పఁబడిన పునరుత్సృష్ట మనఁబడు ఎద్దును, ఆ లభేత=అలంభనము చేయవలెను. యః=ఎవఁడు, బ్రాహ్మణః సన్=బ్రాహ్మణుఁడయ్యు, తృతీయాత్ పురుషాత్=మూఁడవ పురుషుని నుండి, సోమమ్=సోమరసమును, న పిబతి=త్రాగఁడో, (సః=అతఁడు,) ఇన్ద్రాగ్నీ ఏవ=ఇంద్రాగ్నులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉపధావతి=సేవించును. తౌ ఏవ=ఆ ఇంద్రాగ్నులే, అస్మై=ఇతనికొఱకు, సోమపీథమ్=సోమపానమును, ప్ర యచ్ఛతః=ఇత్తురు. ఏనమ్=ఇతనిని, సోమపీథః=సోమపానము, ఉప నమతి=పొందును.

తాత్పర్యము: ఎవఁడు తాను మొదలు మూఁడవ పురుషునివఱకు సోమరసమును త్రాగఁడో అతని సోమపానము ఎడతెగనిది కాక విచ్ఛిన్నమైన దగును. అతఁడు గాలిత వృషణమై బండి నాగలి మున్నగువానినుండి విడువఁబడి పునరుత్సృష్ట మనఁబడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఎద్దును ఆలంభనము చేయవలెను. ఎవఁడు బ్రాహ్మణుఁడయ్యు తాను మొదలు మూఁడవ పురుషునివఱకు సోమరసమును త్రాగఁడో అతఁడింద్రాగ్నులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికి సోమపానము నిత్తురు. అతనిని సోమపానము పొందును.

10. అర్థము: (ఇంద్రాగ్నులు క్రమముగా ప్రశంసింపఁబడుచున్నారు.)
యత్=ఏ కారణముచే, ఐన్ద్రః=ఆలంభిత పశువు ఇంద్రదేవతాకము, భవతి=అగునో, (అందుచే,) సోమపీథః=సోమపానము, ఇన్ద్రియం వై=ఇంద్రియ వృద్ధిహేతు వగును. (యజమానుఁడు,) ఇన్ద్రియమ్ ఏవ=ఇంద్రియరూపమే అయిన, సోమపీథమ్=సోమపానమును, అవ రున్ధే=పొందును. యత్=ఏ కారణముచే, సః=ఆ పశువు, ఆగ్నేయః=అగ్నిదేవతాకము, భవతి=అగునో, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, ఆగ్నేయః=అగ్నికి సంబంధించినవాఁడు అగునో, (అందుచే), స్వామ్=స్వకీయమైనట్టి, దేవతామ్ ఏవ=దేవతనే, అను సం తనోతి=కొనసాగించుచున్నాఁడు.

తాత్పర్యము: పశువు ఇంద్ర దేవతాకమైన దగుటచే సోమపానము ఇంద్రియ వృద్ధిహేతువు. సోమపాన మింద్రియ వృద్ధిహేతు వగుటచే ఇంద్రియ రూపముగా చెప్పఁబడినది. యజమానుఁ డింద్రియరూపమైన సోమపానమునే పొందును. పశు వగ్నిదేవతాక మగుటచేతను, బ్రాహ్మణుఁ డగ్నిసంబంధి (దేవతాకుఁడు) అగుటచేతను స్వకీయమైన దేవతనే వృద్ధి నొందించుచున్నాఁడు. (కొనసాగించుచున్నాఁడు.)

11. అర్థము: పునరుత్సృష్టః భవతి ఇతి యత్=పశువు పునరుత్సృష్ట మగుట యేది కలదో, (అందుచే,) పునరుత్సృష్టః ఇవ=పునరుత్సృష్టమువలె, ఏతస్య=ఈ యజమానునికి, సోమపీథః=సోమపానము, సమృద్ధ్యై=ఫలసమృద్ధి కొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: యజమానుని పితామహునిచే మొదట సోమపానము విడువఁబడినది. తరువాత తండ్రిచేతను పిమ్మట తన చేతను విడువఁబడినది. పునరుత్సృష్ట పశువు కూడ కొంతకాలము లాంగలాది వహనము కావించి తరువాత మానివేయును. ఇట్టి సాదృశ్యముచే ఆ పశువు నాలంభనము యజమానుని ఫలసమృద్ధి కగును.

12. అర్థము: (శత్రువునకు హాని చేయువానికి, పశువు విధింపఁబడుచున్నది.)
అభిచరన్=శత్రువునకు హానిచేయువాఁడు, బ్రాహ్మణస్పత్యమ్=బ్రహ్మణస్పతి దేవతాకమైన, తూపరమ్=కొమ్ములు లేని పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (యజమానుఁడు,) బ్రహ్మణస్పతిమ్ ఏవ=బ్రహ్మణస్పతినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. (బ్రహ్మణస్పతి) తస్మై ఏవ=ఆ యజమానుని కొఱకే, ఏనమ్=ఈ శత్రువును, ఆ వృశ్చతి=పూర్తిగా ఖండించును. తాజక్=అప్పుడే, ఆర్తిమ్=మరణమును, ఆర్ఛతి=పొందును.

తాత్పర్యము: శత్రువునకు హాని చేయువాఁడు బ్రహ్మణస్పతి దేవతాకమైన కొమ్ములు లేని పశువు నాలంభనము చేయవలెను. అతఁడు బ్రహ్మణస్పతినే స్వోచితమైన భాగముచే సేవించును. బ్రహ్మణస్పతి అతనికొఱకు శత్రువును పూర్తిగ ఛేదించును. వెంటనే శత్రువు మరణము పొందును.

13. అర్థము: తూపరః భవతి ఇతి యత్=పశువు శృంగరహిత మగుననుట ఏది కలదో, ఏషా లక్ష్మీ=ఈ సంపద, క్షురపవిః వై=మంగలిక త్తివలె తీక్ష్ణమైన వాదర కల వజ్రము. యత్ తూపరః=ఏ కారణముచే ఎద్దు కొమ్ములు లేనిదో, (అందుచే,) సమృద్ధ్యై (భవతి)=యజమానుని ఫలసమృద్ధికొఱ కగుచున్నది.

తాత్పర్యము: పశువు శృంగరహితమైనది. ఈ లక్ష్మి కత్తివలె తీక్ష్ణమైన వాదర కల వజ్రము. తాదృశమైన లక్ష్మి వైరి మారణార్థము సమర్థ మగును. కొమ్ములు లేనిదైనను తూపరము యుద్ధమునందు మేషమువలె తీవ్రమై ఘాతము చేయును కావున వజ్రసామ్యము. అది యజమానుని ఫలసమృద్ధి కగును.

14. అర్థము: (యూపమున కతిదేశ ప్రాప్తమైన అష్టాశ్రిత్వాదిరూపము నపవదించుటకై స్ఫ్యసమానమైన ఆకారము విధింపఁబడుచున్నది. అష్టాశ్రి=ఎనిమిది అంచులు గల ఖడ్గవిశేషము.)
యూపః=యూపము, స్ఫ్యః=యజ్ఞములందు వాడునట్టి ఖడ్గమువంటి ఆయుధము, భవతి=కావలెను, స్ఫ్యః=స్ఫ్యము, వజ్రః వై=వజ్రమే, వజ్రమ్ ఏవ=వజ్రమే, అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రహరతి=శత్రువును ఖండించును.

తాత్పర్యము: యూపము స్ఫ్యము కావలెను. స్ఫ్య మనఁగా స్ఫ్యముయొక్క ఆకారమువంటి ఆకారము కలదని సూత్రము. ఈ స్ఫ్యము వజ్రమే. ఈ వజ్రమే యజమానునికొఱకు శత్రువును ప్రహరించును.

15. అర్థము: (కుశమయుమైన బర్హిస్సు నపవదించుటకు విధింపఁబడుచున్నది.)
బర్హిః=బర్హిస్సు, శరమయమ్=కుశమయము కాక తెల్లుగా కావలెను. (శృణ న్తి=హింస న్తీతి శరాః=హింసించును. కావున శరముల కాపేరు వచ్చినది. శరములు తృణవిశేషములు. వీనియం దుత్పన్నములైన కాష్ఠములచే బాణములు చేయఁబడును. ఈ తృణములు వజ్రావయవములనుండి ఉత్పన్నము లగుటచే వానికి హింసకత్వము చెప్పఁబడినది. యజమానుఁడు,) ఏనమ్=ఈ శత్రువును, శృణాతి ఏవ=తప్పక హింసించును.

తాత్పర్యము: బర్హిస్సు తృణవిశేషమైన తెల్లు కావలెను. యజమానుఁడు శరమయమైన బర్హిస్సుచే శత్రువును తప్పక హింసించును.

16. అర్థము: (పాలాశమైన యిధ్మమును బాధించుటకు విధింపఁబడుచున్నది.)
ఏనమ్=ఈ శత్రువును, వై భీదకః ఇధ్మః=తాండ్రచెట్టునకు సంబంధించిన సమిధల సముదాయము, భినత్తి ఏవ=తప్పక ఛేదించును.

తాత్పర్యము: వైభీదక మక్షశబ్ద వాచ్యమైన వృక్షమునుండి ఉత్పన్నమైనది. అది అధికముగా ఛేదించుటకు సమర్థ మగుటచే దానికి సంబంధించిన సమిధలు శత్రువును తప్పక ఛేదించును.

పంచమానువాకము సమాప్తము.

అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]బార్హస్పత్యగ్ం శితిపృష్ఠమా లభేత గ్రామకామో యః కామయేత పృష్ఠగ్ం సమానానాగ్ం స్యామితి బృహస్పతిమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం పృష్ఠగ్ం సమానానాం కరోతి గ్రామ్యేవ భవతి [2]శితిపృష్ఠో భవతి బార్హస్పత్యో హ్యేష దేవతయా సమృద్ధ్యై [3]పౌష్ణగ్ం శ్యామమా లభేతాన్నకామో ఽన్నం వై పూషా పూషణమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై (౧)అన్నం ప్రయచ్ఛత్యన్నాద ఏవ భవతి [4]శ్యామో భవత్యేతద్వా అన్నస్య రూపగ్ం సమృద్ధ్యై [5]మారుతం పృశ్ని మాలభేతాన్నకామో ఽన్నం వై మరుతో మరుత ఏవ స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మా అన్నం ప్ర యచ్ఛన్త్యన్నాద ఏవ భవతి [6]పృశ్ని ర్భవత్యేతద్వా అన్నస్య రూపగ్ం సమృద్ధ్యా [7]ఐన్ద్రమరుణ మా లభేతేన్ద్రియకామ ఇన్ద్రమేవ (౨)స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్నిన్ద్రియం దధాతీన్ద్రియావ్యేవ భవత్య [8]రుణో భ్రూమా న్భవత్యేతద్వా ఇన్ద్రస్య రూపగ్ం సమృద్ధ్యై [9]సావిత్ర ముపధ్వస్తమా లభేత సనికామ స్సవితా వై ప్రసవానామీశే సవితార మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై సనిం ప్ర సువతి దానకామా అస్మై ప్రజా భవన్త్యు[10]పధ్వస్తో భవతి సావిత్రో హ్యేషః (౩)దేవతయా సమృద్ధ్యై [11]వైశ్వదేవం బహురూపమా లభేతాన్నకామో వైశ్వదేవం వా అన్నం విశ్వానేవ దేవాన్త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మా అన్నం ప్ర యచ్ఛన్త్యన్నాద ఏవ భవతి [12]బహురూపో భవతి బహురూపగ్ం హ్యన్నగ్ం సమృద్ధ్యై [13]వైశ్వదేవం బహురూపమా లభేత

గ్రామకామో వైశ్వదేవా వై సజాతా విశ్వానేవ దేవాన్త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మై (४)సజాతాన్ప్ర యచ్ఛన్తి గ్రామ్యేవ భవతి [14]బహురూపో భవతి బహుదేవత్యో ? హ్యేష సమృద్ధ్యై [15]ప్రాజాపత్యం తూపర మా లభేత యస్యానాజ్ఞాతమివ జ్యోగామయేత్ ప్రాజాపత్యో వై పురుషః ప్రజాపతిః ఖలు వై తస్య వేద యస్యానాజ్ఞాతమివ జ్యోగామయతి ప్రజాపతిమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం తస్మాత్స్రామాన్ముఞ్చతి [16]తూపరో భవతి ప్రాజాపత్యో హ్యేష దేవతయా సమృద్ధ్యై ॥ ౬ ॥ (అస్మా ఇన్ద్రియమేవైష సజాతా విశ్వానేవ దేవాన్త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మై ప్రాజాపత్యో హి త్రీణి చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

## వేదార్థదీపిక

పశుల కోరువాఁడు, ప్రజ కోరువాఁడు, భూ
త్యర్థి, ఛిన్నసోముఁ డగు నతఁ డభి
చారి యెవ్వ రట్టి వారి కుక్తమ్ములు
పశులు పంచమానువాకమందు.

**అవతారిక:** ఇంక షష్ఠానువాకమున గ్రామకామాదులకు ఇతర పశువులను చెప్పవలసియున్నది. అందొక పశువు విధింపఁ బడుచున్నది.

1. **అర్థము:** యః=ఎవఁడు, సమానానామ్=సమానులమధ్యమున, (అన్య గ్రామస్వాముల మధ్యమున) పృష్ఠమ్=పృష్ఠభాగమువలె ఉపరివర్తిని, స్యామ్=కావలయును, ఇతి=అని, కామయేత=కోరునో, గ్రామకామః=గ్రామము తనకు కలుగవలెనని కోరునట్టి గ్రామకాముఁడు, బార్హస్పత్యమ్=బృహస్పతి దేవతాకమైన, శితిపృష్ఠమ్=తెల్లని పృష్ఠభాగము కల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. బృహస్పతిమ్ ఏవ=బృహస్పతినే, స్వేన=స్వోచితమైన, భాగధేయేన=భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ బృహస్పతియే, ఏనమ్=ఇతనిని, సమానానామ్=సమానులైన గ్రామ స్వాములలో, పృష్ఠమ్=ఉపరివర్తిని, కరోతి=చేయును. గ్రామీ భవతి ఏవ=(అతఁడు) గ్రామస్వామి తప్పక అగును.

తాత్పర్యము: తనకు గ్రామము ప్రాప్తించవలెననియు తాను సమానులైన అన్యగ్రామ స్వాములలో వృషభమువలె ఉపరి వర్తిని (పైనున్నవాఁడను,) కావలయుననియు వాంఛించు గ్రామకాముఁడు బృహస్పతి దేవతాకమైన తెల్లని వీఁపు గల పశువును ఆలంభనము చేయవలెను. బృహస్పతినే స్వోచితమైన భాగముచే అతఁడు సేవించును. ఆ బృహస్పతియే అతనిని సమానులలో నుపరివర్తిని చేయును. అతఁడు గ్రామస్వామి తప్పక అగును.

2. అర్థము: (పశువిశేషణము ప్రశంసింపఁబడుచున్నది.)
శితిపృష్ఠః=తెల్లని పృష్ఠభాగముగల పశువు, బార్హస్పత్యః=బృహస్పతి దేవతగా కలది, భవతి=అగును. ఏషః=ఈ పశువు, దేవతయా=దేవతచే, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు (భవతి=అగును.)

తాత్పర్యము: రాజసూయమున చరువు బృహస్పతి దేవతాక మనియు తెల్లని వీఁపు గల పశువు దక్షిణ యనియు చెప్పఁబడి యుండుటచే ఆ పశువు తద్దేవతాక మగుచున్నది. ఈ పశువు దేవతచే సమృద్ధికొఱ కగుచున్నది.

3. అర్థము: (అన్నకామునికి పశువు విధింపఁబడుచున్నది.)
అన్నకామః=అన్నమును కోరువాఁడు, పౌష్ణమ్=పూషదేవతాకమైన పశువును, ఆ లభేత=ఆలంభనము చేయ వలెను. అన్నం వై=అన్నమే, పూషా=సూర్యుఁడు. అన్నమునకు పోషకుఁడగుటచే పూష కాపేరు కలిగినది. యజమానుఁడు, పూషణమ్ ఏవ=సూర్యునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ పూషుఁడే; అస్మై=ఈ యజమానుని కొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛతి=ఇచ్చును. అన్నాదః=అన్నము తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: అన్నమును కోరువాఁడు పూష దేవతాకమును నల్లని రంగు కలదియునగు పశువు నాలంభనము చేయవలెను. అన్నము పూష దేవతా స్వరూపము. యజమానుఁడు పూషుచే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ పూషుఁడే అతని కన్నము నొసంగును. అతఁడు అన్నము తినువాఁడు (కలవాఁడు) తప్పక అగును.

4. అర్థము: (పశు విశేషణము ప్రశంసింపఁబడుచున్నది.)
శ్యామః=(పశువు) నల్లనిది, భవతి=కావలెను. ఏతత్ వై=ఈ శ్యామత్వము, అన్నస్య=వ్రత శాకాద్యన్నము యొక్క, రూపమ్=రూపము. సమృద్ధ్యై=(ఈ పశువు) అన్న సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పశువు నల్లనిది కావలెను, శ్యామత్వ మన్నముయొక్క రూపము. ఈ పశువు యజమానుని అన్నసమృద్ధి కగుచున్నది.

5. అర్థము: (అన్న కామునికి పశ్వంతరము విధింపఁబడుచున్నది.) అన్నకామః=అన్నము కోరువాఁడు, మారుతమ్=మరుద్దేవతాకమైన, పృశ్నిమ్=తెల్లని పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అన్నం వై=అన్నమే, మరుతః=మరుత్తులు. (యజమానుఁడు) మరుతః ఏవ=మరుత్తులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=ఆ మరుత్తులే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛన్తి=ఇత్తురు. (అయమ్=ఈ యజమానుఁడు) అన్నాదః=అన్నము తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: అన్నము కోరువాఁడు మరుద్దేవతాకమైన తెల్లని పశువు నాలంభము చేయవలెను. అన్నము మరుద్రూపము. మరుత్తులు వైశ్యత్వమువలన అన్న సంపాదకు లగుటచే వారికన్నత్వము చెప్పఁబడినది. యజమానుఁడు మరుత్తులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికి అన్నము నిత్తురు. అతఁ డన్నము తిను వాఁడు తప్పక అగును.

6. అర్థము: (పశువు,) పృశ్నిః=తెల్లనిది, భవతి=కావలెను. ఏతత్ వై=ఈ తెల్లఁదనమే, అన్నస్య=శాల్యన్నము యొక్క, రూపమ్=రూపము. సమృద్ధ్యై=(ఈ పశువు యజమానుని) అన్న సమృద్ధి కొఱకు (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: పశువు తెల్లనిది కావలెను. ఈ తెల్లఁదనము శాల్యన్నముయొక్క రూపము. ఇది యజమానుని అన్న సమృద్ధికొఱ కగును.

7. అర్థము: (ఇంద్రియకామునికి పశువు విధింపఁబడుచున్నది.) ఇన్ద్రియ కామః=బలము కోరువాఁడు, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, అరుణమ్=ఎఱ్ఱని పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (యజమానుఁడు,) ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును; సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మిన్=ఈ యజమానునందు, ఇన్ద్రియమ్=బలమును, దధాతి=సమకూర్చును. (యజమానుఁడు,) ఇన్ద్రి యావీ=ఇంద్రియ సామర్థ్యవంతుడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఇంద్రియమును కోరువాఁడు ఇంద్ర దేవతాకమైన ఎఱ్ఱని పశువును ఆలంభనము చేయవలెను. అతఁడు ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే అతనియందు ఇంద్రియములను సమకూర్చును. అతఁడు ఇంద్రియ సామర్థ్యవంతుడు తప్పక అగును.

8. అర్థము: (పశువు) భ్రూమాన్=అధికమైన కనుబొమ్మలు కలది, భవతి=కావలెను, ఏతత్ వై=ఈ భ్రూమత్త్వమే, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, రూపమ్=రూపము. (ఇంద్రుఁడు సహస్రాక్షుఁ డగుటచే భ్రూబాహుళ్యము స్వరూపము.) సమృద్ధ్యై=(ఈ పశువు యజమానునికి) ఫలసమృద్ధి కొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: పశువు అధికమైన కనుబొమలు కలది యగును. ఈ అధిక భ్రూమత్త్వము సహస్రాక్షుఁడైన ఇంద్రుని యొక్క రూపము. ఈ పశువు యజమానునికి ఫలసమృద్ధి కగును.

9. అర్థము: (తాను ప్రతిగ్రహీతగా దానమును కోరువానికి పశువు విధింపఁబడుచున్నది.) సనికామః=ఇతరులు చేయు దానమును కోరువాఁడు, సావిత్రమ్=సవితృ దేవతాకమైన, ఉపధ్వస్తమ్=సంకీర్ణ వర్ణము గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. సవితా వై=సూర్యుఁడే, ప్రసవానామ్=ప్రేరణములకు, ఈశః=సమర్థుఁడు. (యజమానుఁడు,) సవితారమ్ ఏవ=సూర్యునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ సూర్యుఁడే, అస్మై=యజమానునికొఱకు, సనిమ్=పరకర్తృక దానమును, ప్రసు వతి=ఇచ్చును. అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రజాః=ప్రజలు, దానకామాః=దానము చేయుటకు కోరువారు, భవన్తి=అగుదురు.

తాత్పర్యము: ఇతరులు చేయు దానమును కోరువాఁడు సవితృ దేవతాకమును, సంకీర్ణ వర్ణము కలదియు అగు పశువును ఆలంభనము చేయవలెను. సూర్యుఁడు ప్రేరణములకు ప్రభువు. అనఁగా అతఁడు యజమానుని నిమిత్తము పరకర్తృకమైన దానమును ప్రేరణము చేయును. యజమానుఁడు సూర్యునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే యజమానునికొఱకు పరకర్తృక దానమును ప్రేరించును. ప్రజ లతనికొఱకు దానము చేయకోరువా రగుదురు.

10. అర్థము: (పశువు) ఉపధ్వస్తః=సంకీర్ణ వర్ణము కలది, భవతి=కావలెను. ఏషః=ఈ పశువు, దేవతయా=దేవతచే, సావిత్రః=సవితృ దేవతాకము. సమృద్ధ్యై (భవతి)=ఇది యజమానునికి ఫలసమృద్ధి కగును.

తాత్పర్యము: రాజసూయ యాగమునందు సవితృ దేవతాకమైన ద్వాదశ కపాలమును సారథియొక్క గృహమును సంకీర్ణ వర్ణము గల (ఉపధ్వస్తము) పశువు దక్షిణ యనియు చెప్పఁబడి యుండుటచే ఈ పశువు సవితృ దేవతాక మగుచున్నది.

తాత్పర్యము: పశువు సంకీర్ణవర్ణము కలది కావలెను. అది సవితృదేవతాకము. అది యజమానుని ఫలసమృద్ధి కగును.

11. అర్థము: (అన్నకామునికి పశ్వంతరము విధింపఁబడుచున్నది. అన్నకామః=అన్నము కోరువాఁడు, వైశ్వదేవమ్=విశ్వదేవతాకమైన, బహురూపమ్=సంకీర్ణము కాని విస్పష్టమైన పెక్కు రంగులు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అన్నం వై=అన్నమే, వైశ్వదేవమ్=విశ్వదేవతాక మైనట్టిది. (యజమానుఁడు)

విశ్వాన్ ఏవ దేవాన్=విశ్వదేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉపధావతి=సేవించును. తే ఏవ=ఆ విశ్వదేవతలే, అస్మై=ఇతని కొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛన్తి=ఇత్తురు. (అతఁడు) అన్నాదః=అన్నమును తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: అన్నమును కోరువాఁడు విశ్వదేవతాకమైనట్టియు, కలయిక లేని పెక్కు రంగులతో కూడినట్టియు పశువు నాలంభనము చేయవలెను. అన్నము విశ్వదేవతాకము. యజమానుఁడు విశ్వదేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికి అన్నము నొసంగుదురు. అతఁడు అన్నము తినువాఁడగును.

12. అర్థము: (పశువిశేషణము, ప్రశంసింపఁబడుచున్నది.)
(పశువు,) బహురూపః=సాంకర్యము లేని బహువర్ణములు కలది; భవతి=కావలెను. హి=ఏలయన, అన్నమ్=అన్నము, బహురూపమ్=భక్ష్య భోజ్య లేహ్య చోష్య భేదములచే బహురూప మైనది. సమృద్ధ్యై=(అది యజమానుని) ఫల సమృద్ధికొఱకు (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: పశువు సాంకర్యము లేని బహువర్ణములు కలది కావలెను. అన్నము కూడ భక్ష్య భోజ్య లేహ్య చోష్య భేదముచే బహురూపమైనట్టిది. అది యజమానునికి ఫలసమృద్ధికొఱ కగును.

13. అర్థము: (గ్రామకామునికి పశ్వంతరము విధింపఁబడుచున్నది.)
గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, వైశ్వదేవమ్=విశ్వదేవతాకమును, బహురూపమ్=పలురంగులు గలదియునగు పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. సజాతాః=అన్నదమ్ములు భృత్యులు మొదలైన వారు, వైశ్వదేవాః వై=బహుత్వ సామ్యముచే విశ్వదేవ సంబంధులు కదా! (యజమానుఁడు,) విశ్వాన్ ఏవ దేవాన్=విశ్వ దేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=వారే, అస్మై=ఇతనికి, సజాతాన్=భ్రాతృభృత్యాదులను, ప్ర యచ్ఛన్తి=ఇత్తురు; (అతఁడు,) గ్రామీ ఏవ భవతి=గ్రామస్వామి తప్పక యగును.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడు విశ్వదేవతాకమును బహురూపమునైన పశువును ఆలంభనము చేయవలెను. భ్రాతృభృత్యాది సజాతులు బహుత్వ సామ్యముచే విశ్వదేవ సంబంధులు. యజమానుఁడు విశ్వేదేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికొఱకు భ్రాతృభృత్యాదులను సమకూర్తురు. అతఁడు తప్పక గ్రామాధిపతి యగును.

14. అర్థము: (పశు విశేషణము ప్రశంసింపఁబడుచున్నది.)
(పశువు,) బహురూపః=సాంకర్య రహితమైన బహువర్ణములు కలది, భవతి=కావలెను. ఏషః=ఈ పశువు, బహుదేవత్యః=(విశ్వేదేవతలు దీనికి అధిపతు లగుటచే) బహుదేవత్య మగుచున్నది. (ఈ పశువు) సమృద్ధ్యై=యజమానుని ఫలసమృద్ధికొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: పశువు బహువర్ణములు కలది కావలెను. విశ్వేదేవతలు దీని కధిపతు లగుటచే దీనికి బహుదేవత్యత్వము చెప్పఁబడినది. ఇది యజమానుని ఫలసమృద్ధికొఱ కగుగు.

15. అర్థము: (అజ్ఞాతమైన దీర్ఘ రోగము కలవానికి పశువు విధింపఁబడుచున్నది.)
యస్య=ఎవనికి(ని), అనాజ్ఞాతమ్ ఇవ=విస్పష్టమైన రోగవిశేష లక్షణములు కనపడకుండుటచేతను, బలము క్షీణించుట కృశత్వము కనపడుచుండుటచేతను తెలియఁబడని దానివలె, జ్యోక్ అమయేత్=దీర్ఘకాలము రోగము బాధించునో, (అతఁడు) ప్రాజాపత్యమ్=ప్రజాపతిదేవతాక మైనదియు, తూపరమ్=కొమ్ములు లేనిదియు అగు పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. పురుషః=పురుషుఁడు, ప్రాజాపత్యః వై=ప్రజాపతికి సంబంధించినవాఁడు కదా! యస్య=ఎవనిని, అనాజ్ఞాతమ్ ఇవ=తెలియఁబడనిదానివలె, జ్యోక్ ఆమయతి=దీర్ఘకాలము రోగము బాధించునో, తస్య=అతనియొక్క (రోగమును), ప్రజాపతిః=ప్రజాపతి, వేద ఖలు=ఎఱుంగును కదా! (యజమానుఁడు) ప్రజాపతిమ్ ఏవ=ప్రజాపతినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, ఏనమ్=ఈ రోగిని, తస్మాత్ స్రామాత్=ఆ అజ్ఞాత దీర్ఘరోగమునుండి, ముఞ్చతి=విడిపించును.

**తాత్పర్యము:** ఎవనిని విస్పష్టమైన రోగవిశేషలక్షణములు కనఁబడకపోవుటచేతను, బలక్షయ కార్శ్యాదికము కనఁబడుచుండుట చేతను తెలియఁబడనిదానివలె దీర్ఘకాలము రోగము బాధించునో, అతఁడు ప్రజాపతి దేవతాకమైన కొమ్ములు లేని ఎద్దును ఆలంభనము చేయవలెను. "ప్రజాపతిః పురుషమ్ అసృజత" అను శ్రుతిచే పురుషుఁడు ప్రజాపతి దేవతాకుఁడు. ఎవనిని తెలియఁబడకుండనే దీర్ఘకాలము రోగము బాధించునో అతని రోగమును చికిత్సకుఁడు తెలిసికొనలేకపోయినప్పటికిని ప్రజాపతి ఎఱుంగును. అతఁడు ప్రజాపతినే స్వోచితమైన భాగముచే సేవించును. ప్రజాపతియే ఇతనిని ఆ అజ్ఞాత దీర్ఘరోగమునుండి విడిపించును.

18. **అర్థము:** (ప్రజాపతి వపాజన్యత్వముచే పశువిశేషణము ప్రశంసింపఁబడుచున్నది.) (పశువు) తూపరః=కొమ్ములు లేనిది, భవతి=కావలెను. ఏషః=ఈ పశువు, దేవతయా=దేవతచే, ప్రాజాపత్యః=ప్రజాపతికి సంబంధించినది; (అది,) సమృద్ధ్యై భవతి=యజమానుని ఫలసమృద్ధికొఱకగును.

**తాత్పర్యము:** పశువు శృంగరహితము కావలెను. అది దేవతచే ప్రజాపతి సంబంధి. అది యజమానునికి ఫలసమృద్ధికొఱకగును.

## షష్ఠానువాకము సమాప్తము

---

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]వషట్కారో వై గాయత్రియై శిరోఽచ్ఛిన త్తస్యై రసః పరాఽపత త్తం బృహస్పతి రుపా గృహ్ణాత్సా శితిపృష్ఠా వశాఽభవద్యో ద్వితీయః పరాఽపత త్తం మిత్రావరుణా వుపాగృహ్ణీతాగ్ం సా ద్విరూపా వశాఽభవద్య స్తృతీయః పరాఽపత త్తం విశ్వే దేవా ఉపాగృహ్ణన్త్సా బహురూపా వశాఽభవ ద్యశ్చతుర్థః పరాఽపతత్స పృథివీం ప్రావిశ త్తం బృహస్పతి రభి (౧)అగృహ్ణాద స్త్వేవాయం భోగాయేతి స ఉక్షవశ స్సమభవ ద్యల్లోహితం పరాఽపత త్తద్రుద్ర ఉపాగృహ్ణాత్సా రౌద్రీ రోహిణీ వశాఽభవ [2]ద్బార్హస్పత్యాగ్ం శితిపృష్ఠా మా లభేత బ్రహ్మవర్చసకామో బృహ స్పతిమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్బ్రహ్మవర్చసం దధాతి బ్రహ్మవర్చస్యేవ భవతి [3]ఛన్దసాం వా ఏష రసో యద్వశా రస ఇవ ఖలు (౨)వై బ్రహ్మవర్చసం ఛన్దసామేవ రసేన రసం బ్రహ్మవర్చస మవ రున్ధే [4]మైత్రావరుణీం ద్విరూపా మా లభేత వృష్టికామో మైత్రం వా అహ ర్వారుణీ రాత్రి రహోరాత్రాభ్యాం ఖలు వై పర్జన్యో వర్షతి మిత్రావరుణా వేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మా అహోరాత్రాభ్యాం పర్జన్యం వర్షయత శ్ఛన్దసాం వా ఏష రసో యద్వశా రస ఇవ ఖలు వై వృష్టి శ్ఛన్దసా మేవ రసేన (౩)రసం వృష్టి మవ రున్ధే [5]మైత్రావరుణీం ద్విరూపా మా లభేత ప్రజాకామో మైత్రం వా అహర్వారుణీ రాత్రి రహోరాత్రాభ్యాం ఖలు వై ప్రజాః ప్ర జాయన్తే మిత్రావరుణావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మా అహోరాత్రాభ్యాం ప్రజాం ప్రజనయత శ్ఛన్దసాం వా ఏష రసో యద్వశా

రస ఇవ ఖలు వై ప్రజా ఛన్దసా మేవ రసేన రసం ప్రజా మవ (౪)రున్ధే [6]వైశ్వదేవీం బహు రూపా మా లభేతాన్నకామో వైశ్వదేవం వా అన్నం విశ్వానేవ దేవా న్త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మా అన్నం ప్ర యచ్ఛన్త్యన్నాద ఏవ భవతి ఛన్దసాం వా ఏష రసో యద్వశా రస ఇవ ఖలు వా అన్నం ఛన్దసామేవ రసేన రస మన్న మవ రున్ధే[7]వైశ్వదేవీం బహురూపా మా లభేత గ్రామకామో వైశ్వదేవా వై (౫)సజాతా విశ్వానేవ దేవా న్త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మై సజాతాన్ప్ర యచ్ఛన్తి గ్రామ్యేవ భవతి ఛన్దసాం వా ఏష రసో యద్వశా రస ఇవ ఖలు వై సజాతా శ్ఛన్దసామేవ రసేన రసగ్ం సజాతానవ రున్ధే [8]బార్హస్పత్య ముక్షవశ మా లభేత బ్రహ్మవర్చసకామో బృహస్పతిమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్బ్రహ్మవర్చసమ్ (౬)దధాతి బ్రహ్మవర్చస్యేవ భవతి [9]వశం వా ఏష చరతి యదుక్షా వశ ఇవ ఖలు వై బ్రహ్మవర్చసం వశేనైన వశం బ్రహ్మవర్చసమవ రున్ధే [10]రౌద్రీగ్ం రోహిణీ మా లభేతాభిచర న్రుద్రమేవ స్వేన భాగధేయేనోప ధావతి తస్మా ఏవైన మా వృశ్చతి తాజగార్తి మార్ఛతి రోహిణీ భవతి రౌద్రీ హ్యేషా దేవతయా సమృద్ధ్యై [11]స్ఫ్యో యూపో భవతి వజ్రో వై స్ఫ్యో వజ్ర మేవాస్మై ప్ర హరతి శరమయం బర్హి శ్శృణాత్యేవైనం వైభీదక ఇధ్మో భినత్త్యేవైనమ్ ॥ ౭ ॥ (అభి ఖలు వృష్టిశ్ఛన్దసామేవ రసేన రసం ప్రజా మవ వైశ్వదేవా వై బ్రహ్మవర్చసం యూప ఏకాన్నవిగ్ంశతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః ।

## వేదార్థ దీపిక

అన్న పుష్టకాము లైనవారిర్వురి,
కింద్రియార్థి, కితరు లిచ్చుదాన
మభిలషించువాని, కన్నమ్ము గ్రామమ్ము
వాంఛ చేయు నట్టివారి, కవిది
తామయులకు, షష్ఠ మనువాకమందు, చె
ప్పంగఁబడియె పశులు వరుస తోడ.

**అవతారిక:** తరువాత సప్తమానువాకమందు బ్రహ్మవర్చసకామాదులకు యథాయోగముగా పశ్వంతరములను విధించుటకై స్తుతించుచున్నది.

1. **అర్థము:** వషట్కారః వై=వౌషడితి మంత్రాభిమాని దేవుఁడు, గాయత్రియై=గాయత్రియొక్క, శిరః=తలను, అచ్ఛినత్=ఖండించెను, తస్యై=ఆ గాయత్రి యొక్క, (శిరసః=భిన్నమైన శిరస్సునుండి,) రసః=జలము, రక్తము పరాపతత్=బయల్వెడలెను. తమ్=దానిని, బృహస్పతిః=బృహస్పతి, ఉపాగృహ్ణాత్=గ్రహించెను. సా=అది, శితిపృష్ఠా=తెల్లని పృష్ఠభాగము గల, వశా=వశ పశువు, అభవత్=అయ్యెను. యః=ఏ, ద్వితీయః=రెండవ రసము, పరాపతత్=నిర్గత మయ్యెనో, తమ్=దానిని, మిత్రావరుణౌ=మిత్రావరుణదేవతలు, ఉపాగృహ్ణీతామ్=గ్రహించిరి, సా=అది, ద్విరూపా=రెండు రంగులుగల, వశా=వశ పశువు, అభవత్=అయ్యెను. యః తృతీయః=ఏ మూఁడవ రసము, పరాపతత్=పడెనో, తమ్=దానిని, విశ్వే దేవాః=విశ్వే దేవతలు, ఉపాగృహ్ణన్=గ్రహించిరి, సా=అది, బహురూపా=అనేక వర్ణములు గల, వశా=వంధ్య పశువు, అభవత్=అయ్యెను. యః చతుర్థః=ఏ నాల్గవ రసము, పరాపతత్=పడెనో, సః=అది, పృథివీమ్=భూమిని, ప్రావిశత్=ప్రవేశించెను. తమ్=దానిని, బృహస్పతిః=బృహస్పతి, అయమ్=ఈ రసము, భోగాయ=(నా)భోగము కొఱకు, అస్తు ఏవ=తప్పక అగుఁగాక, ఇతి=అని, అభ్యగృహ్ణాత్=గ్రహించెను. సః=అది, ఉక్షవశః=వ్యర్థవీర్యమైన వృషభము, సమభవత్=అయ్యెను. యత్=ఏ, లోహితమ్=రక్తము, పరాపతత్=పడెనో, తత్=దానిని, రుద్రః=రుద్రుఁడు, ఉపాగృహ్ణాత్=గ్రహించెను. సా=అది, రౌద్రీ=రుద్రదేవతాకము, రోహిణీ=ఎఱ్ఱని రంగు గలది, వశా=వంధ్యయైన గోవు, అభవత్=అయ్యెను.

**తాత్పర్యము:** 'వౌషట్' అను మంత్రాభిమాని దేవత గాయత్రియొక్క శిరమును ఖండించెను. ఆ దేవునికి గాయత్రితో విరోధము బ్రాహ్మణాంతరమునందు ప్రసిద్ధము. ఇది 'వై' శబ్దముచేత సూచింపఁబడుచున్నది. ఛిన్నమైన గాయత్రి తలనుండి జలమును, రక్తమును నిర్గత మయ్యెను. ఆ రెండింటినుండియు అనేకములైన వంధ్య పశువు లుత్పన్నము లయ్యెను. వానిని బృహస్పత్యాదులు గ్రహించుటచే అవి ప్రసిద్ధములయ్యెను. దానిని బృహస్పతి గ్రహించెను. అది తెల్లని పృష్ఠము గల వంధ్య పశు వయ్యెను. పడిన రెండవ రసమును మిత్రావరుణదేవతలు గ్రహించిరి. అది రెండు రంగులు గల వంధ్యపశు వయ్యెను. పడిన మూఁడవ రసమును విశ్వేదేవతలు గ్రహించిరి, అది పలు రంగులు గల వంధ్యపశు వయ్యెను. పడిన నాల్గవ రసము భూమిని ప్రవేశించెను. దానిని 'ఇది నా భోగమునకు తప్పక అగుఁగాక', అని బృహస్పతి గ్రహించెను. అది వ్యర్థవీర్యము గల వృషభ మయ్యెను. ఏ రక్తము పడెనో, దానిని రుద్రుఁడు గ్రహించెను. అది రుద్ర దేవతాకమైన ఎఱ్ఱని వంధ్య గోవు అయ్యెను.

2. **అర్థము:** (ఇచ్చట ఆద్యమైన పశువు విధింపఁబడుచున్నది.)
బ్రహ్మవర్చసకామః=బ్రహ్మవర్చస్సును కోరువాఁడు, బార్హస్పత్యామ్=బృహస్పతి దేవతాకమైన, శితిపృష్ఠామ్=తెల్లని వీఁపు గల గోవును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (యజమానుఁడు) బృహస్పతిమ్ ఏవ=

బృహస్పతినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, అస్మిన్=ఈ యజమానునియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దధాతి=ఇచ్చును. (అతఁడు) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: బ్రహ్మవర్చసమును కోరువాఁడు బృహస్పతి దేవతాకమును, తెల్లని వీఁపు గలదియు అగు పశువును ఆలంభనము చేయవలయును. యజమానుఁడు బృహస్పతినే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే యజమానుని యందు బ్రహ్మవర్చసమును ఉంచును. అతఁడు బ్రహ్మవర్చసము కలవాఁడు తప్పక అగును.

3. అర్థము: బ్రహ్మవర్చసము ఐహికాముష్మిక పూజా హేతు వగుటచే సారవంత మగుటవలన దాని రస సాదృశ్యము నుద్దేశించి తత్సాధనభూత అయిన వంధ్యగోవును ప్రశంసించుచున్నది.
వశా ఇతి యత్=ఏది వంధ్యయగు గోవు కలదో, ఏషః రసః=ఈ రసము, ఛన్దసాం వై=ఛందస్సులకు సంబంధించినది గదా! బ్రహ్మవర్చసం వై=బ్రహ్మవర్చసము, రసః ఇవ ఖలు=రసమువంటిది గదా! ఛన్దసామ్ ఏవ రసేన=ఛందస్సులయొక్క రసముచేతనే, (యజమానుఁడు), బ్రహ్మవర్చసం రసమ్=రసరూపమైన బ్రహ్మవర్చసమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: వంధ్యమైన గోవు గాయత్రీచ్ఛందోరస రూపమని వ్యాఖ్యానింపఁబడినది. గాయత్రి సోమాహరణముచేత అన్యచ్ఛందస్సులయొక్క సారము. వశారూపమైన ఆ ఛందోరసముచేత యజమానుఁడు ఐహికాముష్మిక పూజా హేతు వగుటచే రసరూపమైన బ్రహ్మవర్చసమును పొందును.

4. అర్థము: (రెండవ పశువు విధింపఁబడుచున్నది.)
వృష్టికామః=వర్షమును కోరువాఁడు, మైత్రావరుణీమ్=మిత్రావరుణ దేవతాకమైన, ద్విరూపామ్=రెండు రంగులు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అహః=పగలు, మైత్రం వై=మిత్రదేవతాకము కదా! రాత్రిః=రాత్రి, వారుణీ=వరుణదేవతాకము. పర్జన్యః=మేఘుఁడు, అహోరాత్రాభ్యామ్=పగలును రాత్రియును, వర్షతి ఖలు=వర్షించును కదా! (యజమానుఁడు) మిత్రావరుణౌ ఏవ=మిత్రావరుణ దేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచేత, ఉపధావతి=సేవించును. తౌ ఏవ=ఆ మిత్రావరుణ దేవతలే, అస్మై=ఇతనికొఱకు, అహోరాత్రాభ్యామ్=పగలును రాత్రియును, పర్జన్యమ్=మేఘుని, వర్షయతః=వర్షించునట్లు చేయుదురు. యత్ వశా=ఏది వంధ్యగో వగుట గలదో, ఏషః రసః=ఈ రసము, ఛన్దసాం వై=ఛందస్సులకు సంబంధించినది గదా! వృష్టిః=వర్షము, రసః ఇవ ఖలు వై=రసమువంటిది కదా! (యజమానుఁడు), ఛన్దసామ్ ఏవ రసేన=ఛందస్సులయొక్క రసముచేతనే, రసం వృష్టిమ్=రసరూపమైన వర్షమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: వర్షమును కోరువాఁడు మిత్రావరుణ దేవతాకమును రెండు రంగులు కలదియు అగు పశువును ఆలంభనము చేయవలయును. పగలు మిత్రదేవతాకమైనది. (మిత్రుఁడు సూర్యుఁడే అగుటచే పగలు అతనికి సంబంధించినది.) రాత్రి వరుణ దేవతాకమైనది. (అంధకారముచేత ఆవరించునది యగుటచే రాత్రి వరుణునికి సంబంధించినది.) మేఘుఁడు పగలును రాత్రియును వర్షించును గదా! యజమానుఁడు మిత్రావరుణ దేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికొఱకు అహోరాత్రములు మేఘుని వర్షింపఁజేయుదురు. వంధ్యగోవు అగుట ఏది గలదో ఈ రసము ఛందస్సులకు సంబంధించినది. వర్షము రసమువంటిది కదా! (వర్షము ద్రవరూపమును, ఓషధుల నుత్పాదించుటచే సారవంతమును, కావున దానికి రసోపమానము చెప్పఁబడినది.) ఛందస్సులయొక్క రసముచేతనే యజమానుఁడు రసరూపమైన వర్షమును పొందును.

5. అర్థము: (ఆ రెండవ పశువే ఫలాంతరముకొఱకు విధింపఁబడుచున్నది.)
ప్రజాకామః=సంతానమును కోరువాఁడు, మైత్రావరుణీమ్=మిత్రావరుణ దేవతాకమైన, ద్విరూపామ్=రెండు రంగులు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అహః=పగలు, మైత్రం వై=మిత్రదేవతాకము గదా!, రాత్రిః=రాత్రి, వారుణీ=వరుణదేవతాకము. ప్రజాః=ప్రజలు, అహోరాత్రాభ్యామ్=దివారాత్రములయందే, ప్రజాయన్తే ఖలు వై=పుట్టుచున్నారు కదా; (యజమానుఁడు,) మిత్రావరుణౌ ఏవ=మిత్రావరుణ దేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=ఆ దేవతలే,

అస్మై=ఈ యజమానునికొఱకు, అహోరాత్రాభ్యామ్=దివారాత్రములందు, ప్రజామ్=సంతానమును, ప్రజనయతః=పుట్టింతురు. యత్ వశా=వంధ్యగో వగుట ఏది కలదో, ఏషః రసః=ఈ రసము, ఛన్దసాం వై=ఛందస్సులకు సంబంధించినది కదా! ప్రజా=సంతానము, రసః ఇవ ఖలు=రసమువంటిదికదా! (యజమానుఁడు,) ఛన్దసాం రసేన ఏవ=ఛందస్సులయొక్క రసముచేతనే, రసం ప్రజామ్=రసరూపమైన ప్రజను, అవరున్ధే=పొందును.

**తాత్పర్యము:** సంతానమును కోరువాఁడు మిత్రావరుణదేవతాకము, రెండు వర్ణములు కలదియు నగు పశువును ఆలంభనము చేయవలయును. పగలు మిత్రునికి సంబంధించినది. రాత్రి వరుణునికి సంబంధించినది. అహోరాత్రము అందే ప్రజలు పుట్టుచున్నారు కదా! అహోరాత్రములను విడిచి వాన కలుగుట సంభవింపదు. అట్లే ప్రజల ఉత్పత్తియు అహోరాత్రములందే కలుగును. అందుచేతనే అహోరాత్రములు వృష్టి సాధనము అగుటచే అవి ప్రజోత్పత్తి సాధనములని కూడ ఊహంపవలయును. వంధ్యగో వగుట ఏది కలదో, ఈ రసము ఛందస్సులకు సంబంధించినది. సంతానము రసమువంటిది కదా! ఛందస్సులయొక్క రసముచేతనే యజమానుఁడు రసరూపమైన ప్రజను పొందుచున్నాఁడు.

**6. అర్థము:** (మూఁడవ పశువు విధింపఁబడుచున్నది.)
అన్నకామః=అన్నమును కోరువాఁడు, వైశ్వదేవీమ్=విశ్వదేవతాకమైన, బహురూపామ్=అనేకవర్ణములు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అన్నమ్=అన్నము, వైశ్వదేవం వై=విశ్వదేవతాకమైనది కదా! (యజమానుఁడు,) విశ్వాన్ ఏవ దేవాన్=విశ్వదేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=ఆ విశ్వదేవతలే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ప్రయచ్ఛన్తి=ఇత్తురు. అన్నాదః=(యజమానుఁడు) అన్నము తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును. యత్ వశా=పశువు వంధ్యగో వగుట ఏది కలదో, ఏషః రసః=ఈ రసము. ఛన్దసామ్ ఏవ=ఛందస్సులకు సంబంధించినదే. అన్నం వై=అన్నమే, రసః ఇవ ఖలు=రసమువంటిది కదా! ఛన్దసామేవ రసేన=ఛందస్సులయొక్క రసముచేతనే (యజమానుఁడు,) రసమ్ అన్నమ్ అవరున్ధే=రసరూపమైన అన్నమును పొందును.

**తాత్పర్యము:** అన్నమును కోరువాఁడు విశ్వదేవతాకమును. బహువర్ణములు కలదియునగు పశువును ఆలంభనము చేయవలెను. అన్నము విశ్వదేవతా సంబంధి కదా! (అన్నము సర్వదేవ భోజ్య మగుటచే దానికి వైశ్వదేవత్వము చెప్పఁబడినది. అట్లే జీవన హేతువై సారవంత మగుటచే దానికి రస సామ్యము కూడ చెప్పఁబడినది.) యజమానుఁడు విశ్వదేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ దేవతలే అతనికొఱకు అన్నము నొసంగుదురు. అతఁడు అన్నము తినువాఁడు తప్పక అగును. పశువు వంధ్యగో వగుట ఏది కలదో, ఈ రసము ఛందస్సులకు సంబంధించినదే. అన్నము రసము వంటిది కదా! ఛందస్సులయొక్క రసముచేతనే యజమానుఁడు రసమయమైన అన్నమును పొందును.

**7. అర్థము:** (మూఁడవ పశువు ఫలాంతరముకొఱకు విధింపఁబడుచున్నది.)
గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, వైశ్వదేవీమ్=విశ్వేదేవతలకు సంబంధించిన, బహురూపామ్=అనేక వర్ణములు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. సజాతాః=భ్రాతృభృత్యాదులు, వైశ్వదేవాః వై=విశ్వేదేవతా సంబంధులు కదా; (యజమానుఁడు,) విశ్వాన్ ఏవ దేవాన్=విశ్వదేవతలనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును; తే ఏవ=ఆ దేవతలే, అస్మై=ఈ యజమానునికొఱకు, సజాతాన్=భ్రాతృ భృత్యాదులను, ప్రయచ్ఛన్తి=ఇత్తురు. (అతఁడు) గ్రామీ=గ్రామస్వామి, భవతి ఏవ=తప్పక అగును. యత్ వశా=పశువు వంధ్యగో వగుట ఏది కలదో, ఏషః రసః=ఈ రసము, ఛన్దసాం వై=ఛందస్సులకు సంబంధించినదే కదా! సజాతాః=భ్రాతృ మిత్రాదులు, రసః ఇవ ఖలు=రసమువంటివారు కదా! ఛన్దసామ్ ఏవ రసేన=ఛందస్సులయొక్క రసముచేతనే, (యజమానుఁడు,) రసం సజాతాన్=రసరూపులైన భ్రాతృ మిత్రాదులను, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడు విశ్వేదేవతలకు సంబంధించిన బహువర్ణములు గల పశువు నాలంభనము చేయవలయును. సజాతులు (భ్రాతృ భృత్యాదులు) విశ్వేదేవతా సంబంధులు కదా! యజమానుఁ డీ విశ్వేదేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ దేవతలే ఇతనికొఱకు భ్రాతృ భృత్యాది సజాతుల నిత్తురు. అతఁడు గ్రామస్వామి తప్పక అగును. వంధ్యయైన గోవేది కలదో, ఈ రసము ఛందస్సులకు సంబంధించినది. భ్రాతృ భృత్యాదులు రసమువంటివారు. ఛందస్సులయొక్క రసము చేతనే యజమానుఁడు రసరూపులగు భ్రాతృ భృత్యాదులను పొందును. భాతృభృత్యాదులకు బహుత్వము చేతను, దేవతా సామ్యము చేతను వైశ్వదేవత్వమును, స్వామ్యుపకారిత్వముచే రస సాదృశ్యమును చెప్పబడినవి.

8. అర్థము: (నాల్గవ పశువు విధింపఁబడుచున్నది.)
బ్రహ్మవర్చసకామః=బ్రహ్మవర్చసమును కోరువాఁడు, బార్హస్పత్యమ్=బృహస్పతిదేవతాకమైన, ఉక్షవశమ్=వ్యర్థవీర్యమైన వృషభమును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. (యజమానుఁడు) బృహస్పతిమ్ ఏవ=బృహస్పతినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉపధావతి=సేవించును. సః ఏవ=ఆ బృహస్పతియే, అస్మిన్=ఈ యజమానునియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దధాతి=ఉంచును, (యజమానుఁడు,) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: బ్రహ్మవర్చసకాముఁడు బృహస్పతి దేవతాకమైన వ్యర్థవీర్యమైన వృషభమును ఆలంభనము చేయవలయును. అతఁడు బృహస్పతిని స్వోచితమైన భాగముచే సేవించును. బృహస్పతియే అతనియందు బ్రహ్మవర్చసము నుంచును. అతఁడు బ్రహ్మవర్చసము కలవాడు తప్పక అగును.

9. అర్థము: (వశత్వ విశేషణము ప్రశంసింపఁబడుచున్నది.)
ఉక్షా ఇతి యత్=ఉక్ష మనునది ఏది కలదో, ఏషః=ఇది, వశం వై చరతి=ఆవులతో కూడ అరణ్యమున తిరిగి తిరిగి వానివెనుకనే గృహమునకు వచ్చును. బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసము, వశః ఇవ ఖలు=వశము వంటిది కదా! వశేన ఏవ=వశముచేతనే, వశం బ్రహ్మవర్చసమ్=వశరూపమైన బ్రహ్మవర్చసమును, (యజమానుఁడు), అవరున్ద్ధే=పొందును.

తాత్పర్యము: ఉక్ష మనునది ఏది కలదో, ఇది ఆవులతో కూడ అరణ్యమున తిరిగి తిరిగి వానివెనుకనే గృహమునకు వచ్చుచున్నది. అందుచేతనే ఇది గోవశమని చెప్పఁబడినది. బ్రహ్మవర్చసము ఇంద్రియ నియమనోపేత మగుటచే వశము వంటిది (ఎద్దువంటిది) అగుచున్నది. ఈ వశముచేతనే యజమానుఁడు వశరూపమైన (ఇంద్రియ నియమన రూపమైన) బ్రహ్మవర్చసమును పొందును. బ్రహ్మవర్చసము కూడ ఇంద్రియ నియమనోపేత మగుటచే వశమువలె స్వాధీన పదార్థ మగుచున్నది.

10. అర్థము: (ఐదవ పశువు విధింపఁబడుచున్నది.)
అభిచరన్=శత్రువుల సంహరింప నెంచువాఁడు, రౌద్రీమ్=రుద్రదేవతాకమైన, రోహిణీమ్=ఎఱ్ఱని పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును. (యజమానుఁడు,) రుద్రమ్ ఏవ=రుద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. (రుద్రుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, ఏనమ్=ఈ శత్రువును, ఆ వృశ్చతి=సమగ్రముగా ఖండించును. (శత్రువు,) తాజక్=వెంటనే, ఆర్తిమ్=మరణమును, ఆర్ఛతి=పొందును, రోహిణీ భవతి=రోహిణీ పశువు, ఆలంభనయోగ్య మగుచున్నది. ఏషా=ఇది, దేవతయా=దేవతచే, రౌద్రీ=రుద్ర సంబంధమైనది. సమృద్ధ్యై=ఇది (యజమానుని) ఫలసమృద్ధికొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: శత్రువును వధింపఁగోరువాఁడు రోహిణీ పశువు నాలంభనము చేయవలయును. రుద్రాధ్యాయమున "నీలగ్రీవో విలోహితః" అని రుద్రునికి చెప్పఁబడిన విశేషణముచే లోహితత్వము, (ఎఱ్ఱఁదనము) ప్రసిద్ధము. యజమానుఁడు, రుద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. రుద్రుఁ డతనికొఱకు శత్రువును తప్పక ఖండించును. శత్రువు వెంటనే మరణము పొందును. పశువు రోహిణీ యగుచున్నది. ఇది దేవతచే రుద్ర సంబంధమైనది. ఇది యజమానుని ఫలసమృద్ధికొఱ కగును.

11. అర్థము: (పూర్వమువలెనే అతిదేశ ప్రాప్తమును అపవదించుటకై విధింపఁబడుచున్నది.)
యూపః=యూప స్తంభము, స్ఫ్యః=దారుఖడ్గాకారము, భవతి=కావలెను, స్ఫ్యః=ఈ దారుఖడ్గము, వజ్రః వై=వజ్రమే. (యజమానుఁడు,) వజ్రమ్ ఏవ=వజ్రమునే, అస్మై=ఈ శత్రువుకొఱకు, ప్ర హరతి=విసరును. బర్హిః=బర్హిస్సు, శరమయమ్=తెల్లువికారమైనది, (ఇది) ఏనమ్=ఈ శత్రువును, శృణాతి ఏవ=తప్పక అణఁచి వేయును. ఇధ్మః=సమిధ, వై భీదకః=తాండ్రచెట్టునకు సంబంధించినది. (ఇది) ఏనమ్=ఈ శత్రువును, భినత్తి ఏవ=తప్పక భేదించును.

తాత్పర్యము: యూప స్తంభము దారుఖడ్గాకారము (స్ఫ్యము) కావలెను. ఈ స్ఫ్యము వజ్రమే. యజమానుఁడు వజ్రమునే శత్రువు మీఁదికి పంపును. బర్హిస్సు తెల్లుమయమైనది. ఇది శత్రువును అణఁచి తీరును. ఇధ్మము తాండ్రచెట్టునకు సంబంధించినది. ఇది శత్రువును ఖండించి తీరును.

సప్తమానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే అష్టమోఽనువాకః।

మూలము: [1]అసావాదిత్యో న వ్యరోచత తస్మై దేవాః ప్రాయశ్చిత్తి మైచ్ఛ న్తస్మా ఏతాగ్ం సౌరీగ్ం
శ్వేతాం వశా మా ఽలభన్త తయైవాస్మి న్రుచ మదధు [2]ర్యో బ్రహ్మవర్చసకామ స్స్యాత్తస్మా
ఏతాగ్ం సౌరీగ్ం శ్వేతాం వశా మా లభేతాముమేవా ఽఽదిత్యగ్ం స్వేన భాగధేయేనోప ధావతి
స ఏవాస్మి న్బ్రహ్మవర్చసం దధాతి బ్రహ్మవర్చస్యేవ భవతి [3]బైల్వో యూపో భవత్యసౌ
(౧)వా ఆదిత్యో యతో ఽజాయత తతో బిల్వ ఉదతిష్ఠత్సయోన్యేవ బ్రహ్మవర్చస మవ రున్ధే
[4]బ్రాహ్మణస్పత్యాం బభ్రుకర్ణీ మా లభేతాభిచర [5]న్వారుణం దశకపాలం పురస్తా న్నిర్వపే
ద్వరుణేనైవ భ్రాతృవ్యం గ్రాహయిత్వా బ్రహ్మణా స్తృణుతే [6]బభ్రుకర్ణీ భవత్యేతద్వై
బ్రహ్మణో రూపగ్ం సమృద్ధ్యై [7]స్ఫ్యో యూపో భవతి వజ్రో వై స్ఫ్యో వజ్రమేవాస్మై ప్ర
హరతి శరమయం బర్హిశ్శృణాతి (౨)ఏవైనం వైభీదక ఇధ్మో భినత్త్యేవైనం [8]వైష్ణవం
వామన మా లభేత యం యజ్ఞో నోపనమే ద్విష్ణుర్వై యజ్ఞో విష్ణుమేవ స్వేన భాగధేయేనోప
ధావతి స ఏవాస్మై యజ్ఞం ప్ర యచ్ఛత్యుపైనం యజ్ఞో నమతి వామనో భవతి వైష్ణవో
హ్యేష దేవతయా సమృద్ధ్యై [9]త్వాష్ట్రం వడబ మా లభేత పశుకామ స్త్వష్టా వై పశూనాం
మిథునానామ్ (౩)ప్రజనయితా త్వష్టార మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై
పశూన్మిథునా న్ప్ర జనయతి [10]ప్రజా హి వా ఏతస్మి న్పశవః ప్రవిష్టా అథైష పుమా న్త్స
న్వడబ స్సాక్షాదేవ ప్రజాం పశూనవ రున్ధే[11]మైత్రగ్ం శ్వేత మా లభేత సంగ్రామే సంయత్తే

సమయకామో మిత్రమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం మిత్రేణ సం నయతి (४)

[12]విశాలో భవతి వ్యవసాయయత్యేవైనం [12]ప్రాజాపత్యం కృష్ణ మా లభేత వృష్టికామః ప్రజాపతి

ర్వై వృష్ట్యా ఈశే ప్రజాపతి మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై వర్జన్యం

వర్షయతి [14]కృష్ణో భవత్యేతద్వై వృష్ట్యై రూపగ్ం రూపేణైవ వృష్టి మవ రున్ధే [15]శబలో

భవతి విద్యుత మేవాస్మై జనయిత్వా వర్షయత్య [16]వాశృఙ్గో భవతి వృష్టి మేవాస్మై ని

యచ్ఛతి ॥ ౨ ॥ (అసౌ శృఙాతి మిథునానాం నయతి యచ్ఛతి)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే ఒష్టమోఽనువాకః।

## వేదార్థదీపిక

బ్రహ్మ తేజము ప్రజను వర్షమును నట్లె
అన్నమును గ్రామ బ్రహ్మ తేజోభిచార
ముల నభిలషించువారికి తెలుపఁబడియె
పశువు లేడవ దౌ అనువాకమందు.

అవతారిక : ఈ పశువులను సప్తమానువాకమున విధించి అష్టమమందు మఱల బ్రహ్మవర్చస కామాదులకు పశ్వంతరములను విధింపఁ దలఁచి మొదట నొకానొక పశువు విధానమునకు ప్రస్తుతించుచున్నది.

1. అర్థము: అసౌ ఆదిత్యః=ఈ సూర్యుఁడు, న వ్యరోచత=ప్రకాశింపలేదు. తస్మై=అందుకొఱకు, దేవాః=దేవతలు, ప్రాయశ్చిత్తిమ్=పరిహారమును, ఐచ్ఛన్=కోరిరి. తస్మై=ఆ సూర్యునికొఱకు, ఏతామ్=ఈ, సౌరీమ్=సూర్యదేవతాకమైనట్టిదియు, శ్వేతామ్=తెల్లనిదియు అగు, వశామ్=గొడ్డుటావును, ఆ లభన్త=ఆలంభన మొనర్చిరి. తయా ఏవ=దానిచేతనే, అస్మిన్=ఈ సూర్యునియందు, రుచమ్=కాంతిని, అదధుః=స్థాపించిరి.

తాత్పర్యము: ఈ సూర్యుఁడు ప్రకాశింపలేదు. అందుకై (అతనికి ప్రకాశము కల్పించుటకై) దేవతలు పరిహారమును కోరిరి. (ఆదిత్య విషయమున కల్పయుగాది భేదము ననుసరించి పెక్కు ప్రాయశ్చిత్తములు వ్యవస్థాపింపఁ దగియున్నవి.) దేవతలు సూర్యునికొఱకు సూర్యదేవతాకమును తెల్లనిదియు అగు ఈ గొడ్డుటావును ఆలంభన మొనరించిరి. దానిచేతనే అతనియందు కాంతిని స్థాపించిరి.

2. అర్థము: యః=ఎవఁడు, బ్రహ్మవర్చసకామః=బ్రహ్మవర్చసము కోరువాఁడు, స్యాత్=అగునో, (అతఁడు) తస్మై=ఆ సూర్యుని కొఱకు, ఏతామ్=ఈ, సౌరీమ్=సూర్యదేవతాకమైన, శ్వేతామ్=తెల్లని, వశామ్=గొడ్డుటావును, ఆ

లభేత=ఆలంభనము చేయవలయును. (అతఁడు) అముమ్ ఏవ ఆదిత్యమ్=ఈ సూర్యునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ సూర్యుఁడే, అస్మిన్=ఈ యజమానుని యందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దధాతి=స్థాపించును. (అతఁడు) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు బ్రహ్మవర్చసమును కోరునో అతఁడు సూర్యునికొఱకు సూర్యదేవతాకమును తెల్లనిదియు అయిన గొడ్డుటావును ఆలంభనము చేయవలయును. అతఁడు ఈ సూర్యునే స్వోచితమైన భాగముచే సేవించును. సూర్యుఁడే అతనియందు బ్రహ్మవర్చసమును స్థాపించును. అతఁడు బ్రహ్మవర్చసము కలవాఁడు తప్పక అగును.

3. అర్థము: (చంద్రకళను అవపదించుటకు విధింపఁబడుచున్నది.)
యూపః=యూపస్తంభము, బైల్వః=బిల్వసంబంధమైనది, (ఖాదిరము కాదు) భవతి=కావలయుమ. అసౌ వై ఆదిత్యః=ఈ సూర్యుఁడు, యతః=ఎచ్చటనుండి, అజాయత=పుట్టెనో, తతః=అచటినుండియే, బిల్వః=మారేడు, ఉదతిష్ఠత్=పుట్టెను. (అందుచే) సూర్య బిల్వములు రెండును, సయోనీ ఏవ=ఒక యోనినుండి పుట్టిన వగుచున్నవి. యజమానుఁడు, బ్రహ్మవర్చసమ్=సయోని యగు బ్రహ్మవర్చసమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: యూపస్తంభము మారేడు చెట్టునకు సంబంధించినది కావలయును. ఈ సూర్యుఁ డెచ్చటనుండి పుట్టెనో అచ్చట నుండియే బిల్వమును పుట్టెను. అందుచే బిల్వమును సూర్యుఁడును సమానయోని కలవారగుచున్నారు. అందువలన యజమానుఁడు సమానయోని యగు బ్రహ్మవర్చసమును తప్పక పొందును. శ్రీసూక్తమునందు బిల్వముయొక్క ఉత్పత్తి చెప్పఁబడినది. "ఆదిత్యవర్ణే తపసోఽధిజాతో వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః" అని. (సూర్యవర్ణముగల ఓ లక్ష్మీ! మొదట పుట్టిన సూర్యుని సంతాపరూపమైన ప్రకాశము తరువాత నీకు ప్రియమైన బిల్వవృక్షము పుట్టినది అని దీని యర్థము) అందుచే సూర్యదేవతాకమైన వశకు మారేడు యూపము కల్గుచుండఁగా సూర్య బిల్వములకు సహోదరత్వ మగుచున్నది. వానితో బ్రహ్మవర్చసము కూడ సయోని యగుచున్నది. తన తండ్రి మొదలైనవారికి ఏ వేదశాఖయందు అధ్యయనానుష్ఠానాది ప్రవృత్తి కలుగునో అచ్చటనే తనకు కూడ ప్రవృత్తి కల్గుటచే బ్రహ్మవర్చసమునకు సయోనిత్వము చెప్పఁబడినది.

4. అర్థము: (శత్రువధ చేయఁగోరువానికి పశువు విధించఁబడుచున్నది.)
అభిచరన్=శత్రువధచేయఁగోరువాఁడు బ్రాహ్మణస్పత్యమ్=బ్రహ్మణస్పతి దేవతాకమును, బభ్రుకర్ణీమ్=పింగళవర్ణము కల చెవులతో కూడినదియు అగు పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలయును.

తాత్పర్యము: శత్రువధ చేయఁగోరువాఁడు బ్రహ్మణస్పతి దేవతాకమును పింగళవర్ణము కల చెవులతో కూడినదియు అగు పశువును ఆలంభనము చేయవలయును.

5. అర్థము: (ఆ పశువునకు ప్రాచ్యాంగమైన పురోడాశము విధింపఁబడుచున్నది.)
వారుణమ్=వరుణ దేవతాకమైన, దశకపాలమ్=పది కపాలములయందు సంస్కృతమైన పురోడాశమును, పురస్తాత్=ముందుగా, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును.-(వేల్చవలయును), వరుణేన ఏవ=వరుణునిచేతనే, భ్రాతృవ్యమ్=శత్రువును, గ్రాహయిత్వా=గ్రహించునట్లు చేసి, బ్రహ్మణా=బ్రహ్మణస్పతి దేవతాకమైన కర్మచే, స్పృణుతే=హింసించును.

తాత్పర్యము: శత్రువధ నాచరింపఁగోరువాఁడు వరుణ దేవతాకమైన దశకపాల పురోడాశమును ముందుగా వేల్చవలయును. దీనిని అనుష్ఠించుటచే శత్రువునకు ముందు జలోదర రోగమును కలిగించి తరువాత బ్రహ్మణస్పతి దేవతాకమైన కర్మచే హింసించును.

6. అర్థము: (చతుర్ముఖుఁడైన బ్రహ్మ బంగారురంగు కలవాఁడగుటచే పింగళవర్ణ కర్ణము గల పశువునకు బ్రహ్మరూపత్వము నుద్దేశించి పశువిశేషణము ప్రశంసింపఁబడుచున్నది.)

బభ్రుకర్ణీ=పశువు పింగళవర్ణము కల కర్ణముతో కూడినది, భవతి=కావలెను. ఏతత్=ఇది (=పింగళవర్ణము) బ్రహ్మణః=చతుర్ముఖబ్రహ్మయొక్క, రూపం వై=రూపము గదా! సమృద్ధ్యై=(ఇది యజమానునియొక్క) ఫలసమృద్ధి కొఱకు (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: పశువు పచ్చనిరంగు గల చెవులతో కూడినది కావలయును. ఇది బ్రహ్మయొక్క రూపము. ఇది యజమానుని ఫలసమృద్ధికొఱ కగును.

7. అర్థము: (పూర్వమువలెనే అతిదేశ ప్రాప్తమైన యూపమును బాధించుటకై విధింపఁబడుచున్నది.) యూపః=యూప స్తంభము, స్ఫ్యః=దారుఖడ్గాకారము, భవతి=కావలెను. స్ఫ్యః వజ్రః వై=(ఈ) స్ఫ్యము వజ్రమే. (యజమానుఁడు) అస్మై=ఈ శత్రువుకొఱకు వజ్రమేవ=వజ్రమునే, ప్రహరతి=ప్రహరించును. బర్హిః శరమయమ్=బర్హిస్సు తెల్లుమయ మైనది. (ఇది) ఏనమ్=ఈ శత్రువును, శృణాతి ఏవ=తప్పక హింసించును. ఇధ్మః=సమిధ (అమూహము), వైభీదకః=తాండ్రచెట్టునకు సంబంధించినది. (ఇది) ఏనమ్=ఈ శత్రువును, భినత్తి ఏవ=భేదించితీరును.

8. అర్థము: (అగ్నిష్టోమాది మహాయజ్ఞకామునకు పశువు విధించఁబడుచున్నది.) యమ్=ఎవనిని, యజ్ఞః=యజ్ఞము, న ఉప నమేత్=పొందదో, (అతఁడు,) వైష్ణవమ్=విష్ణుదేవతాకమైన, వామనమ్=పొట్టి పశువును; ఆ లభేత=ఆలంభనము చేయవలయును. విష్ణుః వై=విషువే, యజ్ఞః=యజ్ఞము. (యజమానుఁడు) విష్ణుమ్ ఏవ=విష్ణువునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ విష్ణువే, అస్మై=ఈ యజమానునికొఱకు, యజ్ఞమ్=యజ్ఞమును, ప్రయచ్ఛతి=సమకూర్చును. యజ్ఞః=యజ్ఞము, ఏనమ్=ఇతనిని, ఉప నమతి=పొందును. (పశువు) వామనః భవతి=పొట్టిది కావలయును. ఏషః=ఇది, దేవతయా=దేవతచే, వైష్ణవః=విష్ణు సంబంధమైనది. సమృద్ధ్యై=ఇది యజమానుని) ఫలసమృద్ధికొఱకు అగును.

తాత్పర్యము: ఎవనిని యజ్ఞము పొందదో, అతఁడు విష్ణుదేవతాకమైన వామన పశువు నాలంభనము చేయవలయును. విష్ణువే యజ్ఞము. యజమానుఁడు విష్ణువునే. స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే యజమానునికి యజ్ఞమును సమకూర్చును. యజమానుఁడు యజ్ఞమును పొందును. పశువు పొట్టిది కావలయును. ఇది దేవతచే విష్ణు సంబంధమైనది. ఇది యజమానుని ఫలసమృద్ధి కొఱకు అగును. రాజసూయమునందు విష్ణు దేవతాకమైన త్రికపాలము పురోడాశముగను, వామనమైన పశువు దక్షిణగను చెప్పఁబడి యుండుటచే వామన పశువునకు విష్ణుదేవత్యత్వము కలిగినది.

9. అర్థము: పశుకామః=పశువులను కోరువాఁడు, త్వాష్ట్రమ్=త్వష్టృదేవతాకమైన, వడబమ్=గుఱ్ఱమును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (ఒక్కొక్కప్పుడు పురుషునకు కూడ స్తనవృద్ధి కలుగుటచే మీసము గడ్డము రాకముందు ఆఁడుదేమో అను భ్రాంతి ఎట్లు కలుగునో, అట్లే గుఱ్ఱములయందును ఒకానొక అవయవ సన్నివేశ విశేషముచే మగ గుఱ్ఱమునందే ఇతరాశ్వములకు అది ఆఁడుగుఱ్ఱ మను భ్రాంతి కలుగుటయు, అందుచేతనే అవి ఆ అశ్వముపై నప్పుడప్పుడు ఎక్కుటయు సంభవించును. ఇట్టి గుఱ్ఱము వడబము. ఇది త్వష్టకు ప్రియమైనది.) త్వష్టా వై=త్వష్టయే, పశూనామ్=పశువులయొక్క, మిథునానామ్=జంటలకు (ను) ప్రజనయితా=పుట్టించువాఁడు. (యజమానుఁడు) త్వష్టారమేవ=త్వష్టనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగధేయముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ త్వష్టయే, అస్మై=ఈ యజమానునికొఱకు, మిథునాన్ పశూన్=ఆఁడు మగ పశువులను, ప్ర జనయతి=పుట్టించును.

తాత్పర్యము: పశువులను కోరువాఁడు త్వష్టృ దేవతాకమైన వడబమను గుఱ్ఱమును ఆలంభనము చేయవలయును. త్వష్టయే పశువులయొక్క జంటలను (ఆఁడు మగ పశువులను) పుట్టించును. యజమానుఁడు త్వష్టనే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ త్వష్టయే అతని కొఱకు పశు మిథునములను పుట్టించును.

10\. అర్థము: (పశువిశేషణము ప్రశంసింపఁబడుచున్నది.)
ఏతస్మిన్=ఈవడబ పశువునందు (స్త్రీత్వ లక్షణ ముండుటచే,) ప్రజాః=ప్రజలు, పశవః=పశువులు, ప్రతిష్ఠాః హి వై=ప్రవేశించినవా రగుచున్నారు కదా! (దానియందు సంతానమును పుట్టించుటకు మగ గుఱ్ఱమును చేర్చుటకు ప్రజలకు ప్రవృత్తి అనియు, ఆఁడు గుఱ్ఱమును భ్రాంతిచే దానిపై నెక్కుట ఇతరాశ్వములకు ప్రవృత్తి అనియు భావము.) అథ=అంత, ఏషః=ఈ వడబము, పుమాన్ సన్=సహజముగ పురుషుఁ డగుచు, వడబః=స్త్రీనామధారియైన వడబ మగుచున్నది. సాక్షాత్ ఏవ=(యజమానుఁడు) వెంటనే, ప్రజాం పశూన్=ప్రజను పశువులను, అవరుద్ధే=పొందును.

తాత్పర్యము: పశువునందు ఒకానొక స్త్రీ లక్షణ దర్శనముచే స్త్రీయని భావించి ప్రజలును పశువులును ప్రవేశింతురు. అనఁగా సంతానోత్పత్తికొఱకు ప్రౌఢమైన అశ్వమును తెచ్చి దానిపై నెక్కించుటకు ప్రజలు ప్రవర్తింతురనియు స్త్రీయను భ్రాంతిచే పశువులు దానిపై నెక్కుటకై ప్రవర్తించుననియు భావము. ఈ పశువు సహజముగ పురుషమైనను స్త్రీనామధారియైన వడబ మగును. అట్టిదానిని ఆలంభించుటచేత యజమానుఁడు వెంటనే ప్రజను పశువులను పొందును.

11\. అర్థము: (పరసేనయందు ఇట్టి శూరతముని చంపెదను అని ప్రభువు ముందు ప్రతిజ్ఞ చేయువానికి పశువు విధింపఁబడుచున్నది. లేక సంధికామునికి పశువు విధింపఁబడుచున్నది.)
సంగ్రామే=యుద్ధము, సంయత్తే సతి=సిద్ధము కాఁగా, సమయకామః=సంధిని కోరువాఁడు, మైత్రమ్=మిత్ర దేవ దేవతాకమును, శ్వేతమ్=తెల్లనిదియు నగు పశువును, ఆలభేత=ఆలంభనము చేయవలెను. (అతఁడు,) మిత్రమ్ ఏవ=మిత్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ మిత్రదేవుఁడే, ఏనమ్=ఈ యజమానుని, (ప్రతిజ్ఞ చేసినవానిని) మిత్రేణ=కార్యసాధకుఁడైన సహాయకునితో, సన్నయతి=కూర్చును.

తాత్పర్యము: సంగ్రామము ఆరంభము కాఁగా పరసేనయందు ఇట్టి శూరుని సంహరించెదనని ప్రతిజ్ఞ చేయువాఁడు, సంధిని కోరువాఁడును మిత్రదేవ దేవతాకమైన తెల్లని పశువు నాలంభనము చేయువలయును. అతఁడు మిత్రదేవునే స్వోచితమైన భాగధేయముతో సేవించును. ఆ దేవుఁడే అతనిని కార్యసాధకుఁడైన మిత్రునితో కూర్చును.

12\. అర్థము: (యజమానునితో యూపము సమ్మితమని ప్రకృతియం దేది చెప్పఁబడినదో, దానిని అపవదించుటకై పరిమాణాధిక్యము చెప్పఁబడుచున్నది.) విశాలః భవతి=(ఈ యిష్టియందు యూపము) విశాలము కావలెను. (అది) ఏనమ్=ఈ ప్రతిజ్ఞ చేయువానిని, (సంధికాముని) వ్యవసాయయతి ఏవ=ధైర్యము నుత్పాదించి స్వకార్యమునందు నిశ్చయము కలవాని నొనరించును. (సంధికాముని సంధిఘటకత్వముచే శత్రురాజు మిత్రుఁడే అనునట్టి నిశ్చయము కలవాని నొనరించును. తాత్పర్యము స్పష్టము).

13\. అర్థము: వృషికామః=వర్షమును కోరువాఁడు, ప్రాజాపత్యమ్=ప్రజాపతి దేవతాకమైన, కృష్ణమ్=నల్లని పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. ప్రజాపతిః వై=ప్రజాపతి, వృష్ట్యై=వృష్టికొఱకు, ఈశే=సమర్థుఁ డగుచున్నాఁడు. (యజమానుఁడు) ప్రజాపతిమేవ=ప్రజాపతినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉపధావతి=సేవించును. సః ఏవ=ఆ ప్రజాపతియే, అస్మై=ఈ యజమానుని కొఱకు, పర్జన్యమ్=మేఘుని, వర్షయతి=వర్షించునట్లు చేయును.

తాత్పర్యము: వర్షమును కోరువాఁడు ప్రజాపతి దేవతాకమైన నల్లని పశువును ఆలంభనము చేయవలెను. ప్రజాపతి సర్వస్రష్టయగుటచే వృషిని కూడ సృష్టించుటకు సమర్థుఁడగుచున్నాఁడు. యజమానుఁడు ప్రజాపతినే స్వోచితమైన భాగధేయముచే సేవించును. అతఁడే యజమానునికొఱకు మేఘుని వర్షింపఁ జేయును.

14\. అర్థము: (సూర్యుఁడు వనముచే నావరింపఁబడినప్పుడు తీవ్ర వృష్టి వేళయందలి అంధకారాభాస సాదృశ్యము కలుగును. దాని నుద్దేశించి పశువిశేషము ప్రశంసింపఁబడుచున్నది.)

(పశుః) కృష్ణః, భవతి=పశువు నల్లనిది కావలయును. ఏతద్ వై=ఇదే, వృష్ట్యై=వర్షముయొక్క, రూపమ్=రూపము. రూపేణ ఏవ=రూపముచేతనే, వృష్టిమ్=వర్షమును, అవరున్ధే=యజమానుఁడు పొందును. (వృష్ట్యై=షష్ఠ్యర్థమున చతుర్థి)

తాత్పర్యము: పశువు నల్లనిది కావలయును. ఇదే వర్షముయొక్క రూపము. రూపముచేతనే యజమానుఁడు వర్షమును పొందును.

15. అర్థము: (శరీరమంతటను నల్లఁదనమున్నను ఉదరమున క్రింది ప్రదేశములందు తెల్లఁదనపు మిశ్రణము విధింపఁబడుచున్నది.)
శబలః భవతి=మిశ్రవర్ణము కలది అగును. అస్మై=ఈ యజమానునికొఱకు, విద్యుతమ్ ఏవ=మెఱపునే, జనయిత్వా=పుట్టించి, వర్షయతి=వర్షింపఁజేయును.

తాత్పర్యము: పశువు మిశ్రవర్ణము కలది కావలెను. అది యజమానునికొఱకు మెఱపును పుట్టించి వర్షింపఁజేయును. తెల్లఁదనము మాలిన్యవిరోధి యగుటచే విద్యుత్సామ్యము చెప్పఁబడినది.

16. అర్థము: (కర్ణ సమీపమునందే వంగిన కొమ్ములు కలిగియుండుట విధింపఁబడుచున్నది.)
పశుః అవాశృంగః=పశువు ముఖముపైపు వంగిన కొమ్ములు కలది, భవతి=కావలయును. అస్మై=ఈ యజమానుని కొఱకు, (ఆ పశువు,) వృష్టిమ్ ఏవ=వర్షమునే, ని యచ్ఛతి=నియమించును.

తాత్పర్యము: పశువు ముఖముపైపు వంగిన కొమ్ములు కలది కావలయును. అది యజమానునికొఱకు వర్షమునే నియమించును (సమకూర్చును). పశువుయొక్క అధోముఖత్వముచే వృష్టిధారాసమత్వము గ్రహింపవలయును.

ఇది అష్టమానువాకము

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]వరుణగ్ం సుషువాణ మన్నాద్యం నోపానమత్స ఏతాం వారుణీం కృష్ణాం వశా మపశ్యత్తాగ్ం స్వాయై దేవతాయా ఆఽలభత తతో వై తమన్నాద్య ముపానమ [2]ద్యమల మన్నాద్యాయ సన్త మన్నాద్యం నోపనమేత్స ఏతాం వారుణీం కృష్ణాం వశా మా లభేత వరుణమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా అన్నం ప్ర యచ్ఛత్యన్నాదః (౧)ఏవ భవతి కృష్ణా భవతి వారుణీతిహ్యేషా దేవతయా సమృద్ధ్యై [3]మైత్రగ్ం శ్వేతమా లభేత వారుణం కృష్ణ మపాం చౌషధీనాం చ సంధావన్నకామో మైత్రీ ర్వా ఓషధయో వారుణీ రాపోఽపాం చ ఖలు వా ఓషధీనాం చ రస ముప జీవామో మిత్రావరుణావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మా అన్నం ప్ర యచ్ఛతోఽన్నాద ఏవ భవతి (౨)[4]అపాం చౌషధీనాం చ సంధావా లభత ఉభ యస్యావరుద్ధ్యై [5]విశాఖో యూపో భవతి ద్వే హ్యేతే దేవతే సమృద్ధ్యై [6]మైత్రగ్ం శ్వేత మా లభేత వారుణం కృష్ణం జ్యోగామయావీ యన్మైత్రో భవతి మిత్రేణైవాస్మై వరుణగ్ం శమ యతి యద్వారుణ స్సాక్షాదేవైనం వరుణపాశా న్ముఞ్చత్యుత యదీతాసు ర్భవతి జీవత్యేవ [7]దేవా వై పుష్టిం నావిన్దన్ (౩)వాం మిథునే ఽపశ్య న్తస్యాం న సమరాధయన్తా వశ్వినా వబ్రూతా మావయో ర్వా ఏషా మైతస్యాం వదధ్వ మితి సా ఽశ్వినో రేవాభవ [8]ద్యః పుష్టి కామ స్స్యాత్స ఏతా మాశ్వినీం యమీం వశామా లభేతాశ్వినావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మి న్పుష్టిం ధత్తః పుష్యతి ప్రజయా పశుభిః ॥ ౯ ॥

(అన్నాదో ఽన్నాద ఏవ భవత్యవిన్ద న్పఞ్చచత్వారిగ్ంశ చ్చ) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే నవమోఽనువాకః ।

## వేదార్థదీపిక

యజ్ఞప్రాప్తిని, బ్రహ్మతేజోఽభిచార
ములను, నారీతిగనె పశువుల, సమయము,
వర్షమును కోరువారికి పశులు తెల్పఁ
బడియె నష్టమమౌ అనువాకమందు.

**అవతారిక:** (ఇంక నీ నవమానువాకమం దన్నాద్యకామాదులకు పశువులను విధింపఁగోరుచు మొదట నొకానొక పశువును విధించుటకు ప్రస్తుతించుచున్నది.)

1. **అర్థము:** సుషువాణమ్=సోమాభిషవము నొనరించుచున్న (సోమరసమును పిండుచున్న,) వరుణమ్=వరుణుని, అన్నాద్యమ్=భోగార్హమైన అన్నము, న ఉపానమత్=పొందలేదు. సః=అతఁడు, ఏతామ్=ఈ, వారుణీమ్=వరుణ దేవతాకమైన, కృష్ణామ్=నల్లని, వశామ్=గొడ్డుటావును, అపశ్యత్=చూచెను. తామ్=ఆ అవును, స్వాయై దేవతాయై=స్వకీయమైన దేవతకొఱకు, ఆ లభత=ఆలంభనము చేసెను. తతః వై=తరువాతనే, తమ్=ఆ వరుణుని, అన్నాద్యమ్=భోగార్హమైన అన్నము, ఉపానమత్=పొందెను.

**తాత్పర్యము:** సోమాభిషవము నొనరించుచున్న వరుణుని భోగార్హమైన మృష్టాన్నము పొంద దయ్యెను. అతఁడు వరుణ దేవతాకమును నల్లనిదియునైన వంధ్యగోవును చూచెను. ఆ గోవు నాతఁడు స్వకీయమైన దేవతకొఱ కాలంభనము చేసెను. అంత నా వరుణు నన్నాద్యము పొందెను.

2. **అర్థము:** అన్నాద్యాయ=తినుటకు యోగ్యమైన శాల్యన్న పాయసాది భోజ్యము కొఱకు, అలం సన్తమ్=సమర్థుఁడై యుంటున్న, యమ్=ఎవనిని, అన్నాద్యమ్=ఉత్తమభోజ్యము, న ఉపనమేత్=పొందదో, సః=అతఁడు, (ధనికుఁడు;) ఏతామ్=ఈ, వారుణీమ్=వరుణ దేవతాకమైన, కృష్ణామ్=నల్లని, వశామ్=గొడ్డుటావును, ఆలభేత=ఆలంభనము చేయవలయును. (అతఁడు,) వరుణమ్ ఏవ=వరుణునే, స్వేన భాగధేయేన=స్వోచిత మైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ వరుణుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛతి=ఇచ్చును. (అతఁడు) అన్నాదః=అన్నము తినువాఁడు, భవతి ఏవ= తప్పక అగును. కృష్ణా భవతి=పశువు నల్లనిది కావలెను. ఏషా=ఇది, దేవతయా=దేవతచే, వారుణీ=వరుణ దేవతా సంబంధమైనది. సమృద్ధ్యై (భవతి)=(అది యజమానుని) ఫలసమృద్ధికొఱకు (అగును.)

**తాత్పర్యము:** ధనికుఁడైన ఏ పురుషుఁడు తినుటకు యోగ్యమైన శాల్యన్న పాయసాది భోజ్యముకొఱకు సమర్థుఁడయ్యును సంవిధానము చేయు మనుష్యాదులు లేకపోవుటచే దానిని పొందఁడో, అతఁడు వరుణదేవతాకమును నల్లని దియు నగు వంధ్యపశువు నాలంభనము చేయవలెను. (వరుణుఁడు పర్జన్యునిద్వారా ప్రకాశమును కప్పి నల్లఁదనమును కల్పించును. అందుచేతనే ఈ పశువర్ణమునకు వరుణ దేవత్యత్వము చెప్పబడినది.) అతఁడు వరుణునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ వరుణుఁడే అతనికి అన్నమును సమకూర్చును. అతఁడు అన్నము తినువాఁడు తప్పక అగును. పశువు నల్లనిది కావలెను. ఇది దేవతచే వరుణునకు సంబంధించినది. అది యజమానుని ఫలసమృద్ధికొఱ కగును.

3. అర్థము: అన్నకామః=అన్నమును కోరువాఁడు, అపామ్=జలములయొక్కయు, ఓషధీనాం చ=ఓషధులయొక్కయు, సంధౌ=మధ్యమందు, (సూత్రకారుఁడు సంధి శబ్దమును కాలపరముగను దేశపరముగను రెండు విధములుగా వ్యాఖ్యానించెను. జలౌషధులసంధి యనఁగా వర్షాకాలమునందు కాని శరత్ప్రతిపత్తునందు కాని యని భావము. ప్రావృట్ శరదృతువుల మధ్య మనఁగా నదీ క్షేత్రముల మధ్యమని అర్థము.) మైత్రమ్=మిత్ర దేవతాకమైన, శ్వేతమ్=తెల్లని పశువును, వారుణమ్=వరుణదేవతాకమైన, కృష్ణమ్=నల్లని పశువును. ఆలభేత= ఆలంభనము చేయవలెను. ఓషధయః=ఓషధులు, మైత్రీః వై=మిత్రదేవతాకములు కదా! ఆపః=జలములు, వారుణీః=వరుణదేవతాకములు. (మనము) అపాం చ=జలముల యొక్కయు, ఓషధీనాం చ=ఓషధుల యొక్కయు, రసమ్=రసమును, ఉప జీవామః=ఆశ్రయించి జీవించుచున్నాము. (రసముపై నాధారపడి జీవించుచున్నాము.) (యజమానుఁడు) మిత్రావరుణౌ ఏవ=మిత్రావరుణులనే, స్వేన భాగధేయేన=స్వోచిత మైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మై=ఇతనికొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛతః=ఇత్తురు, (అతఁడు), అన్నాదః=అన్నము తినువాఁడు (భవతి=అగుచున్నాఁడు.)

తాత్పర్యము: అన్నమును కోరువాఁడు జలములయొక్కయు ఓషధులయొక్కయు మధ్యమందు (వర్షాశరత్తుల సంధి యందు, అనఁగా నదీ క్షేత్రముల నడుమ) మిత్రదేవతాకమైన తెల్లని పశువును, వరుణ దేవతాకమైన నల్లని పశువును ఆలంభనము చేయవలెను. ఓషధులు మిత్రదేవతాకములు. (మిత్రుఁడోషధుల కుపకారకుఁ డగుటచే వానికి మిత్రసంబంధిత్వము చెప్పఁబడినది.) జలములు వరుణ దేవతాకములు. మనము జలౌషధుల రసముపై నాధారపడి జీవించుచున్నాము. (సంధిప్రయోగ ముభయ రసోపజీవనముచే ప్రశస్తము.) యజమానుఁడు మిత్రావరుణులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికొఱ కన్నము నొసంగుదురు. అతఁ డన్నము తినువాఁ డగుచున్నాఁడు.

4. అర్థము: (దీని నుద్దేశించియే సంధి ప్రశంసింపఁబడుచున్నది.) ఉభయస్య=రెండిటియొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, అపాం చ=జలములయొక్కయు, ఓషధీనాం చ=ఓషధులయొక్కయు, సంధౌ=సంధియందు, (నడుమ,) ఆ లభేత=ఆలంభనము చేయవలెను.

తాత్పర్యము: జలౌషధుల రెండింటి రసమును పొందుటకు జలములయొక్కయు ఓషధులయొక్కయు మధ్యమున ఆలంభ నము చేయవలెను.

5. అర్థము: (యూపమునకు శాఖాద్వయము విధింపఁబడుచున్నది.)
యూపః=యూప స్తంభము, విశాఖః=వివిధ శాఖలు కలది, (దీనిని సూత్రకారుఁ డిట్లు వివరించుచున్నాఁడు. రశన కూర్ధ్వమున నున్నది విశాఖము. లేక పైని రెండు శాఖలుండును. (పంగలు)అది యెనిమిదంచులు కలదియు దారుకఠినయముతో కూడినదియునై యుండవలెను.) భవతి=కావలెను. ద్వే హి ఏతే దేవతే=ఈ యిరువురు దేవతలును, సమృద్ధ్యై(భవతః)=యజమానుని ఫలసమృద్ధికొఱ కగుదురు.

తాత్పర్యము: యూప స్తంభము పంగలు కలది కావలెను. ఈ యిరువురు దేవతలును యజమానుని ఫలసమృద్ధికొఱ కగుదురు.

6. అర్థము: (దీర్ఘరోగికి ద్విపశుకమైన కర్మ విధింపఁబడుచున్నది.)
జ్యోక్ ఆమయావీ=దీర్ఘ రోగము కలవాఁడు, మైత్రమ్=మిత్రదేవ దేవతాకమును, శ్వేతమ్=తెల్లనిదియునగు పశువును, వారుణమ్=వరుణ దేవతాకమైన, కృష్ణమ్=నల్లని పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (పశువు); యత్=ఎందువలన, మైత్రః=మిత్రదేవతాకమైనది, భవతి=అగుచున్నదో, (తత్=అందువలన,) అస్మై=ఈ యజమానునికొఱకు, మిత్రేణ ఏవ=మిత్రునిచేతనే, వరుణమ్=వరుణుని, శమయతి=శాంతింపఁ జేయును. యత్=ఎందువలన, వారుణః=వరుణ దేవతాకమైనదో, (తత్=అందుచే,) వరుణః=వరుణుఁడు, సాక్షాత్=స్వయముగనే, వరుణపాశాత్=వరుణపాశమునుండి, ఏనమ్=ఈ యజమానుని, ముఞ్చతి=విడి పించును. ఉత=మఱియు, ఇతాసుః భవతి యది=(యజమానుఁడు) గతప్రాణుఁడైనను, జీవతి ఏవ= తప్పక జీవించును.

తాత్పర్యము: దీర్ఘరోగము కలవాఁడు మిత్రదేవ దేవతాకమైన తెల్లని పశువును, వరుణ దేవతాకమైన నల్లని పశువును ఆలంభనము చేయవలెను. పశువు మిత్రదేవతాక మగుటవలన మిత్రునిచేతనే యజమానునికొఱకు వరుణుని శాంతింపఁజేయును. మిత్రుఁడు క్రూరుఁడైన వరుణుని శాంతింపఁజేయునని భావము. పశువు వరుణ దేవతాక మగుటవలన వరుణుఁడు స్వయముగనే వరుణ పాశమునుండి విడిపించును. మఱియు యజమానుఁడు గతప్రాణుఁడైనను తప్పక జీవించును.

7. అర్థము: దేవాః=దేవతలు, పుష్టిమ్=ప్రజా పశు సమృద్ధిని, న అవిన్దన్ వై=పొందరైరఁట! (తే=వారు,) తామ్=ఆ పుష్టిని, మిథునే=మనుష్యమిథునమందును, (వానియందు కలుగునని) అపశ్యన్=ఉపాయము కనుఁగొనిరి. తస్యామ్=ఆ పుష్టియందు, న సమరాధయన్=లెస్సగా పొందుటకు శక్తులు కాకపోయిరి. అశ్వినౌ=అశ్వినీదేవతలు, ఏషా=ఈ పుష్టి, ఆవయోః వై=మాది కదా! ఏతస్యామ్=దీనివిషయమై, మా వదధ్వమ్=పలుకకుఁడు, ఇతి=అని, అబ్రూతామ్=పల్కిరి. సా=ఆ పుష్టి, అశ్వినోః ఏవ=అశ్వినీదేవతలదే, అభవత్=అయ్యెను.

తాత్పర్యము: దేవతలు ప్రజా పశు సమృద్ధిని పొందరైరి. వారది మనుష్య పశు మిథునమందు కలుగునని ఉపాయము కనుఁగొనిరి. కాని దానిని లెస్సగా పొందుటకు శక్తులు కాకపోయిరి. అప్పు డశ్వినీదేవతలు "ఈ పుష్టి మాకు సంబంధించినది. అందుచే దీనివిషయమున మేము లేకుండ సంభాషణమే చేయవలదని" పల్కిరి. అందుచే ఆ పుష్టి అశ్వినుల కధీన మయ్యెను.

8. అర్థము: యః=ఎవఁడు, పుష్టికామః=ప్రజా పశు సమృద్ధిని కోరువాఁడు; స్యాత్=అగునో; సః=ఆతఁడు, ఏతామ్=ఈ ఆశ్వినీమ్=అశ్వినీదేవతాకమైన, యమీమ్=కవలుగా పుట్టినవానిలో స్త్రీయైన, వశామ్=గొడ్డుటావును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. (ఒక గర్భమునందు కలసి పుట్టినవారు. కవలలు. యమౌ వానిలో స్త్రీయైనది యమి.) (సః=అతఁడు) అశ్వినౌ ఏవ=అశ్వినీ దేవతలనే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. తౌ ఏవ=ఆ అశ్వినీ దేవతలే, అస్మిన్=ఈ యజమానునియందు, పుష్టిమ్=పుష్టిని, ధత్తః=కలిగింతురు. అతఁడు, ప్రజయా=ప్రజతోడను, పశుభిః=పశువులతోడను, పుష్యతి=అభివృద్ధి నొందును.

తాత్పర్యము: ఎవఁడు ప్రజా పశు సమృద్ధి రూపమైన పుష్టిని కోరువాఁ డగునో అతఁడు అశ్వినీ దేవతాకమును, కవలలలో స్త్రీ యైనదియునగు (యమిని) వంధ్య పశువు నాలంభనము చేయవలయును. అతఁ డశ్వినీ దేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. అశ్వినీ దేవతలే అతనియందు పుష్టిని కలిగింతురు. అతఁడు ప్రజల తోడను పశువులతోడను వృద్ధి నొందును. (పుష్టిని పొందును.)

నవమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]ఆశ్వినం ధూమ్రమలలామ మా లభేత యో దుర్బ్రాహ్మణ స్సోమం పిపాసే దశ్వినౌ వై దేవానా మసోమపావాస్తాం తౌ పశ్చా సోమపీథం ప్రాఽఽప్నుతా మశ్వినా వేతస్య దేవతా యో దుర్బ్రాహ్మణ స్సోమం పిపాసత్యశ్వినావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై సోమపీథం ప్ర యచ్ఛత ఉపైనగ్ం సోమపీథో నమతి యద్ధూమ్రో భవతి ధూమ్రిమాణ మేవాస్మాదప హన్తి లలామః (౧)భవతి ముఖత ఏవాస్మి న్తేజో దధాతి [2]వాయవ్యం గోమృగ మా లభేత యమజఘ్నివాగ్ం సమభిశగ్ంసేయు రపూతా వా ఏతం వాగృచ్ఛతి యమజఘ్నివాగ్ంస మభి శగ్ంసన్తి నైష గ్రామ్యః పశు ర్నాఽఽరణ్యో యద్గోమృగో నైవైష గ్రామే నారణ్యే యమజఘ్నివాగ్ంస మభిశగ్ంసన్తి వాయుర్వై దేవానాం పవిత్రం వాయు మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవ (౨)ఏనం పవయతి [3]పరాచీ వా ఏతస్మై వ్యుచ్ఛన్తీ వ్యుచ్ఛతి తమః పాప్మానం ప్ర విశతి యస్యాఽఽశ్వినే శస్యమానే సూర్యో నావిర్భవతి సౌర్యం బహురూప మా లభేతాముమేవాదిత్యగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మాత్తమః పాప్మాన మప హన్తి ప్రతీచ్యస్మై వ్యుచ్ఛన్తీ వ్యుచ్ఛత్యప తమః పాప్మానగ్ం హతే -॥౩॥ (లలామ స్స ఏవ షట్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠకే దశమోఽనువాకః॥

## వేదార్థదీపిక

అన్నమాత్రము నన్నాద్య మఖిలషించు
వారికిని దీర్ఘరోగ సంబాధితునకు
పుష్టికామునికిని పశువులు వచింపఁ
బడినవి నవమమగు ననువాకమందు.

**అవతారిక:** ఇంక దశమానువాకమున నైమిత్తికములైన పశువులను విధింపవలసియున్నది. అందు దుర్బ్రాహ్మణునికి సోమపానేచ్ఛను నిమిత్తీకరించి పశువు విధింపఁబడినది.

1. **అర్థము:** (ఎవనికి మూఁడు పురుషాంతరములు వేదమును వేదియు విచ్ఛిన్నము అగునో అతఁడు దుర్బ్రాహ్మణుఁడు. వృషలీపతియు దుర్బ్రాహ్మణుఁడే.)
యః=ఏ, దుర్బ్రాహ్మణః=దుర్బ్రాహ్మణుఁడు, సోమమ్=సోమరసమును, పిపాసేత్=త్రాగ నభిలషించునో, (అతఁడు) ఆశ్వినమ్=అశ్వినీ దేవతాకమైన, ధూమ్ర లలామమ్=లలాటమందు తెల్లని మచ్చ కలిగి మిగిలిన శరీర మంతయు ధూమ్ర (మలినశ్వేత) వర్ణము గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. దేవానామ్=దేవతలలో, అశ్వినౌ వై=అశ్వినీదేవతలే, అసోమపౌ=సోమపానము చేయనివారై, ఆస్తామ్=ఉండిరి. తౌ=వారు, పశ్చా=తరువాత, సోమపీథమ్=సోమపానమును, ప్రాప్నుతామ్=పొందిరి. ఏతస్య=పైని చెప్పఁబడిన సోమపానేచ్ఛ గల దుర్బ్రాహ్మణునకు, అశ్వినౌ=అశ్వినులు, దేవతా=దేవతలు. యః=ఏ, దుర్బ్రాహ్మణుఁడు, సోమమ్=సోమరసమును, పిపాసతి=త్రావ నిచ్ఛించునో, (అతఁడు) అశ్వినౌ+ఏవ స్వేన భాగధేయేన ఉపధావతి=అశ్వినీ దేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. తౌ ఏవ=వారే, అస్మై=ఇతని కొఱకు, సోమపీథమ్=సోమపానమును, ప్ర యచ్ఛతః=ఇత్తురు, ఏనమ్=ఇతనిని, సోమపీథః=సోమపానము, ఉపనమతి=పొందును. యత్=ఎందువలన, (పశుః=పశువు,) ధూమ్రః=ధూమ్రవర్ణము కలది, భవతి=అగునో, (తత్=అందువలన, సః=అది) అస్మాత్=ఈ దుర్బ్రాహ్మణునినుండి, ధూమ్రిమాణమ్ ఏవ=దౌర్బ్రాహ్మణ్య లక్షణమైన మాలిన్యమునే, అవ హన్తి=పోఁగొట్టును. లలామః భవతి ఇతి యత్=ముఖమున శ్వేత చిహ్నము కల్గినదగుటచే, అస్మిన్=ఇతనియందు, ముఖతః ఏవ=ముఖ్యమైన, తేజః=బ్రహ్మవర్చసలక్షణమైన తేజస్సును, ధత్తే=పోషించును.

**తాత్పర్యము:** ఎవఁడు బ్రాహ్మణుఁడయ్యు మూఁడు తరములనుండి సోమపాన మొనరింపని కారణమున పూర్వోక్తమైన పునరుత్సృష్ట పశువున కధికారి కాఁడో, అతఁడు సోమపానమునందు శ్రద్ధ కలిగి అభిలాష వహించుచో దుర్బ్రాహ్మణుఁడయ్యు నధికారి కావింపఁబడుచున్నాఁడు. ఏ బ్రాహ్మణుఁడు సోమపానము చేయ నభిలషించునో, అతఁడు అశ్వినీ దేవతాకమును, ముఖమున తెల్లని మచ్చ కలిగి మిగిలిన శరీరమందంతట ధూమ్రవర్ణము కలదియు నగు పశువు నాలంభనము చేయవలెను. దేవతలలో అశ్వినీదేవతలు సోమపానము లేని వారయిరి. పిమ్మట ఒకప్పుడు అశ్వినీదేవతలు ఛిన్నమైన యజ్ఞశిరస్సును సంధానము చేయుటచే దేవతలు సంతుష్టులై ఆ అశ్వినీ దేవతలకు సోమరసము నిండిన పాత్రము నొసంగిరి. ఈ యర్థము "తౌ బహిష్పవమానేన పవయిత్వా తాభ్యా మేత మాశ్విన మగృహ్ణన్" అనుచోట స్పష్టమైనది. వారు తరువాత సోమపానమును పొందిరి. ఈ దుర్బ్రాహ్మణునికి అశ్వినులు దేవతలు. ఏ దుర్బ్రాహ్మణుఁడు సోమరసమును త్రాగ నభిలషించునో అతఁడు అశ్వినీదేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికొఱకు సోమపానము నొసంగుదురు. అత సోమపానము పొందును. పశువు ధూమ్రవర్ణము కలది అగుట యేది కలదో అది దౌర్బ్రాహ్మణ్య లక్షణమైన మాలిన్యమును పోఁగొట్టును. అది లలాటమున తెల్లని మచ్చతో కూడియుండుట యేది కలదో అది యజమానునియందు ముఖ్యమైన బ్రహ్మవర్చస లక్షణమును పోషించును.

2\. అర్థము: (మిథ్యాపవాదమును నిమిత్తీకరించి ఒకానొక పశువు విధింపఁబడుచున్నది.)
అజఘ్నివాంసమ్=బ్రాహ్మణుని చంపని వానినైనను, యమ్=ఏ పురుషుని, (జనులు) సమభి శంసేయుః=చంపెనని అపవదింతురో (అతనియందు మిథ్యాపవాదము మోపుదురో, అతఁడు,) వాయవ్యమ్=వాయుదేవతాకమైన, గోమృగమ్=(గోవులతోఁ గూడ అరణ్యమునకు మేయుటకు వెళ్ళిన వృషభమువలన వేఱొక మృగికి పుట్టిన పశువైన) గోమృగమును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అజఘ్నివాంసమ్=హత్యచేయనట్టి, యమ్=ఏ పురుషుని, (జనులు) సమభి శంసన్తి=చంపెనని మిథ్యాపవాదము కల్పించి సాధింతురో, ఏతమ్=ఇట్టివానిని, అపూతా వాక్=నిందారూపమైన అపవిత్రమైన వాక్కు, ఋచ్ఛతి=పొందును. యత్=ఎందువలన, ఏషః గోమృగః=ఈ గోమృగము, గ్రామ్యః పశుః=గ్రామమందు సంచరించు పశువు, న=కాదో; ఆరణ్యః పశుః=అరణ్యమునకు సంబంధించిన పశువు, న=కాదో, అజఘ్నివాంసమ్=హత్యచేయనట్టి, యమ్=ఏ పురుషుని, (జనులు,) అభిశంసన్తి=చంపెనని వాదింతురో, ఏషః=ఇట్టి అభిశస్తుఁడు, గ్రామే=గ్రామమునందు, న=నివసించువాఁడు కాఁడు. అరణ్యే=వానప్రస్థాదులవలె అరణ్యమునందు, న=నివసించువాఁడు కాఁడు. వాయుః వై=వాయువే, దేవానామ్=దేవతలలో (పవిత్రమైనది. యజమానుఁడు,) పవిత్రమ్ ఏవ వాయుమ్=పవిత్రమైన వాయువునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగధేయముచే, ఉపధావతి=సేవించును. సః ఏవ=ఆ వాయువే, ఏనమ్=ఇతనిని, పవయతి=పవిత్రీకరించును.

తాత్పర్యము: (ఒకానొక పురుషుఁడు బ్రాహ్మణుని చంపియుండక పోయినను, జనులు శంకించి చంపెనని వానిని నిందింతురో, అట్టివానికొఱకు ఈ పశువు విధింపఁబడినది.) అట్టివాఁడు వాయుదేవతాకమైన గోమృగమును ఆలంభనము చేయవలెను. అట్టివానికి బ్రహ్మహత్యా ప్రయుక్తమైన నరకము లేకపోయినను, శంకితులైన జనులచే నిందారూపమైన అపవిత్రమైన వాక్కు కలుగుచునే ఉన్నది. అట్టి నిందను నిమిత్తీకరించియే, గోమృగము విధింపఁబడుచున్నది. ఈ గోమృగము మృగియందు పుట్టిన దగుటచే గ్రామ్యము కాదు. వృషభమువలన పుట్టిన దగుటచే అరణ్య సంబంధి కాదు. అట్లే మిథ్యాపవాదమును పొందిన వానికిని బంధువులతో వ్యవహారము లేకపోవుటవలన గ్రామవాసము లేదు. అతఁడు గ్రామవాసి యగుటవలన వానప్రస్థాదులవలె అరణ్యమునకు సంబంధించినవాఁడు కాఁడు. దేవతలలో వాయువునకు పవిత్రత్వము చెప్పఁబడినది. అది ద్రవ్యశుద్ధి హేతువగుటయే అందుకు కారణము. యాజ్ఞవల్క్యుఁడు "వీథులందలి బురదనీళ్లు అంత్యజులచేతను, కుక్కలచేతను కాకులచేతను స్పృశింపబడినవియై వాయువుచేతను సూర్యునిచేతను శుద్ధిని పొందుచున్నవి. కాల్చిన ఇటుకలతో ఖచితములగుటచే కూడ అవి శుద్ధిని పొందుచున్నవి" అని చెప్పియున్నాఁడు. అట్టి అభిశస్తుఁడు దేవతలలో పవిత్రుఁడైన వాయువునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ వాయువే అతనిని పవిత్రీకరించును. ఈ పశువు అనుష్ఠింపఁబడినప్పటికిని కొందఱు లౌకికులు నిందను మానకుండవచ్చును. వారు నిందించిన నిందింపవచ్చును. అతఁడు అభిజ్ఞులచే వ్యవహరింపఁదగినవాఁడే.

3\. అర్థము: (సోమయాగమధ్యమున అశ్వినీదేవతలను స్తుతించుకాలమున సూర్యుని అనావిర్భావమును నిమిత్తీకరించి ఒకానొక పశువు విధింపఁబడుచున్నది. "అగ్నిర్హోతా గృహపతిః స రాజా" ఇత్యాదికమైన సహస్ర సంఖ్యాకములైన ఋక్కులతో కూడిన స్తుతిమాత్రము అశ్వినులకు సంబంధించినది. (ఆశ్వినము) అతిరాత్ర యాగమునందు రాత్రి పర్యాయ నామకములైన మంత్రములు పఠింపఁబడుచుండఁగా ఉషఃకాలమునకు ముందే దానినారంభింపవలయును. ఆ మంత్రము స్తుతింపఁబడుచుండఁగా సూర్యుఁ డుదయించి మేఘాద్యావరణము లేకుండ ఎప్పు డావిర్భవించునో అప్పుడు ఈ పశువు అపేక్షితము కాదు. ఏ యజమానునికి సూర్యుఁడ ట్లావిర్భవింపఁడో, అతనికి రాత్రి తెల్లవాఱుచున్నను ప్రభాతము లెస్సగా పొందఁబడదు. అది గాక పరాఙ్ముఖమై అతనియందు అపరక్తమైనదగుచు ప్రభాతమును పొందును. అప్పు డీ యజమానుఁడు ప్రకాశ విరుద్ధమైన చీఁకటిని, స్వర్గ విరుద్ధమైన పాపమును ప్రవేశించును. అట్టివానికి ఈ పశువు విధింపఁబడుచున్నది.)

యస్య=ఎవనికి, ఆశ్వినే=అశ్వినులకు సంబంధించిన మంత్రము, శస్యమానే=[illegible] సూర్యః=సూర్యుఁడు, న ఆవిర్భవతి=ఆవిర్భవింపఁడో, ఏతస్మై=ఇతనికొఱకు, (రాత్రిః=[illegible]

తెల్లవాఱుచున్నను, పరాచీ వై=పరాఙ్ముఖియై, అనఁగా అతనియందపరక్తయై, వ్యుచ్ఛతి=ప్రభాతమును పొందును. అతఁడు, తమః పాప్మానమ్=స్వర్గవిరోధియు ప్రకాశవిరుద్ధమునైన తమోరూపమైన పాపమును, ప్ర విశతి=పొందుచున్నాఁడు. తాదృశః=అట్టి యజమానుఁడు, సౌర్యమ్=సూర్యదేవతాకమైన, బహురూపమ్=పలువర్ణములు గల పశువును, ఆ లభేత=ఆలంభనము చేయవలెను. అతఁడు, అముమ్ ఏవ ఆదిత్యమ్=ఈ సూర్యునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. అతఁడే, అస్మాత్=ఈ యజమానునినుండి, తమః పాప్మానమ్=చీఁకటిని పాపమును, అవ హన్తి=పోఁగొట్టును. (రాత్రి), అస్మై=ఇతనికొఱకు, ప్రతీచీ=అనురక్తమై, వ్యుచ్ఛన్తీ=తెల్లవాఱుచు, వ్యుచ్ఛతి=ప్రభాతమును పొందును. (అది), తమః=చీఁకటిని, పాప్మానమ్=పాపమును, అపహతే=పోఁగొట్టును. ('తేన పశునా తమః పాప్మానం చ అపహన్తి' అని వ్యాఖ్యానము. దీనికి కొందఱు యజమానుఁడు 'ఆ పశువుచే పాపమును పోఁగొట్టుకొను' నని అర్థము చెప్పియున్నారు.

**తాత్పర్యము:** ఎవనికి అశ్వినీదేవతలకు సంబంధించిన అసంఖ్యాక ఋక్కులతో కూడిన మంత్రము స్తుతింపఁబడుచుండఁగా సూర్యుఁడు ఆవిర్భవింపఁడో అతనికొఱకు రాత్రి తెల్లవాఱినదైనను అపరక్తయై లెస్సగా ప్రభాతమును పొందదు. అట్టివాఁడు సూర్య దేవతాకమైన పలు రంగులు కలది అగు పశువును ఆలంభనము చేయవలెను. అతఁడు సూర్యునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ సూర్యుఁడే అతనినుండి చీఁకటిని పాపమును పోఁగొట్టును. రాత్రి అతనికొఱకు తెల్లవాఱుచు లెస్సగా ప్రభాతమును పొందును. చీఁకటిని పాపమును పోఁగొట్టును.

పదవ అనువాకము సమాప్తము.

---

## అథ ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠక ఏకాదశో౽నువాకః।

మూలము: [1]ఇన్ద్రం వో విశ్వతస్పరీన్ద్రం నరో మరుతో యద్ధవో దివో యా వ శ్శర్మ। [2]భరేష్విన్ద్రగ్ం సుహవగ్ం హవామహే ఽగ్ంహోముచగ్ం సుకృతం దైవ్యం జనమ్। అగ్నిం మిత్రం వరుణగ్ం సాతయే భగం ద్యావాపృథివీ మరుత స్స్వస్తయే। [3]మమత్తు నః పరిజ్మా వసర్హా మమత్తు వాతో అపాం వృషణ్వాన్। శిశీత మిన్ద్రాపర్వతా యువం న స్తన్నో విశ్వే వరివ స్యన్తు దేవాః। [4]ప్రియా వో నామ (౧)హువే తురాణామ్। ఆ యత్తృపన్మరుతో వావశానాః। [5]శ్రియసే కం భానుభి స్సం మిమిక్షిరే తే రశ్మిభి స్త ఋక్వభి స్సుఖాదయః। తే వాశీమన్త ఇష్మిణో అభీరవో విద్రే ప్రియస్య మారుతస్య ధామ్నః। [6]అగ్నిః ప్రథమో వసుభి ర్నో అవ్యాత్సోమో రుద్రేభి రభి రక్షతు త్మనా। ఇన్ద్రో మరుద్భి ర్ఋతుధా కృణో త్వాదిత్యైర్నో వరుణ స్సగ్ంశిశాతు। [7]సం నో దేవో వసుభి రగ్ని స్సమ్ (౨)సోమ స్తనూభీ రుద్రియాభిః। సమిన్ద్రో మరుద్భి ర్యజ్ఞియై స్సమాదిత్యైర్నో వరుణో అజిజ్ఞిపత్। [8]యథా౽౽దిత్యా వసుభి స్సం బభూవు ర్మరుద్భీ రుద్రా స్సమజానతాభి। ఏవా త్రిణామ న్నహృణీయమానా విశ్వే దేవా స్సమనసో భవన్తు। [9]కుత్రా చిద్యస్య సమృతౌ రణ్వా నరో నృషదనే। అర్హ న్తశ్చిద్య మిన్ధతే సం జనయ న్తి జన్తవః। [10]సం యదిషో వనామహే సగ్ం హవ్యా మానుషాణామ్। ఉత ద్యుమ్నస్య శవసః (౩)ఋతస్య రశ్మిమా దదే [11]యజ్ఞో దేవానాం ప్రత్యేతి సుమ్న మాదిత్యాసో భవతా మృడయన్తః। ఆవో ఽర్వాచీ సుమతి ర్వవృత్యా దగ్ంహోశ్చిద్యా వరి

వోవిత్తరాఽసత్। [12]శుచి రప స్సూయవసా అదబ్ధ ఉపక్షేతి వృద్ధవయాః సువీరః। నకిష్టం

ఘ్నన్త్యన్తితో న దూరాద్య ఆదిత్యానాం భవతి ప్రణీతౌ। [13]ధారయన్త ఆదిత్యాసో జగత్స్థా

దేవా విశ్వస్య భువనస్య గోపాః। దీర్ఘాధియో రక్షమాణా (౪)అసుర్య మృతావాన శ్చయ

మానా ఋణాని। [14]తిస్రో భూమీ ర్ధారయన్త్రీగ్ంరుత ద్యూన్త్రీణి వ్రతా విదథే అన్తరేషామ్।

ఋతేనాఽఽదిత్యా మహి వో మహిత్వం తదర్యమన్వరుణ మిత్ర చారు। [15]త్యాన్ను క్షత్త్రి

యాగ్ం అవ ఆదిత్యా న్యాచిషామహే। సుమృడీకాగ్ం అభిష్టయే [16]న దక్షిణా వి చికితే న

సవ్యా న ప్రాచీన మాదిత్యా నోత పశ్చా। పాక్యా చిద్వసవో ధీర్యా చిత్ (౫)యుష్మానీతో

అభయం జ్యోతిరశ్యామ్। [17]ఆదిత్యానా మవసా నూతనేన సక్షీమహి శర్మణా శంతమేన।

అనాగాస్త్వే అదితిత్వే తురాస ఇమం యజ్ఞం దధతు శ్రోషమాణాః। [18]ఇమం మే వరుణ

శ్రుధీ హవ మద్యా చ మృడయ। త్వామవస్యురాచకే। తత్త్వా యామి బ్రహ్మణా వన్దమాన

స్తదా శాస్తే యజమానో హవిర్భిః। [19]అహేడమానో వరుణేహ బోధ్యురుశగ్ంస మా న ఆయుః

ప్రమోషీః ॥౬॥ (నామాగ్ని స్సగ్ం శవసో రక్షమాణా ధీర్యా చిదీకాన్నపఞ్చాశ చ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమప్రపాఠక ఏకాదశోఽనువాకః।

వాయవ్యం ప్రజాపతిస్తా వరుణం దేవాసురా ఏష్వసా వాదిత్యో దశర్షభా మిన్ద్రో బలస్య బార్హ

స్పత్యం వషట్కారోఽసౌ సౌరీం వరుణ మాశ్విన మిన్ద్రం వో నర ఏకాదశ ॥౧౧॥

వాయవ్య మాగ్నేయీయాం కృష్ణగ్రీవీ మసా వాదిత్యో వా అహోరాత్రాణి వషట్కారః ప్రజనయితా హువే తురాణాం పశ్చాష్టిః ॥ ౬౨ ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ప్రథమః ప్రపాఠకః ।

## వేదార్థదీపిక

పదవ అనువాకమందు దుర్బ్రాహ్మణత్వ,
మనృత మపవాద, మంబురుహాప్తు నుదయ
వర్జనము, ననువాని పాపములు తొలఁగఁ
జేయునవి పశుయాగముల్ చెప్పఁబడియె.

**అవతారిక :** పై పది అనువాకములందును కామ్య పశుయాగములు ముగింపఁబడినవి. ఇంక నీ పదునొకండవ అనువాకమున కామ్యేష్టికి సంబంధించిన యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడుచున్నవి. ఈ ఏకాదశానువాకమునందలి మొదటి మూఁడు పంచాశత్తుల లోని యాజ్యా పురోనువాక్యలకు సంబంధించిన యిష్టులు ద్వితీయ కాండములోని ద్వితీయ ప్రపాఠకమునందలి ఏకాదశానువాకమున చెప్పఁబడినవి. మిగిలిన యాజ్యా పురోనువాక్యలకు సంబంధించిన ఇష్టులు ద్వితీయ కాండములోని తృతీయ ప్రపాఠక ప్రథమానువాకమున చెప్పఁబడినవి.

1. **అర్థము :** ఈ కామ్యేష్టికాండమునందు పూర్వోదాహృతములైన సోమారౌద్ర చరువుల తరువాత ద్విహవిష్కమైన యొకానొక యిష్టి చెప్పఁబడినది. పూర్వ (ప్రథమ) కాండమునందే చెప్పఁబడిన ఈ రెండు హవిస్సుల యాజ్యానువాక్యల ప్రతీకలు (=మొదటి పదములు) ఉదాహరింపఁబడుచున్నవి. "ఇన్ద్రం నో విశ్వతస్పరిన్ద్రం నరో మరుతః" అను ప్రథమ యుగ్మము షష్ఠ ప్రపాఠముయొక్క చివరి అనువాకమందును, "యద్దనో దివో యావః శర్మ" అను ద్వితీయ యుగ్మము పంచమ ప్రపాఠకముయొక్క అంత్యానువాకమునందును పఠితములు. వాని అర్థము నచ్చటనే చూడవలయును.

2. **అర్థము :** (గ్రామకామునకు విహితమైన ఇష్టియందు పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) భరేషు=హవిస్సులు సంపాదింపఁబడుచుండఁగా (హవిష్షు సంపాద్యమానేషు,) సుహవమ్=సుఖముగా పిల్చుటకు శక్యమైనవాఁడును, అంహోముచమ్=పాపమునుండి విడిపించువాఁడును, సుకృతమ్=హితమును చేయువాఁడును, దైవ్యమ్=స్వర్గమునందు పుట్టినవాఁడును, జనమ్=వృష్టిద్వారమున సస్యాదుల నుత్పాదించువాఁడును, అగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అగ్నిమ్=అగ్నిని, మిత్రమ్=మిత్రుని, వరుణమ్=వరుణుని, భగమ్=భగుని, ద్యావాపృథివీ=స్వర్గభూములను, మరుతః=మరుత్తులను, సాతయే=దేవతలకు హవిస్సు నిచ్చుటకును, స్వస్తయే=యజమానుని శ్రేయస్సుకొఱకును, హవామహే=ఆహ్వానించుచున్నాము.

**తాత్పర్యము :** హవిస్సులు సంపాదింపఁబడుచుండఁగా ఇంద్రుని అగ్న్యాది దేవతలను హవిస్సు నిచ్చుటకును, యజమానుని శ్రేయస్సుకొఱకును ఆహ్వానించుచున్నాము. ఇంద్రుఁడు సుఖముగా నాహ్వానింపఁదగినవాఁడు. పాపవిమోచనుఁడు. హితంకరుడు. స్వర్భవుఁడు. వృష్ట్యాది ద్వారమున సస్యాదుల నుత్పాదించువాఁడు. అగ్ని, మిత్రుఁడు, వరుణుఁడు, భగుఁడు, ద్యావాపృథ్వ్యులు, మరుత్తులు ఇతర దేవతలు. ఇచ్చట పూర్వార్ధ మింద్రవిషయమును, ఉత్తరార్ధ మితర బహుదేవతా విషయమును అగుటచే హవిర్ద్వయమునకును ఒక్కటే పురోనువాక్య.

○

3. అర్థము: (అచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) పరిజ్మా=సర్వతో భక్షకుఁడైన అగ్ని, నః=మమ్ము, మమత్తు=సంతోషపెట్టుఁ గాక. వసర్హా=దివసమును ముగింపఁజేయు (గడుపు) సూర్యుఁడు, మమత్తు=మమ్ము సంతోష పెట్టుఁ గాక. వాతః=వాయువు, మమత్తు=మమ్ము సంతోషపెట్టుఁ గాక. అపాం వృషణ్వాన్=నీటిని వర్షించు పర్జన్యదేవుఁడు, మమత్తు=మమ్ము సంతోషపెట్టుఁ గాక. హే ఇన్ద్రా పర్వతాః=ఓ ఇంద్ర పర్వతములారా! (పర్వత శబ్దముచే కైలాసాది పర్వతములందు వసించు దేవవిశేషము కాని హిమవంతుఁడు గాని చెప్పఁబడు చున్నారు. ఆశ్వమేధికములైన పశుయాగ విధులందు హిమవంతునకు హవిర్భాగ ముండుటచే నతనికి దేవ త్వము కలదని వినఁబడుచున్నది.) యువమ్=మీరిరువురు, నః=మాకు, శీశీతమ్=(పాపాధిక్యము కల మాకు పాపక్షయ రూపమైన) తనూకరణము చేయుదురు గాక! తత్=ఆ హవిఃప్రదానముచేత, విశ్వేదేవాః=సర్వ దేవతలును, నః=మమ్ము, వరివస్యన్తు=పరిచర్యాసమయమున దయతో చూతురు గాక.

4. అర్థము: (ఇచ్చట ద్విపదయైన పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) (హే మరుతః!=ఓ మరుత్తులారా!) తురాణామ్=హవిస్సును స్వీకరించుటకు త్వరపడుచున్న, వః=మీకు, ప్రియా నామ=ప్రియములైన నామములతో, (లుప్త తృతీయాబహువచనాన్తము ఛాన్దసము.) ఆహువే=పిల్చుచున్నాను. యత్=ఏ కారణముచే, (మీరు) తృపత్=తృప్తిని, వావశానాః=కోరుచున్నవారు, స్థ=అగుచున్నారో, (అందుచే పిల్చుచున్నాను.) తాత్పర్యము సులభము.

5. అర్థము: (చతుష్పదయైన యాజ్య కూడ నిచ్చటనే చెప్పఁబడుచున్నది.) ఆ మరుత్తులు పురోవాత రూపులగుచు, కమ్=సుఖమును, శ్రియసే=ప్రాణు లాశ్రయించుటకు, (పొందుటకు,) భానుభిః=ప్రకాశించు, రశ్మిభిః=సూర్యకిరణ ములతో కూడినవారై, సం మిమిక్షిరే=వర్షముతో భూమిని లెస్సగా తడుపుటకు కోరుచున్నారు. తే=ఆ మరు త్తులు, ఋక్వభిః=యాజ్యా పురోనువాక్యా రూపములైన ఋక్కులతో స్తుతింపఁబడినవారై, సుఖాదయః=శోభనమైన హవిస్సును భక్షించినవారు. అందుచే, తే మరుతః=ఆ మరుత్తులు, వాశీమన్తః=ఉత్సాహము వలన పుట్టిన ఘోషరూపమైన శబ్దము కలవారును; ఇష్మిణః=తమ గృహములను గూర్చి వెళ్ళుచున్న వారును, అభీరవః=స్వకార్యము నెఱవేరుటచే విఘ్నకారులైన అసురులనుండి భయము లేనివారును అయి, మారుతస్య=మరుత్తులకు సంబంధించిన, ప్రియస్య=ప్రియమైన, ధామ్నః=స్థానమును, విద్రే=పొందిన వారైరి. ("ధామ్నః"=ద్వితీయార్థే షష్ఠీ)

తాత్పర్యము: ఆ మరుత్తులు పురోవాత రూపులగుచు సుఖములు ప్రాణులు పొందుటకు ప్రకాశించు సూర్యకిరణములతో కూడిన వారై వర్షముతో భూమిని బాగుగా తడుపుటకు కోరుచున్నారు. వారు యాజ్యా పురోనువాక్యా రూపములైన ఋక్కులతో స్తుతింపఁబడినవారై శోభనమైన హవిస్సును భక్షించిరి. అందుచే ఉత్సాహ జనిత శబ్దము కల వారును, స్వగృహములను గూర్చి పోవుచున్నవారును, స్వకార్యము నెఱవేరుటచే విఘ్నకారులైన అసురు లనుండి భయము లేనివారును అయి మరుత్తులకు సంబంధించిన ప్రియమైన స్థానమును పొందిరి.

6. అర్థము: (ఇచ్చట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) ప్రథమః=ప్రథమ సంఘాధిపతియైన, వసుభిః=వసువులతో కూడిన, అగ్నిః=అగ్ని, నః=మమ్ము, అవ్యాత్=రక్షించుఁ గాక. రుద్రేభిః=రుద్రులతో కూడిన, సోమః=సోముఁడు, త్మనా=స్వయముగా (ప్రీతి పురస్సరముగా) (మమ్ము) అభి రక్షతు=రక్షించుఁ గాక. మరుద్భిః=మరుత్తులతో కూడిన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, మమ్ము, ఋతుధా=ఆ యా ఋతువుల కుచితములైన భోగము లను వహించువారినిగా, కృణోతు=చేయుఁగాక. ఆదిత్యైః=ఆదిత్యులతో కూడిన, వరుణః=వరుణుఁడు, నః=మమ్ము, సం శిశాతు=లెస్సగా ననుష్ఠింపఁబడిన వ్రతము కలవారిని చేయుఁగాక.

తాత్పర్యము: వసుసహితుఁడు ప్రథమ సంఘాధిపతియునైన అగ్ని మమ్ము రక్షించుఁగాక. రుద్రులతో కూడిన సోముఁడు స్వయముగా మమ్ము రక్షించుఁ గాక! మరుత్తులతో కూడిన ఇంద్రుఁడు మమ్ము తత్తదృతూచిత భోగాను భవము కలవారిని చేయుఁగాక. ఆదిత్యులతో కూడిన వరుణుఁడు మమ్ము లెస్సగా వ్రతము ననుష్ఠించినవారి నొనరించుఁగాక!

7. అర్థము: వసుభిః (సహితః)=వసువులతో కూడిన, అగ్నిః=అగ్నిదేవుఁడు, నః=మమ్ము, (మాకు) సమజిజ్ఞిపత్=లెస్సగా ననుష్ఠించుటను జ్ఞాపకము చేయుఁగాక. (తెలుపుఁగాక) రుద్రయాభిః=రుద్రసంబంధులైన, తనూభిః (సహితః) =తనువులతో కూడిన, సోమః=సోముఁడు, (మాకు సమ్యగనుష్ఠానమును తెలుపుఁగాక!) యజ్ఞియైః=యజ్ఞ యోగ్యులైన, మరుద్భిః (సహితః)=మరుత్తులతో కూడిన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, (మాకు సమ్యగనుష్ఠానమును తెలుపుఁగాక!) ఆదిత్యైః (సహితః)=ఆదిత్యులతో కూడిన, వరుణః=వరుణుఁడు, (మాకు సమ్యగనుష్ఠానమును తెల్పుఁగాక.)

తాత్పర్యము: వసుసహితుడైన అగ్నిదేవుఁడును, రుద్రసంబంధి తనువులతో కూడిన సోముఁడును, యజ్ఞయోగ్యులైన మరుత్తులతో కూడిన ఇంద్రుఁడును, ఆదిత్యులతో కూడిన వరుణుఁడును మాకు సమ్యగనుష్ఠానమును తెల్పుదురు గాక!

8. అర్థము: (ఇచ్చటనే మఱొక యాజ్య వికల్పముగా చెప్పఁబడుచున్నది.) యథా=ఏ ప్రకారముగా, ఆదిత్యాః=వరుణ సమీప వర్తులైన ఆదిత్యులు, వసుభిః=అగ్నిసమీప వర్తులైన వసువులతో, సం బభూవుః=సంగతులు (ప్రీతి యుక్తులు) ఐరో, మరుద్భిః=ఇంద్ర సమీప వర్తులైన మరుత్తులతో, రుద్రాః=సోమ సమీప వర్తులైన రుద్రులు, అభి సమజానత=జ్యేష్ఠత్వము పొందుట కనుమతింపఁబడిరో, హే త్రిణామన్!=ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్ని రూపములైనట్టి కాని, హవ్యవాహన కవ్యవాహన సహరక్షో రూపములైనట్టి కాని మూఁడు నామములు గల ఓ అగ్నీ!, ఏవా=ఈ ప్రకారముగానే (రుద్రాదులవలెనే,) విశ్వే దేవాః=రుద్రాది సమీప వర్తులైన ఇతర సర్వ దేవతలు కూడ, అహృణీయమానాః=శత్రువులచే అపహరింపఁబడని విభూతులు గలవారును, సమనసః= సమాన మనస్కులును, భవన్తు=అగుదురు గాక.

తాత్పర్యము: పూర్వోక్తములైన నాలుగు సంఘములందును వర్తించు దేవతలయందే విధముగా వరుణ సమీపవర్తులైన ఆదిత్యులు అగ్ని సమీపవర్తులైన వసువులతో కూడి ప్రీతియుక్తులైరో, ఏ విధముగా ఇంద్ర సమీపవర్తులైన మరుత్తులతో కూడ సోమసమీప వర్తులైన రుద్రులు జ్యేష్ఠత్వము పొందుట కంగీకరింపఁబడిరో, ఆ విధముగానే ఆహవనీయాదులు హవ్యవాహనాదులు అయిన మూఁడు నామములు గల ఓ అగ్నీ! రుద్రాదులవలెనే రుద్రాది సమీప వర్తులైన ఇతర దేవత లందఱును శత్రువులచే నపహరింపఁబడని విభూతులు కలవారును సమాన మనస్కులును అగుదురు గాక. ఇచ్చట నాలుగు హవిస్సులున్నను సహప్రదానముచే పురోనువాక్యకు భేదము లేదు. అట్లే యాజ్యకును భేదము లేదు. పూర్వము గ్రామకాముని విషయమున విధింపఁబడిన ఇంద్ర విశ్వదేవతాకములైన హవిస్సులకు సహప్రదానముచే పురోనువాక్యాది భేదము ఎట్లు లేదో అట్లే ఇచ్చటను లేదు.

9. అర్థము: (ఇచ్చటనే స్విష్టకృద్దేవతకు పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) యస్య=ఏ స్విష్టకృద్దేవునియొక్క సమృతౌ= సంగతి కలుగుచుండఁగా, నృషదనే=మనుష్యస్థానమందు, (గ్రామ గృహాదులందు) కుత్రాచిత్=ఎచ్చటనో యొకచోట, నరః=మనుష్యులు, రణ్వాః=రమించుచున్నవారై యుందురో, మఱియు, యమ్=ఏ స్విష్టకృద్దేవుని, అర్చన్తః చిత్=మంత్రవిశేషములతో పూజించుచునే, ఇన్ధతే=అతనియం దాహుతి చేయుటకొఱకు, పెక్కింధనములను ప్రజ్వలింపఁజేయుదురో,(అట్లు ప్రజ్వలింపఁజేసి) జన్తవః=యజమానులు, సం జనయన్తి= లెస్సగా ఫల ముత్పాదింపఁజేయుదురో, (తాదృశః స్విష్టకృద్దేవః=అట్టి స్విష్టకృద్దేవుఁడు, ప్రసీదతు= ప్రసన్నుఁడగుఁగాక.)

తాత్పర్యము: ఏస్విష్టకృద్దేవుని సమాగమము కలుగుచుండఁగా మనుష్యులు గ్రామగృహాదులం దెచ్చటనో యొకచోట రమించు చున్నవారై యుందురో, ఏ స్విష్టకృద్దేవుని మంత్రవిశేషములతో పూజించుచునే యజమానులు అతనియం దాహుతి చేయుటకు పెక్కింధనములను ప్రజ్వలింపఁజేసి లెస్సగా ఫలము నుత్పన్న మొనరింతురో, అట్టి స్విష్టకృద్దేవుఁడు ప్రసన్నుఁ డగుఁగాక.

10. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) యత్=ఏ కారణమువలన, ఇషః=కోరఁబడుచున్న అన్నములను, సం వనామహే=(స్విష్టకృద్దేవుని ప్రసాదమువలన) చక్కగా పొందుచున్నామో, మానుషాణామ్=యజమానులకు, హవ్యాః (ద్వితీయార్థే ప్రథమా)=హోమయోగ్యములైన ద్రవ్యములను, సం వనామహే=లెస్సగా

పొందుచున్నామో, ఊత=మఱియు, ద్యుమ్నస్య=ధనముయొక్కయు, శవసః=బలముయొక్కయు, ఋతస్య చ=యజ్ఞముయొక్కయు, రశ్మిమ్=కాంతివంతి ప్రకాశమును, (ఉత్కర్షను) ఆదదే=(బహువచనము చెప్పుకొనవలయును.) స్వీకరించుచున్నామో, (తత్ స్విష్టకృద్దేవం భజామః=ఆ కారణముచేతనే అనుగ్రహించుచున్న స్విష్టకృద్దేవుని భజించుచున్నాము.)

తాత్పర్యము: ఏ కారణమువలన కోరఁబడుచున్న అన్నములను స్విష్టకృద్దేవుని ప్రసాదమువలన చక్కగా పొందుచున్నామో, యజమానులకు హోమయోగ్యములైన ద్రవ్యములను లెస్సగా పొందుచున్నామో, మఱియు ధనముయొక్కయు, బలముయొక్కయు, యజ్ఞముయొక్కయు ప్రకాశమును (ఉత్కర్షను) స్వీకరించుచున్నామో, ఆ కారణముచేతనే అనుగ్రహించుచున్న స్విష్టకృద్దేవుని భజించుచున్నాము.

11. అర్థము: (ఇచ్చట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) అయం యజ్ఞః=ఈ యజ్ఞము, దేవానామ్=దేవతలయొక్క, సుమ్నం ప్రతి=సుఖమును గూర్చి, ఏతి=ప్రవర్తించును. హే ఆదిత్యాసః=ఓ ఆదిత్యులారా! (యూయం నః=మీరు మమ్ము); మృడయన్తః=సుఖపెట్టువారు, భవత=అగుఁడు. వః=మీయొక్క, సుమతిః=అనుగ్రహబుద్ధి, అర్వాచీ=నవీనులమైన మాయందు, (అర్వాచీనేషు అనుటకు బదులు అర్వాచీ అని ప్రయుక్తమైనది) ప్రవృత్తా సతీ=ప్రవర్తించుచున్నదై, ఆ వవృత్యాత్=మాటి మాటికి వచ్చుఁగాక. యా=ఏ సుమతి, అంహోః చిత్=మా పాపమునుండి కూడ, ఆ వర్తే=మరలుచున్నదో. (పాపమును పోఁగొట్టుచున్నదో,) సా=ఆ సుమతి, వరివోవిత్తరా=అధికముగా పరిచర్యను తెలిసికొన్నది, అసత్=అగుఁగాక.

తాత్పర్యము: ఈ యజ్ఞము దేవతల సుఖమును గూర్చి ప్రవర్తించుచున్నది. ఓ ఆదిత్యులారా! మీరు మమ్ము సుఖపెట్టువారు కండు. మీ అనుగ్రహబుద్ధి మాయందు ప్రవర్తించుచున్నదై పునః పున రావృత్త మగుఁగాక. ఏ మీ అనుగ్రహబుద్ధి మా పాపమును నశింపఁజేయుచున్నదో ఆ అనుగ్రహబుద్ధి అధికముగా పరిచర్యను గుర్తించునది అగుఁగాక.

12. అర్థము: సూయవసాః=శోభనమైన తృణముచే నుపలక్షితమైన అన్నాది భోగ్యము కలవాఁడును, అదబ్ధః=ఏ శత్రువులచేతను తిరస్కరింపఁబడనివాఁడును, వృద్ధ వయాః=దీర్ఘాయువు కలవాఁడును, సువీరః=ఉత్తములైన పుత్త్రభృత్యాదులు కలవాఁడును అగు, (అయమ్=ఈ యజమానుఁడు), శుచిః=శుచియై, అపః=అనుష్ఠీయమాన కర్మను, ఉపక్షేతి=సమీపమందు పొందుచున్నాఁడు. (ఈదృశః=ఈ దృశుఁడైన) యః=ఏ యజమానుఁడు, ఆదిత్యానామ్=సూర్యులయొక్క, ప్రణీతౌ=(ప్రణయన) కర్మయందు, భవతి=ప్రవర్తించునో, తమ్=అట్టి యజమానుని, (శత్రవః=శత్రువులు,). అన్తితః=సమీపమునుండి, నకిః ఘ్నన్తి=నశింప చేయఁజాలరు. దూరాత్-అపి=దూరమునుండి కూడ, న=నశింపఁజేయఁజాలరు. (నకిశ్శబ్దము నిషేధవాచకము.)

తాత్పర్యము: శోభనమైన తృణముచే నుపలక్షితమైన అన్నాది భోగ్యము కలవాఁడును, ఏ శత్రువులచేతను తిరస్కరింపఁబడనివాఁడును, చిరంజీవియు శోభనులైన పుత్త్రభృత్యాదులు కలవాఁడును అగు యజమానుఁడు శుచియగుచు అనుష్ఠీయమానమైన కర్మను సమీపమందు పొందును. ఇట్టి ఏ యజమానుడు ఆదిత్యుల ప్రణయన కర్మమందు ప్రవర్తించునో ఆ యజమానుని శత్రువులు సమీపమునుండి కాని దూరమునుండి కాని నశింపఁజేయఁజాలరు. (ఇది యాజ్య.)

13. అర్థము: (ఇచ్చట పురోనువాక్య చెప్పఁబడుచున్నది. ధారయన్తః=అవరుద్ధుఁడైన యజమానుని స్వరాష్ట్రమున స్థాపించువారును, జగత్ స్థాః=జగత్తు ననుగ్రహించుట కచ్చటచ్చట నుండు వారును, (జగత్తును నిల్పుచునుండువారును,) దేవాః=ప్రకాశించువారును, విశ్వగోపాః=భువనమును పాలించువారును, దీర్ఘ ధియః=జగత్తును నిల్పుటకు అధికమైన బుద్ధి కలవారును, అసుర్యమ్=అసువులు (ప్రాణములు) కలవాడుఅసురః=యజమానుఁడు. అతనికి హితమైన కర్మ=అసుర్యము. లేదా రాక్షసునివలె బాధించు రాజు అసుర్యుఁడు. అతని నివారణకొఱ కుపయుక్త మగు కర్మ అసురునివంటిది. అసురవత్ అసుర్యము.) అసుర్యమును, రక్షమాణాః=రక్షించువారును, ఋతావానః=స్వరాష్ట్రమున యజమానుని స్థాపింతు మను సత్యవాక్యము

కలవారును, ఋణాని=శత్రువునకు దారిద్ర్యము కలిగించుటచే అధికములైన ఋణములను, చయమానాః= సంపాదించు వారును అగు, ఆదిత్యానః=ఆదిత్యులు. (అస్మదభిమతం కుర్వన్తు=మా కభిమతమును చేయుదురు గాక.)

తాత్పర్యము: రాజ్యమునుండి తొలఁగింపఁబడిన యజమానుని స్వరాష్ట్రమున స్థాపించువారును, జగత్తు ననుగ్రహించుట కచ్చటచ్చట నుండు వారును, ప్రకాశించువారును, భువనమును పాలించువారును, జగత్తును నిల్పుటకు దీర్ఘమైన బుద్ధి కలవారును, యజమానునికి హితమైన కర్మను రక్షించువారును. స్వరాష్ట్రమున యజమానుని స్థాపింతు మను సత్యవాక్యముతో కూడిన వారును, వైరికి దారిద్ర్యము సంపాదించుటచే పెక్కు ఋణములను కలిగించువారును అగు ఆదిత్యులు మా కభిమతమును చేయువా రగుదురు గాక.

14. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) అర్యమన్! వరుణ! మిత్ర!=ఈ మూఁడు నామములచే ఉపలక్షితులైన ఓ ద్వాదశాదిత్యులారా!, వః=మీయొక్క, తత్ మహిత్వమ్=ఆ మాహాత్మ్యము, చారు=రమణీయమైనది, మహి=అధికమైనదియును. (ఆ మాహాత్మ్య మెట్లధికమో చెప్పఁబడుచున్నది.) తిస్రః భూమీః= స్వర్గ మర్త్య పాతాళ రూపములైన మూఁడు భూములను, ఉత=మఱియు, త్రీన్ ద్యూన్=సూర్య చంద్ర వహ్ని గతములైన మూఁడు ప్రకాశములను, మఱియు, ఏషామ్=ఈయజమానులయొక్క, విదథే=యజ్ఞము నందు, అన్తః=అంతస్థితములైన, త్రీణి వ్రతా=మనోవాక్కాయ కర్మ నిష్పాద్యములైన మూఁడు వ్రతములను, లేక నిత్య నైమిత్తిక కామ్య రూపములైన మూఁడు వ్రతములను, వాని నన్నిటిని, (వ్రతా=వ్రతాని) ఋతేన=పాలింపఁగలమను నేతాదృశమైన సత్యవచనముచే, ధారయన్=ధరించునట్టివారు. (ధారితవన్తః.)

తాత్పర్యము: అర్యమ, వరుణ, మిత్రాది నామత్రయముచే నుపలక్షితులైన ఓ ద్వాదశాదిత్యులారా! మీ మాహాత్మ్యము రమణీయమైనది. అధికమైనది. ఎట్లన, మీరు స్వర్గ మర్త్య పాతాళ రూపములైన మూఁడు భూములను ధరించినవారు. అదిగాక సూర్యచంద్ర వహ్ని గతములైన ప్రకాశములను ధరించినవారు. వారు సూర్యరశ్మి రూపమైన ప్రకాశమును ధరించుట స్పష్టమే. సూర్యకిరణములే జలమయమైన చంద్రమండలముచే వ్యవహృతములై ఉష్ణస్పర్శను వీడి చల్లని స్పర్శ కలవై వెన్నెల రూపమున ప్రకాశించుచున్నవని కొందఱి మతము. దీని నుద్దేశించియే "సుషుమ్నః సూర్యరశ్మి శ్చన్ద్రమా గన్ధర్వః" అని వినఁబడుచున్నది. అగ్ని దీప్తి ఆదిత్యసంబంధి యగుట స్పష్టమే. ''ఉద్యన్తం వావాదిత్య మగ్ని రను సమారోహతి'' అను శ్రుతి యిందుకు తార్కాణము. అందుచేతనే సూర్యులు ప్రకాశత్రయ ధారులని చెప్పఁబడినది. మఱియు యజమానులయొక్క అంతఃస్థితములైన మనోవాక్కాయ నిష్పాద్యములైనట్టి కాని, నిత్యనైమిత్తిక కామ్య రూపము లైనట్టి కాని మూఁడు వ్రతములను (వాని నన్నిటిని) పాలింపఁ గలమను ఏతాదృశమైన సత్య వచనముచే ధరించినట్టివారు.)

15. అర్థము: (అపరుధ్యమానుని కపరుద్ధునికి వలెనే ఏ కర్మ విధింపఁబడినదో ఆ కర్మయందు యాజ్యానువాక్యలు పూర్వోక్తములే. "యః పరస్తా" దిత్యాదికముచే హవిర్ద్రవ్య ప్రయోగరూపమైన యే కర్మాంతరము విధింపఁబడినదో, అచ్చట శుక్ల హవిస్సునకు పురోనువాక్య చెప్పఁబడుచున్నది.
(యజమానాః వయమ్=యజమానులమైన మేము,) అభిష్టయే=దేవతాభిముఖ్యముచే చేయవలసిన ఇష్టి సిద్ధి కొఱకు, క్షత్త్రియాన్=క్షత్త్రియులవలె ప్రబలులును, సుమృడీకాన్=లెస్సగా సుఖింపఁజేయువారును అగు, త్యాన్=(పూర్వమంత్ర మందెవరి మాహాత్మ్యము ప్రపంచితమైనదో,) ఆ, ఆదిత్యాన్ ఏవ=ఆదిత్యులనే, అవః=రక్షణమును, యాచిషామహే=ప్రార్థించుచున్నాము.

తాత్పర్యము: యజమానులమైన మేము దేవతాభిముఖ్యముచే కర్తవ్యమైన యిష్టిసిద్ధికొఱకు క్షత్రియులవలె మిక్కిలి బలవంతులును, అధికముగా సుఖింపఁజేయువారును, పూర్వమంత్రమందు ప్రపంచింపఁబడిన మాహాత్మ్యము కలవారును అగు ఆ ఆదిత్యులను గూర్చియే రక్షణమును ప్రార్థించుచున్నాము.

16. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) హే వసవః ఆదిత్యాః=వసింపఁజేయు ఓ ఆదిత్యులారా! (నేను,) పాక్యా చిత్=అపరిపక్వ బుద్ధియగు బాలునివలె, ధీర్యా చిత్=కాతరుఁడైన బాలునివలె, దక్షిణా=ఇది దక్షిణము, సవ్యా=ఇది ఉత్తరము, ప్రాచీనమ్=ఇది తూర్పు, ఉత=మఱియు, పశ్చా=ఇది పడమర అని, న విచికితే=విచక్షణ చేయలేకున్నాను (తెలియఁజాలకున్నాను.) యుష్మానీతః=మీచే, అభయం జ్యోతిః=శత్రుభయ రహితమైన వివేకమును, అశ్యామ్=పొందుదును.

తాత్పర్యము: వసింపఁజేయు ఓ ఆదిత్యులారా! శత్రువుచే రాజ్యమునుండి తొలఁగింపఁబడుచున్న నేను వ్యామూఢ చిత్తుఁడనై పూర్వము పరిపక్వ చిత్తుఁడు కాకముం దట్లు చేయఁబడవలసిన అపరిపక్వబుద్ధి యగు బాలునివలె, పూర్వము ధీరుఁడు కాకముందు ధీరుఁడుగా చేయఁబడవలసిన పిఱికియైన బాలునివలె, ఇది దక్షిణము, ఇది ఉత్తరము, ఇది తూర్పు, ఇది పడమర అని స్పష్టముగా తెలియలేకున్నాను. మీచే స్వకీయ ప్రజను పొందింపఁబడిన వాఁడ నగుచు శత్రుభయ రహితమైన వివేకమును పొందుదును.

17. అర్థము: (ఇచ్చటనే వికల్పితముగా ఇతరమైన యాజ్య చెప్పఁబడుచున్నది.) (యజమానాః వయమ్=యజమానుల మైన మేము) ఆదిత్యానామ్=ఆదిత్యులకు సంబంధించిన, నూతనేన=క్రొత్తగా సంపాదింపఁబడిన, అవసా=రక్షణముతో కూడినవారమై, శంతమేన శర్మణా=(సర్వోపద్రవ రహిత మగుటచే) అతిశాంతమైన సుఖముతో, సక్షీమహి=కూడియుందుము. (ఆదిత్యులారా! మీరు,) అనాగస్త్వే=మా నిరపరాధిత్వమును, అదితిత్వే=సర్వదా అవిచ్ఛిన్నత్వమును నిమిత్త మగుచుండఁగా, శ్రోషమాణాః=మా స్తుతిని (స్మృతిని) వినుచున్న వారై, తురాసః=త్వరమాణులై, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, దధతు=పోషింతురు గాక!

తాత్పర్యము: యజమానులమైన మేము ఆదిత్యులకు సంబంధించిన యిప్పుడు సంపాదింపఁబడిన రక్షణముతో కూడిన వారమై, సర్వోపద్రవ రహిత మగుటచే అతిశాంతమైన సుఖముతో కూడియుందుము. ఓ ఆదిత్యులారా! మీరు మా అపరాధ రాహిత్యము సర్వదా అఖండితమై నిమిత్తభూత మగుచుండఁగా మా స్మృతిని (స్తుతిని) వినుచు త్వరమాణులై ఈ యజ్ఞమును పోషింతురు గాక.

18. అర్థము: (కృష్ణధాన్య చరువునందు పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే వరుణ!=ఓ వరుణుఁడా! మే=నాయొక్క, ఇమం హవమ్=ఈ ఆహ్వానమును, శ్రుధి=వినుము, (విని) అద్య=ఇప్పుడు, అస్మాన్=మమ్ము, మృడయ=సుఖింపఁజేయుము. (అహం చ=నేనును) అవస్యుః=పాలనేచ్ఛ కలవాఁడనై, త్వామ్=నిన్ను, ఆచకే=ప్రార్థించుచున్నాను (పిలుచుచున్నాను).

తాత్పర్యము: ఓ వరుణుఁడా! నా ఆహ్వానము నాలింపుము. విని ఇప్పుడు మమ్ము సుఖింపఁజేయుము. నేనును నీ పాలనమును కోరుచున్నవాఁడనై అధికముగా ప్రార్థించుచున్నాను.

19. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) తత్=ఆ యజమానుని రక్షణముకొఱకు, బ్రహ్మణా=మంత్రముచే, వన్దమానః=నమస్కరించుచు, త్వా=నిన్ను, యామి=పొందుచున్నాను. యజమానః=యజమానుఁడు, హవిర్భిః=హవిస్సులతో (నారాధించి,) తత్=ఆ రక్షణమును, ఆశాస్తే=కోరుచున్నాఁడు. హే వరుణ!=ఓ వరుణుఁడా! అహేడమానః=క్రోధరహితుఁడవై, ఇహ=ఈ కర్మయందు, బోధి=మా విన్నపము నెఱుంగుము, హే ఉరుశంస=ప్రభూతమైన స్తుతి కలవాఁడా! నః=మాయొక్క, ఆయుః=ఆయువును, మా ప్రమోషీః=నాశనము చేయకుము.

తాత్పర్యము: యజమానుని రక్షణముకొఱకు మంత్రముతో మ్రొక్కుచు నిన్ను పొందుచున్నాను. యజమానుఁడును హవిస్సులతో నారాధించి ఆ రక్షణము నాకాంక్షించుచున్నాఁడు. ఓ వరుణ దేవుఁడా! కోపరహితుఁడవై ఈ కర్మము నందు మా విన్నపము గుర్తింపుము. ప్రభూతమైన స్తుతి కలవాఁడా! మా ఆయువును నశింపఁజేయకుము.

**ఏకాదశానువాకము సమాప్తము.**

ఆగమార్థంపు వెలుఁగుచే హార్దమైన
తమము నంతను దయతోడ తలఁగఁజేసి
నాల్గు పురుషార్థముల గురునాథుఁ డనఘుఁ
డిచ్చుఁగాత విద్యాతీర్థుఁ డీశ్వరుండు.

ద్వితీయాష్టకమునందు ప్రథమ ప్రపాఠకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్

మూలము: [1]ప్రజాపతిః ప్రజా అసృజత తా స్సృష్టా ఇన్ద్రాగ్నీ అపాగూహతాగ్ం సోఽచాయత్ప్రజాపతి-
రిన్ద్రాగ్నీ వై మే ప్రజా అపాఘుక్షతామితి స ఏత మైన్ద్రాగ్న మేకాదశకపాల మపశ్య త్తం
నిరవప త్తావస్మై ప్రజాః ప్రాసాధయతా [2]మిన్ద్రాగ్నీ వా ఏతస్య ప్రజా మప గూహతో
యోఽలం ప్రజాయై సన్ప్రజాం న విన్దత ఐన్ద్రాగ్న మేకాదశ కపాలం నిర్వపే త్ప్రజాకామ
ఇన్ద్రాగ్నీ (౧)ఏవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై ప్రజాం ప్ర సాధయతో విన్దతే
ప్రజా [3]మైన్ద్రాగ్న మేకాదశకపాలం నిర్వపే త్స్పర్ధమానః క్షేత్రే వా సజాతేషు వేన్ద్రాగ్నీ ఏవ
స్వేన భాగధేయేనోప ధావతి తాభ్యా మేవేన్ద్రియం వీర్యం భ్రాతృవ్య స్య వృఙ్క్తే వి పాప్మనా
భ్రాతృవ్యేణ జయతే [4]ఽప వా ఏతస్మా దిన్ద్రియం వీర్యం క్రామతి య స్సఙ్గ్రామ ముప
ప్రయాత్యైన్ద్రాగ్న మేకాదశకపాలం నిః (౨)వపే త్సఙ్గ్రామ ముపప్రయాస్య న్నిన్ద్రాగ్నీ
ఏవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మి న్నిన్ద్రియం వీర్యం ధత్త స్సహేన్ద్రియేణ వీర్యే
ణోప ప్రయాతి జయతి తగ్ం సఙ్గ్రామం [5]వి వా ఏష ఇన్ద్రియేణ వీర్యేణర్ధ్యతే య స్సఙ్గ్రా
మం జయత్యైన్ద్రాగ్న మేకాదశకపాలం నిర్వపేత్సఙ్గ్రామం జిత్వేన్ద్రాగ్నీ ఏవ స్వేన భాగ
ధేయేనోప ధావతి తావేవాస్మి న్నిన్ద్రియం వీర్యమ్ (౩)ధత్తో నేన్ద్రియేణ వీర్యేణ వ్యృధ్యతే
[6]ఽప వా ఏతస్మా దిన్ద్రియం వీర్యం క్రామతి య ఏతి జనతా మైన్ద్రాగ్న మేకాదశకపాలం

నిర్వపే జ్జనతా మేష్యన్నిన్ద్రాగ్నీ ఏవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మి న్నిన్ద్రియం

వీర్యం ధత్త స్సహేన్ద్రియేణ వీర్యేణ జనతా మేతి [7]పౌష్ణం చరు మను నిర్వపే త్పూషా వా

ఇన్ద్రియస్య వీర్యస్యానుప్రదాతా పూషణమేవ (४) స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా

ఇన్ద్రియం వీర్య మను ప్ర యచ్ఛతి [8]క్షైత్రపత్యం చరుం నిర్వపే జ్జనతా మాగత్యేయం

వై క్షేత్రస్య పతి రస్యా మేవ ప్రతి తిష్ఠత్యైన్ద్రాగ్న మేకాదశకపాల ముపరిష్టా న్నిర్వపే

దస్యా మేవ ప్రతిష్ఠాయేన్ద్రియం వీర్య ముపరిష్టా దాత్మన్ధత్తే ॥ ३ ॥

(ప్రజాకామ ఇన్ద్రాగ్నీ ఉప ప్రయాత్యైన్ద్రాగ్న మేకాదశకపాలం నిర్వీర్యం పూషణ మేవై

కాన్నచత్వారిగ్ంశ చ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే ప్రథమోఽనువాకః।

## వేదార్థదీపిక

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. తాః సృష్టాః=సృజింపఁబడిన ఆ ప్రజలను, ఇన్ద్రాగ్నీ=ఇంద్రాగ్నులు, అపాగూహతామ్=దాఁచివైచిరి. సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, ఇన్ద్రాగ్నీ వై = ఇంద్రాగ్నులే, మే ప్రజాః=నా ప్రజలను, అపాఘుక్షతామితి=దాఁచివైచిరని, అచాయత్=తెలిసికొనెను. సః=అతఁడు, ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్ని దేవతాకమైన, ఏకాదశకపాలమ్=పదొకండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, అపశ్యత్=(సాధనముగా)చూచెను. తమ్=ఆ పురోడాశమును, నిరవపత్=వేల్చెను. (నిర్వాపము చేసెను.) తౌ=ఆ ఇంద్రాగ్నులు, అస్మై=ఈ ప్రజాపతికొఱకు, ప్రజాః=ప్రజలను, ప్రాసాధయతామ్=సమర్పించిరి.

తాత్పర్యము: ప్రజాపతి ప్రజలను సృజించెను. సృజింపఁబడిన ఆ ప్రజలను ఇంద్రాగ్నులు దాఁచివైచిరి. అప్పుడా ప్రజాపతి ఇంద్రాగ్నులు నా ప్రజలను ఆచ్ఛాదించిరని తెలిసికొనెను. అతఁడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును దానికి పరిహారముగా చూచెను. దానిని వేల్చెను. ఆ ఇంద్రాగ్ను లతనికొఱకు ప్రజలను సమర్పించిరి.

2. అర్థము: యః=ఎవఁడు, ప్రజాయై=సంతానముకొఱకు, అలం సన్=సమర్థుఁ డగుచు, ప్రజామ్=సంతానమును, న విన్దతే=పొందఁడో, ఏతస్య=ఇతనియొక్క, ప్రజామ్=సంతానమును, ఇన్ద్రాగ్నీ వై=ఇంద్రాగ్నులే, అవగూహతః=దాఁచుచున్నారు. (కావున,) ప్రజాకామః=సంతానమును కోరువాఁడు, ఐన్ద్రాగ్నమ్=ఇం

ద్రాగ్ని దేవతాకమైన, ఏకాదశకపాలమ్=పదొకండు కపాలములలో మంత్రపూర్వకముగ సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. సః=అతఁడు, ఇన్ద్రాగ్నీ వై=ఇంద్రాగ్నులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మై=ఇతనికొఱకు, ప్రజామ్=సంతానమును, ప్ర సాధయతః=సమర్పింతురు. సః=అతఁడు, ప్రజామ్=సంతానమును, విన్దతే=పొందును.

తాత్పర్యము: ఏ పురుషుఁడు సంతానము నుత్పాదించుటకు సమర్థుఁడయ్యును సంతానమును పొందఁడో, అతనియొక్క సంతానమును ఇంద్రాగ్నులే దాఁచుచున్నారు. కావున సంతానమును కోరువాఁడు ఇంద్రాగ్ని దేవతాకమును పదొకండు కపాలములందు సంస్కృతమైనదియు అగు పురోడాశమును వేల్చవలయును, అతఁడు ఇంద్రాగ్నులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే ఈ యజమానునికొఱకు సంతానము నిత్తురు. అప్పు డాతఁడు సంతానమును పొందును.

3. అర్థము: క్షేత్రే వా=భూమివిషయమున కాని, సజాతేషు వా=బంధువులవిషయమై కాని, స్పర్ధమానః=స్పర్ధ(అసూయ) కలవాఁడు, ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్ని దేవతాకమైన, ఏకాదశకపాలమ్=ఏకాదశకపాల పురోడాశమును, నిర్వపేత్=వేల్చవలయును. ఇన్ద్రాగ్నీ ఏవ=(అతఁడు)ఇంద్రాగ్నులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తాభ్యామ్ ఏవ=ఆ ఇంద్రాగ్నులచేతనే, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, ఇన్ద్రియమ్=బలమును, వీర్యమ్=వీర్యమును, వృఙ్క్తే=వినాశనము చేయును. వి పాప్మనా=మిక్కిలి పాపియైన, భ్రాతృవ్యేణ=శత్రువుచే, విరోధింపఁబడినవాఁడై, విజయతే=విజయము పొందును.

తాత్పర్యము: భూమివిషయమున కాని, బంధువులవిషయమున కాని, అసూయ కలవాఁడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమున నిర్వాపము చేయవలయును. అతఁడు ఇంద్రాగ్నులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారిచేతనే శత్రువుయొక్క బలమును నశింపఁజేయును. పాపిష్ఠుఁడైన శత్రువుచే విరోధింపఁబడినవాఁడై విజయమును పొందును.

4. అర్థము: యః=ఏ పురుషుఁడు, సఙ్గ్రామమ్=యుద్ధమును, ఉప ప్ర యాతి=చేరుచున్నాఁడో, అస్మాత్=వీనినుండి, వీర్యమ్=ఇంద్రియగతమైన శక్తి, అపక్రామతి=తొలఁగిపోవుచున్నది. (అందుచే,) సఙ్గ్రామమ్=యుద్ధమును, ఉపప్రయాస్యన్=చేరఁబోవుచున్నవాఁడు, ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్ని దేవతాకమైన, ఏకాదశకపాలమ్=ఏకాదశకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. సః=అతఁడు, ఇన్ద్రాగ్నీ ఏవ=ఇంద్రాగ్నులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియగతమైన సామర్థ్యమును, ధత్తః=ఉంతురు. సః=అతఁడు, సహేంద్రియేణ వీర్యేణ=ఇంద్రియబలముతో కూడిన వీర్యముతో, ఉప ప్రయాతి=యుద్ధమున కరుగును. తం సఙ్గ్రామమ్=ఆ యుద్ధమును, జయతి=జయించును.

తాత్పర్యము: ఏ పురుషుఁడు యుద్ధమును గూర్చి పోవుచున్నాఁడో, ఇతనినుండి ఇంద్రియగతమైన వీర్యము తొలఁగి పోవును. అందుచే యుద్ధమునకు పోఁబోవువాఁడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు ఇంద్రాగ్నులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే ఇతనియందు ఇంద్రియగతమైన వీర్యము నుంతురు. అతఁడు ఇంద్రియబలముతో కూడిన వీర్యముతో యుద్ధమున కరుగును. యుద్ధమున జయించును. అనఁగా యుద్ధమునందు జయమును పొందును.

5. అర్థము: యః=ఏ పురుషుఁడు, సఙ్గ్రామమ్=యుద్ధమును (యుద్ధమునందు,) జయతి=జయించునో, ఏషః=ఇతఁడు, ఇన్ద్రియేణ వీర్యేణ=ఇంద్రియగత సామర్థ్యముచే, (వ్యృధ్యతే)=వియుక్తుఁ డగుచున్నాఁడు. తత్=అందుచే, సః=అతఁడు, ఐన్ద్రాగ్నమ్ ఏకాదశకపాలం నిర్వపేత్=ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. (అప్పుడతఁడు,) సఙ్గ్రామం జిత్వా=యుద్ధమును జయించి, ఇన్ద్రాగ్నీ ఏవ=ఇంద్రాగ్నులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే; అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియగతమైన బలమును, ధత్తః=ఉంతురు. (అప్పుడతఁడు,) ఇన్ద్రియేణ వీర్యేణ=ఇంద్రియ గతమైన వీర్యముతో, న వ్యృధ్యతే=వియుక్తుఁడు కానేరఁడు.

**తాత్పర్యము:** ఏ పురుషుఁడు యుద్ధమున జయించునో అతఁడు ఇంద్రియగతమైన బలముచే వియుక్తుఁ డగుచున్నాఁడు. అందుచే అతఁడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును వేల్చవలయును. అతఁడు సంగ్రామమును జయించి ఇంద్రాగ్నులనే స్వోచితమైన భాగముతో సేవించును. వారే ఇతనియందు శక్తిని సామర్థ్యమును ఉంతురు. అతఁడు ఇంద్రియగతమైన సామర్థ్యముచే వియుక్తుఁడు కానేరఁడు.

6. **అర్థము:** యః=ఏ పురుషుఁడు, జనతామ్=సభను, ఏతి=జయింపవలెనను కోరికతో పొందునో, ఏతస్మాత్=ఇతనినుండి, ఇన్ద్రియం వీర్యమ్=బలమును సామర్థ్యమును (ఇంద్రియగతమైన సామర్థ్యము,) అప క్రామతి=తొలఁగి పోవును. (అట్టివాఁడు,) ఐన్ద్రాగ్నమ్ ఏకాదశకపాలం నిర్వపేత్=ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. (అందుచే,) జనతామ్=సభను, ఏష్యన్=పొందఁగోరువాఁడు, ఇన్ద్రాగ్నీ ఏవ=ఇంద్రాగ్నులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవింపవలెను. తౌ ఏవ=వారే, అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియగతమైన సామర్థ్యమును, ధత్తః=ఉంతురు. (అప్పుడతఁడు,) ఇన్ద్రియేణ వీర్యేణ సహ=ఇంద్రియగతమైన సామర్థ్యముతో కూడ, జనతామ్=సభను, ఏతి=పొందును.

**తాత్పర్యము:** తన విద్యను ప్రకటించి జయమును పొందవలెనను వాంఛతో సభను పొందువానినుండి ఇంద్రియగతమైన సామర్థ్యము తొలఁగిపోవును. అందుచే నతఁడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును వేల్చవలయును. సభను పొందఁబోవుచో నతఁడు ఇంద్రాగ్నులనే స్వోచితమైన భాగముచే సేవింపవలెను. వారే ఇతనియందు ఇంద్రియగతమైన సామర్థ్యము నుంతురు. అతఁ డింద్రియగతమైన సామర్థ్యముతో సభను పొంది విజయము గాంచును.

7. **అర్థము:** (అపి చ=మఱియు, సః=అతఁడు,) పౌష్ణం చరుమ్=పూష దేవతాకమగు చరువును, (అన్నమును) అను నిర్వపేత్=తరువాత నిర్వాపము చేయవలయును. పూషా వై=పూషదేవుఁడే, ఇన్ద్రియస్య వీర్యస్య=ఇంద్రియ బలమునకును సామర్థ్యమునకును, అనుప్రదాతా=ఇచ్చువాఁడు. యజమానః=యజమానుఁడు, పూషణమ్ ఏవ=పూషదేవునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, అస్మై=ఇతనికొఱకు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ గతమైన బలమును సామర్థ్యమును, అను ప్ర యచ్ఛతి=వెంటనే ఇచ్చును.

**తాత్పర్యము:** మఱియు పై యజమానుఁడు పూషదేవతాకమైన చరువును వేల్చవలయును. ఇంద్రియగతమైన బలమును సామర్థ్యమును ఇచ్చువాఁడు పూషదేవుఁడే. అందుచే నతఁడు పూషదేవునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే ఇతనికొఱకు ఇంద్రియగతమైన బలమును సామర్థ్యమును ఇచ్చును.

8. **అర్థము:** (అతఁడు,) జనతామ్ ఆగత్య=సభను పొంది, క్షైత్రపత్యమ్=క్షేత్రపతి దేవతాకమైన, చరుమ్=అన్నమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. ఇయం వై=ఈ భూమియే, క్షేత్రస్య=భూభాగమునకు, పతిః=ప్రభువు. (యజమానః=యజమానుఁడు,) అస్యామ్ ఏవ=ఈ భూమియందే, ప్రతి తిష్ఠతి=స్థిరత్వమును పొందుచున్నాఁడు.

**తాత్పర్యము:** యజమానుఁడు సభను పొంది క్షేత్రపతి దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. ఈ భూమియే క్షేత్రభాగములకు ప్రభువు. యజమానుఁడు ఈ భూమియందే ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

9. **అర్థము:** ఉపరిష్టాత్=పైని చెప్పఁబడిన చరునిర్వాపమునకు తరువాత, ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్ని దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. అస్యామ్ ఏవ=ఈ భూమియందే, ప్రతిష్ఠాయ=స్థిరత్వము పొంది, ఉపరిష్టాత్=ప్రతిష్ఠానంతరము, ఆత్మన్=తనయందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియగతమైన సామర్థ్యమును, ధత్తే=ధరించును.

**తాత్పర్యము:** పూర్వము చెప్పఁబడిన చరు నిర్వాపము పిమ్మట యజమానుఁడు ఇంద్రాగ్ని దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అప్పుడతఁడు భూమియందే ప్రతిష్ఠను పొంది ప్రతిష్ఠానంతరము తనయందు ఇంద్రియ గతమైన సామర్థ్యమును ధరించును.

ప్రథమానువాకము సమాప్తము

---

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]అగ్నయే పథికృతే పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యో దర్శపూర్ణమాసయాజీ సన్నమావాస్యాం వా పౌర్ణమాసీం వా ఽతిపాదయే త్పథో వా ఏషో ధ్యపథేనైతి యో దర్శపూర్ణమాసయాజీ సన్నమావాస్యాం వా పౌర్ణమాసీం వా ఽతిపాదయత్యగ్నిమేవ పథికృతగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైన మపథాత్పన్థామపి నయత్యనడ్వా న్దక్షిణా వహీ హ్యేష సమృద్ధ్యై [2]అగ్నయే వ్రతపతయే (౧)పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్య ఆహితాగ్ని స్సన్నవ్రత్యమివ చరేదగ్నిమేవ వ్రతపతిగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం వ్రతమా లమ్భయతి వ్రత్యో భవత్య [3]గ్నయే రక్షోఘ్నే పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యగ్ం రక్షాగ్ంసి సచేర న్నగ్నిమేవ రక్షోహణగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా ద్రక్షాగ్ంస్యప హన్తి [4]నిశితాయాం నిర్వపేత్ (౨)నిశితాయాగ్ం హి రక్షాగ్ంసి ప్రేరతే సం ప్రేర్ణాన్యే వైనాని హన్తి పరిశ్రితే యాజయే ద్రక్షసా మనన్వవచారాయ రక్షోఘ్నీ యాజ్యానువాక్యే భవతో రక్షసాగ్ం స్తృత్యై [5]అగ్నయే రుద్రవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే దభిచర న్నేషా వా అస్య ఘోరా తనూ ర్యద్రుద్ర స్తస్మై ఏవైన మా వృశ్చతి తాజగార్తి మార్ఛ[6]త్యగ్నయే సురభిమతే పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యస్య గావో వా పురుషాః (౩)వా ప్రమీయేరన్ యో వా బిభీయా దేషా వా అస్య భేషజ్యా తనూ ర్యత్సురభిమతీ తయైవాస్మై భేషజం కరోతి సురభిమతే భవతి పూతీగన్ధస్యాపహత్యా [7]అగ్నయే క్షామవతే పురోడాశ మష్టాకపాలం

నిర్వపే త్సఙ్గ్రామే సంయత్తే భాగధేయేనైవైనగ్ం శమయిత్వా పరానభి నిర్దిశతి యమ వరేషాం విధ్యన్తి జీవతి స యం పరేషాం ప్ర స మీయతే జయతి తగ్ం సఙ్గ్రామమ్ (౪) [8]అభి వా ఏష ఏతా నుచ్యతి యేషాం పూర్వాపరా అన్వఞ్చః ప్రమీయన్తే పురుషాహుతిర్హ్యస్య ప్రియతమాఽగ్నయే క్షామవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే ద్భాగధేయేనైవైనగ్ం శమయతి నైషాం పురా ఽఽయుషో ఽపరః ప్ర మీయతే [9]ఽభి వా ఏష ఏతస్య గృహా నుచ్యతి యస్య గృహాన్దహత్యగ్నయే క్షామవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే ద్భాగధేయేనై వైనగ్ం శమయతి నాస్యాపరం గృహా న్దహతి ॥ ౨ ॥

(వ్రతపతయే నిశితాయాం నిర్వపే త్పురుషా స్సఙ్గ్రామం న చత్వారి చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

## వేదార్థదీపిక

1. అర్థము: యః=ఏ పురుషుఁడు, దర్శపూర్ణమాసయాజీ సన్=దర్శపూర్ణమాస యాగములను చేయువాఁడగుచు, అమావాస్యాం వా=అమావాస్య నాఁడు చేయవలసిన కర్మ విశేషమును కాని, పౌర్ణమాసీం వా=పూర్ణిమనాఁడు చేయవలసిన కర్మవిశేషమును కాని, అతిపాదయేత్=అతిక్రమించునో, (చేయక మానివేయునో, సః=అతఁడు,) పథికృతే అగ్నయే=పథికృత్తు అను పేరు గల అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=ఎనిమిది కపాలములలో మంత్రపూర్వకముగ సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. యః=ఎవఁడు, దర్శపూర్ణమాసయాజీ సన్=దర్శపూర్ణమాస యాగములను చేయువాఁడై, అమావాస్యాం వా=అమావాస్యయందు చేయవలసిన యిష్టిని కాని, పౌర్ణమాసీం వా=పూర్ణిమనాఁడు చేయవలసిన ఇష్టిని కాని, అతిపాదయతి=అతిక్రమించునో, ఏషః=ఇతఁడు, పథః=సన్మార్గమునుండి, అపథేన=అపమార్గముచే, అధ్యేతి=పోవువాఁ డగును. తాదృశః=అట్టివాఁడు, పథికృతమ్ అగ్నిమ్=పథికృత్ అను అగ్నినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించవలెను. సః ఏవ=ఆ పథికృదగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, అపథాత్=అపమార్గమునుండి, పన్థామ్=మార్గమును, అపినయతి=పొందించును. (అస్యామ్=ఈ ప్రాయశ్చిత్తేష్టియందు,) వహీ=భారమును వహించు, అనడ్వాన్=ఎద్దు, దక్షిణా=దక్షిణ. ఏషః=ఇది, హి=భారమును వహించునది యగుటచే, సమృద్ధ్యై=యజమానుని ఫలసమృద్ధికొఱకు, (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: ప్రతి పర్వమునందును ప్రమాదము లేకుండ ఇష్టిని చేయుట సన్మార్గము. ఒకానొకప్పుడు అమావాస్యయందు కాని, పూర్ణిమయందు కాని ప్రమాదవశమున ఇష్టిని మానివేయుట అపమార్గము. అపమార్గమునుండి సన్మార్గమును పొందించువాఁడు కావున, అగ్ని పథికృత్తు, (మార్గమును చేయువాఁడు) అని వర్ణింపఁబడి యున్నాఁడు. ఎవఁడు దర్శపూర్ణమాస యాగములను చేయుచున్నవాఁడై అమావాస్యయందు కాని, పూర్ణిమ యందు కాని చేయవలసిన కర్మవిశేషమును చేయక అతిక్రమించినవాఁ డగునో అతఁడు పథికృన్నామ ధేయుఁడైన అగ్నికొఱకు ఎనిమిది కపాలములయందు మంత్రపూర్వకముగా సంస్కృతమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. ఎవఁడు దర్శపూర్ణమాస యాగములను చేయుచున్నవాఁడై అమావాస్య యందు కాని, పూర్ణిమయందు కాని చేయవలసిన కర్మ విశేషమును చేయక అతిక్రమించునో అతఁడు మార్గమునుండి అపమార్గమునకు పోవువాఁడగును. అతఁడు పథికృదగ్నినే స్వోచితమైన భాగధేయముచే సేవింపవలెను. ఆ అగ్నియే అతనిని అపమార్గమునుండి సన్మార్గమును పొందించును. ఈ ప్రాయశ్చిత్తేష్టి యందు ఎద్దు దక్షిణ. అది భారమును వహించునట్టిది కదా. అందుచే, అది యజమానునికి ఫలసమృద్ధి కొఱకగును.

2. అర్థము: యః=ఎవఁడు, ఆహితాగ్నిః సన్=ఇంటిలో నగ్నులను నిలిపి ఉపాసించు వాఁడగుచు, అవ్రత్యమ్=యాగ వ్రత విరోధి అయిన అనృత భాషణాదికమును, చరేత్ ఇవ=చేసినవానివలె అగునో, సః=అతఁడు, అష్టాక పాలం పురోడాశమ్=అష్టాకపాలమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. (అతఁడు,) వ్రతపతిమ్=వ్రతములకు ప్రభువైన, అగ్నిమ్ ఏవ=అగ్నినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, వ్రతమ్=వ్రతమును, ఆ లంభ యతి=పొందించును. (సః=అతఁడు,) వ్రత్యః=వ్రతము చేయుటకు యోగ్యుఁడైనవాఁడు, భవతి= అగును.

తాత్పర్యము: ఎవఁడు ఆహితాగ్ని యగుచు యాగవ్రత విరోధులగు అనృత భాషణాదికముల నాచరించిన వానివలె నగునో, అతఁడు అష్టాకపాలమైన పురోడాశమును వేల్చవలయును. (అతఁడు) వ్రతములకు ప్రభువగు అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే ఇతనిని వ్రతమును పొందించును. ఇతఁడు ముందు వ్రతము చేయుటకు యోగ్యుఁ డగును.

3. అర్థము: యమ్=ఎవనిని, రక్షాంసి=రాక్షసులు, సచేరన్=బాధింతురో, సః=అతఁడు, రక్షోఘ్నే=రాక్షసులను సంహ రించు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాలమైన పురోడాశమును, నిర్వపేత్= నిర్వాపము చేయవలయును. (అతఁడు) రక్షోహణమ్=రాక్షసులను సంహరించు, అగ్నిమ్ ఏవ=అగ్నినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, అస్మాత్= ఇతనినుండి, రక్షాంసి=రాక్షసులను, అపహన్తి=సంహరించును.

తాత్పర్యము: ఎవనిని రాక్షసులు బాధింతురో, ఆ యజమానుఁడు అష్టాకపాల పురోడాశమును రాక్షసులను సంహరించు అగ్నికొఱకు నిర్వాపము చేయవలయును. అతఁడు రాక్షసులను సంహరించు అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యగ్నియే ఇతనినుండి రాక్షసులను సంహరించును.

4. అర్థము: నిశితాయామ్=రాత్రియందు, నిర్వపేత్=చెప్పఁబడిన నిర్వాపము చేయవలయును. రక్షాంసి=రాక్షసులు, (రాత్రియందు), ప్రేరతే హి=సంచరింతురు కదా! (తదా=అప్పుడు, సః=ఆ యగ్ని) సంప్రేర్ణాని=సమ్యక్ ప్రచారము కల, ఏనాని=ఈ రాక్షసులను, హన్తి ఏవ=తప్పక చంపును. పరిశ్రితే=రాక్షసులు ప్రవేశించుటకు వీలు లేకుండ బాగుగా నంతటను ఆవరింపఁబడిన యాగభూమియందు, రక్షసామ్=రాక్షసులయొక్క, అన న్వవచారాయ=అను ప్రవేశము లేకుండుటకొఱకు, యాజయేత్=యజమానునిచే యజ్ఞము చేయించవలయును. రక్షోఘ్నీ=రక్షోహనన లింగకములైన, యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్య మంత్రములు, రక్షసామ్= రాక్షసులయొక్క, స్తృత్యై=వినాశముకొఱకు, భవతః=అగుచున్నవి.

తాత్పర్యము: రాత్రియందు నిర్వాపము చేయవలయును. ఏలయన రాక్షసులు రాత్రులందు సంచరింతురు. ఆ యగ్ని సమ్యక్ప్రచార యుక్తులైన రాక్షసులను తప్పక చంపును. రాక్షసులయొక్క ప్రవేశము లేకుండుటకై అంతటను చక్కగ ఆవరణము కలిగియుండిన యాగభూమియందు యజమానునిచే యాగము చేయించ వలయును. ''రక్షోహణం వాజినం'' ''వి జ్యోతిషా'' అను రక్షోహనన లింగకములైన యాజ్యా పురోను వాక్య మంత్రములు రాక్షస వినాశముకొఱకు అగుచున్నవి.

5. అర్థము: అభిచరన్=శత్రువులను సంహరింపఁగోరువాఁడు, రుద్రవతే=రుద్రవిశేషణము కల, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాలమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. రుద్రః ఇతి యత్=రుద్రుఁడను విశేషణ మేది కలదో, అది, అస్య=ఈ అగ్నియొక్క, ఏషా=ఈ, ఘోరా తనూః= భయంకరమైన శరీరము. (యజమానుఁడు), తస్మై ఏవ=ఆ యజమానునికొఱకే, ఏనమ్=ఈ శత్రువును సమావృశ్చతి=నశింపఁజేయుచున్నాఁడు. తాజక్=వెంటనే (శత్రుః =శత్రువు), ఆర్తిమ్=నాశనమును, ఆర్ఛతి=పొందును.

తాత్పర్యము: శత్రువులను ఎదిరింపనెంచువాఁడు రుద్ర విశేషణము కల (భయంకరుఁడైన) అగ్నికొఱకు అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. రుద్ర విశేషణ మేది కలదో, అదే అగ్నియొక్క భయంకరమైన శరీరము. అట్టి భయంకర తనువు గల అగ్ని శత్రువును యజమానునికొఱకే నశింపచేయును. వెంటనే శత్రువు నాశనము పొందును.

6. అర్థము: యస్య=ఎవనియొక్క, గావః వా=ఆవులు కాని, పురుషాః వా=భృత్యాదులు కాని, ప్రమీయేరన్=మరణింతురో, యః వా=ఎవఁడు, విభీయాత్ వా=అపమృత్యువువలన భయపడునో, (అతఁడు,) సురభిమతే=సురభి విశేషణము కల, (సుగంధయుక్తము ఆరోగ్యవంతమునైన శరీరము కల) అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. సురభిమతీ ఇతి యత్=సుగంధము కలది అనుట ఏది కలదో, ఏషా=ఇది, అస్య=ఈ అగ్నియొక్క, భేషజ్యా=చికిత్సారూపమైన, తనూః=శరీరము. తయా ఏవ=ఆ శరీరముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, భేషజం కరోతి=(అగ్ని) ఆరోగ్యమును చేయుచున్నాఁడు. సురభిమతే=సుగంధము కల అగ్నికొఱకు (చేయఁబడిన నిర్వాపము,) పూతీగంధస్య అపహత్యై=శవగంధముయొక్క పరిహారణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఎవనియొక్క గోవులు కాని భృత్యాదులు పురుషులు కాని మరణించుచున్నారో, లేక ఎవఁడు తానే అపమృత్యువు వలన భయపడుచున్నాఁడో, అతఁడు సురభి విశేషణము కల అగ్నికొఱకు అష్టాదశకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. సుగంధము కలదేది కలదో, అదే అగ్నియొక్క ఆరోగ్యవంతమైన శరీరము. దానిచేతనే అతఁడు యజమానునికొఱకు ఆరోగ్యము కలిగించుచున్నాఁడు. సుగంధ శరీరము కల అగ్నికొఱకు చేయఁబడిన నిర్వాపము శవగంధముయొక్క పరిహారణముకొఱకు అగుచున్నది.

7. అర్థము: సఙ్గ్రామే=యుద్ధము, సంయత్తే=సన్నద్ధమగుచుండఁగా, (జయార్థియగు యజమానుఁడు,) క్షామవతే అగ్నయే=దహించువాఁడు, ఆఁకలితో కూడిన వాఁడునైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు) భాగధేయేన ఏవ=స్వోచితమైన భాగముచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, శమయిత్వా=శాంతింపఁజేసి, పరాన్=శత్రువులను, అభి నిర్దిశతి=అగ్నికి అభిముఖముగా నిర్దేశించును. (చూపును) అవరేషామ్=తనసేన యందలి వారిలో, యమ్=ఎవరిని, విధ్యన్తి=పరులు బాణములతో కొట్టుచున్నారో, (అతఁడు) జీవతి=జీవిం చును. పరేషామ్=శత్రుసేనలలో, యమ్=ఎవనిని, (తనవారు,) విధ్యన్తి=బాణములతో బాధించుచున్నారో, సః=అతఁడు, ప్రమీయతే=మరణించును. (యజమానుఁడు,) తం సఙ్గ్రామమ్=ఆ యుద్ధమును, జయతి= జయించును.

తాత్పర్యము: సంగ్రామము సన్నద్ధము కాఁగా జయార్థి అయినవాఁడు క్షుధాయుక్తుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశము నిర్వాపము చేయవలయును. అతఁడు స్వోచితమైన భాగముచేతనే అగ్నిని శాంతింపఁజేసి శత్రువులను అగ్నికి అభిముఖముగా ప్రదర్శించును. స్వసైన్యగతులైనవారి నడుమ ఎవనిని శత్రువులు బాణములతో కొట్టుచున్నారో, అతఁడు జీవించును. శత్రుసేనాగతులైన వారిలో ఎవనిని తనవారు బాణములతో కొట్టుచున్నారో అతఁడు మరణించుచున్నాఁడు. యజమానుఁడు యుద్ధమును జయించును.

8. అర్థము: యేషామ్=ఎవరియొక్క, పూర్వాపరాః=జ్యేష్ఠులును కనిష్ఠులును (పెద్దవారును, చిన్నవారును), అన్వఞ్చః=విచ్ఛేదరహితులై, ప్రమీయన్తే=మరణించుచున్నారో, ఏతాన్=వీరిని, ఏషః=ఈ అగ్ని, అభ్యుచ్యతి=కలసికొనును. అస్య=ఈ అగ్నికి, పురుషాహుతిః=పురుషరూపమైన ఆహుతి, ప్రియతమా=మిక్కిలి ప్రియమైనది. (అందుచే బహుబంధు మరణ నివారణమును కోరువాఁడు) క్షామవతే అగ్నయే=క్షుధాయుతుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (యజమానుఁడు,) స్వేన భాగధేయేన ఏవ=స్వోచితమైన భాగనుచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, శమయతి=శాంతింపఁజేయును. ఏషామ్=ఈ బంధువులలో, అపరః=ఎవఁడును, ఆయుషః పురా=ఆయువునకు ముందు, న ప్రమీయతే=మరణింపఁడు. (ఇచ్చట కొందఱు ఆయువునకు ముందు జ్యేష్ఠుఁడు కాని, కనిష్ఠుఁడు కాని మరణించఁడు అని చెప్పుచున్నారు.)

తాత్పర్యము: ఎవరియొక్క జ్యేష్ఠుఁడును కనిష్ఠుఁడును విచ్ఛేదము లేకుండనే మరణించుచున్నారో, వారిని ఈ అగ్ని కలసికొనును. ఈ అగ్నికి పురుషరూపమైన హవిస్సే మిక్కిలి ప్రియము. అందుచే బంధు మరణ నివారణము కోరువాఁడు క్షుధాయుక్తుఁడైన అగ్నికొఱకు అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. యజమానుఁడు స్వోచితమైన భాగముచేతనే అతనిని శాంతింపఁజేయును. బంధువుల నడుమ ఎవరును ఆయువునకు ముందు మరణింపరు. అకాలమరణము పొందరు.

9. అర్థము: యస్య=ఎవనియొక్క, గృహాన్=గృహములను, (అగ్నిః=అగ్ని,) దహతి=దహించునో, ఏతస్య=ఇతనియొక్క, గృహాన్=గృహములను, ఏషః=ఈ అగ్ని, అభ్యుచ్యతి వై=కలసికొనుచున్నాఁడు. (యజమానుఁడు) క్షామవతే=దహించునట్టియు, క్షుధాతురుఁడైనట్టియు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్=అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. (అతఁడు,) భాగధేయేన ఏవ=స్వోచితమైన భాగముచేతనే, ఏనమ్=ఈ అగ్నిని, శమయతి=శాంతింపఁజేయును. (ఈ అగ్ని,) అపరమ్=తరువాత, అస్య=ఈ యజమానునియొక్క, గృహాన్=గృహములను, న దహతి=దహింపఁడు.

తాత్పర్యము: ఏ ఆహితాగ్నియొక్క గృహములను అగ్ని దహించునో అతని గృహములను అగ్ని కలసికొనును. యజమానుఁడు దహించునట్టియు ఆఁకలితో కూడునట్టియు అగ్నికొఱకు అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయువలయును. అతఁడు స్వోచితమైన భాగముచేతనే ఈ అగ్నిని శాంతింపఁజేయును. అగ్ని తరువాత అతని గృహములను దహింపఁడు.

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః॥

మూలము: [1]అగ్నయే కామాయ పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యం కామో నోపనమే దగ్నిమేవ కామగ్ం
స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం కామేన సమర్ధయ త్యుపైనం కామో నమత్యగ్నయే
[2]యవిష్ఠాయ పురోడాశ మష్టాకపాలం నిర్వపే త్స్పర్ధమానః క్షేత్రే వా సజాతేషు వాఽగ్నిమేవ
యవిష్ఠగ్ం స్వేన భాగధేయేనోప ధావతి తేనైవేన్ద్రియం వీర్యం భ్రాతృవ్యస్య (౧)యువతే
వి పాప్మనా భ్రాతృవ్యేణ జయతే [3]ఽగ్నయే యవిష్ఠాయ పురోడాశ మష్టాకపాలం నిర్వపే
దభిచర్యమాణో ఽగ్నిమేవ యవిష్ఠగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా ద్రక్షాగ్ంసి
యవయతి నైనమభిచర న్త్స్నుతేఽగ్నయ ఆయుష్మతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే [4]ద్యః
కామయేత సర్వ మాయు రియా మిత్యగ్ని మేవాయుష్మ న్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి
స ఏవాస్మిన్ (౨)ఆయు ర్దధాతి సర్వమాయు రేత్య[5]గ్నయే జాతవేదసే పురోడాశ మష్టాకపాలం
నిర్వపే ద్భూతికామో ఽగ్నిమేవ జాతవేదసగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం భూతిం
గమయతి భవత్యే[6]వాగ్నయే రుక్మతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే ద్రుక్కామో ఽగ్నిమేవ
రుక్మ న్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మిన్రుచం దధాతి రోచత ఏవా[7]గ్నయే తేజస్వతే
పురోడాశమ్ (౩)అష్టాకపాలం నిర్వపే త్తేజస్కామో ఽగ్నిమేవ తేజస్వ న్తగ్ం స్వేన భాగధేయే
నోప ధావతి స ఏవాస్మి న్తేజో దధాతి తేజస్వ్యేవ భవ[8]త్యగ్నయే సాహన్త్యాయ పురోడాశ
మష్టాకపాలం నిర్వపే త్సీక్షమాణో ఽగ్ని మేవ సాహ న్త్యగ్ం స్వేన భాగధేయేనోప ధావతి తేనైవ

సహతే యగ్ం సీక్షతే ॥ ౪॥ (భ్రాతృవ్యస్యాస్మి న్తేజస్వతే పురోడాశ మష్టాత్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః॥

## వేదార్థ దీపిక

1. అర్థము: యమ్=ఎవనిని, కామః=(కోరిన) కోరిక, న ఉప నమేత్=పొందదో, (సః=అతఁడు,) కామాయ=కోరికల నిచ్చు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది కపాలములలో సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. (సః=అతఁడు,) కామమ్=కామప్రదుఁడగు, అగ్నిమ్ ఏవ=అగ్నినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, సమర్ధయతి=సంతృప్తునిగా చేయును. ఏనమ్=ఇతనిని, కామః=కోరిక, ఉప నమతి=పొందును.

తాత్పర్యము: ఎవని కోరిన కోరిక పొందదో, అతఁడు కామప్రదుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు కామప్రదుఁడైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే ఇతనిని కోరికను పూరించుటచే సంతృప్తు నొనరించును. (కామ సంపన్నుని చేయును.) ఇతనిని కోరిక పొందును.

2. అర్థము: క్షేత్రే వా=భూమివిషయమున కాని, సజాతేషు వా=భ్రాత్రాది బంధువుల విషయమున కాని, స్పర్ధమానః=స్పర్ధ కలవాఁడు, (వివదించువాఁడు); యవిష్ఠాయ=స్పర్ధను పోఁగొట్టునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్=అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. (అతఁడు) యవిష్ఠమ్=స్పర్ధా వియోగకారియైన, అగ్నిమ్ ఏవ=అగ్నినే, స్వేన భాగధేయేన ఉపధావతి. తేన ఏవ=ఆ నిర్వాపముచేతనే, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియగతమైన సామర్థ్యమును, అగ్నిః=అగ్ని, యవతే=వియుక్త మొనరించుచున్నాఁడు. (పోఁగొట్టుచున్నాఁడు)., (అప్పుడు యజమానుఁడు) పాప్మనా=పాపియైన, భ్రాతృవ్యేణ=శత్రువుతో, విజయతే=విజయమును పొందుచున్నాఁడు. (శత్రువులు లేనివాఁడు అగుచున్నాఁడు.)

తాత్పర్యము: భూమివిషయమున కాని, భ్రాత్రాది బంధువుల విషయమున కాని, స్పర్ధ వహించువాఁడు వియోగకారియైన అగ్నికొఱకు అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు వియోగకారియైన అగ్నినే స్వోచితమైన భాగధేయముచే సేవించును. ఆ నిర్వాపముచేతనే (లేక ఆ అగ్నిచేతనే) శత్రువు యొక్క ఇంద్రియగతమైన సామర్థ్యమును వియోగము పొందించుచున్నాఁడు. అతఁడు పాపియగు శత్రువును జయించుచున్నాఁడు. (పాపియగు శత్రువు లేనివాఁడు అగుచున్నాఁడు.)

3. అర్థము: అభిచర్యమాణః=ఇతరులచే అభిచార హోమాదులచే బాధింపఁబడువాఁడు, యవిష్ఠాయ=వియోగకారియైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు) యవిష్ఠమ్ అగ్నిమ్ ఏవ=వియోగకారియైన అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, అస్మాత్=ఈ యజమానునినుండి, రక్షాంసి=రాక్షసులను, యవయతి=వియోగము పొందించుచున్నాఁడు. ఏనమ్=ఇతనిని, అభిచరన్=బాధించువాఁడు, న స్తృణుతే=హింసించుటకు సమర్థుఁడు కాకపోవుచున్నాఁడు.

తాత్పర్యము: ఇతరులచే అభిచార హోమాదులచే బాధింపఁబడుచున్న యజమానుఁడు బాధా వియోగకారియైన అగ్నికొఱకు అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. ఆతఁడు వియోగకారియైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. అగ్నియే ఇతనినుండి క్షుద్రులైన రాక్షసులను వియోగము పొందించుచున్నాఁడు. ఇతనిని బాధింపఁదలఁచు శత్రువు హింసించుటకు శక్తుఁడు కాకపోవుచున్నాఁడు.

4. అర్థము: యః=ఎవఁడు, 'సర్వమ్ ఆయుః=సమస్తమైన ఆయువును, ఇయామ్=పొందుదును', ఇతి=అని, కామయేత=కోరునో, (సః=అతఁడు,) ఆయుష్మతే=ఆయువు నొసఁగునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు,) ఆయుష్మన్తమ్ అగ్నిమ్ ఏవ=ఆయుష్ప్రదుఁడైన అగ్నినే, స్వేన భాగధేయేన ఉపధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, అస్మిన్=ఈ యజమానునియందు, ఆయుః=ఆయువును, దధాతి=ఉంచును. (అతఁడు,) సర్వమ్ ఆయుః=సమస్తమైన ఆయువును, ఏతి=పొందును.

తాత్పర్యము: ఎవఁడు 'తాను సమస్తమైన ఆయువును పొందుదునని' కోరునో అతఁడు ఆయువు నొసంగు అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు ఆయుష్ప్రదుఁడైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే ఇతనియందు ఆయువు నుంచును. ఇతఁడు సమస్తమైన ఆయువును పొందును.

5. అర్థము: భూతికామః=ఐశ్వర్యమును కోరువాఁడు, జాతవేదసే=ధనమును కలిగించు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు,) జాతవేదసమ్, అగ్నిమ్ ఏవ=ధనమును కల్గించు అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, భూతిమ్=ఐశ్వర్యమును, గమయతి=పొందించును. భవతి ఏవ=(యజమానుఁడు,) తప్పక ఐశ్వర్యవంతుఁ డగును.

తాత్పర్యము: ఐశ్వర్యమును కోరువాఁడు ధనమును కల్గించు అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు ధనప్రదుఁడైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే అతనిని ఐశ్వర్యము పొందించును. అతఁడు ఐశ్వర్యవంతుఁడు తప్పక అగును.

6. అర్థము: రుక్కామః=కాంతిని కోరు పురుషుఁడు, రుక్మతే=కాంతి గల, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు,) రుక్మన్తమ్=కాంతి గల, అగ్నిమ్ ఏవ=అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును; సః ఏవ=అతఁడే, అస్మిన్=ఈ యజమానునియందు, రుచమ్=కాంతిని, దధాతి=ఉంచును. రోచతే ఏవ=(అతఁడు)తప్పక ప్రకాశించును.

తాత్పర్యము: కాంతిని కోరువాఁడు కాంతిమంతుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు కాంతి గల అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే యజమానునియందు కాంతి నుంచును. అతఁడు తప్పక ప్రకాశించువాఁ డగును.

7. అర్థము: తేజస్కామః=తేజస్సును కోరు పురుషుఁడు, తేజస్వతే అగ్నయే=తేజస్సు కల అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు,) తేజస్వన్తమ్ అగ్నిమ్ ఏవ=తేజస్సు కల అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, అస్మిన్=ఈ యజమానునియందు, తేజః దధాతి=తేజస్సు నుంచును. తేజస్వీ=(యజమానుఁడు)తేజస్సు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: తేజస్సు కోరువాఁడు తేజోవంతుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు తేజస్సు కల అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే యజమానునియందు తేజస్సు నుంచును. యజమానుఁడు తప్పక తేజస్సు కలవాఁడు అగును. (ఇతరులను నియమించు సామర్థ్యము కలవాఁ డగును.

8. అర్థము: సీక్షమాణః=శత్రువులను పరాభవించు కోరిక కలవాఁడు, సాహన్త్యాయ=సహనశీలము కల, (శత్రువులను తిరస్కరించు;) అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు;)సాహన్త్యమ్ అగ్నిమ్ ఏవ=సహిష్ణువైన అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. తేన ఏవ=ఆ అగ్నిచేతనే, (యజమానుఁడు) యం సీక్షతే=ఏ శత్రువును పరాభవింపఁదలంచుచున్నాఁడో, (అతనిని) సహతే=తిరస్కరించును.

తాత్పర్యము: శత్రువును పరాభవింపఁదలఁచువాఁడు, (శత్రువులను పరాభవించు) సహనశీలుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు సహిష్ణువైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఏ శత్రువును పరాభవింపఁదలఁచుచున్నాఁడో అతనిని అగ్నియొక్క అనుగ్రహముచేతనే తిరస్కరించును.

తృతీయానువాకము సమాప్తము.

---

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

మూలము: [1]అగ్నయే ఽన్నవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యః కామయేతాన్నవాన్థ్స్యా మిత్యగ్ని మేవాన్నవన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైన మన్నవన్తం కరోత్యన్నవానేవ భవ[2]త్యగ్నయే ఽన్నాదాయ పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యః కామయేతాన్నాద స్స్యామి త్యగ్ని మేవాన్నాదగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైన మన్నాదం కరోత్యన్నాదః (౧) ఏవ భవ[3]త్యగ్నయే ఽన్న పతయే పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యః కామయేతాన్నపతి స్స్యామి త్యగ్ని మేవాన్నపతిగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైన మన్నపతిం కరోత్యన్నపతి రేవ భవత్య[4]గ్నయే పవమానాయ పురోడాశ మష్టాకపాలం నిర్వపే దగ్నయే పావకాయాగ్నయే శుచయే జ్యోగామయావీ యదగ్నయే పవమానాయ నిర్వపతి ప్రాణ మేవాస్మి న్తేన దధాతి యదగ్నయే (౨)పావకాయ వాచ మేవాస్మి న్తేన దధాతి యదగ్నయే శుచయ ఆయు రేవాస్మి న్తేన దధాత్యుత యదీతాసు ర్భవతి జీవత్యే[5]వైతామేవ నిర్వపే చ్చక్షుష్కామో యదగ్నయే పవమానాయ నిర్వపతి ప్రాణమేవాస్మి న్తేన దధాతి యదగ్నయే పావకాయ వాచ మేవాస్మి న్తేన దధాతి యదగ్నయే శుచయే చక్షు రేవాస్మి న్తేన దధాతి (౩)ఉత యద్యన్ధో భవతి ప్రైవ పశ్య[6]త్యగ్నయే పుత్త్రవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే దిన్ద్రాయ పుత్త్రిణే పురోడాశ మేకాదశకపాలం ప్రజాకామో ఽగ్ని రేవాస్మై ప్రజాం ప్ర జనయతి వృద్ధా మిన్ద్రః ప్ర యచ్ఛత్య[7]గ్నయే రసవతే ఽజక్షీరే చరుం నిర్వపేద్యః కామయేత రసవాన్థ్స్యామిత్యగ్ని

మేవ రసవన్తగ్ంం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనగ్ం రసవన్తం కరోతి (४) రసవానేవ భవత్యజక్షీరే భవత్యాగ్నేయీ వా ఏషా యదజా సాక్షాదేవ రసమవ రున్ధే [8]ఽగ్నయే వసుమతే పురోడాశ మష్టాకపాలం నిర్వపేద్యః కామయేత వసుమాన్త్స్యా మిత్యగ్ని మేవ వసుమన్తగ్ంం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం వసుమన్తం కరోతి వసుమానేవ భవ[9]త్యగ్నయే వాజసృతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే త్సఙ్గ్రామే సంయత్తే వాజమ్ (३)వా ఏష ససీర్షతి య స్సఙ్గ్రామం జిగీషత్యగ్నిః ఖలు వై దేవానాం వాజసృదగ్ని మేవ వాజసృతగ్ంం స్వేన భాగధేయేనోప ధావతి ధావతి వాజగ్ం హన్తి వృత్రం జయతి తగ్ం సఙ్గ్రామ మథో అగ్ని రివ న ప్రతి ధృషే భవ[10]త్యగ్నయే ఽగ్నివతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే ద్యస్యాగ్నా వగ్ని మభ్యుద్ధరేయు ర్నిర్దిష్టభాగో వా ఏతయో రన్యో ఽనిర్దిష్టభాగో ఽన్యస్తౌ సమ్భవన్తౌ యజమానమ్ (६)అభిసమ్భవత స్స ఈశ్వర ఆర్తి మార్తో ర్యదగ్నయే ఽగ్నివతే నిర్వపతి భాగధేయేనైవైనౌ శమయతి నార్తి మార్ఛతి యజమానో [11]ఽగ్నయే జ్యోతిష్మతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే ద్యస్యాగ్ని రుద్ధృతో ఽహుతే ఽగ్నిహోత్ర ఉద్వాయే [12]దపర ఆదీప్యానూద్ధృత్య ఇత్యాహు స్తత్తథా న కార్యం యద్భాగధేయ మభి పూర్వ ఉద్ధ్రియతే కిమపరో ఽభ్యుత్ (२)ధ్రియేతేతి తాన్యేవావక్షాణాని సంనిధాయ మన్థే [13]దితః ప్రథమం జజ్ఞే అగ్ని స్స్వాద్యోనే రధి జాతవేదాః। స గాయత్రియా త్రిష్టుభా జగత్యా దేవేభ్యో హవ్యం వహతు ప్రజానన్నితి [14]ఛన్దోభి రేవైనగ్ం స్వాద్యోనేః ప్రజనయత్యేష వావ

సో౽గ్నిరిత్యాహు [15]ర్జ్యోతి స్త్వా అస్య పరాపతిత మితి [16]యదగ్నయే జ్యోతిష్మతే నిర్వపతి యదేవాస్య జ్యోతిః పరాపతితం తదేవావ రుస్ధే ॥౮॥ (కరోత్యన్నాదో దధాతి యదగ్నయే శుచయే చక్షు రేవాస్మి న్తేన దధాతి కరోతి వాజం యజమాన ముదేవాస్య షట్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయ ప్రపాఠకే చతుర్థో౽నువాకః ।

## వేదార్థ దీపిక

1. అర్థము: యః=ఏ పురుషుఁడు, అన్నవాన్=అన్నము కలవాఁడను, స్యామ్=కావలయును, ఇతి=అని, కామయేత=కోరునో, (సః=అతఁడు,) అన్నవతే=అన్నవంతుఁడగు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. (అతఁడు,) అన్నవన్తమ్ అగ్నిమ్ ఏవ=అన్నము గల అగ్నినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, అన్నవన్తమ్=అన్నము గల వానిని, కరోతి=చేయును. (అతఁడు) అన్నవాన్=అన్నము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఏ యజమానుఁడు తానుఁ అన్నము కలవాఁడను కావలయును, అని కోరునో అతఁడు అన్నము గల అగ్ని కొఱకు, అష్టాకపాల పురోడాశమును వేల్చవలయును. అతఁడు అన్నవంతుఁడైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే అతనిని అన్నవంతుని చేయును. అతఁడు అన్నవంతుఁడు తప్పక అగును.

2. అర్థము: యః=ఎవఁడు, 'అన్నాదః=అన్నము తినువాఁడను, స్యామ్ ఇతి=కావలయునని', కామయేత=కోరునో, (అతఁడు) అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్=అష్టాకపాల పురోడాశమును వేల్చవలయును. (అతఁడు) అన్నాదమ్ అగ్నిమ్ ఏవ=అన్నమును తిను అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఇతనిని, అన్నాదమ్=అన్నము తినువానిని, కరోతి=చేయును. (సః=అతఁడు,) అన్నాదః=అన్నము తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు తా నన్నాదుఁడను కావలయునని కోరునో అతఁడు అన్నము తిను అగ్నికొఱకు ఎనిమిది కుండ పెంకులలో మంత్రపూర్వకముగ నేతితో నుడికింపఁబడిన వరిపిండి రూపమైన హవిస్సును. వేల్చవలయును. అతఁడు అన్నమును తిను అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. అగ్నియే ఇతనిని అన్నము తిను వానిని చేయును. అతఁడు అన్నము తినువాఁడు తప్పక అగును.

3. అర్థము: యః=ఎవఁడు, 'అన్నపతిః స్యామ్' ఇతి='అన్నమునకు స్వామిని కావలయునని', కామయేత=కోరునో, (అతఁడు,) అన్నపతయే=అన్నస్వామి అయిన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు,) అన్నపతిమ్ అగ్నిమ్ ఏవ=అన్నస్వామి అయిన అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, (యజమానుని,) అన్నపతిమ్=అన్నస్వామిని, కరోతి=చేయును. (యజమానుఁడు) అన్నపతిః=అన్నస్వామి, భవతి ఏవ=తప్పక అగును. (తాత్పర్యము స్పష్టము.)

4\. అర్థము: జ్యోగామయావీ=దీర్ఘరోగము కలవాఁడు, పవమానాయ=పాపములను ప్రక్షాళించు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. పావకాయ=శుద్ధిహేతువైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్=అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. శుచయే=ఔజ్జ్వల్య (దీప్తి) హేతువైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్=అష్టాకపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. (ఇచ్చట మూఁడు గుణవిశేషములు గల అగ్నికి హవిస్సులను మూఁడుమార్లు హోమము చేయవలయును.) యత్=ఎందువలన, పవమానాయ=పాపములను ప్రక్షాళించు, అగ్నయే=అగ్నికొఱకు, నిర్వపతి=(దీర్ఘరోగ యుక్తుఁడు హవిస్సును) నిర్వాపము చేయునో, తేన=ఆ నిర్వాపముచే, అగ్నిః=అగ్ని, అస్మిన్=ఈ యజమానుని యందు, ప్రాణమ్ ఏవ=ప్రాణమునే, దధాతి=ఉంచును. యత్=ఎందువలన, పావకాయ=శుద్ధిహేతువైన, అగ్నయే=అగ్నికొఱకు, నిర్వపతి=నిర్వాపము చేయునో, తేన=ఆ నిర్వాపముచే, అస్మిన్=ఈ యజమానునియందు, వాచమ్=వాక్కును, దధాతి=ఉంచును. యత్=ఎందువలన, శుచయే=దీప్తిహేతువైన, అగ్నయే=అగ్నికొఱకు, నిర్వపతి=నిర్వాపము చేయునో, తేన=ఆ నిర్వాపముచే, అస్మిన్=ఈ యజమానునియందు, ఆయుః ఏవ=ఆయువునే, దధాతి=ఉంచును. ఉత=మఱియు, యది ఇతాసుః భవతి=ప్రాణములు పోయినవాఁడు అయినను, జీవతి ఏవ=తప్పక జీవించును.

తాత్పర్యము: దీర్ఘరోగయుక్తుఁ డగువాఁడు పాపములను ప్రక్షాళించు అగ్నికొఱకును, శుద్ధిహేతువైన అగ్నికొఱకును, ఔజ్జ్వల్యహేతువైన అగ్నికొఱకును అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. ఒక్కొక్క అగ్నికి ప్రత్యేకముగ చేయవలయును. పాపములను ప్రక్షాళించు అగ్నికొఱకు నిర్వాపము చేయుటవలన అగ్ని యజమానునియందు ప్రాణము నుంచును. శుద్ధిహేతువైన అగ్నికొఱకు నిర్వాపము చేయుటవలన అగ్ని యజమానునియందు వాక్కు నుంచును. ఔజ్జ్వల్య హేతువైన అగ్నికొఱకు నిర్వాపము చేయుట వలన అగ్ని యజమానునియందు ఆయువు నుంచును. మఱియు అతఁడు గతప్రాణుఁడైనను, తప్పక జీవించును. అట్టియెడ రోగవిముక్తుఁడగునని వేరుగ చెప్పవలసిన అవసరము లేదు.

5\. అర్థము: చక్షుష్కామః=చక్షురింద్రియమును కోరువాఁడు, తామ్ ఏవ=ఆ ఇష్టినే, నిర్వపేత్=యజింపవలయును. పవమానాయ నిర్వపతి ఇతి యత్, తేన అస్మిన్ ప్రాణమ్ ఏవ, దధాతి. పావకాయ, అగ్నయే, నిర్వపతి, ఇతి యత్, తేన, అస్మిన్, వాచమ్ ఏవ దధాతి. శుచయే అగ్నయే నిర్వపతి ఇతి యత్, తేన, అస్మిన్=ఈ యజమానునియందు, చక్షుః,=చక్షురింద్రియ పాటవమును, దధాతి ఏవ=తప్పక సమకూర్చును. ఉత=మఱియు, యది అన్ధః భవతి=గ్రుడ్డివాఁడైనను, ప్ర పశ్యతి ఏవ=తప్పక బాగుగ చూచువాఁడు అగును.

తాత్పర్యము: పైనాల్గవ వాక్యమునందే దీని తాత్పర్యమును కూడ చూచుకొనవలెను. దీప్తిహేతువైన అగ్ని ఆయువు నిచ్చునని అందు చెప్పఁబడినది. ఇచ్చట నతఁడు చక్షురింద్రియ పాటవము నిచ్చును. మఱియు యజమానుఁడు అంధుఁడైనను తప్పక బాగుగ చూచువాఁ డగును.

6\. అర్థము: ప్రజాకామః=సంతానమును కోరువాఁడు, పుత్రవతే=పుత్రజనన శక్తియుక్తుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. పుత్రిణే=పుత్రవృద్ధి హేతువైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలమ్=పదునొకండు కపాలములలో సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. అగ్నిః ఏవ=అగ్నియే, అస్మై=ఇతనికొఱకు, ప్రజామ్=సంతానమును, ప్ర జనయతి=పుట్టించును. ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృద్ధామ్=పుత్ర పౌత్రాద్యభివృద్ధి హేతువైన సంతానమును, ప్ర యచ్ఛతి=ఇచ్చును.

తాత్పర్యము: సంతానమును కోరువాఁడు పుత్ర జననశక్తియుక్తుఁడైన అగ్నికొఱకు అష్టాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. పుత్రవృద్ధి హేతువైన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. అగ్నియే ఈ యజమానునికొఱకు సంతానమును పుట్టించును. ఇంద్రుఁడు పుత్ర పౌత్రాద్యభివృద్ధితో కూడిన సంతానము నొసంగును.

7. అర్థము: యః=ఎవఁడు, 'రసవాన్ స్యామ్,' ఇతి=క్షీర దధ్యాది రసోపేతుఁడను కావలెను అని, కామయేత=కోరునో, (అతఁడు,) రసవతే=క్షీరదధ్యాది రసోపేతుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, అజక్షీరే=మేఁక పాలయందు, (ఇచ్చట అజశబ్దమును అజాశబ్దముగా గ్రహించవలెను.) చరుమ్=(గంజివార్చని అంతరూష్మ పక్వమైన,) అన్నమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు,) రసవన్తమ్ అగ్నిమ్ ఏవ=క్షీరాది రసము గల అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, రసవన్తమ్=క్షీర దధ్యాది రసము కలవానిని, కరోతి=చేయును. (అతఁడు) రసవాన్ భవతి ఏవ=రసవంతుఁడు తప్పక అగును. (ఈ చరువు) అజక్షీరే=మేఁకపాలయందు, భవతి=మిశ్రితము కావలయును. యత్=ఎందువలన, అజా=మేఁక, ఆగ్నేయీ=అగ్ని దేవతాకమైనదో, సాక్షాత్ ఏవ=(యజమానుఁడు) శీఘ్రముగానే, రసమ్=రసమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: ఏ పురుషుఁడు క్షీరాది రసవంతుఁడను కావలెనని కోరునో అతఁడు రసవంతుఁడైన అగ్నికొఱకు మేఁక పాలయందు పక్వమైన అన్నమును హోమము చేయవలయును. అతఁడు రసవంతుఁడైన అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ అగ్నియే ఇతనిని రసవంతు నొనర్చును. ఇతఁడు తప్పక రసవంతుఁ డగును. చరువు మేఁకపాలయందు మిశ్రితమైనది కావలయును. ఎందువలన మేఁక అగ్నిదేవతాక మగుచున్నదో, అందువలన చరువు అజాక్షీర మిశ్రితము కావలయును. అగ్నివలె మేఁకకూడ ప్రజాపతి ముఖమునుండి పుట్టుటచే దానికి అగ్నిదేవతాకత్వము చెప్పఁబడినది. శీఘ్రముగానే యజమానుఁడు రసమును పొందును.

8. అర్థము: యః=ఎవఁడు, వసుమాన్ స్యామ్ ఇతి=ధనవంతుఁడను కావలయును అని, కామయేత=కోరునో, (సః=అతఁడు,) వసుమతే=ధనవంతుఁడగు (ధనము నిచ్చువాఁడగు), అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (అతఁడు,) వసుమన్తమ్ అగ్నిమ్ ఏవ=ధనము నిచ్చు అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి. సః ఏవ=ఆ అగ్నియే, ఏనమ్=ఈ యజమానుని, వసుమన్తమ్=ధనము కలవానిని, కరోతి=చేయును. ఏషః=ఈ యజమానుఁడు. వసుమాన్=ధనము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును (తాత్పర్యము స్పష్టము.)

9. అర్థము: సఙ్గ్రామే=యుద్ధము, సంయత్తే=సంప్రాప్త మగుచుండఁగా, యః=ఎవఁడు, వాజమ్=శత్రు సంబంధమగు అన్నమును, సిసీర్షతి=పొందుటకు కోరునో, సఙ్గ్రామమ్=యుద్ధమును, జిగీషతి=జయించుటకు కోరునో, ఏషః=ఇతఁడు, వాజసృతే=అన్నమును పొందునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. అగ్నిః, వై=అగ్నియే, దేవానామ్=దేవతలలో, వాజసృత్ ఖలు=శత్రువుల అన్నమును పొందువాఁడు కదా! (యజమానః=యజమానుఁడు,) వాజసృతమ్ అగ్నిమ్ ఏవ=శత్రువుల అన్నము పొందువాఁడగు (వాజసృన్నాముఁడగు) అగ్నినే, స్వేన భాగధేయేన ఉప ధావతి. (అతఁడు,) వాజం ధావతి=అన్నమును గూర్చి పరువెత్తును. వృత్రమ్=శత్రువును, హన్తి=చంపును. తం సఙ్గ్రామమ్=ఆ యుద్ధమును, జయతి=జయించును. అథో=మఱియు, అగ్నిః ఇవ=అగ్నివలె, ప్రతిధృషే=తిరస్కరింపఁబడుటకు, న భవతి=సమర్థుఁ డగుట లేదు. (శత్రువీతని తిరస్కరింపలేఁడని భావము.)

తాత్పర్యము: సంగ్రామము సంప్రాప్తము కాఁగా ఎవఁడు శత్రుసంబంధియగు అన్నమును పొందుటకు కోరునో, యుద్ధమును జయింపఁగోరునో, అతఁడు శత్రువుల అన్నమును పొందు అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. దేవతలలో అన్నమును పొందువాఁడు అగ్నియే కదా! అందుచే యజమానుఁడు అన్నమును పొందు అగ్నినే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడు అన్నమును గూర్చి పరువెత్తును. (అన్నమును పొందును.) శత్రువును సంహరించును. ఆ సంగ్రామమును జయించును. అగ్నివలె శత్రువులచే తిరస్కరింపఁబడుటకు సమర్థుఁడు కాఁడు. అనఁగా శత్రువులు అగ్నినివలె ఇతనిని కూడ తిరస్కరింపఁజాలరని భావము.

10. అర్థము: యస్య=ఎవనియొక్క, (శిష్యులు,) అగ్నౌ=ఆహవనీయాగ్ని (ఉద్ధరింపఁబడిన దగుచుండ దానిని విస్మరించి మరల) అగ్నిమ్=అగ్నిని, అభ్యుద్ధరేయుః=ఉద్ధరింతురో, (అతఁడు,) అగ్నివతే=పూర్వవిధముగా అగ్నిమంతుఁడగు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. ఏతయోః=ఈ అగ్నులలో,

అన్యః=ఒకటి, నిర్దిష్టభాగః=నిర్దేశింపఁబడిన భాగము కలది. (ఇదిగో ఇది నీది అని చూపుట నిర్దేశము.) అన్యః=రెండవది, అనిర్దిష్టభాగః=నిర్దేశింపఁబడని భాగము కలది. తౌ=ఆ రెండును, సంభవన్తౌ=కలసికొనిన వియై, యజమానమ్=యజమానుని, అభి సంభవతః=భక్షించుటకు యోగ్యము లగుచున్నవి. (అప్పుడు,) సః=ఆ యజమానుఁడు, ఆర్తిమ్=బాధను, ఆర్తోః=పొందుటకు, ఈశ్వరః=సమర్థుఁ డగుచున్నాఁడు. అగ్ని వతే=అగ్నిమంతుడగు, అగ్నయే=అగ్నికొఱకు, నిర్వపతి ఇతి యత్=నిర్వాపము చేయుట అనునది ఏది కలదో, (తేన) భాగధేయేన ఏవ=నిర్వాపము చేయఁబడిన ఆ అగ్నియొక్క భాగముచేతనే, ఏనౌ=ఈ అగ్నులను, శమయతి=శాంతింపఁజేయును. యజమానః=యజమానుఁడు, ఆర్తిమ్=పీడను, న ఆర్ఛతి=పొందఁడు.

తాత్పర్యము: ఏ యజమానుని ఆహవనీయాగ్నియందు శిష్యులు మఱొక అగ్నిని (గార్హపత్యాగ్ని భాగమును,) ప్రతిష్ఠాపన చేయుదురో, ఆ యజమానుఁడు, పూర్వవిధముగా అగ్నిమంతుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. ఈ రెండగ్నులలో విశేష్యరూపమగు అగ్ని నిర్దిష్టమైన భాగము కలది. విశేషణ రూపమైన రెండవది నిర్దేశింపఁబడని భాగము కలది. ఈ రెండగ్నులును కలసికొనుచున్నవియై యజమానుని భక్షించుటకు శక్తము లగుచున్నవి. అప్పు డీ యజమానుఁడు ఆర్తిని పొందుటకు సమర్థుఁ డగుచున్నాఁడు. అతఁడు అగ్నిమంతుఁడైన అగ్నికొఱకు నిర్వాపము చేయుట ఏది కలదో ఆ నిర్వాపము చేయఁబడిన భాగముచేతనే ఆ అగ్నులను శాంతింపఁజేయును. యజమానుఁడు బాధను పొందఁడు.

11. అర్థము: యస్య అగ్నిః=ఏ యజమానునియొక్క అగ్ని, ఉద్ధృతః=హౌత్రకర్మకొఱకు గార్హపత్యమునుండి గ్రహింపఁబడినదియై, అగ్నిహోత్రే=అగ్నిహోత్రము, ఆహుతే=హోమము చేయఁబడనిది అగుచుండఁగా, ఉద్వాయేత్=చల్లారునో, (అతఁడు) జ్యోతిష్మతే అగ్నయే=జ్యోతిష్మంతుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం, పురోడాశం, నిర్వపేత్.

తాత్పర్యము: ఏ యజమానునియొక్క అగ్ని గార్హపత్యమునుండి గ్రహింపఁబడినదియై అగ్నిహోత్రము హోమము చేయఁబడకుండనే చల్లారునో, అతఁడు జ్యోతిష్మంతుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును.

12. అర్థము: అపరః=రెండవ అగ్ని, ఆ దీప్య=జ్వలింపచేసి, అనూద్ధృత్యః=పూర్వోద్ధరణము ననుసరించి మరల ఉద్ధరింపఁదగినది, ఇతి=అని, ఆహుః=ఇతర మతమువారు చెప్పుదురు. (పూర్వపక్షము.); (కాని,) యత్=ఏ, భాగధేయమ్=భాగము నుద్దేశించి, పూర్వమ్=మొదట, అభి + ఉద్ధ్రియతే, అగ్ని గ్రహింపఁబడునో, అపరః=ఇంకొక అగ్ని, (ఆ భాగమునుద్దేశించి) కిం=ఎట్లు, అభ్యుద్ధ్రియతే= గహింపఁబడును? ఇతి=అను కారణముచే, తథా=అట్లు, న కార్యమ్=చేయఁదగదు. తాని అవక్షాణాని ఏవ=చల్లారిపోఁగా మిగిలిన వానినే, సన్నిధాయ=క్రిందపెట్టి, మన్థేత్=మథించవలయును.

తాత్పర్యము: రెండవ అగ్ని ప్రజ్వలించి పూర్వోద్ధరణము ననుసరించి గ్రహింపఁదగినది అని అన్యమతస్థులు చెప్పుదురు. కాని ఏ భాగము నుద్దేశించి ఒక అగ్ని మొదట గ్రహింపఁబడినదో, దానికొఱకు మఱొకటి ఎట్లు ఉద్ధరింపఁబడును? అను హేతువుచే అట్లు చేయరాదు. చల్లారఁగా మిగిలిన కొఱవులనే క్రిందనుంచి అరణులచే అగ్నిని మథింపవలయును. ఇది సిద్ధాంతము.

13. అర్థము: ప్రథమమ్=మొదట, జాతవేదాః=అన్నిటిని ఎఱింగిన, అగ్నిః=అగ్ని, స్వాత్ యోనేః=స్వీయమైన జన్మస్థానమైన, ఇతః=ఇందుండి (ఆరిపోయిన కట్టెలనుండి) అధి జజ్ఞే=పుట్టెను. సః=ఆ అగ్ని, గాయత్రియా త్రిష్టుభా జగత్యా=గాయత్రి త్రిష్టుప్పు జగతి అను ఛందోదేవతలచే (అనుగృహీతుఁడై,) దేవేభ్యః=దేవతల కొఱకు, ప్రజానన్=ఏది ఎవరి కీయవలెనో ఎఱుఁగుచు, హవ్యమ్=హవిస్సును, వహతు=వహించుఁగాక.

తాత్పర్యము: అన్నిటిని ఎఱింగిన అగ్ని స్వకీయమైన జన్మస్థానమగు ఇచటనుండియే మొదట పుట్టియుండెను. మరల నచటనుండియే పుట్టును. తరువాత ఎవరికొఱ కెది ఈయవలెనో తెలిసికొనినవాఁడై హవిస్సును వహించుఁగాక.

14. అర్థము: (యజమానుఁడు) ఛన్దోభిః=గాయత్ర్యాది చ్ఛందోదేవతలచే, ఏనమ్=ఈ అగ్నిని, స్వాత్ యోనేః=స్వకీయమైన జన్మస్థలమునుండియే, ప్రజనయతి=పుట్టించును. ఏషః వావ=ఈ అగ్నియే, సః అగ్నిః=పూర్వపుస్థానమునుండి పుట్టిన ఆ అగ్ని, ఇతి=అని, (వదన్తి=సిద్ధాంతులు చెప్పుచున్నారు.)

తాత్పర్యము: యజమానుఁడు గాయత్ర్యాది చ్ఛందోమంత్రములచే (వాని అనుగ్రహముచే లేక ఆ మంత్రముల నుచ్చరించుచు) ఈ అగ్నిని స్వీయమైన జన్మస్థలమునుండియే పుట్టింపవలయును. ఈ అగ్నియే ఆ పూర్వపు అగ్ని యని సిద్ధాంతులు చెప్పుచున్నారు.

15. అర్థము: అస్య=ఈ అగ్నియొక్క, జ్యోతిః తు వై=కాంతియే, పరాపతితమ్=నష్టమైనది, ఇతి=అని, (తన్మతమ్=వారి అభిప్రాయము.)

తాత్పర్యము: అగ్నియొక్క జ్యోతిస్సే నష్టమైనదని వారు చెప్పు హేతువు.

16. అర్థము: (యజమానుఁడు,) జ్యోతిష్మతే=జ్యోతిష్మంతుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, నిర్వపతి ఇతి యత్=నిర్వాపము చేయుచున్నాఁ డనుట ఏది కలదో, (అందువలన,) అస్య=ఈ అగ్నియొక్క, యత్ జ్యోతిః=ఏ జ్యోతి; పరాపతితమ్=నష్టమైపోయినదో, తత్ ఏవ=దానినే, అవ రున్ద్ధే=పొందును.

తాత్పర్యము: యజమానుఁడు జ్యోతిష్మంతుఁడైన అగ్నికొఱకు నిర్వాపము చేయుటవలన, అగ్నియొక్క ఏ జ్యోతిస్సు నష్టమైనదో దానినే పొందును.

చతుర్థానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే ద్వారుణం చరుం దధిక్రావ్ణే చరు మభిశస్యమానో యద్వైశ్వానరో ద్వాదశకపాలో భవతి సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సరేణై వైనగ్ం స్వదయత్యప పాపం వర్ణగ్ం హతే వారుణేనై వైనం వరుణపాశా న్ముఞ్చతి దధిక్రావ్ణా పునాతి [2]హిరణ్యం దక్షిణా పవిత్రం వై హిరణ్యం పునాత్యేవైన మాద్యముస్యాన్నం భవత్యేతా మేవ నిర్వపే త్ప్రజాకామ స్సంవత్సరః (౧)వా ఏతస్యాశాన్తో యోనిం ప్రజాయై పశూనాం నిర్దహతి యోఽలం ప్రజాయై సన్ప్రజాం న విన్దతే యద్వైశ్వానరో ద్వాదశకపాలో భవతి సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సరమేవ భాగధేయేన శమయతి సోఽస్మై శాన్త స్స్వాద్యోనేః ప్రజాం ప్ర జనయతి వారుణేనై వైనం వరుణపాశా న్ముఞ్చతి దధిక్రావ్ణా పునాతి హిరణ్యం దక్షిణా పవిత్రం వై హిరణ్యం పునాత్యేవైనమ్ (౨)విన్దతే ప్రజాం [3]వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే త్పుత్రే జాతే యదష్టాకపాలో భవతి గాయత్రియైవైనం బ్రహ్మవర్చసేన పునాతి యన్నవకపాల స్త్రివృతైవాస్మి న్తేజో దధాతి యద్దశకపాలో విరాజైవాస్మి న్నన్నాద్యం దధాతి యదేకాదశకపాల స్త్రిష్టుభైవాస్మి న్నిన్ద్రియం దధాతి యద్ద్వాదశకపాలో జగత్యైవాస్మి న్పశూ న్దధాతి యస్మిఞ్జాత ఏతా మిష్టిం నిర్వపతి పూతః (౩)ఏవ తేజస్వ్యన్నాద ఇన్ద్రియావీ పశు మాన్భవత్యవ వా [4]ఏష సువర్గా ల్లోకా చ్ఛిద్యతే యో దర్శపూర్ణమాసయాజీ సన్నమావాస్యాం వా పౌర్ణమాసీం వాఽతిపాదయతి సువర్గాయ హి లోకాయ దర్శపూర్ణమాసా విజ్యేతే వైశ్వా

నరం ద్వాదశకపాలం నిర్వపే దమావాస్యాం వా పౌర్ణమాసీం వాఽతిపాద్య సంవత్సరో వా
అగ్ని ర్వైశ్వానర స్సంవత్సరమేవ ప్రీణాత్యథో సంవత్సర మేవాస్మా ఉప దధాతి సువర్గస్య
లోకస్య సమష్ట్యై (౪)అథో దేవతా ఏవాన్వారభ్య సువర్గం లోక మేతి [5]వీరహా వా ఏష
దేవానాం యోఽగ్ని ముద్వాసయతే న వా ఏతస్య బ్రాహ్మణా ఋతాయవః పురాఽన్న
మక్షన్నాగ్నేయ మష్టాకపాలం నిర్వపేద్వైశ్వానరం ద్వాదశకపాల మగ్ని ముద్వాసయిష్య
న్యదష్టాకపాలో భవత్యష్టాక్షరా గాయత్రీ గాయత్రో ఽగ్ని ర్యావానేవాగ్ని స్తస్మా ఆతిథ్యం
కరోత్యథో యథా జనం యతేఽవసం కరోతి తాదృక్ (౫)ఏవ తద్ద్వాదశకపాలో వైశ్వానరో
భవతి ద్వాదశ మాసా స్సంవత్సర స్సంవత్సరః ఖలు వా అగ్నే ర్యోని స్స్వామేవైనం యోనిం
గమయత్యాద్య మస్యాన్నం భవతి [6]వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే న్మారుతగ్ం సప్త
కపాలం గ్రామకామ [7]ఆహవనీయే వైశ్వానర మధి శ్రయతి గార్హపత్యే మారుతం పాపవస్యసస్య
విధృత్యై ద్వాదశకపాలో వైశ్వానరో భవతి ద్వాదశ మాసా స్సంవత్సర స్సంవత్సరేణైవాస్మై
సజాతాగ్ం శ్చ్యావయతి [8]మారుతో భవతి (౬)మరుతో వై దేవానాం విశో దేవవిశేనైవాస్మై
మనుష్యవిశ మవ రున్ద్ధే [9]సప్తకపాలో భవతి సప్తగణా వై మరుతో గణశ ఏవాస్మై సజాతానవ
రున్ద్ధే[10]ఽనూచ్యమాన ఆ సాదయతి విశమేవాస్మా అనువర్త్మానం కరోతి ॥ ౭ ॥

(ప్రజాకామ స్సంవత్సరః పునాత్యేవైనం పూత స్సమష్ట్యై తాదృఙ్మారుతో భవత్యేకాన్న త్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః॥

## వేదార్థ దీపిక

1. అర్థము: అభిశస్యమానః=పాపము చేయకపోయినను చేసినట్లుగ దూషింపఁబడు పురుషుఁడు, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశకపాలమ్=పండ్రెండు కపాలములలో సంస్కృతమైన (పురోడాశమును,) వారుణమ్=వరుణ దేవతాకమైన, చరుమ్=అన్నమును, దధిక్రాణ్ణే='దధిక్రావన్' అను దేవతకొఱకు, చరుమ్=అన్నమును, నిర్వపేత్=నిర్వాపముచే యవలయును. ద్వాదశకపాలః=ద్వాదశ కపాల పురోడాశము, వైశ్వానరః భవతి ఇతి యత్=వైశ్వానర దేవతాక మగుట ఏది కలదో, (అందుచే) వైశ్వానరః అగ్నిః=వైశ్వానరాగ్ని, సంవత్సరః వై=సంవత్సరాభిమాని దేవత. (యజమానుఁడు) సంవత్సరేణ=సంవత్సరాభిమాని దేవతచే, ఏనమ్=ఈ అగ్నిని, స్వదయతి=(బంధువులకు) ఇష్టునిగా చేయును. వర్ణమ్=ఆరోపింపఁబడుచున్న, పాపమ్=పాపమును, అపహతే=పోఁగొట్టుకొనును. వారుణేన=వరుణ సంబంధమైన యాగముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, (తనను) వరుణపాశాత్=వరుణపాశమునుండి, విముఞ్చతి=విడిపించును. దధిక్రాణ్ణా=దధిక్రావన్ దేవత కల యాగముచే, పునాతి=తన ఆత్మను పవిత్రముగా చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము: పాపము చేయక పోయినను చేసినట్లుగా ఆరోపింపఁబడు పురుషుఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును, వరుణ దేవతాక చరువును, దధిక్రావన్ దేవతకొఱకు చరువును, నిర్వాపము చేయవలయును. ద్వాదశకపాల పురోడాశము వైశ్వానర దేవతాక మగుటచే, వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవత అగుచున్నాఁడు. యజమానుఁడు సంవత్సరముచేతనే తన ఆత్మను బంధువుల కిష్టునిగా చేసికొనుచున్నాఁడు. ఆరోపింపఁబడు పాపమును పోఁగొట్టుకొనుచున్నాఁడు. వారుణ యాగముచే తన్ను వరుణ పాశమునుండి విడిపించుకొనుచున్నాఁడు. దధిక్రావన్ దేవత కల యాగముచే తన్ను పవిత్రునిగా చేసికొనుచున్నాఁడు.

2. అర్థము: (ఈ పూర్వోక్త కర్మయందు,) హిరణ్యమ్=బంగారము, దక్షిణా=దక్షిణ. హిరణ్యమ్=బంగారము, పవిత్రం వై=పవిత్రమైనది కదా! ఏనమ్=ఈ యజమానుని, పునాతి ఏవ=తప్పక పవిత్రునిగా చేయును. అస్య=ఈ యజమానునికి, అన్నమ్=అన్నము, ఆద్యమ్=తినుటకు యోగ్యము, (అత్తుం యోగ్యమ్=ఆద్యమ్, "అద-భక్షణే".) భవతి=అగుచున్నది. ప్రజాకామః=సంతానమును కోరు పురుషుఁడు, తామ్ ఏవ=పూర్వోక్తమైన ఇష్టినే, నిర్వపేత్=చేయవలెను. యః=ఎవఁడు, ప్రజాయై=సంతానముకొఱకు, అలం సన్=సమర్థుఁడయ్యును, ప్రజామ్=సంతానమును, న విన్దతే=పొందఁడో, ఏతస్య=ఇతనికి, సంవత్సరః వై=సంవత్సరాభిమాని దేవత అయిన అగ్ని, అశాన్తః=శాంతి నొందనిదై, ప్రజాయై=సంతానముకొఱకు, పశూనామ్=పశువులయొక్క, యోనిమ్=గర్భధారణస్థానమును, నిర్దహతి=పూర్తిగ దహించును. (అందుచే అతఁడు,) ప్రజామ్=సంతానమును, న విన్దతే=పొందుట లేదు. ద్వాదశకపాలః=ద్వాదశకపాల పురోడాశము, వైశ్వానరః భవతి ఇతి యత్=వైశ్వానర దేవతాక మగుట ఏది కలదో, (అందుచే) వైశానరః అగ్నిః=వైశ్వానరాగ్ని, సంవత్సరః=సంవత్సరాభిమాని దేవత. (యజమానుఁడు,) సంవత్సరమ్ ఏవ=సంవత్సరాభిమాని దేవతనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, శమయతి=శాంతింపఁజేయును. సః=ఆ అగ్ని, అస్మై=ఈ యజమానుని కొఱకు, శాన్తః=శాంతిని పొందినవాఁడై, స్వాత్ యోనేః=స్వీయమైన జన్మ స్థానమునుండి, ప్రజామ్=సంతానమును, ప్ర జనయతి=ప్రకర్షగా పుట్టించును. వారుణేన ఏవ=వరుణ దేవతకు సంబంధించిన యాగముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, వరుణపాశాత్=వరుణ పాశమునుండి, ముఞ్చతి=విడిపించును. దధిక్రాణ్ణా=దధిక్రావన్ దేవత కల యాగముచే, పునాతి=పవిత్రీకరించును. హిరణ్యం దక్షిణా=ఈ యాగమునందు బంగారము దక్షిణ. హిరణ్యమ్=బంగారము, పవిత్రం వై=పవిత్రమైనది కదా! (అది) ఏనమ్=ఈ యజమానుని, పునాతి ఏవ=తప్పక పవిత్రుని చేయును. (అయమ్=ఈ యజమానుఁడు,) ప్రజాం విన్దతే=సంతానమును పొందును.

తాత్పర్యము: సంతానమును కోరువాఁడు పూర్వోక్తమైన ఇష్టినే యజింపవలయును. ఎవఁడు సంతానముకొఱకు సమర్థుఁడయ్యును సంతానమును పొందఁడో అతనికి సంవత్సరాభిమాని దేవత అయిన అగ్ని శాంతి పొందనివాఁడై సంతానముకొఱకు పశువులయొక్క గర్భధారణ స్థానమును పూర్తిగా దహించి వేయును. అందుచే అతఁడు

సంతానమును పొందఁడు. ద్వాదశ కపాల పురోడాశము వైశ్వానర దేవతాక మగుటచే వైశ్వానరాగ్ని సంవత్సరాభిమానిదేవత అగుచున్నాఁడు. యజమానుఁడు సంవత్సరాభిమాని దేవతనే స్వోచితమైన భాగ ముచే శాంతి నొందించును. అతఁడు యజమానుని కొఱకు శాంతుఁడై భార్యా గర్భధారణ స్థానమునుండి సంతానమును పుట్టించును. వరుణ దేవతాకమైన యాగముచే యజమానుని వరుణ పాశమునుండి విడిపించును. దధిక్రావన్ దేవత కల యాగముచే పవిత్రీకరించును. ఈ యాగమునందు బంగారము దక్షిణ. బంగారము పవిత్రమైనది కదా! అది యజమానుని తప్పక పవిత్రుని చేయును. ఆ యజమానుఁడు సంతానమును పొందును.

3. అర్థము: పుత్రే జాతే=పుత్రుఁడు పుట్టఁగానే, (పుత్రజన్మము నిమిత్త మగుచుండఁగా, తండ్రి) వైశ్వానరం ద్వాద శకపాలమ్=వైశ్వానర దేవతాకమైన ద్వాదశకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. యత్=ఏ కారణముచేత, అష్టాకపాలః భవతి=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన పురోడాశ మగు చున్నదో, (అందుచే అగ్ని,) గాయత్రియా ఏవ=గాయత్రీ చ్ఛందస్సుతోడనే, ఏనమ్=ఈ యజమాన పుత్రుని, బ్రహ్మవర్చసేన=బ్రహ్మవర్చసముతో, పునాతి=పవిత్రీకరించును. యత్ నవకపాలః=ఏ కారణ ముచే నవకపాల పురోడాశ మగుచున్నదో, త్రివృతా ఏవ=త్రివృత్ స్తోత్రముచేతనే, అస్మిన్=ఈ కుమారుని యందు, తేజః=తేజస్సును, దధాతి=ఉంచును. యత్ దశకపాలః=ఎందువలన పురోడాశము దశకపాల మగునో, విరాజా ఏవ=విరాట్ ఛందస్సుచేతనే, అస్మిన్=ఈ కుమారునియందు, అన్నాద్యమ్=రాజామాత్య యోగ్యమైన అన్నమును, దధాతి=ఉంచును. యత్ ఏకాదశకపాలః=ఎందువలన పురోడాశము ఏకాదశ కపాల మగుచున్నదో, త్రిష్టుభా ఏవ=త్రిష్టుప్ ఛందస్సుచేతనే, అస్మిన్=ఈ కుమారునియందు, ఇన్ద్రియమ్= ఇంద్రియగతమైన సామర్థ్యమును, దధాతి=ఉంచును. యత్ ద్వాదశకపాలః=ఎందువలన పురోడాశము ద్వాదశ కపాల మగుచున్నదో, జగత్యా ఏవ=జగతీ చ్ఛందస్సుచేతనే, అస్మిన్=ఈ కుమారునియందు, పశూన్ దధాతి=పశువులను సమకూర్చును. యస్మిన్ జాతే=ఏ పుత్రుఁడు పుట్టఁగా, ఏతామ్ ఇష్టిమ్=ఈ ఇష్టిని, నిర్వపతి=నిర్వాపము చేయునో, (అతఁడు) పూతః=పవిత్రుఁడు, తేజస్వీ=తేజస్సు కలవాఁడు, అన్నాదః= అన్నము తినువాఁడు, ఇన్ద్రియావీ=ఇంద్రియ సామర్థ్యము కలవాఁడు, పశుమాన్=పశువులు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: పుత్రుఁడు పుట్టఁగానే తండ్రి వైశ్వానర దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయ వలెను. ఇచ్చట కపాలముల సంఖ్యకును స్తోత్ర సాధనీభూత ఋగ్గత సంఖ్యకును సామ్యము చెప్పఁబడినది. పురోడాశము అష్టాకపాల మగుటచే తండ్రి గాయత్రీ చ్ఛందస్సుచే కుమారునికి బ్రహ్మవర్చసము చేయును. పవిత్రీకరించును. గాయత్రీ చ్ఛందమునకు ఎనిమిది అక్షరములు. నవ కపాల మగుటచే త్రివృత్ స్తోత్రముచే కుమారునియందు తేజస్సు నుంచును. దశ కపాల మగుటచే విరాట్ ఛందముచే కుమారుని యందు రాజామాత్య యోగ్యమైన అన్నమును సమకూర్చును. విరాట్ ఛందమునకు పది యక్షరములు. ఏకాదశకపాల మగుటచే త్రిష్టుప్ ఛందస్సుచే అతనియందు ఇంద్రియ సామర్థ్యమును ఉంచును. ద్వాదశ కపాల మగుటచే జగతీ చ్ఛందస్సుచే అతనియందు పశువులను సమకూర్చును. ఏ పుత్రుఁడు పుట్టఁగానే తండ్రి ఈ ఇష్టిని యజించునో అతఁడు పవిత్రుఁడు, తేజస్సు కలవాఁడు, అన్నము తినువాఁడు, ఇంద్రియ సామర్థ్యము కలవాఁడు, పశువులు కలవాఁడు తప్పక అగును.

4. అర్థము: యః=ఏ పురుషుఁడు, దర్శపూర్ణమాసయాజీ=దర్శపూర్ణమాస యాగములను చేసినవాఁడై, అమావాస్యాం వా=అమావాస్యనాఁడు గాని, పౌర్ణమాసీం వా=పూర్ణిమనాఁడు గాని, అతిపాదయతి=ఇష్టిని అతిక్రమించునో, (చేయక మానునో) ఏషః=ఇతఁడు, సువర్గాత్ లోకాత్=స్వర్గలోకమునుండి, అవచ్ఛిద్యతే=భ్రష్టుఁడు చేయఁ బడుచున్నాఁడు. దర్శపూర్ణమాసౌ=దర్శపూర్ణమాసేష్టులు, సువర్గాయ లోకాయ హి=స్వర్గ లోకముకొఱకే కదా! ఇజ్యేతే=యజింపఁబడుచున్నవి, (యజమానుఁడు.) అమావాస్యాం వా=దర్శేష్టిని కాని, పౌర్ణమాసీం వా= పూర్ణమాసేష్టిని కాని, అతిపాద్య=అతిక్రమించి(నచో), వైశ్వానరమ్=వైశ్వానర దేవతాకమైన, ద్వాదశ

కపాలమ్=ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. వైశ్వానరః అగ్నిః=వైశ్వానరాగ్ని, సంవత్సరః వై=సంవత్సరాభిమాని దేవత కదా! (అందుచే యజమానుఁడు,) సంవత్సరమ్ ఏవ=సంవత్సరమునే, ప్రీణాతి=సంతోషపెట్టుచున్నాఁడు. అథో=సంతోషపెట్టిన పిమ్మట, (అయమ్=ఈ సంతుష్టుఁడైన వైశ్వానరాగ్ని,) సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=సమ్యగ్వ్యాప్తికొఱకు, అస్మై=ఈ యజమానునికై, ఉప దధాతి=సంవత్సరమును విచ్ఛేదరహితముగా చేయుచున్నాఁడు. అథో=పిమ్మట, (యజమానః=యజమానుఁడు,) దేవతాః ఏవ=దేవతలనే, అన్వారభ్య=ఆశ్రయించి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఎవఁడు దర్శపూర్ణమాస యాగములను చేసినవాఁడై అమావాస్యనాటి ఇష్టిని గాని, పూర్ణిమనాటి ఇష్టిని గాని అతిక్రమించునో, అతఁడు స్వర్గలోకమునుండి భ్రష్టుఁడు చేయఁబడును. దర్శపూర్ణమాసేష్టులు స్వర్గలోకము కొఱకే కదా యజింపఁబడుచున్నవి! అతఁడు అమావాస్యేష్టిని గాని, పూర్ణమాసేష్టిని గాని అతిక్రమించినచో వైశ్వానర దేవతాకమైన ద్వాదశకపాలపురోడాశమును, నిర్వాపము చేయవలయును. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవత అగుటచే అతఁడు సంవత్సరమునే సంతోషపెట్టు చున్నాఁడు. పిమ్మట ఆ వైశ్వానరాగ్ని స్వర్గలోకముయొక్క ప్రాప్తికొఱకు సంవత్సరాభిమాని దేవతనే అతనికి సన్నిహితునిగా చేయుచున్నాఁడు. పిమ్మట దేవతల నాశ్రయించి స్వర్గలోకమును పొందును. (సంవత్సరమునకు అమావాస్యా పూర్ణిమా దినములు అవయవము లగుటచే ఆ దినములలో పూర్వోక్త విధమున ఇష్టులను అనుష్ఠించినచో సంవత్సరమునకు విచ్ఛేదము కలుగదు. మఱియు సంవత్సరాభిమానియగు అగ్నికై పూర్వోక్తమైన పురోడాశమును నిర్వాపము చేసినచో సంవత్సరమునకే ప్రీతి యగును. సంవత్సరము సంతుష్టి నొందినప్పుడు సర్వదేవతలును సంతోషింతురు. అప్పుడు యజమానుఁడా దేవతల నాశ్రయించి వారి అనుగ్రహముచే స్వర్గమును పొందును.)

5. అర్థము: యః=ఎవఁడు, దేవానామ్=దేవతలలో, అగ్నిమ్=అగ్నిని, ఉద్వాసయతి=ఉద్వాసనము చేయునో, ఏషః=ఇతఁడు, వీరహా వై=అగ్నిని హత్యచేసిన దోషము కలవాఁ డగుచున్నాఁడు కదా! పురా=పూర్వము, ఋతాయవః=సత్యమును కోరునట్టి, బ్రాహ్మణాః=బ్రాహ్మణులు, ఏతస్య=ఇట్టివానియొక్క, అన్నమ్=అన్నమును, న అక్షన్=తినరైరి. అగ్నిమ్ ఉద్వాసయిష్యన్=అగ్నిని ఉద్వాసనము చేయఁగోరువాఁడు, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల పురోడాశమును, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. అష్టాకపాలో భవతి ఇతి యత్=పురోడాశము అష్టాకపాల మగుట ఏది కలదో, (దాని ప్రయోజన మేమనఁగా,) గాయత్రీ=గాయత్రి, అష్టాక్షరా=ఎనిమిది అక్షరములు కలది, భవతి=అగుచున్నది. అగ్నిః=అగ్ని, గాయత్రః=గాయత్రికి సంబంధించినవాఁడై యున్నాఁడు. యావాన్ ఏవ అగ్నిః=(గాయత్రీ సాహిత్యముచే,) అగ్ని ఎంత సమగ్ర స్వరూపుఁడో, తస్మై=ఆ అగ్నికొఱకు, ఆతిథ్యం కరోతి=యజమానుఁడు ఆతిథ్యము చేసిన వాఁడగును. అథో=తరువాత, యథా=ఏ విధముగ, జనమ్=దూరదేశమందున్న జనుని గూర్చి, యతే=వెళ్లువానికొఱకు, అవసం కరోతి=ఆప్తుఁడైన జనుఁడు పాథేయమును (దారి బత్తెమును) చేయునో, తాదృక్ ఏవ తత్=అట్టిదే అది. వైశ్వానరః=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశకపాలః=ద్వాదశకపాల పురోడాశము, భవతి=అగుచున్నది. సంవత్సరః=సంవత్సరము, ద్వాదశమాసాః=పండ్రెండు మాసములు కలది. సంవత్సరః=సంవత్సరము, అగ్నేః=అగ్నికి, యోనిః ఖలు=జన్మస్థానము కదా! (అందుచే యజమానుఁడు) స్వామ్ ఏవ యోనిమ్=స్వకీయమైన జన్మస్థానమును గూర్చియే, ఏనమ్=ఈ అగ్నిని, గమయతి=పొందించును. (అందుచే) అస్య=ఈ యజమానునికి, అద్యమ్ అన్నం భవతి=అర్హమైన అన్నము కలుగును.

తాత్పర్యము: ఎవఁడు అగ్నిని ఉద్వాసనము చేయునో అతఁడు దేవతలలో వీరుఁడైన అగ్నిని హత్య చేసినవాఁ డగును. పూర్వము సత్యమును కోరు బ్రాహ్మణులు అట్టివాని అన్నమును భక్షింపరైరి. అగ్నిని ఉద్వాసనము చేయఁగోరువాఁడు అగ్ని దేవతాకమైన అష్టాకపాల పురోడాశమును వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ

కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. పురోడాశము అష్టాకపాల మగుటచేతను గాయత్రి అష్టాక్షరములు కలది అగుటచేతను, అగ్ని గాయత్రికి సంబంధించిన వాఁ డగుటచేతను యజమానుఁడు, అగ్ని ఏ యితర దేవతతో కూడియున్నవాఁ డగునో, అతనికి ఆతిథ్యము చేసినవాఁ డగును. ఎట్లు దూర దేశమునందున్న జనుని గూర్చి పోవుచున్నవానికి ఆ ప్తుఁడు దారిబత్తెము నొసంగునో, అట్టిదే యిది కూడ. (అనఁగా ఈ అగ్ని కొసంగఁబడిన పురోడాశము కూడ స్వర్గమునకు పోవు దారిలో సాయపడును.) వైశ్వానర దేవతాకమైన పురోడాశము ద్వాదశ కపాల మగుచున్నది. సంవత్సరము పండ్రెండు మాసములు కలది. సంవత్సరము అగ్నికి జన్మస్థానము కదా! అందుచే యజమానుఁడు అగ్నిని స్వకీయమైన జన్మస్థానమును గూర్చియే పొందించుచున్నాఁడు. అతనికి అర్హమైన అన్నము కల్గును.

6. అర్థము: గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశ కపాలమ్= ద్వాదశ కపాల పురోడాశమును, మారుతమ్=మరుద్దేవతాకమైన, సప్తకపాలమ్=ఏడు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును, మరుద్దేవతాకమైన సప్తకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను.

7. అర్థము: పాపవస్యసస్య=బలవత్తమమైన పాపము కల హవిస్సుయొక్క, విధృత్యై=విభజనము కొఱకు, (యజ మానుఁడు) వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన పురోడాశమును, ఆహవనీయే=ఆహవనీయాగ్నియం దును, మారుతమ్=మరుద్దేవతాకమైన పురోడాశమును, గార్హపత్యే=గార్హపత్యాగ్నియందును, అధిశ్రయతి= పచనము చేయవలెను. వైశ్వానరః=వైశ్వానర దేవతాకమైన పురోడాశము, ద్వాదశకపాలః=పండ్రెండు కపా లములలో సంస్కృతమైనది, భవతి=కావలెను. సంవత్సరః=సంవత్సరము, ద్వాదశమాసాః=పండ్రెండు మాస ములు. సంవత్సరేణ ఏవ=సంవత్సరముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, సజాతాన్=భ్రాతృమిత్రా దులను, చ్యావయతి=వశులను గావించును.

తాత్పర్యము: మరుత్తు లుగ్రదేవత లగుటచే వారికి సంబంధించిన హవిస్సు పాపాధిక్యము కలది. తద్విభజనమునకై యజమానుఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును ఆహవనీయమందును మరుద్దేవ తాకమైన సప్తకపాల పురోడాశమును గార్హపత్యమందును పచనము చేయవలెను. వైశ్వానరాగ్ని దేవ తాకమైన పురోడాశము ద్వాదశకపాలము కావలెను. పండ్రెండు మాసములు సంవత్సరము. కావున సంవత్సరముచేతనే వైశ్వానరాగ్ని యజమానునికొఱకు భ్రాతృమిత్రాదులను వశులనుగా చేయును.

8. అర్థము: మారుతః=మరుద్దేవతాకమైన పురోడాశము, (సప్తకపాలము.) భవతి=అగును. మరుతః వై=మరుత్తులే, దేవానామ్=దేవతలలో, విశః=పన్ను చెల్లించు ప్రజలు. దేవవిశేన ఏవ=దేవతలలో ప్రజలైన మరుత్తుల చేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, మనుష్య విశమ్=మానవ ప్రజను, అవరుద్ధే=వశము చేయును.

తాత్పర్యము: మరుద్దేవతాకమైన పురోడాశము సప్తకపాలము. మరుత్తులు దేవతలలో పన్ను చెల్లించు ప్రజలు. దేవతలలో ప్రజలైన మరుత్తులచేతనే పురోడాశము యజమానుని కొఱకు మానవ ప్రజను వశ మొనరించును.

9. అర్థము: సప్తకపాలః భవతి=మరుద్దేవతాకమైన పురోడాశము సప్తకపాల మగుచున్నది. మరుతః=మరుత్తులు, సప్త గణాః వై=ఏడు గణములు కలవారు. (అందుచే అది)గణశః ఏవ=గణములుగానే (గుంపులుగానే) అస్మై= ఈ యజమానునికొఱకు, సజాతాన్=భ్రాతృ మిత్రాదులను, అవరుద్ధే=వశ మొనరించును.

తాత్పర్యము: మరుద్దేవతాకమైన పురోడాశము సప్తకపాలము. మరుత్తు లేడు గణములు కలవారు. అందుచే ఆ పురోడాశము గుంపులుగానే యజమానునికొఱకు సజాతులను వశ మొనరించును.

10. అర్థము: అనూచ్యమానే=సామిధేనీ ఋక్కులు పఠింపఁబడుచుండఁగానే, ఆ సాదయతి=మారుత హవిస్సును వేదియందుంచవలెను. (అందుచే పురోడాశము,) విశమ్ ఏవ=ప్రజనే, అస్మై=ఈ యజమానునికొఱకు, అనువర్త్మానమ్=అనుసరించి వర్తించుదానినిగా, కరోతి=చేయును.

తాత్పర్యము: మంత్రములు పఠింపఁబడుచుండఁగానే యజమానుఁడు పురోడాశమును వేదియందుంచవలెను. అది ప్రజను యజమాను ననుసరించి వర్తించుదానినిగా చేయును.

పంచమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]ఆదిత్యం చరుం నిర్వపే త్సఙ్గ్రామ ముపప్రయాస్య న్నియం వా అదితి రస్యామేవ పూర్వే ప్రతి తిష్ఠన్తి [2]వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే దాయతనం గత్వా సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సరః ఖలు వై దేవానా మాయతన మేతస్మాద్వా ఆయతనాద్దేవా అసురా నజయ న్యద్వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపతి దేవానా మేవాయతనే యతతే జయతి తగ్‍ం సఙ్గ్రామ మేతస్మిన్వా ఏతౌ మృజాతే (౧)[3]యో విద్విషాణయో రన్న మత్తి వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే ద్విద్విషాణయో రన్నం జగ్ధ్వా సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సర స్వదిత మేవాత్తి నాస్మిన్మృజాతే [4]సంవత్సరాయ వా ఏతౌ సమమాతే యౌ సమ మాతే తయో ర్యః పూర్వో ఽభిద్రుహ్యతి తం వరుణో గృహ్ణాతి వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే త్సమమానయోః పూర్వోఽభిద్రుహ్య సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సర మేవాఽఽప్త్వా నిర్వరుణమ్ (౨)పరస్తాదభి ద్రుహ్యతి నైనం వరుణో గృహ్ణా[5]త్యావ్యం వా ఏష ప్రతి గృహ్ణాతి యోఽవిం ప్రతి గృహ్ణాతి వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేదవిం ప్రతి గృహ్య సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సరస్వదితా మేవ ప్రతి గృహ్ణాతి నాఽఽవ్యం ప్రతి గృహ్ణాత్యాత్మనో వా ఏష మాత్రా మాప్నోతి [6]య ఉభయాదత్ప్రతి గృహ్ణాత్యశ్వం వా పురుషం వా వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే దుభయాదత్ (౩)ప్రతిగృహ్య సంవత్సరో వా అగ్ని ర్వైశ్వానర స్సంవత్సరస్వదితమేవ ప్రతిగృహ్ణాతి నాఽఽత్మనో మాత్రా

మాప్నోతి వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపే [7]త్సనిమేష్య న్సంవత్సరో వా అగ్ని ర్వైశ్వా నరో యదా ఖలు వై సంవత్సరం జనతాయాం చరత్యథ స ధనార్ఘో భవతి యద్వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపతి సంవత్సరసాతామేవ సనిమభి ప్రచ్యవతే దానకామా అస్మై ప్రజా భవన్తి [8]యో వై సంవత్సరమ్ (౪)ప్రయుజ్య న వి ముఞ్చత్యప్రతిష్ఠానో వై స భవత్యేత మేవ వైశ్వానరం పున రాగత్య నిర్వపే ద్యమేవ ప్రయుఙ్క్తే తం భాగధేయేన వి ముఞ్చతి ప్రతిష్ఠిత్యై [9]యయా రజ్జ్వోత్తమాం గామాజేత్తాం భ్రాతృవ్యాయ ప్ర హిణుయా న్నిరృతి మేవాస్మై ప్ర హిణోతి ॥ ౩॥

(మృజాతే నిర్వరుణం వపే దుభయాదద్యో వై సంవత్సరగ్ం షట్త్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే షష్ఠోఽనువాకః।

## వేదార్థదీపిక

1. అర్థము: సఙ్గ్రామమ్=యుద్ధమును గూర్చి, ఉపప్రయాస్యన్=వెళ్ళఁగోరువాఁడు, ఆదిత్యమ్=అదితి దేవతాకమైన, చరుమ్=చరువును (=హవిస్సును), నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఇయం వై=ఈ భూమియే, అదితిః=అదితి శబ్ద వాచ్యము. పూర్వే=(పూర్వులు), అస్యామ్ ఏవ=ఈ భూమియందే, ప్రతి తిష్ఠన్తి=(జయించినవారు) ప్రతిష్ఠావంతులు (స్థిరులు) ఐరి.

తాత్పర్యము: యుద్ధమును గూర్చి వెళ్ళఁగోరువాఁడు అదితి దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. ఈ అదితియే భూమి. పూర్వము జయము పొందినవా రీ భూమియందే ప్రతిష్ఠితు లైరి.

2. అర్థము: ఆయతనమ్=యుద్ధభూమిని, గత్వా=పొంది, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. వైశ్వానరః అగ్నిః వై=వైశ్వానరాగ్ని, సంవత్సరః వై=సంవత్సరాభిమాని దేవత కదా! సంవత్సరః వై=సంవత్సరమే, దేవానామ్=దేవతలకు, ఆయతనం ఖలు=స్థానము కదా! ఏతస్మాత్ వై ఆయతనాత్=ఈ యుద్ధభూమినుండియే, దేవాః=దేవతలు, అసురాన్=రాక్షసులను, అజయన్=జయించిరి. యత్=ఎందువలన, వైశ్వానరమ్=వైశ్వానర దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయునో (అందుచే యజమానుఁడు,) దేవానామ్ ఆయతనే ఏవ=దేవతల స్థానమునందే, యతతే=ప్రయత్నించుచున్నాఁడు. తం సఙ్గ్రామమ్=ఆ యుద్ధమును, జయతి=జయించును.

తాత్పర్యము: యుద్ధభూమిని పొంది యజమానుఁడు వైశ్వానర దేవతాకమైన ద్వాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవత కదా! సంవత్సరమే దేవతలకు స్థానము. ఈ యుద్ధభూమినుండియే దేవతలు రాక్షసులను జయించిరి. యజమానుఁ డెందువలన వైశ్వానర దేవతాకమైన ద్వాదశకపాల పురోడాశమును నిర్వాపముఁ చేయునో, అందుచే దేవతల స్థానమునందే ప్రయత్నించుచున్నాఁడు. ఆ యుద్ధమును జయించుచున్నాఁడు.

3. అర్థము: యః=ఎవఁడు, విద్విషాణయోః=ఒండొరులను చంపుటయం దుద్యుక్తులైన శత్రువులయొక్క, అన్నమ్=అన్నమును, అత్తి=తినునో, తస్మిన్ వై=అతనియందే, ఏతౌ=ఈ శత్రుయోధు లిరువురును, మృజాతే=తమ పాపమును సంక్రమింపఁ జేయుచున్నారు (ప్రక్షాళించుచున్నారు). విద్విషాణయోః=పాపులైన ఆ శత్రువులయొక్క, అన్నమ్=అన్నమును, జగ్ధ్వా=తిని, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశ కపాలమ్=ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. వైశ్వానరః అగ్నిః=వైశ్వానరాగ్ని, సంవత్సరః వై=సంవత్సరాభిమాని దేవత కదా! (యజమానుఁడు) సంవత్సర స్వదితమ్ అన్నమ్ ఏవ=సంవత్సర దేవతచే (భుజింపఁబడిన) నిర్దోషముగా చేయఁబడిన అన్నమునే, అత్తి=తినును. (అందుచే ఆ శత్రువులు,) అస్మిన్=ఈ యజమానునియందు, న మృజాతే=పాపమును సంక్రమింపఁ జేయరు.

తాత్పర్యము: ఒండొరులను హింసింప నుద్యుక్తులగు శత్రువుల అన్నము నెవఁడు తినునో అతనియం దా శత్రువులు తమ పాపమును సంక్రమింపఁ జేయుదురు. అట్టి శత్రువుల అన్నమును తినినవాఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవతయే. అందుచే యజమానుఁడు సంవత్సర దేవత (చే నిర్దోషీకృతమైన) తినిన అన్నమునే తినును. ఆ శత్రువు లతని యందు పాపమును సంక్రమింపఁ జేయరు.

4. అర్థము: యౌ=ఏ పురుషులు, సమమాతే=శపథము గైకొందురో, ఏతౌ=ఈ పురుషులు, సంవత్సరాయ వై=సంవత్సరాభిమాని దేవతకొఱకే, సమమాతే=శపథము గైకొందురు. తయోః=వారిరువురిలో, యః=ఎవఁడు, పూర్వః=మొదటివాఁడై, అభిద్రుహ్యతి=ద్రోహము చేయునో, తమ్=అతనిని, వరుణః=వరుణుఁడు, గృహ్ణాతి=గ్రహించును. (అతనికి జలోదరవ్యాధి కలుగును.) సమమానయోః=శపథము గ్రహించుచున్నవారిలో, పూర్వః=మొదటివాఁడు, అభిద్రుహ్య=ద్రోహము చేసి, వైశ్వానరం ద్వాదశకపాలమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును, వైశ్వానరః అగ్నిః=వైశ్వానరాగ్ని, సంవత్సంః వై=సంవత్సరాభిమాని దేవతయే. (ఆ యజమానుఁడు,) నిర్వరుణం సంవత్సరమ్ ఏవ=రోగ నివారక సంవత్సర దేవతనే, ఆప్త్వా=పొంది, పరస్తాత్=తరువాత, (వరుణుని అనుగ్రహము కోల్పోయిన శత్రువునకు) అభిద్రుహ్యతి=ద్రోహము చేయును. ఏనమ్=ఇతనిని, వరుణః=వరుణుఁడు, న గృహ్ణాతి=గ్రహింపఁడు. (రోగ మితనికి కలుగదు.)

తాత్పర్యము: ఏ పురుషులు శపథము గైకొందురో వారు సంవత్సరాభిమాని దేవతకొఱకే శపథము గైకొందురు. వారిరువురిలో ఎవఁడు మొదట ద్రోహము చేయునో అతనిని వరుణుఁడు (జలోదర రోగము) గ్రహించును. శపథము గ్రహించుచున్న వారిలో మొదట ద్రోహము చేసిన అతఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవతయే. యజమానుఁడు రోగనివారక సంవత్సర దేవతనే పొంది తరువాత వరుణుని అనుగ్రహము కోల్పోయిన (జలోదర వ్యాధి రహితుఁడై అని కొందఱు) శత్రువునకు ద్రోహము చేయును. ఇతనిని వరుణుఁడు (రోగము) గ్రహింపఁడు. (కలుగదు).

5. అర్థము: యః=ఎవఁడు, అవిమ్=గొఱ్ఱెను, ప్రతి గృహ్ణాతి=దానము చేసిన దానిని గ్రహించునో, ఏషః=ఇతఁడు, ఆవ్యం వై=శ్లేష్మరోగమును, (గొఱ్ఱె స్వభావము నని కొందఱు) ప్రతి గృహ్ణాతి=గ్రహించును. అవిమ్=గొఱ్ఱెను, ప్రతిగృహ్య=గ్రహించి, (అతఁడు) వైశ్వానరం ద్వాదశ కపాలం నిర్వపేత్=వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరః అగ్నిః సంవత్సరః వై=వైశ్వానరాగ్ని

సంవత్సరాభిమాని దేవత కదా! (కావున, ఈ యిష్టి చేసినవాఁడు,) సంవత్సర స్వదితామ్ ఏవ=సంవత్సర దేవతచే నిర్దోషీకృతమైన దానినే, ప్రతిగృహ్ణాతి=గ్రహించుచున్నాఁడు. అవ్యమ్=శ్లేష్మరోగ రూపమైన పాపమును, న ప్రతిగృహ్ణాతి=గ్రహించుట లేదు.

**తాత్పర్యము:** ఎవఁడు దానము చేసిన గొఱ్ఱెను గ్రహించునో అతఁడు శ్లేష్మరోగ రూపమైన పాపమును గ్రహించుచున్నాఁడు. అతఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవత కావున, నీ యిష్టి నాచరించు యజమానుఁడు సంవత్సర దేవతచే నిర్దోషముగా చేయఁబడిన దానినే ప్రతిగ్రహించును కాని, శ్లేష్మరోగరూపమైన పాపమును గ్రహించుట లేదు.

6. **అర్థము:** యః=ఎవఁడు, ఉభయాదత్=రెండువైపుల దంతములు గల, అశ్వం వా=గుఱ్ఱమును గాని, పురుషం వా=పురుషుని కాని, ప్రతి గృహ్ణాతి=ప్రతిగ్రహించునో, ఏషః=ఇతఁడు, ఆత్మనః వై మాత్రామ్=తన ఆత్మ యొక్క హింసను, ప్రతి గృహ్ణాతి=గ్రహించును. ఉభయాదత్=రెండువైపుల దంతములు గల దాని స్వరూపమును, ప్రతిగృహ్య=గ్రహించి, (అతఁడు,) వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేత్=వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరః అగ్నిః సంవత్సరః వై=వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవతయే. (యజమానుఁడీ యిష్టిని చేయుటచే,) సంవత్సర స్వదితమ్ ఏవ=సంవత్సర దేవతచే నిర్దోషీకృతమైన దానినే, ప్రతిగృహ్ణాతి=గ్రహించును. ఆత్మనః మాత్రామ్=తన ఆత్మ యొక్క హింసను, న ఆప్నోతి=పొందఁడు.

**తాత్పర్యము:** ఎవఁడు రెండు వైపుల దంతములు గల గుఱ్ఱమును గాని పురుషునిగాని ప్రతిగ్రహించునో, యితఁడు తన ఆత్మయొక్క హింసను గ్రహించును. రెండు వైపుల దంతములు కల దానిని గ్రహించి అతఁడు వైశ్వానర దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవతయే. యజమానుఁడీ యిష్టిని చేయుటచే సంవత్సర దేవతచే నిర్దోషము చేయఁబడిన దానినే గ్రహించును. అతఁడు తన ఆత్మహింసను పొందఁడు.

7. **అర్థము:** సనిమ్=ధన లాభమును, ఏష్యన్=పొందఁగోరువాఁడు, వైశ్వానరం ద్వాదశకపాలమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. వైశ్వానరః అగ్నిః సంవత్సరః వై=వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవతయే. యదా=ఎప్పుడు, (ధనహీనుఁడైన నరుఁడు,) సంవత్సరమ్=ఏఁడాదికాలము, జనతాయామ్=ధనికుల సముదాయమందు, చరతి ఖలు=సంచరించునో, అథ=అప్పుడు, సః=అతఁడు; ధనార్ఘః=ధన సంపన్నుఁడు, భవతి=అగును. యత్=ఎందువలన, వైశ్వానరం ద్వాదశ కపాలమ్=వైశ్వానర దేవతాకమైన ద్వాదశకపాల పురోడాశమును, నిర్వపతి=నిర్వాపము చేయునో, (అందుచే) సంవత్సర సాతామ్ ఏవ=సంవత్సర దేవతచేతనే యీయఁబడిన, సనిమ్=ధనమును, అభి ప్ర చ్యవతే=పొందుచున్నాఁడు. ప్రజాః=ప్రజలు, అస్మై=ఇతనికొఱకు, దాన కామాః=దానము చేయఁగోరువారు, భవన్తి=అగుదురు.

**తాత్పర్యము:** ధన లాభమును పొందఁగోరువాఁడు వైశ్వానరాగ్ని దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్వానరాగ్ని సంవత్సరాభిమాని దేవతయే. ఎప్పుడు దరిద్రుఁడు సంవత్సరకాలము ధనికుల సముదాయమందు చరించునో అప్పు డతఁడు ధన సంపన్నుఁ డగును. ఎందువలన నతఁడు వైశ్వానర దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయునో అందుచే సంవత్సర దేవతచేతనే యీయఁబడిన ధనమును పొందును. ప్రజ లతనికొఱకు దానము చేయఁగోరువా రగుదురు.

8. **అర్థము:** యః వై=ఎవఁడైతే, సంవత్సరమ్=సంవత్సరాభిమాని దేవతను, ప్రయుజ్య=ప్రయోగించి, న విముఞ్చతి=ఉపసంహారము చేయఁడో, సః=అతఁడు, అప్రతిష్ఠానః వై భవతి=ప్రతిష్ఠ లేనివాఁడే అగుచున్నాఁడు. పునః ఆగత్య=(అట్టి యజమానుఁడు ఇంటికి) తిరిగి వచ్చి, తమ్ ఏవ వైశ్వానరమ్=ఆ వైశ్వానరాగ్ని దేవతాక

పురోడాశమునే, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. యమ్ ఏవ=(ప్రథమమున) ఏ అగ్నిని, ప్రయుఙ్క్తే= ప్రతిష్ఠాపనము చేయునో, తమ్=ఆ అగ్నిని, ప్రతిష్ఠిత్యై=స్వ ప్రతిష్ఠకొఱకు, భాగధేయేన=(స్వోచితమైన) భాగముచే, వి ముఞ్చతి=బంధనమునుండి విడుచును.

తాత్పర్యము: ఎవఁడు సంవత్సరాభిమానిదేవతను ప్రయోగించి ఉపసంహారము చేయఁడో అతఁడు ప్రతిష్ఠ లేనివాఁ డగును. అతఁడు మరల నింటికి (దాతృ సమూహమునుండి) వచ్చి ఆ వైశ్వానరాగ్ని దేవతాక పురోడాశమునే నిర్వాపము చేయవలెను. అతఁడు మొదట నే అగ్నిని ప్రయోగించునో, ఆ అగ్నినే స్వ ప్రతిష్ఠకొఱకు బంధనము నుండి విడిపించినవాఁ డగును.

9. అర్థము: యయా రజ్జ్వా=ఏ త్రాటిచే, ఉత్తమామ్=దాత లిచ్చిన గోవులలో చివరి గోవును, ఆజేత్=బంధించునో, తామ్=దానిని, భ్రాతృవ్యాయ=శత్రువుకొఱకు, ప్ర హిణుయాత్=గోష్ఠములో విడువవలెను (పంపవలెను). అప్పుడు, అస్మై=ఈ శత్రువుకొఱకు, నిరృతిమ్ ఏవ=పాపాభిమాని దేవతనే, ప్ర హిణోతి=పంపినవాఁ డగును.

తాత్పర్యము: యజమానుఁడు దాతృ దత్తములైన గోవులలో చివరి ఆవును ఏ త్రాటితో బంధించునో దానిని శత్రువుకొఱకు గోష్ఠమునకు పంపవలెను. అప్పు డతఁడు శత్రువుకొఱకు పాపదేవతనే (దారిద్ర్య రాక్షసునే, దురదృష్ట దేవతనే) పంపుచున్నాఁడు.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]ఐన్ద్రం చరుం నిర్వపేత్పశుకామ ఐన్ద్రా వై పశవ ఇన్ద్రమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై పశూన్ప్ర యచ్ఛతి పశుమానేవ భవతి [2]చరుర్భవతి స్వాదేవాస్మై యోనేః పశూన్ప్ర జనయతి[3]న్ద్రాయేన్ద్రియావతే పురోడాశమేకాదశకపాలం నిర్వపేత్పశుకామ ఇన్ద్రియం వై పశవ ఇన్ద్రమేవేన్ద్రియావన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి సః (౧)ఏవాస్మా ఇన్ద్రియం పశూన్ప్ర యచ్ఛతి పశుమానేవ భవ[4]తీన్ద్రాయ ఘర్మవతే పురోడాశమేకాదశకపాలం నిర్వపేద్బ్రహ్మవర్చసకామో బ్రహ్మవర్చసం వై ఘర్మ ఇన్ద్రమేవ ఘర్మవన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మిన్బ్రహ్మవర్చసం దధాతి బ్రహ్మవర్చస్యేవ భవ[5]తీన్ద్రాయార్కవతే పురోడాశమేకాదశకపాలం నిర్వపేదన్నకామోఽర్కో వై దేవానామన్నమిన్ద్రమేవార్కవన్తగ్ం స్వేన భాగధేయేన (౨)ఉప ధావతి స ఏవాస్మా అన్నం ప్ర యచ్ఛత్యన్నాద ఏవ భవ[6]తీన్ద్రాయ ఘర్మవతే పురోడాశమేకాదశకపాలం నిర్వపేదిన్ద్రాయేన్ద్రియావత ఇన్ద్రాయార్కవతే భూతికామో యదిన్ద్రాయ ఘర్మవతే నిర్వపతి శిర ఏవాస్య తేన కరోతి యదిన్ద్రాయేన్ద్రియావత ఆత్మానమేవాస్య తేన కరోతి యదిన్ద్రాయార్కవతే భూత ఏవాన్నాద్యే ప్రతి తిష్ఠతి భవత్యే[7]వేన్ద్రాయ (౩)అగ్ంహోముచే పురోడాశమేకాదశకపాలం నిర్వపేద్యః పాప్మనా గృహీతః స్యాత్పాప్మా వా అగ్ంహ ఇన్ద్రమేవాగ్ంహోముచగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం పాప్మనో ఽగ్ంహసో ముఞ్చ[8]తీన్ద్రాయ వైమృధాయ పురోడాశమేకాదశకపాలం

నిర్వపేద్యం మృధోఽభి ప్రవేపేర న్రాష్ట్రాణి వాఽభి సమియు రిన్ద్రమేవ వై మృధగ్ం స్వేన

భాగధేయేనోప ధావతి స ఏవాస్మా న్మృధః (౪)అప హన్తీన్ద్రాయ త్రాత్రే పురోడాశ మేకాదశ

కపాలం నిర్వపే ద్బద్ధో వా పరియత్తో వేన్ద్రమేవ త్రాతారగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స

ఏవైనం త్రాయత [10]ఇన్ద్రాయార్కాశ్వమేధవతే పురోడాశ మేకాదశకపాలం నిర్వపేద్యం మహా

యజ్ఞో నోపనమేదేతే వై మహాయజ్ఞస్యాన్త్యే తనూ యదర్కాశ్వమేధా విన్ద్రమేవార్కాశ్వమేధ

వన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మా అన్తతో మహాయజ్ఞం చ్యావయత్యుపైనం

మహాయజ్ఞో నమతి ॥ ౫ ॥ (ఇన్ద్రియావన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి సోఽర్కవన్తగ్ం

స్వేన భాగధేయేనైవేన్ద్రాయాస్మా న్మృధోఽస్మై సప్త చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే సప్తమోఽనువాకః ॥

## వేదార్థదీపిక

1\. **అర్థము:** పశుకామః=పశువులను కోరువాఁడు, ఐన్ద్రమ్=ఇంద్రదేవతాకమైన, చరుమ్=అన్నమును, (హవిస్సును) నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. పశవః=పశువులు, ఐన్ద్రాః వై=ఇంద్ర సంబంధములైనవి కదా! (ఇంద్ర స్వామికములైనవి. సః=ఆ యజమానుఁడు,) ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, ప్ర యచ్ఛతి=ఇచ్చును. పశుమాన్=(అతఁడు) పశువులు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

**తాత్పర్యము:** పశువులను కోరువాఁ డింద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. పశువు లింద్రునికి సంబంధించినవి. యజమానుఁ డింద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే అతనికి పశువుల నిచ్చును. అతఁడు పశువులు కలవాఁడు తప్పక అగును.

2\. **అర్థము:** చరుః=చరువు, భవతి=నిష్పాదనీయ మగుచున్నది. (ఇన్ద్రః=ఇంద్రుఁడు,) స్వాత్ యోనేః ఏవ=పశువుల స్వకీయమైన జన్మస్థలము నుండియే, పశూన్=పశువులను, ప్ర జనయతి=పుట్టించుచున్నాఁడు.

**తాత్పర్యము:** వాజపేయ క్రతువున నివరి ధాన్యపు చరువును గుఱ్ఱముచే వాసన చూపింతురు. అట్లే అశ్వమేధమున అశ్వముచే అన్నము తినిపింతురు. భక్షితమైన ఆ అన్నము పుట్టఁబోవు గుఱ్ఱములకు రేతోరూపమైన కారణ మగుచున్నది. అందుచేతనే చరు విచ్చుట పశూత్పాదకముగా వర్ణింపఁబడినది. ఈ యిష్టియందు చరువు నిష్పాదనీయ మగుచున్నది. ఇంద్రుఁడు పశువుల ఉత్పత్తికి కారణమైన చరువునుండియే పశువులను పుట్టించును.

3. అర్థము: పశుకామః=పశువులను కోరువాఁడు, ఇన్ద్రియావతే=ప్రభూతమైన ఇంద్రియ బలము కల, ఇన్ద్రాయ= ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలం పురోడాశమ్=పదొకండు కపాలములలో సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. పశవః=పశువులు, ఇన్ద్రియం వై =ఇంద్రియ బలమే, (యజమానుఁడు,) ఇన్ద్రియావన్తమ్=ప్రభూతేంద్రియ బలము కల, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, పశూన్=పశువులను, ప్ర యచ్ఛతి=ఇచ్చును. (యజమానుఁడు,) పశుమాన్= పశువులు కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: పశువులను కోరువాఁడు ప్రభూతమైన ఇంద్రియ బలము కల ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఘృత క్షీరాదులచే నింద్రియమును వృద్ధిచేయునవి కావున పశువు లింద్రియమని చెప్పఁబడినవి. యజమానుఁ డింద్రియ బలము గల యింద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే యజమానుని కింద్రియమును పశువులను ఇచ్చును. యజమానుఁడు పశువులు కలవాఁడు తప్పక అగును.

4. అర్థము: బ్రహ్మవర్చస కామః=(వేద శాస్త్రాధ్యయన దీప్తి) బ్రహ్మవర్చసమును కోరువాఁడు, ఘర్మవతే=బ్రహ్మవర్చసము కల, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశమ్=ఏకాదశ (పదొకండు) కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. బ్రహ్మవర్చసం వై=బ్రహ్మవర్చసమే, ఘర్మః=వేదశాస్త్రాధ్యయనజాత దీప్తి. (యజమానుఁడు) ఘర్మవన్తమ్=బ్రహ్మవర్చస్సు కల, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మిన్= ఇతనియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దధాతి=కలిగించును. (యజమానః=యజమానుఁడు) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చస్సుకలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: శ్రుతాధ్యయన దీప్తియే బ్రహ్మవర్చసము. దానిని కోరువాఁడు బ్రహ్మవర్చసము కల ఇంద్రునికొఱ కేకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రహ్మవర్చసమే వేదశాస్త్రాధ్యయన దీప్తి. (ఘర్మము) యజమానుఁడు బ్రహ్మవర్చసము కల ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే ఇతనికి బ్రహ్మవర్చసమును కలిగించును. అతఁడు బ్రహ్మవర్చసము కలవాఁడు తప్పక అగును.

5. అర్థము: అన్నకామః=అన్నమును కోరువాఁడు, అర్కవతే, ఇన్ద్రాయ=అన్నవంతుఁడైన ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాలమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. అర్కః వై=అర్క శబ్దార్థమే, దేవానామ్=దేవతలయొక్క, అన్నమ్=అన్నము. (యజమానుఁడు,) అర్కవన్తమ్ ఇన్ద్రమ్ ఏవ=అన్నవంతుఁడైన ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛతి= ఇచ్చును. (సః=ఆ యజమానుఁడు) అన్నాదః=అన్నము తినువాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: అన్నమును కోరువాఁ డన్నవంతుఁడైన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. అర్క శబ్దార్థమే దేవతలయొక్క అన్నము. యజమానుఁడు అన్నవంతుఁడైన ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడు యజమానుని కొఱకు అన్నము నిచ్చును. అతఁ డన్నమును తినువాఁడు తప్పక అగును.

6. అర్థము: భూతికామః=ఐశ్వర్యమును కోరువాఁడు; ఘర్మవతే ఇన్ద్రాయ=బ్రహ్మవర్చసము కల ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాలమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అట్లే) ఇన్ద్రియావతే=ఇంద్రియశక్తి కల ఇంద్రునికొఱకును, అర్కవతే ఇన్ద్రాయ=అన్నము గల ఇంద్రునికొఱకును, (పూర్వోక్తమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను.) ఘర్మవతే ఇన్ద్రాయ నిర్వపతి ఇతి యత్= బ్రహ్మవర్చసము కల ఇంద్రునికొఱకు నిర్వాప మొనరించుట యేది కలదో, తేన=దానిచే, (అధ్వర్యుఁడు)

అస్య=ఈ యజమానునికి, శిరః ఏవ=శిరస్సునే, కరోతి=చేయుచున్నాఁడు. (అనఁగా సభయం దున్నత శిరస్కునిఁ చేయుచున్నాఁడు.) ఇన్ద్రియావతే ఇన్ద్రాయ నిర్వపతి ఇతి యత్=ఇంద్రియవంతుఁడైన ఇంద్రుని కొఱకు నిర్వాప మొనరించుట యేది కలదో, తేన=దానిచే, అస్య=ఈ యజమాని (కి); ఆత్మానమ్ ఏవ=పుష్ట శరీరమును, కరోతి=చేయుచున్నాఁడు. అన్నవతే ఇన్ద్రాయ నిర్వపతి ఇతి యత్=అన్నవంతుఁడైన ఇంద్రునికొఱకు నిర్వాప మొనరించుట యేది కలదో, తేన=దానిచే, (యజమానుఁడు,) భూతః ఏవ=ఐశ్వర్యమును పొందినవాఁడేయై, అన్నాద్యే=యోగ్యమైన అన్నమందు, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. భవతి ఏవ=ఐశ్వర్యవంతుఁడు తప్పక అగును.

తాత్పర్యము: ఐశ్వర్యమును కోరువాఁడు బ్రహ్మవర్చసము కల ఇంద్రుని కొఱ కేకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అట్లే ఇంద్రియశక్తి కల ఇంద్రునికొఱకును, అన్నవంతుఁడగు ఇంద్రునికొఱకును, బ్రహ్మవర్చసము కల ఇంద్రునికొఱకును, పూర్వోక్తమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రహ్మవర్చసము కల ఇంద్రుని కా నిర్వాపము చేయుటచే అధ్వర్యుఁ డాతని సభలం దున్నత శిరస్కుని చేయును. ఇంద్రియశక్తి కల యింద్రుని కా నిర్వాపము చేయుటచే నధ్వర్యుఁ డతని పుష్టశరీరుని కావించును. అన్నవంతుఁడగు నింద్రునికి నిర్వాపము చేయుట యేది కలదో దానిచే యజమానుఁడు ఐశ్వర్యమును పొందినవాఁడై యోగ్యమయిన అన్నమందు ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. అతఁ డైశ్వర్యవంతుఁడు తప్పక అగును.

7. అర్థము: యః=ఎవఁడు, పాప్మనా=పాపముచే, గృహీతః స్యాత్=గ్రహింపఁబడినవాఁ డగునో, (పాపి అగునో, అతఁడు,) అంహోముచే ఇన్ద్రాయ=పాపమును పోఁగొట్టునట్టి ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. పాప్మా వై=నిషిద్ధ కర్మాచరణ జాతమైన పాపమే, అంహః=అంహశ్శబ్ద వాచ్యమైన పాపము. (యజమానుఁడు,) అంహోముచమ్ ఇన్ద్రమ్ ఏవ=పాపమును పోఁగొట్టు ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉపధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, ఏనమ్=ఈ యజమానుని, పాప్మనః అంహసః=నిషిద్ధాచరణ జాత పాపరూపమగు అంహస్సు నుండి, ముఞ్చతి=విడిపించును.

8. అర్థము: యమ్=ఎవనిని, మృధః=శత్రువులు; అభి ప్రవేపేరన్=భయపెట్టుదురో, వా=లేక, రాష్ట్రాణి=దేశములను, అభి సమయుః=అంతటను నాశము చేయుటకు యత్నింతురో, (అతఁడు,) వై మృధాయ=శత్రు నాశకుఁడగు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశమ్, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (యజమానుఁడు,) వై మృధమ్=శత్రునాశకుఁడగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, స్వేన భాగధేయేన ఉపధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మాత్=ఈ యజమానునినుండి, మృధః=శత్రువులను, అపహన్తి=తొలఁగించుచున్నాఁడు. (సంహరించుచున్నాఁడు.)

తాత్పర్యము: ఏ రాజును శత్రువులు కలఁత పెట్టుదురో, లేక అతని రాష్ట్రముల నంతటను నాశము చేయుటకు యత్నింతురో అతఁడు శత్రునాశకుఁడగు నింద్రునికొఱ కేకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అతఁడు శత్రునాశకుఁడగు ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే అతనినుండి శత్రువులను సంహరించును. (తొలఁగించును).

9. అర్థము: బద్ధః వా=సంకెళ్ళచే బంధింపఁబడినవాఁడు కాని, పరియత్తః వా=భటులచే అడ్డగింపఁబడినవాఁడు కాని, త్రాత్రే ఇన్ద్రాయ=రక్షకుఁడైన ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశం నిర్వపేత్=ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను (అతఁడు,) త్రాతారమ్ ఇన్ద్రమ్ ఏవ=రక్షకుఁడైన ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, ఏనమ్=ఇతనిని, త్రాయతే=రక్షించును.

తాత్పర్యము: శృంఖలాబద్ధుఁడు కాని, భటులచే నడ్డగింపఁబడినవాఁడు కాని రక్షకుఁడైన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అతఁడు రక్షకుఁడైన ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే ఇతనిని రక్షించును.

10. అర్థము: యమ్=ఏ పురుషుని, మహాయజ్ఞః=అశ్వమేధ రాజసూయాది రూపమైన గొప్ప యజ్ఞము, న ఉప నమేత్=పొందదో, (అతఁడు) అర్కాశ్వమేధవతే=అశ్వమేధ సాధనమైన అగ్నిని, అశ్వమేధ ఫలభూతుఁడైన ఆదిత్యుని కలిగియున్న, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశం నిర్వపేత్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. యత్=ఎందువలన, ఏతే వై అర్కాశ్వమేధౌ=ఈ అగ్న్యాదిత్యులే, మహాయజ్ఞస్య=గొప్ప యజ్ఞమునకు, అన్త్యే తనూ=ప్రారంభమందును సమాప్తియందును ఉండు శరీరములో, (అగ్ని ప్రారంభమునందును, ఆదిత్యుఁడు ఫలరూపుఁడుగా సమాప్తియందును ఉందురు. అందువలన యజమానుఁడు,) అర్కాశ్వమేధ వన్తమ్=అగ్న్యాదిత్యులు కల, (వారికి స్వామియైన) ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, అస్మై=ఇతనికొఱకు, అన్తతః=సమీపమునందు (చివరననికొందఱు) మహాయజ్ఞమ్=గొప్ప యజ్ఞమును, చ్యావయతి=ప్రేరణ చేయును. మహాయజ్ఞః=అశ్వమేధాదియగు గొప్ప యజ్ఞము, ఏనమ్=ఈ యజమానుని, ఉప నమతి=పొందును.

తాత్పర్యము: ఏ పురుషుని అశ్వమేధ రాజసూయాదికమైన మహాయజ్ఞము పొందదో, అతఁడు అశ్వమేధ సాధనమైన అగ్నిని, తత్ఫలభూతుఁడైన ఆదిత్యుని కలిగియున్న ఇంద్రునికొఱ కేకాదశ కపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఎందువలన ఈ అగ్న్యాదిత్యులు మహాయజ్ఞమునకు ప్రారంభ సమాప్త అందుండు శరీరములో, అందువలన యజమానుఁ డర్కాదిత్యులకు స్వామియగు ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే ఇతనికొఱకు సమీపమునందు (చివర) మహాయజ్ఞమును ప్రేరణ చేయును. ఇతనిని మహాయజ్ఞము పొందును.

సప్తమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే అష్టమోఽనువాకః।

మూలము: [1]ఇన్ద్రాయాన్వృజవే పురోడాశ మేకాదశకపాలం నిర్వపేద్గ్రామకామ ఇన్ద్రమేవాన్వృజుగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై సజాతా ననుకా న్కరోతి గ్రామ్యేవ భవ[2]తీన్ద్రాణ్యై చరుం నిర్వపే [2]ద్యస్య సేనాఽసగ్ంశితేవ స్యాదిన్ద్రాణీ వై సేనాయై దేవతేన్ద్రాణీమేవ స్వేన భాగధేయేనోప ధావతి సైవాస్య సేనాగ్ం సగ్ం శ్యతి [3]బల్బజానపి (౧)ఇధ్మే సం నహ్యే ద్గౌర్యత్రాధిష్కన్నా న్యమేహ త్తతో బల్బజా ఉదతిష్ఠ న్గవామేవైనం న్యాయమపినీయ గా వేదయ[4]తీన్ద్రాయ మన్యుమతే మనస్వతే పురోడాశ మేకాదశకపాలం నిర్వపే త్సఙ్గ్రామే సంయత్త ఇన్ద్రియేణ వై మన్యునా మనసా సఙ్గ్రామం జయ[5]తీన్ద్రమేవ మన్యుమన్తం మన స్వన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్నిన్ద్రియం మన్యుం మనో దధాతి జయతి తమ్ (౨)సఙ్గ్రామ మేతామేవ నిర్వపేద్యో హతమనా స్స్వయంపాప ఇవ స్యాదేతాని హి వా ఏతస్మా దపక్రాన్తాన్య థైవ హతమనా స్స్వయంపాప ఇన్ద్రమేవ మన్యుమన్తం మన స్వన్తగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్నిన్ద్రియం మన్యుం మనో దధాతి న హతమనా స్స్వయంపాపో భవ[6]తీన్ద్రాయ దాత్రే పురోడాశ మేకాదశకపాలం నిర్వపేద్యః కామయేత దానకామా మే ప్రజాస్స్యుః (౩)ఇతీన్ద్రమేవ దాతారగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై దానకామాః ప్రజాః కరోతి దానకామా అస్మై ప్రజా భవ[7]న్తీన్ద్రాయ ప్రదాత్రే పురోడాశ మేకాదశకపాలం నిర్వపేద్యస్మై ప్రత్తమివ సన్న ప్రదీయేతేన్ద్రమేవ

ప్రదాతారగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై ప్రదాపయతీన్ద్రాయ సుత్రామ్ణే పురో

డాశ మేకాదశకపాలం నిర్వపేదపరుద్ధో వా (ఽ)అపరుధ్యమానో వేన్ద్రమేవ సుత్రామాణగ్ం

స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం త్రాయతే ఽనపరుధ్యో భవతీన్ద్రో వై సదృఙ్దేవతాభి

రాసీత్స న వ్యావృత మగచ్ఛత్స ప్రజాపతి ముపాధావ త్తస్మా ఏత మైన్ద్ర మేకాదశకపాలం

నిరవప త్తేనైవాస్మి న్నిన్ద్రియ మదధాచ్ఛక్వరీ యాజ్యానువాక్యే అకరో ద్వజ్రో వై శక్వరీ స

ఏనం వజ్రో భూత్వై ఐన్ధ (ఽ)సో ఽభవత్సో ఽబిభేదుద్యతః ప్ర మా ధక్ష్యతీతి స ప్రజాపతిం

పున రుపాధావత్స ప్రజాపతి శ్శక్వర్యా అధి రేవతీం నిరమిమీత శాన్త్యా అప్రదాహాయ [10]యో

ఽలగ్ం శ్రియై సన్త్సదృఙ్సమానై స్స్యాత్తస్మా ఏత మైన్ద్ర మేకాదశకపాలం నిర్వపే దిన్ద్ర

మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్నిన్ద్రియం దధాతి రేవతీ పురోనువాక్యా భవతి

శాన్త్యా అప్రదాహాయ శక్వరీ యాజ్యా వజ్రో వై శక్వరీ స ఏనం వజ్రో భూత్వా ఇన్ద్ధే

భవత్యేవ ॥౧౫॥ (అపి తగ్ం స్యాదైన్ద్ర భవతి చతుర్దశ చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే షష్ఠమోఽనువాకః॥

## వేదార్థదీపిక

1. అర్థము: గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, అన్వృజవే=అనుకూలుఁడు, ఋజుత్వము కలవాఁడును అగు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలమ్=పదునొకండు కపాలములలో సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు) అన్వృజుమ్=అనుకూలుఁడు ఋజుత్వము కలవాఁడు నగు, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, అస్మై=ఇతనికొఱకు, సజాతాన్=భ్రాతృ మిత్రాదులను, అనుకాన్=అనుకూలురను, కరోతి=చేయును. (యజమానుఁడు,) గ్రామీ=గ్రామస్వామి, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడనుకూలుఁడును ఋజుత్వము కలవాఁడును నగు నింద్రునికొఱ కేకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అతఁ డనుకూలుఁడును ఋజుత్వము కలవాఁడును నగు నింద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే యితనికొఱకు భ్రాతృ మిత్రాదుల ననుకూలురుగా చేయును. ఇతఁడు గ్రామస్వామి తప్పక యగును.

2. అర్థము: యస్య=ఎవనియొక్క, సేనా=సేన, అసంశితా ఇవ స్యాత్=తీక్ష్ణముకానిదై స్వకార్య క్షమము కానిదానివలె నగునో, (అతఁడు) ఇన్ద్రాణ్యై=ఇంద్రుని భార్యకొఱకు, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఇంద్రాణీ వై=ఇంద్రాణియే, సేనాయై=సేనయొక్క, దేవతా=దేవత. (యజమానుఁడు,) ఇన్ద్రాణీమ్ ఏవ=ఇంద్రాణినే, స్వేన భాగధేయేన ఉపధావతి. సా ఏవ=ఆ ఇంద్రాణియే, అస్య=ఇతనియొక్క, సేనామ్=సేనను, సంశ్యతి=చాల తీక్ష్ణముగా చేయును.

తాత్పర్యము: ఎవనిసేన తీక్ష్ణము కానిదై కార్యక్షమము కానిదానివలె నగునో అతఁడు ఇంద్రుని భార్యకొఱకు చరువును (హవిస్సును) నిర్వాపము చేయవలెను. ఇంద్రాణియే సేనకు దేవత. యజమానుఁ డింద్రాణినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆమెయే యితని సేనను తీక్ష్ణమును స్వకార్య క్షమమును చేయును.

3. అర్థము: (యజమానః=యజమానుఁడు,) ఇధ్మే=సమిధయందు, బల్బజానపి=తృణవిశేషములను కూడ, సంనహ్యేత్=బాగుగ కట్టవలెను. యత్ర=ఎచ్చట, గౌః=ఆవు, అధిష్కన్నా=అధికమైన పురీషమును పొంది, (ఆచ్ఛాదింపఁబడినదై అని కొందఱు) న్యమేహత్=మూత్రము విసర్జించెనో, తతః=అచ్చటనుండి, బల్బజాః=తృణవిశేషములు, ఉదతిష్ఠన్=మొలచెను. ఏనమ్=ఈ యజమానుని, గవామ్ ఏవ=గోవులయొక్కయే, న్యాయమ్=మార్గమును, అపినీయ=నడిపించి, గాః=గోవులను, వేదయతి=పొందించును.

తాత్పర్యము: యజమానుఁడు సమిధయందు తృణవిశేషములను కూడ కలిపి కట్టవలెను. ఎచ్చట గోవు అధికమైన పురీషము పొందినదై మూత్రము విసర్జించెనో అచ్చటనుండియే తృణవిశేషములు మొలచెను. యజమానుని గోవుల మార్గమునే అనుసరించునట్లు చేసి గోవులను పొందించును.

4. అర్థము: సఙ్గ్రామే=యుద్ధము; సంయత్తే (సతి)=సంప్రాప్తము కాఁగా, మన్యుమతే=కోపము కలవాఁడును, మనస్వతే=ధీరత్వము కలవాఁడును అగు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశమ్, నిర్వపేత్=ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. (అతఁడు,) ఇన్ద్రియేణ వై=ఇంద్రియ బలము చేతను, మన్యునా=కోపముచేతను, మనసా=ధీరత్వముచేతను, సఙ్గ్రామమ్=యుద్ధమును, జయతి=జయించును. మన్యుమన్తమ్=కోపము కలిగినట్టియు, మనస్వన్తమ్=ధీరత్వము కలిగినట్టియు, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, అస్మిన్=ఈ యజమానునందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, మన్యుమ్=కోపమును, మనః=ధీరత్వమును, దధాతి=ఉంచును. తం సఙ్గ్రామమ్=ఆ యుద్ధమును, జయతి=జయించును.

తాత్పర్యము: యుద్ధము సంప్రాప్తము కాఁగా యజమానుఁడు కోపమును ధీరత్వమును కల యింద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అతఁడు వీర్యముచేతను కోపముచేతను ధీరత్వముచేతను యుద్ధమును జయించును. కోపము కలిగినట్టియు ధీరత్వము కల్గినట్టియు ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే అతనియందు వీర్యమును కోపమును ధీరత్వమును ఉంచును. అతఁడా యుద్ధమును జయించును.

5. అర్థము: యః=ఎవఁడు, హతమనాః=రోగముచేతను ద్రవ్యహాన్యాదిచేతను నష్టచిత్తుఁడై, స్వయం పాపః ఇవ=భ్రాంతునివలె, స్యాత్=అగునో, (తనకు తాను హాని చేసికొనువానియట్లగునో, అని కొందఱు) ఏతామ్ ఏవ=ఈ పూర్వోక్తమైన యిష్టినే, నిర్వపేత్=యజింపవలెను, ఏతాని వై=ఈ ఇంద్రియాదులే, అస్మాత్=ఇతనినుండి, అపక్రాన్తాని హి=తొలఁగిపోవున వగును కదా! అథ=పిమ్మట, హతమనాః=రోగ ద్రవ్య హాన్యాదులచే నష్టచిత్తుఁడును, స్వయంపాపః=భ్రాంతుఁడును అయిన, ఏషః=ఇతఁడు, మన్యుమన్తమ్=కోపము కలిగినట్టియు,

మన స్వన్తమ్=ధీరత్వము కలిగినట్టియు, ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియమ్=వీర్యమును, మన్యుమ్=కోపమును, మనః=ధీరత్వమును, దధాతి=ఉంచును. (ఇతఁడు,) హతమనాః=నష్టచిత్తుఁడును, స్వయంపాపః=భ్రాంతుఁడును, న భవతి=కాఁడు.

తాత్పర్యము: ఎవఁడు రోగ ద్రవ్య హాన్యాదులచే నష్టచిత్తుఁడును భ్రాంతునివలె నైనవాఁడును అగునో, అతఁడు ఈ యిష్టినే యజింప వలెను. ఇతనినుండి ఇంద్రియాదులే తొలఁగిపోవును కదా! పిమ్మట నష్ట చిత్తుఁడును, భ్రాంత చిత్తుఁడును అయిన యితఁడు కోపమును ధీరత్వమును గల ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ ఇంద్రుఁడే ఇతనియందు వీర్యమును కోపమును ధీరత్వమును ఉంచును. ఇతఁడు నష్ట చిత్తుఁడును, భ్రాంతుఁడును కాఁడు.

6. అర్థము: యః=ఎవఁడు, మే=నాకు, ప్రజాః=ప్రజలు, దానకామాః=దానము చేయుటకు కోరువారు, స్యుః=కావలయును, ఇతి=అని, కామయేత=కోరునో, (అతఁడు,) దాత్రే=దాత అయిన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశం నిర్వపేత్=ఏకాదశ కపాలమైన పురోడాశమును నిర్వాపము చేయవలయును. (సః=అతఁడు) దాతారమ్ ఇంద్రమ్ ఏవ=దాత అయిన ఇంద్రునే, స్వేన భాగధేయేన, ఉపధావతి. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మై=ఇతనికొఱకు, ప్రజాః=ప్రజలను, దానకామాః=దానముచేయుటకు కోరువారినిగా, కరోతి=చేయును. ప్రజాః=ప్రజలు, అస్మై=ఇతనికొఱకు, దానకామాః=దానముచేయుటకు కోరువారు భవన్తి=అగుదురు.

తాత్పర్యము: ఎవఁడు ప్రజలు తనకు దానము చేయువారు కావలయునని కోరునో, అతఁడు దాత అయిన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు దాత అయిన ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే యితనికొఱకు ప్రజలను దానము చేయఁగోరువారినిగా చేయును. ప్రజలితనికొఱకు దానము చేయఁగోరువారు అగుదురు.

7. అర్థము: యస్మై=ఎవనికొఱకు, ప్రత్తమ్ ఇవ సన్=ఈయఁబడినదానివలె ఉండియు, న ప్ర దీయతే=(దానము) ఈయఁబడదో, (సః=అతఁడు,) ప్రదాత్రే ఇన్ద్రాయ=ఇప్పించు ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలమ్, పురోడాశమ్, నిర్వపేత్. (అతఁడు,) ప్రదాతారమ్ ఇన్ద్రమ్ ఏవ=ఇప్పించునట్టి ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి. సః ఏవ=ఆ ఇంద్రుఁడే, అస్మై=ఇతనికొఱకు, ప్ర దాపయతి=ఇప్పించును.

తాత్పర్యము: ఎవనికొఱకు ఈయఁబడినట్లుండియు దానమీయఁబడదో అతఁడు ఇప్పించునట్టి ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు ఇప్పించునట్టి ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే ఇతనికి దానమును ఇప్పించును.

8. అర్థము: అపరుద్ధః వా=చిరకాలము రాజ్యమునుండి భ్రష్టుఁడైనవాఁడు కాని, అపరుధ్యమానః వా=రాజ్యమునుండి భ్రష్టుఁడు చేయఁబడుచున్నవాఁడు గాని, సుత్రామ్ణే ఇన్ద్రాయ=లెస్సగా రక్షించు ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలమ్, పురోడాశమ్, నిర్వపేత్. (అట్టి యజమానుఁడు) సుత్రామాణమ్, ఇన్ద్రమ్ ఏవ=రక్షకుఁడైన ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి. సః ఏవ=అతఁడే, ఏనమ్=ఇతనిని, త్రాయతే=రక్షించును. ఇతఁడు అనపరుధ్యః=రాజ్యమునుండి భ్రష్టుఁడు చేయఁబడఁ దగనివాఁడు, భవతి=అగును.

తాత్పర్యము: రాజ్యమునుండి చిరకాలము భ్రష్టుఁడైన వాఁడు కాని, భ్రష్టుఁడు చేయఁబడుచున్నవాఁడు కాని, రక్షకుఁడైన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు రక్షకుఁడైన ఇంద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఇంద్రుఁడే యితనిని రక్షించును. ఇతఁడు రాజ్యమునుండి భ్రష్టుని చేయుటకు తగనివాఁడు అగును.

9. అర్థము: ఇన్ద్రః వై=ఇంద్రుఁడే, దేవతాభిః=దేవతలతో, సదృక్=సమానుఁడు, ఆసీత్=అయ్యెను. సః=అతఁడు, వ్యావృతమ్=వైలక్షణ్యమును, (ప్రత్యేకతను); న అగచ్ఛత్=పొందఁడయ్యెను. సః=అతఁడు, ప్రజాపతిమ్=బ్రహ్మను, ఉపాధావత్=సమీపించెను. (సేవించెను). తస్మై=అతనికొఱకు, ఏతమ్ ఐన్ద్రమ్ ఏకాదశ కపాలమ్=ఇంద్ర దేవతాకమైన ఈ ఏకాదశ కపాల పురోడాశమును, నిరవపత్=నిర్వాప మొనరించెను. తేన ఏవ=ఆ నిర్వాపముచేతనే, తస్మిన్=అతనియందు, ఇన్ద్రియమ్=వీర్యమును, అదధాత్=ఉంచెను. శక్వరీ=శక్వరీ చ్ఛందస్సునకు చెందిన, యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలను, అకరోత్=చేసెను. శక్వరీ=(ఆ) శక్వరి, వజ్రః వై=వజ్రమే. సః=అది, ఏనమ్=ఈ ఇంద్రుని, వజ్రః భూత్వా=వజ్రమై, (శక్వరి వజ్రరూపము.) ఐన్ధ=ప్రకాశింపఁజేసెను. సః=ఆ ఇంద్రుఁడు, అభవత్=ఐశ్వర్యవంతుఁ డయ్యెను. భూతః=ఐశ్వర్యమును పొందినవాఁడై, మా ప్రధక్ష్యతి ఇతి=నన్ను కాల్చివేయును అని, అబిభేత్=భయపడెను. సః=ఆ ఇంద్రుఁడు, పునః=తిరిగి, ప్రజాపతిమ్=బ్రహ్మను; ఉపాధావత్=చేరి సేవించెను. సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, శక్వర్యాః=శక్వరీ చ్ఛందస్సుకంటె, అధి=అధికమైనదిగా, రేవతీమ్=రేవతీ శబ్ద ఘటితమైన ఛందస్సును, శాన్త్యై=శాంతికొఱకును, అప్రదాహాయ=దహింప కుండుటకొఱకును, నిరమిమీత=నిర్మించెను.

తాత్పర్యము: ఇంద్రుఁడు దేవతలతో సమానుఁ డయ్యెను. అతఁడు ప్రత్యేకతను పొందఁ డాయెను. అందుచే అతఁడు ప్రజాపతిని చేరి సేవించెను. ప్రజాపతి అతనికొఱకు ఇంద్ర దేవతాకమైన యీ అష్టాదశ కపాల పురోడాశమును నిర్వాప మొనరించెను. ఆ నిర్వాపముచేతనే శక్తి నుంచెను. శక్వరీ చ్ఛందస్సునకు చెందిన యాజ్యా పురోనువాక్యలను చేసెను. శక్వరి వజ్రరూపమే. అది వజ్రమై ఇంద్రుని ప్రకాశింపఁజేసెను. ఇంద్రుఁ డైశ్వర్యవంతుఁడయ్యెను. ఐశ్వర్యవంతుఁడై ఇది నన్ను కాల్చునేమో యని భయపడి అతఁడు మరల ప్రజాపతిని చేరి సేవించెను. ఆ ప్రజాపతి శక్వరికంటె అధికమైనదిగా రేవతీశబ్ద ఘటితమైన "రేవతీర్న స్సధమాదః" అను ఛందస్సును శాంతికొఱకును దహింపకుండుటకొఱకును నిర్మించెను.

10. అర్థము: యః=ఎవఁడు, శ్రియై=సంపదకొఱకు, అలం సన్=సమర్థుఁడయ్యును, సమానైః=ఐశ్వర్య రహితులైన సాధారణులతో, సదృక్=సమానుఁడు, స్యాత్=అగునో, తస్మై=(అతఁడు) ఆ ఇంద్రునికొఱకు, ఏతమ్ ఐన్ద్రమ్ ఏకాదశకపాలమ్=ఇంద్ర దేవతాకమైన ఈ ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు,) ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, అస్మిన్=ఈ యజమానుని యందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, దధాతి=ఉంచును. రేవతీ=రేవతీశబ్ద ఘటితమైన ఛందస్సు, (మంత్రము) శాన్త్యై=శాంతికొఱకును, అప్రదాహాయ=దహింపకుండుటకొఱకును, పురోనువాక్యా=పురోనువాక్య, భవతి=అగును. శక్వరీ=శక్వరీ చ్ఛందస్సు, యాజ్యా=యాజ్య అగును. శక్వరీ=శక్వరి, వజ్రః వై=వజ్రమే. సః వజ్రః=ఆ వజ్రము, ఏనమ్=ఈ యజమానుని, భూత్యై=ఐశ్వర్యముకొఱకు, ఇన్ధే=ప్రకాశింపఁజేయును. భవతి ఏవ=అతఁ డైశ్వర్యవంతుఁడు తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు సంపదకొఱకు సమర్థుఁ డయ్యును ఐశ్వర్య రహితులైన సామాన్యులతో సమానుఁ డగునో అతఁ డింద్రునికొఱ కింద్ర దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును, అతఁ డింద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే ఇతనియం దింద్రియ బలము నుంచును. రేవతీశబ్ద ఘటితమైన ఛందస్సు శాంతికొఱకును దహింపకుండుటకొఱకును పురోనువాక్య యగును. శక్వరి యాజ్య యగును. శక్వరి వజ్రమే. ఆ వజ్రము యజమానుని ఐశ్వర్యముతో ప్రకాశింపఁజేయును. అతఁ డైశ్వర్యవంతుఁడు తప్పక అగును.

అష్టమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయ ప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము: [1]ఆగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపే దభిచర న్త్సరస్వత్యాజ్యభాగా స్యాద్బార్హస్పత్య శ్చరు ర్యదాగ్నావైష్ణవ ఏకాదశకపాలో భవత్యగ్ని స్సర్వా దేవతా విష్ణు ర్యజ్ఞో దేవతాభి శ్చైవైనం యజ్ఞేన చాభిచరతి సరస్వత్యాజ్యభాగా భవతి వాగ్వై సరస్వతీ వాచైవైన మభి చరతి బార్హస్పత్య శ్చరు ర్భవతి బ్రహ్మ వై దేవానాం బృహస్పతి ర్బ్రహ్మణైవైన మభి చరతి (౧) ప్రతి వై [2]పరస్తాదభి చర న్తమభి చర న్తి ద్వే ద్వే పురోనువాక్యే కుర్యాదతి ప్రయుక్త్యా ఏతయైవ యజేతాభి చర్యమాణో దేవతాభిరేవ దేవతాః ప్రతిచరతి యజ్ఞేన యజ్ఞం వాచా వాచం బ్రహ్మణా బ్రహ్మ స దేవతా శ్చైవ యజ్ఞం చ మధ్యతో వ్యవసర్పతి తస్య న కుతశ్చనోపావ్యాధో భవతి నైన మభిచర న్త్స్తృణుత ఆగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపే[3]ద్యం యజ్ఞో న (౨) ఉపనమేదగ్ని స్సర్వా దేవతా విష్ణు ర్యజ్ఞోఽగ్నిం చైవ విష్ణుం చ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై యజ్ఞం ప్ర యచ్ఛత ఉపైనం యజ్ఞో నమ[4]త్యాగ్నావైష్ణవం ఘృతే చరుం నిర్వపే చ్చక్షుష్కామో ఽగ్నేర్వై చక్షుషా మనుష్యా వి పశ్య న్తి యజ్ఞస్య దేవా అగ్నిం చైవ విష్ణుం చ స్వేన భాగధేయేనోప ధావతి తావేవ (౩)అస్మిఞ్చక్షు ర్ధత్త శ్చక్షుష్మానేవ భవతి [5]ధేన్వై వా ఏతద్రేతో యదాజ్య మనడుహ స్తణ్డులా మిథునాదేవాస్మై చక్షుః ప్ర జనయతి ఘృతే భవతి తేజో వై ఘృతం తేజ శ్చక్షు స్తేజసైవాస్మై తేజ శ్చక్షురవ రున్ధ ఇన్ద్రియం వై వీర్యం వృఙ్క్తే [6]భ్రాతృవ్యో యజమానో ఽయజమానస్యాధ్వరకల్పాం ప్రతి నిర్వపే.

ద్భ్రాతృవ్యే యజమానే నాస్యేన్ద్రియమ్ (४)వీర్యం వృఙ్క్తే పురా వాచః ప్రవదితో ర్నిర్వపే ద్యావత్యేవ వాక్తా మప్రోదితాం భ్రాతృవ్యస్య వృఙ్క్తే తామస్య వాచం ప్రవదన్తీ మన్యా వాచోఽను ప్ర వదన్తి తా ఇన్ద్రియం వీర్యం యజమానే దధ[7]త్యాగ్నావైష్ణవ మష్టాకపాలం నిర్వపే త్ప్రాతస్సవనస్యాఽఽకాలే సరస్వత్యాజ్యభాగా స్యాద్బార్హస్పత్య శ్చరు ర్యదష్టాకపాలో భవత్యష్టాక్షరా గాయత్రీ గాయత్రం ప్రాతస్సవనం ప్రాతస్సవన మేవ తేనాఽఽప్నోతి (౩) ఆగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపే [8]న్మాధ్యన్దినస్య సవనస్యాఽఽకాలే సరస్వత్యాజ్యభాగా స్యాద్బార్హస్పత్యశ్చరు ర్యదేకాదశకపాలో భవత్యేకాదశాక్షరా త్రిష్టుప్త్రైష్టుభం మాధ్యన్దినగ్ం సవనం మాధ్యన్దినమేవ సవనం తేనాఽఽప్నోత్యాగ్నావైష్ణవం ద్వాదశకపాలం నిర్వపే [9] త్తృతీయసవనస్యాఽఽకాలే సరస్వత్యాజ్యభాగా స్యాద్బార్హస్పత్య శ్చరు ర్యద్ద్వాదశకపాలో భవతి ద్వాదశాక్షరా జగతీ జాగతం తృతీయసవనం తృతీయసవనమేవ తేనాఽఽప్నోతి [10]దేవతాభి రేవ దేవతాః (౬)ప్రతిచరతి యజ్ఞేన యజ్ఞం వాచా వాచం బ్రహ్మణా బ్రహ్మ కపాలై రేవ ఛన్దాగ్ంస్యాప్నోతి పురోడాశై స్సవనాని మైత్రావరుణ మేకకపాలం నిర్వపే [11]ద్వశాయై కాలే యైవాసౌ భ్రాతృవ్యస్య వశా ఽనూబన్ధ్యా సో ఏవైషైతస్యైకకపాలో భవతి న హి కపాలైః పశుమర్హత్యాప్తుమ్ ॥౭॥

(బ్రహ్మణైవైన మభి చరతి యజ్ఞో న తావేవాస్యేన్ద్రియ మాప్నోతి దేవతా స్సప్తత్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే నవమోఽనువాకః ॥

# వేదార్థ దీపిక

1. అర్థము: అభిచరన్=శత్రువధ కాముఁడు; ఆగ్నా వైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=పదునొకండు కపాలములలో సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. సరస్వతీ=సరస్వతి, ఆజ్యభాగా=ఆజ్యము (నేయి) భాగముగా కలది, స్యాత్=కావలెను. చరుః=చరువు, బార్హస్పత్యః=బృహస్పతికి సంబంధించినది. యత్=ఎందువలన, ఏకాదశ కపాలః=ఏకాదశ కపాల పురోడాశము, ఆగ్నా వైష్ణవః=అగ్ని విష్ణు దేవతాకము, భవతి=అగుచున్నదో, అగ్నిః=అగ్ని, సర్వాః దేవతాః=అందఱు దేవతలును. (సర్వ దేవతా స్వరూపుఁడు.) విష్ణుః=విష్ణువు, యజ్ఞః=యజ్ఞము. (యజమానః=యజమానుఁడు), ఏనమ్=ఈ శత్రువును, దేవతాభిః చ, యజ్ఞేన చ, ఏవ=దేవతలచేతను యజ్ఞముచేతనే, అభిచరతి=హింసించును. సరస్వతీ=సరస్వతి, ఆజ్యభాగా=ఆజ్యము భాగముగా కలది, (ఆజ్య ద్రవ్యక,)భవతి=అగుచున్నది. సరస్వతీ=సరస్వతి, వాక్ వై=వాక్కే. (యజమానుఁడు) ఏనమ్=ఈ శత్రువును, వాచా ఏవ=వాక్కుచేతనే, అభిచరతి=హింసించును. చరుః=చరువు, బార్హస్పత్యః=బృహస్పతికి సంబంధించినది, భవతి=అగును. బృహస్పతిః=బృహస్పతి, దేవానామ్=దేవతలయొక్క, బ్రహ్మ వై=బ్రహ్మ(శక్తి) కదా, (యజమానుఁడు,) ఏనమ్=ఈ శత్రువును, బ్రహ్మణా ఏవ=బ్రహ్మ (శక్తి) చేతనే, అభిచరతి=హింసించును.

తాత్పర్యము: శత్రువధ కాముఁడు అగ్ని విష్ణు దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. సరస్వతి ఆజ్యము భాగముగా కలది. చరువు బృహస్పతి దేవతాకమైనది. ఏకాదశ కపాల పురోడాశము అగ్ని విష్ణు దేవతాకమైనది. అగ్ని సర్వ దేవతా స్వరూపుఁడు. విష్ణువు యజ్ఞస్వరూపుఁడు. అందుచే యజమానుఁడు శత్రువును దేవతలచేతను యజ్ఞముచేతను హింసించును. సరస్వతి ఆజ్యము భాగముగా కలది. సరస్వతి వాక్కే కదా! అందుచే యజమానుఁడు శత్రువును వాక్కుచేతనే హింసించును. చరువు బృహస్పతికి సంబంధించినది. బృహస్పతి దేవతలయొక్క బ్రహ్మ. (=పవిత్రశక్తి.) అందుచే యజమానుఁడు శత్రువు నా శక్తిచేతనే హింసించును.

2. అర్థము: పరస్తాత్=పిమ్మట, (విరోధినః=శత్రువులు,) అభిచరన్తమ్=తమ్ము హింసించువానిని, ప్రతి అభిచరన్తి వై=ప్రతీకారముగా హింసింతురు. (వధింపఁగోరుదురు.) (అప్పుడు యజమానుఁడు,) అతిప్రయుక్త్యై=అధిక ప్రయోగార్థము, ద్వే ద్వే పురోనువాక్యే=రెండు రెండు పురోనువాక్యలను, కుర్యాత్=చేయవలెను. అభిచర్యమాణః=హింసింపఁబడువాఁడు, ఏతయా ఏవ=ఈ యిష్టిచేతనే, యజేత=యజింపవలయును. దేవతాభిః ఏవ=దేవతలచేతనే, దేవతాః=దేవతలను, యజ్ఞేన=యజ్ఞముచేత, యజ్ఞమ్=యజ్ఞమును, వాచా=వాక్కుచే, వాచమ్=వాక్కును, బ్రహ్మణా=బ్రహ్మచే, బ్రహ్మ=బ్రహ్మను, (మంత్రమును) ప్రతిచరతి=నివారించును. సః=అతఁడు, దేవతాః చ ఏవ, యజ్ఞం చ=దేవతలను, యజ్ఞమును, (దేవతలయొక్కయు, యజ్ఞముయొక్కయు), మధ్యతః=నడుమ, వ్యవసర్పతి=సంచరించును. తస్య=అతనికి, కుతః చ న=ఎచ్చటినుండియు, ఉపావ్యాధః=హాని, న భవతి=కలుగదు. అభిచరన్=హింసింపఁగోరువాఁడు, ఏనమ్=ఇతనిని, న స్తృణుతే=హింసింపఁడు.

తాత్పర్యము: ప్రథమమున తమ్ము హింసింపఁగోరుచున్న పురుషుని పిమ్మట అతని శత్రువులు ప్రతిహింసింపఁగోరుదురు. అప్పుడు యజమానుఁడు అధిక ప్రయోగము కొఱకు రెండు రెండు పురోనువాక్యలను చేయవలయును. హింసింపఁబడువాఁడు ఈ యిష్టిచేతనే యజింపవలయును. అతఁడు దేవతలచే దేవతలను, యజ్ఞముచే యజ్ఞమును, వాక్కుచే వాక్కును, బ్రహ్మచే బ్రహ్మను, నివారించును. అతఁడు దేవతలకును యజ్ఞమునకును నడుమ మెల్లగా సంచరించును. అతని కెచ్చటనుండియు హాని కలుగదు. హింసింపఁగోరువాఁడాతనిని హింసింపఁడు.

3. అర్థము: యమ్=ఎవనిని, యజ్ఞః=యజ్ఞము, న ఉపనమేత్=పొందదో, సః=అతఁడు, ఆగ్నావైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. అగ్నిః=అగ్ని, సర్వాః దేవతాః=సర్వదేవతా స్వరూపుఁడు. విష్ణుః=విష్ణువు యజ్ఞః=యజ్ఞము. (యజమానుఁడు,) అగ్నిం చ ఏవ విష్ణుం చ=అగ్నిని, విష్ణువును, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. తౌ ఏవ=వారే, అస్మై=ఇతనికొఱకు, యజ్ఞమ్=యజ్ఞమును, ప్ర యచ్ఛతః=ఇత్తురు. ఏనమ్=ఇతనిని, యజ్ఞః=యజ్ఞము, ఉపనమతి=పొందును.

తాత్పర్యము: ఎవనిని యజ్ఞము పొందదో, అతఁ డగ్ని విష్ణు దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అగ్ని సర్వ దేవతా స్వరూపుఁడు. విష్ణువు యజ్ఞము. యజమానుఁ డగ్నిని విష్ణువును స్వోచితమైన భాగముచే సేవించును. వారే యితనికొఱకు యజ్ఞము నిత్తురు. ఇతనిని యజ్ఞము పొందును.

4. అర్థము: చక్షుష్కామః=దృష్టిని (దృష్టి పాటవమును) కోరువాఁడు, ఆగ్నావైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, చరుమ్=చరువును, ఘృతే=నేతియందు, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. మనుష్యాః=మానవులు, అగ్నేః వై=అగ్నియొక్కయే, చక్షుషా=నేత్రముతో, వి పశ్యన్తి=చూతురు. దేవాః=దేవతలు, యజ్ఞస్య చక్షుషా=యజ్ఞముయొక్క (సామర్థ్యరూపమైన) నేత్రముతో, వి పశ్యన్తి=చూతురు. (యజమానుఁడు,) అగ్నిం చ ఏవ, విష్ణుం చ=అగ్నిని విష్ణువును, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మిన్=ఇతనియందు, చక్షుః=దృష్టిని, ధత్తః=నిల్పుదురు. (ఇతఁడు) చక్షుష్మాన్=దృష్టి పాటవము కలవాఁడు. భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: దృష్టిని కోరువాఁ డగ్ని విష్ణు దేవతాకమైన చరువును నేతియందు నిర్వాపము చేయవలెను. మనుష్య లగ్నియొక్క నేత్రముతోడను, దేవతలు యజ్ఞముయొక్క నేత్రముతోడను చూతురు. యజమానుఁ డగ్నిని విష్ణువును స్వోచితమైన భాగముతో సేవించును. వారే యితనియందు దృష్టిని నిల్పుదురు. ఇతఁడు చూపు కలవాఁడు తప్పక అగును.

5. అర్థము: యత్=ఏది, ఆజ్యమ్=నేయియో, ఏతత్=ఇది, ధేన్వై వై=ఆవుయొక్కయే, రేతః=బీజము. తణ్డులాః=బియ్యము, అనడుహః=ఎద్దుయొక్క, (రేతః=బీజము.) మిథునాత్ ఏవ=మిథునము వలననే, అస్మై=ఈ యజమానునికొఱకు, చక్షుః=దృష్టిపాటవమును, ప్ర జనయతి=కలిగించును. ఘృతే=నేతియందు, భవతి=శ్రపణ మగును. ఘృతం వై=నేయి, తేజః=తేజస్సు. చక్షుః=నేత్రము, తేజః=తేజస్సు. తేజసా ఏవ=తేజస్సుచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, తేజః=తేజస్సును, చక్షుః=నేత్రమును, అవ రున్ధే=కలిగించును.

తాత్పర్యము: నేయి ధేనువుయొక్క బీజము. బియ్యము ఎద్దుయొక్క బీజము. మిథునమువలననే యజమానునికొఱకు దృష్టిపాటవమును కలిగించును. నేతియందు శ్రపణ మగును. నేయి తేజస్సు. నేత్రము తేజస్సు. తేజోరూపమైన ఘృతముచే యజమానునికి తేజోరూపమైన చక్షువును కలిగించును.

6. అర్థము: యజమానః భ్రాతృవ్యః=యజ్ఞముచేయుచున్న శత్రువు, అయజమానస్య=యజ్ఞము చేయనివానియొక్క, ఇన్ద్రియం వై=ఇంద్రియ బలమును, వీర్యమ్=శక్తిని, వృఙ్క్తే=పొందును. (అప్పుడు అతఁడు,) అధ్వర కల్పామ్=యజ్ఞముకంటె కించిన్న్యూనమైన యిష్టిని, ప్రతి నిర్వపేత్=ప్రతీకారముగా నిర్వాపము చేయవలెను. యజమానే=యజించుచున్న, భ్రాతృవ్యే=శత్రువునందు, అస్య=ఇతనియొక్క, ఇన్ద్రియమ్=ఇంద్రియబలము. వీర్యమ్=శక్తి, న వృఙ్క్తే=పొందదు. వాచః=వాక్కులను, ప్రవదితోః పురా=ఉచ్చరించుటకు పూర్వము, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, యావతీ ఏవ వాక్=ఎంత వాక్కు కలదో, అప్రోదితాం తామ్=ఉచ్చరింపఁబడని దానిని, వృఙ్క్తే=పొందును. అస్య=ఇతనియొక్క, ప్రవదన్తీం తాం వాచమ్=పలుకుచున్న ఆ వాక్కును, అన్యాః వాచః=ఇతర వాక్కులు, అను ప్ర వదన్తి=అనుసరించును. తాః=అవి, (అన్యులవైన వాక్కులు) ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, వీర్యమ్=వీర్యశక్తిని, యజమానే=యజమానునియందు, దధతి=నిలుపును.

తాత్పర్యము: నేయి ధేనువుయొక్క బీజము. బియ్యము ఎద్దుయొక్క బీజము. మిథునమువలననే ఇతనికొఱకు దృష్టి పాటవమును పుట్టించును. నేతియందు శ్రపణ మగును. నేయి తేజస్సు. చక్షుస్సు తేజస్సు. తేజస్సుచేతనే యజమానునికొఱకు తేజస్సును చక్షువును కలిగించును. యజించుచున్న శత్రువు యజించనివాని ఇంద్రియ బలమును వీర్యశక్తిని పొందును. అప్పు డతఁడు ప్రతీకారముకొఱకు అధ్వర ప్రాయమైన యిష్టిని నిర్వాపము చేయవలెను. యజించుచున్న శత్రువునందు ఇతని యింద్రియ బలమును వీర్యమును పొందదు. వాక్కు లను ఉచ్చరించుటకు ముందు నిర్వాపము చేయవలెను. శత్రువునకు ఎంత వాక్కు కలదో, ఉచ్చరింప బడని ఆ వాక్కును పొందును. పలుకుచున్న ఇతనియొక్క ఆ వాక్కును ఇతర వాక్కులు అనుసరించును. అవి యజమానునియందు ఇంద్రియ బలమును వీర్యశక్తిని నిలుపును.

7. అర్థము: ప్రాతస్సవనస్య=ప్రాతఃకాలయజ్ఞముయొక్క, ఆకాలే=(ఎంతకాలములో సమాప్త మగునో,) అంతకాలము; ఆగ్నావైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వా వము చేయవలయును. సరస్వతీ=సరస్వతి, ఆజ్యభాగా=నేతియొక్క భాగము కలది, స్యాత్=అగును. చరుః=చరువు, బార్హస్పత్యః=బృహస్పతికి సంబంధించినది. యత్=ఏ కారణముచేత, అష్టాకపాలః భవతి= పురోడాశము అష్టాకపాల సంస్కృత మగునో, యత్=ఏకారణముచేత, గాయత్రీ=గాయత్రి, అష్టాక్షరా= ఎనిమిది అక్షరములు కలది యగునో, ప్రాతస్సవనమ్=ప్రాతఃకాల యజ్ఞము, యత్=ఏ కారణముచేత, గాయత్రమ్=గాయత్రికి సంబంధించినది అగునో, తేన=దానిచే, ప్రాతస్సవనమ్ ఏవ=ప్రాతఃకాలయజ్ఞమునే, ప్రాప్నోతి=పొందును.

తాత్పర్యము: ప్రాతఃకాల యజ్ఞము ఎంతకాలములో సమాప్త మగునో, అంతకాలములో అగ్ని విష్ణు దేవతాకమైన అష్టా కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. సరస్వతి ఆజ్యమునందు భాగము కలది యగును. చరువు బృహస్పతికి సంబంధించినది. ఎందువలన పురోడాశము అష్టాకపాల సంస్కృతమగునో, గాయత్రి ఎనిమిది అక్షరములు కలదో, ప్రాతఃకాల యజ్ఞము గాయత్రికి సంబంధించినదో, ఈ అష్టత్వ సంఖ్యా సంపాదనత్వముచేత ప్రాతఃకాలయజ్ఞమునే పొందును.

8. అర్థము: మాధ్యన్దినస్య ఆకాలే=మధ్యాహ్నకాలపు సవనము ఎంత కాలములో సమాప్త మగునో అంత కాలములో ఆగ్నావైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్= నిర్వాపము చేయవలయును. సరస్వతీ=సరస్వతి, ఆజ్యభాగా స్యాత్=ఆజ్యమునందు భాగము కలది యగును. చరుః బార్హస్పత్యః=చరువు బృహస్పతికి సంబంధించినది. యత్=ఎందువలన (పురోడాశము,) ఏకాదశకపాలః భవతి=ఏకాదశకపాల సంస్కృత మగుచున్నదో, త్రిష్టుప్=త్రిష్టుప్పు, ఏకా దశాక్షరా=పదు నొకండు అక్షరములు కలదో, మాధ్యన్దినమ్=మధ్యాహ్నకాలపు సవనము, త్రైష్టుభమ్=త్రిష్టుప్ఛందమునకు సంబంధించినదో, తేన=ఆ ఏకాదశత్వ సంఖ్యా సంపాదనత్వముచేత, మాధ్యన్దినమ్ ఏవ సవనమ్=మధ్యాహ్న కాలపు సవనమునే, ఆప్నోతి=పొందును.

తాత్పర్యము: మధ్యాహ్నకాలపు సవనము ఎంతకాలములో సమాప్త మగునో, అంతకాలములో అగ్ని విష్ణు దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. సరస్వతి ఆజ్యమునందు భాగము కలది. చరువు బృహస్పతికి సంబంధించినది. ఎందువలన పురోడాశము ఏకాదశ కపాల సంస్కృతమో, త్రిష్టుప్పు పదు నొకండు అక్షరములు కలదో, మధ్యాహ్నకాలపు సవనము త్రిష్టుప్పునకు సంబంధించినదో, ఈ ఏకాదశత్వ సంఖ్యా సంపాదనత్వముచేత మధ్యాహ్నకాలపు సవనమునే పొందును.

9. అర్థము: తృతీయసవనస్య=మూఁడవదియైన సాయంకాలపు సవనముయొక్క, ఆకాలే=(ఎంతకాలములో సమాప్త మగునో) అంతకాలములో, ఆగ్నావైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. సరస్వతీ, ఆజ్యభాగా, స్యాత్. చరుః, బార్హస్పత్యః. యత్=ఎందువలన, ద్వాదశకపాలః=పురోడాశము పండ్రెండు కపాలములందు సంస్కృతమైనది, భవతి=

అగునో, జగతీ=జగతీ చ్ఛందము, ద్వాదశాక్షరా=పన్రెండు అక్షరములు కలది అగునో, తృతీయ సవనమ్= మూఁడవదియైన సాయంకాలపు యజ్ఞము, జాగతమ్=జగతీ చ్ఛందమునకు సంబంధించినది అగునో, తేన= ద్వాదశత్వ సంఖ్యా సంపాదనత్వముచేత, తృతీయం సవనమ్ ఏవ=మూఁడవదియైన సాయంకాలపు సవన మునే, ఆప్నోతి=పొందును.

తాత్పర్యము: తృతీయమైన సాయంకాల సవనము ఎంతకాలములో సమాప్త మగునో అంతకాలములో అగ్ని విష్ణు దేవతాక మైన ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. సరస్వతి ఆజ్యమునందు భాగము కలది. చరువు బృహస్పతికి సంబంధించినది. ఎందువలన పురోడాశము పన్రెండు కపాలములలో సంస్కరింపఁ బడినది అగునో, జగతీ చ్ఛందస్సు పన్రెండు అక్షరములు కలదో, మూఁడవదైన సాయంకాల సవనము జగతీ చ్ఛందమునకు సంబంధించినదో, ఈ ద్వాదశత్వ సంఖ్యా సంపాదనత్వముచేత తృతీయ సవనమునే పొందును.

10. అర్థము: దేవతాభిః ఏవ=దేవతలచేతనే, దేవతాః=దేవతలను, యజ్ఞేన=యజ్ఞముచేత, యజ్ఞమ్=యజ్ఞమును, వాచా= వాక్కుచేత, వాచమ్=వాక్కును, బ్రహ్మణా=బ్రహ్మచేత, బ్రహ్మ=బ్రహ్మను, ప్రతిచరతి=ప్రతీకారము చేయును. కపాలైః ఏవ=కపాలములచేతనే, ఛన్దాంసి=ఛందస్సులను, పురోడాశైః=పురోడాశములచేత, సవనాని=యజ్ఞములను, ఆప్నోతి=పొందును.

తాత్పర్యము: దేవతలచే దేవతలను, యజ్ఞముచే యజ్ఞమును వాక్కుచే వాక్కును బ్రహ్మచే బ్రహ్మను ప్రతీకారము చేయును. కపాలములచే ఛందస్సును, పురోడాశములచే సవనములను పొందును.

11. అర్థము: వశాయై కాలే=గోవుయొక్క (గోవునర్పించు)కాలమందు, మైత్రావరుణమ్=మిత్ర వరుణ దేవతాకమైన, ఏక కపాలమ్=ఏక కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను; యా ఏవ=ఏది, భ్రాతృవ్యస్య= శత్రువుయొక్క, అనూబన్ధ్యా=విశసనము చేయఁదగిన, వశా=గోవో; (అది) అసౌ ఏవ=ఈ గోవే. ఏషా= ఇది, ఏతస్య=ఇతనియొక్క, సః ఏక కపాలః=ఆ ఏక కపాల పురోడాశము, భవతి=అగును. కపాలైః= కపాలములచే, పశుమ్=పశువును, ఆప్తుమ్=పొందుటకు, న అర్హతి=అర్హుఁడు కాఁడు.

తాత్పర్యము: గోవు నర్పించు కాలమందు మిత్ర వరుణ దేవతాకమైన ఏక కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఏది శత్రువుయొక్క విశసనము చేయఁదగిన గోవో, అది యిదే. అది యితనికి ఆ ఏక కపాల పురోడాశమే అగును. కపాలములచే నితఁడు గోవును పొందుట కర్హుఁడు కాఁడు. పూర్వము "అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్" ఇత్యాది విధులందు కపాలగతమైన అష్టత్వాది సంఖ్యా సామ్యముచే ఛందః ప్రాప్తి చెప్పఁ బడినది. అచట పశువునం దష్టత్వాది సంఖ్య లేదు కావున, పూర్వోక్త కపాలములచే ఈ పశువును పొందుటకు యజమానుఁ డర్హుఁడు కాఁడు. మైత్రావరుణ దేవతాక పురోడాశము ఏక కపాల సంస్కృతము కావున, ఏకత్వ సంఖ్యా సామ్యముచే ఈ ఒక పశువును పొందుట కర్హుఁ డగునని భావము.

నవమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]అసావాదిత్యో న వ్యరోచత తస్మై దేవాః ప్రాయశ్చిత్తి మైచ్ఛ న్తస్మా ఏతగ్ం సోమారౌద్రం చరుం నిరవప న్తేనైవాస్మి న్రుచ మదధు [2]ర్యో బ్రహ్మవర్చసకామ స్స్యాత్తస్మా ఏతగ్ం సోమారౌద్రం చరుం నిర్వపే త్సోమం చైవ రుద్రం చ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మి న్బ్రహ్మవర్చసం ధత్తో బ్రహ్మవర్చస్యేవ భవతి [3]తిష్యాపూర్ణమాసే నిర్వపే ద్రుద్రః (౧)వై తిష్య స్సోమః పూర్ణమాస స్సాక్షాదేవ బ్రహ్మవర్చస మవ రున్ధే పరిశ్రితే యాజయతి [4]బ్రహ్మ వర్చసస్య పరిగృహీత్యై శ్వేతాయై శ్వేతవత్సాయై దుగ్ధం మథిత మాజ్యం భవత్యాజ్యం ప్రోక్షణ మాజ్యేన మార్జయన్తే యావదేవ బ్రహ్మవర్చసం తత్సర్వం కరోత్యతి బ్రహ్మ వర్చసం క్రియత ఇత్యాహు రీశ్వరో దుశ్చర్మా భవితో రితి మానవీ ఋచౌ ధాయ్యే కుర్యా ద్యద్వై కిఞ్చ మను రవద త్తద్భేషజమ్ (౨)[5]భేషజ మేవాస్మై కరోతి యది బిభీయా ద్దుశ్చర్మా భవిష్యామీతి సోమాపౌష్ణం చరుం నిర్వపే త్సౌమ్యో వై దేవతయా పురుషః పౌష్ణాః పశవ స్స్వయైవాస్మై దేవతయా పశుభి స్త్వచం కరోతి న దుశ్చర్మా భవతి [6]సోమా రౌద్రం చరుం నిర్వపే త్ప్రజాకామ స్సోమో వై రేతోధా అగ్నిః ప్రజానాం ప్రజనయితా సోమ ఏవాస్మై రేతో దధాత్యగ్నిః ప్రజాం ప్ర జనయతి విన్దతే (౩)ప్రజాగ్ం [7]సోమారౌద్రం చరుం నిర్వపే దభిచరన్త్సౌమ్యో వై దేవతయా పురుష ఏష రుద్రో యదగ్ని స్స్వాయా ఏవైనం దేవతాయై నిష్క్రీయ రుద్రాయాపి దధాతి తాజగార్తి మార్ఛతి సోమారౌద్రం చరుం

నిర్వపే జ్జ్యోగామయావీ సోమం వా ఏతస్య రసో గచ్ఛత్యగ్నిగ్ం శరీరం యస్య జ్యోగా
మయతి సోమాదేవాస్య రసం నిష్క్రీణాత్యగ్నే శ్శరీరముత యది (౪)ఇతాసు ర్భవతి జీవ
త్యేవ సోమారుద్రయోర్వా ఏతం గ్రసితగ్ం హోతా నిష్ఖిదతి స ఈశ్వర ఆర్తి మార్తో రనడ్వా
న్హోత్రా దేయో వహ్నిర్వా అనడ్వా న్వహ్ని ర్హోతా వహ్నినైవ వహ్ని మాత్మానగ్ం స్పృణోతి
[10]సోమారౌద్రం చరుం నిర్వపేద్యః కామయేత స్వేఽస్మా ఆయతనే భ్రాతృవ్యం జనయేయమితి
వేదిం పరిగృహ్యార్ధ ముద్ధన్యా దర్ధం నార్ధం బర్హిష స్తృణీయాదర్ధం నార్ధ మిధ్మస్యాభ్యాద
ధ్యాదర్ధం న స్వ ఏవాస్మా ఆయతనే భ్రాతృవ్యం జనయతి ॥౫॥

(రుద్రో భేషజం విన్దతే యది స్తృణీయాదర్ధం ద్వాదశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే దశమోఽనువాకః॥

## వేదార్థదీపిక

1. అర్థము: అసౌ ఆదిత్యః=ఈ సూర్యుడు, న వ్యరోచత=ప్రకాశింపలేదు. తస్మై=అతనికొఱకు, దేవాః=దేవతలు, ప్రాయశ్చిత్తిమ్=పరిహారమును, ఐచ్ఛన్=కోరిరి, తస్మై=ఆ ఆదిత్య ప్రకాశముకొఱకు, ఏతమ్=ఈ, సోమారౌద్రమ్=సోమ రుద్ర దేవతాకమైన, చరుమ్=చరువును, నిరవపన్=నిర్వాపము చేసిరి. తేన ఏవ=దాని చేతనే, అస్మిన్=ఈ సూర్యునియందు, రుచమ్=ప్రకాశమును, అదధుః=నిల్పిరి.

తాత్పర్యము: ఈ సూర్యుడు ప్రకాశింపలేదు. దేవత లతని ప్రకాశముకొఱకు పరిహారమును కోరిరి. అందుకొఱకు వారే సోమ రుద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేసిరి. దానిచేతనే సూర్యునందు కాంతిని కలిగించిరి.

2. అర్థము: యః=ఎవడు, బ్రహ్మవర్చసకామః స్యాత్=బ్రహ్మవర్చసమును కోరువాఁ డగునో, తస్మై=అందుకొఱకు, (అతఁడు,) ఏతం సోమారౌద్రం చరుమ్=ఈ సోమ రుద్ర దేవతాకమైన చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. సోమం చ ఏవ రుద్రం చ=సోముని రుద్రుని, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మిన్=ఈతనియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, ధత్తః=ఇత్తురు; (అతఁడు,) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

తాత్పర్యము: ఎవఁడు బ్రహ్మవర్చసమును కోరునో అతఁ డందుకొఱకై సోమ రుద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలెను. అతఁడు సోముని రుద్రుని స్వోచితమైన భాగముచే సేవించును. వారే యితనియందు బ్రహ్మవర్చసము నుంచుదురు. ఇతఁడు బ్రహ్మవర్చసము కలవాఁడు తప్పక అగును.

3. అర్థము: తిష్యా పూర్ణమాసే=పుష్య పూర్ణిమయందు, నిర్వపేత్=పైని సూచింపఁబడిన సోమ రుద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలెను. రుద్రః వై=రుద్రుఁడే, తిష్యః=పుష్యమాసము. సోమః=సోముఁడు, పూర్ణమాసః=పూర్ణిమ. (పూర్ణిమా రూపత్వము సంపూర్ణ మండలత్వమును సూచించును.) సాక్షాత్=సాక్షాత్తుగా (ముఖ్యముగా,) బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, అవ రున్ధే ఏవ=(యజమానుఁడు) తప్పక పొందును.

తాత్పర్యము: పైని పేర్కొనఁబడిన చరువును పుష్యమాస పూర్ణిమయందు నిర్వాపము చేయవలెను. రుద్రుఁడు పుష్యమాసము. సోముఁడు పూర్ణిమా రూపుఁడు. అప్పుడు సంపూర్ణ మండలుఁడై యుండును. యజమానుఁడు ముఖ్యముగా బ్రహ్మవర్చసమును తప్పక పొందును.

4. అర్థము: పరిశ్రితే=ఆవరణ యుక్తమైన వేదియందు, బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చసముయొక్క, పరిగృహీత్యై=పరిగ్రహముకొఱకు, (ప్రేరణకొఱకు,) యాజయతి=యజింపఁజేయవలెను. శ్వేతాయై=(ఇచట షష్ఠ్యర్థము చెప్పవలెను.) తెల్లనిదగు, శ్వేతవత్సాయై=తెల్లని దూడ గల గోవుయొక్క, దుగ్ధమ్=పాలు, మథితమ్=మథింపఁబడినదై, ఆజ్యం భవతి=నేయి యగును. ఆజ్యమ్=నేయి, ప్రోక్షణమ్=చల్లుకొనుటకు ఉపయోగించును. ఆజ్యేన=నేతితో, మార్జయన్తే=ఋత్విగాదులు చల్లుకొని పవిత్రు లగుదురు. యావత్ ఏవ బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస మెంత యుండునో, తత్ సర్వమ్=దాని నంతను, కరోతి=కలిగించును. అతి=అతిక్రమించి, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసము, క్రియతే=కలిగింపఁబడుచున్నది. ఇతి=అని, ఆహుః=చెప్పుదురు. దుశ్చర్మా=చెడ్డ చర్మము గలవాఁడు, భవితోః=అగుటకు, ఈశ్వరః=సమర్థుఁడు, ఇతి=అగునని చెప్పుదురు. మానవీ ఋచౌ=మనుసంబంధమైన ఋక్కులను, ధాయ్యే=ప్రక్షేపణీయమునందు, కుర్యాత్=చేయవలయును. యత్ వై కిఞ్చ=ఏది ఏది, మనుః=మనువు, అవదత్=చెప్పెనో, తత్=అది, భేషజమ్=ఔషధము. భేషజమ్ ఏవ=ఔషధమునే, అస్మై=ఈ యజమానునికొఱకు, కరోతి=చేయును.

తాత్పర్యము: బ్రహ్మవర్చసముయొక్క పరిగ్రహముకొఱకు ఆవరణ యుక్తమైన వేదియందు యజింపఁజేయవలెను. తెల్లని దూడ గల తెల్లని గోవుయొక్క పాలు మథింపఁబడి నేయి యగును. నేయి చల్లుకొన నర్హము. నేతితో ఋత్విగాదులు చల్లుకొని పవిత్రులగుదురు. బ్రహ్మవర్చస మెంత యుండునో, అదంతయు కలిగించును. అతిక్రమించి బ్రహ్మవర్చసము చేయఁబడునని చెప్పుదురు. అతఁడు చెడ్డచర్మము గలవాఁడు (కుష్ఠరోగి అగుటకు పాత్రుఁడు) అగునని చెప్పుదురు. మనుదృష్టములైన ఋక్కులను ప్రక్షేపణీయమునందు (సామిధేనీ ఋక్కుల మధ్యమున) ఉంచవలయును. ఏది ఏది మనువు వచించెనో, అది ఔషధము. ఔషధమునే యజమానునికొఱకు కలిగించును.

5. అర్థము: దుశ్చర్మా=చెడ్డచర్మము కలవాఁడను, (కుష్ఠరోగిని) భవిష్యామి=కాఁగలను, ఇతి=అని, బిభీయాత్-యది=భయపడుచో, సోమాపౌష్ణమ్=సోమ పూష దేవతాకమైన, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. పురుషః=పురుషుఁడు, (యజమానుఁడు) దేవతయా=దేవతచే, సౌమ్యః వై=సోమునికి సంబంధించినవాఁడు. పశవః=పశువులు, పౌష్ణాః=పూషకు (భూమికి) సంబంధించినవి. స్వయా ఏవ దేవతయా=స్వోచితమైన దేవతచేతనే, పశుభిః=పశువులచేతను, అస్మై=ఈ యజమానునికొఱకు, త్వచమ్=సమీచీనమైన త్వక్కును, కరోతి=చేయును. (యజమానుఁడు) దుశ్చర్మా=కుష్ఠరోగి, న భవతి=కాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు కుష్ఠరోగి నగుదునని భయపడుచో సోమ పూష దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. పురుషుఁడు దేవతచే సోమునికి సంబంధించినవాఁడు. పశువులు పూష దేవతకు సంబంధించినవి. స్వోచితమైన దేవతచేతనే పశువులచేతను సమీచీనమైన త్వక్కు నితనికొఱకు కలిగించును. యజమానుఁడు కుష్ఠరోగి కాఁడు.

6. అర్థము: ప్రజాకామః=సంతానమును కోరువాఁడు, సోమారౌద్రమ్=సోమ రుద్ర దేవతాకమైన, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. సోమః వై=సోముఁడు, రేతోధాః=రేతస్సును గర్భాశయమం దుంచువాఁడు. అగ్నిః=అగ్ని, ప్రజానామ్=ప్రజలయొక్క, (ప్రజలను) ప్రజనయితా=పుట్టించువాఁడు. సోమః ఏవ=సోముఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, రేతః=రేతస్సును, దధాతి=గర్భాశయమునం దుంచును. అగ్నిః=అగ్ని, ప్రజామ్=సంతతిని, ప్ర జనయతి=పుట్టించును. ప్రజామ్=సంతానమును, (యజమానుఁడు) విన్దతే=పొందును.

తాత్పర్యము: సంతానమును కోరువాఁడు సోమ రుద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. సోముఁడు రేతస్సును ఇచ్చువాఁడు. అగ్ని ప్రజలను పుట్టించువాఁడు. సోముఁడే ఇతనికొఱకు రేతస్సును గర్భాశయమునందు ఉంచును. అగ్ని సంతతిని పుట్టించును. యజమానుఁడు సంతతిని పొందును.

7. అర్థము: అభిచరన్=శత్రువధ చేయఁగోరువాఁడు, సోమా రౌద్రం చరుమ్=సోమ రుద్ర దేవతాకమైన చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. పురుషః=పురుషుఁడు, దేవతయా=దేవతచే, సౌమ్యః=సోమునికి సంబంధించినవాఁడు. అగ్నిః=ఇతి యత్=అగ్నియనువాఁడు. ఏషః రుద్రః=ఈ రుద్రుఁడు. స్వాయై దేవతాయై ఏవ=స్వోచితమైన దేవతనుండియే, (దేవతాయై=పంచమ్యర్థము.) ఏనమ్=ఇతనిని, నిష్క్రీయ=కొని, రుద్రాయ=రుద్రునికొఱకు, అపి దధాతి=ఇచ్చును. తాజక్=వెంటనే, ఆర్తిమ్=నాశమును, ఆర్ఛతి=పొందును.

తాత్పర్యము: శత్రువధ చేయఁగోరువాఁడు సోమ రుద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. పురుషుఁడు దేవతచేత సోమునికి సంబంధించినవాఁడు. అగ్ని అనువాఁడు రుద్రుఁడు. ఇతనిని స్వోచితమైన దేవత నుండి కొని రుద్రునికొఱకు అర్పించును. వెంటనే శత్రువు నాశనము పొందును.

8. అర్థము: జ్యోగామయావీ=దీర్ఘరోగియైనవాఁడు, సోమారౌద్రమ్=సోమ రుద్ర దేవతాకమైన, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. యస్య జ్యోగామయతి=ఎవనిని దీర్ఘరోగము బాధించునో, ఏతస్య=ఇతనియొక్క, రసః=వీర్యము (వీర్యసారము) సోమమ్=సోముని, శరీరమ్=దేహము, అగ్నిమ్=అగ్నిని, గచ్ఛతి=పొందును. సోమాత్ ఏవ=సోముని నుండియే, అస్య=ఇతనియొక్క, రసమ్=వీర్యసారమును, అగ్నేః=అగ్నినుండి, శరీరమ్=శరీరమును, నిష్క్రీణాతి=కొనును. ఉత=మరియు, ఇతాసుః=గత ప్రాణుఁడు, భవతి యది=అయినను, జీవతి ఏవ=తప్పక జీవించును.

తాత్పర్యము: దీర్ఘరోగియైనవాఁడు సోమ రుద్ర దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలయును. ఎవనిని దీర్ఘ రోగము బాధించునో అతని వీర్యసారము సోముని, శరీరము అగ్నిని పొందును. ఇతఁడు సోమునినుండి వీర్యసారమును అగ్నినుండి శరీరమును కొనును. మరియు ఇతఁడు గతప్రాణుఁడు ఐనను తప్పక జీవించును.

9. అర్థము: సోమా రుద్రయోః=సోమ రుద్రులచేతను (తృతీయార్థే షష్ఠీ) గ్రసితమ్=భక్షితుఁడైన, ఏతమ్=ఈ యజమానుని, హోతా=హోత, నిష్పిదతి=(యాజ్యానువాక్య బలముచే) విడిపించును. సః=ఆ హోత (సోమ రుద్రుల కోపముచే) ఆర్తిమ్=నాశనమును, ఆర్తోః=పొందుటకు, ఈశ్వరః=పాత్రుఁడగును. హోత్రా=హోత చేత, అనడ్వాన్=ఎద్దు, దేయః=ఈయఁదగినది. అనడ్వాన్=ఎద్దు, వహ్నిః వై=అగ్ని. (వహించువాఁడు) హోతా=హోతయు, వహ్నిః=అగ్నియే. వహ్నినా ఏవ=వహ్నిరూపమైన ఎద్దుచేతనే, వహ్నిమ్ ఆత్మానమ్=వహ్నిరూపమైన తనను, స్పృణోతి=ప్రీతి నొందించును.

తాత్పర్యము: హోత సోమ రుద్రులచే భక్షితుఁడైన ఇతనిని విడిపించును. అతఁడు నాశమును పొందుటకు పాత్రుఁడు. హోతచే ఎద్దు ఈయఁదగినది. ఎద్దు వహ్ని. హోతయు వహ్నియే. వహ్నిరూపమైన ఎద్దుచే వహ్నిరూపమైన తన్ను ప్రీతి నొందించును.

**10. అర్థము!** యః=ఎవఁడు, అస్మై=ఈ శత్రువుకొఱకు, స్వే అయతనే=తన గృహమునందే, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేయమ్ ఇతి=కలిగింతునని, కామయేత=కోరునో, సః=అతఁడు, వేదిమ్=వేదిని, పరిగృహ్య=స్వీకరించి, అర్ధమ్=సగము, ఉద్ధన్యాత్=త్రవ్వవలెను. అర్ధమ్=సగము, న=త్రవ్వరాదు. బర్హిషః అర్ధమ్=బర్హిస్సుయొక్క సగము, స్తృణీయాత్=పఱచవలెను. అర్ధం న=సగము పఱచరాదు. ఇధ్మస్య అర్ధమ్=సమిధయొక్క సగమును, అభ్యాదధ్యాత్=అగ్నియందు పడవేయవలయును. అర్ధం న=సగము పడవేయరాదు. అస్మై=ఈ శత్రువుకొఱకు, స్వే ఆయతనే ఏవ=తన గృహమునందే, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయతి=కలిగించును.

**తాత్పర్యము!** ఎవఁడు శత్రువునకు స్వీయమైన గృహమునందే శత్రువును కలిగింపవలెనని కోరునో, అతఁడు వేదిని స్వీకరించి సగము త్రవ్వవలెను. (దక్షిణార్ధమును.) సగము త్రవ్వరాదు. బర్హిస్సుయొక్క సగము పఱచరాదు. సమిధలయందలి అర్ధభాగము అగ్నియందు పడవేయవలయును. సగము పడవేయరాదు. అతఁడు శత్రువునకు తన గృహమునందే శత్రువును కలిగించును.

దశమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]ఐన్ద్ర మేకాదశకపాలం నిర్వపే న్మారుతగ్ం సప్తకపాలం గ్రామకామ ఇన్ద్రం చైవ మరుతశ్చ
స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మై సజాతాన్ప్ర యచ్ఛన్తి గ్రామ్యేవ భవత్యాహవ
నీయ [2]ఐన్ద్ర మధి శ్రయతి గార్హపత్యే మారుతం పాపవస్యసస్య విధృత్యై సప్తకపాలో
మారుతో భవతి సప్తగణా వై మరుతో గణశ ఏవాస్మై సజాతానవ రున్ధేఽనూచ్యమాన ఆ సాద
యతి విశమేవ (౧)అస్మా అనువర్త్మానం కరో[3]త్యేతామేవ నిర్వపేద్యః కామయేత క్షత్రాయ
చ విశే చ సమదం దధ్యా మిత్యైన్ద్రస్యావద్య న్బ్రూయాదిన్ద్రాయాను బ్రూహీత్యాశ్రావ్య
బ్రూయాన్మరుతో యజేతి మారుతస్యావద్య న్బ్రూయాన్మరుద్భ్యోఽను బ్రూహీత్యాశ్రావ్య
బ్రూయాదిన్ద్రం యజేతి స్వ ఏవైభ్యో భాగధేయే సమదం దధాతి వితృగ్ంహాణా స్తిష్ఠ[4]న్త్యేతా
మేవ (౨)నిర్వపేద్యః కామయేత కల్పేరన్నితి యథాదేవత మవదాయ యథాదేవతం యజే
ద్భాగధేయేనైవైనా న్యథాయథం కల్పయతి కల్పన్త ఏ[5]వైన్ద్ర మేకాదశకపాలం నిర్వపే
ద్వైశ్వదేవం ద్వాదశకపాలం గ్రామకామ ఇన్ద్రం చైవ విశ్వాగ్ంశ్చ దేవాన్స్వేన భాగధేయేనోప
ధావతి త ఏవాస్మై సజాతాన్ప్ర యచ్ఛన్తి గ్రామ్యేవ భవ[6]త్యైన్ద్రస్యావదాయ వైశ్వదేవస్యా
వద్యే దథైన్ద్రస్య (౩)ఉపరిష్టా దిన్ద్రియేణైవాస్మా ఉభయత స్సజాతాన్పరి గృహ్ణా[7]త్యుపాధాయ్యా
పూర్వయం వాసో దక్షిణా సజాతానా ముపహిత్యై [8]పృశ్నియై దుగ్ధే ప్రైయఙ్గవం చరుం
నిర్వపే న్మరుద్భ్యో గ్రామకామః పృశ్నియై వై పయసో మరుతో జాతాః పృశ్నియై ప్రియ

ఙ్గవో మారుతాః ఖలు వై దేవతయా సజాతా మరుత ఏవ స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మై సజాతాన్ప్ర యచ్ఛన్తి గ్రామ్యేవ భవతి [9]ప్రియవతీ యాజ్యానువాక్యే (౪)భవతః ప్రియ మేవైనగ్ం సమానానాం కరోతి ద్విపదా పురోనువాక్యా భవతి ద్విపద ఏవావ రున్ధే చతుష్పదా యాజ్యా చతుష్పద ఏవ పశూనవ రున్ధే [10]దేవాసురా స్సంయత్తా ఆసన్తే దేవా మిథో విప్రియా ఆసన్తే?న్యోన్యస్మై జ్యైష్ఠ్యాయాతిష్ఠమానా శ్చతుర్ధా వ్యక్రామ న్నగ్ని ర్వసుభి స్సోమో రుద్రై రిన్ద్రో మరుద్భి ర్వరుణ ఆదిత్యై స్స ఇన్ద్రః ప్రజాపతి ముపాధావత్తమ్ (౩) [11]ఏతయా సంజ్ఞాన్యా ఽయాజయ దగ్నయే వసుమతే పురోడాశ మష్టాకపాలం నిరవప త్సోమాయ రుద్రవతే చరు మిన్ద్రాయ మరుత్వతే పురోడాశ మేకాదశకపాలం వరుణాయాఽఽదిత్య వతే చరుం తతో వా ఇన్ద్రం దేవా జ్యైష్ఠ్యాయాభి సమజానత [12]య స్సమానై ర్మిథో విప్రియ స్స్యాత్తమేతయా సంజ్ఞాన్యా యాజయే దగ్నయే వసుమతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే త్సోమాయ రుద్రవతే చరు మిన్ద్రాయ మరుత్వతే పురోడాశ మేకాదశకపాలం వరుణాయా ఽఽదిత్యవతే చరు మిన్ద్ర మేవైనం భూతం జ్యైష్ఠ్యాయ సమానా అభి సం జానతే వసిష్ఠ స్సమానానాం భవతి ॥౬॥

(విశమేవ తిష్ఠన్త్యేతా మేవాధైన్ద్రస్య యాజ్యానువాక్యే తం వరుణాయ చతుర్దశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠక ఏకాదశోఽనువాకః ॥

## వేదార్థ దీపిక

1. అర్థము: గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, మారుతమ్=మరుద్దేవతాకమైన, సప్తకపాలమ్=సప్తకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. (అతఁడు,) ఇన్ద్రం చ ఏవ మరుతః చ=ఇంద్రుని మరుత్తులను, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=వారే, అస్మై=ఇతనికొఱకు, సజాతాన్=భ్రాతృమిత్రాదులను, ప్ర యచ్ఛన్తి=ఇత్తురు. గ్రామీ భవతి ఏవ=(ఇతఁడు) గ్రామస్వామి తప్పక అగును.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడు ఇంద్ర దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును, మరుద్దేవతాకమైన సప్తకపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. అతఁడు ఇంద్రుని మరుత్తులను స్వోచితమైన భాగములచే సేవించును. వారే అతనికొఱకు భ్రాతృమిత్రాదులను సమకూర్తురు. అతఁడు గ్రామస్వామి తప్పక అగును.

2. అర్థము: పాపవస్యసస్య=పాపాధిక్యము కలదానియొక్క, విధృత్యై=విడదీయుటకై, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన పురోడాశమును, ఆహవనీయే=ఆహవనీయాగ్నియందును, మారుతమ్=మరుద్దేవతాకమైన (సప్తకపాల) పురోడాశమును, గార్హపత్యే=గార్హపత్యాగ్నియందును, అధిశ్రయతి=ఉంచవలెను. సప్తకపాలః=సప్తకపాల పురోడాశము, మారుతః=మరుద్దేవతాకమైనది, భవతి=కావలెను. మరుతః=మరుత్తులు, సప్త గణాః వై=ఏఁడుగణములు కలవాఁరు గదా! (అధ్వర్యుఁడు,) గణశః ఏవ=గణములుగానే, అస్మై=ఇతనికొఱకు, సజాతాన్=భ్రాతృమిత్రాదులను, అవరున్ధే=కలిగించును. అనూచ్యమానే=సామిధేనీ మంత్రము పఠింపఁబడుచుండగనే, (అతఁడు,) ఆసాదయతి=వేదియందు హవిస్సు నుంచవలెను. అస్మై=ఇతనికొఱకు, విశమ్=ప్రజను, అను వర్త్మానమ్=అనుసరించి వర్తించువారినిగా, కరోతి ఏవ=తప్పక చేయును.

తాత్పర్యము: మరుత్తులు ఉగ్రరూపులు. అందుచే ఐంద్రమైన పురోడాశమును, మారుతమైన పురోడాశమును వేరు వేరు అగ్నులయం దుంచవలయును. పాపాధిక్యము కలదానిని విడఁదీయుటకై ఇంద్ర దేవతాకమైన పురోడాశమును ఆహవనీయాగ్నియందును, మరుద్దేవతాకమైన పురోడాశమును గార్హపత్యాగ్నియందును ఉంచవలెను. సప్తకపాలమైన పురోడాశము మరుద్దేవతాకము కావలెను. మరుత్తులు ఏఁడుగణములు కలవారు. అందుచే గణములుగానే అధ్వర్యుఁడు అతనికొఱకు పుత్ర భ్రాతృ మిత్రాదులను కలిగించును. యజమానుఁడు మంత్రము పఠింపఁబడుచుండఁగనే పురోడాశమును వేదియం దుంచవలెను. అతనికొఱకు ప్రజను అనుసరించి వర్తించువారినిగా చేయును.

3. అర్థము: యః=ఎవఁడు, క్షత్రాయ చ=పరిపాలకునికొఱకును, విశే చ=ప్రజకొఱకును, సమదమ్=యుద్ధమును, దధ్యామ్ ఇతి=కలిగింతును అని, కామయేత=కోరునో, (సః=అతఁడు,) ఏతామ్ ఏవ=ఈ ఇష్టినే, నిర్వపేత్=యజింపవలెను. ఐన్ద్రస్య=ఇంద్ర దేవతాకమైన పురోడాశమును, అవద్యన్=పృథక్కరించి తీసికొనుచు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, "అనుబ్రూహి"=మంత్రము నుచ్చరింపుము, ఇతి=అని, బ్రూయాత్=పలుకవలెను. ఆశ్రావ్య=ఆశ్రావణ మంత్రమును పఠించి, (అగ్నీధ్రుని శ్రౌషట్ మంత్రమును పఠింపుమని నిర్దేశించి,) మరుతః=మరుత్తులనుగూర్చి, "యజ" ఇతి=యాజ్యామంత్రమును పఠింపుమని, బ్రూయాత్=పలుక వలెను. మారుతస్య=మరుద్దేవతాకమైన పురోడాశమును, అవద్యన్=పృథక్కరించి తీసికొనుచు, మరుద్భ్యః=మరుత్తులకొఱకు, "అనుబ్రూహి" ఇతి=మంత్రము నుచ్చరింపు మని, బ్రూయాత్=పలుకవలెను. ఆశ్రావ్య=ఆశ్రావణ మంత్రమును పఠించి, ఇన్ద్రమ్=ఇంద్రునిఁగూర్చి, "యజ" ఇతి=యాజ్యామంత్రము నుచ్చరింపు మని, బ్రూయాత్=పలుకవలెను. స్వే ఏవ భాగధేయే=స్వోచితమైన భాగమునందే, ఏభ్యః=ఈ పాలక ప్రజల కొఱకు, సమదమ్=కలహమును, దధాతి=కలిగించును. (వారు,) వితృంహాణాః=ఒండొరులను హింసించువారై; తిష్ఠన్తి=ఉందురు.

**తాత్పర్యము:** ఎవఁడు పాలకులకు ప్రజలకు కలహము కలిగింపవలెనని కోరునో, అతఁడీ యిష్టినే యజింపవలెను. ఇంద్ర దేవతాకమైన పురోడాశమును పృథక్కరించి తీసికొనుచు "ఇంద్రునికొఱకు మంత్రము నుచ్చరింపు" మని పలుకవలెను. ఆశ్రావణ మంత్రమును పఠించి "మరుత్తులను గూర్చి యాజ్యా మంత్రమును పఠింపు" మని పలుకవలెను. మరుద్దేవతాకమైన పురోడాశమును పృథక్కరించి తీసికొనుచు "మరుత్తులకొఱకు మంత్రము నుచ్చరింపు" మని పలుకవలెను. ఆశ్రావణ మంత్రమును పఠించి "ఇంద్రునిగూర్చి యాజ్యను పఠింపు" మని పలుకవలెను. ఈ విధముగా స్వోచితమైన భాగమునందే పాలక ప్రజలకు కలహము కలిగించును. వారొండొరులను హింసించువారై యుందురు.

4. **అర్థము:** యః=ఎవఁడు, కల్పేరన్=పాలకులు ప్రజలు కలసి మెలసి యుండవలెనని, కామయేత=కోరునో, (సః=అతఁడు,) ఏతామ్ ఏవ=ఈ యిష్టినే, నిర్వపేత్=యజింపవలెను. యథాదేవతమ్=దేవత నతిక్రమింపకుండ, (దేవతానుగుణముగా) అవదాయ=పురోడాశమును పృథక్కరించి తీసికొని, యథాదేవతమ్=దేవతానుగుణముగా, యజేత్=యజింపవలెను. (యాజ్యలను పఠింపవలెను.) భాగధేయేన ఏవ=స్వస్వోచితమైన భాగముచేతనే, ఏనాన్=ఈ పాలకులను ప్రజలను, యథాయథమ్=యథోచితముగా (క్రమము ననుసరించి,) కల్పయతి=కలసి మెలసి యుండువారినిగా చేయును. కల్పన్తే ఏవ=వారు తప్పక కలసి మెలసి యుందురు.

**తాత్పర్యము:** ఎవఁడు పాలకులను ప్రజలను కలసి యుండవలెనని కోరునో, అతఁడు ఈ యిష్టినే యజింపవలెను. దేవతానుగుణముగ పురోడాశమును వేరుచేసి తీసికొని దేవతానుగుణముగ యజింపవలెను. స్వోచితమైన భాగముచేతనే పాలకులను ప్రజలను కలసి మెలసి యుండువారినిగఁ జేయును. వారు తప్పక కలసి మెలసి యుందురు.

5. **అర్థము:** గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, వైశ్వదేవమ్=విశ్వ దేవతాకమైన, ద్వాదశకపాలమ్=ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఇన్ద్రం చ ఏవ విశ్వాన్ చ దేవాన్=ఇంద్రుని విశ్వదేవతలను, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మై=ఈ యజమానునికొఱకు, సజాతాన్=భ్రాతృమిత్రాదులను, ప్ర యచ్ఛన్తి=ఇత్తురు. గ్రామీ భవతి ఏవ=తప్పక గ్రామస్వామి యగును.

**తాత్పర్యము:** గ్రామమును కోరువాఁడు ఇంద్ర దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును, విశ్వ దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును, నిర్వాపము చేయవలెను. అతఁడు ఇంద్రుని, విశ్వ దేవతలను స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికి భ్రాతృమిత్రాదులను సమకూర్తురు. అతఁడు గ్రామస్వామి తప్పక అగును.

6. **అర్థము:** ఐన్ద్రస్య=ఇంద్ర దేవతాకమైన పురోడాశమును, (ద్వితీయార్థే షష్ఠీ) అవదాయ=పృథక్కరించి తీసికొని, వైశ్వదేవస్య=విశ్వదేవతాకమైన పురోడాశమును, అవద్యేత్=పృథక్కరించి తీసికొనవలెను, అథ ఉపరిష్టాత్=అటుపిమ్మట, ఐన్ద్రస్య=ఇంద్ర దేవతాకమైన పురోడాశమును, (అవద్యేత్=గ్రహింపవలెను.) అస్మై=ఇతనికొఱకు, ఉభయతః=ఇరువంకలను, ఇన్ద్రియేణ=వీర్యశక్తితో, సజాతాన్=పుత్ర మిత్ర భ్రాత్రాదులను, పరిగృహ్ణాతి అంతటను గ్రహించును.

**తాత్పర్యము:** ఇంద్ర దేవతాకమైన పురోడాశమును పృథక్కరించి తీసికొని విశ్వ దేవతాకమైన పురోడాశమును వేరుచేసి తీసికొనవలెను. అటుపిమ్మట మరల ఇంద్ర దేవతాకమైన పురోడాశమును గ్రహింపవలెను. ఇతనికొఱకు వీర్యశక్తితో రెండువైపులను భ్రాతృమిత్రాదులను అంతటను గ్రహించును.

7. **అర్థము:** సజాతానామ్=భ్రాతృ మిత్రాదులయొక్క, ఉపహిత్యై=యజమాన సేవకొఱకు, ఉపాధాయ్య పూర్వయం వాసః=అంచుతో కూడిన వస్త్రము, దక్షిణా=దక్షిణ.

**తాత్పర్యము:** భ్రాతృ మిత్రాదులయొక్క యజమాన సేవకొఱకు అంచుతోకూడిన వస్త్రము దక్షిణ.

8. అర్థము: గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, పృశ్నియై=మచ్చలు గల గోవుయొక్క, దుగ్ధే=పాలయందు, ప్రైయఙ్గవమ్=ప్రియంగు సంబంధమైన, చరుమ్=చరువును, మరుద్భ్యః=మరుత్తులకొఱకు, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. పృశ్నియై వయసః వై=మచ్చలు గల ఆవుయొక్క పాలనుండి, మరుతః=మరుత్తులు, జాతాః=పుట్టిరి. పృశ్నియై=మచ్చలు గల ఆవునుండి, ప్రియఙ్గవః=ప్రియంగువులు, (కొఱ్ఱలు) జాతాః=పుట్టెను. సజాతాః=భ్రాతృమిత్రాదులు. దేవతయా=దేవతచే, మారుతాః ఖలు=మరుత్తులకు సంబంధించిన వారు కదా! (యజమానుఁడు) మరుతః ఏవ=మరుత్తులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=వారే, అస్మై=ఇతనికొఱకు, సజాతాన్=భ్రాతృమిత్రాదులను, యచ్ఛన్తి=ఇత్తురు. (ఇతఁడు,) గ్రామీ భవతి ఏవ=గ్రామస్వామి తప్పక అగును.

తాత్పర్యము: గ్రామమును కోరువాఁడు మచ్చలు గల ఆవుయొక్క పాలయందు ప్రియంగుసంబంధమైన చరువును మరుత్తులకొఱకు నిర్వాపము చేయవలెను. మరుత్తులు మచ్చలు గల ఆవుపాలనుండి పుట్టిరి. ప్రియంగువులు మచ్చలు గల ఆవునుండి పుట్టినవి. భ్రాతృ మిత్రాదులగు ప్రజలు దేవతచే మరుత్తులకు సంబంధించినవారు కదా! యజమానుఁడు మరుత్తులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే ఇతనికొఱకు భ్రాతృమిత్రాదులను సమకూర్తురు. ఇతఁడు గ్రామస్వామి తప్పక అగును.

9. అర్థము: యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలు, ప్రియవతీ=ప్రియశబ్దవంతములు, భవతః=అగుచున్నవి. ఏనమ్=ఇతనిని, సమానానామ్=సమానులలో, ప్రియమ్ ఏవ=ప్రియునిగానే, కరోతి=చేయును. పురోనువాక్యా=పురోనువాక్య, ద్విపదా=రెండు పాదములు కలది, భవతి=అగుచున్నది. ద్విపదః ఏవ=రెండు పాదములు గల ప్రాణులనే, అవరున్ద్ధే=పొందును. యాజ్యా=యాజ్య, చతుష్పదా=నాల్గు పాదములు కలది. చతుష్పదః పశూన్ ఏవ=నాల్గు పాదములు కల జంతువులనే, అవరున్ద్ధే=పొందును.

తాత్పర్యము: యాజ్యా పురోనువాక్యలు ప్రియ శబ్దవంతము లగుచున్నవి. అందుచే ఇతనిని సమానులలో ప్రియుని చేయును. పురోనువాక్య రెండు పాదములు కలది అగుచున్నది. ఇతఁడు రెండు పాదములు కల ప్రాణులను పొందును. యాజ్య నాలుగు పాదములు కలది. అందుచే ఇతఁడు నాల్గు పాదములు గల పశువులను పొందును.

10. అర్థము: దేవాసురాః=దేవతలును రాక్షసులును, సంయత్తాః=యుద్ధమునకు సిద్ధులు, ఆసన్=ఐరి. తే దేవాః=ఆ దేవతలు, మిథః=పరస్పరము, విప్రియాః=భేదము కలవారు, ఆసన్=ఐరి. తే=వారు, అన్యః=ఒకఁడు, అన్యస్మై=ఇతరునికొఱకు, జ్యైష్ఠ్యాయ=ప్రాధాన్యముకొఱకు, అతిష్ఠమానాః=అంగీకరింపనివారై, అగ్నిః=అగ్ని, వసుభిః=వసువులతోడను, సోమః=సోముఁడు, రుద్రైః=రుద్రులతోడను, ఇన్ద్రః=ఇంద్రుఁడు, మరుద్భిః=మరుత్తులతోడను, వరుణః=వరుణుఁడు, ఆదిత్యైః=ఆదిత్యులతోడను, చతుర్ధా=నాలుగు విధములుగా, వ్యక్రామన్=వేరుపడిరి. సః ఇన్ద్రః=ఆ ఇంద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=చేరి సేవించెను. (ఆ ప్రజాపతి) తమ్=ఆ ఇంద్రుని, ఏతయా సంజ్ఞాన్యా=సంజ్ఞాని యను పేరు గల ఈ యిష్టిచే, అయాజయత్=యజింపఁజేసెను. వసుమతే=వసువులతోకూడిన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాల పురోడాశమును, నిరవపత్=నిర్వాపము చేసెను. రుద్రవతే=రుద్రులతో కూడిన, సోమాయ=సోమునికొఱకు, చరుమ్=చరువును, (వేల్చెను), మరుత్వతే=మరుత్తులతో కూడిన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశకపాలం పురోడాశమ్=ఏకాదశ కపాల పురోడాశమును, ఆదిత్యవతే=ఆదిత్యులతో కూడిన, వరుణాయ=వరుణునికొఱకు, చరుమ్=చరువును, (నిర్వాప మొనరించెను.) తతః వై=అటుపిమ్మటనే దేవాః=దేవతలు, ఇన్ద్రమ్=ఇంద్రుని, జ్యైష్ఠ్యాయ=జ్యేష్ఠత్వముకొఱకు, అభి సమజానత=అంగీకరించిరి.

తాత్పర్యము: దేవాసురులు యుద్ధమునకు సిద్ధులైరి. ఆ దేవతలు అన్యోన్యము వైరము కలవారైరి. వారు ఒకఁడు మరియొకని ప్రాధాన్యము నంగీకరింపనివారై అగ్ని వసువులతోడను, సోముఁడు రుద్రులతోడను, ఇంద్రుఁడు మరుత్తులతోడను, వరుణుఁడు ఆదిత్యులతోడను, నాలుగు విధములుగ వేరుపడిరి. ఆ ఇంద్రుఁడు ప్రజాపతిని చేరి సేవించెను. అతఁడు ఇంద్రుని సంజ్ఞానేష్టిని యజింపఁజేసెను. వసువులతో కూడిన అగ్ని

కొఱకు అష్టాకపాల పురోడాశమును, రుద్రులతో కూడిన సోమునికొఱకు చరువును, మరుత్తులతో కూడిన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును, ఆదిత్యులతో కూడిన వరుణుని కొఱకు చరువును, నిర్వాప మొనరించెను. అటుపిమ్మట దేవతలు ఇంద్రుని జ్యేష్ఠత్వముకొఱకు అంగీకరించిరి.

12. **అర్థము:** యః=ఎవఁడు, సమానైః=సమానులతో, మిథః=పరస్పరము, విప్రియః=భేదము కలవాఁడు, స్యాత్=అగునో, తమ్=అతనిని, ఏతయా సంజ్ఞాన్యా=ఈ సంజ్ఞానేష్టిచే, యాజయేత్=యజింపఁజేయవలెను. వసుమతే అగ్నయే=వసువులతో కూడిన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాల పురోడాశమును, రుద్రవతే=రుద్రునితో కూడిన, సోమాయ=సోమునికొఱకు, చరుమ్=చరువును, మరుత్వతే=మరుత్తులతో కూడిన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలం పురోడాశమ్=ఏకాదశకపాల పురోడాశమును, ఆదిత్యవతే వరుణాయ=ఆదిత్యులతో కూడిన వరుణునికొఱకు, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. సమానాః=సమానులు, ఇన్ద్రం భూతమ్ ఏనమ్ ఏవ=ఇంద్రుఁడైన యితనినే, జ్యైష్ఠ్యాయ=జ్యేష్ఠత్వము కొఱకు, అభి సం జానతే=అంగీకరింతురు. (అతఁడు,) సమానానామ్=సమానులలో, వశిష్ఠః=విశిష్టుఁడు, (ఉత్తముఁడు,)భవతి=అగును.

**తాత్పర్యము:** ఎవఁడు సమానులతో భేదభావము కలవాఁ డగునో, వానిని ఈ సంజ్ఞానేష్టిచే యజింపఁజేయవలెను. వసువులతో కూడిన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. రుద్రునితో కూడిన సోముని కొఱకు చరువును, మరుత్తులతో కూడిన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల పురోడాశమును, ఆదిత్యులతో కూడిన వరుణునికొఱకు చరువును నిర్వాపము చేయవలెను. అప్పుడు ఇంద్రుఁడైన ఇతనిని సమానులు జ్యేష్ఠత్వముకొఱకు అంగీకరింతురు. ఇతఁడు సమానులలో ఉత్తముఁ డగును.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]హిరణ్యగర్భ ఆపో హ యత్ప్రజాపతే। [2]స వేద పుత్రః పితరగ్ం స మాతరగ్ం స సూను
ర్భువత్స భువత్పునర్మఘః। స ద్యా మౌర్ణో దన్తరిక్షగ్ం స సువ స్స విశ్వా భువో అభవత్స
ఆఽభవత్। [3]ఉదు త్యం చిత్రమ్। [4]స ప్రత్నవన్నవీయసాఽగ్నే ద్యుమ్నేన సంయతా। బృహ
త్తతన్థ భానునా। [5]ని కావ్యా వేధస శ్శశ్వత స్క ర్హస్తే దధానః (౧)నర్యా పురూణి। అగ్ని ర్భువ
ద్రయిపతీ రయీణాగ్ం సత్రా చక్రాణో అమృతాని విశ్వా। [6]హిరణ్యపాణి మూతయే సవితార
ముప హ్వయే। స చేత్తా దేవతా పదమ్। [7]వామ మద్య సవిత ర్వామ ము శ్వో దివేదివే
వామ మస్మభ్యగ్ం సావీః। వామస్య హి క్షయస్య దేవ భూరే రయా ధియా వామభాజ
స్స్యామ। [8]బడిత్థా పర్వతానాం ఖిద్రం బిభర్షి పృథివి। ప్ర యా భూమి ప్రవత్వతి మహ్నా
జినోషి (౨)మహిని। [9]స్తోమాస స్త్వా విచారిణి ప్రతి ష్టోభ న్త్యక్తుభిః। ప్ర యా వాజం న
హేష న్తం పేరు మస్యస్యర్జుని। [10]ఋదూదరేణ సఖ్యా సచేయ యో మా న రిష్యే ద్ధర్యశ్వ
పీతః। అయం య స్సోమో న్యధాయ్యస్మే తస్మా ఇన్ద్రం ప్రతి రమేమ్యచ్ఛ। [11]అపా న్త
మన్యు స్తృపలప్రభ ర్మా ధుని శ్శిమీవాఞ్ఛరుమాగ్ం ఋజీషీ। సోమో విశ్వాన్యతసా వనాని
నార్వాగిన్ద్రం ప్రతిమానాని దేభుః। [12]ప్ర (౩)సువాన స్సోమ ఋతయు శ్చికేతేన్ద్రాయ
బ్రహ్మ జమదగ్ని రర్చన్। వృషా యన్తాఽసి శవస స్తురస్యా న్తర్యచ్ఛ గృణతే ధర్త్రం
దృగ్ంహ। [13]సబాధ స్తే మదం చ శుష్మయం చ బ్రహ్మా నరో బ్రహ్మకృత స్సపర్యన్।

అర్కో వా యత్తరతే సోమచక్షా స్తత్తేదిన్ద్రో దధతే పృత్సు తుర్యామ్। [14]వషట్తే విష్ణవాస
ఆ కృణోమి తన్మే జుషస్వ శిపివిష్ట హవ్యమ్ (౪)వర్ధన్తు త్వా సుష్టుతయో గిరో మే
యూయం పాత స్వస్తిభి స్సదా నః। [15]ప్ర తత్తే అద్య శిపివిష్ట నామార్య శ్శగ్ంసామి
వయునాని విద్వాన్। తం త్వా గృణామి తవసమతవీయా న్క్షయన్త మస్య రజసః పరాకే।
[16]కిమిత్తే విష్ణో పరిచక్ష్యం భూత్ప్ర యద్వవక్షే శిపివిష్టో అస్మి। మా వర్పో అస్మదప గూహ
ఏతద్యదన్యరూప స్సమిధే బభూథ (౫)[17]అగ్నే దా దాశుషే రయిం వీరవన్తం పరీణసమ్।
శిశీహి న స్సూనుమతః। [18]దా నో అగ్నే శతినో దా స్సహస్రిణో దురో న వాజగ్ం శ్రుత్యా
అపావృధి। ప్రాచీ ద్యావాపృథివీ బ్రహ్మణా కృధి సువర్ణ శుక్రముషసో విదిద్యుతుః।
[19]అగ్నిర్దా ద్రవిణం వీరపేశా అగ్నిర్ఋషిం య స్సహస్రా సనోతి। అగ్ని ర్దివి హవ్యమా
తతానాగ్నే ర్ధామాని విభృతా పురుత్రా। [20]మా (౬)నో మర్ధీరాతూభర। [21]ఘృతం న
పూతం తనూరరేపా శ్శుచి హిరణ్యమ్। తత్తే రుక్మో న రోచత స్వధావః। [22]ఉభే సుశ్చన్ద్ర
సర్పిషో దర్వీ శ్రీణీష ఆసని। ఉతో న ఉత్పుపూర్యా ఉక్థేషు శవసస్పత ఇషగ్ం స్తోతృభ్య ఆ
భర। [23]వాయో శతగ్ం హరీణాం యువస్వ పోష్యాణామ్। ఉత వా తే సహస్రిణో రథ ఆయాతు
పాజసా। [24]ప్ర యాభిః (౭)యాసి దాశ్వాగ్ంస మచ్ఛా నియుద్భి ర్వాయ విష్టయే దురోణే।
ని నో రయిగ్ం సుభోజసం యువేహ ని వీరవద్గవ్య మశ్వియం చ రాధః। [25]రేవతీ ర్న స్సధమాద
ఇన్ద్రే సన్తు తువివాజాః। క్షుమన్తో యాభి ర్మదేమ। [26]రేవాగ్ం ఇద్రేవత స్తోతా స్యాత్త్వావతో

మఘోనః। ప్రేదు హరివ శ్శ్రుతస్య ॥౮॥

(దధానో జినోషి దేభుః ప్ర హవ్యం బభూథ మా యాభి శ్చత్వారిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే ద్వాదశోనువాకః॥

(ప్రజాపతి స్తా స్సృష్టా అగ్నయే పథికృతే ఒగ్నయే కామాయాగ్నయే ఒన్నవతే వైశ్వానర మాదిత్యం చరు మైన్ద్రం చరు మినాద్రియాన్వ్యృజవ ఆగ్నావైష్ణవ మసౌ సోమారౌద్ర మైన్ద్ర మేకాదశకపాలగ్ం హిరణ్యగర్భో ద్వాదశ ॥౧–౨॥)

[ప్రజాపతి రగ్నయే కామాయాభిసమ్భవతో యో విద్విషాణయో రిధ్మే సంనహ్యే దాగ్నా వైష్ణవ ముపరిష్టా ద్యాసిదాశ్వాగ్ం సమేకస ప్తతిః ॥౭౧॥]

(ప్రజాపతిః ప్రేదు హరివ శ్శ్రుతస్య)

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వియాతీష్టకే ద్వితీయః ప్రపాఠకః

## వేదార్థదీపిక

1. అర్థము: (ఈ యిష్టియందు యాజ్యానువాక్యలు రెండు విధములుగా వికల్పితములైనవి. వానిలో నాలుగు ఋక్కుల యందు మూఁడింటి ప్రతీకలు చెప్పఁబడుచున్నవి.) "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" (హిరణ్యగర్భుఁడు పూర్వ ముండెను.) అనునది మొదటిది. "ఆపోహ యన్మహతీ ర్విశ్వ మాయన్" (మహత్తరములైన జలములు విశ్వమును గర్భరూపమున పొందినవి) అనునది రెండవది. ఈ రెండును చతుర్థకాండ ప్రథమ ప్రపాఠకమున చెప్పఁబడి యుండుటచే అచ్చటనే వ్యాఖ్యానింపఁబడును. "ప్రజాపతే న త్వదేతాన్యన్యః" (ప్రజాపతీ! నీ కంటె నన్యుఁ డెవ్వఁడును విశ్వములను వ్యాపించి యుండలేదు) అనునది మూఁడవది. ఇది ప్రథమకాండమునందలి అష్టమ ప్రపాఠకమున వ్యాఖ్యానింపఁబడినది.)

2. అర్థము: (ఇచట నాల్గవ ఋక్కు చెప్పఁబడుచున్నది.) సః పుత్రః=ప్రజాపతి రూపుఁడైన ఆ కుమారుఁడు, పితరమ్=తండ్రిని, వేద=ఎఱుఁగును. సః=అతఁడు, మాతరమ్=తల్లిని, వేద=ఎఱుఁగును, సః=అతఁడు, సూనుః=కుమారుఁడు, భువత్=అగును. సః=అతఁడు, పునర్మఘః=తిరిగి యజమానుని కీయవలసిన ధనము కలవాఁడు, భువత్=అగును. సః=అతఁడు, (ప్రజాపతి) ద్యామ్=ఉపరితన కపాలమును, ఔర్ణోత్=ఆచ్ఛాదించెను, అన్తరిక్షమ్=అంతరిక్షమును, సువః=స్వర్గమును, ఔర్ణోత్=ఆచ్ఛాదించెను. సః=అతఁడు, విశ్వాః భువః=ఈ లోకము మొదలుకొని క్రిందనున్న భూము లన్నియు, అభవత్=పొందెను. (అనఁగా ఆచ్ఛాదించెను. మఱియు సత్యలోకమునకు వచ్చి చతుర్ముఖ రూపాంతరముతో పరిమితుఁ డయ్యెను.)

తాత్పర్యము: స్వర్గము తండ్రి. పృథివి మాత. ప్రజాపతి బంధువు. అను మంత్రవర్ణమువలన బ్రహ్మాండ మధ్యమున సత్యలోకమున వర్తించు ప్రజాపతియొక్క అండమునకు మీదిభాగమున నున్న కపాల రూపమైన ద్యులోకము తండ్రి అనియు, క్రిందనున్న కపాల రూపమైన పృథివి తల్లి అనియు తెలియుచున్నది. ఆ పుత్రుఁడు ప్రజాపతి. అతఁడు తండ్రిని తల్లిని ఎఱుఁగును. అభిజ్ఞుఁడైన ఆ ప్రజాపతి ఆ మాతాపితరులకు పుత్రుఁ డగును. అందుచేతనే అతఁడు వారి నెఱుఁగుట సంభవించుచున్నది. మఘ మనఁగా ధనము. తిరిగి యజమానుని కీయవలసిన ధనము కలవాఁడు పునర్మఘుఁడు. అట్టివాఁడు ప్రజాపతి యగును. మఱియు ఆ ప్రజాపతి సర్వవ్యాపియై విరాడ్రూపమును ధరించి ఉపరితన కపాల రూపమైన ద్యులోకమును, అట్లే అంతరిక్ష రూపమైన స్వర్గమును కూడ (వ్యాపించి) ఆచ్ఛాదించెను. అందుచేతనే ఈ లోకము మొదలుకొని క్రిందనున్న సర్వభూములను పొందినవాఁడై వాని నాచ్ఛాదించెను. మఱియు సత్యలోకమున కరుదెంచి నాలుగు ముఖములు కల రూపాంతరముతో పరిమితుఁ డయ్యెను.

3. అర్థము: ఇప్పుడు యాజ్యా పురోనువాక్యల ప్రతీకలు చూపఁబడుచున్నవి. "ఉదు త్యం జాతవేదసమ్" అని పురోను వాక్య. "చిత్రం దేవానా ముదగా దనీకమ్" అని యాజ్య. ఈ రెండును ప్రథమకాండ చతుర్థ ప్రపాఠ కమున వ్యాఖ్యానింపఁబడినవి.

4. అర్థము: హే అగ్నే=ఓ అగ్నీ! (నీవు,) ప్రత్నవత్=పురాతనులైన ధనికులు ఉదారులై ఐశ్వర్యమును విస్తరింపఁ జేసినట్లు, నవీయసా=(పితృ పితామహార్జిత వ్యతిరిక్తమై) నూతనమైన, సంయతా=మమ్ము పొందుచున్న, భానునా=(కాలుష్యము లేకపోవుటచే) ప్రకాశించుచున్న, ద్యుమ్నేన=ధనముతో, బృహత్=గొప్ప ఐశ్వర్య మును, తతన్థ=విస్తరింపఁజేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు పూర్వులైన ధనికు లుదారులై ఐశ్వర్యమును విస్తరింపఁజేసినట్లు మమ్ము నూతనమైన అనఁగా పితృ పితామహులచే సంపాదింపఁబడక ఇప్పుడే సంపాదింపఁబడుచు మమ్ము పొందుచున్నదియు, కాలుష్యము లేకపోవుటచే మిక్కిలి ప్రకాశించుచున్నదియు నగు హిరణ్యముచే గొప్ప ఐశ్వర్యమును విస్త రింపఁజేయుము.

5. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) అయమ్ అగ్నిః=ఈ అగ్ని, నర్యా=మనుష్యులకొఱకు హితము లైన, పురూణి=బహు ధనములను, హస్తే=చేతియందు, దధానః=ధరించుచున్నవాఁడును, రయీణామ్= సర్వములయిన ధనములకును, రయిపతిః=అధిపతియును, భువత్=ఆయెను. (అందుచే) విశ్వా=సర్వము లైన, అమృతాని=హిరణ్యములను, సత్రా చక్రాణః=సహస్థితములను చేయుటకు శక్తుఁడైనవాఁడును అగు, అగ్నిః=అగ్ని, కావ్యా=స్వకీయమైన బుద్ధ్యతిశయముచే, (పాండిత్యముచే,) యజమానాన్=యజమాను లను, శశ్వతః=నిరంతరానుష్ఠాన శాశ్వతికులను, వేధసః=బ్రహ్మసదృశులను, నికః=తప్పక చేయుఁగాక.

తాత్పర్యము: మనుష్యులకొఱకు హితములైన బహుధనములను హస్తమునందు ధరించువాఁడును, సర్వధనములకును అధిపతి యగుటచే సర్వములైన హిరణ్యములను సహస్థితములను చేయుటకు శక్తుఁడైనవాఁడును అగు అగ్ని స్వకీయమైన బుద్ధ్యతిశయముచే యజమానులను నిరంతర మనుష్ఠానము చేయువారిగను బ్రహ్మ తుల్యులను తప్పక చేయుఁగాక. అట్టి అగ్ని మాకు హిరణ్యము నొసఁగుఁగాక.

6. అర్థము: (ద్వితీయ హవిస్సునకు పురోనువాక్య చెప్పఁబడుచున్నది. హిరణ్య పాణిమ్=బంగారము చేతియందు గల, సవితారమ్=సవితృ దేవతను, ఊతయే=రక్షణము కొఱకు, ఉపహ్వయే=సమీపించి ఆహ్వానము చేయు దును. సః=దేవతా రూపుఁడైన ఆ సూర్యుఁడు, పదమ్=మాకు తగిన స్థానమును, చేత్తా=ఎఱిఁగినవాఁడు.

తాత్పర్యము: బంగారము చేతియందుఁ గల సవితృ దేవతను సమీపించి రక్షణముకొఱకు ఆహ్వానింతును. దేవతా రూపుఁ డైన ఆ సవిత మాకు యోగ్యమైన స్థానము నెఱిఁగినవాఁడు.

7. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) హే సవితః=ఓ సవితా! అద్య=ఇప్పుడు, అస్మభ్యమ్=మాకొఱకు, వామమ్=సేవనీయమైన కర్మఫలమును, సావీః=ప్రేరించుము (ఇమ్ము.) శ్వః ఉ=రేపు కూడ, దినే దినే=ప్రతి దినమునందును, వామమ్=సేవనీయమైన కర్మఫలమును, సావీః=ఇమ్ము. హే దేవ!=ఓ సవితృదేవుఁడా, వామస్య=సేవనీయమైన, భూరేః=విస్తీర్ణమైన, క్షయస్య=స్వర్గ నివాసముయొక్క, సిద్ధయే=సిద్ధికొఱకు, అయా ధియా=శ్రద్ధాయుక్తమైన యీ బుద్ధితో, వామభాజః=సేవనీయమైన కర్మ ననుష్ఠించువారము, స్యామ=అగుదుము.

తాత్పర్యము: ఓ సవితా! మా కిప్పుడు సేవనీయమైన కర్మఫలము నొసంగుము. ముందు దినములలో కూడ దినదినము మాకు దాని నొసంగుము. ఓ దేవా! సేవనీయమును, విస్తీర్ణమును అయిన స్వర్గనివాసముయొక్క సిద్ధి కొఱకు మేము శ్రద్ధాయుక్తమైన బుద్ధితో సేవనీయ కర్మ ననుష్ఠించువార మగుదుము గాక.

8. అర్థము: ప్రవత్వతి=అభిముఖ్యము కలిగినట్టియు, మహిని=మహత్వముతో కూడినట్టియు, హే భూమే!=ఓ భూమీ! (త్వమ్=నీవు,) మహ్నా=(నీయొక్క) మహిమచేత, యా=ఏ పర్వతములను, ప్ర జినోషి=అధికముగ ప్రీతి నొందించుచున్నావో, హే పృథివి!=ఓ భూమీ!, (త్వమ్=నీవు,) పర్వతానామ్=(ఆ) పర్వతములయొక్క, ఖిద్రమ్=దుఃఖకరమైన భారమును, ఇత్థా=ఈ విధముగ, బట్=దృఢముగ, బిభర్షి=భరించుచున్నావు. (ఇత్థా, అనునది హస్తనిర్దేశ సూచకము. యా=యాన్. 'ప్రవత్వతి' పదముచే జలసమృద్ధి సూచితము.)

తాత్పర్యము: (తృతీయ హవిస్సునకు పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) ఓ భూమీ! నీవు అభిముఖ్యము కలదానవు. పూజా మహత్త్వములు కలదానవు కూడ. అట్టి నీవు నీ మహిమచే ఏ పర్వతములను సంతోష పఱచుచున్నావో, ఓ భూమీ! ఆ పర్వతములకు సంబంధించిన ఖేదజనకమైన భారమును ఈ విధముగ దృఢముగ భరించు చున్నావు. జలసమృద్ధిచే ఏ ప్రాణులను ప్రీతి నొందించుచున్నావో, వానిని కూడ దృఢముగా భరించు చున్నావని భావము. భవతీతి భూమిః=ఉదకములనుండి పుట్టినది. "అద్భ్యః పృథివీ" అని శ్రుతి. ప్రథతే పృథివీ. "ప్రథ" (=ప్రఖ్యానే) అను ధాతువునుండి 'పృథివీ' శబ్దము ఉత్పన్నమైనది. విశాలమైనది, అని అర్థము.

9. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) హే విచారిణి!=వివిధమైన జనసంచారము కల ఓ పృథివీ! స్తోమాసః=ప్రాణుల సంఘములు, అక్తుభిః=వ్యక్తములైన నానావిధ సస్యములచే (సస్యముల కారణముచే), త్వామ్=నిన్ను, ప్రతి ష్టోభన్తి=ప్రత్యేకముగా నాశ్రయించుచున్నవి. అర్జుని=ధవళమును నిర్మలమును అయిన ఓ భూమీ!, యా=ఏ నీవు, పేరుమ్=పానాది భోగ్య వస్తువులను కోరువానిని, హేషన్తమ్=సకిలించు చున్న, వాజం న=గుఱ్ఱమును వలె, ప్రాస్యసి=భోగముకొఱకు ప్రేరేపించుచున్నావో.

తాత్పర్యము: వివిధ జన సంచారము గల ఓ పృథివీ! ప్రాణుల సంఘములు అభివ్యక్తములైన నానావిధ సస్యముల కారణ మున నిన్ను ప్రత్యేకముగా నాశ్రయించుచున్నవి. ధవళమును నిర్మలమును అయిన ఓ భూమీ! నీవు పానాది భోగ్య వస్తువులను కామించువానిని లోకమునందు బాహ్యాది ప్రదేశమునందు మఱొక గుఱ్ఱమును చూచి ఉత్సాహముతో సకిలించు ఉత్తమాశ్వమును మావటీంద్రుడు అభ్యాసముకొఱకు ప్రేరించునట్లుగ భోగము కొఱ కధికముగా ప్రేరేపించుచున్నావు.

10. అర్థము: (ఇచ్చట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే హర్యశ్వ!=ఓ ఇంద్రుఁడా!, యః పీతః=ఏ సోమము త్రాగఁబడినదై, మా=నన్ను, న రిష్యేత్=వమనముచే బాధింపదో, (అట్టి,) సఖ్యా=మిత్రునివలె హితకర మైనట్టియు, ఋదూదరేణ (మృదూదరేణ=మకారము లోపించినది)=వమనము లేకపోవుటచే స్వాస్థ్యమును పొందిన ఉదరము గలట్టియు, సోమేన=సోమముతో, సచేయ=సంగతుఁడ నగుదును. యః అయం సోమః= ఏ యీ సోమరసము, అస్మే=నా ఉదరమందు, న్యధాయి=ఉంచఁబడెనో, తస్మై=దానికొఱకు, (అనఁగా ఆ సోమముయొక్క జీర్ణించుటకొఱకు,) ప్రతిరమ్=వమన బాధను తప్పక పోఁగొట్టునట్టి, ఇన్ద్రమ్=ఇంద్రుని, అచ్ఛ ఏమి=అభిముఖ్యముతో పొందుచున్నాను (అనఁగా భజించుచున్నాను).

తాత్పర్యము: ఇంద్రుఁడా! ఏ సోమరసము త్రాగఁబడినదై నన్ను హింసింపదో, స్నేహితునివలె హిత మొనరించునట్టియు, వమనము లేకపోవుటచే స్వాస్థ్యము పొందిన ఉదరము కలట్టియు ఆ సోమముతో సంగతుఁడ నగుదును. ఆ సోమము నా ఉదరమున నుంచఁబడినది. ఆ సోమము జీర్ణించుటకొఱకు వమనాపదను తప్పక తొలఁగించు. నింద్రు నాభిముఖ్యముతో భజింతును.

11. అర్థము: (ఇచ్చట యాజ్య చెప్పఁబడుచున్నది. పాద త్రయమందు సోమునియొక్కయు, చతుర్థపాదమం దింద్రుని యొక్కయు స్తుతి కలదు.) ఆపాన్త మన్యుః=పూర్తిగ పోయిన కోపము గలట్టియు, (పెక్కు రాళ్లచే దంచఁబడినప్పటికిని కోపము పొందనిది అని అర్థము.), తృపల ప్రభర్మా=మూఁడు సవనములందు దంచుటకై సంపాదింపఁబడిన రాళ్ల ప్రహారము కలిగినట్టియు, ధునిః=ప్రహారములచే నిటు నటు కంపించునట్టియు, శిమీవాన్=బహువిధములైన అభిషవ శోధన గ్రహణాది కర్మములు కలిగినట్టియు, శరుమాన్=దంచునప్పుడు శిథిలములైన అవయవములు కలిగినట్టియు, ఋజీషీ=రసములు పిండుటచే మిగిలిన నీరసమైన ఋజీషము కలిగినట్టియు, (సోమః=సోమము.) అతసా=అంతటను దట్టమైన, విశ్వాని=సర్వములైన, వనాని=వనములను, (వర్ధయతి=వృద్ధి నొందించును. సోముఁడు ఓషధులకు రాజు. వనస్పతులకు రాజు, అని శ్రుతి స్మృతులచే చంద్రకాంతులు వనము నభివృద్ధి నొందించునని చెప్పఁబడుచున్నది.) అర్వాక్=నీచములైన, ప్రతిమానాని=లౌకికోపమానములు, ఇన్ద్రమ్=ఇంద్రుని, న దేభుః=హింసింపవు. (ఉత్తమునికి నీచములైన ఉపమానములచే సామ్యమును చెప్పుటయే హింస. అట్టి హింసను చేయుటకు ఉపమానములు ప్రవర్తింపవని అర్థము.)

తాత్పర్యము: పూర్తిగా కోపము పోయినట్టియు, మూఁడు సవనములలో దంచుటకు సంపాదింపఁబడిన రాళ్లయొక్క (తృపలములయొక్క) ప్రహారము కలిగినట్టియు, ఉపల ప్రహారములచే అటు నిటు కంపించునట్టియు, బహువిధములైన అభిషవ శోధన గ్రహణాది కర్మలు కలిగినట్టియు, దంచునప్పుడు నలిగిన పెక్కవయవములు కలిగినట్టియు, రసము పిండివేయుటచే మిగిలిన నీరసమైన ఋజీషము కలిగినట్టియు సోమము అంతటను దట్టమైన సర్వ వనములను వృద్ధి నొందించును. నీచములైన లౌకికోపమానములు ఇంద్రుని హింసింపవు.

12. అర్థము: (ఇచ్చట వికల్పితమైన పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) జమదగ్నిః=జమదగ్ని యను పేరు గల మునితో సదృశుఁడైన, ఋతయుః=యజ్ఞము నిచ్ఛించునట్టి యజమానుఁడు, అర్చన్=స్తుతులతో పూజించుచు, సోమః=సోమమును, (ద్వితీయార్థే ప్రథమా) సువానః=దంచుచున్నవాఁడై, ఇన్ద్రాయ=ఇంద్రార్థము, బ్రహ్మ=అధికమైన సోమపానమును, ప్రచికేత=అధికముగా నెఱుంగును. హే ఇన్ద్ర!=ఓ ఇంద్రుఁడా! (నీవు) వృషా=ఫలమును వర్షించునట్టి వాఁడవు. శవసః=బలవంతమైన, (ఉదరమునందు స్థాపించుటకు అశక్యమైన అని అర్థము.) తురస్య=వమనముకొఱకు త్వరపడుచున్న, సోమస్య=సోమమునకు, యన్తా అసి=నియమించువాఁడ వగుదువు. అన్తః=ఉదర మధ్యమునందు, యచ్ఛ=నియంతృత్వముచే సోమమును జీర్ణించుటకు నియమింపుము. గృణతే=నిన్ను స్తుతించుచున్న యజమానుని కొఱకు, ధర్త్రమ్=సోమమును ధరింపఁజేయు వాయువును, దృంహ=దృఢీకరింపుము.

తాత్పర్యము: జమదగ్ని యను పేరు గల ఋషితో సదృశుఁడైనట్టియు, యజ్ఞము చేయఁగోరునట్టియు యజమానుఁడు స్తుతులతో పూజించుచు సోమమును దంచుచు ఇంద్రార్థము అధికమైన సోమపానము నెఱుంగును. ఓ ఇంద్రుఁడా! నీవు ఫలమును వర్షించువాఁడవు. ఉదరమునందు స్థాపించుట కశక్యమైనట్టియు, వమనమునకు వేగపడుచున్నట్టియు సోమమునకు నియామకుఁడవు. అట్టి నీవు నియంతృత్వముచే నుదర మధ్యమున ఆ సోమము జీర్ణ మగుటకు నియమింపుము. నిన్ను స్తుతించుచున్న యజమానునికొఱకు సోమధారకమైన వాయువును దృఢీకరింపుము.

13. అర్థము: (ఇచ్చటనే వికల్పితమైన యాజ్య చెప్పఁబడుచున్నది.) హే సోమ!=ఓ సోమమా! బ్రహ్మకృతః=ఇష్టిరూపమైన బృహత్తరమైన కర్మను చేయునట్టి, నరః=మనుష్యులైన ఋత్విజులు, సబాధః=అభిషవ కృతమైన ఉపద్రవముతో కూడిన, (దంచుటచే పీడితమైన), తే=నీకు, మదమ్=హర్షకరమైనట్టియు, శుష్మయమ్=

బలమును పొందించునట్టియు, బ్రహ్మ=శ్యామాక చరు రూపమైన అధికమైన హవిస్సును, సపర్యన్=పూజించుచున్నారు (సమర్పించుచున్నారు). సోమ చక్షాః=సోమశబ్దముచే పేర్కొనఁబడుచున్న నీవు, అర్కః వా=సూర్యుఁడవే. యత్ తురతే=ఏ నా ఉదరమునందు త్రాగఁబడిన రసము వమనమునకు వ్యగ్రతను చేయునో, తత్ర ఇత్=అచ్చటనే, (ఉదరమందే) ఇన్ద్రః=ఇంద్రుఁడు, పృత్సు=యుద్ధములందువలె, తుర్యాం దధతే=శీఘ్రముగా పోవు వాయువును ప్రేరించును. (అనఁగా వమనమునకు తొందర పడుచున్న సోమమును నివారించు వాయువును శీఘ్రముగా ప్రేరణ చేయునని యర్థము.)

తాత్పర్యము: ఓ సోమమా! ఇష్టి రూపమైన బృహత్కర్మ నొనరించు మనుష్యులు (ఋత్విజులు) దంచుటవలన పీడింపఁబడిన నీకు శ్యామాక చరు రూపమైన అధికమైన హవిస్సును సమర్పించుచున్నారు. సోమ శబ్దముచే పేర్కొనఁబడుచున్న నీవు సూర్యుఁడవే. తేజస్సు కలవాఁడ వగుటచే నీకెట్టి ఉపద్రవమును కలుగదు. త్రాగఁబడిన రసము నా ఉదరమందు కలఁత కలిగించినచో, అచ్చటనే ఇంద్రుఁడు యుద్ధములందువలె వమనమునకు వేగిరపడుచున్న సోమమును నివారించు వాయువును శీఘ్రముగా ప్రేరణము చేయును. (ధకారాంతమైన బాధశబ్దము ఉపద్రవవాచకము. తేన బాధా సహితః సబాధ్. తస్య=సబాధః. షష్ఠ్యంతము.)

14. అర్థము: (ఇప్పుడు పంచమ ప్రపాఠకమున విహితమైన అభ్యుదయేష్టియందు శిపివిష్టుఁడైన విష్ణువుకొఱకు పక్వక్షీరమందలి చరువని చెప్పఁబడిన తృతీయమైన హవిస్సేది కలదో అందు తరువాతి మంత్రత్రయము పైకి తీసికొనిపోఁదగినది. ఆ మూఁడింటిలో పురోనువాక్య చూపఁబడుచున్నది.) హే విష్ణో!=ఓ విష్ణూ! అసః=కర్మానుష్ఠానముకొఱకు దేవతచే కాని, విధిచే కాని ప్రేరింపఁబడుచున్న యజమానుఁడనైన నేను, తే=నీకు, వషట్=హవిర్దానమును, ఆ కృణోమి=పూర్తిగా చేయుచున్నాను. హే శిపివిష్ట!=పశువులయందు ప్రవేశించిన ఓ యజ్ఞమా! (పశు సాధ్యమైన ఓ యజ్ఞమా! యజ్ఞమే విష్ణు వగుటచే యజ్ఞాత్మకుఁడవైన ఓ విష్ణూ!) మే=నాయొక్క, (నే నిచ్చునట్టి,) తత్ హవ్యమ్=ఆ హవిస్సును, జుషస్వ=సేవింపుము. సుష్టుతయః=శోభమాన స్తుతి రూపములైన, మే=నాయొక్క, గిరః=వాక్కులు, త్వామ్=నిన్ను, వర్ధన్తు=వృద్ధిని పొందించుఁగాక. యూయమ్=(పూజార్థమందు బహువచనము.) పూజ్యుఁడవైన నీవు, స్వస్తిభిః=శ్రేయస్సులతో, నః=మమ్ము, సదా=ఎల్లప్పుడును, పాత=రక్షింపుము.

తాత్పర్యము: ఓ విష్ణూ! కర్మానుష్ఠానముకొఱకు దేవతచే కాని, విధిచే కాని, ప్రేరేపఁబడుచున్న యజమానుఁడనైన నేను నీకు పూర్తిగా హవిర్దానము చేయుచున్నాను. యజ్ఞాత్మకుఁడవైన ఓ విష్ణూ! నే నిచ్చు హవ్యమును సేవింపుము. శుభస్తుతి రూపములైన నా వాక్కులు నిన్ను వృద్ధి నొందించుఁగాక. పూజ్యుఁడవైన నీవు శ్రేయస్సులతో మ మ్మెల్లప్పుడును రక్షింపుము.

15. అర్థము: (ఇచ్చట యాజ్య చెప్పఁబడుచున్నది.) హే శిపివిష్ట!=యజ్ఞరూపుఁడవైన ఓ విష్ణూ! అద్య=ఈ యజ్ఞమందు, వయునాని=జ్ఞాపకములైన నామ నిర్వచనములను; విద్వాన్=తెలిసికొనుచున్నవాఁడ నగుటచే, అర్యః=(శబ్దాభిజ్ఞానముచే) స్వామినైన, (అహమ్=నేను,) తే=నీయొక్క, తత్ నామ=ఆ పేరును, ప్రశంసామి=ప్రశంసించుచున్నాను. అస్య రజసః=దృశ్యమానమైన ఈ మలిన లోకమునకు, పరాకే=అత్యంత దూరమందు, క్షయన్తమ్=నివసించుచున్న, తవసమ్=తపస్వివైన, తం త్వా=అట్టి నిన్ను, అతవీయాన్=తపస్విని కాని నేను, గృణామి=స్తుతించుచున్నాను.

తాత్పర్యము: యజ్ఞరూపుఁడవైన ఓ విష్ణూ! ఈ యజ్ఞమందు "యజ్ఞమే విష్ణువు. పశువులు శిపి. యజ్ఞమే పశువులయందు ప్రతిష్ఠిత మగుచున్నది" అని వేదములందు చెప్పఁబడిన శిపివిష్ట నామముయొక్క నిర్వచనము నెఱిఁగిన వాఁడ నగుటచే స్వామినైన నేను నీయొక్క నామమును ప్రశంసించుచున్నాను. ఓ విష్ణూ! మలినమైన ఈ లోకమున కత్యంత దూరమందు నివసించుచున్న తపస్వివైన నిన్ను స్తోత్రము చేయుచున్నాను. (తపోరహితుఁడనైనను తపస్వివైన నీ అనుగ్రహముచే నిన్ను స్తుతించుటకు శక్తుఁడ నగుచున్నానని యర్థము.)

16. అర్థము: (ఇచ్చటనే వికల్పితమైన యాజ్య చెప్పఁబడుచున్నది.) హే విష్ణో!=ఓ విష్ణూ! (నీవు,) యత్=ఏ కారణము వలన, శిపివిష్టః అస్మి=శిపివిష్టుఁడ నగుదును, అని, వవక్షే=మాటి మాటికిని చెప్పుచుందువో, (తత్=ఆ కారణమువలన,) తే=నీకు, (మనస్సునందు) కిమిత్ పరిచక్ష్యం భూత్=ఇది గర్హణీయ మయ్యెనా ఏమి? (కాని ఇది ఏ విధముగను లజ్జాకారణము కాదు.) తస్మాత్=ఆ కారణమువలన, ఏతత్ వర్పః=శ్రేష్ఠమైన యీ నామమును, అస్మాత్=మానుండి (=మామునుండు) మా అపగూఢః=గూఢము కావింపకుము. యత్=ఏ కారణమువలన, (నీవు గూహనముకొఱకు) సమిథే=యుద్ధమునందు, అన్యరూపః=కవచ శీర్షకాదులచే గూఢుఁడవు, బభూథ=అయితివో, (అది ఎట్లయినను అగుఁగాక. మా బుద్ధియందు ఈ నామము ప్రశస్తమైనదే.)

తాత్పర్యము: ఓ విష్ణూ! ఏ కారణమున నీవు శిపివిష్టుఁడనైతినని మాటి మాటికి చెప్పుచుందువో అందువలన నీ మనస్సున అది గర్హణీయమైనదా ఏమి? అది నింద్యము కాదు. నీవు సిగ్గుపడుట వృథా. లోకమున ఉత్పాటిత గుహ్యత్వక్కైన రోగియందీ పేరు మూఢులచే ప్రయోగింపఁబడుచున్నది. బ్రాహ్మణముచే అవయవార్థము వ్యాఖ్యాత మగుటచే ఇది లజ్జాకారణము కాదు. నీ వేవిధమున గూహనము కొఱకు కవచ శీర్షకములచే గూఢుఁడవై అన్యరూపుఁడవైతివో ఆ విధముగనే ఎవ రేమి అన్నను ఈ శ్రేష్ఠమైన నామమును మా నుండి కప్పి పుచ్చకుము. ఇది మా బుద్ధియందు ప్రశస్తమైనట్టిది.

17. అర్థము: (పశుకామునకు విహితమైన త్రి హవిష్కేష్టియందలి ప్రథమ హవిస్సుయొక్క పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే అగ్నే=ఓ అగ్నీ!, దాశుషే=హవిస్సు నిచ్చు యజమానునికై, రయిమ్=ధనమును, దాః=ఇమ్ము. (అట్లే), వీరవన్తమ్=వీరులైన భృత్యాదులతో కూడినట్టియు, పరిణసమ్=అంతటను సుందరములైన నాసికాద్యవయవములు కలిగినట్టియు పుత్రుని, దాః=ఇమ్ము. సూనుమతః=నీచే నీయఁబడు పుత్త్రిలతో కూడిన, నః=మమ్ము, శిశీః=(సర్వకార్యములయందును,) చురుకైన వారినిగ చేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! హవిస్సు నిచ్చు యజమానునికి ధనమును, వీరులైన భృత్యాదులతో కూడినట్టియు, సుందరములైన నాసికాద్యవయవములు కలిగినట్టియు పుత్రుని ఇమ్ము. నీచే నీయఁబడిన పుత్రులు గల మమ్ము సర్వ కార్యములయందును చురుకైన వారినిగ చేయుము.

1.8 అర్థము: (ఇచటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) హే అగ్నే!=ఓ యగ్నీ!, నః=మాకు, దురః న=ద్వారములవంటివైన, శతినః=శత సంఖ్యాకములైన పశువులను, దాః=ఇమ్ము. (అట్లే,) సహస్రిణః=సహస్ర సంఖ్యాకములైన వానిని, దాః=ఇమ్ము. (పశుప్రాప్తి అయిన పిమ్మట,) శ్రుత్యై=బ్రాహ్మణ భోజనాదులచే కలుగు కీర్తి కొఱకు, వాజమ్=అన్నమును, అపావృధి=విఘ్నమును తొలఁగించి వర్ధిల్లఁజేయుము. బ్రహ్మణా=మంత్ర పురస్సరమైన కర్మచే, (తుష్టుఁడవై,) ద్యావాపృథివీ=ద్యావా పృథువులను, ప్రాచీ=అనుకూల్యము పొందిన వానినిగ, కృధి=చేయుము. ఉషసః=ఉషఃకాలములు. సువః న=స్వర్గమువలె, (నా గృహమునందు) శుక్రమ్=ప్రకాశమును, విదిద్యుతుః=విశేషముగా శోభిల్లు దానినిగా చేయుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నీ! మాకు ద్వారములవంటివైన శత సంఖ్యాకములైన పశువులను, అట్లే సహస్ర సంఖ్యాకములైన వానిని ఇమ్ము. పశు సంపత్తి కలిగినచో "వాయవ్యం శ్వేతమా ఆభేత", "సరస్వత్యాజ్యభాగా స్యాత్" ఇత్యాదులగు పెక్కుకర్మలు సుఖముగా ననుష్ఠింపఁబడును. అనుష్ఠానమునకు ద్వార భూతములైన పశువుల నిమ్మని యర్థము. పశుప్రాప్తి తరువాత బ్రాహ్మణ భోజనాదులచే కలుగు కీర్తికొఱకు అన్నమును విఘ్నమును తొలఁగించి వర్ధిల్లఁజేయుము. మంత్ర పురస్సరమైన కర్మచే తుష్టుఁడవై భూమిని స్వర్గమును అధికమైన అనుకూల్యమును పొందువానినిగాఁ జేయుము. ఉషఃకాలములు స్వర్గమునందువలె నా గృహమందు అధికమైన ప్రకాశమును చేయును గాక.

19. అర్థము: (ఇచటనే వైకల్పితమైన యాజ్య చెప్పఁబడుచున్నది.) అగ్నిః=(ఈ)అగ్ని, ద్రవిణమ్=ధనమును, దాః=ఇచ్చుఁగాక. వీరపేశాః=వీరులైన మా పుత్రులకు పాలకుఁడైన, యః=ఏ అగ్ని, అస్తి=కలఁడో, అసౌ అగ్నిః=ఈ యగ్ని, ఋషిమ్=ఋషిసమానుఁడైన, పుత్రమ్=పుత్రుని, సహస్రా=సహస్ర ప్రకారములచే,

సనోతి=ఇచ్చుఁగాక. అగ్నిః=(ఆ)అగ్ని, దివి=స్వర్గమందు, హవ్యమ్=అస్మదీయమైన హవ్యమును, ఆ తతాన=అంతటను విస్తరింపఁజేసెను. అగ్నేః=అట్టి అగ్నికి, పురుత్రా=బహు ప్రదేశములయందు, ధామాని=స్థానములు, విభృతాః=విశేషముగా సంపాదింపఁబడినవి.

తాత్పర్యము: ఈ అగ్ని ధనము నిచ్చుఁగాక. వీరులైన మా పుత్రాదులకు పాలకుఁడైన ఈ అగ్ని ఋషిసమానుఁడైన పుత్రుని సహస్ర ప్రకారములచే నొసఁగుఁగాక. ఆ అగ్ని స్వర్గమునం దంతటను మా హవ్యమును విస్తరింపఁజేసెను. అట్టి అగ్నికి బహు ప్రదేశములయందు స్థానములు విశేషముగా సంపాదింపఁబడినవి.

20. అర్థము: (ద్వితీయ హవిస్సుయొక్క యాజ్యానువాక్యల ప్రతీకలు చూపఁబడుచున్నవి.)
"మా నో మర్ధీరా భరాదద్ధి తన్నః" అనునది పురోనువాక్య.
"ఆ తూ భర మా కి రేత త్పరిష్ఠాత్" అనునది యాజ్య.
ఈ రెండును పూర్వకాండమునందలి సప్తమ ప్రపాఠకమున వ్యాఖ్యానింపఁబడినవి.

21. అర్థము: (మూఁడవ హవిస్సుయొక్క పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) స్వధావః=అన్నవంతుఁడవైన ఓ ప్రజాపతీ!, తనూః=(నీ)శరీరము, పూతం ఘృతం న=దర్భపూతమైన నేయివలె, అరేపాః=పాప రహిత మైనది. శుచి హిరణ్యం న=పరిశుద్ధమైన బంగారమువలె, రుక్మః న=ఆభరణమువలె, తే=నీ యొక్క, తత్=ఆ శరీరము, రోచతే=అన్నిటికంటె ప్రకాశించుఁగాక.

తాత్పర్యము: అన్నవంతుఁడవైన ఓ ప్రజాపతీ! నీ శరీరము దర్భపూతమైన నేయివలె పాప రహితము. శుద్ధమైన బంగారమువలెను ఆభరణమువలెను నీ శరీరము అన్నిటిని మించి ప్రకాశించుఁ గాక.

22. అర్థము: (ఇచ్చట యాజ్య చెప్పఁబడుచున్నది.) సుశ్చన్ద్రి=లెస్సగా ఆహ్లాద పరచువాఁడా! ఆసని=నీ ముఖమునందు, సర్పిషః=నేతికి సంబంధించిన, ఉభే దర్వీ సదృశే=రెండు గరిటెలతో సమానమైన, హనూ=చెక్కిళ్లను, శ్రీణీషే=సేవించుచున్నావు. (హనుదఘ్నముగా నేయి త్రాగఁబడినదని యర్థము.) ఉత=మఱియు, శవసస్పతే!=బలాధిపతీ!, ఉక్థేషు=శస్త్రములతో కూడిన, యజ్ఞేషు=యజ్ఞములయందు, నః=మమ్ము, ఉత్పు పూర్యాః=మిక్కిలిగా పూరింపుము. (పొందింపు మని యర్థము.) స్తోతృభ్యః=స్తుతించుచున్న యజమానులకై, ఇషమ్=అన్నమును, ఆ భర=సంపాదింపుము.

తాత్పర్యము: లెస్సగా సంతోషపెట్టునట్టి ఓ యగ్నీ! నీ ముఖమునందు నేతికి సంబంధించిన రెండు గరిటలతో సమానములైన దవడలను సేవించుచున్నావు. (హను పూరణ పర్యంతము నీచే నేయి త్రాగఁబడినదని యర్థము.) మఱియు ఓ బలాధిపతీ! మంత్రములతోఁడను, స్తుతులతోఁడను కూడిన యజ్ఞములయందు మమ్ము ఎక్కువగా పొందింపుము. స్తుతించు యజమానులకొఱకు అన్నమును సంపాదింపుము. (అప్రణీత మంత్రసాధ్య గుణి నిష్ఠ గుణాభిధానం శస్త్రమ్.)

23. అర్థము: ("అన్యత్ర వాయవ్యాం యవాగూం నిర్వపేత్" మున్నగువానిచే విహితమైన కర్మమందు పైకి తీసికొని పోఁదగిన పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే వాయో!=ఓ వాయూ!, పోష్యాణామ్=పుష్టిమంతములైన, హరీణామ్=గుఱ్ఱములయొక్క, శతమ్=శతమును, (=నూటిని) రథే యువస్వ=(నా గృహమునందు వచ్చుటకు) రథమునందు పూన్చుము. ఉత వా=లేక, తే సహస్రిణః=ఆ సహస్ర సంఖ్యాకములైన అశ్వములు, రథే=రథమునందు (యుజ్యన్తామ్=కూర్చఁబడుఁగాక.) సః=ఆ రథము, పాజసా=బలముతో (శీఘ్రముగా,) ఆ యాతు=వచ్చుఁగాక.

తాత్పర్యము: ఓ వాయూ! పుష్టిమంతములైన వంద గుఱ్ఱములను మా గృహములకు వచ్చుటకు రథమందు పూన్చుము. లేక ఆ సహస్ర సంఖ్యాకములైన గుఱ్ఱములు రథమందు కూర్చఁబడుఁగాక. ఆ రథము బలముతో శీఘ్రముగా వచ్చుఁ గాక.

24. అర్థము: (ఇచట యాజ్య చెప్పఁబడుచున్నది.) హే వాయో!=ఓ వాయూ!, దురోణే=యజ్ఞగృహమందు, ఇష్టయే=ఇష్టిసిద్ధికొఱకు, నియుద్భిః=నియుత్సంజ్ఞకములైన, యాభిః=ఏ బడబలతో, దాశ్వాంసమ్ అచ్ఛా=హవిస్సు నిచ్చిన యజమానుని పొందుటకు, ప్ర యాసి=పోవుచున్నావో, (తాః=ఆ గుఱ్ఱములు, నః సమీచీనాః=మాకు అనుకూలములు.) ఇహ=ఈ కర్మమందు, నః=మాకు, సుభోజసం రయిమ్=లెస్సగా భోజనమున కుపయుక్తమైన ధనమును, నియువ=మిక్కిలిగా కలిగింపుము. (మఱియు) వీరవత్ గవ్యమ్ అశ్వియమ్=పుత్రులతోడను గోవులతోడను అశ్వములతోడను కూడిన, రాధః=సంపదను, ని యువ=కలిగింపుము.

తాత్పర్యము: ఓ వాయూ! యజ్ఞ గృహమునందు చేయఁబడుచున్న ఇష్టి సిద్ధించుట కొఱకు నియుత్సంజ్ఞకములైన ఆఁడు గుఱ్ఱములతో హవిస్సు నిచ్చిన యజమానుని పొందుటకొఱకు వేగముగా పోవుచున్నావు. అవి మా కనుకూలములు. ఈ కర్మమందు మాకు చక్కగా భోజనమున కుపయుక్తమైన ధనమును పుత్రులతోడను గోవుల తోడను గుఱ్ఱములతోడను కూడిన సంపదను కలిగింపుము.

25. అర్థము: (ఇప్పుడు ఒకానొకచోట ఐంద్రకర్మమందు చెప్పఁబడిన యాజ్యానువాక్యలు వివరింపఁబడుచున్నవి. అందు పురోనువాక్య.) రేవత్యః=ధనవంతములైన, సధమాదః=మాతో కూడ హర్షయుక్తములయిన, తువి వాజాః=అధికమైన అన్నముతో కూడిన, (అపః=ఉదకములు,) నః ఇన్ద్రే=(మాకు ప్రభువైన) ఇంద్రుని యందు, సన్తు=(మా సుఖముకొఱకు) ఉండుఁగాక. యాభిః=ఏ ఉదకములతో కూడ, వయమ్=మేము, క్షుమన్తః=ఇంద్రుని స్తోత్రముచేయుచు, మదేమ=సంతోషింతుమో?

తాత్పర్యము: ఏ జలములతో కూడ మేము ఇంద్రుని స్తుతించుచు సంతోషింతుమో?, ధనవంతములును, మాతోఁ గూడ సంతోషించుచున్నవియు, అధికాన్నోపేతములును అయిన ఆ ఉదకములు మా స్వామియైన ఇంద్రుని యందు, మా సుఖముకొఱకు ఉండుఁ గాక.

26. అర్థము: (యాజ్య చెప్పఁబడుచున్నది.) హే హరివః=ఇంద్రుఁడా!, (అయమ్=ఈ యజమానుఁడు,) రేవాన్ ఇత్=ధనవంతుఁడగుచునే, రేవతః=ధనవంతుఁడవైన, త్వావతః=నీతో సమానుఁడవైన (అసదృశుఁడవైన) మఘోనః=(అన్నరూప)ధనవంతుఁడవైన, శ్రుతస్య=దేవతలయందు ప్రసిద్ధుఁడవైన, దేవస్య=ఇంద్రునికి, ప్రేదు=అత్యంత ప్రకర్షముతో, స్తోతా స్యాత్=స్తుతించువాఁడగును.

తాత్పర్యము: ఓ ఇంద్రుఁడా! ఈ యజమానుఁడు ధనవంతుఁ డగుచునే నీకు నీవే సాటియైనవాఁడవును, ధనవంతుఁడవును, దేవతలందు ప్రసిద్ధుఁడవును అన్నవంతుఁడవును, అయిన ఇంద్రుని (=నిన్ను)అత్యంత ప్రకర్షతో స్తుతించు వాఁడు అగుఁ గాక. అట్టి ఇంద్రుని నిన్ను స్తుతించి తన అభీష్టమును పొందుఁ గాక. అని అభిప్రాయము.

ద్వాదశానువాకము సమాప్తము.

ద్వితీయ కాండమునందు ద్వితీయ ప్రపాఠకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే తృతీయః ప్రపాఠకః।

### తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]ఆదిత్యేభ్యో భువద్వద్భ్యశ్చరుం నిర్వపేద్భూతికామ ఆదిత్యా వా ఏతం భూత్యై ప్రతి నుదన్తే యోఽలం భూత్యై సన్భూతిం న ప్రాప్నోత్యాదిత్యానేవ భువద్వత స్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవైనం భూతిం గమయన్తి భవత్యేవా[2]దిత్యేభ్యో ధారయద్వద్భ్యశ్చరుం నిర్వపేదపరుద్ధో వాఽపరుధ్యమానో వాఽఽదిత్యా వా అపరోద్ధార ఆదిత్యా అవగమయితార ఆదిత్యానేవ ధారయద్వతః (౧)స్వేన భాగధేయేనోప ధావతి త ఏవైనం విశి దాధ్రత్యన పరుధ్యో భవ[3]త్యదితేఽను మన్యస్వేత్యపరుధ్యమానోఽస్య పదమా దదీతేయం వా అదితి రియమేవాస్మై రాజ్యమను మన్యతే [4]సత్యాఽఽశీ రిత్యాహ సత్యామేవాఽఽశిషం కురుత [5]ఇహ మన ఇత్యాహ ప్రజా ఏవాస్మై సమనసః కరో[6]త్యుప ప్రేత మరుతః (౨)సుదానవ ఏనా విశ్పతినాఽభ్యముగ్ం రాజాన మిత్యాహ మారుతీ వై విడ్జ్యేష్ఠో విశ్పతి ర్విశైవైనగ్ం రాష్ట్రేణ సమర్ధయతి [7]యః పరస్తా ద్గ్రామ్యవాదీ స్యాత్తస్య గృహాద్వ్రీహీ నాహరే చ్ఛుక్లాగ్ంశ్చ కృష్ణాగ్ంశ్చ వి చినుయా ద్యే శుక్లా స్స్యు స్తమాదిత్యం చరుం నిర్వపే దాదిత్యా వై దేవతయా విడ్విశ మేవావ గచ్ఛతి (౩)[8]అవగతాఽస్య విడనవగతగ్ం రాష్ట్ర మిత్యాహు ర్యే కృష్ణా స్స్యు స్తం వారుణం చరుం నిర్వపే ద్వారుణం వై రాష్ట్రముభే ఏవ విశం చ రాష్ట్రం చావ గచ్ఛతి యది నావగచ్ఛే దిమ మహ మాదిత్యేభ్యో భాగం నిర్వపామ్యాఽముష్మా దముష్యై విశోఽవగన్తో రితి నిర్వపే దాదిత్యా ఏవైనం భాగధేయం ప్రేప్సన్తో విశమవ (౪)గమయన్తి

[10]యది నావగచ్ఛే దాశ్వత్థా న్మయూఖా న్త్స ప్తమధ్యమేషాయా ముప హన్యాదిద మహ

మాదిత్యా స్వృధ్నామ్యాఽముష్మా దముష్యై విశోఽవగన్తో రిత్యాదిత్యా ఏవైనం బద్ధవీరా

విశ మవ గమయన్తి [11]యది నావగచ్ఛే దేత మేవాఽఽదిత్యం చరుం నిర్వపే దిధ్మేఽపి

మయూఖా న్త్సం నహ్యేదనపరుద్ధ్య మేవావ గచ్ఛత్యా[12]శ్వత్థా భవన్తి మరుతాం వా ఏతదోజో

యదశ్వత్థ ఓజసైవ విశమవ గచ్ఛతి [13]సప్త భవన్తి సప్తగణా వై మరుతో గణశ ఏవ విశ

మవ గచ్ఛతి ॥౧॥ (ధారయద్వతో మరుతో గచ్ఛతి విశ మవైతదష్టాదశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే ప్రథమోఽనువాకః ।

## వేదార్థదీపిక

శ్రీతతములు వేదములే
పూతుని యూర్పగును వేదముల నఖిల జగం
బేతఁడు నిర్మించెనో వి
ద్యాతీర్థమహేశు నతని ధ్యానింతు మదిన్ ॥

**అవతారిక:** ఈ యనువాకమునందు ఐశ్వర్యాదులను కోరువారికి అదిత్య చర్వాదులైన ఇష్టులు చెప్పఁబడుచున్నవి. అనఁగా ఆదిత్యాదులు దేవతలుగాను, చరువు మొదలగు హవిస్సులు ద్రవ్యములుగాను గల యిష్టులు అని యర్థము. ఈ యిష్టులకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలు ప్రథమ ప్రపాఠకమునందలి యేకాదశానువాకమునం దామ్నాతము లయినవి.

1. **అర్థము:** భూతికామః=ఐశ్వర్యమును కోరువాఁడు, భువద్వద్భ్యః=ఫలముగా నీయఁదగిన ఐశ్వర్యము కలవారగు, ఆదిత్యేభ్యః=ఆదిత్య దేవతలకొఱకు, చరుమ్=చరు హవిస్సును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. ఆదిత్యాః=ఆదిత్యులు, ఏతమ్=ఈ చరు హవిస్సును నిర్వాపము చేసిన యజమానుని, భూత్యై=ఐశ్వర్యము కొఱకు, ప్రతి నుదన్తే వా=ప్రేరణ చేయుచున్నారు కదా! యః=ఎవఁడు, భూత్యై=ఐశ్వర్యముకొఱకు, అలం సన్=సమర్థుఁడయ్యు, న ప్రాప్నోతి=(ఐశ్వర్యమును) పొందుటలేదో, (సః=అతఁడు,) భువద్వతః ఆదిత్యాన్ ఏవ=ఫలముగా ఈయఁదగిన భూతి కల ఆదిత్యులనే, స్వేన భాగధేయేన=స్వీయ హవిర్భాగముచే, ఉప ధావతి=సేవించవలెను. తే ఏవ=ఆ యాదిత్యులే, ఏనమ్=ఈ యజమానుని, భూతిమ్=ఐశ్వర్యమును, గమయన్తి=పొందించుచున్నారు. (సః=అతఁడు,) భవతి ఏవ=తప్పక ఐశ్వర్యవంతుఁ డగును.

**తాత్పర్యము:** ఐశ్వర్య కాముఁడు ఫలముగా నీయఁదగిన ఐశ్వర్యము కలవారగు ఆదిత్యులకొఱకు చరు హవిస్సును నిర్వాపము చేయవలయును. ఆదిత్యులే యజమానునికి ఐశ్వర్యముకొఱకు ఉన్నతిని కలిగించుచున్నారు. ఐశ్వర్యమును పొందుట కర్హుఁడయ్యు పొందనివాఁడు భువద్వంతులైన ఆదిత్యులనే స్వోచితమైన హవిర్భాగముచే సేవించవలయును. ఆ యాదిత్యులే అతని కైశ్వర్యమును కలిగించుచున్నారు. అతఁడు తప్పక ఐశ్వర్యవంతుఁ డగును.

(ఎవరికి సంబంధించిన యాజ్యా పురోనువాక్యలందు, భువచ్ఛబ్దము వినఁబడుచున్నదో, ఆ ఆదిత్యులు భువద్వంతులు. పురోనువాక్యయందు "భవతా మృదయన్తే" అని 'భవతా' అను శబ్దము పఠింపఁబడినను, యాజ్యయందు "భవతి ప్రణీతా" అని భవతి శబ్దము పఠింపఁబడినను, ఎచ్చటను భువచ్ఛబ్దము లేదు. అయినను వర్ణవికారము నుద్దేశించి 'భువద్వద్భ్యః, (=భువద్వంతులకొఱకు) అని చెప్పఁబడుచున్నది. ఇతర స్థలములందు కూడ ఇట్టిది కలదు. "వాయవే నియుత్వత ఆ లభేత" "అగ్నయే పథికృతే" మున్నగు వానియందు విశేషణములచే యాజ్యానువాక్యా గతములైన శబ్దములు స్మరింపఁబడుచున్నవి. యాజ్యాది గతములైన ఆ శబ్దములు కూడ తత్తత్ప్రకృతోచిత ఫలమునకు సూచకములు. అందుచే ఇచ్చట కూడ భూతి సూచకముగ 'భువద్వన్తః' అని చెప్పఁబడినది. అట్లగుటచే భువద్వంతులు=ఫలముగా నీయఁదగిన భూతి కలవారు, అను అర్థము కూడ లభించుచున్నది.)

2. అర్థము: అపరుద్ధః వా=పూర్వము స్వ రాష్ట్రమునుండి శత్రువుచే తొలఁగింపఁబడిన రాజు కాని, అపరుధ్యమానః వా=ఇప్పుడు స్వ రాష్ట్రమునుండి శత్రువుచే తొలఁగింపఁబడినరాజు కాని, ధారయద్వద్భ్యః=స్థానభ్రష్టుని స్వస్థానమునందు నిలుపుటకు సమర్థులైన, ఆదిత్యేభ్యః=ఆదిత్యులకొఱకు, చరుమ్=చరు హవిస్సును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఆదిత్యాః=ఆదిత్య దేవతలు, అపరోద్ధారః వా=పూర్వము స్వరాష్ట్రమునుండి తొలఁగింపఁజేసినవారు కదా! అవగమయితారః=ఇప్పుడు తొలఁగించుట కుద్యమించినవారు. లేదా తిరిగి స్వరాష్ట్రమును పొందించువారు. (సః=ఆ స్థాన భ్రష్టుఁడు,) ధారయద్వతః=స్వస్థానమునందు నిలుపుటకు సమర్థులైన, ఆదిత్యాన్ ఏవ=ఆదిత్యులనే, స్వేన భాగధేయేన=స్వీయ హవిర్భాగముచే, ఉప ధావతి=సేవించవలెను. తే ఏవ=ఆ ఆదిత్యులే, ఏనమ్=ఈ స్థాన భ్రష్టుఁడైన రాజును, విశి=స్వ రాష్ట్రీయ ప్రజయందు, దాధ్రతి=స్థాపింతురు. (తతః=అందువలన, అయమ్=ఇతఁడు,) అనపరుధ్యః=శత్రువులచే తొలఁగింపఁబడుట కశక్యుఁడు, భవతి=అగుచున్నాఁడు. (అపరుద్ధునకు కాని, అపరుధ్యమానునికి కాని, ఈ యిష్టి విధింపఁబడినది.)

తాత్పర్యము: ధారయచ్ఛబ్దము ఎవరికి సంబంధించిన యాజ్యానువాక్యలం దుండునో, వారు ధారయద్వంతులు. అనఁగా స్థాన భ్రష్టుని స్వస్థానమునందు నిల్పుటకు సమర్థులని యర్థము. పూర్వము శత్రువుచే స్వరాష్ట్రమునుండి తొలఁగింపఁబడిన రాజు అపరుద్ధుఁడు. ఇప్పుడు శత్రువుచే తొలఁగింపఁబడుచున్న రాజు అపరుధ్యమానుఁడు. వారిలో నెవఁడు ధారయద్వంతులైన ఆదిత్యులకొఱకు చరు హవిస్సును నిర్వాపము చేయునో, అతనిని ఆ ఆదిత్యులే తిరిగి స్వరాష్ట్రమును పొందించినవా రగుదురు. అతఁడు ధారయద్వంతులైన ఆదిత్యులనే స్వోచితమైన భాగముచే సేవించవలయును. వారే అతనిని మరల స్వరాష్ట్రమునందు స్థాపింతురు. అందుచే నతఁడు శత్రువులకు తొలఁగించుట కశక్యుఁ డగును.

3. అర్థము: "హే. అదితే!=ఓ భూమీ!, (త్వమ్=నీవు, మామ్=నన్ను,) అనుమన్యస్వ=రాష్ట్రమునందు ప్రవేశించుటకై అనుమతించుము." (ఇతి ఏతం మంత్రమ్=అనెడి ఈ మంత్రమును, అపరుధ్యమానః=అపరుధ్యమానుఁడైన రాజు, (ఉచ్చరన్=ఉచ్చరించుచు,) అస్య=ఈ శత్రువుయొక్క, పదమ్=పదాంకితమైన భూరజమును, ఆ దదీత=గ్రహించవలెను. ఇయం వా=ఈ భూమియే, అదితిః=అదితి శబ్దవాచ్య. ఇయమ్ ఏవ=ఈ భూమియే, అస్మై=ఈ అపరుధ్యమానుఁడైన రాజుకొఱకు, రాజ్యమ్=రాజ్యమును, అనుమన్యతే=అంగీకరించును.

తాత్పర్యము: (ఇచట పూర్వ మపరుద్ధుఁడైన వానికి విశేషాంగోపదేశము లేదు. అపరుధ్యమానునియొక్క ప్రయోగమునందు మాత్రము కలదు. ఇచట ఒక మంత్రము ఉత్పాదితమై వినియోగింపఁబడుచున్నది.) "ఓ భూమీ! రాష్ట్ర ప్రవేశమునకు నన్ననుమతింపుము," అను నర్థము గల మంత్రము నుచ్చరించుచు అపరుధ్యమానుఁడు శత్రు పాద రజముచే చిహ్నితమైన భూమి రజమును గ్రహింపవలయును. ఈ పృథివియే అదితి శబ్ద వాచ్య. ఈ భూమియే ఈ అపరుధ్యమానునికొఱకు రాజ్యము నంగీకరించును.

4. అర్థము: "సత్యాఽఽశీః" ఇతి. ఆశీః=మేము అపేక్షించిన ఫలము, సత్యా=సత్యము, (అస్తు=అగుఁగాక.) అను నర్థము గల "సత్యాఽఽశీః" అను మంత్రమును, ఆహ=అపరుధ్యమానుఁడు పఠించుటచేత, ఆశిషమ్=ఆశీస్సును, సత్యమ్ ఏవ=సత్యమైన దానినిగానే, కురుతే=చేయుచున్నాఁడు.

**తాత్పర్యము:** అపరుధ్యమానుఁడు స్వరాష్ట్రము మరల తనకు లభించుటకై "సత్యాఽఽశీః" అను మంత్రాంతరమును పఠించుటచే తాను అపేక్షించిన రాష్ట్ర ప్రాప్తి రూప ఫలమును పొందువాఁ డగుచున్నాఁడు. రాష్ట్ర ప్రవేశ ప్రాప్తికై ఇచట మరియొక మంత్ర ముత్పాదితమై వ్యాఖ్యాత మైనది.

5. **అర్థము:** ఇహ=ఈ నా రాష్ట్రప్రవేశమునందు, మనః=ప్రజల మనస్సు, (అనుకూలం భవతు=అనుకూల మగుఁగాక,) అనెడి అర్థము గల "ఇహ మనః" అను మంత్రమును, ఆహ=అపరుధ్యమానుఁడు పఠించుటచే, ప్రజాః ఏవ=ప్రజలనే, అస్మై=ఇతని (అపరుధ్యమానుని) కొఱకు, సమనసః=మంచి మనస్సు కలవారినిగా, కరోతి=చేయుచున్నాఁడు.

**తాత్పర్యము:** అపరుధ్యమానుఁడైన రాజు, తాను మరల రాష్ట్ర ప్రవేశమును పొందుటకై, "ఇహ మనః" అను మంత్రమును పఠించవలెను. నా రాష్ట్ర ప్రవేశమునందు ప్రజల మనస్సు అనుకూల మగుఁగాక; అని ఈ మంత్రము యొక్క యర్థము. ఈ మంత్రమును పఠించుటచే అపరుధ్యమానుఁడైన రాజు ప్రజల మనస్సును తన రాష్ట్ర ప్రవేశమునకై అనుకూల మైన దానినిగా చేసినవాఁ డగును. "ఇహ మనః" అను మంత్రాంతర మిచట ఉత్పాదితమై వ్యాఖ్యాత మైనది.

6. **అర్థము:** "ఉప ప్రేత మరుతః సుదానవః ఏనా విశ్పతినా ఽభ్యముగ్ం రాజానమ్" ఇతి. 'సుదానవః=సుష్ఠుగ రాష్ట్ర ప్రవేశము నొసఁగునట్టి, హే మరుతః!=ఓ మరుత్తులారా!, యూయమ్=మీరు, ఏనా=ఈ (విరోధియైన,) విశ్పతినా (సహ)=రాష్ట్రపతితో కూడ, (యోద్ధుమ్=యుద్ధము చేయుటకు,) అముమ్=జయింప నిచ్ఛయించు చున్న అపరుధ్యమానుఁడగు, రాజానమ్=(వీరసింహవర్మ)రాజును, అభి(ముఖీకృత్య)=అభిముఖునిగాఁ జేసికొని, ఉప ప్రేత='సమీపమునకు వెళ్లుఁడు' అను మంత్రమును, ఆహ=బ్రాహ్మణము చెప్పెను. విట్= ఈ మంత్రమునందు 'విశ్పతినా' అను సమాసములోని 'విట్' పద వాచ్యమైన ప్రజ, మారుతీ వై=(మరుత్తుల కధీన మగుటచే,) మారుతియే, (భవతి=అగుచున్నది.) విశ్పతిః=(విశః+పతిః,) ఆ ప్రజకు పతి, జ్యేష్ఠః=జ్యేష్ఠుఁడు అపరోద్ధ, (అని బ్రాహ్మణము ఈ మంత్రమును వ్యాఖ్యానించినది. ఈ మంత్రమును పఠించు చుండఁగా,) విశా=ప్రజతోడను, రాష్ట్రేణ=రాష్ట్రముతోడను, ఏనమ్=ఈ అపరుధ్యమానుఁడైన రాజును, సమర్ధయతి=(మంత్ర పాఠకుఁడు)సమృద్ధుని చేయును.

**తాత్పర్యము:** (ఇచట మరల ఇంకొక మంత్రము అపరుధ్యమానునికై ఉత్పాదితమై బ్రాహ్మణముచే వ్యాఖ్యాత మైనది.) రాష్ట్రప్రవేశమును లెస్సగా సమకూర్చు నో మరుత్తులారా! ఈ విరోధియైన రాష్ట్రపతితో అపరుధ్యమానుఁడైన వీరసింహవర్మ రాజును యుద్ధము చేయుట కున్ముఖుని గావించి అతని సమీపమున కరుఁగుఁడు. ఈ మంత్రమునందలి 'విట్' పద వాచ్యమైన ప్రజ మరుత్తుల కధీన మగుటచే మారుతి (మరుద్దేవతాకము) అగుచున్నది. ఆ ప్రజయొక్క పతి జ్యేష్ఠుఁడు. (అపరోద్ధ.) ఆ జ్యేష్ఠుఁడైన విశ్పతితో యుద్ధము చేయుటకు, అని బ్రాహ్మణము వ్యాఖ్యానించినది. ఈ బ్రాహ్మణ వ్యాఖ్యాత మంత్రముయొక్క పఠనము జరుగు చుండఁగా, పఠిత ప్రజతోడను, దేశముతోడను ఈ యజమానుని (=అపరుద్ధ్యమాన రాజును) సమృద్ధుని చేయును. ఈ 4, 5, 6 మంత్రముల వినియోగము నాప స్తంబమహర్షి ఈ విధముగ ప్రదర్శించుచున్నాఁడు.

7. **అర్థము:** యః గ్రామ్యవాదీ=ఏ గ్రామ్యవాది, పరస్తాత్=సభకు అనంతరము, స్యాత్=(అంతఃపురమున రహస్యముగ) హితము చెప్పువాఁ డగునో, తస్య=అతనియొక్క, గృహాత్=గృహమునుండి, వ్రీహీన్=ధాన్యములను, ఆహరేత్=గ్రహింపవలెను. శుక్లాన్ చ=తెల్లని ధాన్యములను, కృష్ణాన్ చ=నల్లని ధాన్యములను, వి చినుయాత్=వేఱుచేయవలెను. యే=ఏ ధాన్యములు, శుక్లాః=తెల్లనివి, స్యుః=అగునో, తమ్=ఆ తెల్లని ధాన్యమును, ఆదిత్యం చరుమ్=ఆదిత్య దేవతాక చరు హవిస్సుగా, (చేసి) నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. విట్=ప్రజ, దేవతయా=దేవతచే, ఆదిత్యా వై=ఆదిత్య సంబంధినియే కదా!, అతః=ఇందువలన, అయమ్=ఈ యజమానుఁడు, విశమ్ ఏవ=ప్రజనే, అవ గచ్ఛతి=పొందును.

**తాత్పర్యము:** (ఇచట ఒకానొక ప్రయోగవిశేషము క్రమముగ విధింపఁబడుచున్నది.) గ్రామమునకు హిత మైనది గ్రామ్యము. దానిని ముందు చెప్పువాఁడు గ్రామ్యవాది. అతఁడు అంతరంగుఁడు, బహిరంగుఁడు అని రెండువిధములు. వీరిలో బహిరంగుఁడు సభయందే చెప్పును. అంతరంగుఁడు సభకు పిమ్మట అంతఃపుర మున కరిగి హితమును చెప్పును. అతని గృహమునుండి ధాన్యములను గ్రహింపవలెను. అందుండి తెల్లని ధాన్యమును, నల్లని ధాన్యమును వేఱుచేయవలెను. 'విట్' శబ్దవాచ్యమైన ప్రజ ఆదిత్య దేవతాక మగుటచే యజమానుఁ డాదిత్య దేవతాక చరువును నిర్వాపము చేయవలెను. ఆ నిర్వాపముచే అతఁడు ప్రజను తప్పక పొందును.

8. **అర్థము:** అస్య=ఈ అపరుధ్యమానుఁడైన రాజునకు, విట్=ప్రజ, అవగతా=పొందఁబడినది. రాష్ట్రమ్=రాష్ట్రము, అనవగతమ్=పొందఁబడనిది, (భవతి=అగుచున్నది.) ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. యే=ఏ ధాన్యములు, కృష్ణాః=నల్లనివిగా, స్యుః=ఉండునో, తమ్=ఆ నల్లని ధాన్యమును, వారుణం చరుమ్=వరుణ దేవతాక చరువుగా (కృత్వా=చేసి,) నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. రాష్ట్రమ్=రాష్ట్రము, వారుణం వై=వరుణ దేవతాకమే. (అతః=ఇందువలన, అయమ్=ఈ యజమానుఁడు,) విశం చ=ప్రజను, రాష్ట్రం చ=రాష్ట్రమును, ఉభే=రెండింటిని, అవ గచ్ఛతి=తప్పక పొందును.

**తాత్పర్యము:** (పూర్వమంత్రమున విభక్తములైన ద్వివిధ తండులములలో తెల్లనివానితో ఆదిత్య చరువును విధించి ఇచట నల్లనివానితో వారుణ చరువును వేదము విధించుచున్నది.) యజమానునికి ఆదిత్య చరునిర్వాపముచే ప్రజ ప్రాప్తమైనను అంత మాత్రముచే రాష్ట్రము పొందఁబడదని అభిజ్ఞులు చెప్పుదురు. కావున రాష్ట్ర ప్రాప్తి కొఱకు వారుణ చరు హవిస్సును వేల్చవలయును. ప్రజకు ఆదిత్యులవలెనే రాష్ట్రమునకు వరుణుఁడు దేవత. అందుచే వా రిరువురి తుష్టిచే యజమానుఁడు ప్రజా రాష్ట్రములను రెండింటిని పొందును.

9. **అర్థము:** (సః=ఆ పూర్వోక్త చరు నిర్వాప కర్త,) న అవగచ్ఛేత్ యది=తన ప్రజను, రాష్ట్రమును పొందనియెడల, అవగన్తోః=నా ప్రజను, నా రాష్ట్రమును పొందుటకై, అహమ్=నేను, అముష్మాత్=ఈ శత్రువునుండి, అముష్యై విశః=ఈ శత్రు సంబంధినియైన ప్రజనుండి, (ఆనీయ=తెచ్చి,) భాగమ్=హవిర్భాగమును, ఆదిత్యేభ్యః=ఆదిత్య దేవతలకొఱకు, నిర్వపామి=నిర్వాపము చేయుదును, ఇతి=అని, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అనేన=ఈ మంత్రముచే,) నిర్వాపే సతి=నిర్వాపము అగుచుండఁగా, ఆదిత్యాః ఏవ=ఆదిత్యులే, (తం) భాగధేయమ్=(ఆ) హవిర్భాగమును, (స్వయ మేవ=స్వయముగనే) ప్రేప్సన్తః=అపేక్షించు చున్నవారై, ఏనమ్=ఈ యజమానుని, విశమ్=ప్రజను, అవ గమయన్తి=పొందింతురు.

**తాత్పర్యము:** (అపరుధ్యమానుఁడు పూర్వోక్తమైన ద్విహవిష్కేష్టి చేసినను, ఏదైన ప్రతిబంధ విశేషముచే ప్రజను రాష్ట్రమును పొందనిచో, అప్పుడు అతఁ డనుష్ఠించవలసిన ఇష్టి విశేషము చెప్పఁబడుచున్నది.) "ఇమ మహ" ఇత్యాది మంత్రము బ్రాహ్మణమునందే ఉత్పాదింపఁబడినది. "యజమానుఁడనైన నేను ఈ శత్రువునుండియు, అతని ప్రజనుండియు తెచ్చి నా ప్రజను, నా రాష్ట్రమును పొందుటకై వ్రీహి రూప మైన హవిర్భాగమును వేల్చుచున్నాను," అను మంత్రముచే వేలిమి జరుగఁగా ఆదిత్యు లందఱు స్వయ ముగ ఆ హవిర్భాగము నపేక్షించుచున్నవారై ఈ యజమానునికి స్వకీయ ప్రజను సమకూర్తురు.

10. **అర్థము:** (అయమ్=ఈ అపరుధ్యమానుఁడైన రాజు,) న అవ గచ్ఛేత్ యది=తన ప్రజను, తన రాష్ట్రమును పొంద నిచో, "ఇద మహ మాదిత్యాన్....విశో ఽవగన్తోః", 'అహమ్=నేను, అముష్మాత్=ఈ వైరినుండి, విశః=నా ప్రజలను, అవగన్తోః=పొందుటకు, ఆదిత్యాన్=ఆదిత్యులను, ఇదమ్=ఇదిగో, బధ్నామి=బంధించు చున్నాను, ఇతి=అని, ఆశ్వత్థాన్=రావిచెట్టునకు సంబంధించిన, సప్త మయూఖాన్=ఏడు శంకువులను, మధ్యమేషాయామ్=హవిస్సును వహించునట్టి శకటముయొక్క నడిమి ఏఁడికోల (పోలుగఱ్ఱ) యందు, ఉప హన్యాత్=కీలప్రక్షేపముచే బంధించవలెను. (తథా కృతే సతి=అట్లు చేయఁబడఁగా) ఆదిత్యాః ఏవ=ఆది త్యులే, బద్ధవీరాః=బద్ధవీరులగుచు, విశమ్=ప్రజను, ఏనమ్=ఈ యజమానుని, అవ గమయన్తి=పొందింతురు.

తాత్పర్యము: (ఈ పూర్వోక్తమైన దంతయు చేసినను అపరుధ్యమానుఁడు ప్రతిబంధాధిక్యమువలన రాష్ట్రమును ప్రజను పొందనిచో ఇచట అన్య విశేషము విధింపఁబడుచున్నది. "ఇద మహ మాదిత్యాన్" అనునది నిర్బంధ మంత్రము.) "ఈ శత్రువు సమీపమునుండి మదీయ ప్రజలను పొందుటకై యజమానుఁడనైన నేను ఆదిత్యుల నిదిగో బంధించుచున్నాను," అని హస్త నిర్దేశము చేయుచు రావిచెట్టు కఱ్ఱతో చేయఁబడిన ఏడు శంకువులను హవిర్ధానము (హవిస్సును వహించు బండి) యొక్క నడిమి పోలుగఱ్ఱ యందు కీల ప్రక్షేపముచే బంధింపవలయును. అట్లు చేయఁగా ఆదిత్యులు స్వయముగా బద్ధవీరు లగుచు స్వకీయులైన భృత్యులను విడిపించుటకు ఈ యజమానునికి ప్రజను సమకూర్చుదురు.

11. అర్థము: న అవ గచ్ఛేత్ యది=(అపరుధ్యమాన యజమానుఁడు ఇప్పటికిని తన ప్రజను) పొందనియెడల, ఇదమ్ ఆదిత్యం చరుమ్ ఏవ=ఈ ఆదిత్య దేవతాక చరు హవిస్సునే, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఇధ్మే అపి=ఇధ్మమునందు కూడ, మయూఖాన్=శంకువులను, సం నహ్యేత్=బిగింపవలెను. (తదా=అప్పుడు అయమ్=ఈ యజమానుఁడు,) అనపరుధ్యమ్=అపరుధ్యము కానట్టి ప్రజను, అవ గచ్ఛతి=పొందును.

తాత్పర్యము: (ఇప్పుడు కూడ ప్రబలతరమైన ప్రతిబంధము కలుగఁగా తిరిగి మఱొక విశేషము విధింపఁబడుచున్నది.) అపరుధ్యమానుఁడైన రాజు పూర్వోక్తములైన ఇష్టి ప్రక్రియల నన్నిటి నాచరించినను తన ప్రజను పొంద నిచో, మఱల ఆ ఆదిత్య దేవతాక చరు హవిస్సునే నిర్వాపము చేయవలయును. మఱియు ఇధ్మమునందు కూడ శంకువులను బిగింపవలెను. అప్పుడు యజమానుఁడు నిశ్చయముగ తన ప్రజను పొందును. పూర్వము పోలుగఱ్ఱయందు శంకువులు బిగింపఁబడినవి. ఇప్పుడు ఇధ్మమునందు కూడ శంకువులను బిగించుట విశేషము.

12. అర్థము: అశ్వత్థాః=(శంకువులు) రావిచెట్టు (కఱ్ఱ) కు సంబంధించినవి. భవన్తి=కావలయును. అశ్వత్థః యత్=రావి చెట్టు ఏది కలదో, ఏతత్=ఇది, మరుతామ్=మరుత్తులయొక్క, ఓజః వా=ఓజస్సు కదా! ఓజసైవ=మరు త్తుల ఓజస్సుచేతనే, (అయమ్=ఈ యజమానుఁడు,) విశమ్=ప్రజను, అవ గచ్ఛతి=పొందును.

తాత్పర్యము: (ఆ శంకువుల కిచట పూర్వమువలె వృక్షవిశేషము విధింపఁబడుచున్నది.) శంకువు అశ్వత్థ సంబంధులు కావలెను. వీని ఓజస్సు మరుత్తులది. కావున యజమానుఁడు మరుత్తుల ఓజస్సుచేతనే ప్రజను పొందును. (అశ్వత్థము మరుదోజస్సును కలిగియుండుట అర్థవాదాంతరమున కలదు.)

13. అర్థము: సప్త భవన్తి=శంకువులు ఏడు కావలయును. మరుతః=మరుత్తులు, సప్తగణాః వై=ఏడు గణములు కల వారు కదా! అతః=ఈ కారణమువలన, అయమ్=ఈయజమానుఁడు, గణశః ఏవ=గుంపులుగానే, విశమ్= ప్రజను, అవ గచ్ఛతి=పొందును.

తాత్పర్యము: (ఇచ్చట శంకు సంఖ్య విధింపఁబడుచున్నది.) శంకువు లేడు కావలయును. మరుత్తులు సప్త గణములు కలవారు కదా! కావున యజమానుఁడు ప్రజలను గుంపులుగానే పొందును. (ఈ సర్వ ప్రయోగములందును యాజ్యానువాక్యలు పూర్వోక్తములైనట్టివే.)

ప్రథమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]దేవా వై మృత్యో రబిభయుస్తే ప్రజాపతి ముపాధావన్తేభ్య ఏతాం ప్రాజాపత్యాగ్ం శతకృష్ణలాం నిరవప న్తయైవైష్వమృత మదధాద్యో [2]మృత్యో ర్బిభీయా త్తస్మా ఏతాం ప్రాజాపత్యాగ్ం శతకృష్ణలాం నిర్వపే త్ప్రజాపతిమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్నాయు ర్దధాతి సర్వ మాయు రేతి [3]శతకృష్ణలా భవతి శతాయుః పురుష శ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే (౧)ప్రతి తిష్ఠతి [4]ఘృతే భవత్యాయు ర్వై ఘృత మమృతగ్ం హిరణ్య మాయుశ్చైవాస్మా అమృతం చ సమీచీ దధాతి [5]చత్వారి చత్వారి కృష్ణలాన్యవద్యతి చతురవ త్తస్యాప్త్యై [6]ఏకధా బ్రహ్మణ ఉప హరత్యేకధైవ యజమాన ఆయు ర్దధాత్య[7]సా వాదిత్యో న వ్యరోచత తస్మై దేవాః ప్రాయశ్చిత్తి మైచ్ఛ న్తస్మా ఏతగ్ం సౌర్యం చరుం నిరవప న్తేనైవాస్మిన్ (౨)రుచ మదధు ర్యో బ్రహ్మవర్చసకామ స్స్యాత్తస్మా ఏతగ్ం సౌర్యం చరుం నిర్వపే దము మేవాదిత్యగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్బ్రహ్మవర్చసం దధాతి బ్రహ్మవర్చస్యేవ భవత్యు[8]భయతో రుక్మౌ భవత ఉభయత ఏవాస్మిన్రుచం దధాతి [9]ప్రయాజే ప్రయాజే కృష్ణలం జుహోతి దిగ్భ్య ఏవాస్మై బ్రహ్మవర్చస మవ రున్ధ [10]ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపే త్సావిత్రం ద్వాదశకపాలం భూమ్యై (౩)చరుం యః కామయేత హిరణ్యం విన్దేయ హిరణ్యం మోప నమేదితి యదాగ్నేయో భవత్యాగ్నేయం వై హిరణ్యం యస్యైవ హిరణ్యం తేనైవైన ద్విన్దతే సావిత్రో భవతి సవితృ ప్రసూత ఏవైన ద్విన్దతే

భూమ్యై చరు ర్భవత్యస్యా మేవైన ద్వింద్తత ఉపైనగ్ం హిరణ్యం నమతి [11]వి వా ఏష ఇన్ద్రి యేణ వీర్యేణర్ధ్యతే యో హిరణ్యం విన్దత ఏతామ్ (౪)ఏవ నిర్వపే ద్ధిరణ్యం విత్వా నేన్ద్రియేణ వీర్యేణ వ్యృధ్యత [12]ఏతా మేవ నిర్వపే ద్యస్య హిరణ్యం నశ్యే ద్యదాగ్నేయో భవత్యాగ్నే యం వై హిరణ్యం యస్యైవ హిరణ్యం తేనైవైన ద్విన్దతి సావిత్రో భవతి సవితృ ప్రసూత ఏవైన ద్విన్దతి భూమ్యై చరు ర్భవత్యస్యాం వా ఏతన్నశ్యతి యన్నశ్యత్యస్యా మేవైన ద్విన్దతి[13]న్ద్రః (౫)త్వష్టు స్సోమ మభీషహా ఽపిబత్స విష్వఙ్వ్యార్ఛత్స ఇన్ద్రియేణ సోమపీథేన వ్యార్ధ్యత స యదూర్ధ్వ ముదవమీత్తే శ్యామాకా అభవన్త్స ప్రజాపతి ముపాధావ త్తస్మా ఏతగ్ం సోమేన్ద్రగ్ం శ్యామాకం చరుం నిరవప త్తేనైవాస్మి న్నిన్ద్రియగ్ం సోమపీథ మదధా[14]ద్వి వా ఏష ఇన్ద్రియేణ సోమపీథేనర్ధ్యతే యస్సోమం వమితి యస్సోమవామీ స్యాత్తస్మై (౬)ఏతగ్ం సోమేన్ద్రగ్ం శ్యామాకం చరుం నిర్వపేత్సోమం చైవేన్ద్రం చ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మి న్నిన్ద్రియగ్ం సోమపీథం ధత్తో నేన్ద్రియేణ సోమపీథేన వ్యృధ్యతే [15]యత్సౌమ్యో భవతి సోమపీథ మేవావ రున్ధే యదైన్ద్రో భవతీన్ద్రియం వై సోమపీథ ఇన్ద్రియమేవ సోమపీథ మవ రున్ధే శ్యామాకో భవత్యేష వావ స సోమః (౭) సాక్షాదేవ సోమపీథ మవ రున్ధే ఽ[16]గ్నయే దాత్రే పురోడాశ మష్టాకపాలం నిర్వపే దిన్ద్రాయ ప్రదాత్రే పురోడాశ మేకాదశకపాలం పశుకామో ఽగ్ని రేవాస్మై పశూన్ప్ర జనయతి వృద్ధానిన్ద్రః

ప్ర యచ్ఛతి [17]దధి మధు ఘృత మాపో ధానా భవన్త్యేతద్వై పశూనాగ్ం రూపగ్ం రూపేణైవ పశూనవ రున్ద్ధే [18]పఞ్చ గృహీతం భవతి పాఙ్క్తా హి పశవో బహురూపం భవతి బహురూపా హి పశవః (౮)సమృద్ధ్యై ప్రాజాపత్యం భవతి [19]ప్రాజాపత్యా వై పశవః ప్రజాపతి రేవాస్మై పశూన్ప్ర జనయత్యా[20]త్మా వై పురుషస్య మధు యన్మధ్వగ్నౌ జుహోత్యాత్మానమేవ తద్యజమానోఽగ్నౌ ప్ర దధాతి పఙ్క్త్యౌ యాజ్యానువాక్యే భవతః పాఙ్క్తః పురుషః పాఙ్క్తాః పశవ ఆత్మానమేవ మృత్యో ర్నిష్క్రీయ పశూనవ రున్ద్ధే ॥ ౯ ॥

(ఇన్ద్రియేస్మి న్పూమ్య ఏతామిన్ద్ర స్సాన్యత్తస్మై సోమో బహురూపా హి పశవ ఏకచత్వారిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।।

## వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు భూతి కామాదులకు ఆదిత్యచర్వాదికమైన కామ్యేష్టి చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు మృత్యు భీతాదులకు శతకృష్ణలాదికములైన కామ్యేష్టులు చెప్పఁబడుచున్నవి.

1\. అర్థము: దేవాః వై = దేవతలే, మృత్యోః = మృత్యువునుండి, అబిభయుః = భయపడిరి. తే = ఆ దేవతలు, ప్రజాపతిమ్ = ప్రజాపతిని, ఉపాధావన్ = పొందిరి. (సేవించిరి. సః = ఆ ప్రజాపతి,) తేభ్యః = ఆ దేవతలకొఱకు, ప్రాజాపత్యామ్ = ప్రజాపతి దేవతాకమైన, శతకృష్ణలామ్ = శతకృష్ణలేష్టిని, నిరవపత్ = నిర్వాపము చేసెను. తయైవ = ఆ శతకృష్ణలేష్టిచేతనే, (సః = ఆ ప్రజాపతి, తేషు = ఆ దేవతలయందు,) అమృతమ్ = మరణ రాహిత్య రూపమైన అమృతమును, అదధాత్ = ఉంచెను.

తాత్పర్యము: (మృత్యుభీతునికి ఇష్టిని విధించుటకై ప్రస్తుతించుచున్నది.) దేవతలు మృత్యువునుండి భయపడిరి. వారు ప్రజాపతిని సేవించిరి. అతఁడు వారికొఱకు ప్రజాపతి దేవతాకమైన శతకృష్ణలేష్టిని చేసెను. దానిచేతనే వారియందు అపమృత్యు వారణ రూపమైన అమృతత్వమును సమకూర్చెను. కృష్ణల సమానములైన వంద సువర్ణములు దేనియం దుండునో, ఆ కృష్ణల సమష్టి శతకృష్ణల. కృష్ణల యనఁగా గురివెందగింజ. ఆ కృష్ణలతో సమానములైన నూఱు బంగారు నాణెములు (సువర్ణములు) కలది శతకృష్ణల యని అర్థము.

2. అర్థము: యః=ఎవఁడు, మృత్యోః=అపమృత్యువువలన, బిభీయాత్=భయపడునో, తస్మై=అతనికొఱకు, ఏతామ్=ఈ పూర్వోక్తమైన, ప్రాజాపత్యామ్=ప్రజాపతి దేవతాకమైన, శతకృష్ణలామ్=శతకృష్ణలేష్టిని, నిర్వపేత్=నిర్వాపము(అనుష్ఠానము) చేయవలెను. (సః=అతఁడు,) స్వేన భాగధేయేన=స్వకీయమైన భాగధేయముచే, ప్రజాపతి మేవ=ప్రజాపతినే, ఉప ధావతి=సేవించవలెను. సః ఏవ=ఆ ప్రజాపతియే, అస్మిన్=ఈ యిష్టికర్త యందు, సర్వమ్ ఆయుః=సంపూర్ణమైన ఆయువును, దధాతి=ఉంచును. (సః=ఆ యిష్టికర్త, సర్వమ్ ఆయుః=సంపూర్ణమైన ఆయువును, ఏతి=పొందును.)

తాత్పర్యము: అపమృత్యువునుండి ఎవఁడు భయపడునో అతనికొఱకు ప్రజాపతి దేవతాకమైన ఈ శతకృష్ణలేష్టిని చేయవలయును. అతఁడు ప్రజాపతినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ ప్రజాపతియే ఆ యిష్టికర్త కాయువు నొసంగును. ఆ యిష్టికర్త సర్వాయువును పొందును. సర్వాయు వనఁగా—జన్మకాలమున ఆరబ్ధమైన కర్మచే పొందింపఁబడిన ఆ సంపూర్ణాయువని అర్థము.

3. అర్థము: ఇష్టిః=(పూర్వోక్తమైన) ఇష్టి, శతకృష్ణలా=శతసంఖ్యాక కృష్ణల తులిత సువర్ణ ద్రవ్యకము, భవతి=అయియుండవలెను. పురుషః=పురుషుఁడు, శతాయుః=నూఱు సంవత్సరముల ఆయువు కలవాఁడు. శతేన్ద్రియః=నూఱు ఇంద్రియములు కలవాఁడు. (కర్మ జ్ఞానేంద్రియములు పది దశనాడులందు సంచరించుటచే శతేంద్రియుఁడుగా పురుషుఁడు చెప్పఁబడినాఁడు.) సః=అతఁడు, ఆయుషి=ఆ సంపూర్ణాయువునందు, ఇన్ద్రియే=నూఱు ఇంద్రియముల సముదాయమునందును, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: (ఇచట ద్రవ్యగత శతసంఖ్య ప్రశంసింపఁబడుచున్నది.) ఇష్టి శత కృష్ణలా ద్రవ్యకము కావలయును. పురుషుఁడు శతాయువు. శతేంద్రియుఁడు. అట్టి పురుషుఁడు ఆయువునందును, ఇంద్రియమునందును స్థిరుఁడగును.

4. అర్థము: హిరణ్యమ్=(పూర్వోక్త) హిరణ్యము, ఘృతే=ఆజ్యమునందు, భవతి=ఉండవలయును. ఆయుః వై=ఆయువే, ఘృతమ్=నేయి. హిరణ్యమ్=బంగారము, అమృతమ్=అమృత స్వరూపము. (అతః=ఈ కారణమువలన, ప్రజాపతిః=ప్రజాపతి,) అస్మై=ఈ ఇష్టికర్తకొఱకు, ఆయుః చ=ఆయువును, అమృతం చ=(మరణ రాహిత్యమును) అమృతత్వమును, సమీచీ ఏవ=సమానములుగానే, (అనుకూలములుగానే) దధాతి=సమకూర్చును.

తాత్పర్యము: (పాకముకొఱకు ఘృత ద్రవ్యము విధింపఁబడుచున్నది.) హిరణ్యమును నేతియందు ఉంచవలయును. ఘృతమే ఆయువు. హిరణ్య మమృతము. హోమమునకై హిరణ్యమును ఘృతమునం దుంచుటవలన ప్రజాపతి ఈ ఇష్టికర్తకొఱకు అనుకూలములైన ఆయువును అమృతత్వమును సమకూర్చును. "ఆయుర్దా అగ్నే హవిషో జుషాణో ఘృతప్రతీకః" (=ఆయువు నిచ్చు ఓ యగ్నీ! హవిస్సును సేవించువాఁడవును ఘృత మను అవయవముచే వృద్ధి నొందువాఁడవును.) అను మంత్రమందు ఘృతప్రియుఁడైన అగ్నికి ఆయుఃప్రదత్వము చెప్పఁబడుటచే ఘృతమునకు ఆయుష్ట్వము కలుగుచున్నది. లేక, ఘృతజన్యమైన బలముచే దేహమునందు ఇంద్రియములకు దృఢబద్ధత కలుగుటచే అవి పోకుండుటవలన ఆయువు కలుగును. అందుచే ఘృతమునకు ఆయుఃప్రదాన హేతుత్వము చెప్పఁబడినది. అనుకూలములైన అనఁగా మృత్యుపరిహారమునకు అనుకూలములును, తమ తమ కార్యములను చేయుటకు సమర్థములును అని యర్థము.

5. అర్థము: చత్వారి చత్వారి కృష్ణలాని=నాలుగు నాలుగు చొప్పున కృష్ణల తులితములైన హిరణ్యములను, అవద్యతి=(హోమసాధన మయిన జుహువునందు,) అవదానము చేయవలెను. (ఏతత్=ఈ అవదానము,) చతురవత్తస్య=చతురవత్తముయొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: (అవదాన పరిమాణము విధింపఁబడుచున్నది.) ప్రకృతియైన పురోడాశ యాగమునందు ఒకమారు ఉపస్తరణము, రెండు మార్లు పురోడాశమును గ్రహించుట, ఒక్కమారు అభిఘారమును చేయుటచే చతురవత్తము కలుగుచున్నది. ఇచ్చట ఒక్కొక్క అవదానమునందు కృష్ణల గతమైన చతుస్సంఖ్యచే చతురవత్తము కలుగుచున్నది. ఇచ్చట ప్రధాన హవిస్సునకు నాలుగేసి కృష్ణలముల చొప్పున రెండు మార్లు చేయవలయును. ఇడార్థము కూడ నిట్లే చేయవలయును.

ఈ అభిప్రాయముచేతనే చతురవత్తముయొక్క ప్రాప్తికొఱకు నాలుగు కృష్ణలములను గ్రహించవలయు ననుచోట చత్వారి శబ్దము ద్విరుక్తమైనది. ఇది మనస్సునం దుంచుకొనియే సూత్రకారుఁడు "కృష్ణలము లను పవిత్రమైన ఆజ్యమునం దుంచవలెను. సంస్కార మాత్రమునకై కాఁచవలెను. హోమ కాలమున ఎనిమిది కృష్ణలములను దేవతకొఱ కవదానము చేయవలయును. నాలుగు స్విష్టకృ ద్ధోమమునందును, రెండు ప్రాశిత్ర భక్షణమునందును వినియోగించి చతుర్ధాకరణ కాలమున అన్నిటిని పాత్రమునందు పోసి ఒకే మారు బ్రహ్మ కర్పించవలెను. వానిని బ్రహ్మ భక్షించవలెను". దీనివలన ఇతరులు దానిని భక్షింపరాదని తెలియుచున్నది.

6. అర్థము: ఏకధా=ఒక్కమారు, బ్రహ్మణే=బ్రహ్మకొఱకు, ఉప హరతి=(ఋత్విగ్భాగముల నన్నిటిని) ఒకటిగాఁజేసి ఈయ వలయును. (ఏవమ్=ఈ విధముగ, కృతవాన్ అధ్వర్యుః=చేసిన అధ్వర్యుఁడు,) యజమానే=యజమానుని యందు, ఆయుః=ఆయువును, దధాతి=స్థాపించినవాఁడగును.

తాత్పర్యము: (సర్వ ఋత్విగ్భాగములను ఒకేమాఱు బ్రహ్మకొఱ కిచ్చుట విధింపఁబడుచున్నది.) సర్వ ఋత్వి గ్భాగము లను బ్రహ్మకు ఒకే మాఱు ఈయవలెను. ఏకధా శబ్దముచే సర్వభాగ సహితత్వము చెప్పఁబడుచున్నది. ఈ దానముచే యజమానునియందు కూడ సంపూర్ణమైన ఆయువును ఏకీకరించి స్థాపించిన ట్లగును.

7. అర్థము: అసౌ=ఈ, ఆదిత్యః=సూర్యుఁడు, న వ్యరోచత=ప్రకాశించలేదు. దేవాః=దేవతలు, తస్మై=ఆ సూర్యుని కొఱకు, ప్రాయశ్చిత్తిమ్=పరిహారమును, ఐచ్ఛన్=కోరిరి. తస్మై=ఆ సూర్యునికొఱకు, ఏతం సౌర్యం చరుమ్=ఈ సూర్య దేవతాకమైన చరువును, (హవిస్సును,) నిరవపన్=నిర్వాపము చేసిరి. తేనైవ=ఆ చరు నిర్వాపముచేతనే, అస్మిన్=ఈ సూర్యునియందు, రుచమ్=కాంతిని, అదధుః=స్థాపించిరి. యః=ఎవఁడు, బ్రహ్మవర్చసకామః=బ్రహ్మవర్చస్సును కోరువాఁడు, స్యాత్=అగునో, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) తస్మై= అతనికొఱకు, ఏతం సౌర్యం చరుమ్=ఈ (పూర్వోక్తమైన) సూర్యదేవతాక చరు హవిస్సును, నిర్వపేత్= నిర్వాపము చేయవలయును. (సః=ఆ బ్రహ్మవర్చస కాముఁడు,) అముమ్ ఆదిత్యమ్ ఏవ=ఈ సూర్యునే, స్వేన భాగధేయేన=స్వీయ హవిర్భాగముచే, ఉప ధావతి=సేవించవలెను. సః ఏవ=ఆ సూర్యుఁడే, అస్మిన్= ఈ యజమానునియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, దధాతి=స్థాపించును. (సః=ఆ యజమా నుఁడు,) బ్రహ్మవర్చసీ ఏవ=బ్రహ్మవర్చసియే, భవతి=అగును. (ఇచట మఱియొక యిష్టి విధింపఁబడినది.)

తాత్పర్యము: ఈ యాదిత్యుఁడు ప్రకాశింపలేదు. దేవత లతనికొఱకు పరిహారమును కోరిరి. ఆ సూర్యునికొఱ కీ సూర్య దేవతాక చరు హవిస్సును నిర్వాపము చేసిరి. దానిచేతనే ఆ సూర్యునియందు కాంతిని సమకూర్చిరి. కావున బ్రహ్మవర్చసమును కోరు నతనికొఱకు (అధ్వర్యుఁడు) ఈ సూర్య దేవతాక చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. ఆ యజమానుఁ డీ ఆదిత్యునే స్వీయ హవిర్భాగముచే సేవించవలయును. ఆ సూర్యుఁడే ఈ యజమానునియందు బ్రహ్మవర్చసమును సమకూర్చును. అప్పుడు యజమానుఁడు బ్రహ్మవర్చసి యగును.

8. అర్థము: ఉభయతః=చరు హవిస్సున కుపరి భాగమునను అధోభాగమునను, రుక్మౌ=హిరణ్యములు, భవతః=ఉండ వలయును. (తథాసతి=అట్లు కాఁగా, ఆదిత్యః=సూర్యుఁడు,) అస్మిన్=ఈ యజమానియందు, రుచమ్= కాంతిని, దధాతి=స్థాపించును.

తాత్పర్యము: (సూత్రకారుఁడు చెప్పిన 'రెండు రుక్మములతో (బంగారుబిళ్లలతో) చరు హవిస్సును పరిగ్రహించి నిర్వాపము చేయవలయు ననెడి' విషయ మిచట విధింపఁబడుచున్నది.) రెండు వైపులందును అనఁగా– హవిస్సునకు పైభాగమునను, క్రింది భాగమునను రుక్మము లుండవలెను. అందుచే ఈ యజమానునియందు ఆదిత్యుఁడు కాంతిని స్థాపించును.

9. అర్థము: ప్రయాజే ప్రయాజే=ప్రతి ప్రయాజమందును, కృష్ణలమ్=కృష్ణల తులిత హిరణ్యమును, జుహోతి=హోమము చేయవలయును. అస్మై=ఈ యజమానుఁడు, (ప్రథమార్థే చతుర్థీ.) దిగ్భ్యః ఏవ=దిక్కులనుండియే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, అవ రున్ధే=పొందుచున్నాఁడు.

**తాత్పర్యము:** (ప్రయాజ నిమిత్తమైన ఆజ్యమందు కృష్ణలము నుంచి చేయఁబడు హోమము విధింపఁబడుచున్నది.) ఐదు ప్రయాజములందు హోమము చేయఁబడుచున్న తైజసములైన కృష్ణములచే యజమానుఁడు ఐదు దిక్కుల నుండియు బ్రహ్మవర్చస రూపమైన తేజస్సు నొందును.

10. **అర్థము:** (''అహమ్=నేను,) హిరణ్యమ్=బంగారమును, విన్దేయ=పొందెదను, హిరణ్యమ్=బంగారము, మా=నన్ను, ఉపనమేత్=పొందవలయును'', ఇతి=అని, యః=ఎవఁడు, కామయేత=కోరునో, (సః=అతఁడు,) ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల సంస్కృత పురోడాశమును, సావిత్రమ్=సవితృ దేవతాకమైన, ద్వాదశ కపాలమ్=పండ్రెండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, భూమ్యై=భూదేవతకొఱకు, చరుమ్=చరు హవిస్సును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. ఆగ్నేయః భవతి యత్=పురోడాశము అగ్ని దేవతాక మగుటవలన, హిరణ్యమ్ ఆగ్నేయం వై=హిరణ్యము అగ్ని సంబంధియే కనుక, హిరణ్యమ్=హిరణ్యము, యస్యైవ=ఏ యగ్ని సంబంధియో, తేనైవ=ఆ యగ్ని చేతనే, ఏనత్=ఈ హిరణ్యమును, విన్దతే=పొందును. సావిత్రః భవతి=ద్వాదశ కపాల పురోడాశము సవితృ దేవతాక మగుచున్నది. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) సవితృ ప్రసూతః ఏవ=సవితృ ప్రేరితుఁడే అయి, ఏనత్=ఈ హిరణ్యమును, విన్దతే=పొందును. చరుః=చరు హవిస్సు, భూమ్యై=భూ దేవత కొఱకు, భవతి=అగుచున్నది. (అతః=ఇందువలన,) భూమ్యా మేవ=భూమియందే, ఏనత్=ఈ హిరణ్యమును, విన్దతే=పొందును. హిరణ్యమ్=హిరణ్యము, ఏనమ్=ఈ యజమానుని, ఉప నమతి=పొందును. ('తాను హిరణ్యమును పొందవలెను. తనను హిరణ్యము పొందవలెను, అని కోరువానికి ఈ త్రిహవిష్కమైన యిష్టి విహిత మైనది.)

**తాత్పర్యము:** 'ఎవఁడు బంగారమును పొందవలెను. తనను బంగారము వృద్ధ్యాది రూపమున పొందవలెను', అని కోరునో, అతఁడు అగ్ని దేవతాకమైన అష్టాకపాల పురోడాశమును, సవితృ దేవతాకమైన ద్వాదశ కపాల పురోడాశమును, భూ దేవతకు చరు హవిస్సును నిర్వాపము చేయవలయును. నిరుప్తమైన అష్టాకపాల పురోడాశము అగ్ని దేవతాక మగుటవలనను, హిరణ్యము అగ్ని సంబంధి యగుటవలనను, యజమానుఁడు హిరణ్య స్వామియైన ఆ యగ్నిచేతనే హిరణ్యము నొందును. నిరుప్త ద్వాదశ కపాల పురోడాశము సవితృ దేవతాక మగుటచే యజమానుఁడు సవితృ ప్రేరితుఁడై హిరణ్యము నొందును. చరు హవిస్సు భూదేవతకు నిర్వాపము చేయఁబడుటచే యజమానుఁడు భూమియందే బంగారము నొందును. బంగార మతనిని పొందును. అనఁగా ప్రయత్నము చేసి కొంత బంగారము నొందుదునని అర్థము. తరువాత వృద్ధ్యాది రూపమున బంగారము స్వయముగనే యజమానుని పొందునని భావము.

11. **అర్థము:** యః వా=ఎవఁడైనను, హిరణ్యం విన్దతే=బంగారమును పొందుచున్నాఁడో, ఇన్ద్రియేణ వీర్యేణ=ఇంద్రియ బలముచే, వ్యృధ్యతే=వియుక్తుఁ డగునో, (సః=అతఁడు,) ఏతామేవ=ఈ త్రిహవిష్కేష్టినే, నిర్వపేత్=అనుష్ఠించవలెను. (తదా=అప్పుడు, సః=అతఁడు,) హిరణ్యమ్=బంగారమును, విత్త్వా=పొంది, ఇన్ద్రియేణ వీర్యేణ=ఇంద్రియ బలముచేత, న వ్యృధ్యతే=వియుక్తుఁడు కాఁడు. (ఫలాంతరముకొఱకీ యిష్టి విధింపఁబడినది.)

**తాత్పర్యము:** ఎవఁడు బంగారమును పొందియు చోరాదులవలన భయముచే ఇంద్రియబల విహీనుఁడగునో, అతఁడు ఈ పూర్వోక్త త్రిహవిష్కేష్టిని చేయవలయును. ఈ యిష్టి నాచరించిన యజమానుఁడు ఇంద్రియ బలహీనుఁడు కాఁడు. (హిరణ్యమును పొందినవానికి చోరాదులవలని భీతిచే కలుగు కాతరత్వమే ఇంద్రియ బల వియోగము.)

12. **అర్థము:** యస్య=ఎవనికి, (హిరణ్యమ్=బంగారము,) నశ్యేత్=నశించునో, (సః=అతఁడు,) ఏతామ్ ఏవ=ఈ త్రిహవిష్కేష్టినే, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఆగ్నేయః భవతి యత్=నిర్వాపము చేయఁబడు పురోడాశము అగ్నిదేవతాక మగుటచే, హిరణ్యమ్=బంగారము, ఆగ్నేయం వై=అగ్నిసంబంధియే, (కావున) యస్యైవ హిరణ్యమ్=హిరణ్యము ఏ అగ్నికి సంబంధించినదో, తేనైవ=ఆ యగ్నిచేతనే, ఏనత్=ఈ

నశించిన బంగారమును, విన్దతే=(యజమానుఁడు) పొందును. సావిత్రః భవతి=నిరుప్త పురోడాశము సవితృ దేవతాక మగుచున్నది. (కావున ఈ యిష్టికర్త,) సవితృ ప్రసూతః ఏవ=సవితృ దేవునిచే ప్రేరితుఁడే అయి, ఏనత్=ఈ నష్టమైన బంగారమును, విన్దతే=పొందును. చరుః=చరు హవిస్సు, భూమ్యై=భూ దేవతకొఱకు, భవతి=నిర్వాపము చేయఁబడిన దగుచున్నది. అస్యామ్=ఈ భూమియందు, ఏతత్=ఈ బంగారము, నశ్యతి వా=నశించుచున్నది కదా! (అతః=ఇందువలన, అయమ్=ఈ యిష్టికర్త,) అస్యామేవ=ఈ భూమియందే, ఏనత్=ఈ నష్టమైన బంగారమును, విన్దతి=పొందును.

తాత్పర్యము: తాత్పర్యము సులభము. దారియందు పడిపోవుట, ఒకచోట పెట్టి మఱచిపోవుట మున్నగు కారణములచే నష్టమైన హిరణ్యమును మఱల పొందుట అను ఫలాంతరముకొఱకు పూర్వోక్త త్రిహవిష్కేష్టియే మఱల ఇచట విహిత మైనది.

13\. అర్థము: ఇన్ద్రః=ఇంద్రుఁడు, త్వష్టుః=త్వష్టవలన, భీతః=భయపడినవాఁడై, అభిష్టహా=బలాత్కారముచే, సోమమ్=సోమమును, అపిబత్=త్రాగెను. సః=ఆ యింద్రుఁడు, విష్వఙ్=నానాదిక్కులందు, వ్యార్చ్ఛత్=విశేషముగ పరుగెత్తెను. సః=ఆ యింద్రుఁడు, ఇన్ద్రియేణ=ఇంద్రియ స్వాస్థ్యకారియగు, సోమపీథేన=సోమపానముచే, వ్యార్ధ్యత=వియుక్తుఁ డయ్యెను. సః=ఆ యింద్రుఁడు, యత్=ఏ సోమరస స్వరూపమును, ఊర్ధ్వమ్=(ముఖము ద్వారా) పైకి, ఉదవమీత్=వెడలఁగ్రక్కెనో, తే=ఆ సోమరసము, శ్యామాకాః=శ్యామాకములుగా, ('శ్యామాకాః' అను విధేయ ప్రాధాన్యముచే, తద్గత బహువచనము ననుసరించి తచ్ఛబ్దము బహువచనాంతముగ ఉపాత్తమైనది.) అభవన్=అయ్యెను. సః=ఆ యింద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=సేవించెను. (ప్రజాపతిః=ప్రజాపతి) తస్మై=ఆ ఇంద్రునికొఱకు, ఏతమ్=ఈ, సోమేన్ద్రమ్=సోమేంద్ర దేవతాకమైన, శ్యామాకం చరుమ్=శ్యామాక ధాన్య నిష్పన్నమైన చరు హవిస్సును, నిరవపత్=నిర్వాపము చేసెను. తేనైవ=ఆ నిర్వాపముచేతనే, (ప్రజాపతిః=ప్రజాపతి,) అస్మిన్=ఈ యింద్రునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్య ప్రదమైన, సోమపీథమ్=సోమపానమును, అదధాత్=స్థాపించెను.

తాత్పర్యము: (సోమమును వమనము చేయువానికి చరు హవిస్సును విధించుటకై ఆ చరువు ప్రస్తుతింపఁబడుచున్నది. ఇంద్రుఁడు త్వష్టృపుత్రుఁడైన విశ్వరూపుని చంపి సోమయాగమునందా త్వష్టచే అనాహూతుఁడై కోపముతో యజ్ఞభ్రంశ మొనరించి బలవంతముగా సోమమును పానము చేసె నని పంచమ ప్రపాఠకమునందు చెప్పఁబడు విషయ మిచట సంగ్రహింపఁబడుచున్నది.) ఇంద్రుఁడు సోమపానము చేసి త్వష్టవలన భీతుఁడై నానా దిక్కులకు పరువెత్తెను. అట్లు పరువెత్తుచు ఆ బడలికచే (ఒరపిడిచే) ఇంద్రియ స్వాస్థ్యమును కలిగించు సోమపానముచే వియుక్తుఁ డయ్యెను. అప్పు డింద్రుఁడు ముఖము ద్వారా పైకి వమనము చేసిన సోమ రసము భూమిపై పడి శ్యామాక ధాన్య రూపము నొందెను. తరువాత ప్రజాపతి ఆ యింద్రునికొఱకు సోమేంద్ర దేవతాకమైన శ్యామాక చరువునొనరించి ఈ యింద్రునియందు ఇంద్రియ బలప్రదమైన సోమ పానమును స్థాపించెను. అనఁగా ఆ చరు యాగమే ఇంద్రియ బలకరమైన సోమపానము నతనియందు నిల్పెనని యర్థము.

14\. అర్థము: యః=ఏ యజమానుఁడు, సోమమ్=సోమరసమును. వమితి=వమనము చేసికొనుచున్నాఁడో, ఏషః వా=ఇతఁడే కదా!, ఇన్ద్రియేణ=ఇంద్రియ స్వాస్థ్యకారియైన, సోమపీథేన=సోమపానముచేత, వ్యృద్ధ్యతే=వియుక్తుఁడగుచున్నాఁడు. యః=ఎవఁడు, సోమవామీ=సోమమును వమనము చేసికొనువాఁడు, స్యాత్=అగునో, తస్మై=అతనికొఱకు, ఏతమ్=ఈ పూర్వోక్తమైన, సోమేన్ద్రమ్=సోమేంద్ర దేవతాకమైన, శ్యామాకం చరుమ్=శ్యామాక ధాన్య నిష్పన్నమైన చరు హవిస్సును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. (సః=ఆ యజమానుఁడు,) సోమం చ=సోమదేవతను, ఇన్ద్రం చ=ఇంద్రుని, స్వేన భాగధేయేనైవ=స్వీయ హవిర్భాగముచేతనే, ఉప ధావతి=సేవించవలయును. తౌ ఏవ=ఆ సోమేంద్రులే, అస్మిన్=ఈ యజమానుని యందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలకారియైన, సోమపీథమ్=సోమపానమును, ధత్తః=స్థాపింతురు. (సః=ఆ యజమానుఁడు, ఇన్ద్రియేణ సోమపీథేన=ఇంద్రియ స్వాస్థ్యప్రదమైన సోమపానముచే, న వ్యృధ్యతే=వియుక్తుఁడు కాఁడు.

**తాత్పర్యము:** సోమమును వమనము చేసికొనిన యతఁడే ఇంద్రియ స్వాస్థ్య కారియైన సోమపానముచే వియుక్తుఁ డగును కదా! కావున అట్టి సోమవామి సోమేంద్ర దేవతాకమైన శ్యామాక చరు హవిస్సును నిర్వాపము చేయవలయును. అతఁడు సోముని ఇంద్రుని స్వోచితమైన భాగముచేతనే సేవించును. ఆ సోమేంద్రులే ఇతని యందు ఇంద్రియ బల ప్రదమైన సోమపానమును నిల్పుదురు. ఆ యజమానుఁ డింద్రియ బలకరమైన సోమపానము నుండి వియుక్తుఁడు కాఁడు. (ప్రాతస్సవనాది ప్రయోగమునందు ఏ యజమానుఁడు త్రాగిన సోమమును వమనము చేయునో, అతఁ డట్లు వమనము చేయుటచే ఇంద్రియ సామర్థ్య ప్రదమైన సోమపానమువలన వియుక్తుఁ డగును. అట్టి సోమవామి అయిన యజమానునికి ఈ చరువు విధింపఁబడినది.)

15. **అర్థము:** (చరుః=చరు హవిస్సు,) సౌమ్యః భవతి యత్=సోమదేవతాక మగుటవలన, (అసౌ=ఈ చరు నిర్వాపకర్త) సోమపీథమ్=సోమపానమును, అవరున్ధే ఏవ=తప్పక పొందును. ఐన్ద్రః భవతి యత్=ఇంద్ర దేవతాక మగుటవలన, సోమపీథః=సోమపానము, ఇన్ద్రియం వై=ఇంద్రియ బలప్రదమే. (కావున) ఇన్ద్రియం సోమ పీథమ్ ఏవ=ఇంద్రియ స్వాస్థ్య కరమైన సోమపానమునే, అవరున్ధే=పొందును. ఏషః=ఈ శ్యామాక ధాన్యము, సః సోమః వావ=(సోమజన్య మగుటచే,) ఆ సోమరూపమే కదా! (అతః=ఈ కారణమువలన,) సాక్షాదేవ=అవ్యవధానముగానే, సోమపీథమ్=సోమపానమును, అవరున్ధే=పొందును.

**తాత్పర్యము:** (ఇచట దేవత లిరువురు, ద్రవ్యము ప్రశంసింపఁబడుచున్నారు.) చరువు సోమదేవతాక మగుటవలన చరు నిర్వాపకర్త సోమపానమును తప్పక పొందును. సోమపానము ఇంద్రియ బలకరమైనదే. చరువు ఇంద్ర దేవతాక మగుటవలన ఇంద్రియ బలకరమైన సోమపానమునే పొందును. ఈ శ్యామాకము (సోమజన్య మగుటచే) ఆ సోమ రూపమే కదా! కనుక యజమానుఁడు ఇంద్రియ స్వాస్థ్యకరమైన సోమపానమును అవ్యవధానముగానే (వెంటనే) పొందును.

16. **అర్థము:** పశుకామః=పశువులను కోరునతఁడు, దాత్రే=ఫలము నొసఁగునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, ప్రదాత్రే=ప్రకృష్టముగ ఫలము నొసఁగునట్టి, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఏకాదశ కపాలమ్=పదునొకండు కపాలములందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. అగ్నిః ఏవ=అగ్నియే, అస్మై=ఈ నిర్వాప కర్త కొఱకు, ప్ర జనయతి=(పశువులను)అధికముగ పుట్టించును. ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృద్ధాన్=వృద్ధినొందిన వానినిగా, ప్ర యచ్ఛతి=ప్రకృష్టముగ నొసఁగును.

**తాత్పర్యము:** (పశుకామునికి ద్వి హవిష్కమైన ఇష్టి విధింపఁబడుచున్నది.) పశుకాముఁడు దాతయైన అగ్నికొఱకు అష్టాకపాల సంస్కృత పురోడాశమును, అధిక ఫల ప్రదాతయైన ఇంద్రునికొఱకు ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అగ్నియే ఈ యజమానునికొఱకు పశువులను పుట్టించును. ఇంద్రుఁడు వానిని వృద్ధి నొందించును. (ఈ మంత్రమున రెండు హవిస్సులు మాత్రము విహితము లైనవి.)

17. **అర్థము:** దధి=పెరుగు, మధు=తేనె, ఘృతమ్=నేయి, ఆపః=ఉదకములు, ధానాః=వేఁపుడు బియ్యము, భవన్తి=హవిస్సుగా కావలయును. ఏతత్=ఈ అయిదు ద్రవ్యముల సమష్టిరూపము, పశూనామ్=పశువులయొక్క, రూపమ్ ఏవ=రూపమే. రూపేణైవ=పశువులరూపమైన దధ్యాది పంచ ద్రవ్యాత్మక హవిర్నిర్వాపముచేతనే, (యజమానః=యజమానుఁడు,) పశూన్=పశువులను, అవరున్ధే=పొందును.

**తాత్పర్యము:** (ఇచట పంచ ద్రవ్య సమష్టి రూపమైన తృతీయ హవిస్సు విధింపఁబడుచున్నది.) పెరుగు తేనె నేయి జలము వేఁపుడు బియ్యము, అనునవి పంచ ద్రవ్యములు. ఈ పంచ ద్రవ్యముల సమష్టి పశువులయొక్క రూపము. దధి ఘృతములకు పశు సంబంధ ముండుటచే తత్సాహచర్యమువలన అన్నిటికిని పశు రూపత్వము సిద్ధించుచున్నది. పశు రూపమైన దధ్యాది పంచద్రవ్యాత్మక హవిర్నిర్వాపము చేతనే యజమానుఁడు పశువుల నొందును.

18. అర్థము: పఙ్క్ష్ గృహీతమ్=(పంచ ద్రవ్యములలో ఒక్కొక్క ద్రవ్యమును గ్రహించుటచే) పంచగృహీతత్వము, భవతి= అగుచున్నది. పశవః=పశువులు, పాఙ్క్తాః హి=పంక్తి చ్ఛందో మంత్ర ప్రయోగ సాధ్యములు కదా! బహురూపమ్=హవిర్ద్రవ్యము బహురూపములు కలది, భవతి=అగుచున్నది. పశవః=పశువులు, బహురూపాః హి= (గో మహిషాది భేదముచే) అనేక రూపములు కలవి కదా! (తత్=అది,) సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, (భవతి= అగుచున్నది.)

తాత్పర్యము: (ఈ తృతీయ హవిస్సునందలి ద్రవ్య సంఖ్యయు, వివిధ ద్రవ్యత్వమును, ప్రశంసింపఁబడుచున్నవి.) ఒక్కొక్క ద్రవ్యమునే గ్రహించుటచేత పంచ గృహీతత్వము కలుగుచున్నది. పశువులు పంక్తి చ్ఛందో మంత్ర ప్రయోగ సాధ్యములు కదా! పశువులకు గో మహిషాది రూపములచే బహురూపత్వము. అవి సమృద్ధికొఱ కగును.

19. అర్థము: ప్రాజాపత్యమ్=(పూర్వోక్త పంచ ద్రవ్య రూప తృతీయ హవిస్సు) ప్రజాపతి దేవతాకము, భవతి=కావల యును. పశవః=పశువులు, ప్రాజాపత్యాః వై=ప్రజాపతికి సంబంధించినవే. (తత్=ఆ కారణమువలన,) ప్రజాపతిః ఏవ=ప్రజాపతియే, అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, ప్ర జనయతి= పుట్టించును.

తాత్పర్యము: (ద్రవ్యమును విధించిన పిమ్మట ఇచట దేవత విధింపఁబడుచున్నది.) పంచ ద్రవ్యాత్మక తృతీయ హవిస్సు ప్రజాపతి దేవతాకము కావలయును. పశువులు ప్రజాపతికి సంబంధించినవి. ప్రజాపతియే ఈ యజమానుని కొఱకు పశువులను పుట్టించును.

20. అర్థము: మధు=మధువు, పురుషస్య=పురుషునకు, ఆత్మా వై=ఆత్మయే. మధు=మధువును, అగ్నౌ=అగ్నియందు, జుహోతి యత్=హోమము చేయుచుండుటవలన, యజమానః=యజమానుఁడు, ఆత్మానమ్ ఏవ=ఆత్మనే, అగ్నౌ=అగ్నియందు, ప్ర దధాతి=ప్రకృష్టముగ ఉంచుచున్నాఁడు. యాజ్యానువాక్యే=యాజ్యా పురోను వాక్యలు, (పంక్తి చ్ఛందస్సునం దుండునవి), భవతః=అగుచున్నవి. పురుషః=పురుషుఁడు, పాఙ్క్తః= (హస్త ద్వయ పాద ద్వయ శిరస్సులచే పంచత్వ సంఖ్య కలవాఁడగుటచే) పాంక్తుఁడు. పశవః=పశువులు, పాఙ్క్తాః=(పంక్తి చ్ఛందో మంత్ర ప్రయోగ సాధ్యము లగుటచే) పాంక్తములు, (ఈ యజమానుఁడు యాజ్యానువాక్య పఠనముచే) ఆత్మానమేవ=ఆత్మనే, మృత్యోః=మృత్యువునుండి, నిష్క్రీయ=నిష్క్రయము (కొనుట) చేసి, పశూన్=పశువులను, అవ రున్ద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ("ఘృతం న పూత ముభే సుశ్చన్ద్రి" అనెడి ఈ ఋక్కులు విధింపఁబడుచున్నవి.) పురుషునకు ఆత్మయే మధువు. మధువు నగ్నియందు వేల్చుటచే యజమానుఁడు ఆత్మనే అగ్నియం దుంచుచున్నాఁడు. (అని యర్థము.) యాజ్యానువాక్యలు పంక్తి చ్ఛందమునం దుండునవి. పురుషుఁడు పశువులును పంక్తి చ్ఛంద మునకు సంబంధించినవారు. యజమానుఁడు ఆత్మనే మృత్యువున కిచ్చి దానికి బదులుగా పశువులను పొందును. ఎక్కడో ఒక దుర్గమున సముత్పన్నమైన మధువునకు పెరుగు మున్నగు వానివలె సర్వ ప్రాప్తి సులభత్వము లేదు. ఆత్మ కూడ హస్త పాదాదులవలె అందఱిచే లెస్సగా తెలియఁబడునది కాదు. ఆ సామ్యముచే మధువునకు పురుషత్వము. మధు హోమముచే అగ్నియం దుంచఁబడిన యజమానుని ఆత్మకు పంక్తి చ్ఛందస్సును పఠించుటచే మృత్యువునుండి నిష్క్రయము జరుగును.

ద్వితీయానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే తృతీయోఽనువాకః॥

మూలము: [1]దేవా వై సత్త్ర మాసతర్ధిపరిమితం యశస్కామా స్తేషాగ్ం సోమగ్ం రాజానం యశ ఆర్ఛత్స
గిరిముదై త్తమగ్ని రనూదై త్తావగ్నీషోమౌ సమభవతాం తావిన్ద్రో యజ్ఞవిభ్రష్టోఽను పరై త్తావ
బ్రవీ ద్యాజయతం మేతి తస్మా ఏతా మిష్టిం నిరవపతా మాగ్నేయ మష్టాకపాల మైన్ద్ర
మేకాదశకపాలగ్ం సౌమ్యం చరుం తయైవాస్మి న్తేజః (౧)ఇన్ద్రియం బ్రహ్మవర్చస మధత్తాం
యో యజ్ఞవిభ్రష్ట స్స్యాత్తస్మా ఏతా మిష్టిం నిర్వపేదాగ్నేయ మష్టాకపాల మైన్ద్ర మేకాదశ
కపాలగ్ం సౌమ్యం చరుం యదాగ్నేయో భవతి తేజ ఏవాస్మి న్తేన దధాతి యదైన్ద్రో భవతీ
న్ద్రియ మేవాస్మి న్తేన దధాతి యత్సౌమ్యో బ్రహ్మవర్చసం [2]తేనాఽఽగ్నేయస్య చ సౌమ్యస్య
చైన్ద్రే సమాశ్లేషయే త్తేజశ్చైవాస్మి న్బ్రహ్మవర్చసం చ సమీచీ (౨)దధా[3]త్యగ్నీషోమీయ మేకా
దశకపాలం నిర్వపేద్యం కామో నోపనమే దాగ్నేయో వై బ్రాహ్మణ స్స సోమం పిబతి స్వామేవ
దేవతాగ్ం స్వేన భాగధేయేనోప ధావతి సైవైనం కామేన సమర్ధయత్యుపైనం కామో నమ
[4]త్యగ్నీషోమీయ మష్టాకపాలం నిర్వపే ద్బ్రహ్మవర్చసకామో ఽగ్నీషోమావేవ స్వేన భాగ
ధేయేనోప ధావతి తావేవాస్మి న్బ్రహ్మవర్చసం ధత్తో బ్రహ్మవర్చస్యేవ (౩)భవతి యదష్టాకపాల
స్తేనాఽఽగ్నేయో యచ్ఛ్యామాక స్తేన సౌమ్య స్సమృద్ధ్యై [5]సోమాయ వాజినే శ్యామాకం చరుం
నిర్వపేద్యః క్లైబ్యా ద్బిభీయా ద్రేతో హి వా ఏతస్మా ద్వాజిన మపక్రామత్యథైష క్లైబ్యా
ద్బిభాయ సోమమేవ వాజినగ్ం స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మి న్రేతో వాజినం దధాతి

న క్లీబో భవతి[7] బ్రాహ్మణస్పత్య మేకాదశకపాలం నిర్వపేద్గ్రామకామః (౪) బ్రహ్మణస్పతి మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై సజాతా న్ప్ర యచ్ఛతి గ్రామ్యేవ భవతి [8]గణవతీ యాజ్యానువాక్యే భవత స్సజాతై రేవైనం గణవన్తం కరోత్యేతామేవ నిర్వపేద్యః కామయేత బ్రహ్మన్విశం వి నాశయేయమితి [9]మారుతీ యాజ్యానువాక్యే కుర్యా ద్బ్రహ్మన్నేవ విశం వి నాశయతి ॥౩॥ (తేజ స్సమీచీ బ్రహ్మవర్చస్యేవ గ్రామకామ స్త్రిచత్వారిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః।

## వేదార్థ దీపిక

అవతారిక: ఈ తృతీయానువాకమున యజ్ఞ విభ్రష్టాదులకు ఇష్టులు విధింపఁబడవలసియున్నవి. ఇచ్చట మొదట యజ్ఞ విభ్రష్టేష్టి కొఱకు ప్రస్తుతించుచున్నది.

1. అర్థము: దేవాః వై=దేవతలు, యశస్కామాః=కీర్తిని కోరుచున్నవారై, బుద్ధిపరిమితమ్=కోరఁబడుచున్న యశోలక్షణ మైన ఫలముచే పరిమితమైన, సత్రమ్=యజ్ఞమును, ఆసత=అనుష్ఠించిరి. తేషామ్=వారిలో, రాజానం సోమమ్=రాజైన సోముని, యశః=కీర్తి, ఆర్ఛత్=పొందెను. సః=ఆ సోముఁడు, (కీర్తితో కూడ) గిరిమ్= దుర్గమమైన పర్వతమును, ఉదైత్=ఆరోహించెను. అగ్నిః=అగ్ని, తమ్=ఆ సోముని, అనూదైత్=అనుస రించి ఆ పర్వతము నారోహించెను. తౌ అగ్నీషోమౌ=ఆ అగ్నియును సోముఁడును, సమభవతామ్=పర స్పర మైకమత్యమును పొందిరి. యజ్ఞ విభ్రష్టః=యజ్ఞమునుండి భ్రష్టుఁడైన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, తౌ=ఆ అగ్నీషోములను, అను పరైత్=ఫలరహితుఁడై చిరకాలమున కనుసరించి వెళ్ళెను. మా=నన్ను, యాజయ తమ్=ఫలముకొఱకు యజింపఁజేయుఁడు, ఇతి=అని, తౌ=వా రిరువురిని, అబ్రవీత్=పలికెను. (తౌ=వారు) తస్మై=అతనికొఱకు, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల పురోడాశమును, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, సౌమ్యమ్=సోమ దేవతాక మైన, చరుమ్=చరువును, ఏతామ్ ఇష్టిమ్=ఈ త్రిహవిష్కమైన ఇష్టిని, నిరవపతామ్=చేసిరి. తయా ఏవ= ఆ యిష్టిచేతనే, అస్మిన్=ఈ ఇంద్రునందు, తేజః=తేజస్సును, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, బ్రహ్మ వర్చసమ్=బ్రహవర్చసమును, అధత్తామ్=సమకూర్చిరి.

తాత్పర్యము: దేవతలు కీర్తిని కోరువారై కామ్యమాన యశో లక్షణ ఫలముచే పరిమితమైన సత్రము ననుష్ఠించిరి. సహస్ర సంఖ్యాకములైన సత్రము లున్నను దేనివలన యశము సిద్ధించునో అట్టి సత్రమును వా రనుష్ఠించిరి. అంత వారిలో రాజైన సోముని ఫలీభూతమైన యశస్సు పొందెను. ఆ సోముఁడీ యశ మన్యులకు కలుగకుండఁ గాక యని తలంచుచు ఆ యశముతో దుర్గమమైన ఒకానొక పర్వతము నారోహించెను. అగ్ని కూడ వెంటనే అతని ననుసరించి ఆ పర్వతము నారోహించెను. అచ్చట ఆ అగ్నియు సోముఁడును పరస్పర మైకమత్యమును పొందిరి. అంత యజ్ఞభ్రష్టుఁడైన యింద్రుఁడు ఫలరహితుఁడై ఆ యిరువురిని చిరకాల

మున కనుసరించి ఫలముకొఱకు నన్ను కూడ యజింపఁజేయుఁ'' డని పలికెను. అంత వా రతనికొఱకు అగ్ని దేవతాకమైన అష్టాకపాల పురోడాశము ఇంద్ర దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశము సోమ దేవతాకమైన చరువు అను త్రిహవిష్కమైన యిష్టిని చేసిరి. ఆ యిష్టిచేతనే వా రతనియందు తేజమును, ఇంద్రియబలమును, బ్రహ్మవర్చసమును నిల్పిరి (సమకూర్చిరి).

2. అర్థము: ఇష్టి పశు సోమములను స్వ స్వ కాలములం దనుష్ఠింపకుండుట భ్రేషము (పాపము. ఉల్లంఘనము.). భ్రేషమును పొందినవాని కీ యిష్టి.) యః=ఎవఁడు, యజ్ఞ విభ్రష్టః స్యాత్=యజ్ఞమునుండి భ్రష్టుఁ డగునో, (అధ్వర్యుః=అధ్వర్యుడు,) తస్మై=అతనికొఱకు, ఏతామ్ ఇష్టిమ్=ఈ యిష్టిని, నిర్వపేత్=చేయవలెను. ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల పురోడాశమును, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, సౌమ్యమ్=సోమ దేవతాకమైన, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఆగ్నేయః భవతి ఇతి యత్=అగ్ని దేవతాక మగుననుట యేది కలదో, తేన=దానిచే, (అధ్వర్యుఁడు,) అస్మిన్=ఈ యజమానునియందు, తేజః=తేజమును, దధాతి=స్థాపించును. ఐన్ద్రః భవతి ఇతి యత్=ఇంద్ర దేవతాక మగుననుట యేది కలదో, తేన=దానిచే, అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, దధాతి=స్థాపించును. సౌమ్యః భవతి ఇతి యత్=సోమ దేవతాక మగుట యేది కలదో, తేన=దానిచే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దధాతి=స్థాపించును.

తాత్పర్యము: ఎవఁడు యజ్ఞభ్రష్టుఁ డగునో, (అధ్వర్యుఁడు) అతనికొఱకు అగ్ని దేవతాకమైన అష్టాకపాల పురోడాశమును, ఇంద్ర దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును సోమ దేవతాకమైన చరువును ఉంచి ఈ యిష్టిని చేయవలెను. అగ్ని దేవతాక మగుట యేది కలదో (అధ్వర్యుఁడు,) దానిచే యజమానునియందు తేజమును, ఇంద్ర దేవతాక మగుట యేది కలదో దానిచే ఇంద్రియ బలమును, సోమదేవతాక మగుట యేది కలదో దానిచే బ్రహ్మవర్చసమును స్థాపించును.

3. అర్థము: (ఈ యిష్టియం దొకానొక విశేషము విధింపఁబడుచున్నది.) ఆగ్నేయస్య చ=అగ్నిదేవతాకమైన దాని యొక్కయు, సౌమ్యస్య చ=సోమదేవతాకమైన దానియొక్కయు, భాగములను, ఐన్ద్రే=ఇంద్ర దేవతాకమైన దానియందు, సమాశ్లేషయేత్=కలుపవలయును. (ఈ సమాశ్లేషణముచే,) అస్మిన్=ఈ యజమానుని యందు, తేజః చ ఏవ=ఆజ్ఞాశక్తిని, బ్రహ్మవర్చసం చ=శ్రుతాధ్యయన సంపత్తిని, సమీచీ=రెండింటిని సంపూర్ణములుగా, దధాతి=స్థాపించును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు, అగ్ని దేవతాకమైన దానియొక్కయు సోమ దేవతాకమైన దానియొక్కయు భాగముల నింద్ర దేవతాకమైన దానియందు కలపవలయును. ఈ కలపుటచే అతఁడు, ఆజ్ఞాశక్తి, శ్రుతాధ్యయన సంపత్తి అను రెంటిని యజమానునియందు సంపూర్ణములుగా స్థాపించును.

4. అర్థము: (కామితార్థ సిద్ధికొఱ కిష్ట్యంతరము విధింపఁబడుచున్నది.) యమ్=ఎవనిని, కామః=కోరిక, న ఉప నమేత్=పొందదో, (సః=అతఁడు) అగ్నీషోమీయమ్=అగ్ని సోమ దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, ఆగ్నేయః వై=అగ్నికి సంబంధించినవాఁడే. సః=అతఁడు, సోమమ్=సోమరసమును, పిబతి=త్రాగును. స్వామ్ ఏవ దేవతామ్=స్వకీయమైన దేవతనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సా ఏవ=ఆ దేవతయే, ఏనమ్=ఇతనిని, కామేన=కోరికతో, సమర్ధయతి=కూర్చును. కామః=కోరిక, ఏనమ్=ఇతనిని, ఉప నమతి=పొందును.

తాత్పర్యము: ఎవనిని కోరిక పొందదో, అతఁడు అగ్ని సోమ దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశ ద్రవ్యకమైన యిష్టిని చేయవలెను. బ్రాహ్మణుఁ డగ్నికి సంబంధించినవాఁడు. అతఁడు సోమమును త్రాగును. అగ్నితో కూడ ముఖమందు పుట్టుటచేతను సోమ పాతృత్వముచేతను తదుభయమును బ్రాహ్మణునికి దేవత. అతఁడు స్వకీయమైన దేవతనే తన భాగముచే సేవించును. ఆ దేవతయే యితనిని కామముతో కూర్చును. కామ మతనిని పొందును.

5. **అర్థము:** (బ్రహ్మవర్చసార్థము శ్యామాక పురోడాశము విధింపఁబడుచున్నది.) బ్రహ్మవర్చసకామః=బ్రహ్మవర్చసమును కోరువాఁడు, అగ్నీ షోమీయమ్=అగ్ని సోమ దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు,) అగ్నీషోమౌ ఏవ=అగ్నిసోములనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తౌ ఏవ=వారే, అస్మిన్=ఇతనియందు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, దత్తః=ఉంతురు. (అతఁడు,) బ్రహ్మవర్చసీ=బ్రహ్మవర్చసము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును. అష్టాకపాలః ఇతి యత్=అష్టాకపాల పురోడాశమగుట యేది కలదో, తేన=దానిచే, (హవిస్సు,) ఆగ్నేయః=అగ్నిసంబంధమైనది. శ్యామాకః ఇతి యత్=అకృష్టపచ్యమైన శ్యామాకము (చామ ధాన్యము) అగుట యేది కలదో, తేన=దానిచే, (హవిస్సు) సౌమ్యః=సోమునికి సంబంధించినది. సమృద్ధ్యై=అది యజమానుని సమృద్ధికొఱకు, భవేత్=అగును.

**తాత్పర్యము:** బ్రహ్మవర్చసమును కోరువాఁడు అగ్ని సోమ దేవతాకమైన అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అతఁ డగ్ని సోములనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే యితనియందు బ్రహ్మవర్చసము నుంతురు. ఇతఁడు బ్రహ్మవర్చసము కలవాఁడు తప్పక అగును. అష్టాకపాలమునందలి అష్ట సంఖ్యచే గాయత్రి స్మరింపఁబడుటవలన హవిస్సు అగ్నిసంబంధి యగుచున్నది. "గాయత్రి అష్టాక్షర. అగ్ని గాయత్రికి సంబంధించినది" అని శ్రుతి చెప్పుచున్నది. అట్లే సోముఁ డకృష్టపచ్యమునకు (దున్నకయే పండునది) రాజు, అని శ్రుతి చెప్పుటవలన శ్యామాక ధాన్యముచే హవిస్సు సోమునికి సంబంధించిన దగుచున్నది. ఈ అర్థవాదముచేతనే విధివాక్యమునందు పురోడాశమునకు శ్యామాకమయత్వ మూహింపఁ దగినది. ఈ పురోడాశము యజమానుని సమృద్ధికొఱ కగును.

6. **అర్థము:** (క్లీబత్వ పరిహారమునకు ఇష్టి విధింపఁబడుచున్నది.) యః=ఎవఁడు, క్లైబ్యాత్=నపుంసకత్వమువలన, బిభీయాత్=భయపడునో, (అతఁడు) వాజినే=ప్రజనన సమర్థమైన అన్నరసము గల, సోమాయ=సోమునికొఱకు, శ్యామాకం చరుమ్=చామధాన్య నిష్పన్నమైన చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. హి=ఎందువలన, ఏతస్మాత్=ఈ యజమానునినుండి, వాజినమ్=ప్రజనన సమర్థమగు అన్నరస రూపమైన, రేతః=రేతస్సు, అప క్రామతి వై=తొలఁగియేపోవునో, అథ=అప్పుడు, ఏషః=ఇతఁడు, క్లైబ్యాత్=నపుంసకత్వమునుండి, బిభాయ=భయపడును. (సః=అతఁడు) వాజినమ్=ప్రజనన సమర్థమైన అన్నరసము గల, సోమమ్ ఏవ=సోమునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ సోముఁడే, అస్మిన్=ఇతనియందు, వాజినమ్=ప్రజనన సమర్థమగు అన్నరస రూపమైన, రేతః=రేతస్సును, దధాతి=ఉంచును. (అతఁడు,) క్లీబః=నపుంసకుఁడు, న భవతి=కాఁడు.

**తాత్పర్యము:** ఎవఁడు నపుంసకత్వమువలన భయపడునో, అతఁడు ప్రజనన సమర్థమైన అన్నరసము గల సోమునికొఱకు శ్యామాక రూపమైన చరువును నిర్వాపము చేయవలెను. ఈ యజమానునినుండి ప్రజనన సమర్థాన్నరస రూపమైన రేతస్సు తొలఁగిపోవునప్పు డతఁడు నపుంసకత్వమునుండి భయపడును. అతఁడు ప్రజనన సమర్థమైన అన్నరసము గల సోమునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ సోముఁడే అతనియందు ప్రజనన సమర్థాన్నరస రూపమైన రేతస్సు నుంచును. అతఁడు నపుంసకుఁడు కాఁడు.

7. **అర్థము:** (ఇష్ట్యంతరము విధింపఁబడుచున్నది.) గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, బ్రాహ్మణస్పత్యమ్=బ్రహ్మణస్పతి దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు) బ్రహ్మణస్పతిమ్ ఏవ=బ్రహ్మణస్పతినే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ బ్రహ్మణస్పతియే, అస్మై=ఇతనికొఱకు, సజాతాన్=పుత్ర మిత్ర భ్రాత్రాదులను, ప్ర యచ్ఛతి=ఇచ్చును. (అతఁడు) గ్రామీ=గ్రామస్వామి, భవతి ఏవ=తప్పక అగును.

**తాత్పర్యము:** గ్రామమును కోరువాఁడు బ్రహ్మణస్పతి దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అతఁడు బ్రహ్మణస్పతినే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే (ఆ బ్రహ్మణస్పతియే) ఇతనికొఱకు భ్రాతృ మిత్రాదులను సమకూర్చును. ఇతఁడు గ్రామాధిపతి తప్పక అగును.

8. అర్థము: యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలు, గణవతీ=గణశబ్దవంతములు, భవతః=అగును. ఏనమ్=ఇతనిని, సజాతైః ఏవ=భ్రాతృ మిత్రాదులతో, గణవన్తమ్=సముదాయము కలవానిని, కరోతి=చేయును.

తాత్పర్యము: యాజ్యాపురోనువాక్యలు గణశబ్దవంతములు అగును. ఇతనిని భ్రాతృ మిత్రాదులైన సజాతులతో గణవంతు నొనరించును.

9. అర్థము: (ఎప్పుడు వైశ్యజాతి ధనికత్వ గర్వముచే బ్రాహ్మణు నతిక్రమించునో, అప్పుడా బ్రాహ్మణునం దాజాతిని వశ్యమొనరించుట కా యిష్టియే విధింపఁబడుచున్నది.) యః=ఎవఁడు, బ్రహ్మన్=బ్రాహ్మణునందు, విశమ్=వైశ్యుని, వినాశయేయమ్ ఇతి=గర్వమును నశింపఁ జేయుటచే వశ్య నొనరింతునని, కామయేత=కోరునో, సః=అతఁడు, ఏతామ్ ఏవ=ఈ యిష్టినే, నిర్వపేత్=చేయవలెను. (తాత్పర్యము స్పష్టము.)

10. అర్థము: యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలను, మారుతీ=మరుద్దేవతాకములను, కుర్యాత్=చేయవలెను. బ్రహ్మన్ ఏవ=బ్రాహ్మణునందే, విశమ్=వైశ్యుని, వినాశయతి=గర్వ వినాశనముచే వశ్య నొనరించును.

తాత్పర్యము: యాజ్యాపురోనువాక్యలను మరుత్సంబంధులుగా చేయవలయును. మరుత్తులు దేవతల ప్రజలు. తదనుగ్రహముచే మానుషమైన ప్రజను అధీనముగా చేయును.

తృతీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]అర్యమ్ణే చరుం నిర్వపేత్సువర్గకామోఽసౌ వా ఆదిత్యో ఽర్యమా ఽర్యమణమేవ స్వేన భాగ
ధేయేనోప ధావతి స ఏవైనగ్ం సువర్గం లోకం గమయ[2]త్యర్యమ్ణే చరుం నిర్వపేద్యః కామ
యేత దానకామా మే ప్రజాస్స్యు రిత్యసౌ వా ఆదిత్యో ఽర్యమా యః ఖలు వై దదాతి
సోఽర్యమా ఽర్యమణమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవ (౧)అస్మై దానకామాః
ప్రజాః కరోతి దానకామా అస్మై ప్రజా భవన్త్య[3]ర్యమ్ణే చరుం నిర్వపేద్యః కామయేత స్వస్తి
జనతా మియా మిత్యసౌ వా ఆదిత్యో ఽర్యమా ఽర్యమణమేవ స్వేన భాగధేయేనోప ధావతి
స ఏవైనం తద్గమయతి యత్ర జిగమిష[4]తీన్ద్రో వై దేవానా మానుజావర ఆసీత్స ప్రజాపతి
ముపాధావ త్తస్మా ఏత మైన్ద్ర మానుషూక మేకాదశకపాలం నిః (౨)అవప త్తేనైవైన మగ్రం
దేవతానాం పర్యణయ ద్బుధ్నవతీ అగ్రవతీ యాజ్యానువాక్యే అకరో ద్బుధ్నాదేవైన మగ్రం
పర్యణయ[5]ద్యో రాజన్య ఆనుజావర స్స్యాత్తస్మా ఏత మైన్ద్ర మానుషూక మేకాదశకపాలం
నిర్వపే దిన్ద్రమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైన మగ్రగ్ం సమానానాం పరి ణయతి
బుధ్నవతీ అగ్రవతీ యాజ్యానువాక్యే భవతో బుధ్నాదేవైన మగ్రమ్ (౩)పరి ణయత్యానుషూకో
భవత్యేషా హ్యేతస్య దేవతా య ఆనుజావర స్సమృద్ధ్యై [6]యో బ్రాహ్మణ ఆనుజావర
స్స్యాత్తస్మా ఏతం బార్హస్పత్య మానుషూకం చరుం నిర్వపే ద్బృహస్పతిమేవ స్వేన భాగధేయే
నోప ధావతి స ఏవైన మగ్రగ్ం సమానానాం పరి ణయతి బుధ్నవతీ అగ్రవతీ యాజ్యానువాక్యే

భవతో బుధ్నాదేవైన మగ్రం పరి ణయత్యానుషూకో భవత్యేషా హ్యేతస్య దేవతా య అను

జావర స్సమృద్ధ్యై ॥౪॥ (ఏవ నిరగ్రగ మేతస్య చత్వారి చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే చతుర్థోఽనువాకః।

## వేదార్థదీపిక

యజ్ఞవిభ్రష్టుఁడై కోర్కె నందఁగోరు
నెవఁడు, బ్రహ్మవర్చసకాముఁడెవ్వఁ, డెవఁడు
క్లీబతాభీతినందు, నింకెవఁడు గ్రామ
కాముఁడగు, విట్థాపన కాముఁడే ధ
రాసురుఁడు, వారి కా యా ఫలమ్ము లంద
నిష్టులు తృతీయమందు సమీరితములు.

అవతారిక: ఇంక చతుర్థానువాకమున స్వర్గకామాదుల కిష్టులు విధింపఁబడవలయును. ఇప్పుడు స్వర్గార్థి కిష్టి విధింపఁబడుచున్నది.

1. అర్థము: సువర్గకామః=స్వర్గమును కోరువాఁడు, అర్యమ్ణే=అర్యమునికొఱకు, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. అర్యమా=అర్యముఁడు, అసౌ వై ఆదిత్యః=ఈ ఆదిత్యుఁడే. (యజమానుఁడు,) అర్యమణమ్ ఏవ=అర్యమునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, ఏనమ్=ఈ యజమానుని, సువర్గమ్=స్వర్గమును, గమయతి=పొందించును.

తాత్పర్యము: స్వర్గకాముఁ డర్యమునికొఱకు చరువును నిర్వాపము చేయవలెను. అర్యముఁ డీ ఆదిత్యుఁడే. యజమానుఁ డర్యమునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే యజమానుని స్వర్గమును పొందించును.

2. అర్థము: (ప్రతిగ్రహార్థికి యిష్టియే విధింపఁబడుచున్నది.) యః=ఎవఁడు, "ప్రజాః=ప్రజలు, మే=నాకు, దానకామాః=దానము నిచ్చుటకు కోరువారు, స్యుః ఇతి=కావలయుననని" కామయేత=కోరునో, (సః=అతఁడు,) అర్యమ్ణే=అర్యమునికొఱకు, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. అసౌ వై ఆదిత్యః=ఈ ఆదిత్యుఁడే, అర్యమా=అర్యముఁడు, యః వై దదాతి ఖలు=ఎవఁడైతే యిచ్చునో, సః=అతఁడు, అర్యమా=అర్యముఁడు. (యజమానుఁడు,) అర్యమణమ్ ఏవ=అర్యమునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, ప్రజాః=ప్రజలను, అస్మై=ఇతనికొఱకు, దానకామాః=దానము నీయఁగోరువారినిగా, కరోతి=చేయును. అస్మై=ఇతనికొఱకు, ప్రజాః=ప్రజలు, దానకామాః=దానము నీయఁగోరువారు, భవన్తి=అగుదురు.

తాత్పర్యము: ప్రజలు తనకు దానము నీఁగోరువారు కావలయుననని యెవఁడు వాంఛించు నతఁ డర్యమునికొఱకు చరువును నిర్వాపము చేయవలయును. ఈ ఆదిత్యుఁడే అర్యముఁడు. ఎవఁ డిచ్చునో అతఁ డర్యముఁడు. లోకమున నెవఁడు ద్రవ్యము నిచ్చునో అతఁడు సూర్యునివలె కీర్తితో ప్రకాశించువాఁ డగుటచే అర్యముఁడని భావింపఁబడును. అతని ప్రేరించుటకు ముఖ్యుఁడైన అర్యమునికొఱకు చరువు యుక్తము. యజమానుఁడా అర్యమునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే ప్రజలను దానము నీఁగోరువారినిగా చేయును. ప్రజ లితనికొఱకు దానకాము లగుదురు.

3. అర్థము: యః=ఎవఁడు, "స్వస్తి=నిర్విఘ్నముగా, జనతామ్=జనసమూహమును, ఇయామ్=పొందుదును", ఇతి=అని, కామయేత=కోరునో, (అతఁడు,) అర్యమ్ణే=అర్యమునికొఱకు, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. అసౌ వై ఆదిత్యః=ఈ ఆదిత్యుఁడే, అర్యమా=అర్యముఁడు, (యజమానుఁడు,) అర్యమణమ్ ఏవ=అర్యమునే, స్వేన భాగధేయేన ఉప ధావతి=స్వోచితమైన భాగముచే సేవించును. సః ఏవ=అతఁడే, ఏనమ్=ఇతనిని, యత్ర=ఎచ్చటికి, జిగమిషతి=వెళ్ళఁగోరునో, తత్=దానిని, గమయతి=పొందించును (వెళ్ళునట్లు చేయును).

తాత్పర్యము: ఎవఁడు నిర్విఘ్నముగా జనసమూహమును పొందవలెనని కోరునో అతఁ డర్యమునికొఱకు చరువును నిర్వాపము చేయవలయును. ఈ ఆదిత్యుఁడే అర్యముఁడు. యజమానుఁ డర్యమునే స్వోచితమైన భాగముచే సేవించును. అతఁడే యితని నెచ్చటికి పోఁగోరునో (దేనిని పొందఁగోరునో) దానిని పొందించును.

4. అర్థము: (ఎవఁడు సమానుల నడుమ శ్రేష్ఠత్వమును పొందనివాఁడై తన అనుజులకంటె నికృష్టుఁడై వర్తించునో, అతఁడు శ్రేష్ఠత్వమును పొందుట కిష్టి విధింపఁబడుచున్నది.) ఇన్ద్రః వై=ఇంద్రుఁడు, దేవానామ్=దేవతలలో, అనుజావరః=తమ్ములకంటెను తక్కువవాఁడు (వారివలె వర్తించువాఁడు. అనఁగా అత్యంత నికృష్టుఁడు,) ఆసీత్=అయ్యెను. సః=అతఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=సేవించెను. (సమీపించెను. ప్రజాపతి,) తస్మై=ఆ ఇంద్రునికొఱకు, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏతమ్=ఈ, అనుషూకమ్=(వ్రీహిస్తంబములు కోసిన తరువాత మిగిలిన మూలములనుండి తిరిగి పుట్టి ద్వితీయ ఫలరూపములైన ధాన్యము లనుషూకములు. వానినుండి నిష్పన్నమైన దానుషూకము.) అనుషూకమైన, ఏకాదశకపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిరవపత్=నిర్వాపము చేసెను. తేన ఏవ=ఆ హవిస్సు చేతనే, ఏనమ్=ఈ ఇంద్రుని, దేవతానామ్=దేవతలలో, అగ్రమ్=శ్రేష్ఠునిగా, పర్యణయత్=పొందించెను. బుధ్నవతీ=బుధ్న శబ్దము గలవియు, అగ్రవతీ=అగ్ర శబ్దము కలవియు అగు, యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలను, అకరోత్=చేసెను. "బుధ్నాదగ్రేణ" అనునవి అంత్యానువాకమున చెప్పఁబడనున్నవి. (బుధ్నాత్ ఏవ=మూలమునుండియే,) అగ్రమ్=అవసానమును, పర్యణయత్=పొందించెను. (కర్మానుష్ఠానము మొదలుకొని యావజ్జీవము శ్రైష్ఠ్యమును పొందించెను.)

తాత్పర్యము: ఇంద్రుఁడు తమ్ములలో అవరుఁడు. (అత్యంత నికృష్టుఁడయ్యెను.) అతఁడు ప్రజాపతిని సేవించెను. ఆ ప్రజాపతి ఇతనికొఱకు మొదట కోసివేయగా మిగిలిన మూలములనుండి పుట్టిన ధాన్యమునుండి నిష్పన్నమైన అనుషూకరూపమైన అష్టాదశ కపాల పురోడాశ హవిస్సును నిర్వాపము చేసెను. ఆ హవిస్సుచేతనే ఆ యింద్రుని శ్రేష్ఠత్వమును పొందించెను. బుధ్న శబ్దము గలట్టియు అగ్ర శబ్దము గలట్టియు ఋక్కులతో యాజ్యానువాక్యల నొనరించెను. మూలమునుండి అవసానమువఱకు (కర్మానుష్ఠానముదొట్టి యావజ్జీవము) అతనిని శ్రేష్ఠత్వమును పొందించెను.

5. అర్థము: యః రాజన్యః=ఏ రాజు, అనుజావరః స్యాత్=తమ్ములకంటె అత్యంత నికృష్టుఁ డగునో, (అధ్వర్యుఁడు,) తస్మై=అతనికొఱకు, ఏతమ్=ఈ, అనుషూకమ్=ద్వితీయ ఫలరూప ధాన్య నిష్పన్నమైన, ఐన్ద్రమ్=ఇంద్ర దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు,) ఇన్ద్రమ్ ఏవ=ఇంద్రునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=ఆ యింద్రుఁడే, ఏనమ్=ఇతనిని, సమానానామ్=సమానులలో, అగ్రమ్=శ్రేష్ఠునిగా, పరిణయతి=పొందించును. బుధ్నవతీ=బుధ్న శబ్దము కలవియు, అగ్రవతీ=అగ్ర శబ్దము కలవియు అగు ఋక్కులు, యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలు, భవతః=అగును. బుధ్నాత్ ఏవ=మూలమునుండియే, (అవసానమువఱకు,) ఏనమ్=ఇతనిని, అగ్రమ్=శ్రేష్ఠునిగా, పరిణయతి=పొందించును. ఆనుషూకః=అనుషూక ద్రవ్యకమైన పురోడాశము, భవతి=యుక్త మగుచున్నది. యః=ఎవఁడు, అనుజావరః=అనుజావరుఁడో, ఏతస్య=ఇతనికి, ఏషా=అనుషూకధాన్య భాగినియైన, దేవతా ఏవ=దేవతయే, (సాదృశ్యముచే తగినది.) సమృద్ధ్యై=(అందుచే అనుషూక పురోడాశము,) సమృద్ధికొఱ కగును.

తాత్పర్యము: ఏ రాజు అనుజులకంటె నత్యంత నికృష్టుఁడగునో (అధ్వర్యుఁడు,) అతనికొఱకీ ఇంద్ర దేవతాకమును ద్వితీయ ఫలరూప ధాన్యనిష్పన్నముసైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. యజమానుఁ డింద్రునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ యింద్రుఁడే అతనిని సమానులలో శ్రేష్ఠునిగా పొందించును. బుధ్న శబ్దవంతము అగ్రశబ్దవంతము నగు ఋక్కులు యాజ్యా పురోనువాక్య లగును. ఇతనిని ఆ హవిస్సు మూలమునుండి అవసానమువఱకు శ్రైష్ఠ్యమును పొందించును. అనుషూకద్రవ్యకమైన పురోడాశము యుక్త మగుచున్నది. ఎవఁ డానుజావరుఁడో అతనికి అనుషూకధాన్య భాగినియైన దేవతయే సాదృశ్యముచే యుక్త మగును. అందుచే అనుషూక పురోడాశమే యజమానుని సమృద్ధికొఱ కగును.

6. అర్థము: (అనుజావర బ్రాహ్మణుని కిష్టి విధింపఁబడుచున్నది.) యః బ్రాహ్మణః=ఏ బ్రాహ్మణుఁడు, అనుజావరః స్యాత్=తమ్ములకంటె అతినికృష్టుఁ డగునో, తస్మై=అతనికొఱకు, బార్హస్పత్యమ్=బృహస్పతి దేవతాకమైన, అనుషూకమ్=ద్వితీయ ఫలరూప ధాన్యనిష్పన్నమైన, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు,) బృహస్పతిమ్ ఏవ=బృహస్పతినే, స్వేన భాగధేయేన ఉప ధావతి. సః ఏవ=ఆ బృహస్పతియే, ఏనమ్=ఇతనిని, సమానానామ్=సమానులలో, అగ్రమ్=శ్రేష్ఠునిగా, పరిణయతి=పొందించును. బుధ్నవతీ అగ్రవతీ=బుధ్నశబ్దవంతము అగ్రశబ్దవంతము అగు ఋక్కులు, యాజ్యానువాక్యే=యాజ్యా పురోనువాక్యలు, భవతః=అగును. బుధ్నాత్ ఏవ ఏనమ్ అగ్రం పరి ణయతి=ఇతనిని ఆ హవిస్సే మూలము నుండి అవసానమువఱకును (కర్మానుష్ఠాన కాలమునుండి యావజ్జీవము) శ్రేష్ఠత్వము పొందించును. యః=ఎవఁడు, అనుజావరః=అనుజులకంటె నతినికృష్టుఁ డగునో, (అతనికి,) ఏషా=ఈ అనుషూకధాన్య భాగినియే, దేవతా=దేవత. అనుషూకః భవతి=పురోడాశము అనుషూకము కావలయును. (ఇది,) సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: ఏ బ్రాహ్మణుఁ డనుజులకంటె నత్యంత నికృష్టుఁడగునో, అతనికొఱకు బృహస్పతి దేవతాకమును అనుషూక రూపమునైన చరువును నిర్వాపము చేయవలయును. అతఁడు బృహస్పతినే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ బృహస్పతియే యితనిని సమానులలో శ్రేష్ఠునిగా పొందించును. బుధ్న శబ్దవంతము అగ్రశబ్దవంతమునగు ఋక్కులు యాజ్యా పురోనువాక్య లగును. యజమాను నా హవిస్సే కర్మానుష్ఠానము మొదలుకొని యావజ్జీవము శ్రేష్ఠునిగాఁ జేయును. ఎవఁ డనుజులకంటె నికృష్టుఁ డగునో, అతని కీ అనుషూకధాన్య భాగినియైన దేవతయే సాదృశ్యముచే తగును. పురోడాశము అనుషూకము కావలెను. ఇది యజమానుని సమృద్ధికొఱ కగును.

చతుర్థానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము: [1]ప్రజాపతే స్త్రయస్త్రిగ్ంశ ద్దుహితర ఆసన్తా స్సోమాయ రాజ్ఞేఽదదా త్తాసాగ్ం రోహిణీ ముపైత్తా ఈర్ష్యన్తీః పున రగచ్ఛన్తా అన్వైత్తాః పున రయాచత తా అస్మై న పున రదదా త్సోఽబ్రవీ దృత మమీష్వ యథా సమావచ్ఛ ఉపైష్యామ్యథ తే పునర్దాస్యామీతి స ఋత మామీత్తా అస్మై పున రదదా త్తాసాగ్ం రోహిణీ మేవోప (౧)ఐ త్తం యక్ష్మ ఆర్ఛ్రద్రాజానం యక్ష్మ ఆరదితి తద్రాజయక్ష్మస్య జన్మ యత్పాపీయా నభవ త్తత్పాపయక్ష్మస్య యజ్జాయాభ్యో ఽవిన్ద త్తజ్జాయేన్యస్య య ఏవ మేతేషాం యక్ష్మాణాం జన్మ వేద నైన మేతే యక్ష్మా విన్దన్తి స ఏతా ఏవ నమస్య న్నుపాధావత్తా అబ్రువ న్వరం వృణామహై సమావచ్ఛ ఏవ న ఉపాయ ఇతి తస్మా ఏతమ్ (౨)[2]ఆదిత్యం చరుం నిరవప న్తేనైవైనం పాపాత్స్రామా దముఞ్చన్యః పాపయక్ష్మగృహీత స్స్యాత్తస్మా ఏత మాదిత్యం చరుం నిర్వపేదాదిత్యానేవ స్వేన భాగ ధేయేనోప ధావతి త ఏవైనం పాపాత్స్రామా న్ముఞ్చ[3]న్త్యమావాస్యాయాం నిర్వపే దముమేవైన మాప్యాయమాన మన్వా ప్యాయయతి [4]నవోనవో భవతి జాయమాన ఇతి పురోనువాక్యా భవత్యాయు రేవాస్మి న్తయా దధాతి యమాదిత్యా అగ్ంశు మాప్యాయయ న్తీతి యాజ్యైవైన మేతయా ఽఽప్యాయయతి ॥ ౩ ॥ (ఏవోపైత మస్మి న్త్రయోదశ చ ॥ ౩ ॥)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥

## వేదార్థదీపిక

ఎవఁడు స్వర్గకాముఁడెవడు దానము కోరు
నెవఁడు సభను పొంద నిచ్ఛగించు
నృపుఁడు బ్రాహ్మణుండు నెవరిర్వు రానుజా
వరులో, వారికొఱకు పరుసతోడ
అభిహితమ్ములయ్యె ననువాకమున తుర్య
మైన దాన నిష్టులను గుణములు.

అవతారిక: పంచమానువాకమందు రాజయక్ష్మ గృహీతుని కిష్టి విధింపఁబడుచున్నది.

1. అర్థము: ప్రజాపతేః=ప్రజాపతికి, త్రయస్త్రింశత్ దుహితరః=ముప్పదిముగ్గురు కూతులు, ఆసన్=ఉండిరి. అంబ దుల నితత్ని అభ్రయంతి మేధయంతి వర్షయంతి చుపుణీక అనువా రేడ్గురును సప్తకృత్తికలు. కృత్తికలు తప్ప మిగిలిన అశ్విన్యాది యిరువదియాఱుగురును తారకలు. తాః=ఆ ముప్పదిముగ్గురిని, (ప్రజాపతిః=ప్రజాపతి) సోమాయ రాజ్ఞే=రాజైన సోమునికొఱకు, అదదాత్=ఇచ్చెను. (సోమః=సోముఁడు,) తాసామ్=వారిలో, రోహిణీమ్=రోహిణిని, ఉపైత్=పొందెను. తాః=రోహిణీ వ్యతిరిక్తలైన అన్యలు, ఈర్ష్యన్తీః=తదీయమైన సుఖమును సహింపనివారై, పునః=తిరిగి, ప్రజాపతిమ్=ప్రజాపతిని గూర్చి, అగచ్ఛన్=వెళ్ళిరి. (సోమః=సోముఁడు,) తాః=వారిని, అన్వైత్=అనుసరించి వెళ్లెను. పునః=తిరిగి, అయాచత=ఇమ్మని ప్రజాపతిని యాచించెను. (అతఁడు) అస్మై=ఈ చంద్రునికొఱకు, తాః=వారిని, పునః=తిరిగి, న అదదాత్=ఈయలేదు. యథా=ఏ ప్రకారముగా, సమావచ్ఛః=సమానముగా, ఉపైష్యామి=వారిని పొందగలనో, తత్=ఆ విధముగా, ఋతమ్=శపథమును, అమీష్వ=ప్రతిపాదింపుము. అథ=అప్పుడు, తే=నీ కొఱకు, పునః=తిరిగి, దాస్యామి ఇతి=ఇచ్చెదనని, సః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. సః=ఆ సోముఁడు, ఋతమ్=శపథమును, అమీత్=ప్రతిపాదించెను. (చేసెను.) ప్రజాపతిః=ప్రజాపతి) అస్మై=ఈ సోముని కొఱకు, తాః=వారిని, పునః=తిరిగి, అదదాత్=ఇచ్చెను. (సోముఁడు,) తాసామ్=వారిలో, రోహిణీమ్ ఏవ=రోహిణినే, ఉపైత్=పొందెను. తమ్=ఆ సోముని, యక్ష్మః=యక్ష్మరోగము, (క్షయరోగము) ఆర్ఛత్=పొందెను. రాజానమ్=రాజైన సోముని, యక్ష్మః=యక్ష్మరోగము, ఆరత్ ఇతి యత్=పొందెను, అను వ్యుత్పత్తి యేది కలదో, తత్=అది, రాజయక్ష్మస్య=రాజయక్ష్మ రోగముయొక్క, జన్మ=పుట్టుక. యత్=ఎందువలన, పాపీయాన్=మిక్కిలి పాపము కలవాఁడు, అభవత్=అయ్యెనో, తత్=అందువలన, పాపయక్ష్మస్య=పాపయక్ష్మ రోగముయొక్క, జన్మ=పుట్టుక. యత్=ఎందువలన, జాయాభ్యః=భార్యలవలన, అవిన్దత్=పొందెనో, తత్=అందువలన, జాయేన్యస్య=జాయేన్య మను పేరు గల వ్యాధియొక్క, జన్మ=పుట్టుక. యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగా, ఏతేషాం యక్ష్మాణామ్=ఈ మూఁడు యక్ష్మ రోగముల అవాంతర విశేషములయొక్క, జన్మ=పుట్టుకను, వేద=ఎఱుఁగునో, ఏనమ్=ఇతనిని, ఏతే యక్ష్మాః=ఈ యక్ష్మరోగములు, న విన్దన్తి=పొందవు. సః=ఆ సోముఁడు, ఏతాః ఏవ=ఈ తారకలనే, నమస్యన్=సేవించుచు, ఉపాధావత్=సమీపించెను. (పొందెను.) తాః=వారు, (సమావత్ + శః) సమావచ్ఛః ఏవ=సమానముగానే, నః=మమ్ము, ఉపాయః=పొందుము. ఇతి=అని, వరమ్=వరమును, వృణామహై=కోరుచున్నాము, (అని) అబ్రువన్=పల్కిరి. తస్మై=అతనికొఱకు, ఏతమ్=ఈ, ఆదిత్యమ్=ఆదిత్య దేవతాకమైన, చరుమ్=చరువును, నిరవపన్=నిర్వాపము చేసిరి. తేన ఏవ=దానిచేతనే, ఏనమ్=ఈ సోముని, పాపాత్ స్రామాత్=ప్రబలమైన రోగమునుండి, అముఞ్చన్=విడిపించిరి.

తాత్పర్యము: ప్రజాపతికి ముప్పదిముగ్గురు కూతులుండిరి. అతఁడు వారిని రాజైన సోమునికొఱ కిచ్చెను. అతఁడు వారిలో రోహిణినే పొందెను. రోహిణి తప్ప మిగిలినవారు తదీయ సుఖమును సహింపనివారై మరల ప్రజా

పతిని గూర్చి వెళ్ళిరి. సోముఁడు వారి ననుసరించి వెళ్ళి వారిని తిరిగి తన కిమ్మని యాచించెను. ప్రజాపతి వారిని మరల నీయలేదు. అతఁడు "(ఏ విధముగా) వీరందఱిని సమానముగా పొందుదునో, (ఆవిధముగా) నని శపథము చేయుము. అప్పుడు వీరిని తిరిగి యిచ్చెద" నని పలికెను. అతఁడు శపథము చేసెను. ప్రజాపతి వారిని మరల నతని కిచ్చెను. సోముఁడు వారిని గ్రహించి శపథము నుల్లంఘించి పూర్వమువలె రోహిణినే పొందెను. అంత నతనిని యక్ష్మరోగము పొందెను. రాజును యక్ష్మరోగము పొందెనను వ్యుత్పత్తిచే దానికి రాజయక్ష్మ మను పేరు కలిగెను. అది మిక్కిలి పాపము కలది అగుటచే దానికి పాపయక్ష్మ మను పేరు కలిగెను. అది భార్యా (జాయా) నిమిత్తముగా పొందుటచే దానికి 'జాయేన్య' అను పేరు కలిగెను. ఎవఁ డీ విధముగా నీ యక్ష్మ రోగముయొక్క అవాంతర విశేషముల పుట్టుక నెఱుంగునో, అతని నవి పొందవు. సోముఁడంత వారినే సేవించుచు సమీపించెను (పొందెను). సోమునిచే సేవింపఁబడినవారై "మమ్ము సమానముగానే పొందుము, అని వరము కోరుచున్నా" మని పల్కిరి. తరువాత సోమునికొఱకు ఆదిత్య దేవతాకమైన చరువును నిర్వాపము చేసిరి. దానిచేతనే యితని నా ప్రబలమైన రోగమునుండి విడిపించిరి.

2. అర్థము: యః=ఎవఁడు, పాపయక్ష్మగృహీతః స్యాత్=పాపయక్ష్మ రోగముచే గ్రహింపఁబడినవాఁ డగునో, తస్మై=అతనికొఱకు, ఆదిత్యమ్=ఆదిత్య దేవతాకమైన, చరుమ్=చరువును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అతఁడు,) ఆదిత్యాన్ ఏవ=ఆదిత్యులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=వారే, ఏనమ్=ఇతనిని, పాపాత్ స్రామాత్=ప్రబలమైన పాపయక్ష్మ రోగమునుండి, ముఞ్చన్తి=విడిపింతురు.

తాత్పర్యము: ఎవఁడు పాపయక్ష్మ రోగముచే గ్రహింపఁబడినవాఁ డగునో అతనికొఱకు ఆదిత్య దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలెను. అతఁ డాదిత్యులనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనిని ప్రబలమైన ఆ రోగమునుండి విడిపింతురు.

3. అర్థము: అమావాస్యాయామ్=అమావాస్యయందు, అముమ్ ఏవ=ఈ చరువునే, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (అమావాస్య దాఁటిన తరువాత శుక్లపక్ష ప్రతిపత్తు మొదలు సోముని కళలు వృద్ధి నొందును.) ఆప్యాయమానమ్=కళలచే వృద్ధినొందుచున్న, అముమ్ అను=ఈ చంద్రుని ననుసరించి, ఏనమ్=ఈ రోగగ్రస్తుని, (అది,) ఆప్యాయయతి=వృద్ధి నొందించును.

తాత్పర్యము: అమావాస్యయం దీ చరువును నిర్వాపము చేయవలెను. అది కళలచే వృద్ధి నొందుచున్న సోము ననుసరించి ఈ రోగగ్రస్తుని వృద్ధి నొందించును.

4. అర్థము: (చతుర్థ ప్రపాఠకముయొక్క అంత్యానువాకమున వివరింపఁబడుచున్న ఋక్కులు విధింపఁబడుచున్నవి.) నవః నవః=క్రొత్త క్రొత్తగా, జాయమానః=పుట్టుచున్నవాఁడు, భవతి=అగును. ఇతి=అని, పురోనువాక్యా భవతి=పురోనువాక్య అగును. తయా=దానిచే, అస్మిన్=ఈ యజమానునియందు, ఆయుః ఏవ=దీర్ఘాయువునే, దధాతి=సమకూర్చును. యమ్ అంశుమ్=ఏ కళను, ఆదిత్యాః=ఆదిత్యులు, ఆప్యాయయన్తి ఇతి=వృద్ధి నొందించుచున్నా రనునది, యాజ్యా=యాజ్య. ఏతయా ఏవ=దీనిచేతనే, ఏనమ్=ఈ యజమానుని, ఆప్యాయయతి=వృద్ధి నొందించును.

తాత్పర్యము: "నవో నవో భవతి జాయమానః" అను నది పురోనువాక్య అగును. దానిచే యజమానునియం దాయువును సమకూర్చును. ప్రథమ ఋక్కునందు "దీర్ఘ మాయు స్తిరతి" అని చెప్పఁబడి యుండుటచే తత్పఠనము వలన ఆయుఃప్రాప్తి అగును. అమావాస్యనాఁ డాదిత్యునియందు ప్రవేశించిన చంద్రకళలు తిరిగి ఆదిత్యునుండియే చంద్రునిచే పొందఁబడుటచే చంద్రుని ఉత్కర్ష ఆదిత్యుని ఉత్కర్షయే అగుటచే

ఆ ఋక్కున కాదిత్య చరువునం దవై యధికరణ్యము. "యమాదిత్యా అంశు మాప్యాయయన్తి" అనునది యాజ్య. దీనిచేతనే యజమానుని వృద్ధి నొందించును. ద్వితీయ ఋక్కునం దాప్యాయయన్తి అని వినఁబడుటచే ఆ ఋక్కుచే యజమానునికి కూడ వృద్ధి యుక్తము.

పంచమానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]ప్రజాపతి ర్దేవేభ్యో ఽన్నాద్యం వ్యాదిశ త్సోఽబ్రవీ ద్యదిమాఁల్లోకా నభ్యతిరిచ్యాతై తన్మమా సదితి తదిమాఁల్లోకా నభ్యత్యరిచ్యతేన్ద్రగ్ం రాజాన మిన్ద్ర మధిరాజ మిన్ద్రగ్ం స్వరాజానం తతో వై స ఇమాఁల్లోకాగ్ం స్త్రేధా ఽదుహ త్తత్త్రిధాతో స్త్రిధాతుత్వం [2]యం కామయేతాన్నాద స్స్యాదితి తస్మా ఏతం త్రిధాతుం నిర్వపే దిన్ద్రాయ రాజ్ఞే పురోడాశమ్ (౧)ఏకాదశకపాల మిన్ద్రాయాధిరాజాయేన్ద్రాయ స్వరాజ్ఞే ఽయం వా ఇన్ద్రో రాజా ఽయ మిన్ద్రో ఽధిరాజో ఽసావిన్ద్ర స్స్వరాడిమానేవ లోకాన్త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మా అన్నం ప్రయచ్ఛ న్త్యన్నాద ఏవ భవతి యథా వత్సేన ప్రత్తాం గాం దుహ ఏవ మేవేమాఁల్లోకాన్ప్రత్తా న్కామ మన్నాద్యం దుహ [3]ఉత్తానేషు కపాలేష్వధి శ్రయత్యయాతయామత్వాయ [4]త్రయః పురోడాశా భవన్తి త్రయ ఇమే లోకా ఏషాం లోకానా మాప్త్యై [5]ఉత్తర ఉత్తరో జ్యాయా న్భవత్యేవ మివ హీమే లోకా స్సమృద్ధ్యై [6]సర్వేషా మభిగమయ న్నవద్యత్యచ్ఛమ్బట్కారం [7]వ్యత్యాస మన్వాహానిర్దాహాయ ॥ ౨ ॥ (పురోడాశం త్రయ షడ్విగ్ంశతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే షష్ఠోఽనువాకః॥

### వేదార్థదీపిక

యక్ష్మరోగగృహీతుఁడౌ అతని కిష్టి
పంచమానువాకమున చెప్పంగఁబడియె.

అవతారిక: ఈ షష్ఠానువాకమున అన్నాదనశక్తికాముని కిష్టి విధింపఁబడును.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, దేవేభ్యః=దేవతలకొఱకు, అన్నాద్యమ్=తినుటకు యోగ్యమైన అన్నమును, వ్యాదిశత్=విభజించి (ఇది నీకు, ఇది నీకు) అని ఆదేశించెను. సః=అతఁడు, యత్=ఏది, ఇమాన్ లోకాన్=ఈ

లోకములను, అభ్యతిరిచ్యాతై=అభివ్యాపించి అతిరిక్తము అగునో, తత్=అది, మమ=నాకు, అసత్ ఇతి= అగుంగాక అని, అబ్రవీత్=పలికెను. తత్=వక్ష్యమాణమగు అన్నము, ఇమాన్ లోకాన్=ఇంద్ర రాజాది శబ్దాభిధేయములైన ఈ లోకములను, అభ్యత్యరిచ్యత=అభివ్యాపించి అతిరిక్త మయ్యెను. (ఈ లోకము లెవ్వి యనిన,) ఇన్ద్రం రాజానమ్=ఇంద్రరాజము, ఇన్ద్రమ్ అధిరాజమ్=ఇంద్రాధిరాజము, ఇన్ద్రం స్వరాజానమ్=ఇంద్రస్వరాజము, (అనునవి, ఇమే లోకాః=ఈ లోకములు.) తతః వై=అప్పుడు, సః=ఆ ప్రజాపతి, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, త్రేధా=మూండు విధములుగా, అదుహత్=పితికెను. (ఈ లోకములనుండి త్రివిధమైన సారమును గ్రహించెను.) త్రిధాతోః=త్రిధాతు యాగమునకు, త్రిధాతుత్వమ్=(ప్రజాపతి మూండు విధముల దోహన మొనరించెను కావున) త్రిధాతుత్వము సంపన్న మయ్యెను.

తాత్పర్యము: ప్రజాపతి దేవతలకొఱకు తినుటకు యోగ్యమైన అన్నమును విభజించి 'ఇది నీకు ఇది నీకు' అని ఆదేశించెను. అతండేది యీ లోకముల నభివ్యాపించి అతిరిక్త మగునో అది నా కగుంగాక అని పలికెను. ఆ అన్నము ఇంద్రరాజము, ఇంద్రాధిరాజము, ఇంద్రస్వరాజము, అను లోకముల నభివ్యాపించి అతిరిక్త మయ్యెను. ఇంద్రరాజాదులు పృథివ్యాది లోకత్రయ పాలకు లగుటచే ఆ లోకముల కాపేరులు కలిగెను. ఇట్లు చెప్పి ప్రజాపతి ఈ లోకములనుండి త్రివిధమైన సారమును గ్రహించెను. (లోకాతిరిక్తమైన యీ సారము తనకు ప్రియ మగుటచే స్వీకరించెను.) అతండు మూండు విధముల దోహన మొనరించెను కనుక త్రిధాతు నామక మైన యాగమునకు త్రిధాతుత్వము కలిగెను. లోకములనుండి దుగ్ధములైన మూండు ధాతువులు (భాగములు) కల యాగము త్రిధాతువు.

౭. అర్థము: (అధ్వర్యుండు) యమ్=ఏ యజమాను నుద్దేశించి, అన్నాదః స్యాత్ ఇతి=అన్నము తినువాండు కావలయు నని, కామయేత=కోరునో, తస్మై=అతనికొఱకు, ఏతం త్రిధాతుమ్=ఈ త్రిధాతు యాగమును, నిర్వపేత్= చేయవలయును. ఇన్ద్రాయ రాజ్ఞే=రాజైన యింద్రునికొఱకును, ఇన్ద్రాయ అధిరాజాయ=అధిరాజైన ఇంద్రుని కొఱకును, ఇన్ద్రాయ స్వరాజ్ఞే=స్వరాజైన ఇంద్రునికొఱకును, ఏకాదశ కపాలం పురోడాశమ్=పదొకండు కపాలములలో సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. అయం వై ఇన్ద్రః=ఈ యింద్రుండే, రాజా=భూలోకాధిపతియైన రాజు. అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుండు, అధిరాజః=అంతరిక్షాధి పతియైన అధిరాజు. అసౌ ఇన్ద్రః=ఈ యింద్రుండు, స్వరాట్=స్వర్గలోకాధిపతియైన స్వరాట్టు. ఇమాన్ ఏవ లోకాన్=ఈ లోకముల కధిపతులైన ఇంద్రరాజాదులనే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. తే ఏవ=వారే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ప్ర యచ్ఛన్తి= ఇత్తురు. (యజమానుండు,) అన్నాదః=అన్నమును తినువాండు, భవతి ఏవ=తప్పక అగును. యథా=ఏవిధ ముగ, (లోకమునందు,) వత్సేన ప్రత్తామ్=దూడ కుడుచుటచే చేంపిన, గామ్=గోవును, (జనము,) దుహే= పితుకునో, ఏవమేవ=ఈ విధముగనే, ప్రత్తాన్=దేవతలచే అభివర్ధితములైన, ఇమాన్ లోకాన్=ఈ లోకము లను, కామమ్=అభీష్టమైన, అన్నాద్యమ్=యోగ్యమైన అన్నమును, దుహే=పితుకును. (దేవతాభివర్ధితము లైన లోకములను పొంది తన కభీష్టమైన అన్నాద్యమును పొందును.)

తాత్పర్యము: ఏ యజమానుండు అన్నమును తినువాండు కావలెనని అధ్వర్యుండు కోరునో అతనికొఱ కాతండు త్రిధాతు యాగమును చేయవలెను. రాజైన ఇంద్రునికొఱకును, అధిరాజైన ఇంద్రునికొఱకును, స్వరాట్టయిన ఇంద్రునికొఱకును, ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలయును. భూలోకాధిపతియైన ఈ యింద్రుండు రాజు. అంతరిక్షాధిపతియైన ఈ యింద్రుండు అధిరాజు. స్వర్గలోకాధిపతియైన ఈ యింద్రుండు స్వరాట్టు. ఈ లోకముల కధిపతులైన ఇంద్ర రాజాదులనే, యజమానుండు స్వోచితమైన భాగముచే సేవించును. వారే అతనికొఱకు అన్నము నొసంగుదురు. అతం డన్నమును తినువాండు తప్పక అగును. లోకమున ఏవిధముగ దూడ కుడుచుటచే చేంపిన గోవును జనుండు పితుకునో, ఆ విధముగానే దేవాభివర్ధితము లైన ఈ లోకములను పొంది యజమానుండు స్వాభీష్టమైన అన్నాద్యమును పొందును.

(ఈ విషయమును సూత్రకారుం డిట్లు చెప్పుచున్నాడు. ఈ త్రిధాతువును (పురోడాశమును) ఊర్ధ్వముఖము లైన ఏకాదశ కపాలములందుంచవలెను. మొదటి పురోడాశము నుంచి దాని పై అంతకంటె పెద్దదై

పురోడాశము నుంచవలెను. దానిని కూడ కాంచి దానిపై నంతకంటె పెద్దదైన పురోడాశము నుంచవలెను. హోమకాలమందు దక్షిణార్ధమునుండి ప్రథమ దేవతను మధ్యార్ధమునుండి ద్వితీయ దేవతను ఉత్తరార్ధము నుండి తృతీయ దేవతను ఈ విధముగా అందఱు దేవతలకు హోమము చేయించుచు విభజించవలెను. "ప్రాచ్యాం దిశి త్వమిన్ద్రః" ఇత్యాది మూఁడు ఋక్కులను వ్యత్యస్తముగా చెప్పవలెను. ప్రథమ ఋక్కును పఠించి మధ్యమముచే యజింపవలెను. మధ్యమమును పఠించి తృతీయముచే యజింపవలెను. ఈ విధముగ అన్నియు యాజ్యలును, పురోనువాక్యలును అగుచున్నవి.)

3. అర్థము: (ఇప్పుడు అధిశ్రయణము విధింపఁబడుచున్నది.) అయాతయామత్వాయ=సారము పోకుండుటకొఱకు, (గతసారత్వ పరిహారముకొఱకు,) ఉత్తానేషు=ఊర్ధ్వముఖములైన, కపాలేషు=కపాలములయందు, అధిశ్రయతి=పురోడాశము నుంచవలెను.

తాత్పర్యము: ప్రకృతియాగమునందు అధోముఖములైన కపాలములపై పురోడాశము నుంచవలెను. ఇచ్చట కూడ నట్లు చేసినచో గతసారత్వము కలుగును. దానిని పరిహరించుటకై కపాలములకు ఊర్ధ్వముఖత్వము చెప్పఁబడినది.

4. అర్థము: (పురోడాశ సంఖ్య చెప్పఁబడుచున్నది.) త్రయః పురోడాశాః=మూఁడు పురోడాశములు, భవన్తి=ఉండవలెను. ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=మూఁడు, (ఇమే=ఈ పురోడాశములు,) ఏషాం లోకానామ్=ఈ మూఁడు లోకములయొక్క, ఆప్త్యై=పొందుటకొఱకు (భవన్తి=అగుచున్నవి).

తాత్పర్యము: పురోడాశములు మూఁడు ఉండవలెను. లోకములు మూఁడు కలవు. ఈ మూఁడు లోకములను పొందుటకు మూఁడు పురోడాశములు సాధనము లగుచున్నవి.

5. అర్థము: (జ్యాయస్త్వము విధింపఁబడుచున్నది. జ్యాయస్త్వ మనఁగా పురోడాశము లొకదానికంటె నొకటి పెద్దదగుట.) ఉత్తరః ఉత్తరః=ప్రథమ ద్వితీయ తృతీయ పురోడాశములలో ఒకదానికంటె నొకటి, జ్యాయాన్=పెద్దది, భవతి=కావలెను. ఇమే లోకాః=ఈ లోకములు. ఏవమివ హి=ఈ విధముగనే కదా! భూలోకముకంటె అంతరిక్షమును దానికంటె స్వర్గమును, జ్యాయాన్=పెద్దది, భవతి=అగుచున్నది. సమృద్ధ్యై=(ఇట్లు చేయుట,) సమృద్ధికొఱకు అగును.

తాత్పర్యము: పురోడాశము లొకదానికంటె నొకటి ఉత్తరోత్తరముగా పెద్దది కావలయును. ఇట్లే భూలోకముకంటె అంతరిక్షమును, దానికంటె స్వర్గమును పెద్దవగుచున్నవి. ఇట్లు చేయుట సమృద్ధికొఱకు అగును.

6. అర్థము: (ఊర్ధ్వాధోభావముతోనున్న అన్ని పురోడాశములనుండి అంశములను ఏక కాలమున హస్తముతో అవదానము జరుగవలెనని విధింపఁబడుచున్నది.) సర్వేషామ్=అన్ని పురోడాశములలోను, అభిగమయన్=హస్తమును ప్రసరింపఁజేయుచు, అచ్ఛమ్బట్కారమ్=వైయర్థ్యము లేకుండునట్లుగ, అవద్యతి=అవదానము చేయవలెను.

తాత్పర్యము: ఒకటి కూడ వ్యర్థము కాకుండునట్లు అన్ని పురోడాశములనుండియు అవదానము చేయవలెను.

7. అర్థము: (యాజ్యానువాక్యలయందు విపర్యాసము విధింపఁబడుచున్నది.) అనిర్దాహాయ=అవినాశముకొఱకు, వ్యత్యాసమ్=యాజ్యానువాక్యల వ్యత్యాసము, అన్వాహ=చెప్పవలెను.

తాత్పర్యము: వ్యత్యాసము లేకున్నచో మూఁడు ఋక్కులుండుటచే హవిస్సులు వినాశము పొందవచ్చును. ఒక్కొక్క హవిస్సునకు వేరు వేరుగ యాజ్యా పురోనువాక్యలను సంపాదించుట అశక్యమగుట యిందుకు కారణము. సూత్రోక్తప్రకారమున వ్యత్యాసముచే ఆఱు ఋక్కు లగుచున్నవి. అందుచే హవిర్నాశము కలుగదు.

షష్ఠానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]దేవాసురా స్సంయత్తా ఆసన్తా న్దేవా నసురా అజయన్తే దేవాః పరాజిగ్యానా అసురాణాం వైశ్య ముపాయ న్తేభ్య ఇన్ద్రియం వీర్య మపాక్రామ త్తదిన్ద్రో ఽచాయ త్తదన్వపాక్రామ త్తదవరుధం నాశక్నో త్తదస్మా దభ్యర్ధో ఽచరత్స ప్రజాపతి ముపాధావ త్త మేతయా సర్వ పృష్ఠయా ఽయాజయ త్తయైవాస్మిన్నిన్ద్రియం వీర్య మదధా [2]ద్య ఇన్ద్రియకామః (౧)వీర్య కామ స్స్యాత్త మేతయా సర్వపృష్ఠయా యాజయే దేతా ఏవ దేవతా స్స్వేన భాగధేయేనోప ధావతి తా ఏవాస్మిన్నిన్ద్రియం వీర్యం దధతి [3]యదిన్ద్రాయ రాథన్తరాయ నిర్వపతి యదే వాగ్నే స్తేజ స్తదేవావ రున్ధే యదిన్ద్రాయ బార్హతాయ యదేవేన్ద్రస్య తేజ స్తదేవావ రున్ధే యది న్ద్రాయ వైరూపాయ యదేవ సవితు స్తేజ స్తత్ (౨)ఏవావ రున్ధే యదిన్ద్రాయ వైరాజాయ యదేవ ధాతు స్తేజ స్తదేవావ రున్ధే యదిన్ద్రాయ శాక్వరాయ యదేవ మరుతాం తేజ స్తదేవావ రున్ధే యదిన్ద్రాయ రైవతాయ యదేవ బృహస్పతే స్తేజ స్తదేవావ రున్ధ ఏతావన్తి వై తేజాగ్ంసి తాన్యేవావ రున్ధ [4]ఉత్తానేషు కపాలేష్వధి శ్రయత్యయాతయామత్వాయ [5]ద్వాదశ కపాలః పురోడాశః (౩)భవతి వైశ్వదేవత్వాయ [6]సమన్తం పర్యవద్యతి సమన్త మేవేన్ద్రియం వీర్యం యజమానే దధాతి [7]వ్యత్యాస మన్వాహానిర్దాహా[8]యాశ్వ ఋషభో వృష్ణి ర్బస్త స్సా దక్షిణా వృషత్వాయై[9]తయైవ యజేతాభిశస్యమాన ఏతా శ్చైద్వా అస్య దేవతా అన్న మదన్త్య దన్త్యేవాస్య మనుష్యాః ॥౪॥

(ఇన్ద్రియకామ స్సవితు స్తేజ స్తత్పురోడాశో ఉష్టాత్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే సప్తమోఽనువాకః ।

## వేదార్థదీపిక

అఱవ అనువాకమందు నన్నాద్య
కామి కీరితము యాగము త్రిధాతుకము

**అవతారిక:** సప్తమానువాకమందింద్రియ సామర్థ్యమును శరీర సామర్థ్యమును కోరువాని కిష్టి విధింపఁబడుచున్నది.

1\. **అర్థము!** దేవాసురాః=దేవతలును రాక్షసులును, సంయత్తాః=యుద్ధమునకు సన్నద్ధులు, అసన్=అయిరి. తాన్ దేవాన్=ఆ దేవతలను, అసురాః=రాక్షసులు, అజయన్=జయించిరి. తే దేవాః=ఆ దేవతలు, పరాజిగ్యానాః= పరాజయమును పొందుచున్నవారై, అసురాణామ్=రాక్షసులకు సంబంధించిన, వైశ్యమ్=విడ్భావమును అనఁగా అసుర సేవక ప్రజా రూపత్వమును, ఉపాయన్=పొందిరి. తేభ్యః=ఆ దేవతలనుండి, ఇన్ద్రియమ్= ఇంద్రియ సామర్థ్యము, వీర్యమ్=శరీరసామర్థ్యము, ఈ రెండును, అపాక్రామత్=తొలఁగిపోయెను. ఇన్ద్రః= ఇంద్రుఁడు, తత్=ఆ ఇంద్రియ శరీర సామర్థ్య లోపమును, అచాయత్=తెలిసికొనెను. తత్=ఆ సామర్థ్యమును పొందుటకు, అన్వపాక్రామత్=అనుసరించి వెళ్ళెను. తత్ అవరుధమ్=దానిని పొందుటకు, న అశక్నోత్=శక్తుఁడు కాకపోయెను. తత్=అప్పుడు, అస్మాత్=ఈ సామర్థ్య ద్వయమునుండి, అభ్యర్ధః=అభిప్రాప్తమైన అర్ధభాగము కలవాఁడై, అచరత్=సంచరించెను. సః=అతఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్= సేవించెను. ఏతయా సర్వపృష్ఠయా='సర్వపృష్ఠ' అను పేరు గల ఈ యిష్టిచే, అయాజయత్=యజింపఁ జేసెను. తయా ఏవ=ఆ యిష్టిచేతనే, అస్మిన్=ఈ ఇంద్రునందు, ఇన్ద్రియ వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, శరీర సామర్థ్యమును, అదధాత్=సమకూర్చెను.

**తాత్పర్యము!** దేవతలును రాక్షసులును యుద్ధమునకు సన్నద్ధులైరి. ఆ దేవతలను రాక్షసులు జయించిరి. ఆ దేవతలు పరాజయమును పొందుచున్నవారై రాక్షస ప్రజా సేవక రూపత్వమును పొందిరి. అప్పుడు వారి ఇంద్రియ సామర్థ్యమును శరీరసామర్థ్యమును ఈ రెండును తొలఁగిపోయెను. ఇంద్రుఁ డది తెలిసికొనెను. ఆ సామర్థ్య ద్వయమును పొందుటకై దాని ననుసరించి వెడలిపోయెను. కాని పొందుటకు శక్తుఁడు కాకపోయెను. అప్పు డింద్రుఁడు ఆ సామర్థ్య ద్వయమును పొందుటకై సంచరించెను. అతఁడు ప్రజాపతిని సేవించెను. ప్రజాపతి అతనిచే 'సర్వపృష్ఠ' యను పేరు గల యిష్టిచే యజింపఁజేసెను. (రథంతర బృహ ద్వైరూప వైరాజ శాక్వర రైవత సామ సాధ్యములైన సర్వ స్తోత్రములతో కూడిన ఇంద్రుఁడు ఇందు దేవత యగుటచే ఈ యిష్టికి 'సర్వపృష్ఠ' యను పేరు గలిగినది. ఇచ్చట స్తోత్రపాఠము ప్రయోక్తవ్యము కాదు. కాని స్తోత్రాభిజ్ఞత్వము దేవతా విశేషణము.) ప్రజాపతి ఆ యజ్ఞముచేతనే ఇంద్రునియందు ఇంద్రియ శరీర సామర్థ్యమును సమకూర్చెను.

2\. **అర్థము!** యః=ఎవఁడు, ఇన్ద్రియకామః=ఇంద్రియ సామర్థ్యమును కోరువాఁడును, వీర్యకామః=శరీర సామర్థ్యమును కోరువాఁడును, స్యాత్=అగునో, తమ్=అతనిని, (అధ్వర్యుఁడు) ఏతయా సర్వపృష్ఠయా=సర్వపృష్ఠ యను నీ యిష్టిచే, యాజయేత్=యజింపఁజేయవలెను. ఏతాః ఏవ దేవతాః=ఈ దేవతలనే, (యజమానుఁడు), స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించవలెను. తాః ఏవ=ఆ దేవతలే, అస్మిన్= ఈ యజమాని యందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, వీర్యమ్=శరీర సామర్థ్యమును, దధతి= సమకూర్తురు.

తాత్పర్యము: ఎవఁ డింద్రియ సామర్థ్యమును, శరీరసామర్థ్యమును కోరువాఁ డగునో అతనిని అధ్వర్యుఁడు ఈ సర్వపృష్ఠేష్టిచే యజింపఁజేయవలెను. రథంతరాది గుణ విశిష్టులైన ఆఱుగు రింద్రులే ఇందు దేవతలు. యజమానుఁడు ఈ దేవతలనే స్వోచితమైన భాగముచే సేవించును. వారే ఇతనియందు ఇంద్రియ శరీర సామర్థ్యములను సమకూర్తురు.

3. అర్థము: రాథన్తరాయ ఇన్ద్రాయ=రథంతర సామము నెఱింగిన ఇంద్రునికొఱకు, నిర్వపతి ఇతి యత్=నిర్వాపము చేయు టనునది ఏది కలదో, యత్ ఏవ=ఏది యైతే, అగ్నేః తేజః=అగ్నియొక్క తేజస్సో, తేన తత్ ఏవ=ఆ నిర్వాపముచే ఆ తేజస్సునే, అవరున్ధే=పొందును. ఇన్ద్రాయ బార్హతాయ=బార్హతుఁడైన ఇంద్రునికొఱకు, నిర్వపతి ఇతి యత్=నిర్వాపము చేయుట యనున దేది కలదో, యత్ ఏవ=ఏది యైతే, ఇన్ద్రస్య తేజః=ఇంద్రునియొక్క తేజమో, తేన తత్ ఏవ=ఆ నిర్వాపముచే దానినే, అవరున్ధే=పొందును. ఇన్ద్రాయ వైరూపాయ=వైరూపుఁడైన ఇంద్రునికొఱకు, నిర్వపతి ఇతి యత్=నిర్వాపము చేయుట అనున దేది కలదో, యత్ ఏవ=ఏది, సవితుః తేజః=సవితృ దేవునియొక్క తేజస్సో, తేన తత్ ఏవ=ఆ నిర్వాపముచే దానినే, అవరున్ధే=పొందును. ఇన్ద్రాయ వైరాజాయ=వైరాజుఁడైన ఇంద్రునికొఱకు, నిర్వపతి ఇతి యత్=నిర్వాపము చేయుట అనున దేది కలదో, యత్ ఏవ=ఏది, ధాతుః తేజః=బ్రహ్మయొక్క తేజస్సో, తేన తత్ ఏవ=ఆ నిర్వాపముచే దానినే, అవరున్ధే=పొందును. ఇన్ద్రాయ శాక్వరాయ=శాక్వరుఁడైన ఇంద్రునికొఱకు, యత్=నిర్వాపము చేయుట ఏదియో, యత్ ఏవ=ఏది, మరుతాం తేజః=మరుత్తులయొక్క తేజస్సో, తత్ ఏవ=దానినే, అవరున్ధే=పొందును. ఇన్ద్రాయ రైవతాయ=రైవతుఁడైన ఇంద్రునికొఱకు, యత్=నిర్వాపము చేయుట అనునదేది కలదో, తేన=దానిచే, యత్ ఏవ=ఏది, బృహస్పతేః తేజః=బృహస్పతియొక్క తేజమో, తత్ ఏవ=దానినే, అవరున్ధే=పొందును. తేజాంసి=తేజస్సులు, ఏతావన్తి వై=ఇన్నియే కదా. తాని ఏవ=వానినే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము: పృష్ఠస్తోత్ర నిష్పాదకమైన రథంతరసామము నెఱిఁగినవాఁడు రాథంతరుఁడు. రాథంతరుఁడైన ఇంద్రునికొఱకు యజమానుఁడు యజించుట అనునదేది కలదో దానిచే ఏది అగ్ని యొక్క తేజస్సో దానినే పొందును. అతఁడు బార్హతుఁడైన ఇంద్రునికొఱకు యజించుట అనునదేది కలదో దానిచే ఏది యింద్రునియొక్క తేజస్సో దానిని పొందును. వైరూపుఁడైన ఇంద్రునికొఱకు యజించుట అనునదేది కలదో దానిచే ఏది సవితృ తేజస్సో, దానిని పొందును. వైరాజుఁడైన ఇంద్రునికొఱకు యజించుట అనునదేది కలదో దానిచే ఏది బ్రహ్మయొక్క తేజస్సో, దానిని పొందును. ఎందువలన శాక్వరుఁడైన ఇంద్రునికొఱకు యజించుట అనునదేది కలదో దానిచే ఏది మరుత్తుల తేజస్సో, దానిని పొందును. రైవతుఁడైన ఇంద్రునికొఱకు యజించుట యనునదేది కలదో దానిచె ఏది బృహస్పతి తేజస్సో దానిని పొందును. తేజస్సు లిన్నియే కదా: వానినే అతఁడు పొందును. అగ్నీంద్రాదులకు రథంతరాది సామములయందు అభిమాన ముండుటచే రథంతరత్వాది విశేషణములచే వారి తేజస్సును పొందుట సంభవించును.

4. అర్థము: (పూర్వోక్తమైన త్రిధాతు యాగమునందువలె విశేషము విధింపఁబడుచున్నది.) ఉత్తానేషు=ఊర్ధ్వముఖములైన, కపాలేషు=కపాలములయందు, అయాతయామత్వాయ=సారము పోకుండుటకొఱకు, అధిశ్రయతి=పురోడాశము నుంచవలెను.

తాత్పర్యము: సారము పోకుండుటకొఱకు ఊర్ధ్వ ముఖములైన కపాలములయందు పురోడాశము నుంచవలయును.

5. అర్థము: వైశ్వదేవత్వాయ=(ఇంకొకచోట గ్రామకాముఁడు విశ్వదేవతా సంబంధ ప్రీతి సిద్ధ్యర్థము ద్వాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెనను విధాన ముండుటచే కపాల గతమైన పంద్రెండు సంఖ్య విశ్వేదేవతలకు ప్రియమైనది. అందుచే ఇచ్చట కూడ పూర్వోక్త గుణవిశిష్టులైన ఇంద్రాది దేవతల కందఱికిని ప్రీతి యగును.) సర్వ దేవతల ప్రీతి కొఱకు, ద్వాదశకపాలః పురోడాశః=పంద్రెండు కపాలములయందు సంస్కృతమైన పురోడాశము, భవతి=కావలెను. ("ఏ కారణము వలన రథంతర సామము నెఱింగిన ఇంద్రునికొఱకు సర్వపృష్ఠ యను నిష్టిని చేయునో అందువలన చెప్పఁబడిన ప్రకారము నతిక్రమింపకుండ పంద్రెండు ఊర్ధ్వ

ముఖములయిన కపాలములందు పురోడాశము నుంచవలెను. హోమకాలమందు పూర్వార్ధమునుండి ప్రథమ దేవతను యజించవలెను. ఈ విధముగనే ఇతర దేవతలను యజించవలెను. ప్రదక్షిణముగ ఉత్తర సమాప్తి యగునట్లు అంతటను అవదానము చేయవలెను" అని సూత్రకారునిచే చెప్పఁబడినది. ''అభి త్వా శూర నోనుమ'' అనియు ''షడృచో వ్యత్యాస మన్వాహ'' అనియు, "కదాచన స్తరీరసితి చతుర్థం దధాతి" అనియు చెప్పఁబడినది.)

6. అర్థము: (ఇచట పూర్వార్ధాదిత్యాదిచే చెప్పఁబడిన సర్వతోఽవదానము విధింపఁబడుచున్నది.) (అధ్వర్యుఁడు,) సమస్తమ్=అంతటను, (అన్ని పురోడాశములనుండి) పర్యవద్యతి=అవదానము చేయవలెను. సమస్తమ్ ఏవ=అంతటను, యజమానే=యజమానునియందు, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ వీర్యసామర్థ్యమును, దధాతి=సమకూర్చును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అంతటను విభజించి గ్రహించవలెను. అందుచే యజమానునియం దంతటను ఇంద్రియ శరీర సామర్థ్యములను సమకూర్చును.

7. అర్థము: (చతుర్థ ప్రపాఠకముసందలి చివరి అనువాకమున చెప్పఁబడఁబోవుచున్న "అభి త్వా శూర నోనుమ''........ ఇత్యాదులగు అయిదు ఋక్కులకు, నాల్గవదిగా చేర్చఁబడుచున్న ''కదాచన స్తరీరసి'' అను దానికి కూడ పూర్వోక్త త్రిధాతు న్యాయముచే ఒక్కొక్కదానికి పురోనువాక్యాత్వము, యాజ్యాత్వమును విధింపఁబడు చున్నవి.) అనిర్దాహాయ=అవినాశముకొఱకు, వ్యత్యాసమ్=వ్యత్యస్తమగునట్లుగ, అన్వాహ=అనుసరించి చెప్పెను.

8. అర్థము: (అతిదేశ ప్రాప్తమైన అన్వాహార్య (ఓదన విశేష) దక్షిణను బాధించుటకు విధింపఁబడుచున్నది.) అశ్వః= గుఱ్ఱము. ఋషభః=ఎద్దు, వృష్ణిః=గొఱ్ఱెజాతియందు మగది, బస్తః=మేఁకజాతియందు మగది, సా దక్షిణా= అది దక్షిణ, వృషత్వాయ=(యజమానునియందు) పుంస్త్వాధిక్యము కొఱకు, (భవతి=అగుచున్నది.)

9. అర్థము: (మిథ్యాపవాద పరిహారముకొఱకు ఆ యిష్టియే విధింపఁబడుచున్నది.) అభిశస్యమానః=మిథ్యాపవాదము పొందుచున్నవాఁడు, ఏతయా ఏవ=ఈ యిష్టిచేతనే, యజేత=యజింపవలయును. ఏతాః చేత్ వై దేవతాః= రాథంతరేంద్రాదులైన యీ దేవతలే, అస్య=ఈ యజమానునియొక్క, అన్నమ్=పురోడాశ స్వరూపమయిన అన్నమును, అదన్తిచేత్=తినుచున్నచో, (తదా అప్పుడు,) మనుష్యాః చ=మనుష్యులు కూడ, అదన్తి ఏవ=తప్పక తిందురు.

తాత్పర్యము: ''వేద మనూచ్యాచార్యో ఽన్తేవాసిన మనుశాస్తి'' వేదమును ప్రవచించి ఆచార్యుఁడు శిష్యు ననుశాసించును, ఇత్యాది శిష్యానుశాసనమునందు శిష్యునికి మిథ్యాపవాద యుక్తులు ఎవరను సందేహము కలుగఁగా శిష్టా చారముచే నిర్ణయమని చెప్పఁబడినది. శిష్టులు ఏ విధముగ వారియందు వర్తింతురో ఆ విధముగ వీరు కూడ వారియందు వర్తింపవలెనని, మనుష్యులయందు కూడ శిష్టులయొక్క ఆచారము నియామక మైనప్పుడు దేవతలయొక్క ఆచారము నియామకమని వేఱుగ చెప్పనేల? అను నభిప్రాయముతో మను ష్యులు కూడ తినుచున్నారని చెప్పఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే ఽష్టమోఽనువాకః ।

**మూలము:** [1]రజనో వై కౌణేయః క్రతుజితం జానకిం చక్షుర్వన్య మయా త్తస్మా ఏతా మిష్టిం నిరవప దగ్నయే భ్రాజస్వతే పురోడాశ మష్టాకపాలగ్ం సౌర్యం చరు మగ్నయే భ్రాజస్వతే పురోడాశ మష్టాకపాలం తయైవాస్మి ఇ్చక్షు రదధా [2]ద్యశ్చక్షుష్కామ స్స్యాత్తస్మా ఏతా మిష్టిం నిర్వపే దగ్నయే భ్రాజస్వతే పురోడాశ మష్టాకపాలగ్ం సౌర్యం చరు మగ్నయే భ్రాజస్వతే పురోడాశ మష్టాకపాల మగ్నేర్వై చక్షుషా మనుష్యా వి (౧)పశ్యన్తి సూర్యస్య దేవా అగ్నిం చైవ సూర్యం చ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మి ఇ్చక్షుర్ధత్త శ్చక్షుష్మానేవ భవతి [3]యదాగ్నేయౌ భవత శ్చక్షుషీ ఏవాస్మి న్తత్ప్రతి దధాతి యత్సౌర్యో నాసికాం తేనాభిత స్సౌర్య మాగ్నేయౌ భవత స్తస్మాదభితో నాసికాం చక్షుషీ తస్మాన్నాసికయా చక్షుషీ విధృతే [4]సమానీ యాజ్యానువాక్యే భవత స్సమానగ్ం హి చక్షు స్సమృద్ధ్యై [5]ఉదు త్యం జాతవేదసగ్ం సప్త త్వా హరితో రథే చిత్రం దేవానా ముదగా దనీక మితి పిణ్డాన్ప్ర యచ్ఛతి చక్షు రేవాస్మై ప్ర యచ్ఛతి యదేవ తస్య తత్ ॥౨॥ (వి హ్యష్టావిగ్ంశతి శ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే ఽష్టమోఽనువాకః ।

## వేదార్థదీపిక

సప్తమాను వాకమ్మున సర్వపృష్ఠ
శస్తమతి వీర్యకామాభి శస్తులకును

**అవతారిక:** ఇంక నీ అష్టమానువాకమున చక్షుష్కామునికి త్రిహవిష్కమైన ఇష్టిని విధించుటకై ప్రస్తావన చేయఁబడుచున్నది.

1. **అర్థము:** కౌణేయః=కుణీసంతానమైన, రజనః వై=రజనుఁడను పేరు గల ఒక పురుషుఁడు, జానకిమ్=జనకుని పుత్రుఁడైన, క్రతుజితమ్=క్రతుజిత్తను పేరు గల, చక్షుర్వన్యమ్=రోగోపహతమైన దృష్టిని సమకూర్చుటకు శక్తుఁడైన పురుషుని, అయాత్=పొందెను. (సః=అతఁడు) తస్మై=అతనికొఱకు, ఏతామ్=ఈ త్రిహవిష్కమైన ఇష్టిని, నిరవపత్=చేసెను. భ్రాజస్వతే అగ్నయే=ప్రకాశమానుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాల పురోడాశమును, సౌర్యం చరుమ్=సూర్య దేవతాకమైన చరువును, భ్రాజస్వతే అగ్నయే అష్టాకపాలం, పురోడాశం, నిరవపత్. తయా ఏవ=దానిచేతనే, అస్మిన్=ఈ రజనునందు, చక్షుః=దృష్టి పాటవమును, అదధాత్=సమకూర్చెను.

**తాత్పర్యము:** కుణి కుమారుఁడైన రజనుఁడను పురుషుఁడు రోగముతో కూడిన దృష్టిని బాగుచేయ సమర్థుఁడైన జనక కుమారుడగు క్రతుజిత్తును పొందెను. అతఁ డతనికొఱకు ప్రకాశ మానుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును, సూర్య దేవతాకమైన చరువును, ప్రకాశమానుఁడైన అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును, అను ఈ త్రిహవిష్కమైన ఇష్టిని యజించెను. దానిచేతనే అతనియందు చక్షుష్పాటవమును కలిగించెను.

2. **అర్థము:** యః చక్షుష్కామః స్యాత్=ఎవఁడు చక్షుష్పాటవమును కోరువాఁ డగునో, తస్మై=అతనికొఱకు, భ్రాజస్వతే=అధిక దీప్తితో కూడిన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశమ్=అష్టాకపాలమైన పురోడాశమును, సౌర్యం చరుమ్=సూర్య దేవతాకమైన చరువును, భ్రాజస్వతే అగ్నయే, అష్టాకపాలం పురోడాశమ్, ఏతామ్ ఇష్టిమ్=ఈ త్రిహవిష్కమైన ఇష్టిని, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. మనుష్యాః=మనుష్యులు, అగ్నేః వై చక్షుషా=అగ్నియొక్క నేత్రముతో, వి పశ్యన్తి=చూచుచున్నారు. దేవాః=దేవతలు, సూర్యస్య చక్షుషా=సూర్యునియొక్క నేత్రముతో, వి పశ్యన్తి=చూచుచున్నారు. అగ్నిం చ ఏవ, సూర్యం చ=అగ్నిని సూర్యుని, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=(యజమానుఁడు) సేవించును. తౌ ఏవ=ఆ అగ్నిసూర్యులే, అస్మిన్=ఇతనియందు, చక్షుః ధత్తః=చక్షుష్పాటవము నిత్తురు. (సః) చక్షుష్మాన్=అతఁడు దృష్టిపాటవము కలవాఁడు, భవతి ఏవ=తప్పక అగును.

**తాత్పర్యము:** ఎవఁడు చక్షుష్పాటవమును కోరువాఁ డగునో, అతనికొఱకు అధిక దీప్తి గల అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును, సూర్య దేవతాకమైన చరువును, అధిక దీప్తి గల అగ్నికొఱకు అష్టాకపాల పురోడాశమును, ఈ త్రిహవిష్కమైన ఇష్టిని యజింపవలయును. అగ్నియొక్క నేత్రముతో మనుష్యులు చూతురు. మనుష్యుల యొక్క దృష్టి ఉన్మేష నిమేషములు కలదగుటచే అనిత్యము. అగ్ని కూడ ఒకప్పుడు జ్వలించి ఒకప్పు డుపశమించును. అందుచే అదియును అనిత్యమే. ఈ అనిత్యత్వ సామ్య లక్షణముచేత మనుష్యాగ్ని దృష్టులకు సంబంధము. దేవతలు సూర్యునియొక్క దృష్టితో చూతురు. దేవత లనిమిషు లగుటచే సూర్య ప్రకాశమువలె వారిదృష్టి నిత్యము. అందుచే దానికి సౌర్యసంబంధము. యజమానుఁడు అగ్నిని సూర్యుని స్వోచితమైన భాగధేయముచే సేవించును. వారే అతనియందు చక్షుష్పాటవమును సమకూర్తురు. అతఁడు చక్షుష్పాటవము కలవాఁడు తప్పక అగును.

3. **అర్థము:** (ఆగ్నేయ యాగద్వయ మధ్యవర్తియైన సూర్య దేవతాక యాగమును చక్షువుల మధ్యమున నున్న నాసికా సామ్యముచే ప్రశంసించుచున్నది. (శ్రుతి.) యత్ ఆగ్నేయౌ భవతః=రెండు ఆగ్నేయ యాగములు అగుననుట ఏది కలదో, (తేన=దానిచే,) అస్మిన్=ఈ యజమానునియందు, చక్షుషీ=రెండు నేత్రములను, ప్రతి దధాతి ఏవ=తిరిగి తప్పక సమకూర్చును. యత్ సౌర్యః=సూర్య దేవతాక మగుట ఏది కలదో, (తేన=దానిచే). నాసికామ్=ముక్కును, ప్రతిదధాతి=ప్రతిష్ఠించును. సౌర్యమ్ అభితః=సూర్యదేవతాకమైనదాని యిరుప్రక్కలను, ఆగ్నేయౌ భవతః=అగ్నిదేవతాకములైనవి యుండును. తస్మాత్, నాసికామ్ అభితః=అందువలన ముక్కు కిరుప్రక్కలను, చక్షుషీ=రెండు నేత్రములు (కలవు.) తస్మాత్=అందువలన, నాసికయా=ముక్కుచే, చక్షుషీ=రెండు నేత్రములును, విధృతే=వివిధముగ స్థాపింపఁబడినవి.

**తాత్పర్యము:** రెండాగ్నేయము లగుచుండుట ఏది కలదో దానిచే యజమానునియందు రెండు నేత్రములను తప్పక ప్రతిష్ఠించును. చరువు సూర్య దేవతాకమగుట ఏది కలదో దానిచే ముక్కుకు ప్రతిష్ఠించును. సూర్య దేవతాక

మైనదాని కిరు ప్రక్కల ఆగ్నేయము లుండును. అందుచే నాసిక కిరుప్రక్కల రెండు నేత్రము లుండును అందువలన ముక్కుచే నేత్రములు పరస్పర మిత్రతా భావముకొఱకు వివిధముగా స్థాపితములైనవి. ఇచ్చట మొదటి ఆగ్నేయమునకు "ఉదగ్నే శుచయ స్తవ శుక్రాః" అని పురోనువాక్య. "వి జ్యోతిషా బృహతా భాత్యగ్నిః" అని యాజ్య.

**4. అర్థము:** (చివరి యాగమునకు మంత్రాంతర శంకను వారించుటకై విధింపఁబడుచున్నది.) యాజ్యానువాక్యే= యాజ్యా పురోనువాక్యలు, సమానీ=ఏకవిధములు, భవతః=అగుచున్నవి. చక్షుః=నేత్రము, సమానం హి= ఏక విధమైనది కదా! ఇదమ్=ఇది, సమృద్ధ్యై భవతి=సమృద్ధికొఱ కగును. తాత్పర్యము స్పష్టము. (చతుర్థా కరణ కాలమందు సూర్య దేవతాకములైన మూఁడు పిండములను ఉద్ధరించి "ఉదుత్యం జాతవేదసమ్" "సప్త త్వా హరితః రథే", "చిత్రం దేవానా ముదగా దనీకమ్", అను వాని నుచ్చరించుచు యజమానుని కీయవలెను. వానిని యజమానుఁడు తినవలెను.)

**5. అర్థము:** (మూఁడు మంత్రములచే పిండదానము విధింపఁబడుచున్నది.) "ఉదుత్యం, చిత్రం దేవానాం," అను నీ రెండును ప్రథమకాండముయొక్క చతుర్థ ప్రపాఠకమున వ్యాఖ్యానింపఁబడినవి. "సప్త త్వా హరితః రథే" (=నీ రథమందు ఏడు గుఱ్ఱము లున్నవి అను నిది ముందు వచ్చు ప్రపాఠకముయొక్క చివరి అనువాకములో చెప్పఁబడుచున్నది. ఈ మూఁడింటిని ఉచ్చరించుచు,) పిండాన్=పిండములను, ప్ర యచ్ఛతి= ఈయవలెను. తస్య=ఆ యజమానునికి, యత్=రోగోత్పత్తికి పూర్వము ఏ చక్షుష్పాటవ ముండెనో, తత్ చక్షుః ఏవ=ఆ చక్షుష్పాటవమునే, ప్ర యచ్ఛతి=ఇచ్చును.

**తాత్పర్యము:** 'ఉదు త్య' మిత్యాది మూఁడు మంత్రములచే పిండముల నొసంగవలెను. యజమానునికొఱకు చక్షుష్పాటవమును తప్పక ఇచ్చును. రోగోత్పత్తికి పూర్వ మతనికి ఎట్టి చక్షుష్పాటవ ముండెనో, అట్టి చక్షుష్పాటవమే ఈయఁబడిన దగును.

అష్టమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము: [1]ధ్రువోఽసి ధ్రువోఽహగ్ం సజాతేషు భూయాసం ధీరశ్చేత్తా వసువి ద్ధ్రువోఽసి ధ్రువోఽహగ్ం సజాతేషు భూయాస ముగ్రశ్చేత్తా వసువి ద్ధ్రువోఽసి ధ్రువోఽహగ్ం సజాతేషు భూయాస మభిభూశ్చేత్తా వసువి [2]ఆమన మస్యామనస్య దేవా యే సజాతాః కుమారా స్సమనస స్తానహం కామయే హృదా తే మాం కామయన్తాగ్ం హృదా తాన్మ ఆమనసః కృధి స్వాహా ఽఽమన మసి (౧)ఆమనస్య దేవా యా స్స్త్రియ స్సమనస స్తా అహం కామయే హృదా తా మాం కామయన్తాగ్ం హృదా తా మ ఆమనసః కృధి స్వాహా[3]వైశ్వదేవీగ్ం సాంగ్రహణీం నిర్వపేద్గ్రామకామో వైశ్వదేవా వై సజాతా విశ్వానేవ దేవాం త్స్వేన భాగధేయేనోప ధావతి త ఏవాస్మై సజాతా న్ప్ర యచ్ఛన్తి గ్రామ్యేవ భవతి [4]సాంగ్రహణీ భవతి మనోగ్రహణం వై సంగ్రహణం మన ఏవ సజాతానామ్ (౨)గృహ్ణాతి [5]ధ్రువోఽసి ధ్రువోఽహగ్ం సజాతేషు భూయాస మితి పరిధీ న్పరి దధాత్యాశిష మేవైతామా శాస్తేఽథో ఏతదేవ సర్వగ్ం సజాతేష్వధి భవతి యస్యైవం విదుష ఏతే పరిధయః పరిధీయన్తే [6]ఆమనమస్యామనస్య దేవా ఇతి తిస్ర ఆహుతీ ర్జుహోత్యేతావన్తో వై సజాతా యే మహాన్తో యే క్షుల్లకా యా స్స్త్రియ స్తానేవావ రున్ధే త ఏన మవరుద్ధా ఉప తిష్ఠన్తే ॥3॥

(స్వాహాఽఽమనమసి సజాతానాగ్ం రున్ధే పఞ్చ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే నవమోఽనువాకః ।

## వేదార్థదీపిక

అష్టమానువాకమ్మున దృష్టికామి
కిష్టి త్రిహవిష్కమైనది ఈరితమ్ము ॥

**అవతారిక:** ఇంక నవమానువాకమున సాంగ్రహణేష్టిని విధింపఁబోవుచు మొదట చోదక ప్రాప్తములయిన "గంధర్వోఽసి విశ్వావసుః" ఇత్యాదికములైన మంత్రములను అపవదించుటకై మంత్రాంతరములు చూపఁబడుచున్నవి.

1. **అర్థము:** (హే మధ్యమ పరిధే!=ఓ మధ్యమ పరిధీ!, త్వమ్=నీవు) ధ్రువః అసి=స్థిరమైన దానవు అగుచున్నావు. అహమ్=నేను (కూడ,) సజాతేషు=జ్ఞాతులమధ్యమున, ధ్రువః=స్థిరుఁడను, ధీరః=ధైర్యవంతుఁడను, చేత్తా=అభిజ్ఞుఁడను, వసువిత్=ధనవంతుఁడను, భూయాసమ్=అగుదును గాక. (హే దక్షిణ పరిధే! త్వమ్=ఓ దక్షిణ పరిధీ! నీవు,) ధ్రువః, అసి. అహమ్, అపి, ధ్రువః, ఉగ్రః=ఉగ్రుఁడను. (జ్ఞాతుల ప్రతివాదిత్వ రాహిత్యముకొఱకు ఆజ్ఞాపించుట ఉగ్రత్వము.) చేత్తా, వసువిత్, భూయాసమ్. (హే ఉత్తర పరిధే! త్వమ్) ధ్రువః అసి=నీవు స్థిరమైనదాన వగుదువు. అహమపి, సజాతేషు, ధ్రువః, అభిభూః=ఆజ్ఞ నుల్లంఘించి ప్రతివాదము చేయువానిని తిరస్కరించువాఁడను, చేత్తా=అభిజ్ఞుఁడను, వసువిత్=ధనవంతుఁడను, భూయాసమ్=అగుదును గాక.

**తాత్పర్యము:** ఓ మధ్యమ పరిధీ! నీవు స్థిరమైనదాన వగుదువు. నేను కూడ జ్ఞాతులయందు స్థిరుఁడను, ధైర్యవంతుఁడను, అభిజ్ఞుఁడను, ధనవంతుఁడను అగుదును గాక. ఓ దక్షిణ పరిధీ! నీవు స్థిరమైనదానవు. నేను కూడ జ్ఞాతులయందు స్థిరుఁడను. ప్రతివాదిత్వ రాహిత్యముచే ఆజ్ఞాధారిని, అభిజ్ఞుఁడను, ధనవంతుఁడను అగుదును గాక. ఓ ఉత్తర పరిధీ! నీవు స్థిరమైనదాన వగుదువు. నేను కూడ జ్ఞాతులయందు స్థిరుఁడను, ఆజ్ఞ నుల్లంఘించి ప్రతివాదము చేయువారలను తిరస్కరించువాఁడను, అభిజ్ఞుఁడను, ధనవంతుఁడను అగుదును గాక.

2. **అర్థము:** (పరిధిమంత్రములను చెప్పిన పిమ్మట ఉపహోమ మంత్రములు పఠించఁబడుచున్నవి. ఇచ్చట 'సజాతాః' 'కుమారాః' అను పదముల భేదము నవలంబించి అవశిష్టానుషంగముచే మంత్రద్వయమునుగా చూడవలయును. హే హూయమానాజ్య!=ఓ వేల్చఁబడుచున్న ఆజ్యమా!, ఆమనమ్=సజాతులను కోరఁదలచుదానవు, అసి=అగుదువు. ఆమనస్య=సజాతులను కోరఁదలఁచు యజమానునికి, యే సజాతాః కుమారాః=ఏ జ్ఞాతి ప్రభృతులైన కుమారులు, సమనసః=సమానమైన మనస్సు కలవారు, అనఁగా అనుకూలురు, సన్తి=కలరో, హే దేవాః=ఓ దేవతలారా!, తాన్=ఆ సజాతులను, అహమ్=నేను, హృదా=చిత్తముచే, కామయే=కోరుచున్నాను. తే=వారు, మామ్=నన్ను, హృదా=హృదయముతో, కామయన్తామ్=ప్రేమింతురు గాక. తాన్=వారిని, మే=నాకు, ఆమనసః=సజాతులను ప్రేమింపఁదలఁచువారినిగ, కృధి=చేయుము. స్వాహా=ఈ ఆజ్యము చక్కగా హుత మగుఁగాక. హే హూయమానాజ్య!, ఆమనమ్ అసి=సజాతులను ప్రేమింపఁగోరుదానవు అగుదువు. ఆమనస్య=సజాతులను ప్రేమింపఁగోరు యజమానునికి, హే దేవాః=ఓ దేవతలారా!, యాః స్త్రియః=ఏ స్త్రీలు, ఆమనసః=అనుకూలురాంౘ్రో, తాః=వారిని, అహం హృదా కామయే=నేను మనస్సుతో కోరుచున్నాను. తాః=వారు, మామ్=నన్ను, హృదా=హృదయముతో, కామయన్తామ్=ప్రేమింతురు గాక. తాః=వారిని, మే=నాకు, ఆమనసః=సజాతులను ప్రేమించఁదలఁచువారినిగ, కృధి=చేయుము. స్వాహా=ఈ ఆజ్యము చక్కగా హుత మగుఁగాక.

**తాత్పర్యము:** వేల్చఁబడుచున్న ఓ ఆజ్యమా! నీవు సజాతులను ప్రేమింపఁగోరుదాన వగుదువు. అందుచే సజాతులను ప్రేమింపఁగోరు యజమానునికి ఏ జ్ఞాతిప్రభృతులు అనుకూలురుగా నుందురో, ఓ దేవతలారా! ఆ సజాతులను నేను హృదయపూర్వకముగ ప్రేమించుచున్నాను. వారు కూడ నన్నట్లే ప్రేమింతురు గాక. ఆ సజాతులను నాకు మదర్థమానసులను నన్ను ప్రేమింపఁదలఁచు వారినిగను చేయుఁడు. ఈ ఆజ్యము చక్కగా హుతమగు

గాక. ఓ ఆజ్యమా! నీవు అమనమవు. అమనుఁడైన యజమానునికి ఏ స్త్రీలు అనుకూలురాండ్రై యుందురోను వారిని నేను హృదయపూర్వకముగ ప్రేమింతును. వారు కూడ నన్నట్లే ప్రేమింతురు గాక. వారిని సజాతులను ప్రేమింపఁగోరు వారినిగ చేయుము. ఈ ఆజ్యము లెస్సగా హుత మగుఁగాక.

3. అర్థము: (ఇప్పుడు ఇష్టి విధింపఁబడుచున్నది.) గ్రామకామః=గ్రామమును కోరువాఁడు, వైశ్వదేవీమ్=విశ్వదేవతాక మైన, సాంగ్రహణీమ్=(పరస్పర మైకమత్యముచే లెస్సగా స్వీకరించుట సంగ్రహణము. అది కల ఇష్టి సాంగ్రహణి.) సాంగ్రహణీష్టిని, నిర్వపేత్=చేయవలయును. సజాతాః=జ్ఞాతులు, వైశ్వదేవాః వై=విశ్వేదేవతలకు సంబంధించినవారు. (యజమానుఁడు,) విశ్వాన్ ఏవ దేవాన్=సర్వ దేవతలను, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉపధావతి=సేవించును. తే ఏవ=వారే, అస్మై=ఇతనికొఱకు, సజాతాన్=జ్ఞాతి ప్రభృతులను, ప్రయచ్ఛన్తి=ఇత్తురు. (అతఁడు,) గ్రామీ భవతి ఏవ=గ్రామస్వామి తప్పక అగును.

తాత్పర్యము: గ్రామకాముఁడు సాంగ్రహణీష్టిని యజింపవలయును. జ్ఞాతిప్రభృతులు విశ్వదేవతలకు సంబంధించినవారు. యజమానుఁడు సర్వదేవతలను స్వోచిత భాగముచే సేవించును. వారే ఇతనికొఱకు సజాతుల నిచ్చును. అతఁడు గ్రామస్వామి తప్పక అగును.

4. అర్థము: సాంగ్రహణీ భవతి=ఇష్టి సాంగ్రహణి అగుచున్నది. మనోగ్రహణం వై=జ్ఞాతుల మనస్సులను స్వాధీనముగా గ్రహించుటయే, సంగ్రహణమ్=సంగ్రహణము. (యజమానః=యజమానుఁడు,) సజాతానామ్ ఏవ మనః=జ్ఞాతి ప్రభృతుల మనస్సునే, గృహ్ణాతి=గ్రహించును. (స్వాధీనము చేసికొనును.)

తాత్పర్యము: ఇష్టి సంగ్రహణ మగుచున్నది. జ్ఞాతుల మనస్సులను స్వాధీనముగా గ్రహించుటయే సంగ్రహణమని చెప్పఁబడుచున్నది. సాంగ్రహణీష్టిచే యజమానుఁడు సజాతుల మనస్సులను స్వాధీనము చేసికొనును.

5. అర్థము: (మొదట చెప్పఁబడిన మంత్రములు వినియోగింపఁబడుచున్నవి.) "ధ్రువః అసి=నీవు స్థిరమైనదాన వగుదువు. అహమ్=నేను, సజాతేషు=జ్ఞాతిప్రభృతులయందు, ధ్రువః=స్థిరుఁడను, భూయాసమ్=అగుదును గాక, ఇతి=అనుమంత్రముచే, పరిధీన్=పరిధులను, పరి దధాతి=చుట్టును ఉంచవలెను. ఏతామ్=దీనిని, ఆశిషమ్ ఏవ=ఆశీర్వాదముగానే, ఆశాస్తే=కోరుచున్నాఁడు. అథో=పిమ్మట, ఏతే పరిధయః=ఈ పరిధులు, పరిధీయన్తే=చుట్టును ఉంచఁబడుచున్నవి. ఏవమ్=అని ఇట్లుగా, విదుషః యస్య=తెలిసిన వాఁడెవఁడో, (తస్య=అతనియొక్క,) సజాతేషు=జ్ఞాత్యాదులయందు, ఏతత్ ఏవ సర్వమ్=మంత్రములచే ప్రార్థితమైన సర్వమును, అధి భవతి=అధికముగా కల్గును.

తాత్పర్యము: మూఁడు మంత్రములయందును 'భూయాసమ్' అని చెప్పఁబడుటచే ఆశాసనము ద్యోతిత మగుచున్నది. "నీవు స్థిరమవు. నేను జ్ఞాతులయందు స్థిరుఁడ నగుదును" అని పరిధులను చుట్టును ఉంచవలెను. యజమానుఁడు దీనిని ఆశీస్సుగా కోరుచున్నాడు. పిమ్మట ఈ విధముగా పరిధులు చుట్టును ఉంచఁబడుచున్నవి, అని ఎవఁ డెఱుంగునో అతనికి జ్ఞాతుల విషయమున మంత్రములచే ప్రార్థింపఁబడిన సర్వమును కలుగును.

6. అర్థము: (మంత్రాంతరములు వినియోగింపఁబడుచున్నవి.) "అమనమస్యామనస్య దేవాః" అని మూఁడు ఆహుతులను వేల్చవలెను. ఇచ్చట సజాతాః అనెడి చివరి మంత్రభాగమునందు సమనసః ఇత్యాద్యుక్త భాగము అనుషంజింపవలెను. అట్లే కుమారాః ఇత్యాది మంత్రభాగమునందు 'అమనమసి' ఇత్యాది మంత్ర పూర్వ భాగము అనుషంజింపవలయును. అట్లు చేసినచో మూఁడు మంత్రములచే మూఁడు ఆహుతులు కలుగును. యే సజాతాః=ఏ జ్ఞాతులు, మహాన్తః=గొప్పవారో, యే క్షుల్లకాః=ఎవరు తక్కువవారో (బాలురో), యాః స్త్రియః=ఎవరు స్త్రీలో, ఏతావన్తః వై=అపేక్షితులైన సజాతు లందఱు వీరే కదా! తాన్ ఏవ=వారినే, అవరున్ద్ధే=ఈ ఇష్టిచే పొందును. అనఁగా స్వాధీనము చేసికొనును. తే=వారు, ఏనమ్=ఇతనిని, అవరుద్ధాః=స్వాధీనులై, ఉప తిష్ఠన్తి=సేవింతురు.

**తాత్పర్యము:** "ఆమనమస్యామనస్య దేవాః" అని మూడు ఆహుతులను వేల్చవలెను. అపేక్షితులైన జ్ఞాతులు ఎవరు ప్రౌఢులో, ఎవరు బాలురో, ఎవరు పత్నీ భగినీ మాత్రాది స్త్రీలో, వారినే యజమానుడు స్వాధీనులుగా చేసికొనును. వారితనిని స్వాధీనులై సేవింతురు.

నవమానువాకము సమాప్తము.

---

## అథ ప్రథమకాణ్డే తృతీయప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]యన్నవమైత్తన్నవనీత మభవ ద్యదసర్ప త్తత్సర్పి రభవ ద్యదద్ధ్రియత తద్ఘృత మభవ [2]దశ్వినోః ప్రాణోఽసి తస్య తే దత్తాం యయోః ప్రాణోఽసి స్వాహేన్ద్రస్య ప్రాణోఽసి తస్య తే దదాతు యస్య ప్రాణోఽసి స్వాహా మిత్రావరుణయోః ప్రాణోఽసి తస్య తే దత్తాం యయోః ప్రాణోఽసి స్వాహా విశ్వేషాం దేవానాం ప్రాణోఽసి (౧)తస్య తే దదతు యేషాం ప్రాణోఽసి స్వాహా ఘృతస్య [3]ధారా మమృతస్య పన్థా మిన్ద్రేణ దత్తాం ప్రయతాం మరుద్భిః। తత్త్వా విష్ణుః పర్యపశ్య త్తత్త్వేడా గవ్యైరయత్। [4]పావమానేన త్వా స్తోమేన గాయత్రస్య వర్తన్యోపాగ్ంశో ర్వీర్యేణ దేవస్త్వా సవితోత్సృజతు జీవాతవే జీవనస్యాయై బృహద్రథన్తరయో స్త్వా స్తోమేన త్రిష్టుభో వర్తన్యా శుక్రస్య వీర్యేణ దేవ స్త్వా సవితోత్ (౨)సృజతు జీవాతవే జీవనస్యాయా అగ్నే స్త్వా మాత్రయా జగత్యై వర్తన్యాఽఽగ్రయణస్య వీర్యేణ దేవస్త్వా సవితోత్సృజతు జీవాతవే జీవనస్యాయా [5]ఇమ మగ్న ఆయుషే వర్చసే కృధి ప్రియగ్ం రేతో వరుణ సోమరాజన్। మాతేవాస్మా అదితే శర్మ యచ్ఛ విశ్వే దేవా జరదష్టి ర్యథాఽసత్। [6]అగ్ని రాయుష్మా న్త్స వనస్పతిభి రాయుష్మా న్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్తం కరోమి సోమ ఆయుష్మాన్త్స ఓషధీభి ర్యజ్ఞ ఆయుష్మాన్త్స దక్షిణాభి ర్బ్రహ్మాయుష్మ త్తద్బ్రాహ్మణై రాయుష్మద్దేవా ఆయుష్మన్త స్తే ఽమృతేన పితర ఆయుష్మన్త స్తే స్వధయాఽఽయుష్మన్త స్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్తం కరోమి ॥౩॥

(విశ్వేషాం దేవానాం ప్రాణో౽సి త్రిష్టుభో వర్తన్యా శుక్రస్య వీర్యేణ దేవస్త్వా సవితోత్సేము

ఆయుష్మా న్పఞ్చవిగ్ంశతిశ్చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే దశమో౽నువాకః॥

## వేదార్థ దీపిక

గ్రామకాముని కిష్టి సాంగ్రహిణి చెప్పఁ
బడియె నవమంబయిన యనువాకమందు॥

అవతారిక: ఇప్పుడు వ్యవహితమైన పదొకండవ అనువాకముచే ఆయుష్కా-మేష్టిని విధింపనున్నందున ఆ అయుష్కా-మేష్టి మంత్రములు ఈ దశమానువాకమున పఠింపఁబడుచున్నవి.

1\. అర్థము: యత్=ఏ కారణమువలన, (పెరుగునుండి పైకి తీయఁబడుచున్నదై) నవమ్=నూతనమైన రూపము, ఐత్=అయ్యెనో, తత్=ఆకారణమువలన, నవనీతమ్ అభవత్=నవమును, నీతమును అయిన సారభూతమైన ముద్దకు నవనీత మను నామ మయ్యెను. యత్=ఏ కారణమువలన, (అగ్ని సంపర్కము కలుగఁగా ఆ ముద్ద విలీయమానమై) అసర్పత్=ప్రసరించెనో, తత్=అందుచే, సర్పిః=సర్పి అను నామము, అభవత్=అయ్యెను. యత్=ఏ కారణమువలన, (ప్రసరించిన దానిని శీతల పాత్రమునం దుంచుటచే) అధ్రియత=ఘనీభూత మయ్యెనో, తత్=ఆ కారణముచే, ఘృతమ్=ఘృత మను పేరు అయ్యెను. క్షరణ దీప్యర్థకమయిన 'ఘృ' ధాతువునుండి ఈ రూపము రాదు. కాని ఘృత మను చోట ధకారమునకు 'ఘ' కార మాదేశ మైనది.

తాత్పర్యము: ఏ కారణమువలన పెరుగునుండి పైకి తీయఁబడిన దగుచు నూతనమైన రూప మయ్యెనో, అందుచే అది నవనీత మయ్యెను. పెరుగునుండి తీయఁబడిన సారభూతమైన ముద్దకు నవనీత నామము కలిగెను. ఏ కారణమువలన అగ్నిపై నుంచఁగా ఆ ముద్ద ప్రసరించెనో అందుచే దానికి సర్పి అను నామము కలిగెను. ఏ కారణమువలన ప్రసరించిన ముద్దను శీతల పాత్రమునం దుంచుటచే అది ఘనీభూత మయ్యెనో అందుచే దానికి ఘృత మను పేరు వచ్చెను. (ఈ మంత్రమును పఠించుచు ఆజ్యమును చూడవలయును.)

2\. అర్థము: (ఉపహోమకాలమందు "అశ్వినోః ప్రాణో౽సి" అను వీనిచే ఒక్కొక్క మంత్రముతో నాలుగు ఉపహోమము లను చేయవలయును అని కల్పము. హే యజమాన! ఓ యజమానుఁడా! త్వమ్=నీవు,) అశ్వినోః=అశ్వినీ దేవతలకు, ప్రాణః అసి=ప్రాణమువలె ప్రియుఁడ వగుదువు. (తత్=అందుచే) యయోః=ఎవరికి, ప్రాణః అసి=ప్రాణమ వగుదువో, (తౌ=ఆ అశ్వినులు,) తస్య తే=ప్రియుఁడవైన ఆ నీకు, ప్రాణమ్=ఆయుర్హేతువైన ప్రాణమును, దత్తామ్=ఇత్తురు గాక. (తయోః=ఆ అశ్వినులకు,) స్వాహా=ఈ ఆజ్యము హుత మగుఁగాక. ఇన్ద్రస్య=ఇంద్రునికి, ప్రాణః అసి=ప్రాణమువలె ప్రియుఁడవు అగుదువు. యస్య=ఏ ఇంద్రునికి, ప్రాణః అసి=ప్రాణమవు అగుదువో, (ఆ యింద్రుఁడు,) తస్య తే=ప్రియుఁడవైన నీకు (ప్రాణమును,) దదాతు=ఇచ్చును గాక. స్వాహా=ఆ యింద్రునికి ఈ ఆజ్యము హుత మగుఁగాక. మిత్రావరుణయోః=మిత్రావరుణులకు, ప్రాణః అసి=ప్రాణమవు అగుదువు. యయోః ప్రాణః అసి=ఏ మిత్రావరుణులకు ప్రాణమ వగుదువో, (తౌ=వారు) తస్య తే=ప్రియుఁడవైన నీకు, దత్తామ్=ప్రాణము నిత్తురు గాక. స్వాహా=ఆ మిత్రావరుణ దేవతల కీ ఆజ్యము హుత మగును గాక. విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవతలకు, ప్రాణః అసి. యేషాం ప్రాణః అసి=ఏ విశ్వేదేవతలకు ప్రాణమ వగుదువో, (తే=వారు,) తస్య తే=ప్రియుఁడవైన ఆ నీకు, (ప్రాణమ్=ప్రాణమును,) దదతు=ఇత్తురు గాక. స్వాహా=ఆ విశ్వేదేవతల కీ ఆజ్యము హుత మగుఁగాక.

**తాత్పర్యము:** ఓ యజమానుఁడా! నీవు అశ్వినీ దేవతలకు ప్రాణమువలె ప్రియుఁడవు అగుదువు. అందుచే ఏ అశ్వినీ దేవతలకు ప్రాణమ వగుదువో, వారు ప్రియుఁడవైన నీకు ఆయు ర్హేతు వైన ప్రాణమును ఇత్తురు గాక! ప్రాణ మనునిది సామర్థ్యము వలన పొందఁబడును. అశ్వినీ దేవతల కీ ఆజ్యము హుత మగుఁగాక. నీవు ఇంద్రునకు ప్రాణమువలె ప్రియుఁడవు అగుదువు. అందుచే నెవరికి ప్రాణమ వగుదువో, ఆ యింద్రుఁడు ప్రియుఁడవైన నీకు ప్రాణము నిచ్చుఁ గాక! ఆ యింద్రుని కీ ఆజ్యము హుత మగుఁ గాక! నీవు మిత్రావరుణులకు ప్రాణమ వగుదువు. ఏ మిత్రావరుణులకు ప్రాణమ వగుదువో వారు ప్రియుఁడవైన నీకు ప్రాణము నిత్తురు గాక. ఆ మిత్రావరుణుల కీ ఆజ్యము హుత మగుఁ గాక! విశ్వే దేవతలకు నీవు ప్రాణమ వగుదువు. ఏ విశ్వేదేవతలకు నీవు ప్రాణమ వగుదువో, వారు ప్రియుఁడవైన నీకు ప్రాణము నిత్తురు గాక! ఆ విశ్వేదేవతల కీ ఆజ్యము హుత మగుఁ గాక!

3. **అర్థము:** (చంద్రపాత్రమందు గల ఆజ్యమును ఆహవనీయమునకు అగ్రభాగమునకు కొనివచ్చి వేదియొక్క దక్షిణ శ్రోణియం దధ్వర్యుఁ డాసాదించవలెను. దానిని యజమానుఁడు "ఘృతస్య ధారామ్" అను మంత్రముతో చూడవలెను.) అమృతస్య పన్థామ్=కర్మఫలమునకు సాధన మగుటచే మార్గ మైనట్టియు, ఇన్ద్రేణ=ఇంద్రునిచే, దత్తామ్=వృష్టి తృణోత్పత్త్యాది పరంపరచే సంపాదింపఁబడినదియు, మరుద్భిః=వైశ్యాధిపులచే, ప్రయతామ్=క్రయణ భాండములందు ప్రయత్నముచే నుంచఁబడినదియునగు (అమ్ముటకొఱకు భాండములం దుంచఁబడినదని పాఠాంతరము) ఘృతస్య ధారామ్=నేతిధారను, అవేక్షేత=చూడవలయును. హే ఘృత=ఓ ఘృతమా!, తత్ త్వా=అట్టి నిన్ను, విష్ణుః=విష్ణు సదృశుఁడైన యజమానుఁడు, పర్యపశ్యత్=అంతటను చూచుచున్నాఁడు. ఇడా=పశువులం దభిమానము గల దేవత, తత్ త్వా=అట్టి నిన్ను, గవి=గోవునందు, ఐరయత్=ప్రేరించుచున్నది. (గోవులయందు స్థాపించుచున్నది.)

**తాత్పర్యము:** కర్మఫలమునకు సాధన మగుటచే మార్గ మైనట్టియు, ఇంద్రునిచే వృష్టితృణోత్పత్త్యాది పరంపరచే సంపాదితమైనట్టియు, వైశ్యాధిపులైన మరుత్తులచే క్రయణ భాండములందు ప్రయత్నముచే నుంచఁబడినదియునగు నేతి ధారను యజమానుఁడు చూడవలయును. ఓ ఆజ్యమా! అట్టి నిన్ను విష్ణుసదృశుఁడైన యజమానుఁడు చూచుచున్నాఁడు. పశ్వభిమానిదేవతయైన ఇడ అట్టి నిన్ను గోవునందు ప్రేరించుచున్నది. అనఁగా గోవులయందు స్థాపించుచున్నది.

4. **అర్థము:** (అంత బ్రహ్మ ఈ యజమానునియొక్క కుడిచేతిని పట్టుకొనవలెను. ఇతరులైన ఋత్విక్కులు బ్రహ్మయొక్క హస్తమును స్పృశించి యజమానుని చుట్టు చేరి "పావమానేన త్వా స్తోమేన" అను మంత్రమును చెప్పుదురు.) హే యజమాన!=ఓ యజమానుఁడా! పావమానేన స్తోమేన=బహిష్పవమానాదులకు సంబంధించిన త్రివృదాది స్తోమ సాధ్యమైన స్తోత్రముచేతను, గాయత్ర్యా వర్తన్యా=గాయత్ర ఛ్చందమునకు సోమాహరణ రూపముగా యజ్ఞాంగ సంపాదనమునకు సాధనమైన ఏ మార్గము కలదో ఆ మార్గముచేతను, ఉపాంశోః వీర్యేణ=ఉపాంశు గ్రహ హోమ సాధ్యమైన సామర్థ్యముచేతను, జీవనస్యాయై=చిరకాలము జీవించు కోరికకొఱకు, జీవాతవే=జీవన హేతువైన ఔషధాది సంపాదనముకొఱకు, దేవః సవితా=సవితృదేవుఁడు, ఉత్సృజతు=దీర్ఘ రోగమునుండి విడిపించుఁ గాక. బృహద్రథన్తరయోః=బృహత్ రథంతరములకు సంబంధించిన, స్తోమేన=సప్తదశాది స్తోమముచేతను, త్రిష్టుభః వర్తన్యా=త్రిష్టుప్ ఛందస్సుయొక్క మార్గముచేతను, శుక్రస్య వీర్యేణ=శుక్రగ్రహముయొక్క సామర్థ్యముచేతను, సవితా దేవః, త్వా, ఉత్సృజతు. అగ్నేః మాత్రయా=ఏ గీతిచే అగ్ని స్తుతింపఁ బడునో ఆ గీతిచే, యజ్ఞాయజ్ఞీయ సామముచేతను, జగత్యై వర్తన్యా=జగతీ ఛ్చందస్సుయొక్క మార్గము చేతను, ఆగ్రయణస్య వీర్యేణ=ఆగ్రయణగ్రహముయొక్క సామర్థ్యముచేతను, జీవాతవే, జీవనస్యాయై, దేవః సవితా, ఉత్సృజతు.

**తాత్పర్యము:** ఓ యజమానుఁడా! సవితృదేవుఁడు నిన్ను బహిష్పవమానాదులకు సంబంధించిన త్రివృదాది స్తోమ సాధ్యమైన స్తోత్రముచేతను, గాయత్ర ఛ్చందముయొక్క సోమాహరణ రూపముగా యజ్ఞాంగ సంపాదన సాధనమైన మార్గముచేతను, ఉపాంశుగ్రహ హోమ సాధ్యమైన సామర్థ్యముచేతను, చిరకాలము జీవించుకోరిక

కొఱకు జీవన హేతువైన ఔషధాది సంపాదనముకొఱకు దీర్ఘరోగమునుండి విడిపించుఁ గాక. అట్లే బృహ ద్రథంతరములకు సంబంధించిన సప్తదశాది స్తోమచేతను త్రిష్టుప్ఛందో మార్గముచేతను, శుక్రగ్రహము యొక్క సామర్థ్యముచేతను చిరజీవేచ్ఛకొఱకు జీవనహేతువైన ఔషధాది సంపాదనముకొఱకు, నిన్ను సవితృ దేవుఁడు దీర్ఘ రోగమునుండి విడిపించుఁ గాక. అగ్ని ఏ గీతముచే గానము చేయఁబడునో ఆ గీతిచేతను, జగతీ చ్ఛందమునకు సంబంధించిన మార్గముచేతను ఆగ్రయణ గ్రహముయొక్క సామర్థ్యముచేతను చిరజీవితేచ్ఛార్థము జీవనహేతువైన ఔషధాది సంపాదనముకొఱకు సవితృ దేవుఁడు నిన్ను దీర్ఘ రోగమునుండి విడిపించుఁ గాక. (పిమ్మట యజమానుఁడు హిరణ్యకుండలమునుండి(తో) ఘృతమును త్రాగును. త్రాగు చున్న యజమానుని అధ్వర్యుఁడు "ఇమ మగ్న ఆయుషే కృధి" అను మంత్రముచే అభిమంత్రించును.)

5\. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, ఇమమ్=ఈ యజమానుని, ఆయుషే=దీర్ఘాయువు కొఱకును, వర్చసే=(తేజస్సు) బలముకొఱకును, కృధి=సమర్థు నొనరింపుము. హే వరుణ!=ఓ వరుణుఁడా!, హే సోమరాజన్=రాజవైన ఓ సోముఁడా! (అస్య=ఈ యజమానునికి,) ప్రియం రేతః=పుత్రోత్పాదకమైన రేతస్సును, (సంపాదయ= సంపాదింపుము.) హే అదితే=ఓ భూమీ! అస్మై=ఈ యజమానునికొఱకు, మాతా ఇవ=తల్లి వలె, శర్మ= సుఖమును, యచ్ఛ=ఇమ్ము. హే విశ్వే దేవాః=ఓ విశ్వేదేవతలారా! అయమ్=ఈ యజమానుఁడు, యథా=ఏ విధముగా, జరదష్టిః=ముసలితనముయొక్క వ్యాప్తి కలవాఁడు, అసత్=అగునో, (తథా కుర్వన్తు= అట్లు చేయుఁడు)

తాత్పర్యము: ఓ అగ్నీ! ఈ యజమానుని దీర్ఘాయువుకొఱకును బలముకొఱకును సమర్థుని చేయుము. ఓ వరుణుఁడా! రాజువైన సోముఁడా! ఈ యజమానునకు పుత్రోత్పాదక మగుటచే ప్రియమైన రేతస్సును కలిగింపుము. ఓ పృథివీ! తల్లివలె యజమానునికి సుఖము నిమ్ము. ఓ విశ్వేదేవతలారా! ఏ విధముగా నీ యజమానుఁడు వార్ధక్యముయొక్క వ్యాప్తి కలవాఁడగునో (అనఁగా బాల్య యౌవనములందు మరణరహితుఁడై ఆయుః పరిపూర్తి పర్యంత మెట్లు ముదిమిని పొందునో,) అట్లు చేయుదురుగాక.

6\. అర్థము: ("అగ్ని రాయుష్మాన్" అనెడి అనువాక శేషముతో అధ్వర్యుఁడు యజమాన దక్షిణ హస్తమును గ్రహించ వలెను. కల్పము). అగ్నిః=అగ్ని, ఆయుష్మాన్=ఆయుష్మంతుఁడు (భవతి=అగును). సః=ఆ అగ్ని, వనస్పతిభిః=కాష్ఠములచే, ఆయుష్మాన్=ఆయుష్మంతుఁడు. (కట్టెలుంచఁబడుచుండ జ్వాలాపరంపరచే వృద్ధి నొందును కాని, ఉపశమింపఁడు.) తేన అగ్నేః ఆయుషా=అభివర్ధమాన మగుచున్న అగ్నియొక్క ఆ ఆయుస్సుచే, త్వా=నిన్ను, ఆయుష్మన్తమ్=దీర్ఘాయువు కలవానిని, కరోమి=చేయుదును. సోమః=సోమ రసము, ఆయుష్మాన్=ఆయుష్మంతము అగును. సః=ఆ సోమరసము, ఓషధీభిః=సోమాంశువులగు ఓషధులచే, (ఓషధులు నలఁగఁగొట్టఁబడుచుండఁగా వృద్ధినొందును. అభివర్ధమానమగుచున్న సోమరసముయొక్క ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానిని చేయుదును.) యజ్ఞః=యజ్ఞము, ఆయుష్మాన్. సః=ఆ యజ్ఞము, దక్షిణాభిః=దక్షిణలచే (ఋత్విక్కులు వశీకృతు లగుచుండఁగా) వర్ధతే=వర్ధిల్లును. (అభివర్ధమాన మగుచున్న యజ్ఞముయొక్క ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానిని చేయుదును.) బ్రహ్మ=వేదము, ఆయుష్మత్=ఆయుస్సు కలదగును. తత్=ఆ వేదము, బ్రాహ్మణైః=బ్రాహ్మణులచే, ఆయుష్మత్= (బ్రాహ్మణు లధ్యాపకు లగుచుండ నవిచ్ఛిన్నముగా) ఆయువు కలదై (వర్ధతే=వర్ధిల్లును.) (అభివర్ధమాన మగుచున్న ఆ వేదముయొక్క ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానిని చేయుదును) దేవాః=దేవతలు, ఆయుష్మన్తః=ఆయుష్మంతు లగుదురు. తే=ఆ దేవతలు, అమృతేన=హవిస్సు రూపమైన అమృతముచే, జీవన్తి=జీవించుచున్నారు. (ఆ దేవతల ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానిని చేయుదును.) పితరః= పితృ దేవతలు, ఆయుష్మన్తః=ఆయుష్మంతులు. తే=వారు, స్వధయా ఆయుష్మన్తః=స్వధాకార రూపమైన పిండాదికముచే ఆయువు కలవారై, (జీవన్తి=జీవించు చున్నారు.) తేన ఆయుషా=ఆ పితృదేవతల ఆయు వుచే, త్వా=నిన్ను, ఆయుష్మన్తమ్=ఆయువు కలవానినిగా, కరోమి=చేయుదును.

**తాత్పర్యము:** అగ్ని ఆయుష్మంతుఁ డగును. ఆ అగ్ని వనస్పతులచే ఆయుష్మంతుఁడు. కాష్ఠము లగ్నియం దుంచఁబడుచుండ నతఁడు జ్వాలా పరంపరచే వర్ధిల్లును. కాని యుపశమింపఁడు. అభివర్ధమాన మగుచున్న ఆ అగ్నియొక్క ఆయువుచే నిన్నాయుష్మంతు నొనరింతును. సోమరస మాయుష్మంతము. సోమరస మోషధులచే (ఓషధులు నలగఁగొట్టఁబడుచుండఁగా) వృద్ధినొందును. అభివర్ధమాన మగుచున్న సోమరసము యొక్క ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానిగా చేయుదును. యజ్ఞ మాయుష్మంతము. ఆ యజ్ఞము దక్షిణచే ఋత్విక్కులు వశీకృతు లగుచుండ వర్ధిల్లును. ఆ యజ్ఞముయొక్క ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానినిగా చేయుదును. వేద మాయుష్మంతము. ఆ వేదము బ్రాహ్మణు లధ్యాపకు లగుచుండ నవిచ్ఛిన్నముగా వర్ధిల్లును. ఆ వేదముయొక్క ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవానినిగా చేయుదును. దేవత లాయుష్మంతులు. వారు హవీరూపమైన అమృతముచే జీవించుచున్నారు. ఆ దేవతల ఆయుస్సుచే నిన్ను దీర్ఘాయువు కలవాని నొనరింతును. పితృ దేవత లాయుష్మంతులు. వారు స్వధాకార రూపమైన పిండాదులచే జీవించుచున్నారు. వారి ఆ ఆయువుచే నిన్ను దీర్ఘాయువు కలవాని నొనరింతును.

దశమానువాకము సమాప్తము.

---

## అథ ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]అగ్నిం వా ఏతస్య శరీరం గచ్ఛతి సోమగ్ం రసో వరుణ ఏనం వరుణపాశేన గృహ్ణాతి సరస్వతీం వాగగ్నావిష్ణూ ఆత్మా యస్య జ్యోగామయతి [2]యో జ్యోగామయావీ స్యాద్యో వా కామయేత సర్వ మాయు రియామితి తస్మా ఏతా మిష్టిం నిర్వపే దాగ్నేయ మష్టాకపాలగ్ం సౌమ్యం చరుం వారుణం దశకపాలగ్ం సారస్వతం చరు మాగ్నావైష్ణవ మేకాదశకపాల మగ్నే రేవాస్య శరీరం నిష్క్రీణాతి సోమాద్రసమ్ (౧)వారుణేనైవైనం వరుణపాశా న్ముఞ్చతి సారస్వతేన వాచం దధాత్యగ్ని స్సర్వా దేవతా విష్ణు ర్యజ్ఞో దేవతాభి శ్చైవైనం యజ్ఞేన చ భిషజ్యత్యుత యదీతాసు ర్భవతి జీవత్యేవ [3]యన్నవమై త్తన్నవనీత మభవ దిత్యాజ్య మవేక్షతే రూప మేవాస్యై తన్మహిమానం వ్యాచష్టే ఽ[4]శ్వినోః ప్రాణోఽసీత్యాహాశ్వినౌ వై దేవానామ్ (౨)భిషజౌ తాభ్యా మేవాస్మై భేషజం కరోతీన్ద్రస్య ప్రాణోఽసీత్యాహేన్ద్రియ మేవాస్మి న్నేతేన దధాతి మిత్రావరుణయోః ప్రాణోఽసీత్యాహ ప్రాణాపానా వేవాస్మి న్నేతేన దధాతి విశ్వేషాం దేవానాం ప్రాణోఽసీత్యాహ వీర్య మేవాస్మి న్నేతేన దధాతి [5]ఘృతస్య ధారా మమృతస్య పన్థా మిత్యాహ యథాయజు రేవైతత్పావ మానేన త్వా స్తోమేనేతి (౩)ఆహ ప్రాణ మేవాస్మి న్నేతేన దధాతి బృహద్రథన్తరయో స్త్వా స్తోమేనేత్యాహౌజ ఏవాస్మి న్నేతేన దధాత్యగ్నే స్త్వా మాత్రయేత్యాహాత్మాన మేవాస్మి న్నేతేన దధాత్యృత్విజః పర్యాహు ర్యావన్త ఏవర్త్విజస్త ఏనం భిషజ్యన్తి [6]బ్రహ్మణో హస్త మన్వా

రథ్య పర్యాహ రేతధైవ యజమాన ఆయు ర్దధతి యదేవ తస్య తద్ధిరణ్యాత్ (౪)ఘృతం

నిష్పిబత్యాయు ర్వై ఘృత మమృతగ్ం హిరణ్య మమృతా దేవాఽఽయు ర్నిష్పిబతి [10]శత

మానం భవతి శతాయుః పురుష శ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే ప్రతి తిష్ఠత్యథో ఖలు

యావతీ స్సమా ఏష్యన్మన్యేత తావన్మానగ్ం స్యా త్సమృద్ధ్యా [11]ఇమ మగ్న ఆయుషే

వర్చసే కృధీత్యాహాయు రేవాస్మి న్వర్చో దధాతి విశ్వే దేవా జరదష్టి ర్యథాఽస దిత్యాహ

జరదష్టి మేవైనం కరోత్యగ్ని రాయుష్మా నితి హస్తం గృహ్ణాత్యేతే వై దేవా ఆయుష్మన్తస్త

ఏవాస్మి న్నాయు ర్దధతి సర్వ మాయు రేతి ॥ ౪౫ ॥

రసం దేవానాగ్ం స్తోమేనేతి హిరణ్యా దసదితి ద్వావిగ్ంశతి శ్చ ॥ ౫ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠక ఏకాదశోఽనువాకః

## వేదార్థదీపిక

వదవ అనువాకమందు చెప్పంగఁబడె వి
ధాస్యమానేష్టి మంత్రమ్ము తగిన రీతి.

**అవతారిక:** ఇంక నేకాదశానువాకమున నా యిష్టి విధించుటకు ప్రస్తావము చేయఁబడుచున్నది.

1. **అర్థము:** యస్య జ్యోగామయతి=ఎవనిని దీర్ఘవ్యాధి పీడించునో, ఏతస్య=ఇతనియొక్క, శరీరమ్=దేహము, అగ్నిమ్=అగ్నిని, గచ్ఛతి=ప్రవేశించును, రసః=బలము, సోమం గచ్ఛతి=సోముని ప్రవేశించును. ఏనమ్=ఇతనిని, వరుణః=వరుఁడు, వరుణ పాశేన=వరుణ పాశముచే, గృహ్ణాతి=గ్రహించును. వాక్=ఇతని వాక్కు(భాష), సరస్వతీమ్=సరస్వతిని, గచ్ఛతి=పొందును. ఆత్మా=జీవాత్మ, అగ్నా విష్ణూ=అగ్ని విష్ణు దేవతలను, గచ్ఛతి=పొందును.

**తాత్పర్యము:** ఎవనిని దీర్ఘవ్యాధి పీడించునో ఇతని శరీర మగ్నిని ప్రవేశించును. అగ్ని మాంసమును భక్షించుటచే నితఁడు కృశించును. బలము సోముని ప్రవేశించును. సోముఁడు బలమును స్వీకరించుటచే నితనికి బలక్షయ మగును. వరుణుఁ డితనిని వరుణపాశముచే గ్రహించును. అందుచే ఉదరాది వ్యాధి కలుగును. ఇతనికి సంబంధించిన భాష సరస్వతిని ప్రవేశించుటచే నితఁడు భాషించుట కశక్తుఁ డగును. ఇతని జీవాత్మ అగ్నా విష్ణు దేవతలను పొందును. అందుచే నితఁడు మరణించుటకు సిద్ధుఁ డగును.

2\. అర్థము: యః=ఎవఁడు, జ్యోగామయావీ=దీర్ఘ రోగము కలవాఁడు, స్యాత్=అగునో, వా=లేక, యః=ఎవఁడు, సర్వమ్ ఆయుః=పరిపూర్ణమైన ఆయువును, ఇయామ్ ఇతి=పొందవలెనని, కామయేత=కోరునో, తస్మై=అతని కొఱకు, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలమ్=అష్టాకపాల పురోడాశమును, సౌమ్యమ్=సోమ దేవతాకమైన, చరుమ్=చరువును, వారుణమ్=వరుణ దేవతాకమైన, దశకపాలమ్=దశకపాల పురోడాశమును, సారస్వతం చరుమ్=సరస్వతీ దేవతాకమైన చరువును, ఆగ్నా వైష్ణవమ్=అగ్ని విష్ణు దేవతాకమైన, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల పురోడాశమును, ఏతామ్ ఇష్టిమ్=ఈ యిష్టిని, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. అగ్నేః ఏవ=అగ్నినుండియే, అస్య శరీరమ్=ఇతని శరీరమును, నిష్క్రీణాతి=తిరిగి కొనును. వారుణేన ఏవ=వరుణ దేవతాకమైన పురోడాశముచేతనే, ఏనమ్=ఇతనిని, వరుణ పాశాత్=వరుణ పాశము నుండి, (ఉదరాది వ్యధనుండి) ముఞ్చతి=విడిపించును. సారస్వతేన=సరస్వతీ దేవతాకమైన చరువుచే, వాచమ్=భాషను, దధాతి=నిల్పును, అగ్నిః=అగ్ని, సర్వాః దేవతాః=ఎల్ల దేవతలును, విష్ణుః=విష్ణువు, యజ్ఞః=యజ్ఞము, ఏనమ్=ఇతనిని (యజమానుని) దేవతాభిః చ=దేవతలచేతను, యజ్ఞేన చ=యజ్ఞము చేతను, భిషజ్యతి=చికిత్స చేయును, (రోగము కుదుర్చును.) ఉత=ఒకవేళ, యది ఇతాసుః భవతి=(ఇతఁడు) గతప్రాణుఁడైనను, జీవతి ఏవ=తప్పక జీవించును.

తాత్పర్యము: ఎవఁడు దీర్ఘవ్యాధి కలవాఁ డగునో లేక సంపూర్ణమైన ఆయువును పొందవలెనని కోరునో, అతనికొఱకీ యిష్టిని నిర్వాపము చేయవలెను. అగ్ని దేవతాకమైన అష్టాకపాల పురోడాశమును, సోమ దేవతాకమైన చరువును, వరుణ దేవతాకమైన దశకపాల పురోడాశమును, సరస్వతీ దేవతాకమైన చరువును, అగ్ని విష్ణు దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. అప్పు డితఁడు అగ్నినుండియే శరీరమును, సోమునినుండియే బలమును తిరిగి కొనును. వరుణ దేవతాకమైన పురోడాశముచే వరుణ పాశము నుండి (ఉదరాది వ్యధనుండి) విడిపించును. సరస్వతీ దేవతాకమైన చరువుచే భాషను (వాక్కును) నిల్పును. అగ్ని సర్వదేవతా రూపుఁడు. విష్ణువు యజ్ఞరూపుఁడు. దేవతలచేతనే, యజ్ఞముచేతనే యితనిని చికిత్సించును. ఒకవేళ గత ప్రాణుఁడైనను ఇతఁడు తప్పక జీవించును. దీర్ఘవ్యాధి పీడితునికి రోగపరిహారార్థమును, రోగము లేనివాని కపమృత్యు పరిహారార్థమును పంచహవిష్కమైన యిష్టి చెప్పఁబడినది.

3\. అర్థము: యత్=ఏ కారణమువలన, నవమ్=నూతనమైన రూపమును, ఐత్=పొందెనో, తత్=ఆ కారణమువలన, నవనీతమ్ అభవత్=నవనీత మను నామ మయ్యెను. (10వ అనువాకము) ఇతి=అని, ఆజ్యమ్=నేతిని, అనేక్షతే=చూడవలెను. అస్య=దీనియొక్క, ఏతత్ రూపమ్ ఏవ=ఈ మంత్రస్వరూపమే, మహిమానమ్=(ఘృతము యొక్క) మహిమను, వ్యాచష్టే=చెప్పుచున్నది.

తాత్పర్యము: మంత్రోక్తములైన నవనీత సర్పి ర్ఘృత నిర్వచనములచే ఆజ్యముయొక్క విద్యమానమైన రూపమును మహిమను చెప్పుటకై రెండు మంత్రములు చెప్పఁబడుచున్నవి. లేక మంత్రముయొక్క యీ స్వరూపమే ఘృతముయొక్క మహిమను చెప్పుచున్నది. మంత్రాక్షరములచేతనే అర్థము స్పష్టముగా గమ్యమాన మగుచుండుటచే వేఱుగా చెప్పవలసిన దేదియు లేదని భావము.

4\. అర్థము: (ఉపహోమ మంత్రములను చెప్పుచున్నది.)
అశ్వినోః=అశ్వినీ దేవతలకు, ప్రాణః అసి=ప్రాణమువలె ప్రియుఁడ వగుదువు, ఇతి ఆహ=అని చెప్పెను. అశ్వినౌ వై=అశ్వినీ దేవతలే, దేవానామ్=దేవతలయొక్క, భిషజౌ=వైద్యులు, తాభ్యామ్ ఏవ=వారిచేతనే, అస్మై=ఇతనికి, భేషజమ్=చికిత్సను, (అధ్వర్యుడు) కరోతి=చేయును, ఇన్ద్రస్య=ఇంద్రునికి, ప్రాణః అసి ఇతి ఆహ=ఇంద్రునికి ప్రాణమువలె ప్రియుఁడ వగుదువని చెప్పెను. ఏతేన=దీనిచే, అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియమ్ ఏవ=వీర్యశక్తిని, దధాతి=ఉంచును. మిత్రావరుణయోః ప్రాణః అసి=మిత్రావరుణులకు ప్రాణమువలె ప్రియుఁడ వగుదువు, ఇతి ఆహ=అని చెప్పెను. ఏతేన=దీనిచే, అస్మిన్=ఈ యజమానునియందు ప్రాణాపానౌ=ప్రాణాపానములనే, దధాతి ఏవ=తప్పక ఉంచును. విశ్వేషాం దేవానాం ప్రాణః అసి=విశ్వే దేవతలకు ప్రాణమువలె ప్రియుఁడ వగుదువు, ఇతి ఆహ=అని చెప్పెను, ఏతేన=దీనిచే, అస్మిన్=ఇతనియందు, వీర్యమ్=వీర్యశక్తిని, దధాతి ఏవ=తప్పక ఉంచును.

5. అర్థము: (యజమానుని ఆజ్యావేక్షణ మంత్రమునందు స్పష్టార్థత్వమును చూపుచున్నది.)
అమృతస్య పన్థామ్=కర్మఫల సాధన మగుటచే మార్గభూతమైన, ఘృతస్య ధారామ్=నేతియొక్క ధారను, (చూడవలయును.) ఇతి ఆహ=అని చెప్పెను. యథాయజుః ఏవ=యజుర్మంత్రముచే స్వాభావికముగా చెప్పఁబడిన అర్థమే గ్రాహ్యము.

6. అర్థము: (ఋత్విక్కులచే పఠింపఁబడుచున్న మంత్రములయొక్క తాత్పర్యమును చూపుచున్నది.)
పావమానేన త్వా స్తోమేన=బహిష్పవమానాదులకు సంబంధించిన త్రివృదాది స్తోమ సాధ్యమైన స్తోత్రముచేత, ఇతి ఆహ=అని చెప్పెను. ఏతేన=దీనిచే, అస్మిన్=ఇతనియందు, ప్రాణమ్=ప్రాణమును, దధాతి ఏవ=తప్పక ఉంచును. బృహద్రథన్తరయోః త్వా స్తోమేన=బృహద్రథంతరములయొక్క స్తోత్రముచేత నిన్ను, (సవిత దీర్ఘ రోగమునుండి విడిపించుఁగాక.) ఇతి ఆహ=అని చెప్పెను. ఏతేన=దీనిచే, అస్మిన్=ఇతనియందు, ఓజః=ఓజస్సునే, (కాంతిని), దధాతి ఏవ=తప్పక ఉంచును. అగ్నేః త్వా మాత్రయా=ఏ గీతిచే అగ్ని ప్రతిపాదింపఁబడునో ఆ గీతిచే నిన్ను (సవితృ దేవుఁడు దీర్ఘ రోగమునుండి విడిపించుఁగాక.) ఇతి ఆహ=అని చెప్పెను. ఏతేన=దీనిచే, ఆత్మానమ్ ఏవ=జీవాత్మనే, అస్మిన్=ఇతనియందు, దధాతి=ఉంచును.

తాత్పర్యము: వాయువు ప్రాణరూప మగుటచే ప్రాణమును స్థాపించును. బృహద్రథంతరములు పృష్ఠస్తోత్ర ప్రకృతికములగుటచే సారవంతము లగుటవలన ఓజస్సును నిల్పును. ఈ గీతిచే అగ్నియొక్క స్వరూపము ప్రతిపాదింపఁబడును, అని చెప్పఁబడియుండుటచే అతనిచే జీవాత్మ స్థాపింపఁబడును.

7. అర్థము: ఈ మంత్రముయొక్క పాఠము విధింపఁబడుచున్నది.)
ఋత్విజః=ఋత్విక్కులు, పర్యాహుః=చుట్టును కూర్చుండి ఈ మంత్రములను చెప్పుదురు; యావన్తః ఏవ ఋత్విజః=ఋత్విక్కు లెంతమంది యుందురో, తే=వారు, ఏనమ్=ఈ యజమానుని, భిషజ్యన్తి=చికిత్స చేయుదురు.

8. అర్థము: (పాఠకాలమున హస్త గ్రహణము విధింప బడుచున్నది.)
బ్రహ్మణః=బ్రహ్మయొక్క, హస్తమ్=చేతిని, అన్వారభ్య=పట్టుకొని, పర్యాహుః=చుట్టునుండి మంత్రములను పఠింతురు. తస్య=ఆ యజమానునికి, యత్ ఏవ ఆయుః=ఏ ఆయువు సంపాదనీయ మగునో, తత్=ఆ సర్వమును, ఏకధా ఏవ=ఋత్విజు లంద ఱైకమత్యముతోడనే, యజమానే=యజమానునందు, దధతి=స్థాపింతురు.

తాత్పర్యము: బ్రహ్మయొక్క హస్తమును పట్టుకొని ఋత్విక్కులు చుట్టునుండి మంత్రములను పఠింతురు. యజమానునికే యాయువు సంపాదనీయ మగునో తత్సర్వమును ఋత్విజు లంద ఱైకమత్యముతోడనే యజమానునందు స్థాపింతురు. (పాత్రాసాదనకాలమందు చతుస్స్రక్తి) నాలుగంచులు గల ఖాదిరపాత్రమును నూఱు గురువిందల పరిమాణము గల సువర్ణ నిర్మితమైన కుండలమును ఆసాదింపవలెను. లేదా, ఎన్ని సంవత్సరము లుండగలనని తలంచునో అంత మానము కావలెను. ఆజ్య గ్రహణ కాలమందు మంత్రము లేకుండ చంద్ర పాత్రమందు "నాలుగు పర్యాయములు గ్రహించి సాదన కాలమున ధ్రువ కుత్తరముగా ఖాదిర పాత్రము నుంచి యందు కుండలము నుంచవలెను" అనియు సూత్రకారుఁడు చెప్పుచున్నాఁడు.)

9. అర్థము: (కుండలమును ఘృతమునందు స్థాపించి దానిచే నిష్పీడితమైన ఘృతముయొక్క పానము విధింపఁబడుచున్నది.) హిరణ్యాత్=బంగారమునుండి, ఘృతమ్=నేతిని, నిష్పిబతి=త్రాగవలెను. ఆయుః వై=ఆయువే, ఘృతమ్=నేయి. హిరణ్యమ్=బంగారము, అమృతమ్=అమృతము. అమృతాత్ ఏవ=అమృతమునుండియే. ఆయుః=ఆయువును, నిష్పిబతి=త్రాగుచున్నాఁడు.

తాత్పర్యము: బంగారమునుండి ఘృతమును త్రాగవలెను. ఆయువే నేయి. బంగార మమృతము. అమృతమునుండియే ఆయువును త్రాగుచున్నాఁడని యర్థము.

10. అర్థము: (దాని పరిమాణము రెండు విధములుగా విధింపఁబడుచున్నది.) శతమానమ్=పంచపణ పరిమితము కలదిగా, భవతి=ఉండవలెను. (లేక రోగగ్రస్తుఁడైన యజమానుఁ డెన్ని సంవత్సరములు ముందు పొందునని అధ్వర్యుఁడు తలంచునో అన్ని మానములచే పరిమితమైనదిగా చేయవలెను. మాన మన గుంజా బీజము. రోగగ్రస్తుని గడచిన ఆయువును విడిచి ముందు గడవ నున్న ఆయువున కెన్ని సంవత్సరము లీతని మన స్సున నిశ్చయింపఁబడునో అన్ని గుంజా బీజములచే పరిమితమని అర్థము.) పురుషః=పురుషుఁడు, శతాయుః=వంద సంవత్సరము లాయువు కలవాఁడు. శతేన్ద్రియః=వంద యింద్రియములు కలవాఁడు. ఆయుషి=ఆయువునందును, ఇన్ద్రియే=ఇంద్రియమందును, ప్రతి తిష్ఠతి=స్థిరముగా నుండును. అథో ఖలు=పక్షాంతరమందు, యావతీః సమాః=ఎన్ని సంవత్సరములు, ఏష్యన్=ఉండఁగలనని, మన్యేత=తలంచునో, తావత్ మానం స్యాత్=అంత పరిమాణ మగును. సమృద్ధ్యై=సమృద్ధికొఱకు (అగును.) తాత్పర్యము స్పష్టము.

11. అర్థము: (త్రాగుచున్న యజమానునికి సంబంధించిన అభిమంత్రణ మంత్రమందు ప్రథమ చరమ భాగముల అభిప్రాయము తెల్పఁబడుచున్నది.) ''ఇమ మగ్న ఆయుషే వర్చసే కృధి'' ''ఓ అగ్నీ! ఈ యజమానుని దీర్ఘాయువుకొఱకును బలముకొఱకును సమర్థు నొనరింపుము'' ఇతి ఆహ=అని పలికెను. (దానిచే) ఆయుః, ఏవ=ఆయువును, అస్మిన్=ఇతనియందు, వర్చః=తేజస్సును, దధాతి ఏవ=తప్పక నిల్పును. ''విశ్వే దేవా జరదష్టి ర్యథాఽసత్'' హే విశ్వేదేవాః=విశ్వేదేవతలారా! ఈ యజమానుఁడు ఏ విధముగా ముసలితనము యొక్క వ్యాప్తి కలవాఁడు అగునో, ఇతి ఆహ=అని చెప్పెను. ఏనమ్=ఇతనిని, జరదష్టిమ్ ఏవ=ముసలితనము యొక్క వ్యాప్తి కలవానిని (లేదా, అఱుగుచున్న అశనము కలవానిని అనఁగా రోగరహితుని), కరోతి=చేయును. తాత్పర్యము స్పష్టము.

12. అర్థము: (అధ్వర్యుఁడు యజమానుని దక్షిణ హస్తమును గ్రహించుట విధింపఁబడుచున్నది.) ''అగ్నిః ఆయుష్మాన్'' ఇతి=''అగ్ని ఆయుష్మంతుఁ'' డని, హస్తమ్=చేతిని, గృహ్ణాతి=గ్రహించవలెను. ఏతే వై దేవాః=ఈ దేవతలే, ఆయుష్మన్తః=దీర్ఘాయువు కలవారు. తే ఏవ=ఆ దేవతలే, అస్మిన్=ఈ యజమానునియందు, ఆయుః=ఆయువును, దధతి=నిల్పుదురు. అతఁడు, సర్వమ్ ఆయుః=సంపూర్ణమైన ఆయువును, ఏతి=పొందును.

తాత్పర్యము: అగ్ని ఆయుష్మంతుఁడని అధ్వర్యుఁడు యజమానునియొక్క కుడిచేతిని గ్రహించవలెను. ఈ దేవతలు దీర్ఘాయువు కలవారు. ఆ దేవతలే యీ యజమానునియందు ఆయువును సమకూర్చుదురు. అతఁడు సంపూర్ణమైన ఆయువును పొందును.

ఏకాదశానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]ప్రజాపతి ర్వరుణాయాశ్వ మనయత్స స్వాం దేవతా మార్ఛత్స పర్యదీర్యత స ఏతం వారుణం చతుష్కపాల మపశ్య త్తం నిరవప త్తతో వై స వరుణపాశా దముచ్యత [2]వరుణో వా ఏతం గృహ్ణాతి యోఽశ్వం ప్రతి గృహ్ణాతి యావతో ఽశ్వాన్ప్రతి గృహ్ణీయా త్తావతో వారుణా ఞ్చతుష్కపాలా న్నిర్వపే ద్వరుణ మేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవైనం వరుణపాశా న్ముఞ్చతి (౧)[3]చతుష్కపాలా భవన్తి చతుష్పాద్ధ్యశ్వ స్సమృద్ధ్యై [4]ఏక మతిరిక్తం నిర్వపే ద్యమేవ ప్రతిగ్రాహీ భవతి యం వా నాధ్యేతి తస్మాదేవ వరుణపాశా న్ముచ్యతే [5]యద్యపరం ప్రతిగ్రాహీ స్యాత్సౌర్య మేకకపాల మను నిర్వపే దము మేవాఽఽదిత్య ముచ్చారం కురుతే [6]ఽపో వభృథ మవై త్యప్సు వై వరుణ స్సాక్షాదేవ వరుణ మవ యజతేఽ[7]పోన ప్త్రియం చరుం పున రేత్య నిర్వపే దప్సుయోని ర్వా అశ్వ స్స్వామేవైనం యోనిం గమయతి స ఏనగ్ం శాన్త ఉపతిష్ఠతే ॥౨॥ (ముఞ్చతి చరుగ్ం సప్తదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

## వేదార్థదీపిక

ప్రోక్త మారోగ్య దీర్ఘాయువులను కోరు
నట్టివారి కేకాదశమందు నిషి.

అవతారిక: ఇంక ద్వాదశానువాకమున నశ్వదానవంతున కిష్టి విధింపఁబోవుచు ప్రస్తావించుచున్నది.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, వరుణాయ=వరుణునికొఱకు, అశ్వమ్=గుఱ్ఱమును, అనయత్=ఇచ్చెను. సః=ఆ ప్రజాపతి, స్వామ్=తనకు సంబంధించిన, దేవతామ్=దేవత్వమును, ఆర్ఛత్=నశింపజేసినవాఁడాయెను. (పోఁగొట్టుకొనెను.) సః=ఆ ప్రజాపతి, పర్యదీర్యత=(అతని శరీర మంతటను దీర్ఘరోగగ్రస్తమాయెను.) సః=అతఁడు,

వారుణమ్=వరుణదేవతాకమైన, ఏతమ్=ఈ, చతుష్కపాలమ్=చతుష్కపాల పురోడాశమును, అపశ్యత్=సాధనముగా కాంచెను. తమ్=దానిని, నిరవపత్=నిర్వాపము చేసెను. తతః వై=అంతట, సః=ఆ ప్రజాపతి, వరుణపాశాత్=వరుణపాశ రూపమైన రోగమునుండి, అముచ్యత=విడువఁబడెను.

తాత్పర్యము: ప్రజాపతి వరుణుని కశ్వము నిచ్చెను. అతఁడు స్వకీయ దేవత్వమును కోల్పోయెను. అశ్వము ప్రజాపతి దేవతాక మను శ్రుతిచే ప్రజాపతియే పూర్వ మశ్వమునకు దేవత. ఆ అశ్వము వరుణుని కీఁ బడగా అతని అశ్వస్వామిత్వము తొలఁగి పోయెను. ఆ నిమిత్తముగా కలిగిన దుఃఖముచే నతని శరీర మంతటను దీర్ఘ రోగ గ్రస్త మయ్యెను. అతఁ డీ వరుణ దేవతాకమైన చతుష్కపాల పురోడాశమును సాధనముగా చూచి ఆ యిష్టిని నిర్వాపము చేసెను. అంతట నా ప్రజాపతికి కలిగిన వరుణ పాశ రూపమైన రోగము వారుణేష్టిచే నివృత్త మయ్యెను.

2. అర్థము: (ఇప్పు డిష్టి విధింపఁబడుచున్నది.) యః=ఎవఁడు, అశ్వమ్=గుఱ్ఱమును, ప్రతిగృహ్ణాతి (అంతర్భావిత ప్రేరణార్థకము) ప్రతిగ్రహింపఁజేయునో, (ఇచ్చునో) ఏతమ్=ఇతనిని, వరుణః వై గృహ్ణాతి=వరుణుఁడు గ్రహించును. (ఉదరాది వ్యాధి అతనికి కలుగును. తతః=అందువలన) యావతః అశ్వాన్=ఎన్ని గుఱ్ఱము లను, ప్రతిగృహ్ణీయాత్=ఇచ్చునో, తావతః=అన్ని, వారుణాన్=వరుణ దేవతాకములైన, చతుష్కపాలాన్=చతుష్కపాల పురోడాశములను, నిర్వపేత్=నిర్వాపము చేయవలయును. సః=అతఁడు, వరుణమ్ ఏవ=వరుణునే, స్వేన భాగధేయేన=స్వోచితమైన భాగముచే, ఉప ధావతి=సేవించును. సః ఏవ=అతఁడే, వరుణ పాశాత్=వరుణ పాశ రూపమైన రోగమునుండి, ముఞ్చతి=విడిపించును.

తాత్పర్యము: ఎవఁ డశ్వమును ప్రతిగ్రహింపఁజేయునో అనఁగా ఇచ్చునో అతనిని వరుణుఁడు గ్రహించును. అతఁ డెన్ని గుఱ్ఱముల నిచ్చునో అన్ని వరుణ దేవతాకములైన చతుష్కపాల పురోడాశములను నిర్వాపము చేయవలెను. అతఁడు వరుణునే స్వోచితమైన భాగముచే సేవించును. ఆ వరుణుఁడే అతనిని వరుణ పాశ రూపమైన రోగమునుండి విడిపించును.

3. అర్థము: (కపాలసంఖ్య ప్రశంసింపఁబడుచున్నది.) చతుష్కపాలాః=నాలుగు కపాలములు, భవన్తి=కావలెను. చతుష్పాత్ హి అశ్వః=గుఱ్ఱము నాలుగు పాదములు కలది కదా! సమృద్ధ్యై=యజమానుని సమృద్ధికొఱకు, (భవతి=అగును.) తాత్పర్యము సుగమము.

4. అర్థము: అశ్వసంఖ్యకంటె నధికమైన పురోడాశము విధింపఁబడుచున్నది.) యమ్ ఏవ=ఏ అశ్వమును (తరువాత ఏదో యొక కాలమున,) ప్రతిగ్రాహీ భవతి=ప్రతిగ్రహింపఁజేయునో, (ఇచ్చునో) వా=లేక, యం కం చిత్ అశ్వమ్=ఒకానొక యే అశ్వమును, న అధ్యేతి=విస్మరించునో, (అందునిమిత్తము,) ఏకమ్ అతిరిక్తమ్=అధికమైన ఒక పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. తస్మాత్ ఏవ వరుణ పాశాత్=ఆ వరుణ పాశమునుండియే, విముచ్యతే=విడువఁబడును.

తాత్పర్యము: ఏ అశ్వము నింతకు పిమ్మట ఏదో యొక కాలమున ఇచ్చునో లేక ఒకానొక యే అశ్వమును విస్మరించునో, దానికొఱ కధికమైన ఒక పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఆ వరుణ పాశమునుండియే విడువఁబడును.

5. అర్థము: (నిమిత్త విశేషముచే అంగాధిక్యము విధింపఁబడుచున్నది.) అపరమ్=మఱొకదానిని, (అశ్వమును) ప్రతిగ్రాహీ స్యాత్ యది=ప్రతిగ్రహింపఁజేసినవాఁడైనచో (ఇచ్చువాఁడైనచో) సౌర్యమ్=సూర్యదేవతాకమైన, ఏకకపాలమ్=ఏకకపాల పురోడాశ ద్రవ్యకమైన యాగమును, అను నిర్వపేత్=అనుసరించి నిర్వాపము చేయవలెను. (దానిచే,) అముమ్ ఏవ ఆదిత్యమ్=ఈ సూర్యునే, ఉచ్చారమ్=ఊర్ధ్వమందు సంచరించువానినిగా కురుతే=చేయును.

తాత్పర్యము: కొన్ని అశ్వముల నిచ్చి అప్పుడే ఇష్టి ననుష్ఠింపఁగా అధికమైన ఒక్క పురోడాశముతో కూడిన అన్ని పురోడాశములే చాలును. ఎప్పుడు దానానంతర మిష్టి అనుష్ఠింపఁబడినది కాక కొంచెము కాల మతిక్రమించిన తరువాత తిరిగి యింకొక అశ్వ మీయఁబడినప్పుడు సాతిరిక్తములును ఈయఁబడిన గుఱ్ఱముల సంఖ్య కలవియునైన పురోడాశములను నిర్వాపము చేసి పిమ్మట సూర్య దేవతాకమైన యిష్టి ననుష్ఠింపవలయును. దానిచే ఆదిత్యునే ఊర్ధ్వమున చరించువాని నొనరించును. ఆ ఆదిత్యుఁడు విలంబ దోషమును పరిహరించి ఉపరి భాగమున వర్తించునని భావము.

6. అర్థము: (ఇష్ట్యంగముగా అవభృథము విధింపఁబడుచున్నది.) అపః–నీటిని (పొంది), అవభృథమ్–అవభృథేష్టి కర్మను, అవైతి–చేయవలెను. అప్సు వై వరుణః–వరుణుఁడు జలములం దుండును. సాక్షాత్ ఏవ–సాక్షాత్తుగా, వరుణమ్ ఏవ–వరుణునే, అవ యజతే–నిరాకరించును.

తాత్పర్యము: జలములు పొంది అవభృథస్నాన కర్మను చేయవలెను. నీళ్ళయందు వరుణుఁడు నిరాకృతుఁ డగును.

7. అర్థము: (అంగాంతరము విధింపఁబడుచున్నది.) అపోనప్త్రియమ్–అపోనప్త్ర దేవతాకమైన, చరుమ్–చరువును, పునః–తిరిగి, ఏత్య–పొంది, నిర్వపేత్–నిర్వాపము చేయవలెను. అప్సుయోనిః వై అశ్వః–అశ్వము జలము ఉత్పత్తిగా కలది. స్వామ్ ఏవ–స్వకీయమే ఐన, యోనిమ్–ఉత్పత్తి స్థానమును, గమయతి–పొందించును. సః–ఆ అశ్వము, ఏనమ్–ఈ యజమానుని, శాన్తః–శాంతమై, ఉప తిష్ఠతే–సేవించును.

తాత్పర్యము: అపోనప్త్ర దేవతాకమైన చరువును అవభృథ ప్రదేశమునుండి యజ్ఞభూమి కరుదెంచి నిర్వాపము చేయవలెను. జలము ఉత్పత్తి యే యశ్వమునకో, అది అప్సుయోని. ఉచ్చైఃశ్రవ మను నశ్వము సముద్రమునుండి పుట్టుట పురాణ ప్రసిద్ధము. అందువలన అపోనప్త్రియ చరువుచే ఆ అశ్వమును స్వకీయోత్పత్తి స్థానమున కరుగుదానిగా చేయును. ఆ అశ్వము రోగము కలిగింపక యా యజమానుని సేవించును.

ద్వాదశానువాకము సమాప్తము.

---

## అథ ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

మూలము: [1]యా వా మిన్ద్రావరుణా యతవ్యా తనూ స్తయేమ మగ్ంహసో ముఞ్చతం [2]యా వా మిన్ద్రావరుణా సహస్యా రక్షస్యా తేజస్యా తనూ స్తయేమ మగ్ంహసో ముఞ్చతం [3]యో వా మిన్ద్రావరుణా వగ్నౌ స్రామ స్తం వామేతేనావ యజే [4]యో వా మిన్ద్రావరుణా ద్విపాత్సు పశుషు చతుష్పాత్సు గోష్ఠే గృహేష్వప్స్వోషధీషు వనస్పతిషు స్రామ స్తం వామేతేనావ యజ [5]ఇన్ద్రియం వా ఏతస్య (౧)ఇన్ద్రియేణాప క్రామతి వరుణ ఏనం వరుణపాశేన గృహ్ణాతి యః పాప్మనా గృహీతో భవతి యః పాప్మనాగృహీత స్స్యాత్తస్మా ఏతా మైన్ద్రావరుణీం పయస్యాం నిర్వపే దిన్ద్ర ఏవాస్మి న్నిన్ద్రియం దధాతి వరుణ ఏనం వరుణపాశా న్ముఞ్చతి [6]పయస్యా భవతి పయో హి వా ఏతస్మా దపక్రామత్యథైష పాప్మనా గృహీతో యత్పయస్యా భవతి పయ ఏవాస్మి న్తయా దధాతి [7]పయస్యాయామ్ (౨)పురోడాశ మవ దధాత్యాత్మన్వన్త మేవైనం కరోత్యథో ఆయతనవన్తమేవ [8]చతుర్ధా వ్యూహతి దిక్ష్వేవ ప్రతి తిష్ఠతి [9]పున స్సమూహతి దిగ్భ్య ఏవాస్మై భేషజం కరోతి [10]సమూహ్యావ ద్యతి యథాఽఽవిద్ధం నిష్కృన్తతి తాదృగేవ త[11]ద్యో వా మిన్ద్రావరుణా వగ్నౌ స్రామ స్తం వామేతేనావ యజ ఇత్యాహ దురిష్ట్యా ఏవైనం పాతి [12]యో వా మిన్ద్రావరుణా ద్విపాత్సు పశుషు స్రామ స్తంవా మేతేనావ యజ ఇత్యా[13]హైతావతీ ర్వా ఆప ఓషధయో వనస్పతయః ప్రజాః పశవ ఉపజీవనీయా స్తా ఏవాస్మై వరుణపాశా న్ముఞ్చతి ॥౩॥ (ఏతస్య పయస్యాయాం పాతి షడ్విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే త్రయోదశోఽనువాకః।।

## వేదార్థదీపిక

అశ్వదానికి విహితములయ్యే ద్వాద
శమగు ననువాకమున కపాలములు నాల్గు.

**అవతారిక:** ఇంక త్రయోదశానువాకమున పాపముచే గ్రహింపఁబడినవాని కిష్టి విధింపఁగోరుచు మొదట మంత్రములను పఠించు చున్నది. (ఇంద్ర వరుణ దేవతాకమైన పురోడాశమును నిర్వాపము చేసి ఇంద్రావరుణ దేవతాకమైన ఆమిక్షను కూడ నిర్వాపము చేయవలెను. పురోడాశము నుద్వాసన మొనరించిన పిమ్మట దాని నలంకరించి ఆమిక్షలో వేయవలెను. ఆ ఆమిక్షచేతనే దానిని కప్పి వేదిలో ఆసాదన మొనరించి "యా వా మిన్ద్రావరుణా" ఇత్యాది మంత్రములతో ఆమిక్షను ప్రసరింపఁజేసి మరల ఆ మంత్రములచేతనే సమూహనము (ప్రోగు) చేయవలయును. వ్యూహనకాలమున మంత్రములోని 'ముఞ్చతమ్' అను పదముయొక్క స్థానములో సమూహన కాలమున 'ముక్తమ్' అని ప్రయో గింపవలెను. మంత్రాంతములను తరువాతి మంత్రములతో అవ్యవధానముగా నుచ్చరింపవలెను. అవదానము చేయు నపుడు ఆమిక్షతో కూడ పురోడాశమును అవదానము చేయవలయును. "యో వా మిన్ద్రావరుణా వగ్నౌ స్రామః" ఇత్యాది మంత్రములు ఉపహోమార్థములు.)

1. **అర్థము:** (ఇచ్చట ప్రథమ వ్యూహన మంత్రముయొక్క పాఠము.) హే ఇన్ద్రావరుణా!=ఓ యింద్రావరుణులారా! వామ్=మీయొక్క, యా తనూః=ఏ శరీరము, యతవ్యా=పాపమునుండి విడిపించుటయందు ప్రయత్నము కలదో, తయా=ఆ శరీరముచే, ఇమమ్=ఈ యజమానుని, అంహసః=పాపమునుండి, ముఞ్చతమ్=విడి పింపుఁడు.

**తాత్పర్యము:** ఓ యింద్రావరుణులారా! మీయొక్క యే శరీరము పాపమునుండి విడిపించుటకు ప్రయత్నము కలదో ఆ శరీరముచే నీ యజమానుని పాపమునుండి విడిపింపుఁడు, (ఇన్ద్రావరుణా=ఇన్ద్రావరుణౌ.)

2. **అర్థము:** (ద్వితీయ తృతీయ చతుర్థ మంత్రముల పాఠము.) హే ఇన్ద్రావరుణా!=ఓ ఇంద్రావరుణులారా! వామ్=మీ యొక్క, యా తనూః=ఏ శరీరము, సహస్యా=బలమున కర్తమైనదో, తయా=ఆ శరీరముచే, ఇమమ్= ఈ యజమానుని, అంహసః=పాపమునుండి, ముఞ్చతమ్=విడిపింపుఁడు. హే ఇన్ద్రా వరుణా!=ఓ యింద్రా వరుణులారా, వాం యా తనూః=మీ యే శరీరము, రక్షస్యా=రక్షణమున కర్తమైనదో, తయా=ఆ శరీరముచే, ఇమమ్=ఈ యజమానుని, అంహసః=పాపమునుండి, ముఞ్చతమ్=విడిపింపుఁడు. (ఓ యింద్రావరుణు లారా! ఏ మీయొక్క) తనూః=శరీరము, తేజస్యా=రోచనశక్తి కర్తమైనదో, తయా=ఆ శరీరముచే, ఇమమ్=ఈ యజమానుని, అంహసః=పాపమునుండి, ముఞ్చతమ్=విడిపింపుఁడు—తాత్పర్యము స్పష్టము.

3. **అర్థము:** (ఉపహోమమందు ప్రథమ మంత్రముయొక్క పాఠము.) హే ఇన్ద్రావరుణౌ!=ఓ యింద్రావరుణులారా! అగ్నౌ=అగ్నియందు, వామ్=మీయొక్క, యః స్రామః=ఏ పాపవిశేషము, (అస్తి) తమ్=(మీ హోమము నకై వహ్నియందు యజమానునిచే నే అపరాధము చేయఁబడినదో,) ఆ అపరాధమును, వామ్=మీకు సంబంధించిన, ఏతేన=ఈ హోమముచే, అవ యజే=వినాశము చేయుచున్నాను.

**తాత్పర్యము:** ఓ యింద్రావరుణులారా! అగ్నియందు మీ యే పాపవిశేషము కలదో, (మీకు సంబంధించిన హోమార్థమైన వహ్నియందు యజమానునిచే నే యపరాధము చేయఁబడినదో,) ఆ అపరాధమును మీకు సంబంధించిన యీ హోమముచే నశింపఁజేయుచున్నాను.

4. **అర్థము:** (రెండు మొదలేడు వఱకును గల మంత్రముల పాఠము.) హే ఇన్ద్రావరుణా!=ఓ యింద్రావరుణులారా! ద్విపాత్సు=రెండు పాదములు గల, పశుషు=పశువులయందు, (మనుష్యాదులందు) చతుష్పాత్సు=నాల్గు పాద ములు గల పశువులయందు, గోష్ఠే=గోశాలయందు, గృహేషు=గృహములందు అప్సు=జలములందు, ఓష ధీషు=ఓషధులయందు, వనస్పతిషు=చెట్లయందు, వామ్=నీ యొక్క, యః స్రామః=ఏ పాపవిశేషము, అస్తి=కలదో, తమ్=దానిని, వామ్=మీకు సంబంధించిన, ఏతేన=ఈ కర్మముచే, అవ యజే=నాశము చేయుచున్నాను. తాత్పర్యము స్పష్టము.

5. **అర్థము:** (ఇంక ఇష్టి విధింపఁబడుచున్నది.) యః ఇన్ద్రః వై=ఏ ఇంద్రుఁడైతే, పాప్మనా=పాపముచేత, గృహీతః=గ్రహింపఁబడినవాఁడు, భవతి=అగునో, ఏతస్య=(పాపగృహీతుఁడైన) యితనియొక్క, ఇన్ద్రియేణ=ఇంద్రియబలముతో కూడ, అప క్రామతి=తొలఁగిపోవును. ఏనమ్=ఇతనిని, వరుణః=వరుణుఁడు, వరుణ, పాశేన=వరుణపాశముచే (వ్యాధిచే), గృహ్ణాతి=గ్రహించును. (బాధించును. అందువలన పాపగృహీతునికి తదుభయ విషయమైన యిష్టి.) యః=ఎవఁడు, పాప్మనా=పాపముచే, గృహీతః=గ్రహింపఁబడినవాఁడు, స్యాత్=అగునో, తస్మై=అతనికొఱకు, ఏతామ్=ఈ, ఐన్ద్రావరుణీమ్=ఇంద్ర వరుణ దేవతాకమైన, పయస్యామ్=పాలయందు కలిగిన అమిక్షను, (పాలవిఱుగుడును) నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. ఇన్ద్రః ఏవ=ఇంద్రుఁడే, అస్మిన్=ఇతనియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ బలమును, దధాతి=నిల్పును. వరుణః ఏవ=వరుణుఁడే, ఏనమ్=ఇతనిని, వరుణపాశాత్=వరుణపాశమునుండి, ముఞ్చతి=విడిపించును.

**తాత్పర్యము:** ఏ ఇంద్రుఁడైతే పాపముచే గ్రహింపఁబడినవాఁడగునో, యితని యింద్రియబలముతో కూడ ఇతఁడు తొలఁగిపోవును. వరుణుఁ డితని వరుణపాశముతో గ్రహించును. (వ్యాధితో బాధించును.) ఎవఁడు పాపముచే గ్రహింపఁ బడినవాఁ డగునో, అతనికొఱకీ ఇంద్రావరుణ దేవతాకమైన పాలవిఱుగుడును నిర్వాపము చేయవలెను. (పాపగృహీతునికి తదుభయ విషయమైన యిష్టి విధింపఁబడినది.) ఇంద్రుఁడే యితనియం దింద్రియ బలము నుంచును. వరుణుఁ డితని వరుణ పాశమునుండి విడిపించును. అతఁడు వ్యాధి విముక్తుఁడగును.

6. **అర్థము:** (పయస్య ప్రశంసింపఁబడుచున్నది.) పయస్యా=పాలనుండి కలిగిన విఱుగుడు, భవతి=అగును. పయః హి వై=పయస్సే, ఏతస్మాత్=ఇతనినుండి, అప క్రామతి=తొలఁగును. అథ=అప్పుడు, ఏషః=ఇతఁడు, పాప్మనా=పాపముచే, గృహీతః=గ్రహింపఁబడినవాఁడు, (స్యాత్=అగును.) యత్=ఎందువలన; పయస్యా=పాలవిఱుగుడు, భవతి=హవిస్సగునో, పయః ఏవ=పాలే; అస్మిన్=యజమానునందు, తయా=ఆ పయస్యచే, దధాతి=ఆహారోపలక్షితమైన పుణ్యము నుంచును.

**తాత్పర్యము:** పయశ్శబ్దముచే పాలు మున్నగు సాత్త్వికాహారమువలన పుట్టిన శ్రద్ధతో చేయఁబడిన పుణ్య ముపలక్షింపఁబడుచున్నది. ఆ పుణ్యముయొక్క అనుష్ఠానమే యితనినుండి (యజమానునినుండి) తొలఁగిపోవుచో అప్పుడే యితఁడు పాపముచే గ్రహింపఁబడినవాఁ డగును. ఇచ్చట పయస్య (పాలవిఱుగుడు) హవి స్సైనచో యజమానునియం దా పయస్యచే ఆహారోపలక్షితమైన పుణ్యము ఉంచఁబడిన దగును.

7. **అర్థము:** (ఇంక ప్రమాణముచేత సిద్ధింపని అప్రాప్తమైన ఒకానొక అంశ విశేషము విధింపఁబడుచున్నది.) పయస్యాయామ్=పాలవిఱుగుడునందు, పురోడాశమ్=పురోడాశమును, అవ దధాతి=ఉంచవలెను. ఏనమ్=ఈ యజమానుని, ఆత్మన్వన్తమ్ ఏవ=దృఢ శరీరోపేతుని, కరోతి=చేయును. ఆయతనవన్తమ్ ఏవ=గృహ గ్రామాది రూపాధారవంతుని, కరోతి=చేయును.

**తాత్పర్యము:** యజమానుఁడు పురోడాశమును పయస్యయం దుంచవలయును. శరీర సదృశమును, కఠినమును అయిన పురోడాశమును పయస్యయందు ప్రక్షేపించుటచే నది అతనిని దృఢ శరీరోపేతు నొనరించును. పాపము కలుగుచుండఁగా తజ్జన్య రోగముచే శరీరమునకు దార్ఢ్య మావహిల్లును. మఱియు పయస్యాధారత్వముచే యజమానుని కూడ గృహ గ్రామాది రూపాధారవంతు నొనరించును.

8. **అర్థము:** ("యా వామిన్ద్రావరుణేత్యాది మంత్రములచే హవిస్సుయొక్క విభాగము విధింపఁబడుచున్నది.) చతుర్ధా=నాల్గు భాగములుగా, వ్యూహతి=విభజించవలెను. దిక్షు ఏవ=నాల్గుదిక్కులయందును, (యజమానుఁడు,) ప్రతి తిష్ఠతి=స్థిరత్వమును పొందును.

తాత్పర్యము: హవిస్సును నాలుగు విభాగములు చేయవలయును. దీనివలన యజమానుఁడు నాలుగు దిక్కులందు ప్రతిష్ఠితుఁ డగును.

9. అర్థము: (విభక్తమైన హవిస్సుయొక్క ఏకీభావము విధింపఁబడుచున్నది.) పునః=తిరిగి, సమూహతి=మిశ్రీకరించవలెను. (కలుపవలెను.) దిగ్భ్యః, ఏవ=దిక్కులవలననే, అస్మై=ఈ యజమానునికొఱకు, భేషజమ్=చికిత్సను, కరోతి=చేయును.

10. అర్థము: మిశ్రితములైన పురోడాశామిక్షలను కలిపి అవదానము చేయుట విధింపఁబడుచున్నది. సమూహ్య=(పురోడాశామిక్షలను) మిశ్రము చేసి, అవద్యతి=అవదానము చేయవలెను. యథా=ఏ ప్రకారముగా, ఆవిద్ధమ్=శత్రువుచే విడువఁబడి శరీరమందు గ్రుచ్చుకొనిన బాణాదికమును, నిష్కృన్తతి=(పట్టకారు) మొదలైనవానిచే వెలికి తీసి ఖండించునో, తత్=ఆ సమూహనము (మిశ్రీకరణము) తాదృక్ ఏవ=అట్టిదే.

11. అర్థము: (ఉపహోమమున ప్రథమ మంత్రము చెప్పఁబడుచున్నది.) "యో వా మిన్ద్రావరుణా వగ్నౌ స్రామ స్తం వామేతేనావ యజే" ఓ ఇంద్రవరుణులారా! అగ్నియందు మీ ఏ పాపవిశేషము కలదో, దానిని మీకు సంబంధించిన యీ హోమకర్మముచే నశింపఁజేయుచున్నాను" ఇతి ఆహ=అని చెప్పెను. దురిష్ట్యాః ఏవ=(హోమాధారమైన అగ్నియందు చేయఁబడిన అపరాధముచే దురిష్టి యగును,) దురిష్టినుండియే ఏనమ్=ఈ యజమానుని, పాతి=రక్షించును.

తాత్పర్యము: హోమాధారమైన అగ్నియందు చేయఁబడిన అపరాధముచే దురిష్టి అగును. ఆ అపరాధమును నశింపఁజేయుదును, అని పలుకుటచే ఆ దురిష్టి సకాశమునుండి యజమానుని రక్షించును.

12. అర్థము: (మిగిలిన మంత్రముల తాత్పర్యము ప్రకటింపఁబడుచున్నది.) "యో వా మిన్ద్రావరుణా ద్విపాత్సు పశుషు స్రామ స్తం వా మేతేనావ యజే" (ఓ ఇంద్రావరుణులారా! ద్విపాత్తులైన పశువులయందు ఏమీ పాపము కలదో దాని నీ హోమ కర్మముచే నశింపఁజేయుచున్నాను) ఇతి ఆహ=అని పలుకును. జలము మొదలగు నైదు పదార్థములు ప్రాణ్యుపజీవన యోగ్యము లైనట్టివి. ఇచ్చట పశు శబ్దముచే ద్విపాత్తులు చతుష్పాత్తులు గ్రహింపఁబడుచున్నవి. గృహము లిచ్చట నుపలక్షింపఁబడుచున్నవి. ఆపః=జలములు, ఓషధయః=ఓషధులు, వనస్పతయః=చెట్లు, ప్రజాః=ప్రజలు, పశవః=పశువులు, ఏతావతీః వై=ఇవన్నియు, ఉప జీవనీయాః=జీవించుటకు కావలసినవి. తాః=అవన్నియు, అస్మై=ఈ యజమానునికొఱకు, వరుణపాశాత్=ఉపద్రవమునుండి, ముఞ్చతి=విడిపించును.

త్రయోదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః।

మూలము: [1]స ప్రత్నవన్ని కావ్యేన్ద్రం వో విశ్వతస్పరీన్ద్రం నరః। [2]త్వం న సోమ విశ్వతో రక్షా రాజన్నఘాయతః। న రిష్యేత్త్వావత స్సఖా। [3]యా తే ధామాని దివి యా పృథివ్యాం యా పర్వతేష్వోషధీష్వప్సు। తేభిర్నో విశ్వై స్సుమనా అహేడ న్రాజన్త్సోమ ప్రతి హవ్యా గృభాయ। [4]అగ్నీషోమా సవేదసా సహూతీ వనతం గిరః। సందేవత్రా బభూవథుః। [5]యువమ్ (౧)ఏతాని దివి రోచనా న్యగ్నిశ్చ సోమ సక్రతూ అధత్తమ్। యువగ్ం సిన్ధూగ్ం రభిశస్తే రవద్యా దగ్నీషోమా వముఞ్చతం గృభీతాన్। [6]అగ్నీషోమా విమగ్ం సు మే శృణుతం వృషణా హవమ్। ప్రతి సూక్తాని హర్యతం భవతం దాశుషే మయః। [7]అఽఽన్యం దివో మాతరిశ్వా జభారామథ్నాదన్యం పరి శ్యేనో అద్రేః। అగ్నీషోమా బ్రహ్మణా వావృధానోరుం యజ్ఞాయ చక్రథురు లోకమ్। [8]అగ్నీషోమా హవిషః ప్రస్థితస్య వీతమ్ (౨)హర్యతం వృషణా జుషేథామ్। సుశర్మాణా స్వవసా హి భూత మథా ధత్తం యజమానాయ శం యోః। [9]ఆ ప్యాయస్వ సం తే। [10]గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తమమ్। జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆ న శ్శృణ్వ న్నూతిభి స్సీద సాదనమ్। [11]స ఇజ్జనేన స విశా స జన్మనా స పుత్రై ర్వాజం భరతే ధనా నృభిః। దేవానాం యః పితర మావివాసతి (౩)శ్రద్ధామనా హవిషా బ్రహ్మణస్పతిమ్। [12]స సుష్టుభా స ఋక్వతా గణేన వలగ్ం రురోజ ఫలిగగ్ం రవేణ। బృహస్పతి రుస్రియా హవ్యసూదః కనిక్రద ద్వావశతీ

రుదాజత్। [13]మరుతో యద్ధ వో దివో యా వ శ్శర్మ। [14]అర్యమాఽఽయాతి వృషభ స్తువిష్మా న్దాతా వసూనాం పురుహూతో అర్హన్। సహస్రాక్షో గోత్రభి ద్వజ్రబాహు రస్మాసు దేవో ద్రవిణం దధాతు। [15]యే తేఽర్యమ న్బహవో దేవయానాః పన్థానః (ల)రాజన్దివ ఆచర న్తి। తేభిర్నో దేవ మహి శర్మ యచ్ఛ శం న ఏధి ద్విపదే శం చతుష్పదే। [16]బుధ్నాదగ్ర మఙ్గిరోభి ర్గృణానో వి పర్వతస్య దృగ్ంహితాన్యైరత్। రుజద్రోధాగ్ంసి కృత్రిమాణ్యేషాగ్ం సోమస్య తా మద ఇన్ద్ర శ్చకార। [17]బుధ్నా దగ్రేణ వి మిమాయ మానై ర్వజ్రేణ ఖాన్యతృణన్నదీనామ్। వృథాఽసృజత్పథిభి ర్దీర్ఘయాథై స్సోమస్య తా మద ఇన్ద్ర శ్చకార। [18]ప్ర యో జజ్ఞే విద్వాగ్ం అస్య బన్ధుం విశ్వాని దేవో జనిమా వివక్తి। బ్రహ్మ బ్రహ్మణ ఉజ్జభార మధ్యాన్నీచా దుచ్చా స్వధయాఽభి ప్ర తస్థౌ। [19]మహాన్మహీ అ స్తభాయద్వి జాతో ద్యాగ్ం సద్మ పార్థివం చ రజః। స బుధ్నాదాష్ట జనుషా ఽభ్యగ్రగం బృహస్పతి ర్దేవతా యస్య సమ్రాట్। [20]బుధ్నాద్యో అగ్ర మభ్యర్త్యోజసా బృహస్పతిమా వివాస న్తి దేవాః। భినద్వలం వి పురో దర్దరీతి కనిక్రద త్సువరపో జిగాయ ॥ ౩౧॥

(యువం వీతమా వివాసతి పన్థానో దీర్ఘయాథై స్సోమస్య తా మద ఇన్ద్ర శ్చకార దేవా నవ చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయప్రపాఠకే చతుర్దశోఽనువాకః ॥ ౧౪॥

అదిత్యేభ్యో దేవా వై మృత్యో ర్దేవా వై సత్రమా సతార్యమ్ణే ప్రజాపతే స్త్రయస్త్రిగ్ంశత్ప్రజాపతి ర్దేవేభ్యో ఽన్నాద్యం దేవాసురా స్త్వానజనో ధ్రువోఽసి యన్నవమైదగ్నిం వై ప్రజాపతి ర్వరు

వాయ యా వా మిత్రావరుణా స ప్రత్నవచ్చతుర్దశ ॥ ౧౪ ॥

ఆదిత్యేభ్య స్త్వష్ట రస్మై దానకామా ఏవావ రున్ధేఽగ్నిం వై స ప్రత్నవ త్షట్పఞ్చాశత్ ॥ ౩౬ ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే తృతీయః ప్రపాఠకః ।

## వేదార్థ దీపిక

అవతారిక: ప్రోక్త మిష్టి పాపికిని త్రయోదశమున. ఇంక నీ చివరి అనువాకమందు కామ్య యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడు చున్నవి. (తృతీయానువాకమున ఏ యజ్ఞ విభ్రష్టేష్టి చెప్పఁబడినదో అందలి ప్రథమ ద్వితీయ హవిస్సుల యాజ్యాను వాక్యల ప్రతీకములు ప్రదర్శింపఁబడుచున్నవి.)

1. అర్థము: స ప్రత్నవన్నితి: "స ప్రత్నవ న్నవీయసా" ఇత్యాది అనువాక్య. నికావ్యా వేధసః" ఇత్యాది యాజ్య. ఈ రెండును ఆగ్నేయమైన హవిస్సునందు చూడవలయును. అదియు "హిరణ్యగర్భ ఆపో హ" (ii-2-12) అను అనువాకమందు వ్యాఖ్యానింపఁబడినది. "ఇంద్రం వో విశ్వతస్పరి" ఇత్యాది అనువాక్య. "ఇంద్రం నరో నేమధిత" ఇత్యాది యాజ్య. ఈ యుభయమును ఐన్ద్రిమైన హవిస్సునందు చూడవలయును. అదియు ప్రథమ కాండముయొక్క ఆఱవ ప్రపాఠకమందు వ్యాఖ్యానింపఁబడినది.

2. అర్థము: (ఇంక సోమ దేవతాకమైన హవిస్సుయొక్క పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే సోమ రాజన్=రాజవైన ఓ సోముఁడా! త్వమ్=నీవు, విశ్వతః=సమస్తమైన, అఘాయవః=మా కుపద్రవమును కోరునట్టి పాపసంఘము నుండి, నః=మమ్ము, రక్షా=రక్షింపుము. (రక్షా=రక్ష.) త్వావతః=నీవంటి ప్రభువుయొక్క, సఖా=మిత్రుఁ డొకానొకఁడు (సమర్థుఁ డయ్యును నీ అనుగ్రహమువలన మమ్ము,) న రిష్యేత్=హింసింపఁడు.

తాత్పర్యము: ఓ సోమరాజా! నీవు మాకు ఉపద్రవమును కోరునట్టి సమస్త పాపసంఘమునుండి మమ్ము రక్షింపుము. నీవంటి ప్రభువుయొక్క సఖుఁడు ఒకఁడు సమర్థుఁడయ్యును నీ యనుగ్రహమువలన మమ్ము హింసింపఁడు.

3. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) రాజన్ సోమః=రాజవైన ఓ సోముఁడా! తే=నీకు, దివి=స్వర్గ మందు, యా ధామాని=ఏ స్థానములు (సన్తి=కలవో,) పృథివ్యామ్=భూమియందు, యా=ఏ స్థానములు, (సన్తి=కలవో,) పర్వతేషు=పర్వతములయందును, ఓషధీషు=ఓషధులయందును, అప్సు=జలములందును, యా=ఏ స్థానములు, (సన్తి=కలవో,) తేభిః విశ్వైః (సహితః)=ఆ సర్వస్థానములతో కూడినవాఁడవు, సుమనాః=శోభన మనస్కుఁడవు, భూత్వా=అయి, అహేడన్=క్రోధ రహితుఁడ వగుచు, హవ్యా=మా హవిస్సులను, ప్రతి గృభాయ=ప్రతిగ్రహింపుము.

తాత్పర్యము: రాజవైన ఓ సోముఁడా! నీకు స్వర్గమందును, భూమియందును, పర్వతములందును, ఓషధులందును జలములందును ఏ స్థానములు కలవో, ఆ సర్వ స్థానములతో కూడినవాఁడవు, శోభన హృదయుఁడవునై కోపము లేనివాఁడ వగుచు మా హవిస్సులను ప్రతిగ్రహింపుము. నీ వే స్థానమునం దున్నను అచ్చట నుండి వచ్చి మే మిచ్చు హవిస్సును స్వీకరింపు మని భావము.

4. అర్థము: ("అగ్నీషోమీయ మేకాదశ కపాలం నిర్వపేద్యం కామో నోపనమేత్" ఎవనిని కోరిక పొందదో అతఁడు అగ్ని సోమ దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశ ద్రవ్యకమైన యిష్టిని చేయవలయును, అను చోట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే అగ్నీషోమౌ=ఓ అగ్నిసోములారా! సవేదసా=సమానజ్ఞానయుక్తులను, సహూతీ=సమానాహ్వాన యుక్తులను, దేవత్రా=దేవతలనడుమ, సం బభూవథుః=కలసియే యున్న వారు. యూయమ్=మీరు, గిరః=మా స్తుతులను, వనతమ్=పొందుఁడు.

తాత్పర్యము: ఓ అగ్ని సోములారా! సమాన జ్ఞానముతో కూడినవారును, సమానాహ్వానముతో కూడినవారును, దేవతల మధ్యమున కలసియే యున్నవారునగు (అనఁగా ఎప్పుడును పరస్పర వియుక్తులు కాకుండ) మీరు మా స్తుతులను పొందుఁడు.

5. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) హే సోమః=ఓ సోముఁడా! (త్వం చ నీవును), అగ్నిః చ=అగ్నియును, యువమ్=మీ రిరువురును, సక్రతూ=సమానమైన సంకల్పము కలవా రగుచు, దివి=ఆకసమందు, ఏతాని=ఈ, రోచనాని=నక్షత్రాదులను, అధత్తమ్=స్థాపించితిరి. హే అగ్నీ షోమౌ=ఓ అగ్ని సోములారా యువమ్=మీరు, గృభీతాన్=రథ్యోదకాది నిమిత్తముచే అపూతత్వాపవాదముచేతను పంకాది రూపముచే చూడఁబడిన దోషముచేతను గ్రహింపఁబడిన, సింధూన్=సర్వనదులను, అభిశస్తేః=ఆ అపవాదమునుండియు; అవద్యాత్=పంకాది దృష్టి దోషమునుండియు, అముఞ్చతమ్=విడిపించినవారైతిరి.

తాత్పర్యము: "ఓ సోముఁడా! నీవును అగ్నియు మీ రిరువురును సమాన సంకల్పము కలవారగుచు ఆకాశమం దీనక్షత్రాదులను స్థాపించితిరి. ఓ అగ్ని సోములారా! మీరు వీథులందలి నీటిచే అపూతము లను నపవాదముచేతను, బురద మొదలగు దోషములచేతను, గ్రహింపఁబడిన సర్వ నదులను ఆ అపవాదమునుండియు పంకాది దృష్టి దోషమునుండియు విడిపించినవారైతిరి. ఇదంతయు నీశ్వర కృత్యమే యైనను అగ్ని సోములు తద్రూపు లగుటచే స్తుతింపఁబడుచున్నారు.

6. అర్థము: ("అగ్నీషోమీయ మష్టాకపాలం నిర్వపేత్ బ్రహ్మవర్చసకామః" బ్రహ్మవర్చసమును కోరువాఁడు అగ్ని సోమ దేవతాకమైన అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను, అను చోట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) హే అగ్నీషోమౌ=ఓ అగ్ని సోములారా! వృషణా=కోరికలను వర్షించు (మీరు,) మే=మదీయమైన, ఇమం హవమ్=ఈ ఆహ్వానమును, సు శృణుతమ్=లెస్సగా విందురు గాక. సూక్తాని=మా సూక్తములను, ప్రతి హర్యతమ్=మనస్సుచే గ్రహింపుఁడు. దాశుషే=హవిస్సు నిచ్చిన యజమానునికొఱకు, మయః=సుఖమును, భవతమ్=సంపాదింతురు గాక. (భవతమ్=సంపాదయత మితి విద్యారణ్యమ్)

తాత్పర్యము: ఓ అగ్ని సోములారా! కోరికలను వర్షించు మీరు నా యీ ఆహ్వానమును లెస్సగా వినుఁడు. మా సూక్తములను మనస్సుచే గ్రహింపుఁడు. హవిస్సు నొసంగిన యజమానునికి సుఖమును సంపాదింపుఁడు.

7. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) మాతరిశ్వా=వాయువు, అన్యమ్=మీలో నొకఁడైన అగ్నిని, దివః=ద్యులోకస్థుఁడైన ఆదిత్యునుండి, ఆ జభార=ఆదరించెను. (తెచ్చెను.) "అ దూతో అగ్ని మభర ద్వివస్వతో వైశ్వానరం మాతరిశ్వా పరాతతః" అని శాఖాంతరమందు చెప్పబడినది. శ్యేనః=గాయత్రి యొక్క పక్షి రూపావతారుఁడై, అన్యమ్=మీలో నొకఁడైన సోముని, అద్రేః పరి=పర్వతమువలె నున్నత తమమైన ద్యులోకము యొక్క ఉపరి భాగమునుండి, అమథ్నాత్=అచ్చటనున్న సోమ రక్షకులకు పరాజయ రూపమైన క్షోభము కలిగించి తెచ్చెను. హే అగ్నీ షోమౌ=ఓ అగ్ని సోములారా!, బ్రహ్మణా=మంత్రముచే, వావృధానా=వర్ధిల్లుచున్నవారై, యజ్ఞాయ=యజ్ఞముకొఱకు, ఉరుమ్=విస్తీర్ణమైన, లోకమ్=స్థానమును, చక్రథుః ఉ=చేసినవారే యైతిరి.

తాత్పర్యము: మీలో నొకఁడైన అగ్నిని వాయువు ద్యులోకస్థుఁడైన ఆదిత్యునుండి తెచ్చెను. గాయత్రి పక్షిరూపావతారుఁడై మీలో నొకఁడైన సోముని పర్వతమువలె మిక్కిలి ఎత్తైన ద్యులోకముయొక్క ఉపరి భాగము నుండి అచ్చటనున్న సోమ రక్షకులను ఎదిరించి వారికి పరాజయ రూపమైన క్షోభ కలిగించి తెచ్చెను.

"కద్రూశ్చ వై సుపర్ణీ చ" అను అనువాకమం దిది చెప్పఁబడినది. ఓ అగ్ని సోములారా! మంత్రముచే వర్ధిల్లుచున్నవారై యజ్ఞార్థము విస్తీర్ణమైన స్థానమును చేసినవా రైతిరి. యజమానునికి ఫలభూతమైన లోకమును సంపాదించినవా రైతిరని అర్థము.

8. అర్థము: (ఇచ్చటనే వికల్పితమైన యాజ్య చెప్పఁబడుచున్నది.) హే అగ్నీషోమా!=ఓ అగ్ని సోములారా! వృషణా=కోరికలను వర్షించునట్టి, (యువామ్=మీరు,) ప్రస్థితస్య=సమర్పింపఁబడిన, హవిషః=హవిస్సుయొక్క సారమును, వీతమ్=పొందుఁడు. హర్యతమ్=ప్రతిగ్రహింపుఁడు. జుషేథామ్=సేవింపుఁడు. సుశర్మణా=శోభన సుఖముతోను, స్వవసా=శోభన రక్షణముతోను, (యుక్తా=కూడినవారు) భూతమ్=అగుఁడు. హి=ఎందువలన నిట్లు చేయుదురో అందువలన, అథ=అనంతరము, యజమానాయ=యజమానునికొఱకు, శమ్=సుఖమును, యోః=పుత్రాది మిశ్రణమును, ధత్తమ్=చేయుఁడు.

తాత్పర్యము: ఓ అగ్ని సోములారా! కోరికలను వర్షించు మీరు సమర్పింపఁబడిన హవిస్సుయొక్క సారమును పొందుఁడు. ప్రతిగ్రహింపుఁడు. సేవింపుఁడు. శోభన సుఖ యుక్తులును, శోభన రక్షణోపేతులును కండు. అనంతరము యజమానునికి సుఖమును పుత్రాదులతో కలయికయు చేయుఁడు.

9. అర్థము: ("సోమాయ వాజినే శ్యామాకం చరుం నిర్వపేత్" అన్నము కల సోమునికొఱకు శ్యామాక చరువును నిర్వాపము చేయవలెను, అనుచోట యాజ్యపురోనువాక్యల ప్రతీకలు చెప్పఁబడుచున్నది.) "ఆప్యాయస్వ సమేతు తే" ఇత్యాది పురోనువాక్య. సం తే పయాగ్ంసి" త్యాది యాజ్య. ఈ రెండును చతుర్థకాండ ద్వితీయప్రపాఠకమున "మా నో హిగ్ంసీ జ్జనితా" అను అనువాకమందు చెప్పఁబడును. అచ్చటనే వ్యాఖ్యానింపఁబడును.

10. అర్థము: ("బార్హస్పత్య మేకాదశ కపాలం నిర్వపేత్" బ్రహ్మణస్పతి దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశ ద్రవ్యకమైన యిష్టిని చేయవలెను, అను చోట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) బ్రహ్మణాం బ్రహ్మణస్పతే!=ఓ సర్వ మంత్రపతీ!, కవిం కవీనామ్=విద్వాంసుల నడుమ ప్రశస్త విద్వాంసుఁడవును, ఉపమశ్రవస్తమమ్=ఉపమానత్వముచే కీర్తి కలవారిలో మిక్కిలి ఉపమశ్రవుఁడవును, జ్యేష్ఠరాజమ్=రాజుల నడుమ జ్యేష్ఠుఁడవును, గణానాం గణపతిమ్=సర్వదేవగణ స్వామివైన, త్వా=నిన్ను, హవామహే=ఆహ్వానించుచున్నాము. (ఇట్టి గుణవిశేషములతో కూడిన నీవు,) నః=మాకు, ఊతిభిః=పాలన నిమిత్తభూతములైన సాధనములతో కూడినవాఁడవై, సాదనమ్=ఈ కర్మమం దుపవేశనమును, ఆసీద=పొందుము.

తాత్పర్యము: ఓ సర్వ మంత్రపతీ! విద్వాంసులలో ప్రశస్త విద్వాంసుఁడవును, ఉపమానత్వముచే కీర్తి గల వారిలో మిక్కిలి అధికుఁడవును, (సర్వ గుణ సంపన్నతచే నితఁడే సర్వ పదార్థములకును ఉపమాన మను కీర్తి గల వారిలో అత్యధిక కీర్తి కలవాఁడవును) రాజుల నడుమ జ్యేష్ఠుఁడవును, సర్వ దేవగణ స్వామివినైన నిన్నాహ్వానించుచున్నాము. ఏతాదృశ గుణ విశిష్టుఁడవైన నీవు మమ్ము పాలించుటకు నిమిత్త భూతములైన వస్తువులతో కూడినవాఁడవై యీ కర్మమం దుపవేశనమును పొందుము.

11. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) యః=ఏ యజమానుఁడు, శ్రద్ధామనాః=శ్రద్ధతో కూడిన మనస్సు కలవాఁడై; దేవానాం పితరమ్=దేవతలకు పాలకుఁడైన, బ్రహ్మణస్పతిమ్=బ్రహ్మణస్పతిని, హవిషా=స్వకీయమైన హవిస్సుచే, ఆ వివాసతి=విశేషముగా పరిచరించునో, (పరిచర్య చేయునో,) సః ఇత్=ఆ యజమానుఁడే, జనేన=(సహితమ్) కింకరాదులతో కూడిన, వాజమ్=అన్నమును, భరతే=గ్రహించును. స ఇత్=అతఁడే, సవిశా=వన్నునిచ్చు ప్రజతోకూడిన (వాజమ్=అన్నమును) భరతే=భరించును) (పొందును.) స ఇత్=అతఁడే, సజన్మనా=బ్రాహ్మణాది జన్మతో (కూడిన,) (వాజం భరతే=అన్నమును భరించును) సపుత్రైః=పుత్త్రులతో (కూడిన) వాజం భరతే=అన్నమును గ్రహించును. స రిత్=అతఁడే,) నృభిః=బంధువులతో (కూడిన) ధనా=ధనములను, (ద్రవ్యములను) భరతే=భరించును.

**తాత్పర్యము:** ఏ యజమానుఁడు శ్రద్ధతో కూడిన మనస్సు కలవాఁడై దేవతలకు పాలకుఁడైన బ్రహ్మణస్పతికి స్వకీయమైన హవిస్సుతో విశేషముగా పరిచర్య చేయునో, ఆ యజమానుఁడే కింకరాదులతోడను, పశ్వాసంగు వ్రజతోడను, బ్రాహ్మణాది జన్మముతోడను, పుత్రులతోడను కూడిన అన్నమును పొందును. అతఁడే బంధువులతో కూడిన ద్రవ్యములను పొందును.

**12. అర్థము:** (ఇచ్చటనే) వికల్పితమైన యాజ్య లేక ఉపహోమ మంత్రము చెప్పఁబడుచున్నది.) సః=ఆ దేవుఁడు, సుష్టుభా=శోభనములగు సామావయవములైన స్తోభములు గల మంత్ర గణముచే, ఋక్వవా=బహువిధములైన ఋక్కులు గల మంత్రగణముచే, రవేణ గణేన=ధ్వనియుక్తమైన మంత్రగణముచే, తుష్టః=తుష్టుఁడై, ఫలిగమ్=ఫలము గల యజమానుని పొందు, బలమ్=ప్రబలమైన ప్రతిబంధమును, రురోజ=భంజించెను. హవ్యసూదః=హవిస్సును భుజించువాఁడును, కనిక్రదత్=అహా! హవిస్సు స్వాదుతరముగా నున్నదని క్రందనము చేయువాఁడును అగు, బృహస్పతిః=బృహస్పతి, వావశతీః=స్తనములు చేఁపుటచే పత్సములను గూర్చి అంభారవ మొనరించునట్టి, ఉస్రియాః=గోవులను, ఉదాజత్=ఉత్కర్షతో వాని గృహమును గూర్చి ప్రేరించును.

**తాత్పర్యము:** ఆ దేవుఁడు శోభనములైన సామాయవములైన స్తోభములు గల మంత్రముచేతను, బహువిధములైన ఋక్కులు గల మంత్రగణముచేతను, ధ్వనియుక్తమైన మంత్రగణముచేతను తుష్టుఁడగుచు ఫలము గల యజమానునికి గలుగు ప్రబలమైన ప్రతిబంధమును భంజించెను. హవిర్భోక్తయు, అహో! హవిస్సు స్వాదుతరముగా నున్నదని ప్రశంసించువాఁడును అగు బృహస్పతి స్తనములు చేఁపుటచే పాలీయవలెనని దూడలను గూర్చి అంభారవము నొనరించు గోవులను వానికి సంబంధించిన గృహములను గూర్చి ప్రేరించును.

**13. అర్థము:** ("ఏతామేవ నిర్వపేద్యః కామయేత బ్రహ్మన్విశం వినాశయేయ మితి మారుతీ యాజ్యానువాక్యే కుర్యాత్" (ఎవఁడు బ్రాహ్మణ జాతియందు వైశ్యుఁడు లోఁబడునట్లు చేయవలెనని కోరునో అతఁడు మరుద్దేవతాకములైన యాజ్యానువాక్యలను చేయవలయును, అని విధింపఁబడిన వాని ప్రతీకలు చూపఁబడుచున్నవి.) 'మరుతో యద్ధ వః" అనునది అనువాక్య. "యా వః శర్మ" అనునది యాజ్య. ఈ రెండును ప్రథమ కాండము యొక్క పంచమ ప్రపాఠకమునందు వ్యాఖ్యానింపఁబడినవి.

**14. అర్థము:** (అర్యమ్ణే చరుం నిర్వపే త్సువర్గకామః" అని చతుర్థానువాకమునందు విధి విహిత మైనదో అచ్చట పురోనువాక్య చెప్పఁబడుచున్నది. "అసౌ వా ఆదిత్యో ఒర్యమా" అను శ్రుతివలన అర్యమన్ శబ్ద మాదిత్యుని చెప్పుచున్నది.) అర్యమా=ఆదిత్యుఁడు, ఆయాతి=వచ్చుచున్నాఁడు, ఇంద్రాభేదోపచారముచే ఇంద్ర ధర్మములచే స్తుతింపఁబడుచున్నాఁడు. వృషభః=కోరికలను వర్షించువాఁడు, తువిష్మాన్=మహాబలుఁడు, వసూనాం దాతా=ధనముల నిచ్చువాఁడు, పురుహూతః= బహుయజ్ఞములందు ఆహూతుఁడైనవాఁడు, అర్హన్=స్వర్గము నిచ్చుటకు యోగ్యుఁడు, సహస్రాక్షః=వేయి కన్నులు కలవాఁడు, గోత్రభిత్=పర్వతములను భేదించినవాఁడు, వజ్రబాహుః=వజ్రము బాహువునందు కలవాఁడు, అయిన, దేవః=దేవుఁడు, అస్మాసు=మాయందు, ద్రవిణమ్=ధనమును, దధాతు=స్థాపించుఁగాక.

**తాత్పర్యము:** ఆదిత్యుఁడు వచ్చుచున్నాఁడు. కోరికలను వర్షించువాఁడును, మహాబలుఁడును, ధనదాతయు, బహుయజ్ఞములందు పిలువఁబడినవాఁడును, స్వర్గము నిచ్చుటకు యోగ్యుఁడును, సహస్రాక్షుఁడును, పర్వతములను భేదించినవాఁడును, వజ్రపాణియు, అగు దేవుఁడు మాయందు ధనమును స్థాపించుఁగాక. (ఇచ్చుఁగాక)

**15. అర్థము:** హే అర్యమన్ రాజన్!=రాజువైన ఓ ఆదిత్యుఁడా!, తే=త్వదీయములైన, దేవయానాః=దేవతలు వెళ్లుటకు తగిన, యే=ఏ, బహవః పన్థానః=పెక్కు మార్గములు, ఆ దివః=స్వర్గపర్యంతము, చరన్తి=వర్తిల్లుచున్నవో, హే దేవ!=ఓ దేవుఁడా, తేభిః=ఆ మార్గములచే, నః=మాకు, మహి శర్మ=గొప్ప సుఖమును, యచ్ఛ=ఇమ్ము. ద్విపదే=మాకు సంబంధించిన (రెండు పాదములు కల) మనుష్యునికొఱకు, శమ్ భవ=సుఖకరుఁడ వగుము. చతుష్పదే=గోవు మొదలైన పశుజాతికొఱకు, శమ్ భవ=సుఖకరుఁడవు కమ్ము.

తాత్పర్యము: రాజవైన ఓ ఆదిత్యుఁడా! దేవతలు వెళ్లుటకు తగిన నీకు సంబంధించిన ఏ బహుమార్గములు స్వర్గపర్యంతము వెళ్లుచున్నవో, ఓ దేవా! ఆ మార్గములచే మాకు గొప్ప సుఖముల నిమ్ము. మాకు సంబంధించిన మనుష్యునకు సుఖకరుఁడవు కమ్ము. గవాది రూపమైన చతుష్పాత్తులకు సుఖకరుఁడవు కమ్ము. "అర్యమ్ణే చరుం నిర్వపేద్యః కామయేత దానకామా యే ప్రజాః స్యుః", "అర్యమ్ణే నిర్వపేద్యః కామయేత స్వస్తి జనతామియామ్" అను వీనికి కూడ నివే యాజ్యానువాక్యలు.)

16. అర్థము: ("యో రాజన్య ఆనుజావరః స్యాత్తస్మా ఏత మైన్ద్రం మానుషాక మేకాదశకపాలం నిర్వపేత్" అనుచోట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) బుధ్నాత్ అగ్రమ్=కర్మారంభమునుండి సమాప్తివఱకు, అఙ్గిరోభిః గృణానః=అంగిరుఁడు అను పేరు గల మునిచేతను, తత్సదృశులైన ఋత్విక్కులచేతను స్తుతింపఁబడుచున్న, ఇన్ద్రః=ఇంద్రుఁడు, పర్వతస్య=పర్వతమువలె సర్వాధారుఁడైన రాజునకు, దృంహితాని=సమానులైన అన్యులచే చేయఁబడుచున్న ద్రోహ విశేషములను, ఏషామ్=సమానులైన వీరియొక్క, కృత్రిమాణి=బలవంతముగ సంపాదింపఁబడిన, రోధాంసి=శ్రేష్ఠతా ప్రతిబంధకములైన అవరోధములను, రుజత్=నశింపఁజేయుచు, వ్యైరత్=విగతముల నొనరించెను. (ఇవన్నియు ఎప్పుడు చేసెననఁగా) సోమస్య=సోమపానమునకు సంబంధించిన, మదే సతి=మదము కలుగుచుండఁగ, ఇన్ద్రః=ఇంద్రుఁడు, తా (తాని)=ఆ, ద్రోహనివారణాది కర్మలను, చకార=చేసెను.

తాత్పర్యము: కర్మారంభమునుండి సమాప్తివఱకును అంగిరుఁడు అను పేరు గల మునిచేతను, ఆ మునితో సదృశులైన ఋత్విక్కులచేతను స్తుతింపఁబడుచున్న ఇంద్రుఁడు పర్వతమువలె సర్వాధారుఁడైన రాజునకు సమానులైన ఇతరులచే చేయఁబడుచున్న ద్రోహవిశేషములను ఈ సమానులయొక్క బలవంతముగా సంపాదించఁబడిన శ్రేష్ఠతా ప్రతిబంధకము లయిన అడ్డంకులను ఛేదించుచు విగతముల నొనరించెను. సోమపాన సంబంధమైన మదము కలుగుచుండఁగ ఇంద్రుఁడా ద్రోహ నివారణాది కర్మలను చేసి యుండెను.

17. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) ఇన్ద్రః=ఇంద్రుఁడు, నదీనామ్=నదులయొక్క, బుధ్నాత్ అగ్రేణ=మూలమునుండి అగ్రమువఱకు, మానైః=మానదండములచే, వి మిమాయ=విశేషముగ నిశ్చయించెను. (నిశ్చయించి,) నదీనామ్=నదులయొక్క, ఖాని=జల ప్రవాహార్థములైన అవకాశములను గూర్చి, వజ్రేణ=వజ్రముచే, అతృణత్=జలప్రవాహ నిరోధకములైన పర్వతములను హింసించెను. దీర్ఘయాథైః=దీర్ఘములైన ప్రవాహములకు గమనోపయుక్తములైన, పథిభిః(యుక్తాన్ నదీవిశేషాన్)=మార్గములతో కూడిన నదీ విశేషములను, అసృజత్=సృజించెను. (ఇచ్చట నతనికి గొప్ప ప్రయాసము ఏదియును లేదు.) వృథా=ఇది అంతయు వ్యర్థము. సోమస్య=సోమ పానమునకు సంబంధించిన, మదే=మదము కల్గుచుండఁగా, ఇన్ద్రః=ఇంద్రుఁడు, తా చకార= ఆ ద్రోహనివారణాది కర్మలను చేసెను.

తాత్పర్యము: ఇంద్రుఁడు నదులయొక్క మూలమునుండి అగ్రమువఱకు మానదండములచే విశేషముగ నిశ్చయించెను. నిశ్చయించి నదులకు జల ప్రవాహార్థములైన అవకాశములను కల్గించుటకై ఆ ప్రవాహములను నిరోధించు పర్వతములను హింసించెను. దీర్ఘములగు ప్రవాహములకు గమనోపయుక్తములైన మార్గములతో కూడిన నదీ విశేషములను సృజించెను. ఇందాతనికి ప్రయాసము ఏమియు లేదు. ఇది అంతయు వ్యర్థము. లోకమున గోళ్లతో తృణ చ్ఛేదాది వ్యర్థచేష్టలను జనులు ఎట్లు చేయుదురో అట్లని అర్థము. సోమపాన సంబంధమైన మదము కల్గుచుండఁగ ఈ కార్యముల నన్నిటిని ఇంద్రుఁ డొనరించెను. నఖాలంభన మాత్రముచే నదులను సృజించు ఇంద్రునికి శ్రైష్ఠ్యము పొందుటయందు ఏమి ప్రయాసమని అర్థము.

18. అర్థము: ("యో బ్రాహ్మణ ఆనుజావరః స్యాత్తస్మా ఏతం బార్హస్పత్య మానుషాకం చరుం నిర్వపేత్" అనుచోట పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) విద్వాన్=సర్వజ్ఞుఁడైన, యః=ఏ బృహస్పతి, అస్య=బ్రాహ్మణుఁడైన ఈ యజమానునియొక్క, బన్ధుమ్=సమానుల నడుమ అనుకూలుని, ప్రజజ్ఞే=బాగుగా నెఱుంగునో, యతః=ఎందువలన, దేవః=(ఈ) దేవుఁడు, విశ్వాని జనిమా=సర్వ ప్రాణులయొక్క సర్వ జన్మములను, వివక్తి=మాటిమాటికిని చెప్పునో, (అందువలన అభిజ్ఞత్వము నిశ్చయింపఁబడుచున్నది. అభిజ్ఞుఁడైన బృహ

స్పతి.) బ్రహ్మణః=వేదముయొక్క, మధ్యాత్=నడుమనుండి, నీచాత్=నీచమునుండి, ఉచ్చా=ఉన్నతమైనదానినుండి, (మధ్యమ భాగమునుండియు, అధమ భాగమునుండియు, ఉత్తమభాగమునుండియు. బ్రహ్మ=పరివృఢమైన (వ్యాప్తమైన) కర్మను, ఉజ్జభార=ఉద్ధరించెను. స్వధయా=శ్రేష్ఠతా ప్రాపణ లక్షణ మయిన అమృతముచే యజమాను నభిలక్షించి, ప్రతస్థౌ=ప్రస్థాన మొనరించెను.

తాత్పర్యము: సర్వజ్ఞుఁడైన బృహస్పతి బ్రాహ్మణుఁడైన యజమానునికి సమానుల నడుమ అనుకూలుని బాగుగా నెఱుంగును. ఎందువలన ఈ దేవుఁడు సర్వ ప్రాణులయొక్క సర్వజన్మములను మాటిమాటికి చెప్పునో, అందుచే అతని అభిజ్ఞత్వము నిశ్చయింపఁబడుచున్నది. అభిజ్ఞుఁడైన ఈ బృహస్పతి మధ్యమ భాగమునుండియు, ప్రథమ భాగమునుండియు, ఉత్తమ భాగమునుండియు, పరివృఢమైన కర్మను ఉద్ధరించెను. శ్రేష్ఠతా ప్రాపణ లక్షణమైన అమృతముతో అతఁడు యజమానుని గూర్చి బయలుదేఱెను. సమానుల నడుమ శ్రేష్ఠత్వము నొసంగుటకై యజమానుని సమీపమునకు వచ్చెనని అర్థము.

19. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) మహాన్=సామర్థ్యముచే అధికుఁడైన బృహస్పతి, మహీ=ప్రౌఢమైన పృథివ్యంతరిక్షములను, ద్యామ్=ద్యులోకమును, సద్మ=మనుష్యులయొక్క గృహమును, పార్థివం చ రజః=పృథ్వీ సంబంధమైన ధూళిని, జాతః=ఉత్పత్తి మాత్రముచేతనే, వ్యస్తభాయత్=వివిధముగా స్తంభింపఁ జేసెను. యస్య=ఏ యజమానునికి, సమ్రాట్=(పైని చెప్పఁబడిన రీతిని,) సామ్రాజ్యమును పొందిన, బృహస్పతిః=బృహస్పతి, దేవతా=దేవతయో, సః=ఆ యజమానుఁడు, జనుషా=జన్మ మాత్రము చేతనే, బుధ్నాత్ అగ్రం అభి=ఆయుస్సుయొక్క (అనుష్ఠీయమాన కర్మముయొక్క) మూలము మొదలుకొని సమాప్తి పర్యంతము, ఆష్ట=వ్యాపించినవాఁ డయ్యెను.

తాత్పర్యము: సామర్థ్యముచేత అధికుఁడైన బృహస్పతి, ప్రౌఢమైన పృథివ్యంతరిక్షములను ద్యులోకమును, మనుష్యులయొక్క గృహములను, పృథివీ సంబంధమైన ధూళిని ఉత్పత్తి మాత్రముచేతనే వివిధముగా స్తంభింపఁజేసెను. ఇదంతయు ఈశ్వరునియొక్క పనియే అయినను తదభిన్నుఁడు అగుటచే బృహస్పతి స్తుతింపఁబడుచున్నాఁడు. లేదా పరమేశ్వరానుగ్రహమువలన ఇతఁడే లోకత్రయాదికమును స్వ స్వ వ్యాపార దక్షము నొనరించెను. ఏ యజమానునికి పైని చెప్పఁబడిన రీతిగా సామ్రాజ్యమును పొందిన బృహస్పతి దేవతయో ఆ యజమానుఁడు జన్మ మాత్రముచేతనే ఆయుస్సుయొక్క కాని చేయఁబడుచున్న కర్మముయొక్క కాని మూలము మొదలుకొని సమాప్తివఱకును వ్యాపించినవాఁ డయ్యెను. ఇట్టి బృహస్పతియొక్క అనుగ్రహముతో కూడినవాఁడై సర్వవిధముల శ్రేష్ఠత్వమును పొందునని అభిప్రాయము.

20. అర్థము: యః=ఏ బృహస్పతి, (జగత్తుయొక్క కాని, దేహముయొక్క, కాని, కర్మముయొక్క కాని,) బుధ్నాత్ అగ్రమ్=మూలము మొదలుకొని అవసానము వఱకును, ఓజసా=స్వ బలముచేత, అభ్యర్తి=పొందునో, బృహస్పతిమ్=ఆ బృహస్పతిని, దేవాః=ఇతర దేవతలు, ఆ వివాసన్తి=వచ్చి విశేషముగ పరిచరింతురు. (బృహస్పతి,) బలమ్=యజమానునికి సంబంధించినవారిలో ప్రబలుఁడైన పురుషుని, భినత్=భేదించును. (ప్రాతికూల్యమునుండి నివారించును.) పురః=సమానులయొక్క పురములను, వి దర్దరీత్=ప్రాతికూల్య నివారణము కొఱకు మాటిమాటికిని చీల్చివైచెను. కనిక్రదత్=ఉత్సాహముతో శబ్ద మొనరించుచు, సువః=తత్సదృశమైన శ్రేష్ఠత్వమును, అపః=తత్సాధనమైన సర్వ జల క్షేత్రాదికమును, జిగాయ=జయించెను.

తాత్పర్యము: ఏ బృహస్పతి జగత్తుయొక్క కాని, దేహముయొక్కకాని, కర్మముయొక్కగాని, మూలము మొదలుకొని అవసాన పర్యంతము స్వ బలముచే పొందునో, ఆ బృహస్పతి కితర దేవతలు వచ్చి అధికముగా పరిచర్య చేయుదురు. బృహస్పతి యజమాన సంబంధుల నడుమ ప్రబలుఁడైన పురుషుని భేదించును. (ప్రాతికూల్యమునుండి నివారించును.) సమానులయొక్క పురములను ప్రాతికూల్య నివారణముకొఱకు మాటిమాటికిని ఛేదించెను. ఉత్సాహముతో శబ్దము నొనరించుచు తత్సదృశమైన శ్రేష్ఠత్వమును, తత్సాధనమైన జల క్షేత్రాదికమును జయించెను. యజమానుని నిమిత్తమై సంపాదించెనని అర్థము.

**చతుర్దశానువాకము సమాప్తము.**

**తృతీయ ప్రపాఠకము సమాప్తము.**

# అథ ద్వితీయకాణ్డే చతుర్థః ప్రపాఠకః ।

## తత్ర ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్

మూలము: [1]దేవా మనుష్యాః పితర స్తేఽన్యత అసన్నసురా రక్షాగ్ంసి పిశాచా స్తేఽన్యత స్తేషాం దేవానా ముత యదల్పం లోహిత మకుర్వ న్తద్రక్షాగ్ంసి రాత్రీభి రసుభ్న న్తాన్త్సుబ్ధా న్మృతా నభివ్యౌచ్ఛ న్తే దేవా అవిదు ర్యో వై నోఽయం మ్రియతే రక్షాగ్ంసి వా ఇమం ఘ్నన్తీతి తే రక్షాగ్ంస్యుపామన్త్రయన్త తాన్యబ్రువన్వరం వృణామహై యత్ (౧)అసురా ఞ్జయామ తన్నః సహాసదితి తతో వై దేవా అసురా నజయన్తే ఽసురాఞ్జిత్వా రక్షాగ్ంస్యపానుదన్త తాని రక్షాగ్ంస్యనృత మక ర్తేతి సమన్తం దేవా న్పర్యవిశ న్తే దేవా అగ్నావనాథన్త తే ఽగ్నయే ప్రవతే పురోడాశ మష్టాకపాలం నిరవప న్నగ్నయే విబాధవతే ఽగ్నయే ప్రతీకవతే యదగ్నయే ప్రవతే నిరవప న్యాన్యేవ పురస్తా ద్రక్షాగ్ంసి (౨)ఆసన్తాని తేన ప్రాణుదన్త యదగ్నయే విబాధవతే యాన్యేవాభితో రక్షాగ్ంస్యాస న్తాని తేన వ్యబాధన్త యదగ్నయే ప్రతీకవతే యాన్యేవ పశ్చాద్రక్షాగ్ంస్యాస న్తాని తేనాపానుదన్త తతో దేవా అభవ న్పరాఽసురా [2]యో భ్రాతృవ్యవా న్త్స్యాత్స స్పర్ధమాన ఏతయేష్ట్యా యజేతాగ్నయే ప్రవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే దగ్నయే విబాధవతే (౩)అగ్నయే ప్రతీకవతే యదగ్నయే ప్రవతే నిర్వపతి య ఏవాస్మాచ్ఛ్రేయా న్భ్రాతృవ్య స్తం తేన ప్రణుదతే యదగ్నయే విబాధవతే య ఏవైనేన సదృ జ్ఞం తేన విబాధతే యదగ్నయే ప్రతీకవతే య ఏవాస్మా త్పాపీయా న్తం తేనాప నుదతే

[3]ప్ర శ్రేయాగ్ంసం భ్రాతృవ్యం నుదతే ఽతి సదృశం క్రామతి నైనం పాపీయా నాప్నోతి య

ఏవం విద్వా నేతయేష్ట్యా యజతే ॥౪॥

(వృణామహై యత్పురస్తా ద్రక్షాగ్ంసి వపేదగ్నయే విబాధవత ఏవం చత్వారి చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే ప్రథమోఽనువాకః।

## వేదార్థదీపిక

**అవతారిక:** ద్వితీయ తృతీయ ప్రపాఠకములందు కామ్యేష్టులు కొన్ని చెప్పఁబడినవి. తదవశిష్టములైన ఇష్టులు ఈ చతుర్థ ప్రపాఠకమునందు విధింపఁబడుచున్నవి. శత్రువుతో స్పర్ధ వహించుచున్నవాఁడు చేయఁదగిన త్రిహవిష్కమైన ఒకానొక ఇష్టిని విధించుటకు ముందు తత్స్తుతి యీ ప్రథమానువాకమునందు చేయఁబడుచున్నది.

1. **అర్థము:** దేవాః=దేవతలు, మనుష్యాః=మనుష్యులు, పితరః=పితృదేవతలు, అన్యతః=మఱియొక పక్షమున, ఆసన్=ఉండిరి. అసురాః=అసురులు, రక్షాంసి=రక్షస్సులు (విభీషణాది జాతీయులు) పిశాచాః=పిశాచ జాతీయులు, (యే=ఎవరు, సన్తి=కలరో,) తే=వారు, అన్యతః=వేఱొక పక్షమున, ఆసన్=ఉండిరి. ఉత=మఱియు, (యుద్ధే=దేవాసుర యుద్ధమునందు,) తేషాం దేవానామ్=ఆ దేవతలకు, యత్ అల్పమ్ లోహితమ్=ఏ అల్పమైన గాయమును, (అన్యే=ఇతరులు,) అకుర్వన్=చేసిరో, రక్షాంసి=రక్షోజాతీయులు, తత్=ఆ గాయమును, రాత్రీభిః=రాత్రులందు, (సప్తమ్యర్థే తృతీయా విభక్తిః) అసుభ్నన్=ఏదియో ఒక విష ప్రయోగముచేత క్షోభ కలదిగాఁ జేసిరి. సుబ్ధాన్ తాన్=క్షోభ చేయఁబడిన ఆ దేవతలను, మృతాన్=మరణించినవారినిగా, అభిలక్ష్య=అభిలక్షించి (చూచి), (రాత్రిః) వ్యౌచ్ఛత్=రాత్రి గడచినది (తెల్లవాఱినది). నః=మనలో, యః అయం వై=ఏ ఇతఁడైతే, మ్రియతే=చనిపోవుచున్నాఁడో, ఇమమ్=ఇతనిని, రక్షాంసి వా=రాక్షసులే, ఘ్నన్తీతి=చంపుచున్నారని, తే దేవాః=ఆ దేవతలు, అవిదుః=తెలిసికొనిరి. తే=ఆ దేవతలు, రక్షాంసి=రాక్షసులను, ఉపామన్త్రయన్త=దగ్గఱకు పిలిచిరి (ఆహ్వానించిరి.) అసురాన్=అసురులను, జయామ యత్=జయించుచో, తత్=అప్పుడు, నః=మాకు, సహాసత్ ఇతి=విజయ ఫలమునందు భాగము కావలెనని, తాని=ఆ రక్షస్సులు, వరమ్=వరమును, వృణామహై=కోరుదుమని, అబ్రువన్=పలికిరి. తతః=అట్లు చేయుటవలన, తే దేవాః=ఆ దేవతలు, అసురాన్=అసురులను, అజయన్=జయించిరి. తే=ఆ దేవతలు, అసురాన్=అసురులను, జిత్వా=జయించి, రక్షాంసి=రాక్షసులను, అప నుదన్త=(తమ పక్షమునుండి) పోఁదోలిరి. తాని రక్షాంసి=ఆ రాక్షసులు, అనృతమ్ అకర్తేతి=దేవతలు అసత్యము నాడిరని, దేవాన్=దేవతలను, సమన్తమ్=అంతటను, పర్యవిశన్=పరివేష్టించిరి (చుట్టు ముట్టిరి). తే దేవాః=ఆ దేవతలు, అగ్నౌ=అగ్నియందు, (అగ్నిని. ద్వితీయార్థే సప్తమీ) అనాథన్త=స్వకార్యసిద్ధిని యాచించిరి. ("నాథృ=యాఞ్చోపతాపైశ్వర్యాశీష్షు" అను యాచ్ఞార్థకమైన నాథృ ధాతువునకు 'అనాథన్త' అనునది లఙన్త రూపము.) తే=ఆ దేవతలు, (యాచిత్వా=యాచించి,) ప్రవతే='ప్ర' శబ్ద ఘటిత "ప్ర ప్రాయ మగ్ని ర్భరతస్య"త్యాది యాజ్యా పురోనువాక్య మంత్ర ప్రతిపాద్యుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది పాత్రములందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిరవపన్=నిర్వాపము చేసిరి. తతః=పిమ్మట, విబాధవతే="విపాజసా పృథునే"త్యాది మంత్ర ప్రతిపాద్యుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, నిరవపన్=అష్టాకపాల పురోడాశ రూప హవిస్సును నిర్వాపము చేసిరి. తతః=పిమ్మట, ప్రతీకవతే="స త్వమగ్నే ప్రతీకేనే"త్యాది మంత్రప్రతి

పాద్యుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, నిరవపన్=అష్టాకపాల పురోడాశమును నిర్వాపము చేసిరి. ప్రవతే అగ్నయే=ప్ర శబ్ద ఘటిత మంత్ర ప్రతిపాద్యుఁడైన అగ్నికొఱకు, యత్=ఏ పురోడాశ హవిస్సును, నిరవపన్=(దేవతలు) నిర్వాపము చేసిరో, పురస్తాత్=తూర్పుదిక్కునందు, యాని రక్షాంసి=ఏ రాక్షసులు, ఆసన్=ఉండిరో, తాన్యేవ=ఆ రాక్షసుల నందఱినే, (దేవాః=దేవతలు) తేన=ఆ ప్రథమ హవిస్సుచేత, ప్రాణుదన్త=పాఱఁదోలిరి. విబాధవతే అగ్నయే=విబాధ శబ్ద ఘటిత మంత్ర ప్రతిపాద్యుఁడైన అగ్నికొఱకు, యత్ నిరవపన్=ఏ హవిస్సును నిర్వాపము చేసిరో, యాన్యేవ రక్షాంసి=ఏ రాక్షసులైతే, అభితః=దేవతల కంతటను, (దక్షిణోత్తర పార్శ్వములందు) ఆసన్=ఉండిరో, తాని=ఆ రాక్షసులను, తేన=ఆ ద్వితీయ హవిస్సుచేత, వ్యబాధన్త=విశేషముగ బాధించిరి. ప్రతీకవతే అగ్నయే="స త్వ మగ్నే ప్రతీకవతే" ఇత్యాది మంత్ర ప్రతిపాద్యుఁడైన అగ్నికొఱకు, యత్=ఏ హవిస్సును, నిరవపన్=నిర్వాపము చేసిరో, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, యాన్యేవ రక్షాంసి=ఏ రాక్షసులైతే, ఆసన్=ఉండిరో, తాని=ఆ రాక్షసులను, తేన=ఆ తృతీయ హవిస్సుచేత, అపానుదన్త=పోఁదోలిరి. తతః=అప్పుడు, దేవాః=దేవతలు, (విజయినః) అభవన్=విజయము కలవారైరి. అసురాః=అసురులు, పరాభవన్=పరాభూతులైరి.

తాత్పర్యము: దేవతలకు అసురులకు వేఱు వేఱుగా సైన్యము కలదు. ఒక పక్షమున దేవతలు, మనుష్యులు, పితృదేవతలు ఉండిరి. మఱియొక పక్షమున అసురులు, రాక్షసులు, పిశాచములు ఉండిరి. ఆ రెండు పక్షములకు యుద్ధము జరిగెను. ఆ యుద్ధమునందు చిన్న దెబ్బచేతనే తగిలిన దేవతల గాయమును అసుర పక్షమునందలి రాక్షసులు ప్రతిదినము రాత్రులందు వచ్చి ఏదియో యొక విషప్రయోగముచేత క్షోభ కలుగునట్లుగాఁ జేసిరి. ఆ క్షోభచేత ఆ దేవతలు మరణించుచుండిరి. వారు చనిపోయిన వెంటనే రాత్రులు గడచి తెల్లవారుచుండెడిది. అప్పుడు దేవతలు ఇది రాక్షసుల కృత్య మని తెలిసికొని రాక్షసులను తమయొద్దకు రమ్మని ఆహ్వానించిరి. అసుర విజయ ఫలమునందు తమకు భాగము నిచ్చినచో వత్తుమని రాక్షసులు వరము కోరుకొనిరి. దేవతలు అంగీకరించి వారి సహాయముతో అసురులను జయించి రాక్షసులను తమ పక్షమునుండి పాఱఁదోలిరి. దేవతలు అసత్యమాడిరని రాక్షసులు కోపించి వారిని సంహరించుటకై నలువైపుల ముట్టడించిరి. అప్పుడు దేవతలు స్వకార్యసిద్ధికొఱకు అగ్నిని యాచించి త్రిహవిష్కేష్టిని అనుష్ఠించిరి. అందు అష్టాకపాల సంస్కృత పురోడాశరూప ప్రథమ హవిస్సును ప్ర శబ్ద ఘటిత మంత్ర వాచ్యుఁడైన అగ్నికొఱకు నిర్వాపము చేసిరి. అట్టి ద్వితీయ హవిస్సును విబాధ శబ్ద ఘటిత మంత్ర ప్రతిపాద్యుఁడైన అగ్నికొఱకు నిర్వాపము చేసిరి. అట్టి తృతీయ హవిస్సును ప్రతీక శబ్ద ఘటిత మంత్ర ప్రతిపాద్యుఁడైన అగ్నికొఱకు నిర్వాపము చేసిరి. దేవతలు ఆ ప్రథమ హవిస్సుచేత తమ్ము తూర్పువైపున ముట్టడించిన రాక్షసులను పోఁదోలిరి. ద్వితీయ హవిస్సుచే దక్షిణోత్తర పార్శ్వములందు ముట్టడించియున్న రాక్షసులను పోఁదోలిరి. తృతీయ హవిస్సుచే పశ్చిమ పార్శ్వమున ముట్టడించియున్న రాక్షసులను పోఁదోలిరి. అప్పుడు దేవతలు విజయులైరి. రాక్షసులు పరాభూతులైరి. (దేవతలకు అసురులకు వేఱు వేఱుగా సైన్యము కలదు. అసుర సైన్యములోనే రాక్షసులు కూడఁ గలరు. అసుర రాక్షసులకు అవాంతర జాతి భేదము కలదు. న విద్యతే సురా యేషాం తే అసురాః=సుర (అమృతము) లేనివారని కాని, సురేభ్యః అన్యే అసురాః=దేవతలు కానివారని గాని వ్యుత్పత్త్యర్థము చెప్పవచ్చును. రక్షన్త్యేభ్యో రక్షాంసి. "రక్ష=పాలనే" వీరినుండి జంతువులు కాపాడఁబడును. వీరు విభీషణాదులు.)

2. అర్థము: యః=ఏ యజమానుఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు, స్యాత్=అగునో, సః=అతఁడు, స్పర్ధమానః=పరాభిభవేచ్ఛ కలవాఁడై, ఏతయా ఇష్ట్యా యజేత=ఈ త్రిహవిష్కేష్టి చేయవలెను. (1)ప్రవతే అగ్నయే=ప్రవతుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (2)విబాధవతే అగ్నయే=విబాధవంతుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. (3)ప్రతీకవతే అగ్నయే=ప్రతీకవంతుఁడైన అగ్నికొఱకు, అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్. ఈ మూఁడు మంత్రములు మూఁడు హవిస్సులకు సంబంధించినవి. (1)ప్రవతే అగ్నయే=ప్రవతుఁడైన అగ్నికొఱకు, నిర్వపతి యత్=అష్టాదశకపాల పురోడాశమును నిర్వాపము

చేయుచో, యః భ్రాతృవ్యః ఏవ=ఏ శత్రువైతే, అస్మాత్=ఈ యజమానునికంటె, శ్రేయాన్=ప్రబలుఁడో తమ్=ఆ ప్రబల శత్రువును, తేన=ఆ ప్రథమ హవిస్సుచేత, (ఏషః=ఈ యజమానుఁడు), ప్ర ణుదతే=తొలఁగించును. (2)విబాధవతే అగ్నయే=విబాధవంతుఁడైన అగ్నికొఱకు, నిర్వపతి యత్=అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయునెడల, యః సదృక్ ఏవ=ఏ శత్రువైతే సమాన బలము కలవాఁడో, తమ్=ఆ సమ బలుఁడైన శత్రువును, అనేన=ఈ ద్వితీయ హవిస్సుచేత, వి బాధతే=విశేషముగ బాధించును. (3) ప్రతీకవతే అగ్నయే=ప్రతీకవంతుఁడైన అగ్నికొఱకు, నిర్వపతి యత్=అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయునెడల, యః ఏవ=ఏ శత్రువైతే, అస్మాత్=ఈ యజమానునికంటె, పాపీయాన్=దుర్బలుఁడో, తమ్=ఆ దుర్బల శత్రువును, (ఏషః=ఈ యజమానుఁడు), తేన=ఆ మూఁడవ హవిస్సుచేత, అప నుదతే=పోఁగొట్టును.

తాత్పర్యము: ఇది ఇష్టివిధి. శత్రువులు కలిగియుండిన యతఁడు ఆ శత్రువును పరాభవింప నిచ్ఛ కలవాఁడై ఈ త్రిహవిష్కేష్టిని చేయవలెను. (1)"అగ్నయే ప్రవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపేత్." ఇది ప్రథమ హవిష్కేష్టి మంత్రము. (2)"అగ్నయే విబాధవతే అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్". ఇది ద్వితీయ హవిష్కేష్టి మంత్రము. (3)"అగ్నయే ప్రతీకవతే అష్టాకపాలం పురోడాశం నిర్వపేత్" ఇది తృతీయ హవిష్కేష్టి మంత్రము. తనకంటె ప్రబలుఁడు, సమబలుఁడు; అల్పబలుఁడు అని శత్రువులు మూఁడు విధములుగా నుందురు. ఈ త్రిహవిష్కేష్టి చేసిన యజమానుఁడు ప్రథమ హవిస్సుచే ప్రబల శత్రువును, ద్వితీయ హవిస్సుచే సమ బలుఁడైన శత్రువును, తృతీయ హవిస్సుచే అల్ప బలుఁడైన శత్రువును తొలఁగింపఁజేయును. ("ప్రవతే" "విబాధవతే" "ప్రతీకవతే" అను పదములు 1 వ వాక్య వ్యాఖ్యానమున వివరింపఁబడినవి.)

3. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగా, విద్వాన్=తెలిసికొనినవాఁడై, ఏతయా ఇష్ట్యా యజతే=ఈ త్రిహవిష్కేష్టి చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) శ్రేయాంసం భ్రాతృవ్యమ్=ప్రబలుఁడైన శత్రువును, ప్ర ణుదతే=ప్రకృష్టముగ తొలఁగించును. సదృశమ్=సమాన బలుఁడైన శత్రువును, అతిక్రామతి=అతిక్రమించును. పాపీయాన్=అల్ప బలుఁడైన శత్రువు, ఏనమ్=ఈ యజమానుని, నాప్నోతి=పొందుటలేదు. (పొందఁడు.)

తాత్పర్యము: ఈ పై విధముగఁ దెలిసికొని ఈ త్రిహవిష్కేష్టి చేసిన యజమానుఁడు ప్రబల శత్రువును ప్రకర్షగ తొలఁగించును. సమబల శత్రువును అతిక్రమించును. అల్పబల శత్రువు ఈ యజమానుని దరికే చేరలేఁడు.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]దేవాసురాః సంయత్తా ఆసన్తే దేవా అబ్రువన్యో నో వీర్యావత్తమ స్తమను సమారభామహా ఇతి త ఇన్ద్ర మబ్రువన్త్వం వై నో వీర్యావత్తమోఽసి త్వామను సమారభామహా ఇతి సో ఽబ్రవీత్తిస్రో మ ఇమా స్తనువో వీర్యావతీ స్తాః ప్రీణీతాథాసురా నభిభవిష్యథేతి తా వై బ్రూహీత్యబ్రువ న్నియ మగ్ంహోముగియం విమృధేయ మిన్ద్రియావతీ (౧)ఇత్యబ్రవీత్త ఇన్ద్రాయాగ్ంహోముచే పురోడాశ మేకాదశకపాలం నిరవప న్నిన్ద్రాయ వైమృధాయేన్ద్రాయే న్ద్రియావతే యదిన్ద్రాయాగ్ంహోముచే నిరవప న్నగ్ంహస ఏవ తేనాముచ్యన్త వైమృధాయ మృధ ఏవ తేనాపాఘ్నత యదిన్ద్రాయేన్ద్రియావత ఇన్ద్రియమేవ తేనాఽఽత్మ న్నదధత త్రయస్త్రిగ్ంశ త్కపాలం పురోడాశం నిరవప న్త్రయస్త్రిగ్ంశద్వై దేవతా స్తా ఇన్ద్ర ఆత్మన్ను సమారమ్భయత భూత్యై (౨)తాం వావ దేవా విజితి ముత్తమా మసురై ర్వ్యజయన్త [2]యో భ్రాతృవ్యవాన్త్స్యాత్స స్పర్ధమాన ఏతయేష్ట్యా యజేతేన్ద్రాయాగ్ంహోముచే పురోడాశ మేకాదశ కపాలం నిర్వపే దిన్ద్రాయ వైమృధాయేన్ద్రాయేన్ద్రియావతే ఽగ్ంహసా వా ఏష గృహీతో యస్మాచ్ఛ్రేయా న్భ్రాతృవ్యో యదిన్ద్రాయాగ్ంహోముచే నిర్వపత్యగ్ంహస ఏవ తేన ముచ్యతే మృధా వా ఏషో ఽభిషణ్ణో యస్మా త్సమానేష్వన్యః శ్రేయానుత (౩)అభ్రాతృవ్యో యదిన్ద్రాయ వైమృధాయ మృధ ఏవ తేనాపహతే యదిన్ద్రాయేన్ద్రియావత ఇన్ద్రియమేవ తేనాఽఽత్మన్ధత్తే త్రయస్త్రిగ్ంశత్కపాలం పురోడాశం నిర్వపతి త్రయస్త్రిగ్ంశద్వై దేవతా

స్తా ఏవ యజమాన ఆత్మన్నను సమారమ్భయతే భూత్యై [3]సా వా ఏషా విజితి ర్నామేష్టి

ర్య ఏవం విద్వా నేతయేష్ట్యా యజత ఉత్తమామేవ విజితిం భ్రాతృవ్యేణ వి జయతే ॥ ४ ॥

(ఇన్ద్రియావతీ భూత్యా ఉత్తైకాన్నపఞ్చాశచ్చ) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

## వేదార్థ దీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు శత్రువులు కల యతఁడు శత్రు నివృత్తికై చేయఁదగిన ఒక కామ్యేష్టి చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు శత్రువులు కలవాఁడు చేయఁదగిన విజితి సంజ్ఞకమైన కామ్యేష్టి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: దేవాసురాః=దేవతలు అసురులు, సంయత్తాః=యుద్ధ సన్నద్ధులు, ఆసన్=అయిరి. "నః=మనలో, యః=ఎవఁడు, వీర్యవత్తమః=అతిశయముగ బలము కలవాఁడో, తమ్ అను=అతని ననుసరించి, సమారభామహై ఇతి=యుద్ధసన్నాహము చేయుదు మని", తే దేవాః=ఆ దేవతలు, అబ్రువన్=పరస్పరము తమలోఁ దాము అనుకొనిరి. (హే ఇన్ద్ర!=ఓ యింద్రా!) త్వం వై=నీవే, నః=మనలో, వీర్యవత్తమః=అతిశయముగ బలము కలవాఁడవు, అసి=అగుచున్నావు. (తతః=అందువలన,) త్వామ్ అను=నిన్ను అనుసరించి, సమారభామహై ఇతి=యుద్ధసన్నాహము చేయుదు మని, తే=ఆ దేవతలు, ఇన్ద్రమ్=ఇంద్రుని గూర్చి, అబ్రువన్=పలికిరి. "మే=నాయొక్క, ఇమాః తిస్రః తనువః=ఈ మూఁడు శరీరములు, వీర్యావతీః=సామర్థ్యము కలవి. తాః=ఆ శరీరములను, ప్రీణీత=సంతృప్తి పఱచుఁడు. అథ=అనంతరము, అసురాన్=అసురులను, అభి భవిష్యథ=పరాభవించుఁడు, ఇతి=అని, సః=ఆ యింద్రుఁడు, అబ్రవీత్=పలికెను. తాః వై=ఆ శరీరములను గూర్చియే, బ్రూహి=పలుకుము (చెప్పుము,) ఇతి=అని, అబ్రువన్=దేవతలు పలికిరి. ఇయమ్=ఈ శరీరము, అంహోముక్=పాప విమోచకము. ఇయమ్=ఈ శరీరము, విమృధా=శత్రుఘాతుకము. ఇయమ్=ఈ శరీరము, వీర్యావతీ=సామర్థ్యధారకము. ఇతి=అని, అబ్రవీత్=(ఇంద్రుఁడు) పలికెను. తే=ఆ దేవతలు, అంహోముచే=పాప విమోచకమైన, ఇన్ద్రాయ=ఇంద్రుని శరీరముకొఱకు, ఏకాదశకపాలం పురోడాశమ్=పదునొకండు పాత్రములందు సంస్కృతమైన పురోడాశమును, నిరవపన్=నిర్వాపము చేసిరి. (తతః=పిమ్మట) వైమృధాయ=శత్రుఘాతకమైన, ఇన్ద్రాయ=ఇంద్ర శరీరముకొఱకు, ఏకాదశకపాలం పురోడాశమ్, నిరవపన్. (తతః=పిమ్మట,) ఇన్ద్రియావతే=అతిశయ సామర్థ్యము కల, ఇన్ద్రాయ=ఇంద్ర శరీరముకొఱకు, ఏకాదశకపాలం పురోడాశమ్, నిరవపన్. అంహోముచే ఇన్ద్రాయ=పాప విమోచకమైన ఇంద్ర శరీరముకొఱకు, యత్=ఏ హవిస్సును, నిరవపన్=నిర్వాపము చేసిరో, తేన=ఆ హవిస్సుచే, (తే=ఆ దేవతలు) అంహసః ఏవ=పాపమునుండియే, అముచ్యన్త=విడుపఁబడిరి. వైమృధాయ ఇన్ద్రాయ=శత్రుఘాతకమైన ఇంద్ర శరీరముకొఱకు, యత్=ఏ హవిస్సును, నిరవపన్=నిర్వాపము చేసిరో, తేన=ఆ హవిస్సుచేత, మృధః ఏవ=యుద్ధమే (శత్రువే) అపాఘ్నత=పోఁగొట్టఁబడెను. ఇన్ద్రియావతే=అత్యంత సామర్థ్యము కల, ఇన్ద్రాయ=ఇంద్ర శరీరముకొఱకు, యత్=ఏ హవిస్సును, నిరవపన్=నిర్వాపము చేసిరో, తేన=ఆ హవిస్సుచేత, ఇన్ద్రియమేవ=సామర్థ్యమునే, ఆత్మన్=శరీరమునందు, అదధత=ధరించిరి. త్రయ స్త్రింశత్కపాలం పురోడాశమ్=(ఒక్కొక్క శరీరమునకు పదునొకండు పాత్రముల పురోడాశము చొప్పున మూఁడు శరీరములకు మొత్తము) ముప్పదిమూఁడు పాత్రములందు సంస్కృతమైన

పురోడాశమును, నిరవపన్=నిర్వాపము చేసిరి. దేవతాః=దేవతలు, త్రయస్త్రింశత్ వై=ముప్పదిముగ్గురే కదా! ఇన్ద్రః=ఇంద్రుఁడు, తాః=ఆ ముప్పదిముగ్గురు దేవతలను, భూత్యై=ఐశ్వర్యమునకై, ఆత్మన్ అను సమారమ్భయత=స్వాధీనులనుగాఁ జేసికొనెను. (తతః=పిమ్మట,) దేవాః=దేవతలు, ఉత్తమామ్=ఉత్తమమైన, తామ్=పూర్వోక్త పాపవిమోక శత్రువధేంద్రియ ధారణ రూపమైన, విజితిం వావ=విజితినే, అసురైః=అసురులతో (యుద్ధముకొఱకు,) వ్యజయన్త=పొందిరి.

తాత్పర్యము: పూర్వము దేవాసురులు యుద్ధ సన్నద్ధులైరి. అప్పుడు దేవతలు తమలో ఎవరు ఎక్కువ సామర్థ్యము కల వారో, ఆతని ననుసరించి యుద్ధసన్నాహము చేయుదుమని అనుకొనిరి. పిమ్మట వారు ఇంద్రుని తమలో ఎక్కువ సామర్థ్యము కలవానినిగా నిర్ణయించుకొని ఆ యింద్రుఁడు చెప్పిన అతని మూఁడు శరీరములను ఒక్కొక్క శరీరమునకు ఏకాదశ కపాల సంస్కృత పురోడాశరూప హవిస్సు చొప్పున మొత్తము కలిసి ముప్పదిమూఁడు కపాలములందు సంస్కృతమైన పురోడాశరూప హవిస్సును నిర్వాపము చేయుటచే తృప్తి పఱచిరి. అందొక శరీరము పాప విమోచకము. రెండవది శత్రుఘాతకము. మూఁడవది అత్యంత సామర్థ్య వంతము. వారు ఆ హవిస్సులచే పాప విమోచకమును, వైర్యపఘాతమును, సామర్థ్య ధారణమును జేసి కొనిరి. మొత్తము హవిస్సుల సంఖ్య ముప్పదిమూఁడైనది. ఇంద్రుఁడు ఆ హవిస్సులచే ముప్పది ముగ్గురు దేవతలను స్వాధీనులనుగాఁ జేసికొనెను. అది ఐశ్వర్యముకొఱ కేర్పడుచున్నది. పిమ్మట దేవతలు అసురులతోఁ గూడ యుద్ధముకొఱకు పూర్వోక్తమైన ఆ పాపవిమోక శత్రువధేంద్రియ ధారణరూపమైన ఉత్తమ విజితిని పొందిరి. (ఇచట విజితి సంజ్ఞకేష్టి ప్రస్తుతింపఁబడినది.)

2. అర్థము: యః=ఏ యజమానుఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు, స్యాత్=అగునో, సః=ఆ యజమానుఁడు, స్పర్ధమానః=పరాభిభవేచ్ఛ కలవాఁడై, ఏతయా ఇష్ట్యా యజేత=ఈ విజితి సంజ్ఞకేష్టి చేయవలెను. (సః=ఆ యజమానుఁడు) ఇన్ద్రాయ అంహోముచే=పాప విమోచకమైన ఇంద్ర శరీరముకొఱకు, ఏకాదశ కపాలం పురోడాశమ్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశరూప హవిస్సును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (2) వైమృధాయ ఇన్ద్రాయ=శత్రుఘాతకమైన ఇంద్ర శరీరముకొఱకు, ఏకాదశకపాలం పురోడాశం నిర్వపేత్. (3) ఇన్ద్రియావతే ఇన్ద్రాయ=అత్యంత సామర్థ్యము కల ఇంద్ర శరీరముకొఱకు, ఏకాదశ కపాలం పురోడాశం నిర్వపేత్. యస్మాత్=ఏ యజమానునికంటె, భ్రాతృవ్యః=శత్రువు, శ్రేయాన్=అధిక బల వంతుఁడో, ఏషః వా=ఈ యజమానుఁడే, అంహసా=పాపముచే, గృహీతః=గ్రహింపఁబడినవాఁడు. (ఏషః=ఈ యజమానుఁడు) అంహోముచే ఇన్ద్రాయ=పాప విమోచకమైన ఇంద్ర శరీరముకొఱకు, నిర్వపతి యత్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయుచున్నచో, తేన=ఆ హవిస్సుచే, అంహసః ఏవ=పాపమునుండియే, ముచ్యతే=విడిపింపఁబడుచున్నాఁడు. (2) సమానేషు=సమానులయందు, యస్మాత్=ఏ యజమానునికంటె, అన్యః=ఇతరుఁడు, శ్రేయాన్=శ్రేష్ఠుఁడో, ఉత=లేదా, అభ్రాతృవ్యః=శత్రురహితుఁడో, ఏషః వా=ఈ యజమానుఁడే, మృధా=శత్రువుచే, అభిషణ్ణః=తిరస్కృతుఁడు, (భవతి=అగు, చున్నాఁడు). వైమృధాయ ఇన్ద్రాయ=శత్రు ఘాతకమైన ఇంద్ర శరీరముకొఱకు, ఏషః=ఈ యజమానుఁడు, నిర్వపతి యత్=ఏకాదశకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయుచున్నచో, తేన=ఆ హవిస్సుచే, మృధః ఏవ=శత్రువులనే, అపహతే=పోఁగొట్టుచున్నాఁడు. ఇన్ద్రియావతే ఇన్ద్రాయ=అత్యంత సామర్థ్యము కల ఇంద్ర శరీరముకొఱకు, నిర్వపతి యత్=పూర్వోక్త హవిస్సును నిర్వాపము చేయుచున్నచో, తేన=ఆ హవిస్సుచే, ఇన్ద్రియమేవ=సామర్థ్యమునే, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించుచున్నాఁడు. (ఏషః=ఈ యజమానుఁడు, ఆహత్య=మొత్తము కలిసి) త్రయస్త్రింశత్ కపాలం పురోడాశమ్=ముప్పదిమూఁడు కపాలములందు సంస్కృతమైన పురోడాశరూప హవిస్సును, నిర్వపతి=నిర్వాపము చేయవలెను. దేవతాః=దేవతలు, త్రయస్త్రింశత్ వై=ముప్పదిముగ్గురు కదా! యజమానః=యజమానుఁడు, తా ఏవ=ఆ దేవతలనే, భూత్యై=ఐశ్వర్యముకొఱకు, ఆత్మన్నను సమారమ్భయతే=తన యధీనులనుగాఁ జేసికొనును.

తాత్పర్యము: పూర్వోక్త (ఒకటవ వాక్య వ్యాఖ్యానమునఁజెప్పఁబడిన) ప్రవరాది విశేషణములవలె అంహోముచే ఇత్యాది విశేషణములు కూడ యాజ్యానువాక్యా గత శబ్దాభిప్రాయముచే) గాని, స్వార్థపరత్వముగఁ గాని యోజన చేయఁదగినవి. ''అగ్ంహోముచే ప్రభరేమా మనీషామ్'' ఇత్యాది మంత్రమునందు అంహోముక్ఛబ్దము కలదు. ''వి న ఇన్ద్ర మృధో జహి'' ఇత్యాది మంత్రమునందు విమృధ శబ్దము కలదు. "ఇన్ద్రియాణి శతక్రతో" ఇత్యాది మంత్రమునందు ఇన్ద్రియ శబ్దము కలదు. శత్రువులు కల యజమానుఁడు శత్రభిభవేచ్ఛ కలవాఁడై ఈ విజితి నామకేష్టిని చేయవలెను. ఈ యిష్టియందు ''ఇన్ద్రాయాగ్ంహోముచే పురోడాశ మష్టాకపాలం నిర్వపేత్'' ఇత్యాదులు మూఁడు మంత్రములు కలవు. (అర్థము వ్రాయఁబడినది.) (శ్రేష్ఠ) శత్రువుకంటె దుర్బలుఁడైన యజమానుఁడు పాపము కలవాఁడై యుండును. అట్టి యతఁడు ప్రథమ హవిస్సుచేత పాపమునుండి విముక్తుఁ డగుచున్నాఁడు. తనతో సమాను లయిన యజమానులలో తనకంటె నితరుఁడు శ్రేష్ఠుఁడు కాని, శత్రురహితుఁడు గాని అయియున్నచో, అతని శ్రేయస్త్వమును సహించని వాఁడై తా నభిభూతుఁ డగుచున్నానని బాధపడుచుండు యజమానుఁడు ద్వితీయ హవిస్సుచే అట్టి శత్రువులను పోఁగొట్టుచున్నాఁడు. తృతీయ హవిస్సుచే నింద్రియవంతుఁ డగుచున్నాఁడు. మొత్తము నిర్వాపము చేసిన హవిస్సు త్రయస్త్రింశ త్సంఖ్యాకము. దేవతలు త్రయస్త్రింశ త్సంఖ్యాకులు. ఈ యిష్టి నాచరించిన యజమానునకు ఆ దేవత లందఱు స్వాధీను లగుదురు. అయ్యది ఐశ్వర్యమునకొఱ కగుచున్నది.

3. అర్థము: సా ఏషా వా=ఆ యీ ఇష్టియే, విజితిర్నామ ఇష్టిః=విజితి నామకమైన యిష్టి. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, ఏతయా ఇష్ట్యా యజతే=ఈ విజితి నామకేష్టిని చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) భ్రాతృవ్యేణ=శత్రువుతో కూడ, (యుద్ధ్వా=యుద్ధము చేసి) ఉత్తమామ్=పాపమోక్షణాదిరూప శ్రేష్ఠమైన, విజితిమేవ=విజితినే, విజయతే, సాధించుచున్నాఁడు (పొందుచున్నాఁడు).

తాత్పర్యము: ఈ పూర్వోక్తమైన యిష్టియే విజితి సంజ్ఞకేష్టి. ఈ విధముగ తెలిసికొని విజితి సంజ్ఞకేష్టిని చేసిన యజమానుఁడు శత్రువుతో యుద్ధము చేసి పాపమోక్షణాది రూపమైన ఉత్తమ విజితినే పొందును. విశేషేణ జయన్తి అనయేతి విజితిః=ఈ యిష్టిచే విశేషముగ జయించుచున్నారని వ్యుత్పత్త్యర్థము.

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]దేవాసురాః సంయత్తా ఆస న్తేషాం గాయత్ర్యోజో బల మిన్ద్రియం వీర్యం ప్రజాం పశూ న్త్సంగృహ్యా ఽఽదాయాపక్రమ్యాతిష్ఠ త్తే ఽమన్య న్త యతరాన్వా ఇయ ముపావర్త్స్యతి త ఇదం భవిష్య న్తీతి తాం వ్యహ్వయ న్త విశ్వకర్మన్నితి దేవా దాభీత్యసురాః సా నాన్యతరాగ్ంశ్చ నోపావర్తత తే దేవా ఏతద్యజు రపశ్య [2]న్నోజోఽసి సహోఽసి బలమసి (౧)భ్రాజోఽసి దేవానాం ధామ నామాసి విశ్వమసి విశ్వాయుః సర్వమసి సర్వాయు రభిభూరి[3]తి వావ దేవా అసురాణా మోజో బల మిన్ద్రియం వీర్యం ప్రజాం పశూ నవృఞ్జత [4]యద్గాయత్ర్యపక్రమ్యాతిష్ఠ త్తస్మాదేతాం గాయత్రీతీష్టి మాహుః సంవత్సరో వై గాయత్రీ సంవత్సరో వై తదపక్రమ్యాతిష్ఠ ద్యదేతయా దేవా అసురాణా మోజో బలమిన్ద్రియం వీర్యమ్ (౨)ప్రజాం పశూ నవృఞ్జత తస్మా దేతాగ్ం సంవర్గ ఇతీష్టి మాహు [5]ర్యో భ్రాతృవ్యవా న్త్స్యాత్స స్పర్ధమాన ఏతయేష్ట్యా యజేతాగ్నయే సంవర్గాయ పురోడాశ మష్టాకపాలం నిర్వపే త్తగ్ం శృత మాసన్నమో తేన యజుషా ఽభిమృశే దోజ ఏవ బల మిన్ద్రియం వీర్యం ప్రజాం పశూ న్భ్రాతృవ్యస్య వృఙ్క్తే భవత్యాత్మనా పరా ఽస్య భ్రాతృవ్యో భవతి ॥౩॥

(బలమస్యేతయా దేవా అసురాణా మోజో బల మిన్ద్రియం వీర్యం పఞ్చచత్వారిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే తృతీయోఽనువాకః॥

## వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు విజయార్థము విజితినామకేష్టి చెప్పఁబడినది. ఈ తృతీయానువాకమునందు పరాభిభవేచ్ఛ గల శత్రుమంతునకు సంవర్గేష్టి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: దేవాసురాః=దేవతలు అసురులు, సంయత్తాః=యుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. గాయత్రీ=గాయత్రీ దేవత, తేషామ్=ఆ దేవాసురులయొక్క, ఓజః=ఓజస్సును (అష్టమ ధాతువిశేషమును) బలమ్=శరీరశక్తిని, ఇన్ద్రియమ్=దృష్ట్యాది పాటవమును, వీర్యమ్=ఉత్సాహమును, ప్రజామ్=పుత్రాది సంతానమును, పశూన్=గవాది పశువులను, సంగృహ్య=సంగ్రహించి, ఆదాయ=తీసికొని, అపక్రమ్య=(దేవాసురులనుండి) తొలఁగి, ఆ తిష్ఠత్=దూరముగ నుండెను. ఇయమ్=ఈ గాయత్రీదేవి, యతరాన్ వా=ఇరుపక్షములలో నెవరినైతే, ఉపావర్త్స్యతి=పొందఁగలదో, తే=వారు, ఇదమ్=ఈ సర్వైశ్వర్యమును గూర్చి, భవిష్యన్తీతి=(అర్హులు) అగుదురని. తే=ఆ దేవాసురులు, అమన్యన్త=తలఁచిరి, హే విశ్వకర్మన్!=ఓ విశ్వకర్మా!, ఇతి=అని, దేవాః=దేవతలు, దాభీతి=దాభీ యని, అసురాః=అసురులు, తామ్=ఆ గాయత్రిని, వ్యహ్వయన్త=విలక్షణముగ నాహ్వానించిరి. సా=ఆ గాయత్రీదేవి, నాన్యతరాన్=ఏ యొకరిని గూడ, నోపావర్తత=చేరలేదు (పొందలేదు). తే దేవాః=ఆ దేవతలు, ఏతత్ యజుః=ఈ మంత్రమును, అపశ్యన్=గాయత్రీ ప్రాప్త్యుపాయముగా చూచిరి (తెలిసికొనిరి). (విశ్వాని కర్మాణి యస్యాః సా, విశ్వకర్మా. తత్సంబోధనమ్-విశ్వకర్మన్!. సర్వ కర్మలు కలది యని సమాసార్థము. దభ్నోతి=విరోధినః హినస్తీతి దాభీ. తత్సంబోధనమ్=దాభి!. విరోధులను హింసించునది యని వ్యుత్పత్త్యర్థము.)

తాత్పర్యము: పూర్వము దేవతలు యుద్ధ సన్నద్ధులైరి. గాయత్రీదేవి ఆ దేవాసురులయొక్క ఓజోబలాదులను సంగ్రహించి తీసికొని ఆ యుభయ పక్షములనుండియు తొలఁగిపోయి దూరముగ నుండెను. ఆ గాయత్రీదేవి ఇరుపక్షములలో నెవరిని పొందునో, వారు సర్వైశ్వర్యము కలవా రగుదురని తలఁచిరి. అప్పుడు దేవతలు ఓ విశ్వకర్మా! యనియు, అసురులు ఓ దాభీ! యనియు విలక్షణ శబ్దములతో నాహ్వానించిరి. కాని ఆ గాయత్రి ఏ యొక పక్షము నొద్దకు రాలేదు. దేవతలు ఆ గాయత్రిని పొందుటకు ఉపాయముగా నొక మంత్రమును కనుఁగొనిరి.

2. అర్థము: (హే గాయత్రి! ఓ గాయత్రీదేవీ! త్వమ్=నీవు) ఓజః అసి=అష్టమ ధాతువిశేష రూపమైన ఓజస్సు వగుచున్నావు. సహః అసి=సహనరూప మగుచున్నావు. బలమ్ అసి=శరీర శక్తిరూప మగుచున్నావు. భ్రాజః అసి=దీప్తిరూప మగుచున్నావు. దేవానాం ధామ=దేవతలకు స్థానమైన స్వర్గరూపము, నామ అసి=ఇంద్రాది స్వరూపము అగుచున్నావు. విశ్వమ్ అసి=అచేతనమైన సర్వజగత్తువు అగుచున్నావు. విశ్వాయుః=సమస్తాన్నయుక్తమైనదియు, సర్వాయుః=సర్వాయుష్యములు కలదియునగు, సర్వమ్=సర్వ చేతన జగత్తువు, అసి=అగుచున్నావు. అభూః=శత్రువులను పరిభవించుదానవు.

తాత్పర్యము: ఓ గాయత్రీదేవీ! నీవు ఓజస్సహాది రూప మగుచున్నావని దేవతలు ఈ "ఓజోఽసీ"త్యాది మంత్రముచేత గాయత్రిని స్తుతించిరి. దేవతలు గాయత్రీదేవిని పొందుట కుపాయముగా తెలిసికొనిన మంత్రము (యజుస్సు) ఇదియే.

3. అర్థము: ఇతి వావ=ఈ చెప్పఁబడిన స్తుతిరూప మంత్రముచేతనే, దేవాః=దేవతలు, (గాయత్రీమ్=గాయత్రిని, ప్రసాద్య=అనుగ్రహింపఁజేసికొని) అసురాణామ్=అసురులయొక్క, ఓజః బలమ్ ఇన్ద్రియం వీర్యం ప్రజాం పశూన్=ఓజో బలాది షట్కమును, (అవృఞ్జత=వర్జింపఁజేసిరి: వర్జింపఁజేసి స్వయముగ దానిని పొందిరని భావము).

తాత్పర్యము: "ఓజోఽసీ"త్యాది స్తుతిరూప మంత్రముచేతనే దేవతలు గాయత్రీదేవి ననుగ్రహింపఁజేసికొని అసురులయొక్క ఓజోబలాది షట్కమును నశింపఁజేసి స్వయముగ దానిని పొందిరి. ("వృజీ=వర్జనే" అను ధాతువునుండి 'అవృఞ్జత' అనురూప మేర్పడినది.)

4. అర్థము: యత్=ఏ కారణమువలన, గాయత్రీ=గాయత్రీదేవి, అపక్రమ్య=ఇరువర్గములనుండి తొలఁగిపోయి, ఆ తిష్ఠత్=దూరమున నున్నదో, తస్మాత్=ఆ కారణమువలన, ఏతామ్=ఈ యిష్టిని, గాయత్రీష్టిమ్ ఇతి=గాయత్రీ నామకేష్టి యని, ఆహుః=చెప్పుచున్నారు. గాయత్రీ=గాయత్రీదేవత, సంవత్సరః వై=సంవత్సరరూపము కదా! సంవత్సరః వై=సంవత్సరమే, తత్=ఆ గాయత్రీరూపమున, అపక్రమ్య=తొలఁగిపోయి, ఆ తిష్ఠత్=

దూరమున నుండెను. యత్=ఏ కారణమువలన, దేవాః=దేవతలు, ఏతయా=ఈ యిష్టిచేత; అసురాణామ్=అసురులయొక్క, ఓజః, బలం, ఇన్ద్రియం, వీర్యం, ప్రజాం, పశూన్=ఓజ ఆది షట్కమును, అవృఞ్జత=నశింపఁజేసిరో, తస్మాత్=ఆ కారణమువలన, ఏతామ్ ఇష్టిమ్=ఈ యిష్టిని, సంవర్గః ఇతి=సంవర్గమని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము: విధింపఁబడఁబోవు ఇష్టికి గాయత్రి యని, సంవర్గ మని రెండు పేర్లు కలవు. గాయత్రిదేవి ఓజ ఆది సర్వమును దీసికొనిపోయి యుండి, మంత్రద్రష్టచే స్తుతింపఁబడినదై మఱల తీసికొనివచ్చినది కావున 'ఓజోఽసి' త్యాది మంత్రముచేత హవిస్సు నభిమంత్రించి చేయఁబడు ఇష్టి కావున ఇది గాయత్రీష్టి యని వ్యవహరింపఁబడుచున్నది. ఆ గాయత్రి సంవత్సరరూపిణి. గాయత్రీ మంత్రమునందలి అక్షరముల సంఖ్య ఇరువది నాలుగు. సంవత్సరమునకుఁ గల అర్ధమాసముల సంఖ్య ఇరువది నాలుగు. అక్షరసంఖ్యాసామ్యము గాయత్రికి సంవత్సరమునకు కలదు కావున గాయత్రి సంవత్సరరూపిణి యని వర్ణింపఁబడినది. సంవత్సరమే అపుడు గాయత్రీరూపమున తొలఁగిపోయి యుండెను. సంవత్సరాత్మక యగుటచే ఈ యిష్టి ప్రశస్తమైనది. దేవతలు ఈ యిష్టిచేత అసురుల సంబంధియగు 'ఓజ' ఆది షట్కమును నశింపఁజేసిరి కావున ఈ యిష్టికి సంవర్గేష్టి యని పేరు వచ్చినది. సమ్యక్ వృజ్యతే వినాశ్యతే అనేనేతి సంవర్గః, దీనిచే బాగుగ నశింపఁజేయఁబడినది అని వ్యుత్పత్త్యర్థము.

5. అర్థము: యః=ఏ యజమానుఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు, స్యాత్=అగునో, సః=అతఁడు, స్పర్ధమానః=పరాభిభవేచ్ఛ గలవాఁడై, ఏతయా ఇష్ట్యా యజేత=ఈ సంవర్గ నామక యాగము చేయవలెను. సంవర్గాయ=(శత్రువుల ఓజ ఆదికమును) వర్జింపఁజేయునట్టి, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది పాత్రములందు సంస్కరింపఁబడిన, పురోడాశమ్=పురోడాశమును, నిర్వపేత్=ఉంచవలెను.

తాత్పర్యము: "సంవర్గగ్ం సగ్ం రయిం జయ" ఇత్యాది యాజ్యయందు సంవర్గ శబ్దముండుటచే వైరి సంబంధియైన 'ఓజ' ఆది షట్కవర్జనమునకు హేతు వగుటవలన ఈ యగ్ని సంవర్గ శబ్ద వాచ్యుఁ డగుచున్నాఁడు. శత్రువులు కల యజమానుఁడు పరాభిభవేచ్ఛ కలవాఁడై ఈ సంవర్గ నామకేష్టి చేయవలెను. ఈ యిష్టియందు సంవర్గాత్మకాగ్నికి అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఇది సంవర్గేష్టి విధి.

6. అర్థము: (యజమానః=యజమానుఁడు) శృతమ్=పక్వమైనదియు, ఆసన్నమ్=వేదియం దాసాదితమైనదియునగు, తమ్=ఆ యష్టాకపాల సంస్కృత పురోడాశమును, ఏతేన యజుషా=ఈ "ఓజోఽసి"త్యాది మంత్రముచే, అభిమృశేత్=అభిమర్శము (అంతటను స్పృశించుట) చేయవలెను. (ఏవం కృతవాన్ సః=ఇట్లుచేసిన ఆ యజమానుఁడు,) భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, ఓజః, బలమ్, ఇన్ద్రియం, వీర్యం, ప్రజాం, పశూనేవ=ఓజ ఆదికమును, వృఙ్క్తే=వర్జింపఁజేయును. ఆత్మనా=స్వయముగా, భవతి=(విజయము కలవాఁడు) అగును. అస్య=ఈ యజమానునియొక్క, భ్రాతృవ్యః=శత్రువు, పరాభవతి=తిరస్కృతుఁ డగును.

తాత్పర్యము: పక్వమై వేదియం దాసాదితమైన అష్టాదశకపాల సంస్కృత పురోడాశమును యజమానుఁడు 'ఓజోఽసి'త్యాది మంత్రముచే నభిమర్శించవలెను. ఇట్లు చేసిన యజమానుఁడు శత్రువుయొక్క ఓజ ఆది షట్కమును వర్జింపఁజేసి తాను విజయుఁ డగును. శత్రువు పరాభూతుఁ డగును.

తృతీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: ప్రజాపతిః ప్రజా అసృజత తా అస్మా త్సృష్టాః పరాచీ రాయన్తా యత్రావస న్తతో గర్ముదు దతిష్ఠ త్తా బృహస్పతి శ్చాన్వవై త్తాగ్ం సోఽబ్రవీ ద్బృహస్పతి రనయా త్వా ప్రతిష్ఠాన్యథ త్వా ప్రజా ఉపావ ర్త్స్యన్తీతి తం ప్రాతిష్ఠ త్తతో వై ప్రజాపతిం ప్రజా ఉపావ ర్తన్త [2]యః ప్రజాకామః స్యాత్తస్మా ఏతం ప్రాజాపత్యం గార్ముతం చరుం నిర్వపే త్ప్రజాపతిమ్ (౧)ఏవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై ప్రజాం ప్ర జనయతి [3]ప్రజాపతిః పశూనసృజత తే ఽస్మాత్సృష్టాః పరాఞ్చ ఆయ న్తే యత్రావస న్తతో గర్ముదుదతిష్ఠ త్తాన్పూషా చాన్వ వైత్తాగ్ం సో ఽబ్రవీత్పూషా ఽనయా మా ప్రతిష్ఠాథ త్వా పశవ ఉపావ ర్త్స్యన్తీతి మాం ప్రతిష్ఠేతి సోమో ఽబ్రవీన్మమ వై (౨)అకృష్టపచ్య మిత్యుభౌ వాం ప్ర తిష్ఠానీత్యబ్రవీ త్తౌ ప్రాతిష్ఠ త్తతో వై ప్రజాపతిం పశవ ఉపావ ర్తన్త [4]యః పశుకామః స్యా త్తస్మా ఏతగ్ం సోమాపౌష్ణం గార్ముతం చరుం నిర్వపే త్సోమాపూషణావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై పశూన్ప్ర జనయతః సోమో వై రేతోధాః పూషా పశూనాం ప్రజనయితా సోమ ఏవాస్మై రేతో దధాతి పూషా పశూన్ప్ర జనయతి ॥ ౩ ॥

(వపేత్ప్రజాపతిం వై దధాతి పూషా త్రీణి చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయసంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే చతుర్థోఽనువాకః॥

## వేదార్థదీపిక

అవతారిక: శత్రువుతో స్పర్ధ కలిగిన యజమానునకు సంవర్గేష్టి తృతీయానువాకమునందు చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకమునందు గార్ముత చరువిధి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. అస్మాత్=ఈ ప్రజాపతినుండి, సృష్టాః=సృజింపఁబడిన, తాః=ఆ ప్రజలు, పరాచీ రాయన్=పరాఙ్ముఖులై వెడలిపోయిరి. తాః=ఆ ప్రజలు, యత్ర=ఎచట, అవసన్=నివసించిరో, తతః=అటనుండి, గర్ముత్=గర్ముత్సంజ్ఞకమైన అకృష్టపచ్యమైన అరణ్యక ధాన్యవిశేషము, ఉదతిష్ఠత్=మొలచెను. తాః=ఆ ప్రజలను, బృహస్పతిః=బృహస్పతి, చ=ప్రజాపతియు, అన్వైతామ్=అనుసరించిరి. సః బృహస్పతిః=ఆ బృహస్పతి, ప్రజాపతిమ్=ప్రజాపతిని గూర్చి, అబ్రవీత్=పలికెను. "అనయా=ఈ గార్ముత ధాన్యరూప సంపదచే, త్వా=నిన్ను, ప్రతిష్ఠాని=ధాన్యవంతునిగా ప్రతిష్ఠితుని జేసెదను. అథ=అప్పుడు ప్రజాః=ప్రజలు, త్వా=నిన్ను, ఉపావర్త్స్యన్తీతి=సమీపించగలరని." తమ్=ఆ ప్రజాపతిని, ప్రాతిష్ఠత్=(ధాన్యవంతునిగా) ప్రతిష్ఠితుని చేసెను. తతః వై=అందువలననే, ప్రజాః=ప్రజలు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపావర్తన్త=సమీపించిరి (దగ్గఱకుఁజేరిరి).

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి ప్రజలను సృష్టించెను. ఈ ప్రజాపతిచే సృజింపఁబడిన ప్రజలు పరాఙ్ముఖులై పోయిరి. వారు వెళ్లిన ప్రదేశమున 'గర్ముత్' అను పేరు గల అకృష్టపచ్యమైన (దున్నకయే మొలచునట్టి) అరణ్యక ధాన్యవిశేష ముద్భవించెను. బృహస్పతి ప్రజాపతియు ఆ ప్రజల ననుసరించిరి. అప్పుడు బృహస్పతి ప్రజాపతితో "నిన్ను గార్ముతధాన్యరూప సంపదచే ప్రతిష్ఠితుని చేసెదను. ధాన్యవంతుఁడవైన నిన్నుఁ జూచి ధాన్యార్థులగు ప్రజలు నీయొద్దకు చేరుదురు" అని పలికి ఆ ప్రజాపతిని ప్రతిష్ఠితుని చేసెను. అందువలననే ప్రజలు ప్రజాపతి యొద్దకు చేరిరి.

2. అర్థము: యః=ఏ యజమానుఁడు, ప్రజాకామః=ప్రజాకాముఁడు, స్యాత్=అగునో, తస్మై=ఆ ఫలముకొఱకు, ఏతమ్=ఈ, ప్రాజాపత్యమ్=ప్రజాపతి దేవతాకము, గార్ముతమ్=గర్ముద్ధాన్యముచే నేర్పడిన, చరుమ్=చరువును (హవిస్సును), నిర్వపేత్=ఉంచవలెను. సః=అతఁడు, స్వేన భాగధేయేన=స్వీయ భాగధేయముచేత, ప్రజాపతిమేవ=ప్రజాపతినే, ఉప ధావతి=పొందును. (ప్రజాపతి సమీపమునకుఁబోవును.) సః=ఆ ప్రజాపతి, అస్మై=ఈ చరు నిర్వాపము చేసిన యజమానునకు, ప్రజామ్=సంతానమును, ప్ర జనయతి=ప్రకృష్టముగ పుట్టించును.

తాత్పర్యము: సంతానేచ్ఛ కల యజమానుఁడు ప్రజాపతి దేవతాకము 'గర్ముత్' ధాన్య విశేషముచే నేర్పడినదియు నగు చరురూప హవిస్సు నుంచవలెను. అట్టి యజమానుఁడు తా నిచ్చునట్టి హవిర్భాగముచేత ప్రజాపతినే పొందును. ఆ ప్రజాపతియే ఈ యజమానునకు సంతానము నొసఁగును.

3. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, పశూన్=పశువులను, అసృజత=సృజించెను. అస్మాత్=ఈ ప్రజాపతివలన, సృష్టాః=సృజింపఁబడిన, తే=ఆ పశువులు, పరాఞ్చ ఆయన్=పరాఙ్ముఖములై పోయినవి. తే=అవి, యత్ర=ఎచట, అవసన్=నివసించెనో, తతః=అటనుండి, గర్ముత్='గర్ముత్' అను ధాన్యవిశేషము, ఉదతిష్ఠత్=పుట్టెను. తాన్=ఆ పశువులను, పూషా=పూషదేవుఁడు, చ=ప్రజాపతియు, అన్వైతామ్=అనుసరించిరి. సః పూషా=ఆ పూష దేవుఁడు, "అనయా=ఈ గర్ముద్ధాన్యరూప సంపదచేత, మా=నన్ను, ప్రతిష్ఠ=ప్రతిష్ఠించుము. అథ=పిమ్మట, పశవః=పశువులు, త్వా=నిన్ను, ఉపావర్త్స్యన్తీతి=సమీపించఁ (పొంద) గలవని," అబ్రవీత్=పలికెను. సోమః=సోమదేవుఁడు, మామ్=నన్ను, ప్రతిష్ఠ=ప్రతిష్ఠించుము. అకృష్టపచ్యమ్=దున్నకయే మొలచునట్టి 'గర్ముత్' ధాన్యము, మమ వా=నాకు సంబంధించినదియే. (నాదియే)" ఇతి=అని, అబ్రవీత్=పలికెను. ప్రజాపతిః=ప్రజాపతి, వాముభౌ=మీ యుభయులను, ప్రతిష్ఠానీతి=ప్రతిష్ఠింతునని, అబ్రవీత్=పలికెను. (తతః=అనంతరము,) తౌ=ఆ సోమపూషదేవతలను, ప్రాతిష్ఠత్=ప్రతిష్ఠించెను. తతో వై=అందు వలననే, పశవః=పశువులు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపావర్తన్త=పొందినవి (ప్రజాపతి సమీపమును జేరినవి).

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి పశువులను సృజించెను. అతనిచే సృజింపఁబడిన ఆ పశువులు పరాఙ్ముఖములై పోయినవి. అవి పోయి నివసించిన ప్రదేశమున (అవి తిని పడవేసిన గడ్డి, అవి విసర్జించిన గోమయాదికము పడియుండుటచే) 'గర్ముత్' అను పూర్వోక్త ధాన్యవిశేషము పుట్టినది. పూషదేవుఁడు ప్రజాపతియు ఆ పశు

వుల ననుసరించిరి. "ఈ గర్ముద్ధాన్య సంపదచే నన్ను ప్రతిష్ఠించుము. అనంతరము పశువులు నీయొద్దకు చేరును" అని పూషదేవుఁడు ప్రజాపతితో పలికెను. అప్పుడు సోమదేవుఁడు "ఓ ప్రజాపతీ! ఈ గర్ముద్ధాన్య సంపదచే నన్ను ప్రతిష్ఠించుము. దున్నకయే మొలచునట్టి యీ ధాన్యము నాదియే" అని పలికెను. "మీ యుభయులను ప్రతిష్ఠించెదననిచెప్పి ప్రజాపతి ఆసోమపూషదేవతల నుభయులను ప్రతిష్ఠించెను. అందువలననే పశువులు ప్రజాపతియొద్దకు చేరినవి. (సోమపూష దేవతాక చరువును విధించుటకు ముందుగా నిచట తత్స్తుతి చేయఁబడినది. ప్రజాపతి ఆ గర్ముద్ధాన్య సంపదచే పూషదేవుని సోమదేవుని ప్రతిష్ఠించి పశువులను పొందెనని భావము.)

4. అర్థము! యః=ఏ యజమానుఁడు, పశుకామః=పశువులు కావలెనని కోరిక కలవాఁడు, స్యాత్=అగునో, తస్మై=ఆ ఫలముకొఱకు, సోమాపౌష్ణమ్=సోముఁడు, పూషయు దేవతలుగాఁ గల, గార్ముతం చరుమ్=గర్ముత్ ధాన్యమునుండి యేర్పడిన చరురూప హవిస్సును, నిర్వపేత్=ఉంచవలెను. (సః=ఆ యజమానుఁడు), స్వేన భాగధేయేనైవ=తా నిచ్చునట్టి హవిర్భాగముచేతనే, సోమాపూషణౌ=సోమ పూష దేవతలను, ఉపధావతి=పొందును. తౌ ఏవ=ఆ సోమ పూష దేవతలే, అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, ప్ర జనయతః=ప్రకర్షగా పుట్టింతురు. సోమః వై=సోమదేవుఁడే, రేతోధాః=రేతస్సును ధరింపఁజేయువాఁడు. పూషా=పూషదేవుఁడు, పశూనాం ప్రజనయితా=పశువులను ప్రకృష్టముగ పుట్టించువాఁడు. (తతః=అందువలన) సోమః ఏవ=సోమదేవుఁడే, అస్మై=ఈ యజమానునికొఱకు, రేతః=రేతస్సును, దధాతి=ధరింపఁజేయును. పూషా=పూషదేవుడు, పశూన్=పశువులను, ప్ర జనయతి=ప్రకర్షగా పుట్టించును.

తాత్పర్యము! పశుకాముఁడు సోమ పూష దేవతాకమైన గార్ముత చరు రూప హవిస్సును నిర్వాపము చేయవలెను. అట్టి యతఁడు తా నిచ్చిన హవిర్భాగముచేతనే సోమ పూష దేవతలను పొందును. ఆ సోమ పూష దేవతలే ఈ యజమానునకు పశువులను బుట్టింతురు. సోమ దేవుఁడే రేతస్సును ధరింపఁజేయువాఁడు. పూష దేవుఁడు పశువులను పుట్టించువాఁడు. కావున సోమ దేవుఁడే ఇతనికై రేతస్సును ధరింపఁజేయును. పూషదేవుఁడు పశువులను పుట్టించును.

చతుర్థానువాకము సమాప్తము.

---

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]అగ్నే గోభిర్న ఆగహీన్దో పుష్ట్యా జుషస్వ నః।ఇన్ద్రో ధర్తా గృహేషు నః। [2]సవితా యః సహస్రియః స నో గృహేషు రారణత్।ఆ పూషా ఏత్వా వసు। [3]ధాతా దదాతు నో రయి మీశానో జగతస్పతిః।స నః పూర్ణేన వావనత్। [4]త్వష్టా యో వృషభో వృషా స నో గృహేషు రారణత్। సహస్రేణాయుతేన చ। [5]యేన దేవా అమృతమ్ (౧)దీర్ఘగ్ం శ్రవో దివ్యైరయన్త। రాయస్పోష త్వమస్మభ్యం గవాం కుల్మిం జీవస ఆ యువస్వ।[6]అగ్నిర్గృహపతిః సోమో విశ్వవనిః సవితా సుమేధాః స్వాహా। [7]అగ్నే గృహపతే యస్తే ఘృత్యో భాగస్తేన సహ ఓజ ఆక్రమమాణాయ ధేహి శ్రైష్ఠ్యా త్పథో మా యోషం మూర్ధా భూయాసగ్ం స్వాహా ॥౨॥ (అమృత మష్టాత్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

## వేదార్థ దీపిక

అవతారిక: ప్రజా పశుకాముల నిమిత్తము గార్హ్యత చరువు చతుర్థానువాకమునందు విధింపబడినది. షష్ఠానువాకమునందు విధింపఁబడఁబోవు చిత్రాయాగమునకు సంబంధించిన ఉపహోమమంత్రములు ఈ పంచమానువాకమునందు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, గోభిః(సహ)=గోవులతోఁగూడ, నః=మమ్ముఁగూర్చి, ఆగహి=రమ్ము. హే ఇన్దో!=ఓ చంద్రుఁడా!, పుష్ట్యా=పశు పుష్టిచేత, నః=మమ్ము, జుషస్వ=సంతృప్తిపఱచుము. ఇన్ద్రః=ఇంద్రుఁడు, నః=మా యొక్క, గృహేషు=గృహములందు, ధర్తా=పశువులను ధరింపఁజేయువాఁడు, (భవతు=అగుఁగాక.)

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు గోవులతో కూడ మా యొద్దకు రమ్ము. ఓ చంద్రుఁడా! పశువులను పోషించుటచే మమ్ము సంతృప్తి పఱచుము. ఇంద్రుఁడు మా గృహములందు పశువు లుండునట్లు చేయుఁగాక. (ఇది ప్రథమ మంత్రము.)

2. అర్థము: సహస్రియః=పశు సహస్రము గల, యః సవితా=ఏ సూర్యుఁడు, అస్తి=కలఁడో, సః=ఆ సూర్యుఁడు, నః=మా యొక్క, గృహేషు=గృహములందు, రారణత్=ఎక్కువగా రమించుఁగాక. పూషా=పశు పోషకుఁడగు దేవుఁడు (కూడ), (ఆ+ఏతు) ఐతు=వచ్చుఁగాక. వసు=ధనము (కూడ,) ఐతు=వచ్చుఁగాక.

తాత్పర్యము: పశు సహస్రములు గల సూర్యుఁడు మా గృహములందు మిక్కిలి రమించుఁగాక. పశు పోషక దేవుఁడు కూడ వచ్చుఁగాక. (ఇది ద్వితీయ మంత్రము.)

3. అర్థము: ధాతా=సర్వమునకు విధాతయు, జగతస్పతిః=జగత్తునకు పాలకుఁడునగు, ఈశానః=ఈశ్వరుఁడు, నః=మాకు, రయిమ్=ధనమును, దదాతు=ఒసఁగుఁగాక. సః=ఆ యీశ్వరుఁడు, నః=మమ్ము, పూర్ణేన=సంపూర్ణమైన ధనముతో, వావసత్=అత్యంతము రక్షించుఁగాక.

తాత్పర్యము: సర్వమునకు విధాతయు(సర్వమును ధరించినవాఁడు-లేదా-సర్వమును జేయువాఁడు) జగత్పాలకుఁడునగు నీశ్వరుఁడు మాకు ధనముల నొసఁగుఁగాక. ఆ యీశ్వరుఁడు మమ్ము పూర్ణధనముచే అధికముగ రక్షించుఁగాక. (ఇది తృతీయ మంత్రము.)

4. అర్థము: యః త్వష్టా=ఏ ప్రజాపతి, వృషభః=శ్రేష్ఠుఁడో, వృషా=కోరికలను వర్షించువాఁడో, సః=అతఁడు, నః=మా యొక్క, గృహేషు=గృహములందు, (పశూనామ్=పశువులయొక్క,) సహస్రేణ=సహస్రముచేతను, అయుతేన చ=అయుతముచేతను, రారణత్=అత్యంతము విహరించుఁగాక. (అయుతము=పదివేలు.)

తాత్పర్యము: శ్రేష్ఠుఁడు, కోరికలను తీర్చువాఁడునగు ప్రజాపతి మా గృహములందు సహస్ర సంఖ్యాకములు, దశ సహస్ర సంఖ్యాకములునగు పశువులతో విహరించుఁగాక. (ఇది చతుర్థ మంత్రము.)

5. అర్థము: హే రాయస్పోషః=ధన పోషకుఁడవైన ఓ దేవా!, యేన=ఏ నీచేత, దేవాః=దేవతలు, అమృతమ్=అమృతమును, దీర్ఘమ్=సంపూర్ణమైన, శ్రవః=కీర్తి హేతువైన అన్నముగా, దివి=స్వర్గ లోకమునందు, ఐరయన్త=స్థాపింపఁజేసిరో, (తాదృశః)త్వమ్=అటువంటి నీవు, అస్మభ్యమ్=మా కొఱకు, గవాం కుల్మిమ్=గోవుల సంఘమును, జీవసే=జీవనముకొఱకు, ఆ యువస్వ=తీసికొనివచ్చి కలుపుము.

తాత్పర్యము: ఓ ధనపోషక దేవా! దేవతలు అమృతమును సంపూర్ణమైన కీర్తి హేతువునైన అన్నముగా నీ చేత స్థాపించుకొనిరి. అట్టి నీవు మా కొఱకు గో సంఘమును జీవనమునకై తీసికొనివచ్చి యుంచుము. (ఇది పంచమ మంత్రము.)

6. అర్థము: అగ్నిః=అగ్ని, గృహపతిః=మా గృహమున కధిపతి. సోమః=చంద్రుఁడు, విశ్వవనిః=విశ్వమును సేవించువాఁడు. సవితా=సూర్యుఁడు, సుమేధాః=మంచి ధారణాశక్తి గల బుద్ధి కలవాఁడు. స్వాహా=వీరి కిది హుతమగుఁగాక.

తాత్పర్యము: అగ్ని దేవుఁడు మా గృహమున కధిపతి. చంద్రుఁడు (తన చల్లని కాంతిచే) విశ్వమును సేవించువాఁడు. సూర్యుఁడు మఱపు లేని మంచి బుద్ధి కలవాఁడు. వీరి కీ హవిస్సు హుత మగుఁగాక. (ఇది షష్ఠ మంత్రము.)

7. అర్థము: గృహపతే!=గృహాధిపతివైన, అగ్నే!=ఓ యగ్నీ!, తే=నీ యొక్క, ఘృత్యః=ఆజ్యమున కర్హమైన, యః భాగః=ఏ భాగము, (అస్తి=కలదో,) తేన సహ=దానితో కూడ, ఓజః=అష్టమ ధాతురూపమైన శరీర సారమును, ఆక్రమమాణాయ=అనుసరించి యుంటున్న యజమానునికొఱకు, ధేహి=స్థాపించుము. (యజమానః అహమ్=యజమానుఁడనైన నేను) శ్రైష్ఠ్యాత్=శ్రేష్ఠులగు మార్గకర్తల సంబంధియైన, పథః=మార్గము నుండి, మా యోషమ్=తొలఁగిపోను. మూర్ధా=(యజమానులలో) శిరస్సువలె ఉత్తముఁడను, భూయాసమ్=అగుదునుగాక. (తుభ్య మిదమ్=నీకొఱ కీ హవిస్సు), స్వాహా=బాగుగ హుత మగుఁగాక.

తాత్పర్యము: గృహపతివైన ఓ యగ్నీ! ఘృతమున కర్హమైన నీ భాగముతో కూడ అష్టమధాతు రూపమైన శరీర సారమును నిన్ననుసరించి యుంటున్న యజమానునియందు స్థాపించుము. శ్రేష్ఠులయిన మార్గకర్తల మార్గము నుండి యజమానుఁడనైన నేను తొలఁగిపోను. సాటి యజమానులలో శిరస్సువలె ఉత్తముఁడ నగుదునుగాక. నీ కీ హవిస్సు హుత మగుఁగాక. (ఇది సప్తమ మంత్రము.)

పంచమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: చిత్రయా యజేత పశుకామ ఇయం వై చిత్రా యద్వా అస్యాం విశ్వం భూతమధి ప్ర జాయతే తేనేయం చిత్రా య ఏవం విద్వాగ్ంశ్చిత్రయా పశుకామో యజతే ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే [2]ప్రైవాగ్నేయేన వాపయతి రేతః సౌమ్యేన దధాతి రేత ఏవ హితం త్వష్టా రూపాణి వి కరోతి సారస్వతౌ భవత ఏతద్వై దైవ్యం మిథునం దైవ్యమేవాస్మై (౧) మిథునం మధ్యతో దధాతి పుష్ట్యై ప్రజననాయ సినీవాల్యై చరు ర్భవతి వాగ్వై సినీవాలీ పుష్టిః ఖలు వై వాక్పుష్టిమేవ వాచ ముపైత్యైన్ద్ర ఉత్తమో భవతి తేనైవ తన్మిథునగ్ం [3]సప్తైతాని హవీగ్ంషి భవన్తి సప్త గ్రామ్యాః పశవః సప్తాఽఽరణ్యాః సప్త ఛన్దాగ్ంస్యుభయస్యా వరుద్ధ్యై [4]అథైతా ఆహుతీ ర్జుహోత్యేతే వై దేవాః పుష్టిపతయ స్త ఏవాస్మిన్పుష్టిం దధతి పుష్యతి ప్రజయా పశుభి రథో యదేతా ఆహుతీ ర్జుహోతి ప్రతిష్ఠిత్యై ॥ ౨ ॥

(అస్మై త ఏవ ద్వాదశ చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: చిత్రాయాగమునకు ఉపహోమ మంత్రములు పంచమానువాకమునందు చెప్పఁబడినవి. ఈ షష్ఠానువాకమున చిత్రా యాగము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: పశుకామః=పశువులు కావలెనను కోరిక కల యజమానుఁడు, చిత్రయా యజేత=చిత్రా యాగము చేయవలెను. ఇయం వై=ఈ భూమియే, చిత్రా=చిత్ర యైనది. యద్వా=లేదా, అస్యామ్=ఈ భూమియందు, విశ్వం భూతమ్=సర్వప్రాణి, అధి జాయతే=ఆధిక్యతతో పుట్టుచున్నది. తేన=ఆ కారణముచేత, ఇయమ్=ఈ భూమి, చిత్రా=చిత్ర యైనది. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, పశు

కామః=పశుకాముఁడై, చిత్రయా యజతే=చిత్రాయాగము చేయునో, సః=ఆ యజమానుఁడు, ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోడను, మిథునైః=మిథునములతోడను, ప్ర జాయతే=ప్రకృష్టముగ పుట్టును.

తాత్పర్యము: పశుకాముఁడు చిత్రాయాగము చేయవలెను. ఈ భూమియే చిత్ర లేదా, ఈ భూమియందు సమస్త ప్రాణియు అధికృతతో పుట్టుచున్నది. చిత్రప్రాణ్యుత్పాదనముచేత నీ భూమి చిత్రయైనది. ఆ విధముగనే విచిత్ర ప్రజా పశు హేతు వగుటచే యాగము కూడ చిత్ర నామక మగుచున్నది. ఈ విధముగ తెలిసికొనిన వాఁడై పశు కాముఁడు చిత్రాయాగము చేసినచో సంతానముతోడను, పశువులతోడను మిథునములతోడను ప్రకర్షముగ పుట్టును.

2. అర్థము: (చిత్రాయాగమునందు సప్త సంఖ్యాక హవిస్సులను విధించుటకు ముందు తద్విధి ఇచట క్రమముగ వివరింపఁబడుచున్నది.) (యజమానః=యజమానుఁడు,) ఆగ్నేయేనైవ=అగ్ని దేవతాక హవిస్సుచేతనే, రేతః=పశూత్పత్తి బీజమును, ప్ర వాపయతి=ప్రకర్షగా నుంచుచున్నాఁడు. సౌమ్యేన=సోమ దేవతాక హవిస్సుచే, రేతః=పోషక రేతస్సును, దధాతి=ధరింపఁజేయుచున్నాఁడు. త్వష్టా=త్వష్టృ ప్రజాపతి, హితమ్=ఉంచఁబడిన రేతస్సును, రూపాణి=నానారూపములనుగా, వి కరోతి=విశేషాకారముగ చేయుచున్నాఁడు. సారస్వతౌ=(సరస్వతీ సరస్వ ద్దేవతాకములైన హవిస్సులు,) సారస్వతములు, భవతః=అగుచున్నవి. ఏతత్=ఈ ద్వయము, దైవ్యం మిథునమ్=(సరస్వతీ సరస్వద్దేవతలు స్త్రీపురుష రూపులు కనుక) దేవతా సంబంధి మిథునము. మధ్యతః=సప్త హవిస్సుల మధ్యమున (అనుష్ఠానముచేత,) అస్మై=ఈ యజమానునికొఱకు, దైవ్యం మిథునమేవ=దైవ్య మిథునమునే, దధాతి=(గృహ మధ్యమందు) సంపాదించినవాఁ డగుచున్నాఁడు. (తత్=ఆ మిథునము,) పుష్ట్యై=పుట్టిన ప్రజలయొక్కయు, పశువులయొక్కయు పుష్టికొఱకు, ప్రజననాయ=ఉత్పత్తికొఱకు, సంపద్యతే=సంపన్న మగుచున్నది. (తత్ర=అచట) సినీవాల్యై=సినీవాలి దేవతకొఱకు, చరుః=చరురూప హవిస్సు, భవతి=చేయఁదగిన దగుచున్నది. సినీవాలీ=సినీవాలీ దేవత, వాగ్వై=వాక్స్వరూపిణి కదా! (సినీవాలి వాక్స్వరూపిణీ యని అర్థవాదాంతరమున చెప్పఁబడినది.) వాక్=వాక్స్వరూపిణియైన, సినీవాలీ=సినీవాలి దేవత, పుష్టిః ఖలు వై=పుష్టి హేతువే కదా! (తస్మాత్=ఆ కారణముచేత, అనేన చరుణా=ఈ చరుహవిస్సుచేత,) పుష్టిం వాచమేవ=పుష్టి హేతువైన వాక్కునే, ఉపైతి=పొందును. ఐన్ద్రః=ఇంద్ర దేవతాక చరువు, ఉత్తమః=చరమ మైనది, భవతి=అగుచున్నది. తేనైవ=ఆ ఇంద్ర దేవతాక చరువుచేతనే, తత్=అది, మిథునమ్=మిథునము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: చిత్రాయాగమునందు హవిస్సప్తకము కలదు. అందు ప్రథమ హవిస్సు అగ్ని దేవతాకము. ఆ హవిస్సుచే యజమానుఁడు పశూత్పత్తి బీజము నుంచినవాఁ డగుచున్నాఁడు. రెండవది యైన సోమ దేవతాక హవిస్సుచేత వ్రీహ్యాది బీజములందు గోమయాదికమువలె ప్రజాది బీజములందు పోషకమైన రేతస్సును ధరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. మూఁడవది యైన త్వష్టృ దేవతాక హవిస్సుచే త్వష్టృ ప్రజాపతి ప్రక్షిప్తమైన రేతస్సును నానారూపములుగాఁ జేయుచున్నాఁడు. నాల్గవ హవిస్సు సరస్వతీ దేవతాకమైనది. ఐదవ హవిస్సు సరస్వద్దేవతాక మైనది. సరస్వతి సరస్వద్దేవతలు స్త్రీపురుషు లగుటచే ఆ ద్వయము మిథున మగుచున్నది. సప్త హవిస్సులలో నిది మధ్యమము. ఈ అనుష్ఠానముచే యజమానునికొఱకు దైవ్య మిథునమును గృహము మధ్యమందు సంపాదించినవాఁ డగుచున్నాఁడు. అది పుట్టిన ప్రజలయొక్కయు, పశువులయొక్కయు పుష్టికొఱకు, ప్రజా పశువుల యుత్పత్తికొఱకును సంపన్న మగుచున్నది. అనంతరము సినీవాలి దేవతకొఱకు చరురూప హవిస్సు నుంచవలెను. సినీవాలి వాక్స్వరూపిణి కనుక సినీవాలీ దేవతాక హవిస్సు వాక్పుష్టి హేతు వగుచున్నది. సినీవాలి వాక్స్వరూపిణియని అర్థవాదాంతరమునఁ గలదు. వాక్కునకు పుష్టిహేతుత్వము సభామధ్యమందు పండితులలోఁగనఁబడును. కనుక ఈ సినీవాలీ దేవతాక చరువుచేత యజమానుఁడు పుష్టిహేతువైన వాక్కును పొందుచున్నాఁడు. చివర ఇంద్ర దేవతాక చరువు నుంచవలెను. ఇది యేడవది. సినీవాలి స్త్రీ యగుటచేతను, ఇంద్రుఁడు పురుషుఁ డగుటచేతను ఆ యుభయులు కలిసి మిథున మగుచున్నారు.

3. అర్థము: ఏతాని హవీంషి=ఈ హవిస్సులు, సప్త=సప్త సంఖ్యాకములు. గ్రామ్యాః పశవః=గ్రామ్యములైన పశువులు (గో పురుషాశ్వాజావి గర్దభోష్ట్రములు) సప్త=సప్తసంఖ్యాకములు. ఆరణ్యాః=ఆరణ్యక పశువులు, సప్త=(ద్విఖుర శ్వాపద పక్షి సరీసృప హస్తి మర్కట నాదేయములు) సప్త సంఖ్యాకములు. ఛన్దాంసి=ఛందస్సులు, సప్త=(గాయత్ర్యుష్ణి గనుష్టు బ్బృహతీ పఙ్క్తి త్రిష్టు బ్జగతీ చ్ఛందస్సులు) సప్త సంఖ్యాకములు. ఉభయస్య=పశు సంఘముయొక్కయు, ఛన్దస్సంఘముయొక్కయు, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము: రెండవ మంత్రమునందుఁ జెప్పఁబడిన హవిస్సులు సప్తసంఖ్యాకములు. గ్రామ్య పశువులు సప్త సంఖ్యాకములు. ఆరణ్యక పశువులు సప్త సంఖ్యాకములు. ఛన్దస్సులు సప్త సంఖ్యాకములు. కనుక ఈ సప్త హవిస్సులు సప్త సంఖ్యా సాదృశ్యము కల పశుసంఘ ఛందస్సంఘముల ఉభయముయొక్క ప్రాప్తికొఱకు అగుచున్నవి. (ఇచట హవిస్సంఖ్య ప్రశంసింపఁబడినది.)

4. అర్థము: అథ=అందువలన, ఏతాః ఆహుతీః=ఈ ఆహుతులను (హవిస్సులను,) జుహోతి=(యజమానుఁడు)హోమము చేయవలెను. ఏతే దేవాః=''అగ్నే గోభి'' రిత్యాది మంత్రములచేఁ జెప్పఁబడిన అగ్నీంద్రాదులు, పుష్టి పతయః వై=పుష్టికి అధిపతులు కదా! తే ఏవ=ఆ దేవతలే, అస్మిన్=ఈ యజమానునియందు, పుష్టిమ్=పుష్టిని, దధతి=స్థాపించుచున్నారు. ప్రజయా=సంతానముచేతను, పశుభిః=పశువులచేతను, పుష్యతి=పుష్టికలవాఁడగు చున్నాఁడు. అథో=అందువలన, ఏతాః ఆహుతీః=ఈ ఆహుతులను, జుహోతి యత్=హోమము చేసినచో, (సః=ఆ హోమము,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ పూర్వోక్త కారణముచే సప్తసంఖ్యాకతః హవిస్సులను హోమము చేయవలెను. "అగ్నే గోభి" రిత్యాది మంత్రములచేఁ జెప్పఁబడిన అగ్న్యాది దేవతలు పుష్టికి అధిపతులు కదా! ఆ అగ్న్యాది దేవతలే ఈ యజమానునియందు పుష్టిని స్థాపించుదురు. సంతానముచేతను, పశువులచేతను పుష్టికలవాఁ డగుచున్నాడు. అందువలన ఈ ఆహుతులను హోమము చేసినచో, ఆ హోమము ప్రతిష్ఠకొఱ కగును.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]మారుతమసి మరుతామోజో ఽపాం ధారాం భిన్ధి। [2]రమయత మరుతః శ్యేనమాయినం మనో జవసం వృషణగ్ం సువృక్తిమ్। యేన శర్ధ ఉగ్ర మవసృష్ట మేతి తదశ్వినా పరి ధత్తగ్ం స్వస్తి। [3]పురోవాతో వర్షఞ్జిన్వ రావృత్స్వాహా వాతావ ద్వర్ష న్నుగ్ర రావృత్స్వాహా స్తనయ న్వర్షన్భీమ రావృత్స్వాహా ఽనశన్యవస్ఫూర్జ న్దిద్యు ద్వర్ష న్త్వేష రావృత్స్వాహా ఽతిరాత్రం వర్షన్పూర్తి రావృత్(౧)స్వాహా బహు హాయ మవృషాదితి శ్రుతరావృత్స్వాహా ఽఽతపతి వర్ష న్విరా డావృత్స్వాహా ఽవస్ఫూర్జ న్దిద్యుద్వర్ష న్భూత రావృత్స్వాహా [4]మాన్దా వాశాః శున్ధ్యూ రజిరాః। జ్యోతిష్మతీ స్తమస్వరీ రున్దతీః సుఫేనాః। మిత్రభృతః క్షత్రభృతః సురాష్ట్రా ఇహ మాఽవత। [5]వృష్ణో అశ్వస్య సన్దాన మసి వృష్ట్యై త్వోపనహ్యామి ॥ ౭ ॥

(పూర్తి రావృద్ద్విచత్వారిగ్ంశ చ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు చిత్రానామక యాగము విహిత మైనది. ఈ సప్తమానువాకము మొదలు దశమానువాకము పర్యంతము నాలుగనువాకములందు కారీరీష్టి చెప్పఁబడుచున్నది. ప్రథమమున ఈ యనువాకమునందు తత్సంబంధములైన కొన్ని మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: (హే కృష్ణవాసః=ఓ నల్లని వస్త్రమా!, త్వమ్=నీవు), మారుతమ్=మరుత్సంబంధివి, అసి=అగుచున్నావు. మరుతామ్=వాయువులయొక్క, ఓజః=బలము, అసి=అగుచున్నావు. అపామ్=(మేఘములందు ప్రతిబంధింపఁబడిన) ఉదకములయొక్క, ధారామ్=ధారను, భిన్ధి=భేదించుము.

తాత్పర్యము: ఓ కృష్ణవస్త్రమా! నీవు వాయుసంబంధివి, వాయువుల బలమును అగుచున్నావు. నీవు మేఘములందు ప్రతిబద్ధమైన ఉదకముల ధారను భేదించుము. (నల్లని రంగు కలిపిన నీటిలో ముంచిన వస్త్రమునందలి జలము వాయువుచే హరింపఁబడుటచే కృష్ణవస్త్రము వాయు సంబంధి యైనది. కనుకనే వాయువుల బల

స్వరూపము కూడ నగుచున్నది. "కారీర్యా వృష్టికామో యజేత" అను విధివాక్యము ననుసరించి వర్ష మును కోరు యజమానుఁడు అగ్న్యాధానము చేసి ఆహవనీయాగ్నిని దక్షిణ దిక్కున అతిక్రమించి అచట ఈ మంత్రమును పఠించుచు నల్లని వస్త్రమును ధరించవలెను.)

2\. అర్థము: హే మరుతః=ఓ వాయువులారా! అయినమ్=వచ్చుచున్నట్టియు, మనోజవసమ్=మనస్సునకువలె వేగము గలిగినట్టియు, వృషణమ్=ఉదకమును వర్షింపఁ జేయునదియు, సువృక్తిమ్=బాగుగ పడమటి గాలిని విడిపించునదియు నగు, శ్యేనమ్=డేగవలె శీఘ్రమైన పురోగతిగా, రమయత=విహరించుఁడు. యేన=ఏ పురోగతిచే, అవసృష్టమ్=మేఘములచే విడువఁబడిన జలము, ఉగ్రమ్=తీవ్ర ధారా రూపమై, శర్ధః=శీర్ణ స్థితిని, ఏతి=పొందుచున్నదో, హే అశ్వినా!=ఓ అశ్వినీ దేవతలారా!, తత్=ఆ జలమును, స్వస్తి=క్షేమం కర మగునట్లుగా, పరిధత్తమ్=అంతటను ధరింపఁజేయుఁడు. (అశ్వినా=అశ్వినౌ.)

తాత్పర్యము: ఓ వాయువులారా! మేఘములచే విడువఁబడిన ఉదకము తీవ్ర ధారా రూపమును దాల్చి శీర్ణస్థితిని పొందించు నట్టి పురోవాతముగ మీరు విహరించుఁడు. మీ పురోవాతము వచ్చుచున్నది. మనస్సునకువలె వేగము గలది. ఉదకమును వర్షింపఁజేయునది. పడమటి గాలిని విడిపించునది. డేగవలె శీఘ్రపురోగతి గలది. (ఈమంత్రము పశ్చిమ వాయువును ప్రతిబంధించి పురోవాతమును కలిగించునదని కల్పసూత్రోక్తి.)

3\. అర్థము: [1]పురోవాతః=(ముందువైపున వీచు గాలి) పురోవాతము, వర్షన్=వర్షమును కలిగించుచు, జిన్వః=ప్రజలను సంతృప్తిపఱచుచున్నదై, ఆవృత్=మరలుఁగాక. ('ఆవర్తతామ్' అని యుండుటకు బదులు 'ఆవృత్' అని ప్రయోగింపఁబడినది. లోడర్థకము. ఛాందసము.) (తస్మై=ఆ పురోవాతముకొఱకు,) స్వాహా=(ఈ హవిస్సు) హుత మగుఁగాక. [2]వాతావత్=పెనుగాలితోఁ గూడినదియు, వర్షన్=వృష్టిని గలిగించుచు, ఉగ్రః=తీవ్ర ధారా యుక్తమునై, ఆవృత్=మరలుఁగాక. స్వాహా=(అట్టి పురోవాతముకొఱకు ఈ హవిస్సు) హుత మగుఁ గాక. [3]స్తనయన్=గర్జించుచు, వర్షన్=వర్షమును గలిగించుచు, భీమః=భయంకరమైనదివలె, ఆవృత్=మరలుఁగాక. స్వాహా=(అట్టి పురోవాతముకొఱకి హవిస్సు) హుత మగుఁగాక. [4]అనశని=ప్రాణ ఘాతకమైన పిడుగుపాటు లేనట్లు, అవస్ఫూర్జన్=తడుపుటచేత శబ్దము చేయుచు, దిద్యుత్=విద్యుల్లక్షణమైన ప్రకాశముతో కూడినదియై, వర్షన్=వర్షమును గలిగించుచు, త్వేషః=వర్షధారచే సస్యక్షేత్రాదికమును ప్రకాశింపఁ జేయుచు, ఆవృత్=మరలుఁగాక. స్వాహా=అట్టి పురోవాతముకొఱకు ఇది హుత మగుఁగాక. [5]అతిరాత్రమ్=రాత్రి నతిక్రమించి (రేవగలు) వర్షన్=వర్షమును కలిగించుచు, పూర్తిః=భూభాగమును పూరింపఁజేయు చున్నదియై, ఆవృత్=మరలుఁగాక. స్వాహా=అట్టి పురోవాతమున కిది హుత మగుఁగాక. [6]అయమ్=ఈ వాయువు, బహు=విస్తారముగా, అవర్షాత్ హ=వర్షమును కురియించెనఁట, ఇతి=అని, శ్రుతః=జనులలో ప్రసిద్ధమై, ఆవృత్=మరలుఁగాక. స్వాహా=(అట్టి పురోవాతమున కిది) హుత మగుఁగాక. [7]ఆతపతి=ఎండ కాయుచుండఁగా, వర్షన్=వర్షమును కలిగించుచు, విరాట్=విశేషముగ ప్రకాశించుచున్నదై, ఆవృత్=మర లుఁగాక. [8]అవస్ఫూర్జన్, దిద్యుత్, వర్షన్, (వీని కర్థము పూర్వోక్తము.) భూతః=(పూర్వోక్త గుణములతో కూడినది) ఇటువంటిదియై, పురోవాతః=పురోవాతము, ఆవృత్ స్వాహా.

తాత్పర్యము: ఈ మంత్ర భాగమునందు 'స్వాహా' అను పదముతో అంతములైన యెనిమిది వాక్యములు కలవు. ప్రతి వాక్యమునందు 'పురోవాత' పద మనువృత్త మగుచున్నది. ప్రతి వాక్యమును పఠించుచు యజమానుఁడు హోమము చేయవలెను. వాయువు వర్షమును వర్షింపఁజేయువిధము ఈ యెనిమిది వాక్యములచే వర్ణింపఁ బడినది. తాత్పర్యము అర్థమునందే వివరింపఁబడినది.

4\. అర్థము: మాన్దాః=హర్ష హేతువులు, వాశాః=వర్షించునపుడు కలుగు ధ్వనితో కూడియుండునవియు, శున్ధ్యూః=శుద్ధి హేతువులు, అజిరాః=ప్రవాహ రూపమున పోవునవియు, జ్యోతిష్మతీః=తెల్లని రూపముతో కూడినవియు, తమస్వరీః=సూర్యకాంతి నాచ్ఛాదించుటచే చీకటి కలుగునట్లు చేయుచు పోవునవియు, ఉన్దతీః=భూమిని తడుపునవియు, సుఫేనాః=జల ప్రవాహ బాహుళ్యముచే ఎక్కువ నురుఁగుతో కూడియుండునవియు, మిత్ర

భృతః=జగత్తునకు మిత్రములైన ఓషధులను పోషించునవియు, క్షత్త్రభృతః=సువృష్టిచే కలుగు సంతోషముచే దేశాధిపతియగు రాజును పోషించునవియు, సురాష్ట్రాః=బాగుగ సస్యముతో సంపూర్ణమయిన రాష్ట్రము కలవియునగు, (హే ఆపః=ఓ ఉదకములారా! యూయమ్=మీరు,) ఇహ=ఈ కర్మయందు, మామ్=నన్ను, అవత=ఫలప్రదానముచే రక్షింపుఁడు.

తాత్పర్యము: ఇచట సంబుద్ధ్యంతమైన 'ఆపః' అను శబ్దము అధ్యాహార్యము. "మాన్దా" ఇత్యాదికములైన పదునాకండు పదములు సంబుద్ధ్యంతములు అప్పుబ్ల విశేషణములు. తాత్పర్యము అర్థమునందే వివరింపఁబడినది.

5. అర్థము: (హే రజ్జో!=ఓ రజ్జువా!(తాడు) (త్వమ్=నీవు) వృష్ణః అశ్వస్య=సేచన సమర్థమైన అశ్వమువలె ముఖ్యమైన కృష్టాజినమునకు, సందానమ్=దృఢ బంధ సాధనము, అసి=అగుచున్నావు. (హే కృష్ణాజిన!=ఓ కృష్ణాజినమా!) వృష్ట్యై=వృష్టి సిద్ధికొఱకు, త్వా=నిన్ను, ఉప నహ్యామి=బంధించుచున్నాను.

తాత్పర్యము: ఓ రజ్జువా! నీవు సేచన సమర్థమైన కృష్ణాజినమును బంధించుటకు దృఢ సాధన మగుచున్నావు. కావున ఓ కృష్ణాజినమా! వర్షము కలుగుటకై ఈ త్రాటిచే నిన్ను బంధించుచున్నాను. (యజమానుఁడు కృష్ణాజినమును ఎత్తి ఈ మంత్రము చెప్పుచు దాని కొనలను త్రాటితో బంధించవలెను.)

సప్తమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]దివా వసవ్యా అగ్నే సోమ సూర్య। దేవాః శర్మణ్యా మిత్రావరుణా ఽర్యమన్। దేవాః సపీతయో ఽపాంనపా దాశుహేమన్। ఉద్నో దత్తోదధిం భిన్త దివః। పర్జన్యా దన్తరిక్షా త్పృథివ్యా స్తతో నో వృష్ట్యా ఽవత। [2]దివా చిత్తమః కృణ్వన్తి పర్జన్యేనోదవాహేన। పృథివీం యద్వ్యున్దన్తి। [3]ఆ యం నరః సుదానవో దదాశుషే దివః కోశ మచుచ్యవుః। వి పర్జన్యాః సృజన్తి రోదసీ అను ధన్వనా యన్తి (౧)వృష్టయః। [4]ఉదీరయథా మరుతః సముద్రతో యూయం వృష్టిం వర్షయథా పురీషిణః। నవో దస్రా ఉపదస్యన్తి ధేనవః శుభం యాతామను రథా అవృత్సత। [5]సృజా వృష్టిం దివ ఆఽద్భిః సముద్రం పృణ। [6]అజ్జా అసి ప్రథమజా బల మసి సముద్రియమ్। [7]ఉన్నమ్భయ పృథివీం భిన్ధీదం దివ్యం నభః। ఉద్నో దివ్యస్య నో దేహీశానో విసృజా దృతిమ్। [8]యే దేవా దివిభాగా యే ఽన్తరిక్షభాగా యే పృథివిభాగాః। త ఇమం యజ్ఞ మవన్తు త ఇదం క్షేత్ర మావిశన్తు త ఇదం క్షేత్రమను వి విశన్తు ॥ ౨ ॥

(యన్తి దేవా వింగ్ంశతిశ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే ఽష్టమోఽనువాకః॥

### వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు కారీరీష్టి సంబంధములయిన కొన్ని మంత్రములు చెప్పఁబడినవి. ఈ యష్టమానువాకమునందు అవశిష్టములయిన మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: వసవ్యాః=ప్రజలను నివసింపఁజేయునట్టి, హే అగ్నే! సోమ! సూర్య దేవాః!=ఓ అగ్ని సోమ సూర్య దేవతలారా! (యూయమ్=మీరు) ఉద్నః=ఉదకమును, దత్త=ఒసఁగుఁడు. దివః=ద్యులోకమువలన, అన్తరిక్షాత్=అంతరిక్షమువలన, పృథివ్యాః=పృథివివలన, ఉదధిమ్=మేఘమును, భిన్త=భేదించుఁడు. పర్జన్యాత్=మేఘమునుండి, (ఆగతయా=వచ్చిన,) వృష్ట్యా=వర్షముచేత, నః=మమ్ము, అవత=రక్షించుఁడు. [2]శర్మణ్యాః=సుఖప్రదులైన, హే మిత్రావరుణా! అర్యమన్! దేవాః=ఓ మిత్రావరుణార్యమ దేవతలారా! (మిత్రావరుణా=మిత్రా

వరుణౌ. ద్వివచనలోప శ్ఛాన్దసః. యూయమ్,) ఉద్గః, దత్త, దివః, అన్తరిక్షాత్, పృథివ్యాః, ఉదధిమ్, భిన్త. పర్జన్యాత్, ఆగతయా, వృష్ట్యా, నః, అవత. [3]సపీతయః=సమాన సోమపానముగల, హే అపాం నపాత్, ఆశుహేమన్, దివాః=ఉదకములను నశింపఁజేయునట్టియు, శీఘ్రగతి గలవారునగు ఓ దేవత లారా! (యూయమ్) ఉద్గః దత్త. దివః, అన్తరిక్షాత్, పృథివ్యాః, ఉదధిమ్, భిన్త. పర్జన్యాత్, (ఆగతయా) వృష్ట్యా నః, అవత.

తాత్పర్యము: ప్రజలను నివసింపఁజేయునట్టి అగ్ని సోమ సూర్యులారా! మీరు ఉదకముల నొసఁగుఁడు. పృథివ్యంతరిక్ష ద్యులోకములను నిమిత్తములుగాఁ జేసికొని మేఘమును భేదించి ఆ మేఘమునుండి వచ్చిన వర్షముచే మమ్ము రక్షింపుఁడు. ఇట్లే రెండు, మూఁడు మంత్రముల తాత్పర్యము. మిత్రావరుణాది దేవతలు సుఖప్రదు లనియు, అపాంనపాదాది దేవతలు సమాన సోమపానము కలవారనియు వర్ణింపఁబడినారు. ఉద్గః, దత్త, ఇత్యాది పద ములు ద్వితీయ తృతీయ మంత్రములందు అనుసంధానము చేయఁబడినవి. యజమానుఁడు ఈ మంత్రము లను పఠించుచు హోమము చేయవలెను.

2. అర్థము: (దేవాః=దేవతలు,) పృథివీమ్=భూమిని, (యత్=ఎప్పుడు) వ్యున్దన్తి=విశేషముగ తడుపుచున్నారో, (తదా= అప్పుడు) ఉదవాహేన=ఉదకమును వహించుచున్న, పర్జన్యేన=మేఘముచేత, దివాచిత్=పగటనే, తమః= చీఁకటిగా, కృణ్వన్తి=చేయుచున్నారు. కిముత రాత్రౌః=రాత్రిని చీఁకటిగా చేయుచున్నారని వేరుగఁ జెప్ప వలెనా?)

తాత్పర్యము: దేవతలు భూమిని విశేషముగా తడుపునపుడు నీటిని వహించునట్టి మేఘముచేత దివా భాగమునే అంధకారముగాఁ జేయుచున్నా రనఁగా, రాత్రి విషయము వేరుగఁ జెప్పవలెనా?. 'దివాచిత్తమః' ఇత్యాదికములు ఉపహోమ మంత్రములు. ప్రతి మంత్రము పఠించుచు హవిస్సును పిండములుగాఁ జేయవలెనని కొందఱు, ఆ హవిః పిండములను హోమము చేయవలెనని కొందఱు చెప్పుచున్నారు. ఇది ప్రథమ మంత్రము.

3. అర్థము: నరః=ఋత్విజులు (మనుష్యులు), సుదానవః=బాగుగ హవిస్సు నొసఁగువారై, దదాశుషే=హవిస్సు నిచ్చు యజమానునికొఱకు, యం కోశమ్=ఉదక ధారకమైన యే మేఘమును, దివః=ద్యులోకమునుండి, ఆ చుచ్యవుః=అంతటను ప్రసరింపఁజేసిరో, (సః=ఆ మేఘము), పర్జన్యాః=బహు మేఘములై, రోదసీ అను= ద్యావాభూములను లక్ష్యముగాఁ జేసికొని, వి సృజన్తి=వివిధ వృష్టిని కలిగించుచున్నవి. ('సః' అనునది ఏకవచనాంతమైనను 'పర్జన్యాః' అని బహు పర్జన్యాభిప్రాయముచే 'సృజన్తి' అని బహువచనాంతముగా క్రియాపద ముపాత్తమైనది.) వృష్టయః=(ఆ) వర్షములు, ధన్వనా=ఉదక రహితమైన మరుభూమియందు, యన్తి=ప్రవర్తించుచున్నవి.

తాత్పర్యము: ఋత్విజులు హవిస్సు నొసఁగువారై హవిస్సు నిచ్చునట్టి యజమానునికొఱకు ఉదక ధారకమైన మేఘమును ద్యులోకమునుండి అంతటను ప్రసరింపఁజేయుచున్నారు. ఆ మేఘము మొదట ఒకటిగా ఉన్నను బహు మేఘములై ద్యావాభూములం దంతటను వివిధముగ వర్షమును సృజించుచున్నది. ఆ వర్షము ఉదక రహిత మైన మరుభూమియందు కూడ పడుచున్నది. (ఇది ద్వితీయ మంత్రము.)

4. అర్థము: హే మరుతః=ఓ వాయువులారా! యూయమ్=మీరు, సముద్రః=సముద్రమువంటి మేఘమునుండి, వృష్టిమ్= వర్షమును, ఉదీరయథా=ఉత్పాదనము చేయుఁడు. (తతః=పిమ్మట) పురీషిణః=పాంసు యుక్తము లైన భూప్రదేశములను, వర్షయథ=తడుపుఁడు. హే దస్రాః=భూమిశోషను నశింపఁజేయునట్టి వాయువులారా! శుభం యాతామ్=జగదనుగ్రహ రూపమైన ఈ మంగళకార్యమును పొందుచున్న, వః=మీయొక్క, ధేనవః= ధేను సదృశములైన మేఘములు, నోపదాస్యన్తి=క్షీణించుటయే లేదు. (కించ=మఱియు,) రథాః=ఇతర దేవతల రథములు, అను అవృత్సత=మీ రథములను అనుసరించుఁగాక.

తాత్పర్యము: ఓ వాయువులారా! మీరు సముద్ర సదృశమైన మేఘమునుండి వర్షమును పుట్టించుఁడు. పిమ్మట పాంసు యుక్తములైన భూప్రదేశములను తడుపుఁడు. భూమిశోషను పోఁగొట్టునట్టి ఓ వాయువులారా! జగదనుగ్రహ

రూపమైన ఈ మంగళ కార్యమును పొందుచున్న మీ యొక్క ధేను సదృశములైన మేఘములు క్షీణించుటయే లేదు. మఱియు ఇతర దేవతల రథములు (వర్షము నిచ్చుటకు మా యీ యజ్ఞకర్మయందు రథముల నధిరోహించి వచ్చుచున్న మీ రథములను) అనుసరించి వచ్చుఁగాక. (ఇది మూఁడవ మంత్రము.)

5. అర్థము: హే మరుత్సంఘ!=ఓ వాయు సంఘమా!, దివః=ద్యులోకమునుండి, వృష్టిమ్=వర్షమును. సృజా=సృజించుము. సముద్రమ్=సముద్ర సదృశమైన ఈ కుంభము (పాత్రము)ను, అద్భిః=ఉదకములతో, ఆ పూరయ=అంతటను పూరించుము.

తాత్పర్యము: ఓ మరుత్సంఘమా! ద్యులోకమునుండి వర్షమును పుట్టించుము. అగ్నిదాహము లేకయే మధ్యభాగమున ఎండచే నెండిన సముద్ర సదృశమైన యీ కుంభమును అంతటను ఉదకములతో పూరింపుము. (ఉత్కరము నందలి అపక్వ స్థాలిని ఈ మంత్రము చెప్పుచు నుదకములతో పూరించవలెను. అపక్వస్థాలి యనఁగా — ఆమమునందు కాల్చని పచ్చి మట్టిపాత్రమని యర్థము.)

6. అర్థము: హే అవే!=ఓ అవీ! (గొఱ్ఱె. త్వమ్=నీవు,) అబ్జా=నీటినుండి పుట్టినదానవు, ప్రథమజా=ప్రథమమున పుట్టినదానవును, అసి=అగుచున్నావు. సముద్రియమ్=సముద్ర సదృశ మేఘ సంబంధియగు, బలమ్=వృష్ట్యుత్పాదన సామర్థ్యము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ అవీ! నీవు రేతోరూపమున పరిణతమైన మాతృపితృదకమునుండి పుట్టినదానవు, సువర్భాను ప్రసారితమైన మొదట అపహతమైన ఆదిత్యావరక తమోభాగమునుండి పుట్టినదానవు నగుచున్నావు. మఱియు నీవు ఆక్రందనము చేయుచుండఁగా వర్షము కురియునని తెలిసికొనుటకు వీలగుటచేత సముద్ర సదృశ మేఘ సంబంధియగు వృష్ట్యుత్పాదన సామర్థ్యరూప మగుచున్నావు. (ఈ మంత్రము చెప్పుచు మేకునకుఁ గాని, స్తంభమునకు గాని గొఱ్ఱెను కట్టివేయవలెను.

7. అర్థము: హే పునర్నవే!=ఓ పునర్నవమా! (గలిజేరు మొక్క) పృథివీమ్=భూమిని, ఉన్నమ్భయ=తడుపుము. (తదర్థమ్=అందుకై), ఇదమ్=ఈ, దివ్యమ్=దివియందు పుట్టిన, నభః=ఆకాశమువలె వ్యాపించియున్న మేఘమండలమును. భిన్ధి=భేదించుము. (విదార్య చ=భేదించియు), దివ్యస్య=దివియందు పుట్టిన, ఉద్నః=ఉదకముయొక్క, (వర్షమును) నః=మాకొఱకు, దేహి=ఒసఁగుము. (హే దేవ!=పునర్నవోషధిని పుట్టించునట్టి దేవా!, త్వమ్=నీవు) ఈశానః సన్=ఈశ్వరుఁడ వగుచు, దృతిమ్=ఉదక పూర్ణమైన కొలిమితిత్తితో సమానమైన మేఘమును, విసృజా=వర్షించుటకై వి స్తృత ద్వారము గలదిగాఁ జేయుము.

తాత్పర్యము: ఓ పునర్నవమా! నీవు భూమి నధికముగ తడుపుము. అందుకై దివియందు పుట్టినదియు, ఈ ఆకాశమువలె వ్యాపించియున్న మేఘమండలమును భేదించుము. భేదించియు దివియందు పుట్టిన ఉదకమును మాకొఱకు వర్షింపఁజేయుము. పునర్నవౌషధిని పుట్టించునట్టి ఓ దేవా! నీవు ఈశానుఁడ వగుచు ఉదకముతో నిండిన కొలిమితిత్తితో సమానమైన మేఘమును వర్షించుటకై వి స్తృత ద్వారము కలదిగాఁ జేయుము. (ఉత్కరము నందు గలిజేరు మొక్కయొక్క కాడను స్థాపించి ఈ మంత్రము చెప్పుచు దానిపైని హోమము చేయవలెను.)

8. అర్థము: యే దేవాః=ఏ దేవతలు, దివిభాగాః=ద్యులోకమును పొందియున్నారో, యే=ఏ దేవతలు, అన్తరిక్షభాగాః=అంతరిక్ష లోకమును పొందియున్నారో, యే=ఏ దేవతలు, పృథివిభాగాః=భూలోకమును పొందియున్నారో, తే=ఆ దేవతలు, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, అవన్తు=రక్షింతురు గాక. తే=ఆ దేవతలు, ఇదం క్షేత్రమ్=సస్య నిష్పాదకమైన ఈ క్షేత్రమును, ఆ విశన్తు=అంతటను సామాన్యాకారముగ ఆవేశింతురు గాక. ఇదం క్షేత్రమ్ అను=ఈ క్షేత్రము ననుసరించి, తే=ఆ దేవతలు, వి విశన్తు=విశేషముగ ప్రవేశింతురు గాక.

తాత్పర్యము: లోకత్రయ భాక్కులైన దేవతలు ప్రథమమున యజ్ఞమును ప్రవేశించి సస్యనిష్పాదక క్షేత్రమును సామాన్యాకారమున ప్రవేశించి, పిమ్మట ఈ క్షేత్రము ననుసరించి విశేషముగఁ ప్రవేశింతురు గాక.

అష్టమానువాకము సమాప్తము.

అథ ప్రథమకాణ్డే చతుర్థప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]మారుతమసి మరుతామోజ ఇతి కృష్ణం వాసః కృష్ణతూషం పరిధత్త ఏతద్వై వృష్ట్యై రూపగ్ం సరూప ఏవ భూత్వా పర్జన్యం వర్షయతి [2]రమయత మరుతః శ్యేన మాయిన మితి పశ్చా ద్వాతం ప్రతి మీవతి పురోవాతమేవ జనయతి వర్షస్యావరుద్ధ్యై [3]వాతనామాని జుహోతి వాయుర్వై వృష్ట్యా ఈశే వాయుమేవ స్వేన భాగధేయేనోప ధావతి స ఏవాస్మై పర్జన్యం వర్షయ [4]త్యష్టౌ (౧)జుహోతి చతస్రో వై దిశ శ్చతస్రో ఽవా న్తరదిశా దిగ్భ్య ఏవ వృష్టిగ్ం స ప్ర చ్యావయతి [5]కృష్ణాజినే సం యౌతి హవిరేవాక [6]ర న్తర్వేది సం యౌత్యవరుద్ధ్యై [7]యతీనా మద్యమానానాగ్ం శీర్షాణి పరాఽపత న్తే ఖర్జూరా అభవ న్తేషాగ్ం రస ఊర్ధ్వోఽపత త్తాని కరీ రాణ్యభవ న్త్సౌమ్యాని వై కరీరాణి సౌమ్యా ఖలు వా ఆహుతి ర్దివో వృష్టిం చ్యావయతి [8]యత్కరీ రాణి భవ న్తి (౨)సౌమ్యయైవా ఽఽహుత్యా దివో వృష్టి మవరున్ధే [9]మధుషా సం యౌత్యపాం వా ఏష ఓషధీనాగ్ం రసో యన్మధ్వద్భ్య ఏవౌషధీభ్యో వర్షత్యథో అద్భ్య ఏవౌషధీభ్యో వృష్టిం నినయతి [10]మాన్దా వాశా ఇతి సం యౌతి నామధేయై రేవైనా అచ్ఛైత్యథో యథా బ్రూయా దసావేహీత్యేవ మేవైనా నామధేయైరా (౩)చ్యావయతి [11]వృష్ణో అశ్వస్య సందానమసి వృష్ట్యై త్వోపనహ్యామీత్యాహ వృషా వా అశ్వో వృషా పర్జన్యః కృష్ణ ఇవ ఖలు వై భూత్వా వర్షతి రూపేణైవైనగ్ం సమర్ధయతి వర్షస్యావరుద్ధ్యై ॥ ౯ ॥

(అష్టౌ భవ న్తి నామధేయై రేకాన్న త్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే నవమోఽనువాకః॥

## వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు కారీరీష్టియొక్క ఉత్తరభాగమునందలి మంత్రములు చెప్పఁబడినవి. ఈ నవమానువాకము నందు సప్తమానువాకమునం దుక్తములైన కారీరీష్టి పూర్వభాగ మంత్రములు వ్యాఖ్యానింపఁబడుచున్నవి.

1. అర్థము: (యజమానః=కారీరీష్టికర్త యగు యజమానుఁడు), ''మారుతమసి మరుతా మోజః'' ఇతి=మారుతమసీత్యాది మంత్రముచేత (మంత్రమును పఠించుచు,) కృష్ణతూషమ్=నల్లని అంచులు గల, కృష్ణం వాసః=నల్లని వస్త్రమును, పరిధత్తే=ధరించవలెను. ఏతద్వై=ఇదియే, వృష్ట్యై=(షష్ఠ్యర్థే చతుర్థీ) వృష్టియొక్క, రూపమ్=రూపము. (అయమ్=ఈ యజమానుఁడు) సరూపః ఏవ భూత్వా=వర్షముతో సమాన రూపము కలవాఁడే యై, పర్జన్యమ్=మేఘమును, వర్షయతి=వర్షింపఁజేయుచున్నాఁడు. (మారుతమసీత్యాది మంత్రములు సప్తమానువాకమునందు వ్యాఖ్యానింపఁబడినవి. కావున మఱల నిచట వ్యాఖ్యానింపఁబడుట లేదు.)

తాత్పర్యము: కారీరీష్టికర్త నల్లని అంచులు గల నల్లని వస్త్రమును ధరించవలెను. ఇదియే వర్షముయొక్క రూపము. ఇట్టి యజమానుఁడు వర్షముతో సమానమైన రూపము కలవాఁడై మేఘమును వర్షింపఁజేయును. (జలపూరిత మేఘములు సూర్యరశ్మిని ఆవరించఁగా వర్షస్వరూపము నల్లగా భాసించుచుండును. ఈ మంత్రము యజమానునకు వస్త్రపరిధానమును విధించుచున్నది.)

2. అర్థము: "రమయత మరుతః శ్యేన మాయిన మితి''=''రమయత మరుతః'' ఇత్యాది మంత్రముచేత, (యజమానః=యజమానుఁడు,) పశ్చాద్వాతమ్=పడమటి గాలిని, ప్రతి మీవతి=ప్రతిబంధించుచున్నాఁడు. వర్షస్య=వర్షముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, పురోవాతమేవ=తూర్పుదిక్కునకు వీచు గాలినే, జనయతి=పుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము: కారీరీష్టి కర్త ''రమయత మరుతః'' ఇత్యాదిమంత్రముచే పశ్చిమవాయువును బంధించి వర్షప్రాప్తికై పురోవాతమునే పుట్టించును.

3. అర్థము: (యజమానః=యజమానుఁడు,) వాతనామాని=సప్తమానువాకమున మూఁడవ మంత్రమునఁ జెప్పఁబడిన, ''ఉగ్రః, జిన్వః'' ఇత్యాదులైన వాయువుయొక్క ఎనిమిది నామముల నుద్దేశించి, జుహోతి=హోమము చేయవలెను. వాయుర్వై=వాయువే, వృష్ట్యాః=వర్షమునకు, ఈశే=ప్రభు వగుచున్నాఁడు, (అయమ్=ఈ యజమానుఁడు,) వాయుమేవ=వాయువునే, స్వేన భాగధేయేన=తాను హోమము చేసిన హవిర్భాగముచేత, ఉప ధావతి=పొందుచున్నాఁడు. సః ఏవ=వర్షింపఁజేయుటకు సమర్థుఁడైన ఆ వాయువే, (తుష్టః సన్=సంతోషించినవాఁ డగుచు,) అస్మై=ఈ యజమానునికొఱకు, పర్జన్యమ్=మేఘమును, వర్షయతి=వర్షింపఁజేయును.

తాత్పర్యము: యజమానుఁడు వాయువుయొక్క, 'జిన్వః, ఉగ్రః' ఇత్యాదులైన యెనిమిది నామధేయముల నుద్దేశించి యెనిమిది హోమములు చేయవలెను. వాయువే వర్షమునకు ప్రభువు. ఇట్లు హోమము చేసిన యజమానుఁడు తాను హోమము చేసిన హవిర్భాగముచేతనే వాయువును పొందును. ఆ వాయువు సంతుష్టుఁడగుచు ఈ యజమానునకై మేఘమును వర్షింపఁజేయును. (ఇచట 'పురోవాతో వర్షన్ని''త్యాది మంత్రములకు వినియోగము చెప్పఁబడినది.)

4. అర్థము: అష్టౌ=(''పురోవాతో వర్ష'' న్నిత్యాది మంత్రమునందు ఎనిమిది మంత్రభాగములు గలవు.) ఆ యెనిమిది మంత్రములచేత ఎనిమిది వాయు నామముల నుద్దేశించి, జుహోతి=(యజమానుఁడు,) హోమము చేయవలెను. దిశః=ప్రధాన దిక్కులు, చతస్రః వై=నాలుగు గదా! అవాంతరదిశః=అగ్న్యాదికములయిన అవాంతర దిక్కులు, చతస్రః=నాలుగు. (మొత్తము దిక్కుల సంఖ్య యెనిమిది. తత్=అందువలన, యజమానః=యజమానుఁడు,) దిగ్భ్యః ఏవ=ఎనిమిది దిక్కులకొఱకే, వృష్టిమ్=వర్షమును, సం ప్ర చ్యావయతి=మిక్కిలి అధికముగ కురియింపఁజేయును.

తాత్పర్యము: "పురోవాతో వర్షన్" ఇత్యాది మంత్రమునందు గల ఎనిమిది అవాంతర మంత్రభాగములచే యజమానుఁడు ఎనిమిది వాయు నామముల నుద్దేశించి హోమము చేయవలెను. ప్రధానములైన ప్రాచ్యాది దిక్కులు, అవాంతరములైన ఆగ్నేయాది దిక్కులు మొత్తము అష్ట సంఖ్యాకములు. కనుక సంఖ్యా సామ్యము నను సరించి యీ యజమానుఁడు ఎనిమిది దిక్కులయందు అధికముగ వర్షమును కురియించుచున్నాఁడు. (మంత్రపాఠ గత సంఖ్య యిచట ప్రశంసింపఁబడినది.)

5. అర్థము: కృష్ణాజినే=కృష్ణాజినమునందు, సం యౌతి=(ఖర్జూరపు పిండిని గాని, వెదురు బియ్యపు పిండిని గాని కృష్ణ మధువుతో) మిశ్రణము చేయవలెను. (తదా=అప్పుడు,) హవిరేవ=హవిస్సునే, అకః=చేసినవాఁ డగును.

తాత్పర్యము: ప్రకృతి యాగమునందు హవి స్స్వరూపములైన వ్రీహులను దంచి తండులములను పిండిగాఁ జేయువిధ ముగ ఇచటఁ గూడ కృష్ణాజినమునందు ఖర్జూరపు పిండిని కృష్ణ మధువుచే మిశ్రణము చేయవలెను. అట్లు చేసినచో అది హవిస్సగును. (ముమ్ముందు "మాన్దా వశా" అను మంత్రముచేత సక్తుమిశ్రణము విధింపఁ బడనున్నది.)

6. అర్థము: అవరుద్ధ్యై=హవిః ప్రాప్త్యై, అన్తర్వేది=వేదిమధ్యమందు, సం యౌతి=సక్తుమిశ్రణము చేయవలెను.

తాత్పర్యము: హవిస్సు సిద్ధించుటకై వేదిమధ్యమందు సక్తు మిశ్రణము చేయవలెను.

7. అర్థము: అద్యమానానామ్=సాలావృకాదులచే భక్షింపఁబడుచున్న, యతీనామ్=సన్యాసులయొక్క, శీర్షాణి=శిరస్సులు, పరావతన్=పడినవి. తే=అవి, ఖర్జూరాః=ఖర్జూర వృక్షములు, (అభవన్=అయినవి.) తేషామ్=ఆ ఖర్జూర ఫలములయొక్క, రసః=రసము, ఊర్ధ్వః=ఊర్ధ్వముగా, అపతత్=పడినది. తాని=అవి, కరీరాణి=సోమ లతా ప్రతినిధిభూత లతల యంకుర రూపములై కరీరశబ్ద వాచ్యములు, అభవన్=అయినవి. సౌమ్యాని= సోమలతాంకుర సదృశము లయిన అంకురములు, కరీరాణి వై=కరీర శబ్ద వాచ్యములు కదా! ఆహుతిః వా= తదాహుతియు, సౌమ్యా=సోమ సదృశ మగుచు, దివః=ద్యులోకమునుండి, వృష్టిమ్=వర్షమును, చ్యావ యతి=కురియింపఁ జేయుచున్నది.

తాత్పర్యము: పూర్వ మింద్రుఁడు, యత్యాశ్రమమును స్వీకరించి వేదాంత శ్రవణము చేయక నిత్యకర్మలను విడిచిన యతులను సాలావృకాదులయిన అరణ్యక మృగములకు పడవైచెను. సాలావృకాదులు తినుచున్న ఆ యతుల యొక్క తలలు క్రింద పడి ఖర్జూర వృక్షము లైనవి. ఆ ఖర్జూర వృక్షములయొక్క ఫలములలోని రసము పైకి పోయి భూమిమీఁద పడి సోమలతా సదృశములైన అంకురములుగా మొలచినవి. అవి కరీర శబ్ద వాచ్యము లైనవి. ఆ కరీరఫలములను సక్తువులనుగాఁ జేసినచో ఆ పిండి హవిస్సు అగును. సోమసదృశ మైన కరీరములనుండి యేర్పడుటచే ఆ యాహుతి దివినుండి ఉదకమును వర్షింపఁ జేయును. "నిత్య కర్మ పరిత్యజ్య వేదాన్త శ్రవణం వినా। వర్తమానస్తు సన్యాసీ పతత్యేవ న సంశయః" అను స్మృతివాక్యము పైని ఉదాహరించిన విషయమును ధ్రువపఱచుచున్నది. 'అగ్నౌ ప్రాస్తా ఽఽహుతిః సమ్యగాదిత్య ముప తిష్ఠతే। ఆదిత్యా జ్జాయతే వృష్టిః" అను స్మృతి కూడ ఆహుతి మూలమున వర్షము కురియుచున్నదను విష యమును స్పష్టపఱచుచున్నది. (సాలావృకము=తోఁడేలు నక్క)

8. అర్థము: కరీరాణి భవన్తి యత్=కరీర సక్తువు లయినచో, సౌమ్యయా ఆహుత్యైవ=సోమహవి రాహుతి సదృశమైన కరీర సక్తుహవి రాహుతిచేతనే, దివః=ద్యులోకమునుండి, వృష్టిమ్=వర్షమును, అవరున్ద్ధే=(యజ్వ)పొందును.

తాత్పర్యము: కరీర ఫలములనుండి యేర్పడిన సక్తువు లయినచో, సోమ సదృశ కరీర సక్తుహవి రాహుతిచేతనే యజ్వ ద్యులోకమునుండి వర్షమును పొందును.

9. అర్థము: మధుషా=తేనెచేత, సం యౌతి=కరీర సక్తువును మిశ్రణము చేయవలెను. మధు యత్=మధువు ఏది కలదో, ఏషః=ఈ, అపామ్=ఉదకములయొక్కయు, ఓషధీనామ్=ఓషధులయొక్కయు, రసః వా=రసమే, అద్భ్యః =ఉదకములనుండియు, ఓషధీభ్యః=ఓషధులనుండియు, వర్షతి=స్రవించుచున్నది. అథో=అందువలన, (యజ్వా=యజ్వ,) అద్భ్యః ఓషధీభ్యః ఏవ=ఉదకములనుండి ఓషధులనుండియే, వృష్టిమ్=వర్షమును, ని నయతి=పొందించును.

తాత్పర్యము: కారీర సక్తువును తేనెతో మిశ్రణము చేయవలెను. తేనెటీఁగలు నానావిధములయిన పుష్పములనుండి రసములను స్వీకరించి మధువును జేయుచున్నవి. ఆ రసములు ఓషధి జన్యము లగుటచేతను, ద్రవ మగుటచేతను ఉభయ సార మగుచున్నది. అట్టి సారముతో మిశ్రణము చేయఁబడిన కారీర సక్తు హవిస్సుచేత యజమానుఁడు వర్షమును కురియించును.

10. అర్థము: "మాన్దా వాశాః ఇతి" "మాన్దా వాశా" ఇత్యాది మంత్రముచేత, సం యౌతి=పూర్వోక్త సంయవనము(మిశ్రణము) చేయవలెను. అథో=అందువలన, నామధేయైరేవ="మాన్దాః, వాశాః" ఇత్యాది స్వీయ నామధేయములచేతనే, ఏనాః=ఈ ఉదకములను, అచ్ఛైతి=అభిముఖముగ పొందుచున్నాఁడు. యథా=ఏవిధముగ, (లోకే=లోకమునందు,) అసౌ=ఇతఁడు, ఏహి=రమ్ము, ఇతి=అని, బ్రూయాత్=పలుకునో, ఏవమ్=ఈ విధముగనే, ఏనాః=ఈ ఉదకములను, నామధేయైరేవ=స్వీయ నామధేయములచేతనే, ఆ చ్యావయతి=(యజమానుఁడు) అంతటను వర్షింపఁజేయును.

తాత్పర్యము: "మాన్దా వాశా" ఇత్యాది మంత్రమును పఠించుచు యజమానుఁడు కారీర సక్తువును మధువుతో మిశ్రణము చేయవలెను. "మాన్దా" "వాశా" ఇత్యాది పదములు ఉదకముల నామధేయములు. ఉదక నామధేయముల చేతనే ఉదకముల నభిముఖముగ బొందును. 'ఓ దేవదత్తా! రమ్ము!' అని పేరుతో పిలిచినచో ఆ వ్యక్తి ఎదురుగా వచ్చుచున్నాఁడు కదా! ఈ విధముగనే యజమానుఁడు ఉదకముల నామధేయములచేతనే ఉదకములను అంతటను వర్షింపఁజేయుచున్నాఁడు.

11. అర్థము: "వృష్ణో అశ్వస్య సందానమసి..........ఉపనహ్యామి" ఇతి అహ=ఓ రజ్జూ! నీవు సేచన సమర్థమైన అశ్వమునకువలె ముఖ్యమైన కృష్ణాజినమునకు దృఢ బంధన సాధన మగుచున్నావు. వర్షమునకై నిన్ను కృష్ణాజినమునకు బంధించుచున్నాను, అని వృష్ణో అశ్వస్యేత్యాది మంత్రము చెప్పినది. అశ్వః=అశ్వము, వృషా వా=సేచన సమర్థమైనదివలె, వృషా=సేచన సమర్థమైన, పర్జన్యః=మేఘము, కృష్ణః ఇవ=నల్లనిదివలె, భూత్వా=అయి, వర్షతి వై ఖలు=వర్షించుచున్నది కదా! (అతః=ఇందువలన), రూపేణైవ=నల్లని రజ్జు రూపముచేతనే, వర్షస్య=వర్షముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, ఏనమ్=ఈ మేఘమును, సమర్థయతి=ఉదక సమృద్ధముగాఁ జేయుచున్నది.

తాత్పర్యము: సేచన సమర్థమైన అశ్వమువలె సేచన సమర్థమైన మేఘము ఉదకముతో నిండుటచే నల్లనిదివలె అయి వర్షించుచున్నది. కావున అశ్వమువలె ముఖ్యమైన కృష్ణాజిన బంధనము నల్లని రజ్జు రూపముచేతచే వర్షప్రాప్తికై ఈ మేఘమును ఉదక సమృద్ధముగాఁ జేయుచున్నది; అను నర్థమునే "కృష్ణో అశ్వస్యే"త్యాది మంత్రము చెప్పుచున్నది.

నవమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]దివా వసవ్యా దేవాః శర్మణ్యా దేవాః సపీతయ ఇత్యా బధ్నాతి దేవతాభి రేవాన్వహం వృష్టి మిచ్ఛతి [2]యది వర్షే త్తావత్యేవ హోతవ్యం యది న వర్షే చ్ఛ్వోభూతే హవి ర్నిర్వపే [3]దహో రాత్రే వై మిత్రావరుణా వహోరాత్రాభ్యాం ఖలు వై పర్జన్యో వర్షతి నక్తం వా హి దివా వా వర్షతి మిత్రావరుణావేవ స్వేన భాగధేయేనోప ధావతి తావేవాస్మై (౧)అహోరాత్రాభ్యాం పర్జన్యం వర్షయతో ఽ[4]గ్నయే ధామచ్ఛదే పురోడాశ మష్టాకపాలం నిర్వపే న్మారుతగ్ం సప్తకపాలగ్ం సౌర్య మేకకపాల మగ్ని ర్వా ఇతో వృష్టి ముదీరయతి మరుతః సృష్టాం నయన్తి యదా ఖలు వా అసావాదిత్యో న్యఙ్ రశ్మిభిః పర్యావర్తతే ఽథ వర్షతి ధామచ్ఛదివ ఖలు వై భూత్వా వర్షత్యేతా వై దేవతా వృష్ట్యా ఈశతే తా ఏవ స్వేన భాగధేయేనోప ధావతి తాః (౨)ఏవాస్మై పర్జన్యం వర్షయన్త్యుతావర్షిష్య న్వర్షత్యేవ [5]సృజా వృష్టిం దివ ఆఽద్భిః సముద్రం పృణే త్యాహేమా శ్చైవామూశ్చాపః సమర్ధయత్యథో అభి రేవాము ర[6]చ్ఛై[6]త్యబ్జా అసి ప్రథమజా బలమసి సముద్రియ మిత్యాహ యథాయజు రేవైత [7]దున్నమ్భయ పృథివీమితి వర్షాహ్వాం జుహోత్యేషా వా ఓషధీనాం వృష్టివని స్తయైవ వృష్టిమా చ్యావయతి [8]యే దేవా దివిభాగా ఇతి కృష్ణాజిన మవధూనోతీమ ఏవాస్మై లోకాః ప్రీతా అభీష్టా భవన్తి ॥ ౩ ॥

(అస్మై ధావతి తా వా ఏకవిగ్ంశతిశ్చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః।

## వేదార్థ దీపిక

అవతారిక: కారీరీష్టి ప్రాచ్యాంగ (పూర్వభాగ) మంత్రములు నవమానువాకమునందు వ్యాఖ్యానింపఁబడినవి. కారీరీష్టియొక్క ఉత్తర భాగ మంత్రములు ఈ దశమానువాకమునందు వ్యాఖ్యానింపఁబడుచున్నవి. ఉత్తరభాగ మంత్రములు అష్టమానువాకము నందు విహితములైనవి.

1. అర్థము: "[1]దేవా వసవ్యాః [2]దేవాః శర్మణ్యాః [3]దేవాః సపీతయః ఇతి"–"దేవా వసవ్యా" ఇత్యాది మంత్ర త్రయ ముచే, ఆ బధ్నాతి–అంతటను సక్తు బంధనము చేయవలెను. (సక్తువును ముద్దలుగాఁ జేయవలెను.) దేవ తాభిరేవ–తత్తన్మంత్రోక్త దేవతలచే (అనుగృహీతుఁడైన యజమానుఁడు,) అన్వహమ్–ప్రతి దినము, వృష్టిమ్–వర్షమును, ఇచ్ఛతి–కోరుచున్నాఁడు.

తాత్పర్యము: [1]దేవా వసవ్యాః, [2]దేవాః శర్మణ్యాః [3]దేవాః సపీతయః, అని మూఁడు మంత్రభాగములు. ఈ మంత్ర భాగములందు ఆ యా దేవతలు వేరు వేరుగా పేర్కొనఁబడిరి. ఆ యా మంత్రముల నుచ్చరించుచు యజ మానుఁడు కారీర సక్తువును ముద్దలుగాఁ జేయవలెను. ఆ యా మంత్రములచేఁ జెప్పఁబడిన దేవతలచే నను గృహీతుఁడై యజమానుఁడు ప్రతిదినము వర్షమును కోరవలయును. (మూఁడు దినములందు వరుసగా సక్తు బంధనమునకై 'దేవా వసవ్యా' ఇత్యాది మంత్రముల వినియోగ మిచటఁజెప్పఁబడినది.)

2. అర్థము: తావత్యేవ–సక్తు బంధనము మాత్రము చేయఁబడగా, వర్షేత్–వర్షము కురిసినచో, జుహుయాత్–సక్తు పింద ములనే హోమము చేయవలెను. యది న వర్షేత్–వర్షించనిచో, శ్వోభూతే–మరుసటి దినమునందు, హవిః= పురోడాశమును, నిర్వపేత్–నిర్వాపము చేయవలెను.

తాత్పర్యము: ప్రథమ దినమునందు వర్షము కురియుచో పింద త్రయ హోమముచేతనే కర్మసమాప్తి యగును. వర్షించ నిచో మూఁడవ దినమునందు సక్తుపిండిని హోమము చేయవలెను. ఆ నాఁడు వర్షించనిచో మూఁడవ దినము నందు సక్తుపిండిని హోమము చేయవలెను. మూఁడు దినములందును వర్షించనిచో నాల్గవదినమునందు పురో డాశ నిర్వాపము చేయవలెను.

3. అర్థము: మిత్రావరుణౌ–మిత్రావరుణ దేవతలు, అహోరాత్రే వై–అహోరాత్ర స్వరూపులు కదా! పర్జన్యః–మేఘము, అహోరాత్రాభ్యాం వై–అహోరాత్రముల(ందే)చేతనే, వర్షతి ఖలు–వర్షించుచున్నది కదా!, నక్తం వా– రాత్రియందుఁగాని, దివా వా–పగటియందుఁ గాని, వర్షతి హి–వర్షించుచున్నది కదా! (యజమానః–యజ మానుఁడు,) స్వేన భాగధేయేన–తాను ఇచ్చిన హవిర్భాగముచేత, మిత్రావరుణౌ ఏవ–మిత్రావరుణ దేవత లనే, ఉప ధావతి–పొందును. తావేవ–ఆ మిత్రావరుణ దేవతలే, అహోరాత్రాభ్యామ్–అహోరాత్రులచే, అస్మై–ఈ యజమానునికొఱకు, పర్జన్యమ్–మేఘమును, వర్షయతః–వర్షింపఁ జేయుదురు.

తాత్పర్యము: అహస్సు సూర్యప్రకాశముతో కూడియుండుటచే అది మిత్ర స్వరూపము. రాత్రి అంధకారముచే నావరింపఁ బడి యుండుటచే అది వరుణ స్వరూపము. కనుక మిత్రావరుణులు అహోరాత్ర స్వరూపులే. మేఘము అహోరాత్రములందే వర్షించును కదా! రాత్రియందు గాని, పగటి యందు గాని వర్షించును గదా! రేయుం బవలు గాక వేరుకాలము లేదు కదా! యజమానుఁడు తాను హోమము చేసిన సక్తు హవి ర్భాగముచేతనే మిత్రావరుణులను పొందును. ఆ మిత్రావరుణ దేవతలే అహోరాత్రములందు ఈ యజమానునికొఱకు మేఘ మును వర్షింపఁజేయుదురు.

4. అర్థము: ధామచ్ఛదే–ధామ శబ్ద ఘటిత యాజ్యానువాక్య ప్రతిపాదితుఁడైన, అగ్నయే–అగ్నికొఱకు, అష్టాకపా లమ్–అష్టాకపాల సంస్కృతమైన, పురోడాశమ్–పురోడాశమును, నిర్వపేత్–నిర్వాపము చేయవలెను. మారుతమ్–మరుద్దేవతాకమైన, సప్తకపాలమ్–సప్తకపాల సంస్కృతమైన, పురోడాశమ్–పురోడాశమును, నిర్వపేత్–నిర్వాపము చేయవలెను. సౌర్యమ్–సూర్య దేవతాకమైన, ఏకకపాలం పురోడాశమ్–ఏకకపాల

సంస్కృత పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను: అగ్నిః=అగ్నిదేవుడు, ఇతః=ఈ భూలోకమునుండి, (అహుత్యాదిత్యద్వారా=ఆహుతి నాదిత్యున కందించఁగా, ఆ యాదిత్యుఁడు,) వృష్టిమ్=వర్షమును ఉదీరయతి=వర్షింపఁజేయును. సృష్టామ్=ఉత్పాదితమైన వృష్టిని, మరుతః=వాయువులు, నయన్తి=ఆయా ప్రదేశములకుఁ గొంపోవుచున్నారు. యదా ఖలు వా=ఎప్పుడైతే, అసౌ అదిత్యః=ఈ సూర్యుఁడు, న్యఙ్రశ్మిభిః=తీవ్రములైన కిరణములచేత, పర్యావర్తతే=అంతట నతిశయముగ సంతాపమును గలుగఁజేయుచున్నాఁడో, అథ=అప్పుడు, (పర్జన్యద్వారా=మేఘము ద్వారా) వర్షతి=వర్షించును. (వర్షన్ సః=వర్షించుచున్న ఆ సూర్యుఁడు) ధామచ్ఛదివ=గృహాదుల నాచ్ఛాదించుచున్న వాఁడువలె, భూత్వా=బహు మేఘ యుక్తుఁడై, వర్షతి వై=వర్షించుచున్నాఁడు కదా!, ఏతాః దేవతాః ఏవ=ఈ యగ్ని మరుదాదిత్య దేవతలే, వృష్ట్యాః=వృష్టికి (వృష్టిని కలిగించుటకు) ఈశతే=సమర్థు లగుచున్నారు. (యజమానః=యజమానుఁడు) స్వేన భాగధేయేన=తాను నిర్వాపము చేసిన పురోడాశ భాగముచేత, తాః ఏవ=ఆ యగ్న్యాది దేవతలనే, ఉప ధావతి=పొందును! (సేవించును.) తాః ఏవ=ఆ అగ్న్యాది దేవతలే, అస్మై=ఈ యజమానునికొఱకు, పర్జన్యమ్=మేఘమును, వర్షయన్తి=వర్షింపఁజేయుదురు. ఉత=లేనిచో, అవర్షిష్యన్=మేఘము వర్షించనిదివలె నున్నదియైనను, వర్షత్యేవ=ఈ యగ్న్యాదిదేవతల ప్రేరణచేత నిశ్చయముగ వర్షించును.

తాత్పర్యము! వర్షము కురియనిచో మఱునాడు పురోడాశమును నిర్వాపము చేయవలెనని మూఁడవ మంత్రమునందుఁ జెప్పఁబడినది. ఇచట ఆ పురోడాశ నిర్వాపాదికము వివరింపఁబడుచున్నది. ''ధామాహ యత్తే అజరే''త్యాది యాజ్యానువాక్యలయందు ధామ శబ్ద ఘటిత వాక్య ప్రతిపాదితుఁడైన అగ్నికి అష్టాదశకపాల సంస్కృత పురోడాశమును, మరుత్తులకు సప్త కపాల సంస్కృత పురోడాశమును, సూర్యునకు ఏకకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అగ్నియే ఈ తనయందు వేల్చఁబడిన ఆహుతిని సూర్యుని కర్పించఁగా ఆ సూర్యుఁడు సంతుష్టుఁడై వర్షమును కురియించును. సూర్యునిచే సృష్టమైన వర్షమును వాయువులు ఆ యా ప్రదేశములకుఁ గొంపోవును. ఈ సూర్యుఁడు తీవ్రములైన కిరణములచే నాతపమును ఎక్కువగాఁ గలిగించినపుడు మేఘముద్వారా వర్షింపజేయుచున్నాఁడు. వర్షింపఁజేయుచు ఆ సూర్యుఁడు గృహాదులను ఆచ్ఛాదింపఁ జేయుచున్న వాఁడువలె అనేక మేఘ యుక్తుఁడుగా అయి వర్షించుచున్నాఁడు. కావున అగ్ని మరుత్సూర్య దేవతలే వర్షింపఁజేయుటకు సమర్థులు. యజమానుఁడు తాను అగ్న్యాది దేవతల కర్పించిన హవిర్భాగముచేత అగ్న్యాది దేవతలనే సేవించవలెను. ఆ యగ్న్యాది దేవతలే ఈ యజమానునికొఱకు మేఘమును వర్షింపఁజేయుదురు. మేఘము మొదట వర్షించనిదై యున్నను ఆ దేవతల ప్రేరణచేత నిశ్చయముగ వర్షించును.

5. అర్థము! "(హే మరుత్సంఘ!=ఓ వాయుసంఘమా!, త్వమ్=నీవు) దివః=దివినుండి, వృష్టిమ్=వర్షమును, సృజా=సృష్టించుము. (విడువుము.) అద్భిః=ఉదకములచేత, సముద్రమ్=సముద్రమువంటి మృత్కుంభమును, ఆ పృణ=అంతటను పూరించుము." ఇతి ఆహ=అని అష్టమానువాకమునందలి "సృజా వృష్టి'' మిత్యాది మంత్రము చెప్పినది. "అద్భిః పృణ" అని చెప్పుటచే, ఇమాః=ఈ భూలోకస్థములయిన ఉదకములను, "సృజా వృష్టిమ్" అని చెప్పుటచే, అమూశ్చ అపః=స్వర్గస్థములైన ఉదకములను, సమర్ధయతి=(వాయుసంఘము) నిండింపఁజేయుచున్నది, అని అర్థము. అథో=మఱియు, అభిరేవ=ఈ భూలోకస్థనములయిన ఉదకములచేతనే. అమూః=స్వర్గస్థములైన ఉదకములను, అచ్ఛైతి=పొందుటకు (వాయుసంఘము) పోవుచున్నది.

తాత్పర్యము: అర్థమునందే వివరింపఁబడినది.

6. అర్థము! ''అబ్జా అసి ప్రథమజా బలమసి సముద్రియ మిత్యాహ.'' ఈ మంత్రము అష్టమానువాకమునందు ఆరవది. దీని యర్థము అచ్చటనే వ్రాయఁబడినది. ఏతత్=ఇది, యథా యజురేవ=ఆ మంత్రమునందు చెప్పినట్లి గ్రహించవలెను.

తాత్పర్యము! పూర్వోక్తము.

7. అర్థము: "ఉన్నమ్భయ పృథివీమ్" ఇతి="ఉన్నమ్భయ పృథివీమ్" అను మంత్రముచే, వర్షాహ్వామ్=పునర్నవ (గలిజేరు మొక్క) యందు, జుహోతి=హోమము చేయవలెను. ఏషా వా=ఈ పునర్నవయే, ఓషధీనామ్=సర్వౌషధులలో, వృష్టివనిః=వృష్టిని పొందునది. (వర్ష ఋతువునందు గలిజేరు ఎక్కువగా మొలచును.) తయైవ=ఆ పునర్నవచేతనే, (యజమానః=యజమానుఁడు,) వృష్టిమ్=వర్షమును, ఆ చ్యావయతి=అంతటను ప్రసరింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ఉన్నమ్భయ" ఇత్యాది మంత్రముచేత గలిజేరు మొక్కయందు హోమము చేయవలెను. ఈ గలిజేరే ఓషధు లన్నిటిలో వర్షమును పొందునది. యజమానుఁడు ఆ గలిజేరు మొక్కచేతనే వర్షము నంతటను ప్రసరింపఁజేయును.

8. అర్థము: "యే దేవా దివిభాగా" ఇతి="యే దేవా దివిభాగాః" అను మంత్రముచే, (యజమానః=యజమానుఁడు,) కృష్ణాజినమ్=కృష్ణాజినమును, అవ ధూనోతి=విదిలించవలెను. ఇమే లోకాః ఏవ=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములే, ప్రీతాః=సంతుష్టములై, అస్మై=ఈ యజమానునికొఱకు, అభీష్టాః=అభీష్ట ప్రదములు, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము: యజమానుఁడు "యే దేవా దివిభాగాః" అను మంత్రముచే కృష్ణాజినమును విదిలింపవలెను. "యే దేవా దివిభాగా అంతరిక్షభాగాః పృథివిభాగాః" అని చెప్పుటచే ఈ దివ్యంతరిక్ష పృథివీ లోకములే సంతుష్టములై ఈ యజమానునకు అభీష్టముల నిచ్చునవి యగుచున్నవి.

దశమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]సర్వాణి ఛన్దాగ్ంస్యేతస్యా మిష్ట్యా మనూచ్యానీత్యాహు స్త్రిష్టుభో వా ఏతద్వీర్యం యత్కకుదుష్ణిహా జగత్యై యదుష్ణిహకకుభా వన్వాహ తేనైవ సర్వాణి ఛన్దాగ్ంస్యవరున్ధే [2]గాయత్రీ వా ఏషా యదుష్ణిహా యాని చత్వార్యధ్యక్షరాణి చతుష్పాద ఏవ తే పశవో యథా పురోడాశే పురోడాశోఽధ్యేవమేవ తదధ్యదృచ్యధ్యక్షరాణి [3]యజ్జగత్యా (౧)పరి దధ్యాదన్తం యజ్ఞం గమయేత్త్రిష్టుభా పరి దధాతీన్ద్రియం వై వీర్యం త్రిష్టుగిన్ద్రియ ఏవ వీర్యే యజ్ఞం ప్రతిష్ఠాపయతి నాన్తం గమయ[4]త్యగ్నే త్రీ తే వాజినా త్రీ షధస్థేతి త్రివత్యా పరి దధాతి సరూపత్వాయ [5]సర్వో వా ఏష యజ్ఞో యత్త్రైధాతవీయం కామాయ కామాయ ప్ర యుజ్యతే సర్వేభ్యో హి కామేభ్యో యజ్ఞః ప్ర యుజ్యతే [6]త్రైధాతవీయేన యజేతాభిచరన్త్సర్వో వై (౨)ఏష యజ్ఞో యత్త్రైధాతవీయగ్ం సర్వేణైవైనం యజ్ఞేనాభిచరతి స్తృణుత ఏవైన[7]మేతయైవ యజేతాభిచర్యమాణః సర్వో వా ఏష యజ్ఞో యత్త్రైధాతవీయగ్ం సర్వేణైవ యజ్ఞేన యజతే నైనమభిచరన్త్స్తృణుత ఏతయైవ యజేత సహస్రేణ యక్ష్యమాణః ప్రజాత మేవైన ద్దదా[8]త్యేతయైవ యజేత సహస్రేణేజానోఽన్తం వా ఏష పశూనాం గచ్ఛతి (౩)యః సహస్రేణ యజతే ప్రజాపతిః ఖలు వై పశూ నసృజత తాగ్ం స్త్రైధాతవీయేనైవాసృజత య ఏవం విద్వాం స్త్రైధాతవీయేన పశుకామో యజతే యస్మాదేవ యోనేః ప్రజాపతిః పశూ నసృజత తస్మాదేవైనాన్త్సృజత ఉపైన ముత్తరగ్ం సహస్రం నమతి దేవతాభ్యో వా ఏష ఆ వృశ్చ్యతే యో

యక్ష్య ఇత్యుక్త్వా న యజతే త్రైధాతవీయేన యజేత సర్వో వా ఏష యజ్ఞః (४) యత్త్రై
ధాతవీయగ్ం సర్వేణైవ యజ్ఞేన యజతే న దేవతాభ్య ఆ వృశ్చ్యతే [11]ద్వాదశకపాలః
పురోడాశో భవతి తే త్రయ శ్చతుష్కపాలా స్త్రి షమృద్ధత్వాయ [12]త్రయః పురోడాశా
భవన్తి త్రయ ఇమే లోకా ఏషాం లోకానా మాప్త్యా [13]ఉత్తర ఉత్తరో జ్యాయా న్భవత్యేవమివ
హీమే లోకా [14]యవమయో మధ్య ఏతద్వా అన్తరిక్షస్య రూపగ్ం సమృద్ధ్యై [15]సర్వేషా మభి
గమయ న్నవద్యత్యచ్ఛమ్బట్కారగ్ం [16]హిరణ్యం దదాతి తేజ ఏవ(౩)అవ రున్ధే తార్ప్యం
దదాతి పశూనేవావ రున్ధే ధేనుం దదాత్యాశిష ఏవావ రున్ధే సామ్నో వా ఏష వర్ణో యద్ధిరణ్యం
యజుషాం తార్ప్య ముక్థమదానాం ధేను రేతానేవ సర్వా న్వర్ణానవ రున్ధే ॥౬॥

(జగత్యా ఽభిచర న్త్సర్వో వై గచ్ఛతి యజ్ఞ స్తేజ ఏవ త్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠక ఏకాదశోఽనువాకః ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** దశమానువాకమునందు కారీరీష్టి సమాప్తి చేయఁబడినది. ఈ యేకాదశానువాకమునందు త్రైధాతవీయేష్టి చెప్పఁబడు చున్నది.

1. **అర్థము:** ఏతస్యామ్ ఇష్ట్యామ్=ఈ త్రైధాతవీ యేష్టియందు, సర్వాణి ఛన్దాంసి=సర్వ ఛన్దస్సులు, అనూచ్యాని=అనుసరించి చెప్పఁదగియున్నవి, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు పలికిరి. కకుత్ యత్=కకుచ్ఛన్దస్సు ఏది కలదో, ఏతత్=ఇది, త్రిష్టుభః=త్రిష్టుప్ఛన్దస్సుయొక్క, వీర్యం వా=సారమే. ఉష్ణిహా=ఉష్ణిక్ఛన్దస్సు, జగత్యై=జగతీ ఛందస్సు యొక్క, వీర్యమ్=సారము. ఉష్ణిహకకుభౌ అను ఆహ యత్=ఉష్ణిక్కకుచ్ఛన్దోఽనువచనము చేసినచో, తేనైవ=తదనువచనముచేతనే, సర్వాణి ఛన్దాంసి=సర్వ ఛన్దస్సులను, (యజమానః=యజమానుఁడు;) అవ రున్ధే=పొందును.

**తాత్పర్యము:** ఈ త్రైధాతవీయేష్టియందు సామిధేనీ ఋగ్రూపమున సర్వ ఛన్దస్సులు వక్తవ్యములని అభిజ్ఞులు చెప్పు చున్నారు. అది యెట్లనఁగా—కకుచ్ఛన్దస్సు త్రిష్టుప్ఛన్దస్సుయొక్క సారము, ఉష్ణిక్ఛన్దస్సు జగతీచ్ఛందస్సు యొక్క సారము కావున ఉష్ణిక్కకుచ్ఛందస్సుల అను వచనము చేసినచో యజమానుఁడు సర్వఛన్దస్సులను

పొందును. సర్వఛన్దోనువచనము చేసిన వాఁడగును. (అగ్నిని ప్రజ్వలింపఁజేయు ఋక్కు సామిధేనీ ఋక్కు.) "ప్ర సో అగ్నే తవోతిభిః" ఇత్యాదికము కకుచ్ఛన్దస్సు. దీని మూఁడు పాదములలో మధ్యమ పాదమునందు ద్వాదశాక్షరములు కలవు. "ప్ర హోత్రే పూర్వ్యం వచః" ఇత్యాదికము ఉష్ణిక్ఛందస్సు. దీని మూఁడు పాదములలో మూఁడవ పాదమునందు ద్వాదశాక్షరములు కలవు.

2. అర్థము: 'ఉష్ణిహా' యత్=ఉష్ణిక్ఛందస్సు ఏది కలదో, ఏషా=ఇది, గాయత్రీ వా=గాయత్రీ ఛ్ఛన్దస్సే. యాని చత్వారి అధి అక్షరాణి=నాలుగు అక్షరములు అధికముగ ఏవి కలవో, తే చతుష్పాదః పశవః ఏవ=అవి నాలుగు పాదములు గల పశు స్వరూపములే. యథా=ఏ విధముగ, పురోడాశే=(త్రిధాతవీయేష్టియందలి) పురోడాశము నందు, అధి=పై భాగమున, పురోడాశః=మరియొక పురోడాశము; స్థాప్యతే=స్థాపించఁబడుచున్నదో, ఏవమేవ=ఈ విధముగనే, యదృచి=ఏ ఉష్ణిక్ఛన్దస్సు గల ఋక్కునందు. అధ్యక్షరాణి=గాయత్రీ చ్ఛన్దోక్షర సంఖ్యకంటె నధికాక్షరములు, (సన్తి=కలవో) తత్=అది (అవగన్తవ్యమ్=తెలిసికొనఁదగినది.)

తాత్పర్యము: గాయత్రీచ్ఛన్దస్సు పై నాలుగు ఛందస్సులలోఁ జేరలే దేమి? అను ప్రశ్నకు ఇచట సమాధానము చెప్పఁబడుచున్నది. ఉష్ణిక్ఛందస్సునందు ఇరువది యెనిమిది యక్షరము లుండును. గాయత్రీచ్ఛందస్సునందు ఇరువది నాలు గక్షరము లుండును. కావున గాయత్రీచ్ఛందస్సు ఉష్ణిక్ఛందస్సునం దంతర్భూతమైనది. కాని గాయత్రీచ్ఛందస్సుకంటె ఉష్ణిక్ఛందస్సునందు నాలుగక్షరములు అధికముగాఁగలవు. ఆ నాలుగు నాలుగు పాదములు గల పశు స్వరూపములు. త్రైధాతవీయేష్టియందు ఒక పురోడాశము విహితమైన విధముగనే ఉష్ణిక్ఛందస్కయగు ఋక్కునందు గాయత్రీ ఛ్ఛన్దోక్షర సంఖ్యకంటె అధికాక్షరములు నాలుగని గ్రహించవలెనని భావము.

3. అర్థము: (యజమానః=యజమానుఁడు) జగత్యా=జగతీ చ్ఛందస్కయగు ఋక్కుచేత, పరి దధ్యాత్ యత్=పరిధానము చేయుచో, యజ్ఞమ్ అన్తం గమయేత్. యజ్ఞమును నాశనము చేసినవాఁ డగును. త్రిష్టుభా=త్రిష్టుప్ఛందస్సుచేత, పరి దధాతి=పరిధానము చేయవలెను. త్రిష్టుక్=త్రిష్టుక్ఛందస్సు, ఇన్ద్రియం వీర్యం వై=ఇంద్రియ సామర్థ్య రూపము కదా! (తతః=అందువలన,) ఇన్ద్రియే వీర్యే ఏవ=ఇంద్రియ సామర్థ్యమునందే, యజ్ఞమ్=యజ్ఞమును, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు. అన్తం న గమయతి=నాశనమును పొందించుట లేదు.

తాత్పర్యము: జగతీచ్ఛందస్సుచే సామిధేని ఋక్కులను సమాప్తి చేసినచో యజమానుఁడు యజ్ఞమందు నశింపఁజేసినవాఁ డగును. కావున త్రిష్టుప్ఛందస్సుచే సామిధేని ఋక్కులను సమాప్తి చేయవలెను. త్రిష్టుక్ఛందస్సు ఇంద్రియ సామర్థ్య రూపమే కావున యజమానుఁడు యజ్ఞమును ఇంద్రియ సామర్థ్యమునందే ప్రతిష్ఠించినవాఁ డగును. కాని యజ్ఞమును నశింపఁజేసినవాఁడు కాఁడు(పరిధానము=సమాప్తి చేయుట.)

4. అర్థము: "అగ్నే త్రీ తే వాజినా త్రీషధస్థా" ఇతి="అగ్నే త్రీ తే వాజినా త్రీషధస్థా" అనెడి, త్రివత్యా=అనేక త్రిశబ్దములు గల (ఈ) త్రిష్టుప్ఛందస్క ఋక్కుచే, సరూపత్వాయ=సారూప్యము కొఱకు, పరి దధాతి=సమాప్తి చేయవలెను.

తాత్పర్యము: 'అగ్నే త్రీ' ఇత్యాది బహు త్రిశబ్ద ఘటిత ఋక్కుచే సారూప్యమునకై సమాప్తి చేయవలెను. త్రైధాతవీయ కర్మనామమునందు కూడ త్రిశబ్ద ముండుటచే త్రైధాతవీయేష్టిని సమాప్తి చేయవలెనని భావము.

5. అర్థము: త్రైధాతవీయం యత్=త్రైధాతవీయ కర్మ యేది కలదో, ఏష యజ్ఞః=ఈ యాగము, సర్వో వా=సర్వయాగ స్వరూపము కదా! (అతః=ఇందువలన), కామాయ కామాయ=ఆ యా కామము కొఱకు, ప్ర యుజ్యతే=ఈ యాగము ప్రయోగింపఁబడుచున్నది. సర్వేభ్యః కామేభ్యః=సర్వ కామముల కొఱకు, యజ్ఞః=(జ్యోతిష్టోమాది) యజ్ఞము, ప్రయుజ్యతే హి=ప్రయోగింపఁబడుచున్నది కదా!

**తాత్పర్యము!** సర్వయజ్ఞములందు ప్రయోగింపఁబడుచున్న ఛందస్సు లన్నియు ఉష్ణిక్కకు చ్ఛందస్సులం దంతర్భూత ములని పూర్వము చెప్పఁబడినది. ఈ త్రైధాతవీయ యాగమునందు సర్వఛందస్సులు చెప్పఁబడియుండు టచే ఇది సర్వ యజ్ఞ స్వరూపము. కావున ఎవని కే కోరిక కలదో, దానికై ఈ త్రైధాతవీయ యాగము ప్రయోగింపఁబడుచున్నది. జ్యోతిష్టోమాదికమైన అఖిల యజ్ఞము సర్వ కామముల కొఱకు ప్రయోగింపఁబడు చున్నది కదా!

6\. **అర్థము!** అభిచరన్=శత్రు హింసను కోరుచు (హింసార్థమైన హోమము చేయుచు,) త్రైధాతవీయేన యజేత=త్రైధాత వీయ యాగము చేయవలెను. యత్ త్రైధాతవీయమ్=త్రైధాతవీయ యాగ మేది కలదో, ఏష యజ్ఞః= ఈ యజ్ఞము, సర్వో వా=సర్వ యజ్ఞ స్వరూపముకదా! సర్వేణ యజ్ఞేనైవ=సర్వ యజ్ఞస్వరూపమైన యజ్ఞము చేతనే, ఏనమ్=ఈ శత్రువును, అభిచరతి=హింసించును. ఏనమ్=ఈ శత్రువును, స్తృణుతే ఏవ= నిశ్చయముగ హింసించును.

**తాత్పర్యము!** శత్రుహింస కోరుచు యజమానుఁడు త్రైధాతవీయయాగము చేయవలెను. త్రైధాతవీయ మనునది సర్వ యజ్ఞ స్వరూపము కదా! సర్వయజ్ఞ స్వరూపమైన యజ్ఞముచేతనే ఈ శత్రువును హింసించును. అట్టి యజమానుఁడు ఈ శత్రువును నిశ్చయముగ నశింపఁ జేయును.

7\. **అర్థము!** అభిచర్యమాణః=అభిచార హోమమునకు లక్ష్యమైన యతఁడు, ఏతయైవ యజేత=ఈ త్రైధాతవీ యేష్టిని చేయవలెను. యత్ త్రైధాతవీయమ్=త్రైధాతవీయ మనునది యేది కలదో, ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, సర్వో వా=సర్వయజ్ఞ స్వరూపముకదా! (అతః=ఇందువలన,) సర్వేణ యజ్ఞేనైవ యజతే=సర్వ యజ్ఞ స్వరూప మైన యజ్ఞమునే చేయవలెను. (తదా=అప్పుడు,) ఏనమ్=ఈ అభిచారమునకు లక్ష్యమైన వానిని, అభిచరన్= అభిచారహోమము చేయుచు, న స్తృణుతే=హింసించుట లేదు.

**తాత్పర్యము!** అభిచార హోమమునకు గుఱియైన యతఁడు ఈ త్రైధాతవీయేష్టియే చేయవలెను. అప్పుడు అభిచార హోమముచేయు నతఁడు ఇతనిని హింసింపఁజాలడు. (శేషము పూర్వవత్తు).

8\. **అర్థము!** సహస్రేణ యక్ష్య మాణః=సహస్ర దక్షిణాక యాగము చేయఁబోవు నతఁడు, ఏతయైవ యజేత=ఈ త్రైధాత వీయేష్టియే చేయవలెను. (పశ్చాత్=పిమ్మట), ప్రజాతమ్=ఆ త్రైధాతవీయేష్టియందు పుట్టిన, ఏనత్= ఈ సహస్ర దక్షిణను, దదాతి=ఇచ్చుచున్నాఁడు. (ఇచ్చుటకు సమర్థు డగును.)

**తాత్పర్యము!** సహస్రదక్షిణాకమైన జ్యోతి ర్విశ్వజ్యోతి రప్తోర్యామాది వ్రతము ననుష్ఠించుట కసమర్థుఁడై ఆ యాగము చేయఁగోరు నతఁడు ఈ త్రైధాతవీయేష్టినే చేయవలెను. ఈ త్రైధాతవీయేష్టివలన పుట్టిన బహుధనమును సహస్ర దక్షిణాక యాగమునందు దానము చేయ సమర్థుఁ డగును.

9\. **అర్థము!** యః=ఏ యజమానుఁడు, సహస్రేణ=యజతే=గో సహస్ర దక్షిణాక యాగము చేయునో, ఏషః=ఇతఁడు, పశూనామ్ అన్తమ్=పశువుల అవసానమును, గచ్ఛతి=పొందును. (అతః=ఇందువలన,) సహస్రేణ ఈజానః= గో సహస్ర దక్షిణాక యాగము చేయువాఁడు, ఏతయైవ యజేత=ఈ త్రైధాతవీయేష్టినే చేయవలెను. ప్రజా పతిః=ప్రజాపతి, పశూన్=పశువులను, అసృజత ఖలు వై=సృష్టించెను గదా! తాన్=ఆ పశువులను, త్రైధాత వీయేనైవ=త్రైధాతవీయ యాగముచేతనే, అసృజత=సృజించెను. పశుకామః=పశువులను కోరునట్టి, యః= ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, త్రైధాతవీయేన యజతే=త్రైధాత వీయ యాగము చేయునో, యస్మాదేవ యోనేః=ఏ పశుయోనియైన త్రైధాతవీయ యాగమువలననే, ప్రజా పతిః=ప్రజాపతి, పశూన్=పశువులను, అసృజత=సృజించెనో, తస్మాదేవ=ఆ పశుయోనియైన త్రైధాతవీయ యాగమువలననే, సః=ఆ పశుకాముఁడు, ఏనాన్=ఈ పశువులను, సృజతే=సృజించును (పొందును.) ఉదు త్తరమ్=తదుత్తర క్రతువులందు, సహస్రమ్=ఈయఁదగిన **గో సహస్రము, ఏనమ్=ఈ యజమానుని, నమతి=పొందును.**

తాత్పర్యము: గో సహస్ర దక్షిణాక యాగము చేసిన యజమానుఁడు పశువుల యవసానము (పశునాశనము) నొందును. కావున గో సహస్ర దక్షిణాక యాగము చేయు నతఁడు ఈ త్రైధాతవీయ యాగమునే చేయవలెను. ప్రజాపతి పశువులను త్రైధాతవీయ యాగము చేసియే సృష్టించెనుకదా! కనుక పశుకాముఁడైన యతఁడు ఈ విధముగ తెలిసికొనినవాఁడై త్రైధాతవీయ యాగము చేయవలెను. ప్రజాపతి పశుయోనియైన త్రైధాతవీయ యాగమువలన పశువులను సృజించిన విధముగ పశుకాముఁడు కూడ ఈ యాగముచే పశువులను పొందును. మఱియు ఉత్తర క్రతువులందు దాతవ్యమైన గో సహస్రము ఈ యజమానుని పొందును.

10. అర్థము: యః=ఏ యజమానుఁడు, యక్ష్యే ఇతి=యాగము చేయుదునని, ఉక్త్వా=పలికి (సంకల్పించి) న యజతే=యాగము చేయుట లేదో, ఏషః=ఇతఁడు. దేవతాభ్యః=దేవతల కొఱకు, ఆ వృశ్చ్యతే వా=ద్రోహము చేయుచున్నవాఁడగుచున్నాఁడు కదా! (అతః=ఇందువలన, తత్పరిహారార్థమ్=ఆ దోషము పోవుటకై, సః=అతఁడు) త్రైధాతవీయేన యజేత=త్రైధాతవీయ యాగము చేయవలెను. త్రైధాతవీయం యత్=త్రైధాతవీయ మనునది యేది కలదో, ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, సర్వో వా= సర్వ యజ్ఞ స్వరూపము కదా! (తత్=ఆ కారణము వలన,) సర్వేణైవ యజ్ఞేన యజతే=సర్వ యజ్ఞ స్వరూపమైన యాగము చేయవలెను. (తదా=అప్పుడు,) దేవతాభ్యః=దేవతల కొఱకు, న ఆ వృశ్చ్యతే=ద్రోహము చేసిన వాఁడగుట లేదు.

తాత్పర్యము: యజ్ఞము చేయుదునని సంకల్పించి యజ్ఞము చేయని యతఁడు దేవతలకు ద్రోహము చేసినవాఁ డగును. ఆ దోషము పోవుటకై త్రైధాతవీయేష్టిని చేయవలెను. త్రైధాతవీయ యాగము సర్వయాగ స్వరూపము కావున సర్వ యజ్ఞ స్వరూపమైన యజ్ఞమునే చేయవలెను. అప్పు డతఁడు దేవతలకు ద్రోహము చేసినవాఁ డగుట లేదు.

11. అర్థము: (అస్మిన్=ఈ త్రైధాతవీయ యజ్ఞమునందు), ద్వాదశకపాలః=పండ్రెండు పాత్రములందు సంస్కృతమైన, పురోడాశః=పురోడాశము, భవతి=(ద్రవ్యముగా) కావలెను. తే త్రయః=ఆ మూఁడు, చతుష్కపాలాః=చతుష్కపాల సంస్కృత పురోడాశము కలవి. త్రిః=త్రిత్వ సంఖ్య, సమృద్ధ్యాయ=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ త్రైధాతవీయ యజ్ఞమునందు ద్వాదశ కపాల సంస్కృత పురోడాశము ద్రవ్యముగా నుండవలయును. మొత్తముమీద ద్వాదశ కపాలత్వము సిద్ధించినను, అనుష్ఠానమునందు నాలుగేసి కపాలములందు సంస్కృత మైన పురోడాశమును మూఁడు మారు లుపయోగించవలెను. ఆ విధముగ త్రిత్వ సంఖ్యచేత యజమానునకు మూఁడు పర్యాయములు సమృద్ధి లభించును.

12. అర్థము: ఇమే లోకాః= ఈ లోకములు, త్రయః=మూఁడు, ఏషాం లోకానామ్=ఈ ముల్లోకములయొక్క, ఆప్త్యై=ప్రాప్తికై, త్రయః పురోడాశాః భవన్తి=మూఁడు పురోడాశములు నిర్వాపము చేయఁదగిన వగుచున్నవి.

తాత్పర్యము: లోకములు మూఁడు. ఈ ముల్లోకముల నొందుటకై మూఁడు పురోడాశములను నిర్వాపము చేయవలెను.

13. అర్థము: ఉత్తరః ఉత్తరః=ఉత్తరోత్తర పురోడాశము, జ్యాయాన్=శ్రేష్ఠమైనది, భవతి=కావలయును. ఏవ మివ=ఈ విధముగనే, ఇమే లోకాః హి=ఈ పృథివ్యన్తరిక్ష ద్యులోకములు కదా!

తాత్పర్యము: పూర్వోక్త పురోడాశములలో ఉత్తరోత్తర పురోడాశములు శ్రేష్ఠములైనవి. ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములు కూడ ఈ విధముగనే ఉత్తరోత్తరములు శ్రేష్ఠము లైనవి కదా!

14. అర్థము: (త్రైధాతవీయే=త్రైధాతవీయ యాగమునందు, పురోడాశః=పురోడాశము) యవమయః=యవధాన్యము వలన నిష్పన్నమైనది, (స్యాత్=కావలెను.) ఏతత్=ఇది, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, మధ్యే=పృథివ్యంతరిక్ష ద్యులోకముల మధ్యమందు, అన్తరిక్షస్యైవ=అంతరిక్ష లోకమునకే, రూపమ్=సరూపమైనది.

తాత్పర్యము: ఈ త్రైధాతవీయేష్టియందు యవమయమైన పురోడాశ ముండవలెను. ఇది సమృద్ధికొఱకు పృథివ్యాది లోకములలో అంతరిక్ష లోకమునకు సరూపమైనది. చోదక ప్రాప్త వ్రీహిమయ పురోడాశము నపవదించి యవ

మయ పురోడాశము నీ మంత్రము విధించుచున్నది. యవమయ పురోడాశము అంతరిక్షలోకమునకు సరూప మైనది. ఎందుకనఁగా=భూలోక వర్తులగు మనుష్యాదులకు ద్యులోక వర్తులగు సూర్యచంద్రాదులు కని పించుదురు. కాని అంతరిక్ష వర్తులగు యక్ష గంధర్వాదులు కనఁబడరు. కనుక అంతరిక్షము పృథివీ ద్యులోకములకంటె విలక్షణ మైనది. యవమయ పురోడాశము కూడ వ్రీహిమయాదులకంటె విలక్షణ మైనది. ఇందువలన యవమయ పురోడాశాంతరిక్షములకు సారూప్యము చెప్పఁబడినది.

15. అర్థము: సర్వేషామ్=అన్ని (మూఁడు) పురోడాశములను, అచ్ఛమ్బట్కారమ్=వైయర్థ్యము లేకుండుటను, అభిగమ యన్=పొందించుచు, అవద్యతి=అవదానము చేయవలెను.

తాత్పర్యము: పురోడాశముల నన్నిటిని వ్యర్థము కానివిధముగ అవదానము చేయవలెను.

16. అర్థము: (అస్మిన్=ఈ యాగమునందు,) హిరణ్యమ్=బంగారమును, దదాతి=దక్షిణగా నీయవలెను. (తేన=ఆ దానము చేత, యజమానః=యజమానుఁడు,) తేజః ఏవ=తేజస్సునే, అవ రున్ధే=పొందును. తార్ప్యమ్=ఘృతాక్త వస్త్రమును; దదాతి=దక్షిణగా నీయవలెను. (తేన=ఆ దానముచేత,) పశూనేవ=పశువులనే, అవ రుద్ధే= పొందును. ధేనుమ్=పాలిచ్చునట్టి ఆవును, దదాతి=దక్షిణగా నీయవలెను. (తేన=ఆ దానముచేత,) ఆశిషః ఏవ=ఆశీస్సులనే, అవ రుద్ధే=పొందును. హిరణ్యం యత్=హిరణ్య మనునది యేది కలదో, ఏషః=ఇది, సామ్నః=సామవేదముయొక్క, వర్ణః వా=వర్ణము కదా! తార్ప్యమ్=ఘృతాక్త వస్త్రము, యజుషామ్= యజుస్సుల (యజుర్వేదము) యొక్క, వర్ణః=వర్ణము. ధేనుః=ధేనువు, ఉక్థామదానామ్=ఉక్థము (శస్త్రము) లచే కలుగు సంతోషము కలవి యగు ఋక్కుల (ఋగ్వేదము) యొక్క, వర్ణః=వర్ణము. (ఏషః=ఈ విధ ముగ దక్షిణ నిచ్చిన యజమానుఁడు,) సర్వాన్ వర్ణాన్=సర్వ వర్ణములను, అవ రుద్ధే ఏవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము: త్రిధాతవీయేష్టికర్త ఈ యిష్టియందు హిరణ్య తార్ప్య ధేనువులను దక్షిణగా నీయవలెను. హిరణ్యము తేజస్వి యగుటచే తేజస్సును, తార్ప్యము ఘృతాక్త వస్త్రము కనుక పశువులను, ధేనువునకు కామధేను సాదృశ్య ముండుటచే ఆశీస్సులను; వీనిని దక్షిణగా నిచ్చిన యజమానుఁడు పొందును. "సర్వం తేజః సామరూప్యం హ శశ్వత్" అని వేదమునందు చెప్పఁబడుటచే హిరణ్యమునకు సామవర్ణత్వము చెప్పఁబడి నది. "యజుర్వేదం క్షత్రియస్యాఽఽహు ర్యోనిమ్" అని ఆమ్నాత మగుటచేతను, తార్ప్యము రాజ సూయమునందు క్షత్రియునిచే పరిహిత మగుటచేతను ఇటువంటి సంబంధమును పురస్కరించుకొని తార్ప్యము యజుస్సుల వర్ణమని చెప్పఁబడినది. ఉక్థైః=శస్త్రైః జాయమానాః మదాః యాసు ఋక్షు తా ఋచః ఉక్థా మదాః. ఉక్థము లనఁగా స్తోత్ర విశేషములు. ఆ ఉక్థములచే దేవతలకు సంతోషము కలుగును. అవి ఋక్కులందు గలవు. అనఁగా నవ ప్రసూత ధేనువు పలె వర్షణ హేతువు లగుటచే ధేనువునకు ఋగ్వర్ణత్వము అభిహిత మైనది, ఈ పూర్వోక్త హిరణ్యాదులను దక్షిణగా నిచ్చిన యజమానుఁడు పూర్వోక్త వర్ణములను నిశ్చయముగ పొందునని భావము.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

మూలము: [1]త్వష్టా హతపుత్రో వీన్ద్రగ్ం సోమ మాహర త్తస్మి న్నిన్ద్ర ఉపహవ మైచ్ఛత తం నోపాహ్వ యత పుత్రం మే ఽవధీరితి స యజ్ఞవేశసం కృత్వా ప్రాసహా సోమ మపిబ[2]త్తస్య యదత్య శిష్యత త త్త్వష్టా ఽహవనీయ ముప ప్రావ ర్తయ త్స్వాహేన్ద్రశత్రు ర్వర్ధస్వేతి స యావ దూర్ధ్వః పరా విధ్యతి తావతి స్వయమేవ వ్యరమత యది వా తావత్ప్రవణమ్ (౧)ఆసీద్యది వా తావదధ్యగ్నే రాసీత్స సంభవ న్నగ్నీషోమా వభి సమభవ[3]త్స ఇషుమాత్ర మిషుమాత్రం విష్వఙ్ఙవర్ధత స ఇమాల్లోకా నవృణో ద్యదిమాల్లోకా నవృణో త్తద్వృత్రస్య వృత్రత్వం [4]తస్మా దిన్ద్రో ఽబిభేదపి త్వష్టా తస్మై త్వష్టా వజ్రమసిఞ్చ త్తపో వై స వజ్ర ఆసీ[5]త్త ముద్యన్తుం నాశక్నో దథ వై తర్హి విష్ణుః(౨) అన్యా దేవతా ఽఽసీత్సో ఽబ్రవీద్విష్ణవే హీద మాహరి ష్యావో యేనాయ మిదమితి [6]స విష్ణుస్త్రేధా ఽఽత్మానం వి న్యధత్త పృథివ్యాం తృతీయ మన్తరిక్షే తృతీయం దివి తృతీయ మభి పర్యావర్తా ద్ధ్యబిభే[7]ద్యత్పృథివ్యాం తృతీయ మాసీ త్తేనేన్ద్రో వజ్ర ముదయచ్ఛ ద్విష్ణ్వనుస్థితః సో ఽబ్రవీ న్మా మే ప్ర హారస్తి వా ఇదమ్(౩) మయి వీర్యం త త్తే ప్రదాస్యామీతి తదస్మై ప్రాయచ్ఛ త్తత్ప్రత్యగృహ్ణాదధా మేతి తద్విష్ణవే ఽతి ప్రాయచ్ఛ త్తద్విష్ణుః ప్రత్యగృహ్ణా దస్మాస్విన్ద్ర ఇన్ద్రియం దధాత్వితి [8]యదన్తరిక్షే తృతీయమాసీ త్తేనేన్ద్రో వజ్ర ముదయచ్ఛ ద్విష్ణ్వనుస్థితః సో ఽబ్రవీ న్మా మే ప్ర హారస్తి వా ఇదమ్ (౪)మయి వీర్యం త త్తే ప్ర దాస్యామీతి తదస్మై ప్రాయచ్ఛ త్తత్ప్రత్యగృహ్ణా ద్ద్వి

ర్మాఽఽధా ఇతి తద్విష్ణవేఽతి ప్రాయచ్ఛ త్తద్విష్ణుః ప్రత్యగృహ్ణా దస్మాస్విన్ద్ర ఇన్ద్రియం
దధాత్వితి [9]యద్దివి తృతీయ మాసీ త్తేనేన్ద్రో వజ్ర ముదయచ్ఛ ద్విష్ణ్వనుస్థితః సోఽబ్రవీ న్మా మే
ప్రహార్యేనాహమ్ (౫)ఇదమస్మి త త్తే ప్ర దాస్యామీతి త్వీ౩ ఇత్యబ్రవీ [10]త్సంధాం తు స దధావహై
త్వామేవ ప్ర విశానీతి యన్మాం ప్రవిశేః కిం మా భుఞ్జ్యా ఇత్యబ్రవీ త్త్వామేవేన్ధీయ తవ భోగాయ
త్వాం ప్ర విశేయ మిత్యబ్రవీ త్తం వృత్రః ప్రావిశ దుదరం వై వృత్రః క్షుత్ఖలు వై మను
ష్యస్య భ్రాతృవ్యో యః (౬)ఏవం వేద హన్తి క్షుధం భ్రాతృవ్యం [11]తదస్మై ప్రాయచ్ఛ
త్తత్ప్రత్యగృహ్ణా త్త్రిర్మా ఽధా ఇతి తద్విష్ణవేఽతి ప్రాయచ్ఛ త్తద్విష్ణుః ప్రత్యగృహ్ణా దస్మా
స్విన్ద్ర ఇన్ద్రియం దధాత్వితి [12]య త్త్రిః ప్రాయచ్ఛ త్త్రిః ప్రత్యగృహ్ణా త్త త్త్రిధాతో స్త్రిధాతుత్వం
[13]యద్విష్ణు రన్వతిష్ఠత విష్ణవేఽతి ప్రాయచ్ఛ త్తస్మా దైన్ద్రావైష్ణవగ్ం హవిర్భవతి [14]యద్వా
ఇదం కిం చ తదస్మై తత్ప్రాయచ్ఛ దృచః సామాని యజూగ్ంషి [15]సహస్రం వా అస్మై
తత్ప్రాయచ్ఛ త్తస్మాత్సహస్రదక్షిణమ్ ॥౭॥

(ప్రవణం విష్ణుర్వా ఇదమిద మహం యో యవత్యేకవిగ్ంశతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

## వేదార్థ దీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు త్రైధాతవీయేష్టి తద్ద్రవ్యము చెప్పఁబడినవి. ఈ ద్వాదశానువాకమునందు ఆ త్రైధాతవియేష్టి ద్రవ్యమునకు ఇంద్రా విష్ణు దేవతాకత్వము, సహస్ర దక్షిణయు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హతపుత్రః=పుత్రుని కోల్పోయిన, త్వష్టా=త్వష్ట, వీన్ద్రమ్=ఇంద్రరహితమైన, సోమమ్=సోమయాగమును, అహరత్=చేయుట కుద్యమించెను. తస్మిన్=ఆ సోమయాగమునందు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఉపహవమ్=తన

కాహ్వానమును (తన నాహ్వానించు మని), ఐచ్ఛత=కోరెను. మే=నాయొక్క, పుత్రమ్=పుత్రుని, అవధీః= సంహరించితివి, ఇతి=అని, (త్వష్టా=త్వష్ట) తమ్=ఆ యింద్రుని, నోపాహ్వయత=ఆహ్వానించలేదు. సః=ఆ యింద్రుఁడు, యజ్ఞవేశసం కృత్వా=యజ్ఞమునకు విఘాతమును చేసి, ప్రాసహా=బలాత్కారముగ, సోమమ్= సోమరసమును, అపిబత్=త్రాగెను.

తాత్పర్యము! త్వష్ట తన పుత్రుని ఇంద్రుఁడు వధించుటచే కోపించి ఇంద్రరహిత సోమయాగమును చేయుట కుద్యమించెను. తనను ఆ సోమయాగమున కాహ్వానించుమని యింద్రుఁడు త్వష్టతో ననెను. ''నీవు నా పుత్రుని చంపితివి కావున నిన్ను ఆహ్వానించ''నని త్వష్ట యింద్రు నాహ్వానించలేదు. అప్పుడు ఇంద్రుఁడు యజ్ఞమునకు విఘాతము చేసి బలాత్కారముగ సోమరసమును త్రాగెను. (ఇంద్రుఁడు త్వష్ట పుత్రుఁడైన విశ్వరూపుని వధించిన విధము అయిదవ ప్రపాఠకము ప్రథమానువాకమునందు వివరింపఁబడును.)

2. అర్థము! తస్య=ఇంద్రపీతమైన సోమముయొక్క, యత్=రసరూపమైన యే అల్పభాగము, అత్యశిష్యత=మిగిలి యున్నదో, తత్=దానిని, (గృహీత్వా=తీసికొని), త్వష్టా=త్వష్ట, ఆహవనీయమ్‌ఉప=ఆహవనీయమును సమీపించి, 'స్వాహేన్ద్రశత్రుర్వర్ధస్వ' ఇతి='స్వాహేన్ద్రశత్రు ర్వర్ధస్వ' అను మంత్రముచేత, (అగ్నిమ్=అగ్నిని,) ప్రావర్తయత్=వైర్యుత్పాదనమునకై ప్రవృత్తునిగా చేసెను. (హే అగ్నే!=ఓ యగ్నీ!, స్వాహా=నీ కిది బాగుగ హుత మగుఁగాక. ఇన్ద్రశత్రుః=ఇంద్రుని చంపునట్టి ఒక పురుషుఁడు, వర్ధస్వవృద్ధి నొందుఁగాక.) (హోమారంభే=హోమారంభమున) సః=ఆ యగ్ని, యావత్=ఎంతకాలముచేత, ఊర్ధ్వః పరావిద్యతి=ఊర్ధ్వ జ్వాలా రూపుఁడై ఇంద్రుని పరాభూతునిగాఁ జేయుట కుద్యతుఁ డగుచున్నాఁడో, తావతి=అంతకాలములో, స్వయమేవ=స్వయముగనే, వ్యరమత=విరతుఁడయ్యెను. [జ్వాల శాంతించెను. మంత్ర గత స్వరాపరాధమే ఇందుకు కారణము. ఎట్లనఁగా – ఇన్ద్రస్య శాతయితా=ఇన్ద్రశత్రుః, అని తత్పురుషసమాస మను నభిప్రాయముతో త్వష్ట మంత్రము నుచ్చరించెను. తత్పురుష సమాసమున అంత్యోదాత్తస్వర ముండవలెను. ఈ మంత్రమును ఆద్యుదాత్త స్వరముగా నుచ్చరించెను. ఈ ఆద్యుదాత్తస్వరము బహువ్రీహి సమాస సూచకమగుచున్నది. ఇన్ద్రః శత్రుః=శాతయితా, యస్య సః='ఇన్ద్రశత్రుః' అని బహువ్రీహి. శమింపఁజేయు నింద్రుఁడు కలవాఁడు వృద్ధి నొందుఁగాక యను నర్థము ఈ బహువ్రీహిసమాసమువలన వ్యక్త మగుచున్నది. అనఁగా ఇంద్రుఁడు సంహారకుఁడుగాఁగలవాఁడు వృద్ధినొందుఁగాక యని యేర్పడినది. తత్పురుష సమాసమునందు ఇంద్రునకు సంహర్త యగువాఁడు (మఱియొక పురుషుఁడు) వృద్ధినొందుఁగాక యని యర్థము. స్వరాపరాధమున అవనతమైన జ్వాలచే యజమానునకు కార్యసిద్ధ్యభావము సూచింపఁబడుచున్నది. అపరాధము లేనిచో ఉన్నతమైన జ్వాలచే యజమానునకు కార్యసిద్ధి సూచిత మగును.] యది తావత్ ప్రవణమాసీత్ వా=కార్యసిద్ధ్యభావ సూచనకై అగ్నిజ్వాల అవనతము కావచ్చును. యది వా తావ దధ్యగ్నే రాసీత్= అగ్నిజ్వాల కార్యసిద్ధి సూచనకై ఊర్ధ్వముగ వృద్ధియగుఁగాక. (తత్తథా ఆస్తామ్=అది యట్లుండనిండు. ప్రస్తుతము.) సః=ఇంద్రుడు శాతయితగాఁ గల మరియొక యగ్ని, సంభవన్=పుట్టుచు, అగ్నీషోమౌ=అగ్నిషోమ దేవతలను, అభి సమభవత్=అంతటను ఆక్రమించెను.

తాత్పర్యము! ఇంద్రుఁడు బలాత్కారముగా తీసికొని త్రాగిన సోమరసముయొక్క మిగిలిన అల్పభాగమును త్వష్ట తీసికొని అభిచార హోమమును చేయుటకు ఆహవనీయమును సమీపించి ఇంద్రుని చంపుటకై హోమముచేత వైరిని పుట్టించు నిమిత్తము అగ్నిని ప్రవర్తింపఁజేసెను. ఆ హోమమునందు "స్వాహేన్ద్రశత్రు ర్వర్ధస్వ" అను మంత్రమును అంత్యోదాత్త స్వరముతో నుచ్చరించెను. ఆ స్వరాపరాధమున ఊర్ధ్వముఖముగ ప్రజ్వలించుచున్న అగ్ని అవనతుఁ డయ్యెను. జ్వాల అణఁగిపోయెను. ఇది యజమానుని కార్యసిద్ధ్యభావ సూచకము. ఆద్యుదాత్త స్వరముతో మంత్రము నుచ్చరించుటవలన బహువ్రీహి సమాసార్థమును పురస్కరించుకొని ఆ యగ్ని మఱియొక పురుషరూపమున నుద్భవించుచు హోమాధారాంగారాభిమాని యగు అగ్నిని, హూయమాన రసాభిమాని యగు సోమదేవుని (స్వముఖమునం దుంచుకొని ఊర్ధ్వాధో దంతములచే ఉభయ పార్శ్వములందలి ఆ యుభయులను కొఱికెను.) ఆక్రమించుకొనెను.

3\. అర్థము: సః=ఆ పురుషుఁడు, ఇషుమాత్రమ్ ఇషుమాత్రమ్=ఒక్కొక్క బాణము పడునంత ప్రదేశమువఱకు, విష్వఙ్ అవర్ధత=సర్వదిక్కులందు వ్యాపించి వృద్ధి నొందెను. సః=అతఁడు, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, అవృణోత్=ఆవరించెను. ఇమాన్ లోకాన్ అవృణోత్ యత్ తత్=ఈ లోకముల నావరించుటచే, వృత్రస్య=వృత్రునకు, వృత్రత్వమ్='వృత్ర' అను పేరు, అభూత్=ఆయెను (ఏర్పడెను).

తాత్పర్యము: ఆ పురుషుఁడు బాణపాత మగునంత మేరకు వ్యాపించి ప్రతిదినము సర్వదిక్కులందు వ్యాపించెను. సర్వలోకములను ఆవరించెను కనుక అతనికి వృత్ర అను వ్యవహార మేర్పడినది.

4\. అర్థము: తస్మాత్=ఆ వృత్రునివలన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, అబిభేత్=భయపడెను. త్వష్టాపి=త్వష్ట కూడ, అబిభేత్=భయపడెను, (తదా=అప్పుడు) త్వష్టా=త్వష్ట, తస్మై=ఆ యింద్రునికొఱకు, వజ్రమ్=వజ్రాయుధమును, అసిఞ్చత్=అప్రసిద్ధికై అభిమంత్రించిన జలముచే కడిగి యిచ్చెను (అని భావము). సః వజ్రః=ఆ యింద్ర సంబంధియగు వజ్రాయుధము, తపః వై=(అభిమంత్రిత మగుటచే)తపోరూపమే, ఆసీత్=ఆయెను.

తాత్పర్యము: ఆ వృత్రునివలన ఇంద్రుఁడు భయపడెను. వృత్రుఁడు లోకముల నన్నిటిని ఆవరించుటచే ఇంద్రునకువలె తనకు కూడ స్థానము లేదని త్వష్ట కూడ భయపడెను. అప్పుడు త్వష్ట ఆ వృత్రుని సంహరించుటకు ఇంద్రునితో మైత్రి చేసికొని వజ్రాయుధమును అప్రత్యసిద్ధికై అభిమంత్రించిన జలముతో క్షాలనము చేసి యింద్రున కిచ్చెను. అభిమంత్రణ మహిమచే నా వజ్రాయుధము తపోరూపమే అయినది. (వృత్రవధకై సాధనమైన వజ్రాయుధ ముత్పన్నమైన విధ మిచటఁ జూపఁబడినది.)

5\. అర్థము: తమ్=ఆ వజ్రాయుధమును, ఉద్యన్తుమ్=ఎత్తుటకు, (ప్రయోగించుటకు,) ఇన్ద్రః=ఇంద్రుఁడు, నాశక్నోత్=సమర్థుఁడు కాకపోయెను. అథ వై తర్హి=అప్పుడైతే, విష్ణుః అన్యా దేవతా=విష్ణువను పేరు గల మఱియొక దేవత, (ఇన్ద్రస్య పురతః=ఇంద్రుని యెదుట,) ఆసీత్=ప్రాదుర్భవించెను. సః=ఆ యింద్రుఁడు, అబ్రవీత్=(విష్ణుదేవతతో)పలికెను. విష్ణో!=ఓ విష్ణూ!, ఏహి=రమ్ము. ఇదమ్=ఈ వృత్రసామర్థ్యమును, ఆహరిష్యావః=అపహరించుదము. యేన=ఏ సామర్థ్యముచేత, అయమ్=ఈ వృత్రుఁడు, ఇదమ్=ఈ జగత్తును, వ్యాప్తవాన్=వ్యాపించెనో, ఇతి=అని,

తాత్పర్యము: ఇంద్రుఁడు ఆ వజ్రాయుధమును ప్రయోగించుటకు సమర్థుఁడు కాలేదు. అప్పుడు ఇంద్రుని యెదుట విష్ణువను పేరు గల మఱియొక దేవత ప్రత్యక్ష మయ్యెను. "ఓ విష్ణూ!" వృత్రుని సామర్థ్యమును స్మరించి భయపడిన నా యొక్క హస్తము వజ్రాయుధమును కదల్చుటకు సమర్థ మగుట లేదు. వృత్రుఁడు ఏ సామర్థ్యముచే ఈ జగత్తును వ్యాపించెనో, ఆ సామర్థ్యము నపహరించుదము. రమ్ము అని యింద్రుఁడు విష్ణువును ప్రార్థించెను. (తపోరూప వజ్రాయుధము నెత్తుటకు విష్ణుసహకార్యాపేక్ష యిచటఁ జూపఁబడినది.)

6\. అర్థము: సః=విష్ణుః=ఆ విష్ణువు, ఆత్మానమ్=తన మూర్తిని, త్రేధా=మూఁడుగా, విభజ్య=విభజించి, పృథివ్యామ్=పృథివియందు, తృతీయమ్=మూఁడవ భాగమును, అన్తరిక్షే=అంతరిక్షమునందు, తృతీయమ్=మూఁడవ భాగమును, దివి=ద్యులోకమునందు, తృతీయమ్=మూఁడవ భాగమును, న్యధత్త=ఉంచెను. హి=ఏ కారణమువలన, అభి పర్యావర్తాత్=వృత్రునియొక్క సర్వదిగ్వ్యాపి రూపమైన అభివృద్ధివలన, అయ మిన్ద్రః=ఈ యింద్రుఁడు, అబిభేత్=భయపడెనో,

తాత్పర్యము: ఈ యింద్రుఁడు వృత్రునియొక్క సర్వదిగ్వ్యాప్తి రూపమైన అభివృద్ధి వలన భయపడెను. కావున ఆ విష్ణువు లోకత్రయ రక్షణమునకై తన మూర్తిని మూఁడుగా విభజించి ఆ మూఁడు భాగములలో నొక భాగమును భూలోకమునందు, ఒక భాగమును అంతరిక్ష లోకమునందు, ఒక భాగమును ద్యులోకమునందును స్థాపించెను. (విష్ణువు ఇంద్రునకు సాహాయ్యము చేసిన విధ మిచటఁ జూపఁబడినది.)

7\. అర్థము: పృథివ్యామ్=భూమియందు, యత్=ఏ మూఁడవ భాగము, ఆసీత్=ఉండెనో, ఇన్ద్రః=ఇంద్రుఁడు, తేన సహితః=ఆ భాగముతో కూడినవాఁడును, విష్ణ్వనుస్థితః=విష్ణువునకు వెనుక వైపున ఉన్నవాఁడునై, వజ్రమ్=

వజ్రాయుధమును, ఉదయచ్ఛత్=ఎత్తెను. (తదానీమ్=అప్పుడు,) సః=ఆ వృత్రుఁడు, (భీతస్సన్=భయపడినవాఁ డగుచు,) (హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!), మే(శరీరమ్)=నా యొక్క, శరీరమును, మా ప్రహర స్తి=సంహరించవలదు. వా ఇదం మయి వీర్యమ్=నా యందు పృథివీ వ్యాప్తి క్షమమైన ఈ కొంచెము సామర్థ్యము కలదు, తత్=అది యంతయు, తే=నీ కొఱకు, ప్రదాస్యామి=ప్రకర్షగా నీయఁగలను. ఇతి=అని, అబ్రవీత్=పలికెను. (తతః=పిమ్మట,) తత్=ఆ సామర్థ్యమును, అస్మై=ఈ యింద్రునికొఱకు, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. సః చ=ఆ యింద్రుఁడును, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెను. (స్వీకృత్య=స్వీకరించి,) మా=నన్ను, అధాః=ధరింపఁజేయుము. ఇతి=అని, (లోడర్థమున లజ్,) తత్=ఆ సామర్థ్యమును, విష్ణవే=విష్ణువు కొఱకు, ఇతి=అని, ప్రాయచ్ఛత్=అత్యాదరముతో నిచ్చెను. అస్మాసు=మనలో, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఇన్ద్రియమ్=సామర్థ్యమును, దధాతు ఇతి=ధరించుగాక యని, విష్ణుః=విష్ణువు, తత్=ఆ సామర్థ్యమును, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెను.

తాత్పర్యము: పృథివియందున్న విష్ణుదేవతా శరీర తృతీయభాగముతో కూడినవాఁడై యింద్రుఁడు విష్ణువునకు వెనుక నుండి వజ్రాయుధము నెత్తెను. అప్పుడు వృత్రుఁడు భయపడి ఓ యింద్రా! నా శరీరమును వధింపకుము. పృథివి నాక్రమించుటకు తగిన నా సామర్థ్యము నంతయు నీ కిత్తునని చెప్పి యిచ్చెను. ఇంద్రుఁడా సామర్థ్యమును స్వీకరించి "ఓ విష్ణూ! నన్ను ధరింపఁజేయుము" అని పలుకుచు ఆ సామర్థ్యము నత్యాదరముతో విష్ణువున కొసఁగెను. ఆ విష్ణువు "మనలో ఇంద్రుఁడు ఈ సామర్థ్యమును ధరించుఁగాక యని యభిలషించి యింద్రుని నిమిత్తము ఆ సామర్థ్యమును స్వీకరించెను.

8. అర్థము: అన్తరిక్షే=అంతరిక్షమునందు, యత్ తృతీయమ్=ఏ మూఁడవ శరీరము కలదో, తేన సహితః ఇన్ద్రః విష్ణ్వను స్థితః, వజ్రమ్, ఉదయచ్ఛత్, సః, భీతస్సన్, హే ఇన్ద్ర!, మే, శరీరమ్, మా ప్రహార స్తి, వా ఇదమ్, వీర్యమ్, మయి, తత్, తే, ప్రదాస్యామి, ఇతి, అబ్రవీత్. (తతః) తత్, ప్రాయచ్ఛత్. స చ, ప్రత్యగృహ్ణాత్. (స్వీకృత్య) ద్విః=రెండవ మారు, మా, అధాః, ఇతి, తత్, విష్ణవే, ప్రాయచ్ఛత్. అస్మాసు, ఇన్ద్రః, ఇన్ద్రియమ్, దధాతు, ఇతి, విష్ణుః, తత్, ప్రత్యగృహ్ణాత్.

తాత్పర్యము: 7 వ మంత్రమునకువలెనే 8 వ మంత్రమునకు కూడ అర్థ తాత్పర్యములు గ్రహించవచ్చును. 7 వ మంత్రమున విష్ణుదేవతా శరీరముయొక్క ప్రథమ తృతీయభాగమును గుఱించి చెప్పఁబడినది. 8 వ మంత్రమున రెండవ తృతీయ భాగమును గుఱించి చెప్పఁబడినది. అందువలన ఇచట సమన్వయము మాత్రము వ్రాయఁబడినది. తాత్పర్యము సుగమము.

9. అర్థము: దివి, యత్, తృతీయమ్, ఆసీత్, తేన సహితః, ఇన్ద్రః, విష్ణ్వనుస్థితః, వజ్రమ్, ఉదయచ్ఛత్. సః, (భీతస్సన్) హే ఇన్ద్ర! యేన=ఏ వీర్యముచే, అహమ్=నేను, ఇదమ్=ఈ జగత్తును, (వ్యాప్తవాన్)అస్మి=వ్యాపించినవాఁడనో, తత్=ఆ సామర్థ్యమును, తే, ప్ర దాస్యామి, ఇతి, అబ్రవీత్. (ఇన్ద్రః=ఇంద్రుఁడు) త్సి౩ఇతి=అటులనే యని, అబ్రవీత్=పలికెను.

తాత్పర్యము: దివియందున్న విష్ణు దేవతయొక్క శరీర మూఁడవ భాగముతో కూడి యింద్రుఁడు విష్ణువునకు వెనుక నున్నవాఁడై వజ్రాయుధమును ఎత్తెను. ఆ వృత్రుఁడు భయపడి, యింద్రా! నా శరీరమును వధింపకుము. నేను ఏ సామర్థ్యముచే ఈ ద్యులోకము నాక్రమించితినో, ఆ సామర్థ్యమును నీ కిచ్చెదనని పలికెను. ఇంద్రుఁడు "అస్తు తథా" అట్లగుఁగాక అని తన యంగీకారమును జెప్పెను. "త్సి౩" అను ప్లుతాంతమైన పదము అంగీకారార్థకము.

10. అర్థము: హే ఇన్ద్ర!=ఓ ఇంద్రుఁడా! (ఆవామ్=మనము,) సంధాం తు=సంధినైతే, సందధావహై=సమకూర్చుకొందము. "త్వామేవ=నిన్నే, అహమ్=నేను, ప్రవిశానీతి=ప్రవేశించెదనని" హే వృత్ర!=ఓ వృత్రుఁడా! మామ్=నన్ను, ప్రవిశేః యత్=ప్రవేశించుచో, మా=నన్ను, భుఞ్జ్యాః=భుజింతువా?, ఇతి=అని, ఇన్ద్రః=ఇంద్రుఁడు, అబ్రవీత్=పలికెను. తవ=నీయొక్క, భోగాయ=భోగముకొఱకు, త్వామేవ=నిన్నే, ఇన్ద్రియ=(ఉదరాగ్ని పాటవముచే)దీపింపఁజేయుదును. తతః=అందువలన. త్వామ్=నిన్ను, ప్రవిశేయమ్=ప్రవేశించు

దును. ఇతి=అని, వృత్రః=వృత్రుఁడు, అబ్రవీత్=పలికెను. (ఇత్థముక్త్వా=ఇట్లు చెప్పి,) తమ్=ఆ యింద్రుని, ప్రావిశత్=ప్రవేశించెను. వృత్రః=వృత్రుఁడు, (ప్రవిష్టః=ప్రవేశించినవాఁడై), ఉదరం వై=బహ్వన్నపూరణ క్షమమును అవకాశ రూపమును నగు ఉదరముగానే, అభవత్=ఆయెను. క్షుత్ వై=ఆఁకలియే, మనుష్యస్య=మనుష్యునకు, భ్రాతృవ్యః ఖలు=శత్రువు గదా!, యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనునో, సః=అతఁడు, భ్రాతృవ్యమ్=శత్రువైన, క్షుధమ్=ఆఁకలిని, హన్తి=నశింపఁజేయును.

తాత్పర్యము! ఆ యింద్ర వృత్రులు ఈ విధముగ సంధి చేసికొనిరి!—"ఓ యింద్రా! నేను నీలో ప్రవేశించెద" నని వృత్రుఁడనఁగా—"వృత్రా! నీవు నాలో ప్రవేశించుచో నన్ను భుజింతువా?" అని యింద్రుఁడు ప్రశ్నించెను. "నేను నిన్ను భుజింపను. మరేమనఁగా —ఉదరాగ్ని పాటవముచే నిన్ను దీపింపఁజేసెదను, అది నీకు బహువిధాన్న భోగములకొఱ కుపయోగపడును. అందువలన నిన్ను ప్రవేశించుచున్నా"నని చెప్పి వృత్రుఁడు ఇంద్రునిలో ప్రవేశించెను. ప్రవేశించి వృత్రుఁడు బహ్వన్న పూరణ క్షమమును అవకాశ రూపమునగు ఉదరముగా నాయెను. లోకమునందు కూడ మనుష్యుని యుదరమునందున్న ఆఁకలియే అత్యంత బాధకమగుటచే సహజ శత్రువు. ఈ విధమును దెలిసికొనిన యతఁడు శత్రువైన ఆఁకలిని నశింపఁజేయును. (ద్యులోక గత వీర్య ప్రదానమునకు పూర్వమే యీ సంధి జరిగినది. ద్యులోకము నాక్రమించుకొనుట కుపయోగించిన సామర్థ్యమును ఇంద్రున కిత్తునని వృత్రుఁడనఁగా ఇంద్రుఁ డందు కంగీకరించె ననుటవఱకు తొమ్మిదవ మంత్రమున చెప్పఁబడినది. మిగిలిన విషయము 11వ మంత్రమున చెప్పఁబడుచున్నది.)

11\. అర్థము! (వృత్రః=వృత్రుఁడు), అస్మై=ఈ యింద్రునికొఱకు, తత్=ఆ ద్యులోక గత వీర్యమును, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. ఇన్ద్రః=ఇంద్రుఁడు, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెను. (హే విష్ణో!=ఓ విష్ణూ!) త్రిః=మూఁడవ పర్యాయము, మా=నన్ను, అధాః=ధరింపఁజేయుము. ఇతి=అని, (ఉక్త్వా=చెప్పి), తత్=ఆ సామర్థ్యమును, విష్ణవే=విష్ణువుకొఱకు, అతి ప్రాయచ్ఛత్=అత్యంతాదరముతో నిచ్చెను. అస్మాసు, ఇన్ద్రః, ఇన్ద్రియమ్, దధాతు, ఇతి, విష్ణుః, ప్రత్యగృహ్ణాత్. (అర్థము 7వ మంత్రవ్యాఖ్యానమునందు చెప్పఁబడినది.)

తాత్పర్యము! తాత్పర్యము పూర్వమువలెనే గ్రాహ్యము.

12\. అర్థము! (వృత్రః=వృత్రుఁడు,) యత్=ఏ వీర్యమును, త్రిః=మూఁడు పర్యాయములు, ప్రాయచ్ఛత్=ఇచ్చెనో, ఇన్ద్రః=ఇంద్రుఁడు, త్రిః=మూఁడు పర్యాయములు, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెనో, తత్త్రిధాతోః=ఆ త్రిధాతు రూప పురోడాశ హవిస్సునకు, త్రిధాతుత్వమ్=త్రిధాతుత్వ వ్యవహారము (ఏర్పడినది).

తాత్పర్యము! వృత్రుఁడు మూఁడు మారులు ఇచ్చుటచేతను, ఇంద్రుఁడు మూఁడు మారులు స్వీకరించుటచేతను మూఁడు విధములుగా భిన్నమైన వీర్యరూప పురోడాశమునకు త్రిధాతు నామము సంపన్నమైనది. త్రయో ధాతవశ్చతుష్కపాలరూపా భేదాః యస్య ద్వాదశ కపాల పురోడాశస్య, సోఽయం త్రిధాతుః. చతుష్కపాల రూపములైన మూఁడు భేదములు కల ద్వాదశ కపాల పురోడాశము త్రిధాతువని సమాసార్థము. (ఒక్కొక్క పర్యాయము నాలుగు పాత్రములందు సంస్కరింపఁబడిన పురోడాశములు మూఁడు పర్యాయములు నిర్వాపము చేయుటచే మొత్తము ద్వాదశకపాల పురోడాశ మేర్పడి యీ వ్యవహారము కలిగినది.)

13\. అర్థము! యత్=ఏ కారణమువలన, విష్ణుః=విష్ణువు, అన్వతిష్ఠత=అనుకూలముగ నుండెనో, (ఇన్ద్రః=ఇంద్రుఁడు,) విష్ణవే=విష్ణువుకొఱకు, అతిప్రాయచ్ఛత్=(ఆ వీర్యరూప పురోడాశమును) అత్యంతాదరముతో నిచ్చెనో, తస్మాత్=అందువలన, హవిః=పురోడాశ హవిస్సు, ఐన్ద్రావైష్ణవమ్=ఇంద్రావిష్ణు దేవతాకము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము! విష్ణువు అనుకూలముగా నుండుటవలన, ఇంద్రుఁడు విష్ణువునకు ఆ వీర్యరూప పురోడాశమును అత్యంతాదరముతో నొసఁగుటవలనను ఈ పురోడాశ హవిస్సు ఇంద్రావిష్ణు దేవతాక మగుచున్నది.

14. అర్థము: యద్వా ఇదం కిం చ=ఏది యైతే ఈ వీర్యము కలదో, తత్=ఆ వీర్యమును, (వృత్రః=వృత్రుఁడు,) అస్మై=ఈ యింద్రునికొఱకు, ప్రాయచ్ఛత్=ఇచ్చెనో, ఋచః సామాని యజూంషి యత్=ఋక్సామ యజుర్వేదములు అనునవి, తత్=ఆ సామర్థ్య రూపములు.

తాత్పర్యము: వృత్రుఁడు మూఁడు పర్యాయములు ఇంద్రున కిచ్చిన వీర్యరూపమైన హవిస్సు ఋక్సామ యజుర్వేదముల స్వరూప మగుచున్నది. (త్రివారము ఈయఁబడిన వీర్యరూప హవిస్సు వేద త్రయరూపమున ప్రశంసింపఁ బడినది.)

15. అర్థము: అస్మై=ఈ యింద్రునికొఱకు, తత్ సహస్రమ్=సహస్ర భేద భిన్నమైన ఆ వీర్యమును, (వృత్రః=వృత్రుఁడు,) ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తస్మాత్=ఆ కారణమువలన, (ఇదం కర్మ=ఈ త్రైధాతవీయ యజ్ఞకర్మ,) సహస్ర దక్షిణమ్=సహస్ర హిరణ్య దక్షిణ కలది.

తాత్పర్యము: వృత్రుఁడు సహస్ర భేద భిన్నమైన వీర్యరూప హవిస్సును ఇంద్రునకు ఒసఁగెను. కావున ఈ యజ్ఞము సహస్ర హిరణ్య దక్షిణాకము. (పూర్వోక్తమైన హిరణ్య దక్షిణ సహస్ర సంఖ్యాకమని యిచట గుర్తింపఁజేయఁ బడినది.)

ద్వాదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

మూలము: దేవా వై రాజన్యా జ్జాయమానా దబిభయు స్తమన్తరేవ సన్తం దామ్నాఽపౌమ్భన్త్స వా

ఏషోఽపోభ్ధో జాయతే యద్రాజన్యో యద్వా ఏషోఽనపోభ్ధో జాయేత వృత్రాన్ఘ్నగ్ంశ్చరే ద్యం

కామయేత రాజన్యమనపోభ్ధో జాయేత వృత్రాన్ ఘ్నగ్ం శ్చరేదితి తస్మా ఏత మైన్ద్రాబార్హ

స్పత్యం చరుం నిర్వపే దైన్ద్రో వై రాజన్యో బ్రహ్మ బృహస్పతి ర్బ్రహ్మణైవైనం దామ్నో

ఽపోమ్భనా న్ముఞ్చతి (౩)హిరణ్మయం దామ దక్షిణా సాక్షాదేవైనం దామ్నో ఽపోమ్భనా

న్ముఞ్చతి ॥ ౧ ॥ (ఏనం ద్వాదశ చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: ద్వాదశానువాకమునందు త్రైధాతవీయ యాగదేవత చెప్పఁబడినది. ఈ త్రయోదశానువాకమునందు ఐన్ద్రాబార్హస్పత్య చరువు విధింపఁబడుచున్నది.

1. అర్థము: దేవాః=దేవతలు, జాయమానాత్=పుట్టుచున్న, రాజన్యాత్=క్షత్రియునివలన, అబిభయుః వై=భయపడిరఁట! అన్తరేవ సన్తమ్=గర్భమునందే యుంటున్న, తమ్=ఆ క్షత్రియుని, దామ్నా=శక్తి ప్రతిబంధక లక్షణమైన దామముచేత (త్రాటిచేత) అపౌమ్భన్=శక్తి ప్రతిబంధము చేసిరి. రాజన్యః యత్=క్షత్రియుఁ డెవఁడు కలఁడో, సః ఏషః వా=అ యా క్షత్రియుఁడే, అపోభ్ధః=శక్తివిహీనుఁడై, జాయతే=పుట్టుచున్నాఁడు. ఏషః=ఈ క్షత్రియుఁడు, అనపోభ్ధః=అప్రతిబద్ధ శక్తి కలవాఁడై, జాయేత యద్వా=పుట్టుచో, వృత్రాన్ ఘ్నన్=శత్రువులను సంహరించువాఁడువలె, చరేత్=(లోకమునందు) సంచరించును.

తాత్పర్యము: క్షత్రియుఁడు పుట్టుచునే ఇతర శత్రువులనువలె దేవతలను గూడ సంహరించునని దేవతలు క్షత్రియునివలన భయపడి ఆ క్షత్రియుఁడు తల్లి గర్భమునం దుండఁగనే శక్తి ప్రతిబంధక లక్షణము కల దామము (త్రాటి) చే శక్తి ప్రతిబంధము చేసిరి. క్షత్రియుఁ డనువాఁ డెవఁడు కలఁడో, అ క్షత్రియుఁడు శక్తి విహీనుఁడై పుట్టుచున్నాఁడు. శక్తిని కోల్పోవక పుట్టినచో, అతఁడు శత్రువులను సంహరించుచున్నవాఁడు వలె లోకమునందు సంచరించును.

2. అర్థము: (రాజన్యః=క్షత్రియుఁడు,) అనపోభ్ధః=అప్రతిబద్ధ శక్తి కలవాఁడై, జాయేత=పుట్టుఁగాక. వృత్రాన్=శత్రువులను, ఘ్నన్=సంహరించుచు, చరేత్=సంచరించుఁగాక, ఇతి=అని, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) యం రాజన్యమ్=ఏ క్షత్రియుని గూర్చి, కామయేత=కోరునో, తస్మై=అతనికొఱకు, ఏతమ్=ఈ, ఐన్ద్రాబార్హస

త్యమ్=ఇంద్రుఁడు బృహస్పతియు దేవతలుగాఁ గల, చరుమ్=చరు హవిస్సును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. రాజన్యః=క్షత్రియుఁడు, ఐన్ద్రః వై=ఇంద్రుని యంశముతో పుట్టినవాఁడు కదా! బ్రహ్మ=బ్రాహ్మణుఁడు, బృహస్పతిః=బృహస్పతి స్వరూపుఁడు. (తతః=అందువలన, ఐన్ద్రాబార్హస్పత్య చరౌ నిరుప్తే సతి=ఇంద్ర బృహస్పతులు దేవతలుగాఁ గల చరు హవిస్సు నిర్వాపము చేయఁబడిన దగుచుండఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) బ్రహ్మణైవ=బృహస్పతి సామర్థ్యముచేతనే, ఏనమ్=ఈ ఇంద్రాంశజుఁడైన క్షత్రియుని, దామ్నః అపోఒమ్భనాత్=దైవికమైన శక్తి ప్రతిబంధమునుండి, ముఞ్చతి=విడిపించును.

తాత్పర్యము: క్షత్రియుఁడు అప్రతిబద్ధ శక్తి కలవాఁడై పుట్టి శత్రువులను సంహరించుచు సంచరించుచుండవలెనని అధ్వర్యుఁడు ఏ రాజన్యుని గూర్చి కోరునో, ఆ రాజన్యునికొఱకు అధ్వర్యుఁడు ఇంద్ర బృహస్పతులు దేవతలుగాఁ గల్గ చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. మనుష్యులలో రాజన్యుఁడు ఇంద్రాంశముతో పుట్టినవాఁడు. బ్రాహ్మణుఁడు బృహస్పతి యంశము కలవాఁడు. కావున పై విధముగ చరు హవిస్సును నిర్వాపము చేసిన యధ్వర్యుఁడు క్షత్రియుని దైవికమైన శక్తి ప్రతిబంధమునుండి విడిపించును.

3: అర్థము: (అస్యామ్=ఈ యిష్టియందు) హిరణ్మయం దామ=సువర్ణమయమైన రజ్జువు, (ౘాదు) దక్షిణా=దక్షిణ. (ఏవం సతి=ఇట్లు అగుచుండఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు), సాక్షాదేవ=ప్రత్యక్షముగానే, ఏనమ్=ఈ క్షత్రియుని, దామ్నః అపోఒమ్భనాత్=దైవిక శక్తి ప్రతిబంధమునుండి, ముఞ్చతి=విడిపించును.

తాత్పర్యము: ఈ యిష్టియందు సువర్ణమయమైన రజ్జువును దక్షిణగా నీయవలెను. ఇట్లు దక్షిణ నిచ్చిన అధ్వర్యుఁడు ప్రత్యక్షముగానే ఈ క్షత్రియుని దైవిక శక్తి ప్రతిబంధమునుండి విడిపించును.

త్రయోదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే చతుర్థ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః।

మూలము: [1]నవోనవో భవతి జాయమానో ఽహ్నాం కేతు రుషసా మేత్యగ్రే। భాగం దేవేభ్యో వి దధాత్యాయ
న్ప్ర చన్ద్రమా స్తిరతి దీర్ఘ మాయుః। [2]యమాదిత్యా అగ్ంశు మాప్యాయయన్తి యమక్షిత
మక్షితయః పిబన్తి। తేన నో రాజా వరుణో బృహస్పతి రాప్యాయయన్తు భువనస్య గోపాః।
[3]ప్రాచ్యాం దిశి త్వమిన్ద్రాసి రాజోతోదీచ్యాం వృత్రహ న్వృత్రహాఽసి। యత్ర యన్తి స్రోత్యా
స్తత్ (౧)జితం తే దక్షిణతో వృషభ ఏధి హవ్యః। [4]ఇన్ద్రో జయాతి న పరాజయాతా అధిరాజో
రాజసు రాజయాతి। విశ్వా హి భూయాః పృతనా అభిష్టీ రుపసద్యో నమస్యో యథాఽసత్।
[5]అస్యేదేవ ప్ర రిరిచే మహిత్వం దివః పృథివ్యాః పర్యన్తరిక్షాత్। స్వరాడిన్ద్రో దమ ఆ విశ్వ
గూర్తః స్వరిరమత్రో వవక్షే రణాయ। [6]అభి త్వా శూర నోనుమో ఽదుగ్ధా ఇవ ధేనవః।
ఈశానమ్ (౨)అస్య జగతః సువర్దృశ మీశాన మిన్ద్ర తస్థుషః। [7]త్వామిద్ధి హవామహే
సాతా వాజస్య కారవః। త్వాం వృత్రేష్విన్ద్ర సత్పతిం నరస్త్వాం కాష్ఠాస్వర్వతః। [8]యద్ద్యావ
ఇన్ద్ర తే శతగ్ం శతం భూమీరుత స్యుః। న త్వా వజ్రి న్త్సహస్రగ్ం సూర్యా అను న
జాతమష్ట రోదసీ। [9]పిబా సోమ మిన్ద్ర మన్దతు త్వా యం తే సుషావ హర్యశ్వాద్రిః। (౩)సోతు
ర్బాహుభ్యాగ్ం సుయతో నార్వా। [10]రేవతీర్నః సధమాద ఇన్ద్రే సన్తు తువివాజాః। క్షుమన్తో
యాభి ర్మదేమ। [11]ఉదగ్నే శుచయ స్తవ వి జ్యోతిషా[12]దు త్యం జాతవేదసగ్ం [13]సప్త
త్వా హరితో రథే వహన్తి దేవసూర్య। శోచిష్కేశ విచక్షణ। [14]చిత్రం దేవానా ముదగా దనీకం

చక్షు ర్మిత్రస్య వరుణస్యాగ్నేః। ఆఽప్రా ద్యావాపృథివీ అన్తరిక్షగ్ం సూర్య ఆత్మా జగత స్తస్థుషః (౪)చ। [15]విశ్వే దేవా ఋతావృధ ఋతుభి ర్హవనశ్రుతః। జుషన్తాం యుజ్యం పయః। [16]విశ్వే దేవాః శృణుతేమగ్ం హవం మే యే అన్తరిక్షే య ఉప ద్యవి ష్ఠ। యే అగ్నిజిహ్వా ఉత వా యజత్రా ఆసద్యాస్మిన్బర్హిషి మాదయధ్వమ్ ॥ ౫॥

(తదీశాన మద్రి స్తస్థుష స్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయసంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే చతుర్దశోఽనువాకః।

దేవా మనుష్యా దేవాసురా అబ్రువన్దేవాసురా స్తేషాం గాయత్రీ ప్రజాపతిస్తా యత్రాగ్నే గోభిశ్చిత్రయా మరుతం దేవా వసవ్యా అగ్నేమారుతం దేవా వసవ్యా దేవాః శర్మణ్యాః సర్వాణి త్వష్టా హతపుత్రో దేవా వై రాజన్యాన్నవోనవశ్చతుర్దశ ॥ ౧౪॥

దేవా మనుష్యాః ప్రజాం పశూన్దేవా వసవ్యాః పరిదధ్యాదిదమస్మ్యష్టాచత్వారిగ్ంశత్ ॥ ౪౮॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థః ప్రపాఠకః।

## వేదార్థ దీపిక

**అవతారిక:** త్రయోదశానువాకమునందు శక్తిస్తంభ నివారకమైన చరు హవిస్సు చెప్పఁబడినవి. ఈ విధముగ కామ్యేష్టులు సమాప్తము లైనవి. ఈ చతుర్దశానువాకమునందు యాజ్యానువాక్యలు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** చన్ద్రమాః=చంద్రకలా వృద్ధి క్షయ హేతువైన ఆదిత్యుఁడు, జాయమానః=(ప్రతిదినము) ఉదయించుచున్నవాఁడై, నవః నవః భవతి=అత్యంతము నూతనుఁ డగుచున్నాఁడు. (సః=ఆ సూర్యుఁడు) అహ్నామ్=దివాభాగములకు, కేతుః=చిహ్నము. ఉషసామ్=ప్రభాత కాలములయొక్క, అగ్రే=ఉపక్రమమునందు, ఏతి=(తూర్పున) ఉదయమును పొందుచున్నాఁడు (ఉదయించుచున్నాఁడు). దేవేభ్యః=దేవతలకొఱకు, భాగమ్=హవిర్భాగమును, దధాతి=ఉంచుచున్నాఁడు. (తాదృశః ఆదిత్యః=అటువంటి ఆదిత్యుఁడు, ఇహ=ఈ కర్మయందు) ఆయన్=వచ్చుచు, ఆయుః=ఆయువును, ప్రతిరతి=ప్రకర్షగ నిచ్చుగాఁక.

తాత్పర్యము: చంద్రకళా వృద్ధిక్షయ హేతువైన ఆదిత్యుఁడు ప్రతిదినము ఉదయించుచున్నవాఁడై నిత్యనూతనుఁ డగుచున్నాఁడు. ఆయాదిత్యుడు పగటికి చిహ్నము. ప్రభాతకాలముల ఉపక్రమమునందు తూర్పుదిక్కునందు ఉదయించుచున్నాఁడు. తదనురోధమున ప్రాతరగ్నిహోత్రాదులు ప్రవృత్తము లగుటచే దేవతలకు హవిర్భాగమును కల్పించుచున్నాఁడు. అట్టి ఆదిత్యుఁడు ఈ కర్మయందు వచ్చుచు దీర్ఘాయువు నిచ్చుఁగాక. ఆదిత్యుఁడు చంద్రదీప్తి కారణ మగుటచే చంద్రాభేదముగ నిచట స్తుతింపఁబడుచున్నాఁడు. చంద్రుఁడు శుక్ల ప్రతిపత్తునందు ఏక కళతో, ద్వితీయయందు రెండు కళలతోను కూడినవాఁడై ఈ విధముగ కళా వృద్ధిక్షయములచే ప్రతిదినము నూతనుఁ డగుచున్నాఁడు. సూర్యుఁడు ఉదయించఁగానే 'ఇది పగలు' అని గుర్తింపఁబడుటచే అహస్సులకు చిహ్నమని చెప్పఁబడెను. (పాపయక్ష్మ రోగగ్రస్తుని రోగనివారణమునకై ఆదిత్య చరువును నిర్వాపము చేయవలెను అను సందర్భమున ఈ పురోనువాక్య చెప్పఁబడినది.)

2\. అర్థము: అంశుమ్=స్థిరభూతైక కలావశిష్టుఁడగు, యమ్=ఏ చంద్రుని, ఆదిత్యాః=ఆదిత్యులు, ఆప్యాయయన్తి=(శుక్ల పక్షమున ఏకైక కళాప్రదానముచే) వృద్ధిచేయుచున్నారో, యమ్ అక్షితమ్=(పూర్ణిమయందలి) అక్షీణ చంద్రుని, (వహ్న్యాది దేవాః=అగ్న్యాది దేవతలు) అక్షితయః=స్వయముగ నాశరహితులై, (కృష్ణపక్షే=కృష్ణ పక్షమునందు,) పిబన్తి=(ప్రతిదినము ఏకైక కళను) తగ్గించుచున్నారో (త్రాగుచున్నారో), తేన=అమృతమయుఁడైన ఆ చంద్రునిచేత, రాజా=ప్రకాశించుచున్న ఆదిత్యుఁడు, వరుణః=వరుణుఁడు, బృహస్పతిః=బృహస్పతి, భువనస్య గోపాః=భువనమును రక్షించునట్టి దేవతలు, నః=మమ్ము, ఆప్యాయయన్తు=వృద్ధి నొందింతురు గాక. (ఇదియాజ్య)

తాత్పర్యము: ఏకైక కలామాత్రావశిష్టుఁడైన చంద్రుని ఆదిత్యులు శుక్ల పక్షమున ఒక్కొక్క కళను ప్రతిదినము ఇచ్చుచు వృద్ధి చేయుచున్నారు. అగ్న్యాది దేవతలు తాము క్షయము లేనివారై పూర్ణిమనాఁడు క్షీణించకయున్న చంద్రుని కృష్ణపక్షమున ప్రతిదినము ఒక్కొక్క కళ క్షీణించువానినిగాఁ జేయుచున్నారు. (ఆదిత్యుని కాంతులే కృష్ణపక్షమున చంద్రుని ఒక్కొక్క కళను ఆచ్ఛాదించుచుండునని జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంతము.) అట్టి అమృతమయుఁడైన చంద్రునిచే ప్రకాశించుచున్న ఆదిత్యుఁడు, వరుణుఁడు, బృహస్పతి, భువన రక్షకులైన దేవతలు రోగగ్రస్తులమైన మాయొక్క రోగమును నివారించి మమ్ము వృద్ధి నొందింతురు గాక.

3\. అర్థము: హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, త్వమ్=నీవు, ప్రాచ్యామ్=తూర్పుదిక్కునందు, రాజా=అధిపతివి, అసి=అగుచున్నావు. ఉత=మఱియు, హే వృత్రహన్!=ఓ వృత్రహన్తా! ఉదీచ్యామ్=ఉత్తర దిక్కునందు, వృత్రహా=వైరిఘాతకుఁడవు, అసి=అగుచున్నావు. యత్ర=ఎచ్చట, స్రోత్యాః=నదులు, యన్తి=ప్రవహించుచున్నవో, తత్=ఆ ప్రదేశమంతయు, తే=నీకు, (నీచేత) జితమ్=జయింపఁబడినది. (కించ=మఱియు, త్వమ్=నీవు), వృషభః=కోరికలను వర్షించువాఁడవు, హవ్యః=హోమ యోగ్యుఁడవు నగుచు, దక్షిణతః=ఆహవనీయమునకు దక్షిణభాగమునందు, ఏధి=స్థితుఁడ వగుము. (ఏధి "అస=భువి" అను ధాతువునకు లోట్ మధ్యమ పురుషైకవచనము.)

తాత్పర్యము: ఓ యింద్రా! నీవు తూర్పుదిక్కున కధిపతివి. ఓ వృత్రహన్తా! నీవు ఉత్తరదిక్కునందు వైరిఘాతకుఁడవు. నదులు ప్రవహించునట్టి ప్రదేశము నంతటిని నీవు జయించితివి. మఱియు నీవు కోరికల నొసఁగువాఁడవు, హోమార్హుఁడవు నగుచు ఆహవనీయమునకు దక్షిణభాగమున ఋత్విక్కులు హవిస్సు నిచ్చుచుందురు. కావున అచట ఉండుము. (ఇది యాజ్యాపురోనువాక్యోభయ రూప ఋక్కు.)

4\. అర్థము: ఇన్ద్రః=ఇంద్రుఁడు, జయాతి హి=(అంతటను) నిశ్చయముగ జయించుచున్నాఁడు. న పరాజయాతై=పరాజితుఁ డగుట లేదు. రాజసు=రాజులందఱిలో, అధిరాజః=అధికుఁడైన రాజు అయి, రాజయాతి=(ఇతరుల నందఱిని రాజ్య ప్రదానముచే) రాజులనుగాఁ జేయుచున్నాఁడు. (వారికి రాజత్వమును సంపాదించుచున్నాఁడు. కించ=మఱియు,) హే ఇన్ద్ర!=ఓ యింద్రా! ఉపసద్యః=(రాజులందఱికి) శరణ్యుఁడవు, నమస్యః=నమస్కారార్హుఁడవు, యథా అసత్=ఏ విధముగ నగుచున్నావో, తథా=ఆ విధముగ, విశ్వాః పృతనాః=సమస్త పరకీయ సేనలను, అభిష్టిః=పరిభవించుటకు సమర్థుఁడవు, భూయాః=కమ్ము.

**తాత్పర్యము:** ఇంద్రుఁడంతటను నిశ్చయముగ జయించుచున్నాఁడు. పరాజయమును పొందుటలేదు. రాజులందఱిలో అధికుఁడైన రాజు అయి రాజ్యము లేని ఇతర రాజులను రాజ్యమును సంపాదించి, యిచ్చి రాజులనుగాఁ జేయుచున్నాఁడు. అటువంటి ఓ యింద్రా! నీవు రాజులందఱికి శరణ్యుఁడవు, నమస్కారార్హుఁడవు ఏ విధముగ నగుచున్నావో, ఆ విధముగ సమస్త పరకీయ సేనలను పరిభవించుటకు సమర్థుఁడవు కమ్ము. (ఇది యాజ్యాపురోనువాక్యోభయ రూప ఋక్కు.)

5. **అర్థము:** అస్య ఇత్ ఏవ=ఈ యింద్రునియొక్కయే, మహిత్వమ్=మహిమ, పరి దివః=ద్యులోకమున కంటెను, పరి పృథివ్యాః=పృథివి కంటెను, పర్యన్తరిక్షాత్=అంతరిక్షమున కంటెను, ప్ర రిరిచే=అతిక్రమించియుండెను. (కించ=మఱియు), స్వరాట్=స్వయముగనే రాజయినవాఁడు, దమే=గృహమునందు, విశ్వగూర్తః=సర్వాయుధములు కలవాఁడును, స్వరిః=పరకీయసేనపైఁ బోవు శీలము కలవాఁడును, అమత్రః=క్షుద్రూప రోగము నుండి (అన్నదానముచేత) రక్షించువాఁడునునగు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, రణాయ=యుద్ధముకొఱకు, అ వవక్షే=అభిముఖముగ సేనను నడిపించుచున్నాఁడు. (ఇది యాజ్యాపురోనువాక్యోభయ రూప ఋక్కు.)

**తాత్పర్యము:** ఈ యింద్రునియొక్క మహిమయే పృథివ్యంతరిక్ష ద్యులోకములం దంతట నతిక్రమించి యుండెను. మఱియు ఈ యింద్రుఁడు యుద్ధమునకై అభిముఖముగ సేనను నడిపించుచున్నాఁడు. ఇతఁడు స్వయముగనే రాజయినవాఁడు. కాని పరతంత్రుఁడు కాఁడు. శీఘ్రముగ యుద్ధమునకు పోవుటకై గృహమునందు కూడ సర్వాయుధములు గలిగియుండువాఁడు. శత్రుసేనపైఁ బోవు స్వభావము కలవాఁడు. క్షుద్రూప రోగము నుండి రక్షించువాఁడు.

6. **అర్థము:** శూరః=శూరుఁడవైన, హే ఇన్ద్ర=ఓ యింద్రా!, అస్య జగతః=ఈ జంగమ జగత్తునకు (ప్రాణిజాతమునకు), ఈశానమ్=ప్రభువును, తస్థుషః=స్థావర జగత్తునకు, ఈశానమ్=ప్రభువును, సువర్దృశమ్=స్వర్గమును జూపు వాఁడవునగు, త్వా=నిన్ను, అదుగ్ధాః ధేనవః ఇవ=పాలు పిదుకని ధేనువులవలె (వత్సలను జూచి అంభారవము చేయువిధముగ) అభినోనుమః=మాటిమాటికి స్తుతించుచున్నాము.

**తాత్పర్యము:** ఓ శూరుఁడవైన యింద్రా! ఈ స్థావర జంగమాత్మక జగత్తునకు ఈశ్వరుఁడవును, స్వర్గమును ప్రదర్శించువాఁడవునునగు నిన్ను పాలు పిదుకని ధేనువులు తమ వత్సలను గూర్చి అంభారవము చేయువిధముగ మేము మాటిమాటికి స్తుతించుచున్నాము. (ఇది యాజ్యాపురోనువాక్యోభయ రూప ఋక్కు.)

7. **అర్థము:** హే ఇన్ద్ర=ఓ యింద్రా! కారవః=కర్తలమైన (మేము), వాజస్య=అన్నముయొక్క, సాతా=దాన నిమిత్తము, త్వామిత్=నిన్నే, హవామహే=ఆహ్వానించుచున్నాము. వృత్రేషు=శత్రువులు, (ప్రాప్తేషు సత్సు=వచ్చినవారగుచుండఁగా) సత్పతిమ్=సన్మార్గ పాలకుఁడవైన, త్వామ్=నిన్ను, హవామహే=ఆహ్వానించుచున్నాము. నరః=మనుష్యులమైన మేము, కాష్ఠాసు=సర్వదిక్కులందు, అర్వతః=(శత్రుసేనలనుండి వచ్చిన) అశ్వములను, (దృష్ట్వా=చూచి,) త్వామ్=నిన్ను, హవామహే=ఆహ్వానించుచున్నాము. హి=ఎందువలన, (ఏవమ్=ఇటులనో, తస్మాత్=అందువలన, వీర్యప్రదానేన=వీర్య ప్రదానముచేత, అస్మాన్=మమ్ము, పాలయ=పాలించుము.)

**తాత్పర్యము:** ఓ యింద్రా! కర్తలమైన మేము అన్నదానముకొఱకు నిన్నే ఆహ్వానించుచున్నాము. శత్రువులు వచ్చినప్పుడు నిన్ను పిలుచుచున్నాము. మనుష్యులమైన మేము సర్వదిక్కులందు శత్రుసేనలనుండి వచ్చిన గుఱ్ఱములను చూచి నిన్ను పిలుచుచున్నాము. కావున తగిన సామర్థ్యము నిచ్చి మమ్ముఁ గాపాడుము. (ఇదియు ఉభయరూప ఋక్కు.)

8. **అర్థము:** హే ఇన్ద్ర=ఓ యింద్రుఁడా!, యత్=ఒకవేళ, ద్యావః=ద్యులోకములు, శతమ్=శత సంఖ్యాకములు, స్యుః=ఉండుఁగాక. ఉత=మఱియు, భూమీః=భూములు, శతమ్=శత సంఖ్యాకములు, స్యుః=ఉండుఁగాక. (తథాపి=అయినను) తే=ఆ ద్యావా పృథువులు, జాతమ్=జాతమాత్రుఁడవైన, త్వా=నిన్ను, (ఐశ్వర్యేణ=ఐశ్వ

ర్యముచేత) అను=అనుకరించుటకు, నాష్ట=సమర్థము లగుటలేదు. (తథా=ఆ విధముగ, యద్యపి=ఒకవేళ) సూర్యాః=సూర్యులు, సహస్రమ్=సహస్ర సంఖ్యాకులు, స్యుః=ఉందురుగాక. (తథాపి=అయినను) హే వజ్రిన్!=వజ్రాయుధము కల ఓ యింద్రా! (తేజసా=తేజస్సుచేత,) త్వా=నిన్ను, అను=అనుకరించుటకు, నాష్ట=సమర్థులు కారు.

తాత్పర్యము: ఓ యింద్రా! ఒకవేళ ద్యులోకములు, భూలోకములు శతసంఖ్యాకములుగా ఉండుఁగాక. అయినను అవాంతర విశేషములతో కూడియున్న ఆ ద్యావా పృథువులు జాతమాత్రుఁడవేయైన నిన్ను ఐశ్వర్యముచే అనుకరించుటకు సమర్థములు కావు. అట్లే ఒకవేళ సూర్యులు సహస్ర సంఖ్యాకులుగ నుందురుగాక. అయినను ఆ సూర్యులు తేజస్సుచే నిన్ననుకరించుటకు సమర్థులు కారు. (ఇదియు యాజ్యా పురోనువాక్యోభయ రూప ఋక్కు.)

9. అర్థము: హర్యశ్వ!=హరినామకములైన అశ్వములు గల, హే ఇన్ద్ర!=ఓ యింద్రా! సోతుః=అభిషవము చేయునదియు, బాహుభ్యామ్=ఋత్విజుల బాహువులచేత, నియతః=బాగుగ నియమింపఁ బడినదియు, నార్వా=దూష్యము కానిదియునగు, అద్రిః=ఉపాంశు సవనాది రూప పాషాణము, తే=నీకొఱకు, యమ్=ఏ సోమమును, సుషావ=అభిషవము చేసినదో, సోమమ్=(ఆ) సోమమును, పిబా=త్రాగుము. (సః=త్రాగఁబడిన ఆ సోమము.) త్వా=నిన్ను, మన్దతు=సంతోష పఱచుఁగాక.

తాత్పర్యము: హరినామకములైన అశ్వములు గల ఓ యింద్రా! నీవు సోమమును త్రాగుము. త్రాగఁబడిన ఆ సోమము నిన్ను సంతోషపఱచుఁగాక. ఋత్విజులు తమ బాహువులచే నియమించియుంచిన అదూష్యమైన ఉపాంశు సవనాది రూప పాషాణము నీకొఱకు ఆ సోమము నభిషవము చేసినది. (ఇదియు యాజ్యాపురోనువాక్యోభయ రూప ఋక్కు.)

10. అర్థము: రేవతీః=(రేవత్యః) ధనము కలవియు, సధమాదః=మాతో కూడ సంతోషముతో కూడినవియు, తువివాజాః=బహ్వన్నము కలవియునగు (ఆపః=ఉదకములు,) నః=మాయొక్క స్వామియగు, ఇన్ద్రే=ఇంద్రునియందు, సన్తు=ఉండుఁగాక. యాభిః=ఏ ఉదకములచేత, క్షుమన్తః=స్తుతిచేత ధ్వని చేయుచున్నవారమై, మదేమ=సంతోషింతుమో.

తాత్పర్యము: స్తోత్రము చేయుచు ధ్వనిచేయుచున్నవారమై మేము ఏ ఉదకములచే సంతోషించుచున్నామో, ఆ యుదకములు మా సంతోషమునకై మా స్వామియగు ఇంద్రునియం దుండుఁగాక. ఆ యుదకములు ధనము కలవి. మాతో కూడ సంతోషము కలిగి యున్నవి. బహ్వన్నము కలవి. (ఇదియు యాజ్యా పురోనువాక్యోభయ రూప ఋక్కు.)

11. అర్థము: "ఉదగ్నే శుచయ స్తవ శుక్రాః" ఇత్యాది పురోనువాక్య కిది ప్రతీక. ఇది ప్రథమ కాండమునందలి తృతీయ ప్రపాఠకమునందు వ్యాఖ్యాతము, "వి జ్యోతిషా బృహతా భాత్యగ్నిః" ఇత్యాది యాజ్య కిది ప్రతీక. ఇది ప్రథమకాండము ద్వితీయ ప్రపాఠకమునందు వ్యాఖ్యాతము. ఇవి ఆగ్నేయ కర్మయందలి యాజ్యా పురోనువాక్యలకు ప్రతీకలు.

12. అర్థము: "ఉదు త్యం జాతవేదసమ్" ఇది ప్రథమ కాండము చతుర్థ ప్రపాఠకమునందు వ్యాఖ్యాతము. సూర్య దేవతాక కర్మయందలి పురోనువాక్య కిది ప్రతీక.

13. అర్థము: విచక్షణ!=విశేషముగ పలుకునట్టి, హే సూర్యదేవ!=ఓ సూర్యదేవా, శోచిష్కేశమ్=దీపించుచున్న కేశ స్థానీయములయిన రశ్ములు కల, త్వా=నిన్ను, సప్తహరితః=సప్తాశ్వములు, రథే=రథమునందు, వహన్తి=వహించుచున్నవి. (సూర్యదేవతాక కర్మ కిది యాజ్య.)

తాత్పర్యము: విశేషముగ పలుకునట్టి సూర్యదేవా! ప్రకాశించుచున్న కేశ స్థానీయములైన కిరణములు గల నిన్ను సప్తాశ్వములు రథమునందు వహించుచున్నవి. (వి పూర్వక - "చక్షిఙ్=వ్యక్తాయాం వాచి" అను ధాతువునుండి 'విచక్షణ' శబ్దము పుట్టినది.)

14. అర్థము: మిత్రస్య వరుణస్య అగ్నేః=మిత్రవరుణాగ్నులచే నుపలక్షితమైన సర్వప్రాణిజాతమునకు, చక్షుః=చక్షు స్థానీయమును, చిత్రమ్=రక్త శ్వేతాది వివిధ వర్ణములు కలదియునగు, దేవానామ్=కిరణములయొక్క, అనీకమ్=సైన్య సదృశమైన మండలము, ఉదగాత్=ఉదయించుచున్నది. (వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము ఛాందసము.) సూర్యః=తన్మండలస్థుఁడగు సూర్యుఁడు, జగతః=జంగమ ప్రపంచమునకు, తస్థుషశ్చ=స్థావర ప్రపంచమునకును, ఆత్మా=ఆత్మయైన వాఁడు. (సః=అతఁడు,) ద్యావాపృథివీ=ద్యావా భూములను, అన్తరిక్షమ్=అంతరిక్ష లోకమును, ఆప్రాః=అంతటను పూరించెను.

తాత్పర్యము: సూర్య కిరణముల మండలము సైన్య సదృశమై ఉదయించుచున్నది. అది రక్త శ్వేతాది వర్ణోపేతమైనది. మిత్ర వరుణాగ్న్యు ద్యుపలక్షితమైన సర్వప్రాణి జాతమునకు (ఇంద్రియాధిష్ఠాత యగుటచే) చక్షు స్థానీయమైనది. ఆ మండలమునందలి సూర్యుఁడు స్థావర జంగమాత్మక సర్వ జగత్తునకు ఆత్మ స్వరూపుఁడు. ఆ సూర్యుఁడు పృథివ్యంతరిక్ష ద్యులోకముల నంతటను పూరించెను. (ఇదియు సూర్యదేవతాకమే. యాజ్యయే.)

15. అర్థము: ఋతావృధః=సత్యమును (లేక యజ్ఞమును) వృద్ధి చేయువారును, ఋతుభిః=ఋతువులచే (ఉపలక్షితమైన కర్మయందలి), హవన శ్రుతః=ఆహ్వానమును వినువారునగు, విశ్వే దేవాః=విశ్వదేవతలు, యుజ్యమ్=యోగ్యమైన, పయః=క్షీరమువలె సారమైన హవిస్సును, జుషన్తామ్=త్రాగుదురు గాక.

తాత్పర్యము: సత్యమును (యజ్ఞమును) వృద్ధి చేయునట్టి విశ్వదేవతలు ఆ యా ఋతువులందుఁ జేయఁబడునట్టి కర్మలందు ఆహ్వానింపఁబడినవారై యోగ్యమై, క్షీరమువలె సారమైన హవిస్సును త్రాగుదురు గాక. (ఇది పురోనువాక్య.)

16. అర్థము: హే విశ్వే దేవాః!=ఓ విశ్వదేవతలారా! మే=నాయొక్క, ఇమమ్=ఈ, హవమ్=ఆహ్వానమును, శృణుత=వినుఁడు. యే (యూయమ్)=ఏ మీరు, అన్తరిక్షే=అంతరిక్షమునందు, స్థ=ఉంటున్నారో, యే=ఏ మీరు, ఉప=సమీప పృథివియందు, స్థ=ఉంటున్నారో, యే=ఏ మీరు, ద్యవి=ద్యులోకమునందు, స్థ=ఉంటున్నారో, (చ=మఱియు) యే=ఏ మీరు, అగ్ని జిహ్వాః=(అగ్నిముఖమున హవిస్సును స్వీకరించువారు కావున,) అగ్ని నాలుకగాఁ గలవారో, ఉత వా=ఇతరులైనను, యజత్రాః=యాగోద్దేశ్యభూతులు నగువారును అగు, తే సర్వే=ఆ మీరందఱును, అస్మిన్ బర్హిషి=ఈ యజ్ఞమునందు, ఆసద్య=కూర్చుండి, మాదయధ్వమ్=సంతుష్టులగుఁడు. (యజమానుని సంతోషింపఁజేయుఁడు.)

తాత్పర్యము: ఓ విశ్వదేవతలారా! మీరు నా యీ ఆహ్వానమును వినుఁడు. పృథివ్యంతరిక్ష ద్యులోకములం దున్నవారును, అగ్ని జిహ్వలును ఇతర యష్టవ్యులునగు మీ రందఱు ఈ యజ్ఞమునందు కూర్చుండి సంతోషించి యజమానుని సంతోషింపఁజేయుఁడు. (ఇది యాజ్య.)

చతుర్దశానువాకము సమాప్తము.

ద్వితీయాష్టకమునందు చతుర్థప్రపాఠకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమః ప్రపాఠకః ।

### తత్ర ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్

మూలము: [1]విశ్వరూపో వై త్వాష్ట్రః పురోహితో దేవానా మాసీ త్స్వస్రీయో ఽసురాణాం తస్య త్రీణి
శీర్షాణ్యాసన్త్సోమపానగ్ం సురాపాన మన్నాదనగ్ం స ప్రత్యక్షం దేవేభ్యో భాగ మవద త్పరోక్ష
మసురేభ్యః సర్వస్మై వై ప్రత్యక్షం భాగం వదన్తి యస్మా ఏవ పరోక్షం వదన్తి తస్య భాగ
ఉదిత స్తస్మా దిన్ద్రో ఽబిభే దీదృఙ్వై రాష్ట్రం వి పర్యావర్తయతీతి తస్య వజ్ర మాదాయ
శీర్షాణ్యచ్ఛిన ద్యత్సోమపానమ్ (౧)ఆసీత్స కపిఞ్జలో ఽభవద్యత్సురాపానగ్ం స కలవిఙ్కో
యదన్నాదనగ్ం స తిత్తిరి [2]స్తస్యాఞ్జలినా బ్రహ్మహత్యా ముపాగృహ్ణా త్తాగ్ం సంవత్సర మబిభ
స్తం భూతాన్యభ్యక్రోశ న్బ్రహ్మహన్నితి [3]స పృథివీ ముపాసీద దస్యై బ్రహ్మహత్యాయై
తృతీయం ప్రతిగృహాణేతి సాఽబ్రవీ ద్వరం వృణై ఖాతా త్పరాభవిష్యన్తీ మన్యే తతో మా
పరాభూవమితి పురా తే (౨)సంవత్సరాదపి రోహాదిత్యబ్రవీ త్తస్మాత్పురా సంవత్సరా
త్పృథివ్యై ఖాతమపి రోహతి వారేవృతగ్ం హ్యస్యై తృతీయం బ్రహ్మహత్యాయై ప్రత్యగృహ్ణా
త్తత్స్వకృత మిరిణ మభవత్తస్మా దాహితాగ్నిః శ్రద్ధాదేవః స్వకృత ఇరిణే నావ స్యేద్బ్రహ్మ
హత్యాయై హ్యేష వర్ణః [4]స వనస్పతీ నుపాసీదదస్యై బ్రహ్మహత్యాయై తృతీయం ప్రతి
గృహ్ణీతేతి తేఽబ్రువన్వరం వృణామహై వృక్ణాత్ (౩)పరాభవిష్యన్తో మన్యామహే తతో మా
పరాభూమేత్యావ్రశ్చనా ద్వో భూయాగ్ంస ఉత్తిష్ఠానిత్యబ్రవీ త్తస్మాదావ్రశ్చనా ద్వృక్షాణాం

భూయాగ్ంస ఉత్తిష్ఠన్తి వారేవృతగ్ం హ్యేషాం తృతీయం బ్రహ్మహత్యాయై ప్రత్యగృహ్ణన్త్స నిర్యాసో ఽభవ త్తస్మా న్నిర్యాసస్య నాఽఽశ్యం బ్రహ్మహత్యాయై హ్యేష వర్ణో ఽథో ఖలు య ఏవ లోహితో యో వాఽఽవ్రశ్చనా న్నిర్యేషతి తస్య నాఽఽశ్యమ్ (४)కామమన్యస్య ^5స స్త్రీషగ్ంసాద ముపాసీదద‌స్యై బ్రహ్మహత్యాయై తృతీయం ప్రతిగృహ్ణీతేతి తా అబ్రువ న్వరం వృణామహా ఋత్వియా త్ప్రజాం విన్దామహై కామమా విజనితోః సంభవామేతి తస్మా దృత్వియా త్స్త్రియః ప్రజాం విన్దన్తే కామమా విజనితోః సంభవన్తి వారేవృతగ్ం హ్యాసాం తృతీయం బ్రహ్మహత్యాయై ప్రత్యగృహ్ణ న్త్సా మలవద్వాసా అభవ త్తస్మా న్మలవద్వాససా న సంవదేత (౫)న సహాఽఽసీత నాస్యా అన్నమద్యా ద్బ్రహ్మహత్యాయై హ్యేషా వర్ణం ప్రతిముచ్యాఽఽస్తే ఽథో ఖల్వాహు రభ్యఞ్జనం వావ స్త్రియా అన్నమభ్యఞ్జనమేవ న ప్రతి గృహ్యం కామమన్యదితి ^6యాం మలవద్వాససగ్ం సంభవన్తి య స్తతో జాయతే సో ఽభిశస్తో యామరణ్యే తస్యై స్తేనో యాం పరాచీం తస్యై హ్రీతముఖ్యపగల్భో యా స్నాతి తస్యా అప్సు మారుకో యా (౬)అభ్యఙ్క్తే తస్యై దుశ్చర్మా యా ప్రలిఖతే తస్యై ఖలతి రపమారీ యాఽఽఙ్క్తే తస్యై కాణో యా దతో ధావతే తస్యై శ్యావదన్యా నఖాని నికృన్తతే తస్యై కునఖీ యా కృణత్తి తస్యై క్లీబో యా రజ్జుగ్ం సృజతి తస్యా ఉద్బంధుకో యా పర్ణేన పిబతి తస్యా ఉన్మాదుకో యా ఖర్వేణ పిబతి తస్యై ఖర్వ స్తిస్రో రాత్రీ ర్వ్రతం చరే దఞ్జలినా వా పిబే దఖర్వేణ వా పాత్రేణ ప్రజాయై గోపీథాయ ॥ 2 ॥

(యత్సోమపానం తే వృక్ణాత్తస్య నాఽశ్యం వదేత మారుకో యా ఖర్వేణ వా త్రీణి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమప్రపాఠకే ప్రథమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయ తృతీయ చతుర్థ ప్రపాఠకములందు కామ్యేష్టులు ప్రతిపాదింపఁబడినవి. ఇందలి ద్వితీయానువాకమునందు పౌర్ణమాసీగతాగ్నీషోమీయ పురోడాశము విధింపఁబడును. దాని కుపోద్ఘాతముగ ఈ ప్రథమానువాకమునందు ఒక అఖ్యాయిక చెప్పఁబడుచున్నది.

1. అర్థము: త్వాష్ట్రః=త్వష్ట కుమారుఁడైన, విశ్వరూపః=విశ్వరూపుఁడను నతఁడు, దేవానామ్=దేవతలకు, పురోహితః=పురోహితుఁడుగా, ఆసీత్ వా=ఉండెనఁట! (సః=అతఁడు,) అసురాణామ్=అసురులకు, స్వస్రీయః=మేనల్లుఁడు. (చెల్లెలి కుమారుఁడు,) తస్య=ఆ విశ్వరూపునకు, సోమపానమ్=సోమరసమును త్రాగునది, సురాపానమ్=మద్యమును పానము చేయునది, అన్నాదనమ్=అన్నమును భక్షించునదియునగు, త్రీణి శీర్షాణి=మూఁడు శిరస్సులు, ఆసన్=ఉండెను. సః=ఆ విశ్వరూపుఁడు, ప్రత్యక్షమ్=ప్రత్యక్షముగా, దేవేభ్యః=దేవతలకొఱకు, భాగమ్=హవిర్భాగమును, (ప్రయచ్ఛత=ఒసగుఁడు, ఇతి=అని,) అవదత్=చెప్పెను. పరోక్షమ్=పరోక్షముగా, అసురేభ్యః=అసురులకొఱకు, భాగమ్=భాగమును, (ప్రయచ్ఛతేతి=ఒసగుఁడని,) అవదత్=చెప్పెను. (లోకే=లోకమునందు,) సర్వస్మై=(ప్రతియొక) సర్వపురుషునికొఱకు, ప్రత్యక్షమ్=అందఱి యెదుట, భాగమ్=(నీకు ఈ భాగము అని,) వదన్తి చెప్పుదురు. యస్మై ఏవ=ఎవనికొఱకైతే, పరోక్షమ్=పరోక్షముగా (రహస్యముగా), వదన్తి=(నీ కీభాగమని అందఱు) చెప్పుదురో, తస్య=అతనికి, భాగః=భాగము, ఉదితః భవతి=ఉత్పన్నమగుచున్నది (చెందుచున్నది). తస్మాత్=విశ్వరూపుఁ డట్లు చెప్పుటవలన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఈదృక్ (కృత్వా) వై=ఇటువంటి స్వామిద్రోహము చేసియే, రాష్ట్రమ్=రాష్ట్రమును, వి పర్యావర్తయతి ఇతి=ఇతరులకు మార్పుచేయునని, (మత్వా=తలఁచి,) వజ్రమ్ ఆదాయ=వజ్రాయుధమును తీసికొని, తస్య=ఆ విశ్వరూపునియొక్క, శీర్షాణి=శిరస్సులను, అచ్ఛినత్=ఛేదించెను. యత్ సోమపానమ్=సోమరసమును త్రాగునట్టి యే శిరస్సు కలదో, సః కపిఞ్జలః=అది కపిఞ్జల పక్షిగా (కముఁజు పిట్ట), అభవత్=ఆయెను. సురాపానం యత్=మద్యపానము చేయు శిరస్సు ఏది కలదో, సః కలవిఙ్కః=అది పిచ్చుక, అభవత్=అయినది. అన్నాదనం యత్=అన్నము తినునట్టి యే శిరస్సు కలదో, సః తిత్తిరిః=అది తీతువు పక్షి, అభవత్=అయినది.

తాత్పర్యము: పూర్వము విశ్వరూపుఁడను పేరు గల త్వష్ట కుమారుఁడు దేవతలకు పురోహితుఁడుగా నుండెను. అతఁడు అసురులకు భాగినేయుఁడు (మేనల్లుఁడు). అతనికి మూఁడు శిరస్సు లున్నవి. అందు సాత్వికమైన శిరస్సు సోమపానము చేయునది. రెండవదియగు రాజస శిరస్సు అన్నమును భుజించునట్టిది. మూఁడవది యైన తామస శిరస్సు సురాపానము చేయునట్టిది. అతఁడు యజ్ఞమండపములకు పోయి శ్రోతల కందఱకు వినఁబడునట్లుగా దేవతలకు హవిర్భాగము యుక్తమైనదని చెప్పుచు రహస్యముగ మాత్రము హవిర్భాగము అసురులకు యుక్తమైనదనియు, కావున అసురులకే హవిర్భాగము నొసగుఁడనియు ఋత్విజులకు చెప్పుచుండెడివాఁడు. లోకమునంధు నీ కీ భాగము అని అందఱికి తెలియునట్లుగా చెప్పి రహస్యముగ మాత్రము తద్భిన్నముగ చెప్పినపుడు ప్రత్యక్షముగ చెప్పినది హృదయపూర్వకముగ చెప్పినది కాదని దానియందు విశ్వాసము కలుగదు. రహస్యముగ చెప్పినది హృదయ పూర్వకముగ చెప్పినదని దానియందు విశ్వాసము గలుగుచుండును. ఇచట ఋత్విజులకు రహస్యముగ చెప్పిన విషయమునందే విశ్వాస మేర్పడినది. విశ్వరూపుఁడు ఈ విధముగ స్వామిద్రోహము చేసి తమ స్వర్గరాజ్యమును అసురులకు లభించునట్లు విపర్యయము

చేయునేమో యని ఇంద్రుఁడు భయపడి ఆ విశ్వరూపుని శిరస్సులను వజ్రాయుధముచే ఖండించెను. అందు సోమపానము చేయు శిరస్సు కపిఞ్జల (కముఁజుపిట్ట) పక్షి యైనది. సురాపానము చేయు శిరస్సు కలవిఙ్క పక్షి (పిచ్చుక) అయినది. అన్నభక్షణము చేయు శిరస్సు తీతువు పక్షి అయినది.

2. అర్థము: (ఇన్ద్రః=ఇంద్రుఁడు,) తస్య=ఆ విశ్వరూపునియొక్క, (వధేన నిష్పన్నామ్=వధచే నేర్పడిన,) బ్రహ్మహత్యామ్=బ్రహ్మహత్య యనెడి పాపమును, అఞ్జలినా=దోసిలిచేత, ఉపాగృహ్ణాత్=స్వీకరించెను. తామ్=ఆ బ్రహ్మహత్యను, సంవత్సరమ్=సంవత్సరకాలము, అబిభః=భరించెను. తమ్=ఆ బ్రహ్మహత్యావంతుఁడైన యింద్రుని గూర్చి, భూతాని=(సర్వ)ప్రాణులు, బ్రహ్మహన్! ఇతి=బ్రహ్మహన్తా! అని, అభ్యక్రోశన్=అంతటను ఆక్రోశించెను.

తాత్పర్యము: ఇంద్రుఁడు ఆ విశ్వరూపుని చంపుటచే కలిగిన బ్రహ్మహత్యా పాపమును పాపులను శిక్షించుటకు ఈశ్వర నియమితులైన యమ చిత్రగుప్తాదుల యెదుట అంజలి ఘటించి భయరహితుఁడై ఈ బ్రహ్మహత్యను బుద్ధిపూర్వకముగ తానే చేసెనని అంగీకరించెను. ప్రాయశ్చిత్తము చేసికొనకుండ సంవత్సర కాలము నిరంతరము బ్రహ్మహత్యను అంగీకరించియే యుండెను. (ఆత్మతత్త్వ జ్ఞానముచేత పాపము తొలఁగిపోయి భీతిలేకుండుట అతనికి యుక్తము. దురితము లేకున్నను సర్వప్రాణులు "ఓ బ్రహ్మహన్తా" అని అతనిని సంబోధించి అంతటను ఆక్రోశించెను. (ఇచట ఇంద్రునికిఁ గల ప్రత్యవాయము, జనాపవాదము ప్రవర్ణింపఁబడినవి.)

3. అర్థము: సః=ఆ యింద్రుఁడు, బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క (షష్ఠ్యర్థే చతుర్థీ), తృతీయమ్=మూఁడవ భాగమును, ప్రతిగృహాణ=ప్రతిగ్రహించుము, ఇతి=అని. పృథివీమ్ ఉపాసీదత్=పృథివిని సమీపించి ప్రార్థించెను. సా=ఆ పృథివి, వరమ్=వరమును, వృణై=వరించుదును (కోరుదును), ఇతి=అని, అబ్రవీత్=పలికెను. (అహమ్=నేను,) ఖాతాత్=ఖననరూపమైన ఉపద్రవమువలన, పరాభూవమ్ ఇతి=పీడిత నైతినని, మన్యే=మనస్సుచే చింతించుచున్నాను. తతః=అందువలన, తే=ఆ ఖాతప్రదేశములు; పురా సంవత్సరాత్=సంవత్సరమునకు పూర్వమైన నైనను, అపిరోహాత్=పూరింపఁబడుగాక. మా పరాభూవ మితి=పీడింపఁ బడకుందును గాక, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. తస్మాత్=అందువలన, పురా సంవత్సరాత్=సంవత్సరము కంటె ప్రాచీనమైన దైనను, పృథివ్యై ఖాతమ్=భూమియొక్క ఖనన ప్రదేశము, అపిరోహతి=పూరిత మగుచున్నది. అస్యై=ఈ పృథివియొక్క, (ఇదమ్=ఈ ఖాత పూరణము) వారేవృతం హి=వరమువలన లబ్ధమైనది కదా! (ఏవమ్=ఈ విధముగ, సా=ఆ పృథివి,) బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, తృతీయమ్=తృతీయ భాగమును, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెను. తత్=భూమిచే గ్రహింపఁబడిన ఆ బ్రహ్మహత్యా తృతీయ భాగము, స్వకృతమ్ ఇరిణమ్=స్వతస్సిద్ధమైన ఊషరక్షేత్రము, అభవత్=అయినది. తస్మాత్=అందువలన, శ్రద్ధాదేవః=శ్రద్ధయే దేవతగాఁ గల, ఆహితాగ్నిః=అగ్నిహోత్రమును ఉంచుకొని యుండునట్టి సోమయాజి, స్వకృతే=స్వతస్సిద్ధమైన, ఇరిణే=ఊషర క్షేత్రమునందు, (ఉప్పుచవిటినేల), నావస్యేత్=నిలిచియుండఁ గూడదు. ఏషః=ఇది, బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, వర్ణః హి=వర్ణము కదా!

తాత్పర్యము: ఆ ఇంద్రుఁడు భూమియొద్దకు పోయి బ్రహ్మహత్యయొక్క మూఁడవ భాగమును స్వీకరించుమని ప్రార్థించెను. ఓ యింద్రా! జనులు నన్ను స్వేచ్ఛగా అచటచట త్రవ్వుచున్నారు. ఆ ఉపద్రవమువలన పీడితనగుదునని తలఁచుచున్నాను. త్రవ్విన ప్రదేశము సంవత్సరముకంటె ప్రాచీనమైనను సంపూరణము లేకయే, పాంసు ప్రక్షేపమువలనఁగాని, తృణాద్యుత్పత్తివలనఁ గాని పూరిత మగుఁగాక అని నేను వరము కోరుకొనుచున్నాను అని ఆ పృథివి పలికెను. ఈ ఖాత పూరణము వరమువలన లబ్ధమైనది. అందువలన భూమియొక్క ఖనన ప్రదేశము సంవత్సరమునకు పూర్వము పుట్టినదైనను మరల పూరిత మగుచున్నది. అప్పుడు ఆ పృథివి బ్రహ్మహత్యాపాపముయొక్క మూఁడవభాగమును స్వీకరించెను. భూమి స్వీకరించిన బ్రహ్మహత్యా తృతీయ భాగము భూమియందు స్వతస్సిద్ధమైన ఉప్పుచవిటి నేల యయ్యెను. కావున నిత్యాగ్నిహోత్రుఁడును శ్రద్ధయే దేవతగాఁగలవాఁడునగు సోమయాజి ఆ ఊషర భూమియం దుండఁగూడదు. లేక

దానిని దేవయజనముగా స్వీకరింపరాదు. ఇది బ్రహ్మహత్యయొక్క వర్ణము కదా! (జనాపవాద పరిహారమునకై ఇంద్రుఁడు తన బ్రహ్మహత్యా దోషముయొక్క ఒకభాగమును పోఁగొట్టుకొనిన విధము ఇచటఁ జెప్పఁబడినది.)

4. **అర్థము:** సః=ఆ యింద్రుఁడు, వనస్పతీన్=వృక్షములను, ఉపాసీదత్=సమీపించి ప్రార్థించెను. అస్యై=ఈ, బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, తృతీయమ్=మూఁడవ భాగమును, ప్రతిగృహ్ణీత ఇతి=స్వీకరించుఁడని, (ప్రార్థించెను.) తే=ఆ వృక్షములు, వరమ్ వృణామహై ఇతి=వరమును గోరుదుమని, అబ్రువన్=పలికినవి. వృక్ణాత్=ఛిన్న ప్రదేశమువలన, పరాభవిష్యన్తః=బాధను పొందుదుమని, మన్యామహే=తలఁచుచున్నాము. తతః=ఆ ఛిన్న ప్రదేశమువలన, మా పరాభూమ=బాధనొందకుండుదుము గాక; ఇతి=అని, అబ్రువన్=పలికినవి. ఆవ్రశ్చనాత్=ఛిన్నప్రదేశమునుండి, వః=మీకు, భూయాంసః ఉత్తిష్ఠాని=అనేకములైన మొలకలెత్తును గాక; ఇతి=అని, (సః=ఆ యింద్రుఁడు,) అబ్రవీత్=పలికెను. తస్మాత్=అందువలన, వృక్షాణామ్=వృక్షములయొక్క, ఆవ్రశ్చనాత్=ఛిన్నప్రదేశమునుండి, భూయాంసః ఉత్తిష్ఠన్తి=బహ్వంకురములు ఉద్భవించుచున్నవి. ఏతత్=ఇది, ఏషామ్=ఈ వృక్షములకు, వారేవృతమ్=వరమువలన లబ్ధమైనది. (తదా=అప్పుడు, తే=ఆ వృక్షములు,) బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, తృతీయమ్=మూఁడవ భాగమును, ప్రత్యగృహ్ణన్=స్వీకరించినవి. సః=ఆ బ్రహ్మహత్యా తృతీయభాగము; నిర్యాసః=ఘనీభూత రసముగా, అభవత్=అయినది. తస్మాత్=అందువలన, నిర్యాసస్య=వృక్షమునుండి స్రవించి ఘనీభవించిన రసముయొక్క, (స్వరూపమ్=స్వరూపము,) నాఽఽశ్యమ్=భుజింపరానిది. ఏషః=ఇది, బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, వర్ణః హి=వర్ణము కదా! అథో ఖలు=మఱి అయితే, యో వా=ఏది యైతే, లోహితః=లోహిత వర్ణము కలదియో, యో వా=ఏది యైతే, ఆవ్రశ్చనాత్=ఛిన్న ప్రదేశము నుండి, నిర్యేషతి=స్రవించుచున్నదో, తస్య=ఆ లోహిత నిర్యాసముయొక్క, స్వరూపమ్=స్వరూపము, నాఽఽశ్యమ్=భుజింపరానిది. అన్యస్య=ఇతర విధమైన నిర్యాసముయొక్క, (స్వరూపమ్=స్వరూపము,) కామమ్=ఇచ్ఛాధీన మైనది.

**తాత్పర్యము:** ఆ యింద్రుఁడు వృక్షములయొద్దకు పోయి బ్రహ్మహత్యయొక్క మూఁడవ భాగమును స్వీకరించుఁడని ఆ వృక్షములను ప్రార్థించెను. ఆ వృక్షములు ఈ విధముగ వరమును కోరుకొనినవి.–"మేము మా ఛిన్న ప్రదేశమువలన బాధనొందుదుమని తలఁచుచున్నాము. మేము ఆ ఛిన్న ప్రదేశమువలన బాధ నొందకుండుదుము గాక" అని. అప్పుడా యింద్రుఁడు మీ ఛిన్న ప్రదేశమునుండి (నఱకఁబడిన చోటునుండి) అనేకములు మొలక లెత్తుఁగాక అని వరము నిచ్చెను. వృక్షముల కిది వరము వలన లబ్ధమైనది. పిమ్మట వృక్షములు బ్రహ్మహత్యా తృతీయ భాగమును స్వీకరించినవి. ఆ బ్రహ్మహత్యా తృతీయభాగము వృక్షముల ఛిన్న ప్రదేశమునుండి స్రవించి ఘనీభవించిన రసముగా నైనది. అది బ్రహ్మహత్యారూపము కావున భుజింపఁదగినది కాదు. ఈ విషయమున పక్షాంతరము కలదు.– ఛిన్న ప్రదేశమునుండి స్రవించిన లోహిత ఘనీభూత రసము భుజింపరానిది. అన్యవిధమైన నిర్యాసము భోక్తయొక్క ఇచ్ఛాధీన మైనది.

5. **అర్థము:** సః=ఆ యింద్రుఁడు, స్త్రీషంసాదమ్=స్త్రీల సభను, ఉపాసీదత్=సమీపించి ప్రార్థించెను. బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ) తృతీయమ్=తృతీయ భాగమును, ప్రతిగృహ్ణీత ఇతి=స్వీకరింపుఁడని, (స్త్రీలను ప్రార్థించెను.) తాః=ఆ స్త్రీలు, వరమ్=వరమును, వృణామహై=కోరుకొందుము, ఇతి=అని, అబ్రువన్=పలికిరి. ఋత్వియాత్=ఋతు సంబంధమైన వీర్యమువలన (ప్రథమ సంభోగమువలననే), ప్రజామ్=సంతానమును, విన్దామహై=పొందుదుము గాక. కామమ్=కోరిక ననుసరించి, ఆ విజనితోః=ప్రసవ పర్యంతము, సంభవామ ఇతి=పురుషునితో కలిసికొందుమని, (వరమును కోరిరి.) తస్మాత్=అందువలన, స్త్రియః=స్త్రీలు, ఋత్వియాత్=ఋతు సంబంధమైన వీర్యమువలన (ప్రథమ సంభోగమువలన) ప్రజామ్=సంతానమును, విన్దన్తే=పొందుచున్నారు. కామమ్=కోరిక ననుసరించి, ఆ విజనితోః=ప్రసవ పర్యంతము, సంభవన్తి=పురుషునితో కలియుచున్నారు. ఆసామ్=ఈ స్త్రీలకు, (ఏతత్=ఇది,) వారేవృతమ్=వరమువలన లబ్ధమైనది. (తదా=అప్పుడు, తాః=ఆ స్త్రీలు,) బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, తృతీయమ్=తృతీయ

భాగమును, ప్రత్యగృహ్ణన్=స్వీకరించిరి. సా=ఆ బ్రహ్మహత్య, మలవద్వాసాః=రజస్వలగా, అభవత్=అయినది. తస్మాత్=అందువలన, మలవద్వాససా=రజస్వలయైన స్త్రీతో, న సంవదేత=మాట్లాడరాదు. సహ నాఽఽసీత=ఈ మెతోఁ గూడఁ గూర్చుండరాదు. అస్యాః=ఈ మెయొక్క, అన్నమ్=అన్నమును, న అద్యాత్=భుజింపరాదు. ఏషా=ఈ స్త్రీ, బ్రహ్మహత్యాయై=బ్రహ్మహత్యయొక్క, వర్ణమ్=రూపమును, ప్రతిముచ్య=విడిచి, ఆస్తే హి=ఉంటున్నది కదా! (కేచిత్=కొందఱు,) అథో ఖలు=పక్షాంతరమును, ఆహుః=చెప్పుచున్నారు. స్త్రియై=స్త్రీకి, (షష్ఠ్యర్థే చతుర్థీ) అభ్యఞ్జనమేవ=అభ్యఞ్జనమే, అన్నమ్=అన్నస్థానీయము. (అతః=అందువలన,) అభ్యఞ్జనమేవ= అభ్యఞ్జనమే, న ప్రతిగృహ్యమ్=స్వీకరింపరానిది. అన్యత్=ఇతరమైనది, కామమ్=ఇచ్ఛాధీనము, ఇతి=అని, (కొందఱు చెప్పుచున్నారు).

తాత్పర్యము: ఆ యింద్రుఁడు స్త్రీలు సమావిష్టలై యున్న సభయొద్దకు పోయి బ్రహ్మహత్యా పాపముయొక్క తృతీయ భాగమును స్వీకరింపుఁడని ఆ స్త్రీలను ప్రార్థించెను. వారు వరమును కోరుకొందుమని పలికిరి. "మేము ఋతు సంబంధమైన వీర్యమువలన (ప్రథమ సంభోగమువలననే,) సంతానమును పొందుదుము. ప్రసవ పర్యంతము కోరిక ననుసరించి పురుషునితో కలియుదుము. అట్లు కలియుటవలన గర్భోపద్రవము గాని, నిషిద్ధదిన కృత ప్రత్యవాయము కాని మాకు కలుగరాదు అని వరమును కోరుకొనిరి. అందువలన స్త్రీలు ఋతుసంబంధమైన వీర్యమువలన సంతానమును పొందుచున్నారు. కోరిక ననుసరించి ప్రసవ పర్యన్తము పురుషునితో కలియుచున్నారు. ఇది వీరికి వరము వలన లబ్ధమైనది. పిమ్మట వారు బ్రహ్మహత్యయొక్క తృతీయ భాగమును స్వీకరించిరి. ఆ బ్రహ్మహత్య రజస్వలా స్త్రీ యైనది. ఈమె బ్రహ్మహత్యయొక్క స్వరూపమును కంచుకమువలె విడిచి యుంటున్నది. కనుక రజస్వలయైన స్త్రీతో సంభాషణము సహాసనము చేయ రాదు. ఈమెయొక్క అన్నము తినరాదు. కొంద ఱీవిషయమున పక్షాంతరము చెప్పిరి. స్త్రీలకు అభ్యంజనము శృంగారోపయోగి యగుటచే అది వారికి అన్నస్థానీయమైనది కావున తదీయ తైలాదికమును గ్రహించరాదు. ఇతరమైన దానిని కోరిక ననుసరించి స్వీకరించవచ్చును.

6. అర్థము: యామ్=ఏ, మలవద్వాససమ్=రజస్వలయైన స్త్రీని, సంభవన్తి=కలియుదురో, తతః=ఆ స్త్రీనుండి, యః=ఎవఁడు, జాయతే=పుట్టుచున్నాఁడో, సః=అతఁడు, అభిశస్తః=మిథ్యాపవాద యుక్తుఁడు, స్యాత్=అగును. యామ్=ఏ రజస్వలను, అరణ్యే=అరణ్యమునందు, సంభవన్తి=కలియుచున్నారో, తస్యై=ఆమెకు (షష్ఠ్యర్థే చతుర్థీ) స్తేనః=చోరుఁడు, జాయతే=పుట్టును. యాం పరాచీమ్=(సిగ్గుచేఁ గాని మాట్లాడుటకు భయపడుటచేఁ గాని) పరాఙ్ముఖియైన రజస్వలను, సంభవన్తి=కలియుచున్నారో, తస్యై=ఆమెకు, హ్రీతముఖీ=లజ్జాముఖుఁడును, అపగల్భః=దిట్టతనము లేనివాఁడునగు పుత్రుఁడు, జాయతే=పుట్టును. యా=ఏ రజస్వల, అప్సు=ఉదకములందు, స్నాతి=స్నానము చేయునో, తస్యై=ఆమెకు, మారుకః=మరణ శీలుఁడు, జాయతే=పుట్టును. యా=ఏ రజస్వల, అభ్యఙ్క్తే= తైలాభ్యంజనము చేయునో, తస్యై=ఆమెకు, దుశ్చర్మా=కుష్ఠరోగి, జాయతే. యా=ఏ రజస్వలయగు స్త్రీ, ప్రలిఖతే=చిత్తరువు, లేక గోడయందు చిత్రాదికమును గీయునో, తస్యై=ఆమెకు, ఖలతిః=కేశ శూన్యుఁడును, అపమారీ=అపమరణ యుక్తుఁడునగు కుమారుఁడు, జాయతే=పుట్టును. యా=ఏ రజస్వల, అఙ్క్తే=కంటికి కాటుక పెట్టుకొనునో, తస్యై=ఆమెకు, కాణః=అంధుఁడు, జాయతే. యా=ఏ రజస్వల, దతః=దన్తములను, ధావతే=తోముకొనునో, తస్యై=ఆమెకు, శ్యావదన్=మలిన దంతుఁడు, జాయతే=పుట్టును. యా=ఏ రజస్వల, నఖాని నికృన్తతే=గోళ్లను ఛేదించుకొనునో, తస్యై=ఆమెకు, కునఖీ=పిప్పిగోళ్లు కలవాఁడు, జాయతే. యా=ఏ రజస్వల, కృణత్తి=తృణాదికమును ఛేదించునో, తస్యై=ఆమెకు, క్లీబః=నపుంసకుఁడు, జాయతే యా=ఏ రజస్వల, రజ్జుం సృజతి=త్రాటిని సృజించునో, తస్యై=ఆమెకు, ఉద్బంధుకః=త్రాడు కట్టుకొని మరణించు స్వభావము కలవాఁడు, జాయతే. యా=ఏ రజస్వల, పర్ణేన=ఆకుతో, పిబతి=నీటిని త్రాగునో, తస్యై=ఆమెకు, ఉన్మాదుకః=పిచ్చివాఁడు, జాయతే. యా=ఏ రజస్వల, ఖర్వేణ=అగ్నిపక్వమైన మూఁకుడుతో, పిబతి=నీటిని త్రాగునో, తస్యై=ఆమెకు, ఖర్వః=పొట్టి

వాఁడు, జాయతే. (సా=ఆ రజస్వల,) ప్రజాయై=సంతానముయొక్క, గోపీథాయ=రక్షణముకొఱకు, తిస్రః రాత్రీః=మూఁడు రాత్రులు, వ్రతమ్=వ్రతమును, (నియమమును) చరేత్=ఆచరించవలెను. అఞ్జలినా వా=దోసిలిచేత గాని, వా=లేదా, అఖర్వేణ పాత్రేణ=అగ్నిపక్వము కాని పాత్రముతోఁ గాని, పిబేత్=నీరు త్రాగవలెను.

**తాత్పర్యము:** రజస్వల ఆచరించవలసిన నియమములు, నియమోల్లంఘనము చేసినచో కలుగు దుష్ఫలితములు ఇచట వివరింపఁబడినవి. తాత్పర్యము స్పష్టము.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: త్వష్టా హతపుత్రో వీన్ద్రగ్ం సోమ మాఽహర త్తస్మి న్నిన్ద్ర ఉపహవ మైచ్ఛత తం నోపాహ్వ
యత పుత్రం మే ఽవధీరితి స యజ్ఞవేశసం కృత్వా ప్రాసహా సోమ మపిబ త్తస్య యదత్య
శిష్యత తత్త్వష్టా ఽఽహవనీయ ముప ప్రావ ర్తయ త్స్వాహేన్ద్రశత్రు ర్వర్ధస్వేతి యదవ ర్తయ
త్తద్వృత్రస్య వృత్రత్వం యదబ్రవీ త్స్వాహేన్ద్రశత్రు ర్వర్ధస్వేతి తస్మాదస్య (౧)ఇన్ద్రః
శత్రు రభవ త్స సంభవ న్నగ్నీషోమా వభి సమభవత్స ఇషుమాత్ర మిషుమాత్రం విష్వఙ్ఙవర్ధత
స ఇమాఀల్లోకా నవృణో ద్యదిమాఀల్లోకా నవృణో త్తద్వృత్రస్య వృత్రత్వం తస్మాదిన్ద్రోఽబిభే[2]త్స
ప్రజాపతి ముపాధావ చ్ఛత్రుర్మేఽజనీతి తస్మై వజ్రగ్ం సిక్త్వా ప్రాయచ్ఛ దేతేన జహీతి
తేనాభ్యాయత [3]తావబ్రూతా మగ్నీషోమౌ మా (౨)ప్ర హారావ మన్తః స్వ ఇతి మమ వై
యువగ్ం స్థ ఇత్యబ్రవీ న్మామభ్యేత మితి తౌ భాగధేయ మైచ్ఛేతాం తాభ్యా మేత
మగ్నీషోమీయ మేకాదశకపాలం పూర్ణమాసే ప్రాయచ్ఛ [4]త్తావబ్రూతామభి సందష్టౌ వై స్వో
న శక్నువ ఐతుమితి స ఇన్ద్ర ఆత్మనః శీతరూరావజనయ త్తచ్ఛీతరూరయో ర్జన్మ య ఏవగ్ం
శీతరూరయో ర్జన్మ వేద (౩)నైనగ్ం శీతరూరౌ హత స్తాభ్యా మేన మభ్యనయ త్తస్మా
జ్జఞ్జభ్యమానా దగ్నీషోమౌ నిరక్రామతాం [5]ప్రాణాపానౌ వా ఏనం తదజహితాం ప్రాణో వై
దక్షోఽపానః క్రతు స్తస్మా జ్జఞ్జభ్యమానో బ్రూయాన్మయి దక్షక్రతూ ఇతి ప్రాణాపానావేవా
ఽఽత్మ న్ధత్తే సర్వ మాయురేతి [6]స దేవతా వృత్రాన్నిర్హూయ వార్త్రఘ్నగ్ం హవిః పూర్ణమాసే

నిరవప ద్ఘ్నన్తి వా ఏనం పూర్ణమాస ఆ (౪)అమావాస్యాయాం ప్యాయయన్తి తస్మా ద్వార్త్రఘ్నీ పూర్ణమాసే ఽనూచ్యేతే వృధన్వతీ అమావాస్యాయాం [7]తత్సగ్ంస్థాప్య వార్త్రఘ్నగ్ం హవి ర్వజ్ర మాదాయ పున రభ్యాయత తే అబ్రూతాం ద్యావాపృథివీ మా ప్ర హారావయోర్వై శ్రిత ఇతి తే అబ్రూతాం వరం వృణావహై నక్షత్రవిహితాఽహ మసానీ త్యసావబ్రవీ చ్చిత్ర విహితాఽహ మితీయం తస్మా న్నక్షత్ర విహితాఽసౌ చిత్రవిహితేయం య ఏవం ద్యావా పృథివ్యోః (౫)వరం వేదైనం వరో గచ్ఛతి స ఆభ్యామేవ ప్రసూత ఇన్ద్రో వృత్ర మహ[8]న్తే దేవా వృత్రగ్ం హత్వా ఽగ్నీషోమా వబ్రువ న్హవ్యం నో వహతమితి తావ బ్రూతా మపతేజసౌ వై త్యౌ వృత్రే వై త్యయో స్తేజ ఇతి తే ఽబ్రువన్క ఇద మచ్ఛైతీతి గౌరిత్యబ్రువ న్గౌర్వావ సర్వస్య మిత్రమితి సాఽబ్రవీత్ (౬)వరం వృణై మయ్యేవ సతోభయేన భునజాధ్వా ఇతి తద్గౌరాఽహర త్తస్మా ద్గవి సతోభయేన భుఞ్జత ఏతద్వా అగ్నే స్తేజో యద్ఘృత మేతత్సోమస్య యత్పయో య ఏవ మగ్నీషోమయో స్తేజో వేద తేజస్వ్యేవ భవతి [9]బ్రహ్మవాదినో వదన్తి కిందైవత్యం పౌర్ణమాసమితి ప్రాజాపత్యమితి బ్రూయా త్తేనేన్ద్రం జ్యేష్ఠం పుత్రం నిరవాసాయయదితి తస్మా జ్జ్యేష్ఠం పుత్రం ధనేన నిరవసాయయన్తి ॥౨॥

(అస్య మా వేదాఽఽద్యావాపృథివ్యో రబ్రవీదితి తస్మా చ్చత్వారి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే ద్వితీయోఽనువాకః॥

## వేదార్థ దీపిక

**అవతారిక:** ప్రథమానువాకమునందు అగ్నీషోమీయ హవిర్విధికి ఉపోద్ఘాతముగా విశ్వరూప వధ వివరింపఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు అగ్నీషోమీయ పురోడాశము విధింపఁబడుచున్నది.

1. అర్థము: యత్ = ఏ కారణము వలన, (అస్య ఉత్పత్త్యర్థమ్ = ఇతని ఉత్పత్తి కొఱకు, ఆహుతిమ్=ఆహుతిని) అవర్తయత్ = ప్రవర్తింపఁజేసెనో, తత్ = ఆ కారణము వలన, వృత్రస్య=వృత్రునకు; వృత్రత్వమ్ = 'వృత్రుఁ' డను పేరు, (నిష్పన్నమ్ = ఏర్పడినది). శేషము చతుర్థప్రపాఠక ద్వాదశానువాకమునందు వ్యాఖ్యాతము.

3. అర్థము: సః=ఆ యింద్రుఁడు "మే=నాకు, శత్రుః=శత్రువు, అజని=పుట్టెను" ఇతి=అని, ప్రజాపతిమ్ ఉపాధావత్= ప్రజాపతియొద్దకు చేరి ప్రార్థించెను. (సః=ఆ ప్రజాపతి, వజ్రమ్=వజ్రమును, సిక్త్వా=మంత్రజలముచే తడిపి, ఏతేన=ఈ వజ్రముచేత, జహి ఇతి=(శత్రువును) చంపుమని, తస్మై,=ఆ యింద్రుని కొఱకు, ప్రాయచ్ఛత్= ఇచ్చెను. తేన = ఆ వజ్రముతో (సః=ఆ యింద్రుఁడు, ఏనం హన్తుమ్=ఈ శత్రువును చంపుటకు) అభి+ ఆయత=ఉద్దేశించి వచ్చెను.

తాత్పర్యము: ఇంద్రుఁడు ప్రజాపతియొద్దకు పోయి తనకు శత్రువు కలిగెనని చెప్పి ప్రార్థించెను. ఆ ప్రజాపతి వజ్రమును మంత్రజలముతో ప్రోక్షించి ఈ వజ్రముతో శత్రువును సంహరింపుమని చెప్పి ఆ వజ్రము నతని కిచ్చెను. ఆ యింద్రుఁడు ఆ వజ్రమును తీసికొని శత్రువును సంహరింప నుద్దేశించి వచ్చెను. (ఇచట శత్రువధోపాయము చూపఁబడినది.)

3. అర్థము: (వృత్రమ్=వృత్రుని), మా ప్రహాః=చంపవద్దు, ఆవమ్=మేము ఉభయులము, అన్తః=ఈ వృత్రుని (ముఖమునందు) లోపల, స్వః=ఉంటున్నాము, ఇతి=అని, తౌ అగ్నిషోమౌ=ఆ అగ్నిసోములు, అబ్రూతామ్=పలికిరి. యువమ్=మీరు, మమ్మ స్థః వై ఇతి=నాకు సంబంధించిన వారై యున్నారు కనుక, మామ్ అభ్యేతామ్=నన్ను ఉద్దేశించి రండు, ఇతి=అని, (ఇన్ద్రః=ఇంద్రుఁడు) అబ్రవీత్=పలికెను. తౌ=ఆ అగ్నిసోములు, భాగధేయమ్=హవిర్భాగమును, ఐచ్ఛేతామ్=కోరిరి. (సః=ఆ యింద్రుఁడు), పూర్ణమాసే=పూర్ణమాస యాగమునందు, అగ్నిషోమీయమ్=అగ్నిసోములు దేవతలుగాఁ గల, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును, తాభ్యామ్=ఆ అగ్నిసోముల కొఱకు, ప్రాయచ్ఛత్=ఇచ్చెను.

తాత్పర్యము: "ఓ ఇంద్రా! మేము వృత్రుని ముఖమునం దుంటున్నాము. కావున అతనిని సంహరించవద్దు" అని అగ్నిషోములు ఇంద్రునితో పలికిరి. "మీరు నాకు సంబంధించిన వారై యున్నారు. కావున నాయొద్దకు రండు" అని యింద్రుఁడు వారితో పలికెను. అప్పుడా అగ్నిషోములు హవిర్భాగమును కోరిరి. ఇంద్రుఁడు పూర్ణమాస యాగమునందు అగ్నిషోమ దేవతాకమును, ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశము నా యగ్నిషోముల కొసఁగెను. "అగ్నిషోమీయ మేకాదశ కపాలం నిర్వపేత్" అను విధి ఇచ్చట స్ఫురించుచున్నది. 'ఆవమ్,' 'యువమ్' అను ప్రయోగములు ఛాందసములు. 'అవామ్' 'యువామ్' అను ప్రయోగములు లౌకిక సంస్కృతమునం దుండును. అగ్నిషోమీయ హవి రుపోద్ఘాతమును, తదుపయోగమును జెప్పిన పిమ్మట ఇచట అగ్నిషోమీయ పురోడాశవిధి అర్థవాదముచే వ్యక్తము చేయఁబడినది.)

4. అర్థము: (ఆవామ్=మేము) అభి సందష్టౌ వై=వృత్ర ముఖమునందు అంతటను దంతపంక్తులచే బాగుగ కొఱకఁబడిన వారమే అయి, స్వః=ఉంటున్నాము. ఏతుమ్=(ముఖమునుండి వెలుపలకు) వచ్చుటకు, న శక్నువః=సమర్థులము కాము, ఇతి=అని, తౌ=ఆ యగ్నిషోములు, అబ్రూతామ్=పలికిరి. సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, ఆత్మనః=తన (దగ్గఱ) నుండి, శీతరూరౌ=శీతజ్వరమును సంతాపమును, అజనయత్=పుట్టించెను. తత్= అప్పుడు, శీతరూరయోః=శీతజ్వర సంతాపములయొక్క, జన్మ=పుట్టుక, సమభవత్=అయినది. యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, శీతరూరయోః=శీతజ్వర సంతాపములయొక్క, జన్మ=జన్మను, వేద=తెలిసికొనునో, ఏనమ్=ఇతనిని, శీతరూరౌ=శీతజ్వర తాపములు, న హతః=చంపుట లేదు. (తతః=అందువలన, సః=ఆ యింద్రుఁడు), తాభ్యామ్=ఆ శీతజ్వర తాపములతో, ఏనమ్=ఈ వృత్రుని, అభ్యనయత్=సంయోగింపఁ (కలియునట్లు) జేసెను. జఞ్జభ్యమానాత్= (శీతజ్వర తాపములచే) అత్యంతము నశింపజేయఁబడుచున్న, తస్మాత్=ఆ వృత్రుని నుండి, అగ్నిషోమౌ=అగ్నిసోములు, నిరక్రామతామ్=వెలుపలకు వచ్చిరి.

**తాత్పర్యము:** మేము వృత్రుని ముఖమునందు దంతముల వరుసలచే ఇరువైపులను కొఱకఁబడుచు ఉన్నాము. కావున మేము వెలుపలకు వచ్చుట కశక్తులము అని అగ్నీషోములు పలికిరి. అప్పుడు ఇంద్రుఁడు తన యొద్దనుండి శీతజ్వరమును, తదనంతరము కలిగెడి తాపమును పుట్టించెను. శీతజ్వర తాపముల పుట్టుక యీ విధముగ కలిగినది. ఈ విధముగ శీతజ్వర తాపముల పుట్టుకను తెలిసికొనిన వానిని ఆ శీతజ్వర తాపములు చంపవు. ఇంద్రుఁడు ఆ శీతజ్వర తాపములను వృత్రున కభిముఖముగ ప్రయోగింపఁజేసెను. ఆ శీతజ్వర తాపములచే నశింపఁజేయఁబడుచున్న వృత్రుని నుండి అగ్నిసోములు వెలుపలకు వచ్చిరి. (ఇది అగ్నీషోముల నిర్గమన ప్రకారము.)

5\. **అర్థము:** తత్=అప్పుడు, ప్రాణాపానావేవ=ప్రాణాపానములే, ఏనమ్=ఈ వృత్రుని, అజహితామ్=విడిచినవి. ప్రాణః వై=ప్రాణమైతే, దక్షః=దక్షశబ్ద వాచ్య మైనది. అపానః=అపానము, క్రతుః=క్రతుశబ్ద వాచ్యమైనది. తస్మాత్=అందువలన, జఙ్ఞభ్యమానః=ముఖ విదారణ రూప గాత్ర వినామము చేయుచున్న యజమానుఁడు, (క్రతుకాలే=క్రతు కాలమునందు,) మయి=నాయందు, దక్షక్రతూ=దక్షక్రతువులు, ఇతి=అనునట్టి మంత్రమును, బ్రూయాత్=పలుకవలెను. (తదా=అప్పుడు, యజమానః=యజమానుఁడు,) ఆత్మన్=తనయందు, ప్రాణాపానావేవ=ప్రాణాపానములనే, ధత్తే=ధరించును. సర్వమ్=సమస్తమైన, ఆయుః=ఆయువును, ఏతి=పొందును.

**తాత్పర్యము:** అగ్నీషోములు వృత్రముఖమునుండి వెలువడి వచ్చినపిమ్మట ఆ వృత్రుని ప్రాణాపాన వాయువులు విడిచినవి. ప్రాణమునకు 'దక్షము' అపానమునకు 'క్రతువు' అని పేర్లు. ప్రాణాపానముల కీ నామము లుండుటవలన క్రతు సమయమునందు ముఖవిదారణ రూప గాత్రవినామము చేయుచున్న యజమానుఁడు "మయి దక్షక్రతూ" (నాయందు దక్షక్రతువులు) అను మంత్రము నుచ్చరించవలెను. అప్పు డతఁడు తనయందు ప్రాణాపానములను స్థిరమైనవిగా పొందుటయే గాక సంపూర్ణమైన ఆయువును పొందును. అనఁగా అపమృత్యువు తొలఁగి సంపూర్ణాయువును పొందును.

6\. **అర్థము:** సః=ఆ యింద్రుఁడు, దేవతాః=అగ్నీషోమ ప్రముఖ దేవతలను, వృత్రాత్=వృత్రుని నుండి, నిర్హాయ=తొలఁగించి, పూర్ణమాసే=పూర్ణిమయందు, వార్త్రఘ్నమ్=వృత్రహనన హేతువైన, హవిః=ఆజ్యభాగ ద్రవ్యరూప హవిస్సును, నిరవపత్=సంపాదించెను (లోకేఽపి=లోకమునందుఁగూడ,) ఏనమ్=ఈ వృత్రాంధకార రూపముతోనున్న ఆవరణాత్మక శత్రువును, పూర్ణమాసే=పూర్ణిమయందు, (వెన్నెలచేత) ఘ్నన్తి వా=నశింపఁజేయుచున్నారు కదా!. అమావాస్యాయామ్=అమావాస్యయందు, ఆప్యాయయన్తి=వృద్ధి చేయుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, పూర్ణమాసే=పూర్ణిమయందు, వార్త్రఘ్నీ=వృత్ర హనన శబ్ద లాఞ్ఛితములైన "అగ్ని ర్వృత్రాణి జఙ్ఘనత్త్వగ్ం రాజోత వృత్రహా" అను ఋక్కులు, (ఆజ్యభాగలయొక్క పురోనువాక్యలుగా,) అనూచ్యేతే=పఠింపఁ దగినవి. అమావాస్యాయామ్=అమావాస్యయందు, వృధన్వతీ=వృధి ధాతు యుక్తములైన "కవి ర్వ్రేణ వావృధే వర్ధయామో వచోవిద!" ఇత్యాది ఋక్కులు పురోనువాక్యలుగా, అనూచ్యేత=పఠింపఁదగినవి.

**తాత్పర్యము:** ఆ యింద్రుఁడు వృత్ర ముఖమునుండి అగ్నీషోమ ప్రముఖ దేవతలను తొలఁగించి వృత్రహనన హేతువైన ఆజ్యభాగ ద్రవ్యరూప హవిస్సును పూర్ణిమయందు సంపాదించెను. లోకమునందు పూర్ణిమనాఁడు వృత్రాంధకార రూపముతోనున్న అంధకారాత్మక శత్రువును వెన్నెలచేత నశింపఁజేయుచున్నారు. ఇటులనే అమావాస్యనాఁడు వెన్నెల లేకుండుటచే ఆ యంధకారమును వృద్ధి చేయుచున్నారు. కావున పూర్ణిమామావాస్యా దినములందు పూర్వోక్తములైన ఋక్కులను ఆజ్యభాగలకు పురోనువాక్యలుగా పఠించవలెను.

7\. **అర్థము:** (సః=ఆ యింద్రుఁడు) తత్=ఆ; వార్త్రఘ్నమ్=వృత్ర హనన హేతువైన, హవిః=ఆజ్యభాగరూప హవిస్సును, సంస్థాప్య=సంపూర్ణము చేసి, వజ్రమ్=వజ్రమును (ఆయుధమును), ఆదాయ=తీసికొని, పునః=మఱల, అభ్యాయత=వృత్రు నభిలక్షించి చంపుటకై వచ్చెను. తే ద్యావాపృథివీ=ఆ ద్యావాభూములు, అబ్రూ

తామ్=పలికినవి. (వృత్రమ్=వృత్రుని) మా ప్రహార=చంపవలదు. (ఏషః=ఈ వృత్రుఁడు) ఆవయోః=మాయందు, శ్రితః వై=ఆశ్రయించి (భూమిమొదలు ద్యులోకమువఱకు వ్యాపించి) యుండినవాఁడు కదా!, ఇతి=అని, (అబ్రూతామ్=పలికినవి.) వరమ్=వరమును, వృణావహై=కోరుకొందుము. అహమ్=నేను, (దివి) నక్షత్ర విహితా=నక్షత్రములచే నలంకరింపఁ బడినదాననై, అసాని=ఉందును గాక. ఇతి=అని, అసౌ=ఈ దివి, అబ్రవీత్=పలికెను. అహమ్=నేను, (భూమి) చిత్రవిహితా=మనుష్య పశు వృక్ష నగ నదీ సముద్రాది రూప విచిత్రముచే నలంకరింపఁబడినదాననై, అసాని=ఉందును, ఇతి=అని, ఇయమ్=ఈ భూమి, అబ్రవీత్=పలికెను. తస్మాత్=ఆ కారణము (వరము) వలన, అసౌ=ఈ దివి, నక్షత్రవిహితా=నక్షత్రములచే నలంకరింపఁబడినది, (అభవత్=ఆయెను.) ఇయమ్=ఈ భూమి, చిత్రవిహితా=మనుష్యాదుల చిత్రముచే నలంకరింపఁ బడినది, (అభవత్=ఆయెను.) యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, ద్యావాపృథివ్యోః=ద్యావాభూములయొక్క, వరమ్=వరమును, వేద=తెలిసికొనునో, ఏనమ్=ఈ తెలిసికొనినవానిని, వరః=(అభీష్టమైన( వరము, గచ్ఛతి=పొందును. సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, ఆభ్యామ్=ఈ ద్యావాభూములచేత, ప్రసూతః ఏవ=అనుగ్రహింపఁ బడినవాఁడే (అయి), వృత్రమ్=వృత్రుని, అహన్=సంహరించెను.

తాత్పర్యము: ఆ యింద్రుఁడు వృత్రహనన హేతువైన ఆ యాజ్యభాగ రూప హవిస్సును సంపూర్ణము చేసి వజ్రాయుధమును తీసికొని మఱల వృత్రుని సంహరించుటను లక్ష్యముగా చేసికొని వచ్చెను. ఆ ద్యావాభూములు "ఈ వృత్రుని సంహరించవలదు. ఇతఁడు భూమిమొదలు దివివఱకు మమ్ము వ్యాపించియున్నవాఁడు" అని యింద్రునితో పలికినవి. అందు కింద్రుఁడు సుముఖుఁడుగా లేఁడని గ్రహించి వరమును కోరుకొనినవి. "నేను నక్షత్రములచే నలంకృతనై యుందును గాక" యని దివి పలికెను. "నేను మనుష్య పశు వృక్ష నగ నదీ సముద్రాది రూప చిత్రముచే నలంకృత నయ్యెదను గాక" యని పృథివి పలికెను. ఆ వరమువలన దివి నక్షత్రాలంకృతయు, భూమి మనుష్యాది రూప చిత్రాలంకృతయు నైనవి. ఎవఁడు ఈ విధముగ ద్యావాభూముల వరమును దెలిసికొనునో, వాఁడు కోరిన వరమే వానికి లభించును. ఈ విధముగ ఆ యింద్రుఁడు ద్యావాభూములచే ననుగ్రహింపఁబడినవాఁడై వృత్రుని సంహరించెను. (ప్రసంగవశమున వచ్చిన ఆజ్యభాగ వ్యవస్థను విధించి ప్రకృతమైన వృత్రవధ ప్రకారము ఇచట ప్రదర్శింపఁబడినది.)

8. అర్థము: తే దేవాః=ఇంద్రునితో కూడిన ఆ దేవతలు, వృత్రమ్=వృత్రుని, హత్వా=సంహరించి, అగ్నిషోమౌ=అగ్నిషోములను గూర్చి, నః=మా కొఱకు, హవ్యమ్=హవిస్సును వహతమ్ ఇతి=వహింపుఁ డని, అబ్రువన్=పలికిరి. త్యౌ=వృత్రునిచే చిరకాలము చంతదష్టులమైన అటువంటి మేము, అపతేజసౌ వై=తేజస్సు పోయినవారము కదా!, త్యయోః=అటువంటి మాయొక్క, తేజః=తేజస్సు, వృత్రే వై=వృత్రునియందే, స్థితమ్=ఉన్నది, ఇతి=అని, తౌ=ఆ అగ్నిషోములు, అబ్రూతామ్=పలికిరి. కః=ఎవఁడు, ఇదమ్=ఈ తేజస్సును, అచ్ఛ ఏతి=పొందుటకు వెళ్లును? ఇతి=అని, తే=ఆ దేవతలు. అబ్రువన్=పరస్పరము పలుకుకొనిరి. సర్వస్య=సమస్తమునకు, (అందఱికి) గౌర్వావ=గోవే, మిత్రమ్ ఇతి=మిత్రము కనుక, గౌః=గోవు, (గచ్ఛతీతి=పోవునని) అబ్రువన్=పలికిరి. సా=ఆ గోవు, వరమ్ వృణై=వరమును కోరుకొందును, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. (అనయోస్సంబంధి ఘృతపయోరూపం తేజః వృత్ర శరీరాత్ ఆనేష్యామి=ఈ అగ్నిషోముల సంబంధియైన ఘృతపయోరూప తేజస్సును వృత్రశరీరమునుండి తీసికొని రాఁగలను. తత్=ఆ తేజస్సు) మయ్యేవ=నాయందే, (తిష్ఠతు=ఉండుఁగాక.) సతా=(నాయందు) ఉంటున్న, ఉభయేన=ఘృత పయ ఉభయరూపమైన తేజస్సుచేత, భునజాథై ఇతి=భోజనమును నిర్వర్తింపవలెను అని, (వరం లబ్ధ్వా=వరమును పొంది) గౌః=గోవు, తత్=ఆ తేజస్సును, ఆహరత్=(ఆ వృత్రునినుండి) తెచ్చెను. తస్మాత్=ఆ వరమును కోరుటవలన, గవి=గోవునందు, సతా=ఉంటున్న, ఉభయేన=ఘృత పయస్సుల ఉభయము చేత, (సర్వే=అందఱు,) భుఞ్జతే=(భోజనమును నిర్వర్తించుచున్నారు.) భోజనము చేయుచున్నారు. యత్ ఘృతమ్=నేయి ఏది కలదో, ఏతత్ వా=ఇదియే, అగ్నేః=అగ్నియొక్క, తేజః=తేజస్సు. యత్ పయః=పయస్సు ఏది కలదో. ఏతత్=ఇది, సోమస్య=సోమదేవతయొక్క, తేజః=తేజస్సు. యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, అగ్నిషోమయోః=అగ్నిషోములయొక్క, తేజః=తేజస్సును, వేద=తెలిసికొనునో, (సః=అతఁడు,) తేజస్వ్యేవ=తేజస్వంతుఁడే, భవతి=అగుచున్నాఁడు.

**తాత్పర్యము:** ఇంద్రుని పార్శ్వమునందున్న దేవత లందఱు ఇంద్రునిఁ గూడినవారై వృత్రుని సంహరించి తమకొఱకు హవిస్సును వహింపుఁడని వృత్రముఖమునుండి వెలువడిన అగ్నీషోముల నడిగిరి. అగ్నీషోములు 'తాము చిరకాలము వృత్రుని దంతములచే దష్టు లగుటచే తేజస్సును కోల్పోయినామని, ఆ తేజస్సు ఆ వృత్రుని యందే ఉన్నది' అని పలికిరి. 'వృత్రునినుండి ఈ తేజస్సును తెచ్చుటకు ఎవరు వెళ్లఁగలరు?' అని ఆ దేవతలు తమలోఁ దాము ప్రశ్నించుకొనిరి. గోవు అందఱకు మిత్రము కావున అదియే వృత్ర శరీరములోనికి పోయి తేజస్సును తీసికొనిరాగలదని కొందఱు దేవతలు సమాధానముగా పలికిరి. ఆ గోవు స్పష్టముగా దేవతలను ఈ వరమును కోరినది. — "ఈ అగ్నీషోముల సంబంధియగు తేజస్సును వృత్ర శరీరమునుండి తీసికొని రాఁగలను. తీసికొని రాఁబడిన ఆ తేజస్సు సదా నా యందే ఉండవలెను. నా యందుంటున్న ఆ యుభయ రూప తేజస్సుతో భోజనమును నిర్వర్తింపవలెను" అని వరమును పొంది గోవు ఆ తేజస్సును తెచ్చెను గోవు ఈ విధముగ వరమును కోరుటవలన లోకమునందు కూడ నిరంతరము గోవునందు ఉంటున్న ఘృత పయో రూపమైన తేజస్సును అప్పుడప్పుడు తీసికొనుచు దానిచే నందఱు భోజనము నేర్పఱచుకొనుచున్నారు. ఘృతము అగ్ని తేజస్సు. పయస్సు సోముని తేజస్సు. అగ్నీషోముల తేజస్సు నీ విధముగ తెలిసికొనిన యతఁడు తేజస్వంతుఁడే యగును. (ఇచట అగ్నీషోమీయ పురోడాశమునకు దేవతా ప్రశంస చేయఁబడినది.)

8\. **అర్థము:** పౌర్ణమాసమ్=పౌర్ణమాసకర్మ, కిందేవత్యమ్=ఏ దేవత కలది? ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=పరస్పరము భాషించుకొనుచున్నారు. ప్రాజాపత్యమ్=ప్రజాపతి దేవతాకము, ఇతి=అని, తేన=ఆ పౌర్ణమాస కర్మచేత, (ప్రజాపతిః=ప్రజాపతి), జ్యేష్ఠం పుత్రమ్=జ్యేష్ఠ కుమారుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, నిరవాసాయయత్=నిశ్శేషవిత్త ప్రదానముచే స్థిరనివాసము కలవానినిగాఁజేసెను, ఇతి=అని, (బుద్ధిమాన్=బుద్ధిమంతుడు), బ్రూయాత్=(సమాధానము) చెప్పవలెను. తస్మాత్=ఆ కారణమువలన, లోకే=లోకమునందు, పితరః=తండ్రులు, జ్యేష్ఠం పుత్రమ్=జ్యేష్ఠ కుమారుని, ధనేన నిరవసాయయన్తి=సంపూర్ణాయురవసానము వఱకు ధనముతో కూడిన వానినిగాఁ జేయుచున్నారు.

**తాత్పర్యము:** పౌర్ణమాసకర్మ ఏ దేవత కలది? అని మంత్రజ్ఞులు పరస్పరము ప్రశ్నించుకొనుచున్నారు. పౌర్ణమాసకర్మ ప్రజాపతి దేవతాకము అని, ప్రజాపతి ఆ పౌర్ణమాసకర్మచేత తన జ్యేష్ఠ కుమారుఁడైన యింద్రునికి నిశ్శేషముగ ధనప్రదానముచేత స్థిరనివాసమును కల్పించెను, అని బుద్ధిమంతుఁడు సమాధానము చెప్పవలెను. ఆ కారణము వలన లోకమునందు తండ్రులు తమ జ్యేష్ఠకుమారునకు సంపూర్ణముగ ధనము నిచ్చి సంపూర్ణాయువు సమాప్తి యగు వఱకు అతనిని ధనవంతునిగాఁ జేయుచున్నారు. పౌర్ణమాసకర్మ ప్రజాపతి సృష్ట మగుటచే అది ప్రజాపతి సంబంధి యగుచున్నది. ఆ విధముగ నింద్రుఁడు కూడ అగ్నీషోములను వృత్రుని నుండి వెలువరింపఁ జేసి వారి కీ పురోడాశము నిచ్చుటచే పౌర్ణమాసకర్మ ఇంద్ర సంబంధియు నగుచున్నది.

ద్వితీయానువాకము సమాప్తము.

---

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే తృతీయో౽నువాకః।

మూలము: [1]ఇన్ద్రం వృత్రం జఘ్నివాగ్ంసం మృధో ఽభి ప్రావేపన్త స ఏతం వైమృధం పూర్ణమాసే ఽను నిర్వాప్య మపశ్యత్తం నిరవపత్తేన వై స మృధో ఽపాహత [2]యద్వై మృధః పూర్ణ మాసే ఽను నిర్వాప్యో భవతి మృధ ఏవ తేన యజమానో ఽపహత [3]ఇన్ద్రో వృత్రగ్ం హత్వా దేవతాభి శ్చేన్ద్రియేణ చ వ్యార్ధ్యత స ఏత మాగ్నేయ మష్టాకపాల మమావాస్యాయా మపశ్యదైన్ద్రం దధి (౧)తం నిరవపత్తేన వై స దేవతాశ్చేన్ద్రియం చావారున్ధ [4]యదాగ్నేయో ఽష్టాకపాలో ఽమావాస్యాయాం భవత్యైన్ద్రం దధి దేవతాశ్చైవ తేనేన్ద్రియం చ యజమానో ఽవరున్ధ [5]ఇన్ద్రస్య వృత్రం జఘ్నుష ఇన్ద్రియం వీర్యం పృథివీమను వ్యార్ఛ త్తదోషధయో వీరుధో ఽభవన్త్స ప్రజాపతి ముపాధావ ద్వృత్రం మే జఘ్నుష ఇన్ద్రియం వీర్యమ్ (౨) పృథివీమను వ్యార త్తదోషధయో వీరుధో ఽభూవన్నితి స ప్రజాపతిః పశూనబ్రవీ దేతదస్మై సం నయతేతి తత్పశవ ఓషధీభ్యో ఽధ్యాత్మ న్త్సమనయ న్తత్ప్రత్యదుహ న్యత్సమనయ న్తత్సాంనాయ్యస్య సాంనాయ్యత్వం యత్ప్రత్యదుహ న్తత్ప్రతిధుషః ప్రతిధుక్త్వగ్ం [6]సమ నైషుః ప్రత్యధుక్షన్నతు మయి శ్రయత ఇత్యబ్రవీ దేతదస్మై (౩)శృతం కురుతేత్యబ్రవీ త్తదస్మై శృత మకుర్వ న్నిన్ద్రియం వావాస్మి న్వీర్యం తదశ్రయ న్తచ్ఛృతస్య శృతత్వగ్ం [7]సమనైషుః ప్రత్యధుక్ష ఞ్ఛృత మశ్రన్నతుమా ధినోతీత్యబ్రవీ దేతదస్మై దధి కురుతేత్యబ్రవీ త్తదస్మై దధ్యకుర్వ న్తదేనమధినో త్తద్దధ్నో దధిత్వం [8]బ్రహ్మవాదినో వదన్తి దధ్నః పూర్వ

స్యావదేయమ్ (౪)దధి హి పూర్వం క్రియత ఇత్యనాదృత్య తచ్ఛృతస్యైవ పూర్వస్యావద్యే దిన్ద్రియ మేవాస్మి న్వీర్యగ్ం శ్రిత్వా దధ్నోపరిష్టా ద్దధాతి యథాపూర్వ ముపైతి [10]యత్పూ తీకై ర్వా పర్ణవల్కైర్వా ఽఽతఞ్చ్యాత్సౌమ్యం తద్యత్క్వలై రాక్షసం తద్యత్తణ్డులై ర్వైశ్వ దేవం తద్యదాతఞ్చనేన మానుషం తద్యద్దధ్నా తత్సేన్ద్రం దధ్నా ఽఽతనక్తి (౫)సేన్ద్రత్వాయా [11]గ్నిహోత్రోచ్ఛేషణ మభ్యాతనక్తి యజ్ఞస్య సంతత్యా [12]ఇన్ద్రో వృత్రగ్ం హత్వా పరాం పరావత మగచ్ఛదపారాధమితి మన్యమాన స్తం దేవతాః ప్రైష మైచ్ఛ న్త్సో ఽబ్రవీ త్ప్రజా పతిర్యః ప్రథమో ఽను విన్దతి తస్య ప్రథమం భాగధేయమితి తం పితరో ఽన్వవిన్ద న్తస్మా త్పితృభ్యః పూర్వేద్యుః క్రియతే [13]సో ఽమావాస్యాం ప్రత్యాఽగచ్ఛ త్తం దేవా అభి సమ గచ్ఛన్తామా వై నః (౬)అద్య వసు వసతీతీన్ద్రో హి దేవానాం వసు తదమావాస్యాయా అమా వాస్యత్వం [14]బ్రహ్మవాదినో వదన్తి కిందేవత్యగ్ం సాంనాయ్యమితి వైశ్వదేవమితి బ్రూయా ద్విశ్వే హి తద్దేవా భాగధేయమభి సమగచ్ఛన్తేత్యథో ఖల్వైన్ద్రమిత్యేవ బ్రూయా దిన్ద్రం వావ తే తద్భిషజ్యన్తో ఽభి సమగచ్ఛన్తేతి ॥౩॥

(దధి మే జఘ్నుష ఇన్ద్రియం వీర్యమిత్యబ్రవీ దేత దస్మా అవదేయం తన క్తి నో ద్విచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమప్రపాఠకే తృతీయోఽనువాకః।

## వేదార్థదీపిక

**అవతారిక:** పూర్ణిమనాఁడు చేయఁదగిన అగ్నీషోమీయ యాగము ద్వితీయానువాకమునందు చెప్పఁబడినది. అమావాస్యనాఁడు చేయఁదగిన సాంనాయ్యము ఈ తృతీయానువాకమునందు చెప్పఁబడుచున్నది.

1. అర్థము: వృత్రమ్=వృత్రుని, జఘ్నివాంసమ్=సంహరించిన, ఇన్ద్రమ్=ఇంద్రుని, మృధః=(వృత్ర పక్షపాతులగు) శత్రువులు, అభి ప్రావేపన్త=అంతటను ముట్టడించి అధికముగ భయపెట్టి కంపింపఁజేసిరి. సః=ఆ యింద్రుఁడు, ఏతమ్=ఈ, వైమృధమ్="విమృత్" దేవతా సంబంధమైనదియు, ఏకాదశ కపాల సంస్కృతమునైన పురోడాశమును, పూర్ణమాసే=పూర్ణిమయందు. అను నిర్వాప్యమ్=ప్రధానకర్మ కనంతరము నిర్వాపము చేయఁదగినదిగా, అపశ్యత్=చూచెను (తెలిసికొనెను). తమ్=ఆ వైమృధ పురోడాశమును, నిరవపత్=నిర్వాపము చేసెను. తేన వై=ఆ నిర్వాపముచేతనే, సః=ఆ యింద్రుఁడు, మృధః=శత్రువులను, అపాహత=పోఁగొట్టెను.

తాత్పర్యము: వృత్రుని సంహరించినందుకు వృత్ర పక్షపాతులగు శత్రువులు కోపించి యింద్రుని ముట్టడించి భయపెట్టి అధికముగ కంపింపఁజేసిరి. అప్పు డింద్రుఁడు వైమృధ పురోడాశమును పూర్ణిమనాఁడు ప్రధానకర్మ కనంతరము నిర్వాపము చేయఁదగిన దానినిగా తెలిసికొని దానిని నిర్వాపము చేసెను. ఇంద్రుఁడు ఆ పురోడాశ నిర్వాపము చేతనే శత్రువులను పోఁగొట్టెను. (వినాశితాః మృధః యేన దేవేన సః దేవః విమృత్=శత్రువులను నశింపఁజేయు దేవుఁడు. విమృత్ దేవః యస్య ఏకాదశ కపాలస్య పురోడాశస్య సః అయం వైమృధః="విమృత్" అను దేవుఁడు దేవతగాఁ గల ఏకాదశకపాల సంస్కృత పురోడాశము వైమృధ మనఁబడును. అమావాస్యనాటి సాంనాయ్య విధికి ముందుగా నిచట పూర్ణిమనాఁడు నిర్వాప్యమైన వైమృధమును విధించుటకై తత్స్తుతి చేయఁబడినది.)

2. అర్థము: వైమృధః=వైమృధ పురోడాశము, పూర్ణమాసే=పూర్ణిమయందు, అను నిర్వాప్యః భవతి యత్=ప్రధాన కర్మానంతరము నిర్వాపము చేయఁబడిన దగుచున్నచో, యజమానః=యజమానుఁడు, తేనైవ=ఆ వైమృధ పురోడాశ నిర్వాపము చేతనే, మృధః=శత్రువులను, అపహతే=పోఁగొట్టును. (ఇచట వైమృధము విధింపఁబడినది.)

తాత్పర్యము: పూర్ణిమనాఁడు వైమృధమును ప్రధాన కర్మానంతరము నిర్వాపము చేసిన యజమానుఁడు ఆ వైమృధ నిర్వాపము చేతనే శత్రువులను పోఁగొట్టును.

3. అర్థము: ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, హత్వా=వధించి, (తేన భీతః=ఆ వధచే భయపడినవాఁడును, దూరే పలాయమానః=దూరప్రదేశమునందు పారిపోయినవాఁడునై), దేవతాభిః=స్వకీయ దేవతలచేతను, ఇన్ద్రియేణ=స్వకీయ సామర్థ్యముచేతను, వ్యార్ధ్యత=వియుక్తుఁ డయ్యెను. సః=ఆ యింద్రుఁడు, ఏతమ్=ఈ, ఆగ్నేయమ్=అగ్ని దేవతాకమును, అష్టాకపాలమ్=అష్టాకపాల సంస్కృతమునైన పురోడాశమును, ఐన్ద్రమ్ దధి=ఇంద్ర సంబంధియగు దధిని, అమావాస్యాయామ్=అమావాస్యయందు, (నిర్వాపమ్=నిర్వాప్యము చేయఁదగినదిగా) అపశ్యత్=చూచెను (తెలిసికొనెను). తమ్=దానిని, నిరవపత్=నిర్వాపము చేసెను. తేన వై=ఆ నిర్వాపముచేతనే, సః=ఆ యింద్రుఁడు, దేవతాశ్చ=స్వకీయ దేవతలను, ఇన్ద్రియం చ=స్వకీయ సామర్థ్యమును, అవారున్ధ=పొందెను.

తాత్పర్యము: ఇంద్రుఁడు వృత్రుని వధించి ఆ వధచే భయపడి దూరమునకు పరుగిడిపోయి తనతో నుండెడి దేవతలను తన సామర్థ్యమును దూరముగా చేసికొనెను. పిమ్మట ఆ యింద్రుఁడు ఆ దేవతలను సామర్థ్యమును పొందుటకు అగ్ని దేవతాకమును అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును ఇంద్రసంబంధి దధిని అమావాస్యనాఁడు నిర్వాపము చేయుటను సాధనముగా తెలిసికొని ఆ దధిని నిర్వాపము చేసెను. తన్నిర్వాపముచేతనే ఆ ఇంద్రుఁడు తన దేవతలను స్వసామర్థ్యమును పొందెను. (సాంనాయ్య నామకమైన ఐన్ద్ర దధిని విధించుటకు ముందుగా నిచట తత్స్తుతి చేయఁబడినది.)

4. అర్థము: అమావాస్యాయామ్=అమావాస్యయందు, ఆగ్నేయః=అగ్ని దేవతాకమైన, అష్టాకపాలః=అష్టాకపాల సంస్కృత పురోడాశము, నిర్వాప్యతే యత్=నిర్వాపము చేయఁబడిన దగుచున్నచో, ఐన్ద్రం దధి=ఇంద్ర సంబంధి దధిని, నిర్వపేత్ యత్=నిర్వాపము చేసినచో, యజమానః=యజమానుఁడు, దేవతాశ్చ=దేవతలను, ఇన్ద్రియం చ=సామర్థ్యమును, అవ రున్ధే=పొందును.

తాత్పర్యము: అమావాస్యయందు అగ్నిదేవతాకమైన అష్టాకపాల సంస్కృత పురోడాశమును, ఇంద్ర సంబంధి దధిని నిర్వాపము చేసినచో, ఆ నిర్వాపముచే దేవతానుగ్రహమును సామర్థ్యమును పొందును. (ఇచట ఐన్ద్రాగ్న విధి అర్థవాదముచే ఉన్నీయమాన మైనది.)

5. అర్థము: వృత్రమ్=వృత్రుని, జఘ్నుషః=సంహరించిన. ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, పృథివీమ్=భూమిని, వ్యార్ఛత్=వివిధముగా పొందెను. తత్=ఆ వీర్యము, ఓషధయః=ఓషధులు, వీరుధః=లతలు, అభవన్=అయినవి. సః=ఆ యింద్రుఁడు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ఉపాధావత్=సమీపించెను. వృత్రమ్=వృత్రుని, జఘ్నుషః=వధించిన మే నాయొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, పృథివీమ్ అను వ్యారత్=పృథివి నంతటను వివిధముగా పొందెను. తత్=ఆ వీర్యము, ఓషధయః=ఓషధులు. వీరుధః=లతలు, అభూవన్=అయినవి, ఇతి=అని, (ప్రజాపతేరగ్రే కథితవాన్=ప్రజాపతి యెదుట చెప్పెను.) "ఏతత్=ఈ యింద్రుని యింద్రియ సామర్థ్యమును, అస్మై = ఈ యింద్రుని కొఱకు, సం నయత=బాగుగ తెచ్చి యొసఁగుఁడు" ఇతి=అని, సః ప్రజాపతి=ఆ ప్రజాపతిః, పశూన్=పశువులను గూర్చి, అబ్రవీత్=పలికెను. పశవః=పశువులు, తత్ = అ సామర్థ్యమును, ఓషధీభ్యః=ఓషధులనుండి, ఆనీయ=తెచ్చి, ఆత్మన్నధి=తమ శరీరమునందు, సమనయన్=బాగుగా పొందించినవి (బాగుగ స్థాపించినవి). యత్=ఏ సామర్థ్యమును, సమనయన్=బాగుగ తెచ్చినవో, తత్=దానిని, ప్రతి అదుహన్=మఱల ఇంద్రుని కొఱకు పితికినవి. తత్=ఆ కారణము వలన, సాంనాయ్యస్య=బాగుగ ఆనయనము చేయఁబడిన గో రసమునకు, సాంనాయ్యత్వమ్= (సమ్యక్ ఆనయనేన సంపన్నమ్, అను వ్యుత్పత్తిచే), సాంనాయ్యమనెడి నామము (సిద్ధించినది). యత్=ఏ సామర్థ్యమును, ప్రత్యదుహన్=మఱల ఇంద్రునికొఱకు (పశువులు) పితికినవో, తత్=ఆ కారణము వలన, ప్రతిధుషః=మఱల పితుకఁబడిన గోరసమునకు, ప్రతిధుక్త్వమ్ 'ప్రతిధుక్' అను పేరు (నిష్పన్న మైనది).

తాత్పర్యము: వృత్రుని వధించిన యింద్రుని యింద్రియ సామర్థ్యము పృథివియందు వివిధముగ అయి ఓషధులుగాను లతలుగాను రూపము నొందినది. అప్పు డింద్రుఁడు ప్రజాపతి యొద్దకు పోయి తన యింద్రియ సామర్థ్యము పృథివియందు ఓషధులుగాను, లతలుగాను అయినదని చెప్పెను. ప్రజాపతి ఆ వీర్యమును దెచ్చి యీ యింద్రున కొసఁగుఁడని పశువులకు చెప్పెను. పశువు లా వీర్యము నోషధులనుండి తెచ్చి తమ శరీరమునందు బాగుగా స్థాపించుకొనినవి. బాగుగఁ దీసికొని రాఁబడిన సామర్థ్యము కనుక సాంనాయ్యమను పేరు ఏర్పడినది. ఆ సామర్థ్యరూప గోరసము ఇంద్రుని కొఱకు మఱల పితుకుటచే దానికి 'ప్రతిధుక్' అను పేరు కూడ నేర్పడినది. (ఫలపాకాంతములైన లతలు ఓషధు లనఁబడుమ. పొదలు బోద లేని చెట్లు వీరుధము లనఁబడును.)

6. అర్థము: (భోః ప్రజాపతే !=ఓ ప్రజాపతీ ! భవదాజ్ఞయా=తమ యాజ్ఞచే, పశవః=పశువులు, తత్=ఆ ఇంద్రియ సామర్థ్యమును, ఓషధీభ్యః=ఓషధులనుండి) సమనైషుః=బాగుగ తెచ్చినవి. (చ=మఱియు) ప్రత్యధుక్షన్=మఱల నాకై పయోరూపమున పితికినవి. తు=కాని, మయి=నా యందు, న శ్రయతే=(క్షీరరూపమైన ఆ వీర్యము) జీర్ణ మగుట లేదు, ఇతి=అని, (ఇన్ద్రః=ఇంద్రుడు) అబ్రవీత్=పలికెను. 'ఏతత్=ఈ క్షీర సామర్థ్యమును, అస్మై=ఈ యింద్రునికొఱకు, శృతమ్=పక్వ మైనదిగా, కురుత=చేయుఁడు, ఇతి=అని, ప్రజాపతిః=ప్రజాపతి, పశూన్ ప్రతి=పశువులను గూర్చి,) అబ్రవీత్=పలికెను. తత్=ఆ క్షీరరూప సామర్థ్యమును, అస్మై=ఈ యింద్రుని కొఱకు, శృతమ్=పక్వమైనదిగా, అకుర్వన్ = (పశువులు) చేసినవి. ఇన్ద్రియం వీర్యం వావ=ఇంద్రియ సామర్థ్య రూపమే యైన, తత్=ఆ క్షీరము, అస్మిన్=ఈ యింద్రుని యుదరమునందు, అశ్రయన్=బాగుగ ఆశ్రయించి యుండెను. తత్=''శ్రా=పాకే" అను ధాతువువలనఁ గాని, "శ్రిఞ్=సేవాయామ్" అను ధాతువు వలనఁ గాని, యేర్పడిన కారణముచే, శ్రుతస్య=శృత శబ్దమునకు, శృతత్వమ్=శృత మను పేరు ఏర్పడినది. ("అశ్రయత్"అను ఏకవచనమునకు బదులు 'అశ్రయన్' అను బహువచనాంత ప్రయోగము ఛాందసము.)

తాత్పర్యము: ఓ ప్రజాపతీ! తమ యాజ్ఞచే పశువులు ఇంద్రియ సామర్థ్యమును ఓషధుల నుండి బాగుగ తెచ్చి క్షీర రూపమున నాకు పితికినవి కూడ. కాని ఆ సామర్థ్య రూప క్షీరము నాయందు జీర్ణము కాలేదని యింద్రుఁడు ప్రజా

పతితో పలికెను. ఈ సామర్థ్యరూప క్షీరము నీ యింద్రునియందు పక్వముగా చేయుండని ప్రజాపతి పశువులకుఁ జెప్పెను. పశువులు ఈ యింద్రునికొఱకు ఆ వీర్యరూప క్షీరమును పక్వముగాఁ జేసినవి. అట్లు చేయఁగా ఆ యింద్రియ సామర్థ్యరూప క్షీరమే ఈ యింద్రుని యుదరమునందు ఆశ్రయించి యుండెను. "శ్రా—పాకే" అను ధాతువువలనఁ గాని, "శ్రిఞ్—సేవాయామ్" అను ధాతువు వలనఁ గాని నిష్పన్నమైనం దున శృత శబ్దమునకు శృత మను పేరు ఏర్పడినది.

7. అర్థము: సమనైషుః—(పశువులు ఇంద్రియ సామర్థ్యమును ఓషధులనుండి) బాగుగఁ దెచ్చినవి. ప్రత్యధుక్షన్—ప్రతి దోహనము చేసినవి. శృతమ్—(ఆ సామర్థ్యరూప క్షీరమును) పక్వముగా, అక్రన్—చేసినవి. తు—కాని, మా న ధినోతి—(ఆ శృతమైన క్షీరము) నన్ను తృప్తిపఱచుట లేదు, ఇతి—అని, (ఇన్ద్రః—ఇంద్రుఁడు, ప్రజా పతిం ప్రతి—ప్రజాపతిని గూర్చి) అబ్రవీత్—పలికెను. "ఏతత్—ఈ శృతమైన క్షీరమును, అస్మై—ఈ యింద్రునికొఱకు, దధి—దధి (పెఱుగు)గా, కురుత—చేయుఁడు, ఇతి అని (ప్రజాపతిః—ప్రజాపతి, ఆతఞ్చన కర్తౄన్ ప్రతి—పాలలో తోడు పెట్టువారిని గూర్చి,) అబ్రవీత్—పలికెను. (తే—వారు), తత్—ఆ పక్వ క్షీరమును, అస్మై—ఈ యింద్రునికొఱకు, దధి—దధి (పెరుగు)గా, అకుర్వన్—చేసిరి. తత్—ఆ దధి, ఏనమ్— ఈ యింద్రుని, అధినోత్—తృప్తిపఱచెను. తత్—అందువలన, దధ్నః—దధికి, దధిత్వమ్— "ధినోతీతి దధి" అను వ్యుత్పత్తి ననుసరించి 'దధి' అను వ్యవహారము ఏర్పడినది.

తాత్పర్యము: సంనయన ప్రతిదోహన శృతత్వములు సంపన్నము లయినవి. కాని ఆ శ్రుతమైన క్షీరము తనను తృప్తి పఱచుట లేదని యింద్రుఁడు ప్రజాపతితోఁ జెప్పెను, ప్రజాపతి యింద్రునికై శృత క్షీరమును దధిగాఁ జేయుఁడని ఆతఞ్చన కారులతోఁ జెప్పెను. వా రా శృత క్షీరమును దధిగాఁ జేసిరి. ఆ దధి యా యింద్రుని తృప్తిపఱచెను. సంతోషపఱచునది యను నర్థము గల దధి శబ్దముచే ప్రతిపాద్యమైన పెరుగునకు దధిత్వము సార్థక మైనది.

8. అర్థము: హి—ఏ కారణమువలన, దధి—పెరుగు, పూర్వమ్—పూర్వము (గతరాత్రియందు,) క్రియతే—చేయఁబడు చున్నదో, తత్—ఆ కారణమువలన, పూర్వస్య—పూర్వపుదైన, దధ్నః (స్వరూపమేవ)—దధిరూపమే, అవ దేయమ్—(జుహువులోనికి) తీసికొనఁదగినది, ఇతి—అని, బ్రహ్మవాదినః—మంత్రజ్ఞులు, వదన్తి—చెప్పు చున్నారు.

తాత్పర్యము: పెరుగు పూర్వరాత్రియందే చేయఁబడును కావున క్షీరముకంటె పూర్వమే జుహువులోనికి దధిని అవదానము చేయవలయునని మంత్రజ్ఞులు చెప్పుచున్నారు. (ఇది పూర్వపక్షము.)

9. అర్థము: అనాదృత్య—(పూర్వము దధ్యవదానమును) తిరస్కరించి, పూర్వస్య శృతస్య—పూర్వము శృతమైన క్షీరము యొక్క, స్వరూపమేవ—స్వరూపమునే, అవద్యేత్—అవదానము చేయవలెను. (తథా సతి—అట్లు కాఁగా) అస్మిన్—ఈ యజమానునియందు, (అధ్వర్యుః—అధ్వర్యుఁడు), వీర్యమ్—ఇంద్రియ రూపమే యైన క్షీర మును, శ్రిత్వా—స్థాపించి, ఉపరిష్టాత్—పిమ్మట, దధ్నా—దధిచేత, ధినోతి — సంతోషపఱచుచున్నాఁడు. (తదా—అప్పుడు,) యథాపూర్వమ్—పూర్వము క్షీరము, పిమ్మట దధి, అనెడి ఉత్పత్తి క్రమమును, ఉపైతి— పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దధి నవదానము చేయుట నాదరించక పూర్వోత్పన్నమైన క్షీరమునే జుహువులోని కవదానము (గ్రహించుట) చేయవలెను. అట్లు చేయఁగా అధ్వర్యుఁ డీ యజమానునియందు ఇంద్రియ రూపమే యైన క్షీరమునుంచి పిమ్మట దధిచే తృప్తిపఱచినవాఁ డగుచున్నాఁడు. అప్పుడు పూర్వము క్షీరోత్పత్తి పిమ్మట దధ్యుత్పత్తి యను ఉత్పత్తి క్రమమును గూడ పొందుచున్నాఁడు.

10. అర్థము: పూతీకైః వా—సోమ వల్లీ సదృశ లతాఖండములచేఁ గాని, పర్ణవల్కైః వా—మోదుగు చెట్టుకు సంబంధించిన అంశముల (మోదుగునార) చేఁ గాని, యత్ ఆతఞ్చ్యాత్—పాలలో తోడుపెట్టుచో, తత్—అది, సౌమ్యమ్— సోమాది దేవతలకు ప్రియ మైనది. క్వలైః—ప్రౌఢ బదరీ ఫలములచే, ఆతఞ్చ్యాత్ యత్—పాలలో తోడు

పెట్టుచో, తత్=అది, రాక్షసమ్=రాక్షసులకు ప్రియ మైనది. తణ్డులైః=బియ్యపు గింజలచే, ఆతఞ్చ్యాత్ యత్=పాలలో తోడుపెట్టుచో, తత్=అది, వైశ్వదేవమ్=విశ్వేదేవ దేవతలకు ప్రియ మైనది. ఆతఞ్చనేన=కొంచెము పుల్లటి మజ్జిగచే, ఆతఞ్చ్యాత్ యత్=పాలలో తోడుపెట్టుచో, తత్=అది, మానుషమ్=మనుష్యున కిష్ట మైనది. దధ్నా=పెరుగుతో, ఆతఞ్చ్యాత్ యత్=పాలలో తోడుపెట్టుచో, తత్=అది, సేన్ద్రమ్, ఇంద్రునకు ప్రియ మైనది. సేన్ద్రత్వాయ=ఇంద్రప్రీతికై, దధ్నా=పెరుగుతో, ఆ తనక్తి=పాలలో తోడుపెట్టవలెను.

తాత్పర్యము: పూతీకాదులచే పాలలో తోడు పెట్టినచో ఆ విధముగ నేర్పడిన దధి సోమాదులకు ప్రియ మగును. దధితో తోడు పెట్టినందువలన నిష్పన్నమైన పెరుగు ఇంద్రునకు ప్రియము కావున ఇంద్రుని ప్రీతికై దధిచే పాలలో తోడు పెట్టవలెను. (ఇచట ఆతఞ్చనము విధింపఁబడినది.)

11. అర్థము: యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సంతత్యై=అవిచ్ఛేదము కొఱకు, అగ్నిహోత్రోచ్ఛేషణమ్=అగ్నిహోత్ర యాగమునం దుపయోగింపఁగా మిగిలియున్న యవాగుతో, (తృతీయార్థే ద్వితీయా.) అభ్యాతనక్తి అంతటను తోడుపెట్టవలెను.

తాత్పర్యము: దర్శయాగమునకు అగ్నిహోత్ర యాగముతో కూడ విచ్ఛేదాభావ రూప సంతతికొఱకు అగ్నిహోత్ర యాగావశిష్టమైన యవాగుతో పాలలో తోడుపెట్టవలెను. (యవాగూః=కాఁపుదు గంజి)

12. అర్థము: ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, హత్వా=వధించి, అపారాధమ్ ఇతి=(అసురులకు) అపరాధము చేసితినని, మన్యమానః=తలఁచుచున్నవాఁడై, పరామ్ పరావతమ్=చాల దూరము, అగచ్ఛత్=వెళ్లెను. దేవతాః=దేవతలు, తమ్=ఆ యింద్రుని గూర్చి, ప్రైషమ్ ఐచ్ఛన్=ఆహ్వానమును కోరిరి. (దేవానాం మధ్యే=దేవతలలో) యః=ఎవఁడు, ప్రథమః=మొదటివాఁడుగా, (ఇన్ద్రమ్=ఇంద్రుని) అను విన్దతి=అన్వేషించి పొందునో, తస్య=అతనికి, ప్రథమం భాగధేయమ్=మొదటి హవిర్భాగము, ఇతి=అని, సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి,, అబ్రవీత్=పలికెను. పితరః=పితృదేవతలు, తమ్=ఆ యింద్రుని, అన్వవిన్దన్=పొందిరి. తస్మాత్=ఆ కారణమువలన, పూర్వేద్యుః=యజ్ఞప్రారంభ దినమునకు పూర్వదినమున, పితృభ్యః=పితృదేవతల కొఱకు, క్రియతే=పిండ పితృయజ్ఞము చేయఁబడుచున్నది.

తాత్పర్యము: ఇంద్రుఁడు వృత్రవధచేత అసురులకు అపరాధము చేసితినని తలఁచుచున్నవాఁడై భయపడి చాల దూరము పోయెను. దేవత లాయింద్రు నాహ్వానింపఁ గోరిరి. దేవతలలో ఎవరు ప్రథమమున ఇంద్రుని వెదకి పొందుదురో, వారికి మొదటి హవిర్భాగ మీయవలెనని ప్రజాపతి చెప్పెను. పితృదేవతలు ప్రథమమున ఇంద్రుని వెదకి కనుఁగొనిరి. అందువలన యజ్ఞమునకు పూర్వదినమున పితృదేవతలకు పిండ పితృయజ్ఞము చేయఁబడుచున్నది. (దర్శయాగ దేవతలకు అమావాస్యనాఁడు ఆరంభము కాని, పాడ్యమినాఁడు ఆ యాగము చేయఁబడును. పితృదేవతలకు అమావాస్యనాఁడే పిండదానము (హవిర్భాగము) చేయఁబడును.)

13. అర్థము: సః=ఆ యింద్రుఁడు, అమావాస్యాం ప్రతి=అమావాస్యను గూర్చి, (అమావాస్యనాఁడు) ఆగచ్ఛత్=వచ్చెను. తమ్=ఆ యింద్రుని, దేవాః=దేవతలు, అభి సమగచ్ఛన్త=అభిముఖునిగాఁ జేసికొనుటకు పోయిరి. అద్య=ఇప్పుడు, నః=మనకు, వసు=శ్రేష్ఠమైన ధనము, అమా వసతి=కూడ ఉంటున్నది (అందఱకు సాధారణముగ నుంటున్నది). ఇన్ద్రః హి=ఇంద్రుఁడే కదా !, దేవానామ్=దేవతలకు, వసు=శ్రేష్ఠమైన ధనము. తత్=అందువలన, అమావాస్యాయాః=అమావాస్యకు, అమావాస్యత్వమ్=కూడ నుంటున్నది, అను వ్యుత్పత్తిచే అమావాస్యత్వము ఏర్పడినది.

తాత్పర్యము: పితృదేవతలచే అన్వేషించి పొందఁబడిన యింద్రుఁడు పలాయన దేశమునుండి అమావాస్యనాఁడు మఱలి వచ్చెను. దేవత లాయింద్రు నభిముఖునిగాఁ జేసికొనుటకు వచ్చినవారై మన కందఱకు శ్రేష్ఠమయిన ధనము కూడ (సాధారణముగ) నుంటున్నది. సర్వదేవతలకు ఇంద్రుఁడే కదా! శ్రేష్ఠధనము. (అతఁడున్నపుడు స్వామి లాభము కలుగును గనుక.) దేవత లీ విధముగ చెప్పుటచే "అమా=కూడ ఇంద్రుఁడనెడి

శ్రేష్ఠ ధనము, వసతి=ఉంటున్నది'' అను వ్యుత్పత్తిచేత అమావాస్యకు అమావాస్యత్వము సిద్ధించినది. (ఇచట అమావాస్యా పద నిర్వచనము చేయఁబడినది.)

14. అర్థము: సాంనాయ్యమ్=సాంనాయ్య మను హవిస్సు, కిం దేవత్యమ్?=ఏ దేవత గలది? ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=తమలోఁ దాము ప్రశ్నించుకొనిరి. విశ్వే దేవాః=సర్వ దేవతలు, తత్ భాగధేయమ్=ఆ సాంనాయ్య హవిస్సును, అభి సమగచ్ఛన్త హి=అభిలక్షించి వచ్చిరి కదా!, ఇతి=కావున, వైశ్వదేవమ్=సర్వ దేవ దేవతాకము, ఇతి=అని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. అథో ఖలు=పక్షాంతరముగా, తే=ఆ సర్వదేవతలు, ఇన్ద్రమ్=(భీతిచే దూరదేశమునకు పోయిన) ఇంద్రుని, భిషజ్యన్తః వావ=భయ నివారణముచే సమాధానపఱచువారు అయియే, అభి సమగచ్ఛన్త=ఆ యింద్రు నభిముఖునిగాఁ జేసికొనుటకు వచ్చిరి, ఇతి=అని, తత్=ఆ కారణమువలన, (బుద్ధిమాన్=బుద్ధిమంతుఁడు) ఐన్ద్రమిత్యేవ బ్రూయాత్=సాంనాయ్యము ఐన్ద్రి మనియే చెప్పవలెను.

తాత్పర్యము: సాంనాయ్యమునకు దేవత యెవరు? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుకొనిరి. సర్వదేవతలు ఆ సాంనాయ్య హవిర్భాగము నభిలక్షించియే వచ్చిరి. కావున సాంనాయ్యము సర్వదేవ దేవతాక మని బుద్ధిమంతుఁడు చెప్పవలెను. ఇది యొక పక్షము. పక్షాంతర మేమనఁగా, సర్వదేవతలు భీతిచే దూరదేశమునకు పోయిన యింద్రుని భయ నివారణముచే సమాధానపఱచి అతని నభిముఖునిగాఁ జేసికొనుటకు వచ్చిరి. కాని సాంనాయ్యమునందలి కోరికతోఁ గాదు. అందువలన సాంనాయ్యము ఐంద్ర మనియే బుద్ధిమంతుఁడు చెప్పవలెనని మఱియొక పక్షము.

తృతీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]బ్రహ్మవాదినో వదన్తి స త్వై దర్శపూర్ణమాసౌ యజేత య ఏనౌ సేన్ద్రౌ యజేతేతి వైమృధః పూర్ణమాసే ఽనునిర్వాప్యో భవతి తేన పూర్ణమాసః సేన్ద్ర ఐన్ద్రం దధ్యమావాస్యాయాం తేనా మావాస్యా సేన్ద్రా య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే సేన్ద్రావేవైనౌ యజతే శ్వః శ్వో ఽస్మా ఈజానాయ వసీయో భవతి [2]దేవా వై యద్యజ్ఞే ఽకుర్వత తదసురా అకుర్వత తే దేవా ఏతామ్ (౧)ఇష్టి మపశ్య న్నాగ్నావైష్ణవ మేకాదశ కపాలగ్ం సరస్వత్యై చరుగ్ం సర స్వతే చరుం తాం పౌర్ణమాసగ్ం సగ్ంస్థాప్యాను నిరవప న్తతో దేవా అభవ న్పరా ఽసురా [3]యో భ్రాతృవ్యవాన్త్స్యాత్స పౌర్ణమాసగ్ం సగ్ంస్థాప్యైతా మిష్టిమను నిర్వపే త్పౌర్ణమాసేనైవ వజ్రం భ్రాతృవ్యాయ ప్రహృత్య ఽఽగ్నావైష్ణవేన దేవతాశ్చ యజ్ఞం చ భ్రాతృవ్యస్య వృఙ్క్తే మిథునా న్పశూ న్త్సారస్వతాభ్యాం యావదేవాస్యాస్తి తత్ (౨)సర్వం వృఙ్క్తే [4]పౌర్ణమాసీమేవ యజేత భ్రాతృవ్యవా నామావాస్యాగ్ం హత్వా భ్రాతృవ్యం నాఽఽప్యాయయతి [5]సాకంప్రస్థాయీయేన యజేత పశుకామో యస్మై వా అల్పేనా ఽఽహర న్తి నాఽఽత్మనా తృప్యతి నాన్యస్మై దదాతి యస్మై మహతా తృప్యత్యాత్మనా దదాత్యన్యస్మై మహతా పూర్ణగ్ం హోతవ్యం తృప్త ఏవైన మిన్ద్రః ప్రజయా పశుభి స్తర్పయతి [6]దారుపాత్రేణ జుహోతి న హి మృన్మయ మాహుతిమానశ[7] ఔదుమ్బరమ్ (౩)భవత్యూర్గ్వా ఉదుమ్బర ఊర్క్పశవ ఊర్జైవాస్మా ఊర్జం పశూ నవరున్ధే[8] నాగతశ్రీ ర్మహేన్ద్రం యజేత త్రయో వై గతశ్రియః శుశ్రువా న్గ్రామణీ రాజన్య

స్తేషాం మహేన్ద్రో దేవతా యో వై స్వాం దేవతామతి యజతే ప్ర స్వాయై దేవతాయై చ్యవతే న పరాం ప్రాప్నోతి పాపీయా న్భవతి [9]సంవత్సర మిన్ద్రం యజేత సంవత్సరగ్ం హి వ్రతం నాతిస్వా (౪)ఏవైనం దేవతేజ్యమానా భూత్యా ఇన్ద్రే వసీయా న్భవతి [10]సంవత్సరస్య పరస్తా దగ్నయే వ్రతపతయే పురోడాశ మష్టాకపాలం నిర్వపే త్సంవత్సరమేవైనం వృత్రం జఘ్ని వాగ్ంస మగ్ని ర్వ్రతపతి ర్వ్రత మాలమ్భయతి [11]తతో ఽధికామం యజేత ॥ ౫ ॥

(ఏతాం తదౌదుమ్బరగ్ం స్వాత్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥

## వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయ తృతీయానువాకములందు వైమృధ సాంనాయ్య హవిస్సులు చెప్పఁబడినవి. ఈ చతుర్థానువాకమునందు ఆగ్నా వైష్ణవ యాగములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏనౌ=ఈ దర్శపూర్ణమాసయాగములను, సేన్ద్రౌ=ఇంద్ర సహితములుగా, యజేత= చేయునో, స త్వై=అతఁడే, దర్శపూర్ణమాసౌ యజేత=దర్శపూర్ణమాసయాగములను జేయును (చేసి నవాఁ డగును). ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు. వైమృధః='విమృత్' దేవతాక పురోడాశము, (ఏకాదశ కపాల సంస్కృతము,) పూర్ణమాసే=పూర్ణిమయందు, అను నిర్వాప్యః= ప్రధాన కర్మానంతరము నిర్వాపము చేయఁదగినది, భవతి=అగుచున్నది. తేన = ఆ నిర్వాపముచేత, పూర్ణ మాసః=పూర్ణమాస యాగము, సేన్ద్రః=ఇంద్రసహితము, భవతి=అగుచున్నది. అమావాస్యాయామ్=అమా వాస్యయందు, ఐన్ద్రం దధి=ఇంద్ర దేవతాక దధి, నిర్వాప్యమ్=నిర్వాపము చేయఁదగినది. తేన=ఆ నిర్వా పముచేత, అమావాస్యా=అమావాస్య (దర్శయాగము), సేన్ద్రా=ఇంద్ర సహితము, భవతి=అగుచున్నది. యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములు చేయునో, (సః=అతఁడు), ఏనౌ=ఈ దర్శపూర్ణమాస యాగములను, సేన్ద్రావేవ=ఇంద్ర సహితములుగానే, యజతే=చేసినవాఁ డగుచున్నాఁడు. (ఏవమ్=ఈ విధముగ) ఈజానాయ=యాగము చేయుచున్న, అస్మై=ఈ యజమానునికొఱకు, శ్వః శ్వః=ఉత్తరోత్తర దినమునందు, వసీయః=ధనా ధిక్యము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: దర్శపూర్ణమాస యాగములను ఇంద్ర సహితములుగ చేసిన యతఁడే దర్శపూర్ణమాస యాగములను చేసినవాఁ డగును (అతఁడే దర్శపూర్ణమాస యాజి యగును. ఇతరుఁడు కాఁడని భావము) అని మంత్ర జ్ఞులు చెప్పుచున్నారు. పూర్ణిమనాఁడు ప్రధాన కర్మానంతరము 'విమృత్' దేవతాకము ఏకాదశ కపాల సంస్కృతమునైన పురోడాశము నిర్వాపము చేయఁదగినది. తన్నిర్వాపముచేత పూర్ణమాస యాగము ఇంద్రసహిత మగును. అమావాస్యయందు ఇంద్ర దేవతాకమైన దధిని నిర్వాపము చేయవలెను. తన్నిర్వా

పముచేత దర్శయాగము సేంద్ర మగును. ఈ విధముగ తెలిసికొని దర్శపూర్ణమాస యాగములు చేసిన యజ్వ ఈ దర్శపూర్ణమాస యాగములను ఇంద్ర సహితములుగనే చేసినవాఁ డగును. ఈ విధముగ యాగము చేయుచున్న యజమానునకు ఉత్తరోత్తర దినములందు ధనాధిక్యము కలుగును. (ఇచట దర్శపూర్ణమాస యాగ ప్రశంస చేయఁబడినది.)

2. అర్థము: దేవాః=దేవతలు, యజ్ఞే=యజ్ఞమునందు, యత్=దేనిని, అకుర్వత=చేసిరో, అసురాః వై=అసురులు కూడ, తత్=దానిని, అకుర్వత=చేసిరి. తే దేవాః=ఆ దేవతలు, ఏతామ్=ఈ చెప్పఁబోవునట్టి, ఇష్టిమ్=ఇష్టిని, అవశ్యన్=చూచిరి. పౌర్ణమాసమ్=పూర్ణమాస యజ్ఞమునందు, (సప్తమ్యర్థే ద్వితీయా.) తామ్=ఆ కనుఁగొనిన యిష్టిని, సంస్థాప్య=స్థాపనము చేసి, ఆగ్నా వైష్ణవమ్=అగ్ని విష్ణువులు దేవతలుగాఁ కల, ఏకాదశ కపాలమ్=ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును, సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, చరుమ్=చరువును, సరస్వతే=సరస్వద్దేవతకొఱకు, చరుమ్=చరువును, అను నిరవపన్=ప్రధాన కర్మానంతరము నిర్వాపము చేసిరి. తతః=అందువలన, దేవాః=దేవతలు, (విజయినః=విజయము కలవారు,) అభవన్=అయిరి. అసురాః=రాక్షసులు, పరాభవన్=పరాభూతులైరి.

తాత్పర్యము: పూర్వము దేవతలు యజ్ఞమునందు ఏ కార్యకలాపము నాచరించిరో, అసురులు కూడ యజ్ఞమునందు దానినే అనుష్ఠించిరి. అప్పుడు దేవతలు అసురులకు తమతో సమానముగ విజయము లభించుచున్నదని గ్రహించి పూర్ణమాస యాగమునందు మఱియొక యిష్టినిఁ గావించిరి. ఆ యిష్టియందు వారు అగ్ని విష్ణువులు దేవతలుగాఁ గల ఏకాదశ కపాల సంస్కృత పురోడాశమును, సరస్వతీ సరస్వద్దేవతలకు చరు హవిస్సును అను నిర్వాపము చేసిరి. ఆ కామ్యేష్టివలన దేవతలు విజయము నొందిరి. రాక్షసులు పరాజయము నొందిరి. (పూర్ణమాస యాగమునందు కామ్యమును అను నిర్వాప్యమునగు ఇష్ట్యంతరమును విధించుటకు ముందిచట తత్ప్రశంస చేయఁబడినది.)

3. అర్థము: యః=ఎవఁడు, భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు స్యాత్=అగునో, సః=అతఁడు, పౌర్ణమాసమ్=పూర్ణమాస యాగమును, సంస్థాప్య=బాగుగ స్థాపించి (ఆరంభించి), ఏతామ్ ఇష్టిమ్=ఈ పూర్వోక్తమైన ఆగ్నావైష్ణవేష్టిని, అను నిర్వపేత్=ప్రధాన కర్మానంతరము అనుష్ఠించవలెను. (తదా=అప్పుడు, సః=ఆ యజమానుఁడు,) పౌర్ణమాసేనైవ=పూర్ణమాస యాగముచేతనే, భ్రాతృవ్యాయ=శత్రువుకొఱకు, వజ్రం ప్రహృత్య=వజ్ర ప్రహారము జేసి, ఆగ్నావైష్ణవేన=ఆగ్నావైష్ణవ యాగముచేత, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, దేవతాః=దేవతలను, చ=మఱియు, యజ్ఞమ్=యజ్ఞమును, సారస్వతాభ్యామ్=సరస్వతీ సరస్వద్దేవతల సంబంధమైన హవిస్సులచేత, మిథునాన్ పశూన్=పశువుల జంటలను, వృఙ్క్తే=నశింపఁజేయును. (ఏతావతా=ఈ మొత్తము కర్మ సముదాయముచేత) అస్య=ఈ శత్రువునకు, యావత్ ఏవ=ఎంత మొత్తము ధనము, అస్తి=కలదో, తత్ సర్వమ్=ఆ సమస్తమును, వృఙ్క్తే=నశింపఁజేయును.

తాత్పర్యము: శత్రువులు గల యతఁడు ప్రథమమున పూర్ణమాస యాగము నారంభించి ఆ యాగమునందే ఆగ్నావైష్ణవేష్టిని ప్రధాన హవి ర్నిర్వాపానంతరము ఆచరించవలెను. అనఁగా ప్రధాన హవి ర్నిర్వాపానంతరము ఆగ్నావైష్ణవ హవి ర్నిర్వాపము చేయవలెను. ఇందు ప్రధానమైన పూర్ణమాసయాగముచేత శత్రువునకు వజ్రప్రహారమును, ఆగ్నావైష్ణవేష్టిచేత శత్రువుయొక్క దేవతలను, యజ్ఞమును, మిథున స్వరూపులైన సరస్వతీ సరస్వద్దేవతల సంబంధమైన హవిస్సులచేత పశు మిథునములను నశింపఁజేయును. మొత్తము మీద ఈ యజమానుఁడు తన శత్రుసంపద నంతటిని నశింపఁజేయును. (సరస్వతీ సరస్వ ద్దేవతల హవిస్సులు కూడ ఆగ్నావైష్ణవేష్టిలో నంతర్భాగములే.)

4. అర్థము: భ్రాతృవ్యవాన్=శత్రువు కలవాఁడు, పౌర్ణమాసీమేవ యజేత=పూర్ణమాస యాగమునే చేయవలెను. అమావాస్యాం న యజేత=దర్శయాగము చేయరాదు. (ఏవం సతి=ఇట్లుకాఁగా), భ్రాతృవ్యమ్=శత్రువును, హత్వా=సంహరించి, న ఆప్యాయయతి=(దర్శయాగ పరిత్యాగముచేత, శత్రువుయొక్క) ఆప్యాయనమును పరిత్యజించినవాఁ డగును.

తాత్పర్యము: శత్రువు కల యతఁడు పూర్ణమాసయాగమునే చేయవలెను. దర్శయాగమును జేయరాదు. (అమావాస్య యందు పితృయజ్ఞమునే చేయవలెను.) శత్రుమంతుఁడు పూర్ణమాసయాగమును జేయుటచేత యజ్వ శత్రువధను చేసినవాఁ డగును. దర్శయాగమును పరిత్యజించుటచేత శత్రువుయొక్క ఆప్యాయనమును (వృద్ధిని) పరిత్యజించినవాఁ డగును.

5\. అర్థము: పశుకామః=పశువులు కావలెనని కోరునతఁడు, "సాకం ప్రస్థాయీయేన" యజేత = "సాకం ప్రస్థాయీయ" మను యాగము చేయవలెను. (లోకే=లోకమునందు), యస్మై=ఏ రాజుకొఱకు, (ప్రజాః=ప్రజలు), అల్పేన న ఆహరన్తి వా=కప్పముగా స్వల్పద్రవ్యమును తెచ్చుట లేదు కదా! (సః=ఆ స్వల్పధనమును కప్పమునుగా తీసికొనిన రాజు) ఆత్మనా=స్వయముగా, న తృప్యతి=తృప్తుఁ డగుట లేదు. అన్యస్మై=ఇతరునికొఱకు, న దదాతి=ఇచ్చుట లేదు. యస్మై=ఏ రాజుకొఱకు, మహతా ఆహరన్తి=ఎక్కువ ధనమును కప్పముగా తెచ్చుచున్నారో, (సః=అధికముగ ధనమును కప్పముగ స్వీకరించిన ఆ రాజు,) ఆత్మనా=స్వయముగ, తృప్యతి=తృప్తి చెందుచున్నాఁడు. అన్యస్మై=ఇతరునికొఱకు, దదాతి=ఇచ్చుచున్నాఁడు. (తతః=అందు వలన), మహతా (క్షీర ద్రవ్యేణ)=అధికమైన క్షీర ద్రవ్యముతో, పూర్ణమ్=నిండిన హవిస్సు, హోతవ్యమ్=హోమము చేయఁదగినది. (ఏతేన=ఈ హోమముచే,) తృప్తః ఏవ=సంతృప్తుఁడే అయిన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఏనమ్=ఈ యజమానుని, ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువులతోడను, తర్పయతి=తృప్తి పఱచుచున్నాఁడు.

తాత్పర్యము: పశుకాముఁడు సాకంప్రస్థాయీయ మనెడి యాగము చేయవలెను. లోకమునందు ప్రజలు తమ రాజున కల్ప ద్రవ్యమును కప్పముగా చెల్లించినచో ఆ రాజు అల్ప ద్రవ్యముచే తృప్తి చెందఁడు. తాను ఇతరుల కేమియు నీయలేఁడు. అధిక ద్రవ్యమును కప్పముగా చెల్లించినచో ఆ రాజు స్వయముగ తృప్తి చెంది ఇతరులకు నీయఁగలఁడు. కావున అధికమైన క్షీర ద్రవ్యముతో నిండిన హవిస్సును ఇంద్రునకై హోమము చేయవలెను. అప్పు డా యింద్రుఁడు బాగుగ తృప్తి నొంది హోమము చేసిన ఈ పశుకాముఁడగు యజమానుని సంతానముచేతను, పశువులచేతను సంతృప్తి పఱచును. (బ్రాహ్మణులు పట్టుకొనిన, దధిక్షీర పూర్ణములైన నాలుగు కుంభములతోఁ గూడిన బ్రాహ్మణులతో అధ్వర్యుఁడు హోమస్థానమునకు ఏ యాగము నందు ప్రస్థానము చేయునో, ఆ యాగము సాకంప్రస్థాయీయ యాగ మనఁబడును. ఇది దర్శపూర్ణమాస యాగములకు గుణవికృతి రూప యాగవిశేషము.)

6\. అర్థము: (యజమానః=యజమానుఁడు) దారుపాత్రేణ=దారు (కొయ్య) పాత్రముచేత, జుహోతి=(పూర్వోక్తమైన) హోమము చేయవలెను. మృణ్మయమ్=మట్టితోఁ జేయఁబడిన పాత్రము; ఆహుతిమ్=ఆహుతిని, న ఆనశే హి=పొందుట లేదు కదా!

తాత్పర్యము: (పాలు కాఁచుటకు మట్టిపాత్రములు ఉపయోగింతురు కావున హోమమునందు కూడ ఆ పాత్రములనే ఉపయోగింతురేమో యను శంకచే ఇచట తన్నిషేధము చెప్పఁబడుచున్నది.) పూర్వోక్త యాగమునందు పశుకాముఁడు దధి క్షీర పూర్ణమైన హవిస్సును దారుపాత్రముతో హోమము చేయవలెను. మృణ్మయ పాత్రము ఆహుతిని పొంద లేదు కదా!

7\. అర్థము: (దారుపాత్రమ్=దారుపాత్రము) ఔదుమ్బరమ్=మేడికఱ్ఱతోఁ జేయఁబడినదియై, భవతి=ఉండవలెను. ఉదుమ్బరః=(మేడి) ఉదుంబరము, ఊర్క్ వా=బల స్వరూపము కదా! పశవః=పశువులు, ఊర్క్=(పయోరూప రసము కలవి కావున) బల స్వరూపములు. అస్మై=ఈ యజమానుఁడు (ప్రథమార్థే చతుర్థీ) ఊర్జైవ=బల స్వరూపమైన ఉదుంబర దారు పాత్రముచేతనే, ఊర్జమ్=బల స్వరూపమైన, పశూన్=పశువులను, అవరున్ద్దే=పొందును. "ఊర్క్", "ఊర్జమ్" అను పదములు "పశవః" "పశూన్" అను బహువచనాంతములకు విశేషణము లగుటచే బహువచనాంతములుగా నుండవలెను, ఏకవచన ప్రయోగము ఛాందసము.)

తాత్పర్యము: 6 వ మంత్రమున చెప్పఁబడిన దారుపాత్రము మేడికఱ్ఱతోఁ జేయఁబడినదియై యుండవలెను. ఉదుంబరము బల స్వరూపము దృఢమైనది. పశువులు దృఢములైనవి. ఈ యజమానుఁడు దృఢమైన ఔదుంబర దారు పాత్రముచే దృఢములైన పశువులను పొందును.

8. అర్థము: అగతశ్రీః=సంపద లేని యతఁడు, మహేన్ద్రమ్=మహేంద్రుని ఉద్దేశించి, న యజేత=యాగము చేయరాదు. శుశ్రువాన్=వేదత్రయము తెలిసినవాఁడు, గ్రామణీః=గ్రామాధ్యక్షుఁడు, రాజన్యః=రాజపుత్రుఁడు, ఏతే త్రయః వై=ఈ మువ్వురే, గతశ్రియః=సంపద కలవారు. యో వై=ఎవఁడైతే, స్వాం దేవతామ్=తాను సేవించుట కర్తమైన దేవతను, అతి యజతే=అతిక్రమించి యాగము చేయునో, (సః=అతఁడు), స్వాయై దేవతాయై=స్వీయ దేవతనుండి, (పంచమ్యర్థే చతుర్థీ.) ప్ర చ్యవతే=భ్రష్టుఁడగును. పరామ్=పరదేవతను, నాప్నోతి=పొందుఁటలేదు. (తదా=అప్పుడు), పాపీయాన్=దరిద్రుఁడు, భవతి=అగును. న గతా శ్రీః యేన సః=(ఎవనిచే సంపద పొందఁబడలేదో అతఁడు) అగతశ్రీః.

తాత్పర్యము: సంపద లేనివాఁడు మహేంద్రు నుద్దేశించి యాగము చేయరాదు. వేదత్రయమును తెలిసినవాఁడు, గ్రామాధ్యక్షుఁడు, రాజకుమారుఁడు, అను ఈ ముప్వురు సంపద కలవారు. తాను పూజించుట కర్తము కాని ఇతర దేవత నుద్దేశించి యాగము చేసినయతఁడు స్వీయ దేవతానుగ్రహమును కోల్పోవును. ఇతర దేవతానుగ్రహమును పొందఁజాలఁడు. చివరకు దరిద్రుఁ డగును. (అగతశ్రీః=సంపద లేనివాఁడు)

9. అర్థము: సంవత్సరమ్=సంవత్సరకాలము, ఇన్ద్రమ్=ఇంద్రుని ఉద్దేశించి, యజేత=యాగము చేయవలెను. సంవత్సరమ్ అతి=సంవత్సరకాలము నతిక్రమించి, వ్రతమ్=వ్రతము, న (అనుష్ఠేయమ్) హి=అనుష్ఠింపఁ దగినది కాదు కదా! (ఏవం సతి=ఇట్లు కాఁగా) స్వా దేవతా ఏవ=స్వీయ దేవతయే, ఏనమ్=ఈ యజమానుని, ఇజ్యమానా=యాగోద్దిష్టయై, భూత్యై=సంపదకొఱకు, ఇన్ధే=ప్రకాశింపఁజేయును. (తదా=అప్పుడు,) సః=ఆ యజమానుఁడు, వసీయాన్=మిక్కిలి ధనవంతుఁడు, భవతి=అగును.

తాత్పర్యము: సంవత్సరకాలము నతిక్రమించి వ్రతము చేయరాదు. కావున సంవత్సరకాలము ఇంద్రు నుద్దేశించి అగతశ్రీకుఁడు యజ్ఞము చేయవలెను. అప్పుడు యాగోద్దిష్టయైన స్వీయ దేవతయే ఈ యజమానుని సంపద కొఱకు ప్రకాశింపఁజేయును. అప్పుడు యజమానుఁడు మిక్కిలి ధనవంతుఁ డగును.

10. అర్థము: సంవత్సరస్య=సంవత్సరమునకు, పరస్తాత్=పిమ్మట, వ్రతపతయే=వ్రతపతియగు, అగ్నయే=అగ్నికొఱకు, (అగతశ్రీః=సంపద లేనివాఁడు), అష్టాకపాలమ్=అష్టాకపాల సంస్కృత పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (తదా=అప్పుడు) వ్రతపతిః=వ్రతపతియగు, అగ్నిః=అగ్ని, వృత్రమ్=మహేంద్ర యాగాధికార నివారక పాపరూప వృత్రుని, జఘ్నివాంసమ్=(సంవత్సరేంద్రానుష్ఠానముచేత) సంహరించుచున్నటువంటి, ఏనమ్=ఈ యజమానుని, వ్రతమ్=మహేంద్ర యాగానుష్ఠానురూప వ్రతమును, అలమ్భయతి=పొందింపఁజేయును.

తాత్పర్యము: సంపద లేనివాఁడు మహేంద్ర యాగానుష్ఠానమున కర్హుఁడు కాఁడని యెనిమిదవ మంత్రమునఁ జెప్పఁబడినది. అట్టివాఁడు సంవత్సరకాలము ఇంద్ర యాగము చేయవలెనని తొమ్మిదవ మంత్రమునఁ జెప్పఁబడినది. సంవత్సరకాల యాగానుష్ఠానానంతరము ఈ యజమానుఁడు వ్రతపతియైన యగ్నికి అష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఇట్లు చేసినచో వ్రతపతి యగు అగ్ని సంవత్సరేంద్రానుష్ఠానము చేత మహేంద్ర యాగాధికార నివారక పాపరూప వృత్రుని సంహరించునట్టి ఈ యజమానునకు మహేంద్ర యాగానుష్ఠానార్హతను కలిగించును. (ఇచట వ్రతపతీష్టి చెప్పఁబడినది.)

11. అర్థము: తతః=వ్రతపతీష్టికి పిమ్మట, అధికామమ్=కోరిక ననుసరించి, యజేత=యాగము చేయవలెను.

తాత్పర్యము: వ్రతపతీష్టి చేసిన పిమ్మట ఆ యిష్టికర్త తన యిచ్ఛ ననుసరించి ఇంద్ర మహేంద్ర యాగములలో దేనినైనను జేయవచ్చును.

చతుర్థానువాకము సమాప్తము.

అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము: [1]నాసోమయాజీ సం నయేదనాగతం వా ఏతస్య పయో ఽసోమయాజీ యదసోమయాజీ సం నయేత్పరిమోష ఏవ సో ఽనృతం కరోత్యథో పరైవ సిచ్యతే సోమయాజ్యేవ సం నయేత్పయో వై సోమః పయః సాంనాయ్యం పయసైవ పయ ఆత్మన్ధత్తే [2]వివా ఏతం ప్రజయా పశుభి రర్ధయతి వర్ధయత్యస్య భ్రాతృవ్యం యస్య హవి ర్నిరుప్తం పురస్తా చ్చన్ద్రమాః (౧)అభ్యుదేతి త్రేధా తణ్డులా న్విభజేద్యే మధ్యమాః స్యుస్తా నగ్నయే దాత్రే పురోడాశ మష్టాకపాలం కుర్యాద్యే స్థవిష్ఠా స్తానిన్ద్రాయ ప్రదాత్రే దధగ్ంశ్చరుం యే ఽణిష్ఠా స్తాన్విష్ణవే శిపివిష్టాయ శృతే చరు మగ్ని రేవాస్మై ప్రజాం ప్ర జనయతి వృద్ధా మిన్ద్రః ప్ర యచ్ఛతి యజ్ఞో వై విష్ణుః పశవః శిపి ర్యజ్ఞ ఏవ పశుషు ప్రతి తిష్ఠతి [3]న ద్వే (౨)యజేత యత్పూర్వయా సంప్రతి యజేతోత్తరయా ఛమ్బట్కుర్యా ద్యదుత్తరయా సంప్రతి యజేత పూర్వయా ఛమ్బట్కుర్యా న్నేష్టి ర్భవతి న యజ్ఞ స్తదను హ్రీతముఖ్యపగల్భో జాయత ఏకామేవ యజేత ప్రగల్భో ఽస్య జాయతే [4]ఽనాదృత్య తద్ద్వే ఏవ యజేత యజ్ఞముఖమేవ పూర్వయా ఽఽలభతే యజత ఉత్తరయా దేవతా ఏవ పూర్వయా ఽవరున్ధ ఇన్ద్రియ ముత్తరయా దేవలోకమేవ (౩)పూర్వయా ఽభి జయతి మనుష్యలోక ముత్తరయా భూయసో యజ్ఞక్రతూ నుపైత్యేషా వై సుమనా నామేష్టి ర్యమద్యేజానం పశ్చాచ్చన్ద్రమా అభ్యుదేత్యస్మి న్నేవాస్మై లోకే ఽర్ధుకం భవతి [5]దాక్షాయణయజ్ఞేన సువర్గకామో యజేత [6]పూర్ణమాసే సం నయేన్మైత్రా

వరుణ్యా ఽఽమిక్షయా ఽమావాస్యాయాం యజేత [7]పూర్ణమాసే వై దేవానాగ్ం సుత స్తేషా
మేత మర్ధమాసం ప్రసుత [8]స్తేషాం మైత్రావరుణీ వశా ఽమావాస్యా యా మనూబన్ధ్యా యత్
(౪)పూర్వేద్యు ర్యజతే వేదిమేవ తత్కరోతి యద్వత్సా నపాకరోతి సదోహవిర్ధానే ఏవ సమ్మి
నోతి యద్యజతే దేవై రేవ సుత్యాగ్ం సంపాదయతి స ఏత మర్ధమాసగ్ం సధమాదం దేవైః
సోమం పిబతి యన్మైత్రావరుణ్యా ఽఽమిక్షయా ఽమావాస్యాయాం, యజతే యైవాసౌ దేవా
నాం వశా ఽనూబన్ధ్యా సో ఏవైషైతస్య [9]సాక్షాద్వా ఏష దేవా నభ్యారోహతి య ఏషాం
యజ్ఞమ్ (౫)అభ్యారోహతి యథా ఖలు వై శ్రేయా నభ్యారూఢః కామయతే తథా కరోతి
[10]యద్యవ విధ్యతి పాపీయా న్భవతి యది నావ విధ్యతి సదృఙ్వ్యావృత్కామ ఏతేన యజ్ఞేన
యజేత క్షురపవి హ్యేష యజ్ఞ స్తాజక్పుణ్యో వా భవతి ప్ర వా మీయతే [11]తస్యైతద్వ్రతం
నానృతం వదే న్నమాగ్ంస మశ్నీయా న్న స్త్రియ ముపేయా న్నాస్య పల్పూలనేన వాసః
పల్పూలయేయు రేతద్ధి దేవాః సర్వం న కుర్వన్తి ॥౬॥

(చన్ద్రమా ద్వే దేవలోకమేవ యద్యజ్ఞం పల్పూలయేయుః షట్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః॥

## వేదార్థదీపిక

**అవతారిక:** చతుర్థానువాకమునందు పురుష భేదము ననుసరించి సాంనాయ్య దేవత రెండు విధములుగాఁ జెప్పఁబడినది. పంచమాను వాకమునందు అభ్యుదయేష్ట్యాదులు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** అసోమయాజీ=సోమయాగము చేయని యతఁడు, (కేవలము దర్శయాగము చేసిన యతఁడు,) న సంనయేత్=సాంనాయ్యమును జేయరాదు. యః=ఏ యజ్వ, అసోమయాజీ=సోమయాగము చేయనివాఁడో, ఏతస్య=ఇతనికి, పయః=పయస్సు, అనాగతం వా=అప్రాప్తము కదా! అసోమయాజీ=సోమయాగము

చేయనివాఁడు, సం నయేత్ యత్=సాంనాయ్యము చేసినచో, సః=అతఁడు, పరిమోషః ఏవ=తస్కరుఁ డగుచునే, అనృతం కరోతి=అన్యాయ్యమును జేయును. అథో=మఱియు, పరైవ సిచ్యతే=(వహ్నియందు హోమము చేయఁబడిన సాంనాయ్యము) నిశ్చయముగ నశించును. తస్మాత్=ఆ కారణమువలన, సోమయాజ్యేవ=సోమయాజియే=(సోమయాగముచేసిన యజ్వయే), సం నయేత్=సాంనాయ్యము చేయవలెను. పయః వై=పయస్సే, సోమః=సోమము. పయః=వయస్సు, సాంనాయ్యమ్=సాంనాయ్యము. (తదా=అప్పుడు, సోమయాజీ=సోమయజ్వ), పయసైవ=పయోరూప సోమము చేతనే, పయః=పయస్సును, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించును. (సాంనాయ్యము=దధి పయోరూపమైన హవిస్సు.)

తాత్పర్యము: దర్శయాగము చేసిన యజ్వ సోమయాగము చేయకపూర్వము సాంనాయ్యమును చేయరాదు. సోమయాగము చేయకపూర్వ మతనికి పయస్సు అప్రాప్తము. సోమము ఓషధి రసము కావున సోమయాగమునకు పూర్వము సోమరసమే అవసరము లేదు. అట్టితటి ఓషధిరస విశేషమైన పయస్సు ఉండుటకు అవకాశమే లేదు. అందువలన అసోమయాజి సాంనాయ్యమును జేయరాదు. చేసినచో నతఁడు తస్కరుఁ డగుచునే అన్యాయ్యము చేసినవాఁ డగును. మఱియు నతఁడు హోమము చేసిన సాంనాయ్యము నశించును. కావున సోమయాజియే సాంనాయ్యము చేయవలెను. పయస్సే సోమము. పయస్సు సాంనాయ్యము. కావున సోమయాజి పయోరూప రసముచేతనే పయస్సు నాత్మయందు ధరించును.

2. అర్థము: యస్య=ఏ యజమానునకు, హవిః=హవిస్సు, నిరుప్తం భవతి=సంపాదితమై యున్నదో, (తతః=పిమ్మట) చన్ద్రమాః=చంద్రుఁడు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, ఉదేతి=ఉదయించుచున్నాఁడో, ఏతమ్=ఈ యజమానుని, చన్ద్రమాః=చంద్రుఁడు, ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువులతోడను, వ్యర్ధయతి వా=అభివృద్ధి హీనునిగా చేయుచున్నాఁడు కదా; అస్య= ఈ యజమానునియొక్క, భ్రాతృవ్యమ్=శత్రువును, వర్ధయతి=వృద్ధి బొందించుచున్నాఁడు. (అతః=ఇందువలన, అభ్యుదయం నిమిత్తీకృత్య=అభివృద్ధిని నిమిత్తముగాఁ జేసికొని) తణ్డులాన్=తండులమును (బియ్యమును), త్రేధా=మూఁడు విధములుగా, విభజేత్=విభాగము చేయవలెను. యే మధ్యమాః=ఏ తండులములు మధ్యమములో, తాన్=ఆ తండులములను, దాత్రే=దాతయగు, అగ్నయే=అగ్నికొఱకు, అష్టాకపాలమ్=ఎనిమిది కపాలము (పాత్రము) లందు సంస్కృతమైన, పురోడాశమ్=పురోడాశమునుగా, కుర్యాత్=చేయవలెను. యే స్థవిష్ఠాః=ఏ తండులములు స్థూలములై నవియో, తాన్=ఆ తండులములను, ప్రదాత్రే=ప్రకృష్ట దాతయగు, ఇన్ద్రాయ==ఇంద్రుని కొఱకు, చరుం దధన్=చరువుగాఁ జేయవలెను. యే=ఏ తండులములు, అణిష్ఠాః=స్వల్పములై నవో, తాన్=ఆ తండులములను, శిపివిష్టాయ=కిరణములచే వ్యాపించియుండునట్టి, విష్ణవే=విష్ణువు కొఱకు, చరుమ్=చరువుగా, శృతే=పక్వము చేయవలెను. (తదా=అప్పుడు,) అగ్నిరేవ=అగ్నియే, అస్మై=ఈ యజమానుని కొఱకు, ప్రజామ్=సంతానమును, ప్ర జనయతి=ప్రకర్షముగా కల్పించును. ఇన్ద్రః=ఇంద్రుఁడు, వృద్ధామ్=ఆ ప్రజను అభివృద్ధి చెందిన దానినిగా, ప్రయచ్ఛతి=ప్రకర్షముగ నిచ్చును. యజ్ఞః=యజ్ఞము, విష్ణుః వై=విష్ణు స్వరూపము కదా! పశవః=పశువులు, శిపి=శిపి శబ్ద వాచ్యములు. (ఏవం సతి=ఇట్లు కాఁగా, యజ్ఞః ఏవ=యజ్ఞమే, పశుషు=పశువులందు, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠిత మగుచున్నది.

తాత్పర్యము: దర్శయాగము చేయనున్న యజమానుఁడు చతుర్థశియందు ప్రాతరగ్నిహోత్రాదికమును నిర్వర్తించి ఆ నాఁడే అమావాస్య యని భ్రాంతి చెంది హవిస్సునిర్వాపము చేసిన పక్షమున చంద్రుఁ డుదయించినచో, (అది అమావాస్య కాదు కనుక) చంద్రుఁడు ఈ యజమానుని ప్రజా పశుశూన్యునిగా చేయును. మఱియు నితని శత్రువును వృద్ధి నొందించును. ఇట్టి పరిస్థితియందు యజమానుఁడు అభ్యుదయమును నిమిత్తముగాఁ జేసికొని తండులములను స్థవిర మధ్యమ అణిష్ఠములు అని మూఁడు విధములుగా విభజించి, వానిలో మధ్యమములైన తండులములతో అష్టాకపాల సంస్కృత పురోడాశముగాఁ జేసి ప్రదాతయగు నగ్నికొఱకు నిర్వాపము చేయవలెను. స్థవిర తండులములతో చరువును జేసి ప్రదాతయగు నింద్రునకు నిర్వాపము చేయవలెను. అది

ష్ఠములైన (మిక్కిలి స్వల్పములైన) తండులములతో చరువుగా పక్వము చేసి ఆ చరువును కిరణములతో వ్యాపించియుండు విష్ణువునకు నిర్వాపము చేయవలెను. అప్పు డగ్ని యీ యజమానునకు సంతానము నిచ్చును. ఇంద్రుఁడు ఆ సంతానమును వృద్ధి నొందించును. యజ్ఞమే విష్ణువు. పశువులు శిప శబ్ద వాచ్య ములు కావున యజ్ఞమే పశువులందు ప్రతిష్ఠిత మగును.

3. అర్థము: ద్వే న యజేత=రెండు పౌర్ణమాసి యాగములు, రెండు దర్శ యాగములు చేయరాదు. పూర్వయా సంప్రతి యజేత యత్=మొదటియాగము బాగుగాఁ జేసినచో, ఉత్తరయా=రెండవ యాగముచే, ఛమ్బట్ కుర్యాత్=వైయర్థ్యము చేసినవాఁ డగును. ఉత్తరయా సంప్రతి యజేత యత్=రెండవ యాగము బాగుగఁ జేసినచో, పూర్వయా=మొదటియాగముచే, ఛమ్బట్ కుర్యాత్=వైయర్థ్యము చేసినవాఁ డగును. ఇష్టిః న భవతి=ద్విరావృత్తమైనది యిష్టి యగుట లేదు. యజ్ఞః న భవతి=అగ్నిష్టోమాది యజ్ఞము అగుట లేదు. తదను=రెండేసి దర్శ పౌర్ణమాస యాగములు చేసిన యనంతరము, (యజమానస్య=యజమానునకు) హ్రీతముఖీ=లజ్జాముఖుఁడు, అపగల్భః=దిట్టతనము లేనివాఁడునగు పుత్రుఁడు, జాయేత=పుట్టును. (అతః=ఇందువలన) ఏకామేవ యజేత=(దర్శయాగమును పౌర్ణమాసి యాగమును) ఒక పర్యాయమే చేయవలెను. అస్య=ఈ యజమానునకు ప్రగల్భః=ధైర్యవంతుఁడైన పుత్రుఁడు, జాయతే=పుట్టును.

తాత్పర్యము: (దర్శపూర్ణమాస యాగములు రెండేసి పర్యాయములు చేయవలెనని సిద్ధాంతము కలదు. ఆ సిద్ధాంతమున కపవాదముగా నిచట పూర్వపక్షము చెప్పఁబడుచున్నది.) దర్శపూర్ణమాస యాగములను రెండేసి పర్యాయములు చేయరాదు. చేసినచో పూర్వయాగము బాగుగ అనుష్ఠింపఁబడినచో రెఁడవ యాగము వ్యర్థ మగును. ఉత్తర యాగము బాగుగా అనుష్ఠింపఁబడినచో పూర్వయాగము వ్యర్థమగును. మఱియు ఇష్టి అధికావృత్తము కావలెనని విధి లేదు కనుక ఇది యిష్టి యని చెప్పుటకు వీలు లేదు. అగ్నిష్టోమాదికమువలె ఇది యాగ మనుటకు వీలు లేదు. ఇట్లు చేసినవానికి లజ్జాముఖుఁడు, ధైర్యము లేనివాఁడునగు పుత్రుఁడు పుట్టును. కావున దర్శపూర్ణమాస యాగములను ఒక పర్యాయమే చేయవలెను. ఇట్టి యజమానునకు ధీరుఁడైన కుమారుఁడు పుట్టును. ఇది పూర్వపక్షము.

4. అర్థము: తత్=ఆ పూర్వోక్త పూర్వ పక్షమును, అనాదృత్య=ఆదరింపక (తిరస్కరించి), ద్వే ఏవ యజేత=రెండు ఇష్టులనే చేయవలెను. సః యజమానః=అట్లు చేసిన ఆ యజమానుఁడు, పూర్వయా=బాగుగ ననుష్ఠితమైన పూర్వేష్టి చేత, యజ్ఞముఖమేవ=యజ్ఞముఖరూప యజ్ఞోపక్రమమును, ఆలభతే=పొందుచున్నాఁడు. ఉత్తరయా=ఉత్తరేషిచేత, యజతే=ప్రకృతియాగ సంపూర్తిని జేయుచున్నాఁడు. పూర్వయా=బాగుగ ననుష్ఠింపఁబడిన పూర్వేష్టి చేత, దేవతాః ఏవ=దేవతలనే, అవ రున్ధే=పొందుచున్నాఁడు. ఉత్తరయా=బాగుగ ననుష్ఠింపఁబడిన ఉత్తరేష్టిచేత, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అవ రున్ధే=పొందుచున్నాఁడు. పూర్వయా=సమ్యగనుష్ఠితమైన పూర్వేష్టిచేత, దేవలోకమేవ=దేవలోకమునే, అభి జయతి=అంతటను జయించుచున్నాఁడు. ఉత్తరయా=సమ్యగనుష్ఠితమైన ఉత్తరేష్టిచేత, మనుష్య లోకమ్=మనుష్యలోకమును, అభి జయతి=అంతటను జయించుచున్నాఁడు. (అపి చ=మఱియు) భూయసః=అనేకములైన, యజ్ఞక్రతూన్=ఏకాహాహీనసత్రరూప యజ్ఞ క్రతువులను, ఉపైతి=పొందుచున్నాఁడు. ఏషా వై=ఇదియే, సుమనాః నామ=సుమనస్ అను పేరుగల, ఇష్టిః=ఇష్టి, అద్య ఈ జానమ్=ఈ ద్వితీయయందు ఇష్టి=చేయుచున్న, యమ్=ఏ యజమానుని (అభిలక్ష్య=అభిలక్షించి), పశ్చాత్=పిమ్మట, చన్ద్రమాః=చంద్రుఁడు, అభ్యుదేతి=అభివృద్ధికరముగ ఉదయించుచున్నాఁడో, అస్మై=ఈ యజమానుని కొఱకు, అస్మిన్ లోకే ఏవ=ఈ లోకమునందే, అర్ధుకమ్=ధనసమృద్ధి, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: తృతీయ మంత్రమునందు చూపఁబడిన పూర్వపక్షమును ఆదరింపక యజమానుఁడు రెండు ఇష్టులను జేయవలెను. ఇందు బాగుగా ననుష్ఠింపఁబడిన పూర్వేష్టిచేత యజమానుఁడు యజ్ఞముఖరూప యజ్ఞోపక్రమ దేవతాలాభ దేవలోకజయము అనెడి మూఁడు ప్రయోజనములను పొందుచున్నాఁడు. ఇట్లే బాగుగ ననుష్ఠింపఁబడిన ఉత్తరేష్టిచేత ప్రకృతి యజ్ఞ సంపూర్తి, ఇంద్రియ లాభము, మనుష్యలోక జయము అను మూఁడు

ప్రయోజనములను పొందుచున్నాఁడు. కావున ఏ ఒక యిష్టివలనఁ గూడ వైయర్థ్యము లేదు. ఇది ప్రత్యేకము ఇష్టి యైనను సామూహికముగ ప్రౌఢ మగుచున్నది. ఈ రెండు ఇష్టుల నాచరించుటవలన యజమానుఁడు అనేకములైన ఏకాహాహీన సత్రరూప యజ్ఞక్రతువులను పొందుచున్నాఁడు. వర్ధిష్ణు చంద్రోదయము సౌమనస్య హేతు వగుటచే ఇదియే 'సుమనస్' అను పేరు గల యిష్టి అని చెప్పఁబడుచున్నది. ఈ ద్వితీయ యందు ఇష్టి నాచరించుచున్న యజమాను నభిలక్షించి పిమ్మట చంద్రుఁ డుదయించుచున్నాఁడు. కావున ఈ యజమానునకు ఈ లోకమునందే ధనసమృద్ధి కలుగుచున్నది.

5. అర్థము: సువర్గకామః=స్వర్గమును కోరు యజమానుఁడు, దాక్షాయణ యజ్ఞేన యజేత=దాక్షాయణ యజ్ఞము చేయవలెను.

తాత్పర్యము: స్వర్గమును కోరు నతఁడు దాక్షాయణ యజ్ఞము నాచరించవలెను. ("సుమనా" అను నిష్టి దర్శపూర్ణమాస యాగములకు గుణవికృతియైన విధముగనే ఈ దాక్షాయణేష్టి కూడ దర్శపూర్ణమాస యాగములకు మఱియొక గుణవికృతి యగుచున్నది. ఈ దాక్షాయణ యజ్ఞము చేయు యజ్వ రెండు పౌర్ణమాసేష్టులను రెండు దర్శేష్టులను చేయవలెను. ఈ నాలుగింటిలో పూర్వ పౌర్ణమాసేష్టియందు అగ్నిదేవతాకము అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును, అగ్నీషోమీయము ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఉత్తర పౌర్ణమాసేష్టియందు అగ్నిదేవతాకము అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును, ఇంద్రదేవతాక దధిని నిర్వాపము చేయవలెను. పూర్వ దర్శేష్టియందు ఆగ్నేయము, అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును, ఇంద్రాగ్ని దేవతాకము ఏకాదశ కపాల సంస్కృతమునగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఉత్తర దర్శేష్టియందు ఆగ్నేయము, అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును, మిత్రావరుణులు దేవతలుగాఁ గల ఆమిక్షను నిర్వాపము చేయవలెను.)

6. అర్థము: పూర్ణమాసే=పూర్ణమాస యాగమునందు, సం నయేత్=సాంనాయ్యమును నిర్వాపము చేయవలెను. (ఇది ఇంద్రదేవతాకమైన దధి.) అమావాస్యాయామ్=ఉత్తర దర్శేష్టియందు, మైత్రావరుణ్యా=మిత్రావరుణులు దేవతలుగాఁ గల, ఆమిక్షయా=ఆమిక్షచేత, యజేత=యాగము చేయవలెను.

తాత్పర్యము: పూర్ణమాస యాగమునందలి ఉత్తర పౌర్ణమాసేష్టియందు సాంనాయ్యమును (ఇంద్ర దేవతాక దధిని) నిర్వాపము చేయవలెను. ఉత్తర దర్శేష్టియందు మిత్రావరుణ దేవతాకమైన ఆమిక్షచే యాగము చేయవలెను. (పంచమ మంత్ర వ్యాఖ్యయందు వివరింపఁబడిన ఉత్తర దర్శపౌర్ణమాసేష్టులందలి ఒక్కొక్క హవిస్సే యిచట విధింపఁబడినది. ఆమి =కాఁచిన వేడి పాలయందు దధి పోయుటవలన ఏర్పడిన పాల విఱుగుడు; సాంనాయ్యము=దధి పయో రూపమైన హవిస్సు.)

7. అర్థము: పూర్ణమాసే వై=పూర్ణమాస యాగమునందే, దేవానామ్=దేవతలయొక్క, (సోమః=సోమము,) సుతః=అభిషుతము, (భవతి=అగుచున్నది.) తేషామ్=ఆ దేవతలకు, ఏతమ్ అర్ధమాసమ్=(పౌర్ణమాసి మొదలు అమావాస్య పర్యంతము గల) ఈ అర్ధమాసము, (సోమః=సోమము,) ప్రసుతః=నిరంతరము ప్రకర్షగా అభిషుతము అగుచున్నది.

తాత్పర్యము: ఇంద్రదేవతాక దధి అనుష్ఠిత మగుటచే పౌర్ణమాస యాగమునందు దేవతలకు సోమము అభిషుత మగుచున్నది. ఆ దేవతలకు పౌర్ణమాసి మొదలు అమావాస్య పర్యంతము అర్ధమాసము సోమయాగ వికృతులందు ప్రతి దినము సోమము నిరంతరము అభిషుత మగుచున్నది. ప్రతిదినము అనుష్ఠింపఁబడుచున్న సోమ వికృతులచే కలుగు ప్రీతి సాంనాయ్యముచేతనే కలుగుచున్నదని యర్థము. (ఇచట పౌర్ణమాస యాగమునందలి సాంనాయ్యము ప్రశంసింపఁబడినది.)

8. అర్థము: అమావాస్యాయామ్=అమావాస్యయందలి, మైత్రావరుణీ=మిత్రావరుణ దేవతాకమైన ఆమిక్ష, తేషామ్=ఆ దేవతలకు, వశా=స్వాధీనము, అనుబన్ధ్యా=అనుబంధితము, (భవతి=అగుచున్నది). పూర్వేద్యుః=(ఉత్తర దర్శేష్టి ననుష్ఠించు దినమునకు (పూర్వ దినమున) ఒక్క ప్రతిపత్తునందు, యజతే యత్=యాగము చేయు

చుండుట యేది కలదో, తత్=దానిచే, (యజమానః=యజమానుఁడు,) వేదిమేవ=సోమయాగ సంబంధియగు వేదినే, కరోతి=చేయుచున్నాఁడు. వత్సాన్=గోవత్సలను, అపాకరోతి యత్=ఆ ప్రతిపత్తునందే మఱల పయో దోహమునకై గోవులనుండి తొలఁగించుచున్నాఁ డనుట యేది కలదో, (తేన=దానిచేత), సదో హవిర్ధానే=సదో హవిర్ధాన మండపములను, సం మినోతి=సంపాదించుచున్నాఁడు. యజతే యత్=(ద్వితీయయందు ప్రాతఃకాలమున అగ్ని దేవతాకమైన అష్టాకపాల సంస్కృత పురోడాశముచే,) యాగము చేయుచున్నాఁ డనుట యేది కలదో, (తేన=దానిచేత) దేవైః=దేవతలచే (ఇష్యమాణామ్=కోరఁబడుచున్న), సుత్యామేవ=సుత్యనే, సంపాదయతి=సంపాదించుచున్నవాఁ డగుచున్నాఁడు. సః=ఆ (అటువంటి) యజమానుఁడు, ఏతమ్=ఈ, అర్ధమాసమ్=(పౌర్ణమాసినుండి అమావాస్యవఱకుఁ గల) అర్ధమాసము, దేవైః=దేవతలతో కూడ, సధమాదమ్=సంతోషముతో కూడుకొనునట్లుగా, సోమమ్=సోమమును, పిబతి=త్రాగుచున్నవాఁ డగుచున్నాఁడు. (తస్మాత్=అందువలన), అమావాస్యాయామ్=అమావాస్యేష్టియందు, మైత్రావరుణ్యా=మిత్రావరుణ దేవతాకమైన, ఆమిక్షయా=ఆమిక్షచేత, యజతే యత్=యాగము చేయుచున్నాఁ డనుట యేది కలదో, యా అసావేవ=ఏ యీ ఆమిక్షయే, దేవానామ్=దేవతలకు, వశా=వశమైనదియు, అనూబన్ధ్యా=అనుబంధితము నైనదో, సో ఏవ ఏషా=ఆ ఈ ఆమిక్షయే, ఏతస్య=ఈ యజమానునకు, (వశా సంపద్యతే=వశ మగుచున్నది.)

తాత్పర్యము: (ఇచట ఉత్తరామావాస్యేష్టియం దనుష్ఠితమైన ఆమిక్ష ప్రశంసింపఁబడుచున్నది.) ఉత్తర దర్శేష్టియం దనుష్ఠితమైన ఆమిక్ష దేవతలకు వశము, అనుబంధితము అగుచున్నది. ఎట్లనఁగా:- యజమానుఁడు శుక్ల ప్రతిపత్తునందు చేసిన యాగ కర్మచేత సోమయాగ సంబంధమైన వేదిని చేసినవాఁ డగుచున్నాఁడు. ఆ ప్రతిపత్తునందే చేసిన వత్సాపాకరణ కర్మచేత సదో హవిర్ధాన మండపములను నిర్మాణము చేసినవాఁ డగుచున్నాఁడు. ద్వితీయయందు ప్రాతఃకాలమున ఆగ్నేయము, అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశముచే చేసిన యాగ ప్రక్రియచేత దేవతలు కోరునట్టి సుత్యనే సంపాదించినవాఁ డగుచున్నాఁడు. అట్టి యజమానుఁడు ఈ పౌర్ణమాసినుండి అమావాస్యవఱకుఁ గల అర్ధమాసము దేవతలతోఁ గూడ సహర్షముగ సోమమును త్రాగినవాఁ డగుచున్నాఁడు. కావున అమావాస్యేష్టియం దనుష్ఠితమైనదియు దేవతలకు వశము, అనుబంధితమునైన ఆ ఆమిక్షయే ఈ యజమానునకు వశ మగుచున్నది. (సోమయాగావసానమునందు దేవతల నిమిత్తమే వశముగాను, అనుబంధితముగాను చేయఁబడుచున్నదియే ఆమిక్ష యని భావము.)

9. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏషామ్=విధి వాక్యోపాత్తులయిన ఈ అగ్న్యాది దేవతలయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, అభ్యారోహతి=బాగుగ అనుష్ఠించుచున్నా[illegible] ఏషః=ఈ యజమానుఁడు, సాక్షాద్వా=సాక్షాత్తుగానే, దేవాన్=దేవతలను, అభ్యారోహతి=పొందుచున్నా[illegible] (బహుకాలము వ్యవధానము లేకుండ దేవ సదృశమైన భోగమును పొందునని భావము.) శ్రేయాన్=రా[illegible]మాత్యాదులవంటి గొప్ప వ్యక్తి, అభ్యారూఢః=ఉత్తమ పదవి నధిష్ఠించినవాఁడై, యథా కామయతే=(తన భృత్యుల యెదుట నాకీ భోగసాధనమును తీసికొని రమ్ము, అని) ఏ విధముగ కోరునో, తథా= ఆ విధముగ, (అయమ్=పూర్వోక్త విధముగ అవృత్తముగ యజ్ఞములను జేసిన ఈ యజమానుఁడు) కరోతి=(మాటిమాటికి ఫల సంపాదనమును) చేయును.

తాత్పర్యము: పూర్వ మంత్రములందు చెప్పఁబడిన విధముగ విధి వాక్యోపాత్తులయిన అగ్న్యాది దేవతలయొక్క యజ్ఞమును బాగుగ ననుష్ఠించిన యజమానుఁడు సాక్షాత్తుగానే దేవతలను పొందును. లోకమునందు రాజామాత్యాదుల వంటి శ్రేష్ఠవ్యక్తి ఉత్తమ పదవిని పొంది తన భృత్యాదుల యెదుట నాకీ భోగసాధనమును తీసికొని రమ్మని కోరువిధముగ ఆవృత్త యాజియగు ఈ యజమానుఁడు మాటిమాటికి ఫలసంపాదనమును చేయును.

10. అర్థము: యజమానః=యజమానుఁడు, అవ విధ్యతి యది=(తాను జేసిన ఇతర యజ్ఞములందు) కొంచెము వైకల్యము చేసినచో, (తదానీమ్=అప్పుడు) పాపీయాన్=(ఇతర యజ్వలకంటె) నికృష్టుఁ డగును. న అవ విధ్యతి యది=వైకల్యమును జేయనిచో, సదృఙ్=(ఇతర యజ్వలతో) సమానుఁడు, (భవతి=అగును).

వ్యావృత్కామః=ఇతరులకంటె నాధిక్యరూప వ్యావృత్తిని కోరు యజమానుఁడు, ఏతేన యజ్ఞేన యజేత=ఈ దాక్షాయణ యజ్ఞమును చేయవలెను. హి=ఏ కారణమువలన, ఏషః యజ్ఞః=ఈ దాక్షాయణ యజ్ఞము, క్షురపవిః=కత్తివలెను, వజ్రాయుధమువలెను తీక్ష్ణమైనదో, (తస్మాత్=ఆ కారణమువలన, ఏతదనుష్ఠాయీ=ఈ యజ్ఞము ననుష్ఠించిన యజమానుఁడు) తాజక్ప్రద్యః వా=అప్పుడే ఇతరులకంటె వ్యావృత్తుఁడే, భవతి=అగును. (ఏతద్విరోధీ=ఇతని విరోధి,) ప్రమీయతే వా=అప్పుడే తనకంటె నికృష్టుఁడే యగును. (లేదా ఈ యజమానుఁడు సమ్యగనుష్ఠానమువలన ఉత్తముఁడు, అనుష్ఠాన వైకల్యమువలన నికృష్టుఁడు అగు ననియు చెప్పవచ్చును.)

తాత్పర్యము: ఒక యజమానుఁడు తా నిదివరలోఁ జేసిన యజ్ఞములలో నేదేని వైకల్యము (లోపము) జరిగినచో ఇతర యజ్వలకంటె నికృష్టుఁ డగును. వైకల్యము లేనిచో ఇతర యజ్వలతో సమానుఁ డగును. ఇతర యజ్వల కంటె నాధిక్యరూప వ్యావృత్తిని గోరినచో నతఁడు ఈ దాక్షాయణ యజ్ఞము నాచరించవలెను. ఈ దాక్షాయణ యజ్ఞము కత్తివలెను వజ్రాయుధమువలెను తీక్ష్ణమైనది కావున, ఈ యజ్ఞము చేసిన యజ్వ అప్పుడే ఇతరులకంటె నాధిక్యరూప వ్యావృత్తి కలవాఁ డగును. ఇతని విరోధి అప్పుడే నికృష్టుఁ డగును. లేదా ఈ యజమానుఁడు సమ్యగనుష్ఠానమువలన ఉత్తముఁడు, వైకల్యమువలన నికృష్టుఁడు అగును.

11. అర్థము: (సః యజ్వా=పూర్వోక్తుఁ డయిన యజ్వ,) అనృతమ్=అసత్యమును, న వదేత్=చెప్పరాదు. మాంసమ్=మాంసమును, న అశ్నీయాత్=భుజింపరాదు. స్త్రియమ్=స్త్రీని, నోపేయాత్=పొందరాదు. అస్య=ఈ యజ్వయొక్క, వాసః=వస్త్రమును, పల్పూలనేన=వస్త్రశుద్ధి సాధనముచేత, న పల్పూలయేయుః=శుద్ధి చేయరాదు. తస్య=ఆ దాక్షాయణ యజ్ఞకర్తకు, ఏతత్=ఇది, వ్రతమ్=వ్రతము, (నియమము) దేవాః=దేవతలు, ఏతత్సర్వమ్=ఈ అనృత వదనాది సర్వమును, న కుర్వన్తి హి=చేయుచుండుట లేదు కదా!

తాత్పర్యము: వైకల్యపరిహారమునకై దాక్షాయణ యజ్ఞకర్త అనృత వదనాదికమును జేయరాదు. ఇది యతనికి వ్రతము. పూజ్యులైన దేవతలు ఈ అనృతవదనాదికమును సర్వమును చేయుచుండుట లేదు కదా!

పంచమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే షష్ఠో౽నువాకః।

మూలము: [1]ఏష వై దేవరథో యద్దర్శపూర్ణమాసౌ యో దర్శపూర్ణమాసా విష్ట్వా సోమేన యజతే రథస్పృష్ట ఏవావసానే వరే దేవానా మవస్య[2]త్యేతాని వా అఙ్గాపరూగ్ంషి సంవత్సరస్య యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే అఙ్గాపరూగ్ంష్యేవ సంవత్సరస్య ప్రతిదధా[3]త్యేతే వై సంవత్సరస్య చక్షుషీ యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే తాభ్యామేవ సువర్గం లోకమను పశ్యతి (౧)[4]ఏషా వై దేవానాం విక్రాన్తి ర్యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే దేవానామేవ విక్రాన్తి మను విక్రమత [5]ఏష వై దేవయానః పన్థా యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే య ఏవ దేవయానః పన్థా స్తగ్ం సమారోహ[6]త్యేతౌ వై దేవానాగ్ం హరీ యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే యావేవ దేవానాగ్ం హరీ తాభ్యామ్ (౨)ఏవైభ్యో హవ్యం వహత్యే[7]తద్వై దేవానా మాస్యం యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే సాక్షాదేవ దేవానా మాస్యే జుహో[8]త్యేష వై హవిర్ధానీ యో దర్శపూర్ణమాసయాజీ సాయం ప్రాత రగ్నిహోత్రం జుహోతి యజతే దర్శపూర్ణమాసా వహరహ ర్హవిర్ధానినాగ్ం సుతో య ఏవం విద్వా న్దర్శపూర్ణమాసౌ యజతే హవిర్ధాన్యస్మీతి సర్వమేవాస్య బర్హిష్యం దత్తం భవతి [9]దేవా వా అహః (3)యజ్ఞియం నావిన్దన్తే దర్శపూర్ణమాసా వపునన్తా వా ఏతౌ పూతౌ మేధ్యౌ యద్దర్శపూర్ణమాసౌ య ఏవం విద్వాన్దర్శపూర్ణమాసౌ యజతే పూతావేవైనౌ మేధ్యౌ యజతే

[10]నామావాస్యాయాం చ పౌర్ణమాస్యాం చ స్త్రియ ముపేయా ద్యదుపేయా న్నిరిన్ద్రియః స్యా

[11]త్సోమస్య వై రాజ్ఞోఽర్ధమాసస్య రాత్రయః పత్నయ ఆసన్తాసా మమావాస్యాం చ పౌర్ణమాసీం

చ నోపైత్ (౪) తే ఏన మభి సమనహ్యేతాం తం యక్ష్మ ఆర్ఛ ద్రాజానం యక్ష్మ ఆరదితి

త ద్రాజయక్ష్మస్య జన్మ యత్పాపీయానభవ త్తత్పాపయక్ష్మస్య యజ్జాయాభ్యా మవిన్ద త్తజ్జాయే

న్యస్య య ఏవ మేతేషాం యక్ష్మాణాం జన్మ వేద నైన మేతే యక్ష్మా విన్దన్తి స ఏతే ఏవ నమస్య

న్నుపాధావ త్తే అబ్రూతాం వరం వృణావహా ఆవం దేవానాం భాగధే అసావ (౫)ఆవదధి దేవా

ఇజ్యాన్తా ఇతి తస్మా త్సదృశీనాగ్ం రాత్రీణా మమావాస్యాయాం చ పౌర్ణమాస్యాం చ దేవా

ఇజ్యన్త ఏతే హి దేవానాం భాగధే భాగధా అస్మై మనుష్యా భవన్తి య ఏవం వేద [12]భూతాని

క్షుధ మఘ్న న్త్సద్యో మనుష్యా అర్ధమాసే దేవా మాసి పితరః సంవత్సరే వనస్పతయ స్తస్మా

దహరహ ర్మనుష్యా అశన మిచ్ఛన్తే ఽర్ధమాసే దేవా ఇజ్యన్తే మాసి పితృభ్యః క్రియతే

సంవత్సరే వనస్పతయః ఫలం గృహ్ణన్తి య ఏవం వేద హన్తి క్షుధం భ్రాతృవ్యమ్ ॥౬॥

(పశ్యతి తాభ్యామహరైదసావ ఫలగ్ం సప్త చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః॥

## వేదార్థదీపిక

**అవతారిక:** పంచమానువాకమునందు అభ్యుదయేష్ట్యాదులయిన మూఁడు ఇష్టులు చెప్పఁబడినవి. ఈ షష్ఠానువాకమునందు దర్శపూర్ణమాస యాగములకు సోమయాగముతోఁ గూడ పౌర్వాపర్యము చెప్పఁబడుచున్నది.

1\. **అర్థము:** దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాస యాగములు అనుట ఏది కలదో, ఏషః వై=ఇదియే, దేవరథః=దేవతల రథము. యః=ఏ యజమానుఁడు, దర్శపూర్ణమాసౌ ఇష్ట్వా=దర్శపూర్ణమాస యాగములను జేసి, సోమేవ యజతే=సోమయాగము చేయునో, (సః=ఆ యజమానుఁడు), దేవానామ్=దేవతల సంబంధియగు, రథ

స్పష్టే=రథముచే స్పష్టమైనదియు, అవసానే=నిశ్చయించుటకు శక్య మైనదియునగు, వరే ఏవ=శ్రేష్ఠమైన మార్గమునందే, అవస్యతి=సోమయాగము చేయుటకు నిశ్చయించుచున్నాఁడు.

**తాత్పర్యము:** దర్శపూర్ణమాస యాగములు దేవతలకు రథమువంటివి. దర్శపూర్ణమాస యాగములు చేసి పిమ్మట సోమయాగము చేయు యజమానుఁడు, దేవతలకు సంబంధించిన రథముచే స్పష్టమైనదియు, అధ్యవసానము చేయుటకు సాధ్యమైనదియు నగు శ్రేష్ఠమైన మార్గమునందే సోమయాగము చేయుటకు నిశ్చయించఁగలఁడు. (లోకమునందు అనేక పర్యాయములు రథముః సంచరించుటచే కంటకావృతమైన మార్గము బాగుగ నలిగినదై ఇది యీ గ్రామమునకు మార్గమని తెలిసికొనుటకు సుఖముగ నిశ్చయించుటకు సాధ్య మగుచున్న విధముగ, దర్శపూర్ణ మాస యాగములు ఇష్టి ప్రకృతులు కావున, ఆ యాగములు అనుష్ఠింపఁబడగానే తత్ప్రయోగము స్వాధీనమగును గావున ఆ దర్శపూర్ణమాసములకు వికృతులును, సోమయాగమునకు అంగములునైన ప్రాయణీయాదులు అంగసహితముగ సుఖముగ ననుష్ఠించుటకు సాధ్యము లగును. దర్శపూర్ణమాస యాగములు అనుష్ఠింపఁబడనిచో సోమయాగ ప్రకరణమునందు దీక్షణీయాది కర్మస్వరూపము మాత్రమే చెప్పఁబడి యుండుటచే వాని యంగములైన ప్రయాజాదుల ననుష్ఠించుటకు సాధ్యము కాదు. దర్శపూర్ణమాసముల ననుష్ఠించిన పిమ్మట సోమయాగము చేయుటకు మహాసౌకర్యము కలదని భావము.)

2. **అర్థము:** దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాసము లనునవి యేవి కలవో, ఏతాని వా=ఇవియే, సంవత్సరస్య=సంవత్సరమునకు, అఙ్గాపరూంషి=అంగములు కనుపులు వంటివి. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములు చేయునో, (సః=అతఁడు) సంవత్సరస్య=సంవత్సరమునకు, అఙ్గాపరూంష్యేవ = అవయవములను కనుపులనే, ప్రతి దధాతి=అనుష్ఠింపఁజేయుచున్నవాఁ డగును.

**తాత్పర్యము:** మనుష్యునకు హస్తపాదాద్యంగములు, మనికట్టు, మోఁచేయి మొదలగు (పర్వములు) కనుపులును ఉన్న విధముగ సంవత్సరమునకు దర్శపూర్ణమాసములు అంగములు కనుపులు వంటివి. అనఁగా=సంవత్సరమునకు పండ్రెండు అమావాస్యలు అంగములు, పండ్రెండు పౌర్ణమాస్యలు కనుపులు, అని భావము. ఈ విషయమును తెలిసికొని అనుష్ఠానము చేయు యజమానుఁడు ఆ యుభయమును బాగుగ అనుష్ఠింపఁ జేసినవాఁడగును. (ఇచట దర్శపూర్ణమాస యాగములు సంవత్సరావయవములుగా ప్రశంసింపఁబడినవి.)

3. **అర్థము:** దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాస యాగము లనునవి యేవి కలవో, ఏతే=ఇవి, సంవత్సరస్య=సంవత్సరమునకు, చక్షుషీ=నేత్రములు. (నేత్రముల వంటివి.) యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములను చేయునో, (సః=ఆ యజమానుఁడు) తాభ్యామేవ=ఆ దర్శపూర్ణమాస యాగము లనెడి నేత్రములచేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అను పశ్యతి=బాగుగ చూచును.

**తాత్పర్యము:** దర్శపూర్ణమాస యాగములు సంవత్సరమునకు నేత్రములవంటివి. ఈ విధమును తెలిసికొని దర్శపూర్ణమాస యాగముల ననుష్ఠించిన యజమానుఁడు ఆ దర్శపూర్ణమాసయాగము లనెడి నేత్రములచేతనే స్వర్గలోకమును చూచును. (దర్శపూర్ణమాస యాగములు సంవత్సరమునకు నేత్రములుగా నభివర్ణింపఁబడినవి.)

4. **అర్థము:** దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాస యాగము లనుట యేది కలదో, ఏషా=ఇది, దేవానామ్=దేవతల యొక్క, విక్రాన్తిః=పరాక్రమము. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనిన వాఁడై, యజేత=యాగము చేయునో, (సః=అతఁడు) దేవానామ్=దేవతలయొక్క, విక్రాన్తిమేవ అను=పరాక్రమము ననుసరించియే, విక్రమతే=పరాక్రమించును.

**తాత్పర్యము:** దర్శపూర్ణమాస యాగములు దేవతల పరాక్రమ స్వరూపములు. ఈ విధముగ తెలిసికొని యాగము చేసిన యతఁడు దేవతల పరాక్రమము ననుసరించియే పరాక్రమించును.

5. అర్థము: దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాస యాగము లనుట యేది కలదో, ఏషః వై=ఇదియే, దేవయానః పన్థాః=దేవతలు పయనించు మార్గము. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములను జేయునో (సః=ఆ యజమానుఁడు), యః ఏవ దేవయానః పన్థాః=ఏది యైతే దేవయాన మార్గమో, తమ్=ఆ మార్గమును, సమారోహతి=బాగుగ నారోహించును.

తాత్పర్యము: దర్శపూర్ణమాస యాగములు దేవతలకు స్వర్గమార్గము వంటివి. ఈ విధముగ తెలిసికొని దర్శపూర్ణమాస యాగములు చేసిన యజమానుఁడు స్వర్గమార్గమునే యధిరోహించును. (ఇచట దర్శపూర్ణమాస యాగములు దేవయాన మార్గములుగ వర్ణింపబడినవి.)

6. అర్థము: దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాస యాగము లనునవి యేవి కలవో, ఏతౌ వై=ఇవియే, దేవానామ్=దేవతలయొక్క, హరీ=అశ్వములు. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములు చేయునో, (సః=అతఁడు), యౌ ఏవ=ఏవి యైతే, దేవానామ్=దేవతలయొక్క, హరీ=అశ్వములో, తాభ్యామేవ=ఆ యశ్వములచేతనే, ఏభ్యః=ఈ దేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహతి=వహించును.

తాత్పర్యము: దర్శపూర్ణమాస యాగములు దేవతలయొక్క అశ్వములవంటివి. ఈ విధమును దెలిసికొని దర్శపూర్ణమాస యాగముల ననుష్ఠించిన యజమానుఁడు ఆ యశ్వములచేతనే ఈ దేవతలకొఱకు హవ్యమును వహించును. (ఇచట దర్శపూర్ణమాస యాగములు దేవతాశ్వములుగా వర్ణింపఁబడినవి.)

7. అర్థము: దర్శపూర్ణమాసౌ యత్=దర్శపూర్ణమాస యాగము లనుట యేది కలదో, ఏతత్ వై=ఇదియే, దేవానామ్=దేవతలయొక్క, ఆస్యమ్=ముఖము (వంటిది). యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములను జేయునో, (సః=ఆ యజమానుఁడు,) సాక్షాదేవ=వ్యవధానము లేకుండఁగానే, దేవానామ్=దేవతలయొక్క, ఆస్యే=ముఖమునందు, జుహోతి=హోమము చేయుచున్నవాఁ డగును.

తాత్పర్యము: దర్శపూర్ణమాస యాగములు దేవతల ముఖము వంటివి. ఈ విధముగ తెలిసికొని దర్శపూర్ణమాస యాగములు చేసిన యజమానుఁడు వ్యవధానము లేకుండఁగనే దేవతల ముఖమునందు హోమము చేసినవాఁడగును.

8. అర్థము: యః దర్శపూర్ణమాస యాజీ=దర్శపూర్ణమాస యాగముల నాచరించిన యే యజమానుఁడు, సాయం ప్రాతః=సాయం ప్రాతకాలములందు, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రము నభిలక్షించి, జుహోతి=హోమము చేయునో, (పర్వణి పర్వణి=ప్రతి పర్వమునందు) దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములను చేయునో, ఏషః వై=ఇతఁడే, హవిర్ధానీ=సోమయాజి. (తదుభయానుష్ఠానేన=ఆయగ్నిహోత్ర దర్శపూర్ణామాసోభయానుష్ఠానముచేత,) హవిర్ధానినామ్=సోమదేవతలకు, సుతః భవతి=సోమము అభిషుత మగును. (సోమాభిషవణము వలన కలుగు ప్రీతి తదుభయానుష్ఠానముచేత దేవతల కిచట కలుగును.) యః=ఏ దర్శపూర్ణమాస యాజి, ఏవం విద్వాన్=ఈ విధముగ (దేవతలకు కలుగఁబోవు సోమయాగ విషయ ప్రీతిని) తెలిసికొనినవాఁడై, (అహం) "హవిర్ధానీ" అస్మి ఇతి=నేను సోమయాజి నగుచున్నానని, (బుద్ధ్వా=తెలిసకొని,) దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాసయాగముల నాచరించునో, అస్య=ఈ యజమానునకు, సర్వమ్=సమస్తమైన, బర్హిష్యమ్=యాగమునం దీయఁ దగినది. దత్తమేవ=ఈయఁబడినదియే, భవతి=అగును.

తాత్పర్యము: ఆధానానంతరము ప్రవృత్తమైన అగ్నిహోత్రమును ప్రతిదినము సాయం ప్రాతః కాలములందు అనుష్ఠించుచు ప్రతి పర్వమునందు దర్శపూర్ణమాస యాగముల ననుష్ఠించు దర్శపూర్ణమాస యాజియే సోమయాజి యగును. తదుభయానుష్ఠానముచేత సోమదేవతలకు ప్రతిదినము సోమము అభిషుత మగుచుండును. (అనఁగా అగ్ని

హోత్ర దర్శపూర్ణమాస ప్రవృత్తిచే ఈ యజ్వ తదనంతర భావియగు సోమయాగమునందు కూడ ప్రవృత్తుఁ డగునని నిశ్చయించుటకు సాధ్య మగుటచే సోమాభిషవణమునందు కలుగు ప్రీతి సోమదేవతల కిచట కలుగు చున్నదని భావము). ఈ విధముగ తెలిసికొని సోమయాజి నగుచున్నానని తెలిసికొని దర్శపూర్ణమాస, యాగములు చేయుచున్న దర్శపూర్ణమాస యాజికి సోమయాగమునం దీయఁదగిన దంతయు నీయఁబడిన దగుచున్నది. (ఇచట దర్శపూర్ణమాస యాగములు సోమయాజిత్వ సంపాదకములుగా నభివర్ణింపఁబడినవి.)

9. అర్థము: దేవాః=దేవతలు, యజ్ఞియమ్=దర్శపూర్ణమాస యజ్ఞముల కర్హమైన, అహః=అహస్సును, నావిన్దన్ వా= తెలిసికొనలేకపోయినారఁట. (తదా=అప్పుడు) తే=ఆ దేవతలు, దర్శపూర్ణమాసౌ=అమావాస్యను, పూర్ణిమను, అపునన్=శోధించిరి. దర్శపూర్ణమాసౌ యత్=అమావాస్య పూర్ణిమలు ఏవి కలవో, తౌ వా=అవియే, పూతౌ= శోధింపఁబడినవియు, మేధ్యౌ=యజ్ఞార్హములునైన, ఏతౌ=ఈ అమావాస్య పూర్ణిమలు. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దర్శపూర్ణమాసౌ యజతే=దర్శపూర్ణమాస యాగములను చేయునో, సః=ఆ యజమానుఁడు, పూతౌ=శోధితములు, మేధ్యౌ=యజ్ఞార్హములునైన, ఏనావేవ=ఈ అమావాస్య పూర్ణిమలనే, (ప్రాప్య=పొంది) యజతే=యాగము చేసినవాఁ డగుచున్నాడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు దర్శపూర్ణమాస యాగములు చేయుట కర్హమైన అహస్సును కనుఁగొనలేకపోయిరి. అప్పుడు వారు అమావాస్యను పూర్ణిమను శోధించి ఆ రెండు దినములను యజ్ఞార్హములుగా తెలిసికొనిరి. అమావాస్యనాఁడు సూర్యుఁడు మాత్రము కనుపట్టును గాన, అది 'దర్శ' అని వ్యవహరింపఁబడుచున్నది. కావున అది 'దర్శ' నామాంకితమైన కర్మకు యోగ్యముగా నిర్ణయింపఁబడినది. పూర్ణిమనాఁడు చంద్ర మండ లము పూర్ణముగా కనఁబడును. కావున అది పూర్ణ నామాంకిత కర్మ కర్హమైనదిగా నిర్ణయింపఁబడినది. ఈ విధముగ తెలిసికొని దర్శపూర్ణమాస యాగములు చేయుచున్న యజమానుఁడు శోధితములు యజ్ఞార్హములు నైన ఈ దర్శపూర్ణమాస దినములనే పొంది యాగము చేసిన వాఁడగుచున్నాఁడు. (ఇచట దర్శపూర్ణమాస యాగార్హ తిథి నిర్ణయము అర్థవాదముచే చెప్పఁబడినది. కావున ఆ తిథులయందే దర్శపూర్ణమాస యాగము లను చేయవలెనని తాత్పర్యము.)

10. అర్థము: (దర్శపూర్ణమాసయాజీ=దర్శపూర్ణమాస యాగములు చేయు యజ్వ,) అమావాస్యాయాం చ=అమావాస్య యందును, పౌర్ణమాస్యాయాం చ=పూర్ణిమయందును, స్త్రియమ్=స్త్రీని, నోపేయాత్=పొందరాదు. ఉపే యాత్ యత్=పొందుచో, నిరిన్ద్రియః=ఇన్ద్రియ రహితుఁడు, స్యాత్=అగును.

తాత్పర్యము: దర్శపూర్ణమాస యాజి అమావాస్యనాఁడు పూర్ణిమనాఁడు స్త్రీసంగమము చేయరాదు. చేయుచో నతఁడు ఇంద్రియ రహితుఁ డగును.

11. అర్థము: సోమస్య రాజ్ఞః=రాజయిన చంద్రునకు, అర్ధమాసస్య=అర్ధమాసముయొక్క, రాత్రయః=రాత్రులు, పత్న్యః= భార్యలుగా, ఆసన్=ఉండిరి. తాసామ్=వారిలో, అమావాస్యాం చ=అమావాస్యరాత్రిని, పౌర్ణమాసీం చ= పూర్ణిమారాత్రిని, (సః=ఆ చంద్రుఁడు) నోపైత్=పొందలేదు. తే=ఆ పూర్ణిమామావాస్య రాత్రులు, ఏనమ్= ఈ చంద్రుని, అభి సమనహ్యేతామ్=అభిముఖముగ సంభోగముకొఱకు నిర్బంధించినవి. తమ్=ఆ చంద్రుని, క్షయ వ్యాధి, ఆర్ఛత్=పొందెను. రాజానమ్=రాజును ('రాజు' అనునది చంద్రుని పేరు.) యక్ష్మ= క్షయ వ్యాధి, ఆరత్ ఇతి=పొందినది కనుక, తత్=అది, రాజయక్ష్మస్య='రాజయక్ష్మ' అను పేరునకు, జన్మ=జన్మ (అభవత్=అయినది). పాపీయాన్ యత్ అభవత్=(చంద్రుఁడు ప్రజాపతియెదుట చేసిన శప థము నతిక్రమించుటవలన,) పాపియగుటచే, పాపయక్ష్మస్య=పాపయక్ష్మమునకు, తత్=ఆ జన్మ, (అభవత్= అయినది). యత్=ఏ కారణమువలన, జాయాభ్యామ్=భార్యల (నిమిత్తముగా) వలన, అవిన్దత్=(చం ద్రుఁడు) పొందెనో, తత్=అందువలన, జాయేన్యస్య జన్మ అభవత్=జాయేన్యమునకు జన్మఅయినది. యః= ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, ఏషామ్=ఈ, యక్ష్మాణామ్=యక్ష్మ (క్షయ) వ్యాధులయొక్క, జన్మ=పుట్టు కను, వేద=తెలిసికొనెనో, ఏనమ్=ఈ తెలిసికొనిన వానిని, ఏతే యక్ష్మాః=ఈ వ్యాధులు, న విన్దన్తి=పొం

దవు. సః=ఆ చంద్రుఁడు, ఏతే ఏవ=ఈ అమావాస్య పూర్ణిమ రాత్రులనే, నమస్యన్=నమస్కరించుచు, ఉపాధావత్=సమీపమునకు పరుగిడెను (సమీపించెను). "ఆవమ్=మేము, ('ఆవామ్' అని లౌకిక సంస్కృత ప్రయోగము,) దేవానామ్=దేవతలయొక్క, భాగధే=హవిర్భాగమును ధరించినవారమై, అసావ=ఉందుము. అవదధి=మమ్ము నాశ్రయించి, దేవాః=(అగ్న్యాది) దేవతలు, ఇజ్యాన్తాః=యాగోద్దిష్టులు కావలెను. ఇతి=అని, వరం వృణావహై=వరమును కోరుచున్నాము. ఇతి=అని, తే=ఆ అమా పూర్ణిమ రాత్రులు, అబ్రూతామ్=పలికినవి. తస్మాత్=అందువలన, సదృశీనాం రాత్రీణామ్=అమా పూర్ణిమా రాత్రులతో సమానమైన రాత్రులలో, అమావాస్యాయాం చ=అమావాస్యయందును, పౌర్ణమాస్యాం చ=పూర్ణిమయందును, దేవాః=దేవతలు, ఇజ్యన్తే=యాగము చేయఁబడుచున్నారు (యాగోద్దిష్ట లగుచున్నారు). ఏతే=ఈ అమా పూర్ణిమలు, దేవానామ్=దేవతలయొక్క, భాగధే హి=హవిర్భాగమును ధరించునవి కదా! యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ అమా పూర్ణిమల హవిర్భాగ ధారిత్వము ఏర్పడిన విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్మై=ఇతనికొఱకు, మనుష్యాః=మనుష్యులు, (అందఱు,) భాగధాః=హవిర్భాగమును వహించినవారై, భవన్తి=భాగమును ప్రదానము చేసిన వారగుచున్నారు.

తాత్పర్యము: చంద్రునకు కృష్ణపక్షరాత్రులు ఒక వర్గముగాను శుక్లపక్షరాత్రులు ఒక వర్గముగాను అయి భార్యలుగానుండిరి. (కృష్ణపక్ష రాత్రివర్గము అమావాస్యగాను, శుక్లపక్ష రాత్రివర్గము పూర్ణిమగాను ఇచట నిర్దేశింపఁబడినది.) చంద్రుఁడు అమా పూర్ణిమలను పొందలేదు. ఆ రాత్రులే ఈ చంద్రుని సంభోగముకొఱకు నిర్బంధించినవి. ఆ రాత్రులు చంద్రుని బలాత్కారముగ అనుభవించినవి. అందువలన చంద్రునకు యక్ష్మ(క్షయవ్యాధి) సోకినది. రాజా=చంద్రుఁడు. రాజును యక్ష్మపొందుటచే 'రాజయక్ష్మ' అను వ్యవహార మేర్పడినది. చంద్రుఁడు తాను చేసిన శపథము నుల్లంఘించి పాపి యయ్యెను. అట్టి పాపికి యక్ష్మ రోగము సోకుటచే అది పాపయక్ష్మమైనది. ఈ యక్ష్మవ్యాధి జాయల నిమిత్తముగా నేర్పడుటచే జాయేన్యమని వ్యవహరింపఁబడినది. (ఈ కథ 2 కాం.3 ప్ర.5 అనువాకమున వివరింపఁబడినది.) పాపయక్ష్మ రాజయక్ష్మ వ్యాధుల ఉత్పత్తి విధమును దెలిసికొనిన వానిని ఆ యక్ష్మవ్యాధులు సోకవు. అప్పుడు ఆ చంద్రుఁడు ఈ అమా పూర్ణిమా రాత్రులనే నమస్కరించుచు వారిని చేరెను. "మేము ఉభయులమే దేవతల హవిర్భాగములను వహింతుము. మమ్ము ఆశ్రయించియే దేవతల నుద్దేశించి యాగము చేయవలెను. మేము ఈ వరమును కోరుచున్నాము" అని ఆ అమా పూర్ణిమలు పలికిరి. ఆ కారణమువలన సాటి రాత్రులన్నిటిలో అమావాస్యయందు పూర్ణిమయందు మాత్రమే దేవతల నుద్దేశించి యాగములు చేయఁబడుచున్నవి. ఈ అమా పూర్ణిమలు దేవతల హవిర్భాగమును వహించునవి కదా! ఈ విధమును తెలిసికొనినవానికి మనుష్య లందఱు హవిర్భాగమును ధరింపఁజేసి యిచ్చుచున్నారు.

12. అర్థము: భూతాని=మనుష్యాది సర్వప్రాణులు, క్షుధమ్=ఆఁకలిని, అఘ్నన్=చంపినవి. (కథమితి చేత్=ఎట్లనఁగా,) మనుష్యాః=మనుష్యులు, సద్యః=వెంటనే (అనుదినము), దేవాః=దేవతలు, అర్ధమాసే=అర్ధమాసమునందు, పితరః=పితృదేవతలు, మాసి=మాసమునందును, వనస్పతయః=పనస మామిడి మొదలగు వృక్షములు, సంవత్సరే=సంవత్సరమందును, (క్షుధమ్ అఘ్నన్=ఆఁకలిని చంపినవి.) తస్మాత్=ఆ కారణమువలన, మనుష్యాః=మనుష్యులు, అహః=ప్రతిదినము, అశనమ్=అన్నమును, ఇచ్ఛన్తే=కోరుచున్నారు. దేవాః=దేవతలు, అర్ధమాసే = అర్ధమాసమునందు, (అమావాస్యయందు, పూర్ణిమయందు) ఇజ్యన్తే = యాగము చేయఁబడుచున్నారు (యాగమునం దర్పింపఁబడిన హవిస్సును ఆహారముగా తీసికొనుచున్నారు). పితృభ్యః=పితృదేవతలకొఱకు, మాసి=మాసమునందు (ప్రతి అమావాస్యయందు,) క్రియతే=(పిండపితృయజ్ఞము) చేయబడుచున్నది. సంవత్సరే=సంవత్సరమునందు, వనస్పతయః=ఆమ్ర పనసాది వృక్షములు, ఫలమ్=ఫలమును, గృహ్ణన్తి=గ్రహించుచున్నవి. యః=ఎవఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనెనో, సః=అతఁడు, క్షుధమ్=క్షుద్రూపమైన, భ్రాతృవ్యమ్=శత్రువును, హన్తి=చంపును.

**తాత్పర్యము:** మనుష్యాది ప్రాణులందరు ఆఁకలిని చంపిరి. ఎట్లనఁగా మనుష్యులు ప్రతిదినము ఆహారమును భుజించుచు ఆఁకలిని చంపుచున్నారు. దేవతలు పక్షమున కొకమారు చేయు దర్శపూర్ణమాసేష్టులందు వేల్చఁబడిన హవిస్సును గ్రహించుచు ఆఁకలిని సంహరించుచున్నారు. పితృదేవతలు మాసమున కొక పర్యాయము అమావాస్యయందు చేయఁబడుచున్న పిండ పితృయజ్ఞమునం దీయఁబడుచున్న పిండముల నాహారముగాఁ గైకొని ఆఁకలిని పోఁగొట్టుకొనుచున్నారు. మామిడి పనస మొదలగు వృక్షములు సంవత్సరమున కొక పర్యాయము ఫలమును గ్రహించి (ఫలోత్పత్తి కలుగుట క్షున్నివారణ సూచకము.) ఆఁకలిని చంపుకొనుచున్నవి. ఈ పద్ధతిని తెలిసికొనిన యతఁడు క్షుద్రూప శత్రువును సంహరించును. (పూర్వోక్త విషయమే మనుష్యాది సామ్యోపన్యాసముచే నిచట ప్రశంసింపఁబడినది.)

షష్ఠానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]దేవా వై నర్చి న యజుష్యశ్రయన్త తే సామన్నేవాశ్రయన్త హిం కరోతి సామైవాకర్హిం కరోతి యత్రైవ దేవా అశ్రయన్త తత ఏవైనాన్ప్రయుఙ్క్తే హిం కరోతి వాచ ఏవైష యోగో హిం కరోతి ప్రజా ఏవ తద్యజమానః సృజతే [2]త్రిః ప్రథమామన్వాహ త్రిరుత్తమాం యజ్ఞస్యైవ తద్బర్సమ్ (౧)నహ్యత్యప్రస్రగ్ంసాయ [3]సంతత మన్వాహ ప్రాణానా మన్నాద్యస్య సంతత్యా అథో రక్షసా మపహత్యై [4]రాథంతరీం ప్రథమా మన్వాహ రాథంతరో వా అయం లోక ఇమమేవ లోక మభి జయతి [5]త్రిర్వి గృహ్ణాతి త్రయ ఇమే లోకా ఇమానేవ లోకానభి జయతి [6]బార్హతీ ముత్తమా మన్వాహ బార్హతో వా అసౌ లోకో ఽముమేవ లోకమభి జయతి [7]ప్ర వః (౨)వాజా ఇత్యనిరుక్తాం ప్రాజాపత్యా మన్వాహ యజ్ఞో వై ప్రజాపతి ర్యజ్ఞమేవ ప్రజాపతి మారభతే [8]ప్ర వో వాజా ఇత్యన్వాహాన్నం వై వాజో ఽన్నమేవావ రున్ద్ధే [9]ప్ర వో వాజా ఇత్యన్వాహ తస్మాత్ప్రాచీనగ్ం రేతో ధీయతే [10]ఽగ్న ఆయాహి వీతయ ఇత్యాహ తస్మాత్ప్రతీచీః ప్రజా జాయన్తే [11]ప్ర వో వాజాః (౩)ఇత్యన్వాహ మాసా వై వాజా అర్ధమాసా అభిద్యవో దేవా హవిష్మన్తో గౌ ర్ఘృతాచీ యజ్ఞో దేవా ఞ్జిగాతి యజమానః సుమ్నయు [12]రిద మసీదమసీత్యేవ యజ్ఞస్య ప్రియం ధామావ రున్ద్ధే [13]యం కామయేత సర్వ మాయు రియాదితి ప్ర వో వాజా ఇతి తస్యానూచ్యాగ్న ఆయాహి వీతయ ఇతి సంతత ముత్తర మర్ధర్చ మాల భేత (౪)ప్రాణేనైవాస్యాపానం దాధార సర్వ మాయురేతి [14]యో వా అరత్నిగ్ం సామిధేనీనాం

వేదారత్న్యా నేవ భ్రాతృవ్యం కురుతే ఉర్ధర్చౌ సం దధాత్యేష వా అరత్నిః సామిధేనీనాం య

ఏవం వేదారత్న్యా నేవ భ్రాతృవ్యం కురుత [15]ఋషేర్‌ఋషేర్వా ఏతా నిర్మితా యత్సామిధేన్య

స్తా యదసంయుక్తాః స్యుః ప్రజయా పశుభి ర్యజమానస్య వి తిష్ఠేర న్నర్ధర్చౌ సం దధాతి

సంయునక్త్యేవైనా స్తా అస్మై సంయుక్తా అవరుద్ధాః సర్వా మాశిషం దుహ్రే ॥౭॥

(ఋర్సం వో జాయన్తే ప్ర వో వాజా అభీత దధాతి సం దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమప్రపాఠకే సప్తమోఽనువాకః॥

## వేదార్థ దీపిక

**అవతారిక:** పూర్వోక్తములైన ఆరు అనువాకములందు అధ్వర్యుఁడు నిర్వహింపవలసిన కర్మకలాపము చెప్పఁబడినది. ఈ యుత్త రానువాకములందు హోత నిర్వహింపవలసిన కర్మకలాపము వివక్షింపఁ బడుచున్నది. మొదట ఈ సప్తమాష్టమాను వాకములందు సామిధేనీ మంత్రములు వ్యాఖ్యానింపఁబడుచున్నవి. ఈ సామిధేనీమంత్రములు బ్రాహ్మణమువందలి తృతీయకాండగత పంచమ ప్రపాఠకమునం దభిహితములైనవి.

1. **అర్థము:** దేవాః=దేవతలు, ఋచి=ఋక్కునందు, న అశ్రయన్త వై=పూర్వము సంతుష్టులు కాలేదఁట! యజుషి=యజు స్సునందు, నాశ్రయన్త=సంతుష్టులు కాలేదు. సామన్ ఏవ=సామమునందే, అశ్రయన్త=సంతుష్టులైరి. (తతః=అందువలన, హోతా=హోత,) హిం కరోతి = (ప్రథమ పర్యాయము) "హిమ్" అను శబ్దము నుచ్చ రించవలెను. (తేన=ఆ హిం శబ్దోచ్చారణముచేత, సః=ఆ హోత), సామైవ=సామమునే, అకః=చేసినవాఁ డయ్యెను. హిం కరోతి=(ద్వితీయ పర్యాయము) హిం శబ్దోచ్చారణము చేయవలెను. యత్రైవ=ఏ సామమునందైతే, దేవాః=దేవతలు, అశ్రయన్త=సంతుష్టులైరో, తతః ఏవ=ఆ సామమువలననే, ఏనాన్=ఈ దేవతలను, (హోతా=హోత), ప్రయుఙ్క్తే=ప్రకర్షగా సంతోషింప జేయుచున్నాఁడు. (హోత హింకారము చేయుచు దేవతలను సంతోషపెట్టుచున్నాఁడని భావము.) హిం కరోతి=(తృతీయ పర్యాయము) హిం శబ్దోచ్చారణము చేయవలెను. తేన=ఆ హింకారముచేత,) వాచః ఏవ=సామాశ్రయమైన ఋగ్రూప వాక్కు నకే, ఏషః యోగః=ఈ సంబంధము, భవతి=అగుచున్నది. (హోతా=హోత), హిం కరోతి=హింకారమును జేయవలెను. తత్=ఆ తృతీయ హింకారోచ్చారణముచేత, యజమానః=యజమానుఁడు, ప్రజాః ఏవ= ప్రజలనే, సృజతే=సృష్టించినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** పూర్వము దేవతలు ఋక్కులందుఁగాని, యజుస్సునందుఁ గాని సంతుష్టి నొందక సామమువందే సంతోష పడిరఁట! అందువలన హోత సామిధేనీ ఋక్కును పఠించినపుడు మూఁడు పర్యాయములు "హిమ్" అని ఉచ్చరించవలెను. ప్రథమోచ్చారణముచేత సామమే చేయఁబడిన దగుచున్నది. ద్వితీయోచ్చారణము చేత సామాశ్రయమైన ఋగ్రూపవాక్కునకు సంబంధ మేర్పడుచున్నది, తృతీయోచ్చారణముచేత యజ మానుఁడు ప్రజలను సృజించినవాఁ డగుచున్నాఁడు. హోత హింకారము చేయుచు దేవతలను సంతోషపటుచు చున్నాఁడు. (అనఁగా హోత సామిధేనీ ఋక్కులను పఠించునపుడు భూః, భువః, సువః అను మూఁడు

వ్యాహృతులను పలికి పిమ్మట మూఁడు పర్యాయములు హింకారము చేయవలెను.)

2\. అర్థము: (హోతా=హోత), ప్రథమామ్=మొదటి సామిధేనీ ఋక్కును, త్రిః=మూఁడు పర్యాయములు, ఉత్తమామ్=చివరిదైన పదునొకండవ సామిధేనీ ఋక్కును, త్రిః=మూఁడు పర్యాయములు, అన్వాహ=పఠించవలెను. తత్=ఆ సామిధేనీ ఋక్కులలో ఆద్యంతములను త్రిరావృత్తి చేయుటచేత, అప్రస్రంసాయ=జారిపోకుండుటకై, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, బర్సమేవ=ఆద్యంతములనే, నహ్యతి=బంధించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: హోత మొదటి సామిధేనీ ఋక్కును చివరి సామిధేనీ ఋక్కును త్రిరావృత్తము చేయవలెను. ఇట్లు త్రిరావృత్తి చేయుటచే జారిపోకుండుటకై యజ్ఞముయొక్క ఆద్యంతములను బంధించినవాఁ డగుచున్నాఁడు. (లోకమునందు ధాన్యమును మోయుటకై భారవాహకుఁడు ఆ ధాన్యమును వస్త్రమునం దుంచి ఆ వస్త్రము యొక్క ఆద్యంతములైన అంచులను మూఁడు మారులు ముడి వేయువిధముగ నిచట కూడ యజ్ఞమును వహించుటకై ఆద్యంత సామిధేనీ ఋక్కులను త్రిరావృత్తములు చేయుటచే యజ్ఞముయొక్క ఆద్యంతములను బంధించినవాఁ డగునని భావము.)

3\. అర్థము: ప్రాణానామ్=(యజమానుని) ప్రాణములయొక్కయు, అన్నాద్యస్య=భోజ్యవస్తువుయొక్కయు, సంతత్యై=సంపదకొఱకు, అథో=మఱియు, రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=నాశముకొఱకు, సంతతమ్=అవిచ్ఛిన్నముగా, అన్వాహ=సామిధేనీ ఋగుచ్చారణము చేయవలెను.

తాత్పర్యము: పూర్వోక్త సామిధేనీ ఋక్కు యొక్క సంతతోచ్చారణమువలన యజమానునకు ప్రాణ సంతతి, భోజ్యవస్తు సంతతియు సంభవించుటయే కాక, రాక్షస వినాశము కూడ కలుగును.

4\. అర్థము: (హోతా=హోత), ప్రథమామ్=మొదటిదైన, రాథంతరీమ్, రాథంతరీ ఋక్కును, అన్వాహ=త్రివారము ఉచ్చరించవలెను. అయం లోకః=ఈ భూలోకము, రాథంతరః వా=రాథంతరము కదా! తతః=ఆ కారణముచే, (యజమానః=యజమానుఁడు) ఇమం లోకమేవ=ఈ భూలోకమునే, అభి జయతి=అంతటను జయించును.

తాత్పర్యము: ఒకానొక సామ శాఖా విశేషమునందు "ప్ర వో వాజాః" అనెడి ప్రథమ సామిధేనీ ఋక్కునందు రథంతర సామము గానము చేయఁబడుటచే ఈ ప్రథమ ఋక్కునకు 'రాథంతరి' అను వ్యవహార మేర్పడినది. రథంతర సామ యుక్తమైన కర్మచే భూలోకమును సంపాదింప వీలగును కావున, భూలోకమునకు రాథంతరమని వ్యవహారము కలిగినది. రాథంతరి ఋక్కును త్రివారము అనుస్యూతముగ పఠించుటచే రాథంతర మనెడి భూలోక జయము కలుగును.

5\. అర్థము: (హోతా=హోత, తృతీయస్యాః ఋచః=మూఁడవ సామిధేని ఋక్కుయొక్క, ఉచ్చారణే=ఉచ్చారణమునందు) త్రిః=మూఁడు మారులు, విగృహ్ణాతి=విగ్రహము చేయవలెను. ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=మూఁడు. (యజమానః=యజమానుఁడు), ఇమాన్ లోకానేవ=ఈ ముల్లోకములనే, అభి జయతి=అంతటను జయించును.

తాత్పర్యము: పదునొకండు సామిధేనీ ఋక్కులలో మూఁడవ ఋక్కు నుచ్చరించునపుడు హోత మూఁడు మారులు వ్యవధానమును గ్రహించవలెను. అనఁగా=ప్రథమమున ఋక్కుయొక్క ప్రథమపాదమును ఉచ్చరించి కొంచెము కాలము పఠనము ఆపవలెను. పిమ్మట అర్ధ ఋక్కు పఠనము కాఁగానే ఉచ్చారణము కొంచెము కాలము ఆపవలెను. తరువాత ఋక్కుయొక్క ఉత్తరార్ధమునందు ఉపరితన మంత్రముయొక్క పూర్వార్ధమును దీనితో కలిపి తదంతమునందు తృతీయ విగ్రహము చేయవలెను. ఇట్లు చేసినచో, యజమానుఁడు మూఁడు విగ్రహములచేత ముల్లోకముల నంతటను జయించును. ఈ లోకములు పృథివ్యంతరిక్ష సువర్లోకము లనుపేరుతో త్రిసంఖ్యాకములు. (విగ్రహము చేయుట=విరమించుట.)

ము: బార్హతమ్='బార్హతి' యను పేరు గల, ఉత్తమామ్=ఉత్తమ (తృతీయ సామిధేనీ) ఋక్కును, అన్వాహ=(అనుస్యూతముగ మూఁడు మారులు) పఠించవలెను. అసౌ లోకః=ద్యులోకము, బార్హతః వా=బార్హత మనుపేరు గలది కదా! ఏవం కృతే సతి=ఇట్లు చేయఁగా, యజమానః=యజమానుఁడు) అముం లోకమేవ=స్వర్గలోకమునే, అభి జయతి=అంతటను జయించును.

ము: పూర్వ మంత్రమున తృతీయ ఋక్పఠనమున విగ్రహము విధింపఁబడినది. ఆ తృతీయ ఋక్కును పఠించవలెనని ఈ మంత్రము తృతీయ ఋక్పఠనమును విధించుచున్నది. పదునొకండు సామిధేనీ ఋక్కులలో మూఁడవ ఋక్కునందు "బృహచ్ఛోచా యవిష్ఠ్యా" అని బృహ చ్ఛబ్ద ముండుటవలన ఈ మూఁడవ ఋక్కు 'బార్హతి' యనఁబడినది. ఈ మంత్రముతో కూడిన కర్మచే స్వర్గలోకము సాధ్య మగుటచే స్వర్గలోకము బార్హతమని వ్యవహరింపఁబడినది. ప్రథమ ద్వితీయ ఋక్కులకు తృతీయ ఋక్కు చివరిది కావున, ఈ తృతీయ ఋక్కు 'ఉత్తమ' యని చెప్పఁబడినది. ఏతదృక్పఠనముచే యజమానుఁడు స్వర్గలోకమును పొందును. తృతీయ ఋక్కునకు, తృతీయ లోకమునకు 'బార్హత' అను నామ సాదృశ్యము చూపఁబడినది.

ము: అనిరుక్తామ్=దేవ విశేష నామ నిర్దేశము చేయఁబడనిది యగు "ప్ర వో వాజాః ఇతి" ప్ర వో వాజా' అనెడి, ప్రాజాపత్యామ్=ప్రజాపతి సంబంధియగు ప్రథమ సామధేనీ ఋక్కును, అన్వాహ=(పూర్వోక్త విధముగ) పఠించవలెను. యజ్ఞః=యజ్ఞము, ప్రజాపతిః వై=ప్రజాపతి స్వరూపము కదా! (తథా పఠితే సతి=పై విధముగ ప్రథమ సామిధేనీ ఋక్కు పఠింపఁబడినది కాఁగా, యజమానః=యజమానుఁడు), ప్రజాపతిమ్ ఏవ=యజ్ఞరూపమే అయిన ప్రజాపతిని, ఆరభతే=ప్రారంభించినవాఁ డగుచున్నాఁడు.

ము: సామిధేనీ ఋక్కులలో "ప్ర వో వాజాః" ఇత్యాదికము ప్రథమ ఋక్కు. సృష్టికి పూర్వము ప్రజాపతికి రూప విశేషము లేదు కావున, ప్రజాపతి సృష్టమైన దేవవిశేష నామనిర్దేశము లేని 'ప్ర వో వాజాః" ఇత్యాది ఋక్కును హోత పఠించవలెను. ఆ ఋక్కునందు ఏ దేవతయొక్క నామము కూడ పేర్కొనఁబడలేదు కావున అది అనిరుక్త యగును. యజ్ఞము కూడ ప్రజాపతి సృష్టము కావున అది ప్రజాపతి స్వరూపము. కావున ప్రజాపతి సృష్టమైన మంత్రముయొక్క ప్రథమ పఠనముచేత యజమానుఁడు యజ్ఞ స్వరూపమే యైన ప్రజాపతిని ఆరంభించినవాఁ డగును.

ము: అన్నం వై=అన్నమే, వాజః=వాజ శబ్దార్థము. "ప్ర వో వాజాః" ఇతి అన్వాహ='ప్ర వో వాజా' ఇత్యాది ఋక్కును పఠించుటచేత, యజమానః=యజమానుఁడు, అన్నమేవ=అన్నమునే, అవ రున్ధే=పొందును.

ము: అన్నశబ్దార్థకమైన వాజ శబ్దము కలిగియుండిన "ప్ర వో వాజాః" ఇత్యాది ఋక్కును పఠించుటచేత యజమానుఁడు నిశ్చయముగ అన్నమును పొందును.

ము: "ప్ర వో వాజాః" ఇతి అన్వాహ="ప్ర వో వాజాః" ఇత్యాది ఋక్కును పఠించవలెను. తస్మాత్=తదుచ్చారణమువలన, ప్రాచీనమ్=ప్రముఖ రేతోవర్తి యగు యోషిచ్ఛరీరమునందు పోవునటువంటి, రేతః=రేతస్సు, ధీయతే=గర్భాశయమునందు స్థాపింపఁబడును.

ము: "ప్ర వో వాజాః" ఇత్యాది ఋక్కునందు ప్ర శబ్దము కలదు. తత్ప్రశబ్దోచ్చారణమువలన ప్రముఖమైన రేతోవర్తియగు యోషిచ్ఛరీరమునందు పోవునట్టి రేతస్సు గర్భాశయమునందు స్థాపించఁబడుచున్నది. (ఇచట ఋక్కునందలి ప్ర శబ్దోచ్చారణము ప్రశంసింపఁబడినది.

ము: "అగ్న ఆయాహి వీతయే" ఇతి ఆహ=ప్రథమ సామిధేని ఋక్కుయొక్క చరమపాదముతోఁ గూడ "అగ్న ఆయాహి వీతయే' అనెడి ద్వితీయ సామిధేని ఋక్కుయొక్క ప్రథమ పాదమును పఠించవలెను. తస్మాత్=(ఆ ఋక్కునందు) 'ఆయాహి' అని యుండుటవలన, ప్రతీచీః=ప్రత్యఙ్ముఖ సదృశులైన, ప్రజాః=ప్రజలు, జాయన్తే=పుట్టుదురు.

తాత్పర్యము: "అగ్న ఆయాహి వీతయే। గృణానో హవ్యదాతయే। నిహోతా సత్సి బర్హిషి"=ఇది రెండవ సామిధేనీ ఋక్కు. హే అగ్నే!=ఓ యగ్నీ!, హవ్యదాతయే=యజమానుని హవిస్సును దేవతల కిచ్చుటకొఱకు, వీతయే=దేవతలు హవిస్సును భక్షించుటకొఱకును, గృణానః=(యజమానుఁడు దేవతలకు హవిస్సు నిచ్చుచున్నాఁడు. దేవతలారా! ఆ హవిస్సు మీరు భక్షించఁదగినది.) అని చెప్పుచున్నవాఁడవై, ఆయాహి=రమ్ము. (ఆగత్య=వచ్చి, హోతా=ఆహ్వానించువాఁడ వగుచు, బర్హిషి=ఈ యజ్ఞమునందు, నిషత్సి=కూర్చుండుము అని ఈ రెండవ సామిధేని కర్థము. ఇందలి ప్రథమ పాదమును ప్రథమ ఋక్కుయొక్క చరమ పాదముతోఁ గూడ పఠించవలెను. ఇందు 'ఆయాహి' అని చెప్పుటవలన ప్రత్యఙ్ముఖ సదృశులైన ప్రజలు పుట్టుదురు.

11. అర్థము: "ప్ర వో వాజా అభిద్యవః హవిష్మన్తో ఘృతాచ్యా। దేవాఞ్జిగాతి సుమ్నయుః." ఇది ప్రథమ సామిధేనీ ఋక్కు. హే దేవాః!=ఓ దేవతలారా! వః=యుష్మదీయులైన ఋత్విగ్యజమానులు, ప్రవర్తన్తే=యజ్ఞమునందు ప్రవర్తించుచున్నారు. వాజాః=గమనశీలములైన మాసములు, అభిద్యవః=అంతటను పూర్వ పక్ష రూపముచేతను ఉత్తర పక్ష రూపముచేతను ప్రకాశించుచున్న అర్ధమాసములు, హవిష్మన్తః=హవిర్భాక్కు లగు దేవతలును, ఘృతాచ్యా సహ=యాగ సాధన భూత ఘృతము నిచ్చునట్టి గోవుతోఁ గూడ, అనుకూలాః=అనుకూలురై, ప్రవర్తన్తామ్=ప్రవర్తించుదురు గాక. కిం చ=మఱియు, అయం యజ్ఞః=ఈ యజ్ఞము దేవాన్=దేవతలను, జిగాతి=పొందుఁగాక. యజమానః=యజమానుఁడు, సుమ్నయుః=సుఖేచ్ఛ కలవాఁడు, భవతు=అగుఁగాక. ఇది ప్రథమ సామిధేని ఋక్కున కర్థము. ఈ పదునొకండవ మంత్రము ప్రథమ సామిధేని ఋక్కులోని పదముల కర్థవివరణము చేయుచున్నది. "ప్ర వో వాజా ఇతి అను ఆహ" "ప్ర వో వాజాః" అను ఋక్కును పఠించవలెను. మాసాః వై=చైత్రాది మాసములే, వాజాః=వాజ శబ్ద వాచ్యములు. అర్ధమాసాః=అర్ధమాసములు, అభిద్యవః=అభిద్యవ శబ్ద వాచ్యములు. హవిష్మన్తః=హవిర్భాక్కులు, దేవాః=దేవతలు. గౌః=గోవు, ఘృతాచీ=ఘృతాచీ శబ్ద వాచ్యము. యజ్ఞః=యజ్ఞము, దేవాన్=దేవతలను, జిగాతి=పొందుఁగాక, యజమానః=యజమానుఁడు, సుమ్నయుః=సుఖేచ్ఛ కలవాఁడు, భవతు=అగుఁగాక.

తాత్పర్యము: వజన్తి=గచ్ఛన్తి క్రమేణ ప్రవర్తన్తే ఇతి వాజాః=చైత్రాది మాసములు. క్రమముగ ప్రవర్తించుచున్నవి, అని వ్యుత్పత్త్యర్థము. మిగిలిన పదముల యర్థము సమన్వయ పూర్వకముగ అర్థమునందే వివరించఁబడినది. తాత్పర్యము సులభము.

12. అర్థము: (హే అగ్నే! సామిధేనీ ఋక్కులచే సమిధ్యమానమైన ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) ఇదమ్=ఈ మాసముల యొక్క స్వరూపము, అసి=అగుచున్నావు. ఇదమ్=ఈ అర్ధమాసములయొక్క స్వరూపము, అసి=అగుచున్నావు. దేవతలయొక్క స్వరూపము అగుచున్నావు. ఇత్యేవ=అనియే "ప్ర వో వాజాః" అను మంత్రముయొక్క తాత్పర్యము. (అనేన=ఈ తాత్పర్యముచేత, యజమానః=యజమానుఁడు), యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ప్రియం ధామ=ప్రజ్వలించుచున్న అగ్ని స్వరూపమైన ఆహుతి స్థానమును, అవ రున్ద్ధే=పొందుచున్నాఁడు. (సంపాదించుచున్నాఁడు.)

తాత్పర్యము: సామిధేనీ ఋక్కులచే ప్రజ్వలించుచున్న ఓ యగ్నీ! నీవు ఈ మాసముల యొక్కయు, అర్ధమాసముల యొక్కయు (పక్షములయొక్క) దేవతలయొక్కయు స్వరూప మగుచున్నావు, అనియే "ప్ర వో వాజాః" అను మంత్రము యొక్క తాత్పర్యము. ఈ తాత్పర్యముచేత యజమానుఁడు యజ్ఞముయొక్క ప్రజ్వలించుచున్న అగ్ని స్వరూపమైన ఆహుతి స్థానమును సంపాదించినవాఁ డగుచున్నాఁడు.

13. అర్థము: (హోతా=హోత,) యమ్=ఏ యజమాను నుద్దేశించి, ("అయమ్=ఈ యజమానుఁడు) సర్వమ్=సంపూర్ణమైన, ఆయుః=ఆయువును, ఇయాత్ ఇతి=పొందుఁగాక" అని, కామయేత=కోరునో, తస్య (ఆయుష్ప్రాప్తయే) = ఆ యజమానునియొక్క ఆయుష్ప్రాప్తికొఱకు, "ప్ర వో వాజాః" ఇతి అనూచ్య = 'ప్ర వో వాజాః" అను ప్రథమ సామిధేనీ ఋక్కును పఠించి, సంతతమ్=విచ్ఛిత్తి రహితముగా, "అగ్న

ఆయాహి వీతయే " ఇతి ఉత్తరమ్ అర్ధర్చమ్="అగ్న ఆయాహి వీతయే" అనెడి ఉత్తర (రెండవ) సామిధేనీ ఋక్కుయొక్క పూర్వ భాగమును, ఆలభేత=ఉపక్రమించవలెను. (తేన=ఆ సాంతత్యముచేత) అస్య=ఈ యజమానునియొక్క, ప్రాణేన సహ=ప్రాణవాయువుతోఁ గూడ, అపానమ్=అపానవాయువును, (హోతా=హోత), దాధార=ధరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. (తేన=ఆ ధారణముచేత, యజమానః=యజమానుఁడు,) సర్వమ్=సమస్తమైన, ఆయుః=ఆయువును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'యజమానుఁడు సంపూర్ణాయువును పొందుఁగాక' యని ఏ యజమానుని ఉద్దేశించి హోత కోరునో, ఆ యజమానునకు సంపూర్ణమైన ఆయువు లభించుటకై "ప్ర వో వాజాః" -అను ప్రథమ సామిధేనీ ఋక్కును పఠించి వ్యవధానము లేకుండగ వెంటనే "అగ్న ఆయాహి వీతయే" అను ఋక్కుయొక్క ప్రథమ పాదమును పఠించవలెను. అవిచ్ఛిన్నముగ నుచ్చరించుటచేత హోత వెలుపలకు వెళ్లుచున్న యజమానుని యొక్క ప్రాణవాయువుతోఁ గూడ లోపలకు పోవుచున్న అపానవాయువును ధరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ఆ ధారణముచేత యజమానుఁడు సంపూర్ణాయువును పొందుచున్నాఁడు.

14. అర్థము: యో వా=ఏ యజమానుఁడైతే, సామిధేనీనామ్=సామిధేనీ ఋక్కులయొక్క, అరత్నిమ్=అరత్నిని (మోఁచేతి నుండి చిటికెన ప్రేలికొనవఱకు చాచిన భాగమునకు అరత్ని యని పేరు.) వేద=తెలిసికొనెనో, (సః=అతఁడు,) భ్రాతృవ్యమ్ = శత్రువును, అరత్నా వేవ=అరత్నియందే, కురుతే=(ఉండునట్లు) చేసికొనుచున్నాఁడు. అర్ధర్చౌ=ఋక్కుల అర్ధభాగముల రెండింటిని, సం దధాతి=సంధానము చేయవలెను. ఏషః వా=ఇదియే, సామిధేనీనామ్=సామిధేనీ ఋక్కులయొక్క, అరత్నిః=అరత్ని, యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనెనో, (సః=అతఁడు,) అరత్నా వేవ=అరత్నియందే, భ్రాతృవ్యమ్=శత్రువును, కురుతే=ఉండునట్లు చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వమంత్రమునఁ జెప్పఁబడిన విధముగ రెండు సామిధేనీ ఋక్కుల అర్ధ భాగములను వ్యవధానము లేకుండ పఠించుట సామిధేనుల అరత్ని యనఁబడును. ఈ విధమును దెలిసికొనిన యజమానుఁడు శత్రువును తన యరత్నిలోనికి తీసికొనిన వాఁడగును.

15. అర్థము: సామిధేన్యః యత్=సామిధేనీ ఋక్కులు ఏవి గలవో, ఏతాః=ఈ ఋక్కులు, ఋషేః ఋషేః=ఆ యా ఋషుల వలన, నిర్మితాః వా=నిర్మింపఁబడినవి కదా ! తాః=ఆ సామిధేనీ ఋక్కులు, అసంయుక్తాః యత్=సంధానము చేయఁబడనివి యైనచో, యజమానస్య=యజమానునియొక్క, ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువులతోడను, వి తిష్ఠేరన్=వియుక్తములై యుండును. (తతః=అందువలన,) అర్ధర్చౌ=ఋక్కుల అర్ధ భాగములను, సం దధాతి=సంధానము చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా, సః=ఆ హోత), ఏనాః=ఈ సామిధేనులను, సం యునక్తి ఏవ=సంయోజనము చేసినవాఁడే యగుచున్నాఁడు. సంయుక్తాః=సంయుక్తములైన, తాః=ఆ సామిధేనులు, అస్మై=ఈ యజమానునికొఱకు, అవరుద్ధాః=పొందఁబడినవై, సర్వామ్=సమస్తమైన, ఆశిషమ్=ఆశీస్సును, దుహ్రే=కల్పించుచున్నవి (సంపాదించుచున్నవి).

తాత్పర్యము: అతీంద్రియ దృష్టి కలవాఁడు ఋషి. అటువంటి ఋషి ఒక్కొక్క సామిధేనీ ఋక్కును ఈశ్వరానుగ్రహముచే చూచి తత్సంప్రదాయ పరంపరను నిర్మించెను. "యుగాన్తే ఽన్తర్హితాన్ వేదా న్సేతిహాసా న్మహర్షయః। లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతాః స్వయంభువా" అని స్మృతులలోఁగూడ చెప్పఁబడినది. భిన్న భిన్న ఋషులనుండి ప్రవృత్తములైన ఆ సామిధేనులు సంయుక్తములు కానిచో యజమానునియొక్క ప్రజలతోడను పశువులతోడను వియుక్తములై యుండును. ప్రజా పశుసమృద్ధి హేతువులు కావని భావము. తత్పరిహారమునకై పూర్వసామిధేని యొక్క ఉత్తరార్ధమును ఉత్తర సామధేనియొక్క పూర్వార్ధమును కలిపి వ్యవధానము లేకుండ నుచ్చరించవలెను. అట్లు చేసినచో హోత ఈ సామిధేనులను సంధానము చేసినవాఁడే యగును. ఆ విధముగ సంయోజితములైన ఆ సామిధేనులు యజమానునకు సర్వాశీస్సును సంపాదించును.

సప్తమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]అయజ్ఞో వా ఏష యో ఽసామా ఽగ్న ఆయాహి వీతయ ఇత్యాహ రథంతరస్యైష వర్ణ స్తం
త్వా సమిద్భి రఙ్గిర ఇత్యాహ వామదేవ్యస్యైష వర్ణో బృహదగ్నే సువీర్య మిత్యాహ బృహత
ఏష వర్ణో యదేతం తృచ మన్వాహ యజ్ఞమేవ తత్సామన్వన్తం కరో[2]త్యగ్ని రముష్మింల్లోక
ఆసీ దాదిత్యోఽస్మి న్తావిమౌ లోకావశాన్తౌ (౧)ఆస్తాం తే దేవా అబ్రువ న్నేతేమౌ వి పర్యూ
హామేత్యగ్న ఆ యాహి వీతయ ఇత్యస్మింల్లోకే ఽగ్ని మదధు ర్బృహదగ్నే సువీర్య మిత్య
ముష్మిం ల్లోక ఆదిత్యం తతో వా ఇమౌ లోకా వశామ్యతాం యదేవ మన్వాహానయో ర్లోకయోః
శాన్త్యై శామ్యతో ఽస్మా ఇమౌ లోకౌ య ఏవం వేద [3]పఞ్చదశ సామిధేనీ రన్వాహ పఞ్చదశ
(౨)వా అర్ధమాసస్య రాత్రయో ఽర్ధమాసశః సంవత్సర ఆప్యతే [4]తాసాం త్రీణి చ శతాని
షష్టి శ్చాక్షరాణి తావతీః సంవత్సరస్య రాత్రయో ఽక్షరశ ఏవ సంవత్సర మాప్నోతి [5]నృమే
ధశ్చ పరుచ్ఛేపశ్చ బ్రహ్మవాద్య మవదేతా మస్మిన్దారావార్ద్రే ఽగ్నిం జనయావ యతరో నౌ
బ్రహ్మీయానితి నృమేధో ఽభ్యవదత్స ధూమ మజనయ త్పరుచ్ఛేపో ఽభ్యవద త్సో ఽగ్ని
మజనయ దృష ఇత్యబ్రవీత్ (౩)యత్సమావద్విద్వ కథా త్వమగ్ని మజీజనో నాహమితి
సామిధేనీనా మేవాహం వర్ణం వేదేత్యబ్రవీ ద్యద్ఘృతవత్పద మనూచ్యతే స ఆసాం వర్ణ స్తం
త్వా సమిద్భి రఙ్గిర ఇత్యాహ సామిధేనీష్వేవ తజ్జ్యోతి ర్జనయతి [6]స్త్రియ స్తేన యదృచ
స్త్రియ స్తేన యద్గాయత్రియః స్త్రియ స్తేన యత్సామిధేన్యో వృషణ్వతీ మన్వాహ (౪)తేన

పుగ్ంస్వతీ స్తేన సేన్ద్రా స్తేన మిథునా [7]అగ్ని ర్దేవానాం దూత ఆసీ దుశనాకావ్యో ఽసురా

ణాం తౌ ప్రజాపతిం ప్రశ్న మైతాగ్ం స ప్రజాపతి రగ్నిం దూతం వృణీమహ ఇత్యభి

పర్యావర్తత తతో దేవా అభవ న్పరా ఽసురా యస్యైవం విదుషో ఽగ్నిం దూతం వృణీ

మహ ఇత్యన్వాహ భవత్యాత్మనా పరా ఽస్య భ్రాతృవ్యో భవ[8]త్యధ్వరవతీ మన్వాహ

భ్రాతృవ్య మేవైతయా (౨)ధ్వరతి [9]శోచిష్కేశ స్తమీమహ ఇత్యాహ పవిత్ర మేవైతద్యజమాన

మేవైతయా పవయతి [10]సమిద్ధో అగ్న ఆహుతేత్యాహ పరిధిమేవైతం పరి దధాత్యస్కన్దాయ

యదత ఊర్ధ్వ మభ్యాదధ్యా ద్యథా బహిః పరిధి స్కన్దతి తాదృగేవ త[11]త్త్రయో అగ్నయో

హవ్యవాహనో దేవానాం కవ్యవాహనః పితృణాగ్ం సహ రక్షా అసురాణాం త ఏతర్హ్యా శగ్ం

సన్తే మాం వరిష్యతే మామ్ (౬)ఇతి వృణీధ్వగ్ం హవ్యవాహన మిత్యాహ య ఏవ దేవానాం

తం వృణీత [12]ఆర్షేయం వృణీతే బన్ధోరేవ నైత్యథో సంతత్యై [13]పరస్తా దర్వాచో వృణీతే

తస్మా త్పరస్తా దర్వాఞ్చో మనుష్యా న్పితరో ఽను ప్ర పిపతే ॥ ౭॥

(అశాన్తావాహ పఞ్చదశా బ్రవీదన్వాహైతవా వరిష్యతే నా మేకాన్న త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమప్రపాఠకే ఽష్టమో ఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు సామిధేనీ ఋక్కులు కొన్ని అత్యంత విస్తరముగ వ్యాఖ్యాతము లైనవి. ఈ అష్టమానువాకమునందు అవశిష్ట సామిధేనులు వ్యాఖ్యానింపఁబడుచున్నవి.

1. అర్థము: యః=ఏ యజ్ఞము, అసామా=సామరహితమో, ఏషః=ఇది, అయజ్ఞః వా=ముఖ్య యజ్ఞము కానిదియే. "అగ్న ఆ యాహి వీతయే" ఇతి ఆహ="అగ్న ఆ యాహి వీతయే" అను రెండవ సామిధేనీ ఋక్కు చెప్పఁబడినది. ఏషః=ఇది, రథంతరస్య=రథంతర సామమునకు, వర్ణః=వర్ణము. "తం త్వా సమిద్భి రఙ్గిరః" ఇతి ఆహ=

'తం త్వా' ఇత్యాది తృతీయ సామిధేని ఋక్కు చెప్పఁబడినది. ఏషః=ఇది, వామదేవ్యస్య=వామదేవ్య సామమునకు, వర్ణః=వర్ణము, ''బృహదగ్నయే సువీర్యమ్'' ఇతి అహ=బృహదగ్నయే ఇత్యాది చతుర్థ సామిధేనీ ఋక్కు చెప్పఁబడినది. ఏషః=ఇది, బృహతః=బృహత్సామమునకు, వర్ణః=వర్ణము. ఏతం తృచమ్= ఈ మంత్ర సముదాయమును, అన్వాహ యత్=అనుసరించి పఠించినచో, తత్=ఆ మంత్రపాఠముచేత, (హోతా=హోత,) యజ్ఞమ్=యజ్ఞమును, సామన్వన్తమేవ=సామము కలదిగానే, కరోతి=చేయుచున్నాఁడు. (వర్ణ మనఁగా రహస్యమైన తేజస్సు, అని యిచట అర్థము.)

తాత్పర్యము: సామము లేని యజ్ఞము ముఖ్య యజ్ఞము కానేరదు. పూర్వోక్తములైన సామిధేని ఋక్కులలో రెండవది యైన "అగ్న ఆ యాహి వీతయే" అను ఋక్కు రథంతర సామమునకు వర్ణము. ''తం త్వా సమిద్భి రఙ్గిరః'' అను మూఁడవ ఋక్కు వామదేవ్య సామమునకు వర్ణము. ''బృహదగ్నే సువీర్యమ్'' అను నాల్గవ ఋక్కు బృహత్సామమునకు వర్ణము. హోత ఈ మంత్రసముదాయమును పఠించినచో యజ్ఞమును సామ వంతముగానే చేసినవాఁడగును. దర్శ పూర్ణమాస యజ్ఞము సామరహిత మైనది. కావున ఏతత్తృచ పాఠముచేత ఆ దర్శపూర్ణమాస యజ్ఞమును సామవంతముగఁ జేసినవాఁ డగును. ప్రథమ ద్వితీయ సామి ధేనీ ఋక్కుల కిదివరలో అర్థము వ్రాయఁబడినది. "తం త్వా సమిద్భి రఙ్గిరః। ఘృతేన వర్ధయామసి। బృహచ్ఛోచా యవిష్ఠ్య" హే అఙ్గిరః=ఓ అగ్నీ!, తం త్వా=దేవతల కాహ్వాతవైన ఆ నిన్ను, సమిద్భిః= సమిధలచేతను, ఘృతేన=ఆజ్యముచేతను, వర్ధయామసి=వృద్ధిపొందించుచున్నాను. హే యవిష్ఠ్య != యువతముఁడవైన ఓ యగ్నీ!, బృహత్=జ్వాలలు అధిక మగునట్లు, శోచా=(శోచ)ప్రజ్వలించుము. ఇది మూఁడవ సామిధేనీ ఋక్కున కర్థము. "స నః పృథుశ్రవాయ్యమ్। అచ్ఛా దేవ వివాససి। బృహదగ్నే సువీర్యమ్।" హే అగ్నే దేవ!=ఓ యగ్ని దేవా!, సః(త్వమ్)=ఆ(అటువంటి)నీవు, నః=మాకొఱకు, పృథుం= విస్తీర్ణమైనదియు, శ్రవాయ్యమ్=దేవతలు వినుటకు యోగ్యమైనదియునగు ఈ కర్మను, అచ్ఛా=అభిముఖ ముగాఁ జేసి, బృహత్=జ్వాలాధిక్యము కలుగునట్లుగను, సువీర్యమ్=హూయమాన హవిస్సు మంచి దహన సామర్థ్యము కలిగి యుండునట్లుగను, వివాససి=విభాతము చేయుము (ప్రకాశింపఁజేయుము). (ఇది నాల్గవ సామిధేనీ ఋక్కున కర్థము).

2. అర్థము: (పురా=పూర్వము), అగ్నిః=అగ్నిదేవుఁడు, అముష్మిన్ లోకే=ద్యులోకమునందు, ఆసీత్=ఉండెను. ఆదిత్యః=సూర్యుఁడు, అస్మిన్=ఈ భూలోకమునందు, ఆసీత్=ఉండెను. (తదా=అప్పుడు) ఇమౌ లోకౌ=ఈ భూలోక ద్యులోకములు, అశాన్తే=శాంతి లేనివిగా (క్షుభితములై), ఆస్తామ్=అయినవి. (తం క్షోభం దృష్ట్వా=ఆ క్షోభను జూచి), దేవాః=దేవతలు. అబ్రువన్=(పరస్పరము ఈ విధముగ) పలికిరి. (''యూయం సర్వే=మీ రందఱు), ఆ ఇత=రండు. ఇమౌ=ఈ అగ్న్యాదిత్యులను, వి పర్యూహామ=విపరివృత్తులనుగ స్థాపించుదము." ఇతి=అని, "అగ్న ఆ యాహి వీతయే" ఇతి="అగ్న ఆ యాహి వీతయే" అను సామి ధేనీ ఋక్కుచేత, అగ్నిమ్=అగ్నిని, అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, అదధుః=స్థాపించిరి. "బృహదగ్నే సువీర్యమ్" ఇతి="బృహదగ్నే సువీర్యమ్" అను సామిధేనీ ఋక్కుచేత, ఆదిత్యమ్=సూర్యుని, అముష్మిన్ లోకే=ద్యులోకమునందు, అదధుః=స్థాపించిరి. తతః వా=ఆ విపర్యావృత్తివలననే, ఇమౌ లోకౌ=ఈ భూలోక ద్యులోకములు, అశామ్యతామ్=శాంతపడినవి. ఏవమ్=ఈ క్రమముగ, అన్వాహ యత్=పఠించినచో, (సః పాఠః=ఆ పాఠము), అనయోః లోకయోః=ఈ భూ సువ ర్లోకములయొక్క, శాన్త్యై=శాంతికొఱకు, భవతి= అగును. యః=ఏ యజ్వ, ఏనమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్మై=ఈ యజమానుని కొఱకు, ఇమౌ లోకౌ=ఈ భూ సువ ర్లోకములు, శామ్యతః=శాంతము లగును.

తాత్పర్యము: పూర్వము అగ్ని ద్యులోకమునందును, ఆదిత్యుఁడు భూలోకమునందును ఉండిరఁట. స్వర్గలోక నివాసులు అమృతాశనులు కనుక వారికి పాకాపేక్ష లేకుండుటచే వారికి అగ్నియొక్క ఆవశ్యకత లేదు. కేవలము ప్రకా శముకొఱకు ఆదిత్యుఁడు కావలసియుండెను. కాని ఆ ఆదిత్యుఁడు భూలోకమునం దుండెను. భూలోక వాసు లకు పాకాపేక్ష యుండుటచే అగ్ని అవసరము. ఆ యగ్ని ద్యులోకమునం దుండెను. ఈ కారణముచే ఆ

రెండు లోకములందు క్షోభ యేర్పడెను. దేవతలు ఆ క్షోభను చూచి వారందఱు ఒకచోట సమావిష్టులై అగ్నిని భూలోకమునందును, ఆదిత్యుని స్వర్గలోకమునందును స్థాపించుద మని నిశ్చయించి "అగ్న ఆ యాహి వీతయే" అను సామిధేనీ ఋక్కును పఠించి అగ్నిని భూలోకమునందును, "బృహదగ్నే సువీర్యమ్" అను సామిధేనీ ఋక్కును పఠించి ఆదిత్యుని ద్యులోకమునందును స్థాపించిరి. ఆ కారణమువలన ఈ భూ సువర్లోకములు శాంతించినవి. ఆ ఉభయ లోక నివాసులకు స్వ స్వ కార్యసిద్ధి కలుగుటయే శాంతి. కావున పూర్వోక్త క్రమముగ ఈ ఋక్కులను పఠించినచో ఈ లోకములు శాంతి వహించును. ఈ విధముగ తెలిసికొనిన యతనికై ఈ లోకములు శాంతి వహించును.

3. అర్థము: పఞ్చదశ సామిధేనీః=పదునైదు సామిధేనీ ఋక్కులను, అన్వాహ=పఠించవలెను. అర్ధమాసస్య=అర్ధమాసము యొక్క (పక్షముయొక్క), రాత్రయః=రాత్రులు, పఞ్చదశ వా=పదునైదు కదా! అర్ధమాసశః=అర్ధమాసముల పద్ధతి వలన, సంవత్సరః=సంవత్సరము, ఆప్యతే=పొందఁబడుచున్నది.

తాత్పర్యము: పూర్వము సామిధేనీ ఋక్కులు "పదునొకండు" అని చెప్పఁబడినది. పదునొకండవ ఋక్కునకు వికల్పముగ మఱియొకటి చెప్పఁబడినది. "ఆ జుహోత దువస్యత" అను సామిధేని పదునొకండవది. దీనికి వికల్పముగ "త్వం వరుణ ఉత మిత్రో అగ్నే!" అను సామిధేని చెప్పఁబడినది. దీనితో పన్రెండు ఋక్కు లయినవి. వీనిలో ఆద్యంత ఋక్కులను త్రిరావృత్తిచేసి పఠించవలెనని పూర్వము చెప్పఁబడినది. అందువలన మొత్తము సామిధేనీ ఋక్కుల సంఖ్య పంచదశ అయినది. అర్ధమాస మనఁగా ఒక పక్షము దినములు, ఈ అర్ధమాసమునకు పదునైదు రాత్రు లుండును. సామిధేనుల సంఖ్య, అర్ధమాస రాత్రుల సంఖ్యయు సమానము లైనవి. ఈ సంఖ్యా సామ్యముచే ఈ అర్ధ మాస రాత్రులకు సామిధేనీ ఋగ్రూపత్వ మేర్పడుచున్నది. ఒక్కొక్క అర్ధమాసమునందలి పంచదశ రాత్రులందున్న అర్ధమాసములను చతుర్వింశత్యావృత్తి చేయుటచే ($15 \times 24 = 360$) సంవత్సరము లభించుచున్నది.

4. అర్థము: తాసామ్=ఆ పంచదశ సంఖ్యాకములైన సామిధేనీ ఋక్కులకు (గాయత్రీ చ్ఛన్దస్కము లగుటచేత), త్రీణి శతాని=మూఁడు శతములు, చ=మఱియు, షష్టిః చ=అరువదియు, అక్షరాణి=అక్షరములు, సంపద్యన్తే=ఏర్పడుచున్నవి. సంవత్సరస్య=సంవత్సరముయొక్క, రాత్రయః=రాత్రులు. తావతీః=ఆ మాత్రము సంఖ్య కలవియే. అతః=ఇందువలన, అక్షరశః ఏవ=అక్షరముల సంఖ్యను బట్టియే, సంవత్సరమ్=సంవత్సరమును, ఆప్నోతి=పొందుచున్నది.

తాత్పర్యము: పంచదశ సామిధేనీ ఋక్కులు గాయత్రి చ్ఛందస్సు కలవగుటచేతను, గాయత్రీ చ్ఛందస్సు ఇరువదినాలుగక్షరములు కల దగుటచేతను ఒక్కొక్క సామిధేని చతుర్వింశత్యక్షర సంఖ్యాకము కాఁగా, మొత్తము పంచదశ సామిధేనుల అక్షరసంఖ్య షష్ట్యుత్తర త్రిశత (360) సంఖ్యగా ఏర్పడుచున్నది. సంవత్సరములయొక్క రాత్రుల సంఖ్య కూడ షష్ట్యుత్తర త్రిశత మగుచున్నది. ఈ విధముగ అక్షర సంఖ్యకు సంవత్సరప్రాప్తి యేర్పడినది.

5. అర్థము: నృమేధః చ=నృమేధుఁడను ఋత్విజుఁడును, పరుచ్ఛేపః చ=పరుచ్ఛేపుఁడను ఋత్విజుఁడును, బ్రహ్మవాద్యమ్ అవదేతామ్=మంత్రసామర్థ్య విషయమైన వాదమును జేసిరి. "నౌ=మనలో, యతరః=ఎవఁడు, బ్రహ్మీయాన్=సామిధేనీ మంత్రమునందు అత్యంత కుశలుఁడో, (తాదృశం నిశ్చేతుమ్=అటువంటివానిని నిశ్చయించుటకు, సామిధేనీమన్త్రి మనుస్మరన్=సామిధేనీ మంత్రము ననుక్షణము స్మరించుచు), అస్మిన్=ఈ, ఆర్ద్రే దారౌ=ఈ తడిగానున్న కొయ్యయందు, అగ్నిమ్=అగ్నిని, జనయావ=పుట్టించుదము, ఇతి=అని, (ప్రతిజ్ఞామ్=ప్రతిజ్ఞను, అకురుతామ్=చేసిరి.) నృమేధః=నృమేధుఁడను ఋత్విజుఁడు, (ఆర్ద్రం కాష్ఠమ్) అభి=తడిగానున్న కాష్ఠము నభిలక్షించి, (మన్త్రమ్=సామిధేనీ మంత్రమును,) అవదత్=చెప్పెను. సః=ఆ నృమేధుఁడు, ధూమమ్=పొగను, అజనయత్=పుట్టించెను. పరుచ్ఛేపః=పరుచ్ఛేపుఁడను ఋత్విజుఁడు, అభి=ఆర్ద్రకాష్ఠము నభిలక్షించి, అవదత్=సామిధేనీ మంత్రమును చెప్పెను. సః=ఆ పరుచ్ఛేపుఁడు, అగ్నిమ్=

అగ్నిని, అజనయత్=పుట్టించెను. (తదానీమ్=అప్పుడు, నృమేధః=నృమేధుఁడు, పరుచ్ఛేపం ప్రతి=పరుచ్ఛేపుని గూర్చి) "ఋషే!=ఓ ఋషి!, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. (అపి చ=మఱియు), యత్=ఏ కారణము వలన, సమావద్విద్వ=మనకు సామిధేనీ వేదనము సమానమే. త్వమ్=నీవు. అగ్నిమ్=అగ్నిని, అజీజనః=పుట్టించితివి. అహమ్=నేను, న=పుట్టించలేదు. కథా?=ఎందువలన? ఇతి=అని," "అహమ్=నేను, సామిధేనీనామేవ=ఆ సామిధేనులయొక్కయే, వర్ధం వేద=రహస్యమైన తేజస్సును తెలిసికొంటిని," ఇతి=అని, పరుచ్ఛేపః=పరుచ్ఛేపుఁడు, అబ్రవీత్=పలికెను. కిం తత్తేజః?=ఆ తేజస్సు ఏది?, ఇతి చేత్=అనినచో, ఘృతవత్పదమ్ అనూచ్యతే=ఘృత శబ్దోపేతమైన మంత్రపాదము పఠింపంబడుచున్న దనుట యేది కలదో, సః=ఆ అనూచ్యమాన మంత్రపాదము, ఆసామ్=ఈ సామిధేనులయొక్క, వర్ధః=సారమైన తేజస్సు. "తం త్వా సమిద్భి రఙ్గిర ఇత్యాహ"="తం త్వా సమిద్భి రఙ్గిర" అను మంత్రపాఠము, సామిధేనీష్వేవ=సామిధేనులందే, తత్ జ్యోతిః=ఆ సారమయిన తేజస్సును, జనయతి=పుట్టించుచున్నది.

తాత్పర్యము: నృమేధ పరుచ్ఛేపులను నామధేయములు గల ఋత్విజులు మంత్ర సామర్థ్యమును గూర్చి వాదము చేసిరి. "మనలో ఎవఁడు సామిధేనీ మంత్రమున అత్యంత కుశలుఁడో, అతనిని నిశ్చయించుటకు, మనస్సునందు సామిధేనీ మంత్రమును స్మరించుచు ఈ తడి కొయ్యయందు అగ్నిని పుట్టించుదము" అని వారు ప్రతిజ్ఞ చేసిరి. వారిలో నృమేధుఁడు ఆర్ద్ర కాష్ఠము నభిలక్షించి సామిధేనీ మంత్రమును పఠించెను. ఆ పాఠము వలన ఆ కాష్ఠమునుండి ధూమము పుట్టినది. పరుచ్ఛేపుఁడు ఆర్ద్ర కాష్ఠము నభిలక్షించి సామిధేనీ మంత్రమును పఠించి ఆ కాష్ఠమునుండి అగ్నిని పుట్టించెను. అప్పుడు నృమేధుఁడు "ఓ ఋషి! నీవు అతీన్ద్రియ ద్రష్టవైతివని పరుచ్ఛేపుని సంబోధించి, మన ఉభయులకు సామిధేనీ మంత్రవేదనము సమానమే. కాని నీవు అగ్నిని పుట్టించితివి. నేను పుట్టించలేకపోతిని, ఎందువలన?" అని అడిగెను. అప్పుడు పరుచ్ఛేపుఁడు నేను ఆ సామిధేనీ మంత్రముల యొక్కయే రహస్యమైన తేజస్సును తెలిసికొంటిని. ఆ తేజస్సు ఏదనఁగా– ఘృత శబ్దోపేతమైన మంత్రపాదమును పఠించితిని. ఆ పాదము సామిధేనులయొక్క రహస్యమైన తేజస్సు. ఆ పాదము "తం త్వా సమిద్భి రఙ్గిరః" అను మంత్రమునందు కలదు. ఆ పాదము సామిధేనులయందే ఆ రహస్య తేజస్సును పుట్టించును, అని సమాధానము చెప్పెను.

6. అర్థము: ఋచః యత్=ఋక్శబ్ద మేది కలదో, తేన=ఆ శబ్దముచేత, స్త్రియః=స్త్రీలింగము, (అభిధీయతే=అభివ్యక్తమగుచున్నది.) గాయత్రియః యత్=గాయత్రీ శబ్ద మేది కలదో, తేన=ఆ శబ్దముచేత, స్త్రియః=స్త్రీలింగము, (అభిధీయతే=చెప్పఁబడుచున్నది.) సామిధేన్యః యత్=సామిధేనీ శబ్దము ఏది కలదో, తేన=ఆ శబ్దముచేత, స్త్రియః=స్త్రీలింగము, అభిధీయతే=చెప్పఁబడుచున్నది. (ఇచట స్త్రియః, ఋచః ఇత్యాది శబ్దముల బహువచనములు ఏకత్వార్థమునందే ప్రయుక్తములైనవని గ్రహించవలెను. అతః=ఇందువలన, పురుషత్వాయ=పురుషత్వముకొఱకు), వృషణ్వతీమ్="వృషన్" అను శబ్దము కలిగియున్న ఋక్కును, అన్వాహ=పఠించవలెను. తేన=ఆ పాఠముచేత, పుంస్వతీః=పురుషవంతములు, తేన=ఆ పాఠముచేత, సేన్ద్రాః=ఇంద్రియయుక్తములు, తేన=ఆ పాఠముచేత, మిథునాః=స్త్రీ పురుషరూప మిథునములు, (సంపద్యన్తే=ఏర్పడుచున్నవి).

తాత్పర్యము: ఋక్, గాయత్రీ, సామిధేనీ శబ్దములు స్త్రీలింగములు. అందువలన పురుషత్వ సంపాదమునకై "వృషన్" అను పుంలింగ శబ్దముతో కూడిన ఋక్కును పఠించవలెను. (అనఁగా– "సమగ్ని రిధ్యతే వృషా" అని యుండిన పంచమ సామిధేనీ ఋక్కును, "వృషో అగ్నిః సమిధ్యతే" అను షష్ఠ సామిధేనీ ఋక్కును, "వృషణం త్వా వయం వృషన్" అను సప్తమ సామిధేనీ ఋక్కును పఠించవలెను.) ఆ పాఠముచేత పురుషవంతములు ఇంద్రియోపేతములునైన స్త్రీ పురుష రూప మిథునములు సంపన్నము అగుచున్నవి. (ఇచట పంచమ షష్ఠ సామిధేనీ ఋక్కులు ప్రశంసింపఁబడినవి.)

7. అర్థము: (పురా=పూర్వము) అగ్నిః=అగ్ని, దేవానామ్=దేవతలకు, దూతః=దూతగా, ఆసీత్=ఉండెను. అసురాణామ్=రాక్షసులకు, కావ్యః=శుక్రాచార్యుని కుమారుఁడైన, ఉశనాః=ఉశనసుఁడు, దూతః=దూతగా, ఆసీత్=ఉండెను. తౌ=ఆ అగ్న్యుశనసులు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ప్రశ్నమ్ ఐతామ్=(సంధి విగ్రహాది

కార్యములందు మాలో ఎవరి దౌత్యము ఉచిత మైనదని) ప్రశ్నించిరి. సః=ఆ ప్రజాపతి, "అగ్నిం దూతం వృణీమహే" ఇతి="అగ్నిం దూతం వృణీమహే" అను మంత్రముచే సమాధానమును జెప్పి, పర్యావర్తత=ఉశనసుని సమీపమునుండి మఱలి అగ్ని కభిముఖుఁ డాయెను. తతః=అందువలన, దేవాః=దేవతలు, (విజయినః=విజయవంతులు), అభవన్=అయిరి. అసురాః=రాక్షసులు, పరాభవన్=తిరస్కృతులైరి. ఏవం విదుషః=ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఏ యజమానునకు, (హోతా=హోత,) "అగ్నిం దూతం వృణీమహే" ఇతి="అగ్నిం దూతం వృణీమహే" అను మంత్రమును, అన్వాహ=పఠించునో, అస్య=ఇతనికి, ఆత్మనా భవతి=స్వయముగా విజయ మగును. భ్రాతృవ్యః=శత్రువు, పరాభవతి=తిరస్కృతుఁ డగును.

తాత్పర్యము: పూర్వము దేవతలు స్వ కార్యములందు అగ్నిని దూతగాను, రాక్షసులు శుక్ర కుమారుఁడగు ఉశనసుని దూతగాను పంపిరి. ఆ ఉభయులు ప్రజాపతియొద్దకు పోయి "సంధి విగ్రహాది కార్యములందు మా ఉభయులలో ఎవరి దౌత్యము ఉచిత మైనది?" అని అడిగిరి. అప్పుడు ప్రజాపతి "అగ్నిం దూతం వృణీమహే" అను మంత్రముచే సమాధానము చెప్పి ఉశనసునినుండి మఱలి అగ్ని కభిముఖుఁ డాయెను. అందువలన దేవతలు విజయులైరి. రాక్షసులు పరాభూతులైరి. ఈ విధముగ తెలిసికొనిన యజమానునకు హోత "అగ్నిం దూతం వృణీమహే" ఇత్యాది మంత్రమును పఠించినచో ఆ యజమానునకు (స్వయముగ) విజయము కలుగును. అతని శత్రువు పరాభూతుఁ డగును. (ఇచట "అగ్నిం దూతం వృణీమహే" అను అష్టమ సామిధేనీ ఋక్కు ప్రశంసింపఁబడినది.)

8. అర్థము: అధ్వరవతీమ్=అధ్వర శబ్దోపేతమైన "సమిధ్యమానో అధ్వరే" ఇత్యాదికమైన ఋక్కును, అన్వాహ=పఠింపవలెను. ఏతయా=ఈ ఋక్కుచేత, భ్రాతృవ్యమేవ=శత్రువునే, ధ్వరతి=నశింపఁ జేయును.

తాత్పర్యము: "అధ్వర" శబ్ద ఘటితమైన "సమిధ్యమానో అధ్వరే" అను నవమ సామిధేనీ ఋక్కును హోత పఠించవలెను. ఈ ఋక్కుచేత యజమానుఁడు తన శత్రువును నశింపఁజేయును.

9. అర్థము: "శోచిష్కేశ స్తమీమహే" ఇతి ఆహ="సమిధ్యమానో అధ్వరే" అను ఋక్కునందలి మూఁడవపాదము "శోచిష్కేశ స్తమీమహే" అనునది. దానిని పఠించుటచేత, ఏతత్=ఈ వాక్యము, పవిత్రమేవ=పవిత్రమైనదే. ఏతయా=ఈ ఋక్కుచేత, యజమానమేవ=యజమానునే, పివయతి=శోధన చేసిన ట్లగుచున్నది.

తాత్పర్యము: "సమిధ్యమానో అధ్వరే" అను నవమ సామిధేనీ ఋక్కుయొక్క మూఁడవ పాదమైన "శోచిష్కేశ స్తమీమహే" అనునది యిచట ప్రశంసింపఁబడినది. ఈ రెండు పాదముల మధ్యమున "అగ్నిః పావక ఈడ్యః" "అను రెండవ పాదము కలదు. ఇందలి పావక శబ్దముచేతనే పవిత్రత్వము స్పష్ట మగుచున్నది. మూఁడవ పాదమునందలి "శోచిష్కేశ" శబ్దమునకు శుచి హేతువులైన కేశ స్థానీయ రశ్ములు కలవాఁడు అగ్ని అని యర్థము. శుచి హేతువులైన రశ్ములు అను నర్థమును బట్టి ఈ వాక్యము పవిత్రము అని చెప్పఁబడు చున్నది. కావున హోత ఈ ఋక్కుచే యజమానునే శోధించినవాఁ డగుచున్నాఁడు. (పవిత్రుని చేసినవాఁ డగును.)

10. అర్థము: "సమిద్ధో అగ్న ఆహుత" ఇతి ఆహ="సమిద్ధో అగ్న ఆహుత" అని పఠించుటచేత, (హోతా=హోత) ఏతమ్=ఈ మంత్రమును, అస్కన్దాయ=వినాశము లేకుండుటకై పరిధిమేవ=పరిధిగానే, పరి దధాతి=అంతటను స్థాపించినవాఁ డగుచున్నాఁడు. అతః ఊర్ధ్వమ్=ఈ మంత్రపాఠమునకు పిమ్మట, "ఆ జుహోత దువస్యత" అను మంత్రమునందు, యత్ ఆ దధ్యాత్=సమిధల నుంచునెడల, యథా=ఏ విధముగ, బహిః పరిధి=పరిధికి బహిర్భాగమున, స్కన్దతి=(హవిస్సు) పడుచున్నదో, తత్=అది, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము: "సమిద్ధో అగ్న ఆహుత" అను దశమ సామిధేని యందలి సమిద్ధ పదమున భూతార్థక క్త ప్రత్యయము కలదు. ఆ భూతార్థక క్త ప్రత్యయముచేత సామిధేనీ సాధ్యమైన అగ్ని సమింధనము యొక్క సమాప్తి

సూచింపఁబడుచున్నది. పరిసమాప్తికొఱకు అగ్నియం దుంచఁబడుచున్న కాష్ఠవిశేషము పరిధి యనఁబడును. "సమిద్ధో అగ్న ఆహుత" అను సామిధేనీ మంత్ర పాఠముచేత హోత ఈ మంత్రమును పరిధిగానే స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఈ పరిధి అగ్నియం దుంచఁబడుచున్న సమిధలు నశింపకుండుటకు కారణ మగుచున్నది. ఈ సామిధేనీ మంత్రమునకు పిమ్మట "ఆ జుహోత" అను మంత్రముచే సమిధల నగ్నియం దుంచుట పురోడాశాది హవిస్సు పరిధికి బహిర్భాగమున పడుచున్న విధముగనే యగును.

11. అర్థము: అగ్నయః=అగ్నులు, త్రయః వా=ముగ్గురు కదా! దేవానామ్=దేవతలకు, హవ్యవాహనః=హవ్యవాహనుఁడను అగ్ని. పితృణామ్=పితృదేవతలకు, కవ్యవాహనః=కవ్యవాహనుఁ డను నగ్ని. అసురాణామ్=రాక్షసులకు, సహరక్షాః=సహరక్షస్సను నగ్ని. తే=ఆ యగ్నులు, "మాం వరిష్యతే" యజమానుఁడు నన్ను వరించఁగలఁడు, ఇతి=అని, ఏతర్హి=ఈ విధముగనే, ఆ శంసతే=అపేక్షించుచున్నారు. (అతః=ఇందువలన, దేవాః!=దేవతలారా!) హవ్యవాహనమ్=హవ్యవాహనుఁడను నగ్నిని, వృణీధ్వమ్=వరించుఁడు (కోరుకొనుఁడు). ఇతి=అని, ఆహ="ఆ జుహోత" ఇత్యాది సామిధేనీ మంత్రము చెప్పినది. దేవానామ్=దేవతలకు, యః ఏవ=ఏ యగ్ని యగ్నియో, యజమానః=యజమానుఁడు, తమ్=ఆ యగ్నిని, వృణీతే=వరించవలెను.

తాత్పర్యము: (ఏకాదశ సామిధేని ఋక్కునందు "వృణీధ్వగ్ం హవ్యవాహనమ్" అను మూఁడవ పాదము కలదు. ఆ పాదమునందలి "హవ్యవాహనమ్" అను నగ్నివిశేషణము ఇచట ప్రశంసింపఁబడుచున్నది.) అగ్నులు ముగ్గురు కదా! వారిలో దేవతలకు హవ్యవాహనుఁడు. పితృదేవతలకు కవ్యవాహనుఁడు. రాక్షసులకు సహరక్షస్సను నగ్ని. ఆయగ్నులు ముగ్గురు ఎవరికి వారు "యజ్వ తననే కోరుకొనఁగలఁడు" అని అపేక్షించుచున్నారు. కావున "ఓ దేవతలారా! హవ్యవాహనుని వరించుఁడు" అని "ఆ జుహోత" అను పదునొకండవ సామిధేనీ ఋక్కు చెప్పినది. దేవతలకు ఏ యగ్ని కలఁడో, యజ్వ ఆయగ్ననే వరించవలెను.

12. అర్థము: (యజమానః=యజమానుఁడు) ఆర్షేయమ్=ఆత్మీయ ఋషిగోత్ర సంతతినే, వృణీతే=(ప్రవరయందు) వరించవలెను. అథో=అందువలన, బన్ధోః=బంధువునుండి, న ఏతి ఏవ=తొలఁగిపోవుటయే లేదు.

తాత్పర్యము: ప్రతివ్యక్తికి ప్రత్యేకము ఋషి సంప్రదాయ ముండును. అతఁడు ప్రవర చెప్పుకొనునప్పుడు ఆత్మీయ గోత్ర ఋషుల పరంపరనే చెప్పుకొనవలెను. భృగుగోత్రికులకు పఞ్చార్షేయ ప్రవర కలదు-"భార్గవ చ్యావనాప్నవానౌర్వ-జామ దగ్న్య ప్రవరాన్వితః అహమ్" అని వారు ఈ ప్రవర చెప్పుకొందురు. "ఆంగీరస, బార్హస్పత్య, భారద్వాజ, త్రయార్షేయ భారద్వాజసగోత్రః అహమ్" అని భారద్వాజ గోత్రము కలవారు ప్రవర చెప్పుకొందురు. ఇట్లు చెప్పుకొనుటవలన స్వీయ భృగ్వాది బంధువుల నుండి తొలఁగి పోరు. మఱియు ఈ ఆర్షేయ వరణము పుత్రాది సంతానముకొఱ కగుచున్నది. ఇట్లు చెప్పుటచే అగ్ని తత్తదపత్యముగ ఉపచరింపఁబడుచున్నాఁడు.

13. అర్థము: (హోతా=హోత, వర్తమానం యజమాన మపేక్ష్య=ప్రస్తుతము యజ్ఞము చేయుచున్న యజమాను నపేక్షించి, పూర్వభావీ యో గోత్రప్రవర్తకః=పూర్వమున్న యే గోత్ర ప్రవర్తకుఁడు కలఁడో, తమారభ్య=అతని నారంభించి) పరస్తాత్=తదపత్య పరంపరచే, అర్వాచః=అర్వాచీనులను, వృణీతే=వరించవలెను. తస్మాత్=అందువలన, పితరః=పూర్వముండు పితరులు, అర్వాఞ్చః మనుష్యాన్=అర్వాచీనులైన మనుష్యులను, అను ప్రపిపతే=అనుక్రమముగ పాలించుచున్నారు.

తాత్పర్యము: హోత ప్రస్తుతము యజ్ఞము చేయుచున్న యజమానుని పూర్వ ఋషులతో ప్రారంభించి తదనంతర ఋషి పరంపరను ప్రవరగాఁ జెప్పవలెను. అనఁగా:- భృగువు కుమారుఁడు చ్యవనుఁడు. అతని కుమారుడు అప్నవానుఁడు. అతని అపత్యము ఔర్వుఁడు. అతని అపత్యము జమదగ్ని అతని గోత్రాపత్యము (సంతతి) యజమానుఁడు అని యీ విధముగ ప్రవరఁజెప్పవలెను. ఆ కారణము వలననే లోకమునందుఁ గూడ పూర్వమున్న పితరులు తదుత్తర వర్తులగు పుత్రులను అనుక్రమముగ పాలించుచున్నారు. ఈ సప్తమాష్టమానువాకము లందలి బ్రాహ్మణ భాగము సామిధేనీ ఋక్కులకు వ్యాఖ్యానరూపము. ఈ ఏకాదశ సామిధేనీ ఋక్కులలో నాల్గింటి కిదివరలో అర్థము వ్రాయఁబడినది. మిగిలినవాని కర్థము:-

5వ సామిధేని: "ఈడేన్యో నమస్య స్తిరః। తమాగ్ంసి దర్శతః। సమగ్ని రిధ్యతే వృషా।"

అర్థము: ఈడేన్యః=స్తుతించుటకు యోగ్యుఁడును, నమస్యః=నమస్కార యోగ్యుఁడును, తమాంసి=చీఁకట్లను, తిరః (కుర్వన్)=తిరస్కరించుచు, దర్శతః=పదార్థములను గనఁబఱచువాఁడును, వృషా=(కోరికలను) వర్షించువాఁడునునగు (అయమ్=ఈ), అగ్నిః=అగ్ని, సమిధ్యతే=బాగుగ ప్రజ్వలింపఁ జేయఁబడుచున్నాఁడు.

6వ సామిధేని: "వృషో అగ్నిః సమిధ్యతే। అశ్వో న దేవవాహనః। తగ్ం హవిష్మన్త ఈడతే।"

అర్థము: వృషః=కోరికలను వర్షించువాఁడును, అశ్వః న=గుఱ్ఱమువలె, దేవ వాహనః=దేవతలకై హవిస్సును వహించు వాఁడును అగు, అగ్నిః=(ఈ) యగ్ని, సమిధ్యతే=బాగుగ ప్రజ్వలింపఁ జేయఁబడుచున్నాఁడు. తమ్=ఆ యగ్నిని, హవిష్మన్తః=హవిస్సును గలిగియున్న యజమానులు, ఈడతే=స్తుతించుచున్నారు.

7వ సామిధేని: "వృషాణం త్వా వయం వృషన్। వృషాణః సమిధీమహి। అగ్నే దీద్యతం బృహత్।"

అర్థము: హే వృషన్! అగ్నే!=కోరికల నిచ్చునట్టి ఓయగ్ని! బృహత్ దీద్యతమ్=ప్రౌఢజ్వాలలు కలుగునట్లు దీపించు చున్నవాఁడవును, వృషాణమ్=కోరికలను వర్షించువాఁడవునగు, త్వా=నిన్ను, వృషాణః=ఆహుతి వృష్టిని జేయుచున్న, వయమ్=మేము, సమిధీమహి=బాగుగ ప్రజ్వలింపఁజేయుచున్నాము.

8వ సామిధేని: "అగ్నిం దూతం వృణీమహే। హోతారం విశ్వవేదసమ్। అస్య యజ్ఞస్య సుక్రతుమ్।"

అర్థము: ధూతమ్=దేవతలను గూర్చి పంపుటకు అర్హుఁడును, హోతారమ్=దేవతల నాహ్వానించువాఁడును, విశ్వవేదసమ్=సర్వ దేవతలను తెలిసినవాఁడును, అస్య యజ్ఞస్య=ఈ యజ్ఞమునకు సంబంధించిన, సుక్రతుమ్=మంచి కర్మలు కలవాఁడునగు, (ఇమమ్=ఈ) అగ్నిమ్=అగ్నిని, వృణీమహే=ప్రార్థించుచున్నాము.

9వ సామిధేని: "సమిధ్యమానో అధ్వరే। అగ్నిః పావక ఈడ్యః। శోచిష్కేశ స్తమీమహే।"

అర్థము: (యః) అగ్నిః=ఏ యగ్ని, అధ్వరే=ఈ కర్మయందు, సమిధ్యమానః=బాగుగ జ్వలింపఁజేయఁబడుచున్న వాఁడును, పావకః=శుద్ధి హేతువును, ఈడ్యః=స్తుతింపఁ దగినవాఁడును, శోచిష్కేశః=కేశ స్థానీయములైన దీప్తులు కలవాఁడును, (భవతి=అగుచున్నాఁడో,) తమ్=ఆ యగ్నిని, ఈమహే=పొందుచున్నాము.

10వ సామిధేని: "సమిద్ధో అగ్న ఆహుత। దేవాన్యక్షి స్వధ్వర। త్వగ్ం హవ్యవాడసి।"

అర్థము: ఆహుత!=ఆహుతిచే నారాధింపఁబడిన, అగ్నే!=అగ్నీ!, త్వమ్=నీవు, సమిద్ధః సన్=బాగుగ ప్రజ్వలింపఁ జేయఁబడినవాఁడ వగుచు, దేవాన్=దేవతలను గూర్చి, యక్షి=యాగము చేయుచున్నావు. హే స్వధ్వర!=బాగుగ నిర్వర్తింపఁ జేయఁబడిన యాగము కల యగ్నీ! హి=ఏ కారణమువలన, త్వమ్=నీవు, హవ్యవాట్ అసి=(దేవతలకై) హవిస్సును వహించువాఁడ వగుచున్నావో, (తస్మాత్=ఆ కారణమువలన, యజ=యాగము చేయుము, అని అన్వయము.)

11వ సామిధేని: "ఆ జుహోత దువస్యత। అగ్నిం ప్రయత్యధ్వరే। వృణీధ్వగ్ం హవ్యవాహనమ్।"

అర్థము: (హే యజమానాః!=ఓ యజమానులారా! (ఇమమ్=ఈ) అగ్నిమ్=అగ్నిని, ఆ జుహోత=ఆహుతులచే సంతోషపఱచుఁడు. దువస్యత=పరిచర్య చేయుఁడు. ప్రయతి=ప్రయత్నముచే నుంటున్న, అధ్వరే=(ఈ) యాగమునందు, హవ్యవాహనమ్=హవిస్సును వహించు నగ్నిని, (హవ్యవాహనుఁడను నగ్నిని) వృణీధ్వమ్=ప్రార్థింపుఁడు.

12వ వికల్పిత సామధేని: త్వం వరుణ ఉత మిత్రో। అగ్నే త్వాం వర్ధన్తి మతిభి ర్వసిష్ఠాః। త్వే వసు సుషణనాని సన్తు। యూయం పాత స్వస్తిభిః సదా నః।

అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, వరుణః=అనిష్ట నివారకుఁడ వగుటచే వరుణుఁడవు. ఉత=మఱియు, మిత్రః=ఇష్టమును పొందించువాఁడవు కావున మిత్రుఁడవు. వసిష్ఠాః=వసిష్ఠ గోత్రీయులు, త్వామ్=నిన్ను, మతిభిః=బుద్ధులచే (స్తుతులచే), వర్ధన్తి=వృద్ధి చేయుచున్నారు. త్వే=నీయందు, వసు=ధనము, సుషణాని=బాగుగ నీయఁదగిన హవిస్సులును, సన్తు=ఉండుఁగాక. (అపి చ=మఱియు) యూయమ్=మీరు, (పూజాయాం బహువచనమ్.) నః=మమ్ము, స్వస్తిభిః=ఆశీస్సులచేత, సదా=ఎల్లప్పుడు, పాత=రక్షింపుఁడు.

అష్టమానువాకము సమాప్తము.

అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము: [1]అగ్నే మహాꣳ అసీత్యాహ మహాన్హ్యేష యదగ్ని ర్బ్రాహ్మణేత్యాహ బ్రాహ్మణో హ్యేష భారతేత్యాహైష హి దేవేభ్యో హవ్యం భరతి [2]దేవేద్ధ ఇత్యాహ దేవా హ్యేత మైన్ధత [3]మన్విద్ధ ఇత్యాహ మనుర్హ్యేత ముత్తరో దేవేభ్య ఐన్ధ[4]ర్‌షిష్టుత ఇత్యాహర్షయో హ్యేత మస్తువ న్విప్రానుమదిత ఇత్యాహ (౧)విప్రా హ్యేతే యచ్ఛుశ్రువాꣳసః కవిశస్త ఇత్యాహ కవయో హ్యేతే యచ్ఛుశ్రువాꣳసో బ్రహ్మసꣳశిత ఇత్యాహ బ్రహ్మసꣳశితో హ్యేష ఘృతాహవన ఇత్యాహ ఘృతాహుతిర్హ్యస్య ప్రియతమా [5]ప్రణీర్యజ్ఞానా మిత్యాహ ప్రణీర్హ్యేష యజ్ఞానాꣳ రథీ రధ్వరాణా మిత్యాహైష హి దేవరథో ఽతూర్తో హోతేత్యాహ న హ్యేతం కశ్చన (౨)తరతి తూర్ణిర్హవ్యవాడిత్యాహ సర్వꣳ హ్యేష తర[6]త్యాస్పాత్రం జుహూ ర్దేవానా మిత్యాహ జుహూ ర్హ్యేష దేవానాం చమసో దేవపాన ఇత్యాహ చమసో హ్యేష దేవపానో ఽరాꣳ ఇవాగ్నే నేమి ర్దేవాꣳ స్త్వం పరిభూ రసీత్యాహ దేవాన్హ్యేష పరిభూ ర్యద్బ్రూయాదా వహ దేవాన్దేవయతే యజమానాయేతి భ్రాతృవ్య మస్మై (౩)జనయేదా వహ దేవా న్యజమానాయేత్యాహ యజమాన మేవైతేన వర్ధయ[7]త్యగ్ని మగ్న ఆ వహ సోమమా వహేత్యాహ దేవతా ఏవ తద్యథాపూర్వ ముపహ్వయత [8]ఆ చాగ్నే దేవాన్వహ సుయజా చ యజ జాతవేద ఇత్యాహాగ్నిమేవ తత్సꣳ శ్యతి సో ఽస్య సꣳశితో దేవేభ్యో హవ్యం వహ[9]త్యగ్ని ర్హోతా (౪)ఇత్యాహాగ్నిర్వై దేవానాꣳ హోతా య ఏవ దేవానాꣳ హోతా తం వృణీతే [10]స్మో వయమిత్యాహ ఽఽత్మాన

మేవ సత్త్వం గమయతి [11]సాధు తే యజమాన దేవతేత్యాహ ఽఽశిష మేవైతామా శాస్తే [12]యద్బ్రూయా ద్యో ఽగ్నిగ్ం హోతార మవృథా ఇత్యగ్నినోభయతో యజమానం పరి గృహ్ణీయా త్ప్రమాయుకః స్యా[13]ద్యజమానదేవత్యా వై జుహూ ర్భ్రాతృవ్యదేవత్యోపభృత్ (౫)యద్వే ఇవ బ్రూయా ద్భ్రాతృవ్య మస్మై జనయే ద్ఘృతవతీ మధ్వర్యో స్రుచమాఽస్య స్వేత్యాహ యజమానమేవైతేన వర్ధయతి [14]దేవాయువ మిత్యాహ దేవాన్హ్యేషా ఽవతి విశ్వ వారా మిత్యాహ విశ్వగ్ంహ్యేషాఽ వతి[15]డామహై దేవాగ్ం ఈడేన్యాన్నమస్యామ నమస్యా న్యజామ యజ్ఞియానిత్యాహ మనుష్యా వా ఈడేన్యాః పితరో నమస్యా దేవా యజ్ఞియా దేవతా ఏవ తద్యథాభాగం యజతి ॥౯॥

(విప్రానుమదిత ఇత్యాహ చనాస్మై హోతోపభృద్దేవతా ఏవ త్రీణి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమ ప్రపాఠకే నవమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు సామిధేనీ ఋక్కులు ద్వితీయాదులు వ్యాఖ్యానింపఁబడినవి. ఈ నవమానువాకమునందు ప్రవర మంత్రములు నివిన్మంత్రములు వ్యాఖ్యానింపఁబడుచున్నవి. (ఇవి బ్రా. కాం.3 ప్ర.5. అను.3. లోనివి.)

1. అర్థము: "అగ్నే మహాగ్ం అసి బ్రాహ్మణ భారత। అసావసౌ।" ఇది ప్రవర మంత్రము. అగ్నిః యత్=అగ్ని ఎవరు కలరో, ఏషః=ఈ యగ్ని, మహాన్ హి=(సర్వాహుత్యాధారుఁ డగుటచే) గొప్పవాఁడు కదా! తస్మాత్=ఆ కారణమువలన, హే అగ్నే!=ఓ యగ్నీ! త్వమ్=నీవు, మహాన్ అసి=గొప్పవాఁడ వగుచున్నావు. ఇతి=అని, ఆహ="అగ్నే మహా" నిత్యాది మంత్రము చెప్పినది. ఏషః=ఈ యగ్ని, బ్రాహ్మణః హి=బ్రాహ్మణాభి మాని యగుటవలన, బ్రాహ్మణ ఇతి="బ్రాహ్మణ" అని, ఆహ=పై మంత్రము చెప్పినది. ఏషః=ఈ యగ్ని, దేవేభ్యః=దేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, భరతి హి=భరించుట (వహించుట) వలన, భారత ఇతి='భారత' అని, ఆహ=పై మంత్రము చెప్పెను.

తాత్పర్యము: "అగ్నే మహానసి బ్రాహ్మణ భారత। అసా వసౌ"॥ ఈ మంత్రము అగ్ని సర్వాహుత్యాధారుఁ డగుటచే మహచ్ఛబ్ద వాచ్యుఁడని, బ్రాహ్మణాభిమాని యగుటచే బ్రాహ్మణుఁడని, దేవతలకై హవిస్సును భరించు చుండుటచే భారతుఁడని చెప్పినది. మఱియు నీ మంత్రమునందు గల, "అసౌ అసౌ" అనెడి ఇదం శబ్ద వీప్స భృగ్వాది మహర్షుల నామ నిర్దేశమును సూచించుచున్నది.

2. అర్థము: "దేవేద్ధో మన్విద్ధః। ఋషిష్టుతో విప్రానుమదితః। కవిశస్తో బ్రహ్మ సగ్ంశితో ఘృతాహవనః। ప్రణీ ర్యజ్ఞానామ్। రథీ రధ్వరాణామ్। అతూర్తో హోతా। తూర్ణి ర్హవ్యవాట్ ।' ఆస్పాత్రం జుహూ ర్దేవానామ్। చమసో దేవపానః। అరాగ్ం ఇవాగ్నే నేమి ర్దేవాగ్ం స్త్వం పరిభూరసి। ఆవహ దేవా న్యజమానాయ।" ఇవి నివిన్మంత్రములు. ఇందలి ప్రతిపదము "దేవేద్ధ ఇత్యాహే" త్యాదికముచే వ్యాఖ్యానింపఁబడుచున్నది. దేవాః= దేవతలు, ఏతమ్=ఈ యగ్నిని, ఐన్ధత హి=ప్రజ్వలింపఁజేసినారు కదా! (తతః=ఆ కారణమువలన, అయమ్= ఈ యగ్ని), దేవేద్ధః ఇతి=(దేవతలచే ప్రజ్వలింపఁబడినవాఁడు.) 'దేవేద్ధః' అని, ఆహ=దేవేద్ధ ఇత్యాది మంత్రము చెప్పినది.

తాత్పర్యము: "దేవేద్ధో మన్విద్ధః।" ఇత్యాదికములు నివిన్మంత్రములు. దేవతలు ఈ యగ్నిని ప్రజ్వలింపఁజేసిరి. కావున ఈ యగ్ని 'దేవేద్ధుఁడు' అని పై మంత్రము చెప్పినది.

3. అర్థము: మనుః=మనువు, దేవేభ్యః ఉత్తరః=దేవతలకంటె పిమ్మట, ఏతమ్=ఈ యగ్నిని, హి=ఏ కారణమువలన, ఐన్ధ=ప్రజ్వలింపఁజేసెనో, (తతః=ఆ కారణమువలన, అయమ్=ఈ యగ్ని) మన్విద్ధః ఇతి=మన్విద్ధుఁడని, (=మనువుచే ప్రజ్వలింపఁజేయఁబడినవాఁడు), ఆహ=పై మంత్రము చెప్పినది.

తాత్పర్యము: అగ్నిని దేవతలు ప్రజ్వలింపఁజేసిన యనంతరము మనువు ప్రజ్వలింపఁజేయుట వలన "మన్విద్ధః" అని పై మంత్రము చెప్పినది. ("ఉత్తరః=ఉత్తరమ్=ఊర్ధ్వమ్)

4. అర్థము: ఋషయః=ఋషులు, ఏతమ్=ఈ యగ్నిని, అస్తువన్ హి=స్తుతించిరి కదా! (తస్మాత్=ఆ కారణమువలన, అయమ్=ఈ యగ్ని) "ఋషిష్టుతః ఇతి"=ఋషిష్టుతః" అని (=ఋషులచే స్తుతింపఁబడినవాఁడు), ఆహ= పూర్వోక్త మంత్రము చెప్పినది. శుశ్రువాంసః యత్=వేదాధ్యయన సంపన్ను లనుట యేది కలదో, ఏతే= ఈ వేదాధ్యయన సంపన్నులు, విప్రాః హి=విప్రులు కదా! (తస్మాత్=అందువలన, అయమ్=ఈ యగ్ని) విప్రానుమదితః ఇతి=విప్రులచే సంతోషపఱచఁబడినవాఁడని, ఆహ=పై మంత్రము చెప్పినది. శుశ్రువాంసః యత్=వేదాధ్యయన సంపన్నులనుట ఏది కలదో, ఏతే=వీరు, కవయో హి=కవులు కదా! (తస్మాత్=ఆ కారణమువలన, అయమ్=ఈ యగ్ని) కవిశస్తః ఇతి=కవులచే స్తుతింపఁబడినవాఁడని, ఆహ=పై మంత్రము చెప్పినది. ఏషః=ఈ యగ్ని, బ్రహ్మసంశితః హి=మంత్రముచే తీక్ష్ణీకృతుఁడు కదా! (తత్=ఆ కారణము వలన, అయమ్=ఈ యగ్ని) బ్రహ్మసంశితః ఇతి=(బ్రహ్మ) మంత్రముచే తీక్ష్ణీకృతుఁడని, ఆహ=పై మంత్రము చెప్పినది. అస్య=ఈ యగ్నికి, ఘృతాహుతిః=ఆజ్యరూపమైన ఆహుతి, ప్రియతమా హి= మిక్కిలి యిష్టమైనది కదా! (తతః=అందువలన, అయమ్=ఈ యగ్ని) ఘృతాహవనః ఇతి=ఘృతాహవనుఁ డని, (ఘృతరూపమ్ ఆహవనమ్=ఆహుతిః యస్య సః=ఘృతాహవనః), ఆహ=పై మంత్రము చెప్పినది. (ఈ అగ్ని విశేషణము లన్నియు ఉచ్ఛ్వాసము విడువకుండ పఠింపఁదగినవి.)

తాత్పర్యము: ఋషులు ఈ యగ్నిని స్తుతించిరి కావున అగ్ని ఋషిష్టుతుఁడని, మంత్రము చెప్పినది. జాతిచే విప్రు లయినవారు వేదాధ్యయనముచే విబుధు లనియు, కవులనియు చెప్పఁబడుచున్నారు. అట్టి విప్రులచే సంతోషింపఁ జేయఁబడినవాఁడు కావున, అగ్ని 'విప్రానుమదితః' (విప్రులచే సంతోషింపఁ జేయఁబడిన వాఁడు) అని, అట్టి కవులచే స్తుతింపఁబడినవాఁడు కావున, "కవిశస్తః" అని, (కవులచే స్తుతింపఁబడిన వాఁడు) మంత్రముచే తీక్ష్ణీకృతుఁడు కావున, 'బ్రహ్మసంశితః' అని (మంత్రముచే తీక్ష్ణముగాఁ జేయఁబడిన వాఁడు,) ఘృత రూపమైన ఆహుతి యిష్టమైనవాఁడు కావున ఘృతాహవనుఁడని పై మంత్రము చెప్పినది. (ఇచట 'హి' శబ్దము ఆ యా శబ్దముల ప్రసిద్ధార్థమును సూచించుచున్నది. వీనికి నివిత్తులని పేరు.)

5. అర్థము: ఏషః=ఈ యగ్ని, యజ్ఞానామ్=యజ్ఞములకు, ప్రణీః హి=నేత కదా! (తతః=అందువలన, అయమ్=ఈ యగ్ని) యజ్ఞానాం ప్రణీః ఇతి=యజ్ఞములకు నేత యని, ఆహ='ప్రణీ ర్యజ్ఞానా' మిత్యాది మంత్రము చెప్పినది. ఏషః=ఈ యగ్ని, అధ్వరాణామ్=యజ్ఞములకు సంబంధించిన, రథీః హి=(దేవతల హవిస్సును వహించుటకు) రథము కదా! (తతః=అందువలన, అయమ్=ఈ యగ్ని, 'రథీ రధ్వరాణామ్" ఇతి=అధ్వ

రముల సంబంధియగు రథమని, ఆహ=పై మంత్రము చెప్పినది. (రథీః=రథః) కశ్చన=ఏ యొక
దేవుఁడును, ఏతమ్=ఈ యగ్నిని, న తరతి హి=అతిక్రమించుట లేదు కదా! (తతః=ఆ కారణమువలన,
ఏషః=ఈ యగ్ని), అతూర్తః హోతా ఇతి=దేవతలు అతిక్రమించని హోత యని, ఆహ=పై మంత్రము
చెప్పెను. ఏషః=ఈ అగ్ని, సర్వమ్=సమస్తమైన దేవమయ హవిస్సును, (వహించుటవలన) తరతి హి=
పొందుచున్నాఁడు కదా! (తత్=ఆ కారణమువలన, అయమ్=ఈ యగ్ని), తూర్ణిః హవ్యవాట్ ఇతి=దేవ
తల హవిస్సును వహించువాఁడు, కావున పొందువాఁడు, ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పినది.

తాత్పర్యము: అగ్ని యజ్ఞములకు నేత కావున 'యజ్ఞానాం ప్రణీః' అనియు, దేవతల హవిస్సును వహించువాఁడు కావున యజ్ఞసంబంధి రథము అనియు, ఏ యొక దేవతయు ఇతని ఆహ్వానము నతిక్రమించుట లేదు కావున 'అతూర్తః హోతా,' అనియు, దేవతల హవిస్సును వహించుచుండుటచే హవిస్సును పొందుచున్నాఁడు అను నర్థమున "తూర్ణిః హవ్యవాట్" అనియు పై మంత్రము చెప్పినది. (ఈ అగ్ని విశేషణము లన్నియు ఉచ్ఛ్వాసానంతరము పఠింపఁదగినవి. వీనికి నివిత్తులని పేరు.)

6. అర్థము: ఏషః=ఈ యగ్ని, దేవానామ్=దేవతలకు, జుహూః హి=హవిస్సు నుంచుటకు ఆధారమైన జుహువువంటి వాఁడు కదా! (తస్మాత్=అందువలన, అయమ్=ఈ యగ్ని) "ఆస్పాత్రం జుహూః దేవానామ్" ఇతి=లోహ పాత్రమువలె దృఢమైన జుహువు అని, ఆహ=పై మంత్రము చెప్పినది. ఏషః=ఈ యగ్ని, దేవపానః= దేవతలకు త్రాగుటకు సాధనమైన, చమసః హి=చమస పాత్రము వంటివాఁడు కదా! (తత్=ఆ కారణమువలన, అయమ్=ఈ అగ్ని), "చమసో దేవపానః" ఇతి=దేవతలు త్రాగుటకు సాధనమైన చమసమని, ఆహ=పై మంత్రము చెప్పినది. ఏషః=ఈ యగ్ని, దేవాన్=దేవతలను, పరిభూః హి=అంతటను వ్యాపించుచుండు వాఁడు కదా! (తత్=అందువలన), హే అగ్నే!=ఓ యగ్నీ! త్వమ్=నీవు, అరాన్ నేమిరివ=బండి చక్రము మధ్యమున నడ్డముగా నుండు ఆకులను బండికంటి కడ కమ్మివలె, దేవాన్=దేవతలను, పరిభూః అసి= అంతటను వ్యాపించుచుండినవాఁడవు అగుచున్నావు, ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పినది. దేవ యతే=దేవతలను కోరుచున్న, యజమానాయ=యజమానునికొఱకు, దేవాన్=దేవతలను, (హే అగ్నే!=ఓ యగ్నీ!) ఆవహ=ఆవహించుము. ఇతి=అని, బ్రూయాత్ యత్=పలుకునెడల, (హోతా=హోత), అస్మై= ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించును. (తత్=ఆ కారణమువలన) యజమానాయ=యజమానుని కొఱకు, దేవాన్=దేవతలను, (హే అగ్నే!=ఓ యగ్నీ!) ఆవహ=ఆవహింపుము. ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పినది. ఏతేనైవ="దేవయతే" అను పదము లేని "ఆవహ దేవాన్య జమానాయ" అను మంత్రముచేతనే, (హోతా=హోత), యజమానమ్=యజమానుని, వర్ధయతి=వృద్ధి నొందించును.

తాత్పర్యము: ఎనిమిది నివిన్మంత్రములలో చివరి నాలుగు మంత్రములు ఇచట వ్యాఖ్యానింపఁబడుచున్నవి. మొదటి నాలుగు మంత్రములు పఠించి హోత ఊర్ధ్వముగ ఉచ్ఛ్వాసమును విడిచి పిమ్మట ఈ నాలుగు మంత్రము లను పఠించవలెను. ఇందు నాల్గవ మంత్రములో "దేవయతే" అను పదము శాఖాంతరమున నున్నది. ఆ పదము నిచట పఠించినచో హోత యజమానునకు నూతనముగ ఒక శత్రువును పుట్టించువాఁ డగును. కావున "దేవయతే" అను పదమును పరిత్యజించి "ఆవహ దేవాన్యజమానాయ" అని మాత్రమే పఠించ వలెను. ఇట్లు పఠించిన హోత యజమానుని వృద్ధి నొందించువాఁ డగును. ఇందు ఒకటవ మంత్రమున అగ్ని దేవతలకు హవిస్సునుంచుటకు లోహపాత్రమువలె దృఢమైన జుహువు వంటి వాఁడని చెప్పఁబడినది. సామాన్యముగ మనుష్యులు చేయు యజ్ఞమునందు ఉపయోగించు జుహువు దారుమయమే. అది లోహ మయ పాత్రమువలె దృఢముగ నుండదు. అగ్నిమాత్రము దేవతల హవిస్సు నుంచుటకు దృఢమైన జుహువువంటివాఁడు, అను నర్థము స్ఫురించుటకు "ఆస్పాత్రమ్" "అను విశేషణము చెప్పఁబడినది. రెండవ మంత్రమున అగ్ని దేవతలు సోమపానము చేయుటకు సాధనమైన చమస పాత్రము వంటివాఁడని చెప్పబడినది. యజ్ఞము చేయు ఋత్విజులు చమసపాత్రముతో సోమపానము చేయుదురు. అగ్ని

దేవతలకు సోమపానమున అట్టి చమసమువంటివాఁడని అర్థము. శేషము అర్థమునందే వివరింపఁబడినది.

7. అర్థము: వివిధ దేవతల నాహ్వానించుటకు కొన్ని మంత్రములు మంత్రకాండమునందు సమామ్నాతము లైనవి. అందు మొదటిది-"అగ్ని మగ్న ఆవహ సోమమా వహ"=హే అగ్నే!=ఆహుత్యాధార భూతుఁడవైన ఓ యగ్నీ!, అగ్నిమ్=ప్రథమాజ్యభాగ దేవతారూపుఁడైన అగ్నిని, (త్వమ్=నీవు), ఆవహ=ఆవహింపుము. సోమమ్=ద్వితీయాజ్యభాగ దేవుఁడైన సోముని, ఆవహ=ఆవహింపుము. ఇతి ఆహ=అని "అగ్ని మగ్న మావహే" త్యాది మంత్రము చెప్పెను. తత్=ఆ యావాహనమును చెప్పుటచేత; దేవతాః ఏవ=ఆజ్యభాగాది స్విష్టకృదంత సర్వ దేవతలనే, యథాపూర్వమ్=ప్రథమాజ్యభాగ దేవతలు, ఆ విధముగ ప్రధాన దేవతలు ఇత్యాది క్రమముగ, (హోతా=హోత), ఉపహ్వయతే=ఉపాహ్వనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: తాత్పర్యము అర్థమునందే వివరింపఁబడినది.

8. అర్థము: హే జాతవేదః! సర్వదేవతా విషయక జ్ఞానము గల ఓయగ్నీ!, త్వమ్=నీవు, దేవాన్=దేవతలను, ఆవహ=ఆవహించుము, చ=మఱియు, సుయజా యజ చ=మంచి యజ్ఞము చేయుము, ఇతి=అని, ఆహ=ఆవాహన మంత్రములలో చివరిదైన "ఆ చాగ్నే" ఇత్యాది మంత్రము చెప్పెను. తత్=ఆ యావాహన మంత్ర పాఠముచేత, (హోతా=హోత), అగ్నిమేవ=అగ్నినే, సంశ్యతి=బాగుగ తీక్ష్ణముగా చేయుచున్నాఁడు. సః=ఆ యగ్ని, సంశితః=తీక్ష్ణీకృతుఁ డగుచు, (అప్రమత్తుఁ డగుచు) అస్య=ఈ యజమానునియొక్క, హవ్యమ్=హవిస్సును, దేవేభ్యః=దేవతలకొఱకు, వహతి=వహించుచున్నాఁడు.

తాత్పర్యము: సర్వదేవతా విషయక జ్ఞానము కల (సర్వజ్ఞుఁడవైన) ఓ యగ్నీ! నీవు దేవతల నావహింపుము. అంతియ కాక హవిష్ప్రాప్తి లక్షణ యాగము కూడఁ జేయుము, అను నర్థము గల ఈ మంత్రమును హోత పఠించుటచే అగ్నిని తీక్ష్ణత కలవానినిగాఁ జేయుచున్నవాఁ డగుచున్నాఁడు. ఆ యగ్ని తీక్ష్ణీకృతుఁ డగుచు ఈ యజమానుని యొక్క హవిస్సును దేవతలకొఱకు వహించుచున్నాఁడు. (ఆవాహన నిగదావసానమున నిగమన వాక్యముయొక్క తాత్పర్య మిచటఁ జూపఁబడినది.)

9. అర్థము: అగ్నిః=(ఈ) అగ్ని, హోతా=హోమకర్త, ఇతి=అని, ఆహ="అగ్ని ర్హోతా వేత్వగ్నిః" అను మంత్ర కాండమునందలి అనువాకము చెప్పుచున్నది. అగ్నిః=అగ్ని, దేవానామ్=దేవతలకు, హోతా వై=హోత కదా! యః=ఎవరు, దేవానామ్=దేవతలకు, హోతా=హోతయో, తమేవ=అతనినే (యజ్వా=యజ్వ) వృణీతే=వరించుచున్నాఁడు.

తాత్పర్యము: మంత్రకాండమునందు "అగ్ని ర్హోతా వేత్వగ్నిః" అని కలదు. అగ్ని దేవతలకు హోత యను విషయము ప్రసిద్ధమే. ఆ విషయమునే ఆ యనువాకము చెప్పుచున్నది. యజ్వ దేవతలకు హోతయైన అగ్నినే హోమకర్తగా వరించుచున్నాఁడు. మంత్రకాండమునందలి అనువాకము-

"అగ్ని ర్హోతా వేత్వగ్నిః। హోత్రం వేత్తు ప్రావిత్రమ్। స్మో వయమ్। సాధు తే యజమానదేవతా। ఘృతవతీ మధ్వర్యో స్రుచ మాస్యస్వ। దేవా యువం విశ్వవారామ్। ఈడామహై దేవాగ్ం ఈడేన్యాన్। నమస్యామ నమస్యాన్। యజామ యజ్ఞియాన్। (బ్రా. కాం 3, ప్ర. 5, అను 4.)

అర్థము: (అయమ్) అగ్నిః=ఈ అగ్ని, హోతా=హోమకర్త. (అతః=ఇందువలన) అగ్నిః=(ఈ) అగ్ని, వేత్తు=హోమక్రమమును తెలిసికొనుఁగాక. ప్రావిత్రమ్=ప్రకృష్ట ఫల దాన రూపమైన అస్మద్రక్షణము కల, (ప్రకృష్టమ్ అవిత్రమ్ యస్మిన్ తత్=ప్రావిత్రమ్.) హోత్రమ్=హోమానుష్ఠానమును, వేత్తు=తెలిసికొనుఁగాక. వయమ్=మనుష్య హోతలమైన మేము (కూడ), స్మః=(దేవహోతయైన అగ్నికి సహాయకులముగ) ఉంటున్నాము. (అనఁగా మేము కూడ హోమక్రమ జ్ఞానము కలవారమై యుంటున్నామని తాత్పర్యము.) హే యజమాన!=ఓ యజమానుఁడా! తే=నీయొక్క, దేవతా=(హవిస్సును స్వీకరించు) దేవత, సాధు=మంచి

ఫలమును, (దదాతు=ఇచ్చుగాక.) హే అధ్వర్యో!=ఓ అధ్వర్యుఁడా!, ఘృతవతీమ్=ఘృత పూర్ణమైనదియు, దేవాయువమ్=దేవతలను కలుపునదియు, విశ్వవారామ్=సమస్త రాక్షస కృత విఘ్నములను వారించునదియు నగు, స్రుచమ్=జుహువును, ఆస్యస్వ=స్వీకరించుము. ఈడేన్యాన్=స్తుతిప్రియులైన, దేవాన్=దేవతల వంటి మనుష్యులను, (వయమ్=మేము) ఈడామహై=స్తుతించుచున్నాము. నమస్యాన్=నమస్కార ప్రియులైన పితృదేవతలను, నమస్యామ=నమస్కరింతుము. యజ్ఞియాన్=యజ్ఞ ప్రియులైన దేవతల నుద్దేశించి, యజామ=యాగము చేయుదుము. (దేవాన్ యౌతి=మిశ్రయతీతి=దేవాయుః. "యు=మిశ్రణామిశ్రణే." తాదృశమ్=దేవాయువమ్.)

10. అర్థము: "స్మో వయమ్" ఇతి ఆహ=("మే ముంటున్నాము") అని చెప్పుటచే, హోతా=హోత, ఆత్మానమేవ=తనదియే యైన, సత్యమ్=సత్త్వమును, గమయతి=దైవ్య హోతయగు నగ్నికి పొందించుచున్నాఁడు. యజ్ఞభారమును అగ్నితోపాటు మనుష్య హోత లయిన తాము కూడ వహించుచున్నారని భావము. తాత్పర్యము స్పష్టము.

11. అర్థము: "సాధు తే యజమాన దేవతా" అను మంత్రము ఆవాహన మంత్రములలో నాల్గవది. ఆవాహన మంత్రములు, ఆ మంత్రముల అర్థము 9 వ మంత్ర తాత్పర్యమునందు వ్రాయఁబడినవి. శాఖాంతరమునందు ఈ "సాధు తే యజమానదేవతా" అను వాక్యమునకు పైని "యో ఽగ్నిం హోతార మవృథాః" అని మరి కొంత వాక్యము అధికముగ కలదు. హే యజమాన!=ఓ యజమానుఁడా!, యః (త్వమ్)=ఏ నీవు, అగ్నిమ్=అగ్నిని, హోతారమ్=హోతనుగా, అవృథాః=వరించితివో, (తస్మై)తే=ఆ నీకొఱకు, దేవతా=హవిస్సును స్వీకరించు దేవత, సాధు=మంచి ఫలమును, (దదాతు=ఇచ్చుఁగాక.) ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పినది. (యజమానః=యజమానుఁడు,) ఏతామ్=దీనిని, ఆశిషమేవ=ఆశీస్సునుగానే, ఆశాస్తే=కోరుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ యజమానుఁడా! అగ్నిని హోతనుగా వరించిన నీకు హవిస్సును స్వీకరించు దేవత మంచి ఫలము నిచ్చుఁగాక" యని పై మంత్రము చెప్పిన యర్థమును యజమానుఁడు ఆశీస్సునుగానే స్వీకరించు చున్నాఁడు.

12. అర్థము: "యోఽగ్నిగ్ం హోతార మవృథా" ఇతి బ్రూయాత్ యత్="యోఽగ్ని" మిత్యాది శాఖాంతర పాఠమును పఠించినచో, (హోతా=పఠించిన హోత), యజమానమ్=యజమానుని, ఉభయతః=రెండు పార్శ్వముల యందు, అగ్నినా=అగ్ని చేత, పరిగృహ్ణీయాత్=అంతటను గ్రహింపఁజేసిన వాఁ డగును. (తదా=అప్పుడు, యజమానుఁడు), ప్రమాయుకః=మరణించువాఁడు, స్యాత్=అగును.

తాత్పర్యము: "సాధు తే" ఇత్యాది మంత్రమునకు పైని "యోఽగ్నిగ్ం హోతార మవృథాః" అనెడి శాఖాంతర పాఠమును చేర్చి హోత పఠించినచో ఆ హోత యజమానుని రెండు పార్శ్వములం దంతటను అగ్నిచేత గ్రహింపఁజేసినవాఁ డగును. అప్పుడు యజమానుఁడు దాహాధిక్యముచేత మరణించును.

13. అర్థము: జుహూః=జుహువు, యజమాన దేవత్యా వై=యజమానుఁడు దేవతగా కలది. ఉపభృత్=ఉపభృత్తు, భ్రాతృవ్య దేవత్యా=శత్రువు దేవతగా కలది, ద్వే ఇవ=జుహూపభృత్తులు రెండును సమ ప్రాధాన్యము కలవిగానే, బ్రూయాత్=("స్రుచౌ" అని ద్వివచనాంతముగ) పఠించినచో, (హోతా=హోత), అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించును. (తస్మాత్=ఆ కారణమువలన), "ఘృతవతీ మధ్వర్యో స్రుచమాస్యస్వేతి=ఈ మంత్రమునందు "స్రుచౌ" అని గాక, "స్రుచమ్" అని యేక వచనాంతముగ, ఆహ="ఘృతవతీ" మిత్యాది మంత్రము చెప్పినది. ఏతేన=ఈ చెప్పుటచేత, (హోతా=హోత) యజమానమ్ ఏవ=యజమానునే, వర్ధయతి=వృద్ధిపొందించును. (పూర్వోక్తములైన ఆవాహన మంత్రములలో నిది యైదవది.)

తాత్పర్యము: జుహువు యజమాన స్వామికము. ఉపభృత్తు శత్రుస్వామికము. "ఘృతవతీ" మిత్యాది మంత్రమునందు "స్రుచమ్" అని యేకవచనాంతముగాఁగాక "స్రుచౌ" అని ద్వివచనాంతముప పఠించినచో 'స్రుచౌ=

జుహూపభృత్తులు' అని యర్థ మేర్పడి రెండింటికి సమ ప్రాధాన్యము వచ్చును. జుహువునకువలె ఉప భృత్తునకు ఎచ్చటను సాక్షాత్తుగ హోమసాధనత్వము లేదు. కావున జుహువునకు ప్రాధాన్యము, ఉపభృత్తునకు అప్రాధాన్యము సిద్ధించుటకై "స్రుచమ్" అని యేకవచనాంతము ప్రయుక్త మైనది. ద్వివచనాంతముగ పఠించినచో శత్రు స్వామికమైన ఉపభృత్తు కూడ వాచ్య మగును గావున, హోత యజమానునకు శత్రువును కలిగించినవాఁ డగును. ఏకవచనాంత పాఠముచేత హోత యజమానుని వృద్ధి నొందించును. (జుహూపభృత్తులు హోమ సాధనములు.)

14. అర్థము: ఏషా=ఈ జుహువు, దేవాన్=దేవతలను, అవతి హి=రక్షించుచున్నది కదా! (తత్=అందువలన,) దేవాయువమ్ ఇతి=జుహువు దేవతలను కలుపునది యని, ఆహ='దేవాయువ' మిత్యాది మంత్రము చెప్పెను. ఏషా=ఈ జుహువు, విశ్వమ్ అవతి హి=సమస్త రాక్షస కృత విఘ్న నివారణము మూలమున రక్షించుచున్నది కదా! (అతః=ఇందువలన,) విశ్వవారామ్ ఇతి=సమస్త రాక్షస కృత విఘ్నములను నివారించునది యని, ఆహ=పై మంత్రము చెప్పినది.

తాత్పర్యము: దేవతలకు ప్రియమైన ఆజ్యాది హవిస్సు జుహువుతో హోమము చేయఁబడును కావున జుహువు దేవతలను రక్షించునది యనియు, రాక్షస కృత విఘ్న నివారకమగు హవిర్హోమమున సాధన మగుటచే విశ్వవార యనియు మంత్రము చెప్పినది.

15. అర్థము: మనుష్యాః=మనుష్యులు, ఈడేన్యాః వై=స్తుతి ప్రియులు కదా! పితరః=పితృదేవతలు, నమస్యాః వై=నమస్కారప్రియులు కదా! దేవాః=దేవతలు, యజ్ఞియాః వై=యాగప్రియులు కదా! (అతః=ఈ కారణము వలన), ఈడామహై దేవాగ్ం ఈడేన్యా న్నమస్యామ నమస్యా న్యజామ యజ్ఞియాన్" ఇతి ఆహ="ఈడామహై" ఇత్యాది మంత్రము పై అర్థమును చెప్పినది. (ఏవం సతి=ఇట్లు కాఁగా, యజమానః=యజమానుఁడు,) దేవతాః ఏవ=దేవతల నుద్దేశించియే, (యజతి=యాగము చేయుచున్నాఁడు. మనుష్యాన్=మనుష్యులను, స్తౌతి=స్తుతించుచున్నాడు. పితౄన్=పితృదేవతలను, నమస్యతి=నమస్కరించుచున్నాఁడు.) తత్=అందువలన, యథాభాగమ్=మనుష్యాదులకుఁ గల స్తుత్యాదిరూప భాగము నతిక్రమింపక, యజతి=అనుష్ఠించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "ఈడామహై" అను మంత్రము చెప్పిన విధముగ మనుష్యులు స్తుతిప్రియులు. పితృదేవతలు నమస్కార ప్రియులు. దేవతలు యాగప్రియులు. కావున యజమానుఁడు మనుష్యులను స్తుతించుచున్నాఁడు. పితృదేవతలను నమస్కరించుచున్నాఁడు. దేవతల నుద్దేశించి యాగము చేయుచున్నాఁడు. ఇట్లు చేయుట వలన యజమానుఁడు మనుష్యాదులకుఁ గల స్తుత్యాది రూప భాగము నతిక్రమింపక అనుష్ఠించినవాఁ డగుచున్నాఁడు.

నవమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]త్రిగ్ంస్తృచానను బ్రూయా ద్రాజన్యస్య త్రయో వా అన్యే రాజన్యాత్పురుషా బ్రాహ్మణో వైశ్యః శూద్ర స్తానేవాస్మా అనుకా న్కరోతి [2]పఞ్చదశానను బ్రూయా ద్రాజన్యస్య పఞ్చదశో వై రాజన్యః స్వ ఏవైనగ్ం స్తోమే ప్రతి ష్ఠాపయతి [3]త్రిష్టుభా పరి దధ్యాదిన్ద్రియం వై త్రిష్టుగిన్ద్రియకామః ఖలు వై రాజన్యో యజతే త్రిష్టుభైవాస్మా ఇన్ద్రియం పరి గృహ్ణాతి [4]యది కామయేత (౧)బ్రహ్మవర్చస మస్త్వితి గాయత్రియా పరి దధ్యా ద్బ్రహ్మవర్చసం వై గాయత్రీ బ్రహ్మవర్చసమేవ భవతి [5]సప్తదశానను బ్రూయా ద్వైశ్యస్య సప్తదశో వై వైశ్యః స్వ ఏవైనగ్ం స్తోమే ప్రతి ష్ఠాపయతి [6]జగత్యా పరి దధ్యా జ్జాగతా వై పశవః పశుకామః ఖలు వై వైశ్యో యజతే జగత్యైవాస్మై పశూన్పరి గృహ్ణా[7]త్యేకవిగ్ంశతిమను బ్రూయా త్ప్రతిష్ఠాకామస్యైకవిగ్ంశః స్తోమానాం ప్రతిష్ఠా ప్రతిష్ఠిత్యై (౨)[8]చతుర్విగ్ంశతిమను బ్రూయా ద్బ్రహ్మవర్చసకామస్య చతుర్విగ్ంశత్యక్షరా గాయత్రీ బ్రహ్మవర్చసం గాయత్రియైవాస్మై బ్రహ్మవర్చసమవ రున్ద్ధే [9]త్రిగ్ంశతమను బ్రూయా దన్నకామస్య త్రిగ్ంశదక్షరా విరాడన్నం విరాడ్విరాజైవాస్మా అన్నాద్యమవ రున్ద్ధే [10]ద్వాత్రిగ్ంశతమను బ్రూయా త్ప్రతిష్ఠాకామస్య ద్వాత్రిగ్ంశదక్షరా ఽనుష్టుగనుష్టు ప్ఛన్దసాం ప్రతిష్ఠా ప్రతిష్ఠిత్యై [11]షట్త్రిగ్ంశతమను బ్రూయా త్పశుకామస్య షట్త్రిగ్ంశదక్షరా బృహతీ బార్హతాః పశవో బృహత్యైవాస్మై పశూన్ (౩)అవ రున్ద్ధే [12]చతుశ్చత్వారిగ్ంశతమను బ్రూయా దిన్ద్రియకామస్య చతుశ్చత్వారిగ్ంశదక్షరా

త్రిష్టుగిన్ద్రియం త్రిష్టుప్త్రిష్టుభైవాస్మా ఇన్ద్రియమవ రున్ద్ధే[13]ఽష్టాచత్వారిగ్ంశతమను బ్రూయా త్పశుకామస్యాష్టా చత్వారిగ్ంశ దక్షరా జగతీ జాగతాః పశవో జగత్యైవాస్మై పశూనవ రున్ద్ధే [14]సర్వాణి ఛన్దాగ్ం స్యను బ్రూయా ద్బహుయాజినః సర్వాణి వా ఏతస్య ఛన్దాగ్ంస్యవరుద్ధాని యో బహుయా[15]జ్యపరిమితమను బ్రూయా దపరి మితస్యావరుద్ధ్యై ॥ ౪ ॥ (కామయేత ప్రతిష్ఠిత్యై పశూ న్త్స ప్తచత్వారిగ్ంశ చ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమ ప్రపాఠకే దశమోఽనువాకః ।

## వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమునందు ప్రవర నిగదాది మంత్రములు వ్యాఖ్యాతములు. ఈ దశమానువాకమునందు కామ్య సామిధేనులు నైమిత్తిక సామిధేనులు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: (హోతా=హోత) రాజన్యస్య=పట్టభద్రుఁడైన క్షత్రియునకు, త్రీన్ తృచాన్="ప్ర వో వాజాః" "అగ్న ఆ యాహి వీతయే" "త్వం వరుణ" అను మూఁడు సామిధేనీ మంత్రములను, అను బ్రూయాత్=వ్యవధానము లేకుండ పఠించవలెను. రాజన్యాత్=క్షత్రియునికంటె, అన్యే పురుషాః=ఇతర పురుషులు, బ్రాహ్మణః వైశ్యః శూద్రః=బ్రాహ్మణ వైశ్య శూద్రులు, త్రయః వా=ముగ్గురు కదా? (తేన=ఆ పాఠముచేత, హోతా=హోత,) అస్మై=ఈ రాజన్యునికొఱకు, తానేవ=ఆ బ్రాహ్మణ వైశ్య శూద్రు లనెడి మూఁడు వర్ణముల వారిని, అనుకాన్=అనుకూలురుగా, కరోతి=చేయుచున్నాఁడు.

తాత్పర్యము: సామిధేనీ మంత్రములు సప్తమాష్టమానువాకములందు వివరింపఁబడినవి. హోత రాజన్యుని నిమిత్తము ఆ సామిధేనీ మంత్రములలో మూఁడింటిని పఠించవలెను. ఆ మంత్రములు త్రిసంఖ్యాకములు. క్షత్రియజాతి కంటె మిగిలిన బ్రాహ్మణాది జాతీయులు ముగ్గురు. కావున ఆ పాఠముచేత హోత బ్రాహ్మణ వైశ్య శూద్ర జాతీయులను ముగ్గురను రాజన్యునకు అనుకూలురునిగాఁ జేయఁగలుగుచున్నాఁడు. (ఇది రాజన్య నిమిత్తక విధి. కావున ఇది నైమిత్తిక సామిధేనీ విధి.)

2. అర్థము: (అథవా=లేదా) రాజన్యస్య=రాజు నిమిత్తము, పఞ్చదశ=పంచదశ స్తోమమును (హోతా=హోత), అను బ్రూయాత్=అవిచ్ఛిన్నముగ పఠించవలెను. రాజన్యః=రాజు, పఞ్చదశః వై=పంచదశ స్తోమ సంబంధి కదా! (తథా సతి=అట్లు కాఁగా, హోతా=హోత,) ఏనమ్=ఈ రాజును, స్వే ఏవ స్తోమే=స్వీయమేయైన స్తోమము నందే, ప్రతి ష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఆవృత్తి భేదమువలన ఋగ్భేదమువలన నేర్పడిన సామ సంఘము స్తోమ మనఁబడును. హోత రాజు నిమిత్తము పంచదశ స్తోమమును పఠించవలెను. పంచదశ స్తోమము, క్షత్రియుఁడును ప్రజాపతియొక్క ఉదరము నుండి బాహువులనుండి పుట్టుటవలన పంచదశ స్తోమము క్షత్రియ సంబంధి యగుచున్నది. హోత రాజు నిమిత్తము పంచదశ స్తోమమును పఠించుటవలన రాజును స్వీయ స్తోమమునందే ప్రతిష్ఠింపఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

3. అర్థము: హోతా=హోత, త్రిష్టుభా=త్రిష్టుప్ ఛందస్కమైన "త్వం వరుణ" అనెడి సామిధేని మంత్రముచే, పరి దధ్యాత్=పరిధానము చేయవలెను. త్రిష్టుక్=త్రిష్టుప్ ఛందస్సు, ఇన్ద్రియం వై=ఇంద్రియ స్వరూపము కదా! రాజన్యః=రాజు, ఇన్ద్రియకామః వై ఖలు=ఇంద్రియకాముఁడే అయి కదా!, యజతే=యాగము చేయుచున్నాఁడు. (సః=ఆ హోత), అస్మై=ఈ రాజుకొఱకు, త్రిష్టుభైవ=త్రిష్టుప్ ఛందస్కమైన "త్వం వరుణ" ఇత్యాది సామిధేని మంత్రముచేతనే, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, పరి గృహ్ణాతి=స్వీకరింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: త్రిష్టుప్ ఛన్దస్సు ఇంద్రునితో కూడ పుట్టుటచే ఇంద్ర సంబంధియగు ఇంద్రియ సామర్థ్యరూపత్వము త్రిష్టుప్పునకు సిద్ధించినది. రాజు యుద్ధేచ్ఛ కలవాఁడు కావున ఇంద్రియ సామర్థ్యమును కోరువాఁడు. కావున హోత రాజుకొఱకు త్రిష్టుప్ ఛందస్కమైన "త్వం వరుణ ఉత మిత్రో అగ్నే" అను పదునొకండవ సామిధేని మంత్రముచే పరిధానము చేయవలెను. రాజు ఇంద్రియ సామర్థ్యమును కోరి యజ్ఞము చేయుచున్నాఁడు కదా! త్రిష్టుప్ ఛందస్కమైన "త్వం వరుణ" ఇత్యాది ఋక్కుచే పరిధానము చేసిన హోత ఆ త్రిష్టుప్ ఛందస్క మంత్రముచేత ఈ రాజునకు ఇంద్రియ సామర్థ్యమును కలిగింపఁజేయుచున్నాఁడు.

4. అర్థము: రాజన్యః=రాజు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మతేజస్సు, అస్తు ఇతి=అగుఁ(కలుగుఁ)గాక యని, కామయేత యది=కోరుకొను నెడల, (హోతా=హోత), గాయత్ర్యా=గాయత్రీ చ్ఛందస్కమైన "ఆ జుహోత దువస్యతా" అను పదునొకండవ సామిధేనీ ఋక్కుచేత, పరి దధ్యాత్=పరిధానము చేయవలయును. గాయత్రీ=గాయత్రి, బ్రహ్మవర్చసం వై=బ్రహ్మవర్చో రూపము కదా! (తథా సతి=అట్లు కాఁగా, రాజన్యస్య=రాజునకు) బ్రహ్మవర్చసమేవ=బ్రహ్మవర్చస్సే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: రాజు బ్రహ్మవర్చస్సును కోరుకొనినచో హోత గాయత్రీ చ్ఛందస్కమైన "ఆ జుహోత దువస్యతా" అను పదునొకండవ సామిధేనీ ఋక్కుచేత పరిధానము చేయవలెను. గాయత్రీ మంత్రోపదేశముచే బ్రహ్మవర్చస్సు కలుగుచున్నది. కావున రాజునకు బ్రహ్మవర్చస్సే కలుగుచున్నది. (ఇది కామ్య సామిధేని.)

5. అర్థము: (హోతా=హోత) వైశ్యస్య=వైశ్యుని నిమిత్తము, సప్తదశ=సప్తదశ స్తోమములను, అను బ్రూయాత్=పఠించవలెను. వైశ్యః=వైశ్యుఁడు, సప్తదశః వై=సప్తదశ స్తోమ స్వరూపుఁడు కదా! (తథా సతి=అట్లు కాఁగా, హోతా=హోత), ఏనమ్=ఈ వైశ్యుని, స్వే స్తోమే ఏవ=స్వీయ స్తోమమునందే, ప్రతి ష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము పంచదశ స్తోమమని చెప్పఁబడినది. ఇచట సప్తదశ స్తోమము అని చెప్పఁబడినది. అనఁగా — "సమిధ్యమానో అధ్వరే" "సమిద్ధో అగ్న ఆహుత" అను ఈ నవమ దశమ ఋక్కుల మధ్యమున "పృథుపాజో అమర్త్యః" "తగ్ం సబాధో యత స్రుచః" అను రెండు ఋక్కులు ప్రక్షిప్తము లగుటచే స్తోమసంఖ్య సప్తదశ అయినది. ఈ సప్తదశ స్తోమములు, వైశ్యుఁడును ప్రజాపతియొక్క ఉదరమునుండి ఊరువులనుండి పుట్టుటచే వైశ్యునకు సప్తదశ స్తోమసంబంధ మేర్పడినది. హోత వైశ్యుని నిమిత్తము సప్తదశ స్తోమములను ప్రవచనము చేయవలెను. అట్లు చేయుటచే వైశ్యుని స్వీయ సప్తదశ స్తోమమునందే ప్రతిష్ఠింపఁజేయును. (ఇది నైమిత్తిక సామిధేని.)

6. అర్థము: (పశుకామస్య వైశ్యస్య=పశుకాముఁడైన వైశ్యుని నిమిత్తము, హోతా=హోత), జగత్యా=జగతీ చ్ఛందస్కమైన "సమిధ్యమానో అమృతస్య రాజసి" అనెడి ఋక్కుచేత, పరిదధ్యాత్=పరిధానము చేయవలెను. పశవః=పశువులు, జాగతాః వై=జగతిచ్ఛందో లబ్ధములు కదా!, వైశ్యః=వైశ్యుఁడు. పశుకామః వై=పశువు లను కోరువాఁడే అయి, యజతే ఖలు=యాగము చేయుచున్నాఁడు కదా! (తథా సతి=అట్లు కాఁగా, హోతా=హోత), అస్మై=ఈ పశుకాముఁడగు వైశ్యునికొఱకు, జగత్యైవ=జగతీ చ్ఛందస్కమైన "సమిధ్యమానో అమృతస్య రాజసి" అను పరిధానీయ ఋక్కుచేతనే, పశూన్=పశువులను, పరిగృహ్ణాతి=స్వీకరించుచున్నాఁడు,

తాత్పర్యము: క్షీర దధ్యాది విక్రయమునకై వైశ్యుఁడు పశువులను కోరుట ప్రసిద్ధము. అట్టి పశుకాముఁడగు వైశ్యుని నిమిత్తము హోత జగతీ చ్ఛందస్కమైన "సమిధ్యమానో అమృతస్య రాజసి" అను ఋక్కుచే పరిధానము చేయవలెను. పశువులు జగతీచ్ఛన్దో లబ్ధములు కదా! వైశ్యుఁడు పశువులను కోరియే యజ్ఞము చేయుచున్నాఁడు కదా! కావున ఇట్టి హోత ఈ వైశ్యుని కొఱకు ఈ జగతీచ్ఛందస్కమైన ఋక్కుచేతనే పశువులను సంపాదించుచున్నాఁడు. (ఇది నైమిత్తిక విధి.)

7. అర్థము: ప్రతిష్ఠాకామస్య=ప్రతిష్ఠాకాముని నిమిత్తము, (హోతా=హోత), ఏకవింశతిమ్=ఏకవింశతి స్తోమములను, అను బ్రూయాత్=పఠించవలెను. ఏకవింశః=ఏకవింశసంఖ్య, స్తోమానామ్=ఇతర స్తోమములకు, ప్రతిష్ఠా=ప్రతిష్ఠావహము. (తథా సతి=అట్లు కాఁగా,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: ఇతః పూర్వము స్తోమములు పంచదశ యనియు, సప్తదశ యనియు చెప్పఁబడినది. ఇచట 'ఏకవింశతి' అని చెప్పఁబడినది. సామిధేనీ ఋక్కుల సంఖ్య అభివృద్ధి నొందవలయు నన్నచో పంచదశ స్తోమములు రెండు ఋక్కులు ప్రక్షేపము చేయుటచే సప్తదశ యైన విధముగ వీనిలోనే ఋగంతరములు ప్రక్షేపము చేయవలయును. అనఁగా కావలసిన సంఖ్యకు సరిపోవునట్లు ఇతర ఋక్కుల నిందు ప్రక్షేపము చేయవలయును. ప్రతిష్ఠాకాముని నిమిత్తము హోత పూర్వోక్తవిధముగ సామిధేనులను ఏకవింశతి సంఖ్యాకములుగ నభివృద్ధి చేసి ఆ యేకవింశతి స్తోమములను పఠించవలెను. ఈ యేకవింశతి సంఖ్య ఇతర స్తోమములకు ప్రతిష్ఠా కారణమగును. ఈ యేకవింశతి స్తోమ ప్రవచనము ప్రతిష్ఠకొఱకు అగుచున్నది.

8. అర్థము: బ్రహ్మవర్చస కామస్య=బ్రహ్మవర్చస కాముని నిమిత్తము, (హోతా=హోత,) చతుర్వింశతిమ్=ఇరువదినాలుగు స్తోమములను, అను బ్రూయాత్=ఒకదాని వెంట మరియొకటి చొప్పున అవిచ్ఛిన్నముగ పఠించవలెను. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, (మంత్రము) చతుర్వింశత్యక్షరా=ఇరువదినాలు గక్షరములు కలది. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, (మంత్రములు) బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చో రూపము. (తథా సతి=అట్లు కాఁగా, హోతా=హోత), అస్మై=ఈ బ్రహ్మవర్చసకాముఁడగు యజమానునికొఱకు, గాయత్రియైవ=గాయత్రీ చ్ఛందస్కమైన ఋక్కుచేతనే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, అవ రుద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: హోత బ్రహ్మవర్చసకాముని నిమిత్తము ఇరువదినాలుగు స్తోమముల ననుప్రవచనము చేయవలెను. గాయత్రి ఇరువదినాలు గక్షరములు కలది. గాయత్రీ మంత్రోపదేశముచే బ్రహ్మవర్చస్సు సిద్ధించుచున్నది. కావున గాయత్రి బ్రహ్మవర్చోరూపము. అందువలన పై విధమున అనుప్రవచనము చేసిన హోత గాయత్రి చేతనే ఈ బ్రహ్మవర్చసకామునికొఱకు బ్రహ్మవర్చస్సును సంపాదించుచున్నాఁడు.

9. అర్థము: అన్నకామస్య=అన్నకాముని నిమిత్తము, త్రింశతమ్=ముప్పది స్తోమములను, (హోతా=హోత), అను బ్రూయాత్=అనుప్రవచనము చేయవలెను. విరాట్=విరాట్ఛందస్సు, త్రింశదక్షరా=ముప్పది యక్షరములు కలది. విరాట్=విరాట్టు, అన్నమ్=అన్నస్వరూపము. (సః=ఆ హోత), అస్మై=ఈ అన్నకామునికొఱకు, విరాజైవ=విరాట్ ఛందస్కమైన మంత్రముచేతనే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, (రాజామాత్యాదులు భుజింప నర్హమైన యన్నమును,) అవ రుద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: హోత అన్నము కావలెనని కోరునట్టి యజమానుని నిమిత్తము ముప్పది స్తోమములను అనుప్రవచనము చేయవలెను. విరాట్ఛందస్సు (దశాక్షర పాదములు మూఁడు కలిగియుండుటచే) ముప్పది యక్షరములు కలది. విరాట్ఛందోనుష్ఠానముచే అన్నము లభ్య మగును. కావున విరాట్టు అన్నస్వరూపము. ఈ విధముగ అనుప్రవచనము చేసిన హోత ఈ అన్నకామునికై విరాట్ఛందస్కమైన మంత్రముచేతనే రాజామాత్యాదులు భుజింప నర్హమైన శ్రేష్ఠమైన అన్నమును సంపాదించుచున్నాఁడు.

10. అర్థము: ప్రతిష్ఠాకామస్య=ప్రతిష్ఠాకాముని నిమిత్తము, (హోతా=హోత), ద్వాత్రింశతమ్=ముప్పదిరెండు స్తోమములను, అను బ్రూయాత్=అనుప్రవచనము చేయవలెను. అనుష్టుక్=అనుష్టుప్ఛందస్సు కల ఋక్కు, ద్వాత్రింశదక్షరా=ముప్పదిరెం డక్షరములు కలది. అనుష్టుక్=అనుష్టుప్ఛందస్సు, ఛన్దసామ్=ఇతర ఛందస్సులకు, ప్రతిష్ఠా=ప్రతిష్ఠా కారణము. (తత్=ఆ అనుప్రవచనము), ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: హోత ప్రతిష్ఠాకాముని నిమిత్తము ముప్పదిరెండు స్తోమముల ననుప్రవచనము చేయవలెను. త్రిష్టుప్ఛందస్సు ముప్పదిరెం డక్షరములు కలది. "వాగ్వా అనుష్టుక్" అని యుండుటచే ననుష్టుక్కు వాగ్రూపము. వాక్కునందు అన్ని ఛందస్సు లుండుటచే ఈ అనుష్టుక్ఛందస్సు ఇతర ఛందస్సులకు ప్రతిష్ఠా హేతు వగుచున్నది. ఈ ముప్పదిరెండు స్తోమముల అనుప్రవచనము ప్రతిష్ఠావహ మగుచున్నది.

11. అర్థము: (హోతా=హోత), పశుకామస్య=పశుకాముని నిమిత్తము, షట్త్రింశతమ్=ముప్పదియారు స్తోమములను, అను బ్రూయాత్=అనుప్రవచనము చేయవలెను. బృహతీ=బృహతీ చ్ఛందస్సు, షట్త్రింశదక్షరా=ముప్పదియారు అక్షరములు కలది. పశవః=పశువులు, బార్హతాః=బృహతీచ్ఛందోనుష్ఠాన లభ్యములు. (తథా సతి=అట్లు కాఁగా, ఏషః హోతా=ఈ అనుప్రవచనము చేసిన హోత), అస్మై=ఈ పశుకాముని కొఱకు, బృహత్యైవ=బృహతీ చ్ఛందస్క ఋక్కుచేతనే, పశూన్=పశువులను, అవ రున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: హోత పశుకాముఁడగు యజమానుని నిమిత్తము ముప్పదియారు స్తోమముల ననుప్రవచనము చేయవలెను. బృహతీ చ్ఛందస్సు ముప్పదియారు అక్షరములు కలది. పశువులు బృహతీచ్ఛందోనుష్ఠాన లభ్యములు. కావున ఈ విధముగ ననుప్రవచనము చేసిన హోత ఈ పశుకాముఁడగు యజమానునికొఱకు పశువులను పొందుచున్నాఁడు.

12. అర్థము: (హోతా=హోత), ఇన్ద్రియ కామస్య=ఇంద్రియ సామర్థ్యమును కోరునట్టి యజమానుని నిమిత్తము, చతుశ్చత్వారింశతమ్=నలువదినాలుగు స్తోమములను, అనుబ్రూయాత్=అను ప్రవచనము చేయువలెను. త్రిష్టుక్=త్రిష్టుప్ఛందస్సు, చతుశ్చత్వారింశదక్షరా=నలువది నాలు గక్షరములు కలది. త్రిష్టుప్=త్రిష్టుప్ఛందస్సు, ఇన్ద్రియం వై=ఇంద్రియ సామర్థ్య స్వరూపము కదా! (ఏవం సతి=ఇట్లు కాఁగా, ఏషః=ఈ హోత), అస్మై=ఈ ఇంద్రియ సామర్థ్యమును కోరునట్టి యజమానుని కొఱకు, త్రిష్టుభైవ=త్రిష్టుప్ఛందస్క మంత్రము చేతనే, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అవ రున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: హోత ఇంద్రియ సామర్థ్యమును కోరునట్టి యజమానుని నిమిత్తము నలువది నాలుగు స్తోమముల ననుప్రవచనము చేయువలెను. త్రిష్టుప్ఛందస్సు నలువది నాలు గక్షరములు కలది. త్రిష్టుప్ఛందస్సు ఇంద్రునితో కూడ పుట్టుటచే ఇంద్రసంబంధియగు ఇంద్రియ సామర్థ్యరూపత్వము త్రిష్టుప్ఛందస్సునకు సంభవించుటచే అది యింద్రియ రూపమని చెప్పఁబడినది. కావున ఈ విధముగ అను ప్రవచనము చేసిన హోత త్రిష్టుప్ఛందస్క మంత్రముచేతనే ఈ ఇంద్రియ కాముఁడగు యజమానునకై ఇంద్రియ సామర్థ్యమును సంపాదించుచున్నాఁడు.

13. అర్థము: హోతా=హోత, పశుకామస్య=పశువులను కోరునట్టి యజమానుని నిమిత్తము, అష్టాచత్వారింశతమ్=నలువది యెనిమిది స్తోమములను, అనుబ్రూయాత్=అనుప్రవచనము చేయవలెను. జగతీ=జగతీచ్ఛందస్సు, అష్టాచత్వారింశ దక్షరా=నలువది యెనిమి దక్షరములు గలది. పశవః=పశువులు, జాగతాః=జగతీచ్ఛందోనుష్ఠాన లభ్యములు. (ఏవం సతి=ఇట్లు కాఁగా, ఏషః=ఈ హోత) అస్మై=ఈ పశుకాముఁడగు యజమానుని కొఱకు, జగత్యైవ=జగతీ చ్ఛందస్సు చేతనే, పశూన్=పశువులను, అవ రున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: హోత పశుకాముఁడగు యజ్వ నిమిత్తము నలువది యెనిమిది సామిధేనీ మంత్రములను, అను ప్రవచనము చేయవలెను. పశువులు జగతీచ్ఛందోనుష్ఠాన లభ్యములు. జగతీచ్ఛందస్సు నలువది యెనిమి దక్షరములు కలది. కావున ఇట్టి హోత ఈ పశుకాముని కొఱకు జగతీ చ్ఛందస్సు చేతనే పశువులను పొందుచున్నాఁడు.

14. అర్థము: బహుయాజినః=బహుయాజి నిమిత్తము, (హోతా=హోత), సర్వాణి ఛన్దాంసి=సర్వచ్ఛందస్సులను, అనుబ్రూయాత్=అను ప్రవచనము చేయవలెను. యః=ఏ యజ్వ, బహుయాజీ=బహు యాజియో, ఏతస్య బహుయాజినః=ఈ బహుయాజికి, సర్వాణి ఛన్దాంసి=(సవన త్రయమునందు) గా యత్ర్యుష్ణి గనుష్టుబ్జగతీ రూప సర్వ చ్ఛందస్సులు, అవరుద్ధాని=పొందఁబడినవి, (భవన్తి=అగుచున్నవి).

తాత్పర్యము: దీక్షణీయాదులైన యిష్టులచేతను, అగ్నిషోమీయాది పశువులచేతను, ఇంద్రవాయవాది గ్రహములచేతను, యాగము చేయు నతఁడు బహుయాజి యనఁబడును. ఇట్టి బహుయాజి నిమిత్తము హోత సర్వ చ్ఛందస్సులను అనుప్రవచనము చేయవలెను. బహుయాజికి సవన త్రయమునందు గాయత్ర్యుష్ణి గనుష్టు బ్జగతీ రూప సర్వ చ్ఛందస్సులు లభ్యము లగుచున్నవి.

15. అర్థము: తస్య సోమయాజినః=ఆ సోమయాజి నిమిత్తము, అపరిమితమ్=సంఖ్యాపరిమితి లేని విధముగ ఛందస్సులను, (హోతా=హోత), అపరిమితస్య అవరుద్ధ్యై=అపరిమిత ఫలప్రాప్తికై, అనుబ్రూయాత్=అను ప్రవచనము చేయవలెను.

తాత్పర్యము: హోత పూర్వోక్త సోమయాజి నిమిత్తము అపరిమిత ఫలలబ్ధికై సంఖ్యా పరిమితి లేని ఛందస్సుల ననుప్రవచనము చేయవలెను.

దశమానువాకము సమాప్తము

---

అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠక ఏకాదశోఽనువాకః

మూలము: [1]నివీతం మనుష్యాణాం ప్రాచీనావీతం పితృణా ముపవీతం దేవానా[2]ముప వ్యయతే దేవలక్ష్మ మేవ తత్కురుతే [3]తిష్ఠన్నన్వాహ తిష్ఠన్హ్యాశ్రుతతరం వదతి [4]తిష్ఠన్నన్వాహ సువర్గస్య లోకస్యాభిజిత్యా [5]ఆసీనో యజత్యస్మిన్నేవ లోకే ప్రతి తిష్ఠతి [6]యత్క్రౌఞ్చ మన్వాహా ఽఽసురం తద్యన్మన్ద్రం మానుషం తద్యదన్తరా తత్సదేవ మన్తరా ఽనూచ్యగ్ం సదేవత్వాయ [7]విద్వాగ్ంసో వై (౧)పురా హోతారో ఽభూవ న్తస్మాద్విధృతా అధ్వానో ఽభూవన్న పన్థానః సమరుక్ష న్నన్తర్వేద్యన్యః పాదో భవతి బహిర్వేద్యన్యో ఽథాన్వాహాధ్వానాం విధృత్యై పథా మసగ్ంరోహాయా[8]థో భూతం చైవ భవిష్యచ్చావ రున్ధే ఽథో పరిమితం చైవాపరిమితం చావ రున్ధే ఽథో గ్రామ్యాగ్ంశ్చైవ పశూనారణ్యాగ్ంశ్చావ రున్ధే ఽథో (౨)దేవలోకం చైవ మనుష్యలోకం చాభి జయతి [9]దేవా వై సామిధేనీ రనూచ్య యజ్ఞం నాన్వపశ్య న్త్స ప్రజాపతి స్తూష్ణీ మాఘార మాఽఘారయ త్తతో వై దేవా యజ్ఞ మన్వపశ్య న్యత్తూష్ణీ మాఘార మాఘారయతి యజ్ఞస్యానుఖ్యాత్యా [10]అథో సామిధేనీ రేవాభ్యన[11]క్త్యలూక్షో భవతి య ఏవం వేదా[12]థో తర్పయత్యేవైనా [13]స్తృప్యతి ప్రజయా పశుభిః (౩)య ఏవం వేద [14]యదేకయా ఽఽఘారయేదేకాం ప్రీణీయా ద్యద్ద్వాభ్యాం ద్వే ప్రీణీయా ద్యత్తిసృభిరతి తద్రేచయే న్మనసా ఽఽఘారయతి మనసా హ్యనాప్త మాప్యతే [15]తిర్యఞ్చ మాఘారయత్యచ్ఛమ్బట్కారం [16]వాక్చ మనశ్చా ఽఽర్తీయేతా మహం దేవేభ్యో హవ్యం వహామీతి వాగబ్రవీ దహం దేవేభ్య

ఇతి మన స్తౌ ప్రజాపతిం ప్రశ్న మైతాగ్ం సో ఽబ్రవీత్ (౪)ప్రజాపతి ర్దూతీరేవ త్వం మనసో ఽసి యద్ధి మనసా ధ్యాయతి తద్వాచా వదతీతి తత్ఖలు తుభ్యం న వాచా జుహవ న్నిత్య బ్రవీ త్తస్మా న్మనసా ప్రజాపతయే జుహ్వతి మన ఇవ హి ప్రజాపతిః ప్రజాపతే రాప్త్యై [17]పరిధీన్త్సం మార్ష్టి పునాత్యేవైనా [18]న్త్రిర్మధ్యమం త్రయో వై ప్రాణాః ప్రాణానేవాభి జయతి త్రిర్దక్షిణార్ధ్యం త్రయః (౫)ఇమే లోకా ఇమానేవ లోకానభి జయతి త్రిరుత్తరార్ధ్యం త్రయో వై దేవయానాః పన్థాన స్తానేవాభి జయతి [19]త్రిరుప వాజయతి త్రయో వై దేవలోకా దేవలోకానేవాభి జయతి [20]ద్వాదశ సంపద్యన్తే ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరమేవ ప్రీణాత్యథో సంవత్సరమేవాస్మా ఉప దధాతి సువర్గస్య లోకస్య సమష్ట్యై [21]ఆఘార మాఘారయతి తిర ఇవ (౬)వై సువర్గో లోకః సువర్గమేవాస్మై లోకం ప్ర రోచయ[22]త్యృజుమాఘారయత్యృజురివ హి ప్రాణః సంతతమా ఘారయతి ప్రాణానా మన్నాద్యస్య సంతత్యా అథో రక్షసా మపహత్యై [23]యం కామయేత ప్రమాయుకః స్యాదితి జిహ్మం తస్యా ఽఽఘారయే త్ప్రాణమేవాస్మా జ్జిహ్మం నయతి తాజక్ప్రమీయతే [24]శిరో వా ఏతద్యజ్ఞస్య యదాఘార ఆత్మా ధ్రువా (౭)ఆఘార మాఘార్యం ధ్రువాగ్ం సమనక్త్యాత్మన్నేవ యజ్ఞస్య శిరః ప్రతి దధా[25]త్యగ్ని ర్దేవానాం దూత ఆసీద్దైవ్యో ఽసురాణాం తౌ ప్రజాపతిం ప్రశ్నమైతాగ్ం స ప్రజాపతి ర్బ్రాహ్మణ మబ్రవీ దేతద్ధి బ్రూహీత్యా శ్రావ యేతీదం దేవాః శృణుతేతి వావ తద బ్రవీ దగ్ని ర్దేవో హోతేతి య ఏవ దేవానాం తమవృణీత తతో దేవాః (౮)అభవ న్పరా

ఽసురా యస్యైవం విదుషః ప్రవరం ప్ర వృణతే భవత్యాత్మనా పరాఽస్య భ్రాతృవ్యో భవతి [26]యద్బ్రాహ్మణ శ్చాబ్రాహ్మణశ్చ ప్రశ్నమేయాతాం బ్రాహ్మణాయాధి బ్రూయాద్య ద్బ్రాహ్మణాయాధ్యాహ ఽఽత్మనే ఽధ్యాహ యద్బ్రాహ్మణం పరాహాఽఽత్మానం పరాఽఽహ తస్మాద్బ్రాహ్మణో న పరోచ్యః ॥౯॥ (వా అరణ్యాగ్ం శ్చావ రుద్దేఽథో పశుభిః సోఽబ్రవీ ద్దక్షిణార్ధ్యం త్రయ ఇవ ధ్రువా దేవా శ్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమప్రపాఠక ఏకాదశోఽనువాకః॥

## వేదార్థదీపిక

**అవతారిక:** దశమానువాకమునందు నైమిత్తిక సామిధేనీ మంత్రములు, కామ్య సామిధేనీ మంత్రములు చెప్పఁబడినవి. ఈ ఏకాదశానువాకమునందు సామిధేనులందు హోతృ నియమవిశేషము అధ్వర్యుని అభూరవిశేషము చెప్పఁబడుచున్నవి.

**1. అర్థము:** మనుష్యాణామ్=మనుష్యులయొక్క, (కార్యేషు=పనులయందు,) నివీతమ్=యజ్ఞోపవీతము నివీతముగా (మెడలో పూసలదండవలె కంఠమునుండి క్రిందికి వ్రేలాడునది.) ప్రశస్తమ్=ప్రశస్తమైనది. పితృణామ్=పితృదేవతలయొక్క, (కర్మసు=కర్మలయందు,) ప్రాచీనావీతమ్=ప్రాచీనావీతముగా, (యజ్ఞోపవీతము ఎడమచేయి తొడుగఁబడుచుండఁగా కుడిభుజము మీఁద నుండుట.) ప్రశస్తమ్=ప్రశస్తమైనది. (దేవానామ్=దేవతలయొక్క, (కార్యేషు=యజ్ఞాది కార్యములందు) ఉపవీతమ్=ఉపవీతముగా, (యజ్ఞోపవీతము కుడిచేయి తొడుగఁబడుచుండఁగా ఎడమ భుజము మీఁద నుండుట.) ప్రశస్తమ్=ప్రశస్తమైనది.

**తాత్పర్యము:** మనుష్యులకు యజ్ఞోపవీతము లౌకిక కార్యములందు నివీతముగాను, పితృకర్మలందు (శ్రాద్ధాది కర్మలందు) ప్రాచీనావీతముగాను, దేవతలయొక్క వ్రతములు మున్నగు కార్యములందు ఉపవీతముగాను ఉండుట ప్రశస్తము.

**2. అర్థము:** ఉపవ్యయతే=(యాగకర్తలకు యజ్ఞోపవీతము) ఉపవీతముగా నుండవలెను. తత్=ఆ ఉపవీతముచేత, దేవలక్ష్మమేవ=దేవచిహ్నమునే, కురుతే=చేయుచున్నవాఁడగును.

**తాత్పర్యము:** యాగకర్తకు యజ్ఞోపవీతము ఉపవీతముగా నుండవలెను. ఆ విధముగ నుపవీతముగా నుండుటచేత దేవచిహ్నమే చేయఁబడిన దగుచున్నది.

**3. అర్థము:** (హోతా=హోత, సామిధేన్యః=సామిధేనీ ఋక్కులను,) తిష్ఠన్=నిలుచున్నవాఁడై, అన్వాహ=పఠించవలెను. తిష్ఠన్=నిలుచున్నవాఁడై, ఆశ్రుతతరమ్=అంతటను అతిశయముగ వినఁబడునట్లుగ, వదతి హి=ఉచ్చరించుటకు సమర్థుఁ డగుచున్నాఁడు కదా!

**తాత్పర్యము:** హోత సామిధేనీ మంత్రములను నిలుచుండి పఠించినచో చాల దూరము వఱకు బాగుగ వినఁబడుటకు వీలుగా నుండును కావున నిలుచున్నవాఁడై పఠించవలెను. (కూర్చుండి పఠించరాదని యర్థము.)

4. అర్థము: సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభిజిత్యై=ప్రాప్తికొఱకు, హోతా=హోత, తిష్ఠన్=నిలుచున్న వాఁడై, అన్వాహ=సామిధేనీ మంత్రములను పఠించవలెను.

తాత్పర్యము: ఆసనమునుండి లేచి నిలుచుండినవానికి (కూర్చున్నవానికంటె) స్వర్గము ప్రత్యాసన్నము. కావున హోత స్వర్గప్రాప్తికై నిలుచుండి సామిధేనీ మంత్రములను పఠించవలెను.

5. అర్థము: (హోతా=హోత) ఆసీనః=కూర్చుండినవాఁడై, యజతి=యాజ్యను పఠించవలెను. (తదా=అప్పుడు, సః=అతఁడు,) అస్మిన్నేవ లోకే=ఈ లోకమునందే, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠావంతుఁడగును.

తాత్పర్యము: హోత యాజ్యను కూర్చుండియే పఠించవలెను. కూర్చుండి పఠించినచో చలన ముండదు కావున ప్రతిష్ఠావంతుఁ డగును.

6. అర్థము: క్రౌఞ్చమ్=క్రౌంచపక్షివలె ఉచ్చధ్వని కలుగునట్లు, అన్వాహ యత్=అనువచనము చేసినచో, తత్=అది, ఆసురమ్=రాక్షస కృత్యము, భవేత్=అగును. మన్ద్రం యత్=మిక్కిలి మెల్లఁగా పఠించినచో, తత్=అది, మానుషమ్=మనుష్య కృత్య మగును. అన్తరా యత్=ఉచ్చ నీచ ధ్వనులకు మధ్యముగా పఠించినచో, తత్=అది, సదేవమ్=దేవప్రియ మగును. తత్=ఆ కారణమువలన, సదేవత్వాయ=దేవప్రీతికొఱకు, అన్తరా=ఉచ్చ నీచ ధ్వనులకు మధ్యమ స్వరముగ, అనూచ్యమ్=అనువచనము చేయఁదగినది.

తాత్పర్యము: క్రౌంచ మనెడి పక్షివిశేషము ఉచ్చధ్వనితో అఱచును. ఆ యుచ్చధ్వని రాక్షస ప్రియము. అల్పధ్వనితో ఉచ్చరించినచో అది మానుష మగును. మనుష్యులు కూర్చుండి మెల్లఁగా మాటలాడుకొనుచుందురు. ఈ రెండు ధ్వనులకు మధ్యమ మార్గమున ఉచ్చ నీచములు కాని విధమున పఠించుట దేవతలకు ప్రియ మైనది. కావున దేవతల ప్రీతికై హోత మధ్యమ స్వరమున సామిధేనీ మంత్రములను పఠించవలెను.

7. అర్థము: పురా=పూర్వము, విద్వాంసః వై=విద్వాంసులే, హోతారః=హోతలుగా, అభూవన్=ఉండిరి. తస్మాత్=ఆ కారణమువలన, అధ్వానః=యజ్ఞశాల యందలి వేదియొద్ద మార్గములు, విధృతాః=విశాలములుగాఁ జేయఁబడినవి, అభూవన్=అయినవి. పన్థానః=మార్గములు, న సమరుక్షన్=సంకీర్ణములు కాలేదు. అన్తర్వేది=వేది మధ్య భాగమునందు, అన్యః పాదః భవతి=వామపాదము ఉంచఁబడిన దగుట లేదు. బహిర్వేది=వేదికి బహిర్భాగమునందు, అన్యః న భవతి=దక్షిణ పాదము ఉంచఁబడిన దగుట లేదు. అథ=అందువలన, అధ్వనామ్=మార్గములయొక్క, విధృత్యై=విధృతికొఱకు, పథామ్=మార్గములయొక్క, అసంరోహాయ=సంరోహము లేకుండుటకొఱకును, అన్వాహ=హోత సామిధేనీ మంత్రములను పఠించవలెను. (ఒక మార్గ ముండఁగా మఱియొక మార్గమునందు పోవుచుండుట మార్గభ్రంశ మగును. ఆ మార్గభ్రంశమే మార్గకృత సంరోహ మనఁబడును.)

తాత్పర్యము: ఒక మూఢుఁడైన హోత వేదికి బహిర్భాగమునందే పాదద్వయము నుంచి సామిధేనీ మంత్రములను పఠించు చుండును. ఇట్లు పాదద్వయ స్థాపనమువలన మార్గము సంకీర్ణ మగును. మఱియొక మూఢుఁడైన హోత వేదిమధ్యమందే పాదద్వయము నుంచి సామిధేనీ మంత్రాధ్యయనము చేయుచుండును. ఇట్లు చేయుటవలన మార్గము సుగము మగుట లేదు. ఈ దోషద్వయమును తెలిసికొనిన విద్వాంసులే పూర్వము హోతలుగా నుండిరి. అప్పుడు మార్గములు విశాలములుగాఁ జేయఁబడిన వైనవి. ఆ మార్గములు సంకీర్ణములు కాలేదు. ఆనాటి విద్వద్ధోతలు దక్షిణ పాదమును వేదికి బహిర్భాగమున నుంచుట కాని, వామ పాదమును వేది మధ్యమునం దుంచుటఁ గాని చేయలేదు. కావున మార్గములు విశాలములుగా నుంచుటకును, మార్గములకు సంకీర్ణత (సంరోహము) లేకుండుటకును ప్రాచీన విద్వాంసులవలె ఈ హోత కూడ కుడి పాదమును వేది యంతర్భాగమునందును, ఎడమ పాదమును వేదికి బహిర్భాగమునందును, ఉంచి సామిధేనీ మంత్రములను పఠించవలెను.

8. అర్థము: అథో=అందువలన (హోత సామిధేనీ మంత్రములను పఠించునపుడు దక్షిణపాదమును వేదిమధ్యమందు నుంచుటవలన), భూతం చైవ=భూతకాలిక ఫలమునే, అవ రున్ధే=పొందును. చ=మఱియు (వామపాద మును వేది బహిర్భాగమున నుంచుటవలన,) భవిష్యత్=భవిష్యత్కాలిక ఫలమును, అవ రున్ధే=పొందును. అథో=మఱియు, పరిమితం చైవ అవ రున్ధే=మొదటి దానివలన పరిమిత ఫలమునే పొందును. చ= మఱియు (రెండవదానివలన,) అపరిమితమ్ అవ రున్ధే=అపరిమిత ఫలమును పొందును. అథో=మఱియు, (మొదటి దానివలన,) గ్రామ్యాన్ పశూన్=గ్రామ్య పశువులను, చ=మఱియు (రెండవ దానివలన,) ఆర ణ్యాన్=ఆరణ్యక పశువులను, అవ రున్ధే=పొందును. అథో=మఱియు, మొదటిదానివలన, దేవలోకమ్=దేవ లోకమును, చ=మఱియు రెండవదానివలన, మనుష్యలోకమ్=మనుష్యలోకమును, అభి జయతి=అంతటను జయించును. (ఇంతటితో సామిధేనీ గత హోతృ నియమములు సమాప్తము లైనవి.)

తాత్పర్యము: ఇచట పరస్పర విలక్షణ పాద విన్యాసము బహువిధముల ప్రశంసింపఁబడినది. తాత్పర్యము అర్థమునందే వివరింపఁబడినది. ఈ నాలుగు పర్యాయములయందును ప్రథమముచే అంతఃపాద ప్రశంస, ద్వితీయము చేత బహిష్పాద ప్రశంసయుఁ జేయఁబడినవని గ్రహింపఁదగినది.

9. అర్థము: (పురా=పూర్వము) దేవాః=దేవతలు, సామిధేనీః=సామిధేనీ మంత్రములను, అనూచ్య=పఠించి, యజ్ఞమ్= యజ్ఞమును, న అన్వపశ్యన్ వై=వెంటనే చూడలేకపోయిరఁట! సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, తూష్ణీమ్= (మంత్రోచ్చారణము చేయక) ఉదాసీనముగనే, ఆఘారమ్ ఆఘారయత్=ఆఘార హోమమును జేసెను. తతః=అప్పుడు, దేవాః=దేవతలు, యజ్ఞమ్=యజ్ఞగత కర్తవ్య విశేషమును, అపశ్యన్ వై=చూచిరఁట! (స్మరించిరి.) (తత్=ఆ కారణమువలన) తూష్ణీమ్=మంత్రోచ్చారణము లేకుండ ఋజువుగా, ఆఘారమ్ ఆఘార యతి యత్=ఆఘార హోమమును జేయుచున్నచో, (తత్=అది) యజ్ఞస్య అనుఖ్యాత్యై=యజ్ఞగత కర్తవ్య మును స్మరించుటకై, (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: పూర్వము దేవతలు సామిధేనీ మంత్రములను ప్రవచనము చేసి తత్సామిధేనీగత నియమ విశేషములందు వ్యాపృత మనస్కులై తదనంతర భావి యజ్ఞగత కర్తవ్య విశేషమును దెలిసికొన లేకపోయిరి. (స్ఫురణకే రాలేదు.) అప్పుడు ప్రజాపతి యే మంత్రమును గూడ నుచ్చరింపక ఋజువుగా ఆఘార హోమము చేసెను. ఆ సమయమున వారు సామిధేనులయందు విక్షిప్తమైన మనస్సును సమాధానపఱచుకొని ఏకాగ్ర మనస్సుతో యజ్ఞగత కర్తవ్య విశేషమును స్మృతికిఁ దెచ్చుకొనిరి. కావున యజ్ఞగత కర్తవ్య విశేషస్ఫూర్తికై మంత్రో చ్చారణ రహితముగ (ఋజువుగ) ఆఘార హోమము చేయవలెను. (ఇచట అధ్వర్యుఁడు చేయవలసిన స్రౌవాఘార హోమము విధింపఁబడినది. స్రౌవము=స్రువమునకు సంబంధించినది. పౌరోడాశిక కాండ మున ప్రాజాపత్యమైన ఆఘార హోమము విధింపఁబడినది. కాని అచట తూష్ణీంభావాది గుణవిశేషములు విహితములు కాలేదు. కావున ఇచట తూష్ణీంభావాది గుణవిశేషములతో విహితమైన ఆఘార హోమమునకు పౌనరుక్త్య దోషము రానేరదు.)

10. అర్థము: అథో=మఱియు, సామిధేనీరేవ=సామిధేని కాష్ఠములనే, అభ్యనక్తి=(అధ్వర్యుఁడు నేతితో) అభ్యంజనము చేయ వలెను.

తాత్పర్యము: మఱియు అధ్వర్యుఁడు వహ్నియందుంచఁబడిన సామిధేనీ కాష్ఠములనే ఆఘారముచే తడుపవలెను. ఆఘార మునకు అనంతరభావి యజ్ఞకర్తవ్య ప్రతిభాన మొక్కటియే ఆఘారమునకు ప్రయోజనము కాదు. ఈ అభ్యంజనము కూడ మఱియొక ప్రయోజనముగాఁ జెప్పఁబడినది.

11. అర్థము: యః=ఎవఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ (ఆఘారముచే వహ్ని ప్రక్షిప్త సామిధేనీకాష్ఠముల నభ్యంజన మును), వేద=తెలిసికొనునో (సః=అతఁడు,) అలూక్షః=పారుష్య రహితుఁడు, భవతి=అగును.

తాత్పర్యము: వహ్ని ప్రక్షిప్త సామిధేని కాష్ఠముల నాఘారముచే నభ్యంజనము చేయువిధమును దెలిసికొనిన వ్యక్తి పారుష్య రహితుఁడు (స్నేహోపేతుఁడు) అగును.

12. అర్థము: అథో=మఱియు, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) ఏనాః=ఈ సామిధేన్యభిమాని దేవతలను, (అనేన ఆఘారేణ=ఈ అఘారముచేత,) తర్పయతి=తృప్తిపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: మఱియు నధ్వర్యుఁ డీ సామిధేన్యభిమాని దేవతలను ఈ అఘారముచే తృప్తిపఱచుచున్నాఁడు.

13. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, (సః=అతఁడు) ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోను, తృప్యతి=తృప్తిచెందుచుండును.

తాత్పర్యము: అఘారముచే సామిధేన్యభిమాని దేవతలు తృప్తిపడుచున్నారను విధమును దెలిసికొనిన యతఁడు సంతానముతోను, పశువులతోను తృప్తిచెందును. (ఇది తృప్తి వేదన ప్రశంస.)

14. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) ఏకయా=ఒక ఋుక్కుచేత, అఘారయేత్ యత్=అఘారము చేయునెడల, ఏకామ్=ఒక సామిధేనిని, ప్రీణయేత్=తృప్తిపఱచును. ద్వాభ్యామ్=రెండు ఋుక్కులచేత, అఘారయేత్ యత్=అఘారము చేయునెడల, ద్వే=ఇద్దఱు సామిధేన్యభిమాని దేవతలను, ప్రీణీయాత్=తృప్తిపఱచును. తిసృభిః=మూఁడు ఋుక్కులచేత, అఘారయేత్ యత్=అఘారము చేయునెడల, అతి రేచయేత్=అధికముగ చేసినవాఁ డగును. తత్=ఆ కారణమువలన, మనసా=మనస్సుచేత, అఘారయతి=అఘారము చేయవలెను. అనాప్తమ్=వాగాదులచే పొందఁబడనిది, మనసా=మనస్సుచేత, ఆప్యతే హి=పొందఁబడుచున్నది కదా!

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఒక ఋుక్కుచే సామిధేనీ కాష్ఠములందు అఘారము చేసినచో, ఒక సామిధేన్యభిమాని దేవత తృప్తిచెందును. రెండు ఋుక్కులచే నాఘార హోమము చేసినచో నిద్దఱు దేవతలు తృప్తి నొందుదురు. మూఁడు ఋుక్కులచే నాఘారహోమము చేసినచో అది యితర సర్వ కర్మలకంటె నధిక మగును. ఒక కర్మకు ఒక ఋుక్కు మాత్రమే అభిహితమై యున్నది. వాగాదులచే ప్రాప్తము కానిది మనస్సుచే ప్రాప్త మగును. కావున మనస్సుచే నాఘార హోమము చేయవలెను.

15. అర్థము: అధ్వర్యుః=అధ్వర్యుఁడు, అచ్ఛమ్బట్కారమ్=వైయర్థ్యము లేనివిధముగ, తిర్యఞ్చమ్=తిర్యక్కుగా, అఘారయతి=అఘార హోమము చేయవలెను. (దక్షిణ దిక్కున ఆజ్యస్రావము నారంభించి ఉత్తర దిక్కున సమాప్తి నొందించుట తిర్యక్త్వము.)

తాత్పర్యము: అధ్వర్యుఁడు అఘార హోమము దక్షిణ దిక్కున ఆరంభించి ఉత్తర దిక్కున సమాప్తి నొందించవలెను. ఇట్లు చేసిన వైయర్థ్యము ఏర్పడదు. పశ్చిమ దిక్కున ఆరంభించి తూర్పు దిక్కున సమాపనము చేసినచో ఒక సమిధ మీఁదనే ఆజ్యము పడును. మధ్యమున నున్న సమిధల మీఁద పడదు. కావున వైయర్థ్యము కలుగును. తిర్యక్కుగా హోమము చేసినచో సర్వ సమిధలకు ఆజ్యస్పర్శ కలుగును. కావున వైయర్థ్య ముండదని భావము.

16. అర్థము: వాక్ చ=వాక్కును, మనః చ=మనస్సును, ఆర్తియేతామ్=అతిశయమును కోరుకొందురు. "అహమ్=నేను, దేవేభ్యః=దేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహామి=వహించుచున్నాను." ఇతి=అని, వాక్=వాక్కు, అబ్రవీత్=పలికెను. "అహమ్=నేను, దేవేభ్యః=దేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహామి=వహించుచున్నాను" ఇతి=అని, మనః=మనస్సు, అబ్రవీత్=పలికెను. తౌ=ఆ వాఙ్మనస్సులు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ప్రశ్నమ్ ఐతామ్=ప్రశ్నించినవి. సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. "హే వాక్!=ఓ వాగింద్రియమా! లోకే=లోకమునందు, పురుషః=పురుషుఁడు, ప్రథమతః=మొదట, యత్=దేనిని, మనసా=మనస్సుతో, ధ్యాయతి=ధ్యానించు (ఆలోచించు) చున్నాఁడో, (పశ్చాత్=పిమ్మట) తత్=దానిని, వాచా=వాక్కుచేత, వదతి హి=చెప్పుచున్నాఁడు కదా! (అతః=ఇందువలన)త్వమ్=నీవు, మనసః=మనస్సునకు, దూతీః=దూతివి (అస్వతంత్రవు), అసి=అగుచున్నావు." తత్ ఖలు=అటులైనచో, (హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!) యద్యహం దూతీ=నేను దూతినైనచో,) తుభ్యమ్=నీకొఱకు (కోఽపి=ఒక్కఁడు కూడ) వాచా=వాక్కుచేత, న జుహవన్=హోమము చేయకుందుఁగాక (జుహవన్=జుహోతు), ఇతి=అని, వాక్=వాక్కు, అబ్రవీత్=పలికెను. తస్మాత్=ఆ కారణము వలన, ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, మనసా=మనస్సుచేత జుహ్వతి=హోమము చేయుచున్నారు. ప్రజాపతిః=ప్రజాపతి, మన ఇవ హి=మనస్సువలె కార్యమును సాధించుచున్నాఁడు కదా! (అతః సాదృశ్యాత్=ఈ సాదృశ్యము వలన, మనసా హోమః=మనస్సుచే హోమము) ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: వాఙ్మనస్సులు రెండును దేని కదియే దేవతలకు హవిస్సును వహించుచున్నాననని తన యాధిక్యతను కోరుకొనుచు ప్రజాపతిని ప్రశ్నించినవి. లోకమునందు పురుషుఁడు మొదట మనస్సుతో నాలోచించినదానినే పిమ్మట వాక్కుచే చెప్పుచున్నాఁడు. కావున వాక్కు మనస్సునకు దూతి యగుచున్నది. స్వతంత్రమైనది కాదు, అని ప్రజాపతి సమాధానము చెప్పెను. అప్పుడు వాక్కు కోపించి ప్రజాపతికి వాక్కుచే నెవ్వరును హోమము చేయకుందురు గాక యని శపించెను. అందువలన ప్రజాపతికి మనస్సుచే హోమము చేయుచున్నారు. మనస్సువలెనే ప్రజాపతియు సంకల్పముచే కార్యమును సాధించుచున్నాఁడు. కావున మనస్సుచే హోమము చేయుట ప్రజాపతి కిష్టమైనది.

17. అర్థము: (అగ్నీ ధ్రః=అగ్నీధ్రుఁడు) పరిధీన్=పరిధులను, సంమార్ష్టి=సమ్మార్జనము చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా) ఏనాన్=ఈ పరిధులను, పునాత్యేవ=పవిత్రములుగానే చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నీధ్రుఁడు పరిధులను దర్భలతో సమ్మార్జనము చేయవలెను. అట్లు చేయుటవలన ఈ పరిధులను పునీతములు గానే చేసినవాఁ డగుచున్నాఁడు. (సమ్మార్జనము=బాగుగ శుద్ధిచేయుట. ఈ సమ్మార్జనము ఇధ్మములను ముడివేసిన దర్భలతోఁ జేయవలెను.)

18. అర్థము: మధ్యమమ్=మధ్యమ పరిధిని, త్రిః=మూఁడు పర్యాయములు, సమ్మృజ్యాత్=సమ్మార్జనము చేయవలెను. ప్రాణాః=ప్రాణములు, త్రయః వై=ప్రాణాపానవ్యాన రూపమున మూఁడు కదా! (తేన=ఆ మూఁడు పర్యాయములు శుద్ధిచేయుటచేత, యజమానః=యజమానుఁడు) ప్రాణానేవ=ప్రాణములనే, అభి జయతి=అంతటను జయించుచున్నాఁడు. దక్షిణార్ధ్యమ్=దక్షిణపు వైపునందలి పరిధుల సగభాగమును, త్రిః=మూఁడు పర్యాయములు, సమ్మృజ్యాత్=సమ్మార్జనము చేయవలెను. ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=(భూరంతరిక్ష స్వర్గ భేదములచే) మూఁడు. (తథా సతి=అట్లు కాఁగా)ఇమాన్ లోకానేవ=ఈ భూరంతరిక్ష స్వర్గ లోకములనే, అభి జయతి=అంతటను జయించును. ఉత్తరార్ధ్యమ్=ఉత్తరపు పరిధుల అర్ధభాగమును, త్రిః=మూఁడు పర్యాయములు, సమ్మృజ్యాత్=సమ్మార్జనము చేయవలెను. దేవయానాః=దేవతలు ప్రయాణము చేయునట్టి (స్వర్గలోక బ్రహ్మలోక విషయములైన), పన్థానః=మార్గములు, త్రయః వై=మూఁడు కదా! (తథా సతి=అట్లు కాఁగా) తానేవ=ఆ మూఁడు మార్గములనే, అభి జయతి=అంతటను జయించును. (ఇచట యమలోక విషయ పరిహారమే జయ మనియు, స్వర్గలోక బ్రహ్మలోకముల ప్రాప్తి జయ మనియు వివక్ష చేయవలెను.)

తాత్పర్యము: అగ్నీధ్రుఁడు మధ్యమాది పరిధులను మూఁడేసి పర్యాయములు ఇధ్మసన్నహన దర్భలచే శుద్ధి చేయవలెను. అట్లు చేసినచో యజమానుఁడు ప్రాణ త్రయమును, లోకత్రయమును, స్వర్గ యమ బ్రహ్మ లోకవిషయ మార్గముల జయమును పొందును.

19. అర్థము: త్రిః=మూఁడు పర్యాయములు, (వేదేన=దర్భకట్టచేత, అగ్నిమ్=అగ్నిని,) ఉప వాజయతి=చుట్టు త్రిప్పవలెను. దేవలోకాః=దేవలోకములు, త్రయః వై=మూఁడు కదా! (తేన=త్రివారము అట్లు క్రియావృత్తి చేయుటచే, యజమానః=యజమానుఁడు,) దేవలోకానేవ=దేవలోకములనే, అభి జయతి=అంతటను జయించును.

తాత్పర్యము: మూఁడు పర్యాయములు దర్భకట్టచేత అగ్నిచుట్టు త్రిప్పవలెను. దేవలోకములు మూఁడు. అట్లు మూఁడు పర్యాయములు క్రియావృత్తి చేయుటచేత యజమానుఁడు ఆ దేవలోకములనే పొందును.

20. అర్థము: ద్వాదశ సంపద్యన్తే=పరిధులయందు, అగ్నియందు పూర్వోక్తవిధముగ క్రియావృత్తి చేయుటచే ద్వాదశ సంఖ్య యేర్పడుచున్నది. ద్వాదశ మాసాః=పండ్రెండు మాసములు, సంవత్సరః=ఒక సంవత్సరము. (తథా సతి=అట్లు కాఁగా,) సంవత్సరమేవ=సంవత్సరమునే, ప్రీణాతి=(అధ్వర్యుఁడు) సంతోషపఱచినవాఁ డగును. అథో=మఱియు. సంవత్సరమేవ=సంవత్సరమునే, అస్మై=ఈ యజమానునికొఱకు, ఉప దధాతి=(కర్మానుష్ఠానానుకూల కాలముగా) సంపాదించుచున్నాఁడు. (తచ్చ=అదియు) సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: మధ్యమ పరిధి, దక్షిణోత్తర పరిధుల భాగములు, అగ్ని, అను ఈ నాల్గింటిని దర్భకట్టచే మూఁడేసి పర్యాయములు శుద్ధి చేయుటచే మొత్తము పండ్రెండు పర్యాయములు శుద్ధి చేయుట అగుచున్నది. మాసములు పండ్రెండు. ఆ పండ్రెండు మాసములు ఒక సంవత్సరము. కావున పై విధముగ మొత్తము పండ్రెండు మారులు శుద్ధి చేయుటచే అగ్నిధ్రుఁడు పండ్రెండు మాసముల స్వరూపమైన సంవత్సరమునే సంతోషపఱచినవాఁ డగును. మఱియు ఆ సంవత్సరము నీ యజమానునికై కర్మానుష్ఠానమునకు అనుకూల కాలమునుగాఁ జేసినవాఁ డగును. అట్లుచేయుట స్వర్గప్రాప్తికి హేతు వగుచున్నది. (అగ్నికి నలుపైపుల దర్భకట్టను త్రిప్పుటయే శుద్ధి చేయుట. 'ఉపవాజయతి' అని యుండుటచే అగ్నికి దగ్గఱ నున్న వేదియంచులపైని దర్భకట్టతో శుద్ధి చేయవలెనని తాత్పర్యము.)

21\. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) ఆఘారమ్ ఆఘారయతి=తిర్యంచముగ అఘార హోమము చేయవలెను. (ఇతి= అని, విహితమ్=పంచదశ మంత్రమునఁజెప్పఁబడినది.) సువర్గః లోకః=స్వర్గ లోకము, తిరః ఇవ వై= తిర్యక్కుగానే ఉన్నదివలె, (భవతి=అగుచున్నది.) అస్మై=ఈ యజమానునికొఱకు, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) సువర్గం లోకమేవ=స్వర్గలోకమునే, ప్రరోచయతి=ప్రకర్షగ దీపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పంచదశ మంత్రమునందు ఆఘార హోమమును తిర్యంచముగఁ జేయవలెనని చెప్పఁబడియున్నది. ప్రాఙ్ముఖుఁడై కూర్చునియున్న యజమానునకు కనఁబడు స్వర్గలోకము దక్షిణోత్తరాయామముచే ప్రతీయమానమగుటవలన తిర్యక్కుగ నున్నట్లు కనఁబడును. కావున అధ్వర్యుఁడు తిర్యగాఘార హోమముచే యజమానునకు స్వర్గలోకమునే ఎక్కువ దీపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

22\. అర్థము: ఋజుమ్=ఋజువుగా (వంకర లేకుండ), ఆఘారయతి=ఆఘార హోమము చేయవలెను. ప్రాణః=ప్రాణవాయువు, ఋజురివ హి=వంకర కానిదివలె నుండునది కదా! సంతత మాఘారయతి=విచ్ఛిత్తి లేకుండ ఆఘార హోమము చేయవలెను. సః=ఆ ఋజువుగఁ జేయఁబడు అఘార హోమము, ప్రాణానామ్=ప్రాణముల యొక్క, అన్నాద్యస్య=శ్రేష్ఠమైన యన్నముయొక్కయు, సంతత్యై=సంతతికొఱకు, అథో=మఱియు, రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=వినాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వము ఆఘార హోమము విహిత మైనది. ఈ మంత్రముచే ఆ ఆఘారమునందు ఋజుత్వ రూప గుణాంతరము విధింపఁబడుచున్నది. ఆఘార హోమము ఋజువుగాను అవిచ్ఛిన్నముగాను ఉండునట్లు చేయవలెను. అనఁగా దక్షిణ దిక్కున మొదలిడి ఉత్తర దిగంతమువఱకు వంకర లేకుండునట్లుగను, మధ్యమున విచ్ఛేదము లేకుండగను అఘార ధార ఉండవలెను. ప్రాణవాయువు హృదయమున ఆరంభించి ముఖమునందు ప్రసరించుచు వామ దక్షిణ పార్శ్వములందు ప్రవేశించక ఋజువుగాను అవిచ్ఛిన్నముగను చేయఁబడు నాఘార హోమమువలన ప్రాణమునకు, అన్నాద్యమునకు అవిచ్ఛిత్తి లభించుచున్నది. మఱియు ఆఘారమునకు విచ్ఛిత్తి లేకుండుటచే రాక్షసులు ప్రవేశించుటకు అవకాశ ముండదు. కావున రాక్షసాపహతియు కలుగుచున్నది.

23\. అర్థము: యమ్=ఏ యజమాను నుద్దేశించి, ప్రమాయుకః స్యాత్ ఇతి=మరణించువాఁడు కావలెనని, కామయేత= కోరునో, తస్య=ఆ యజమానునకు, జిహ్మమ్=వంకరయైనదిగా, ఆఘారయేత్=ఆఘార హోమము చేయవలెను. (సః=ఆ హోమము) అస్మాత్=ఈ యజమానునినుండి, ప్రాణమ్=ప్రాణవాయువును, జిహ్మమేవ= వక్రత్వమునే, నయతి=పొందించును. సః=ఆ యజమానుఁడు, తాజక్=అప్పుడే, ప్రమీయతే=చనిపోవును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఏ యజమానుని మరణమును గోరునో, ఆ యజమానునకు ఆఘారమును వంకర యైనదిగాఁ జేయవలెను. అట్లు చేయఁబడిన ఆఘారము ఆ యజమానుని ప్రాణవాయువును వామాది పార్శ్వ నాడులందు ప్రవేశింపఁజేసి వక్రగతి కలదానినిఁగా జేయును. అప్పుడా యజమానుఁడు శ్వాసోపరోధము కలిగి వెంటనే మరణించును. (ఇచట కామ్యముగా వక్రత్వము విధింపఁబడిది. ఋజుత్వము నిత్యము.)

**24. అర్థము:** అఘారః యత్=అఘార మనునది యేది కలదో, ఏతత్=ఇది, యజ్ఞస్య=యజ్ఞమునకు, శిరః వా=శిరస్థానీయ మైనదియే. ధ్రువా=ధ్రువ యనెడి హోమ సాధన విశేషము, ఆత్మా=స్వాత్మ స్థానీయము. అఘార్యమ్=అఘార శేషమైన, అఘారమ్=అఘారమును (ఆజ్యమును), ధ్రువామ్=ధ్రువను, సమనక్తి=బాగుగ, అంటునట్లు చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ అధ్వర్యుఁడు) ఆత్మన్నేవ=స్వాత్మయందే, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, శిరః=శిరస్సును, ప్రతి దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

**25. అర్థము:** అగ్నిః=మానుషాగ్ని, దేవానామ్=దేవతలకు, దూతః=దూతగా, ఆసీత్=ఉండెను. దైవ్యః=దేవలోకమునందుండు 'నాక' అను పేరు గల యగ్ని, అసురాణామ్=రాక్షసులకు, దూతః=దూతగా, ఆసీత్=ఉండెను. తౌ=ఆ యగ్నులిద్దఱు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ప్రశ్నమ్ ఐతామ్=(మా యుభయులలో ఎవరు దౌత్యమునకు అర్హులు? అని,) ప్రశ్నించిరి. సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, బ్రాహ్మణమ్=మానుషాగ్నిని గూర్చి, అబ్రవీత్=పలికెను. ("హే మానుషాగ్నే!=ఓ మానుషాగ్నీ! త్వమేవ=నీవే, దూత్యమ్ అర్హసి=దూత్యమును గూర్చి అర్హుఁడ వగుచున్నావు.) ఏతత్=యాగమునందుఁ జెప్పఁదగిన ఈ సమస్తమును, బ్రూహి=చెప్పుము" ఇతి=అని. తత్ వక్తవ్యం కిమితి చేత్?=ఆ చెప్పఁదగినది యేదనఁగా? "హే దేవాః!=ఓ దేవతలారా!, ఇదమ్=ఈ యజమాన సంబంధియగు హవిర్దానమును, శృణుత=వినుఁడు. ఇతి=ఈ యర్థమును, హే హోతః!=ఓ హోతా! ఆశ్రావయ=వినిపించుము. ఇతి వావ=అని యుద్దేశించి, తత్=ఆ ఆశ్రావణ వాక్యమును, (హే హోతః=ఓ హోతా! త్వాం ప్రతి=నిన్ను గూర్చి, అధ్వర్యుః=అధ్వర్యుఁడు) అబ్రవీత్=పలికెను. (తస్మాత్=అందువలన, త్వమేవ=నీవే, యాజ్యా పాఠ ముఖేన=యాజ్యాపాఠము మూలమున, దేవానాం శ్రవణం యథా భవతి=దేవతలకు వినిపించునట్లు, హౌత్ర మేతత్సర్వమ్=ఈ హోతృ సంబంధమైన దంతయు, త్వమేవ=నీవే, బ్రూహి=పలుకుము, ఇతి=అని), దేవానాం యః అగ్నిః దేవః హోతా=దేవతల కే యగ్ని దేవుఁడు హోతయో, తమ్=ఆ యగ్నిని, సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, ఆవృణీత=వరించెను. తతః=అందువలన, దేవాః=దేవతలు, అభవన్=ఉత్కృష్టులైరి. అసురాః=రాక్షసులు, పరాభవన్=తిరస్కృతులైరి. ఏవం విదుషః=ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఏ యజమానునియొక్క, ప్రవరమ్=ప్రవరను, ప్ర వృణతే=ప్రకృష్టముగ వరించుచున్నారో, సః=ఆ యజమానుఁడు, ఆత్మనా=స్వయముగ, భవతి=ఉత్కృష్టుఁ డగును. అస్య=ఈ యజమానునియొక్క, భ్రాతృవ్యః=శత్రువు, పరాభవతి=తిరస్కృతుఁ డగును.

**తాత్పర్యము:** మానుషాగ్ని యనియు, దైవ్యాగ్ని యనియు రెండు విధములుగా అగ్ని యుండెను. వారిలో మానుషాగ్ని దేవతలకు, దేవలోకమునందుండు "నాక" అను పేరు కల అగ్ని అసురులకును దూతలుగా నుండిరి. దైవ్యాగ్ని అసురులకు హితమును గలుగ జేయుచుండెడివాఁడు. బ్రహ్మ యనఁగా వేదము. వేదోక్తమయిన కర్మను సాధించుటకు ప్రవృత్తుఁ డగును కావున మానుషాగ్నికి బ్రాహ్మణుఁడనియు వ్యవహారము కలదు. ఆ యగ్ను లిద్దఱు ప్రజాపతియొద్దకు పోయి మా యుభయులలో నెవరు దూత కృత్యమునకు అర్హులు? అని ప్రశ్నించిరి. ఓ మానుషాగ్నీ! నీవు దూత కృత్యమున కర్హుఁడవు. యజమాన సంబంధియగు హవిర్ధానమును వినుఁడని దేవతలకు వినఁబడునట్లు చెప్పుమని అధ్వర్యుఁడు హోతకు చెప్పెను. ఓ మానుషాగ్నీ! యాజ్యాపాఠము మూలమున నీవే హోతృ కృత్యము నంతయుఁ దేవతలకుఁ జెప్పుము. ఈ విధముగ దేవతలకు హోతయైన అగ్నిదేవుని ప్రజాపతి దూతగా వరించెను. ఆ కారణమువలన దేవతలు ఉత్కృష్టులైరి. అసురులు పరాభూతులైరి, ఈ విధముగ తెలిసికొనిన ఏ యజమానునియొక్క ప్రవరను కోరుకొనుచున్నారో ఆ యజమానుఁడు స్వయముగ ఉత్కృష్టుఁ డగును. అసురులు పరాభూతులైరి. (ఇచట అధ్వర్యు కర్తృక హోతృ విషయ వరణము విధింపబడినది.)

26. అర్థము బ్రాహ్మణశ్చ=బ్రాహ్మణుఁడును, అబ్రాహ్మణశ్చ=బ్రాహ్మణేతరుఁడును, (వివదమానౌ=ఎవరికి వారే గొప్ప వారమని వివాదము చేసికొనుచున్నవారై, కంచన అభిజ్ఞమ్=ఒకానొక అభిజ్ఞుని గూర్చి) ప్రశ్నమ్ఏయాతాం యత్=ప్రశ్నించినచో, సః=ఆ అభిజ్ఞుఁడు, బ్రాహ్మణాయ=బ్రాహ్మణుని కొఱకు, అధ్యాహ యత్=ఆధిక్యమును జెప్పినచో, ఆత్మనే=తన కొఱకు, అధ్యాహ=ఆధిక్యమును జెప్పుకొనినవాఁ డగును. బ్రాహ్మణమ్=బ్రాహ్మణుని, పరాహ యత్=తక్కువవానినిగాఁ జెప్పినచో, ఆత్మానమ్=తనను, పరాహ=తక్కువవానినిగా చెప్పుకొనినవాఁ డగును. తస్మాత్=ఆ కారణము వలన, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, న పరోచ్యః=పరాభవ విషయుఁడుగాఁ జేయఁదగినవాఁడు కాఁడు.

తాత్పర్యము: లోకమునందు బ్రాహ్మణాబ్రాహ్మణు లుభయులు నేనే అధికుఁడను, నేనే అధికుఁడను అని వివాదపడుచు ఒకానొక అభిజ్ఞుని ప్రశ్నించినచో ఆ యభిజ్ఞుఁడు బ్రాహ్మణుఁడు అధికుఁడని చెప్పవలెను. అట్లు చెప్పిన అభిజ్ఞుఁడు తనకే యాధిక్యమును సంపాదించుకొనినవాఁ డగును. బ్రాహ్మణుని పరాభవ విషయునిగాఁ జేసి చెప్పినచో తనకే పరాభవము చెప్పుకొనిన ట్లగును. కావున ఒకప్పుడును బ్రాహ్మణుని పరాభవ విషయునిగాఁ జేయరాదు. (ఇచట ప్రసంగవశమున పురుషార్థవిధి చెప్పఁబడినది.)

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే ద్వాదశోఽనువాకః

మూలము: [1]ఆయుష్ట ఆయుర్దా అగ్న ఆ ప్యాయస్వ సం తే ఽవ తే హేడ ఉదుత్తమం ప్ర ణో దివ్యో నో దివోఽగ్నావిష్ణూ అగ్నావిష్ణూ ఇమం మే వరుణ తత్త్వా యామ్యుదుత్యం చిత్రమ్। [2]అపాంనపాదా హ్యస్థాదుపస్థం జిహ్మానా మూర్ధ్వో విద్యుతం వసానః। తస్య జ్యేష్ఠం మహిమానం వహన్తీ హిరణ్యవర్ణాః పరి యన్తి యహ్వీః [3]సమ్। (౧)అన్యా యన్త్యుప యన్త్యన్యాస్సమానమూర్వం నద్యః పృణన్తి। తమూ శుచిగ్ం శుచయో దీదివాగ్ంస మపాంనపాతం పరి తస్థు రాపః। [4]తమస్మేరా యువతయో యువానం మర్మృజ్యమానాః పరి యన్త్యాపః। స శుక్రేణ శిక్వనా రేవదగ్ని ర్దీదాయానిధ్మో ఘృతనిర్ణి గప్సు। [5]ఇన్ద్రావరుణయో రహగ్ం సమ్రాజోరవ ఆ వృణే। తా నో మృడాత ఈదృశే। [6]ఇన్ద్రావరుణా యువమధ్వరాయ నః। (౨)విశే జనాయ మహి శర్మ యచ్ఛతమ్। దీర్ఘప్రయజ్యుమతి యో వనుష్యతి వయం జయేమ పృతనాసు దూఢ్యః। [7]ఆ నో మిత్రావరుణా ప్ర బాహవా। [8]త్వం నో అగ్నే వరుణస్య విద్వా న్దేవస్య హేడోఽవ యాసిసీష్ఠాః। యజిష్ఠో వహ్నితమ శ్శోశుచానో విశ్వా ద్వేషాగ్ంసి ప్ర ముముగ్ధ్యస్మత్! [9]స త్వం నో అగ్నే ఽవమో భవోతీ నేదిష్ఠో అస్యా ఉషసో వ్యుష్టౌ। అవ యక్ష్వ నో వరుణమ్। (౩)రరాణో వీహి మృడీకగ్ం సుహవో న ఏధి। [10]ప్ర ప్రాయమగ్ని ర్భరతస్య శృణ్వే వి యత్సూర్యో న రోచతే బృహద్భాః। అభి యః పూరుం పృతనాసు తస్థౌ దీదాయ దైవ్యో అతిథి శ్శివో నః। [11]ప్ర తే యక్షి ప్ర త ఇయర్మి మన్మ

ఖవో యథా వన్ద్యో నో హవేషు। ధన్వన్నివ ప్రపా అసి త్వమగ్న ఇయక్షవే పూరవే ప్రత్న రాజన్। (ఠ)[12]వి పాజసా వి జ్యోతిషా। [13]స త్వమగ్నే ప్రతీకేన ప్రత్యోష యాతుధాన్యః। ఉరుక్షయేషు దీద్యత్। [14]తగ్ం సుప్రతీకగ్ం సుదృశగ్ం స్వఞ్చ మవిద్వాగ్ంసో విదుష్టరగ్ం సపేమ। స యక్షద్విశ్వా వయునాని విద్వాన్ప్ర హవ్య మగ్ని రమృతేషు వోచత్। [15]అగ్ంహోముచే వివేష యన్మా వి న ఇన్ద్రేన్ద్ర క్షత్ర మిన్ద్రియాణి శతక్రతోఽను తే దాయి ॥౩॥ (యహ్వో స్సమధ్వరాయ నో వరుణగ్ం రాజగ్ం శ్చతుశ్చత్వారిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥౧౨॥

విశ్వరూప స్త్వష్టేన్ద్రం వృత్రం బ్రహ్మవాదిన స్స త్వై నాసోమయాజ్యేష వై దేవరథో దేవా వై నర్చి నాయజ్ఞోఽగ్నే మహాన్త్రి న్నివీత మాయుష్టే ద్వాదశ ॥౧౨॥

విశ్వరూపో నైనగ్ం శీతరూరావద్య వసు పూర్వేద్యుర్వాజా ఇత్యగ్నే మహాన్నివీత మన్యా యన్తి చతుస్స ప్తతిః॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే పఞ్చమః ప్రపాఠకః

## వేదార్థదీపిక

పదున్రెండవదౌ అనువాకమందు
నీరితము హోతృనియతి కాధారయుగము.

అవతారిక: ఇంక ద్వాదశానువాకమందు "కామ్యేష్టి యాజ్యానువాక్యలు చెప్పఁబడుచున్నవి. అతీతమైన తృతీయ ప్రపాఠకమున ఎవఁడు దీర్ఘవ్యాధి పీడితుఁడగునో, లేక సంపూర్ణమైన ఆయువును పొందవలెనని కోరునో, అతని కొఱకు అగ్నిదేవతాకమైన అష్టాకపాల పురోడాశము, సోమదేవతాకమైన చరువు, వరుణ దేవతాకమైన దశకపాల పురోడాశము, సరస్వతీ దేవతాకమైన చరువు, అగ్ని విష్ణు దేవతాకమైన ఏకాదశకపాల పురోడాశము, ద్రవ్యములుగాఁ గల ఈ యిష్టిని చేయవలెనని చెప్పఁబడినది. అట్లే ఎన్ని అశ్వములను ప్రతిగ్రహింపఁజేయునో, అన్ని వరుణ దేవతాకములైన చతుష్కపాల పురోడాశములను నిర్వాపము చేయవలయుననియు, ఇంకొకదానిని ప్రతిగ్రహింపఁజేసినవాఁ డగుచో సూర్య దేవతాకమైన ఏక కపాల పురోడాశమును తరువాత నిర్వాపము చేయవలయుననియు కూడ చెప్పఁబడినది. ఈ ఏడు హవిస్సులందును క్రమముగ యాజ్యానువాక్యా ప్రతీకములు చూపఁబడుచున్నవి.

1. అర్థము: అందు అగ్ని సంబంధమైనదానికి "ఆయుష్టే విశ్వతో దధత్" అని పురోనువాక్య. "ఆయుర్దా అగ్నే హవిషో జుషాణః" అని యాజ్య. ఈ రెండును "త్వమగ్నే రుద్రః" ఇత్యాద్యనువాకమందు వ్యాఖ్యానింపబడినవి. సోమ దేవతాకమైనదానికి "ఆప్యాయస్వ సమేతు తే" అని పురోనువాక్య. "సం తే పయాగ్ంసి సము యన్తు వాజాః" అని యాజ్య. ఈ రెండును చతుర్థ కాండమందు "మా నో హిగ్ంసీ" దిత్యాద్యనువాకమునందు వ్యాఖ్యానింపఁబడును. వరుణ దేవతాకమైన దశకపాల పురోడాశ ద్రవ్యేష్టికి "అవ తే హేడః" అని పురోనువాక్య. "ఉదుత్తమమ్" అని యాజ్య. ఈ రెండును "వైశ్వానరో నః" ఇత్యాద్యనువాకమునందు వ్యాఖ్యానింపఁబడినవి. సరస్వతీ దేవతాకమైన చరువునకు "ప్ర ణో దేవీ" అని అనువాక్య. "ఆ నో దివో బృహతః" అని యాజ్య. అగ్ని విష్ణుదేవతాకమైన దానికి "అగ్నా విష్ణూ మహి తద్వామ్" అని పురోనువాక్య. "అగ్నా విష్ణూ మహి ధామ" అని యాజ్య. ఈ నాల్గును ప్రథమ కాండముయొక్క అష్టమ ప్రపాఠకమునందలి చివరి అనువాకమున వ్యాఖ్యానింపఁబడినవి. వారుణ చతుష్కపాలమునకు "ఇమం మే వరుణ" అని పురోనువాక్య. "తత్త్వా యామి" అని యాజ్య. ఈ రెండును ఈ ద్వితీయ కాండమునందే ప్రథమ ప్రపాఠకమునందలి చివరి అనువాకమున వ్యాఖ్యానింపఁబడినవి. సూర్య దేవతాకమైన దానికి "ఉదుత్యం జాతవేదసమ్" అని పురోనువాక్య. "చిత్రం దేవానామ్" అని యాజ్య. ఈ రెండును పూర్వ కాండముయొక్క చతుర్థ ప్రపాఠకమున వ్యాఖ్యానింపఁబడినవి.

2. అర్థము: ఇప్పుడు "అపోన ప్త్రీయం చరుం పునరేత్య నిర్వపేత్" అనుదానికి పురోనువాక్య చెప్పఁబడుచున్నది. "జిహ్మానామ్ ఊర్ధ్వః" సుడుల రూపమున కుటిల గతి గల ఉదకములమీఁద వర్తించువాఁడును, విద్యుతమ్=మెఱపును, వసానః=ధరించువాఁడును అగు, (మేఘ మండలము నడుమ ఉపవిష్టుఁ డగుటచే మెఱపే అతనికి అచ్ఛాదకమైన వస్త్రము.) అపాన్నపాత్=(ఉదకములను నశింపఁజేయనివాఁడు.) అను పేరుగల ఒకానొక దేవుఁడు, ఉపస్థమ్=తన ఉపవేశన స్థానమును, ఆస్థాత్=పొందును. తస్య=ఆ దేవునియొక్క, జ్యేష్ఠం మహిమానమ్=ప్రశస్తమైన మాహాత్మ్యమును, వహన్తిః=వహించునట్టివియు, (ప్రకటించునట్టియు), హిరణ్య వర్ణాః=పెక్కు విద్యుత్తుల నడుమ వర్తిల్లునట్టి వగుటచే బంగారురంగు కలవియు, మహ్వీః=గొప్పవైనట్టియు, ఆపః=జలములు, (ఆ దేవుని,) పరి యన్తి=చుట్టును వ్యాపించి వర్తించును.

తాత్పర్యము: సుడుల రూపమున కుటిల గతి గల ఉదకములమీఁద వర్తించువాఁడును, మెఱపును వస్త్రముగ ధరించువాఁడును అగు; "అపాంనపాత్త" ను పేరుగల ఒకానొక దేవుఁడు తన ఉపవేశన స్థానమును పొందును. ఆ దేవునియొక్క ప్రశస్తమయిన మహత్త్వమును అధిక వృష్టిచే ప్రకటించునట్టియు, పెక్కు మెఱపుల నడుమ నుండుటచే బంగారు రంగు కలిగినట్టియు అగు జలములు ఆ దేవుని చుట్టు వ్యాపించి వర్తించును.

3. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) "అన్యాః=ఇతరములైన కొన్ని జలములు, సం యన్తి=పరస్పరము కలసి ప్రవాహ రూపమున పోవును. అన్యాః=వానికంటె భిన్నములైన కొన్ని జలములు, ఉప యన్తి=ప్రవాహము లేకుండ, ప్రవిష్టములవలె స్థిరములై యుండును. సమానమ్=(ప్రవహించునట్టియు, స్థిరము లైనట్టియు జలములయందు)సమానుఁడును, ఊర్వమ్=బడబాగ్ని కాధారుఁడునైన సముద్రుని, నద్యః=నదులు, పృణన్తి=తమ ప్రవేశముచే ప్రీతి నొందించును. శుచిమ్=శోధించునట్టియు, దీదివాంసమ్=బడబాగ్నిని పుట్టించువాఁ డగుటచే ప్రకాశించువాఁడును అగు, అపాంనపాతమ్=నీటిని నాశము చేయనట్టి, తమ్ ఉ=ఆ అపాంనపాత్తునే, శుచయః=శుద్ధములైన, ఆపః=జలములు, పరి తస్థుః=అంతటను (చుట్టును) వ్యాపించి యుండును.

తాత్పర్యము: అన్యములైన కొన్ని జలములు ఒండొంటితో కలసినవై ప్రవాహ రూపమున పోవును. వానికంటె అన్యములైన కొన్ని జలములు ప్రవాహము లేకుండ ప్రవిష్టములవలె స్థిరములై యుండును. ప్రవహించునట్టియు, స్థిరములైనట్టియు జలములందు సమానుఁడును, (సముద్రుఁడు ప్రవహించు జలముల ప్రవేశముచే తాను వృద్ధినొందఁడు. అవి లేనప్పుడు స్థిరములైన ఉదకములచే క్షయింపఁడు.) బడబాగ్ని కాధారుఁడునైన సముద్రుని నదులు స్వప్రవేశముచే ప్రీతి నొందించును. శోధించువాఁడును, బడబాగ్నికి జనిస్థాన మగుటచే ప్రకాశించువాఁడును, జలములను నశింపచేయనివాఁడును అగు ఆ "అపాన్నపాద్దేవుని" శుద్ధములైన జలములు చుట్టును వ్యాపించి యుండును.

4. అర్థము: "యువానమ్=సర్వదా యౌవనోపేతుఁడయిన, తమ్=ఆ అపాన్నపాత్తును, అస్మేరాః=విడంబనారూపమున గర్వ రహితములును (అనఁగా అనుకూలములును), యువతయః=సర్వదా యౌవనోపేతములును, మర్మృజ్యమానాః=తత్సంయోగముచే శోధింపఁ బడుచున్నవియు అగు, ఆపః=జలములు, పరి యన్తి=చుట్టును వ్యాపించి వర్తించును. శుక్రేణ శిక్వనా యుక్తః=పరిశుద్ధ మయిన ప్రకాశముతో కూడినవాఁడును, రేవత్=ధనవంతుఁడును, ఘృతనిర్ణిక్=నేతిని కరఁగించుటచే నిశ్శేషముగ శోధించువాఁడును అగు, సః=ఆ అపాంనపాత్తు, అనిధ్మః=కాష్ఠ రహితుఁ డయ్యును, అప్సు=జలములందు, దీదాయ=ప్రకాశించును.

తాత్పర్యము: నిత్య యౌవనోపేతుఁడయిన ఆ అపాన్నపాత్తును అనుకూలములును సర్వదా యౌవనముతో కూడినవియు, తత్సంయోగముచే శోధింపఁబడుచున్నవియు అగు జలములు చుట్టును వ్యాపించి యుండును. పరిశుద్ధమైన ప్రకాశముతో కూడినవాఁడును, ధనవంతుఁడును, నేతిని కరఁగించుటచే సంపూర్ణముగ శోధించువాఁడును అగు ఆ అపాన్నపాత్తు కాష్ఠ రహితుఁడయ్యును జలములందు ప్రకాశించును.

5. అర్థము: ("ఎవఁడు పాపముచే గృహీతుఁ డగునో, అతనికొఱకు ఇంద్ర వరుణ దేవతాక మయిన పయస్యను (ఆమిక్షను) నిర్వాపము చేయవలెను" అనుదానికి పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) సమ్రాజోః=లెస్సగా ప్రకాశించునట్టి, ఇన్ద్రావరుణయోః=ఇంద్ర వరుణుల యొక్క, అవః=రక్షణమును, అహమ్=నేను, ఆ వృణే=అంతటను ప్రార్థింతును. తా=(తౌ)ఆ ఇంద్రావరుణులు, ఈదృశే=ఇట్టి రక్షణమం దున్నవారై, నః=మమ్ము, మృడాతః=సర్వదా సుఖింపఁజేయుదురు గాక.

తాత్పర్యము: లెస్సగా ప్రకాశించునట్టి ఆ ఇంద్రావరుణులయొక్క రక్షణమును నే నంతటను ప్రార్థింతును. ఆ ఇంద్రావరుణులు ఇట్టి రక్షణమం దున్నవారై మమ్ము సర్వదా సుఖింపఁజేయుదురు గాక.

6. అర్థము: (ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది.) ఇన్ద్రావరుణౌ!=ఓ ఇన్ద్రావరుణులారా!, యువమ్=మీరు, నః=మాకు, అధ్వరాయ=యాగానుష్ఠానముకొఱకును, విశే=ప్రజా సమృద్ధికొఱకును, జనాయ=పరివారజన సిద్ధికొఱకును, మహి శర్మ=ఆపన్నివారణ రూపమైన గొప్ప సుఖమును, యచ్ఛతమ్=ఇత్తురు గాక. యః=ఏ పాపాత్ముఁడు, దీర్ఘప్రయజ్యుమ్ అతి=మా దీర్ఘకాలభావి యాగ ప్రయోగము నతిలంఘించి, నః=మమ్ము, వనుష్యతి=పీడించునో, వయమ్=మేము, పృతనాసు=పీడలయందు, దూఢ్యః=దృఢతరులమును, అపీడితులమును అగుచు, తమ్=ఆ పాపుని, జయేమ=జయింతుము.

తాత్పర్యము: ఓ ఇంద్రావరుణులారా! మీరు మాకు యాగానుష్ఠానముకొఱకును, ప్రజా సమృద్ధికొఱకును, పరివార జన సిద్ధికొఱకును ఆపన్నివారణ రూపమైన గొప్ప సుఖము నిత్తురు గాక. ఏ పాపాత్ముఁడు మా దీర్ఘకాలభావి యాగ ప్రయోగము నతిలంఘించి మమ్ము పీడించునో, ఆ పాపుని మేము మీ అనుగ్రహ వశమున పాపకృతములైన పీడలయందు దృఢతరులమును, అపీడితులమును అగుచు జయింతుము.

7. అర్థము: "అగ్నిని చయనము చేసి స్త్రీని పొందునతఁడు హవిస్సు చెదరిపోవు విధముగ రేతస్స్ఖలనము పొందును. అతఁడు మిత్రవరుణ దేవతాకమైన ఆమిక్షచే యజింపవలె"నని పంచమ కాండమునందు విధింపఁబడినది. ఇచ్చట ఆ యాజ్యానువాక్యల ప్రతీకలు చూపఁబడుచున్నవి. "ఆ నో మిత్రావరుణా" అని పురోనువాక్య. "ప్ర బాహవా" అని యాజ్య. ఈ రెండును "అగ్నా విష్ణు మహి తద్వామ్" ఇత్యాద్యనువాకమందు వ్యాఖ్యానింపఁబడినవి. పునరాధేయ ప్రకరణమందు (తిరిగి అగ్న్యాధానము చేయుట పునరాధేయము.) "ఎవఁడగ్నిని ఉద్వాసనము చేయునో అతఁడు దేవతలలో వీరుఁడైన అగ్నిని హింసించినవాఁడు అగును. అతనిని వరుణుఁడే జలోదర వ్యాధిచే పీడించును" అగ్ని వరుణ దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును తర్వాత నిర్వాపము చేయవలెను, అని చెప్పఁబడినది.

8. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ! త్వమ్=నీవు, నః=మాయొక్క, భక్తిమ్=భక్తిని, విద్వాన్=తెలిసికొన్నవాఁడవై! వరుణస్య దేవస్య=దేవుఁడైన వరుణుని యొక్క, హేడః=మా విషయమైన క్రోధమును, అవయాసి సీష్ఠాః=

తొలఁగింపుము. యజిష్ఠః=అతిశయముగ యాగమును నిష్పాదించువాఁడవు, వహ్నితమః=అధికముగ దేవతలకు హవిస్సును వహించువాఁడవు, శోశుచానః=మిక్కిలి ప్రకాశించువాఁడవును అగు నీవు, విశ్వా ద్వేషాంసి=విరోధులు చేయు అన్ని ద్వేషములను, అస్మత్=మా నుండి, ప్ర ముముగ్ధి=విడిపింపుము.

తాత్పర్యము: ఓ అగ్ని! నీవు మా భక్తి నెఱింగినవాఁడవై వరుణదేవునికి మా విషయమునఁగల క్రోధమును తొలఁగింపుము. అధికముగ నీవు యాగముల నిష్పాదించువాఁడవు. అధికముగ దేవతలకు హవిస్సును వహించువాఁడవు. మిక్కిలి ప్రకాశించువాఁడవు. విరోధులు చేయు సర్వ ద్వేషములను విడిపింపుము.

9. అర్థము: (ఇచట యాజ్య చెప్పఁబడుచున్నది.) హే అగ్నే!=ఓ యగ్ని!, త్వమ్=నీవు, అస్యాః ఉషసః=అద్యతనమైన ఉషఃకాలమునకు; వ్యుష్టౌ=పిమ్మట వచ్చు ప్రాతఃకాలమందు, నేదిష్ఠః=మిక్కిలి అసన్నుఁడవు (అయి), ఊతీ=రక్షణముచే, నః=మాకు, అవమః=రక్షకుఁడవు, భవ=కమ్ము. నః=మాకు, వరుణమ్=వరుణునిచేత చేయఁబడిన అభీష్ట నివారకమైన పాపాదికమును, అవ యక్ష్వ=నశింపఁజేయుము. రరాణః=క్రీడించుచున్నవాఁడవై, మృడీకమ్=సుఖసాధనమైన, హవిః=హవిస్సును, వీహి=భక్షింపుము. తతః=అందువలన, నః=మాకు, సువః=సుఖముగ ఆహ్వానించుటకు శక్యుఁడవు, ఏధి=అగుము.

తాత్పర్యము: అగ్ని! అద్యతనమైన యీ ఉషఃకాలమునకు-పిమ్మట వచ్చు ప్రాతఃకాలమందు మిక్కిలి అసన్నుఁడవైన నీవు మాకు రక్షణముచే రక్షకుఁడవు కమ్ము. మాకు వరుణునిచే చేయఁబడిన అభీష్ట నివారకమైన పాపాదికమును నశింపఁజేయుము. క్రీడించుచున్నవాఁడవై సుఖ సాధనమైన మా హవిస్సును భక్షింపుము. అందువలన మాకు సుఖముగా ఆహ్వానించుటకు శక్యుఁడవు కమ్ము.

10. అర్థము: "యో (భ్రాతృవ్యవాన్త్స్యాత్స స్పర్ధమాన ఏతయేష్ట్యా యజేతాగ్నయే ప్రవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపే దగ్నయే విబాధవతే ఽగ్నయే ప్రతీకవతే" అనుచోట ప్రవదగ్ని యొక్క హవిస్సునకు పురోనువాక్య చెప్పఁబడుచున్నది. అయమ్ అగ్నిః=ఈ అగ్ని, భరతస్య=హవిస్సును భరించు యజమానునియొక్క, (ఆహ్వనమ్=ఆహ్వానమును,) ప్రప్రశృణ్వే=ప్రకర్షతో వినుఁగాక. యత్=ఏ కారణము వలన, అగ్నిః=అగ్ని, సూర్యః న=సూర్యునివలె, భాః=భాసమానుఁడై, బృహత్=అధికముగా, వి రోచతే=ప్రకాశించుచున్నాఁడో, యః=ఏ అగ్ని, పృతనాసు=యుద్ధములందు, పూరుమ్=జయపూర్తిని, అభితస్థౌ=అంతటను చేయుచున్నాఁడో, సః=ఆ, దైవ్యః=దేవతలకు హితుఁడైన, శివః=పరమ మంగళభూతుఁడైన అగ్ని, నః=మాకు, అతిథిః దిదాయ=అతిథివలె (ఇచ్చటకు) వచ్చుఁగాక.

తాత్పర్యము: ఈ అగ్ని హవిర్భరణవంతుఁడైన యజమానుని యొక్క ఆహ్వానమును ప్రకర్షతో వినుఁగాక. ఏ అగ్ని సూర్యునివలె భాసమానుఁడై అధికముగా ప్రకాశించుచున్నాఁడో, ఏ అగ్ని యుద్ధములందు సంపూర్ణమైన జయ మంతటను చేయుచున్నాఁడో, దేవతలకు హితుఁడైనట్టియు పరమ మంగళభూతుఁడైనట్టియు ఆ అగ్ని మాకు అతిథియై ఇచ్చటికి వచ్చుఁగాక.

11. అర్థము: ఇచ్చటనే యాజ్య చెప్పఁబడుచున్నది. హే అగ్నే!=ఓ అగ్ని! తే=నీ కొఱకు, ప్ర యక్షి=అధికముగ యజించుచున్నాను. తే=నీకు సంబంధించిన, మన్మ=మననమును, అనఁగా మానసమైన అనుగ్రహ విశేషమును, ప్ర ఇయర్మి=అధికముగా పొందుచున్నాను. నః=మా యొక్క, హవేషు=యాగములందు, వన్ద్యః=నమస్కరింపఁదగినవాఁడవు, యథా భవః=ఏ ప్రకారముగా అగుచున్నావో, (ఆ ప్రకారముగ అనుగ్రహమును పొందుచున్నానని అన్వయము.) ప్రత్న=పురాతనుఁడవును, రాజన్=ప్రకాశించువాఁడవును అయిన, అగ్నే!=ఓ అగ్ని!, ఇయక్షవే=యజించుటకు కోరుచున్నట్టియు, పూరవే=హవిస్సును పూరించుచున్నట్టియు యజమానుని కొఱకు (ప్రియము నిచ్చుటకు), ధన్వన్=నిర్జలమైన మరుభూమియందు, ప్రపా ఇవ అసి=చల్లని పానీయము నొసంగు చలిపందిరివంటివాఁడ వగుచున్నావు.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీ నిమిత్త మధికముగా యజించుచున్నాను. నీ అనుగ్రహ విశేషమును అధికముగ పొందుచున్నాను. మా యాగములం దే ప్రకారముగ నమస్కరింపఁదగినవాఁడ వగుచున్నావో ఆ ప్రకారముగ అనుగ్రహమును పొందుచున్నానని భావము. పురాతనుఁడవును, ప్రకాశించువాఁడవును అయిన ఓ అగ్నీ! నీవు యజించుటకు కోరుచున్నట్టియు, హవిస్సును పూరించునట్టియు యజమానునకు ప్రీతి నిచ్చుటకై నిర్జలమైన మరుభూమి యందు చల్లని నీటితో కూడిన చలివందిరివలె అగుచున్నావు.

12. అర్థము: ఇప్పుడు విబాధవంతుఁడైన అగ్నికి యాజ్యా పురోనువాక్యలు ప్రతీకముచే చూపఁబడుచున్నవి. "విపాజసా పృథునా శోశుచానః" అనునది పురోనువాక్య. ఇది చతుర్థకాండము యొక్క ప్రథమ ప్రపాఠకమునందు వ్యాఖ్యానింపఁబడును. "విజ్యోతిషా బృహతా" అనునది యాజ్య. ఇది "కృణుష్వ పాజః" ఇత్యాద్యనువాకమందు వ్యాఖ్యానింపఁబడినది.

13. అర్థము: (పిమ్మట ప్రతీకవంతుఁడైన అగ్నికి పురోనువాక్య చెప్పఁబడుచున్నది.) ఉరు క్షయేషు=విస్తీర్ణములైన యాగశాలలయందు, దీద్యత్=ప్రకాశించునట్టి, హే అగ్నే=ఓ అగ్నీ, సః త్వమ్=ఆ నీవు, ప్రతీకేన=కర్మ ప్రారంభ మాత్రముచే, యాతుధాన్యః=సర్వ రాక్షస జాతులను, ప్రత్యోష=ప్రత్యేకముగ దహింపుము.

తాత్పర్యము: విస్తీర్ణములైన యాగగృహములందు ప్రకాశించుచున్నవాఁడవైన ఓ అగ్నీ! ఆ నీవు కర్మ ప్రారంభ మాత్రము చేతనే సర్వ రాక్షస జాతులను ప్రత్యేకముగ దహింపుము.

14. అర్థము: ఇచ్చట యాజ్య చెప్పఁబడుచున్నది. వయమ్=మేము, అవిద్వాంసః అపి=అగ్నిమహిమ నెఱుఁగనివారమయినను, సుప్రతీకమ్=శోభనమైన ఆరంభము కల్గినట్టియు, సుదృశమ్=శుభకటాక్షముచే మమ్ము చూచుచున్నట్టియు, స్వఞ్చమ్=మా కర్మయందు చక్కఁగా వచ్చుచున్నట్టియు, విదుష్టరమ్=లెస్సగ భక్త చిత్తముల నెఱుంగునట్టియు, తమ్=ఆ అగ్నిని, సపేమ=పొందినవార మగుదుము. సః=ఆ అగ్ని, యక్షత్=యజింపఁగోరు పురుషులయొక్క, విశ్వా వయునాని=సర్వాభిప్రాయ విశేషములను, విద్వాన్=ఎఱిఁగినవాఁడు. (అందుచే,) సః అగ్నిః=ఆ అగ్ని, హవ్యమ్=మా హవ్యమును, అమృతేషు=దేవతలయందు, ప్రవోచత్=ప్రకర్షతో చెప్పుఁగాక.

తాత్పర్యము: మేము శోభనమైన ఆరంభము కల్గినట్టియు (అతఁడు మా యందు అనుగ్రహము చూపుటకు చక్కఁగా అరంభించెనని భావము.) శుభకటాక్షముచే మమ్ము చూచుచున్నట్టియు, మా కర్మయందు చక్కగా వచ్చుచున్నట్టియు, భక్తులయొక్క చిత్తములను బాగుగా ఎఱింగినట్టియు ఆ అగ్నిని, అతని మహిమను ఎఱుంగని వారమయ్యును పొందినవార మయితిమి. ఆ అగ్ని యజింపఁగోరు పురుషుల యొక్క సర్వాభిప్రాయ విశేషములను తెలిసికొనియుండును. అందుచే ఆ అగ్ని మా హవ్యమును దేవతలయందు ప్రకర్షతో వచించుఁగాక!

15. అర్థము! (ఇప్పుడు "యో భ్రాతృవ్యవాన్త్స్యాత్ స స్పర్ధమాన ఏతయేష్ట్యా యజతేన్ద్రాయాగ్ంహోముచే పురోడాశమేకాదశ కపాలం నిర్వపే దిన్ద్రాయ వైమృధాయేన్ద్రాయేన్ద్రియావతే" అను ఈ మూఁడు హవిస్సులయందు యాజ్యా పురోనువాక్యల ప్రతీకలు చూపఁబడుచున్నవి. "అగ్ంహోముచే ప్రభరేమ" అను నిది ప్రథమ హవిస్సునకు పురోనువాక్య. "వివేషయన్మ" అని యాజ్య. "వి న ఇంద్ర మృధః" అని ద్వితీయ హవిస్సునకు పురోనువాక్య. "ఇంద్ర క్షత్ర మభి వామమ్" అని యాజ్య. "ఇంద్రియాణి శతక్రతో" అని తృతీయ హవిస్సునకు పురోనువాక్య. "అను తే దాయి మహే" అను నిది యాజ్య. యీ ఆఱును ప్రథమకాండమందలి షష్ఠ ప్రపాఠకమున చివరి అనువాకమందు వ్యాఖ్యానింపఁబడినవి.

ఇది ద్వాదశానువాకము. పంచమ ప్రపాఠకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠః ప్రపాఠకః।

### తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]సమిధో యజతి వసన్తమేవర్తూనామవ రున్ధే తనూనపాతం యజతి గ్రీష్మమేవావ రున్ధ ఇడో యజతి వర్షా ఏవావ రున్ధే బర్హిర్యజతి శరదమేవావ రున్ధే స్వాహాకారం యజతి హేమన్తమేవావ రున్ధే తస్మాత్స్వాహాకృతా హేమన్పశవోఽవ సీదన్తి[2]సమిధో యజత్యుషస ఏవ దేవతానామవ రున్ధే తనూనపాతం యజతి యజ్ఞమేవావ రున్ధే (౧)ఇడో యజతి పశూనేవావ రున్ధే బర్హిర్యజతి ప్రజామేవావ రున్ధే [3]సమానయత ఉపభృత స్తేజో వా ఆజ్యం ప్రజా బర్హిః ప్రజాస్వేవ తేజో దధాతి [4]స్వాహాకారం యజతి వాచమేవావ రున్ధే [5]దశ సంపద్యన్తే దశాక్షరా విరాడన్నం విరాడ్విరాజైవాన్నాద్య మవ రున్ధే[6]సమిధో యజత్యస్మిన్నేవ లోకే ప్రతి తిష్ఠతి తనూనపాతం యజతి। (౨)యజ్ఞ ఏవాన్తరిక్షే ప్రతి తిష్ఠతీడో యజతి పశుష్వేవ ప్రతి తిష్ఠతి బర్హిర్యజతి య ఏవ దేవయానాః పన్థాన స్తేష్వేవ ప్రతి తిష్ఠతి స్వాహాకారం యజతి సువర్గ ఏవ లోకే ప్రతి తిష్ఠత్యేతావన్తో వై దేవలోకా స్తేష్వేవ యథాపూర్వం ప్రతి తిష్ఠతి [7]దేవాసురా ఏషు లోకేష్వస్పర్ధన్త తే దేవాః ప్రయాజై రేభ్యో లోకేభ్యోఽసురాన్ప్రాణుదన్త తత్ప్రయాజానామ్। (౩)ప్రయాజత్వం యస్యైవం విదుషః ప్రయాజా ఇజ్యన్తే ప్రైభ్యో లోకేభ్యో భ్రాతృవ్యా న్నుదతే [8]ఽభిక్రామం జుహోత్యభిజిత్యై [9]యో వై ప్రయాజానాం మిథునం వేద ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే సమిధో బహ్వీరివ యజతి తనూనపాత మేకమివ

మిథునం తదిడో బర్హిర్వ యజతి బర్హి రేకమివ మిథునం తదేతద్వై ప్రయాజానాం మిథునం య ఏవం వేద ప్ర। (४)ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే [10]దేవానాం వా అనిష్టా దేవతా అసన్నథాసురా యజ్ఞ మజిఘాగ్ంసన్తే దేవా గాయత్రీం వ్యౌహ న్పఞ్చాక్షరాణి ప్రాచీనాని త్రీణి ప్రతీచీనాని తతో వర్మ యజ్ఞాయాభవ ద్వర్మ యజమానాయ యత్ప్రయాజానూయాజా ఇజ్యన్తే వర్మైవ తద్యజ్ఞాయ క్రియతే వర్మ యజమానాయ భ్రాతృవ్యాభిభూత్యై తస్మా ద్వరూథం పురస్తా ద్వర్షీయః పశ్చాద్ధ్రసీయో [11]దేవా వై పురా రక్షోభ్యః। (५)ఇతి। స్వాహా కారేణ ప్రయాజేషు యజ్ఞగ్ం సగ్ంస్థాప్య మపశ్యన్తగ్ం స్వాహాకారేణ ప్రయాజేషు సమస్థావయ న్వివా ఏతద్యజ్ఞం ఛిన్దన్తి యత్స్వాహాకారేణ ప్రయాజేషు సగ్ం స్థాపయన్తి ప్రయాజా నిష్ట్వా హవీగ్ం ష్యభిఘారయతి యజ్ఞస్య సంతత్యా అథో హవిరేవాక రథో యథాపూర్వ ముపైతి [12]పితా వై ప్రయాజాః ప్రజా ఽనూయాజా యత్ప్రయాజా నిష్ట్వా హవీగ్ంష్యభిఘారయతి పితైవ తత్పుత్రేణ సాధారణమ్। (६)కురుతే [13]తస్మాదాహు ర్యశ్చైవం వేద యశ్చ న కథా పుత్రస్య కేవలం కథా సాధారణం పితు రిత్య[14]స్కన్నమేవ తద్యత్ప్రయాజేష్విష్టేషు స్కన్దతి [15]గాయత్ర్యేవ తేన గర్భం ధత్తే సా ప్రజాం పశూ న్యజమానాయ ప్ర జనయతి ॥ ౨ ॥

(యజ్ఞమేవావ రున్ధే తనూనపాతం యజతి ప్రయాజానామేవ వేద ప్ర రక్షోభ్యః సాధారణం పఞ్చత్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే ప్రథమోఽనువాకః॥

## వేదార్థ దీపిక

**అవతారిక:** హోతృ సంబంధియు, అధ్వర్యు సంబంధియనగు అఘారాంతము గల క్రియా కలాపము పంచమ ప్రపాఠకమునందు విహిత మైనది. శేషించిన ప్రయాజాదికము ఈ షష్ఠానువాకమునందు విధింపఁబడుచున్నది.

**1. అర్థము:** (యజమానః=యజమానుఁడు), సమిధః=సమిత్ అను పేరు గల యాగమును, యజతి=అనుష్ఠించవలెను. (సః=ఆ యజమానుఁడు), ఋతూనామ్=ఋతువులలో, వసన్తమ్=వసంత ఋతువును, అవ రున్ద్ధే ఏవ=తప్పక పొందును. తనూనపాతమ్='తనూనపాత్' అను పేరు గల యాగమును, యజతి=అనుష్ఠించవలెను. (సః=ఆ యజమానుఁడు) గ్రీష్మమ్=గ్రీష్మ ఋతువును, అవ రున్ద్ధే ఏవ=నిశ్చయముగ పొందును. ఇడః యజతి=ఇట్ అను పేరు గల యాగములను జేయవలెను. (సః=అతఁడు), వర్షాః=వర్షఋతువును, అవ రున్ద్ధే ఏవ=నిశ్చయముగ పొందును. బర్హిః యజతి=బర్హిర్నామక యాగమును జేయవలెను. (సః=అ చేసిన యతఁడు) శరదమ్=శరదృతువును, అవ రున్ద్ధే ఏవ=తప్పక పొందును. స్వాహాకారం యజతి=స్వాహాకారమను పేరు గల యాగము నాచరించవలెను. (సః=ఆ యాచరించిన యతఁడు) హేమన్తమ్=హేమంత ఋతువును, అవ రున్ద్ధే ఏవ=నిశ్చయముగ పొందును. తస్మాత్=అందువలన, స్వాహాకృతాః=స్వాహాకారము చేత, (ప్రక్షిప్తాః సమిధః అగ్నౌ ఇవ=అగ్నియం దుంచఁబడిన సమిధలువలె,) హేమన్=హేమంత ఋతువునందు, పశవః=పశువులు, (మనుజులు, పశుపక్ష్యాదులు కూడ.) అవ సీదన్తి=బాధ నొందును.

**తాత్పర్యము:** ఈ యనువాకమునందు ప్రయాజలు విధింపఁబడుచున్నవి. ప్రయాజ సంబంధములైన మంత్రములు మంత్ర కాండమునందు (బ్రాహ్మణ. కాం. 3, ప్ర. 5, అను 5) చెప్పఁబడినవి.. [1]"సమిధో అగ్న ఆజ్యస్య వియన్తు" [2]తనూనపాదగ్న ఆజ్యస్య వేతు" [3]"ఇడో అగ్న ఆజ్యస్య వియన్తు" [4]బర్హిరగ్న ఆజ్యస్య వేతు" [5]"స్వాహాఽఽగ్నిమ్। స్వాహా సోమమ్। స్వాహాఽఽగ్నిమ్। స్వాహా ప్రజాపతిమ్। స్వాహాఽగ్నీ షోమౌ। స్వాహేన్ద్రాగ్నీ। స్వాహేన్ద్రమ్। స్వాహా దేవాగ్ం ఆజ్యపాన్। స్వాహాఽగ్నిగ్ం హోత్రా జ్జుషాణాః। అగ్న ఆజ్యస్య వియన్తు"॥ వీనిలో వరుసగా నొక్కొక్క మంత్రమును చదువుచు అగ్నియందు ఒక్కొక్క పర్యాయము హోమము చేయవలెను. ఇవి ప్రయాజ హోమములు. [1]ఓ యగ్నీ! సమిధ్యమానములైన నీ మూర్తులు ఈ హోమద్రవ్యమును భుజించుఁగాక. [2]ఓ యగ్నీ! 'తనూనపాత్' అను నీ మూర్తి ఈ హోమము చేయఁబడుచున్న ద్రవ్యమును భుజించుఁగాక. [3]ఓ యగ్నీ! స్తుతింపఁదగిన నీ మూర్తులు ఈ హూయమాన ద్రవ్యమును భుజించుఁగాఁత. [4]ఓ యగ్నీ! ఫలమును విస్తరింపఁజేయు నీ మూర్తి ఈ హూయమానమైన ఆజ్యమును త్రావుఁగాఁత. [5]హోమ నిమిత్తము నిర్దేశింపఁబడిన సోమాది సర్వదేవతలు సంప్రీతులై యిప్పుడు నీ ముఖమున ఆజ్యమును త్రావుదురుగాఁత, అని పై ప్రయాజ మంత్రముల తాత్పర్యము.

సమిధాదులు అగ్నియొక్క విభిన్నమూర్తులు. అట్టి సమిధాది శబ్దములచే నిచట యాగ విశేషములు చెప్పఁబడుచున్నవి. 'సమిత్' 'తనూ నపాత్' 'ఇట్' "బర్హిః" "స్వాహాకార" నామకములయిన యాగములను యజమానుఁ డనుష్ఠించవలెను. ఈ యాగముల ననుష్ఠించిన యజమానుఁడు వరుసగా సమిధాది యాగములచేత వసంతాది ఋతువులను స్వాధీనము చేసికొనునని తాత్పర్యము. స్వాహాకార యాగమునందు స్వాహా అని యుచ్చరించి యగ్నియందు వేల్చఁబడిన సమిధాదులు పీడింపఁబడిన విధముగ హేమంత ఋతువునందు సర్వప్రాణులు హిమముచే బాధింపఁబడును. కావున తత్సాదృశ్యము ఇచటఁ జెప్పఁబడినది. సర్వప్రాణులను బాధించుటచే నత్యుగ్రమైన దైనను హేమంత ఋతువు స్వాహాకార యాగము చేసిన యజమానునకు స్వాధీనము (అనుకూలము) అగునని యిచట యాగస్తుతి చేయఁబడినది. (తనూం న పాతయతీతి తనూనపాత్=శరీరమును నశింపఁ జేయనిది. ఈడ్యాః స్తుత్యాః తవ మూర్తయః ఇతి ఇడః=అగ్నియొక్క మూర్తులు స్తుతింపఁదగినవి అని 'ఇడ' అను పదమునకు వ్యుత్పత్త్యర్థము.

2\. అర్థము: సమిధః యజతి=సమిన్నామక యాగము చేయవలెను. (సః=ఆ చేసిన యజమానుఁడు,) ఉషసః=ఉషో దేవతను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందును. తనూనపాతం యజతి=తనూనపాత్ అను యాగమును చేయవలెను. (సః=ఆ యజమానుఁడు) యజ్ఞమ్=యజ్ఞమును, అవ రున్ధే ఏవ=నిశ్చయముగ పొందును. ఇడః యజతి=ఇట్ అను పేరు గల యాగములను జేయవలెను. (సః=ఆ యజమానుఁడు) పశూన్=పశువు లను, అవ రున్ధే ఏవ=తప్పక పొందును. బర్హిః యజతి=బర్హిర్నామక యాగమును జేయవలెను. (సః=ఆ యజమానుఁడు) ప్రజామ్=ప్రజను (సంతానమును), అవ రున్ధే ఏవ=తప్పక పొందును.

తాత్పర్యము: ఇచట మఱియొక విధముగ యాగ ప్రశంస చేయఁబడుచున్నది. సమిన్నాయక యాగము చేసిన యజ మానుఁడు దేవతలలో ఉషోదేవతను పొందును. తనూనపాచ్ఛబ్దము అవినాశ సూచకము కావున ఆ యజ్ఞము చేసిన యతఁడు సర్వ యజ్ఞఫలమును పొందునని భావము. ఇట్=శబ్దము కోరఁబడునట్టి క్షీరాది సూచకము కావున ఆ యాగము చేసిన యితఁడు క్షీరాదికము నిచ్చునట్టి పశువులను పొందును. "ప్రజా వై బర్హిః" అని శ్రుతి యుండుటచే బర్హిర్యాగము చేసిన యజ్వ సంతానమును పొందునని భావము. (ఇచట నాలుగు ప్రయాజల స్తుతి చేయఁబడినది.)

3\. అర్థము: ఉపభృతః=ఉపభృత్తనెడి హోమ సాధనమునుండి, (జుహ్వామ్=జుహూ అనెడి హోమ సాధనములోనికి, ఆజ్య మర్ధమ్=సగపాలు ఆజ్యమును) సమానయత=బాగుగ తీసికొనవలెను. తేజో వా=తేజస్సే, ఆజ్యమ్= ఆజ్యము. ప్రజా=ప్రజ, బర్హిః=బర్హి స్స్వరూపము. ఇత్థం కృతవాన్=ఇట్లు చేసిన యజ్వ, ప్రజాసు=ప్రజల యందు, తేజః=తేజస్సును, దధాత్యేవ=స్థాపింపఁజేసిన వాఁడే యగును.

తాత్పర్యము: ఉపభృత్తునుండి జుహువులోనికి సగపాలు ఆజ్యమును దీసికొనవలెను. బర్హిర్యాగము ప్రజా రూప మనియు ఆజ్యము తేజో రూప మనియు శ్రుతి చెప్పుటచేత నిట్లు చేసిన యజ్వ ప్రజలయందు తేజస్సును స్థాపింపఁ జేసినవాఁ డగును. చతుర్థ ప్రయాజ నిమిత్తము ఉపభృత్తులోని ఆజ్యమునందలి సగమును జుహువు లోనికి గ్రహించుట యిచట విహిత మైనది.

4\. అర్థము: (యజమానః=యజమానుఁడు), స్వాహాకారమ్=స్వాహాకార నామక యాగమును, యజతి=అనుష్ఠించవలెను. (సః=ఆ యజమానుఁడు), వాచమ్=వాక్కును, అవ రున్ధే ఏవ=నిశ్చయముగ పొందును. (స్వాధీనము చేసికొనును.)

తాత్పర్యము: ఈ ప్రయాజ మంత్రమునందు ('స్వాహాఽగ్నిమ్' ఇత్యాదికము) అనేకములైన స్వాహా శబ్దములు, అగ్న్యాది శబ్దములును ప్రయుక్తము లగుటచే స్వాహాకార యాగకర్త వాక్కును స్వాధీనము చేసికొనును.

5\. అర్థము: దశ=(వసంతాద్యవరోధములు, ఉషఃకాలాద్యవరోధములు కలసి) పది సంఖ్య కలవిగా, సంపద్యన్తే=ఏర్పడు చున్నవి. విరాట్=విరాట్ ఛందస్సు, దశాక్షర=పది యక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్= విరాట్ స్వరూపము. (కావున సమిధాది ప్రయాజల నాచరించిన యజమానుఁడు) విరాజైవ=విరాట్ స్వరూప మైన అన్నముచేతనే, అన్నాద్యమ్=రాజామాత్యాదులు భుజింపనర్హమైన అన్నమును, అవ రున్ధే=పొందును.

తాత్పర్యము: మంత్రకాండోక్తములైన ప్రయాజ మంత్ర సాధ్యములైన ప్రయాజ లైదు ప్రశంసా పూర్వకముగ ఈ యను వాకమునందలి ఒకటవ వాక్యమున విధింపఁ బడినవి. ఇట్లే ప్రకారాంతముగ రెండవ వాక్యమునఁ బ్రశంసింపఁ బడినవి. అనఁగా సమిధాది యాగముల నాచరించిన యజమానుఁడు వసంతాది ఋతువుల నైదింటిని స్వాధీనము చేసికొనునని ఒకటవ వాక్యమునందు, ఉషఃకాలాదుల నైదింటిని పొందునని రెండవ వాక్యము నందును యాగప్రశంస చేయఁబడినది. ఆ రెండింటి వలన దశ సంఖ్య యేర్పడినది. ఆ దశ సంఖ్యా సాదృశ్యముచే నిచట యాగ ప్రశంస చేయఁబడినది. విరాట్ ఛందస్సు దశాక్షరములు కలది. అన్నము విరాట్ స్వరూపము. కావున ఇట్టి యజ్వ విరాట్ స్వరూపమైన అన్నము చేతనే-రాజామాత్యాదులు భుజింప నర్హమైన యన్నమును పొందునని భావము.

6. అర్థము: (యః=ఏ యజమానుఁడు) సమిధః యజతి=సమిన్నామక యాగమును జేయునో, (సః=ఆ యజమానుఁడు,) అస్మిన్ లోకే=ఈ భూలోకమునందు, ప్రతి తిష్ఠత్యేవ=తప్పక ప్రతిష్ఠావంతుఁ డగును. (యః=ఏ యజమానుఁడు) తనూనపాతం యజతి=తనూనపాన్నామక యాగము ననుష్ఠించునో, (సః=అతఁడు,) అంతరిక్షే=అంతరిక్ష లోకమునందు, ప్రతి తిష్ఠత్యేవ=తప్పక ప్రతిష్ఠావంతుఁడగును. (యః=ఏ యజమానుఁడు,) ఇడః యజతి=-'ఇట్' అను యాగము చేయునో, (సః=అతఁడు,) పశుషు=పశువులయందు, ప్రతి తిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగును. (యః=ఏ యజమానుఁడు) బర్హిః యజతి=బర్హిర్నామక యాగము చేయునో, (సః=అతఁడు,) యే ఏవ=ఏవి యైతే, దేవయానాః పన్థానః=దేవతలు సంచరించు మార్గములో, తేషు=ఆ దేవయాన మార్గములందు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగును. (యః=ఏ యజమానుఁడు,) స్వాహాకారం యజతి=స్వాహాకార నామక యాగము చేయునో, (సః=అతఁడు,) సువర్గే లోకే=స్వర్గలోకమునందు, ప్రతి తిష్ఠత్యేవ=తప్పక ప్రతిష్ఠావంతుఁ డగును. దేవలోకాః=పూజ్యుల కపేక్షితములైన లోకములు, ఏతావన్తః వై=ఇవియే. తేష్వేవ=ఆ లోకములందే, యథాపూర్వమ్=పూర్వము చెప్పిన విధముగ, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠావంతుఁ డగును.

తాత్పర్యము: సమిధాది యాగములు మఱియొక విధముగ నిచట ప్రశంసింపఁ బడినవి. 'సమిత్' యాగము మొదటిది కావున ఆ యాగము చేసిన యజమానుఁడు మొదటిదియగు భూలోక ప్రతిష్ఠ నొందును. తనూనపాద్యాగము వరుసలో ద్వితీయము కావున ఆ యాగము చేసిన యజమానుఁడు పృథివ్యంతరిక్ష స్వర్గలోకములలో రెండవది యగు నంతరిక్ష లోకమునందు ప్రతిష్ఠావంతుఁ డగును. ఇడ్యాగములకు పశు సంబంధము పూర్వము చెప్పఁ బడి యుండుటచే ఆ యాగము చేసిన యజమానుఁడు పశు ప్రతిష్ఠ నొందును. బర్హిశ్శబ్దముచే దేవయాన మార్గ సాధనమైన యాగము సూచిత మగుటచే బర్హిర్యాగము చేసిన యజమానుఁడు దేవయాన మార్గముల మూఁడింటియందు ప్రతిష్ఠితుఁ డగును. స్వాహాకార యాగము ఉత్తమ మగుటచే ఆ యాగము చేసిన యజమానుఁడు ఉత్తమమైన స్వర్గమునందు ప్రతిష్ఠితుఁ డగునని భావము.

7. అర్థము: దేవాసురాః=దేవతలు, అసురులు, ఏషు లోకేషు=ఈ లోకముల విషయమై, అస్పర్ధన్త=పరస్పరము స్పర్ధ వహించిరి. తే దేవాః=ఆ దేవతలు, ప్రయాజైః=ప్రయాజ యాగములచేత, ఏభ్యః లోకేభ్యః=ఈ లోకముల నుండి, అసురాన్=రాక్షసులను, ప్రాణుదన్త=పాఱఁదోలిరి. తత్=అందువలన, ప్రయాజానామ్=ప్రయాజలకు, ప్రయాజత్వమ్=ప్రయాజ శబ్దార్థ కత్వము, (సార్థకమ్=సార్థకమైనది.) ఏవం విదుషః=ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఏ యజమానునియొక్క, ప్రయాజాః ఇజ్యన్తే=సమిధాది పంచ ప్రయాజ యాగములు ఆచరింపఁబడుచున్నవో, (సః=ఆ యజమానుఁడు,) భ్రాతృవ్యాన్=శత్రువులను, ప్ర ణుదతే=పాఱఁదోలును.

తాత్పర్యము: పూర్వము దేవతలు అసురులు పృథివ్యాది లోకములు తమకే కావలయునని ఒకరిపై మఱియొకరు పరస్పరము స్పర్ధ వహించిరి. అప్పుడు దేవతలు సమిదాది పంచ ప్రయాజ యాగముల ననుష్ఠించి తన్మహిమచే అసురులను ఈ లోకములనుండి వెడలఁగొట్టిరి. కావుననే ప్రయాజలకు పాఱఁదోలుట అను శబ్దార్థము సార్థకమైనది. ఈ విధమును దెలిసికొని ప్రయాజ యాగముల నాచరించిన యజమానుఁడు తన శత్రువులను పాఱఁదోలును. ఇచట 'ప్రయాజ' అను పదముయొక్క నిర్వచనముచేత ప్రయాజ యాగములు ప్రశంసింపఁ బడినవి. (స్పర్ధ=ఒకరికంటె నొకరు మించవలెననెడి బుద్ధి.)

8. అర్థము: అభిజిత్యై=ఉత్తరోత్తరాభివృద్ధి కొఱకు, అభిక్రామమ్=(అగ్ని కభిముఖముగ సమీపమున నుండి మొదట హోమము చేసి పిమ్మట పాదమును ముందుకు జరిపి రెండవ హోమము చేయుట అభిక్రమణ మనఁబడును.) అభిక్రమణముగ, జుహోతి=హోమము చేయవలెను.

తాత్పర్యము: ఉత్తరోత్తరాభివృద్ధిని కోరుకొను యజమానుఁడు అభిక్రమణ పూర్వకముగ ప్రయాజ హోమములు చేయవలెను.

9. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, ప్రయాజానామ్=ప్రయాజలయొక్క, మిథునమ్=(ఆలు మగల జంటవంటి) జంటను, వేద=తెలిసికొనునో, (సః=ఆ యజమానుఁడు,) ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువుల తోడను, ప్ర జాయతే=ప్రకర్షగా (ఉత్తర జన్మమున) పుట్టును. సమిధః బహ్వీరివ యజతి=సమిచ్ఛబ్దవాచ్యములైన యాగములను (స్త్రీలింగ బహువచన సారస్యముచేత) అనేక స్త్రీలనువలె నాచరించవలెను. తనూనపాతమ్='తనూనపాత్' యాగమును, ఏకమివ=(పుంలింగైకవచన సారస్యముచే) ఒక పురుషునివలె, యజతి=ఆచరించవలెను. తత్=అది, మిథునమ్=ఆలు మగలజంట (వంటిది), భవతి=అగుచున్నది. ఇడః బహ్వీరివ యజతి=ఇట్ఛబ్ద వాచ్యములైన యాగములను (స్త్రీలింగ బహువచన సారస్యముచేత,) అనేక స్త్రీలనువలె నాచరించవలెను. బర్హిః ఏకమివ యజతే=బర్హిశ్శబ్ద వాచ్యమైన యాగమును, (పుంలింగైకవచన సారస్యముచేత) ఒక పురుషునివలె నాచరించవలెను. తత్ మిథునమ్ (భవతి)=అది ఆలు మగల జంట (వలె నగును). ఏతద్వై=ఇదియే, ప్రయాజానామ్=ప్రయాజ యాగములయొక్క, మిథునమ్=(ఆలు మగల జంటవంటి) మిథునము. యః=ఏ యజమానుఁడు, వేద=తెలిసి కొనునో, (సః=అతఁడు,) ప్రజయా=సంతానము తోడను, పశుభిః=పశువులతోడను, ప్ర జాయతే=ప్రకర్షగా పుట్టును.

తాత్పర్యము: లోకమునందు ఒకపురుషునకు అనేక భార్య లుండుట ఒక ఆచారము కలదు. ఇచ్చట సమిధో యజతీత్యాది వాక్యములందు 'సమిధః' 'ఇడః' అను శబ్దములు స్త్రీలింగ బహువచనాంతములుగా నున్నవి. దీనివలన అనేక స్త్రీలు అను నర్థము స్ఫురించుచున్నది. ఇట్లే 'తనూనపాతమ్' "బర్హిః అను శబ్దములు పుంలింగైకవచనాంతములు. వీనిచే ఒక పురుషుఁడు, అను నర్థము స్ఫురించుచున్నది. స్త్రీలింగ బహువచనాంతమైన 'బహ్వీరివ' అను పదముచే బహుస్త్రీలు అను నర్థము వ్యక్తమగుచున్నది. 'ఏకమివ' అను పదముచే ఒక పురుషుఁడు అను నర్థము వ్యక్తమగుచున్నది. ఈ విధముగ ప్రయాజలకు మిథునత్వము సిద్ధించుచున్నది. ఈ విధమును దెలిసికొనిన యజమానుఁడు తదనంతర జన్మమునందు సంతానవంతుఁడు, పశుసమృద్ధి కల వాఁడును అగును. ఈ రూపమునఁ గూడ నిచట ప్రయాజలు ప్రశంసింపఁబడినవి.

10. అర్థము: (పురా=పూర్వము) దేవానామ్=దేవతలకు, దేవతాః=ఆజ్యభాగ దేవతలు, అనిష్టాః=విముఖులుగా, ఆసన్=ఉండిరట!. అథా=అనంతరము, అసురాః=రాక్షసులు, యజ్ఞమ్=దేవతల యజ్ఞమును, అజిఘాంసన్=ధ్వంసము చేయవలెనని అనుకొనిరి. తే దేవాః=ఆ దేవతలు, గాయత్రీమ్=గాయత్రీ మంత్రమును, వ్యౌహన్=వ్యూహముగా చేసిరి. ప్రాచీనాని=గాయత్రీ మంత్ర పాదములోని మొదటివి యైన, పఞ్చ అక్షరాణి=అయి దక్షరములను, (ఏకం వ్యూహమ్=ఒక వ్యూహముగాను) ప్రతీచీనాని=చివరివి యైన, త్రీణి అక్షరాణి=మూఁడక్షరములను, ఏకం వ్యూహమ్=ఒక వ్యూహముగాను, (అకుర్వన్=చేసిరి). తతః=అందు వలన, యజ్ఞాయ=యజ్ఞముకొఱకు, వర్మ=కవచము, అభవత్=అయినది. యజమానాయ=యజమానుని కొఱకు, వర్మ=కవచము, (అభవత్=అయినది.) ప్రయాజానూయాజాః=ప్రయాజానూయాజలు, ఇజ్యన్తే యత్=అనుష్ఠించఁబడుచున్నచో, తత్=ఆ ప్రయాజానూయాజానుష్ఠానము, యజ్ఞాయ=యజ్ఞముకొఱకు, వర్మైవ=కవచముగానే, క్రియతే=చేయఁబడును. యజమానాయ=యజమానునికొఱకు, భ్రాతృవ్యాభిభూత్యై=శత్రు పరాభవమునకై, వర్మ=కవచముగా, క్రియతే=చేయఁబడును. తస్మాత్=అందువలన, వరూథమ్=సైన్యము, పురస్తాత్=అగ్రభాగమున, వర్షీయః=పెద్దదిగాను, పశ్చాత్=వెనుకభాగమున, హ్రసీయః=అల్పమైనదిగాను, వర్తతే=ఉంటున్నది.

తాత్పర్యము: ఇచట ప్రయాజానూయాజలకు కవచ రూపత్వమును, సైన్య సాదృశ్యమును సంపాదించి ప్రశంస చేయఁబడుచున్నది. పూర్వము దేవతలు యజ్ఞము చేయుచుండఁగా ఆజ్యభాగ దేవతలు వారికి సుముఖులుగా లేకుండిరి. ఆ యవకాశమును జూచి రాక్షసులు దేవతల యజ్ఞమును ధ్వంసము చేయ సంకల్పించిరి అప్పుడు దేవతలు రాక్షసుల యాటంకమును తొలఁగించుకొనుటకై గాయత్రీ మంత్రములోని అష్టాక్షర సంఖ్యాకమయిన పాదమునందలి మొదటి అయిదక్షరములను ఒక వ్యూహముగాను, మిగిలిన మూఁడక్షరము లను ఇంకొక వ్యూహముగాను ఏర్పఱచుకొనిరి. ఈ వ్యూహము యజ్ఞమునకు రక్షకముగాను, యజమానునకు

శత్రు పరాభూతి నిమిత్తము కవచముగాను ఏర్పడినది. ఇందు అయి దక్షరముల వ్యూహము సైన్యము నకువలె పెద్దదిగాను, వెనుకనున్న మూఁడక్షరముల వ్యూహము చిన్నదిగాను ఉన్నది. ఈ విధముగ ప్రయాజానూయాజలకు కవచ రూపత్వము, సైన్య సాదృశ్యము సిద్ధించినవి.

11. అర్థము: దేవాః=దేవతలు, రక్షోభ్యః పురా=రాక్షసాగమనముకంటె పూర్వము, స్వాహాకారేణ=స్వాహాకార మనెడి పంచమ ప్రయాజచేత, ప్రయాజేషు=ప్రయాజలందు, యజ్ఞమ్=యజ్ఞమును, సంస్థాప్యమితి=సమాప్తి చేయఁదగిన దానినిగా, అపశ్యన్ వై=చూచిరఁట! (అనుకొనిరఁట!) తమ్=ఆ యజ్ఞమును, ప్రయాజేషు=ప్రయాజలలో, స్వాహాకారేణ=స్వాహాకార నామక పంచమ ప్రయాజచేత, సమస్థాపయన్=సమాప్తి చేసిరి. ప్రయాజేషు=ప్రయాజలలో, స్వాహాకారేణ=స్వాహాకార నామక ప్రయాజచే, సంస్థాపయన్తి యత్=(యజ్ఞమును) సమాప్తి చేయుచో, (తదా=అప్పుడు) ఏతత్ యజ్ఞమ్=ఈ యజ్ఞమును, విచ్ఛిన్దన్తి వా=విచ్ఛిన్నము చేయు చున్నవారే యగుచున్నారు. (అతః=ఇందువలన) ప్రయాజాన్ ఇష్ట్వా=ప్రయాజ యాగముల నను ష్ఠించి, హవీంషి=(ప్రయాజ శేషమైన ఆజ్యముచే వేదియం దాసాదితములైన) హవిస్సులను, యజ్ఞస్య సంతత్యై=యజ్ఞమునకు విచ్ఛిత్తి లేకుండుటకై, అభిఘారయతి=అభిఘరించవలెను. అథో=అప్పుడు, హవిః=పురోడాశాది హవిస్సును, అకరథః=చేసినవా రగుదురు. యథాపూర్వమ్=పూర్వము మాదిరిగ, (ప్రయా జలు నిర్విఘ్నముగ సమాప్తములైన విధముగ) ఉపైతి=(ఆజ్యభాగాద్యనుష్ఠానము కూడ నిర్విఘ్నముగ సమాప్తిని) పొందును. ('అకరథః'=అకుర్వన్. ఇది ఛాందసము.)

తాత్పర్యము: ఇట ప్రయాజ శేషాజ్యముచే హవి రభిఘారము విధింపఁబడుచున్నది. పూర్వము దేవతలు యజ్ఞ విఘ్నము చేయు రాక్షసులు రాకముందే ప్రయాజలలో స్వాహాకార నామక ప్రయాజచే యజ్ఞమును సమాప్తి నొందించ వలెనని తలంచి యట్లు చేసిరి. ప్రయాజలలో స్వాహాకార నామక ప్రయాజచే యజ్ఞము సమాప్తి నొందించిన వారు తప్పక ఆ యజ్ఞము విచ్ఛిన్నము చేసినవా రగుదురు. అందువలన యజ్ఞమునకు విచ్ఛిత్తి కలుగ కుండుటకై ప్రయాజ శేషాజ్యముచే వేదియందు ఆసాదితమైన పురోడాశాది ద్రవ్యమునకు హవిష్ట్వమును కలుగఁజేసినవా రగుదురు. అప్పుడు పూర్వకృత ప్రయాజానుష్ఠానము నిర్విఘ్నముగ సమాప్తి నొందిన విధముగ ఉత్తర కర్తవ్యములైన ఆజ్యభాగాదుల అనుష్ఠానము కూడ నిర్విఘ్నముగ సమాప్తి నొందును.

12. అర్థము: ప్రయాజాః=ప్రయాజలు, పితా వై=తండ్రివంటివే. అనూయాజాః=అనూయాజలు, ప్రజా=సంతానము వంటివి. ప్రయాజాన్ ఇష్ట్వా=ప్రయాజల ననుష్ఠించి, హవీంషి=పురోడాశాది హవిస్సులను, అభిఘారయతి యత్=అభిఘారము చేసినచో, పితైవ=తండ్రియే (వంటివైన ప్రయాజలే), తత్=ఆ ప్రయాజ సంబంధి యగు అవశిష్ట మయిన ఆజ్యద్రవ్యమును, పుత్రేణ=పుత్రునివంటి అనూయాజలతో కూడ, సాధారణమ్=సాధారణ మైనదిగా, కురుతే=చేయుచున్నవాఁ డగును.

తాత్పర్యము: (ఇచట ఇంకొకవిధముగ అభిఘారము ప్రశంసింపఁ బడుచున్నది.) ప్రయాజానూయాజలలో ప్రయాజలు మొదట ననుష్ఠింపఁబడునవి కావున అవి తండ్రివంటివి. అనూయాజలు ప్రయాజానుష్ఠానానంతరము అను ష్ఠింపఁ దగినవి కావున అవి కుమారునివంటివి. ప్రయాజల ననుష్ఠించి ఆ ప్రయాజ శేషాజ్యముతో పురోడా శాది ద్రవ్యములం దభిఘరించినచో తండ్రి సంపాదించిన ధనాదికము కుమారునకు కూడ సాధారణముగ వర్తించువిధముగ, ప్రయాజశేషాజ్యము అనూయాజానుష్ఠానమునకు ఉపయోగించు పురోడాశాది ద్రవ్యము నభిఘరించుటకు సాధారణ మైనదని భావము.

13. అర్థము: యశ్చ=ఏ పురుషుఁడైతే, ఏవమ్=పూర్వోక్తవిధముగ ప్రయాజానూయాజ వృత్తాంతమును గూర్చి, వేద= తెలిసికొనెనో, యశ్చ=ఏ పురుషుఁడైతే, న వేద=తెలిసికొనలేదో, (తాదృశానా ముభయవిధానామ్=అటు వంటి ఉభయులయొక్క, సభాయామ్=సభయందు, స్థితాః అనభిజ్ఞాః=ఉన్నట్టి అనభిజ్ఞులు, కేన హేతునా= ఏ కారణముచే) పుత్రస్య కథా=కుమారునియొక్క కథ, (ద్రవ్యము) కేవలమ్=అసాధారణమైనది? పితుః కథా=తండ్రియొక్క కథ (ద్రవ్యము) సాధారణమ్=కుమారునకు కూడ సాధారణమైనది? ఇతి=అని, (ప్రప్ర చ్ఛుః=అడిగిరి. అభిజ్ఞాః=తెలిసినవారు,) తస్మాత్=ఆ ప్రయాజానూయాజ వృత్తాంతమువలన, ఆహుః=సమా ధానము చెప్పిరి.

**తాత్పర్యము:** పంౘ్రెండవ వాక్యమునందలి అర్థము లౌకికోదాహరణ పూర్వకముగ ఇచట వివరింపఁబడుచున్నది. లోకమునందు కుమారుఁడు సంపాదించిన ధనాదికమును ఆ కుమారుఁడే ఉపయోగించుకొనుచున్నాఁడు, దానిని తన తండ్రికిఁ గాని, సోదరులకుఁ గాని ఇచ్చుట లేదు. తండ్రి సంపాదించిన ధనాదికమును తనతోఁ బాటు తన సంతానము అనుభవించుచున్నది. కుమారుని స్వార్జితము అతనికి అసాధారణము. తండ్రి సంపాదించినది ఆ కుటుంబ-సభ్యుల కందఱకు సాధారణము. లోకమునందలి యొక పురుషుఁడు వేదాధ్యయనము చేసి ప్రయాజానూయాజ వృత్తాంతమును తెలిసికొనియున్నాఁడు. మఱియొకఁడు వేదాధ్యయనము చేయకుండుటచే ప్రయాజానూయాజ వృత్తాంతమును తెలిసికొనలేదు. ఆ యుభయులు ఉన్న సభలోని కొందఱు అనభిజ్ఞులు ఏ కారణముచే కుమారుని ద్రవ్యము కేవల మసాధారణ మైనది? ఏ హేతువుచే తండ్రి సంపాదించిన ద్రవ్యము అందఱకు సాధారణ మైనది? అని ప్రశ్నించిరి. అభిజ్ఞులైన కొందఱు ప్రయాజానూయాజ వృత్తాంతముచే సమాధానము చెప్పిరి. ప్రయాజల ఆజ్యము ఇతరత్ర వినియుక్త మగుటచే నది సాధారణము. అనూయాజల ఆజ్యము ఇతరత్ర వినియుక్తము కాకుండుటచే అది యసాధారణమని యిందలి సారాంశము.

**14. అర్థము:** ప్రయాజేషు=ప్రయాజలు, ఇష్టేషు సత్సు,=అనుష్ఠితములు అగుచుండఁగా, యత్ స్కన్దతి=ఏ ఆజ్యము జారి క్రింద పడునో, తత్=అది, అస్కన్న మేవ=నష్టము కానిదియే.

**తాత్పర్యము:** యాగార్థమైన ద్రవ్యము యాగముచేయుటకు ముందుగానే పతన మైనచో అది వినాశ మగును. ఇచట ప్రయాజలు అనుష్ఠితము లయిన పిమ్మట తచ్ఛేషాజ్యము ఇతర పురోడాశాది హవిస్సులందు ప్రక్షేప్య మగుటచే అది అస్కన్నమే అనఁగా అవినష్టమే యగును. కావున దీనికి స్కందన దోషము లేదు. ఆ దోషపరిహారమే యిట ప్రశంసగా వర్ణిత మైనది.

**15. అర్థము:** గాయత్ర్యేవ=గాయత్రియే, తేన=ఆ యభిఘారముచేత, గర్భం ధత్తే=గర్భమును ధరించును. సా=ఆ గాయత్రి, యజమానాయ=యజమానునికొఱకు, ప్రజామ్=సంతానమును, పశూన్=పశువులను, ప్ర జనయతి=అధికముగ పుట్టించును.

**తాత్పర్యము:** ఒక వైపున గాయత్రియొక్క పంచాక్షర రూప ప్రయాజలు. ఇంకొకవైపున గాయత్రియొక్క త్ర్యక్షర రూపములైన అనూయాజలు. మధ్యమున అభిఘారము జరుగుచున్నది. ఆ యభిఘారముచే గాయత్రి గర్భమును ధరించి యజమానునకు సంతానమును పశువులను గలుగఁజేయును.

షష్ఠప్రపాఠకమునందు ప్రథమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]చక్షుషీ వా ఏతే యజ్ఞస్య యదాజ్యభాగౌ యదాజ్యభాగౌ యజతి చక్షుషీ ఏవ తద్యజ్ఞస్య
ప్రతి దధాతి [2]పూర్వార్ధే జుహోతి తస్మాత్పూర్వార్ధే చక్షుషీ [3]ప్రబాహు గ్జుహోతి తస్మాత్ప్రబాహు
క్చక్షుషీ [4]దేవలోకం వా అగ్నినా యజమానో ఽను పశ్యతి పితృలోకగ్ం సోమేనోత్తరార్ధే
ఽగ్నయే జుహోతి దక్షిణార్ధే సోమాయైవమివ హీమౌ లోకావనయో ర్లోకయో రనుఖ్యాత్యై
[5]రాజానౌ వా ఏతౌ దేవతానామ్ (౧)యదగ్నీషోమా వన్తరా దేవతా ఇజ్యేతే దేవతానాం
విధృత్యై తస్మాద్రాజ్ఞా మనుష్యా విధృతా [6]బ్రహ్మవాదినో వదన్తి కిం తద్యజ్ఞే యజమానః
కురుతే యేనాన్యతోదతశ్చ పశూ న్దాధారోభయతోదతశ్చేత్యృచ మనూచ్యా ఽఽజ్యభాగస్య
జుషాణేన యజతి తేనాన్యతోదతో దాధారర్చ మనూచ్య హవిష ఋచా యజతి తేనోభయతో
దతో దాధార [7]మూర్ధన్వతీ పురోనువాక్యా భవతి మూర్ధానమేవైనగ్ం సమానానాం కరోతి (౨)
నియుత్వత్యా యజతి భ్రాతృవ్యస్యైవ పశూన్ని యువతే [8]కేశినగ్ం హ దార్భ్యం కేశీ
సాత్యకామి రువాచ సప్తపదాం తే శక్వరీగ్ం శ్వో యజ్ఞే ప్రయోక్తాసే యస్యై వీర్యేణ ప్రజాతా
న్భ్రాతృవ్యా న్నుదతే ప్రతి జనిష్యమాణాన్యస్యై వీర్యేణోభయో ర్లోకయో ర్జ్యోతి ర్ధత్తే యస్యై
వీర్యేణ పూర్వార్ధేనానడ్వా న్భునక్తి జఘనార్ధేన ధేనురితి [9]పురస్తాల్లక్ష్మా పురోనువాక్యా భవతి
జాతానేవ భ్రాతృవ్యాన్ప్ర ణుదత ఉపరిష్టాల్లక్ష్మా (౩)యాజ్యా జనిష్యమాణానేవ ప్రతి నుదతే
[10]పురస్తాల్లక్ష్మా పురోనువాక్యా భవత్యస్మిన్నేవ లోకే జ్యోతి ర్ధత్త ఉపరిష్టాల్లక్ష్మా యాజ్యా

ఽముష్మిన్నేవ లోకే జ్యోతి ర్ధత్తే జ్యోతిష్మన్తా వస్మా ఇమౌ లోకౌ భవతో య ఏవం వేద పురస్తాల్లక్ష్మా పురోనువాక్యా భవతి తస్మా త్పూర్వార్ధేనానడ్వా న్పనక్త్యుపరిష్టాల్లక్ష్మా యాజ్యా తస్మా జ్జఘనార్ధేన ధేను ర్య ఏవం వేద భు_ఙ్క్త ఏన మేతౌ [11]వజ్ర ఆజ్యం వజ్ర ఆజ్యభాగౌ (౪)వజ్రో వషట్కార స్త్రివృతమేవ వజ్రగ్ం సంభృత్య భ్రాతృవ్యాయ ప్ర హరత్యచ్ఛమ్బ ట్కారము[12]పగూర్య వషట్కరోతి స్తృత్యై [13]గాయత్రీ పురోనువాక్యా భవతి త్రిష్టుగ్యాజ్యా బ్రహ్మన్నేవ క్షత్ర మన్వారమ్భయతి తస్మా ద్బ్రాహ్మణో ముఖ్యో [14]ముఖ్యో భవతి య ఏవం వేద [15]ప్రైవైనం పురోనువాక్యయాఽఽహ ప్ర ణయతి యాజ్యయా గమయతి వషట్కారేణై [16]వైనం పురోనువాక్యయా దత్తే ప్ర యచ్ఛతి యాజ్యయా ప్రతి (౫)వషట్కారేణ స్థాపయతి [17]త్రిపదా పురోనువాక్యా భవతి త్రయ ఇమే లోకా ఏష్వేవ లోకేషు ప్రతి తిష్ఠతి చతుష్పదా యాజ్యా చతుష్పద ఏవ పశూనవ రున్ధే ద్వ్యక్షరో వషట్కారో ద్విపాద్యజమానః పశుష్వేవోపరిష్టా త్ప్రతి తిష్ఠతి [18]గాయత్రీ పురోనువాక్యా భవతి త్రిష్టుగ్యాజ్యైషా వై సప్తపదా శక్వరీ యద్వా ఏతయా దేవా అశిక్ష న్తదశకన్య ఏవం వేద శక్నోత్యేవ యచ్ఛిక్షతి ॥ ౬ ॥

(దేవతానాం కరోత్యుపరిష్టాల్లక్ష్మా ఽఽజ్యభాగౌ ప్రతి శక్నోత్యేవ ద్వే చ) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥

## వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు ప్రయాజలు విహితము లైనవి. ఈ యనువాకమునందు అజ్యభాగలు విధింపఁబడుచున్నవి. [1]"అగ్నిర్వృత్రాణి జఙ్ఘనత్" [2]"అగ్నిః ప్రత్నేన జన్మనా" [3]"జుషాణో అగ్ని రాజ్యస్య వేతు" [4]"త్వగ్ం సోమాసి సత్పతిః" [5]"సోమ గీర్భిష్ట్వా వయమ్" [6]"జుషాణస్సోమ ఆజ్యస్య వేతు" ఈ యాఱు ఆజ్యభాగ మంత్రములు మంత్రకాండమునందు (బ్రా. కాం. 3. ప్ర. 5. అను. 8.) విహితములైనవి. ఆ మంత్రములచే సాధ్యములైన హోమములు ఈ ద్వితీయానువాకమునందు విధింపఁబడినవి.

1. అర్థము: ఆజ్యభాగౌ యత్=ఆజ్యభాగ హోమములు అనునవి యేవి కలవో, ఏతే=ఇవి, యజ్ఞస్య=యజ్ఞమునకు, చక్షుషీ వా=నేత్రముల వంటివి కదా! ఆజ్యభాగౌ యజతి యత్=ఆజ్యభాగ హోమములు చేసినచో, తత్=అప్పుడు, యజ్ఞస్య=యజ్ఞమునకు, చక్షుషీ ఏవ=నేత్రములనే, ప్రతి దధాతి=(హోమకర్త) ఉంచినవాఁ డగును. (ఇవి అగ్ని దేవతాకములు.)

తాత్పర్యము: ఆజ్యభాగ హోమము లనునవి యజ్ఞమునకు నేత్రముల వంటివి. ఈ ఆజ్యభాగ హోమములు చేసినచో ఆ హోమకర్త యజ్ఞమునకు నేత్రముల నుంచినవాఁ డగును.

2. అర్థము: పూర్వార్ధే=(ఆహవనీయాగ్నియొక్క) పూర్వార్ధ భాగమునందు, జుహోతి=ఆజ్యభాగ హోమములు చేయవలెను. తస్మాత్=అందువలన, పూర్వార్ధే=(శిరస్సుయొక్క) పూర్వభాగమునందు, చక్షుషీ=నేత్రములు, (తిష్ఠతః=ఉంటున్నవి.)

తాత్పర్యము: ఆహవనీయాగ్నియొక్క పూర్వార్ధ భాగమునందు ఆజ్యభాగ హోమములు చేయవలెను. కనుకనే నేత్రములు శిరస్సుయొక్క పూర్వభాగమున నుంటున్నవి. (ఇచట ఆహవనీయాగ్నియొక్క పూర్వభాగము హోమదేశ ముగా విహిత మైనది.)

3. అర్థము: ప్రబాహుక్=(యథాతథా) సమముగా, జుహోతి=హోమము చేయవలెను. తస్మాత్=అ కారణము వలన, చక్షుషీ=నేత్రములు, ప్రబాహుక్=సమముగా, (తిష్ఠతః=ఉంటున్నవి.)

తాత్పర్యము: ఆజ్యభాగ హోమములు సమముగా (వంకర లేకుండఁగ) చేయవలెను. కనుకనే చక్షువులు సమముగా నుంటు న్నవి.

4. అర్థము: యజమానః=యజ్ఞకర్త (ఆజ్యభాగ హోమకర్త), అగ్నినా=అగ్నిచేత, దేవలోకమ్=దేవలోకమును, అను పశ్యతి వా=అనుసరించి చూచుచున్నాఁడు కదా! పితృలోకమ్=పితృలోకమును, సోమేన=సోమ దేవతచేత, (పశ్యతి=చూచుచున్నాఁడు. అతః=ఇందువలన) ఉత్తరార్ధే=ఆహవనీయాగ్నియొక్క ఉత్తర భాగము నందు, అగ్నయే=అగ్ని దేవతకొఱకు, జుహోతి=హోమము చేయవలెను. సోమాయ=సోమదేవత కొఱకు, దక్షిణార్ధే=ఆహవనీయాగ్నియొక్క దక్షిణ భాగమునందు, జుహోతి=హోమము చేయవలెను. ఇమౌ లోకౌ=ఈ దేవలోక పితృలోకములు, ఏవమేవ హి=ఈ విధముగనే యున్నవి కదా! అనయోః లోకయోః=ఈ దేవలోక పితృలోకములయొక్క, అనుఖ్యాత్యై=అభిజ్ఞానము కొఱకు, (ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, హోమః కర్తవ్యః=హోమము చేయవలసియున్నది.)

తాత్పర్యము: ఆజ్యభాగ హోమ కర్తయగు యజమానుఁడు ఉత్తర దిశయందున్న దేవలోకమును అగ్నిచేత (అగ్నిద్వారా) చూచును. దక్షిణదిశయందున్న పితృలోకమును సోమదేవతచేతఁ జూచును. కావున అగ్ని దేవతకొఱకు ఆహవ నీయాగ్నియొక్క ఉత్తర భాగమునందును, సోమ దేవతకొఱకు దక్షిణ భాగమునందును హోమము చేయ వలెను. ఈ దేవలోక పితృలోకములు ఈ విధముగనే ఉన్నవి కదా! ఇట్టి హోమముచేత ఈ లోక ద్వయము యొక్క అభిజ్ఞానము కలుగుచున్నది. (ఈ ఆజ్యభాగ హోమములలో మూఁడు అగ్ని దేవతాకములు. మిగిలిన మూఁడును సోమ దేవతాకములు.)

5. అర్థము: అగ్నీషోమౌ యత్=అగ్నీషోము లనువా రెవరు కలరో, ఏతౌ=వీరు, దేవతానామ్=దేవతలలో, రాజానౌ వా=రాజులవంటివారు కదా (శ్రేష్ఠులు కదా)! దేవతానామ్=దేవతలయొక్క, విధృత్యై=విశేష ధారణముకొఱకు, అన్తరా=అగ్నీషోమ దేవతల ఆజ్యభాగ మధ్యప్రదేశమునందు, దేవతాః=ప్రధాన దేవతలు, ఇజ్యేతే=("ఇజ్యన్తే" ఇతి బహువచన ప్రత్యయో ద్రష్టవ్య ఇతి విద్యారణ్యభాష్యమ్) యజింపఁబడవలసినవారు కావలెను. (యాగో ద్దేశ్యులని భావము) తస్మాత్=అందువలన, రాజ్ఞా=రాజుచేత, మనుష్యాః=మనుష్యులు, విధృతాః=విశేషముగ ధరింపఁబడినవారు (పోషింపఁబడినవారు, భవన్తి=అగుచున్నారు.)

**తాత్పర్యము:** అగ్నీషోము లనువారు దేవతలలో రాజులవంటివారు కదా! దేవతల పోషణము కొఱకు అగ్నీ షోమ దేవతాకములైన ఆజ్యభాగ హోమస్థానముల మధ్యప్రదేశమునందు ప్రధాన దేవతల నుద్దేశించి హోమము చేయవలెను. కావున రాజుచే మనుష్యులు పోషింపఁబడుచున్నారు. (రెండు ఆజ్య భాగ హోమస్థానముల మధ్య ప్రదేశము ప్రధాన యాగ స్థానముగ ఇచట విధింపఁబడినది.)

6. **అర్థము:** యజమానః=యజ్ఞకర్తయగు యజమానుఁడు, యేన=ఏ యజ్ఞాంశము చేత, అన్యతోదతః=అధోభాగమునందు దంతములు గల గవాది పశువులను, చ=మఱియు, ఉభయతోదతశ్చ=ఊర్ధ్వాధోభాగముల రెండింటియందును దంతములు గల అశ్వాది పశువులను, దాధార=పొందెనో, తత్=ఆ యజ్ఞాంగమును, కిమ్=దేనినిగా, యజ్ఞే=యజ్ఞమునందు, కురుతే=చేయుచున్నాఁడు. ఇతి=అని, బ్రహ్మవాదినః=బ్రహ్మవిషయక జ్ఞానమును గూర్చి పరిశీలించునట్టివారు (కొందఱు), వదన్తి=చెప్పు (ప్రశ్నించు) చున్నారు. (యజమానః=యజ్ఞకర్త,) ఆజ్యభాగస్య=ఆజ్యభాగము యొక్క, (హోమకాలే=హోమకాలమునందు,) ఋచమ్=(పురోనువాక్యారూపమున ఒకానొక) ఋక్కును, అనూచ్య=పఠించి, జుషాణేన=(యాజ్యారూప) జుషాణ ఇత్యాది యజుస్సుచేత, యజతి=యాగము చేయవలెను. తేన=సంపూర్ణమైన ఆ ఋక్పఠనముచే, (యజమానః=యజ్ఞకర్త,) అన్యతోదతః=అధోభాగమునందు దంతములు గల గవాది పశువులను, దాధార=పొందును. హవిషః=ప్రధానమైన ఆగ్నేయ హవిస్సుయొక్క (హోమమునందు), ఋచమ్=పురోనువాక్యా రూపమైన ఋక్కును, అనూచ్య=పఠించి, ఋచా=యాజ్యా రూప ఋక్కుచేత (నే), యజతి=యాగము చేయవలెను. తేన=ఆ యాజ్యా రూప ఋక్పఠనముచే, ఉభయతోదతః=ఊర్ధ్వాధోభాగముల రెండింటియందును దంతములు గల అశ్వాది పశువులను, దాధార=పొందును.

**తాత్పర్యము:** ఆజ్యభాగ నిరూపణానంతరము తదీయ యాజ్యానువాక్యలు, ప్రధానమైన ఆగ్నేయ హవిస్సుయొక్క యాజ్యానువాక్యలు ఇచట విధింపఁ బడినవి. యజ్ఞకర్త అధోభాగమునందు దంతములు గల గవాదులను ఊర్ధ్వాధోభాగముల రెండింటియందును దంతములు గల అశ్వాదులను ఏ యజ్ఞాంగముచే పొందుచున్నాఁడో, ఆ యజ్ఞాంగమును దేనినిగా చేయుచున్నాఁడు? అని బ్రహ్మవాదులలో కొందఱు విజ్ఞులు ప్రశ్నించుచున్నారు. మఱికొందఱు విజ్ఞులు ఆ ప్రశ్నకు ఈ విధముగ సమాధానము చెప్పుచున్నారు. యజ్ఞకర్త ఆజ్యభాగ హోమములు చేయు సమయమున పురోనువాక్యా రూపమయిన ఒకానొక ఋక్కును పఠించి యాజ్యా రూపమైన "జుషాణ" ఇత్యాది యజుస్సుచే అధోభాగమున దంతములు గల గవాదులను పొందును. ప్రధానమైన ఆగ్నేయ హవిస్సును హోమము చేయు సమయమున పురోనువాక్యా రూప ఋక్కును పఠించి యాజ్యారూప ఋక్కుచేత యాగము చేసి దానిచేత ఊర్ధ్వాధోభాగముల రెండింటియందును దంతములు గల అశ్వాదులను పొందును. (అన్యతః=అధోభాగే, దన్తాః యేషాం తే అన్యతోదతః=గవాది పశవః.)

7. **అర్థము:** మూర్ధన్వతీ=మూర్ధన్ శబ్దము గల ఋక్కు, పురోనువాక్యా=పురోనువాక్య, భవతి=అగుచున్నది. (తయా=ఆ ఋక్కుచేత, అధ్వర్యుః=అధ్వర్యుఁడు), ఏనమ్=ఈ యజమానుని, సమానానామ్=సమానులలో, మూర్ధానమేవ=శిరస్సువలె నుత్కృష్టునిగా, కరోతి=చేయును. నియుత్వత్యా='నియుత్' అను శబ్దము గల ఋక్కుచేత, యజతి=యాగము చేయవలెను. (సః=ఆయజమానుఁడు,) భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, పశూన్=పశువులను, నియువతే ఏవ=మిక్కిలిదూరమైన వానినిగాఁ జేసినవాఁడే అగును.

**తాత్పర్యము:** "అగ్ని ర్మూర్ధా దివః కకుత్" ఇత్యాది ఋక్కు 'మూర్ధన్' శబ్దము కలిగియున్నది. అది పురోనువాక్య యగుచున్నది. అధ్వర్యుఁడు ఆ ఋక్కును పఠించి హోమము చేసినచో ఈ యాగకర్తను సాటివారిలో శిరస్సువలె ఉత్కృష్టునిగాఁ జేసినవాఁ డగును. "భువో యజ్ఞస్య రజశ్చ నేతా! యత్రా నియుద్భిః సచసే శివాభిః!" ఇత్యాది ఋక్కు నియుచ్ఛబ్ద ఘటితము. ఆ ఋక్కుచే హోమము చేయవలెను. అట్లు చేసిన యజమానుఁడు తన శత్రువుయొక్క పశువులను పోఁగొట్టిన వాఁడగును. (పైని చెప్పిన ఋక్కులలో మొదటి ఋక్కుచే హవిస్సులను హోమము చేయవలెననియు, రెండవ ఋక్కుచే ఆగ్నేయ పురోడాశమును హోమము చేయవలెననియు బౌధాయన మహర్షి చెప్పియుండెను. ఈ రెండు ఋక్కులు బ్రాహ్మణమునందు (బ్రా. కాం. 3. ప్ర. 5. అను 7) కలవు.

8. **అర్థము:** సాత్యకామిః=సత్యకామ పుత్రుఁడైన, కేశీ=కేశి యను నతఁడు, దార్భ్యమ్='దర్భ' యను నతని కుమారుఁడైన, కేశినమ్=కేశి యనువాని నుద్దేశించి, ఉవాచ=పలికెను. హే దార్భ్య!=ఓ దర్భకుమారుఁడవైన కేశీ!, శ్వః=రేపు, ప్రయోజ్యమానే=ప్రయోగింపఁబడుచున్న, యజ్ఞే=యజ్ఞమునందు, సప్తపదామ్=సప్తపాదములు కల, శక్వరీమ్=శక్వరీ చ్ఛందోయుక్తమైన ఋక్కును, ("అగ్నిర్మూర్ధా దివః కకుత్" ఇత్యాదికము మూఁడు పాదములు కలది. "భువో యజ్ఞస్య రజసశ్చ నేతా" ఇత్యాదికము నాలుగు పాదములు కలది. ఇది శక్వరీ ఛందస్సు. దీనిలో మొత్తము ఏడు పాదము లున్నవి.) ప్రయోక్తాసే=ప్రయోగింపఁగలవు.(పురుషః=పురుషుఁడు) యస్యై=ఏ శక్వరీ ఋక్కుయొక్క (షష్ఠ్యర్థే చతుర్థీ), వీర్యేణ=సామర్థ్యముచేత, జాతాన్=పుట్టిన, భ్రాతృవ్యాన్=శత్రువులను, ప్రణుదతే=నిరాకరించుచున్నాఁడో, జనిష్యమాణాన్=పుట్టఁబోవునట్టి (భ్రాతృవ్యాన్=శత్రువులను), ప్రణుదతే=పుట్టకుండ నిరోధించుచున్నాఁడో, (కించ=మఱియు) యస్యై=ఏ శక్వరీ ఋక్కుయొక్క, వీర్యేణ=సామర్థ్యముచేత, ఉభయోః లోకయోః=భూలోక స్వర్గలోకములందు, జ్యోతిః=ఉత్కర్షను, ధత్తే=ధరించుచున్నాఁడో, (అపిచ=ఇంకను) యస్యై వీర్యేణ=ఏ శక్వరీ ఋక్కుయొక్క సామర్థ్యముచేత, అనడ్వాన్=ఎద్దు, పూర్వార్ధేన=(లాంగల శకటాదులను వహించునట్టి స్కంధరూప) పూర్వభాగముచేత. భునక్తి=(యజమానుని) పాలించుచున్నదో, ధేనుః=ఆవు, జఘనార్ధేన=క్షీరముల నిచ్చునట్టి ఊధో(పొదుగు) రూపమైన అపరభాగముచేత, (స్వామినమ్=యజమానుని) భునక్తి=పాలించుచున్నదో, (సా=ఆ శక్వరి, శక్తి రేవ ద్రష్టవ్యా=శక్తిగానే చూడఁదగినది. శక్తిః అస్యాః అస్తీతి=శక్వరీ.)

**తాత్పర్యము:** దర్భ యను నతని కుమారుఁడగు కేశి యనువానితో, సత్యకామ కుమారుఁడగు కేశి యను నతఁడు ఈ విధముగ పలికెను. "ఓ దార్భ్య! రేపు నీవు చేయఁబోవు యజ్ఞమునందు సప్తపాదములు గల శక్వరీ చ్ఛన్దోయుక్త ఋక్కును ప్రయోగింప నున్నావు. ఆ శక్వరీ ఋక్కు నుపయోగించు యజమానుఁడు తత్సామర్థ్యముచేత ఇదివరలో పుట్టియున్న శత్రువులను నిర్మూలించును. ఇఁకముందు పుట్టఁబోవు శత్రువులను పుట్టకుండ నిరోధించును. మఱియు నతఁడు ఆ శక్వరీ సామర్థ్యముచేత భూలోక స్వర్గలోకములందు ఉత్కర్షను పొందును." బలీవర్దము (ఎద్దు)లాంగల శకటాదులను వహించునట్టి స్కంధరూప పూర్వార్ధముచేత యజమానుని పాలించుచున్నది. ధేనువు పాలతోఁగూడియున్న పొదుగు అను అపరభాగముచేత తన యజమానుని కాపాడుచున్నది. శక్తి కలది శక్వరి యని వ్యుత్పత్త్యర్థము. ఈ శక్వరి యింతటి సామర్థ్యము కలది సుమా! అని సాత్యకామి దార్భ్యునితో చెప్పెను.

9. **అర్థము:** పురస్తాత్ లక్ష్మ= మంత్రోక్త దేవతా నామధేయము పూర్వార్ధమున గల ఋక్కు, పురోనువాక్యా=పురోనువాక్య, భవతి=అగుచున్నది. (సా=ఆ పురోనువాక్య,) జాతాన్=పుట్టియున్న, భ్రాతృవ్యానేవ=శత్రువులనే, ప్రణుదతే=నిరాకరించుచున్నది. ఉపరిష్టాత్ లక్ష్మ=ఉత్తరార్ధమున దేవతా నామధేయము గల ఋక్కు, యాజ్యా=యాజ్య, భవతి=అగుచున్నది (సా=ఆ యాజ్య), జనిష్యమాణాన్=పుట్టఁబోవునట్టి, భ్రాతృవ్యాన్ ఏవ=శత్రువులనే, ప్రతి నుదతే=పుట్టకుండ నిరోధించుచున్నది.

**తాత్పర్యము:** ఇచట యాజ్యా పురోనువాక్యల లక్షణము చెప్పఁబడుచున్నది. మంత్రోక్త దేవతా నామధేయము పూర్వార్ధమునఁ గల ఋక్కు పురోనువాక్య యనఁబడుచున్నది. "అగ్ని ర్మూర్ధా దివః కకుత్" అను ఋక్కునందు దేవతా వాచకమైన అగ్ని శబ్దము పాదారంభమునందే యున్నది. కావున ఇది పురోనువాక్య యగుచున్నది. ఈ ఋక్కు పూర్వము పుట్టియున్న శత్రువులను నిరాకరించును. మంత్రోక్త దేవతా నామధేయము ఉత్తరార్ధమునఁ గల ఋక్కు యాజ్య యగుచున్నది. "జిహ్వా మగ్నే చకృషే హవ్యవాహమ్" అను ఋక్కునందుత్తరార్ధమున దేవతా వాచకమైన హవ్యవాహ శబ్దము ఉన్నది. కనుక ఇది యాజ్యయగును. ఈ యాజ్య పుట్టఁబోవు శత్రువులను పుట్టకుండ నిరోధించును. పురోనువాక్య పూర్వార్ధ గత లక్షణముచే పూర్వోత్పన్న శత్రువులను నిరాకరించును. ఉత్తరార్ధ గత లక్షణముచే యాజ్య జనిష్యమాణ శత్రువులను నిరోధించునని తాత్పర్యము.

10. అర్థము: పురస్తాల్లక్ష్మా, పురోనువాక్యా, భవతి, (అర్థము పూర్వోక్తము. అనయా=ఈ పురోనువాక్యచేత, యజ్వా=యాగకర్త), అస్మిన్ లోకే ఏవ=ఈ లోకమునందే, జ్యోతిః=ఉత్కర్షను, ధత్తే=ధరించును (పొందును). ఉపరిష్టాత్ లక్ష్మా=ఉపరిభాగమున దేవతా నామధేయము గల ఋక్కు, యాజ్యా భవతి=యాజ్య యగుచున్నది. తయా=ఆ యాజ్యచేత, అముష్మిన్ లోకే ఏవ=ఉపరితలమునం దున్న స్వర్గలోకమునందే, జ్యోతిః=ఉత్కర్షను, ధత్తే=ధరించును. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనునో, అస్మై=ఇతనికొఱకు, ఇమౌ లోకౌ=ఈ భూలోక స్వర్గలోకములు, జ్యోతిష్మన్తౌ=ఉత్కర్ష కలవిగా, భవతః=అగును. పురస్తాత్ లక్ష్మా, పురోనువాక్యా, భవతి. తస్మాత్=పూర్వార్ధ గతలక్షణముచే పురోనువాక్య యగుచున్నది కావున, (తత్సామ్యముచేత), అనడ్వాన్=ఎద్దు, పూర్వార్ధేన=పూర్వార్ధమైన స్కంధముచేత, భునక్తి=తన యజమానుని పాలించుచున్నది. ఉపరిష్టాత్ లక్ష్మా, యాజ్యా, భవతి. తస్మాత్=ఆ కారణము వలన, ధేనుః=ఆవు, జఘనార్ధేన=క్షీర ప్రదమగు అపరార్ధమైన పొదుగుచేత, భునక్తి=తన యజమానుని పోషించుచున్నది. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనునో, ఏనమ్=ఇతనిని, ఏతౌ=ఈ ధేన్వనడ్వాహములు, భుఙ్క్తః=పాలించును.

తాత్పర్యము: పూర్వోత్తరార్ధగత లక్షణ ద్వయమును మఱల చెప్పి యిచట రెండు విధములుగ ప్రశంస చేయఁబడినది. పురోనువాక్యయందు దేవతా వాచక శబ్దము పూర్వార్ధమునం దుండును. భూలోకము స్వర్గముకంటె పూర్వభావి. తత్సాదృశ్యముచే భూలోకమునందు పురోనువాక్యచే ఉత్కర్ష లభించుచున్నది. యాజ్యయందు దేవతా వాచక శబ్దము ఉత్తరార్ధమున నుండును. స్వర్గము ఉపరితలమున నుండును. కావున ఉపరితల లక్షణము కల యాజ్యచేత ఉపరితలమునందుండు స్వర్గలోకమునందు ఉత్కర్ష లభించుచున్నది. ఈ విధమును తెలిసికొనిన వానికి కూడ యాజ్యా పురోనువాక్యల నుపయోగించినవానికివలె భూలోక స్వర్గలోకములందు ఉత్కర్ష లభించుచున్నది. 8 వ వాక్యమున చెప్పినవిధముగ పూర్వార్ధోత్తరార్ధ సాదృశ్యముచే అనడ్వాహము ధేనువు తమ యజమానుని పూర్వార్ధోత్తరార్ధములచే పాలించుచున్నవి. ఈ విధమును దెలిసికొనిన వానిని కూడ ధేన్వనడ్వాహములు తమ యజమానుని పోషించుచున్నవని సారాంశము.

11. అర్థము: ఆజ్యమ్=ఘృతము, వజ్రః=వజ్రము (వంటిది). ఆజ్యభాగములు, వజ్రః=వజ్రము (వంటివి). వషట్కారః=(హోమము చేయునపుడు యాజ్యకు చివర ప్రయోజ్యమైన) 'వౌషట్' అను వషట్కారము, వజ్రః=వజ్రము (వంటిది). త్రివృతమ్=త్రిగుణాత్మకమైన, వజ్రమేవ=వజ్రమునే, సంభృత్య=సంపాదించి, అచ్ఛమ్బట్కారమ్=వైయర్థ్యము లేకుండఁగ, భ్రాతృవ్యాయ=శత్రువుకొఱకు, ప్రహరతి=ప్రయోగించవలెను.

తాత్పర్యము: తానూనప్త్రి బ్రాహ్మణమునందు "ఘృతం ఖలు వై దేవా వజ్రం కృత్వా సోమ మఘ్నన్" అని యుండుటచే ఆజ్యభాగములు వజ్ర స్వరూపములు. యాజ్యాంతమున ఉన్న 'వౌషట్' అనెడి వషట్కారము "వషట్కారో వై గాయత్రియై శిరోఽచ్ఛినత్" అని యుండుటచే వజ్ర స్వరూపము. ఆజ్యభాగ కర్మమందు ఈ మూఁడును త్రిగుణాత్మక వజ్రముగా నేర్పడి వ్యర్థము గాకుండ శత్రు ప్రహారమునకు సాధన మగుచున్నది. (ఆజ్యభాగ కర్మమందు హోమము చేయునపుడు యాజ్యానువాక్యను 'వౌషట్' శబ్దాంతముగా నుపయోగించవలెనను విషయము ఇట అర్థవాద మూలమున విధింపఁబడినది).

12. అర్థము: స్తృత్యై=శత్రుహింసకై, అవగూర్య=ఉచ్చైస్స్వరము నుపయోగించి, వషట్కరోతి=వషట్కారము చేయవలెను.

తాత్పర్యము: ఆజ్యభాగ హోమము చేయునపుడు యాజ్యానువాక్యయందలి 'వౌషట్' అను శబ్దమును శత్రుహింసా నిమిత్తము బిగ్గఱగా నుచ్చరించవలెను. (వషట్కార విధి ఆగ్నేయాది యాజ్యలందు కూడ నుచ్చైస్స్వరముతోనే చేయవలెనని ఆశ్వలాయన సూత్రము చెప్పుచున్నది. ఇట వషట్కారమునకు ఉచ్చైర్ధ్వని విహితమైనది.)

13. అర్థము: గాయత్రీ="అగ్ని ర్మూర్ధా" అనెడి గాయత్రీ చ్ఛన్దస్సు, పురోనువాక్యా భవతి=పురోనువాక్య యగుచున్నది. త్రిష్టుక్='భువో యజ్ఞస్య' అను త్రిష్టుప్ ఛన్దస్సు, యాజ్యా భవతి=యాజ్య యగుచున్నది. (గాయత్రీ చ్ఛన్దస్సు బ్రాహ్మణునితో కూడ పుట్టుటచే బ్రహ్మస్వరూపమైనది. త్రిష్టుప్ ఛందస్సు క్షత్రియునితో కూడ పుట్టుటచే క్షత్ర రూప మైనది. తథా సతి=అట్లు కాఁగా) బ్రహ్మన్ ఏవ అను=బ్రాహ్మణుని యనంతరమే, క్షత్రమ్=క్షత్రియుఁడు, ఆరమ్భయతి=ప్రవర్తించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=అందువలన, బ్రాహ్మణః= బ్రాహ్మణుఁడు, ముఖ్యః=ముఖ్యుఁడు. 'ముఖే భవతీతి ముఖ్యః' అని వ్యుత్పత్తి.

తాత్పర్యము: "అగ్ని ర్మూర్ధా" అనెడి గాయత్రీ చ్ఛందస్సు పురోనువాక్య యగుచున్నది. 'భువో యజ్ఞస్య' అనెడి త్రిష్టుప్ ఛన్దస్సు యాజ్య యగుచున్నది. గాయత్రీ చ్ఛందస్సున కనంతరము త్రిష్టుప్ ఛందస్సు ఏర్పడినది. గాయత్రీ చ్ఛందస్సు బ్రాహ్మణునితో కూడ పుట్టుటచే బ్రహ్మ స్వరూప మైనది. త్రిష్టుప్ ఛందస్సు క్షత్రియునితో కూడ పుట్టుటచే అది క్షత్రియ స్వరూప మైనది. గాయత్రీ త్రిష్టుప్ ఛందస్సుల పౌర్వాపర్యము ననుసరించి బ్రాహ్మణు ననుసరించి పిమ్మట క్షత్రియుఁ డుత్పన్నుఁ డయ్యెను. కావున బ్రాహ్మణుఁడు పూర్వము ఉత్పన్నుఁడగుటచే ముఖ్యుఁ డగుచున్నాఁడు. ముఖే భవతీతి ముఖ్యః=ముందుగా పుట్టినవాఁడు. లేదా విరాట్టుయొక్క ముఖమునం దుద్భవించుటచే ముఖ్యుఁడని వ్యుత్పత్త్యర్థము.

14. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పైని చెప్పిన విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, (సః=అతఁడు), ముఖ్యః=ముఖ్యుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: 13 వ వాక్యమునందు చెప్పిన విధముగ తెలిసికొనిన పురుషుఁడు కూడ ముఖ్యుఁ డగుచున్నాఁడు.

15. అర్థము: పురోనువాక్యయా=పురోనువాక్యా పాఠముచేత, ఏనమేవ=ఈ హవిస్సు నిచ్చిన యజమానునే, (దేవానా మగ్రే=దేవతల యెదుట), ప్రాహ=(పురోనువాక్య పాఠ ప్రవక్త) ప్రకర్షగా చెప్పినవాఁ డగుచున్నాఁడు. యాజ్యయా=యాజ్యానువాక్యా పాఠముచేత, (తమ్=ఆ యజమానుని) ప్ర ణయతి=మార్గముద్వారా పొందించినవాఁ డగుచున్నాఁడు. వషట్కారేణ=వషట్కారముచేత, గమయతి=దేవతల దగ్గఱకు చేర్చినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పురోనువాక్యను పఠించిన యతఁడు ఈ ఆజ్యభాగ హోమము చేసిన యజమానుని గుఱించి దేవతల యెదుట బాగుగా చెప్పినవాఁ డగును. యాజ్యానువాక్యను పఠించుటచే నతఁడు ఈ యజమానుని దేవతల యొద్దకు సరియైన మార్గమున పంపినవాఁ డగును. హోమము చేయు సమయమున "వౌషట్" అని పఠించిన యతఁడు ఈ హోమకర్తను దేవతలయొద్దకు చేర్చినవాఁ డగును.

16. అర్థము: (పురోనువాక్యను పఠించిన యతఁడు) పురోనువాక్యయా=పురోనువాక్యచేత, ఏనమ్=ఈ యజమానుని, ఆ దత్తే ఏవ=నిశ్చయముగ దేవతలకు సమర్పించుటకై హస్తముతో గ్రహించినవాఁ డగుచున్నాఁడు. యాజ్యయా=యాజ్యానువాక్య పాఠముచే, ప్ర యచ్ఛతి=(దేవతలకు) సమర్పించినవాఁ డగుచున్నాఁడు. వషట్కారేణ="వౌషట్" అని పలుకుటచే, స్థాపయతి=దేవతలయొద్ద నివసింప చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పురోనువాక్యను, యాజ్యానువాక్యను, "వౌషట్" అను వషట్కారమును పఠించు నధ్వర్యుఁడు హోమము చేయు యజమానుని హస్తముతో గ్రహించి దేవతల కర్పించి ఆ దేవతలయొద్ద స్థాపింపఁ జేసినవాఁ డగును.

17. అర్థము: పురోనువాక్యా=పురోనువాక్యా మంత్రము, త్రిపదా=మూఁడు పాదములు కలది, భవతి=అగుచున్నది, ఇమే లోకాః=ఈ భూరంతరిక్ష స్వర్గ లోకములు, త్రయః=త్రిసంఖ్యాకములు. (పురోనువాక్యా మంత్రముతో ఆజ్య భాగ హోమము చేసిన యజమానుఁడు సంఖ్యా సాదృశ్యము ననుసరించి) ఏషు లోకేషు=ఈ మూఁడు లోకము లందు, ప్రతి తిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు. యాజ్యా=యాజ్యానువాక్య మంత్రము, చతుష్పదా=నాలుగు పాదములు గలది. (యాజ్యామంత్రముచే హోమము చేసిన యజ్వ,) చతుష్పదః పశూన్=నాలుగు పాదములు గల గవాది పశువులను, అవ రున్ద్ధే ఏవ=నిశ్చయముగ పొందు

చున్నాఁడు. వషట్కారః="వౌషట్" అను పదము, ద్వ్యక్షరః=రెం డక్షరములు గలది. యజమానః=యజ్ఞకర్త యగు యజమానుఁడు, ద్విపాత్=రెండు పాదములు కలవాఁడు. (సః=ఆ యజమానుఁడు) పశుషు=పశువులు, (ప్రాప్తేషు సత్సు=పొందఁబడిన వగుచుండఁగా) ఉపరిష్టాదేవ=పిమ్మటనే, ప్రతి తిష్ఠతి=(బ్రాహ్మణ భోజనాదికమునందు క్షీరాదికము నిచ్చుటకు ఆ బ్రాహ్మణ పంక్తియందు రెండుపాదములచే స్థిరుఁడై నిలుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: (ఇచట పాద సంఖ్య, అక్షర సంఖ్యయు ప్రశంసింపఁబడుచున్నవి.) "అగ్ని ర్మూర్ధా దివః కకుత్" ఇత్యాది పురోనువాక్యా మంత్రమునందు మూఁడు పాదము లున్నవి. పృథివ్యంతరిక్ష స్వర్గలోకములు త్రిసంఖ్యాకములు. సంఖ్యా సాదృశ్యము ననుసరించి పురోనువాక్య మంత్రముచే ఆజ్యభాగ హోమము చేసిన యజమానుఁడు ముల్లోకములయందు ప్రతిష్ఠావంతుఁ డగును. "భువో యజ్ఞస్య" ఇత్యాది యాజ్యానువాక్య మంత్రమునందు నాలుగు పాదము లున్నవి. పశువులు నాలుగు పాదములు గలవి. కావున యాజ్యానువాక్య మంత్రముచే ఆజ్యభాగ హోమము చేసిన యజమానుఁడు నాలుగు పాదములు కలిగిన గవాది పశువులను పొందును. యాజ్యానువాక్య మంత్రము నుచ్చరించు నపుడు "వౌషట్" అని పలుకవలెను. ఆ 'వౌషట్' అను పదమున రెండక్షరము లున్నవి. యజమానుఁడు రెండు పాదములు కలవాఁడు. కావున గవాది పశువులు లభించిన యనంతరమే ఆ యజమానుఁడు బ్రాహ్మణ భోజనాదికమునందు క్షీరాదికము నిచ్చుట కా బ్రాహ్మణ పంక్తియందు స్థిరముగ నిలుచుండఁగలఁడు.

18. అర్థము: గాయత్రీ, పురోనువాక్యా, భవతి. త్రిష్టుక్, యాజ్యా. (ఇది 13 వ మంత్రమున వ్యాఖ్యాతము.) ఏషా వై=ఇదియే, సప్తపదా=ఏడు పాదములు కల, శక్వరీ=శక్వరీ చ్ఛందస్సు (శక్తివంతమైనది). యద్వా=లేదా, దేవాః=దేవతలు, ఏతయా=ఈ శక్వరీ చ్ఛందో యుక్త ఋక్కుచేత, అశిక్షన్=అభీష్ట కార్యమును సాధించుటకు సమర్థు లగుదుమని తలంచిరి. తత్=అప్పుడు, అశక్నువన్=స్వాభీష్టమును సాధించుటకు సమర్థులైరి. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, యత్=ఏ కార్యమును, శిక్షతి=సాధించగలనని కోరుచున్నాఁడో, (సః=అతఁడు) శక్నోత్యేవ=స్వకార్యమును సాధించుకొనుటకు సమర్థుఁడే యగుచున్నాఁడు.

తాత్పర్యము: పురోనువాక్య గాయత్రీ చ్ఛన్దస్సు కలది. యాజ్యానువాక్య త్రిష్టుప్ ఛన్దస్సు కలది. ఈ రెండును కలసియే సప్తపదాత్మక శక్వరి యగుచున్నది. లేదా, దేవతలు ఈ శక్వరీ ఋక్కుచేత తమ యభీష్టకార్యమును సాధించుకొనుటకు సమర్థుల మగుదుమని తలంచిరి. అప్పుడు వారు సమర్థులైరి. ఈ విధముగ తెలిసికొనిన వాఁడు కూడ తాను ఏ కార్యమును సాధించుకొనుటకు సమర్థుఁడ నగుదునని తలఁచునో, ఆ కార్యమును సాధించుకొనుటకు సమర్థుఁడే యగును.

షష్ఠ ప్రపాఠకమునందు ద్వితీయానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]ప్రజాపతి ర్దేవేభ్యో యజ్ఞా న్వ్యాదిశత్స ఆత్మన్నాజ్య మధత్త తం దేవా అబ్రువ న్నేష వావ యజ్ఞో యదాజ్యమప్యేవ నో ఽస్త్విత్వితి సో ఽబ్రవీద్యజాన్వ ఆజ్యభాగా వుప స్తృణానభి ఘారయానితి తస్మాద్యజన్త్యాజ్యభాగా వుప స్తృణన్త్యభి ఘారయన్తి [2]బ్రహ్మవాదినో వదన్తి కస్మాత్సత్యాద్యాతయామాన్యన్యాని హవీగ్ంష్యయాతయామ మాజ్యమితి ప్రాజాపత్యమ్ (౧)ఇతి బ్రూయా దయాతయామా హి దేవానాం ప్రజాపతిరితి [3]ఛన్దాగ్ంసి దేవేభ్యో ఽపాక్రా మన్న వో ఽభాగాని హవ్యం వక్ష్యామ ఇతి తేభ్య ఏతచ్చతురవత్త మధారయ న్పురోను వాక్యాయై యాజ్యాయై దేవతాయై వషట్కారాయ యచ్చతురవత్తం జుహోతి ఛన్దాగ్ంస్యేవ తత్ప్రీణాతి తాన్యస్య ప్రీతాని దేవేభ్యో హవ్యం వహ[4]న్త్యఙ్గిరసో వా ఇత ఉత్తమా స్సువర్గం లోక మాయ న్తదృషయో యజ్ఞవాస్త్వభ్యవాయన్తే (౨)అపశ్య న్పురోడాశం కూర్మం భూతగ్ం సర్పన్తం తమబ్రువ న్నిన్ద్రాయ ధ్రియస్వ బృహస్పతయే ధ్రియస్వ విశ్వేభ్యో దేవేభ్యో ధ్రియస్వేతి స నాధ్రియత తమబ్రువ న్నగ్నయే ధ్రియస్వేతి సో ఽగ్నయేఽధ్రియత యదాగ్నేయో ఽష్టాకపాలో ఽమావాస్యాయాం చ పౌర్ణమాస్యాం చాచ్యుతో భవతి సువర్గస్య లోకస్యాభిజిత్యై [5]తమబ్రువ న్కథాఽహాస్థా ఇత్యనుపాక్తో ఽభూవమిత్యబ్రవీ ద్యథా ఽక్షో ఽనుపాక్తః (౩)అవార్చ్ఛత్యేవ మవాఽఽర మిత్యుపరిష్టా దభ్యజ్యాధస్తా దుపానక్తి సువర్గస్య లోకస్య సమష్ట్యై [6]సర్వాణి కపాలాన్యభి ప్రథయతి తావతః పురోడాశా నముష్మిల్లోకే ఽభి

జయతి [7]యో విదగ్ధః స నైర్‌ఋతో యో ఽశృతః స రౌద్రో యః శృతః స సదేవ స్తస్మాద విదహతా శృతంకృత్యః సదేవత్వాయ [8]భస్మనాఽభి వాసయతి తస్మాన్మాగ్ంసేనాస్థి ఛన్నం వేదేనాఽభి వాసయతి తస్మాత్ (४)కేశైః శిర శ్ఛన్నం [9]ప్రచ్యుతం వా ఏతదస్మాల్లోకా దగతం దేవలోకం యచ్ఛృతగ్ం హవి రనభిఘారిత మభిఘార్యోద్వాసయతి దేవత్రైవైన ద్గమయతి [10]యద్యేకం కపాలం నశ్యేదేకో మాసః సంవత్సరస్యానవేతః స్యాదథ యజమానః ప్ర మీయేత యద్ద్వే నశ్యేతాం ద్వౌ మాసౌ సంవత్సరస్యానవేతౌ స్యాతామథ యజమానః ప్ర మీయేత సంఖ్యాయోద్వాసయతి యజమానస్య (౫)గోపీథాయ [11]యది నశ్యేదాశ్వినం ద్వికపాలం నిర్వపే ద్ద్యావాపృథివ్య మేకకపాల మశ్వినౌ వై దేవానాం భిషజౌ తాభ్యామేవాస్మై భేషజం కరోతి ద్యావాపృథివ్య ఏకకపాలో భవత్యనయోర్వా ఏతన్నశ్యతి యన్నశ్యత్యనయో రేవైన ద్విన్దతి ప్రతిష్ఠిత్యై ॥౬॥

(ప్రాజాపత్యం తేఽక్షో ఽనుపాక్తో వేదేనాభి వాసయతి తస్మాద్యజమానస్య ద్వాత్రిగ్ంశచ్చ)।

- ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

## వేదార్థదీపిక

**అవతారిక:** ద్వితీయానువాకమునందు ఆజ్యభాగములు, యాజ్యాపురోనువాక్యలు వివరింపఁబడినవి. ఈ తృతీయానువాకమునందు ప్రధానమైన ఆగ్నేయ పురోడాశమును చెప్పఁబోవుచు ప్రథమమున ఉప స్తరణాభిఘారములు విధింపఁబడుచున్నవి.

1. **అర్థము:** ప్రజాపతిః=ప్రజాపతి, దేవేభ్యః=దేవతలకొఱకు, యజ్ఞాన్=యజ్ఞ సాధన ద్రవ్యములను, వ్యాదిశత్=పంచి యిచ్చెను. సః=ఆ ప్రజాపతి, ఆత్మన్=తనయందు, ఆజ్యమ్=ఆజ్యమును, అధత్త=ఉంచుకొనెను. దేవాః=దేవతలు, తమ్=ఆ ప్రజాపతిని గూర్చి, (ఏవమ్=ఈ విధముగ) అబ్రువన్=పలికిరి. "ఆజ్యం యత్=ఆజ్య మేది కలదో, ఏష వావ=ఇదియే, యజ్ఞః=యజ్ఞము. (తతః=అందువలన) నః అపి=మాకుఁ గూడ, అత్రైవ=ఈ ఆజ్యమునందే, (కియాన్ భాగః=ఏదియో కొంతభాగము,) అస్తు ఇతి=ఉండుఁ గాక" యని, సః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=(దేవతలతో నిట్లు)పలికెను. (హే దేవాః!=ఓ దేవతలారా!) వః=మిమ్ము ఉద్దేశించి

(యిష్టారః=యాగము చేయువారు,) ఆజ్యభాగౌ=ఆజ్యభాగ హోమములను, యజాన్=అనుష్ఠింతురు గాక. (ప్రధాన హవిషః=ప్రధాన హవిస్సునకు, అధస్తాత్=క్రిందిభాగమున) ఉపస్తృణాన్=ఉపస్తరణము చేయవలెను. (ఉపరి=పై భాగమునందు,) అభిఘారయాన్=అభిఘారము చేయుదురు గాక. తస్మాత్=అందువలన, (యష్టారః=యాగము చేయు యజమానులు,) ఆజ్యభాగౌ యజన్తి=నేతితో ఆజ్యభాగ హోమములు చేయుచున్నారు. (ప్రధాన హవిషః అధస్తాత్=ప్రధాన హవిస్సునకు క్రిందిభాగమున,) ఉపస్తృణన్తి=ఉపస్తరణము చేయుచున్నారు. (ఉపరి=పై భాగమున) అభిఘారయన్తి=అభిఘారము చేయుచున్నారు.

తాత్పర్యము: ప్రజాపతి దేవతలకు యజ్ఞసాధన ద్రవ్యములను కొన్నిటిని పంచి యిచ్చి తాను తనయొద్ద ఆజ్యము నుంచుకొనెను. యజ్ఞసాధన ద్రవ్యములలో ఆజ్యము సారమైన దగుటచే ఆజ్యమే యజ్ఞమని భావించి తమకుఁ గూడ ఆజ్యములో కొంత భాగము నీయవలెనని దేవతలు ప్రజాపతిని కోరిరి. అప్పుడు ప్రజాపతి "దేవతలారా! మిమ్ము నుద్దేశించి యజ్ఞము చేయు యజ్వలు ఆజ్యభాగ హోమములు చేయుదురు గాక. ప్రధానమైన హవిస్సునకు క్రింద ఉపస్తరణము చేసి పైని అభిఘారము చేయుదురు గాక" అని దేవతలకు చెప్పెను. కావున యజ్వలు ఆజ్యభాగ హోమము చేయవలెను. ప్రధాన హవిస్సునకు క్రింద ఉపస్తరణము చేసి పైని అభిఘారము చేయవలెను. (అభిఘారము=నేతిని రాల్చుట).

2. అర్థము: కస్మాత్ సత్యాత్=ఏ సత్యము(కారణము)వలన, అన్యాని హవీంషి=ఇతర హవిస్సులు, యాతయామాని=సార విహీనము లగుచున్నవి? ఆజ్యమ్=నేయి, అయాతయామమ్=సారవిహీనము కానిది? ఇతి=అని, బ్రహ్మవాదినః=బ్రహ్మవాదులు, వదన్తి=(పరస్పరము)మాటలాడుకొనిరి. (ప్రశ్నించుకొనిరి.) ప్రాజాపత్యమితి=(బుద్ధిమంతుఁడైన ఒకానొక బ్రహ్మవాది) ఆజ్యము ప్రజాపతి దేవతాకమని, బ్రూయాత్=పలికెను. (భూతార్థమున ఆశీర్లిఙ్ ప్రయుక్తమైనది.) దేవానామ్=దేవతలలో, ప్రజాపతిః=ప్రజాపతి, అయాతయామా హి=వినశ్వరము కాని సారము కలవాఁడు కదా!

తాత్పర్యము: హవిస్సులలో ఆజ్యము గాక యితర హవిస్సులు ఏ కారణమువలన సార విహీనము లగుచున్నవి? ఎందువలన ఆజ్యము సారము కలది? అని బ్రహ్మవాదులు పరస్పరము ప్రశ్నించుకొనిరి. వారిలో ఒక బుద్ధిమంతుఁడు ఆజ్యము ప్రజాపతి దేవతాకమని పలికెను. దేవతలలో ప్రజాపతి సారవిహీనుఁడు కానివాఁడు కదా! అనఁగా – ఇంద్రాగ్న్యాది దేవతలు ప్రతికల్పమునందు నశించుచుందురు కావున వారు సారవిహీనులు. ప్రజాపతి జగదీశ్వరుఁడు కనుక ప్రతికల్పమునందు ఆ యింద్రాదులను సృష్టించుచుఁ దాను పూర్వమువలెనే స్థిరముగ నుంటున్నాఁడు. కనుక అతఁడు సారహీనుఁడు కాఁడు. ఆజ్య మూప్రజాపతి సంబంధి కనుక ఆజ్యము కూడ సారహీనము కానిది.

3. అర్థము: ఛందాంసి=పురోనువాక్యాది గతములైన గాయత్ర్యాది చ్ఛందస్సులు, (ఛందోఽభిమాని దేవతలు,) అభాగాని=(మేము)భాగరహితులమై, వః=మీకు, హవ్యమ్=హవిస్సును, న వక్ష్యామః ఇతి=చెప్పము అని, అపాక్రామన్=తొలఁగిపోయినవి. (తతః=పిమ్మట,) హవిర్భాజః=హవిస్సును పొందునట్టి దేవతలు, తేభ్యః=ఆ (ఛందోఽభిమాని దేవతలకు), ఛందస్సులకొఱకు, ఏతత్=ఈ, చతురవత్తమ్=చతురవత్తమును, (నాలుగు మారులు హవిస్సును గ్రహించుటను), అధారయన్=ధారపోసిరి. (ఇచ్చిరి.) పురోనువాక్యాయై=పురోనువాక్యా గత ఛందోఽభిమాని దేవతకొఱకు, యాజ్యాయై దేవతాయై=యాజ్యాగత ఛందో దేవతకొఱకు, వషట్కారాయ=వషట్కారముకొఱకు, చతురవత్తమ్=(హవిస్సును నాలుగుమారులు జుహ్వాది హోమ సాధనములలోనికి గ్రహించి దానిని)చతురవత్తమును, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, తత్=అప్పుడు, (హోమకర్త,) ఛందాంస్యేవ=ఛందోదేవతలనే, ప్రీణాతి=సంతోషపెట్టినవాఁ డగును. తాని=ఆ ఛందస్సులు, (ఛందో దేవతలు), అస్య=ఈ యజమానునకు, ప్రీతాని=సంతోషించినవై, దేవేభ్యః=దేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహన్తి=వహించును.

**తాత్పర్యము:** (ఇచట ఉపస్తరణాభిఘారములతోఁ గూడ చతురవదానము విధింపఁబడినది. చతురవదానము=ఆజ్యాదిక మును జుహ్వాది హోమసాధనములలోనికి నాలుగు మారులు తీసికొనుట.) పురోనువాక్యాది మంత్రగతము లైన గాయత్ర్యాది చ్ఛందోఽభిమాని దేవతలు తాము ఆజ్యభాగ రహితులై ఇంద్రాది దేవతలకు హవిస్సులను జెప్పమని వైముఖ్యము నొంది దేవతలనుండి తొలఁగిపోయిరి. హవిర్భాక్కులైన దేవతలు ఛందో దేవతలకు ఆజ్యాది హవిస్సులందు చతురవత్తము నొసఁగిరి. కావున పురోనువాక్య యాజ్యానువాక్య చ్ఛందో దేవత లకు 'వౌషట్' అను వషట్కార దేవతకును నాలుగు మారులు ఆజ్యాదికమును గ్రహించి హోమము చేసినచో ఆ హోమకర్త ఆ ఛందో దేవతలను సంతోషపఱచినవాఁ డగును. అప్పు డాఛందో దేవతలు సంతోషించి అగ్నీంద్రాది దేవతలకై హవిస్సును వహింతురు. (ఛందస్సులు దేవతలకు హవిస్సును జెప్పుట యనఁగా — ఛందోబద్ధమైన మంత్రము నుచ్చరించి హోమము చేయునప్పుడు ఆ మంత్రార్థము దేవతల కన్వయించి వచ్చి వారు హవిస్సును గ్రహింతురు. ఆ ఛందస్సులు దేవతల విషయమున విముఖము లైనచో ఆ మంత్రములు తదర్థమును దేవతలకు తెలియ నీయవు. తెలియనీయనిచో దేవతలు హవిస్సును గ్రహించుటకు అవకాశము లేదని భావము.)

4. **అర్థము:** అఙ్గిరసః=అంగిరోనామక ఋషులు, ఇతః=ఈ భూలోకమునుండి, ఉత్తమాః=శీఘ్రముగ బయలుదేరినవారై, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఆయన్ వా=పొందిరఁట; (తదా=అప్పుడు), తదృషయః=ఆ ఋషులు, యజ్ఞవాస్తు అభ్యవాయన్=యజ్ఞభూమి కభిముఖముగ వచ్చిరి. తే=ఆ ఋషులు, (తస్యాం భూమౌ=ఆ ప్రదేశమునందు), కూర్మం భూతమ్=తాఁబేలుగా అయినదై, సర్పన్తమ్=పరుగిడిపోవుచున్న, పురోడాశమ్= పురోడాశమును, అపశ్యన్=చూచిరి. (హే పురోడాశ!=ఓ పురోడాశమా!, త్వమ్=నీవు), ఇన్ద్రాయ=ఇంద్రుని కొఱకు, ధ్రియస్వ=ఉండుము. బృహస్పతయే=బృహస్పతికొఱకు, ధ్రియస్వ=ఉండుము. విశ్వేభ్యో దేవేభ్యః=విశ్వేదేవతలకొఱకు, ధ్రియస్వ=ఉండుము. సః=ఆ పురోడాశము, నాధ్రియత=ఉండలేదు. అగ్నయే=అగ్నికొఱకు, ధ్రియస్వేతి=ఉండుమని, అబ్రువన్=పలికిరి. సః=ఆ పురోడాశము, అగ్నయే= అగ్నికొఱకు, అధ్రియత=ఉండెను. (తతః=అందువలన), ఆగ్నేయః=అగ్ని దేవతాకమును, అష్టాకపాలః= అష్ట కపాలము(పాత్రము)లందు సంస్కృతమైనదియునగు పురోడాశము, అమావాస్యాయాం చ=అమావాస్య యందును, పౌర్ణమాస్యాం చ=పూర్ణిమయందును, అచ్యుతః=చ్యుతము కానిదిగా, కృతః యత్=చేయఁ బడినది యైనచో, సః=ఆ పురోడాశము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభిజిత్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగును.

**తాత్పర్యము:** అంగిరసులను ఋషులు ఈ భూలోకమునుండి శీఘ్రముగ స్వర్గమునకు పోయినవారై యజ్ఞభూమి కభిముఖ ముగ వచ్చి యచట పురోడాశాభిమాని దేవత తన శరీరము నంతర్ధానము చేసికొని కూర్మ శరీరమును దాల్చి వేగముగ పరుగిడుచుండుటను గాంచిరి. అప్పు డా మహర్షులు ఆ పురోడాశాభిమాని దేవతతో "ఓ పురోడాశాభి మానిదేవతా! నిన్ను ఇంద్రాది దేవతలలో ఒకరికి ఇత్తుము. నీవు ఉండుము" అని పలికిరి. ఆ పురోడాశాభి మానిదేవత ఆగలేదు. 'నిన్ను అగ్నికొఱకు ఇత్తుము' అని చెప్పఁగానే ఆ పురోడాశాభిమానిదేవత ఆగినది. కావున అగ్ని దేవతాకము అష్టకపాల సంస్కృతముసగు పురోడాశమును నిర్వాపము చేయవలయును. అది అచ్యుతమై స్వర్గలోక ప్రాప్తిని కలుగఁజేయును.

5. **అర్థము:** కథా=ఏ కారణముచేత, (త్వమ్=నీవు), అహాస్థాః=(యజ్ఞభూమిని)విడిచిపెట్టితివి?, ఇతి=అని, (తే=ఆ ఋషులు) తమ్=ఆ పురోడాశమును గూర్చి, అబ్రువన్=పలికిరి. (అడిగిరి.) అనుపాక్తః=అంజన కృతమైన అలం కారము లేనిదానను, అభూవమ్=అయితిని. యథా=ఏ విధముగ, అక్షః=బండికన్ను, అనుపాక్తః=అంజన (కాటుకవంటి నల్లని జిగురు పదార్థము.) రహితమై, అవార్ఛతి=నశించుచున్నదో, ఏవమ్=ఈ విధముగ, (అహమ్=నేను), అవారమ్=నశించితిని. ఇతి=అని, అబ్రవీత్=పలికెను. (తతః=అందువలన), సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=సంప్రాప్తికొఱకు, (పురోడాశమ్=పురోడాశమును), ఉపరిష్టాత్= పైభాగమున, ఉపానక్తి=ఆజ్యముచే నలంకరించవలెను.

**తాత్పర్యము:** ఓ పురోడాశమా! ఏకారణముచే నీవు యజ్ఞభూమిని విడిచి పోవుచుంటివని ఋషులు పురోడాశము నడిగిరి. నేను అంజనముచే నలంకరింపఁబడక పోవుటచే అంజనము పూయని బండికన్ను నశించువిధముగ నేను నశించి తినని పురోడాశము ఋషులకు సమాధానము చెప్పెను. కావున ఆగ్నేయ పురోడాశమును హోమము చేయుటకు పూర్వము దానిని పైభాగమున క్రిందిభాగమునఁ గూడ ఆజ్యముచే నలంకరించవలెను. అట్లు చేసినచో స్వర్గము లభించును. (కపాలములనుండి వెలుపలకు తీసిన పురోడాశమున కిచట ఆజ్యాలంకరణము విహిత మైనది.)

6. **అర్థము:** సర్వాణి కపాలాని=కపాలముల నన్నిటిని, అభి ప్రథయతి=హస్తముచే నంతటను ప్రసారము చేయవలెను. (తథా చేత్=అట్లయినచో) అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, తావతః పురోడాశాన్=అన్ని పురోడాశము లను, (యజమానః=యజమానుఁడు,) అభిజయతి=పొందును.

**తాత్పర్యము:** (కపాలములనుండి పురోడాశమును వెలుపలికిఁ దీయుటకు పూర్వము ఆ కపాలములందున్న పురోడాశమును హస్తమును చాచి స్పృశించుట ఇచట విహిత మైనది.) ఇచట ఎన్ని కపాలము లున్నవో, అన్ని కపాలము లలోని పురోడాశములను హస్తమును చాచి స్పృశించవలెను. అట్లు చేసినచో యజమానుఁడు అన్ని పురోడాశ ములను స్వర్గలోకమునందు పొందును. (కపాలములు=పురోడాశము నుంచునట్టి పాత్రములు)

7. **అర్థము:** యః=ఏ పురోడాశము, విదగ్ధః=విపరీతముగ పక్వ మైనదో, సః=అది, నైర్ఋతః=రాక్షస ప్రియ మైనది. యః=ఏ పురోడాశము, అశృతః=పక్వము కానిదియో, సః=అది, రౌద్రః=రుద్ర ప్రియ మైనది. యః=ఏ పురోడాశము, శృతః=బాగుగ పక్వ మైనదో, సః=అది సదేవః=దేవతా సహిత మైనది. (దేవతలకు ప్రియ మైనది.) తస్మాత్=అందువలన, సదేవత్వాయ=దేవతల ప్రీతికై, (పురోడాశః=పురోడాశము,) అవిదహతా=విపరీతముగ పక్వముగ చేయకుండ, శృతంకృత్యః=బాగుగ పక్వము చేయఁబడినదిగ, కర్తవ్యః=చేయఁ దగినది.

**తాత్పర్యము:** పురోడాశమును విపరీతముగ పక్వము చేసినచో అది రాక్షస ప్రియ మగును. బాగుగ పక్వము కానిచో రుద్ర ప్రియ మగును. బాగుగ పక్వము చేసిన పురోడాశము దేవతలకు ప్రియ మగును. కావున పురోడాశ మును విపరీతముగ కాల్చకుండ సమానముగ పక్వము చేయవలెను. అది దేవతలకు ప్రియ మగును.

8. **అర్థము:** (పాకేన కఠినం పురోడాశమ్=పక్వ మగుటచే గట్టిగా నున్న పురోడాశమును, ఉపరి=పై భాగమునందు, సాంగారేణ భస్మనా=నిప్పుకణికతోఁ గూడిన బూడిదచేత) అభి వాసయతి=అంతటను ఆచ్ఛాదనము చేయ వలెను. (తథా కృతం చేత్=అట్లు చేయఁబడినచో,) మాంసేన=మాంసముచే, అస్థి=ఎముక, ఛన్నమ్ (ఇవ)=కప్పఁబడినదివలె, (భవతి=అగుచున్నది.) వేదేన=దర్భవిశేషముచేత, అభి వాసయతి=అంతటను ఆచ్ఛాదనము చేయవలెను. తస్మాత్=అందువలన, కేశైః=కేశములచే, ఛన్నమ్=కప్పఁబడిన, శిరః(ఇవ)=శిరస్సువలె, (భవతి=అగుచున్నది.)

**తాత్పర్యము:** పక్వ మగునట్లుగా నిప్పులమీదఁ గాల్చిన పురోడాశము గట్టిగా నుండును. దాని పైభాగమున నిప్పుకణిక లతోఁ గూడిన బూడిదను ఆచ్ఛాదనము చేయవలెను. అప్పుడది మాంసముతోఁ గూడియున్న యెముకవలె నుండును. తరువాత దానిపైని దర్భలోని నాడిచే నాచ్ఛాదించవలెను. అప్పుడది కేశములతోఁ గూడియున్న శిరస్సువలె నుండును.

9. **అర్థము:** ఏతత్=(మంత్రపూర్వకముగ పక్వమైన) ఈ పురోడాశ రూప హవిస్సు, ఏతస్మాత్ లోకాత్=ఈ లోకమునుండి, ప్రచ్యుతం వా=జారిపోయిన దగుచున్నది కదా! శృతం హవిః=పక్వమైన పూర్వోక్త హవిస్సు, అనభి ఘారితం యత్=(ఆజ్యముచే) అభిఘారము చేయఁబడని దైనచో, దేవలోకమ్=స్వర్గలోకము, అగతం భవేత్=ప్రాప్తించని దగును. (అతః=ఇందువలన,) అభిఘార్య=(ఆజ్యముచే) అభిఘారము చేసి, ఉద్వా సయతి=ఉద్వాసన చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) ఏనత్=ఈ పురోడాశ హవిస్సును, దేవత్రైవ=దేవతలయందే, గమయతి=పొందించిన ట్లగుచున్నది.

తాత్పర్యము: పురోడాశ హవిస్సు మంత్రపూర్వకముగ పక్వమైన యనంతరము దాని లౌకికత్వము పోవును. కాని అపక్వమైన హవిస్సు అభిఘారితము కానిచో దానికి స్వర్గలోకము ప్రాప్తించదు. కావున ఉద్వాసన కాలమునందు కూడ పక్వ హవిస్సున కాజ్యముచే నభిఘారము చేయవలెను. అట్లు చేసినచో ఈ హవిస్సు దేవతలకు చెందును.

10. అర్థము: ఏకం కపాలమ్=(కపాలములనుద్వాసన చేయునపుడు,) ఒక కపాలము, నశ్యేత్ యది=నశించుచో, సంవత్సరస్య=సంవత్సరమునకు, ఏకః మాసః=ఒక మాసము, అనవేతః స్యాత్=న్యూన మగును. అథ=అప్పుడు, యజమానః=యజ్ఞకర్త, ప్రమీయేత=మరణించును. ద్వే=రెండు కపాలములు, నశ్యేతాం యది=నశించుచో, సంవత్సరస్య=సంవత్సరమునకు, ద్వౌ మాసౌ=రెండు మాసములు, అనవేతౌ స్యాతామ్=న్యూనము లగును. అథ=అప్పుడు, యజమానః=యజ్ఞకర్త, ప్రమీయేత=మరణించును. (అతః=ఇందువలన,) యజమానస్య=యజమానునియొక్క, గోపీథాయ=రక్షణముకొఱకు, సంఖ్యాయ=(కపాలములను) లెక్కించి, ఉద్వాసయతి=ఉద్వాసన చేయవలెను.

తాత్పర్యము: పురోడాశము నుంచిన కపాలములలో నొకటి నశించినచో సంవత్సరములో నొక మాసము క్షీణించి యజమానుఁడు మరణించును. రెండు కపాలములు నశించినచో సంవత్సరములో రెండు మాసములు క్షీణించి యజమానుఁడు మరణించును. కావున యజమానుని రక్షణమునకై కపాలములను బాగుగ లెక్కించి యుద్వాసన చేయవలెను.

11. అర్థము: నశ్యేత్ యది=(ప్రమాదవశమున ఉద్వాసన సమయమున కపాలము) నశించినచో, ఆశ్వినమ్=అశ్వినీ దేవ దేవతాకమైనదియు, ద్వికపాలమ్=కపాలద్వయ సంస్కృతమైనదియునగు పురోడాశమును, నిర్వపేత్=(ప్రాయశ్చిత్తముగ) నిర్వాపము చేయవలెను. (ఇట్లే) ద్యావా పృథివ్యమ్=ద్యావా పృథివీ దేవతాకమును, ఏక కపాలమ్=ఒక కపాలమునందు సంస్కృతమునగు పురోడాశమ్మును, (నిర్వపేత్=నిర్వాపము చేయవలెను.) దేవానామ్=దేవతలకు, అశ్వినౌ=అశ్వినీ దేవతలు, భేషజౌ వై=వైద్యులు కదా!. (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), తాభ్యామేవ=ఆ యశ్వినీ దేవతలచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, భేషజమ్=వైద్యమును, కరోతి=చేయును. ద్యావా పృథివ్యః=ద్యావా పృథివీ దేవతాకమైన పురోడాశము, ఏక కపాలః=ఏక కపాల సంస్కృతమైనది, భవతి=కావలెను. అనయోః=ఈ ద్యావా పృథివుల సంబంధియగు, ఏతత్=ఈ కపాలము, నశ్యతి వా=నశించుచున్నది కదా! యత్ నశ్యతి=నశించినచో, అనయోః=ఈ ద్యావాపృథివుల సంబంధియగు, ఏనత్=ఈ కపాలము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, విన్దతి=(యజమానుఁడు) పొందును.

తాత్పర్యము: ఉద్వాసన కాలమున కపాలములో నొకటి గాని, రెండు గాని నశించినచో ప్రాయశ్చిత్తముగ అశ్వినీ దేవతాకము, ద్వి కపాల సంస్కృతమునగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. అ విధముగనే ద్యావా పృథివీ దేవతాకము, ఏక కపాల సంస్కృతమును నగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. అశ్వినీ దేవతలు దేవతలకు వైద్యులు కావున ఆ యశ్వినీ దేవతలచేతనే ఈ యజమానునకు (అధ్వర్యుఁడు) చికిత్స చేయువాఁ డగును. ద్యావా పృథివీ దేవతాక పురోడాశము ఏక కపాల సంస్కృత మైనదిగా నుండవలెను. ఈ ద్యావా పృథివుల సంబంధియైన కపాలమే నశించుచుండును. నశించినచో ప్రతిష్ఠకై యీ ద్యావా పృథివుల కపాలమునే యజమానుఁడు పొందును.

తృతీయానువాకము సమాప్తము

అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]దేవస్య త్వా సవితుః ప్రసవ ఇతి స్ఫ్య మాదత్తే ప్రసూత్యా అశ్వినో ర్బాహుభ్యా మిత్యాహా శ్వినౌ హి దేవానా మధ్వర్యూ ఆస్తాం పూష్ణో హస్తాభ్యా మిత్యాహ యత్యై [2]శతభృష్టిరసి వానస్పత్యో ద్విషతో వధ ఇత్యాహ వజ్రమేవ తత్సగ్ం శ్యతి భ్రాతృవ్యాయ ప్రహరిష్య [3]స్తృమ్బయజు ర్హరత్యేతావతీ వై పృథివీ యావతీ వేది స్తస్యా ఏతావత ఏవ భ్రాతృవ్యం నిర్భజతి (౧)తస్మాన్నాభాగం నిర్భజన్తి (4)త్రిర్హరతి త్రయ ఇమే లోకా ఏభ్య ఏవైనం లోకేభ్యో నిర్భజతి [5]తూష్ణీం చతుర్థగ్ం హరత్యపరిమితా దేవైనం నిర్భజత్యు[6]ద్ధన్తి యదే వాస్యా అమేధ్యం తదపహ[7]న్త్యుద్ధన్తి తస్మాదోషధయః పరా భవన్తి [8]మూలం ఛినత్తి భ్రాతృవ్యస్యైవ మూలం ఛినత్తి [9]పితృదేవత్యా ఽతిఖాతేయతీం ఖనతి ప్రజాపతినా (౨)యజ్ఞముఖేన సమ్మితా[10]మా ప్రతిష్ఠాయై ఖనతి యజమానమేవ ప్రతిష్ఠాం గమయతి [11]దక్షిణతో వర్షీయసీం కరోతి దేవయజనస్యైవ రూపమకః [12]పురీషవతీం కరోతి ప్రజా వై పశవః పురీషం ప్రజయైవైనం పశుభిః పురీషవన్తం కరోత్యు[13]త్తరం పరిగ్రాహం పరి గృహ్ణాత్యే తావతీ వై పృథివీ యావతీ వేది స్తస్యా ఏతావత ఏవ భ్రాతృవ్యం నిర్భజ్యాఽఽత్మన ఉత్తరం పరిగ్రాహం పరి గృహ్ణాతి [14]క్రూరమివ వై (౩)ఏతత్కరోతి యద్వేదిం కరోతి ధా అసి స్వధా అసీతి యో యుప్యతే శాన్త్యై [15]ప్రోక్షణీ రాసాదయత్యాపో వై రక్షోఘ్నీ రక్షసా మపహత్యై స్ఫ్యస్య వర్త్మన్త్సాదయతి యజ్ఞస్య సంతత్యై [16]యం ద్విష్యాత్తం ధ్యాయే చ్ఛుచైవైన మర్పయతి ॥౪॥ (భజతి ప్రజాపతినేవ వే త్రయస్త్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే చతుర్థోఽనువాకః॥

## వేదార్థదీపిక

**అవతారిక :** తృతీయానువాకమునందు ఆగ్నేయ పురోడాశ మభిహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు వేది నిర్మాణము చెప్పఁబడుచున్నది. "దేవస్య త్వా సవితు" రిత్యాది మంత్రము ప్రథమకాండములోని తృతీయ ప్రపాఠకమునందలి ప్రథమానువాకమునందు సదోమండప నిర్మాణ సందర్భమున 'అభ్రి' యను ఖనన సాధన విశేషమును గ్రహించుటయం దభిహిత మైనది. అదే మంత్రము ఇచట వేది నిర్మాణావసరమున 'స్ఫ్య' మను ఖనన సాధన విశేషమును గ్రహించవలెనని తెలియఁజేయుటకై ఉపాత్త మైనది.

1\. **అర్థము:** ప్రసూత్యై=అనుజ్ఞకొఱకు, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) "దేవస్య త్వా సవితుః ప్రసవే" ఇతి='దేవస్య త్వా' ఇత్యాది మంత్రముచేత, స్ఫ్యమ్='స్ఫ్య' మను ఆయుధ విశేషమును, ఆదత్తే=తీసికొనవలెను, "అశ్వినో ర్బాహుభ్యా మిత్యాహ" 'అశ్వినో ర్బాహుభ్యామ్' అని శ్రుతి చెప్పెను. అశ్వినౌ=అశ్వినీ దేవతలు, దేవానామ్= దేవతలకు, అధ్వర్యూ=అధ్వర్యులుగా, ఆస్తాం హి=ఉండిరి కదా! యత్యై=నియతికొఱకు, "పూష్ణో హస్తాభ్యామితి" పూష్ణో హస్తాభ్యామ్' అని, ఆహ=శ్రుతి చెప్పెను.

**తాత్పర్యము:** "దేవస్య త్వా సవితుః ప్రసవే ఽ²శ్వినో ర్బాహుభ్యాం ³పూష్ణో హస్తాభ్యామ్" అను మంత్రములో మూఁడు భాగములు కలవు. ఇందు మొదటి భాగము నుచ్చరించుచు వేదిని త్రవ్వుటకు సాధనమైన 'స్ఫ్య' మను ఆయుధమును గ్రహించవలెను. ఇచట సవితృ దేవుని ప్రేరణ కోరఁబడుచున్నది. రెండవ భాగము వలన అశ్వినీ దేవతలు దేవతలకు అధ్వర్యులుగా నుండిరను విషయము స్పష్టము చేయఁబడినది. మూఁడవ భాగముచే నియతి కోరఁబడినది. (ఈ మంత్రము కాం 1 ప్ర 3 1వ అనువాకమున వ్యాఖ్యాతము) వేది సాధనమైన స్ఫ్యమును పై మంత్రముచే గ్రహించుట ఇచట విహిత మైనది. (స్ఫ్యము=బాహుమాత్ర పరిమాణము గల ఖడ్గాకార కాష్ఠవిశేషము.)

2\. **అర్థము:** (హేస్ఫ్య!=ఓ స్ఫ్య మను ఆయుధమా!, త్వమ్=నీవు,) శతభృష్టిః=శత సంఖ్యాకములైన శత్రు సంతాపకర భర్జనములు కలదానవు, వానస్పత్యః=వనస్పతి జన్యమును, ద్విషతః=ద్వేషించు వైరియొక్క, వధః=వధకు కారణ మైనదానవు, (అసి=అగుచున్నావు.) ఇత్యాహ=అను మంత్రముచేత, తత్=ఆ స్ఫ్యమును, భ్రాతృవ్యాయ=శత్రువును, (ద్వితీయార్థమున చతుర్థి.) ప్రహరిష్యన్=సంహరించుటకు ఇచ్ఛయించుచు, వజ్రమేవ=వజ్రముగానే, (అధ్వర్యుఁడు) సంశ్యతి=బాగుగ పదను చేయవలెను. (భర్జనము=భయపెట్టుట)

**తాత్పర్యము:** "ఓ 'స్ఫ్య' మనెడి ఆయుధమా! నీవు శత్రువుల ననేక విధములుగ భయపెట్టుదానవు. వృక్షమునకు సంబంధించిన దానవు. ద్వేషించునట్టి వైరియొక్క వధకు కారణ మైనదానవు" అను నర్థము గల "శతభృష్టిరసీ" త్యాది మంత్రముచే శత్రు సంహారమును గోరుచు నధ్వర్యుఁడు స్ఫ్యమును వజ్రమునకువలె పదను పెట్టవలెను.

3\. **అర్థము:** (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) స్తమ్బయజుః=(వేదిస్థానమునందలి మంత్రముచే తొలఁగింపఁదగిన దుమ్ముతోఁ గూడిన దర్భ సముదాయమును, హరతి=తొలఁగించవలెను. వేదిః=వేది, యావతీ=ఎంత పరిమాణము కలదియో, (తావత్యేవ) పృథివీ=ఆ మాత్రము పరిమాణము గల పృథివియే, (ఉపయుక్తా=ఉపయోగించఁబడినదిగా, భవతి=ఉండవలెను. తస్యాః=ఆ పృథివియొక్క, ఏతావతః=ఈ మాత్రము ప్రదేశమునుండి, అనేన=ఈ స్తంబ యజుస్సును తీసివేయుటచేత, భ్రాతృవ్యమ్=శత్రువును, నిర్భజత్యేవ=తొలఁగించినవాఁడే యగును. తస్మాత్=ఆ కారణమువలన, (లోకే=లోకమునందు, భ్రాతృవ్యమ్=శత్రువును,) నాభాగమ్=భాగాభిలాషరహితునిగా, (చేసి) నిర్భజన్తి=తొలఁగించుచున్నారు.

తాత్పర్యము: వేది నిర్మాణమునకు ముందు దర్భలకట్టను వేదిని నిర్మించఁబోవు స్థలమునందు స్థాపింతురు. యజుస్సనఁగా మంత్రము. మంత్రము నుచ్చరించుచు తీసివేయఁదగిన దర్భలకట్ట స్తంబయజు స్సనఁబడును. అట్టి స్తంబ యజుస్సును వేది స్థానమునుండి తొలఁగించి ఉత్కర ప్రదేశమునందు పడవేయవలెను. వేది యెంత పరిమాణముగ నుండవలెనో తావన్మాత్ర పరిమాణము గల భూమినే ఉపయోగించవలెను. ఆ ప్రదేశమునుండి మంత్ర పూర్వకముగ దర్భల కట్టను తీసివేయుటచే నధ్వర్యుఁడు శత్రువును తొలఁగించినవాఁడే యగును. కనుక లోకమునందు భాగము నభిలషించు విరోధిని భాగాభిలాషారహితునిగాఁ జేసి తొలఁగించుచున్నారు. (ఉత్కరము=యజ్ఞభూమియందు ధూళి మొదలగునవి యుంచు స్థానము.)

4. అర్థము: త్రిః=(స్తంబయజుస్సును), మూఁడు మారులు, హరతి=తీసివేయవలెను. ఇమే లోకాః=ఈ పృథివ్యంతరిక్ష స్వర్గ లోకములు, త్రయః=త్రి సంఖ్యాకములు. (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) ఏభ్యః ఏవ=ఈ మూఁడు లోకములనుండియే, ఏనమ్=ఈ శత్రువును, నిర్భజతి=తొలఁగించినవాఁ డగును.

తాత్పర్యము: వేది స్థానమునందలి పాంశు సహిత తృణమును అధ్వర్యుఁడు మూఁడు మారులు మంత్రసహితముగ తీసివేయవలెను. పృథివ్యంతరిక్ష స్వర్గ లోకములు మూఁడు కనుక, ఈ మూఁడు లోకములనుండియే శత్రువును తొలఁగించినవాఁ డగును. స్తంబయజు ర్హరణమునకు ఇచట త్రిరావృత్తి విధింపఁబడినది, ("పృథివి దేవయజని" అనెడి ఆధ్వర్యవ కాండోక్త మంత్రములచే వేది స్థానమున స్థాపించఁబడిన దర్భను ఛేదించి పాంశువుతోఁ గూడ దానిని తీసి ఉత్కరమునందు వేయవలెను.)

5. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), చతుర్థమ్=నాల్గవ పర్యాయము, తూష్ణీమ్=మంత్ర రహితముగ, హరతి=(స్తంబయజుస్సును) తీసివేయవలెను. (తదా=అప్పుడు), అపరిమితాదేవ=లోకత్రయ బహిర్భూత సర్వ ప్రదేశమునుండియే, ఏనమ్=ఈ శత్రువును, నిర్భజతి=తొలఁగించినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు స్తంబయజుస్సును వేది స్థానమునుండి నాల్గవ పర్యాయము మంత్రోచ్చారణము లేకుండ తీసివేయవలెను. అట్లు చేసినచో పృథివ్యంతరిక్ష స్వర్గ లోకములకు బహిర్భాగమున నున్న ప్రదేశము నుండి కూడ ఈ శత్రువును తొలఁగించినవాఁ డగును.

6. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అస్యాః=ఈ వేదియొక్క, యదేవ=ఏది యైతే, అమేధ్యమ్=మలినమైన మృత్తును, ఉద్ధన్తి=త్రవ్వి పైకి తీయుచున్నాఁడో, తత్=ఆ మలినమైన మట్టిని, అపహన్తి=తొలఁగించవలెను.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేది నిర్మాణమునకై భూమిని త్రవ్వి పైకి తీసిన మట్టిని అచటినుండి తొలఁగించవలెను. (ఉచ్ఛిష్టాది స్పర్శవలన ఆ మట్టి అమేధ్య మని భావము.)

7. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), ఉద్ధన్తి=(వేది నిర్మాణమునకై ఉద్దేశింపఁబడిన భూమిని,) త్రవ్వి మట్టిని పైకి తీయవలెను. తస్మాత్=ఆ ఉద్ధననమువలన, ఓషధయః=తృణాదికములు, పరాభవన్తి=వినాశితము లగుచున్నవి.

తాత్పర్యము: వేది నిర్మాణమునకై భూమిని త్రవ్వి మట్టిని పైకి తీయవలెను. దానివలన అచటి తృణాదులు (గడ్డిపోచలు) నశించిపోవును. ఇట 6వ మంత్రమున విహితమైన ఉద్ధననము ననువదించి తత్ప్రశంస చేయఁబడినది.)

8. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) మూలమ్=తృణాదుల వేళ్లను, ఛినత్తి=ఛేదించవలెను. (తథా యది=అటులైనచో,) భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, మూలమ్=మూలమును, ఛినత్తి=ఛేదించినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు తృణాదుల వేళ్లను నఱికివేయవలెను. అట్లు చేసినచో శత్రు మూలమునే ఛేదించినవాఁ డగును. (మరల మొలచిన తృణాదులు దర్భాస్తరణమునకు, హవిస్సాదనమునకు అడ్డంకులుగా నుండును కావున, ఆ తృణాదు లిచట విరోధులుగా పర్గిణింపఁబడినవి.)

9. అర్థము: అతిఖాతేయతీమ్=ప్రాదేశ పరిమాణమునకు మించిన భూమిని, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) ఖనతి(చేత్)=త్రవ్వినచో, పిత్ృదేవత్యా=(ఆ వేది) పితృదేవతాకము, స్యాత్=అగును. (తస్మాత్=అందువలన,) ప్రజాపతినా=ప్రజాపతి స్వరూపమైన, యజ్ఞముఖేన=యజమాన ముఖముతో, సమ్మితామ్=సమానమైన భూమిని, (ఖనతాత్=త్రవ్వవలెను).

తాత్పర్యము: వేదికి యజమానుని ముఖ పరిమాణము గల భూమిని త్రవ్వవలెను. అంతకు మించిన భూమిని త్రవ్వినచో అచట నిర్మితమైన వేది పితృ సంబంధిని యగును.

10. అర్థము: ఆప్రతిష్ఠాయై=లోపల గట్టినేలవఱకు, ఖనతి=(భూమిని) త్రవ్వవలెను. (తదా=అప్పుడు, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) యజమానమేవ=యజమానునే, ప్రతిష్ఠాం గమయతి=ప్రతిష్ఠావంతుని జేసినవాఁ డగును.

తాత్పర్యము: ఖననము విషయమున ఇచట పక్షాంతరము విధింపఁబడుచున్నది. అనాయాసముగ తీయఁదగిన మట్టి అప్రతిష్ఠ యనఁబడును. కొంతనేలను త్రవ్వగా గట్టి నేల (దృఢమైన భూమి) వచ్చును. అట్టి గట్టి భూమి ప్రతిష్ఠ యనఁబడును. ప్రతిష్ఠ వచ్చువఱకు వేది నిర్మాణమునకై భూమిని త్రవ్వవలెను. అట్లు చేసినచో అధ్వర్యుఁడు యజమానునకు ప్రతిష్ఠను గలుగఁ జేసినవాఁ డగును.

11. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) దక్షిణతః=ఖనన ప్రదేశపు దక్షిణ భాగమున, వర్షీయసీమ్=ఉన్నతమైనది (ఎత్తు)గా, కరోతి=చేయవలెను. (తథాచేత్=అటులైనచో, దేవయజనస్య=దేవయజనముయొక్క, రూపమేవ=రూపమునే, అకః=చేసినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేదికై భూమిని త్రవ్వునపుడు ఆ ప్రదేశపు దక్షిణభాగము ఎత్తుగాను, మిగిలిన భాగము పల్లముగాను నుండునట్లు త్రవ్వవలెను. అట్లు త్రవ్వినచో అది దేవయజనరూప మగును. (లేనిచో పితృయజనరూప మగునని భావము.)

12. అర్థము: (వేదిభూమిమ్–వేదిభూమిని, పురీషవతీమ్=మెత్తని పాంసువుతోఁ గూడినదానినిగా, కరోతి=చేయవలెను. ప్రజాః=ప్రజలు, పశవః=పశువులు, పురీషం వా=పురీషము కదా! (ఇట్లు వేది భూమిని మెత్తని ధూళితోఁ గూడిన దానినిగా చేసినచో) ఏనమ్=ఈ యజమానుని, (అధ్వర్యుఁడు,) ప్రజయా=సంతానముతోడను. పశుభిః=పశువులతోడను, పురీషవన్తమ్=పురీషవంతునిగా, కరోతి=చేసినవాఁడగును.

తాత్పర్యము: వేదికై త్రవ్విన భూమిని మెత్తని మట్టి కలదిగా చేయవలెను. ప్రజలు, పశువులు ఎక్కువగా సంచరించు ప్రదేశము బాగుగా నలిగి మెత్తని మట్టి కలదిగా నుండును. అదియే ఇచట పురీషమని వ్యవహరింపఁబడు చున్నది. కనుక ఇట్లు చేసినచో అధ్వర్యుఁడు ఈ యజమానుని సంతానముతోడను, పశువులతోడను పురీషవంతునిగా చేసినవాఁ డగును.

13. అర్థము: (యజమానః=యజమానుఁడు,) ఉత్తరం పరిగ్రాహమ్=ఉత్తర పరిగ్రాహమును, పరిగృహ్ణాతి=అంతటను గ్రహించవలెను. యావతీ వేదిః=వేది ఎంతమాత్రము పరిమాణము గలదియో, పృథివీ=(వేది నిర్మాణమునకై నిర్దేశించఁబడిన) భూమి, తావతీ వై=అంత పరిమాణము కలదియే (యైయుండవలెను). తస్యాః=ఆ భూమియొక్క, ఏతావతః ఏవ=ఈ ప్రదేశమునుండియే, భ్రాతృవ్యమ్=శత్రువును, నిర్భజ్య=తొలఁగించి, ఆత్మనః=తనకు (యజమానునకు), ఉత్తరం పరిగ్రాహమ్=ఉత్తర పరిగ్రాహమును, పరిగృహ్ణాతి=అంతటను గ్రహించినవాఁ డగును. (పరిగ్రాహము=సరిహద్దులను సరిచూచుట)

తాత్పర్యము: వేది నిర్మాణమునకు పూర్వము "వసవస్త్వా" ఇత్యాది మంత్రములచేత వేదికి హద్దులు నిర్దేశించుట పూర్వ పరిగ్రహ మనఁబడును. వేది నిర్మాణానంతరము "ఋతమసీ" త్యాది మంత్రములచేత వేదికి హద్దులను సరిచూచుట ఉత్తర పరిగ్రహ మనఁబడును. అధ్వర్యుఁడు ఉత్తర పరిగ్రాహమును పరిగ్రహించవలెను. వేది యెంత పరిమితి కలదియో, దాని కుపయోగించు భూమియు నంతయే పరిమితి కలిగినదై యుండ

వలెను. అప్పుడు ఆ భూమియొక్క యీ పరిమితి గల ప్రదేశమునుండియే శత్రువును తొలఁగించి తనకు ఉత్తర పరిగ్రాహమును గ్రహించినవాఁ డగును. (పూర్వ పరిగ్రహముచేతనే వేదిమర్యాద (హద్దు, లేక, పరిమితి,) సిద్ధించినను ఉత్తరపరిగ్రహము స్వీయ పరిజ్ఞానమున కుపయోగపడును.)

14. అర్థము: రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=నాశనముకొఱకు, ప్రోక్షణీః=ప్రోక్షించు నుదకములను, ఆసాదయతి=స్ఫ్యముయొక్క పై భాగమున ఉంచవలెను. ఆపః=ఉదకములు, రక్షోఘ్నీః వై=రాక్షస నాశకములు కదా! యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సంతత్యై=అవిచ్ఛిత్తికొఱకు, స్ఫ్యస్య=స్ఫ్యముయొక్క, వర్త్మని=రేఖయందు, ఆ సాదయతి=(ఉదకములను) ఆసాదనము చేయవలెను.

తాత్పర్యము: ఉదకములు రాక్షస నాశకములు కావున రాక్షస నాశమునకై ప్రోక్షణీ యుదకములను స్ఫ్యముయొక్క పై భాగమున ఉంచవలెను. యజ్ఞము విచ్ఛిన్నము కాకుండుటకై స్ఫ్యముయొక్క రేఖయందు (అంచునందు) ఉదకముల నాసాదనము చేయవలెను. "తాని హ వా ఏతాని రక్షాగ్ంసి గాయత్రియా ఽభిమంత్రితేనాన్భసా శామ్యన్తి" అను శ్రుతి ఉదకములకు రక్షోఘ్నత్వమును జెప్పుచున్నది.

15. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) యమ్=ఏ పాపమును, ద్విష్యాత్=ద్వేషించునో, తమ్=ఆ పాపమును, ధ్యాయేత్=(ఆసాదన సమయమున) తలఁచవలెను. (ఏవం చేత్=ఇటులైనచో,) ఏనమ్=ఈ యజమానుని, శుచైవ=పరిశుద్ధితోనే, అర్పయతి=కలిపినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు స్ఫ్యముపైని నీటిని ఆసాదనము చేయునపుడు తాను ద్వేషించు పాపమును స్మరించవలెను. అట్లు చేసినచో యజమానుని శుచిమంతునిగా చేసినవాఁ డగును.

చతుర్థానువాకము సమాప్తము

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము: [1]బ్రహ్మవాదినో వదన్త్యద్భి ర్హవీగ్ంషి ప్రౌక్షీః కేనాప ఇతి బ్రహ్మణేతి బ్రూయాదద్భిర్హ్యేవ హవీగ్ంషి ప్రోక్షతి బ్రహ్మణాఽప [2]ఇధ్మా బర్హిః ప్రోక్షతి మేధ్యమేవైన త్కరోతి [3]వేదిం ప్రోక్ష త్యృక్షా వా ఏషా ఽలోమకా ఽమేధ్యా యద్వేది ర్మేధ్యామేవైనాం కరోతి [4]దివే త్వా ఽన్తరిక్షాయ త్వా పృథివ్యై త్వేతి బర్హి రాసాద్య ప్ర (౧)ఉక్షత్యేభ్య ఏవైనల్లోకేభ్యః ప్రోక్షతి [5]క్రూరమివ వా ఏతత్కరోతి యత్ఖనత్యపో ని నయతి శాన్త్యై [6]పురస్తా త్ప్రస్తరం గృహ్ణాతి ముఖ్యమేవైనం కరోతి [7]యన్తం గృహ్ణాతి ప్రజాపతినా యజ్ఞముఖేన సమ్మితం [8]బర్హిః స్తృణాతి ప్రజా వై బర్హిః పృథివీ వేదిః ప్రజా ఏవ పృథివ్యాం ప్రతి ష్ఠాపయ[9]త్యనతిదృశ్నగ్ం స్తృణాతి ప్రజయైవైనం పశుభి రనతిదృశ్నం కరోతి (౨)[10]ఉత్తరం బర్హిషః ప్రస్తరగ్ం సాదయతి ప్రజా వై బర్హి ర్యజమానః ప్రస్తరో యజమాన మేవాయజమానా దుత్తరం కరోతి తస్మాద్యజమానో ఽయజమానా దుత్తరో [11]ఽన్తర్దధాతి వ్యావృత్త్యా [12]అనక్తి హవిష్కృతమేవైనగ్ం సువర్గం లోకం గమయతి [13]త్రేధా ఽనక్తి త్రయ ఇమే లోకా ఏభ్య ఏవైనం లోకేభ్యో ఽనక్తి [14]న ప్రతి శృణాతి యత్ప్రతి శృణీయా దనూర్ధ్వంభావుకం యజమానస్య స్యాదుపరీవ ప్ర హరతి (౩)ఉపరీవ హి సువర్గో లోకో [15]ని యచ్ఛతి వృష్టిమేవాస్మై ని యచ్ఛతి [16]నాత్యగ్రం ప్ర హరేదత్యగ్రం ప్రహరే దత్యాసారిణ్యధ్వర్యో ర్నాశుకాస్యా[17]న్న పురస్తా త్ప్రత్యస్యే ద్యత్పురస్తా త్ప్రత్యస్యే త్సువర్గా ల్లోకా ద్యజమానం ప్రతి నుదే[18]త్ప్రాఞ్చం ప్ర హరతి యజమానమేవ సువర్గం లోకం

గమయతి [19]న విష్వఞ్చం వి యుయా ద్యద్విష్వఞ్చం వి యుయాత్ (౪)త్ర్యస్య జాయే [20]తోర్ధ్వ ముద్యౌత్యూర్ధ్వమివ హి పుగ్ంసః పుమానేవాస్య జాయతే [21]యత్స్ఫ్యేన వోపవేషేణ వా యోయుప్యేత స్తృతిరేవాస్య సా హస్తేన యోయుప్యతే యజమానస్య గోపీథాయ [22]బ్రహ్మవాదినో వదన్తి కిం యజ్ఞస్య యజమాన ఇతి ప్రస్తర ఇతి తస్య క్వ సువర్గో లోక ఇత్యాహవనీయ ఇతి బ్రూయా ద్యత్ప్రస్తర మాహవనీయే ప్రహరతి యజమానమేవ (౫) సువర్గం లోకం గమయతి [23]వి వా ఏతద్యజమానో లిశతే యత్ప్రస్తరం యోయుప్యన్తే బర్హి రను ప్ర హరతి శాన్త్యై [24]అనారమ్భణ ఇవ వా ఏతర్హ్యధ్వర్యుః స ఈశ్వరో వేపనో భవితో ర్ధ్రువా ఽసీతిమా మభి మృశతీయం వై ధ్రువా ఽస్యామేవ ప్రతి తిష్ఠతి న వేపనో భవ[25]త్యగా౩న్నగ్నీ దిత్యాహ యద్బ్రూయా దగన్నగ్నిరిత్యగ్నా వగ్నిం గమయే న్నిర్యజమానగ్ం సువర్గా ల్లోకా ద్భజే దగన్నిత్యేవ బ్రూయా ద్యజమానమేవ సువర్గం లోకం గమయతి ॥౬॥

(ఆసాద్య ప్రానతిదృశ్నం కరోతి హరతి వి యుయా ద్యజమానమేవాగ్నిరితి సప్తదశ చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక : చతుర్థానువాకమునందు వేది నిర్మాణము సంపూర్ణముగ అభిహిత మైనది. ఈ పంచమానువాకమునందు వేదియందు బర్హిర్విషయ ప్రయోగాదికము వివరింపఁబడుచున్నది.

1. అర్థము: (హే అధ్వర్యో!=ఓ అధ్వర్యూ! శుద్ధ్యర్థమ్=శుద్ధినిమిత్తము,) అద్భిః=ఉదకములచేత, హవీంషి=హవిస్సులను, ప్రోక్షీః=ప్రోక్షించితివి. అపః=ఉదకములను, కేన=ఏ (ఇతర) ద్రవ్యముచే, ప్రోక్షీః=ప్రోక్షించితివి? ఇతి=అని, బ్రహ్మవాదినః=బ్రహ్మవాదులు, వదన్తి=అధ్వర్యుని అడుగుచున్నారు (అడిగినారు). బ్రహ్మణా=మంత్రముచేత, ఇతి=అని, బ్రూయాత్=పలుకును (పలికెను). (తతః=అందువలన,) అద్భిరేవ=ఉదకములచేతనే, హవీంషి=హవిస్సులను, ప్రోక్షతి హి=ప్రోక్షించవలెను కదా! బ్రహ్మణా=మంత్రముచేత, అపః=ఉదకములను, ప్రోక్షతి=ప్రోక్షించవలెను.

తాత్పర్యము: 'ఓ' అధ్వర్యూ! హవిస్సుల నుదకములచేత ప్రోక్షించితివి కదా! ఆ యుదకములను దేనిచేత ప్రోక్షించితివి? అని బ్రహ్మవాదులు ప్రశ్నించఁగా, మంత్రముచే నుదకములను ప్రోక్షించినానని అధ్వర్యుఁడు సమాధానము చెప్పెను. కావున హవిస్సుల నుదకములచేతనే ప్రోక్షించవలెను. ఉదకములను మంత్రముచే నభిమంత్రించవలెను. బర్హిస్సును ప్రోక్షించుటకు ముందు తత్ప్రోక్షణ మిచట ప్రశంసింపఁబడినది.

2. అర్థము: ఇధ్మాబర్హిః=ఇధ్మమును, బర్హిస్సును, ప్రోక్షతి=ప్రోక్షించవలెను. (తథా చేత్=అట్లైనచో,) ఏతత్=ఈ యిధ్మము బర్హిస్సు అను నుభయమును, మేధ్యమేవ=శుద్ధమైనదిగానే, కరోతి=చేయుచున్నవాఁడగును. (ఇధ్మము=మోదుగు సమిధ, లేదా–రావి సమిధ)

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఇధ్మాబర్హిస్సులను ప్రోక్షించవలెను. ప్రోక్షించినచో ఆ యుభయమును శుద్ధమైనదానినిగాఁ జేసినవాఁడే యగును. (ఇది ప్రోక్షణ విధాయకము.)

3. అర్థము: వేదిః యత్=వేది యేది (కలదో), ఏషా=ఈ వేది, ఋక్షా=కఠిన మైనది. అలోమకా=లోమ రహిత మైనది. (అత ఏవ=ఇందువలననే) అమేధ్యా వా=అపరిశుద్ధ మైనది కదా! (తత్=ఆ కారణమువలన,) వేదిమ్=వేదిని, ప్రోక్షతి=ప్రోక్షించవలెను. (తదా=అప్పుడు, ప్రోక్షణకర్తా=ప్రోక్షించిన అధ్వర్యుఁడు,)ఏనామ్=ఈ వేదిని, మేధ్యామేవ=పరిశుద్ధ మైనదానినిగానే, కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వేది లోమరహిత మైనందువలన కఠినమైనదియు, అపరిశుద్ధమైనదియు నగుచున్నది. అందువలన అధ్వర్యుఁడు వేదిని నీటితో ప్రోక్షించవలెను. అప్పు డతఁడు వేదిని శుద్ధమైనదానినిగానే చేసినవాఁ డగును. (అధ్వర్యుఁడు ఈ మంత్రము చెప్పుచు నీటిచే వేదిని ప్రోక్షించవలెను.)

4. అర్థము: (వేద్యామ్=వేదియందు, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) బర్హిః=బర్హిస్సును, ఆసాద్య=పఱచి, "దివే త్వా"= 'దివే త్వా' ఇత్యాది మంత్రముచే, (బర్హి రగ్రభాగమును) "అంతరిక్షాయ త్వా"="అంతరిక్షాయ త్వా" ఇత్యాది మంత్రముచేత, (బర్హిస్సుయొక్క మధ్యభాగమును,) "పృథివ్యై త్వా" = "పృథివ్యై త్వా" ఇత్యాది మంత్రముచేత (బర్హిస్సుయొక్క మొదటిని), ప్రోక్షతి=ప్రోక్షించవలెను. (తథా సతి=అట్లు కాఁగా) ఏనత్=ఈ బర్హిస్సును, ఏభ్యః లోకేభ్య ఏవ=ఈ ముల్లోకములకొఱకే, ప్రోక్షతి=ప్రోక్షించినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేదియందు బర్హిస్సు (దర్భ) ను పఱచి 'దివే త్వా' ఇత్యాది మంత్ర త్రయముచేత వరుసగా బర్హిస్సుయొక్క అగ్ర మధ్య మూలములను ప్రోక్షించవలెను. అట్లు ప్రోక్షించినచో నీ ముల్లోకముల కొఱకే యీ బర్హిస్సును ప్రోక్షించిన ట్లగును. ("దివే త్వే" త్యాది మంత్రములు ఆ యా ప్రకరణములలో వ్యాఖ్యాతములు.)

5. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), ఖనతి యత్=(వేది నిమిత్తము భూమిని) త్రవ్వుటచే, ఏతత్=దీనిని, క్రూర మివ=క్రూర మయినదానినిగా, (నిమ్నోన్నత మైనది క్రూర మనఁబడును.) కరోతి వా=చేయుచున్నాఁడు కదా! (అతః=ఇందువలన), శాన్త్యై=ఆ క్రూరత్వము శాంతించుటకై, అపః=ఉదకములను, ని నయతి=పొందించ వలెను (పోయవలెను).

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేది నిర్మాణమునకై భూమిని త్రవ్వినపుడు అచట నిమ్నోన్నతత్వ మేర్పడుటచే అది క్రూర కర్మ యగును. ఆ క్రూరత్వము శాంతించుటకై యచట నుదకములను పోయవలెను. (ప్రోక్షణీ శేష మయిన యుదకమును 'స్వధా పితృభ్యః' అని యుచ్చరించుచు వేదియొక్క యుత్తరపు టంచునకు దక్షిణ భాగమున పోయవలెను.

6. అర్థము: పురస్తాత్=వేది పూర్వభాగమునందు, (బ్రహ్మా, యజమానః వా=బ్రహ్మకాని యజమానుఁడు కాని,) ప్రస్తరమ్=ప్రస్తరమును, గృహ్ణాతి=ధరింపఁ జేయవలెను, (ఏవం సతి=ఇట్లు కాఁగా) ఏనమ్=ఈ యజమానుని, ముఖ్యమేవ=ముఖ్యుఁడైన వానినిగానే, కరోతి=చేయుచున్నవాఁ డగును. (ప్రస్తరము=దర్భల కట్ట.)

తాత్పర్యము: బ్రహ్మ కాని, యజమానుఁడు కాని వేది పూర్వభాగమునందు ప్రస్తరము నుంచవలెను. అట్లు చేసినచో ఈ యజమానుని ముఖ్యుఁడైనవానినిగా చేసిన ట్లగును. ఈ మంత్రము ప్రస్తర ధారణ విధాయకము.)

7. అర్థము: ప్రజాపతినా=ప్రజాపతి రూపమైన, యజ్ఞముఖేన=యజమానుని ముఖముతో, సమ్మితమ్=సమానమైన, ఇయన్తమ్=ఇంత పరిమాణము గల ప్రస్తరమును, గృహ్ణాతి=గ్రహించవలెను.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రజాపతి రూపమైన యజమానుని ముఖముతో సమానమైన పరిమితి గల ప్రస్తరమును వేది పూర్వభాగమున నుంచవలెను.

8. అర్థము: (వేద్యామ్=వేదియందు, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) బర్హిః=బర్హిస్సును, స్తృణాతి=పఱచవలెను. ప్రజాః ఏవ=ప్రజలే, బర్హిః=బర్హి స్స్వరూపులు, పృథివీ=పృథివి, వేదిః=వేది. (వేదియందు బర్హిస్సును పఱచినచో,) పృథివ్యామ్=పృథివియందు, ప్రజాః ఏవ=ప్రజలనే, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠాపన చేసినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేదియందు బర్హిస్సును పఱచవలెను. ప్రజలే బర్హిస్సు, పృథివి వేది కావున పృథివియందు ప్రజలనే ప్రతిష్ఠాపన చేసిన ట్లగును.

9. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు, వేద్యామ్=వేదియందు, బర్హిః=బర్హిస్సును,) అనతిదృశ్నమ్=దట్టముగ (భూమి కనిపించనంత దట్టముగ), స్తృణాతి=పఱచవలెను. (ఏవం సతి=ఇట్లు కాఁగా) ఏనమ్=ఈ యజమానుని, ప్రజయా=సంతానముతోను, పశుభి ర్వా=పశువులతోను, అనతిదృశ్నమ్=ఎల్లపుడు కూడియున్న వానినిగా, కరోతి=చేయుచున్నవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేదియందు బర్హిస్సును దట్టముగా పఱచవలెను. అట్లు పఱచినచో యజమాను నత్యంతము ప్రజావంతునిగాను, పశుమంతునిగాను జేసినవాఁ డగును.

10. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) బర్హిషః=బర్హిస్సునకు, ఉత్తరమ్=ఉత్తర భాగమున, ప్రస్తరమ్=ప్రస్తరమును, సాదయతి=ఉంచవలెను. ప్రజాః వై=ప్రజలే, బర్హిః=బర్హిస్సు. యజమానః=యజమానుఁడు, ప్రస్తరః=ప్రస్తరము. (ఏవం కృతం చేత్=ఇట్లు చేయఁబడినచో,) యజమానమేవ=యజమానునే, అయజమానాత్=యజమానుఁడు కానివానికంటె, ఉత్తరమ్=ప్రధానునిగా, కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=అందువలన, యజమానః=యజమానుఁడు, అయజమానాత్=యజమానుఁడు కానివానికంటె, ఉత్తరః=శ్రేష్ఠుఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు వేదియందు పఱచఁబడిన బర్హిస్సున కుపరిభాగమున (ముందుభాగమున) ప్రస్తరము నుంచవలెను. ప్రజయే బర్హిస్సు. యజమానుఁడు ప్రస్తరము. కావున యజమానుని యజమాన భిన్నునికంటె ముఖ్యునిగా చేసిన ట్లగును. కావున యజమానుఁడు యజమాన భిన్నునికంటె శ్రేష్ఠుఁడు. (వేదియందు పఱచఁబడిన బర్హిస్సున కుపరిభాగమునందు ప్రస్తర సాదనము ఇచట విహిత మైనది).

11\. అర్థము: అన్తః=బర్హిః ప్రస్తరముల మధ్యమున, వ్యావృత్త్యై=వ్యావృత్తికొఱకు, దధాతి=(రెండు దర్భలను అడ్డముగా) ఉంచవలెను.

తాత్పర్యము: దిగువ భాగమున పఱచఁబడిన బర్హిస్సునకు ఉపరిభాగమున నుంచఁబడిన ప్రస్తరమునకు మధ్యమున (ద్వాభ్యాం దర్భాభ్యాం తిర్యక్తయా వ్యవధానం విధత్తే ఇతి భాష్యమ్.) రెండు దర్భల నడ్డముగా వ్యవధానము నిమిత్తము ఉంచవలెను.

12\. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అనక్తి=(ప్రస్తరమును నేతితో) తడుపవలెను. హవిష్కృతమేవ=హవిస్సుగాఁ జేయఁబడినదియే యైన, ఏనమ్=ఈ ప్రస్తరమును, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, గమయతి=పొందించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రస్తరమును నేతితో తడుపవలెను. అట్లు చేసినచో దానికి హవిష్ట్వ మేర్పడును. హవిర్ధర్మము నొందిన ప్రస్తరమునకు స్వర్గప్రాప్తినిఁ గలుగఁజేసినవాఁ డగును. ప్రస్తరము హవిస్సు కానిదైనను ఘృతాంజనముచే దానికి హవిష్ట్వము సిద్ధించుచున్నది. అట్టి హవిష్కృత ప్రస్తరము స్వర్గ ప్రాప్తి యోగ్యమగునని భావము.

13\. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) త్రేధా=మూఁడు విధములుగా, (ప్రస్తరమ్=ప్రస్తరమును, ఘృతేన=ఆజ్యముతో) అనక్తి=తడుపవలెను, ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=మూఁడు. ఏనమ్=ఈ ప్రస్తరమును, ఏభ్యః లోకేభ్యః ఏవ=ఈ మూఁడు లోకములకొఱకే, అనక్తి=ఘృతముతో తడిపినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రస్తరాగ్రమును "అక్తగ్ం రిహాణా" ఇత్యాది మంత్రముచేత జుహువులోని ఆజ్యమునందును, ప్రస్తర మధ్యభాగమును "ప్రజాం యోనిమ్" ఇత్యాది మంత్రముచేత ఉపభృత్తులోని ఆజ్యమునందును, ప్రస్తర మూలభాగమును "ఆప్యాయన్తా మాప ఓషధయః" ఇత్యాది మంత్రముచే ధ్రువ పాత్రములోని యాజ్యమునందును ముంచవలెను. ఈ విధముగ ప్రస్తరమును జుహ్వాదుల ఆజ్యములలో మూఁడు విధములుగ ముంచినచో ఇది ముల్లోకములకొఱకే చేసిన ట్లగును. (ఈ వివరణము కల్పసూత్రమునందు చెప్పఁబడినది.)

14\. అర్థము: అధ్వర్యుః=అధ్వర్యుఁడు, న ప్రతి శృణాతి=(నుగ్గైన నిప్పు కణికలయందు) కొట్టరాదు. ప్రతి శృణీయాత్ యత్=(అట్లు) ప్రస్తరమును క్షుణ్ణము అయిన అంగారకములందు కొట్టినచో, (తత్=ఆ కొట్టుట) యజమానస్య=యజమానునకు, ఊర్ధ్వం భావుకమ్=స్వర్గ ప్రాప్తి సాధనము, న స్యాత్=కాకుండును. (తతః=అందువలన) ఉపరీవ=అగ్నికి పై భాగమునందే, ప్ర హరతి=(హస్తమును ఎత్తి) కొట్టవలెను. సువర్గః లోకః=స్వర్గలోకము, ఉపరీవ హి=ఊర్ధ్వభాగముననే ఉన్నది కదా!

తాత్పర్యము: ఆహవనీయాగ్ని యందలి నిప్పు కణికలు నలిగియుండఁగా అధ్వర్యుఁడు ప్రస్తరమును ఆ అంగారములందు కొట్టరాదు. అట్లు కొట్టినచో అది యజమానునకు స్వర్గ ప్రాప్తి సాధనము కాదు. స్వర్గము ఊర్ధ్వభాగముననున్నది కావున అధ్వర్యుఁడు హస్తమును పైకెత్తి ప్రస్తరమును అగ్నికి పై భాగమున కొట్టవలెను. (=విదలించవలెను.)

15\. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), ని యచ్ఛతి=(ప్రస్తర సహిత హస్తమును), అధోముఖముగ వంచవలెను. (తథా చేత్=అటులైనచో), అస్మై=ఈ యజమానునికొఱకు, వృష్టిమ్=వర్షమును, ని యచ్ఛత్యేవ=అధోముఖముగ (కురియింపఁ)జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రహరణానంతరము ప్రస్తర సహిత హస్తమును అధోముఖముగ క్రిందికి వంచవలెను. అట్లు చేసినచో యజమానునికొఱకు అధోముఖముగ వర్షింపఁ జేసినవాఁ డగును.

16\. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ప్రస్తరమ్=ప్రస్తరమును), అత్యగ్రమ్=ఆహవనీయాగ్ని నతిక్రమించిన అగ్రములు కలదానినిగా, న ప్ర హరేత్=కొట్టరాదు. అత్యగ్రమ్=ఆహవనీయాగ్ని నతిక్రమించిన కొనలు కలదానినిగా, ప్రహరేత్ యత్=కొట్టినచో, (వృష్టిః=వర్షము), అత్యాసారిణీ=అధికముగ కురియునదియై, అధ్వర్యోః=అధ్వర్యునకు, నాశుకా=వినాశ శీలము కలదిగా, స్యాత్=అగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రస్తరాగ్రమును ఆహవనీయాగ్ని నతిక్రమించు విధముగ నుంచి యగ్నిపైని కొట్టరాదు. ప్రస్తరాగ్రమును ఆహవనీయాగ్ని కుత్తరమువైపున నుంచవలెను. అత్యగ్ర ప్రహరణము చేసినచో అతి వృష్టి కురిసి అధ్వర్యునకు వినాశక మగును. అతివృష్టివలన సస్యములు సరిగా ఫలించవు. దానివలన అధ్వర్యునకు నాశము సంభవించునని భావము. లేదా వ్యాధి విశేషముచే అధ్వర్యు నాశము సంభవించు ననియు చెప్పవచ్చును.

17. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ప్రస్తర మూలమ్=ప్రస్తర మూలమును), పురస్తాత్=తూర్పుదిక్కునందు, న ప్రత్యస్యేత్=ఉంచరాదు. పురస్తాత్=తూర్పుదిక్కునందు, ప్రత్యస్యేత్ యది=ఉంచినచో, సువర్గాత్ లోకాత్=స్వర్గలోకమునుండి, యజమానమ్=యజమానుని, ప్రతి నుదేత్=పడద్రోసినవాఁ డగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రస్తర మూలమును తూర్పుదిక్కుగ నుంచి అగ్నిని కొట్టరాదు. అట్లు కొట్టినచో యజమానుని స్వర్గ లోకమునుండి పడద్రోసినవాఁ డగును.

18. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ప్రస్తరాగ్రమ్=ప్రస్తరాగ్రమును), ప్రాఞ్చమ్=తూర్పుదిక్కుగా (ఉంచి), ప్రహరతి=అగ్నిపైని కొట్టవలెను. (ఏవ మకరోద్యది=ఇట్లు చేసినచో), యజమానమ్=యజమానుని, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, గమయత్యేవ=నిశ్చయముగ పొందించును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రస్తరమును ప్రాచీనాగ్రముగ నుంచి యగ్నిపైని ప్రహరణము చేయవలెను. అట్లు చేసినచో యజమానునకు నిశ్చయముగ స్వర్గమును కలుగఁ జేసినవాఁ డగును.

19. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ప్రస్తరమ్=ప్రస్తరమును), విష్వఞ్చమ్=నానాదిక్కులందు చెదరిన అగ్రములు గలదానినిగా, న వి యుయాత్=విశ్లేషింపఁజేయరాదు. విష్వఞ్చమ్=విష్వంచముగ, వి యుయాత్ యత్=విశ్లేషింపఁజేసినచో, అస్య=ఇతనికి, స్త్రీ=స్త్రీసంతానము, జాయేత=పుట్టును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ప్రస్తరాగ్రములను నానాదిక్కులందు చెదరినవిగాఁ జేసి అగ్నిపైని ప్రహరణము చేయరాదు. అట్లు చేసిన యధ్వర్యునకు స్త్రీ సంతానము కలుగును. (స్త్రీ వ్యంజనము విశ్లిష్టరూపము కదా!)

20. అర్థము: (ఆగ్నీధ్రః=ఆగ్నీధ్రుఁడు, ప్రస్తరమ్=ప్రస్తరమును), ఊర్ధ్వమ్=దండాకారముగ నేకాగ్రము కలదానినిగా, ఉద్యూత్=బాగుగ మిశ్రమము చేయవలెను (మెలిపెట్టవలెను). పుంసః=పురుషునియొక్క, (వ్యంజనమ్=వ్యంజనము), ఊర్ధ్వమివ హి=ఊర్ధ్వాకారము కలదిగ నుండును కావున, అస్య=ఇతనికి, పుమానేవ=పురుష సంతానమే, జాయతే=పుట్టును.

తాత్పర్యము: ఆగ్నీధ్రుఁడు ప్రస్తరమును దండాకారమున నుండునట్లు చేక్కగా మెలి పెట్టవలెను. (ఇది ఆగ్నీధ్రుఁడు చేయవలసిన పని యని కల్పసూత్రకారుఁడు చెప్పియుండెను.) పురుష వ్యంజనము ఊర్ధ్వాకారము కలది కావున నితనికి పురుష సంతానము కలుగును.

21. అర్థము: (ప్రస్తరమ్=ప్రస్తరమును), స్ఫ్యేన వా=స్ఫ్యముచేత కాని, ఉపవేషేణ వా=ఉపవేషముచేత కాని, యోయుప్యేత యత్=(కొనలు చెదరకుండ నొకటిగ నుండునట్లు) మెలిపెట్టినచో, సా=ఆ క్రియ, అస్య=ఈ యజమానునకు, స్తృతిరేవ=హింసయే, (స్యాత్=అగును.) యజమానస్య=యజమానునియొక్క, గోపీథాయ=రక్షణముకొఱకు, హస్తేన=చేతితో, యోయుప్యేత=మెలిపెట్టవలెను.

తాత్పర్యము! ప్రస్తర దర్భల కొనలు చెదరకుండునట్లు స్ఫ్యముచేత గాని, ఉపవేషముచేతఁ గాని యేకాకారముగ నుండునట్లు మెలిపెట్టినచో ఆ క్రియ యజమానునకు హింస యగును. కావున యజమానుని రక్షణమునకై ప్రస్తరమును హస్తముతో మెలిపెట్టవలెను. (ఉపవేషము=మోదుగుకొమ్మ మొదటిని ప్రాదేశమాత్ర పరిమితముగ వట్టుకాలుమాదిరి ఛేదించిన భాగము.)

22. అర్థము: యజ్ఞస్య=యజ్ఞ సంబంధియగు, కిమ్=ఏ యంగము, యజమానః=యజమాన స్థానీయ మైనదిః, తస్య=ఆ అంగమునకు, సువర్గః లోకః=స్వర్గలోకము, క్వః=ఎచ్చటః, ఇతి=అని, బ్రహ్మవాదినః=బ్రహ్మవాదులు, వదన్తి=చెప్పు(ప్రశ్నించు)చున్నారు. ప్రస్తరః=ప్రస్తరము, యజమానః=యజమాన స్థానీయము. తస్య=ఆ ప్రస్తరమునకు, ఆహవనీయః=ఆహవనీయము, సువర్గః లోకః=స్వర్గలోకము, ఇతి=అని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. (తతః=అందువలన), ఆహవనీయే=ఆహవనీయాగ్నియందు, ప్రస్తరమ్=ప్రస్తరమును, ప్రహరతి=ప్రహరణము చేయవలెను. (తత్=ఆ ప్రహరణము), యజమానమ్=యజమానుని, సువర్గ లోకమ్=స్వర్గలోకమును, గమయత్యేవ=తప్పక పొందించును.

తాత్పర్యము: ఈ మంత్రము ఆహవనీయాగ్నికి ప్రస్తర ప్రహరణాధారత్వమును విధించుచున్నది. యజ్ఞాంగములలో నేది యజమాన స్థానీయ మైనదిః ఏది స్వర్గలోక ప్రాప్తి సాధనముః అని బ్రహ్మవాదులు ప్రశ్నించుకొను చున్నారు. ప్రస్తరమను యజ్ఞాంగము యజమాన స్థానీయ మైనది. ఆ ప్రస్తరమునకు ఆహవనీయము స్వర్గలోకము అని ఈ మంత్రము సమాధానము చెప్పుచున్నది. కావున ఆహవనీయాగ్నియందు ప్రస్తర ప్రహరణము చేయవలెను. ఆ ప్రస్తర ప్రహరణమువలన యజ్ఞకర్తకు స్వర్గ లోక ప్రాప్తి కలుగును.

23. అర్థము: ఏతత్=ఈ ప్రస్తర మూలము నెత్తుటచేత, యజమానః=యజమానుఁడు, విలిశతే=విశేషముగ అల్పుఁ డగును. (లేదా, రోగముచేత కృశించును.) ప్రస్తరమ్=ప్రస్తరమును, యోాయుప్యస్తే యత్=మెలిపెట్టినచో, బర్హిః=(అంజనీకృత ప్రస్తరములోని వేఱుచేసిన ఒక)దర్భను, శాన్త్యై=శాంతికొఱకు, అను ప్రహరతి=(ఆహవనీయాగ్నియందు ప్రస్తర ప్రహరణానంతరము) ప్రహరణము చేయవలెను.

తాత్పర్యము: ఆహవనీయాగ్నియందు ప్రస్తరముతో ప్రహరణము చేయునపుడు ప్రస్తర మూలము పైభాగమునకు ఎత్తఁబడును. దానిచే యజమానుఁడు అల్పుఁ డగును. లేదా రోగవిశేషముచేత కృశించును. స్రుక్కులందున్న ఆజ్యముచే పూయఁబడిన ప్రస్తరమునుండి ఒక దర్భను వేఱుచేసి దానితో నాహవనీయాగ్నియందు శాంతికై అనుప్రహరణము చేయవలెను.

24. అర్థము: ఏతర్హి=ఈ సమయమునందైతే (ప్రస్తర ప్రహరణానంతరము ప్రస్తరరూప యజమానుఁడు స్వర్గమునం దుండుటచేత), అధ్వర్యుః=అధ్వర్యుఁడు, అనారమ్భణ ఇవ వా=అలంబనము లేనివాఁడువలె, (భవతి=అగుచున్నాఁడు), సః=ఆ యధ్వర్యుఁడు, వేపనః=కంపన శీలుఁడు, భవితోః=అగుటకు, ఈశ్వరః=సమర్థుఁడు, (భవతి=అగుచున్నాఁడు, తస్మాత్=ఆ కారణమువలన), ధ్రువాఽసీతి=‘ధ్రువాఽసి’ అను మంత్రముచే, ఇమామ్=ఈ భూమిని, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), అభి మృశతి=స్పృశించవలెను. ఇయమ్=ఈ భూమి, ధ్రువా వై=స్థిర మైనదే కదా! (అనేన=ఈ భూమి స్పర్శముచేత), ప్రతిష్ఠితః=ప్రతిష్ఠ కలవాఁ డగుచున్నాఁడు. వేపనః=కంపనశీలుఁడు, న భవతి=అగుట లేదు.

తాత్పర్యము: ప్రస్తర ప్రహరణానంతరము ప్రస్తర రూపుఁడైన యజమానునకు స్వర్గప్రాప్తి కలుగుటచే యజమానుఁడు లేని అధ్వర్యుఁడు నిరాలంబుఁడై కంపన శీలుఁ డగును. (నిరాధారుఁడైన వ్యక్తి భయముచే కంపము పొందుట సహజము కదా! ఆ కంపము పోవుటకై,) అధ్వర్యుఁడు ‘ధ్రువాఽసి’ అను మంత్రము నుచ్చరించుచు భూమిని స్పృశించవలెను. ఈ భూమి స్థిర మైనదియే కావున భూమి స్పర్శచేత అధ్వర్యుఁడు ఈ భూమి యందు ప్రతిష్ఠితుఁడై కంపన రహితుఁ డగును.

25. అర్థము: హే అగ్నీత్!=ఓ యాగ్నీధ్రుఁడా!, (యజమానః=యజమానుఁడు, స్వర్గమ్=స్వర్గమును, అగాఽన్(కిమ్)?=పొందెనా ఏమిః (ఇది ప్రశ్న. ఈ అగాఽన్ క్రియలోని ప్లుతము ప్రశ్న సూచకము.) “అగన్నగ్నిః” ఇతి=(అగ్నిః అగన్) అగ్నివెళ్లెను అని, బ్రూయాత్ యత్=పలికినచో, అగ్నౌ=స్వర్గ రూపాగ్నియందు, అగ్నిమ్=అగ్నిని, గమయేత్=పొందించిన ట్లగును. (తదా=అప్పుడు), యజమానమ్=యజమానుని, సువర్గాత్ లోకాత్=స్వర్గలోకమునుండి, నిర్భజేత్=తొలఁగించినవాఁ డగును. (తతః=అందువలన), ‘అగన్’ ఇత్యేవ=వెళ్లెను అనియే, బ్రూయాత్=పలుకవలెను. (తదా=అప్పుడు), యజమానమ్=యజమానుని, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, గమయతి=పొందించుచున్నాఁడు.

**తాత్పర్యము:** ఓ ఆగ్నీధ్రా! యజమానుఁడు స్వర్గమునొందెనా? అను ప్రశ్నకు "అగన్నగ్నిః" అను శాఖాంతర మంత్ర పాఠమున నుసరించి 'అగ్ని పొందెను' అని సమాధాన మిచ్చినచో 'అగ్ని స్వర్గమును పొందెను' అను సమాధానము సరియైనది కాదు. ఇచట ఆహవనీయము స్వర్గముగా వివక్షింపఁబడుటచే స్వర్గ రూపాగ్ని యందు ఆ యగ్నినే పొందించినవాఁ డగును. యజమానుని స్వర్గమునుండి తొలఁగించినవాఁ డగును. కావున "అగన్"=పొందెను అనియే సమాధానము చెప్పవలెను. అట్లు చెప్పినచో యజమానుని స్వర్గమునకుఁ జేర్చినవాఁడే యగును.

పంచమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

మూలము: [1]అగ్నే స్త్రయో జ్యాయాగ్ంసో భ్రాతర ఆసన్తే దేవేభ్యో హవ్యం వహన్తః ప్రామీయన్త సోఽగ్ని రబిభేదిత్థం వావస్య ఆర్తిమాఽరిష్యతీతి స నిలాయత సో ఽపః ప్రావిశత్తం దేవతాః ప్రైషమైచ్ఛన్తం మత్స్యః ప్రాబ్రవీత్త మశప ద్ధియా ధియా త్వా వధ్యాసు ర్యో మా ప్రావోచ ఇతి తస్మాన్మత్స్యం ధియా ధియా ఘ్నన్తి శప్తః (౧)హి తమన్వవిన్దన్త మబ్రువన్నుప న ఆ వర్తస్వ హవ్యం నో వహేతి సో ఽబ్రవీద్వరం వృణై యదేవ గృహీతస్యాహుతస్య బహిఃపరిధి స్కన్దా త్తన్మే భ్రాతౄణాం భాగధేయ మసదితి తస్మా ద్యద్గృహీతస్యాహుతస్య బహిఃపరిధి స్కన్దతి తేషాం తద్భాగధేయం తానేవ తేన ప్రీణాతి [2]పరిధీన్పరి దధాతి రక్షసా మపహత్యై [3]సగ్ం స్పర్శయతి (౨)రక్షసా మనన్వచారాయ [4]న పురస్తాత్పరి దధాత్యాదిత్యో హ్యేవోద్య న్పురస్తా ద్రక్షాగ్ంస్యపహన్త్యూ[5]ర్ధ్వే సమిధావా దధాత్యుపరిష్టాదేవ రక్షాగ్ంస్యపహన్తి [6]యజుషా ఽన్యాం తూష్ణీ మన్యాం మిథునత్వాయ [7]ద్వే ఆ దధాతి ద్విపాద్యజమానః ప్రతిష్ఠిత్యై [8]బ్రహ్మ వాదినో వదన్తి స త్వై యజేత యో యజ్ఞస్య ఽఽర్త్యా వసీయా న్త్స్యాదితి భూపతయే స్వాహా భువనపతయే స్వాహా భూతానామ్ (౩)పతయే స్వాహేతి స్కన్నమను మన్త్రయేత యజ్ఞస్యైవ తదార్త్యా యజమానో వసీయా న్భవతి భూయసీర్హి దేవతాః ప్రీణాతి [9]జామి వా ఏతద్యజ్ఞస్య క్రియతే యదన్వఞ్చౌ పురోడాశా వుపాగ్ంశుయాజ మన్తరా యజత్యజామిత్వా యాథో మిథునత్వాయా[10]గ్ని రముష్మిల్లోక ఆసీద్యమో ఽస్మిన్తే దేవా అబ్రువన్నేతేమా వివ

ర్యూహ మేత్యన్నాద్యేన దేవా అగ్నిమ్ (४)ఉపామన్త్రయన్త రాజ్యేన పితరో యమం తస్మా

దగ్ని ర్దేవానా మన్నాదో యమః పితృణాగ్ం రాజా య ఏవం వేద ప్ర రాజ్య మన్నాద్య

మాప్నోతి తస్మా ఏతద్భాగధేయం ప్రాయచ్ఛ న్యదగ్నయే స్విష్టకృతే ఽవద్యన్తి యదగ్న

యే స్విష్టకృతే ఽవద్యతి భాగధేయే నైవ తద్రుద్రగ్ం సమర్ధయతి [11]సకృత్సకృ దవద్యతి

సకృదివ హి రుద్ర ఉత్తరార్ధా దవద్యత్యేషా వై రుద్రస్య (౫)దిక్స్వాయామేవ దిశి రుద్రం

నిరవదయతే[12]ద్వి రభిఘారయతి చతురవత్తస్యా ఽఽప్త్యై [13]పశవో వై పూర్వా ఆహుతయ

ఏష రుద్రో యదగ్ని ర్యత్పూర్వా ఆహుతీ రభి జుహుయా ద్రుద్రాయ పశూనపి దధ్యా

దపశు ర్యజమాన స్స్యాదతిహాయ పూర్వా ఆహుతీ ర్జుహోతి పశూనాం గోపీథాయ ॥౬॥

(శప్తః స్పర్శయతి భూతానా మగ్నిగ్ం రుద్రస్య సప్తత్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే షష్ఠోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు బర్హిః ప్రయోగము ప్రతిపాదిత మైనది. ఈ షష్ఠానువాకమునందు ఉపాంశుయాజ స్విష్టకృత్తులు చెప్పవలసియున్నవి. ప్రస్తుత మిచట పరిధులను పలుచుటకై తత్ప్రశంస చేయఁబడుచున్నది.

1. అర్థము: అగ్నేః=అగ్నికి, జ్యాయాంసః=పెద్దవారైన, త్రయః భ్రాతరః=ముగ్గురు సోదరులు (అన్నలు), ఆసన్=ఉండిరి. తే=ఆ జ్యేష్ఠ సోదరులు, దేవేభ్యః=దేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహన్తః=వహించుచున్నవారై, ప్రామీయన్త=మరణించిరి. ఇత్థం వావ=ఇట్లే, స్యః=హవిస్సును వహించు నతఁడు, ఆర్తిమ్=బాధను (మరణమును), ఆ రిష్యతీతి=పొందఁగలఁడని, సః=ఆ యగ్ని, అబిభేత్=భయపడెను, (అథ=పిమ్మట), సః=ఆ యగ్ని, నిలాయత=పారిపోయెను. సః=ఆ యగ్ని, అపః=ఉదకములను, ప్రావిశత్=ప్రవేశించెను. దేవాః=దేవతలు, తమ్=ఆ యగ్ని నుద్దేశించి, ప్రైషమ్=ప్రకృష్టమైన అన్వేషణమును, (కర్తుమ్=చేయుటకు,) ఐచ్ఛన్=కోరిరి. (తలంచిరి.) మత్స్యః=(ఆ యుదకములలోనున్న) మత్స్యము, తమ్=ఆ యగ్నిని గూర్చి, ప్రాబ్రవీత్=(దేవతలకు) స్పష్టముగాఁ జెప్పెను. తమ్=ఆ మత్స్యమును, (అగ్నిః=అగ్ని), ("హే మత్స్య!=ఓ మత్స్యమా!), యః(త్వమ్)=ఏ నీవు, (దేవానా మగ్రే=దేవతల యెదుట), మా=నన్నుఁ గూర్చి, (ఏవమ్=ఈ విధముగ, పిశునో భూత్వా=కొండెములు చెప్పుదానవై),

ప్రావోచః=పలికితివో, (తాదృశం త్వా=అటువంటి నిన్ను, కైవర్తాః=జాలరులు), ధియా ధియా=బుద్ధి పూర్వకముగ, వధ్యాసుః=సంహరింతురు. ఇతి''=అని, తమ్=ఆ మత్స్యమును, అశపత్=శపించెను. హి శప్తః=ఎందువలన శపింపబడినదో, తస్మాత్=ఆ శాపమువలన, (జాలధారిణః=జాలరులు), ధియా ధియా=బుద్ధి పుట్టినపుడు, మత్స్యమ్=మత్స్యమును, ఘ్నన్తి=సంహరించుచున్నారు. (తదా=అప్పుడు, దేవాః=దేవతలు), తమ్=ఆ యగ్నిని, అన్వవిన్దన్=కలిసికొనిరి. తమ్=ఆ యగ్నిని గూర్చి, ''నః ఉపావర్తస్వ=మా దగ్గఱకు మఱల రమ్ము. నః=మాకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహ=వహింపుము.'' ఇతి=అని, అబ్రువన్=పలికిరి. వరమ్=వరమును, వృణై=కోరుదును. గృహీతస్య=స్రుక్కులోనికి తీసికొనఁబడినదియు, అహుతస్య=హుతము కానిదియునగు హవిస్సుయొక్క, యదేవ=ఏ యంశము అయితే, బహిః పరిధి=వెలుపల నున్న పరిధి యందు, స్కన్దాత్=జారి పడునో, తత్=అది, మే=నాయొక్క, భ్రాతృణామ్=అన్నలకు, భాగధేయమ్=భాగముగా, అసత్=అగుఁగాక'' ఇతి=అని, అబ్రవీత్=పలికెను. తస్మాత్=ఆ కారణమువలన, గృహీతస్య=స్రుక్కులోనికి తీసికొనఁబడినదియు, అహుతస్య=హుతము కానిదియునగు హవిస్సుయొక్క, యత్=ఏ భాగము, బహిః పరిధి=పరిధులకు వెలుపల, స్కన్దతి=జారి పడుచున్నదో, తత్=అది, తేషామ్=ఆ యగ్ని భ్రాతలకు, భాగధేయమ్=భాగము, (భవతి=అగుచున్నది.) తేన=ఆ భాగముచేత, (యజమానః=యజమానుఁడు), తానేవ=ఆ యగ్నిభ్రాతలనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నికి ముగ్గురు అన్నలు కలరు. వారు దేవతలకొఱకు హవిస్సును వహించుచున్నవారై మరణించిరి. అప్పు డగ్ని ''ఈ విధముగ దేవతలకు హవిస్సు వహించుచున్నవాఁడు మరణించు'' నని భయపడి దేవతలకు కనుపించని విధముగ పారిపోయి యుదకములలో దాఁగుకొనెను. దేవత లగ్నిని బాగుగ నన్వేషింపఁదలంచిరి. అప్పు డా నీటిలో నున్న మత్స్య మొకటి యగ్నియునికిని దేవతలకుఁ దెలియఁజేసెను. అది తెలిసికొని యగ్ని ''ఓ మత్స్యమా! నీవు కొండెములు చెప్పుదానవై నా యునికిని దేవతలకు తెలియఁజేసినావు కనుక, జాలరులు బుద్ధి పుట్టినప్పుడు పగలుగాని రాత్రిగాని నిన్ను చంపుదు'' రని శపించెను. కావున జాలరులు నేటికిని తమకు తోచినప్పుడు మత్స్యమును చంపుచున్నారు. పిమ్మట దేవతలు అగ్నిని తమయొద్దకు వచ్చి తమకై హవిస్సును వహించుచుండుమని కోరిరి. అంతట అగ్ని స్రుక్కులోనికి గ్రహింపఁబడి హుతము కాని హవిస్సుయొక్క అంశము బహిఃపరిధియందు జారి పడినచో ఆ భాగము తమ యన్నలకు భాగముగా నిమ్మని దేవతలను వర మడిగెను. కావున స్రుక్కులోనికి గ్రహింపఁబడి హుతము కానిదై బహిఃపరిధియందు జారి పడిన హవిర్భాగము అగ్నియొక్క భ్రాతలకు భాగధేయ మగుచున్నది. ఆ హవిర్భాగముచేత యజమానుఁడు ఆ యగ్నిభ్రాతలనే సంతోషపఱచుచున్నాఁడు. (''స్వః'' అను పదము త్యచ్ఛబ్దముయొక్క ప్రథమాంత రూపము. 'ఆ రిష్యతి' అను క్రియాపదము 'ఆఙ్' ఇత్యుపసర్గ పూర్వక ''ఋ=గతిప్రాపణయోః'' అను ధాతువుయొక్క లోట్ ఉత్తమ పురుషైకవచనాంత రూపము.)

2. అర్థము: రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=నాశముకొఱకు, పరిధీన్=పరిధులను, పరి దధాతి=(అగ్నికి నలువైపులందు) అంతటను పఱచవలెను.

తాత్పర్యము: పరిధులకు బహిర్భాగము అగ్నిభ్రాతల కుపయుక్తమైనది. కావున రాక్షస నాశముకొఱకై అగ్నికి నలువైపులందు పరిధులను పఱచవలెను. (పరిధి=మోదుగుపుల్ల. ఈ మోదుగుపుల్లలనే సమిధలుగా వాడుదురు.)

3. అర్థము: రక్షసామ్=రాక్షసులయొక్క, అన్వవచారాయ=సంచారము లేకుండుటకై, సంస్పర్శయతి=(దక్షిణోత్తర పరిధులతో పశ్చిమ దిక్కునందలి మధ్యమ పరిధికి)బాగుగ స్పర్శ కలిగించవలెను.

తాత్పర్యము: రాక్షసులు సంచరించుటకు వీలులేని విధముగ దక్షిణోత్తర పరిధులతో పశ్చిమ దిక్కునందలి మధ్యమ పరిధిని తాఁకునట్లు పరిధుల నన్నిటిని దగ్గఱగా (సందు లేని విధముగ) పఱచవలెను. పరిధు లన్నిటిలో మధ్యమున సందు లేకుండుటచే రాక్షసులు సంచరించుటకు అవకాశ ముండదని భావము.

4. అర్థము: పురస్తాత్=తూర్పుదిక్కునందు, న పరి దధాతి=పరిధులను పఱచరాదు. ఆదిత్యః ఏవ=సూర్యుఁడే, పురస్తాత్=తూర్పుదిక్కునందు, ఉద్యన్=ఉదయించుచు, రక్షాంసి=రాక్షసులను, అపహన్తి హి=సంహరించుచున్నాఁడుకదా!

తాత్పర్యము: తూర్పుదిక్కునందు సూర్యుఁ డుదయించుచునే రాక్షసులను సంహరించును కావున తూర్పుదిక్కునందు పరిధులను వలచ నవసరము లేదు. రాక్షస నాశమే పరిధి పరిధానమునకు ప్రయోజనము. సూర్యోదయము చేతనే ఆ రాక్షస నాశము జరుగుచున్నది. కావున తూర్పుదిక్కునందు పరిధులను వలచ నవసరము లేదని యీ మంత్రము చెప్పుచున్నది.

5. అర్థము: ఊర్ధ్వే=దక్షిణోత్తర పరిధుల కగ్రభాగమునందు, సమిధౌ=రెండు సమిధలను, ఆ దధాతి=వలచవలెను. (ఏవం చేత్=ఇట్లు చేసినచో), ఉపరిష్టాదేవ=ఊర్ధ్వదిక్కునందు కూడ (ఏవ అనునది అవ్యర్థకము), రక్షాంసి=రాక్షసులను, అప హన్తి=(అధ్వర్యుఁడు) తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు దక్షిణోత్తర పరిధుల కగ్రభాగమున రెండు సమిధలను వలచవలెను. అట్లు చేసినచో ఊర్ధ్వ దిక్కునందు కూడ రాక్షసులను తొలఁగించినవాఁ డగును.

6. అర్థము: మిథునత్వాయ=మిథునత్వసిద్ధికై, యజుషా=మంత్రముచేత, అన్యామ్=ఇతర సమిధను, (ఒక సమిధను) తూష్ణీమ్=అమంత్రకముగ, అన్యామ్=తదితర సమిధను, ఆ దధాతి=(అధ్వర్యుఁడు) వలచవలెను.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఊర్ధ్వభాగమున వలచవలసిన సమిధలలో నొక సమిధను "వీతిహోత్రం త్వా" ఇత్యాది మంత్రము నుచ్చరించుచును, ఱెండవయొక సమిధను మంత్రోచ్చారణ రహితముగను వలచవలెను. ఇట్లు చేయుటవలన స్త్రీపురుషులకువలె సమంత్రకామంత్రకములైన ఆ సమిధలు పరస్పరము విభిన్నము లగుటచే వానికి మిథునత్వము సిద్ధించును.

7. అర్థము: యజమానః=యజమానుఁడు, ద్విపాత్=రెండు పాదములు కలవాఁడు. (అతః=ఇందువలన), ప్రతిష్ఠిత్యై=యజమాన ప్రతిష్ఠకై, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) ద్వే=రెండు సమిధలను, ఆ దధాతి=వలచవలెను.

తాత్పర్యము: యజమానుఁడు ద్విపాదుఁడు కావున అతని ప్రతిష్ఠకై అధ్వర్యుఁడు పై మంత్రమున చెప్పిన ఊర్ధ్వ భాగమునందు రెండు సమిధలను వలచవలెను.

8. అర్థము: యః=ఏ యజ్ఞకర్త, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ఆర్త్యా వై=విఘాత (వినాశ) ముచేతఁ గూడ, వసీయాన్=ధనవంతులలో నుత్తముఁడు, స్యాత్=అగునో, స తు=ఆ యజమానుఁడైతే, కథమ్=ఎట్లు, యజేత=యాగము చేయవలెను? ఇతి=అని, బ్రహ్మవాదినః=బ్రహ్మవాదులు, వదన్తి=చెప్పు (ప్రశ్నించు) చున్నారు "భూపతయే=భూపతి దేవతకొఱకు, స్వాహా=హవిస్సు హుత మగుఁగాక. భువన పతయే=భువన పతి కొఱకు, స్వాహా=హవిస్సు హుత మగుఁగాక. భూతానాం పతయే=భూతపతి దేవత కొఱకు, స్వాహా=హవిస్సు హుత మగుఁగాక." ఇతి=అనెడి మూఁడు మంత్రములచేత, స్కన్నమ్=హోమ సమయమున క్రింద జారి పడిన హవిస్సును, అనుమంత్రయేత=అను మంత్రించవలెను. తత్=ఆ యనుమంత్రణముచేత, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ఆర్త్యైవ=విఘాతముచేతఁ గూడ, యజమానః=యజమానుఁడు, వసీయాన్=వసుమత్తరుఁడు, భవతి=అగును. (యజమానః=యజమానుఁడు,) భూయసీః దేవతాః=గొప్ప దేవతలను, ప్రీణాతి హి=(పై మూఁడు మంత్రములచే హోమము చేయుటవలన,) తృప్తి వలచుచున్నాఁడు కదా! (ఇతి=అని, బుద్ధిమాన్=బుద్ధిమంతుఁడు, ఉత్తరం బ్రూయాత్=ప్రశ్నించినవారికి సమాధానము చెప్పవలెను.)

తాత్పర్యము: యజకర్త హోమము చేయునప్పుడు హవిస్సు అగ్నికి బహిర్భాగమున జారిపడినపుడు, యజ్ఞమునకు విఘాత మేర్పడి యజ్ఞకర్త వినాశాభిముఖుఁ డగును. అట్టి యజ్ఞ విఘాతము ఏర్పడినను యజమానుఁడు ఏ విధముగ ప్రాయశ్చిత్తముచే ధనవంతులలో శ్రేష్ఠుఁ డగును? అని కొందఱు బ్రహ్మవాదులు ప్రశ్నించిరి. ఆ ప్రశ్నకు ఒక బుద్ధిమంతుఁడు ఈ విధముగ సమాధానము చెప్పెను. "భూపతయే స్వాహా", "భువన పతయే స్వాహా" "భూతానాం పతయే స్వాహా" అను మూఁడు మంత్రములచే యజమానుఁడు స్కన్న హవిస్సును అనుమంత్రించవలెను. భూపత్యాది గొప్ప దేవతలను యజమానుఁడు తృప్తి వలచుటచే యజ్ఞమునకు స్కన్నాజ్యమువలన విఘాతము కలిగినను తదనుమంత్రణముచే విఘాతము తొలఁగి యజమానుఁడు ధనవంతులలో శ్రేష్ఠుఁ డగును. (ఈ మంత్రము ప్రాయశ్చిత్త రూపమున స్కన్న హవిస్సునకు అనుమంత్రణమును విధించినది.)

9. అర్థము: అన్వఞ్చౌ పురోడాశౌ యత్–అనుక్రమాగతములైన అగ్నేయాగ్నీషోమీయ పురోడాశములు ఏవి కలవో, ఏతత్ వా–వీని యునికిచేతనే, యజ్ఞస్య–యజ్ఞముయొక్క, జామి–ఆలస్యముకొఱకు, క్రియతే–చేయఁబడు చున్నది. (తత్–అందువలన, యజమానః–యజమానుఁడు,) అజామిత్వాయ–ఆలస్యము లేకుండుటకొఱకు, మిథునత్వాయ–మిథునత్వముకొఱకు, అన్తరా–ఆగ్నేయాగ్నీషోమీయ పురోడాశముల మధ్యమున, ఉపాంశు యాజం యజతి–ఉపాంశు నామక యాగమును చేయవలెను.

తాత్పర్యము: అనుక్రమాగతములైన ఆగ్నేయాగ్నీషోమీయ పురోడాశములు కలవు. వీనివలన యజ్ఞమున కాలస్యము జరుగుచున్నది. ఆ యాలస్య పరిహారము నిమిత్తము, మిథునత్వ సిద్ధికిని, ఆ పురోడాశముల మధ్యమున యజమానుఁడు ఉపాంశు యాగమును జేయవలెను. ఇందు ఒక యాగము పురోడాశ ద్రవ్యకము. ఇంకొకటి ఆజ్య ద్రవ్యకము. కనుక విభిన్న ద్రవ్యకములైన రెండు యాగములకు కలసి మిథునత్వ మేర్పడు చున్నది. ఈ మంత్రము ఉపాంశుయాగ విధాయకము.

10. అర్థము: (పురా–పూర్వము), అగ్నిః–అగ్ని, అముష్మిన్ లోకే–స్వర్గలోకమునందు, ఆసీత్–ఉండెను. యమః–యముఁడు, అస్మిన్–ఈ భూలోకమునందు, ఆసీత్–ఉండెను. (తదా–అప్పుడు), తే దేవాః–ఆ దేవతలు, (ఆ ఇతః)ఏతః–రండు. ఇమౌ–ఈ అగ్నియములను, విపర్యూహామ–విభిన్నస్థానములందు మార్పు చేయుదము, ఇతి–అని, అబ్రువన్–(పరస్పరము ఆహ్వానించుకొనిరి) పలికిరి. అన్నాద్యేన–అన్నాద్యము నెపముచే, దేవాః–దేవతలు, అగ్నిమ్–అగ్నిని, ఉపామన్త్రయన్త–ఆహ్వానించిరి. రాజ్యేన–రాజ్యము నెపముతో, పితరః–పితృదేవతలు, ఉపామన్త్రయన్త–ఆహ్వానించిరి. తస్మాత్–అందువలన, అగ్నిః–అగ్ని, దేవానామ్–దేవతలకు, అన్నాదః–అన్నము నొసఁగువాఁడు, (అభవత్–ఆయెను). యమః–యముఁడు, పితౄణామ్–పితృదేవతలకు, రాజా–రాజు, (అభవత్–ఆయెను). యః–ఏ యజమానుఁడు, ఏవమ్–ఈ విధముగ, వేద–తెలిసికొనెనో, (సః–అతఁడు), రాజ్యమ్–రాజ్యమును, అన్నాద్యమ్–రాజామాత్యాదులు భుజింపనర్హమైన యన్నమును, ప్రాప్నోతి–పొందును. స్విష్టకృతే అగ్నయే–స్విష్టకృ దగ్నికొఱకు, యత్–ఏ హవిస్సును, (యజమానాః–యజమానులు), అవద్యన్తి–అవదానము చేయుచున్నారో, ఏతత్ భాగధేయమ్–ఈ హవిర్భాగమును, (దేవాః–దేవతలు), తస్మై–ఆ యగ్నికొఱకు, ప్రాయచ్ఛన్–ఇచ్చిరి. స్విష్టకృతే అగ్నయే–స్విష్టకృ దగ్నికొఱకు, అవద్యతి యత్–హవి రవదానము చేయుచో, తత్–దానివలన, రుద్రమ్–క్రూరుఁడైన యగ్నిని, భాగధేయేనై వ–ఈయఁబడిన భాగముచేతనే, సమర్ధయతి–(యజమానుఁడు సమృద్ధి కలవానినిగాఁ జేయువాఁడగును.

తాత్పర్యము: పూర్వము ఒకప్పుడు అగ్ని స్వర్గలోకమునందును యముఁడు భూలోకమునందును ఉండిరి. ఆ కారణముచే మనుష్యులకు పాకాదులు జరుగకుండెను. పితృదేవతలకు రాజు లేకుండెను. దేవత లప్పుడు అగ్నియములకు స్థాన వివరివర్తనము చేయ సంకల్పించి వారిలో వారినందఱిని పరస్పరము ఆహ్వానించుకొని అగ్నిని అన్నాద్యము నిత్తుమని భూలోకమునకు పిలిచిరి. పితృరాజ్యము నిత్తుమని యముని స్వర్గలోకమునకు పిలిచిరి. యజమానులు స్విష్టకృ దగ్నికొఱకు అవదానము చేసిన హవిర్భాగమును దేవతలు అగ్ని కొసఁగిరి. కనుక స్విష్టకృదగ్నికై హవిరవదానము చేయవలెను. స్విష్టకృదగ్నికొఱకు హవి రవదానము చేసినచో దానివలన యజమానుఁడు క్రూరుఁడైన అగ్నిని తన కొసఁగిన హవిర్భాగముచేతనే సమృద్ధిమంతునిగా చేసినవాఁ డగును. (అవదానము–హవిస్సును హోమము చేయుటకై స్రుక్కులోనికి తీసికొనుట).

11. అర్థము: సకృత్ సకృత్–(సర్వహవిస్సుల నుండియు) కొంచెము కొంచెము. అవద్యతి–అవదానము చేయవలెను. రుద్రః–రుద్రుఁడు, సకృదివ హి–“ఏక ఏవ రుద్రః” అను శ్రుతి ననుసరించి ఒక్కఁడే కదా! ఉత్తరార్ధాత్–హవిస్సుయొక్క ఉత్తర భాగమునుండి, అవద్యతి–అవదానము చేయవలెను. రుద్రస్య–రుద్రునియొక్క, దిక్–దిక్కు, ఏషాపై–ఈ ఉత్తరపుదే. (ఏవం కృతే సతి–ఇట్లు చేయఁబడగా, యజమానః–యజమానుఁడు), రుద్రమ్–రుద్రుని, స్వాయాం దిశ్యేవ–స్వీయమైన ఈశాన్యదిక్కునందే, నిరవదయతే–సంపూర్ణముగ సంతోష పెట్టినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** "సర్వేషాం హవిషాముత్తరార్ధాత్ సకృత్సకృ దవద్యతి "స్విష్టకృతే" స్విష్టకృదగ్నికొఱకు సర్వ హవిస్సుల యొక్క ఉత్తరార్ధమునుండి కొంచెము కొంచెము అవదానము చేయవలెను అని కల్పసూత్రము ఈ విషయమునే చెప్పుచున్నది. "ఏక ఏవ రుద్రః" అను శ్రుతి ననుసరించి హవిస్సుయొక్క ఉత్తరార్ధమునుండి ఒక్కొక్కభాగము నవదానము చేయవలెను. రుద్రుని దిక్కు ఉత్తరభాగమున నుండును కనుక ఇట్లు చేసిన యజమానుఁడు రుద్రుని స్వీయమైన ఈశాన్యదిక్కునందే సంతోషపఱచినవాఁ డగును.

12. **అర్థము:** చతురవత్తస్య=చతురవత్తముయొక్క, ఆప్త్యై=ప్రాప్తి(సంపత్తి)కొఱకు, ద్విః=రెండు పర్యాయములు, అభి ఘారయతి=(పూర్వోక్తమైన హవిస్సును)అభిఘారము చేయవలెను.

**తాత్పర్యము:** చతురవత్తత్వ సిద్ధికై పూర్వోక్త హవిస్సునందు రెండుమారులు అభిఘారము చేయవలెను. (ఇతర హవిస్సులకువలెఁ బ్రాప్తమైన సకృదభిఘారమును నిషేధించుటకై ద్విరభిఘార మిచట విహిత మైనది. [1]ఉప స్తరణము। [2]హవిరవదానము। [3]ద్విరభిఘారము – కలసి చతురవత్త మగుచున్నది).

13. **అర్థము:** పూర్వాః ఆహుతయః=పూర్వపుఁ బురోడాశాద్యాహుతులు, పశవః వై=పశు స్వరూపములు కదా! అగ్నిః యత్=ఏ యగ్ని కలఁడో. ఏషః=ఈ యగ్ని, రుద్రః=క్రూరుఁడు. పూర్వా ఆహుతీ రభి జుహుయాత్ యత్= పూర్వపు టాహుతులతోఁ గలయు నట్లుగా హోమము చేసినచో, పశూనపి=సర్వపశువులను, రుద్రాయ=ఘాత కుఁడగు రుద్రుని కొఱకు, దద్యాత్=ఇచ్చినవాఁడగును. (తదా=అప్పుడు), యజమానః=యజమానుఁడు, అపశుః=పశు శూన్యుడు, స్యాత్=అగును. (తత్=అందువలన), పూర్వాః ఆహుతీః=పూర్వపు టాహుతులను, అతిహాయ=పరిత్యజించి, పశూనామ్=పశువులయొక్క, గోపీథాయ=రక్షణము కొఱకు, జుహోతి=హోమము చేయవలెను.

**తాత్పర్యము:** పశువువలె ఇష్టార్థ ప్రాపక మగుటచే పూర్వాహుతులు పశు స్వరూపములు కదా! ఈ యగ్ని యను నతఁడు క్రూరుఁడు. యజమానుఁడు పూర్వాహుతులతో కలయునట్లుగా హోమము చేయుచో సర్వ పశువులను ఘాత కుఁడైన రుద్రుని కిచ్చినవాఁ డగును. అప్పు డా యజమానుఁడు పశు శూన్యుఁ డగును. కావున పశువుల రక్షణమునకై యజమానుఁడు పూర్వాహుతులను విడిచి కొంచెము దూరమునందు హోమము చేయవలెను.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]మనుః పృథివ్యా యజ్ఞియ మైచ్ఛత్స ఘృతం నిషి క్త మవిన్దత్సో ఽబ్రవీత్కో ఽస్యేశ్వరో యజ్ఞేఽపి కర్తోరితి తావబ్రూతాం మిత్రావరుణౌ గోరేవాఽఽవ మీశ్వరౌ కర్తోః స్వ ఇతి తౌ తతో గాగ్ం సమైరయతాగ్ం సా యత్ర యత్ర న్యక్రామ త్తతో ఘృతమపీడ్యత తస్మా ద్ఘృత పద్యుచ్యతే తదస్యై జన్మో[2]పహూతగ్ం రథంతరగ్ం సహ పృథివ్యేత్యాహ (౧)ఇయం వై రథంతర మిమామేవ సహాన్నాద్యేనోపహ్వయత [3]ఉపహూతం వామదేవ్యగ్ం సహా న్తరిక్షేణేత్యాహ పశవో వై వామదేవ్యం పశూనేవ సహా న్తరిక్షేణోపహ్వయత [4]ఉపహూతం బృహత్సహ దివేత్యా హైరం వై బృహదిరామేవ సహ దివోపహ్వయత [5]ఉపహూతా స్సప్త హోత్రా ఇత్యాహ హోత్రా ఏవోపహ్వయత [6]ఉపహూతా ధేనుః (౨)సహర్షభేత్యాహ మిథున మేవోపహ్వయత [7]ఉపహూతో భక్ష స్సఖేత్యాహ సోమపీథ మేవోపహ్వయత [8]ఉపహూతాం౩హో ఇత్యాహ ఽఽత్మాన మేవోప హ్వయత [9]ఆత్మాహ్యుపహూతానాం వసిష్ఠ [10]ఇడా ముపహ్వయతే పశవో వా ఇడా పశూనేవోప హ్వయతే చతురుపహ్వయతే చతుష్పాదో హి పశవో [11]మానవీత్యాహ మనుర్హ్యేతామ్ (౩)అగ్రే ఽపశ్య ద్ఘృతపదీత్యాహ యదేవాస్యై పదాద్ఘృత మపీడ్యత తస్మాదేవమాహ మైత్రావరుణీత్యాహ మిత్రావరుణౌ హ్యేనాగ్ం సమైరయతాం [12]బ్రహ్మ దేవకృత ముపహూత మిత్యాహ బ్రహ్మై వోపహ్వయతే [13]దైవ్యా అధ్వర్యవ ఉపహూతా ఉపహూతా మనుష్యా ఇత్యాహ దేవమనుష్యా నేవోపహ్వయతే [14]య ఇమం యజ్ఞమవాన్యే యజ్ఞపతిం వర్ధానిత్యాహ (౪)యజ్ఞాయ చైవ

యజమానాయ చాఽఽశిష మాశాస్త [15]ఉపహూతే ద్యావాపృథివీ ఇత్యాహ ద్యావాపృథివీ ఏవోపహ్వయతే [16]పూర్వజే ఋతావరీ ఇత్యాహ పూర్వజే హ్యేతే ఋతావరీ దేవీ దేవపుత్రే ఇత్యాహ దేవీహ్యేతే దేవపుత్రే [17]ఉపహూతోఽయం యజమాన ఇత్యాహ యజమాన మేవోప హ్వయత [18]ఉత్తరస్యాం దేవయజ్యాయా ముపహూతో భూయసి హవిష్కరణ ఉపహూతో దివ్యే ధామన్నుపహూతః (౨౫)ఇత్యాహ ప్రజా వా ఉత్తరా దేవయజ్యా పశవో భూయో హవిష్క రణగ్ం సువర్గో లోకో దివ్యం ధామే[19]దమసీదమసీత్యేవ యజ్ఞస్య ప్రియం ధామోపహ్వయతే [20]విశ్వమస్య ప్రియముపహూత మిత్యాహాచ్ఛమ్బట్కార మేవోపహ్వయతే ॥ ౬ ॥

(ఆహ ధేనురేతాం వర్ధానిత్యాహ ధామన్నుపహూత శ్చతుస్త్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే సప్తమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: ఈ సప్తమానువాకమునందు ఇడోపాహ్వానవిధి, తన్మంత్రవ్యాఖ్యానము ప్రస్తావించఁబడుచున్నవి. ఇడోపాహ్వాన మంత్రములు "ఉపహూతగ్ం రథన్తరగ్ం సహ పృథివ్యా" ఇత్యాదికములు బ్రాహ్మణమునందలి మూఁడవ కాండమునందు అమ్నాతము లైనవి. ప్రథమమున నిచట ఇడాజన్మ ప్రకారము చూపఁబడుచున్నది.

1. అర్థము: (పురా=పూర్వము) మనుః=మనువు, పృథివ్యాః=భూమియొక్క, (ఉపరి=పై భాగమునందు) యజ్ఞియమ్=యజ్ఞమున కర్హమైన ద్రవ్యమును, ఐచ్ఛత్=కోరెను. (అన్వేషించెను. అన్విష్య=వెదకి) సః=ఆ మనువు, నిషిక్తమ్=(గోపాదాంకితములైన భూప్రదేశములందు) ఉంచఁబడిన, ఘృతమ్=ఆజ్యమును, అవిన్దత్=పొందెను. అస్య=ఈ ఘృతముయొక్క, (స్వరూపమ్=స్వరూపమును), యజ్ఞేఽపి=యజ్ఞమునందుఁగూడ, కర్తోః=వినియోగము చేయుటకు, కః=ఎవఁడు, ఈశ్వరః=సమర్థుఁడు?, ఇతి=అని, సః=ఆ మనువు, అబ్రవీత్=(దేవతల యెదుట) పలికెను. గోరేవ=గోవునకే, కర్తోః=యజ్ఞాంగత్వమును చేయుటకు, ఆవమ్=మేము, ఈశ్వరౌ=సమర్థులము, స్వః= అగుచున్నాము, ఇతి=అని, తౌ మిత్రావరుణౌ=ఆ దేవతలలోనున్న మిత్రావరుణ దేవతలు, అబ్రూతామ్=(సమాధానముగా) పలికిరి, తతః=అటుపిమ్మట, తౌ=ఆ మిత్రావరుణ దేవతలు, గామ్=గోవును, (భూమౌ=భూమియందు) సమైరయతామ్=తీసికొని వచ్చిరి. సా=ఆ గోవు, (భూమౌ=భూమియందు), యత్ర యత్ర=ఎచ్చటెచ్చట, న్యక్రామత్=బాగుగ పాదము నుంచెనో, తతః=ఆ ప్రదేశమునుండి, ఘృతమ్=ఆజ్యము, అపీడ్యత=నిర్గత మైనది. తస్మాత్=అందువలన, (ఇయమ్=ఈ యిడ) ఘృతపదీ=ఘృతపది యని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. తత్=అది, అస్యై=ఈ యిడయొక్క జన్మ=ఉత్పత్తి విధము.

తాత్పర్యము: పూర్వము మనువు భూమియందు యజ్ఞమునకు యోగ్యమైన పదార్థమునకై అన్వేషించి గోపదాంకితము లయిన భూ ప్రదేశములందు ఆజ్యమును చూచెను. ఈ గోపద చిహ్నితము లయిన ప్రదేశములందలి ఆజ్యమును లౌకిక భోజనాదికములందు ఉపయోగించు విధముగ యజ్ఞమునందు ఉపయోగించుటకు ఎవరు సమర్థులు?, అని మనువు దేవతలను ప్రశ్నించెను. అప్పుడు మిత్రావరుణ దేవతలు "గో ఘృతమునే కాదు, గోవునే యజ్ఞాంగముగాఁ జేయుటకు సమర్థులము" అని పలికి గోవును భూమియందు తీసికొని వచ్చిరి. ఇడా రూప గోవు భూమియం దెచ్చటెచ్చట అడుగుల నిడెనో, ఆ యా యడుగు లుంచిన ప్రదేశములందు ఘృతము స్రవించెను. ఈ యిడా రూప గోవు పాదములనుండి ఘృతము స్రవించుటచే ఈ యిడ ఘృతపది యని వ్యవహార మేర్పడినది. (కర్తోః=కర్తుమ్. ఆవమ్=ఆవామ్.)

2. అర్థము: పృథివ్యా సహ=భూమితో కూడ, రథన్తరమ్=రథంతర సామము (స్తోత్రవిశేషము), ఉపహూతమ్=దగ్గఱకు ఆహ్వానింపఁబడినది, ఇతి=అని, ఆహ="ఉపహూత" మిత్యాది మంత్రము చెప్పినది. ఇయం వై=ఈ భూమియే, రథన్తరమ్=రథంతర సామము. ఇమామేవ=ఈ భూమినే, అన్నాద్యేన సహ=అన్నాద్యముతో కూడ, ఉపహ్వయతే=ఆహ్వానించుచున్నారు, (ఇతి=అని, ఆహ=ఉపహూత మిత్యాది మంత్రము చెప్పినది).

తాత్పర్యము: స్తోత్ర సామములలో రథంతర సామము మొదటిది. ముల్లోకములందు భూమి మొదటిది. రథంతర సామము పృథివితో కూడ సమీపమున నుండుటకు వీలగునట్లు ఆహ్వానింపఁబడినది. ఈ భూమియే రథంతర సామము. మంత్ర గతమైన పృథివి శబ్దముచేత పృథివీ కార్యమైన అన్నాద్యము వివక్షిత మైనది. అనఁగా ఈ భూమినే అన్నాద్యముతో కూడ నాహ్వానించుచున్నారని 'ఉపహూత" మిత్యాది మంత్రము చెప్పినది. (అన్నాద్యము=రాజామాత్యాదులు భుజింప నర్హమైన యన్నము.)

3. అర్థము: అంతరిక్షేణ సహ=అంతరిక్షముతో కూడ, వామదేవ్యమ్=వామదేవ్య సామము, ఉపహూతమ్=సమీపమున నుండుటకు వీలగునట్లు అహ్వానింపఁబడినది, ఇతి=అని, ఆహ=ఉపహూత మిత్యాది మంత్రము చెప్పినది. పశవః వై=పశువులే, వామదేవ్యమ్=వామదేవ్య సామము. అన్తరిక్షేణ సహ=అంతరిక్షముతో కూడ, పశూనేవ=పశువులనే, ఉపహ్వయతే=సమీపమున కాహ్వానించుచున్నారు. (ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పినది.)

తాత్పర్యము: స్తోత్ర రూప సామములలో వామదేవ్య సామము కలదు. అంతరిక్షముతో కూడ వామదేవ్య సామము ఆహ్వానింపఁబడినది. అనఁగా వామదేవ్యసామ సాధ్యము లయిన పశువులే వామదేవ్య సామమనియు, వామదేవ్య సామము సమీపమునకు ఆహ్వానింపఁబడుటచే, పశువులే అంతరిక్షముతో కూడ నాహ్వానింపఁబడినట్లు అర్థ మని ఈ వాక్యము వివరించుచున్నది.

4. అర్థము: దివా సహ=ద్యులోకముతో కూడ, బృహత్='బృహత్' అను సామము, ఉపహూతమ్=సమీపమున కాహ్వానింపఁబడినది, ఇతి=అని, ఆహ="ఉపహూతం బృహత్" ఇత్యాది మంత్రము చెప్పినది. ఐరం వై=వృష్టి సంబంధ మైనదే, బృహత్='బృహత్' సామము. (తత్=ఆ కారణమువలన,) ఇరామేవ=వృష్టినే, దివా సహ=ద్యులోకముతో కూడ, ఉపహ్వయతే=సమీపమునకు ఆహ్వానించుచున్నారు. (ఇతి=అని, "ఉపహూతం బృహత్" ఇత్యాది మంత్రము చెప్పినది.)

తాత్పర్యము: ఇడోపాహ్వాన విధి మంత్రములలోనిది "ఉపహూతం బృహత్" ఇత్యాది మంత్రము. బృహత్ సామము వృష్టి సంబంధియే కావున, వృష్టినే ద్యులోకముతో కూడ ఆహ్వానించుచున్నారని, పై మంత్రమున కర్థ మని తాత్పర్యము.

5. అర్థము: సప్త హోత్రాః=ఏడుగురు హోతలు (ఋత్విజులు), ఉపహూతాః=సమీపమునకు ఆహ్వానింపఁబడిరి, ఇతి=అని, ఆహ=ఉపహూతాః" ఇత్యాది మంత్రము చెప్పినది. హోత్రాః ఏవ=అశ్వలాయన మహర్షి చెప్పిన హోత, ప్రశాస్త, బ్రాహ్మణాచ్ఛంసి, పోత, నేష్ట, అగ్నీధ్రుఁడు, అచ్ఛావాకుఁడు, అను నేడుగురు ఋత్విజులనే, ఉపహ్వయతే=ఆహ్వానించుచున్నారు; (ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పినది.)

తాత్పర్యము: "ఉపహూతా స్సప్తహోత్రాః" అను మంత్రము హోత ప్రశాస్త్రిత్యాది సప్త ఋత్విజుల నుపాహ్వానము చేయుచున్నారను నర్థమును చెప్పినది.

6. అర్థము: ధేనుః=ధేనువు, ఋషభా సహ=(ఋషభేన సహ)వృషభముతోఁ గూడ, ఉపహూతా=అహ్వానింపఁబడినది; ఇతి=అని, ఆహ=ఉపహూతా ధేను రిత్యాది మంత్రము చెప్పినది. మిథునమేవ=మిథునమునే, ఉపహ్వయతే=ఆహ్వానించుచున్నారు. (ఇతి=అని, ఆహ=పై మంత్రము చెప్పుచున్నది.)

తాత్పర్యము: వృషభముతోఁ గూడ ధేనువు ఆహ్వానింపఁబడుటచే ధేను వృషభముల మిథునమునే ఆహ్వానించుచున్నారను నర్థము దీనివలన స్పష్ట మగుచున్నది. ("ఋషభేన" అను నర్థమున "ఋషభా" అని ప్రయుక్తమైనది- ఇది వైదికైక ప్రయోగము.)

7. అర్థము: భక్షః సఖా=భక్షణమునందు మిత్రమైన సోమము, ఉపహూతః=అహ్వానింపఁబడినది, ఇతి=అని, ఆహ=చెప్పుటచే, సోమపీథమేవ=సోమపానమునే, ఉపహ్వయతే=అహ్వానించుచున్నారు; (ఇతి=అని, అర్థః=అర్థము).

తాత్పర్యము: భక్షణమునందు మిత్రమైన సోమమును అహ్వానించుటచే స్వోపకారకమైన సోమపానమునే అహ్వానించుచున్నారని యర్థము వ్యక్త మగుచున్నది.

8. అర్థము: ఉపహూతామ్ హో౩ ఇతి=అహ్వానింపఁబడినది హో౩అని, ఆహ=చెప్పుటచే, ఆత్మానమేవ=తనను, (ఇడా స్వరూపమునే,) ఉపహ్వయతే=అహ్వానించుచున్నారు; (ఇతి=అని, అర్థః=అర్థము.)

తాత్పర్యము: మంత్రమునందున్న "హో౩" అను ప్లుతాంత హో శబ్దము ఇడా స్వరూప వాచక మనియు, ప్లుతము దూరాదాహ్వానమును చెప్పుటయందే గాక ఆదరార్థమునందుఁ గూడ నుపయుక్త మైనదని భావము.

9. అర్థము: ఉపహూతానామ్=అహూతములైన రథంతరాదులలో, ఆత్మా=ఆత్మ, వసిష్ఠః హి=ఉపవాసయిత్రుతమము కదా!

తాత్పర్యము: ఆహూతములైన రథంతర సామ ప్రభృతి సోమములవలకుఁ గల వానిలో ఆత్మ అత్యంతము ఉపవసింపఁ జేయుటలో ముఖ్య మైనది కదా! కావున ఆత్మకుఁ గూడ నాహ్వానము సముచితమని భావము.

10. అర్థము: ఇడామ్=ఇడను, ఉపహ్వయతే=సమీపమున కాహ్వానించుచున్నారు. పశవః వా=పశువులే, ఇడా=ఇడ. (తేన=ఆ యిడోపాహ్వానముచేత) పశూనేవ=పశువులనే, ఉపహ్వయతే=సమీపమునకు ఆహ్వానించుచున్నారు. చతుః ఉపహ్వయతే=("ఇడోపహూతా", "ఉపహూతేడా" అను రెండింటిని ద్విరావృత్తము చేయుటచే,) నాలుగు పర్యాయములు ఇడను ఆహ్వానించవలెను. పశవః=పశువులు, చతుష్పాదః హి=నాలుగు పాదములు కలవి కదా!

తాత్పర్యము: "ఇడోపహూతా" అను వాక్యముచే ఇడను ఆహ్వానించుచున్నారు. పశువులే ఇడ. ఆ వాక్యమును ద్విరావృత్తము చేసి ఇడ నాహ్వానము చేయవలెను. పశువులు నాలుగు పాదములు కలవి కనుక ఆ విధముగ నాహ్వానించుట యుక్తము.

11. అర్థము: మనుః=మనువు, ఏతామ్=ఈ గోరూప ధారిణియగు ఇడా దేవతను, అగ్రే=ప్రథమమున, అపశ్యత్ హి=చూచెను కదా! (తతః=అందువలన,) మానవీ ఇతి=ఇడ మనుసంబంధిని యని, ఆహ=ఆ మంత్రము చెప్పెను. ఘృతపదీ ఇతి=ఇడ ఘృతపది యని, ఆహ=చెప్పెను. యదేవ=ఏ కారణముచేతనైతే, అస్యై=ఈ గోవు యొక్క (షష్ఠ్యర్థే చతుర్థీ), పదాత్=పాదమునుండి, ఘృతమ్=ఆజ్యము, అపీడ్యత=స్రవింపఁ జేయఁబడినదో, తస్మాత్=ఆ కారణమువలన, ఏవమ్=ఈ విధముగ (ఘృతపది యని), ఆహ=చెప్పెను. మిత్రావరుణౌ=మిత్రావరుణ దేవతలు, ఏనామ్=ఈ గోరూప ధారిణియగు ఇడను, సమైరయతామ్ హి=భూమియందు తీసికొని వచ్చినారు కదా; (తతః=అందువలన), మైత్రావరుణీ ఇతి=ఇడ మిత్రావరుణ దేవతల సంబంధిని యని, ఆహ=పై మంత్రము చెప్పెను.

తాత్పర్యము: ప్రథమమున మనువు గోరూప ధారిణి యగు నిడను చూచుటచే ఇడ మానవి యనఁబడుచున్నది. ఘృతము గోపాదాంకిత ప్రదేశమునందు స్రవించుటచే ఇడ ఘృతపది యని వ్యవహరింపఁబడుచున్నది. మిత్రావరుణ దేవతలు గోరూప ధారిణియైన యిడను భూమియందు సంచరింపఁజేసినారు కావున ఇడ మైత్రావరుణి యని వ్యవహరింపఁబడుచున్నది.

12. అర్థము: దేవకృతమ్=దేవతలచేఁ జేయఁబడిన, బ్రహ్మ=పరివృఢమైన, ఉపహూతమ్=ఉపాహ్వానము, ఇతి=అని, ఆహ=చెప్పుటచే, బ్రహ్మైవ=ఆ పరివృఢ కర్మనే, ఉపహ్వయతే=ఉపాహ్వానము చేయుచున్నారు. (ఇతి=అని, అర్థః=అర్థము.)

తాత్పర్యము: పూర్వము దేవతలు చేసిన ఉపాహ్వాన రూపమైన యే పరివృఢ కర్మ కలదో, ఆ కర్మనే ఆహ్వానము చేయుచున్నారని ఈ వాక్యము స్పష్టము చేయుచున్నది.

13. అర్థము: దైవ్యాః=దేవ సంబంధులైన, అధ్వర్యవః=అధ్వర్యులు, ఉపహూతాః=ఉపాహ్వానము చేయఁబడిరి. మనుష్యాః=మనుష్య రూపులైన, అధ్వర్యవః=అధ్వర్యులు, ఉపహూతాః=ఉపాహ్వానము చేయఁబడిరి. ఇతి=అని, ఆహ='దైవ్యా' ఇత్యాది మంత్రము చెప్పినది. (తతః=అందువలన), దేవ మనుష్యానేవ=దేవ మనుష్య సంబంధులగు అధ్వర్యులనే, ఉపహ్వయతే=ఉపాహ్వానము చేయుచున్నారు. (అని యర్థము.)

తాత్పర్యము: "అశ్వినౌ హి దేవానా మధ్వర్యూ ఆస్తామ్" ఇత్యాది శ్రుతులందు అశ్వినీ దేవతలు దేవతల కధ్వర్యులుగా వర్ణింపఁబడిరి. "దైవ్యా అధ్వర్యవః" ఇత్యాది మంత్రము దేవతలకు సంబంధించిన అధ్వర్యులు, ప్రస్తుత కర్మలందలి మనుష్య రూపులైన అధ్వర్యులును ఉపాహ్వానము చేయఁబడినారని చెప్పుటచే దేవ మనుష్యాధ్వర్యుల నుపాహ్వానము చేయుచున్నారని తాత్పర్యము.

14. అర్థము: యే=ఏ దేవతాధ్వర్యులు, యే=ఏ మనుష్యాధ్వర్యులును, (ఉపహూతాః=ఉపాహ్వానము చేయఁబడిరో, తే సర్వే=వారందఱు) ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, అవాన్=(అవన్తు) రక్షింతురు గాక. యజ్ఞపతిమ్=యజ్ఞకర్తను, వర్ధాన్=(వర్ధయన్తు) వృద్ధి నొందింతురు గాక, ఇతి=అని, ఆహ=(ఈ మంత్రము) చెప్పినది. (తేన=ఆ చెప్పుటచే), యజ్ఞాయ చ=యజ్ఞము కొఱకును, యజమానాయ చైవ=యజమానుని కొఱకును, ఆశిషమ్=ఆశీస్సును, ఆశాస్తే=కోరుచున్నది. (అని యర్థము.)

తాత్పర్యము: ఉపహూతులైన దేవ మనుష్యాధ్వర్యు లందఱును యజ్ఞమును రక్షింతురు గాక. యజమానుని వృద్ధి నొందింతురు గాక, అను నర్థము గల "య ఇమమ్" ఇత్యాది మంత్రము యజ్ఞమునకు యజమానునకును ఆశీస్సును కోరుచున్నదని చెప్పుచున్నది. ("అవాన్", "వర్ధాన్" ఇవి వైదికైక ప్రయోగములు.)

15. అర్థము: ద్యావా పృథివీ=ద్యావా భూములు, ఉపహూతే=ఉపాహ్వానము చేయఁబడినవి, ఇతి=అని, ఆహ=చెప్పుటచే, ద్యావాపృథివీ ఏవ=ద్యావా భూములనే, ఉపహ్వయతే=ఉపాహ్వానము చేయుచున్నారు. (అని యర్థము.)

తాత్పర్యము: ద్యావా పృథివీ దేవతలు సమీపమున కాహ్వానింపఁబడినారు అను నర్థము గల "ఉపహూతే ద్యావాపృథివీ" ఇత్యాది మంత్రము ద్యావా పృథివీ దేవతలనే ఉపాహ్వానము చేయుచున్నారని చెప్పుచున్నది.

16. అర్థము: ఋతావరీ=ద్యావా పృథివులు, పూర్వజే=దేవ మనుష్యాద్యుత్పత్తికంటె పూర్వమే పుట్టినవి, ఇతి=అని, ఆహ=ఈ మంత్రము చెప్పుటచే, ఏతే=ఈ, ఋతావరీ=ద్యావా పృథివులు, పూర్వజే హి=దేవ మనుష్యాద్యుత్పత్తి కంటె పూర్వమే పుట్టినవి కదా! (అపి చ=మఱియు), దేవీ=దేవతా స్వరూపములు (అని స్పష్ట మగుచున్నది). దేవపుత్రే=(ద్యావా పృథువులు), దేవతలు పుత్రులుగా కలవి, ఇతి=అని, ఆహ=(ఈ మంత్రము) చెప్పుటచే, దేవీ=దేవతా స్వరూపములైన, ఏతే=ఈ ద్యావా పృథివులు, దేవపుత్రే హి=దేవతలు పుత్రులుగా కలవి కదా!

తాత్పర్యము: ఋత మనఁగా యజ్ఞము. ఆ యజ్ఞము ఈ ద్యావా పృథివులయందు వర్తించును గావున ఋతావరీ యనఁగా ద్యావాపృథివులని యర్థ మేర్పడుచున్నది. అట్టి ఈ ద్యావాపృథివులు దేవ మనుష్యాదులకంటె పూర్వమే పుట్టినవి అని ఈ మంత్రము చెప్పుచున్నది. ఈ ద్యావా పృథువులు కేవలము ఋత్విగ్రూపులే కాక దేవతా స్వరూపులు కూడ నని ఈ మంత్రము చెప్పుచున్నది. "దేవపుత్రే" అను మంత్రము ద్యావా పృథివులకు దేవతలు పుత్రులనియు చెప్పుచున్నది. కావున ఈ ద్యావా పృథివులు దేవతా స్వరూపులు, దేవతలు పుత్రులుగాఁ గలవియు నని తెలియుచున్నది.

17. అర్థము: అయమ్=ఈ, యజమానః=యజమానుఁడు, ఉపహూతః=ఆహ్వానించఁబడినవాఁడు. ఇతి=అని, ఆహ= "ఉపహూతోఽయం యజమానః" అను మంత్రము చెప్పినది. యజమాన మేవ=యజమానునే, ఉపహ్వయతే=ఉపాహ్వానము చేయుచున్నారు. (ఇతి=అని, అర్థః=అర్థము.)

తాత్పర్యము: 'ఉపహూతోఽయం యజమానః' అను మంత్రమునందలి యజమాన శబ్దమునకు యజమానుఁడనియే యర్థము. కాని "యజమానః ప్రస్తరః" అను వాక్యమునందువలె ప్రస్తరాద్యర్థాంతర లక్షకము కాదు, అని భావము.

18. అర్థము: ఉత్తరస్యాం దేవయజ్యాయామ్=సోమయాగ రూపమైన ఉత్తర దేవయాగమునందు, ఉపహూతః=ఉపాహ్వానము చేయఁబడినది. భూయసి=అధికమైన, హవిష్కరణే=హవిష్కరణమునందు, ఉపహూతః=ఉపాహ్వానము చేయఁబడినది. దివ్యే=దేవతా సంబంధమైవ, ధామన్=స్థానమునందు, ఉపహూతః=ఉపాహ్వానము చేయఁబడినది. ఇతి=అని, ఆహ="ఉత్తరస్యామ్" ఇత్యాది మంత్రము చెప్పినది. ప్రజా వా=ప్రజయే, దేవయజ్యా=ఉత్తర దేవయాగ స్వరూపము. పశవః=పశువులు, భూయః హవిష్కరణమ్=అధికమైన హవిష్కరణము. సువర్గః లోకః=స్వర్గలోకము, దివ్యం ధామ=దేవ సంబంధియగు స్థానము.

తాత్పర్యము: "ఉత్తరస్యాం దేవయజ్యాయా" మిత్యాది మంత్రమునందలి ఉత్తర దేవయజ్యాది పదములు ఈ వాక్యమునందు వివరింపఁబడినవి. సోమయాగ రూపమైన ఉత్తర దేవయాగము ప్రజా హేతు వగుటచే ప్రజారూప మనియు, ఈ యిష్టియందే బహు హవిష్కరణము పశు హేతు వగుటచే హవిష్కరణము పశు స్వరూప మనియు స్వర్గలోకము దివ్య ధామము అనియు వివరింపఁబడినవి.

19. అర్థము: ఇదమ్=ఈ నిరూఢ పశుబంధ రూప కర్మను, (చికీర్షుః) అసి=చేయ నిచ్ఛ కలవాఁడ వగుచున్నావు. ఇమ్=ఈ సోమయాగరూప కర్మను, (చికీర్షుః) అసి=చేయ నిచ్ఛ కలవాఁడ వగుచున్నావు. ఇత్యేవ=అనియే, యజ్ఞస్య=యజ్ఞమునకు, ప్రియం ధామ=ప్రియమైన స్థానమును గూర్చి, (యజమానః=యజమానుఁడు,) ఉపహ్వయతే=సమీపమున కాహ్వానించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ నే నిచ్చు హవిస్సును దేవతలు భుజింతురు గాక అని చెప్పుటకు దర్శపూర్ణమాస కర్మయందు యజమానుఁడు దేవతల నాహ్వానించుచున్నాఁడని మాత్రమే చెప్ప నవసరము లేదు. నిరూఢ పశుబంధరూప కర్మ, సోమయాగరూప కర్మ మొదలగు సర్వకర్మానుష్ఠాన వివక్షచే యజ్ఞమునకు ప్రియమైన స్థానమును గూర్చి యజమానుఁడు దేవతలను ఆహ్వానించుచున్నాఁడని వ్యక్త మగుచున్నది.

20. అర్థము: అస్య=ఈ యజమానునకు, ప్రియమ్=ఇష్టమైనది, విశ్వమ్=సర్వము, ఉపహూతమ్=సమీపమునకు ఆహ్వానింపఁబడినది, ఇతి ఆహ=అని చెప్పెను. (తతః=అందువలన) అచ్ఛమ్బట్కారమేవ=వైయర్థ్యము లేని విధముగనే, (యజమానః=యజమానుఁడు) ఉపహ్వయతే=సమీపమున కాహ్వానింపఁబడుచున్నాఁడు. (ఛంబట్కారము=అపేక్షితార్థమును నిగరణము చేయుటచే కలుగు అనుష్ఠాన వైయర్థ్యము. అట్టి అనుష్ఠాన వైయర్థ్యము లేకుండుట అచ్ఛమ్బట్కారము).

తాత్పర్యము: ఈ యజమానునకు ప్రియమైన సర్వము ఉపహూత మైనదని చెప్పుటచే అచ్ఛమ్బట్కారముగనే యజమానుఁడు ఉపహూతుఁ డయ్యెనని భావము.

సప్తమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ఽష్టమోఽనువాకః ।

మూలము: [1]పశవో వా ఇడా స్వయ మాదత్తే కామమేవా ఽఽత్మనా పశూనా మాదత్తే న హ్యన్యః కామం పశూనాం ప్ర యచ్ఛతి [2]వాచస్పతయే త్వా హుతం ప్రాశ్నామీత్యాహ వాచమేవ భాగధేయేన ప్రీణాతి సదసస్పతయే త్వా హుతం ప్రాశ్నామీత్యాహ స్వగాకృత్యై [3]చతురవత్తం భవతి హవిర్వై చతురవత్తం పశవ శ్చతురవత్తం [4]యద్ధోతా ప్రాశ్నీయా ద్ధోతా (౧) ఆర్తి మార్ఛే ద్యదగ్నౌ జుహుయా ద్రుద్రాయ పశూనపి దధ్యా దపశు ర్యజమాన స్స్యా ద్వాచస్పతయే త్వా హుతం ప్రాశ్నామీత్యాహ పరోక్షమేవైన జ్జుహోతి సదసస్పతయే త్వా హుతం ప్రాశ్నామీత్యాహ స్వగాకృత్యై [5]ప్రాశ్నన్తి తీర్థ ఏవ ప్రాశ్నన్తి దక్షిణాం దదాతి తీర్థ ఏవ దక్షిణాం దదాతి [6]వి వా ఏతద్యజ్ఞమ్ (౨)ఛిన్దన్తి యన్మధ్యతః ప్రాశ్నన్త్యద్భి ర్మార్జయన్త ఆపో వై సర్వా దేవతా దేవతాభిరేవ యజ్ఞగ్ం సం తన్వన్తి [7]దేవా వై యజ్ఞా ద్రుద్ర మన్తరాయన్త్స యజ్ఞ మవిధ్యత్తం దేవా అభి సమగచ్ఛన్త కల్పతాం న ఇదమితి తేఽబ్రువ న్త్స్విష్టం వై స ఇదం భవిష్యతి యదిమగ్ం రాధయిష్యామ ఇతి తత్స్విష్టకృత స్స్విష్టకృత్త్వం తస్యాఽఽవిద్ధం నిః (౩)అకృన్తన్యవేన సమ్మితం తస్మాద్యవమాత్ర మవద్యే [8]ద్యజ్జ్యాయో ఽవద్యే ద్రోపయే త్తద్యజ్ఞస్య [9]యదుప చ స్తృణీయాదభి చ ఘారయే దుభయత స్సగ్ంశ్వాయి కుర్యా దవదాయాభి ఘారయతి ద్వి స్సం పద్యతే ద్విపా ద్యజమానః ప్రతిష్ఠిత్యై [10]యత్తిరశ్చీన మతిహరే దనభివిద్ధం యజ్ఞస్యాభి విధ్యేదగ్రేణ పరిహరతి తీర్థేనైవ పరి హరతి

[11]తత్పూష్ణే పర్యహరన్తత్ (౪)పూషా ప్రాశ్య దతో ఽరుణ త్తస్మా త్పూషా ప్రపిష్టభాగో ఽదన్తకో హి తం దేవా అబ్రువ న్వివా అయ మార్ధ్యప్రాశిత్రయో వా అయ మభూదితి తద్బృహస్పతయే పర్యహరన్త్సో ఽబిభే ద్బృహస్పతి రిత్థం వావ స్య ఆర్తిమారిష్యతీతి [12]స ఏతం మంత్ర మపశ్య త్సూర్యస్య త్వా చక్షుషా ప్రతి పశ్యామీత్యబ్రవీన్న హి సూర్యస్య చక్షుః (౫)కించన హినస్తి సో ఽబిభే[13]త్ప్రతిగృహ్ణన్తం మా హిగ్ంసిష్యతీతి దేవస్య త్వా సవితుః ప్రసవే ఽశ్వినో ర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం ప్రతి గృహ్ణామీత్యబ్రవీ త్సవితృ ప్రసూత ఏవైన ద్బ్రహ్మణా దేవతాభిః ప్రత్యగృహ్ణా[14]త్సో ఽబిభే త్ప్రాశ్నన్తం మాహిగ్ంసిష్యతీత్యగ్నే స్త్వాఽఽస్యేన ప్రాశ్నామీత్యబ్రవీన్న హ్యగ్నే రాస్యం కించన హినస్తి సో ఽబిభేత్ (౬)ప్రాశితం మా హిగ్ంసిష్యతీతి బ్రాహ్మణస్యోదరేణేత్యబ్రవీన్న హి బ్రాహ్మణస్యోదరం కించన హినస్తి బృహస్పతే ర్బ్రహ్మణేతి స హి బ్రహ్మిష్ఠో [15]ఽప వా ఏతస్మా త్ప్రాణాః క్రామన్తి యః ప్రాశిత్రం ప్రాశ్నాత్యద్భి ర్మార్జయిత్వా ప్రాణాన్త్సం మృశతే ఽమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథాస్థానముప హ్వయతే ॥ ౭ ॥ (పాశ్నీయాద్దోతా యజ్ఞం నిరహర తచ్చక్షురాశ్యం కించన హినస్తి సోఽబిభే చ్చతుశ్చత్వారిగ్ంశచ్చ) ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే ఽష్టమోఽనువాకః

## వేదార్థదీపిక

**అవతారిక:** సప్తమానువాకమునందు ఇడోపహ్వానము చెప్పఁబడినది. ఈ యష్టమానువాకమునందు ఇడా భక్షణము, ప్రాశిత్ర భక్షణము రెండును చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: పశవః వా=పశువులే, ఇడా=ఇడ. హోతా=హోత యను ఋత్విజుఁడు, స్వయమ్=స్వయముగా, అదత్తే= (ఇడను హస్తములోనికి) తీసికొనవలెను. (ఏవం చేత్=ఇట్లైనచో, హోతా=హోత), పశూనామ్=పశువులయొక్క, కామమేవ=అభిలషితార్థమునే, ఆదత్తే=తీసికొనినవాఁ డగుచున్నాఁడు. అన్యః=(హోతృ భిన్నుఁడు,) ఇతరుఁడు, పశూనామ్=ఇడారూప పశువులకు, కామమ్=కోరికను, న ప్ర యచ్ఛతి=ఇచ్చుట లేదు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు తూర్పుదిక్కున పశ్చిమ దిగభిముఖుఁడై హోతృ హస్తమునందు ప్రథమమున ఇడనుండి కొంత భాగము తీసి యుంచవలెను. పిమ్మట మిగిలిన ఇడాభాగమును హోతయే స్వయముగ హస్తములోనికి గ్రహించవలయునని కల్పసూత్రము చెప్పుచున్నది. పశువులే ఇడా స్వరూపము. హోత ఆ యిడను స్వయముగ హస్తమునందు గ్రహించవలెను. ఇట్లు చేసినచో హోత పశువుల కభిలషితార్థమును స్వీకరించినవాఁ డగును. మఱియొక ఋత్విజుఁడు పశువుల కభిలషితార్థము నిచ్చుటకు సమర్థుఁ డగుట లేదు. (ఈ వాక్యము హోతకు అవదానమును విధించుచున్నది. (అవదానము=తీసికొనుట.)

2. అర్థము: (హే పురోడాశ!=ఓ పురోడాశమా!) వాచస్పతయే=ఇడోపాహ్వాన రూప వాక్కునకు హేతువైన జీవాత్మకొఱకు, హుతమ్=హుతమైన, త్వా=నిన్ను, ప్రాశ్నామి=భక్షించుచున్నాను. ఇతి=అని, ఆహ='వాచస్పతయే' ఇత్యాది మంత్రము చెప్పినది. (అనేన=ఈ మంత్రోచ్చారణముతో,) భాగధేయేన=పురోడాశ భాగము నిచ్చుటచే, వాచమేవ=వాగ్దేవతనే, ప్రీణాతి=(యజమానుఁడు) సంతోష పఱచుచున్నాఁడు. సదసస్పతయే= యజ్ఞసభకు హేతువైన జీవాత్మకొఱకు, హుతమ్=హుతమైన, త్వా=నిన్ను (పురోడాశమును) ప్రాశ్నామి= భక్షించుచున్నాను, ఇతి=అని, ఆహ='సదసస్పతయే' ఇత్యాదిమంత్రము చెప్పుటచే, (పురోడాశః=పురోడాశము) స్వగాకృత్యై=సొంతము చేయుటకొఱకు (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: (ఈ వాక్యము ఇడాభాగ ప్రాశన మంత్రములకు వివరణాత్మకము.) ఓ పురోడాశమా! వాచస్పతికై హుతమైన నిన్ను భక్షించుచున్నానని చెప్పుటచే వాచస్పతి దేవతకు పురోడాశ భాగము నిచ్చి యజమానుఁడు వాగ్దేవతను సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు. సదస్సు అనఁగా యజ్ఞసభ. యజ్ఞసభకు హేతువైన జీవాత్మకొఱకు హుతమైన పురోడాశమును భక్షించుచున్నానని చెప్పుటచే పురోడాశమునకు స్వోదరకృతత్వము సంభవించుచున్నది.

3. అర్థము: (హోతుః హస్తే=హోతయొక్క హస్తమునందు), చతురవత్తం భవతి=హవిరవదానము నాలుగు పర్యాయములు చేయవలయును. హవిః=ప్రధాన హవిస్సు, చతురవత్తమ్=నాలుగు పర్యాయములు అవదానము చేయఁబడినది. పశవః=పశువులు, చతురవత్తమ్=నాలుగు పాదములు కలవి కావున చతుస్సంఖ్యా సాదృశ్యము కలవి.

తాత్పర్యము: హోత నాలుగు మారులు హస్తములోనికి ఇడను తీసికొనవలెను. ప్రధాన హవిస్సు చతు రవదానము చేయఁబడినది. పశువులు నాలుగు పాదములు కల వగుటచే చతుస్సంఖ్యా సాదృశ్యము ఏర్పడినది. (ఈ వాక్యము చతు రవదాన విధాయకము.)

4. అర్థము: హోతా=హోత, యత్ ప్రాశ్నీయాత్=దేవతా రూపమైన యిడను భక్షించు నెడల, ఆర్తిమ్=మరణమును, ఆర్ఛేత్=పొందును. అగ్నౌ=అగ్నియందు, యత్ జుహుయాత్=హోమము చేయుచో, రుద్రాయ=రుద్ర దేవతకొఱకు, పశూనపి=పశువులను గూడ, దధ్యాత్=సమర్పించినవాఁ డగును. (తదా=అప్పుడు), యజమానః=యజమానుఁడు, అపశుః=పశుహీనుఁడు, స్యాత్=అగును. వాచస్పతయే=ఇడోపాహ్వాన రూప వాక్కునకు హేతువైన జీవాత్మకొఱకు, హుతమ్=హుతమైన, త్వా=నిన్ను. (పురోడాశమును,) ప్రాశ్నామి=భక్షించుచున్నాను, ఇతి=అని, ఆహ=చెప్పుటచేత, ఏనత్=ఈ పురోడాశ రూప హవిస్సును, పరోక్షమేవ=పరోక్షముగానే, (యజమానః=యజమానుఁడు,) జుహోతి=హోమము చేసినవాఁ డగును. "సదసస్పతయే హుతం త్వా ప్రాశ్నామీత్యాహ స్వగాకృత్యై" – దీని యర్థము 2వ వాక్యమున చెప్పఁబడినది.

తాత్పర్యము: హోత దేవతా రూపమైన ఇడను భక్షించినచో మరణము నొందును. ఇడాభక్షణమును పరిత్యజించి ఆ యిడా భాగము నగ్నియందు హోమము చేసినచో ఇడారూప గవాది పశువులను అగ్నిరూప క్రూర రుద్రునికి సమర్పించినవాఁ డగును. అప్పుడు యజమానుఁడు పశు విహీనుఁ డగును. అందువలన ''వాచస్పతయే త్వా హుతమ్'' అని మొదట చెప్పి పిమ్మట ఇడా భక్షణము చేసినచో సాక్షాత్తు అగ్నియందు హుత మగుట లేదు. వాచస్పతి వ్యవధానముచే పరోక్షముగనే హుత మగుటచే రుద్రునకు పశు సమర్పణము చేసిన ట్లగుట లేదు. ఆ విధముగ ఈ హోత కూడ ఇడను సాక్షాత్తుగ భక్షించుట లేదు. ఇతరునకై హుత మైన దానినే భక్షించుటచే ఇడా ప్రాశన ప్రయుక్త మరణ దోషము సంభవించదు. ఈ భక్షిత మైనది స్వాత్మగతముగ స్థాపించుటకై ''సదసస్పతయే త్వా హుతం ప్రాశ్నామి" అని పఠించవలెను.

5. అర్థము: ప్రాశ్నన్తి=(యజమానునితోఁ గూడ అయిదుగురు ఋత్విజులు ఇడను) భక్షించవలెను. తీర్థే ఏవ=యాగోత్తరణ సమయమునందే, ప్రాశ్నన్తి=(ఇడను) భక్షించవలెను. దక్షిణాం దదాతి=(ఋత్విజులు ఇడా ప్రాశనము చేయఁగానే యజమానుఁడు ఋత్విజులకు) దక్షిణ నిచ్చినవాఁ డగును. తీర్థే ఏవ=ప్రధాన యాగోత్తరణ సమయమునందే, దక్షిణామ్=దక్షిణను, దదాతి=ఈయవలెను.

తాత్పర్యము: "యజమాన పఞ్చమాః ఇడాం ప్రాశ్నన్తి" అను కల్పసూత్రోక్త విషయమునే ఈ మంత్రము విధించుచున్నది. యజమానునితోఁ గూడ ఐదుగురు ఋత్విజులు ప్రధాన యాగ కరణానంతరము ఇడను భక్షించవలెను. ఋత్విజులు ఇడాప్రాశనము చేసినచో దక్షిణ యిచ్చిన ట్లగును. ప్రధానయాగ సమాప్త్యనంతరమే యజమానుఁడు ఋత్విజులకు దక్షిణ నీయవలెను.

6. అర్థము: మధ్యతః=యాగమధ్యమందు, ప్రాశ్నన్తి యత్=ఇడను భక్షించినచో, ఏతద్యజ్ఞమ్=ఈ యజ్ఞమును, విచ్ఛిన్దన్తి వా=విచ్ఛేదము చేసినవారే యగుదురు. అద్భిః=ఉదకములతో, మార్జయన్తే=(అంతర్వేది ప్రస్తరమునందు) మార్జనము చేయవలెను. ఆపః=ఉదకములు, సర్వాః దేవతాః వై=సర్వ దేవతా స్వరూపములు కదా! (ఏవం సతి=ఇట్లు చేయఁగా) దేవతాభిరేవ=దేవతలచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, సం తన్వన్తి=బాగుగ విస్తరింపఁ జేసినవా రగుదురు.

తాత్పర్యము: యాగ మధ్య కాలమునందు ఇడా ప్రాశనము చేయరాదు. అట్లు చేసినచో, వారు యజ్ఞమును విచ్ఛిన్నము చేసినవా రగుదురు. వేది మధ్యమందలి ప్రస్తరమునందు ఉదకములతో మార్జనము చేయవలెను. ఉదకములు సర్వ దేవతా స్వరూపములే కనుక ఉదకములతో మార్జనము చేసినవారు దేవతలచేతనే యజ్ఞమును బాగుగ విస్తరింపఁజేసినవా రగుదురు. ''సత్యమావ స్సర్వా దేవతా ఆపః'' అను శ్రుతియందు ఉదకములు దేవతా స్వరూపములుగా వర్ణింపఁబడినవి.)

7. అర్థము: (పురా=పూర్వము) దేవాః=దేవతలు, యజ్ఞాత్=యజ్ఞమునుండి, రుద్రమ్=స్విష్టకృ దగ్నిరూప రుద్రుని, అన్తరాయన్ వై=తొలఁగించినారఁట (తదా=అప్పుడు), సః=ఆ రుద్రుఁడు, యజ్ఞమ్=యజ్ఞమును, అవిధ్యత్=వికలముగఁ జేసెను. దేవాః=దేవతలు, తమ్=ఆ రుద్రుని, నః=మాయొక్క, ఇదమ్=ఈ యజ్ఞానుష్ఠానము, కల్పతామ్=సంపూర్ణ మగుఁగాక, ఇతి=అని, అభి సమగచ్ఛన్త=అభిముఖముగ వెళ్లి ప్రార్థించిరి. తే=ఆ దేవతలలో కొందఱు, (ఇతరాన్=ఇతర దేవతలను గూర్చి) ఇమమ్=ఈ రుద్రుని, రాధయిష్యామః యత్=(హవిష్ప్రదానముచే), ఆరాధించు నెడల, నః=మనయొక్క, ఇదమ్=ఈ యజ్ఞానుష్ఠానము, స్విష్టం భవిష్యతి వై=నిశ్చయముగ బాగుగ ఆచరితము కాఁగలదు, ఇతి=అని, అబ్రువన్=పలికిరి, తత్=ఆ కారణమువలన, స్విష్టకృతః=స్విష్టకృదగ్నికి, స్విష్టకృత్త్వమ్=సుష్ఠుగఁ జేసినవాఁడగుట, (సంపన్నమ్=సిద్ధించినది.) తస్య=ఆ రుద్ర సంబంధి యగు, అవిద్ధమ్=ఉపహతమైన పురోడాశాంశమును, యవేన సమ్మితమ్=యవమాత్ర పరిమితమును, నిరకృన్తన్=బాగుగ భేదించిరి. తస్మాత్=ఆ కారణమువలన, యవమాత్రమ్=యవమాత్ర పరిమాణము గల పురోడాశమును, అవద్యేత్=అవదానము చేయవలెను.

తాత్పర్యము: పూర్వము దేవతలు యజ్ఞము చేయుచు స్విష్టకృదగ్ని రూప రుద్రు నారాధించలే దఁట! అప్పుడు రుద్రుఁడు కోపించి వారి యజ్ఞానుష్ఠానమును వికలము చేసెను. దేవతలు రుద్రుని కభిముఖముగ వెళ్లి మా యీ యజ్ఞానుష్ఠానమును సంపూర్ణముగఁ జేయుఁడని ప్రార్థించిరి. దేవతలలో కొందఱు ఇతర దేవతలను గూర్చి "మనము హవిః ప్రదానముచే రుద్రు నారాధించినచో మన యీ యజ్ఞానుష్ఠానము స్విష్టము కాఁగలదని" పలికిరి. కనుకనే స్విష్టకృదగ్నికి స్విష్టకృత్త్వము సంపన్నమైనది. యవమాత్ర పరిమితమైన పురోడాశ మును అవదానము చేసి దేవతలు ఆ వైకల్యమును తొలఁగించిరి. కావున యవమాత్ర పరిమిత పురోడాశాంశ మును అవదానము చేయవలెను. (పురోడాశమును భక్షించు నపుడు యవమాత్ర పరిమిత పురోడాశాంశమును స్వీకరించి ప్రాశనము చేయవలెను.)

8. అర్థము: జ్యాయః=ప్రాశిత్ర భాగమును యవమాత్ర పరిమితముకంటె నధికముగ, అవద్యేత్ యది=అవదానము చేసి నచో, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, (ప్రయోగే=అనుష్ఠానమునందు,) రోపయేత్=భ్రాంతినిఁ గలుగఁ జేసినవాఁ డగును.

తాత్పర్యము: ప్రాశిత్ర భాగమును యవమాత్ర పరిమితముకంటె నధికముగ నవదానము చేసినచో ఆ యజ్ఞకర్త యజ్ఞ ప్రయోగమునందు భ్రాంతిని గలుగఁజేసినవాఁ డగును.

9. అర్థము: ఉపస్తృణీయాచ్చ యది=ఉపస్తరణము చేసినను, అభిఘారయేచ్చ=అభిఘారము చేసినను, సంశ్వాయి కుర్యాత్=ఉపాత్తమైన పురోడాశమునకు ఉభయ పార్శ్వములందు సంశ్వాయి చేసినవాఁ డగును. (తత్= ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు) అవదాయ=పురోడాశమును సకృ దవదానము చేసి, అభి ఘారయతి=అభిఘారము చేయవలెను. (తదా=అప్పుడు, సకృ దవదానాభిఘారాభ్యామ్=సకృదవదానాభి ఘారములచే) ద్విః సంపద్యతే=ద్విత్వము సంపన్న మగును. ద్విపాత్ యజమానః=రెండు పాదములు కల యజమానుఁడు, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ కొఱకు, (భవతి=అగును.)

తాత్పర్యము: యజమానుఁడు పురోడాశావదానమునకు పూర్వము ఉపస్తరణము చేసినను, అభిఘారము చేసినను ఉపాత్త మైన పురోడాశమునకు ఉభయ పార్శ్వములందు సంశ్వాయి దోషమును గలుఁగ జేసినవాఁ డగును. అందు వలన పురోడాశము నొకమారు అవదానము చేసి అభిఘారము చేయవలెను. సకృ దవదానము, సకృ దభి ఘారము, కలిసి రెండగును. యజమానుఁడు రెండు పాదములు కలవాఁడు. కావున సకృదవదానాభిఘార ములచే యజమానునకు ప్రతిష్ఠ యేర్పడును. (ఉపస్తరణము="ఉభావగ్నీ ఉపస్తృణతే" అను మంత్ర మును జపించుట. సంశ్వాయి=సమ్యక్ శ్వాయః=ఉచ్ఛూనత్వరూపః రోగ విశేషః యస్య తత్= సంశ్వాయి. ఉపాత్త పురోడాశమునకు రెండు వైపులందు "సంశ్వాయ" మను రోగవిశేషము, లేదా దోషవిశేషము సంభవించుట యని భావము.

10. అర్థము: (అధ్వర్యుః = అధ్వర్యుఁడు, పురోడాశే = పురోడాశమునందలి, ప్రాశిత్ర భాగమ్=ప్రాశిత్ర భాగమును, బ్రహ్మణే=బ్రహ్మకొఱకు) తిరశ్చీనమ్=అపమార్గముగా, అతిహరేత్ యత్=అతిక్రమించి యిచ్చినచో, యజ్ఞస్య= యజ్ఞముయొక్క, అనభి విద్ధమ్=వికలము కాని యంగము, అభివిధ్యేత్=వికల మగును. (తస్మాత్=ఆ కారణమువలన) అగ్రేణ=అగ్రదేశము ద్వారా, పరిహరతి=బాగుగ నీయవలెను. తథా సతి=అట్లు కాఁగా, తీర్థేనైవ=సరియైన మార్గముననే, పరిహరతి=బాగుగ నిచ్చినవాఁ డగును.

తాత్పర్యము: వేదికి ఉత్తరభాగమున నున్న అధ్వర్యుఁడు, వేదిమధ్యమందున్న పురోడాశమునందలి ప్రాశిత్ర భాగమును తీసికొని ఆహవనీయాగ్నికి దక్షిణమున నున్న బ్రహ్మకు వేదికి పైని హస్తమును జాచి అడ్డముగా అగునట్లు ఇచ్చినచో రుద్రునిచే వికలము కాని యజ్ఞాంగము ఇప్పుడు వికల మగును. కావున ఉత్తర దిక్కున నున్న అధ్వర్యుఁడు ప్రాఙ్ముఖముగ ఆహవనీయమునకు ముందు వైపుగ బ్రహ్మ దగ్గఱకు వెళ్లి ఆ బ్రహ్మకు ప్రాశిత్ర భాగమును బాగుగ నందఁజేయవలెను. ఇట్లు చేసినచో సరియగు మార్గముచే నదిని దాటిన విధముగ సరియైన మార్గముననే అధ్వర్యుఁడు బ్రహ్మకు ప్రాశిత్ర భాగము నందఁజేసినవాఁ డగును. ఈ యర్థమునే "అగ్రేణా ఽఽహవనీయం బ్రహ్మణే ప్రాశిత్రం పరి హరతి" అను కల్పసూత్రము చెప్పుచున్నది.

11\. అర్థము: (పురా=పూర్వము, దేవాః=దేవతలు) తత్=ఆ ప్రాశిత్ర భాగమును, పూష్ణే=పూష దేవతకొఱకు, పర్యహరన్=బాగుగ నిచ్చిరి. పూషా=పూష దేవుఁడు, తత్=ఆ ప్రాశిత్రమును, ప్రాశ్య=ప్రాశనము చేసి(తిని), దతః=దన్తములను, అరుణత్=పోఁగొట్టుకొనెను. తస్మాత్=అందువలన, పూషా=పూషదేవుఁడు, ప్రపిష్టభాగః=చరువుయొక్క ప్రకృష్టమైన పిష్టము భాగముగా కలఁవాడు. సః=అతఁడు, అదన్తకో హి=దంతములు లేనివాఁడు కదా! (ఇతి=అని) దేవాః=దేవతలు, అబ్రువన్=పలికిరి. అయమ్=ఈ పూషుఁడు, వ్యార్ధివా=సమృద్ధి రహితుఁడు కదా! అప్రాశిత్రియో వా=ప్రాశిత్రమున కనర్హుఁడు కదా! ఇతి=అని, తత్=ఆ ప్రాశిత్రమును, బృహస్పతయే=బృహస్పతికొఱకు, పర్యహరన్=బాగుగ నిచ్చిరి. సః=ఆ, బృహస్పతిః=బృహస్పతి, ఇత్థం వావ=ఈ పూషుని మాదిరిగనే అయినచో, స్యః=అతఁడు కూడ, ఆర్తిమ్=బాధను, ఆరిష్యతీతి=పొందఁగలఁడని, (మనసి=మనస్సునందు) అబిభేత్=భయపడెను.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు దేవతలు పూషదేవునకు ప్రాశిత్రము నొసఁగిరి. ఆ పూషదేవుఁడు మంత్రోచ్చారణము లేకుండగ ప్రాశిత్రమును బలవంతముగ దంతములతో చూర్ణము జేసి దానిని భక్షించి దంతములను పోఁగొట్టుకొనెను. కావున ఎప్పుడును పూషదేవునకు చరుపిష్టమునే భాగముగ నీయవలెను. అప్పుడు దంత హీనుఁడైన పూషదేవు నుద్దేశించి దేవతలు తమలోఁదా మిట్లనుకొనిరి. "ఈ పూషుఁడు దన్తహీనుఁడు కావున ప్రాశిత్రమున కనర్హుఁ డయ్యెను" అని ఆలోచించి ఆ ప్రాశిత్రమును బృహస్పతికి సమర్పించిరి. పూషుఁడు ప్రాశిత్రమును భక్షించి ఆర్తిని బొందినవిధముగనే యితరుఁడు కూడ ప్రాశిత్రమును ప్రాశనము చేసి ఆర్తి నొందఁగలఁ డని ఆ బృహస్పతి మనస్సునందు భయపడెను. (పూషుఁడు=ద్వాదశాదిత్యులలో ఒకఁడు.)

12\. అర్థము: సః=ఆ బృహస్పతి "సూర్యస్య=సూర్యునియొక్క; చక్షుషా=చక్షుస్సుతో, త్వా=నిన్ను (ప్రాశిత్రమును), ప్రతి పశ్యామి=ప్రత్యక్షముగఁ జూచుచున్నాను" ఇతి=అను వర్థముగల, ఏతం మంత్రమ్=ఈ మంత్రమును, అపశ్యత్=చూచెను (తెలిసికొనెను). సూర్యస్య=సూర్యునియొక్క, చక్షుః=చక్షుస్సు, కించన=దేనినిఁగూడ, న హినస్తి హి=హింసించదు కదా! ఇతి=అని, అబ్రవీత్=పలికెను.

తాత్పర్యము: ఓ ప్రాశిత్రమా! నిన్ను సూర్యునియొక్క చక్షుస్సుతోఁ జూచుచున్నాను. సూర్యచక్షుస్సు దేనిని గూడ హింసించదు కదా! మనుష్య చక్షుస్సు ఏ రోగముచేతనైనను హింసింపఁబడును. కాని ఆరోగ్యప్రదుఁడైన సూర్యునియొక్క చక్షుస్సు దేనిచేతను హింసింపఁబడదు. కావున ఈ మంత్రముచేత చూచుచున్నానని భావము.

13\. అర్థము: సః=ఆ బృహస్పతి, ప్రతిగృహ్ణన్తమ్=ప్రాశిత్రమును స్వీకరించుచున్న, మామ్=నన్ను, హింసిష్యతీతి=హింసించఁగలదని "అబిభేత్=భయపడెను. తదా=అప్పుడు," దేవస్య సవితుః=సవితృదేవునియొక్క, ప్రసవే సతి=అజ్ఞ కలుగుచుండఁగా, అశ్వినోః=అశ్వినీ దేవతలయొక్క, బాహుభ్యామ్=బాహువులచేతను, పూష్ణః=పూష దేవునియొక్క, హస్తాభ్యామ్=బాహువులచేతను, త్వా=నిన్ను (ప్రాశిత్రమును) ప్రతిగృహ్ణామి=స్వీకరించుచున్నాను, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. సవితృ ప్రసూతే ఏవ=సవితృదేవుని అజ్ఞయందే, బ్రహ్మణా=మంత్రముచే, ఏనత్=ఈ ప్రాశిత్రము, దేవతాభిః=అశ్విన్యాది దేవతలచేత, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించఁబడెను. (కర్మార్థమున కర్తరి ప్రయోగము)

తాత్పర్యము: బృహస్పతి దేవతలనుండి ప్రాశిత్రమును గ్రహించునపుడు తనకు ప్రతిగ్రహ దోషము సంభవించునేమో యని భయపడి తద్దోష నివారక మయిన "దేవస్య త్వే"త్యాది మంత్రమును తెలిసికొనెను. ఓ ప్రాశిత్రమా, సవితృదేవుని ఆజ్ఞ ననుసరించి అశ్వినీదేవతల బాహువులతోను, పూషదేవుని హస్తములతోను నిన్ను ప్రతిగ్రహించుచున్నాను, అని (యీ ప్రతిగ్రహ దోష నివారక మంత్రార్థము.) పలికెను. సవితృదేవుని యాజ్ఞ యుండఁగనే ఈ మంత్రముతో అశ్విన్యాది దేవతలు ప్రాశిత్రమును స్వీకరించిరి.

14\. అర్థము: సః=ఆ బృహస్పతి, "ప్రాశ్నన్తమ్=ప్రాశిత్రమును భక్షించుచున్న, మామ్=నన్ను, హింసిష్యతీతి=హింసించఁగలదని," అబిభేత్=భయపడెను. (తతః=పిమ్మట) అగ్నేః=అగ్నియొక్క, ఆస్యేన=ముఖముతో,

త్వా=నిన్ను, (ప్రాశిత్రమును) ప్రాశ్నామి=ప్రాశనము చేయుచున్నాను, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. అగ్నేః=అగ్నియొక్క, ఆస్యమ్=ముఖమును, కించన=ఏదియు, న హినస్తి=హింసించుట లేదు. ప్రాశితమ్=ప్రాశనము చేసిన, మా=నన్ను, హింసిష్యతీతి=హింసించునని, సః=ఆ బృహస్పతి, అబిభేత్=భయపడెను. (తతః=పిమ్మట) బ్రాహ్మణస్య=బ్రాహ్మణునియొక్క, ఉదరేణ=ఉదరముచేత, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. బ్రాహ్మణస్య=బ్రాహ్మణునియొక్క, ఉదరమ్=ఉదరమును, కించన=ఏదియు, న హినస్తి హి=హింసించదు కదా! సః=ఆ బృహస్పతి, బ్రహ్మిష్ఠః హి=మంత్రవిత్తముఁడు కదా! (తతః=అందువలన) "బృహస్పతే ర్బ్రహ్మణే" త్యాది మంత్రపాఠమును, (పఠేత్=పఠించవలెను).

తాత్పర్యము: బృహస్పతి ప్రాశిత్రమును ప్రాశనము చేయుచున్న తనను హింసించునేమోయని భయపడి తన్నివారకమయిన "అగ్నే స్త్వాఽఽస్యేన ప్రాశ్నామి" అను మంత్ర భాగమును పఠించెను. ప్రాశనము చేసిన తనను ప్రాశిత్రము హింసించునేమో యని భయపడి తద్ధింసా నివారకమైన "బ్రాహ్మణస్యోదరేణ" అను మంత్ర భాగమును పఠించెను. అగ్నియొక్క ముఖమును గాని, బ్రాహ్మణుని ఉదరమును గాని ఏదియు హింసించదు కదా! ఆ బృహస్పతి మంత్రవేత్తలలో శ్రేష్ఠుఁడు కావున "బృహస్పతే ర్బ్రహ్మణా" అను మంత్ర భాగమును గూడ పఠించవలెను. (కంటకాద్యావృతమైన కీకారణ్యమును దహించుచున్నను దావాగ్ని ముఖమును ఏ కంటకాదికము హింసించుట లేదు. శ్రాద్ధాదులయందు పరాన్నమును భుజించుచున్నను బ్రాహ్మణుని యుదరమును ఏ రోగము కూడ స్పృశించుట లేదు కదా!)

15. అర్థము: యః=ఏ యజ్ఞకర్త, లేక ఋత్విజుఁడు, ప్రాశిత్రమ్=ప్రాశిత్రమును, ప్రాశ్నాతి=ప్రాశనము చేయునో, ఏ తస్మాత్=ఇతనినుండి, ప్రాణాః=ప్రాణములు, అప క్రామన్తి వా=తొలఁగిపోవును కదా! (తతః=అందువలన) అద్భిః=ఉదకములతో, మార్జయిత్వా=(శిరస్సు మొదలు సర్వాంగములందు) మార్జనము చేసికొని, ప్రాణాన్=ప్రాణములను (ప్రాణాది స్థానములను) సం మృశతే=బాగుగ స్పృశించవలెను. ప్రాణాః=ప్రాణములు, అమృతం వై=అమృత స్వరూపములు కదా! ఆపః=ఉదకములు, అమృతమ్=అమృత స్వరూపములు. (ఏవం చేత్=ఇట్లయినచో) ప్రాణాన్=ప్రాణములను, యథాస్థానమేవ=స్థానము నతిక్రమింపకయే, (వాని వాని స్థానములందే) ఉపహ్వయతే=ఆహ్వానించుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రాశిత్రమును ప్రాశనము చేసినవానినుండి ప్రాణములు తొలఁగిపోవును. అందువలన ప్రాణములు తొలఁగిపోకుండుటకై శిరస్సు మొదలు సర్వాంగములందును ఉదకములతో మార్జనము చేసికొనవలెను. ప్రాణములు అమృత స్వరూపములు. ఉదకములును అమృత స్వరూపములే. కావున ఉదకములతో మార్జనము చేసికొనిన యతని ప్రాణములను వాని వాని స్థానములందే భద్రపఱచుకొనినవాఁ డగును. (మార్జనము=చల్లుట,) ఋత్విజుఁడు కాని, యజ్ఞకర్త గాని "సూర్యస్య త్వా చక్షుషా పశ్యామి" అను మంత్రము నుచ్చరించుచు ప్రాశిత్రమును జూచి "దేవస్య త్వా సవితుః ప్రసవే" ఇత్యాది మంత్రము నుచ్చరించుచు ప్రాశిత్రమును అంగుష్ఠముచేతను మధ్యమాంగుళి ప్రక్కనున్న అనామికచేతను స్వీకరించి "అగ్నేస్త్వాఽఽస్యేన ప్రాశ్నామి" అను మంత్రమును పఠించుచు ప్రాశిత్రమును ప్రాశనము చేయవలెను. పిమ్మట "బ్రాహ్మణస్యోదరేణ బృహస్పతే ర్బ్రహ్మణే"త్యాది మంత్రమును పఠించవలెను. దీనివలన జఠరములోనికి పోయిన ప్రాశిత్రము ప్రాశనముచేసిన యితని యుదరమునకు బాధ కలుగనీయదు. నోటిలో వేసికొనిన ప్రాశిత్రమును దంతములతో నమలకుండ మ్రింగవలెను. ఈ వినియోగమును కల్పసూత్రము చెప్పుచున్నది.

అష్టమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]ఆగ్నీధ్ర ఆదధాత్యగ్నిముఖా నేవర్తూ న్ప్రీణాతి [2]సమిధ మాదధాత్యుత్తరాసా మాహుతీనాం
ప్రతిష్ఠిత్యా అథో సమిద్వత్యేవ జుహోతి [3]పరిధీన్త్సం మార్ష్టి పునాత్యేవైనా [4]న్త్సకృత్సకృత్సం
మార్ష్టి పరాఙివ హ్యేతర్హి యజ్ఞ [5]శ్చతు స్సంపద్యతే చతుష్పాదః పశవః పశూనేవావ రున్ధే
[6]బ్రహ్మన్ప్ర స్థాస్యామ ఇత్యాహాత్ర వా ఏతర్హి యజ్ఞశ్శ్రితః (౧)యత్ర బ్రహ్మా యత్రైవ
యజ్ఞశ్శ్రిత స్తత ఏవైనమా రభతే [7]యద్ధస్తేన ప్రమీవే ద్వేపన స్స్యాద్యచ్ఛీర్ష్ణా శీర్షక్తిమాన్త్స్యా
ద్యత్తూష్ణీ మాసీతాసంప్రత్తో యజ్ఞ స్స్యాత్ప్రతిష్ఠేత్యేవ బ్రూయాద్వాచి వై యజ్ఞ శ్శ్రితో
యత్రైవ యజ్ఞ శ్శ్రిత స్తత ఏవైనగ్ం సంప్ర యచ్ఛతి [8]దేవసవిత రేతత్తే ప్ర (౨)ఆహే
త్యాహ ప్రసూత్యై బృహస్పతి ర్బ్రహ్మేత్యాహ స హి బ్రహ్మిష్ఠ స్స యజ్ఞం పాహి స యజ్ఞ
పతిం పాహి స మాం పాహీత్యాహ యజ్ఞాయ యజమానాయాఽఽత్మనే తేభ్య ఏవాఽఽశిష
మాశాస్తేఽనార్త్యై [9]ఆశ్రావ్యాఽఽహ దేవాన్యజేతి [10]బ్రహ్మవాదినో వదన్తిష్టా దేవతా అథ
కతమ ఏతే దేవా ఇతి ఛన్దాగ్ంసీతి బ్రూయా ద్గాయత్రీం త్రిష్టుభమ్ (౩)జగతీ మిత్యథో
ఖల్వాహు ర్బ్రాహ్మణా వై ఛన్దాగ్ంసీతి తానేవ తద్యజతి [11]దేవానాం వా ఇష్టా దేవతా ఆసన్న
థాగ్ని ర్నోదజ్వలత్తం దేవా ఆహుతీభి రనూయాజేష్వన్వవిన్ద న్యదనూయాజా న్యజత్యగ్నిమేవ
తత్సమిన్ధ [12]ఏతదుర్వై నామాఽఽసుర ఆసీత్స ఏతర్హి యజ్ఞస్యాఽఽశిష మవృఙ్క్త
యద్బ్రూయాదేతత్ (౪)ఉద్యావాపృథివీ భద్ర మభూ దిత్యేత దుమేవాఽఽసురం యజ్ఞస్యా

ఽఽశిషం గమయేదిదం ద్యావాపృథివీ భద్ర మభూ దిత్యేవ బ్రూయా ద్యజమానమేవ యజ్ఞస్యాఽఽశిషం గమయ[13]త్యార్ధ్మ సూక్తవాక ముత నమోవాక మిత్యాహేద మరాత్స్మేతి వా వైతదాహో[14]పశ్రితో దివః పృథివ్యో రిత్యాహ ద్యావాపృథివ్యోర్హి యజ్ఞ ఉపశ్రిత [15]ఓమన్వతీ తేఽస్మిన్యజ్ఞే యజమాన ద్యావాపృథివీ (౩)స్తామిత్యాహాఽఽశిష మేవైతామాశాస్తే [16]యద్బ్రూయా త్సూపావసానా చ స్వధ్యవసానా చేతి ప్రమాయుకో యజమానస్స్యా ద్యదా హి ప్రమీయతేఽథేమా ముపావస్యతి సూపచరణా చ స్వధిచరణా చేత్యేవ బ్రూయా ద్వరీయసీ మేవాస్మై గవ్యూతిమా శాస్తే న ప్రమాయుకో భవతి [17]తయో రావిదగ్ని రిదగ్ం హవి రజుషతేత్యాహ యా అయాక్ష్మ (౬)దేవతాస్తా అరీరధామేతి వావైతదాహ [18]యన్న నిర్దిశే త్ప్రతివేశం యజ్ఞస్యాఽఽశీ ర్గచ్ఛేదా శాస్తేఽయం యజమానో ఽసావిత్యాహ నిర్దిశ్యైవై నగ్ం సువర్గం లోకం గమయత్యా[19]యు రాశాస్తే సుప్రజాస్త్వమా శాస్త ఇత్యాహాఽఽశిష మేవైతామా శాస్తే [20]సజాతవనస్యామా శాస్త ఇత్యాహ ప్రాణా వై సజాతాః ప్రాణానేవ (౭)నాన్తరేతి [21]తదగ్ని ర్దేవో దేవేభ్యో వనతే వయ మగ్నే ర్మానుషా ఇత్యాహాగ్ని ర్దేవేభ్యో వనుతే వయం మనుష్యేభ్య ఇతి వావైతదాహే[22]హ గతిర్వామస్యేదం చ నమో దేవేభ్య ఇత్యాహ యాశ్చైవ దేవతా యజతి యాశ్చ న తాభ్య ఏవోభయీభ్యో నమస్క రోత్యాత్మనో ఽనార్త్యై ॥౮॥

(శ్రిత స్తే ప్ర బ్రూత్విష్టభ మేతద్ద్యావాపృథివీ యా అయాక్ష్మ ప్రాణానేవ షట్పఞ్చాశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠ ప్రపాఠకే నవమోఽనువాకః।

## వేదార్థ దీపిక

అవతారిక: అష్టమానువాకమునందు ఇడా ప్రాశిత్ర భక్షణము చెప్పఁబడినది. ఈ నవమానువాకమునందు అనూయాజ సూక్తవాకములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: (అగ్నీధ్రః=అగ్నీధ్రుఁడు), అగ్నీధే=అగ్నీధమునందు, ఆ దధాతి=(సమిధను తీసికొని) ఉంచవలెను. (తదా=అప్పుడు). అగ్నిముఖాన్=అగ్ని ముఖముగాఁ గల, ఋతూనేవ=ఋతువులనే, ప్రీణాతి=సంతోషపఱచు చున్నాఁడు.

తాత్పర్యము: అగ్నీధ్రుఁడు ప్రథమమున అగ్నీధమునందు సమిధను తీసికొని యుంచవలెను. అప్పు డతఁడు అగ్ని ముఖములైన ఋతువులనే సంతోషపెట్టినవాఁ డగును. మొదట సకృదుపస్తరణము, ద్విరాదధానము, పిమ్మట ఉపస్తరణము, ద్విరభిఘారము కలసి షట్సంఖ్య యేర్పడుచున్నది. షట్సంఖ్యా సాదృశ్యము వలన ఋతువులకు అగ్నిముఖత్వ మేర్పడినది.

2. అర్థము: ఉత్తరాసా మాహుతీనామ్=ఉత్తరములైన అనూయాజాహుతులయొక్క, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (అగ్నీధ్రః=అగ్నీధ్రుఁడు) సమిధమ్=సమిధను, ఆ దధాతి=(అగ్నియందు) ఉంచవలెను. అథో=అప్పుడు, సమిద్వత్యేవ=సమిధ కలిగిన అగ్నియందే, జుహోతి=హోమము చేసినవాఁ డగును.

తాత్పర్యము: అనంతరము హోమము చేయఁబడునట్టి అనూయాజాహుతుల ప్రతిష్ఠకొఱకు ప్రథమమున అగ్నీధ్రుఁడు బ్రహ్మచే ననుజ్ఞాతుఁడై ఓ అగ్నీ! నీకై ఈ సమిధ యని చెప్పి అగ్నియం దుంచవలెను. ఈ విషయమునే "అనుజ్ఞాతో బ్రాహ్మణా" ఇత్యాది కల్పసూత్రము వివరించినది. సమిదాధానానంతరము వేల్చఁబడు అనూయాజాహుతులు ఈ సమిధయందు ప్రతిష్ఠితములై యుండును.

3. అర్థము: (అగ్నీధ్రః=అగ్నీధ్రుఁడు), పరిధీన్=పరిధులను, సమ్మార్ష్టి=బాగుగ తుడుపవలెను. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁబడఁగా) ఏనాన్=ఈ పరిధులను, పునాత్యేవ=శోధించినవాఁడే యగును.

తాత్పర్యము: అగ్నియొద్దనున్న పరిధులను అగ్నీధ్రుఁడు బాగుగ తుడువవలెను. ఇట్లు చేసినచో పరిధులను శుద్ధి చేసినట్లే యగును.

4. అర్థము: సకృత్ సకృత్=ఒక్కొక్క పర్యాయము. సమ్మార్ష్టి=(పరిధులను) తుడువవలెను. ఏతర్హి=ఇట్లైనచో, యజ్ఞః=యజ్ఞము, పరాఙివ హి=పరాఙ్ముఖము వంటిది యగును గదా!

తాత్పర్యము: అనూయాజ సమిధకు పిమ్మట పరిధులను సమ్మార్జనము చేయునపుడు అటుపైని ప్రధాన యాగ మేదియు లేకుండుటచే ఆ యజ్ఞము పరాఙ్ముఖమువలె నుండును. అఘారముల మధ్యమందు సమ్మార్జనము చేయునపుడు తదనంతరము ప్రధాన యాగములు చేయవలసినవి యున్నవి కావున ఆ యజ్ఞము పరాఙ్ముఖము కాదు.

5. అర్థము: చతుః సంపద్యతే=(అగ్ని సమ్మార్గముతో కలసి పరిధి త్రయ సమ్మార్గము) చతుస్సంఖ్య కలది యగును. పశవః=పశువులు, చతుష్పాదః=నాలుగు పాదములు కలవి. (ఏవం కృతవాన్ యజమానః=ఇట్లు చేసిన యజమానుఁడు), పశూన్=పశువులను, అవ రున్ద్ధే ఏవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము: మూఁడు పరిధులను సమ్మార్గము చేసి అగ్నిని గూడ సమ్మార్గము చేయవలెను. సమ్మార్గ సంఖ్య ఇప్పుడు నాలు గగును. పశువులు నాలుగ్గు పాదములు కలవి. సంఖ్యా సాదృశ్యముచే సమ్మార్గము చేసిన యజమానుఁడు పశువులను పొందును. (సమ్మార్గము=తుడుచుట).

6. అర్థము: "హే బ్రహ్మన్!=ఓ బ్రహ్మా! ప్రస్థాస్యామః=అనూయాజానుష్ఠానమునకై బయలుదేరఁ బోవుచున్నాము", ఇతి=అని, అహ=(మంత్రము)చెప్పినది. యత్ర=ఎచ్చట, (ఆహవనీయాగ్నికి దక్షిణపు దిక్కున), బ్రహ్మా=బ్రహ్మ, (స్థితః=ఉండెనో), అత్ర వా=ఈ ప్రదేశమునందే, ఏతర్హి=ఈ సమయమునందె, యజ్ఞః=యజ్ఞము,

శ్రితః=ఆశ్రయించఁబడియున్నది. యత్రైవ=ఎచ్చటైతే, యజ్ఞః=యజ్ఞము, శ్రితః=ఆశ్రయించఁబడియున్నదో, తతః ఏవ=ఆ ప్రదేశమునుండియే, ఏనమ్=ఈ అనూయాజ యాగమును, ఆరభతే=(అధ్వర్యుఁడు) ఆరంభించవలెను.

తాత్పర్యము: ఆహవనీయాగ్నికి దక్షిణ భాగమునం దుండి బ్రహ్మ హోమము చేయవలసియుండుటచే ఆ బ్రహ్మ యున్న ప్రదేశమునందే యజ్ఞము ఆశ్రితమై యున్నది. ఆ ప్రదేశమునుండియే అధ్వర్యుఁడు అనూయాజానుష్ఠానము నారంభించవలెను. (అనూయాజానుష్ఠానము నారంభింపఁబోవుచు నధ్వర్యుఁడు ఆ విషయమును బ్రహ్మకుఁ దెలియపఱచునట్టి "బ్రహ్మన్ ప్రస్థాస్యామః" అను మంత్రము నిచటఁజెప్పి దాని తాత్పర్యము పై విధముగ స్పష్టము చేయఁబడినది).

7. అర్థము: (బ్రహ్మా=బ్రహ్మ, అధ్వర్యోః=అధ్వర్యునకు, యజ్ఞానుష్ఠానాయ=యజ్ఞము ననుష్ఠించుటకై,) వాచైవ=వాక్కుచేతనే, ప్రమీవేత్=ప్రేరణ చేయుచో, (అనుజ్ఞ నిచ్చునెడల,) వేపనః=కంపన రోగము కలవాఁడు, స్యాత్=అగును. శీర్ష్ణా యత్=శిరస్సుచేత అయినచో, శీర్షక్తిమాన్=శిరో రోగము కలవాఁడు, స్యాత్=అగును. తూష్ణీమ్ ఆసీత యత్=ఏమియు సూచింపక ఉదాసీనుఁడుగ నున్నచో, యజ్ఞః=యజ్ఞము, అసంప్రత్తః=బాగుగ ప్రవృత్తము కానిది, స్యాత్=అగును. (తతః=అందువలన), ప్రతిష్ఠేత్యేవ='ప్రతిష్ఠ' అనియే, బ్రూయాత్=పలుకవలెను. యజ్ఞః=యజ్ఞము, వాచి వై=మంత్రరూప వాక్కునందే, శ్రితః=ఆశ్రయించఁబడియున్నది. యత్రైవ=ఎచ్చటైతే, యజ్ఞః=యజ్ఞము, శ్రితః=ఆశ్రిత మైనదో, తతః ఏవ=ఆ యాశ్రయము నుండియే, ఏనమ్=ఈ యజ్ఞమును, సంప్రయచ్ఛతి=బాగుగ నిచ్చిన (అనుష్ఠించిన) వాఁడగును.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అనూయాజానుష్ఠానమునకై బ్రహ్మయొక్క యనుజ్ఞను అడిగినప్పుడు బ్రహ్మ సామాన్య వాక్కుచేత అనుజ్ఞ నిచ్చినచో ఆ బ్రహ్మ కంపన రోగము కలవాఁ డగును. శిరస్సును కదలించుట మూలమున అనుజ్ఞను సూచించినచో శిరో రోగము కలవాఁ డగును. బదులు పలుకక తటస్థుఁడుగ నున్నచో యజ్ఞము బాగుగ అనుష్ఠిత మయినట్లు ఉండదు. కనుక బ్రహ్మ తన యనుజ్ఞను "ప్రతిష్ఠ" అను మంత్రవాక్కుచే సూచించవలెను. యజ్ఞము మంత్ర వాక్కు నాశ్రయించి యుండుటచే బ్రహ్మ ఆశ్రయమైన మంత్రవాక్కు నుండియే యజ్ఞము నిచ్చినవాఁ డగును.

8. అర్థము: "బ్రహ్మన్ ప్రస్థాస్యామః" ఇత్యాది మంత్రము శాఖాంతరగత మైనది. ఈ వాక్యము నధ్వర్యుఁడు బ్రహ్మను గూర్చి పలుకఁగానే, బ్రహ్మ "దేవ సవితః" ఇత్యాది శేష మంత్రభాగమును సవితృదేవుని గూర్చి యీ విధముగ పలుకవలెను. హే సవితః దేవ!=ప్రేరకుఁడవైన ఓ దేవా!, ఏతత్=''బ్రహ్మన్ ప్రస్థాస్యామః'' అని అనుజ్ఞాపనమును, తే=నీకు (అధ్వర్యుః=అధ్వర్యుఁడు), ప్రాహ=ప్రకృష్టముగ పలికెను, ఇతి=అని, ప్రసూత్యై=ప్రేరణకొఱకు, ఆహ=''దేవ సవితః'' ఇత్యాది మంత్రము చెప్పెను. బృహస్పతిః=బృహస్పతి, బ్రహ్మా=బ్రహ్మస్వరూపుఁడు, ఇతి=అని, ఆహ='బృహస్పతి' రిత్యాది మంత్రభాగను చెప్పెను. సః=ఆ బృహస్పతి, బ్రహ్మిష్ఠః హి=మంత్రవేత్తలలో శ్రేష్ఠుఁడు కదా! (హే బృహస్పతే!=బృహస్పతీ!) సః=అటువంటి నీవు, యజ్ఞమ్=యజ్ఞమును, పాహి=రక్షింపుము. సః=అటువంటి నీవు, యజ్ఞపతిమ్=మనుష్య బ్రహ్మరూపుఁడనైన నన్ను, పాహి=రక్షింపుము, ఇతి=అని, యజ్ఞాయ=యజ్ఞముకొఱకు, యజమానాయ=యజమానునికొఱకు, ఆహ="యజ్ఞం పాహి'' త్యాది మంత్రము చెప్పెను. అనేన=ఈ చెప్పుటచేత, బ్రహ్మా=బ్రహ్మ, ఆత్మనే=తనకొఱకు, తేభ్యః=ఆ యజమానాదులకొఱకు, అనార్త్యై=ఆర్తి లేకుండుటకై, ఆశిషమేవ=ఆశీస్సునే, ఆశాస్తే=కోరుచున్నాఁడు.

తాత్పర్యము: ''దేవ సవిత రేతత్తే ప్రాహ తత్ప్రచ సువ ప్రచ యజ బృహస్పతి ర్బ్రహ్మ స యజ్ఞం పాహి స యజ్ఞపతిం పాహి స మాం పాహ్యోం ప్రతిష్ఠేతి ప్రసౌతి'' అను శాఖాంతరోక్తమైన మంత్రము భాగములుగాఁ జేసి యిచట వ్యాఖ్యానింపఁబడినది. అధ్వర్యుఁడు పై విధముగఁ జెప్పఁగా బ్రహ్మ "ఓ అధ్వర్యుఁడా! నీవు కోరినది అట్లే యగుఁగాక. అనఁగా అనూయాజానుష్ఠానమునకై ప్రస్థానము చేయుము'' అని 'ఓం ప్రతిష్ఠే' త్యాది మంత్రభాగమునకు తాత్పర్యము (తాత్పర్యము అర్థరచనయందే వివరింపఁబడినది).

9. అర్థము: దేవాన్=దేవతల నుద్దేశించి, యజ=యాగము చేయుము, ఇతి=అని, అశ్రావ్య=వినిపించి, ఆహ=పలుకవలెను. (లోడర్థమున లిట్).

తాత్పర్యము: దేవతల నుద్దేశించి యాగము చేయుమని ఆశ్రావణ పూర్వకముగ ప్రథను యాగ సంప్రేషము ఈ వాక్యము చేత విధింపఁబడినది. (ఉపభృత్తునందలి ఆజ్యమును జుహువులోనికి తీసికొని ఆఘార హోమముకంటె భిన్నముగ మూఁడు అనూయాజ హోమములు చేయవలెను. వానిలో మొదట "దేవాన్ యజ" అని బ్రహ్మ అధ్వర్యునకు వినిపించునట్లుగ పలికి పిమ్మట రెండు హోమములు 'యజ', 'యజ' అని ఆశ్రావణ పూర్వకముగ చేయవలయునని కల్పసూత్రము చెప్పుచున్నది.)

10. అర్థము: బ్రహ్మవాదినః=మంత్రార్థవేత్తలు, వదన్తి=(ఈ విధముగ) చెప్పుచున్నారు. (పరస్పరము ప్రశ్నించుకొనుచున్నారు). "దేవతాః=అగ్ని ప్రజాపత్యాది సర్వ దేవతలు, ఇష్టాః=యాగోద్దిష్టులైరి. అథ=అప్పుడు, ఏతే దేవాః=ఈ అనూయాజ యాగోద్దిష్టులైన దేవతలు, కతమేః=ఎవరుః" ఇతి=అని (మంత్రవేత్తలు ప్రశ్నించుచున్నారు). గాయత్రీమ్=గాయత్రీ చ్ఛన్దో దేవతను, త్రిష్టుభమ్=త్రిష్టుప్ ఛన్దో దేవతను, జగతీమ్=జగతీ చ్ఛన్దో దేవతను, ఇతి=అని, ఛన్దాంసీతి=ఛన్దో దేవతల నుద్దేశించి యాగము చేయుటకు అధ్వర్యునియొక్క యత్నమని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. అథో ఖలు=అందువలననే కదాః బ్రాహ్మణాః వై=బ్రాహ్మణులే, ఛన్దాంసీతి=ఛన్దో దేవతలని, ఆహుః=చెప్పుచున్నారు. తత్=అప్పుడుః తానేవ=ఆ బ్రాహ్మణరూప దేవతల నుద్దేశించియే (బ్రాహ్మణాభిమాని యగు నగ్నిని గుఱించి), యజతి=యాగము చేయుచున్నవాఁ డగును.

తాత్పర్యము: ఇదివరలో అగ్ని ప్రజాపత్యాది దేవతల నుద్దేశించి పురోడాశాదులు హోమము చేయఁబడినవి. ఈ అనూయాజ హోమములందు ఉద్దిష్టులైన దేవతలు ఎవరుః అని మంత్రవేత్తలు ప్రశ్నించుచున్నారు. గాయత్రీ, త్రిష్టుప్, జగతీ ఛన్దోదేవతల నుద్దేశించి అనూయాజ హోమములు చేయఁబడునని చెప్పవలెనని సమాధానము చెప్పవలెను. ఛందస్సులు బ్రాహ్మణులచే నధ్యయనము చేయఁదగినవి కనుక బ్రాహ్మణులే ఛందోరూపులు కదాః కావున ఆ బ్రాహ్మణుల నుద్దేశించియే అధ్వర్యుఁడు అనూయాజ యాగము చేయవలయును. అనఁగా బ్రాహ్మణ జాత్యభిమాని యగు నగ్నియే అనూయాజ దేవత యని భావము.

11. అర్థము: (పురా=పూర్వము) దేవానామ్=దేవతలకు, (యాగేషు=యాగములందు) దేవతాః=అగ్ని ప్రజాపత్యాది దేవతలు, ఇష్టాః=యాగోద్దిష్టులు, ఆసన్ వా=అయి రఁటః అథ=యాగానంతరము, అగ్నిః=అగ్ని, నోదజ్వలత్=ప్రజ్వలించలేదు. దేవాః=దేవతలు, అనూయాజేషు=అనూయాజలందు, ఆహుతీభిః=ఆహుతులచేత, తమ్=ఆ యగ్నిని, అన్వవిన్దన్=తెలిసికొనిరి (పొందిరి). అనూయాజాన్=యజతి యత్=అనూయాజ యాగముల ననుష్ఠించినచో, తత్=అప్పుడు, అగ్నిమేవ=అగ్నినే, సమిన్ధే=బాగుగ ప్రజ్వలింపఁ జేసినవాఁ డగును.

తాత్పర్యము: పూర్వము దేవతలు అగ్నిప్రజాపతి మొదలగు దేవతల నుద్దేశించి యాగము చేసి రఁటః తద్యాగానంతరము అగ్ని ప్రజ్వలించలేదు. అప్పుడు దేవతలు అనూయాజలందు ప్రవేశించి అచట దాఁగియున్న యగ్ని నన్వేషించి ఆహుతులచేనా యగ్నిని పొందిరి. కావున అనూయాజల ననుష్ఠించవలెను. అప్పుడా యజమానుఁడు అగ్నిని ప్రజ్వలింపఁ జేసినవాఁ డగును. (ఇది అనూయాజ విధాయకము. ఈ అనూయాజలకు సంబంధించిన మంత్రములు మంత్రకాండము (బ్రా.కా. 3. ప్ర. 5. అను. 10.) నందుఁగలవు. "దేవం బర్హిః వసువనే వసుధే యస్య వేత్తు" ఇత్యాదులు ఆ యనూయాజ మంత్రములు. "ఇదం ద్యావాపృథివీ భద్రమభూత్" ఇత్యాదికము సూక్తవాక ప్రథమ భాగము. ఇదియు మంత్రకాండమునందు (బ్రా.కా. 3. ప్ర. 5. అను. 10.) కలదు. (ఈ అనూయాజ సూక్తవాకములు అచటనే వ్యాఖ్యానింపఁబడును).

12. అర్థము: ఏతదుః నామ=ఏతుదుఁడను పేరు గల, అసురః=రాక్షసుఁడు, ఆసీత్ వై=ఉండె నఁటః సః=ఆ యసురుఁడు యజ్ఞస్య=(ఒకానొక) యజ్ఞముయొక్క, ఏతర్హి=ఈ సూక్తవాక కాలమునందు, ఆశిషమ్=(యజ్ఞకర్తృ సంబంధినియగు "ఆయు రాశాస్తే సుప్రజాస్త్వమా శాస్తే" ఇత్యాదిక మయిన) ఆశీస్సును, (నాశయిత్వా=నశింపఁజేసి, తామ్=ఆ యాశీస్సును), అవృఙ్క్త=స్వవరముగఁ జేసికొనెను. (తతః=అందువలన) "ఏతదు

ద్యావాపృథివీ భద్రమభూత్'' సూక్తవాకము నీ విధముగ, బ్రూయాత్ యత్—ఉచ్చరించినచో, (అధ్వర్యుః—అధ్వర్యుఁడు), యజ్ఞస్య—యజ్ఞమునకు సంబంధించిన, "ఆశిషమ్—ఆయు రాశాస్తే" ఇత్యాద్యాశీస్సును, ఏతదుమ్ అసురమేవ—ఏతదు నామక రాక్షసునే, గమయేత్—పొందించును. (తత్—అందువలన), "ఇదం ద్యావాపృథివీ భద్ర మభూత్" ఇతి ఏవ—ఇదం ద్యావాపృథివీ భద్ర మభూత్" అనియే, బ్రూయాత్—పలుకవలెను. (తదా—అప్పుడు, అధ్వర్యుః—అధ్వర్యుడు), యజ్ఞస్య—యజ్ఞమునకు సంబంధించిన, ఆశిషమ్—'ఆయు రాశాస్తే' ఇత్యాద్యాశీస్సును, యజమానమేవ—యజమాన పర మైనదిగనే, గమయతి—పొందించును.

తాత్పర్యము: అనూయాజ యాగమునందు "ఇదం ద్యావాపృథివీ భద్ర మభూత్'' ఇత్యాదికమైన సూక్తవాకము పఠింప వలసియున్నది. కాని దీనికి పాఠాంతరముగ శాఖాంతరమునందు "ఏతదు ద్యావాపృథివీ భద్ర మభూత్" ఇత్యాదికముగ సూక్తవాకము కలదు. ఆ శాఖాంతరమునందలి సూక్తవాకమును యజ్ఞమునందు పఠించినచో యజ్ఞమును జేయు యజ్ఞకర్తకు సంబంధించినదగు "ఆయు రాశాస్తే" ఇత్యాద్యాశీస్సును సూక్తవాకమును పఠించిన యధ్వర్యుఁడు ఏతదు నామక రాక్షస పరముగఁ జేసినవాఁ డగును. కనుక ఇదం ద్యావాపృథివీ భద్ర మభూత్'' అని పఠించవలెను. ఇట్లు పఠించినచో ఆ యాశీస్సు యజమానునకే చెందును. "హే ద్యావాపృథివీ!—ఓ ద్యావాపృథివులారా!, ఇదం భద్రమ్—ఇటువంటి మంగళము, అభూత్—అయినది'' అని ఆ వాక్యమున కర్థము. మిగిలిన సూక్తవాకము తదర్థ తాత్పర్యములు మంత్రకాండము నందు (బ్రా. 3 కాం.) వివరించఁబడును. (సూక్తవాకముయొక్క ఈ ప్రథమ వాక్యము మాత్రమే శాఖాంతరమునందు పై విధముగ నున్నది.)

13. అర్థము: ''అర్ధ్మ సూక్తవాకమ్। ఉత నమోవాకమ్'' ఇతి ఆహ—''ఇదం ద్యావాపృథివీ'' ఇత్యాది సూక్తవాకమునందు, ''అర్ధ్మ సూక్తవాకమ్। ఉత నమోవాకమ్'' అని ఆ మంత్రము చెప్పినది. ఇదమ్—ఈ వాక్యద్వయము (చెప్పినవిధముగ), అరాత్స్మ ఇతి—సమృద్ధిని పొందితి మనియే, ఏతత్—ఈ మంత్రము, ఆహ—చెప్పినది.

తాత్పర్యము: అర్ధ్మ సూక్తవాక మిత్యాది వాక్యములందలి సూక్తవాక నమోవాక శబ్దములు క్రియా విశేషణములని ఈ వాక్యము వివరించుచున్నది. సూక్తానాం వాకః యథా భవతి తథా—సూక్తవాకమ్. ''అయం యజమానః శ్రద్ధాలుః అనేన హవిః సమ్యక్ దత్తమ్'' ఇత్యాది వాక్యాని సూక్తాని. ఈ యజమానుఁడు శ్రద్ధాళువు. ఇతఁడు హవిస్సును బాగుగ సమర్పించినాఁడు. ఇట్టి వాక్యములు సూక్తములు. దేవతలు గాని, మనుష్యులు గాని ఆ సూక్తములు పలుకుట సూక్తవాక మనఁబడును. ఇట్లే, "నమో దేవేభ్యః'' అని పలుకుట నమోవాకము. స యథా భవతి తథా వయం బుద్ధిం గతాః. ఆ నమోవాకము పలికినట్లు మేము సమృద్ధిని పొందితిమి, అని దీని భావము.

14. అర్థము: ''ఉపశ్రితః దివః పృథివ్యోః'' ఇతి ఆహ—యజ్ఞము ద్యావా పృథివులయందు అగ్ని రూపముగను ఫల రూపముగను ఆశ్రయించి యున్నదని పై సూక్తవాకము నందలి మఱియొక భాగము చెప్పినది. యజ్ఞః—యజ్ఞము, ద్యావా పృథివ్యోః—ద్యావా పృథివులయందు వరుసగా ఫల రూపముగను, అగ్ని రూపముగను, ఉపశ్రితః హి—ఆశ్రయించి యున్నది కదా!

తాత్పర్యము: ''ఇదం ద్యావా పృథివీ'' త్యాది సూక్తవాకమునందు ''ఉపశ్రితో దివః పృథివ్యోః'' అని చెప్పఁబడి యున్నది. యజ్ఞము పృథివియందు అగ్నిరూపముగను, ద్యులోకమునందు ఫల రూపముగను ఆశ్రయించి యున్నదని ఈ వాక్యము వివరించుచున్నది.

15. అర్థము: హే యజమాన!—ఓ యజమానుఁడా!, తే—నీకు సంబంధించిన, అస్మిన్ యజ్ఞే—ఈ యజ్ఞమునందు, ద్యావా పృథివీ—ద్యావా పృథివులు, ఓ మన్వతీ—రక్షణము కలవియై, స్తామ్—ఉండుఁగాక, ఇతి ఆహ—అని పై సూక్తవాకములోని మఱియొక భాగము చెప్పినది. ఏతామ్ ఆశిషమేవ—దీనిని ఆశీస్సుగానే, ఆశాస్తే—(యజమానుఁడు) కోరుచున్నాఁడు.

**తాత్పర్యము:** "ఓ యజమానుఁడా! నీ యజ్ఞమునందు ద్యావా భూములు రక్షణము కలవి యగుఁగాక" యను నర్థమును ఆశీ రూపముగనే యజమానుఁడు తలఁచుచున్నాఁడు.

16. **అర్థము:** సూపావసానా చ= (సూక్తవాకమునందలి "సూపచరణా" అను పదమునకు బదులు సూపావసానా యనియు, స్వధ్యవసానా చ='స్వధిచరణా' అనుటకు బదులు 'స్వధ్యవసానా' అనియు, బ్రూయాత్ యత్=పఠించుచో, యజమానః=యజమానుఁడు, ప్రమాయుకః=మరణశీలుఁడు, స్యాత్=అగును. యదా హి=ఎప్పుడైతే, ప్రమీయతే=మరణ(మునొందునో) శీలుఁ డగునో, అథ=అప్పుడు, ఇమామ్=ఈ భూమిని, ఉపావస్యతి=పొందును. (అతః=ఇందువలన) సూపచరణా=ద్యులోకము బాగుగ సేవింపఁదగినది, స్వధిచరణా చ=భూమి బాగుగ నాశ్రయింపఁ దగినది అనియు, బ్రూయాత్=(సూక్తవాకమునందు) పఠించవలెను. (ఏవం సతి=ఇటులైనచో, అధ్వర్యుః=అధ్వర్యుఁడు, అస్మై=ఈ యజమానునికొఱకు), వరీయసీమ్=అతి బహుళమైన, గవ్యూతిమేవ=గోప్రచార భూమినే, ఆశాస్తే=కోరినవాఁ డగును. ప్రమాయుకః=మరణశీలుఁడు, న భవతి=కాఁడు.

**తాత్పర్యము:** శాఖాంతరమునందు సూక్తవాకమున 'సూపావసానా చ స్వధ్యవసానా చ" అను పాఠము కలదు. మానవుఁడు మరణదశకుఁ జేరినపుడు తన పర్యంక శయనాదికమును పరిత్యజించి ఈ భూమి నొంది మరణించుచున్నాఁడు, అను నర్థమును సూచించు "సూపావసానా" స్వధ్యవసానా అను పదముల నుచ్చరించినచో మరణ శీలుఁ డగును. అందువలన సూపచరణా, స్వధిచరణా అనియే పఠించవలెను. ఇట్లు పఠించిన అధ్వర్యుఁడు యజమానునకు బృహత్తరమైన గోప్రచార భూమినే కోరినవాఁ డగును. యజమానుఁడు మరణదశ నొందఁడు.

17. **అర్థము:** తయోః=ఆ ద్యావాపృథివులయొక్క, అవిది సత్యామ్=అనుజ్ఞ యుండఁగా, అగ్నిః=అగ్ని, ఇదమ్=ఈ (హోమము చేయఁబడిన), హవిః=హవిస్సును, అజుషత=సేవించెను. ఇతి=అని, ఆహ=సూక్తవాక మధ్య భాగము చెప్పెను. యాః దేవతాః=ఏ దేవతల నుద్దేశించి, (వయమ్=మేము) అయాక్ష్మ=యాగము చేసితిమో, తాః=ఆ దేవతలను, అరీరధామ ఇతి వా=సమృద్ధి కలవారినిగాఁ జేసితి మనియే, ఏతత్="అగ్నిరిదగ్ం హవి రజుషత" ఇత్యాది వాక్యము, ఆహ=చెప్పినది.

**తాత్పర్యము:** ఇతః పూర్వము "ఆర్ధ్మ సూక్తవాకమ్" ఇత్యాది వాక్యముచే మేము సమృద్ధి నొందితిమని స్వకీయాభివృద్ధి చెప్పఁబడినది. "అగ్ని రిదగ్ం హవి రజుషత" ఇత్యాది వాక్యము "మేము చేసిన యాగమునం దుద్దిష్టులైన దేవతలను సమృద్ధిమంతులను జేసితి" మని దేవతా విషయమైన అభివృద్ధి చెప్పఁబడినది.

18. **అర్థము:** (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) యత్ న నిర్దిశేత్=(యజమానునకు ఆశీస్సును గోరునపుడు యజమానునియొక్క పేరును) నిర్దేశించనిచో, యజ్ఞస్య=యజ్ఞ సంబంధినియగు, ఆశీః="ఆయు రాశాస్తే" ఇత్యాద్యాశీస్సు, ప్రతివేశమ్=యజమానునకు ప్రతి రూపకముగ యజ్ఞశాలలో ప్రక్కన నున్న పురుషుని, గచ్ఛేత్=పొందును. (అతః=ఇందువలన), అయమ్=ఈ, అసౌ యజమానః=నిర్దిష్టమైన పేరు గల యజమానుఁడు, ఆశాస్తే=ఆశీస్సును కోరుచున్నాఁడు; ఇతి=అని, ఆహ='ఆశాస్తే' ఇత్యాది వాక్యము చెప్పెను. నిర్దిశ్య="అసౌ" అని నామ నిర్దేశము చేసి, ఏనమేవ=ఈ యజమానునే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, గమయతి=పొందించును.

**తాత్పర్యము:** "ఆశాస్తే ఽయం యజమానో ఽసౌ" ఇత్యాది వాక్యమున "అసౌ" అని యజమాన నామ నిర్దేశము చేయవలెను. అట్లు చేసినచో "ఆయు రాశాస్తే" ఇత్యాదికమైన యజ్ఞసంబంధినియగు ఆశీస్సు యజమానుని చెందును. అప్పుడు నామ నిర్దేశము చేసిన అధ్వర్యుఁడు యజమానునే స్వర్గమును పొందించును. నామ నిర్దేశము చేయనిచో ఆ యాశీస్సు యజ్ఞశాలా ప్రవిష్టుఁడై యజమానుని పార్శ్వమున నున్న మఱి యొక పురుషుని పొందును. కావున నామ నిర్దేశము చేయవలెను. 'ఆశాస్తే ఽయం యజమానో ఽసౌ, ఇత్యాది వాక్యము సూక్తవాక చరమ భాగమునందలిది. ఇందలి 'అసౌ' అను పదము నామ నిర్దేశకము.

19. అర్థము: ('అసౌ యజమానః-ఈ యజమానుఁడు), ఆయుః-ఆయువును, ఆశాస్తే-కోరుచున్నాఁడు. సుప్రజాస్త్వమ్=మంచి సంతానము కలిగియుండుటను, ఆశాస్తే-కోరుచున్నాఁడు; ఇతి-అని, ఆహ="ఆయురాశాస్తే" ఇత్యాది వాక్యము చెప్పెను. (అనేన-ఈ చెప్పుటచేత, అసౌ-ఈ యజమానుఁడు), ఏతామ్ ఆశిషమేవ=దీనిని ఆశీస్సుగానే, ఆశాస్తే=కోరుచున్నాఁడు.

తాత్పర్యము: "ఆశాస్తే ఒయం యజమానః" ఇత్యాది వాక్యమునందు ఆశింపఁదగిన యాశీస్సు సంగ్రహముగఁ చెప్పఁబడినది. ఆ యాశీస్సునే "ఆయు రాశాస్తే" ఇత్యాది వాక్యములు ఆశీస్సులోని విశేషాంశములను వివరించినవి. ఆ వాక్యము లన్నియు ఆశీస్సునే వివరించుచున్నవని తాత్పర్యము.

20. అర్థము: "సజాతవనస్యా మాశాస్తే ఇత్యాహ"-సూక్తవాక చరమ భాగమునందు 'సజాతవనస్యామ్ ఆశాస్తే' అని ఆ మంత్రము చెప్పెను. ప్రాణాః-ప్రాణములు, సజాతాః వై-జీవాత్మకు సజాతీయములు కదా! (అతః-ఇందువలన); ప్రాణాన్ అంతరా-ప్రాణముల కంతరాయము, నైవ (కరోతి)=చేయుటయే లేదు.

తాత్పర్యము: "సుప్రజాస్త్వమా శాస్తే" అను వాక్యమునకు పిమ్మట సూక్తవాక చరమ భాగమున "సజాతవనస్యామా శాస్తే" అని యున్నది. సజాతీయులైన ప్రాణములచే సేవింపఁబడుటను కోరుచున్నాఁడని యర్థము. ప్రాణములు జీవాత్మతోఁ గూడ పుట్టుటచే అవి సజాతములు కదా! కనుక ప్రాణముల కంతరాయము చేయుట లేదు. ఇచట ప్రాణములచే ఇతర సేవకములు కూడ ఉపలక్షితములు.

21. అర్థము: తత్-యజమానుఁడు కోరిన ఆ ఫలమును, అగ్నిః దేవః-అగ్ని దేవుఁడు, దేవేభ్యః-దేవతలనుండి, (ఆనీయ-తెచ్చి) వనతే-యజమానుని తత్ఫలవంతునిగాఁ జేయుచున్నాఁడు. వయమ్=హోత్రాదులమైన మేము, మానుషాః-మనుష్యుల మగుచు, అగ్నేః (ప్రసాదాత్)-అగ్నియొక్క అనుగ్రహమువలన, (సంభావిత ఫలమ్-సంభావిత ఫలమును, మనుష్యేభ్యః-మనుష్యులకొఱకు, ఆనయామః-తీసికొనివచ్చుచుంటిమి); ఇతి-అని, ఆహ="తదగ్నిః" ఇత్యాది మంత్రభాగము చెప్పెను. అగ్నిః-అగ్ని, దేవేభ్యః-దేవతలకొఱకు, వనుతే-యాచించుచున్నాఁడు. వయమ్-హోత్రాదులమైన మేము, మనుష్యేభ్యః-మనుష్యులకొఱకు, (వన్మహే-యాచించుచున్నాము.) ఇతి వా-అనియే, ఏతత్-'తదగ్నిర్దేవః' ఇత్యాది సూక్తవాక మంత్రభాగము, ఆహ-చెప్పినది.

తాత్పర్యము: సూక్తవాక చరమభాగమునందలి "తదగ్నిర్దేవః" ఇత్యాది మంత్రము అగ్ని దేవతలకై యాచించుచున్నాఁడనియు, హోత్రాదులమైన మేము మనుష్యులకొఱకు యాచించుచున్నామనియు మాత్రమే చెప్పినది. ఇచట దివ్యములు మానుషములు నైన భోగములు వివక్షింపఁ బడినవని యర్థము.

22. అర్థము: ఇహ-ఈ యజ్ఞకర్మయందు, వామస్య-కమనీయమైన ధనముయొక్క, (ప్రాప్తిః-ప్రాప్తి, అస్తు-కలుగుఁగాక.) చ-మఱియు, ఇదమ్-ఈ హవిస్సు, (దేవైః-దేవతలచేత, స్వీక్రియతామ్-స్వీకరింపఁబడుఁగాక.) దేవేభ్యః-దేవతలకొఱకు, నమః-నమస్కారము, (అస్తు-అగుఁగాక); ఇతి-అని, ఆహ-"ఇహ గతి" రిత్యాది సూక్తవాక మంత్ర చరమ భాగము చెప్పినది. యాః దేవతాః శైవ-ఏ దేవతల నుద్దేశించియే, (యజమానః-యజమానుఁడు,) యజతి-యాగము చేయుచున్నాఁడో, చ-మఱియు, యాః-ఏ దేవతల నుద్దేశించి, న (యజతి)-యాగము చేయుట లేదో; ఆత్మనః-తనకు, అనార్త్యై-బాధ లేకుండుటకై, తాభ్యః ఉభయీభ్యః ఏవ-యాగోద్దిష్టులు, యాగానుద్దిష్టులు నైన ఆ యుభయవిధ దేవతలకొఱకే, (యజమానః-యజమానుఁడు), నమస్కరోతి-నమస్కరించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు తాను చేయు యాగమునందు ఉద్దిష్టులును ఉద్దిష్టులు కానివారునగు నుభయవిధ దేవతలకుఁ గూడ నమస్కరించుచున్నాఁడను నర్థమునే "నమో దేవేభ్యః" అనెడి సూక్తవాక మంత్రభాగము చెప్పుచున్నది.

నవమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠ ప్రపాఠకే దశమోఽనువాకః ।

మూలము: [1]దేవా వై యజ్ఞస్య స్వగాకర్తారం నావిన్దన్తే శంయుం బార్హస్పత్య మబ్రువన్నిమం నో యజ్ఞగ్ం స్వగాకుర్వితి సో ఽబ్రవీద్వరం వృణై యదేవాబ్రాహ్మణోక్తో ఽశ్రద్ధధానో యజాతై సా మే యజ్ఞస్యాఽఽశీ రసదితి తస్మాద్య ద్బ్రాహ్మణోక్తో ఽశ్రద్ధధానో యజతే శంయుమేవ తస్య బార్హస్పత్యం యజ్ఞస్యాఽఽశీ ర్గచ్ఛత్యేత న్మమేత్యబ్రవీ త్కిం మే ప్రజాయాః (౧) ఇతి యోఽపగురాతై శతేన యాతయాద్యో నిహన త్సహస్రేణ యాతయాద్యో లోహితం కరవ ద్యావతః ప్రస్కద్య పాగ్ంసూన్త్సంగృహ్ణా త్తావత స్సంవత్సరా న్పితృలోకం న ప్రజానాదితి తస్మా ద్బ్రాహ్మణాయ నాపగురేత న నిహన్యా న్న లోహితం కుర్యా దేతావతా హైనసా భవతి [2]తచ్ఛంయో రావృణీమహ ఇత్యాహ యజ్ఞమేవ తత్స్వగాకరోతి [3]తత్ (౨) శంయోరావృణీమహఇత్యాహ శంయుమేవ బార్హస్పత్యం భాగధేయేన సమర్ధయతి [4]గాతుం యజ్ఞాయ గాతుం యజ్ఞపతయ ఇత్యాహాఽఽశిష మేవైతా మాశాస్తే [5]సోమం యజతి రేత ఏవ తద్దధాతి త్వష్టారం యజతి రేత ఏవ హి తం త్వష్టా రూపాణి వి కరోతి దేవానాం పత్నీ ర్యజతి మిథునత్వాయాగ్నిం గృహపతిం యజతి ప్రతిష్ఠిత్యై [6]జామి వా ఏతద్యజ్ఞస్య క్రియతే (౩) యదాజ్యేన ప్రయాజా ఇజ్యన్త ఆజ్యేన పత్నీసంయాజా ఋచ మనూచ్య పత్నీసంయాజానా మృచా యజత్యజామిత్వాయాథో మిథునత్వాయ [7]పఙ్క్తిప్రాయణో వై యజ్ఞః పఙ్క్త్యుదయనః పఞ్చ ప్రయాజా ఇజ్యన్తే చత్వారః పత్నీసంయాజా స్సమిష్టయజుః పఞ్చమం పఙ్క్తి మేవాను

ప్రయన్తి పఙ్క్తి మనూద్యన్తి॥ ॥౪॥ (ప్రయాజాః కరోతి తత్రిక్కయతే త్రయస్త్రిగ్ంశచ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠప్రపాఠకే దశమోఽనువాకః॥

## వేదార్థదీపిక

**అవతారిక:** నవమానువాకమునందు అనూయాజ సూక్తవాక వ్యాఖ్యలు చెప్పఁబడినవి. ఈ దశమానువాకమునందు శంయు వా మంత్రవ్యాఖ్య, పత్నీసంయాజలు చెప్పఁబడుచున్నవి. శంయువాక మంత్రములు బ్రాహ్మణము మూఁడవ కాండము పంచమ ప్రపాఠకమునందుఁ గలవు. తద్వ్యాఖ్యానమునకు ముందు ఈ వాక్యమున శంయువాక ప్రస్తుతి చేయఁబడుచున్నది.

1\. **అర్థము:** దేవాః=దేవతలు, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, (హవిః=హవిస్సును, స్వగాకర్తారమ్=దేవతల సొంతముగాఁ జేయువానిని, నావిన్దన్ వై=తెలిసికొనరైరఁట! (అథ=అనంతరము,) "నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞసంబంధమైన హవిస్సును, స్వగాకురు=(మాకు) సొంతముగాఁ జేయుము'' ఇతి=అని, తే=వారు, బార్హస్పత్యమ్=బృహస్పతి కుమారుఁడైన, శంయుమ్=శంయువను వానిని గూర్చి, అబ్రువన్=పలికిరి. "అబ్రాహ్మణోక్తః=బ్రాహ్మణునిచేఁ జెప్పఁబడనివాఁడును, అశ్రద్దధానః=శ్రద్ధ లేనివాఁడునునగు పురుషుఁడు, యజాతై యదేవ=యజ్ఞము చేయునప్పుడైనచో, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సా ఆశీః=ఆ యాశీస్సు, మే=నాకు, అసత్=కలుగుఁగాక." ఇతి=అని, వరమ్=వరమును, వృణై=కోరుకొందును, (ఇతి=అని) సః=ఆ శంయువు, అబ్రవీత్=పలికెను. తస్మాత్=ఆ కారణమువలన, అబ్రాహ్మణోక్తః=బ్రాహ్మణునిచే నిర్దేశింపఁబడనివాఁడును, అశ్రద్దధానః=శ్రద్ధా రహితుఁడును నగువాఁడు, యజతే యత్=యాగము చేయుచున్నచో, తస్య యజ్ఞస్య=ఆ యజ్ఞముయొక్క, ఆశీః=ఆశీస్సు (ఫలము), బార్హస్పత్యమ్=బృహస్పతి కుమారుఁడైన, శంయుమేవ=శంయువునే, గచ్ఛతి=పొందును. ఏతత్=ఇది, మమ=నాకు, ఇతి=అని, మే=నాయొక్క, ప్రజాయాః=పుత్ర పౌత్రాది సంతానమునకు, కిమ్=ఏమి ఫలము? (దాస్యత=ఇత్తురు?) ఇతి=అనియు, అబ్రవీత్=పలికెను. యః=ఏ పురుషుఁడు, అపగురాతై=(బ్రాహ్మణునియందు) తాడనోద్యోగము నన్వయింపఁ జేయునో, (తమ్=ఆ పురుషుని) శతేన=నూఱు దెబ్బలచే, యాతయాత్=బాధించవలయును. యః=ఏ పురుషుఁడు, (బ్రాహ్మణమ్=బ్రాహ్మణుని,) నిహనత్=కొట్టునో; తమ్=అతనిని, సహస్రేణ=వేయి దెబ్బలచేత; యాతయాత్=బాధించవలెను. యః=ఏ పురుషుఁడు, లోహితమ్=(బ్రాహ్మణునకు) రక్తము (కారునట్లు), కరవత్=చేసెనో, ప్రస్కద్య=ఆ రక్తము భూమిమీఁద పడి, యావతః పరమాణూన్=ఎన్ని పరమాణువులను, (బిందువులను) సంగృహ్ణాత్=పొందునో, సః ఆ పురుషుఁడు, తావతః=అన్ని, సంవత్సరాన్=సంవత్సరములను, పితృలోకమ్=పితృలోకమును, న ప్ర జానాత్=పొందఁడు. (తత్ సర్వమ్=అది యంతయు, త్వత్ప్రజాధీనమ్=నీ సంతానమునకు అధీనము,) ఇతి=అని, (దేవాః=దేవతలు, శంయవే=శంయువు కొఱకు, వరమ్=వరమును, ప్రదదుః=ఇచ్చిరి.) తస్మాత్=అందువలన, బ్రాహ్మణాయ=బ్రాహ్మణునికొఱకు. నాపగురేత=అధిక్షేపము చేయరాదు. న నిహన్యాత్=కొట్టరాదు. లోహితం న కుర్యాత్=రక్తము కారునట్లు చేయరాదు. (కరిదే) చ=చేసినటులైనచో) ఏతావతా=ఇటువంటి, ఏనసా=పాపముతో, భవతి హ=(కూడినవాఁడు) అగును.

**తాత్పర్యము:** పూర్వము దేవతలు తమకు యజ్ఞమునందు యజ్ఞకర్త యిచ్చు హవిరాదికము ఏ దేవతలదో ఆ దేవతలకు సాంకర్యము లేకుండ చెందునట్లు చేయువానిని తెలిసికొనలేకపోయిరి. పిమ్మట బృహస్పతి కుమారుఁడైన శంయువును, యజ్ఞహవిస్సును ఎవరిది వారికి ప్రత్యేకముగఁ జెందునట్లు చేయుమని అడిగిరి. దానికి ప్రతిఫలముగ శంయువు బ్రాహ్మణ నియుక్తుఁడు కానివాఁడును, శ్రద్ధ లేనివాఁడును చేయు యాగముయొక్క ఆశీస్సు (ఫలము) తనకు ప్రాప్తించునట్లు వరము నిమ్మని దేవతలను కోరెను. వారందు కంగీకరించిరి.

కావున బ్రాహ్మణ నియుక్తుఁడు కానివాఁడును, శ్రద్ధ లేనివాఁడును చేయు యజ్ఞముయొక్క ఫలము బృహస్పతి కుమారుఁడైన శంయువునకుఁ జెందును. అటుపిమ్మట శంయువు తన కుమారున కేమి వరము నిత్తురని ప్రశ్నించఁగా పాపము చేసినవానిని దండించు నధికారము నిత్తుమని దేవతలు చెప్పిరి. ఈ తాడనోద్యోగమును బ్రాహ్మణుని విషయమున ఉపయోగించిన పురుషుని శత నిష్కదండముచే శిక్షించవలయును. బ్రాహ్మణుని కొట్టినవానిని సహస్ర నిష్క దండముచే శిక్షింపవలయును. దెబ్బలచే బ్రాహ్మణుని శరీరమున రక్తము వచ్చునట్లుగా కొట్టినవాఁడు, ఆ రక్తము భూమియందు పడి యెన్ని పరమాణువులుగా నగునో, అన్ని సంవత్సరములు వాఁడు పితృలోకమును పొందఁడు. అప్పటివఱ కతఁడు యమలోకమున యమయాతన ననుభవించును. కావున ఏ పురుషుఁడును బ్రాహ్మణుని కొట్టుట కాని, రక్తము కాఱునట్లు గాని చేయరాదు. చేసినచో పైని చెప్పిన పాపము నొందును. (నిష్కము=320 గురిగింజల యెత్తు గల బంగారము.) శంయువాక మంత్రమును వ్యాఖ్యానించుటకు ముందు ఈ వాక్యమున శంయువాక ప్రస్తుతి చేయఁబడినది.)

2. అర్థము: "తచ్ఛంయో రావృణీమహే" ఇతి ఆహ=శంయువాక మంత్ర ప్రారంభమున ఈ వాక్యము గలదు. తత్=అటువంటి ప్రశస్త ఫలమును, శంయోః=బృహస్పతి కుమారుఁడైన శంయువు నుండి, ఆ వృణీమహే=ప్రార్థించుచున్నాము; ఇతి=అని, ఆహ='తచ్ఛంయో' రిత్యాది మంత్రము చెప్పినది. (అనేన=ఈ మంత్ర పాఠముచేత, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) యజ్ఞమ్=యజ్ఞ ఫలమును, తత్ స్వగాకరోతి=ఆ యా దేవతలకు (సాంకర్యము లేకుండ) స్వగతము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఆ ప్రశస్త ఫలమును శంయువునుండి మేము కోరుచున్నామని యనుటచే అధ్వర్యుఁడు యజ్ఞఫలమును ఆ యా దేవతలకుఁ జెందునట్లు చేయుచున్నాఁడు.

3. అర్థము: "తత్ శంయోః ఆ వృణీమహే ఇతి ఆహ"="తచ్ఛంయో" రిత్యాది మంత్రపాఠముచేత, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) బార్హస్పత్యమ్=బృహస్పతి కుమారుఁడైన, శంయుమేవ=శంయువునే, భాగధేయేన=తచ్ఛంయో రిత్యాది మంత్రపాఠరూప భాగధేయముచేత, సమర్ధయతి=సమృద్ధి కలవానినిగా చేయుచున్నాఁడు.

తాత్పర్యము: "తచ్ఛంయో" రిత్యాది మంత్ర పాఠము శంయువునకు తృప్తిహేతు వగుటచే అధ్వర్యుఁడు ఆ మంత్ర పాఠము అనెడి భాగధేయముచేత శంయువును సమృద్ధునిగా చేయుచున్నాఁడని భావము. ప్రకారాంతరముగ "తచ్ఛంయో" రిత్యాది మంత్రపాఠము ఇచట ప్రశంసింపఁబడినది.

4. అర్థము: యజ్ఞాయ=యజ్ఞముయొక్క, (షష్ఠ్యర్థమున చతుర్థి.) గాతుమ్=(దేవతలను గూర్చి) గమనమును, యజ్ఞపతయే=యజమానునియొక్క, (షష్ఠ్యర్థమున చతుర్థి.) గాతుమ్=(దేవతల గూర్చి), గమనమును, ఆ వృణీమహే=కోరుచున్నాము; ఇతి=అని, ఆహ="గాతుం యజ్ఞాయ" ఇత్యాది శంయువాక మంత్రభాగము చెప్పినది. ఏతామ్=ఈ ప్రార్థనను, ఆశిషమేవ=ఆశీస్సుగానే, ఆశాస్తే=కోరుచున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞము, యజ్ఞపతియు దేవతలను పొందవలెనని కోరుచున్నామని "గాతుం యజ్ఞాయ" ఇత్యాది మంత్ర భాగము చెప్పినది. యజమానుఁ డీ ప్రార్థనను ఆశీస్సునుగానే కోరుచున్నాఁడు.

5. అర్థము: (యజమానః=యజమానుఁడు), సోమమ్=సోమదేవు నుద్దేశించి, యజతి=యాగము చేయవలయును. (తత్=అప్పుడు, సః=ఆ సోమదేవుఁడు) రేతః ఏవ=రేతస్సునే, దధాతి=ధరించుచున్నాఁడు. త్వష్టా=త్వష్టృ దేవుఁడు, రేతః ఏవ=రేతస్సునే, హితమ్=హిత మగునట్లుగా, రూపాణి=(ఆ యా) ఆకారములనుగా, వికరోతి=పరిణామము చేయుచున్నాఁడు. మిథునత్వాయ=(స్త్రీ పురుష ద్వంద్వ రూపమైన) మిథునత్వ(లాభ)ముకొఱకు, దేవానాం పత్నీః=దేవతలయొక్క పత్నుల నుద్దేశించి, యజతి=యాగము చేయవలెను. ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ కొఱకు, గృహపతిమ్=గృహపతియగు అగ్నిని గూర్చి, యజతి=యాగము చేయవలెను. (ఇట యాగమనఁగా హోమమని యర్థము.)

**తాత్పర్యము:** ఈ మంత్రమున నాలుగు పత్నీ సంయాజ హోమములు విధింపఁబడినవి. (1) సోమ దేవతాక హోమము చేయవలెను. చేసినచో సోమ దేవుఁడు రేతో రూపమును ధరించును. (2) పిమ్మట త్వష్టృదేవు నుద్దేశించి హోమము చేయవలెను. ఆ హోమమువలన త్వష్టృ దేవుఁడు ఆ రేతస్సునే హితములైన వివిధ రూపములనుగాఁ జేయును. (3) పిమ్మట దేవపత్నుల నుద్దేశించి హోమము చేయవలెను. ఈ హోమమువలన మిథునత్వ లాభము కలుగును. (4) అటు తరువాత ప్రతిష్ఠా సిద్ధికై గృహపతియగు అగ్ని నుద్దేశించి హోమము చేయవలెను. ఇది పత్నీసంయాజ విధాయక మంత్రము.

6. **అర్థము:** ప్రయాజాః–ప్రయాజలు, ఆజ్యేన–ఆజ్యముచేతను, పత్నీసంయాజాః–పత్నీసంయాజలు, ఆజ్యేన–ఆజ్యము చేతను, ఇజ్యన్తే యత్–హోమము చేయఁబడుచున్నచో, ఏతత్–ఇది, యజ్ఞస్య–యజ్ఞమునకు, జామి–ఆలస్యముగా, క్రియతే వా–చేయఁబడుచున్నట్లు అగుచున్నది కదా! అజామిత్వాయ–ఆలస్య దోషము లేకుండుట కొఱకు, అథో–మఱియు, మిథునత్వాయ–స్త్రీ పురుషాత్మకమైన మిథునత్వము కొఱకును, ఋచమ్–ఋక్కును, అనూచ్య–ఉచ్చరించి, ఋచా–ఋక్కుతో, యజతి–హోమము చేయవలెను.

**తాత్పర్యము:** 5వ మంత్రమునందుఁ జెప్పఁబడిన పత్నీసంయాజ హోమములు నాలుగింటిని చేయుట కిచట యాజ్యా పురోనువాక్యలు విధింపఁబడుచున్నవి. ప్రయాజ హోమములకు, పత్నీసంయాజ హోమములకు ద్రవ్యకృత భేదము లేదు, కాని మంత్రకృత భేదము కూడ లేకున్నచో ఆలస్య దోషము సంభవించును. అందువలన ప్రయాజ హోమములు యజుస్సులతోడను, పత్నీసంయాజ హోమములు యాజ్యా పురోనువాక్యారూప ఋక్కులతోడను చేయవలెను. ఈ రెండింటికి హోమద్రవ్యము ఆజ్యమే. వీని యాజ్యా పురోనువాక్యలు మంత్రకాండమునందు (బా. కాం. 3 ప్ర. 5 అను 5) చెప్పఁబడినవి. అవి అచటనే వ్యాఖ్యానించఁబడును. ఇట్లు చేసినచో ఆలస్య దోషము సంభవించదు. మిథునత్వ సిద్ధి కలుగును.

7. **అర్థము:** యజ్ఞః–(దర్శపూర్ణమాస) యాగము, పఙ్క్తి ప్రాయణః–ప్రారంభమున పంచత్వ సంఖ్య కలది కదా! పఙ్క్త్యుదయనః–సమాప్తియందు(ను) పంచత్వ సంఖ్య కలది. (కథ మితి చేత్ ?–ఎట్లనఁగా,) పఞ్చ ప్రయాజాః ఇజ్యన్తే–అయిదు ప్రయాజహోమములు (ప్రారంభమున) చేయఁబడుచున్నవి. (సమాప్తౌ–సమాప్తియందు) చత్వారః పత్నీసంయాజాః–నాలుగు పత్నీసంయాజలు. పఞ్చమమ్–అయిదవదైన, సమష్టియజుః–సమష్టియజుస్సు, ఇజ్యన్తే–హోమము చేయఁబడుచున్నవి. (తథా సతి–అట్లుకాఁగా) పఙ్క్తి మేవ–పంచత్వ సంఖ్యనే, అను ప్రయన్తి–ప్రారంభించుచున్నవి. పఙ్క్తిమ్–పంచత్వ సంఖ్యను, అనూద్యన్తి–సంపాదించుచున్నవి.

**తాత్పర్యము:** దర్శపూర్ణమాస యాగ ప్రారంభమున పంచ ప్రయాజ హోమములు, సమాప్తి కాలమున నాలుగు పత్నీ సంయాజలు ఒక సమష్టియజుస్సు అను హోమములు చేయఁబడుచున్నవి. కావున ప్రారంభమున పంచత్వ సంఖ్య సమాప్తియందు పంచత సంఖ్యయు దర్శపూర్ణమాస యాగమునకు సిద్ధించుచున్నవి. ఈ వాక్యము అర్థవాదముచే సమష్టియజుర్హోమ విధిని ధ్వనింపఁజేయుచున్నది. "దేవా గాతువిదః" ఇత్యాదికము సమష్టి యజుర్హోమ మంత్రము. ఈ మంత్రము ఆధ్వర్యవ కాండమునందు విహితమైనది. వ్యాఖ్యాతము కూడ

దశమానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ।

మూలము: [1]యుక్ష్వా హి దేవహూతమాగ్ం అశ్వాగ్ం అగ్నే రథీరివ। ని హోతా పూర్వ్యః సదః॥ [2]ఉత నో దేవ దేవాగ్ం అచ్ఛా వోచో విదుష్టరః। శ్రద్విశ్వా వార్యా కృధి। [3]త్వగ్ం హ యద్యవిష్ఠ్య సహసః సూనవాహుత। ఋతావా యజ్ఞియో భువః॥ [4]అయమగ్నిః సహస్రిణో వాజస్య శతిన స్పతిః। మూర్ధా కవీ రయీణామ్। [5]తం నేమి మృభవో యథాఽఽనమస్వ సహూతిభిః। నేదీయో యజ్ఞమ్ (౧)అఙ్గిరః। [6]తస్మై నూన మభిద్యవే వాచా విరూపనిత్యయా। వృష్ణే చోదస్వ సుష్టుతిమ్। [7]కముష్విదస్య సేనయాఽగ్నే రపాకచక్షసః। పణిం గోషు స్తరామహే। [8]మా నో దేవానాం విశః ప్రస్నాతీ రివోస్రాః। కృశం న హాసురఘ్నియాః। [9]మా నః సమస్య దూఢ్యః। పరిద్వేషసో అగ్ంహతిః। ఊర్మిర్న నావ మావధీత్ [10]నమస్తే అగ్న ఓజసే గృణన్తి దేవ కృష్టయః। అమైః (౨)అమిత్రమర్దయ। [11]కువిత్సు నో గవిష్టయేఽగ్నే సంవేషిషో రయిమ్। ఉరుకృదురు ణస్కృధి [12]మా నో అస్మిన్మహాధనే పరా వర్గ్భారభృద్యథా। సంవర్గగ్ం సగ్ం రయిం జయ। [13]అన్యమస్మద్భియా ఇయమగ్నే సిషక్తు దుచ్ఛునా। వర్ధా నో అమవచ్ఛవః॥ [14]యస్యాజుష న్నమస్విన శ్శమీమదు ర్మఖస్య వా। తం ఘేదగ్ని ర్వృధాఽవతి। [15]పరస్యా అధి (౩)సంవతోఽవరాగ్ం అభ్యాతర। యత్రాహమస్మి తాగ్ం అవ। [16]విద్మా హి తే పురా వయమగ్నే పితు ర్యథాఽవసః। అధా తే సుమ్నమీమహే। [17]య ఉగ్ర ఇవ శర్యహా తిగ్మశృఙ్గో న వంసగః। అగ్నే పురో రురోజిథ। [18]సఖాయ స్సంప స్సమ్యఞ్చమిషగ్ం స్తోమం చాగ్నయే

వర్షిష్ఠాయ క్షితీనా మూర్జో నప్త్రే సహస్వతే। [19]సగ్‌ం సమిద్యువసే వృషన్నగ్నే విశ్వాన్యర్య

ఆ। ఇడస్పదే సమిధ్యసే స నో వసూన్యా భర। [20]ప్రజాపతే స వేద సోమాపూషణేమౌ దేవౌ ॥౧౧॥

(యజ్ఞమమైరథి వృషన్నేకాన్నవిగ్‌ంశతిశ్చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠ ప్రపాఠక ఏకాదశోఽనువాకః॥

## వేదార్థదీపిక

**అవతారిక:** దశమానువాకమునందు శంయువాక మంత్ర వ్యాఖ్యానము, పత్నీసంయాజ హోమములు చెప్పఁబడినవి. ఈ యేకాదశా నువాకమునందు సంవర్గేష్టి హౌత్ర మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఇచట ప్రథమమున వరుసగ పది సామిధేనీ ఋక్కులు వ్యాఖ్యానింపఁబడుచున్నవి.

1. **అర్థము:** హే అగ్నే=ఓ యగ్నీ!, హి=ఈ ప్రసిద్ధ కర్మయందు, రథీః=రథస్వామి, అశ్వానివ=గుఱ్ఱములనువలె, దేవ హూతమాన్=దేవతలలో అత్యంతము ఆహ్వానింపఁదగిన దేవతలను, యుక్ష్వా=సమకూర్చుము. (కించ=మఱియు, త్వమ్=నీవు), పూర్వ్యః=ప్రాచీన హోతవై, అస్మిన్=ఈ యాగస్థానమునందు, నిషదః=కూర్చుండుము. (ఇది ప్రథమ సామిధేని ఋక్కు. 'రథీః' ఇది వైదిక ప్రయోగము. 'రథీ' లౌకిక సంస్కృత ప్రయోగము. 'యుక్ష్వ' అనుటకు 'యుక్ష్వా' అని ప్రయుక్తమైనది. ఇది వైదికము).

**తాత్పర్యము:** ఓ యగ్నీ! నీవు ప్రసిద్ధమైన ఈ కర్మయందు రథస్వామి గుఱ్ఱములను రథమునందు సమకూర్చువిధముగ మిక్కిలి ఆహ్వానింపఁదగిన దేవతలను సమకూర్చుము. మఱియు నీవు పురాతన హోతవై యుండి ఈ యాగ స్థానమునందు కూర్చుండుము.

2. **అర్థము:** ఉత=మఱియు, హే దేవ!=ఓ యగ్నిదేవా! (త్వమ్=నీవు) నః=మాయొక్క, విదుష్టరః=(అభీష్టముల) నెక్కువగ తెలిసికొనినవాఁడవై, దేవాన్ అచ్ఛ=దేవతల కభిముఖముగ వెళ్లి, వోచః=(యజమానుఁడు హవిస్సు నీయఁగలఁడని) చెప్పుము. విశ్వాః వార్యాః=సమస్తములైన మా అభీష్టములు, శ్రత్ కృధి=విశ్వస నీయము లగునట్లు చేయుము. (ఇది రెండవ సామిధేని ఋక్కు.)

**తాత్పర్యము:** ఓ యగ్నిదేవా! ఇంకను నీవు మా అభీష్టములను బాగుగ తెలిసికొనినవాఁడవై దేవతల కభిముఖముగ పోయి యజమానుఁడు హవిస్సు నీయఁగలఁడని చెప్పుము. సమస్తములైన మా యభీష్టములు విశ్వసనీయము లగునట్లు చేయుము.

3. **అర్థము:** హే యవిష్ఠ్య!=ఓ యువతముఁడవైన అగ్నీ!, హే సహసః సూనో!=ఓ బలకుమారా!, హే ఆహుత!=దేవతల నాహ్వానించువాఁడా!, త్వం హ=నీవే, ఋతావాన్ యత్=సత్యవంతుఁడ వగుటవలన, యజ్ఞియః=యజ్ఞసాధ నము, భువః=అగుము. (భువః=వైదికము. భవ=లౌకిక సంస్కృత ప్రయోగము. ఇది మూఁడవ సామిధేని ఋక్కు).

**తాత్పర్యము:** యువతముఁడవు, బలమునకు పుత్రుఁడవు, దేవతల నాహ్వానించువాఁడవునగు నో యగ్నీ! నీవే సత్యవంతుఁడ వగుటవలన యజ్ఞసాధనము కమ్ము.

4. అర్థము: అయమ్=ఈ ప్రజ్వలింపc జేయcబడుచున్న, అగ్నిః=అగ్ని దేవుcడు, సహస్రిణః=సహస్ర సంఖ్యాకమును, శతినః=శత సంఖ్యాకమునగు, వాజస్య=అన్నమునకు, పతిః=ప్రభువు. (అత ఏవ=కనుకనే), మూర్ధా=శిరస్సువలె ఉన్నతుcడు, కవిః=విద్వాంసుcడు, రయీణామ్=ధనములకు, (దాతా భవతు=దాత యగుcగాక. ఇది నాల్గవ సామిధేని ఋక్కు).

తాత్పర్యము: ఈ ప్రజ్వలింపc జేయcబడుచున్న యగ్ని సహస్ర సంఖ్యాకము, శత సంఖ్యాకము నయిన యన్నమునకు పతి కనుకనే శిరస్సువలె నున్నతుcడును, విద్వాంసుcడునగు నీ యగ్ని ధనదాత యగుcగాక.

5. అర్థము: హే అఙ్గిరః=అంగ సౌష్ఠవము గల యగ్నీ! సహూతిభిః (సహితః)=సమానమైన దేవతాహ్వానము కల ఋత్విజులతోc గూడిన, (త్వమ్=నీవు), తం యజ్ఞమ్=ఆ యజ్ఞమును, ఋభవః నేమిం యథా=దేవతల సంబంధులగు వడ్రంగులు రథ చక్రముయొక్క నేమినివలె, ఆనమస్వ=మా సమీపమునకు తెచ్చి స్వాధీనము చేయుము.

తాత్పర్యము: అంగ సౌష్ఠవము గల ఓ యగ్నీ! దేవతల నందఱిని సమానముగ నాహ్వానించు ఋత్విజులతోc గూడిన నీవు దేవతల వడ్రంగి రథచక్రముయొక్క నేమిని స్వవశముగా తిరుగుచున్నదానినిగాc జేయువిధమున ఆ యజ్ఞమును మా సమీపమునకు తెచ్చి మాకు స్వాధీనము చేయుము. (ఇది అయిదవ సామిధేని ఋక్కు).

6. అర్థము: హే విరూప=వివిధ రూపములతోc గూడి యుండునట్టి ఓ యగ్నీ!, అభిద్యవే=అంతటను స్ఫురించునట్టియు (కనుపించునట్టి), వృష్ణే=కోరికలను వర్షించునట్టియు, తస్మై=యాగోద్దిష్టుcడయిన ఆ దేవునికొఱకు, నిత్యయా=వైదిక మంత్ర రూపమైన, వాచా=వాక్కుచేత, సుష్టుతిమ్=మేము చేయు మంచి స్తుతిని, నూనం చోదస్వ=తప్పక ప్రేరణ చేయుము. (ఆ దేవుని యెదుటc జెప్పుము. ఇది షష్ఠ సామిధేని ఋక్కు).

తాత్పర్యము: వివిధ రూపములతోc గూడియుండునట్టి ఓ యగ్నీ! నిత్యమైన వైదిక మంత్ర రూప వాక్కుచే మేము చేయు శోభన స్తుతిని యాగోద్దిష్ట దేవుని యెదుటcజెప్పుము. ఆ దేవుcడు అంతటను కనుపించువాcడు. కోరికల నిచ్చువాcడు.

7. అర్థము: అపాక చక్షః=సర్వజ్ఞుcడైన, అస్య=ఈ యగ్నియొక్క, సేనయా (సహ)=పరిచారక జనముతోc గూడ, గోషు=గవాది ద్రవ్యముల విషయమై, కము పణిం స్తరామహే స్విత్=ఏ వ్యవహారమును దాcచcగలము?

తాత్పర్యము: సర్వజ్ఞుcడైన ఈ యగ్నియొక్క పరిచారక జనమును వంచన చేసి గవాది ద్రవ్యముల విషయమై మనము ఏ వ్యవహారము చేయcగలము? ఈ యగ్నియొక్క పరిచారక జనమును వంచన చేసి గవాదుల విషయమై మనము ఏమియు వ్యవహరించలేము. ఇతని యనుగ్రహముచేతనే మనము సమస్తమైన వ్యవహారము చేయుచున్నామని భావము. (పాకః=అల్పః, అపాకః=అనల్పః. చక్షః=జ్ఞానమ్. అపాకం చక్షః యస్య సః అపాకచక్షః, అనల్పమైన జ్ఞానము కలవాcడు అగ్నియని సమాసార్థము. ఇది సప్తమ సామిధేనిఋక్కు).

8. అర్థము: దేవానామ్=దేవతల సంబంధులగు, విశః=వాణిజ్యము చేయు ప్రజలు, ప్రస్నాతీః=క్షీరమును స్రవించుచున్నవియు, ఉస్రాః=క్షీరము లుండుటకు కారణములునగు, అఘ్న్యాః ఇవ=గోవులవలె, నః=మమ్ము, కృశం న=అల్ప వయస్సుగల దూడనువలె, మాహాసుః=విడిచిపెట్టరు. (ఇది యెనిమిదవ సామిధేని ఋక్కు).

తాత్పర్యము: దేవతల సంబంధులగు వాణిజ్యము చేయు ప్రజలు క్షీరమును స్రవించునవియు, క్షీర నివాస హేతువులునగు ధేనువులు తమ దూడలను విడువని విధముగ మమ్ము విడువరు. ('ఓ హాక్=త్యాగే' ఇతి ధాతోః లుఙ్, 'మా' సన్నిధానే, 'హాసుః' ఇతి ప్రయోగః).

9. అర్థము: సమస్య=(మాతో) సమానుఁడును, దూఢ్యః=దుష్ట బుద్ధి కలవాఁడును, పరిద్వేషసః=అంతటను ద్వేషమును జేయువాఁడునగు విరోధియొక్క, అంహతిః=ద్రోహము, ఊర్మిః=అల (తరంగము), నావం న=నావనువలె నః=మమ్ము, అ=అంతటను, మా వధీత్=నశింపఁ జేయకుండుఁగాక.

తాత్పర్యము: దుష్టబుద్ధియు అంతటను ద్వేషించువాఁడును మాతో సమానుఁడునగు విరోధి మాయందుఁ జేసిన ద్రోహము అల ఓడను నశింపఁజేయని విధమున మమ్ము నశింపఁజేయదు. (ఇది నవమ సామిధేని ఋక్కు.)

10. అర్థము: హే అగ్నే దేవ!=ఓ యగ్ని దేవా! కృష్టయః=మనుష్యులు, తే=నీయొక్క, ఓజసే=బలముకొఱకు, నమః గృణన్తి=నమస్కార వాచక శబ్దమును ప్రయోగించుచున్నారు. (అతః=ఇందువలన) త్వమ్=నీవు, అమిత్రమ్=(మాకు) అపకారము చేయువానిని, అమైః=రోగాదులచేత, అర్దయ=నశింపఁజేయుము. (ఇది దశమ సామిధేని ఋక్కు).

తాత్పర్యము: ఓ యగ్నిదేవా! మనుష్యులు (యజమానాదులు) నీ బలమునకు నమస్కరించుచున్నారు. కావున మా కపకారము చేయువానిని రోగాదులచే నశింపఁజేయుము.

11. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ! (త్వమ్=నీవు) గవిష్టయే=గోవులతోఁ గూడిన ఇష్టికొఱకు, రయిమ్=ధనమును, కువిత్=అధిక మగునట్లు, సు=బాగుగా, సంవేవిషః=వ్యాప్తిని జేయుము. ఉరుకృత్=అధికముగాఁ జేయునట్టి, (త్వమ్=నీవు), నః=మాయొక్క, (కర్మఫలమ్=కర్మఫలమును) ఉరు కృధి=అధికముగాఁ జేయుము. (ఇది పురోనువాక్య.)

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు గోవులతోఁ గూడిన యిష్టి నిమిత్తము ధనము నధికమగునట్లు బాగుగ వ్యాప్తి చేయుము. అధికముగఁ జేయు నీవు మా కర్మఫలమును అధికముగఁ జేయుము.

12. అర్థము: నః=మాకొఱకు, (త్వయా దత్తే=నీచే నీయఁబడిన) అస్మిన్ మహాధనే=ఈ మహాధనమునందు, భారభృత్ యథా=భారమును మోయు బలీవర్దాదికమువలె, మా పరావర్క్=పరాభవ కారణమైన వినాశనము చేయవద్దు. సంవర్గమ్=మఱల మఱల తీసికొనివచ్చి, రయిమ్=ధనమును, సంజయ=గొప్పదిగాఁ జేయుము. (ఇది యాజ్య.)

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు మా కిచ్చిన ఈ మహాధనమునందు బరువును మోయు బలీవర్దాదికమువలె పరాభవ కారణమైన వినాశనమును చేయవలదు. ధనమును మఱల మఱల తీసికొనివచ్చి యధికముగఁ జేయుము.

13. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, ఇయమ్=ఈ, దుచ్ఛునా=రోగరూపమైనది, లేదా, అనేక రూపమైన పీడ, అస్మదన్యమ్=మాకంటె నితరుఁడైన శత్రువును, భియై=భీతికొఱకు, సిషక్తు=బాగుగ బంధించుఁగాక. నః=మాయొక్క, శవః=బలమును, అమవత్=శత్రువుల రోగమువలె, వర్ధా=వృద్ధి నొందించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ దారిద్ర్యాది రూప పీడ భీతికై మాకు వ్యతిరిక్తుఁడైన శత్రువును కలియుఁగాక. (ఈ పీడ వలన భయపడి శత్రువు పాఱిపోవునట్లు చేయుమని భావము.) మా బలమును శత్రువుల రోగమును వృద్ధి నొందించు విధముగ వృద్ధి నొందించుము. ఇది పక్షాంతరమున మఱియొక విధముగఁ (జెప్పఁబడిన యాజ్య.)

14. అర్థము: అదుర్మఖస్య=అంగ వైకల్యము లేని యజ్ఞము కలవాఁడును, వా=లేదా, బాగుగ యజ్ఞానుష్ఠానము చేయువాఁడును, నమస్వినః=(భక్తితో) నమస్కరించుచున్న వాఁడును నగు, యస్య=ఏ యజమానునియొక్క, శమీమ్=సుఖకరియైన యాహుతిని, అగ్నిః=అగ్ని, అజుషత్=సేవించెనో, తం ఘేత్=వానినే, (నమస్కారము చేయువానిని, బాగుగ అనుష్ఠించుచున్న వానిని, అయమగ్నిః=ఈ యగ్ని) వృధా=ధనాదికమును వృద్ధి నొందించుటచేత, అవతి=రక్షించుచున్నాఁడు.

తాత్పర్యము: అంగ వైకల్యము లేని విధముగ యజ్ఞము నమష్ఠించువాఁడును, భక్తితో నమస్కరించువాఁడును నగు యజమానుని అతఁడు సమర్పించిన సుఖకరియగు నాహుతిని సేవించిన యగ్ని ధనాదికమును వృద్ధి నొందించుచు రక్షించుచున్నాఁడు. (ఇది స్విష్టకృత్పురోనువాక్య.)

15. అర్థము: పరస్యాః=ఉత్కృష్టమైన, సంవతః=(ఈ) యిష్టికి, అధి=అధిష్ఠానమైన ఓ యగ్నీ!, అవరాన్ (అపి)=నికృష్టుల మైనను (మమ్ము), అభ్యాతర=అభిముఖముగ వచ్చి దుఃఖములను నశింపఁజేయుము. యత్ర=ఏ బంధువులందు, అహమ్=నేను, అస్మి=ఉంటున్నానో, తాన్=ఆ బంధువులను (కూడ); అవ=రక్షింపుము. (ఇది మఱియొక పురోనువాక్య.)

తాత్పర్యము: ఉత్కృష్టమైన ఈ యిష్టి కధిష్ఠానమైన యగ్నీ! నికృష్టులమైనను మా కెదురుగా వచ్చి మా దుఃఖములను నశింపఁజేయుము. నేను ఏ బంధువులయందు ఉన్నానో, ఆ బంధువులను కూడ రక్షింపుము. (సమ్యక్ వమతే=భజతే యస్యాం సా క్రియా, సంవత్. తస్యాః=సంవతః.)

16. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ! హి=ఏ కారణమువలన, పురా=ప్రథమమున, వయమ్=మేము, పితుః యథా=తండ్రియొక్క (రక్షణము) వలె, తే=నీయొక్క, అవసః=రక్షణమును, విద్మా=తెలిసికొంటిమో, అథ=ఆ కారణమువలన, తే=నీయొక్క, సుమ్నమ్=సుఖమును, (నీవు సంపాదించిన సుఖమును) ఈ మహే=పొందుచున్నాము. (ఇది యాజ్య.)

తాత్పర్యము: ఓ యగ్నీ! లోకమునందు ప్రథమమున తండ్రి రక్షణమును తెలిసికొను విధముగ మేము ప్రథమమున నీ రక్షణమును తెలిసికొనియుంటిమి. కావున నీవు సంపాదించి యిచ్చిన సుఖమును పొందుచున్నాము.

17. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, యః (త్వమ్)=ఏ నీవు, ఉగ్రః ఇవ=క్రూరుఁడైన రాజువలె, శర్యహా=హన్తకులను సంహరించువాఁడవో, తిగ్మశృఙ్గః న=తీక్ష్ణములైన కొమ్ములు గల మృగమువలె, వంసగః=వనములందు (దావాగ్ని రూపమున) ఉండువాఁడవో, (తాదృశః త్వమ్=అటువంటి నీవు), పురః=శత్రువుల పట్టణములను, రురోజిథ=భయపెట్టినవాఁడ వైతివి.

తాత్పర్యము: (ఇది మొదలు ఉపహోమార్థము మూఁడు ఋక్కులు చెప్పఁబడుచున్నవి. వానిలో ఈ ఋక్కు మొదటిది.) ఓ యగ్నీ! నీవు క్రూరుఁడైన రాజువలె హన్తకులను సంహరించువాఁడవు, పదనైన కొమ్ములు గల మృగమువలె వనములందు దావాగ్ని రూపమున నుంటున్నవాఁడవు. కావున శత్రువుల పట్టణములను భయపెట్టినవాఁడ వైతివి.

18. అర్థము: హే సఖాయః=పరస్పరము సఖ్యము కలిగియున్న ఓ ఋత్విగ్యజమానులారా!, వః=మీయొక్క, సమ్యఞ్చమ్=సమీచీనమైన, ఇషమ్=అభీష్టార్థమును, (అగ్నిః=అగ్ని), సంపాదయతు=సంపాదించుఁగాక. చ=మఱియు, (యూయమ్=మీరు), క్షితీనామ్=నివాస హేతువులలో, వర్షిష్ఠాయ=వృద్ధతముఁడును, ఊర్జః నప్త్రే=బలమును నశింపఁజేయనివాఁడును, సహస్వతే=(స్వయముగ) మిక్కిలి బలము కలవాఁడునునగు, అగ్నయే=అగ్నికొఱకు, స్తోమమ్=స్తోత్రమును, సంపాదయన్తు=సంపాదింతురు గాక. (ఇది ద్వితీయ ఋక్కు.)

తాత్పర్యము: పరస్పరము సఖ్యముతో కూడియున్న ఋత్విగ్యజమానులారా! సమీచీనమైన మీ యభీష్టార్థము నగ్ని సంపాదించుఁ గాక. మీరు కూడ నివాస హేతువులలో వృద్ధతముఁడును, బలమును నశింపఁ జేయనివాఁడును, స్వయముగ నధికముగ బలము కలవాఁడునగు అగ్నికొఱకు స్తోత్రమును సంపాదింపుఁడు.

19. అర్థము: వృషన్=కోరికలను వర్షించునట్టి, హే అగ్నే!=ఓ యగ్నీ! విశ్వాని=సర్వ ఫలములను, సంసమిత్=సంపాదించియే, (యజమానేన=యజమానునితో), యువసే=కలుపుచున్నావు. అర్యః=ఈశ్వరుఁడవైన (సమర్థుఁడవైన, త్వమ్=నీవు), ఆ(గత్య)=వచ్చి, ఇడస్పదే=పృథివీ రూప వేదియొక్క స్థానమునందు, సమిధ్యసే=ప్రజ్వలించుచున్నావు. సః=అటువంటి మహానుభావుఁడవైన నీవు, నః=మాకొఱకు, వసూని=ధనములను, ఆ భర=బాగుగ తెచ్చి యిమ్ము. (ఇది తృతీయ ఋక్కు.)

తాత్పర్యము: కోరికలను వర్షించునట్టి ఓ యగ్నీ! నీవు సర్వ ఫలములను సంపాదించియే యజమానున కందఁజేయుచున్నావు. ఈశ్వరుఁడవైన నీవు వచ్చి పృథివీ రూప వేదియొక్క స్థానమునందు ప్రజ్వలించుచున్నావు. అటువంటి మహానుభావుఁడవైన నీవు మాకు ధనములను తెచ్చి యిమ్ము.

20. అర్థము: ప్రజాపతే–'ప్రజాపతే' అను పదము. "ప్రజాపతే న త్వదేతాన్యన్యః'' అనెడి ప్రజార్థమైన హవిస్సుయొక్క పురోనువాక్యకు ప్రతీకము. ''యః ప్రజాకామ స్స్యాత్తస్మా ఏతం ప్రాజాపత్యం గార్ముతం చరుం నిర్వపేత్" అను వాక్యము సంతాన కాముఁడైన యతఁడు ప్రజాపతి దేవతాకమైన చరువును నిర్వాపము చేయవలెనని విధించుచున్నది. ఆ చరువే ప్రజార్థ హవిస్సు. ఈ పురోనువాక్య "సోమస్య త్విషి రసి" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానింపఁబడినది. "స వేద" అనునది ''స వేద పుత్రః పితరమ్" అను యాజ్యకు ప్రతీకము. అది "హిరణ్యగర్భ ఆపో హ యత్" అను అనువాకమునందు వ్యాఖ్యాతము. ''సోమాపూషణా" అనునది పశ్వర్థమైన హవిస్సుయొక్క పురోనువాక్యకు ప్రతీకము. ''ఇమౌ దేవౌ'' అనునది "ఇమౌ దేవౌ జాయమానౌ'' అను యాజ్యకు ప్రతీకము. ఈ యుభయము "అగ్నావిష్ణూ మహి'' అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]ఉశన్త స్త్వా హవామహ ఉశన్త స్సమిధీమహి। ఉశన్నుశత ఆ వహ పితౄన్ హవిషే అత్తవే। [2]త్వగ్ం సోమ ప్రచికితో మనీషా త్వగ్ం రజిష్ఠమను నేషి పన్థామ్। తవ ప్రణీతీ పితరో న ఇన్దో దేవేషు రత్న మభజన్త ధీరాః। [3]త్వయా హి నః పితర స్సోమ పూర్వే కర్మాణి చక్రుః పవమాన ధీరాః। వన్వన్నవాతః పరిధీగ్ం రపోర్ణువీ రేభి రశ్వై ర్మఘవా భవా (౧)నః। [4]త్వగ్ం సోమ పితృభి స్సంవిదానోఽను ద్యావాపృథివీ ఆ తతన్థ। తస్మై త ఇన్దో హవిషా విధేమ వయగ్ం స్యామ పతయో రయీణామ్। [5]అగ్నిష్వాత్తాః పితర ఏహ గచ్ఛత సదస్సద స్సదత సుప్రణీతయః। అత్తా హవీగ్ంషి ప్రయతాని బర్హిష్యథా రయిగ్ం సర్వవీరం దధాతన। [6]బర్హిషదః పితర ఊత్యర్వాగిమా వో హవ్యా చకృమా జుషధ్వమ్। త ఆ గతావసా శంత మేనాథాస్మభ్యమ్ (౨)శం యోరరపో దధాత। [7]ఆఽహం పితౄన్త్సువిదత్రాగ్ం అవిత్సి నపాతం చ విక్రమణం చ విష్ణోః। బర్హిషదో యే స్వధయా సుతస్య భజన్త పిత్వస్త ఇహాఽఽ గమిష్ఠాః। [8]ఉపహూతాః పితర స్సోమ్యాసో బర్హిష్యేషు నిధిషు ప్రియేషు। త ఆగమన్తు త ఇహ శ్రువన్త్వధిబ్రువన్తు తే అవన్త్వస్మాన్। [9]ఉదీరతామవర ఉత్పరాస ఉన్మధ్యమాః పితర స్సోమ్యాసః। అసుమ్ (౩)య ఈయు రవృకా ఋతజ్ఞా స్తే నోఽవన్తు పితరో హవేషు। [10]ఇదం పితృభ్యో నమో అస్త్వద్య యే పూర్వాసో య ఉపరాస ఈయుః। యే పార్థివే రజస్యా నిషత్తా యే వా నూనగ్ం సువృజనాసు విక్షు। [11]అథా యథా నః పితరః పరాసః

ప్రత్నాసో అగ్న ఋతమాశుషాణాః। శుచీదయన్దీధితి ముక్థశాసః క్షామా భిన్దన్తో అరుణీరప వ్రన్।
[12]యదగ్నే (౪)కవ్యవాహన పితౄన్యక్ష్యృతావృధః। ప్ర చ హవ్యాని వక్ష్యసి దేవేభ్యశ్చ
పితృభ్య ఆ। [13]త్వమగ్న ఈడితో జాతవేదోఽవాడ్ఢవ్యాని సురభీణి కృత్వా। ప్రాదాః పితృభ్య
స్స్వధయా తే అక్షన్నద్ధి త్వం దేవ ప్రయతా హవీగ్ంషి [14]మాతలీకవ్యై ర్యమో అఙ్గిరోభి
ర్బృహస్పతి ర్‌ఋక్వభి ర్వావృధానః। యాగ్ంశ్చ దేవా వావృధు ర్యేచ దేవా న్త్స్వాహాఽన్యే
స్వధయా ఽన్యే మదన్తి। (౫)[15]ఇమం యమ ప్రస్తరమా హి సీదాఙ్గిరోభిః పితృభి
స్సంవిదానః। ఆ త్వా మన్త్రాః కవిశస్తా వహన్త్వేనా రాజన్హవిషా మాదయస్వ। [16]అఙ్గిరోభి రా
గహి యజ్ఞియేభిర్యమ వైరూపైరిహ మాదయస్వ। వివస్వన్తగ్ం హువే యః పితా తేఽస్మిన్యజ్ఞే
బర్హిష్యా నిషద్య। [17]అఙ్గిరసో నః పితరో నవగ్వా అథర్వాణో భృగవ స్సోమ్యాసః। తేషాం
వయగ్ం సుమతౌ యజ్ఞియానామపి భద్రే సౌమనసే స్యామ ॥౬॥

(భవాస్వభ్యమసుం యదగ్నే మదన్తి సౌమనస ఏకం చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం షష్ఠ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨॥

సమిధ శ్చక్షుషీ ప్రజాపతిరాజ్యం దేవస్య స్ఫ్యం బ్రహ్మవాదినోఽద్భి రగ్నేస్త్రయో మనుః
పృథివ్యాః పశవో ఽగ్నిర్దేవా వై యుఞ్జ్వేశ న్తస్త్వా ద్వాదశ ॥౧౨॥

సమిధో యాజ్యా తస్మాన్నభాగ్ం హితమన్విత్యాహ ప్రజా వా ఉత్తరా ఆహేత్యాహ
యుఙ్క్ష్వ సప్తతిః ॥౭౦॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం ద్వితీయాష్టకే షష్ఠః ప్రపాఠకః॥

## వేదార్థదీపిక

**అవతారిక:** ఏకాదశానువాకమునందు సంవర్గేష్టి హౌత్ర మంత్రము లభిహితము లైనవి. ఈ ద్వాదశానువాకమునందు పితృయజ్ఞ హవిస్సు హౌత్ర మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** (హే అగ్నే!=ఓ యగ్నీ!, వయమ్=మేము), పితౄన్=పితృదేవతలను, ఉశన్తః=కోరుచున్నవారమై, త్వా=నిన్ను, హవామహే=ఆహ్వానించుచున్నాము. (పునరపి=మఱల కూడ,) పితౄన్=పితృదేవతలను, ఉశన్తః=కోరుచున్నవారమై, త్వా=నిన్ను, సమధీమహి=ప్రజ్వలింపఁజేయుచున్నాము. త్వమపి=నీవు కూడ, ఉశన్=కోరుచున్నవాఁడవై, పితౄన్=(కోరుచున్న యజమానునియొక్క) పితృదేవతలను, హవిషే అత్తవే=హవిస్సును భుజించుటకై, ఆ వహ=ఆహ్వానించుము.

**తాత్పర్యము:** ఓ యగ్నీ! మేము పితృదేవతలను కోరుచున్నవారమై మఱల మఱల ఆహ్వానించుచు ప్రజ్వలించుచున్నాము. నీవు కూడ కోరుచున్నవాఁడవై యజమానునియొక్క పితృదేవతలను హవిస్సును భుజించుటకై ఆహ్వానించుము. ("ఉశన్తస్త్వా హవామహే" అను ఒక సామిధేనీ ఋక్కునే మూఁడు మారు లుచ్చరించవలెనని కల్పసూత్రోక్తి.)

2. **అర్థము:** హే సోమ!=ఓ సోమదేవా! త్వమ్=నీవు, మనీషా=(నీ)బుద్ధిచేత (తృతీయార్థమున ప్రథమ), ప్రచికితః=బాగుగా తెలియఁబడినవాఁడవు. (కించ=మఱియు) త్వమ్=నీవు, రజిష్ఠమ్=(అన్నోదకముల సంపూర్తిచేత) రంజకమైన, పన్థామ్=మార్గమును, అను నేషి=(చెప్పకయే) పొందించుచున్నావు. హే ఇన్దో!=ఓ సోమదేవా! తవ=నీయొక్క, ప్రణీతీ=సేవచేత, (తృతీయార్థే ప్రథమా.) నః=మాయొక్క, పితరః=పితృదేవతలు, దేవేషు=దేవతలయందు, (స్థిత్వా=ఉండి), ధీరాః (సన్తః)=ధైర్యము కలవారగుచు, రత్నమ్=రమణీయమైన హవిస్సును, అభజన్త=సేవించిరి (పొందిరి).

**తాత్పర్యము:** ఓ సోమదేవా! నీవు నీ బుద్ధిచేత బాగుగా తెలియఁబడినవాఁడవు. మఱియు రంజక మయిన మార్గమును చెప్పకుండఁగనే పొందించుచున్నావు. ఓ సోమదేవా! నీ సేవచేత మా పితృదేవతలు దేవతల మధ్యమందుండి ధీరులగుచు రమణీయ మయిన హవిస్సును పొందిరి. (యజ్య రెండు పురోనువాక్యలను పఠించుచు సోమదేవుని నమస్కరించవలెను. ఇది మొదటి పురోనువాక్య.)

3. **అర్థము:** హే పవమాన! సోమ! శోధకుఁడవైన ఓ సోమదేవా!, హి=ఏ కారణమువలన, నః=మాయొక్క, పూర్వే పితరః=పూర్వులైన పితృదేవతలు, త్వయా=నీచేత, అనుగృహీతాః=అనుగ్రహింపఁబడినవారై, కర్మాణి=కర్మలను, చక్రుః=చేసిరో!, (జన్మాని పరిస్మరన్తః=జన్మములను స్మరించుచున్నవారై) ధీరాః=ధైర్యము కలవారుగా, (తిష్ఠన్తి=ఉంటున్నారో, తత్=ఆ కారణమువలన, త్వమపి=నీవు కూడ,) అవాతః=వాయువు నపేక్షించనివాఁడవై, (జ్వలనేన=ప్రజ్వలించుటచేత) వన్వన్=(మా హవిస్సును) బాగుగ భక్షించుచు, పరిధీన్=పరిధులవలె సంతతమున్న ప్రతిబంధకములను, వీరేభిః=(యుద్ధ) నిపుణములైన, అశ్వైః=గుఱ్ఱములచేత, అపోర్ణు=నిరాకరించుము. (తథా=ఆ విధముగా) నః=మాకొఱకు, మఘవా=ధనవంతుఁడవు, భవా=అగుము. (భవా=భవ.)

**తాత్పర్యము:** శోధకుఁడవైన సోమదేవా! మా పూర్వులైన పితృదేవతలు నీచే అనుగ్రహింపఁబడినవారై కర్మల నాచరించిరి. వెనుకటి జన్మములను స్మరించుచు ధీరులుగా నుంటున్నారు. కావున నీవు కూడ వాయువు నపేక్షింపకయే ప్రజ్వలించుచు మే మిచ్చునట్టి హవిస్సును బాగుగా భుజించుచు పరిధులవలె నంతట నున్న ప్రతిబంధకములను యుద్ధ నిపుణములైన అశ్వములచే నిరాకరించుము. ఆ విధముగా మాకొఱకు ధనవంతుఁడవు కమ్ము. (ఇది రెండవ పురోనువాక్య.)

4. అర్థము: హే సోమ != ఓ సోమదేవా ! త్వమ్=నీవు, పితృభిః=పితృదేవతలతో, సంవిదానః=సంభాషణము చేయుచున్న వాఁడవై, అను=అనుక్రమముగా, ద్యావాపృథివీ=ద్యావాభూములను, ఆ తతన్థ=వ్యాప్తములుగాఁజేసితివి. హే ఇన్దో ! ఓ సోమదేవా ! తస్మై=అటువంటి, తే=నీకొఱకు, హవిషా=హవిస్సుచేత, విధేమ=పరిచర్య చేయుదుము. (త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన), వయమ్=మేము, రయీణామ్=ధనములకు, పతయః=నాయకులము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము: ఓ సోమదేవా! నీవు పితృదేవతలతోఁ గూడినవాఁడవై అనుక్రమముగ ద్యావాభూములను వ్యాపించినవానినిగాఁ జేసితివి. ఓ సోమదేవా! అటువంటి నీకు హవిస్సుచే పరిచర్య చేసెదము. నీ యనుగ్రహమువలన మేము ధనపతుల మగుదుము గాక. (ఇది యాజ్య. దీనిని పఠించుచు నమస్కారము చేయవలెను.)

5. అర్థము: అగ్నిష్వాత్తాః=అగ్నిష్వాత్తులైన, హే పితరః!=ఓ పితృదేవతలారా! సుప్రణీతయః=మేము చేయు మంచి పరిచర్య కల, (యూయమ్=మీరు), ఇహ=ఈ కర్మయందు, ఆ గచ్ఛత=రండు, సదఃసదః=ఆ యా ఆత్మీయమైన స్థానమును, సదత=పొందుఁడు. బర్హిషి(ఈ) యజ్ఞమునందు, ప్రయతాని=ప్రయత్నముచే సంపాదింపఁబడిన, హవీంషి=హవిస్సులను, అత్తా=భక్షించుఁడు. అథా=అనంతరము, రయిమ్=ధనమును, సర్వవీరమ్=సర్వకర్మలందు కుశలుఁడైన పుత్రుని, దధాతన=సంపాదించుఁడు. (అత్తా=అత్త, "అద=భక్షణే" ఇతి ధాతోః లోటి మధ్యమ పురుష బహువచనమ్.)

తాత్పర్యము: అగ్నిష్వాత్తులును, మాచే బాగుగా పరిచర్య చేయించుకొనినవారును నగు ఓ పితృదేవతలారా! మీరు ఈ కర్మయందు రండు. వచ్చి మీ మీ స్థానముల నాక్రమించుఁడు. ఈ యజ్ఞమునందు మేము ప్రయత్నపూర్వకముగ సంపాదించిన హవిస్సులను భక్షించుఁడు. పిమ్మట సర్వవైదిక కర్మలందు కుశలుఁడైన పుత్రుని సంపాదించుఁడు. ఈ లోకమునందు యాగము చేయకయే మరణము నొంది పితృలోకమును బొందిన పితరులు అగ్నిష్వాత్త లనఁబడుదురు. ఇచట యాగము చేసి మరణము నొంది పితృ లోకము నొందిన పితరులు బర్హిషదు లనఁబడుదురు. ("పితృభ్యో ఽగ్నిష్వాత్తేభ్యోఽభివాన్యాయై దుగ్ధే మన్థమ్" అను మంత్రముచే విహితమైన హవిస్సున కిది ప్రథమ పురోనువాక్య. రెండవది సౌత్రామణియందు విహితమైనది. అది అచటనే వ్యాఖ్యానింపఁబడును.)

6. అర్థము: బర్హిషదః=బర్హిషదులైన, హే పితరః=ఓ పితృదేవతలారా! అర్వాక్=మీకు అర్వాచీనులమైన మాకు, ఊతీ=రక్షణము, (భవద్భిః=మీచేత, కర్తవ్యా=చేయఁదగినది.) వః=మీకొఱకు, ఇమా=ఈ, హవ్యా=హవిస్సులను, చకృమా=చేసితిమి. (అతః=ఇందువలన, తాని=ఆ హవిస్సులను,) జుషధ్వమ్=భక్షించుఁడు. తే=ఆ హవిస్సును భక్షించిన మీరు, అవసా=రక్షణముచేత, శంతమేన=మిక్కిలి సుఖముతో, (అస్మాన్=మమ్ముఁ గూర్చి, ఆ గచ్ఛత=రండు.) అథ=పిమ్మట, అస్మభ్యమ్=మాకొఱకు, శమ్=సుఖమును, యోః=దుఃఖ వియోగమును, అరపః=పాపరాహిత్యమును, దధాత=(దత్త) ఒసఁగుఁడు.

తాత్పర్యము: బర్హిషదులైన ఓ పితృ దేవతలారా! మీకంటె నర్వాచీనులమైన మమ్ము మీరు రక్షించవలెను. మీ నిమిత్తము ఈ హవిస్సులను జేసితిమి. ఈ హవిస్సులను భక్షించిన మీరు రక్షణముచే సుఖముగ మాయొద్దకు రండు. పిమ్మట మాకు ప్రథమమున సుఖమును, తుదకు దుఃఖ వియోగమును, పాపరాహిత్యమును ఒసఁగుఁడు. (ఇమా హవ్యా=ఇమాని హవ్యాని. చకృమా=చకృమ. "పితృభ్యో బర్హిషద్భ్యో ధానాః" అను మంత్రముచే విహితమైన హవిస్సున కిది ప్రథమ పురోనువాక్య.)

7. అర్థము: అహమ్=యజమానుఁడనైన నేను, సువిదత్రాన్=నా భక్తిని బాగుగ తెలిసికొనిన, పితౄన్=(అపి)=పితృదేవతలను గూడ, ఆ విత్సి=అభిముఖముగ పొందినవాఁడ నగుచున్నాను. విష్ణోః=వ్యాపించియున్న ఈ యజ్ఞమునకు, నపాతమ్=వినాశాభావమును, చ=మఱియు, విక్రమణం చ=విశేష ప్రవృత్తిని గూడ, ఆ విత్సి=అభిముఖముగ పొందినవాఁడ నగుచున్నాను. యే=ఏ పితృదేవతలు, బర్హిషదః=బర్హిషదుల్లో, (ఇహలోక

మున యజ్ఞము చేసి పితృలోకమునకుఁ జేరినారో,) తే=వారు, ఇహ=ఈ యజ్ఞకర్మయందు, ఆగమిష్ఠాః=అతిశయముగ వచ్చినవారై, సుతస్య=అభిషుతమైన సోమముతో సమానమైన హవిస్సుయొక్క, స్వధయా=స్వాదుత్వముచేత, పిత్వః=ప్రీతిని, భజన్త=పొందుదురు గాక. (ఇది ద్వితీయ పురోనువాక్య.)

తాత్పర్యము: యజమానుఁడనైన నేను నా భక్తిని బాగుగఁ దెలిసికొనిన పితృదేవతలను, ఇచట అంతటను వ్యాపించియున్న యజ్ఞమునకు నాశము లేకుండుటను, దానియొక్క విశేష ప్రవృత్తిని గూడ నభిముఖముగ పొందినవాఁడ నగుచున్నాను. బర్హిషదులైన పితృదేవతలు ఈ కర్మయందు ఆదర పూర్వకముగ (అతిశయముగ) వచ్చి అభిషుతమైన సోమముతో సమానమైన హవిస్సుయొక్క స్వాదుత్వముచేత ప్రీతిని పొందుదురు గాక. (పిత్వః=ఇది ప్రీత్యర్థకమైన వైదికైక ప్రయోగము. 'భజన్తు' అనుటకు బదులు 'భజన్త' అను ప్రయోగము ఛాందసము.)

8. అర్థము: సోమ్యాసః=మమ్మనుగ్రహించుటయందాసక్తులైన. పితరః=పితృ దేవతలు, బర్హిష్యేషు=యాగార్హములును, ప్రియేషు=తృప్తికరములైనవియు, నిధిషు=నిధి సదృశములునైన హవిస్సులు, (నిమిత్త భూతేషు సత్సు=నిమిత్త మాత్రము లగుచుండఁగా) ఉపహూతాః=(మాచే) ఆహ్వానింపఁబడినారు. తే=ఆ పితృదేవతలు, ఆగమన్తు=వత్తురు గాక. (ఆగత్య చ=వచ్చియు) తే=వారు, ఇహ=ఈ కర్మయందు, శ్రువన్తు, (మా స్తోత్రములను) విందురు గాక. (శ్రుత్వా చ=వినియు,) తే=వారు, అధి బ్రువన్తు=(అయం యజమానః సాధుః ఇతి=ఈ యజమానుఁడు యోగ్యుఁడని) ఆదరముగ చెప్పుదురు గాక. తే=ఆ పితృ దేవతలు, అస్మాన్=మమ్ము, అవన్తు=రక్షింతురు గాక. (శ్రువన్తు=శ్రుణ్వన్తు. ఆగమన్తు=ఆగచ్ఛన్తు. శ్రువన్తు ఆగమన్తు అనునవి వైదికములు.)

తాత్పర్యము: మమ్మనుగ్రహించునట్టి పితృ దేవతలు యాగార్హములు, తృప్తికరములునగు హవిస్సుల నిమిత్తమై మాచే నాహ్వానింపఁబడినారు. కనుక వారు వత్తురు గాక. వచ్చియు ఈ కర్మయందు మా స్తోత్రములను విందురు గాక. వినియు ఈ యజమానుఁడు 'సాధు'వని చెప్పుదురు గాక. అందువలన అటువంటి ఆ పితృదేవతలు మమ్ము రక్షింతురు గాక (పూర్వోక్తమైన హవిస్సున కిది యాజ్య.)

9. అర్థము: అవరే=నికృష్టులైన, పితరః=పితృ దేవతలు, ఉత్ ఈరతామ్=ఉత్తమ హవిస్సును పొందుదురు గాక. పరాసః పితరః=ఉత్తములైన పితృ దేవతలు, ఉదీరతామ్=ఉత్తమ హవిస్సు నొందుదురు గాక. మధ్యమాః పితరః=మధ్యములైన పితృదేవతలు, ఉదీరతామ్=ఉత్తమ హవిస్సు నొందుదురు గాక. సోమ్యాసః=(వారందఱు మా విషయమున) అనుగ్రహము కలవారు, (సన్తు=అగుదురు గాక.) యే=ఏ పితృ దేవతలు, అవృకాః=తోడేళ్లవంటివారు కానివారై, ఋతజ్ఞాః=(మే మనుష్ఠించిన) యజ్ఞమును తెలిసికొనినవారునై, అసుమ్=మా ప్రాణమును, ఈయుః=రక్షించుటకు వచ్చిరో, తే పితరః=ఆ పితృదేవతలు, హవేషు=మా యాహ్వానములందు, నః=మమ్ము, అవన్తు=రక్షింతురు గాక.

తాత్పర్యము: (ఉపహోమార్థములైన మూఁడు ఋక్కులలో నిది మొదటి ఋక్కు.) ముత్తెఱఁగులైన పితృ దేవతలు కలరు. యథావిధిగ శ్రౌతకర్మ ననుష్ఠించి పితృ దేవతాత్వమును పొఁదినవారు ఉత్తములు. స్మార్తకర్మ లను మాత్రము చేసి పితృ దేవతాత్వమును పొందినవారు మధ్యములు. వారిలోఁ గూడ కొందఱు సంస్కారములచే వైకల్యము నొందినవారు నికృష్టులు. ఆ మూఁడు విధములైన పితృ దేవతలును ఉత్తమ హవిస్సును పొందుదురు గాక. వారందఱు మా విషయమున అనుగ్రహము కలిగి యుందురు గాక. తోడేళ్లవలె మమ్ము హింసింపక మా యజ్ఞమును తెలిసికొనినవారై మా ప్రాణమును రక్షించుటకు వచ్చిన ఆ పితృ దేవత లందఱు మా యాహ్వానములందు మమ్ము రక్షింతురు గాక. (నికృష్ట పితృ దేవతల నుద్దేశించియే "యే అగ్నిదగ్ధా యేఽనగ్నిదగ్ధాః" ఇత్యాది మంత్రము ఆమ్నాత మైనది.)

10. అర్థము: పూర్వాసః=ఏత ద్యజమానో త్పత్తికి పూర్వము పుట్టిన జ్యేష్ఠభ్రాతృ పితృ పితామహాదులు. యే=ఎవరు, ఈయుః=(పితృలోకమును) పొందిరో, యే=ఏ, ఉపరాసః=ఏత ద్యజమాన జననాంతరము పుట్టిన కనిష్ఠ భ్రాతృ స్వ పుత్రాదులు, ఈయుః=(పితృలోకమును) పొందిరో, యే=ఎవరు, పార్థివే=పృథివీ సంబంధియగు, రజసి=

రజోగుణ కార్యమైన ఈ కర్మయందు, ఆనిషత్తాః=హవిస్సును స్వీకరించుటకు వచ్చి యుండిరో, యే వా= ఎవరైతే, సువృజనాసు=మంచి ధన సమృద్ధి కలవారైన, (ధనసమృద్ధిచే శ్రాద్ధాది కర్మపరులైన), నూనం విక్షు=బహు బంధు వర్గ రూప పితృరూప ప్రజలయందు, ఆనిషత్తాః=వచ్చియున్నారో, (తేభ్యః సర్వేభ్యః) పితృభ్యః=ఆ పితృ దేవత లందఱ కొఱకు, అద్య=ఈ కర్మయందు, ఇదం నమః=ఈ ఆహుతి ప్రదాన పూర్వక నమస్కారము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఈ యజమానునకు పూర్వము పుట్టి పితృలోకము నొందిన జ్యేష్ఠ భ్రాతృ పితృ పితామహాదులు, అనంతరము పుట్టి పితృలోకము నొందిన కనిష్ఠ భ్రాతృ స్వపుత్రాదులును, మఱియు పృథివీ సంబంధియగు రజోగుణ కార్యమైన ఈ కర్మయందు హవిస్సును స్వీకరించుటకు వచ్చి యుండినవారును, ఇంకను బంధువర్గ రూప పితృ దేవతలును, ధన సమృద్ధిచేత శ్రాద్ధాది కర్మలం దాసక్తులునగు పితృ దేవతలును ఎవరు కలరో, వారం దఱకు ఈ ఆహుతి ప్రదాన పూర్వక నమస్కారము. (ఇది ఉపహోమార్థమైన రెండవ ఋక్కు.)

11. అర్థము: హే అగ్నే !=ఓ యగ్నీ !, అధా=అతీతకాలమునందు, పరాసః=మాకంటె ఉత్కృష్టులును (పితృ పితామహాదులు), ప్రత్నాసః=పురాతనులును (పిత్రాదులకంటె పూర్వపువారు) అగు, నః=మాయొక్క, పితరః=పితృ దేవతలు, ఋతమ్=యజ్ఞమును, ఆశుషాణాః=అనుభవించుచున్నవారై, శుచీత్ (శుచి+ఇత్) శుద్ధమే యైన స్థానమును, యథా=ఏ విధముగ, అయన్=పొందిరో, దీధితిమ్=ప్రకాశించుచున్న పితృరూప దేవతను, ఉక్థశాసః=శస్త్రములచే (స్తోత్ర విశేషములచే) ప్రశంసించుచున్నవారమై, (వయమపి=మేము కూడ, తథైవ=అ విధముగనే, ఉచ్చమేవ స్థానమ్=ఉత్కృష్టమేయైన స్థానమును, ప్రాప్తాస్స్మ=పొందితిమి కదా! (కించ= మఱియు, తే=వారు), క్షామా=క్షయ హేతువైన స్వీయ క్షుదుపద్రవమును, భిన్దన్తః=(అన్నరూప హవిస్సుచేత) నశింపఁజేయుచున్నవారై, అరుణీః=తేజోరూప దేవతలను, (ప్రాప్య=పొంది) అపవ్రన్=(ఫల ప్రతిబంధకమైన పాపమును) పోఁగొట్టిరి.

తాత్పర్యము: (ఇది ఉపహోమార్థమైన మూఁడవ ఋక్కు) ఓ యగ్నీ ! పురాతన కాలమునందు మాకంటె నుత్కృష్టులును, పురాతనులునగు మా పితృ దేవతలు యజ్ఞము ననుభవించుచున్నవారై శుద్ధమే యైన స్థానమును ఏ విధముగ పొందిరో, మేము కూడ ప్రకాశించుచున్న పితృరూప దేవతను శస్త్రముల (స్తోత్ర విశేషముల)చే ప్రశంసించు చున్నవారమై ఆ విధముగనే ఉత్కృష్ట స్థానమునే పొందితిమి కదా ! మఱియు ఆ పితృదేవతలు క్షయ హేతువైన ఆఁకలి ప్రమాదమును అన్న హవిస్సుచే నశింపఁజేయుచున్నవారై తేజోరూప దేవతలను పొంది ఫల ప్రతిబంధకమైన పాపమును పోఁగొట్టిరి.

12. అర్థము: కవ్యవాహన!=హవిస్సును వహించునట్టి, హే అగ్నే !=ఓ యగ్నీ ! యత్=ఏ కారణమువలన, ఋతావృధః= యజ్ఞవర్ధకులైన, పితౄన్=పితృదేవతల నుద్దేశించి, యక్షి=యాగము చేయుచున్నావో, తస్మాదేవ=అ కారణమువలననే, (త్వమ్=నీవు), దేవేభ్యః=దేవతలకొఱకు, పితృభ్యశ్చ=పితృ దేవతలకొఱకును, హవ్యాని= హవిస్సులను, ప్రావక్ష్యసి=మాటిమాటికి ప్రకర్షగా హవిర్వహనమును జేయఁగలవు.

తాత్పర్యము: (ఈ పితృయజ్ఞ కర్మయందు పూర్వోక్త హవిస్త్రయము కాక మఱియొక హవిర్ద్వయము కూడఁ జెప్పఁబడినది. అందు కవ్యవాహనుఁడైన అగ్నికి సంబంధించిన ప్రథమ పురోనువాక్య యిది.) కవ్యవాహనుఁడవైన ఓ యగ్నీ ! యజ్ఞమును వృద్ధిచేయునట్టి పితృదేవతల నుద్దేశించి యాగము చేయుచున్నావు కావున, నీవు దేవతలకు, పితృ దేవతలకుఁ గూడ హవిస్సులను మాటిమాటికి అతిశయముగ వహించఁగలవు. (దేవతల హవిస్సు హవ్య మనియు, ఆ హవిస్సును వహించు నగ్ని హవ్యవాహనుఁ డనియు వ్యవహారము. ఇటులనే పితృ దేవతల హవిస్సు కవ్య మనియు, ఆ కవ్యమును వహించు నగ్ని కవ్యవాహనుఁ డనియు వ్యవహారము. కనుకనే "త్రయో వా అగ్నయో హవ్యవాహనో దేవానాం కవ్యవాహనః పితౄణాగ్ం సహరక్షా అసురాణామ్" అని శ్రుతి వినఁబడుచున్నది).

13. అర్థము: జాతవేదః=జాతమైన సర్వ జగత్తును తెలిసికొనిన, హే అగ్నే!=ఓ యగ్నీ! త్వమ్=నీవు, ఈడితః (సన్)=(యజమానునిచే) స్తుతింపఁ బడినవాఁడ వగుచు, హవ్యాని=(ఆ యజమానుని) హవిస్సులను, సురభీణి=సుగంధ యుక్తములుగా, కృత్వా=చేసి, అవాట్=వహనము చేసినవాఁడ వగుచున్నావు. (కృత్వా చ=చేసియు), పితృభ్యః=పితృదేవతలకొఱకు, ప్రాదాః=ఇచ్చితివి. తే=ఆ పితృదేవతలు, స్వధయా=స్వధాకారముచే, (ప్రత్తం హవ్యమ్=ఈయఁబడిన హవిస్సును), అక్షన్=భక్షింతురు గాక. హే దేవ!=ఓ యగ్ని దేవా!, త్వమ్(అపి)=నీవు కూడ, ప్రయతా=ప్రయత్నముచే, (సంపాదితాని=సంపాదించఁబడిన) హవీంషి=హవిస్సులను, అద్ధి=భక్షించుము. (అక్షన్=అదన్తు: ఇది వైదికైక ప్రయోగము).

తాత్పర్యము: జాతమైన సర్వమును తెలిసికొనిన యగ్నిదేవా! నీవు యజమానునిచే స్తుతింపఁబడినవాఁడ వగుచు ఆతని హవిస్సులను పరిమళము కలవిగాఁ జేసి పితృదేవతల కిచ్చితివి. ఆ పితృదేవతలు స్వధాకారముచే నొసఁగఁబడిన హవిస్సును భక్షింతురు గాక. నీవు కూడ ప్రయత్న సంపాదితములైన హవిస్సులను భక్షింపుము. (ఇది రెండవ పురోనువాక్య.)

14. అర్థము: మాతలీ=మాతలి యను రథ సారథి కల ఇంద్రుఁడు, కవ్యైః=కవ్య (హవ్య) మును బొందునట్టి పితృదేవతలతో, వావృధానః భవతి=మిక్కిలి వృద్ధినొందుచున్నవాఁ డగుచున్నాఁడు. యమః=యముఁడు, అఙ్గిరోభిః=అంగిరసు లనెడి పితృదేవతలతో కూడ, వావృధానః (భవతి)=మిక్కిలి వృద్ధి నొందుచున్నవాఁ డగుచున్నాఁడు. బృహస్పతిః=బృహస్పతి, ఋక్వభిః=ఋక్కులచే ప్రతిపాదింపఁబడిన పితృదేవతలతోఁ గూడ, వావృధానః=మిక్కిలి వృద్ధి పొందుచున్నవాఁడు, (భవతి=అగుచున్నాఁడు). చ=మఱియు దేవాః=దేవతలు, యాన్=ఏ కవ్య భాగాదులు గల పితృదేవతలను, వావృధుః=వృద్ధి నొందించిరో, చ=మఱియు, యే=ఏ పితృ దేవతలు, దేహాన్=దేవతలను, వావృధుః=వృద్ధి నొందించిరో, (తేషు=వారియందు) అన్యే=ఇతరులైన దేవతలు, స్వాహా=స్వాహాకారముచేతను, అన్యే=దేవతలకంటె నితరు లయిన పితృదేవతలు, స్వధయా=స్వధాకారము చేతను, మదన్తి=తృప్తినొందుచున్నారు.

తాత్పర్యము: ఇంద్ర రథసారథి మాతలి. అట్టి మాతలి గల ఇంద్రుఁడు కవ్య భాక్కులైన పితృదేవతలతోఁ గూడ బాగుగ వృద్ధి నొందుచున్నాఁడు. యముఁడు అంగిరసు లనెడి పితృదేవతలతోఁ గూడ బాగుగ వృద్ధి నొందుచున్నాఁడు. బృహస్పతి కూడ ఋక్ప్రతిపాద్యులైన కొందఱు పితృదేవతలతోఁ గూడ వృద్ధి నొందుచున్నాఁడు. ఇట దేవతలు పితృదేవతలను వృద్ధి పొందించుచున్నారు. పితృదేవతలు దేవతలను వృద్ధి నొందించుచున్నారు. కాని వారిలో దేవతలు "స్వాహా" అని ఉచ్చరించుచు నొసఁగిన హవిస్సుచే తృప్తి నొందుచున్నారు. అటులనే పితృ దేవతలు 'స్వధా' అని ఉచ్చరించుచు నొసఁగిన హవిస్సుచేత తృప్తి నొందుచున్నారు. (ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.)

15. అర్థము: హే యమ!=ఓ యమదేవా! అఙ్గిరోభిః=అంగిరసు లనెడి, పితృభిః=పితృదేవతలతో, సంవిదానః=ఐకమత్యము నొందినవాఁడవై, ఇమం ప్రస్తరమ్=ఈ ప్రస్తీర్ణ మయిన యజ్ఞవిశేషమును గూర్చి, ఆసీద=వచ్చి కూర్చుండుము. హి=కూర్చున్నావు కనుకనే, కవిశస్తాః=విద్వాంసులైన ఋత్విక్కులచే ప్రయుక్తములయిన, మంత్రాః=మంత్రములు, త్వా=నిన్ను, ఆవహన్తు=ఆవహించును. హే రాజన్!=ఓ యమరాజా! ఏనా=ఈ, హవిషా=హవిస్సుచేత, (తుష్టః=సంతోషించినవాఁడవై) మాదయస్వ=(యజమానుని) సంతోష పఱచుము. (ఇది అంగిరస్వత్కుఁడైన యమునియొక్క ప్రథమ పురోనువాక్య.)

తాత్పర్యము: ఓ యమదేవా! నీవు అంగిరసు లనెడి పితృ దేవతలతో నైకమత్యము నొంది ఈ అనుష్ఠించఁ బడుచున్న యజ్ఞమునకు వచ్చి కూర్చుండుము. నీవు కూర్చున్నావు కనుకనే విద్వాంసులగు ఋత్విక్కులు ప్రయోగించిన మంత్రములు నిన్ను పొందును. ఓ యమరాజా! ఈ హవిస్సుచే నీవు సంతోషించి ఈ యజమానుని సంతోషపఱచుము. (ఏనా=అనేన, అని విద్యారణ్యము. ఇది వైదికైక ప్రయోగము).

16. అర్థము: హే యమ!=ఓ యమదేవా!, వైరూపైః=వివిధ రూపములతోఁ గూడియున్న (లేదా వివిధ సామ ప్రియులైన), యజ్ఞియేభిః=యజ్ఞ యోగ్యులైన, అఙ్గిరోభిః=అంగిరోనామక పితృదేవతలతో (కూడ), ఆగహి=రమ్ము. (అగత్య చ=వచ్చియు) ఇహ=ఈ యజ్ఞమునందు, మాదయస్వ=(యజమానుని) సంతోషపఱచుము. యః=ఏ, తే=నీయొక్క, పితా=తండ్రి, (వివస్వాన్=సూర్యుఁడు, అస్తి=కలఁడో,) (తం) వివస్వన్తమ్=ఆ సూర్యుని, అస్మిన్=ఈ యజ్ఞమునందు, హువే=ఆహ్వానించుచున్నాను. సః చ=ఆ సూర్యుఁడును, బర్హిషి=(ఈ) యజ్ఞమునందు, ఆ నిషద్య=వచ్చి కూర్చుండి, (యజమానం హర్షయతు=యజమానుని సంతోషపఱచుఁగాక.)

తాత్పర్యము: ఓ యమదేవా! వివిధరూపములతో నున్నవారును, లేదా వివిధ సామప్రియులును, యజ్ఞయోగ్యులును నగు అంగిరో నామక పితృదేవతలతోఁ గూడ రమ్ము. వచ్చి యిచట యజమానుని సంతోషపఱచుము. నీ తండ్రియగు సూర్యదేవుని ఈ యజ్ఞమునందు ఆహ్వానించుచున్నాను. ఆ సూర్యదేవుఁడు కూడ వచ్చి ఈ యజ్ఞమునందుఁ గూర్చుండి యజమానుని సంతోషపఱచుఁగాక. (ఇది రెండవ పురోనువాక్య.)

17. అర్థము: అఙ్గిరసః=అంగిరోనామకులు, అథర్వాణః=అథర్వ నామకులు, భృగవః=భృగు నామకులు నగు, నః=మాయొక్క, పితరః=పితృదేవతలు, నవగ్వాః=నూతనాగమనము కలవారు. (క్రొత్తవారివలె ప్రీతిని గలుగఁజేయువారు). సోమ్యాసః=సోమమున కర్హులు. యజ్ఞియానామ్=యజ్ఞ యోగ్యులైన, తేషామ్=ఆ పితృదేవతలయొక్క, సుమతౌ=అనుగ్రహ బుద్ధియందు, (వయమ్=మేము) స్యామ=ఉందుము గాక. అపి చ=మఱియు, భద్రే=మంగళ రూపమైన ఫలమునందు, స్యామ=ఉందుము గాక.

తాత్పర్యము: అంగిరసులు, అథర్వణులు, భృగువులు నగు మా పితృదేవతలు నూతనాగమనము కలవారు. సోమయాగమున కర్హులు. యజ్ఞయోగ్య లయిన ఆ పితృదేవతలయొక్క అనుగ్రహ బుద్ధియందు మేము సర్వదా ఉందుము గాక. మఱియు మంగళరూప ఫలమునందు సదా ఉందుము గాక. వారు మమ్ము సర్వదా మంగళ ఫలముల నిచ్చి యనుగ్రహింతురు గాక యని భావము. (ఇది యాజ్య.)

ద్వాదశానువాకము సమాప్తము.

ద్వితీయకాండమునందు షష్ఠ ప్రపాఠకము సమాప్తము.

## ద్వితీయ కాండము సమాప్తము.

# ద్వితీయకాండ విషయ సమీక్ష

కృష్ణయజుర్వేదము సంహిత బ్రాహ్మణము ఆరణ్యకముల భేదములచే మూఁడు విధములుగా ఉన్నది. సంహిత ఏడు కాండములతోను, బ్రాహ్మణము మూఁడు కాండములతోను, ఆరణ్యకము ఒక కాండముతోను ఒప్పారుచున్నది. సంహితలోని ప్రథమకాండము వేదార్థదీపికా వ్యాఖ్యానముతో కూడి ప్రథమ సంపుటముగా వెలువడినది. ప్రకృతి, వికృతి, ఉభయాత్మకము, అనుభయాత్మకము అను నాలుగు విధములైన కర్మలందును సంహితయందలి ప్రథమ కాండములోని మొదటి నాలుగు ప్రపాఠకములలో మూల ప్రకృతి రూపములైన ఇష్టి సోమములు వర్ణింపఁబడినవి. సోమమునకు అంగ మగుటచే అవాంతర ప్రకృతి రూపమైన అగ్నీషోమీయము కూడ అందు వర్ణింపఁబడినది. వికృతి జ్ఞానముకొఱకు పునరాధేయ, వాజపేయాదులైన కొన్ని వికృతులు కూడ అందు వర్ణితములైనను ప్రకృతినే ప్రధానముగా ప్రతిపాదించుటచే ప్రథమకాండము ప్రకృతికాండముగా పేరు గాంచినది. ఈ ద్వితీయకాండము ప్రధానముగా వికృతులనే వర్ణించుటచే దీనికి వికృతికాండమని వ్యవహార మేర్పడినది. ఈ ద్వితీయ కాండమునందలి పంచమ షష్ఠ ప్రపాఠకములలో దర్శపూర్ణమాస బ్రాహ్మణము ఆమ్నాత మైనను, మొదటి ప్రపాఠక చతుష్టయమునందును వికృతులే ప్రధానముగా అభిహితము లైనవి కావున ఈ ద్వితీయ కాండము వికృతికాండ మనుట ఆక్షేపణీయము కాదు. ఈ విషయము ఈ ద్వితీయ కాండారంభమున భాష్యకారుని ఉపోద్ఘాతములో ఇంకను వివరముగా విపులీకరించఁబడినది.

ఈ ద్వితీయ కాండమునందలి మొదటి నాలుగు ప్రపాఠకములలో కామ్యేష్టులు విహితము లైనవి. ఇష్టి యనఁగా యాగము, లేక ఇచ్ఛ అని అర్థము. 'ఇజ్యతే' ఇతి ఇష్టిః. ఏదేని ఒక ఫలము నపేక్షించి చేయు ఇష్టి కామ్యేష్టి అనఁబడును. ఆ ఫలము ఐహికము కావచ్చును లేదా ఆముష్మికము కావచ్చును. ఏ యిష్టియందైనను ద్రవ్యము దేవత ఉండును. "వాయవ్యగ్గ్ం శ్వేతమా లభేత" అను విధి సంపదను కోరునతనికి వాయు దేవతాకమును శ్వేతపశు ద్రవ్యకమును అగు ఇష్టిని విధించుచున్నది. అనఁగా ఈ యిష్టియందు వాయువు దేవత. శ్వేత పశువు ద్రవ్యము. ఇది ద్వితీయ కాండమునందలి ప్రథమ ప్రపాఠకమున ప్రథమానువాకమునఁ గల కామ్యేష్టి విధాయకమైన మొదటి మంత్రము. "వాయుర్వై క్షేపిష్ఠా దేవతా" అని ఆ తరువాత వాయుదేవత శీఘ్రగామిగా వర్ణింపఁబడెను. అనేక సహస్ర సంఖ్యాకులయిన దేవతలలో వాయు దేవతాకేష్టియే ప్రథమమున ఎందుకు చెప్పఁబడినది? అను ప్రశ్న కలిగినప్పుడు శీఘ్రగామియైన వాయువు శీఘ్రముగ ఫలము నొసఁగును. కనుక వాయు దేవతాకమైన కామ్యేష్టి ప్రథమమున చెప్పఁబడినదని సమాధానము "వాయుర్వై క్షేపిష్ఠా దేవతా" అను మంత్రభాగమువలన స్ఫురించుచున్నది.

ఈ విధముగ విహితములైన కామ్యేష్టులు శత సంఖ్యాకములుగా నున్నవి. ప్రతి కామ్యేష్టియందును ఆ యా దేవతలతో పాటు ఆ దేవతల గుణగణములు వర్ణింపఁబడియున్నవి. కొన్ని కామ్యేష్టులందు పశువులు వేర్వేఱు విధములుగా ద్రవ్యములుగా విధింపఁబడగా, కొన్ని యిష్టులందు పురోడాశాదులు ద్రవ్యములుగా విహితము లైనవి. ఐశ్వర్యము, గ్రామాధిపత్యము, పశుసంపద, బ్రహ్మవర్చసము, రోగ నివారణము, శత్రు విజయము మున్నగునవి ఎన్నియో ఫలముల నొసంగునట్టి యిష్టులు ఈ ద్వితీయ కాండమునందలి ప్రథమ పాఠక చతుష్టయమునందు విహితము లైనవి. ఇవి గాక నైమిత్తిక పశువిధి యనునది ఒకటి ప్రథమ ప్రపాఠకమునందలి దశమానువాకమునం దభిహిత మైనది. దుర్బ్రాహ్మణునకు సోమపానేచ్ఛ కలిగినపుడు అతఁడు చేయఁదగిన యాగము నైమిత్తిక పశుయాగము. అనఁగా సోమపానేచ్ఛ నిమిత్తముగా ఇది విహితము. మూఁడు పురుషాంతరములనుండియు వేదము వేదియు విచ్ఛిన్నములైన బ్రాహ్మణుఁడు దుర్బ్రాహ్మణుఁడుగా చెప్పఁబడినాఁడు. వృషలీపతియు దుర్బ్రాహ్మణుఁడే. ''యస్య వేదశ్చ వేదీ చ విచ్ఛిద్యేతే త్రిపూరుషమ్। స వై దుర్బ్రాహ్మణో నామ యశ్చైవ వృషలీపతిః'' అను స్మృతి వాక్యము పైని పేర్కొనఁబడిన దుర్బ్రాహ్మణత్వమును నిర్వచించినది. ఇట్లే అచటనే మిథ్యాపవాదము నిమిత్తముగా ఒక యాగము విధించఁబడినది. ఒక పురుషుఁడు బ్రాహ్మణుని హత్య చేయకున్నను లోకులు అతనిని అనుమానించి బ్రహ్మహంతకుఁడుగా ప్రచారము చేయుచుందురు. ఆ మిథ్యాపవాదము తొలఁగుటకు అతనికి విహితమైన యాగము నైమిత్తిక పశు యాగము.

ఈ కాండమునందలి మొదటి అయిదు ప్రపాఠకముల అంత్యానువాకములందు (కామ్య) యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడినవి. ప్రథమ కాండమునందు కూడ ఆ యా ప్రపాఠకములలోని చివరి యనువాకములలోను యాజ్యా పురోనువాక్యలు ఆమ్నాతము లైనవి. ఒక్కొక్క యిష్టి విధికి ఒక్కొక్క యాజ్య గాని, పురోనువాక్య గాని, ఉభయము కాని చెప్పఁ

బడియుండును. ఏ యిష్టియందు ఏ దేవత నుద్దేశించి పురోడాశాది ద్రవ్యము నిర్వాపము చేయఁబడునో, ఆ యా దేవతలు ఆ యా ఇష్టులకు సంబంధించిన దేవతలు ఈ యాజ్యా పురోనువాక్యల రూపమున స్తుతింపఁబడుదురు. అందువలన యాజ్య యందు కాని, పురోనువాక్యయందు కాని దేవతా వాచక పదము తప్పక ఉండును. కనుకనే "పురస్తాల్లక్ష్మా పురోనువాక్యా భవతి జాతానేవ భ్రాతృవ్యాన్ప్రణుదత ఉపరిష్టాల్లక్ష్మా యాజ్యా జనిష్యమాణానేవ ప్రతి నుదతే'' (కా.2.ప్ర.6.అ.2) అని వేదమే ఈ రెండింటియొక్క లక్షణములను చెప్పినది. అనఁగా మంత్రోక్త దేవతా నామధేయము పూర్వార్ధమునఁ గల ఋక్కు పురోనువాక్య యనఁబడుచున్నది. "అగ్ని ర్మూర్ధా దివః కకుత్" అను ఋక్కునందు దేవతా వాచకమైన అగ్ని శబ్దము పాదారంభమునందే యున్నది. కావున ఇది పురోనువాక్య యగుచున్నది. మఱియు ఈ పురోనువాక్య పూర్వము పుట్టియున్న శత్రువులను నిరాకరించుననియు ఈ లక్షణములోని మఱియొక యంశము పేర్కొనినది. ఇట్లే మంత్రోక్త దేవతా నామధేయము ఉత్తరార్ధమునఁ గల ఋక్కు యాజ్య యగుచున్నది. ''జిహ్వా మగ్నే చకృషే హవ్యవాహమ్" అను ఋక్కునందు ఉత్తరార్ధమున దేవతా వాచకమైన హవ్యవాహ శబ్ద ముపాత్తమైనది. కనుక ఇది యాజ్య యగును. ఈ యాజ్య పుట్టఁబోవు శత్రువులను నిరాకరించుననియు ఈ లక్షణమునందు కలదు.

దేవతలు స్తోత్రప్రియులు కదా! ఆ యా కామ్యేష్టికి సంబంధించిన దేవతలు ఆ యా కామ్యేష్టి కర్తలగు యజమానులు చేసిన స్తుతులకు ప్రీతులై వారు కోరిన ఫలముల నొసఁగుచుందురని ఈ యాజ్యా పురోనువాక్యల అంతరార్థము. ఈ వేదోక్తములైన యాజ్యా పురోనువాక్యల లక్షణములనే విద్యారణ్యులు కూడ ప్రథమకాండ ప్రథమ ప్రపాఠకములోని చివరి యనువాక భాష్యమునందు స్పష్టముగా వక్కాణించినారు. ఈ కామ్యేష్టులలో కొన్ని అభిచారిక కామ్యేష్టులు కూడ కలవు. అభిచార మనఁగా హింసార్థమైన హోమ కర్మము. ఒక పురుషుఁడు తన విరోధివలన తనకు ఆపద సంభవించునని తలంచినచో అతఁడు ఆ శత్రువధను కోరి చేయునట్టి యిష్టి అభిచారిక కామ్యేష్టి యనఁబడును. "ఆగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపేదభిచరన్" (కా.2. ప్ర.2. అ.9.) శత్రువధ కాముఁడు అగ్ని విష్ణు దేవతాకమైన ఏకాదశ కపాల పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఈ యిష్టి చేసిన యజమానుఁడు శత్రువును హింసించును- అని ఈ విధి చెప్పుచున్నది. ఈ విధముగ ఈ కామ్యేష్టులు అనేక రీతులుగా ఈ ద్వితీయకాండమునందలి ప్రథమ ప్రపాఠకాది చతుర్థ ప్రపాఠకాంతమువఱకు సవిశేషముగ వర్ణించఁబడినవి. ఈ యిష్టులకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలు ప్రథమ కాండమునందలి యెనిమిది ప్రపాఠకముల అంత్యానువాకములందును, ఈ ద్వితీయకాండమునందలి ప్రథమ ప్రపాఠకాది చతుర్థ ప్రపాఠకాంతమువఱకుఁ గల అంత్యానువాకములందును అభిహితములైనవి.

ద్వితీయ కాండమునందలి పంచమ షష్ఠ ప్రపాఠకములందు మరికొన్ని యాగములు, ఆ యాగములకు సంబంధించిన పురోడాశాది హవిర్ద్రవ్య విశేషములు, వానికి సంబంధించిన ఆఖ్యాయికలు వర్ణించఁబడినవి. పూర్వము ఇంద్రుఁడు త్వష్టృ కుమారుఁడైన విశ్వరూపుని సంహరించెననెడి ఆఖ్యాయిక పంచమ ప్రపాఠక ప్రథమానువాకమునందు అగ్నీషోమీయ హవిర్విధికి ఉపోద్ఘాతముగ వర్ణింపఁబడినది. (వేదార్థదీపిక. 268 పుట) లోకములో స్త్రీలు కాని, పురుషులు కాని అంగ సౌష్ఠవము, అంగ సౌందర్యము కలవారుగా కొందఱును, మఱికొందఱు వికలాంగులుగాను పుట్టుచున్నారను విషయము మనకు ప్రత్యక్షమే. కాని సర్వ ప్రాణి సృష్టియు భగవత్కృతమే అయినపుడు ఈ తారతమ్యము, హెచ్చుతగ్గులు ఎందుకు కలుగుచున్నవి? అను ప్రశ్నకు ఈ ఆఖ్యాయిక మన యింద్రియములకు గోచరము కాని ఒక అపూర్వమైన సమాధాన మిచ్చుచున్నది. రాజయక్ష్మ (క్షయ) వ్యాధి ప్రథమమున ఎవరికి వచ్చినది? ఆ వ్యాధికి 'రాజయక్ష్మ' మను పేరు ఏ విధముగ ఏర్పడినది? అను ప్రశ్నకు సమాధానము ఆఖ్యాయికా రూపమున చెప్పఁబడినది. "తం యక్ష్మ ఆర్ఛద్రాజానం యక్ష్మ ఆరదితి తద్రాజయక్ష్మస్య జన్మ" (కా. 2. ప్ర. 3 అ. 5) ఈ యనువాక వ్యాఖ్యానమునందు ఈ కథ విపులముగ వ్రాయఁబడినది. (వేదార్థదీపిక 170 పుట) పాపము చేసినవాఁడు తన పాపమును పోఁగొట్టుకొనుటకు ఇష్టి విధింపఁబడినది. "యా వామిన్ద్రావరుణా యతవ్యా తనూ స్తయేమ మగ్ంహసో ముఞ్చతమ్" (కా. 2. ప్ర. 3. అ. 13).

"కారీర్యా వృష్టికామో యజేత" వర్షమును కోరు నతఁడు కారీరి నామక యాగము చేయవలయునని చెప్పఁబడినది. ఈ యాగమునకు సంబంధించిన మంత్రములు, ఆ మంత్రముల వివరణము మున్నగు నంశములు నాల్గవ ప్రపాఠకమునందలి సప్తమాష్టమ నవమ దశమానువాకములందు రసవంతమైన కావ్యశైలిలో విపులముగ వర్ణింపఁబడినవి. "ఉన్నమ్భయ పృథివీం భిన్ధీదం దివ్యం నభః। ఉద్నో దివ్యస్య నో దేహీశానో విసృజాదృతిమ్।" కారీరి యాగకర్త గలిజేరుమొక్కయొక్క కాడను ఉత్కర మనెడి ఒక నిర్దిష్ట ప్రదేశమునందు స్థాపించి ఈ మంత్రము చెప్పుచు దానిపైని హోమము చేయవలెను. ఓ

పునర్నవమా! నీవు భూమిని అధికముగ తడుపుము. అందుకై దివియందు పుట్టినదియు, ఆకాశమువలె వ్యాపించి యున్నదియునగు మేఘమండలమును భేదించుము. భేదించియు దివియందు పుట్టిన ఉదకమును మాకొఱకు వర్షింపఁ జేయుము. పునర్నవౌషధిని పుట్టించునట్టి ఓ దేవా! నీవు ఈశానుఁడ వగుచు ఉదకముతో నిండిన కొలిమితిత్తితో సమాన మైన మేఘమును వర్షించుటకై విస్తృత ద్వారము కలదిగాఁ జేయుము" అని యీ మంత్ర తాత్పర్యము. "యే దేవా దివిభాగా యే ఽ న్తరిక్షభాగా యే పృథివిభాగాః। త ఇమం యజ్ఞ మవన్తు త ఇదం క్షేత్రమా విశన్తు త ఇదం క్షేత్రమను వి విశన్తు"। లోకత్రయి భాక్కులైన దేవతలు ప్రథమమున యజ్ఞమును ప్రవేశించి సస్య నిష్పాదక క్షేత్రమును సామాన్యా కారముగ ప్రవేశించి, పిమ్మట ఈ క్షేత్రము ననుసరించి విశేషముగ ప్రవేశింతురు గాక, అని భావము.

"యతీనా మద్యమానానాగ్ం శీర్షాణి పరాఽపత న్తే ఖర్జూరా అభవ న్తేషాగ్ం రస ఊర్ధ్వో ఽపత త్తాని కరీరాణ్యభవ న్సౌమ్యాని వై కరీరాణి సౌమ్యా ఖలు వా ఆహుతి ర్దివో వృష్టిం చ్యావయతి"। పూర్వ మింద్రుఁడు, యత్యాశ్రమమును స్వీక రించి వేదాంతశ్రవణము చేయక నిత్యకర్మలను విడిచిన యతులను తోఁడేలు మున్నగు ఆరణ్యక మృగములకు పడవైచెను. ఆ మృగములు తినుచున్న ఆ యతుల తలలు క్రింద పడి ఖర్జూర వృక్షము లైనవి. ఆ ఖర్జూర వృక్షములయొక్క ఫలముల లోని రసములు పైకి పోయి భూమిమీఁద పడి సోమలతా సదృశములైన అంకురములుగా మొలచినవి. అవి కరీర శబ్ద వాచ్యము లైనవి. ఆ కరీర ఫలములను సక్తువులనుగాఁ జేసినచో ఆ పిండి హవి స్సగును. ఆ హవిస్సును హోమము చేయవలెను. ఆ యాహుతి దివినుండి ఉదకమును వర్షింపఁజేయును. "అగ్నౌ ప్రాస్తా ఽఽహుతిః సమ్య గాదిత్య ముప తిష్ఠతే। ఆదిత్యా జ్జాయతే వృష్టిః" అను స్మృతి కూడ ఆహుతి మూలమున వర్షము కురియుచున్నదను విషయమును ధ్రువ పఱచుచున్నది. ఈ వేదభాగమునందు ఉపమ, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి, కావ్యలింగ, రూపక, దృష్టాంతాలంకారము లుపయోగింపఁబడినవి.

వేదము ఏదేని ఒక కర్మను విధించునపుడు, ఆ కర్మను ఇదివరలో ఏ దేవతలు చేసినారు? ఆ యాగమునందు ఏ ద్రవ్యము హవిస్సుగా ఉపయోగించఁబడినది? ఆ యాగము ననుష్ఠించిన దేవతలు ఆ యాగఫలమును పొందినారా? అను ప్రశ్నలకు సమాధానమును ఆఖ్యాయికా రూపమున తెలియఁజేయుట పలుతావులందు కనఁబడుచున్నది. ఇంద్రుఁడు వృత్రాసు రుని సంహరించె ననెడి ఆఖ్యాయిక, ఇంద్రుఁడు త్వష్టృ కుమారుఁడైన విశ్వరూపుని సంహరించె ననెడి ఆఖ్యాయిక మొదలగు నవి యన్నియు ఇందు కుదాహరణములు.

దర్శపూర్ణమాస యాగములు ఎప్పుడు చేయవలయును? సోమయాగము ఎప్పుడు చేయవలయును? మనుష్యులు, దేవతలు, పితృదేవతలు, వృక్షములు మున్నగు ప్రాణులు ఏ విధముగ ఆఁకలిని తీర్చుకొనుచున్నవి? ఈ విషయ మంతయు 'దర్శ పూర్ణమాస పౌర్వాపర్య విధి' అను ప్రకరణమునందు (కా. 2. ప్ర. 5. అ. 8) విపులముగ సోదాహరణముగ వివరింపఁ బడినది. పంచమ ప్రపాఠకమునందలి మొదటి ఆరు అనువాకములందు అధ్వర్యుఁడు నిర్వహింపవలసిన కార్య కలాపము వివరింపఁబడినది. సప్తమాష్టమానువాకములందు సామిధేని ఋక్కుల వ్యాఖ్యానము, ఆ వ్యాఖ్యాన సందర్భమున హోత నిర్వహించవలసిన విధులు వివరింపఁబడినవి. సామిధేని ఋక్కులు బ్రాహ్మణము తృతీయకాండమునందలి పంచమ ప్రపాఠ కమునం దామ్నాతము లైనవి. ఇవి పదునైదు ఋక్కులు. హోత ఈ ఋక్కులను వేదోక్తము అయిన నియమములతో పఠించవలయుననియు, అట్లు పఠించుటవలన లోకమునకు శాంతి కలుగుననియు పంచమ ప్రపాఠకమునందలి యెనిమిదవ అనువాకమున ఆఖ్యాయికా రూపమున వివరించఁబడినది.

"అగ్ని రముష్మిఁల్లోక ఆసీ దాదిత్యో ఽస్మిన్తావిమౌ లోకా వశాన్తా ఆస్తాం తే దేవా అబ్రువన్నేతేమౌ విపర్యూహామే త్యగ్న ఆ యాహి వీతయ ఇత్యస్మిఁల్లోకే ఽగ్ని మదధు ర్బృహదగ్నే సువీర్య మిత్యముష్మిఁల్లోక ఆదిత్యం తతో వా ఇమౌ లోకా వశామ్యతాం యదేవ మన్వాహానయో ర్లోకయోః శాన్త్యై శామ్యతో ఽస్మా ఇమౌ లోకౌ య ఏవం వేద" (కా. 2. ప్ర. 5. అ. 8.)

పూర్వము అగ్ని ద్యులోకమునందును, ఆదిత్యుఁడు భూలోకమునందును ఉండి రఁట. స్వర్గలోక నివాసులు అమృ తాశనులు కనుక వారికి పాకాపేక్ష లేకుండుటచే వారికి అగ్నియొక్క ఆవశ్యకత లేదు. కేవలము ప్రకాశముకొఱకు ఆదిత్యుఁడు కావలసియుండెను. కాని ఆ ఆదిత్యుఁడు భూలోకమునం దుండెను. భూలోక వాసులకు పాకాపేక్ష ఉండుటచే అగ్ని అవ సరము. ఆ యగ్ని ద్యులోకమునం దుండెను. ఈ కారణముచే ఆ రెండు లోకములందు క్షోభ యేర్పడినది. దేవతలు

ఆ క్షోభను చూచి వారందఱు ఒక చోట సమావిష్టులై అగ్నిని భూలోకమునందును, ఆదిత్యుని స్వర్గలోకమునందును స్థాపించుచుదమని నిశ్చయించి "అగ్న ఆ యాహి వీతయే" అను సామిధేని ఋక్కును పఠించి అగ్నిని భూలోకమునందును, "బృహదగ్నే సువీర్యమ్" అను సామిధేని ఋక్కును పఠించి ఆదిత్యుని ద్యులోకమునందును స్థాపించిరి. ఆ కారణమువలన ఈ భూ సువర్లోకములు శాంతించినవి. ఆ ఉభయలోక నివాసులకు స్వ స్వ కార్యసిద్ధి కలుగుటయే శాంతి. కావున పూర్వోక్త క్రమముగ ఈ ఋక్కులను పఠించినచో ఈ లోకములు శాంతి వహించును. ఈ విధముగ తెలిసికొనిన యతనికై ఈ లోకములు శాంతి వహించును. దీని వలన సామిధేనీ ఋక్పఠనము యథోక్త ప్రకారముగ చేసినచో మహాప్రయోజనము కలుగునని స్పష్టమగుచున్నది.

ఈ ద్వితీయ కాండమునందలి షష్ఠ ప్రపాఠకమునందు ప్రయాజాది యాగములు విహితములైనవి. వానిలో ప్రయాజ యాగములు ప్రథమానువాకమున వివరించఁబడినవి. ఇవి "సమిత్, తనూనపాత్, ఇట్, బర్హిః, స్వాహా" అనునవి. సమిధాదులు అగ్నియొక్క విభిన్న మూర్తులు. అట్టి సమిధాది శబ్దములచే ఇచట యాగ విశేషములు చెప్పఁబడుచున్నవి. ఈ ప్రయాజ యాగముల ననుష్ఠించిన యజమానుఁడు వసంతాది ఋతువుల నారింటిని స్వాధీన పఱచుకొనునని చెప్పి వేదము మఱల ఇంకొక విధముగ ఫలాంతరముల నీ విధముగ చెప్పినది. సమిద్యాగము ననుష్ఠించిన యజ్వ ఉషోదేవతను పొందును. తనూనపాద్యాగ కర్త సర్వ యజ్ఞ ఫలము నొందును. ఇడ్యాగ కర్త క్షీరాదికము నిచ్చునట్టి పశువులను పొందును. బర్హిర్యాగకర్త సంతానవంతుఁ డగును. ఇట్లే భూరంతరిక్షాది ప్రతిష్ఠల నొందునని మఱికొన్ని ఫలములను కూడ చెప్పినది. ఇంతియ కాక ఈ క్రిందివిధముగ కూడ ఫలమును చెప్పినది.

"దేవాసురా ఏషు లోకేష్వస్పర్ధన్త తే దేవాః ప్రయాజై రేభ్యో లోకేభ్యో ఽసురా న్ప్రాణుదన్త తత్ప్రయాజానాం ప్రయాజత్వం యస్యైవం విదుషః ప్రయాజా ఇజ్యన్తే ప్రైభ్యో లోకేభ్యో భ్రాతృవ్యా న్నుదతే"।

పూర్వము దేవతలు అసురులు పృథివ్యాది లోకములు తమకే కావలయునని ఒకరిపై మఱియొకరు పరస్పరము స్పర్ధ వహించిరి. అప్పుడు దేవతలు సమిధాది పంచ ప్రయాజ యాగముల ననుష్ఠించి తన్మహిమచే అసురులను ఈ లోకముల నుండి వెడలఁగొట్టిరి. కావుననే ప్రయాజలకు పాఱఁదోలుట అను శబ్దార్థము సార్థకమైనది. ఈ విధమును తెలిసికొని ప్రయాజ యాగముల నాచరించిన యజమానుఁడు తన శత్రువులను పాఱఁదోలును.

షష్ఠ ప్రపాఠకమునందలి ద్వితీయానువాకమున ఆజ్యభాగ యాగము లభిహితములైనవి. ఆజ్యము భాగముగాఁ గల దేవతలు అగ్నీషోములు. ఆ యగ్నీషోముల నుద్దేశించి చేయు హోమములు ఆజ్యభాగ హోమములు. ఇవి యజ్ఞమునకు నేత్రములవంటివిగా వర్ణింపఁ బడినవి. మొత్తము ఆరు ఆజ్యభాగ హోమములలో మూఁడు హోమములు అగ్ని దేవతాకములు. మూఁడు హోమములు సోమ దేవతాకములు. కనుకనే ఈ ఆజ్యభాగ హోమ కర్త ఉత్తర దిశయందున్న దేవలోకమును అగ్నిచేతను, దక్షిణ దిశయందున్న పితృలోకమును సోమ దేవతచేతను చూచునని ఈ యనువాకమున వర్ణింపఁబడినది. దేవతలలో అగ్నీషోములు రాజులవంటివా రనియు, ప్రధానదేవతలు రాజులవంటి అగ్నీషోములచే పోషింపఁబడువా రనియు చెప్పుచు లోకమునందు రాజుచే మనుష్యులు పోషింపఁబడుచుందురు కదా! యని వేదము పై విషయమును సమర్థించినది. ఇట్టి పలు తావులందు అర్థాంతరన్యాసాలంకారము వర్ణింపఁబడినది.

షష్ఠ ప్రపాఠకమునందలి తృతీయానువాకమునందు హవిర్ద్రవ్యమైన ఆగ్నేయ పురోడాశమును గూర్చి వివరించఁబడినది. పురోడాశాది హవిర్ద్రవ్యములు రెండు మూఁడు రోజులలోనే సార హీనము లగుననియు, ఆజ్య మనెడి హవిస్సు సార హీనము కాదనియు, ఇందుకు కారణ మేమని మంత్రజ్ఞులు కొందఱు ప్రశ్నించుకొనుచుండఁగా, ఇంద్రాది దేవతలు ప్రతికల్పమునందును నశించుచుండుటచే వారు గతసారులు కనుక వారికి హవిస్సుగా నొసఁగఁబడు పురోడాశాదికము సారహీనమగుచున్నది. ఆజ్యము ప్రాజాపత్య మనియు, ప్రజాపతి జగదీశ్వరుఁ డగుటచే ప్రతి కల్పమునందును యథాపూర్వముగనే యుండును కావున అతఁడు అగతసారుఁ డగుచున్నాఁడు. ఆ ప్రజాపతి సంబంధియైన ఆజ్యము కూడ సారవంతముగనే యుండునని ఒక మంత్రజ్ఞుఁడు సమాధానము నొసఁగెను. ప్రజాపతి ప్రథమమున యజ్ఞ సాధన ద్రవ్యముల నన్నిటిని దేవతలకు పంచి యిచ్చి తాను మాత్రము ఆజ్యమును తనకై యుంచుకొనెను. అందువలన ఆజ్యము ప్రాజాపత్యమైనది. ఈ విషయ మచట ఇంకను విపులముగ వర్ణింపఁబడినది.

చతుర్థ పంచమానువాకములందు వరుసగా వేదినిర్మాణము, ఆ వేదియందు బర్హిస్సు నుంచు విధానము, బర్హిరాదులను, వేదిని ప్రోక్షించుటయు అభిహితము అయినవి. బర్హిరాదులను ఉదకములచే ప్రోక్షించవలయుననియు, ఆ ప్రోక్షణము వలన ఆ బర్హిరాదులకు శుద్ధి యేర్పడుననియు చెప్పి, బర్హిరాదులను ఉదకములచే ప్రోక్షించినచో, ఉదకములను దేనిచే ప్రోక్షించవలయును? అను ప్రశ్నను కలుగఁజేసి మంత్రముచే నుదకములను ప్రోక్షించవలయునని సమాధానము చెప్పఁబడినది. వేదిపైని పరిధులను పఱచవలయునని చెప్పుచు ఉదాహరణమునకై షష్ఠానువాకమున ఒక ఆఖ్యాయిక వివరించఁబడినది. "అగ్నే స్త్రయో జ్యాయాగ్ంసో భ్రాతర ఆస న్తే దేవేభ్యో హవ్యం వహ న్తః ప్రామీయ న్త సోఽగ్ని రబిభే దిత్థం వావ స్య ఆ ర్తి మాఽరిష్యతీతి స నిలాయత సో ఽపః ప్రావిశ త్తం ప్రైషమైచ్ఛ న్తం మత్స్యః ప్రాబ్రవీ త్తమశప ద్ధియా ధియా త్వా వధ్యాసు ర్యో మా ప్రావోచ ఇతి తస్మా న్మత్స్యం ధియా ధియా ఘ్న న్తి శ ప్తః"॥

లోకమునందు జాలరులు నీటి యందలి మత్స్యములను వెదకి వెదకి చంపుచుండుటను మనము చూచుచున్నాము. నీటిలో అనేక జల జంతువు లుండఁగా జాలరులు మత్స్యములనే గాలించి యెందుకు చంపుచున్నారు? అను ప్రశ్న కలుగుట సహజము. ఆహారమునకై మత్స్యకారులు ఆ మత్స్యములను చంపుచున్నారని మాత్రము సామాన్య మానవునకు స్ఫురించు సమాధానము. కాని వేదము మన ఊహ కందని ఒక సమాధానమును చక్కగా ఆఖ్యాయికా రూపమున తెలియఁజేసినది. పూర్వము అగ్నికి ముగ్గురు సోదరు లుండెడివారు. వారు తనకంటె జ్యేష్ఠులు. ఆ అగ్నిసోదరులు ముగ్గురును దేవతలకై యజ్ఞములందు వేల్వఁబడు హవిస్సును వహించుచుండఁగా మరణించినారు. ఆ మరణమును చూచి దేవతలకు హవిస్సును వహించు నతఁడు ఎవఁడైనను ఈ విధముగనే మరణించునని భయపడి తాను దూరముగ పారిపోయి ఉదకములందు దాఁగుకొనెను. దేవతలు తమకు హవిస్సును వహించుటకై అగ్ని కావలయునని తలఁచి ఆ యగ్ని నన్వేషించుచుండఁగా ఆ యుదకములలో నున్న మత్స్యము అగ్ని యునికిని వారికి తెలియఁజేసెను. అందుకు అగ్ని కోపించి "ఓ మత్స్యమా! నీవు దేవతల యెదుట నన్ను గూర్చి కొండెములు చెప్పుదానవై నా యునికిని తెలియఁజేసితివి కావున మత్సకారులు బుద్ధిపూర్వకముగ నిన్ను వెదకి వెదకి వధింతురు గాక యని మత్స్యమును శపించెను. ఈ ఆ ఖ్యాయికవలన నేటి లోక వృ త్తమునకుఁ గల కారణము అపూర్వమైనది మన కవగతమైనది.

ఈ విధముగనే స ప్తమాద్యనువాకములందు వరుసగా ఇడోపాహ్వానము, తద్విధి, తన్మంత్రవ్యాఖ్యానము, ఇడా ప్రాశిత్రముల భక్షణము అనూయాజ యాగమునకు సంబంధించిన సూ క్తములు, ఆ సూ క్తవాక మంత్రముల వ్యాఖ్యానము పత్నీసంయాజలు మున్నగు నంశములు విపులముగ వివరించఁబడినవి. ద్వాదశానువాకముతో షష్ఠప్రపాఠకము సమా ప్తమయినది.

* * * *